TIGHT BINDING BOOK

TEXT LIGHT WITHIN THE BOOK ONLY

శ్రీరస్తు.

కంబరామాయణము.

పూతలపట్టు శ్రీరాములు రెడ్డి.

కంబకవి
కేరాజరామాయణము

OUP—390—29-4-72—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. 894.8111 K15R Accession No. 27

Author కంబికవి.

Title రామాయణము. 1950

This book should be returned on or before the date last marked below.

శ్రీరామ.

కంబరామాయణము

(ఆంధ్రానువాదము.)

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

ప్రథమసంపుటము

(బాలకాండమునుండి కిష్కింధాకాండమువఱకు)

గ్రంథకర్త:
పూతలపట్టు శ్రీరాములురెడ్డి

చిత్తూరు
శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1950.

మూల్యము 12–8–0.

శ్రీరస్తు.

విజ్ఞప్తి

కంబకవి చరిత్రాదికము.

కంబకవి రాజనరేంద్రుని మునిమనుమఁడగు మూఁడవ కులోత్తుంగుని యాస్థానమున నుండినతఁడు. (ఈ కులోత్తుంగుఁడు విక్రమచోళునికొడుకు, విక్రమచోళుఁడు రాజనరేంద్రుని కొడుకగు రెండవ కులోత్తుంగుని కుమారుఁడు.) కులోత్తుంగుఁడు కంబకవి పాండిత్యమును కవితాచాతుర్యమునువిని యతనిం దనయాస్థానమునకుఁ బిలిపించి కవిచక్రవర్తి బిరుద మొసంగి గౌరవించి విద్యాధికారిగా నుంచుకొనియెను. వీరిది క్రీ. పం్రడెండవ శతాబ్ది నపరభాగము. మొదటి కులోత్తుంగుని కాలమున — అనగా శతాబ్ది తుదిని ౧౦ శతాబ్ది మొదటను ఉండెనని కొందఱందురు. రాజునుగూర్చి కవి గ్రంథములందెచ్చటను ఒకవాక్యమైన కానరాకుండుట మిక్కిలి చిత్రము.

కంబకవి తిరువళుందూరున పూజారి (ఉవచ్చ) పనిచేయుచుండిన అనంతుఁడను పుణ్యపురుషునకు జనించెను. వీరిది వేలాళ (కృషికజీవి) కులము. కాళిదాసాది మహాకవుల చరిత్రముల వలెనే కంబకవి చరిత్రమును విస్పష్టముగాఁ దెలియరాదు. పిన్ననాఁడే తలిదండ్రులు గతించుటచే తిరువెణ్ణెయ్‌నల్లూర నుండిన శైడ్డెయప్ప (జటప్ప) అను నతఁడితనిఁబెంచి పెద్దఁజేసి విద్యాబుద్ధులునేర్పి గొప్పపండితునిగా కవిగా నొనరించెను కావునఁ దనపోషకుని నామము చిరస్థాయియగునట్లు లితఁడు తనరామాయణ మహాకావ్యము నందచ్చటచ్చటఁ జొప్పించెను. ఇతనికుమారుఁడగు అంబికాపతియు మహాకవి.

కంబకవి వాల్మీకి ననుసరించి తనరామాయణమును వ్రాసెను. అది కథానుసరణము మాత్రమేకాని భాషాంతరీకరణము కాదు. వర్ణనలు సంభాషణములు కతపోకడలు సొంతములు. ఇతఁడుపమలలోను వర్ణనా పద్ధతియందును కాళిదాసుని, శైలిని భక్తిని పోతనను తలఁపించును. సంస్కృతాంధ్రములందు వాడుకలోలేని యత్యద్భుతోపమలుప్రాపంచిక నిత్యవ్యవహారమున కానవచ్చునవి యిందు లెక్కకు మీఱి కలవు. ద్వితీయచతుర్థాశ్వాసము లితనికి మిక్కిలి యిష్టములు. దశరథుని మిథిలాప్రయాణమును మూఁడు వందల వృత్తములతోఁబెంచి నాయికా నాయకుల విహారలీలలు పుష్పావచయము జలక్రీడ మధుపానము మున్నగు విషయముల కవకాశము గల్పించికొని వర్ణించెను. దీనింబట్టియే కాఁబోలు! కంబరామాయణమన నెడతెగని వర్ణనములతో దీర్ఘతీర్ఘమైన దను లోకవ్యవహారము సిద్ధించి యుండనోపు.

ఇందేకక్కవ భాగమితఁడు తిరువెణ్ణెయ్‌నల్లూరను కొంతభాగము తీరువట్టి యూరను వ్రాసెను. కంబకవివ్రాసిన దాఱు కాండములే. ఉత్తరకాండమును సాలె కులమునఁ బుట్టిన వాణిదాసుఁడను కవి రచించెను. కంబకవి రామాయణమును పూర్తి గావించిన పిదప శ్రీరంగమునకేగి ఓంకారవిమానమున యోగనిద్రవహించు శ్రీరంగ నాథస్వామిని దర్శించి నమ్మాళ్వారులపై నొకగ్రంథమువ్రాసి యటఁగల మహాపండిత సభలోఁ దన రామాయణమును వినిపించి సభవారి మెప్పువడసెను. అందలి పండిత సభకు రంగమనివేరు. దానింబట్టియే లోకమున 'రంగమున కెక్కునా?' అను సామెత రూఢియైనది. సరస్వతి అంతాది (ముక్తపదగ్రస్తము) ఏరెఱ్ఱపదు (కృషిపై డెబ్బది) అనుగ్రంథములు కూడ నితనివే యందురు.

ఇతని కవిత్వము సరసము లలితపదాలంకార యుక్తము అర్థగంభీరము పండిత పామరరంజకము భక్తిప్రబోధకము నైనది. శైలి గంగాప్రవాహము ననుకరించును. రసస్ఫోరకముగా వర్ణించుటలో సీతఁ డద్వితీయుఁడు. అందులకుం దగిన ఘట్టములు కొన్నింటి నితఁడు కథ పోకడకు ననువుగా క్రమవిరుద్ధము విసుగులేకుండు తీరునఁ గల్పించుకొని యున్నాఁడు. చూడుఁడు. రామలక్ష్మణులు కౌశికుని వెంబడించిపోవుచుఁ గాంచినట్లు మిథిలాపురము వర్ణింపఁబడినది. అరణ్యగమనశ్రమము సీతకుఁ దోఁపకుండు నట్లుగా వృక్షపక్ష్యమృగ నదీనదములు మనోహరముగా రామునిచే వర్ణింపఁబడినవి. హనుమంతుని సీతాన్వేషణ నెపమునను రాముఁడు లక్ష్మణునకుం జూపు నెపమునను లంక వర్ణింపఁబడినది. ఇట్టివే అటనటఁ గొన్నికొన్నికలవు.

ముఖ్యములగు మార్పులు.

శ్రీరాముఁడు మిథిలా రాజవీథిలో తమ్మునితో మునితో నేగుచు మేడ మీఁదఁ నుండిన సీతఁగాంచుట, సీతయు రాముంగాంచుట, అందుపై వారి యనంగ దశావర్ణనము, దశరథుఁడు దుఃఖావస్థయందు తనకార్ధ్వదాహికములు భరతుఁడు చేయ రాదనుటచేఁ బదపడి వసిష్ఠుఁడు శత్రుఘ్నుఁ చేఁ జేయించుట, సీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమమునుండి పంచవటికేగుచు మార్గమధ్యమున జటాయువుంగాంచి సంభాషించుట, రావణుఁడు సీతను పర్ణశాలతోడ భూమిని కెల్లగించుకొని పోవుట, సుగ్రీవుఁడు తారను తల్లిగా భావించి గౌరవించుట, విభీషణుఁడు రావణునకు హిరణ్యకశిపు వధముఁదలు పుట, యుద్ధరంగమున విభీషణ కుంభకర్ణుల సంభాషణము, రావణుఁడు రాము లక్ష్మణ శరోధనుర్ధరులు గల్పించి చూపి సీతను బెదరించి తోఁగొన యత్నించుటకు మాయాసీతనుని గల్పించి వానిచే భూజాతకు దుర్నీతులుచెప్పించుట లోనగునవి. ఈకవి సుగ్రీవ విభీషణులకంటె వాలిని రావణుని కుంభకర్ణుని ఎక్కువగా గౌరవించును.

తెనిఁగింపు.

సంస్కృతకావ్యముల నాంధ్రీకరించుట సులభకార్యము. అందలి పదములు సమాసములు అట్లట్లే తుదిప్రత్యయములు చేర్చి యుపయోగించుకొనవచ్చును. అఱవ మునుండి యట్లుచేయుటకు వీలులేదు. తెనుఁగు సంస్కృతానుసారిణియైనది. అఱవ మట్లుగాక స్వతంత్రించియే యున్నది. రెండును ఒక మాతృకగల ద్రవిడభాషలేయైనను నిత్యవ్యవహారమందుగల పెక్కుపదము లర్థరూప భేదములులేక యున్నను ప్రకృతి ప్రత్యయ సంబంధమం దఱవమున స్వాతంత్ర్యమున్నది. మఱియు భాషాభివృద్ధి కవకాశ మెక్కువగానున్నది. పదముల నిచ్చవచ్చినట్లనుకూలముగా సృష్టించుకొనవచ్చును. తెనుఁగున నట్టి పద్ధతులు విరివిగాలేవు. అఱవమందలి విశేషణ పద్ధతి వింతగాఁ గాన వచ్చును. ఆపద్ధతి నా నవాజ్ఞలినిగూడఁ జాలచోట్ల మార్చివైచినది.

'కంబకవియే పండితుఁడు; కంబకవి యింటి కట్టుకంబముగూడ కవిత్వము చెప్పును; అను నా నుడులకుఁ గారకుఁడైన యిమ్మహాకవి కవిత్వమందలి గొప్పతనమును కొంతవఱకైన నాంధ్రులు గ్రహింపఁగలిగినచో నాపరిశ్రమము సఫలము కాఁగలదు. గ్రంథము గొప్పదిగావునఁ దెలిసియుఁ దెలియకయు దొనఁగులు దొరలియుండవచ్చు. అట్టివి తెలిసి తెలిపినవారికి వినయపూర్వక వందనము లర్పింతును.

ఒక క్రొత్త మార్పు.

ద్రుతము స్వత్వరూపము వహించినపుడు దానిపై వచ్చు పరుషము సరళము కారాదు; ఏలయన స్వత్వమజంతము. దానికి ద్రుతకార్యముంచుట యెట్లు పొసఁగును? కావున నట్టిచోటులను సముచ్చయమగు నువర్ణము మీఁదను సరళాదేశము మానితి.

సహాయులు.

తెనిఁగించునపు డారణ్యకాండమున ఉభయభాషాప్రవీణ శ్రీ అయ్యాదొరాచార్యకవిగారును కిష్కింధాకాండమున విద్వాన్ శ్రీ మునిరత్నపిళ్ళగారును నాకెక్కుడుగఁ దోడ్పడిరి. శ్రీ. జి. వెంకటస్వామి నాయఁడుగారును విద్వాన్ శ్రీ సాంబశివపిళ్ళగారును శుద్ధప్రతి వ్రాసియిచ్చిరి. మిత్రుల ప్రేరణముచే 'దక్షిణ' యనుపేర కృతికర్తృ (నా) జన్మాదికమును శ్రీ నాగసరసింహులు నాఱునింహారు వ్రాసిరి. మైసూరు యూనివర్సిటీ ప్రోచాన్సలరుగానున్న డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు నాయందు గల యధిక వాత్సల్యముచే దీనికి అమూల్యమగు పీఠిక వ్రాయుచున్నారు. అది రెండవసంపుటముతోఁ జేర్చి పాఠకులకు సమర్పింతును. ఇట్లు నాకన్నివిధములఁ బ్రోత్సాహమొసంగిన వీరిమేలు నా జీవితాంతమువఱకు మఱవఁజాలను.

ముద్రణము.

ముద్రణకార్యము పెక్కు-చిక్కు-లకు లోనై ఆజేండ్లు కడచినవి. కాగిత ములు దొరకక కొంతకాలము. మితిమీఱిన వెలలై కొంతకాలము. అనుకూలసూచనలు తోఁచినపు డార్థిక దుస్థితి. ఇట్లుకాలము, కడచిపోవుచుంట గాంచి నాబాల్య మిత్రులు భాషాప్రియులునగు శ్రీ బొమ్మయపల్లి అప్పాసామిపిళ్ళగారు నాకంపె నధిక శ్రద్ధగై కొని శ్రమతోర్చి తిరిగి తమ పలుకుబడిని పూర్తిగా నుపయోగించి రాజపోషకులను పోషకులను ప్రోత్సాహకులను చందాదారులను చేర్చి ధనము ప్రోవుచేసి ముద్రణ వ్యయమునకొనఁగి ముద్రితగ్రంథమును కన్నులఁగాంచ దీఱుగొని ప్రథమ సంపుటము పూర్తిగావించి యొక మహాయజ్ఞము నెఱవేర్చిన ట్లానందమందినారు. అట్టి సుహృ ద్రత్నమగు శ్రీఅప్పాసామిపిళ్ళగారికిని వారికితోడఁపాటుగా కార్యక్లేశమునహించి ముద్రిత గ్రంథమును కనులఁజూడఁగోరిన భారతపౌరాణికులు శ్రీ తిరువేంగడ పిళ్ళగారికిని ఆనందా శ్రమస్థాపకులగు శ్రీ శాంతానంద స్వాములవారికిని గాండ్లపల్లి రామకృష్ణారెడ్డిగారికిని ఎట్లేపల్లి గ్రామస్థులు శ్రీపుల్లూరి నారాయణసామిరెడ్డిగారికిని కాణిపాకుపట్నం శ్రీ లోకనాథపిళ్ళ B. A. గారికిని తక్కి-నమిత్రులకును రాజపోషకులకు, పోషకులకు, ప్రోత్సా హకులకు నేతక్క-థానాయకుఁడు నిష్టదైవమునగు శ్రీ కోదండరామచంద్రుం డితోధి కాయు రారోగ్య భోగభాగ్యము లొసంగుఁగాక.

ముద్రణభారము నాకొలఁదికి మీఱినదని యెఱిఁగి తమ యౌదార్యము ప్రేమతోఁజూపి ధనసాహాయ్యము చేసిన గణ్యులు.

మహారాజపోషకులు.

శ్రీ శ్రీ ముద్దుబంగారి శేషాచలపతిరాజులుంగారు, జమీందారు, బంగారిపాళెం. ... 216—0—0

శ్రీ శ్రీ రాజా సుగటూరు ఇమ్మడి వీరబసవ చిక్క-రాయ యశోవంత బహద్దరు జమీందారువారు, పుంగనూరు ... 250—0—0

116 రూ. ఒసఁగిన రాజపోషకులు.

శ్రీ T. మునిస్వామినాయఁడుగారు, మోటకాంపల్లి, కొత్తకోట.
,, N. చెంగల్ రెడ్డిగారు, మండీ, పాకాల.
,, P. వెంకటరెడ్డిగారు, తుంబకుప్పం.
,, G. వెంగమనాయఁడుగారు, నలవెంగనపల్లి.
,, మద్దూరి వెంకటరామయ్యగారు, పురోహితులు, పుల్లూరు.
,, రామస్వామిరెడ్డిగారు, కొత్తకోట.

శ్రీ N. P. వెంకటకృష్ణయ్యనాయఁడుగారు, చిత్తూరు.
,, N. P. చెంగల్రాయనాయఁడుగారు, డిస్ట్రిక్టుబోర్డుప్రెసిడెంటు, చిత్తూరు.
,, మణియం శ్రీనివాసులు నాయఁడుగారు, నలగాంపల్లి.
,, మునిస్వామిరెడ్డిగారు, మొట్లుకూరు.
,, K. గోవిందరెడ్డిగారు, కల్లూరుపల్లి.
,, మణియం గోవిందరెడ్డిగారు, నల్లంగాడు.
,, V. శేషాచలమునాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, మణియం చెంగల్‌రెడ్డిగారు, గుండ్లకట్టమంచి.

ఏఁబది రూపిక లొసఁగిన పోషకులు.

శ్రీ B. L. నరసింహులు నాయఁడుగారు, బొమ్మయపల్లి.
,, Y, మొగిలిరెడ్డిగారు, దండువారిపల్లి.
,, మునిమాదిరెడ్డిగారు, నల్లంగాడు.
,, B. గోవిందరెడ్డిగారు, బుడితిరెడ్డిపల్లి.
,, B. వరదారెడ్డిగారు, మత్యం.
,, B. C. మునిసామిరెడ్డిగారు, మత్యం.
,, K. వెంకటమునిసామినాయఁడుగారు, మండీ, చిత్తూరు.
,, P. చిన్నమరెడ్డిగారు, పెరియంబాడి.
,, P. రామకృష్ణారెడ్డిగారు, గాండ్లపల్లి.
,, P. మునిరెడ్డిగారు, కాళేపల్లి.
,, T. మునిరత్నంరెడ్డిగారు, తుంబలవారిపల్లి.
,, T. చిన్నికృష్ణారెడ్డిగారు, తుంబలవారిపల్లి.
,, M. గురుమూర్తిరెడ్డిగారు, ఎత్తేపల్లి.
,, P. రామారెడ్డిగారు, ఎత్తేపల్లి.
,, P. వెంకటరెడ్డిగారు, ఎత్తేపల్లి.
,, P. రాఘవరెడ్డిగారు, ఎత్తేపల్లి.
శ్రీ ఆనందాశ్రమ భక్తులు, ఎత్తేపల్లి.
,, V. సుబ్బానాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, చ. సుబ్బానాయఁడుగారు, కొండ్రాజుకాల్వ.
,, P. నారాయణరెడ్డిగారు, పల్లెచెఱువు.
,, P. శంకరరెడ్డిగారు, పల్లెచెఱువు.

ఇరువదియైదవ రూపకము ముద్రణమున సాహాయ్యము చేసిన ప్రోత్సాహకులు.

శ్రీ J. మునసామిరెడ్డిగారు, కల్లూరుపల్లి.
,, K. సుబ్బారెడ్డిగారు. కల్లూరుపల్లి.
,, P. సుబ్బారెడ్డిగారు, మహానముద్రం.
,, మణియం. కుప్పిరెడ్డిగారు, మహానముద్రం.
,, B. పాపానాయుడుగారు, బొమ్మయపల్లి.
,, B. కస్తూరినాయుడుగారు, బొమ్మయపల్లి.
,, M. K. రామిరెడ్డిగారు, తుంబకుప్పం.
,, K. బాలకృష్ణపిళ్ళగారు, గాజులపల్లి.
,, V. నాగమనాయుడుగారు, కొండ్రాజుకాల్వ.
,, V. చిన్న బోడియ్యనాయుడుగారు, కొండ్రాజుకాల్వ.
,, V. సీనయ్యనాయుడుగారు, కొండ్రాజుకాల్వ.
,, K. నల్లయ్యనాయుడుగారు, కొండ్రాజుకాల్వ.
,, మణియం. గోవిందరెడ్డిగారు, అరగొండ.
,, B. మునిరత్నంరెడ్డిగారు, ఎగువమత్యం.
,, కొ. వెంకటపెరుమాళ్లురెడ్డిగారు, ఎగువమత్యం
,, K. దొరసామిరెడ్డిగారు, ఎగువమత్యం.
,, భాస్కరరెడ్డిగారు, ఎగువమత్యం.
,, గ. దొరసామిరెడ్డిగారు, ఎగువమత్యం.
,, వ. లింగమనాయుడుగారు, ముట్టుకూరు.
,, B. చెంగల్‌రెడ్డిగారు, మత్యం
,, M. సుబ్బారెడ్డిగారు, మత్యం.
,, B. చిన్నవరదారెడ్డిగారు, మత్యం.
,, A. రామచంద్రారెడ్డిగారు, మత్యం
,, K. మురుగేశముదలిగారు, మురుకంబట్టు.
,, మునిరెడ్డిగారు, వావిల్‌తోట.
,, V. బాలకృష్ణారెడ్డిగారు, V. M. వావిల్‌తోట.
,, P. శ్రీరాములురెడ్డిగారు, వావిల్‌తోట.
,, T. రామకృష్ణారెడ్డిగారు, తలుపులపల్లి.
,, T. రామచంద్రారెడ్డిగారు, తలుపులపల్లి.
,, P. రామలింగారెడ్డిగారు, కాళేపల్లి.
,, K. S. అణ్ణామలైపిళ్ళగారు, గోరంట్లపల్లి.

శ్రీ P. విశ్వనాథరెడ్డిగారు, ఎత్తేపల్లి.
,, మారం. చిన్నమునసామిరెడ్డిగారు, పుల్లూరు.
,, ముప్పూరి ముససామిగారు, పుల్లూరు.
,, సుబ్బరాజుగారు, డ్రిల్‌మాస్టరు, అరగొండ.
,, K. సత్యనారాయణమూర్తిగారు, B.A., B.Ed., హెడ్మాస్టరు, B. H. School, Puttur.
,, S. రాజగోపాలనాయఁడుగారు, పాకాల.
,, M. లక్ష్మయ్యనాయఁడుగారు, పాకాల.
,, N. రంగయ్యనాయఁడుగారు, పాకాల.
,, R. కృష్ణయ్యనాయఁడుగారు, పాకాల.
,, M. రంగయ్యనాయఁడుగారు, పాకాల
,, కరణం మునిరత్నపిళ్ళగారు, మొగిలివెంకటగిరి.
,, అరుణామలై రెడ్డిగారు, చెర్లోపల్లి.
,, మణియం మునిరెడ్డిగారు, తొడతర.
,, మణియం వెంకట్రామారెడ్డిగారు, మల్లకుంట.
,, K. మునసామిరెడ్డిగారు, కట్టకిందపల్లి.
,, రంగారెడ్డిగారు, కట్టకిందపల్లి.
,, కరణం సుబ్రహ్మణ్యపిళ్ళగారు, పట్రపల్లి.
,, కరణం నాగరత్నపిళ్ళగారు, పట్రపల్లి.
,, కరణం నాగరత్నపిళ్ళగారు, పుత్తూరు.
,, పెద్దబ్బనాయుఁడుగారు, మోనుగులపల్లి.
,, మణియం రామలింగారెడ్డిగారు, పాటూరు.
,, డాక్టరు రామస్వామిరెడ్డిగారు, చిత్తూరు.

మణియము వాగ్దానముచేసినవారు కొందఱు గలరు. వారిపేరులు రెండవసంపుటమున ప్రకటింతును. వీరికెల్లరకును కృతజ్ఞతాపూర్వక వందనములతో నీప్రథమసంపుటము సమర్పించుచు త్వరలోనే తక్కిన రెండవసంపుటమును అందఁజేయుటకు విన్నవించుచున్నాఁడను.

ఇట్లు,
సుజన విధేయుఁడు,
శ్రీ రా ము లు రె డ్డి.

క్రింది సవరణల్లను మున్నుగ గ్రంథమందు గావించుకొని మఱి చదువఁ జదువరులు ప్రార్థితులు.

పుట.	పం క్తి.	తప్పు.	ఒప్పు.
౧౩	౨౯	వచించు	వసించు
౨౮	౨౩	గ్రవాద్య	గ్రవ్యాద
౨౫	౧౫	రాజ్యబు	రాజ్యంబు
౨౭	౨౨	పజలంబు	పజ్జలజాబు
౩౦	౧	పోన	పోవ
౩౮	౧౫	౨౬	శిఒ
౪౦	౩౦	సత్పురుష!	సత్పురుష
౪౯	౧౪	డయ్యెక్	డయ్యె
౬౩	౮	యహ్యాల	యహ్యాల్య
౬౬	౩	వస్త్రమ్ములల్	వస్త్రములుక్
౭౮	౭౮	నీతి	పీత
౭౯	౭౧	క్రొంవిరి	క్రొవ్వారి
౮౯	౭౩	మొగమ్మును	మొగమ్ములు
౮౭	౫	బొండె	బొంద
౯౩	౧౯	ఝుర	ఝుర
౯౮	౬	దొంద	దొంద
౯౬	౭౭	నిర్ఝర	నిష్ఝర
౧౧౨	౧౨	నిర్ఝరిణి	నిర్ఝరిణి
౧౧౩	౨౮	గడలిఁ	గడ్డలిం
౧౧౭	౧౬	నొంది	నొంది
౧౧౯	౧౪	బైనవై చి	బెనవై చి
,,	౭౨	త్రోవలలో	త్రోవల
౧౨౭	౨	రామునందు	యశమునందు
౧౩౦	౪	నజ్జ	నబ్జ
,,	౨౨	పూ ర్తిగ	పూ ర్తిగా
౧౩౬	౨౭	నరుణు	ఆరుణు
౧౪౨	౧౩	ఇరువుఱు	ఇరువురు
౧౪౬	౨౬	జానితో	జానితో
౧౫౭	౨౫	మణులతో	మణులతో
౧౫౯	౨౭	మేలల్సుప్ర	మేల్సలుపు
౧౬౨	౨౭	గోరెద	గోరెద

పుట.	పం క్తి.	తప్పు.	ఒప్పు.
౧౯౪	౩	శమకు	దండి
౨౧౬	౧	ఎ	ఒ
౨౪౨	౧౬	ణవి	ణీవి
౨౪౫	౭	నొసగఁ	నొసఁగ
౨౬౪	౨౫	మంజిలి	మంజలి
౩౦౨	౧౩	నీరుగ	నీఱుగ
౩౦౩	ా	రండనును	రండనుచు
౩౦౭	్	బందువ్	బందువక్
౩౧౬	౧౪	కుఁడు నే	కుండు నే
౩౨౬	౨౨	హృష్ట	దార్ఢ్య
౩౨౭	౫	దోర్మ్రల	దోర్బల
౩౩౦	౨౭	హేమ	హేమ
౩౩౭	ఎ	వాతఁడు	నాతఁడు
౩౩౮	౧౨	మదంబున	మదంబున
౩౪౫	౫	యెని	యేని
౩౪౬	౩	డండ్డము	దండము
,,	౧౯	ప్రతిప్రతా	పతిప్రతా
౩౫౪	౨౭	రమ్ము	రమ్మ
౩౫౭	౧౮	కోఅలు	కోఅల
౩౬౪	ఎ	లక్ష్మణు	లక్ష్మణు
౩౭౯	౨౮	దెల్ప్పఁడు	దెల్పఁడు
౪౦౦	్	నవధామతిని	నవధానమతిని
౪౧౯	౧౧	ఁబట్టుము బట్టు వీడుచుక్	దూఁటుచుమ ష్టిపోటులఁ
౪౩౭	౩౦	కెగి	కేగి
౪౩౪	ా	ధరజూఁప	ధరఁజూపఁ
౪౩౯	౩౦	వసుధ	వసుధ
౪౫౧	ా	జాంకురి	జ్జాంకురి
౪౭౨	౧౩	వెన్న	వెన్న
౪౮౧	౨౬	నిర్ఝరంబు	నిర్ఝరంబు
౪౮౭	౩౦	మేతు	మేరు





క. అప్పాసామిపిళ్ళై,
బొమ్మయపల్లి.

శ్రీ

దక్షిణ.

౧

ఉ॥ శ్రీమ దనంత కోటి గుణ ♦ సేవితుఁ డర్యమ వంశ సింధు పూ
ర్ణామృత ధామఁ డుజ్జ్వల శ ♦ రాసన ధారుఁడు ప్రావృ డంబుద
శ్యాముఁడు జానకీ రమణుఁ ♦ డౌ రఘురామ నృపుండు మద్గురు
స్వామి కభీష్ట సంపద లొ ♦ సంగి కృపామతిఁ బ్రోచుఁ గావుతన్.

౨

తే॥ ప్రకృతి కల్యాణ మంటప ♦ ప్రాక్ప్ర వాట, మందు పవడాలు పండు పు ♦ ణ్యంపువేళఁ
జిలిసిచిలుకలుగానము ♦ ల్సేయునాదు, తెలుఁగువనమునఁగ్రొంగ్రొ త్త♦ వెలుఁగులేమొ?

౩

చం॥ మలయ సమీర డింభములు ♦ మాటికి మాటికి రాలు మంచు చు
క్కల సుర భొన్న పూ లరుణ ♦ కాంతుల సానలు దీరి నెత్తిపై
జలజల రాలుచుండ నటఁ ♦ జంద్ర శిలోపరిభాగ నిష్ఠయై
కలుముల కన్నె చందమునఁ ♦ గన్పడు నాయమ యెవ్వరో కదా!

౪

ఉ॥ నీలమణి ప్రభల్ విరియు ♦ నిర్మల నేత్ర సరోజముల్ జరీ
మేలు ముసుంగు నీడల ని ♦ మీలనముం బొనరించి భావ సౌ
ధాలఁ జరించు నో సుచరి ♦ తా! ఎవరమ్మ! సమస్త విశ్వమున్
బాలన సల్పు శీవి కను ♦ పట్టు భవ న్ముఖ మండలంబునన్.

౫

తే॥ ఓ యపూర్వ వర్చస్వినీ! ♦ ఒక్క మాట, చెప్పు మెవరవో నిన్ను చూ♦చినది మొదలు
నీదు చరణాలకడఁ జిన్ని ♦ నిసుఁగు పోల్కి, నాటలాడఁగ భ్రమ పుట్టె ♦ నాత్మలోన

౬

తే. ఓసి! అమృత శకుంతమా! - ఒక్క ఱుణము, నీమనోహరగానమ్ము♦నిలుపు మింక
జాలు జాలుగఁ బుండరీ♦ కాలు విరియ, నాణి ముత్యాలు పండించు ♦ నమ్మ యిపుడు

౭

తే॥ ఏమికే తల్లి! ఎచ్చటి ♦ దీ యపూర్వ, కాంతి వికసిల్లె విద్యుత్ప్ర ♦ కాశమట్లు
తెలుఁగుఁదల్లివా! ధన్యోస్మి!♦ తెలియ నైతి, నై ఁదుమపచారములనమస్కారశతము

౯

తే॥ అస్మ దాంధ్ర భాషా ప్రపం ♦ చాధినేత్రి, మంచు టిరు లీన కరముల ♦ మాయు వేశ
నాడఁబోవు తీర్థం బెదు ♦ రయిన యట్లు, కానఁబడితివి కన్నుల ♦ కఱవు దీఱు

౯

ఉ॥ భావ పథాంబర స్థలికిఁ ♦ బందిరు లొడ్డిన సన్న జాజి పూఁ
దీవెల నీడలం దరుగు ♦ దెంచి భవ త్సముఖమ్ముఁ జేరితిఁ
బోవుద మస్మదీయ గురు ♦ మూర్తి గృహంబున కింక రమ్ము నీ
కా విమలాత్ముఁ డీయఁగలఁ ♦ డచ్చపుఁ గప్రపు మంగళారతుల్

౧౦

చ॥ తెలియదె నీకు నాదు గురు ♦ దేవుఁ డనంగ నలంతివాఁడె లాం
గలమున నుర్వీ జీల్చి కన ♦ కంపుఁ గరుళ్లను పెల్లగించు కాఁ
పుల యెకిమిఁడు కాఁడి పలు ♦ పుల్ ననలెత్తి సుమింప విశ్వ మం
గళముగఁ బాడు నత్క-వి పి ♦ క ప్రవరుండు త్రిలిఙ్గ భారతీ!

౧౧

ఉ॥ మామిడి పూల చెల్వలకు ♦ మూ క్తిక సంతతు లిచ్చు కామదీ
కామిని పాదమాన మృష ♦ గాదిది పూతలపట్టు రెడ్డి శ్రీ
రాములనంగ నొక్క- కవి ♦ రాజు సుమా! విరియించె నెన్నియో
కోమల నవ్య కావ్య సుమ ♦ గుచ్ఛములఁ- భవ దంఘ్రి పూజకై.

౧౨

తే॥ అతఁడు కమ్మని కైతల ♦ నల్లుకొనుచు, నభ్ర సంచర దమృత వి ♦ హంగమట్లు
పరమ పావన కవితా ప్ర ♦ పంచమందు, స్వేచ్ఛగా విహరించు వి ♦ శృంఖలుండు.

౧౩

తే॥ పతిత సంఘము నుద్ధరిం ♦ పఁగ నతండు, మహిష శతక మిషటికిలి ♦ మందలింపు
వ్రాసి సంస్క- ర్త యని పేరు ♦ వడసె నంత, నార్యు లభినవ వేమన ♦ యని పిలిచిరి

౧౪

తే॥ లాక్షణిక లోకమునకుఁ బ ♦ రీక్ష పెట్టి, వెట్టి మొట్టి వ్రాతల వెలి ♦ వేసి యతఁడు
తెనుఁగునకు రూపు రేకలు ♦ దిద్ది తీర్చి, ఆంధ్ర పాణిని యను బిరు ♦ దందినాఁడు.

౧౫

తే॥ కవిత కొకనాఁడు కల్యాణ ♦ భవన మయిన, చంద్రగిరిలో నిటీవల ♦ జరిగినట్టి
పండితుల సభలోన "ని ♦ ద్వత్క-వికుల, తిలక" మను బిరు దీతండు ♦ తీసినాఁడు.

౧౬

మ॥ కవియై పండితుఁడై విమర్శకుఁడునై ♦ గాంధర్వ విద్యా రహ
స్య విదుండై మఱి గొప్ప లాక్షణికుఁడై ♦ సరస్క- ర్తయై మైథిలీ

ధవ భక్తుండయి తెల్గునాఁటఁ గల పె ♦ ద్దల్ తన్ను మన్నించి గా
రవ భావంబునఁ జూడఁ గర్వక కవీం ♦ ద్ర బ్రహ్మ రాణించెడిన్.

౧౭

తే॥ కవులు పండితు లెందఱో♦గలరు క్షాని, తెలుఁగు మిన్నుఁ దాఁకెలుఁగు రి♦క్క–లకు నధుమఁ
బాల్క–డలిబిడ్డ పూతల ♦ పట్టు రెడ్డి, అతని చరితము శ్రవణీయ ♦ మద్భుతంబు.

౧౮

తే॥ శిష్య వత్సలుఁ డాతఁ డా ♦ శీస్సు లిడఁగ, నతని శిష్యు లనేకు ల ♦ హార్నిశములు
తెలుఁగుఁ దోఁటలో వలపుల ♦ చిలుకలట్లు, పాడుచున్నారు మ్రోడులు ♦ పల్లవింప.

౧౯

తే॥ కమలినీస్వామి కరుణ న ♦ క్షత్ర నమితి, నీల వియ దంగణంబునఁ ♦ బూల తోఁట
నాటునట్లుల దచ్ఛిష్య ♦ కోటి యతని,కీ ర్తి కౌముదులను వెలిఁ ♦ గించుచుండు.

౨౦

తే॥ వారి నడుమను చిన్నారి ♦ తార నేను, ద్రోణుఁ డర్జునునట్లు మ ♦ ద్గురుఁడు నన్ను
ప్రేమ దై వాఱుఁ జూచి దీ♦వించుచుండు,నాగనరసింహు లనియం(ద్రు♦నన్ను జనులు.

౨౧

తే॥ నాదు గురుదేవుఁ డిచటికి ♦ నన్ను పంపెఁ, బోవుదము రమ్ము తద్దేహ ♦ మునకు,దారి
నడుమ నాతని చరితము ♦ నుడువువాఁడ, నాలకింపు మధ్వశ్రేమ ♦ మడఁగునమ్మ.

౨౨

తే॥ చిలిపి చిలిపివి వన్నెల ♦ చిన్నెలవియుఁ, జిత్రమయినవి క్రొ త్తని ♦ చెడనివియును
కావ్య భూషణముల ననే ♦ కముల నీకుఁ, గాన్క–లిడె నిడుచున్నాఁడు ♦ కదలిరమ్ము.

౨౩

తే॥ కోహినూరును దలదన్ను♦క్రొత్త క్రొత్త,మణులు పొదిఁగిన సౌవర్ణ ♦మకుట మొండు
కంబరామాయణంబునఁ గ్రాలు దానిఁ, గడఁక నిర్మించియున్నాఁడు ♦ కాంతు రమ్ము

౨౪

ఉ॥ కంబముఁలే కవిత్వమును ♦ గానము నేయఁ బూనర్చినట్టి శ్రీ
కంబుని కబ్బముఁ దెలుఁగు ♦ గా నొనరించుట నోటిమాటలే!
అంబరవీథిఁ దారకలు ♦ నర్యముఁడుఁ శశి వెల్గు దాఁక ని
త్యంబయి తెల్గు నాఁటి చరి ♦ తంబున నాతని కీర్తి వెల్గదే!

౨౫

తే॥ లలితములుఁగోమలములునౌ♦తలఁపులలఁ,బూలపడవెక్కి–రావమ్మ!♦ పోవుదమిఁకఁ
దెల్లు వేయుచు మద్గురు ♦ దేవు చరిత, క్రమగతిఁ బాడుచుఁగలంబుఁ ♦ గడపువాఁడ

౨౬

ఉ॥ చూత వనంబులుఁ శకున ♦ నూక్తులు శ్యామల సస్యముల్ ఫరో
జాత లన త్తటాకములు ♦ శాద్వల సీమలు మింటిఁ జూచు నాఁ

బోతుల అంకెలుగ గలిగి ♦ ముచ్చటఁ గొల్పుచునుండు నెంతయుఁ
బూతలప ట్టనంగ నొక ♦ ప్రో లల చితుర మండలంబునఁ.

౨౭

సీ॥ హాలముచే వసుమతీ ♦ తలము వ్రయ్యలు సల్పి, వేదల కన్నంబు ♦ పెట్టువారు
గలముచేఁ గమ్మని ♦ కావ్యముల్ రచియించి, కవితకుఁ గంకణా ♦ లట్టువారు
కత్తిచేఁ బగవారి ♦ కంఠమ్ములను ద్రుంచి, మాతృదేశము కీర్తి ♦ మనుచువారు
కలిమిచేఁ బెద్దమ్మ ♦ కథఁ గట్టువడఁ జేసి, శిబి కర్ణులను దీలు ♦ సేయువారు

తే॥ రెడ్డి బిరుదాంకితులు గడు ♦ దొడ్డవారు, సదమల చరిత్రు లసములు♦సదయమతులు
మేటి కాఁపులు నగు పాకనాటివారు, ప్రథమ గణ్యులు పూతల ♦ పట్టునందు.

౨౮

తే॥ చదల రిక్కలఁ గైరవ ♦ స్వామివోలెఁ, బాకనాటి క్షోడులలోనఁ ♦ బ్రణుతి కెక్కె
శ్రీనివాస పదాంబుజ ♦ ధ్యాన రతుఁడు, పూత చరితుఁడు శ్రీ పెద్ద ♦ బుచ్చిరెడ్డి.

౨౯

తే॥ అతని సహధర్మచారిణి ♦ యనుపమాంగి, భర్తృ సేవానురక్తయూ ♦ పరమసాధ్వి
దీన జన హిత చింతనా ♦ ధీన హృదయ, అమలిన గుణాలవాల ల ♦ క్ష్మమ్మ యనఁగ

౩౦

తే॥ ఆయమకు నాతఁ డాతని ♦ కాయమయును, దగుమురని పిన్న పెద్దలు ♦ పొగడుచుండఁ
బరిమళ ప్రసవంబుల ♦ పగిది వారు, హాయిగాఁ గాఁపురమ్మును ♦ చేయుచుండ్రి.

౩౧

తే॥ కూటికిం గుడ్డ కింతయుఁ ♦ గొదువలేదు, కాని వారిని బిడ్డలు ♦ లేని కొఱత
యొకటి మాత్రము వేధించు ♦ చుండె నకట, నోచరాని నోముల నెల్ల ♦ నోచినారు.

౩౨

తే॥ అతఁడు పెదబుచ్చిరెడ్డి మ ♦ హాతపస్వి, పుడమి తల్లిని పూజించు ♦ పుణ్యమూర్తి
సంతు లేదని దుఃఖిత ♦ స్వాంతుఁ డయ్యె, సుతులు లేనట్టి వారికి ♦ గతులు గలవె?

౩౩

చ॥ కలిగిరి మీఁద మేటి కన ♦ కంపుఁ గిరీటము నుంచినట్లు దే
వళము నొకండు గట్టి కడు ♦ భక్తిని వేంకట శైల నాయకుఁ
నిలిపి తదాలయంబునఁ ♦ నిష్ఠమెయిఁ దప మాచరించె న
య్యలఘుఁడు రెడ్డి వంశ కల ♦ శాంబుధి చంద్రుఁడు సంతుకోసమై

౩౪

తే॥ బుచ్చిరెడ్డినల్పిన తపం - బునకు మెచ్చి, మంగళప్రదుఁ డలమేలు - మంగభర్త
దయ నొనంగిన యట్టి పొం - ధమ్మ లనఁగ, నతనికి జనించి రంతట - సుత లిరువురు.

౩౫

తే॥ కొమరితలు పుట్టిరే కాని-కొడు కొకండు, కలుగఁగారాదె యనుచువ్యా ♦ కులతనొంది
రామచంద్రున కంత స్వ ♦ గ్రామమునసె, యతఁడు గట్టించె నొక్క- దే ♦ వాలయంబు

౩౬

శా॥ ఆ దేవాలయమందు బుచ్చినృపుఁ డా - హా! రామదాసట్లు సీ
తాదేవీప్రభు పాద పంకజ యుగ ♦ ధ్యానామృతాస్వాదనో
న్మాదుండై మఱచెఁ బ్రపంచమును రా ♦ మస్వామి తాబొమ్మ కా
పాదిల్లెఁ నవ జీవన ప్రభలు త ♦ ద్భక్తి ప్రభావంబునఁ.

౩౭

మ॥ కడలిం బుట్టిన వన్నెలాఁ డిరులలోఁ ♦ గాల్దప్పి చేసున్న పా
ల్కడవఁ బ్రద్దలు గొట్ట వెల్వడు సుధా ♦ కాంతుల్ వడిఁ గల్వలఁ
విడుగఁ జేసిన యట్లు రామ భజనా ♦ వేశమ్ము తేనెల్ స్రవిం
చెడు కావ్య ప్రసవాల విక్కవిరియిం ♦ చెఁ బుచ్చిరాట్ హృల్లతఁ.

౩౮

మ॥ శరదిందూదయ నిర్మల స్మితముతో ♦ సర్వంసహా మంగళం
కర దృఙ్నీలమణి ప్రకాశములతో ♦ శ్రీవేయు హారాళితో
ధరణీనందనతో రఘూత్తముఁ డెడం ♦ దఁ నిల్చి కేల్సాచఁ ద
త్పరుఁడై కావ్యము లిచ్చె రెండుపదు లా ♦ తం డెంత ధన్యాత్ముఁడో!

౩౯

తే॥ తమస యొడ్డునఁ దృణ కుటీ ♦ రమున మున్ను, రామకథలు పాడిన కవి ♦ రాజు లీల
రామ మందిర ప్రాంగణ ♦ సీమ నితఁడు, గాన మొనరించెఁ దన హరి ♦ కథల నెల్ల

౪౦

తే॥ అనుదినం బాతఁడు వచించు ♦ హరికథలను, వినుటకై వచ్చుచుండిన ♦ వేలకొలఁది
జనులు భాగవత శ్రేష్ఠుఁ ♦ డనుచు నతనిఁ, బిలుచుచుండిరి గౌరవ ♦ విలననముగ.

౪౧

తే॥ గాజు బలుబుల విద్యు త్ప్ర ♦ కాశమట్లు, వలపు రసగుండ్లలో దీప ♦ కళిక లీల
జానపదుల నిర్మల మాన ♦ సముల జ్ఞాన, కళలు విరియించె బుచ్చయ్య ♦ కలితకీర్తి

౪౨

ఉ॥ అన్యములఁ స్మరించక య - హర్నిశ మిట్టులు పెద్దబుచ్చిరా
జన్యుఁడు జానకీ హృదయ - సారస బాల విక శ్తనున్ జగ
న్మాన్యుని రావణాద్యసుర - మర్దను మాననమందు నిల్పి సా
జన్యముతో భజించె దివ - సంబులు కొన్ని గతింప నయ్యెడఁ.

౪౩

ఉ॥ ఓ విమలామృతాకర మ ♦ హోజ్జ్వల మూర్తి! త్రిలిఙ్గ లోక మూ
ర్తా! వినవమ్మ! ఇట్లు నిర ♦ తమ్మును తన్ను భజించు భక్తునిఁ
బ్రోవఁగ నెంచెనో రఘువ ♦ రుం డన బుచ్చయ ధర్మపత్ని నం
భావిత పుణ్యశీల శ్రిత ♦ వత్సల యంతటఁ దాల్చె గర్భముఁ.

౪౪

తే॥ పాదుశౌహికి సామ్మును ♦ పాఱవై చి, దాసు చెఱ విడిపించిన ♦ ధర్మమూ ర్తి
బుచ్చిరెడ్డి కాంక్షలు దీర్చి - ప్రోవలేఁడె? నిమ్మళముగ లక్ష్మమ్మకు ♦ నెలలు నిండె.

౪౫

మ॥ పరఁగఁ వేయియు నూఱు లెన్మిదియుఁ దొం ♦ బై రెంట నేప్రేలుకుఁ
సరియూ నందన చైత్ర శుద్ధ నవమిఁ ♦ సర్వంసహా పుత్తి వా
సరమం దద్దమరేయిఁ బుష్యమిని ప్రాం ♦ చ చ్చాప లగ్నంబునం
దు రఘూత్తంసు దయఁ జనించెను సుపు ♦ త్త్రిం డంత లక్ష్మమ్మకుఁ.

౪౬

తే॥ పెన్నిధిని హాత్తుగఁ జూచు ♦ వేదలీల, బుచ్చిరెడ్డి మహానంద ♦ మున మునింగి
సహజగుణమగు తన కృత ♦ జ్ఞత రహింపఁ, బరవశుండయ్యె రఘురామ ♦ భజనవలన.

౪౭

ఉ॥ రాము వరప్రసాదమున ♦ రాముఁడు పుట్టిన పుణ్యవేళ నా
రాముని దేవశాలఁ గపు ♦ రంపుఁ బ్రభల్ వికసించునప్పు డా
రాముని భక్తుఁ డుల్లమున ♦ రంజిలఁ బుట్టిన కారణాన శ్రీ
రాములురెడ్డి యంచు నను ♦ రాగపుఁ బేరిడె నంత బిడ్డకుఁ.

౪౮

కం॥ తదనంతర మిరువురు సుతు, లుదయించిరి వారి వెనుక ♦ నొక సుత కలిగెఁ
ముదితాశ్రుకణము లొల్కఁగఁ, బెదబుచ్చయ రామచంద్ర ♦ విభుని నుతింపఁ.

౪౯

ఆ॥ వారలందు దొలి కు ♦ మారుండు మన్మథా, బ్దమున శ్రావణమున ♦ బహుళమందు
అష్టమిని జనింప ♦ నతనిఁ గృష్ణారెడ్డి, యనిరి తల్లిదండ్రు ♦ లతి ముదమున.

౫౦

సీ॥ బాలకృష్ణుం డాంధ్ర ♦ భాషలోనన కాదు, సంస్కృతాంగ్లంబులఁ ♦ జదువులయ్య
అరయ నుద్యోగమే ♦ పురుష లక్షణ మమ, నారోగ్యకీ బాటించి ♦ యన్నయట్లు
తానును చిత్పుర ♦ స్థానోన్నత పాఠ, శాలాంధ్రపండిత ♦ స్థాన మందె
విద్వాంసుఁడయ్యును ♦ విద్వాత్ పరీక్షలో, ను తీర్ణుఁ డయ్యె ను ♦ ద్యోగమునకు

తే॥ అతఁడు కవిత్వాప్రపంచ వి ♦ హాయనమున, రంగురంగుల భావ తు ♦ రంగమెక్కి
చివురు మోడాల మేడల ♦ చెఱఁగులందు, కదము ద్రొక్కించు నేరుపు ♦ గలుగుదిట్ట.

౫౧

తే॥ అతని తమ్ముఁడు మునిరత్న ♦ మకలుషితుఁడు, కల్ల కపటము లెఱుఁగని ♦ కర్మయోగి
పుడమి తల్లికి ముద్దుల ♦ పుత్త్రుఁ డగుచు, నాత్మ కర్పూర మంటించి ♦ హారతెత్తు.

౫౨

తే॥ పుణ్యపురుషుఁడు శ్రీపెద ♦ బుచ్చిరెడ్డి, కడుపుచల్లఁగ బిడ్డలఁ ♦ గాంచియాటుల
వారిఁ జదివింపవలయు నే ♦ ర్పాటు చేసె, విద్యయే కద యుత్తమ ♦ విత్త మరయ.

౫౩

ఉ॥ వారలలోన జ్యేష్ఠుఁ డన ♦ వద్య చరిత్రుఁడు నీతిమార్గ సం
చారుఁడు శేషయార్య గురు ♦ సన్నిధి నొచ్చెములేని శిష్యుఁడై
నేరిచెఁ దేనె తెల్లు శవ ♦ ణింపుల నింపుగఁ బుట్టినంతనే
సారభ సంపదల్ నెరయఁ ♦ జల్లవె కొన్ని రకాల కోరకాల్.

౫౪

తే॥ అతఁ డెద్దనపూడి వం ♦ శామృతాబ్ధి, హల్ల కపతి శేషాచార్యుఁ ♦ డలఁతివాఁడె
పరమ వేదాంతవేత్త న ♦ త్పండితుండు, శిష్యుని దనంత వానిగఁ ♦ జేయఁ గలిగె.

౫౫

తే॥ పూవువలన నెత్తావి నె ♦ త్తావివలనఁ, బూవునుం గారవంబును ♦ పొందునటుల
శిష్యవలన దేశికుఁడు దే ♦ శికునివలన, శిష్యుఁడును కీర్తిచేఁ బ్రకా ♦ శించినారు.

౫౬

తే॥ ఎన్న వయసునఁ బిన్నలఁ ♦ బిన్నవాఁడు, విజ్ఞ తం జూడఁ బెద్దలఁ ♦ బెద్దవాఁడు
తండ్రి హారికథల్లెల్ల శు ♦ ద్ధ ప్రతులుగ, వ్రాయునంత రాములమదిఁ ♦ బాయవయియు

౫౭

క॥ మంగళకరుఁ డగు రాముని, సంగీతముచే నుతింపఁ ♦ జను నని కొడుకుఁ
జెంగయయను గురునికడఁ, సంగీతము నభ్యసింప ♦ జనకుఁడు పనిచెఁ.

౫౮

తే॥ గానకళమీఁద ననురక్తుఁ ♦ డైన బుచ్చి, పాట్నుతుండును నాల్గు వ ♦ ర్షముల కాల
మభ్యసించిన సంగీత మట్లు నిలువ, గురుఁడు చెంగయ్య చేరెను ♦ పరమపదము.

౫౯

తే॥ పట్టుఁగొమ్మ తప్పిన తీవె ♦ పగిది నుండు, కొడుకుఁ గని బుచ్చిరెడ్డి వ్యా ♦కులతనొంది
విమల గాంధర్వ విజ్ఞాన ♦ విదుఁడగు మఱి, యొక్క గురువ్ర నన్వేషిఁచు ♦ చుండునంత

౬౦

క॥ శ్రీరఘురాముఁడు పిలిచిన, కారణమున బుచ్చిరెడ్డి ♦ కైవల్యంబున్
జేరెను భగవంతుఁడె తా, నై రమ్మనఁ బోక లెప్పు ♦ నా యెవ్వరికిన్?

౬౧

తే॥ పితృ వియోగ దుఃఖము పీల్చి ♦ పిప్పిఁ జేసె, మేటి సంసార భారము ♦ మోఁద వ్రాలె
సరవి సంగీత విద్యకు ♦ స్వస్తి గలిగెఁ, గ్లిశిత మయ్యెను రాముల ♦ లేత యెడఁద.

౬౨

మ॥ పదునేడేఁడులు పూర్తిగాక మునుపే ♦ ప్రాప్తించునే యిట్టి యా
పద లాహా! యిది దై వచిత్ర మయినఁ ♦ బంగార మంగారిణిం
బదునా ర్వన్నెలతోడ వెల్వడు క్రియఁ ♦ బొలుండు శ్రీరాము లా
పదలఁ గ్రుంగియు రామ మంత్ర మహిమఁ ♦ భాసిల్లెఁ దేజస్వియై.

౬౩

తే॥ ప్రకృతి శక్తులకెదురొడ్డు ప్రాయముండె, మతియుఁబితృద త్తరామ♦మంత్రముండె
కొంచెమో నంచెమో భూమి ♦ కూడనుండె, గళవళము పడ నేటికే ♦ కాఁపుబిడ్డ.

౬౪

మ॥ సురలోకేంద్ర హరి న్నగాగ్ర తటినిఁ ♦ శోణాబ్జము ల్విచ్చు బం
గరు వేళఁ వడి నెడ్లు మున్నుచనఁ బ ♦ గ్గాల్ నీరముఁ దోత్రముఁ
బరమానందమునఁ ధరించి వెనుకఁ ♦ బర్వెత్తి ధాత్రీ శుభ
కరమా కర్షక సార్వభౌమ పదవిఁ ♦ గై సేసె నెంతేనియుఁ.

౬౫

మ॥ లతికా ముగ్ధ సువాసినీ మణులు మొ ♦ గ్గ స్నవ్వులఁ మంగళా
రతు లీయఁ దరుశాఖలఁ బులుఁగుఁ బే ♦ రంటాండ్రు మేల్కొల్పు ల
ప్రతిమానంబుగఁ బాడఁగాఁ బ్రకృతి నా ♦ రాధించెఁ దత్పావనా
మృతమూర్తిఁ హృదయాన నిల్పుకొని నె ♦ మ్మిఁ గర్షకోత్తంసుఁడై.

౬౬

ఉ॥ వెన్నెల వెల్లులఁ సగము ♦ విచ్చిన గడ్డి సుమాల నీడలఁ
గన్నులు మూసి రిల్లికలు ♦ కంఠము లెత్తి మనోహర శ్రుతుల్
పన్నఁగ నెడ్ల నీడ్చుకొని ♦ బాన గుభిల్లున మున్కవేసి రా
మన్న పదాలతోఁ గపిలె ♦ నాతఁడు తోలె నిశీథ వేళలఁ.

౬౭

తే॥ ఎండ కొండి గాలికి సహి ♦ యించినాఁడు, వానలకుఁ దడిసి చలికి ♦ వణఁకినాఁడు
మతియు రాత్రుల నిద్దుర ♦ మఱచినాఁడు, కర్షకునకు విరామంబు ♦ కలదె చూడ?

౬౮

సీ॥ ముంగారు ముత్యాల♦మురువు చిన్కులు గాలెఁ, బుడమి పచ్చిక చేల♦మును ధరించెఁ
బనుపు పూబొంకినా ♦ పగిది తోలులు పూచెఁ, జంతమ్మ బంగారు ♦ చివురులెత్తె

వాఁగుల విరి తలఁ ♦ బ్రాలు కాన్గలు వోసె, మజ్జిగాయలఁ గుంకు ♦ మసు రహించె
శుక ము లేడాకుల ♦ జొన్నపై దండెత్తె, జీండ్రపుల్లులు గొంతు ♦ చించుకొనియెఁ

తే॥ జంద్రికల నాటలాడిరి ♦ జానపదులు, మొలక వోసిరి కుంపట్ల ♦ ముద్దరాండ్రు
మాధవమున ద్వితీయార్ధ ♦ మధ్యమందు, పూజ్యమయి వచ్చె మొలకల ♦పున్నమంత

౯౯

క॥ ఆ మొలకల పున్నమ నెల, రాము లొకానొక దినంబు ♦ రాముని మదిలో
నేమఱక స్మరించుచుఁ దన, భూమికడఁ బను లొనర్పఁ ♦ బోయిన వేళ్ఱ.

౭౦

తే॥ కలకలారవములు నల్పు ♦ ఖగ కులంబు, జొన్నచేల గువ్వలఁ దోలు ♦ కన్నియలును
లేత యెద నెట్టి యూహల ♦ కూఁత లిడిరో, గనిమపైఁ గూరుచుండె నా♦కాఁపుబిడ్డ

౭౧

తే॥ అపరదిక్కాంత యలఁదిన ♦ యట్టి పసుపు, డాలుచే సితమేఘ ఖం ♦ డాలు విమల
కాంచన సుమాల విరిసె వృ ♦ క్షముల నీడ, లంతకంతకు దీర్ఘంబు ♦ లగుచునుండె.

౭౨

తే॥ అంబరంకషమగు నళో ♦ కంబుమీఁదఁ, గూరుచుండి బూడిద బెళ ♦ గువ్వ యొకటి
రుచిర కంఠ విపంచి తం♦త్రుల బిగించి, యపుడు 'శ్రీకృష్ణ! శ్రీకృష్ణ!'♦యనుచుఁ బాడె

౭౩

తే॥ అటకు దూరాన నెచటనో♦హలికుఁ డొకడు,కసవుమోపెత్తుకొని యింటి♦దెసకుమరలి
పోవుచుండెను దేహము ♦ పులకరింపఁ 'బడవె భద్రాద్రి' కనుపాట ♦ పాడుకొనుచు

౭౪

తే॥ గాలి కల్లాడు కానుఁగు ♦ పూలగొమ్మ, పైని వ్రాలి పూనల బెళ ♦ వాయి యొకటి
కొనరి ముత్యాల నెట్టిని ♦ కొఱ్ఱు లడిగె, నెచట విత్తులకో యేమొ ♦ యెఱుఁగరాదు

౭౫

సీ॥ బంగారు పిచ్చిక ♦ మంగళాచరణాన, బులుబులు తారలు ♦ పొదలి మ్రోసె
కొండకోడి సిపాయి ♦ కూజితంబులలోన, వీణానినాదంబు ♦ ప్రిదిలి చిందె
పికిలిపిట్ట నెలంత ♦ పిక్కళిక్కులలోనఁ. గంచు పిల్లనఁగ్రోవి ♦ కదలి పలికె
కోఁజు కన్నియ మిన్న ♦ క్రమ కంఠములోనఁ, గిన్నెర రవములు ♦ మిన్ను ముట్టె

తే॥ పసుల పోలయ్య రివ్వునఁ ♦ బయికి లేచి, ఫల్లటీల్గొట్టి యొక యీల ♦ వై చినాఁడు
తరణి యస్తాద్రి కేగు నా ♦ తరుణమందు, రాగ రంజిత మధ్యాహ్న ♦ ర్షకుని మనసు.

౭౬

తే॥ చివురు టాకుల మెసవిన ♦ చెలువయొక తె, ప్రకృతి పులకింప నొక చిన్ని ♦ పాటపాడె
పరిమళము లూరు బంగారు ♦ విరులవేళఁ, గర్షక కుమారు నెద నెవో ♦ కళలు విరిసె

౭౭

తే॥ శ్యామలములగు నమృత స♦స్యముల నడుమ, వికసితములగు గోరంట♦విరులనడుమ
నళి కుమారుని సంగీత ♦ మూలకించి, హాలికుని కంఠమునఁ బుట్టె ♦ నేలపాట.

౭౪

తే॥ క్రొంచ మిథునము దుర్గతిం♦గాంచి నాఁడు, పుట్టఁబుట్టువు హృదయానఁ♦బుట్టెఁగవిత
కరము ప్రకృతి సౌందర్యమ్ము ♦ గాంచి నేఁడు, కర్షకు సుమనఃక్షేత్రానఁ♦గలిగెఁగవిత

౭౫

తే॥ రార! రామన్న! యనుట నా♦రంభమయ్యె, రామ!రఘురామ! యనుటతో♦రక్తిగట్టె
చిలుక విరిఁబోణి యొక కొంత♦చేయొసంగ, రామ!రాఘవ!రఘువీర♦రామ!యనియె.

౭౬

సీ॥ గౌరవంక దొరసాని ♦ గొనబు పల్కులనుండి, సీసంపు గుంఫనల్ ♦ చెంగలింప
నెమ్మి వేలుపు చాన ♦ నీటు పాటలనుండి, యూటవెలఁది సొంపు ♦ లతిశయింప
తేనె దొంగల తేని ♦ కూని రాగమునుండి, యుత్పలంబుల మధు ♦ వుత్సవింప
మలయానిల కుమారు ♦ మందగతులనుండి, మత్తేభ గమనంబు ♦ మల్లడింప
తే॥ మంజరులు నవ్వ వలపుల ♦ సంజవేళఁ, జంపకంబుల నెత్తావి ♦ చొక్కళింప
భావ సుమ హారమును కవి ♦ తా వధూటి, బాల హాలికు మెడలోనఁ ♦ గీలుకొల్పె.

౭౭

తే॥ ప్రవిమలంబగు రామమం♦త్రము జపించి, హాలికుఁడు పోతన కవీంద్రుఁ♦డయ్యె నాఁడు
హాలికుఁడు రాములుఁగవీంద్రుఁ♦డయ్యెనేఁడు, ప్రియము రే! రామమంత్రము♦మహిమయెంతొ!

౭౮

ఉ॥ ఓ మధురాంధ్ర వాఙ్మయ మ ♦ హోజ్జ్వల సుందర దివ్య రూపిణీ!
ఏమని పల్కుదున్ రఘుకు ♦ లేంద్రుదయన్ గవితా లతాంగి శ్రీ
రాములరెడ్డి నట్లు లను ♦ రాగమునన్ వరియింప నాతఁ డెం
తో ముదమంది మైమఱపు ♦ తోఁ గయితన్ వినుతించె రాఘవున్.

౭౯

శా॥ ఆడెన్ గజ్జెలు గట్టి తైయనుచు నా ♦ హ్లాదంబు నిండారఁగన్
బాడెన్ దంబుర గోట మీటుచు శ్రుతు ♦ ల్వాటించి శ్రావ్యంబుగన్
వేఁడెన్ గండశిలల్ ద్రవించునటులన్ ♦ వెన్నున్ ప్రభున్ రాఘవున్
వీఁడే బాల కవీంద్ర చంద్రుఁ డనఁ గ ♦ ల్పించెన్ ప్రబంధంబులన్

౮౪

తే॥ అమ్మ ముచ్చటపడి కోరి ♦ నందువలన, బుచ్చిరెడ్డి గతించిన ♦ మూఁడు ప్ల
ములకె పెండ్లియ్యెయుండె రా♦ములకుఁగాన, వ్యయముఁ రాబడికన్న హె♦చ్చగుచువచ్చె

౮౫

తే॥ అతని యర్ధాంగి నారాయ ♦ ణమ్మ సాధ్వి, సంప్రదాయ కుటుంబ సం♦జాత మతియు
నత్త కుపచారములు సేయు♦నమల శీల, మఱఁదులను చాల మన్నించు♦మధుర వాణి

౮౬

తే॥ రాము లాయమ్మతో నను ♦ రాగ మెదవఁ, జల్లఁగాఁ గాపురంబును ♦ సల్పుచుండ
దినము లొకకొన్ని యిటుల గ♦తించె నంత, గ్రహగతులు మాఱి రోజులు♦గడ్డులయె ను

౫౩

తే॥ కవిత వరియించినట్టి ల ♦ గ్నం బడేమొ, కష్టములమీఁదఁ గష్టాలు ♦ గలుగసాగె
ద్వంద్వముల కిక్కఁ యైన ప్ర ♦ పంచమందు, వెన్నెలలె యెల్ల కాలము ♦ వెలుఁగఁగలవె?

౫౪

తే॥ చెల్లెలికిఁ బెండ్లి యొక్కటి ♦ చేయవలసెఁ, దమ్ములకును వివాహము ♦ ల్దప్పవయ్యె
నడిమి రకపుఁ గుటుంబాలు ♦ నడపువారి, సిలుఁగు లవి శత్రులకునై న ♦ వలదువలదు.

౫౫

తే॥ తాను కవిచంద్రుఁ డయ్యెనే ♦ కాని యాంధ్ర, భారతికి భార్గవికి హొత్తు ♦ పడఁగలేదు
పంటవలఁతి సౌభాగ్యమ్ము ♦ కుంటువడియెఁ, బెద్దతల్లి కవీంద్రుని ♦ ముద్దులాడి.

౫౬

తే॥ ఆంధ్రకవుల చరిత్రమ్ము ♦ నందుఁ గంచు, కాగడా వేసి వెదకినఁ ♦ గానఁబడఁడు
కవిన దౌర్భాగ్య పతితుఁడు ♦ కాని సుకవి, కవితకును లచ్చి కెందుకో ♦ కానితనము?

౫౭

సీ॥ తిక్కన్న మెడఁబట్టి ♦ తిండికై మనుమసి, ద్ధి హజారమందు మం - త్రిగ నొనర్చె
శ్రీనాథు నింటిలోఁ ♦ జేరి యిల్లాలుగా, నల్లగుం డెత్తుకో ♦ నంగఁ జేసె
సూరన్న దాపునఁ ♦ జొచ్చి నంద్యాల కృ, ష్ణునకు విద్దియ నమ్ము ♦ కొనఁగఁజేసెఁ
కవిరాజ రాజశే ♦ ఖరుఁడైన వేంకట, కవి రఘునాథు చెం ♦ గటికిఁ దార్చె.

తే॥ చతురు లగునారికే యిట్టి ♦ గతులు గూర్చు, పెద్దతల్లి రాముల నెట్లు విడువఁగలదు?
గుడులనే మ్రింగుదానికి ♦ గోపురములు, లక్ష్యమే యెంచిచూడ ని ♦ లాతలమున?

౫౯

తే॥ వేదటీక మెంత యోర్పు నే♦ ర్పినదొ కాని, కలఁతఁ జెందఁడు సుంతయు♦ నులికిపడఁడు
మహితమగురామమంత్రము♦ మఱువఁబోడు, మఱియుఁగవితాకళా నేవ♦ మానఁబోడు

౬౦

తే॥ పదియుఁ దొమ్మిది వందల ♦ పై బదియును, తొమ్మిదగు క్రైస్తవశకవ♦ ర్షమ్మునందు
పరఁగఁ బా ల మధ్యమ ♦ పాఠశాల, నాంధ్ర పండితుఁడుగఁ జేరె ♦ నాతఁ డంత.

౬౪

ఉ॥ మేలును గోరి చెప్పు తన ♦ మిత్రులతో బదు లాడలేక నా
గేలిని మూలవై చి యరి ♦ గెఁ బొరుగూరికిఁగాని యక్కటా!
కాలము చాలిరానపుడు ♦ గాజుల బేరము భోజనానికే
చాల దటన్న సామెత ని ♦ జంబయి తోఁచెఁ గవీంద్ర మూళికిఁ.

౬౫

ఉ॥ ఏనుఁగు నెక్కలేదు ధర ♦ ణీశులు మ్రొక్కఁగ నిక్కలేదు న
న్మానము లందలేదు గరి ♦ మఁ నభలఁ గనకాభిషేకముల్
గానఁడు కాని యేమిటికిఁ ♦ గా గవితా లలితాంగి యీతనిఁ
బూని వరించెనో నిమున ♦ ముఁ బెడఁబాయ దడెట్టి సాధ్వియో!

ఉ॥ ప్రేమముమీఱఁగా హృదయ ♦ పీఠమునం దిలువేల్పు శ్రీరఘు
స్వామి పదంబులఁ నిలిపి ♦ సల్పఁదొడంగెఁ ద్రిలిఙ్గ వాఙ్మయా
రామములోని ప్రమోదు లవు ♦ రా! ననలెత్తి సుమించునట్లు శ్రీ
రాములరెడ్డి కోకిల లె ♦ అంగునఁ గమ్ర కవిత్వ గానముఁ

౯౭

క॥ జనకస్మృతి యనుకావ్యం, బును మఱి విజయాపజయము ♦ బుచ్చయ కర్పిం
చెను తదనంతరము రచిం, చిన కబ్బంబుల నొనంగె ♦ శ్రీరామునకుఁ

౯౮

తే॥ తేనె లొలుకు పల్కులచే సు ♦ ధీమణి యను,నవలయును కీరవాణి య♦ నంగఁ బద్య
కావ్యము నొకండు మఱి వన ♦ కన్య నాఁగ,నాటకంబును రచియించి ♦ నాఁడతండు

౯౯

తే॥ కష్టపడి వ్రాసెనే కాని ♦ కావ్యములను, లేమిచేత సచ్ఛాస్త్రించ ♦ లేకపోయె
స్నేహితుల బల్మి లక్షణ ♦శిక్షణమను, వ్యాకరణము మాత్ర మ్మచ్చు♦పడియె నెట్లొ

౧౦౦

తే॥ వనధి గంభీర గర్భస్థ ♦ వజ్ర మలల, వలనఁ దీరంబునకు నెట్టఁ ♦ బడినయట్లు
గ్రామమున మాటువడియున్న ♦కవియశస్సు, పండితులనాల్కకొనలెక్కి♦ప్రాఁక సాగె

౧౦౧

తే॥ పల్లె పాఠాలలోనుండి ♦ పట్టణంబు, చిత్పురమునకు మాఱుపు ♦ చేయఁబడియెఁ
దావి కలిగిన విరజాజి ♦ పూవుగాన, కవి యళోజ్యోత్స్న దిక్కులఁ ♦ గడలుకొనియె.

౧౦౨

తే॥ బాలవిజ్ఞాన మభివృద్ధి ♦ పఱచునట్టి, వి యగు సుజ్ఞానబోధిని ♦ విజయ వాచ
కములు బాల వినోదిని ♦ గడఁక వ్రాసి, యచ్చువేయించె ననుభవ ♦ మచ్చుపడఁగ

౧౦౩

తే॥ అరయ సౌభ్రాత్ర రాఘవం♦బభయ రాఘు, వంబు మఱియు విక్రమ రాఘు♦వంబనంగ
రామకథ వచనంబున ♦ వ్రాసి యవలఁ, బ్రౌఢ శైలి విశ్వామిత్ర ♦ వ్రాసినాఁడు.

౧౦౪

తే॥ నూత్న పద జాలములతో వి♦నూతనముగఁ, గల్పవృక్షముఁబోలు ని♦ఘంటువొండు
సంఘటించుట సార్థక ♦ జన్మఁ డయ్యె, నరయ శబ్దార్థ కల్పకం ♦ బనఁబడు నది.

౧౦౫

మంజరి॥ భారత కథ నైదు ♦ భాగంబులుగను, పాండవంబు లనంగ ♦ వచన కావ్యములు
శ్రీకృష్ణుఁ డనువేరఁ ♦ జెన్నారు గద్య, కావ్యంబును రచించెఁ ♦ గమనీయగతుల
రమణఁ బ్రశ్నోత్తర ♦ రత్నావళియును, గుణమణి శతకంబుఁ ♦ గూర్మి విద్యార్థి
శతకంబు మహిమ పం ♦ చాశతి మంద, లింపు నిప్పటి కలి ♦ నింపుగా వ్రాసె
స్థిరవి సాహిత్య ప్ర♦చారిణీ గ్రంథ, మాలలో నవి కును♦మంబులై విరిసె.

౧౦౬

తే॥ నలలితముగఁ బురాణ గా ♦ థలు రచించె, నఱవలకు వేదముంబోలు♦కుఱుఁదెనుఁగు
బానలోన రచించెఁ ద్రి ♦ వర్గ మనఁగ, ద్విపద కావ్యమ్ముగాఁ దేట ♦ తెనుఁగు నుడుల

౧౦౭

తే॥ కవికుల గురుండు మాన్యుండు ♦ కాళిదాసు, ప్రాసినట్టి కుమారసం♦భవముఁబదియు
నేడు సర్గలు తెనిఁగించె ♦ నిందుగొంత, భాగ మల తెన్గుతల్లి లోఁ ♦ బ్రకటితంబు

౧౦౮

తే॥ తగఁ జతుష్పది యభిధాన ♦ దర్పణమును, ప్రీతిమై సూ క్తిసుధయును ♦ నీతి గుచ్ఛ
మును సుభాషిత భండార ♦ మును కలిగిరి, వేంకటేశ మాహాత్మ్యము ♦ వేడ్క-ప్రాసె

౧౦౯

తే॥ కాఱు కూఁతల కై తలు ♦ గట్టువడఁగ, భావ కవితా ప్రదీప్తులు ♦ పరిఢవిల్ల
త్వత్సదంచిత శుభచరి ♦ త్రమును వాసెఁ, దెనుఁగు సందేశ మనుపేర ♦ దెనుఁగుతల్లి!

౧౧౦

తే॥ క్షేత్రముల దున్ని పండించు ♦ సేవ్యగుణుఁడు, రాము లీనాఁడు సత్కవి ♦ రాజు తల్లి!
కవులఁ బోషించు ఱేడులు ♦ గలిగిరేని, పగులవే కంచుఢక్కలు ♦ బ్రద్దలుగను.

౧౧౧

తే॥ అతని కావ్యగుచ్ఛములెల్ల ♦ నచ్చువేయఁ, బ్రేమఁజేయూఁతయొసఁగిన♦శ్రీయుతుండు
కొత్తకోట రామస్వామి ♦ కొలఁదివాఁడె? బంధువుం డౌట మన కవి ♦ భాగ్యముకద!

౧౧౨

తే॥ తిట్టినం దిర్గి తానును ♦ తిట్టఁబోఁడు, కొట్టినం దిర్గి తానును ♦ గొట్టఁబోఁడు
నిర్మలాత్ముఁడు తొనఁకని ♦ నిండుకుండ, రెడ్లలోన నపూర్వుఁడీ ♦ రెడ్డిచూడ.

౧౧౩

చ॥ అతని కుమారుఁడుగ్ జనకు ♦ నంతటి వాఁడనిపించుకొన్న ధీ
యుతుఁడు నిగర్వి శాంతుఁడు బు ♦ ధోత్తముఁ డంచిత సత్యవాది శ్రీ
పతి పద భక్తుఁ డర్థిజన ♦ బంధుఁడు వేంకట రామరెడ్డి సం
తతముఁ గవీంద్రుఁ దండ్రిగతిఁ ♦ దానును ప్రేముడిఁ జూచు నెంతయున్

౧౧౪

క॥ ఆ తండ్రి కొడుకు లిరువురు, నాతతముగఁ దన్ను ప్రేమ ♦ నవలోకింపన్
బూతలపట్టు కవీంద్రుఁడు, చేతో మోదమున వ్రాయఁ ♦ జెలఁగుచునుండున్

౧౧౫

మంజరి॥ కూర్మి నెచ్చెలి యగు ♦ నార్మగ పిల్ల,యొకనాఁడు నాకడ ♦ కొగి నేగుదెంచి
మన గురుదేవుండు ♦ మాన్యశీలుండు, నిను దోడితెమ్మని ♦ నను పంపినాఁడు
కథలి రమ్మని పిల్వఁ ♦ గానిమ్మటంచు, నిరువురు మాయన ♦ యింటి కేగితిమి

మాగురుదేవుండు ♦ మము సాదరమునఁ, గూర్చుండుఁ డని పల్కి ♦ కుశలంబులడిగి
కంబకవీంద్రుని ♦ కావ్యంబుఁ జూపి, యీ పవిత్ర చరిత్ర ♦ నెవ్వారు గాని
తెలుఁగు సేయరు కాన ♦ దీనిని మనము, తెలిఁగింపఁ దలపోసి ♦ పిలిచితి మిమ్ము
మీ శక్తు లకొలంది ♦మీరు నీకార్య, మందు పాల్గొనుఁ డంచుఁ ♦ బొందుగాఁబల్కె—

౧౧౬

తే॥ అప్పటికిఁ దల లూఁచితి♦ మంతె కాని, పిదప నామాటయే తల ♦ పెట్టలేదు
తుదకు మద్గురువర్యుఁడే♦ మొదలు పెట్టి, కంబరామాయణముఁ బూర్తి♦గా రచించె

౧౧౭

క॥ భారత భాగవతముల ప్ర, కారము పలు విధములైన ♦ కైతలతో నిం
డారక కంబుని కబ్బము, శ్రీరామ కవీంద్రుఁ డొకని ♦ చే వినసిల్లెన్

౧౧౮

మ॥ కవులుం బండితులుఁ విమర్శకులుఁ బె ♦ క్కండ్రుండ నీ యాంధ్ర కా
వ్య విశాలావని సన్ను పోలు నొక య ♦ ల్పజ్ఞుండు శ్రీరామ రా
ట్కవితా సంపదలఁ సమీక్ష సలుపం♦ గాఁ బూనుటల్ తీర సిం
ధువుఁ గవ్వంబునఁ జిల్కు పోల్కి యగుఁగా ♦ దో! దివ్య తేజస్వినీ!

౧౧౯

తే॥ కావ్య పుత్త్రికలే కాక ♦ కలిగి రతని, యాత్మసతికి సుధీమణి ♦ యాదిగాఁగఁ
గ్రమతఁ గోమలవల్లి స♦రస్వతియును, రుక్మిణియు నాఁగఁ గూఁతు లా♦రూఢమతులు.

౧౨౦

క॥ మనమును గమ్యస్థానం, బును చేరితి మఱి పర్వ ♦ ముగ గాంచుము రా
మునిభజనఁ బునీతంబై, తనరెడు మద్గురు గృహంబుఁ ♦ దల్లీ! యింకన్.

౧౨౧

క॥ లోనికి దయచేయుము స, న్మానములన్ గొను మతండు ♦ నమిత హృదయుఁడై
సానావిధ కృతి భూషల, చే నిను గైసేసి రుచిర ♦ సేవ లొనర్చున్

౧౨౨

మ॥ వర నారాయణ పాద పంకరుహ సే వా ♦ లబ్ధమై త్వత్కృపా
భర దృగ్దోహదమై శుభంకరమునై ♦ వర్ధిల్లి యస్మ త్కవి
త్వ రసాలం బూసఁగెన్ ఫలం బొకఁడు శ ♦ శ్వత్కీర్తి దీపింప నో
గురుదేవా! కొనుమయ్య! దక్షిణగ నా ♦ కుక్ జాలు మీ దీవెనల్.

శ్రీ కృష్ణా!

రంగమనాయని నాగనరసింహులు,
తుంబకుప్పము.

శ్రీరామ.

కంబరామాయణము.

పీఠిక.

శా॥ శ్రీ కల్యాణ గుణాకరుండు రఘు వం ♦ శీయుండు సీతాశమా
లోక ప్రాభవహృష్టచిత్తుఁడు కృపా ♦ లోలుండు ధర్మక్రియా
లోకాదర్శ విశిష్టమూ ర్తి గుణపా ♦ లుం డిష్టదై వంబు ది
వ్యాకారుండిడు నిత్యభ క్తియు నభీ♦ష్టార్థంబు లెల్లప్పుడుఁ. ౧

మ॥ జగతీశ్రేమము కోసమై విపుల క ♦ ష్టవ్రాతముల్ సైఁచి లో
కగణేయంబుగ సాధ్వినిన్నయను వి ♦ ఖ్యాతిం బురాణించి భ
ర్తృ గుణశ్రేణికి వన్నెగూర్చిన ధరి ♦ త్రీ పుత్తి శ్రీరామ హృ
త్సగుణధ్యేయ త్రిలోక మాత యిడుఁగా ♦ తఁ మాకు నిష్టార్థముల్ ౨

తే॥ ధరణి జాతా హృదానంద ♦ దాత దైత్య, వంశ నూతన శమనుండు ♦ భ క్తవరుఁడు
సాంద్ర సుశ్లోక యుతుఁడు జి♦తేంద్రియుండు, పావని యొసంగుఁ గావుతఁ♦బట్టుదలను

తే॥ భిక్షుకుండయ్యు సర్వదా ♦ భీష్టదాత, ప్రేత భూనాసి యయ్యుఁ బ ♦ విత్రమూ ర్తి
భూతమిత్రుండయ్యును భయ♦త్రాతయైన,శివుఁ డొనంగుత మాకుస♦చ్ఛివములెపుడు

తే॥ వ్రాలి హాలాహలము గ్రోల - జాలి నొంది, సర్వదోషంబులఁ మాన్చి ♦ శంకరత్వ
మొనర నిల్పు సపర్ణేష - ధిని సతంబు, ధ్యాన మొనరింతు నారోగ్య - దానమునకు

చ॥ జగముల సృష్టిలో భవము - సార్థము గాదని సద్గుణాళిఁ బొం
దుగఁగలిగించి వాని నెడ - ద్రోచి చరించు జనంబుఁగాంచి యి
మ్మగు మదియిచ్చి దానికి మ - హించిత విజ్ఞత తోడుసేయు న
త్యగణిత చిత్రయంత్రవిదుఁ - డబ్జ భవుండు ప్రసన్నుఁడయ్యెడుఁ. ౪

చ॥ జగమునఁ బ్రాణి కోట్లు పలు - చందములై యలరార వానికిఁ
మొగముల నొక్కటొక్కటికిఁ - బోలికలందు విభేదపద్ధతుల్
తగవుగఁ జూచితేయను వి - ధాతకు నాదవిభేద లీల ప
ల్వగలయియుంటఁ జూడుమను - భారతి యిచ్ఛిత మాకు వాగ్విధుల్. ౫

ఉ॥ నిక్కిన వేడ్కఁ దొండమున - నీరధి తోయముఁ బీల్చి చిట్లునఁ
మక్కువతోడఁ జిమ్మఁగ న - మర్త్యులు భీతినికాంచి యయ్యరో!
యొక్కడినీర మేడజగ - మేడ చరాచర కోటి? నిల్పవే
గ్రక్కున నన్న సంతసిలు - గంధ గజాస్యుఁడొనంగు భద్రములే. ౬

తే॥ అరిది విలుకాని యుజ్జ్వల - శరము ఘోలెఁ,బరహృదయ లగ్నమై తల-దిరుగఁజేయు
కావ్య రణ విహారులను న-త్కవులఁదలఁతు,రసముచిప్పిలుత్రోవపెం-పెనఁగుకొఱకు.

తే॥ అప్రగల్భులు చరణ వి , న్యాసమందు, కానఁగా జన నీరాగ - కారకులును
విప్రలాపులు బాలక - విధము గొన్న, కవుల వాక్కు-ల మోదంబు - దవుల కున్నె?౧౦

మ॥ అని చిత్తంబున నెప్పుడుం దలఁచు నే - నామోదముంజెంది పా
వన చారిత్రుఁడు రాముఁడిచ్చు తెలివిన్ - బాగోగులంగాంచి యీ
తనువున్ దేవుఁ డొనంగి నందులకు ని - ర్వ్యంబైన లోకార్చనం
బొనరింపందగు త్రోవయేదియనుచున్ - యోచించి నిర్ణీతమై.

చ॥ హరికథ లెవ్వరెందడుగ - నప్పుడ ప్రీతిగఁ జేయుచుంటిఁ బా
మర జన రంజకంబుగ సు - మారొక యీర్వది వత్సరంబు లా
సరణియు మానవాళికి శ్ల - ాఘ్యమగాగిత చందమూటచే
మఱియొక త్రోవఁబోవ మది - మార్చితి బాలుర కై శ్రమించితిన్

ఉ॥ బాలక పాళికిం దగిన - భావములం బహుపుస్తకంబులం
బోలఁగ వ్రాసితిం దెలివి - వుట్టఁగ నక్షరరాజి నుండి ని
ర్వ్యాలగ మంచిపాఁడితి వ - రించెడు దాఁక నవీన పద్ధతుల్
గ్రాలఁగ వాచకంబులు పు - రాణకథల్ తగు శబ్ద శాస్త్రములో ౧౩

ఉ॥ పట్టుగ శబ్దశోశమును - వ్రాసితి నొక్కట గొన్నియేండ్లు నా
కట్టియెడన్ జనించి విశ - యంబొకఁ డచ్చు పడంగ నేదియుం
బట్టొక యింతలేదను నె - పంబున నాఁపితిఁ జిన్నకోశమున్
నెట్టన వ్రాసి యచ్చిడఁగ - నేర్చితి నెట్టులొ వెల్వరించితిన్. ౧౪

చ॥ అరుదగు శబ్దజాలముల ♦ నారసి కూర్చిన గొప్పకోశ మ
ట్లఱగొఱలేని పద్ధతుల ♦ నందిన దయ్యది యట్టులుండియున్
గరగరికై పవిత్రమగు ♦ కావ్యములన్ రచియించి తత్ఫలం
బరయమ యంచనుత్సుకుఁడ ♦ నై తిని మానితిఁ గొంతకాలమున్. ౧౫

చ॥ అయినను వ్రాయుచేయియు ను ♦ దారునిచేయియు నూరకుండవన్
వయినము క్రొత్తకాదు పని ♦ పద్ధతి చర్విత చర్వణంబుగా
ని యనువు దోప నెయ్యది గ ♦ ణించి రచింపఁగ నోపఁటంచు ని
శ్చయ మొనరింపఁగాక కడ ♦ చన్నవి కొన్ని దినంబు లిట్టులే. ౧౬

చ॥ అఱవమునందు కొన్ని బుహి ♦ మాయత కావ్యము లున్నవంచు నే
నఱగొఱ లేక వింటి నపు ♦ డప్పుడు ద్రావిడ పద్యజాలముల్

తెఱగువడంగఁ గంటిఁ బరి ♦ తృప్తివహించి తదర్థపుష్టికై
తెఱఁకువ తోడ నించుక త ♦ దీయ సరస్వతి సేవ సేసితిన్. ౧౭

ఉ॥ ద్రావిడ భాషయందుగల ♦ ధర్మనిధానము వేదతుల్యముల్
ధీవర వాక్కులన్ సతము ♦ తేజిలు నానుడి గాఁగ నాకుఱ్ఱ్
శ్రీవరు సత్కృపన్ దెనుఁగు ♦ సేసితి నీతికిఁ దావలంబునై
పావన మూట దానికిఁ ద్రి ♦ వర్గము నా నభిధానముంచితిన్. ౧౮

ఉ॥ కంబని యింటి కంబమును ♦ క్రమకవిత్వము చెప్పనేర్చునన్
పంబిన నానుడిం బరఁగు ♦ ప్రాక్తన సత్కవి చక్రవర్తి యూ
కంబని రామ సత్కథను ♦ గాంచి మనంబున నెక్కుడుత్సా
హ్వంబు వహించితిం దెనుఁగు ♦ భాసను తచ్చరితన్ రచింపఁగన్. ౧౯

చిటిపొటి పద్దియంబులర ♦ చించుచు నుంటినిగాని యొక్కటన్
బటుతర కావ్య మొక్కటియు ♦ బంధురరీతి రచింపనైతి నా
కెటులు లభించు రామ ధర ♦ ణీశ్వరు సత్కథ ప్రాయు శక్తియుం
చటమట నొందుచుంటి మది ♦ యంతగ ధైర్యము నూనకుండుటన్. ౨౦

చ॥ తెనుఁగునఁ బోతరాజకవి ♦ ధీరున కెంతటి దొడ్డకీర్తి గ
ల్గినదో తలంప నట్టి గురు ♦ కీర్తి యెసంగును ద్రావిడంబునన్
ఘన కవిచక్రవర్తి యగు ♦ కంబున కట్టి మహానుభావు ప్రే
కనయగు భావ విస్ఫురిత ♦ కావ్యము తెన్గొనరింప శక్యమే? ౨౧

చ॥ వననిధి కేఁతమెత్తుక్రియ ♦ వర్తిలు నిప్పని పూనుకొంట యొ
ప్పని తగవంచు మీఁద నగు ♦ బాటగునంచును జంకి యూరకుం
టను విని యొక్కలేఖను స్ఫు ♦ టంబుగ ప్రాసెను రెడ్డినంశ పా
వనుఁడు మహోన్నతాశయుఁడు ♦ వారక ప్రాయఁగఁ బ్రోత్సహించుచున్.

ఉ॥ దవ్వులనున్న షట్పదము ♦ తామరసంబు రసం బెఱింగెడిన్
దవ్వులనున్న భాస్కరుఁడు ♦ తమ్మినికాసముగూర్చు నట్లు దా
దవ్వులనున్న యొక్క సదు ♦ దారుఁడు ప్రాయము రెండుభాషలం
దెవ్వఁడు నేర్పుగల్గు నతఁ ♦ డియ్యెడ నంచు లిఖించె లేఖికన్. ౨౩

ఉ॥ కోరక యున్న జీవనముఁ ♦ గూరిమి మీఱఁగ జీవకోటికిన్
వారిదమిచ్చునట్లు గుణ ♦ వంతులు కోరక యెల్లవారికిన్
గోరికలం గ్రహించి యొనఁ ♦ గూర్చుట నైజము నన్నుగూర్చి యూ
ధీరవరుండెఱింగి పరి ♦ తృప్తిమెయిన్ లిఖియించె లేఖికన్. ౨౪

చ॥ అతని మహోన్నతాశయము ♦ లారసిపల్కఁగ నాతరంబె? మా
యత బెజవాడ వంశ కల ♦ శాంబుధి సోముని రామచంద్ర సం
స్తుత మహనీయనామమును ♦ నూరులెఱుంగనివారులేరు సం
తత గుణదానశూరుల యు ♦ దాత్తయశంబు ముడింగి యుండునే? ౨౫

సీ॥ మావంశ తిలకుండు ♦ మహితకీర్తివిశాలుఁ, డతులితభోగంబు ♦ లంది నతఁడు
ఆంగ్లాంధ్రభాషల ♦ నారితేఱిన దిట్ట, సద్వాక్య నీతి వి ♦ శారదుండు
జన సౌఖ్యమే తన♦సౌఖ్యంబుగాఁ జూచు, కరుణాయుతుండు శాంత♦క్రమగుణుఁడు
రసికుఁ డుదారుండు ♦ రాజకీయంబుల, సమహితత్వంబున ♦ సాగుమేటి

ఆ॥ పండితాళి కుఱిది ♦ పట్టుగొమ్మ ప్రథిత, కవుల పాలి పెరటి ♦ కల్పశాఖి
బుచ్చిరెడ్డి పా శై ♦ మునకుం బెజవాడ, రామచంద్రరెడ్డి♦రాజనుతుఁడు. ౨౬

తే॥ జాబుఁ జూచిన యంతన ♦ నంతసించి, సట్టుదలఁ జిత్రభానుసం ♦ వత్సరంబు
చైత్రశుద్ధనవమి బృహ♦స్పతిదినమునఁ, గంబరామాయణముర్వాయఁ♦గడఁగినాఁడ.

తే॥ రామచంద్రకవీంద్రుని ♦ రమ్యచరిత, రామచంద్రకవీంద్రుపే ♦ రణమెయగుట
రామచంద్ర లసత్కృపా ♦ రబ్ధకవిత, యీవు శ్రీరామకవి వీఁక ♦ నేదికొఱఁత?

కం॥ అని హితులు ప్రోత్సహింపఁగ, ననుమానము మాని వీడ ♦ కల్లనవ్రాయఁ
మొనసితిఁ దిరుపతి కొకపరి, చనుదెంచెం బనిగ రామ ♦ చంద్రవిభుండుఁ. ౨౯

ఉ॥ అత్తతి నేను నేగి ప్రియ ♦ మారఁగఁ దన్ముఖ దర్శనంబు నా
చిత్తముమీఁతి రంజిలఁగఁ ♦ జేసితిఁ జూపితిఁ గావ్యముఁ మహా
సత్తముఁ డాతఁ డోపికను ♦ శాంతముతోఁ బఠియించి తృప్తి లో
నొత్తిన ప్రేమతో మిగుల ♦ ప్రోత్సహనం బొనరించెఁ బూర్తిగాఁ. ౩౦

తే॥ కుతుక మొప్పారనతని వీ ♦ డ్కొంటిఁబూర్తి, చేసితి స్వభాను సమమార్గ ♦ శీర్షశుద్ధ
పంచమిని దీనిఁదృప్తి న ♦ ర్పించినాఁడ, నింటివేలుపు శ్రీ జాన ♦ కేశ్వరునకె. ౩౧

కం॥ నీరామచరిత గావున, నీరామకు నీకు వేడ్క ♦ నెలకొనియెడు నా
శ్రీరామ చరిత్రంబును, శ్రీరామా! ప్రేమమీఱఁ ♦ జేకొనుమయ్యా! ౩౨

ఓమ్. తత్. సత్.

శ్రీ

విషయసూచిక.

బాలకాండము.

	అవతారిక.	... ౧
౧.	నదీపటలము	... ౨
	సరయూ మహిమము	... ౪
౨.	దేశపటలము.	... ౫
౩.	నగరపటలము	... ౧౨
	కోట గోడలు	... ౧౩
	గోపుర ద్వారములు	... ౧౫
	మేడలు	... ,,
	ధ్వజములు	... ౧౬
	సంకీర్ణము	... ,,
౪.	పరిపాలన పటలము	... ౨౧
౫.	అవతార పటలము	... ౨౨
	వేల్పులు రాక్షసబాధల విష్ణువునకు విన్నవించుట	... ౨౩
	పుత్త్రికామేష్టి	... ౨౬
	శ్రీ రామాదుల జననము	... ౩౧
	నామకరణము	... ౩౩
౬.	అర్వణ పటలము	... ౩౫
	కౌశికుఁడు దశరథుఁ గానవచ్చుట	... ,,
	కౌశికుఁడు యజ్ఞరక్షణార్థము రామునిఁగోరుట	... ౩౬
	రామలక్ష్మణులు కౌశికువెంటఁ జనుట	... ౩౭
౭.	తాటకవధపటలము	... ౩౮
	మరుభూమి వర్ణనము	... ౩౯
	తాటకవృత్తాంతము	... ౪౦
	తాటకవధ	... ౪౩
౮.	యాగపటలము	... ౪౭
	కౌశికీనదీ వృత్తాంతము	... ,,
	వామనచరిత్రము	... ౪౮
	యాగరక్షణము	... ౫౧
	అహల్యాపటలము	... ౫౩
	ఇంద్రునకు దుర్వాస శాపము	... ౫౪

	క్షీరసాగర మథనము	...	౫౬
	గంగావృత్తాంతము	...	౫౭
	విదేహదేశవర్ణనము	...	౬౦
	అహల్యాశాపముక్తి	...	౬౧
౧౦.	మిథిలాదర్శనపటలము	...	౬౩
	సీతారాముల పరస్పర వీక్షణము	...	౬౭
	సీతాసంతాపము	...	౬౮
	సూర్యాస్తమయము	...	౭౦
	చంద్రోదయము	...	౭౨
	విశ్వామిత్ర చరిత్రము	...	౭౩
	ఋనశ్శేఫుని వృత్తాంతము	...	౭౭
౧౧.	వంశమహిమానువర్ణనపటలము	...	౮౦
౧౨.	కార్ముకపటలము	...	౯
	శివధనుర్భంగమని పలుపురు పలువిధములుగఁ దలంచుట	...	
	సీతావృత్తాంతము	...	౯౫
	రాముఁడు శివధనుర్భంగ మొనర్చుట	...	౯౬
	సీతచింతనము	...	౯౮
	మాలినియను సఖి సీతకు హరధనుర్భంగ వృత్తాంతము తెలుపుట		౯౦
౧౩.	ప్రయాణపటలము	...	౯౧
	రాజపత్నుల ప్రయాణము	...	౯౭
౧౪.	చంద్రశేల పటలము	...	౯౯
	తరుణీ తరుణుల విహారము	...	౧౦౧
౧౫.	పుష్పావచయ పటలము	...	౧౦౭
౧౬.	జలక్రీడా పటలము	...	౧౧౧
౧౭.	మధుపానపటలము	...	౧౧౪
౧౮.	ఎదురుకోలు పటలము	...	౧౧౯
౧౯.	విహార పటలము	...	౧౨౨
౨౦.	అలంకార పటలము	...	౧౨౭
౨౧.	కల్యాణ పటలము	...	౧౩౧
	సీత తహ తహ	...	,,
	రాముని యుత్కంఠ	...	౧౩౨
	పురాలంకరణము	...	,,
	దశరథాదులు వివాహ మండపము చేరుట	...	౧౩౪
	రాముఁడలంకరించుకొనుట	...	,,
౨౨.	పరశురామ పటలము	...	౧౩౯

అయోధ్యాకాండము.

౧.	మంత్రపటలము ...	౧౪౫
౨.	మంథరబోధన పటలము ...	౧౫౪
౩.	కైకేయీ పటలము ...	౧౬౨
౪.	నగర విముక్తిపటలము ...	౧౭౩
	దశరథుఁడు కౌసల్యకుఁ దనపూర్వాపమును దెలుపుట ...	౧౮౧
	లక్ష్మణునికోపము ...	౧౮౫
	పురజనుల దుఃఖము ...	౧౯౧
	రాముఁడు సీతయున్నమందిరమున కరుగుట ...	౧౯౬
౫.	తైల గుప్తి పటలము ...	౧౯౮
౬.	గంగాపటలము ...	౨౦౭
	గుహుఁడు రాముని గానవచ్చుట ...	౨౧౦
౭.	వసప్రవేశ పటలము ...	౨౧౬
	రాముఁడు భరద్వాజు నాశ్రమముచేరుట ...	౨౧౮
౮.	చిత్రకూట పటలము ...	౨౨౧
	లక్ష్మణుఁడు పర్ణశాల నిర్మించుట ...	౨౨౫
౯.	దహన పటలము ...	౨౨౬
	భరతుఁడు కోసలముఁజేరుట ...	౨౨౭
	,, కైక గృహంబునకేగుట ...	౨౨౯
	,, కైకను దూషించుట ...	౨౩౧
	,, కౌసల్య గృహమునకేగుట ...	౨౩౪
	,, శపథములు సేయుట ...	౨౩౫
	దశరథునకు శత్రుఘ్నుండు దహన సంస్కారాదులు సేయుట...	౨౩౬
౧౦.	ప్రయాణపటలము ...	౨౩౮
౧౧.	గుహ పటలము ...	౨౪౪
౧౨.	పాదుకాపటలము ...	౨౫౧
	భరతుని సైన్యమునంగని లక్ష్మణుఁడు కోపించుట ...	౨౫౩
	భరతుఁడు రాముని డాయవచ్చుట ...	౨౫౬
	,, రాముం బ్రార్థించుట ...	౨౬౦
	వసిష్ఠుఁడు రాము నయోధ్యకు రమ్మనికోరుట ...	౨౬౨

ఆ ర ణ్య కా ం డ ము.

౧.	విరాధ వధ పటలము	—	౨౬౫
	విరాధ యుద్ధము	—	౨౬౭
	విరాధుఁడు రాముని వినుతించుట	—	౨౭౦
౨.	శరభంగ ముక్తి పటలము	—	౨౭౨
	రామలక్ష్మణులు శరభంగుని చూడవచ్చుట	—	౨౭౩
	ఇంద్రుఁడు శ్రీరాముని స్తుతించుట	—	౨౭౪
	శరభంగుఁ డగ్నిం బ్రవేశించి శాశ్వత పదంబు నొందుట	—	౨౭౫
౩.	అగస్త్య పటలము	—	౨౭౬
	శ్రీరాముఁడు మునుల కభయ మిచ్చుట	—	౨౭౭
	సీతా రామలక్ష్మణులు సుతీక్ష్ణుం గాంచుట	—	౨౭౮
	శ్రీరామున కగస్త్యుఁ డెదురువచ్చుట	—	౨౭౯
	అగస్త్యుఁడు రామునకు వైష్ణవ ధనువు నొసంగుట	—	౨౮౧
౪.	జటాయు దర్శన పటలము	—	,,
	జటాయువు దశరథ మరణము విని శోకించుట	—	౨౮౨
౫.	శూర్పణఖా పటలము	—	౨౮౬
	సీతారాముల గౌతమీ తీర విహారము	—	,,
	శూర్పణఖ రాము నందము గాంచుట	—	౨౮౭
	శూర్పణఖ కామరూపిణియై రామకడ కరుగుట	—	౨౮౯
	శూర్పణఖ సీతను కాంచుట	—	౨౯౧
	శూర్పణఖ సంతాపము	—	౨౯౩
	శూర్పణఖ సీతను పట్టఁబోవ లక్ష్మణుండు దాని ముక్కు చెవులు కోయుట		౨౯౫
	చుప్పనాతి మరల రాముని బతిమాలుట	—	౨౯౮
౬.	ఖరవధ పటలము	—	౩౦౧
	ఖరసేనాపతులు చదువల్వురు రాముచే మడియుట	—	౩౦౨
	శ్రీరాముఁడు యుద్ధ సన్నద్ధుఁడగుట	—	౩౦౬
	అకంపనుఁడు ఖరునకు దుర్నిమిత్తములు తెలుపుట	—	౩౦౮
	త్రిశిరుని సంగరము	—	౩౧౨
	దూషణుఁడు దురమువఁబాటు సేనలఁ బ్రోత్సహించుట	—	౩౧౫
	రాముఁడు దూషణుని వధించుట	—	౩౧౬
	ఖరునియుద్ధము	—	౩౧౮
౭.	మారీచవధ పటలము.	—	౩౨౦
	శూర్పణఖంగాంచి రక్కసులు వాపోవుట	—	౩౨౨
	పౌరస్త్రీలు చుప్పనాకంగాంచి పలవించుట	—	౩౨౩
	శూర్పణఖ రావణుతో మొఱయిడుట	—	౩౨౪
	శూర్పణఖ సీత చెలువమం బ్రశంసించుట	—	౩౨౭
	రావణుఁడు సీత చందము విని విరాధిచే బరిభవించుట	—	౩౨౯
	రావణుని విరహ తాపము	—	౩౩౧

రావణుఁడు శశికాంత శిలామంటపంబు చేరుట — ౩౩౭
రావణుఁడు మారీచుఁ గాన నేగుట — ౩౩౮
మారీచుఁడు రావణునకు నీతి కఱపుట — ౩౪౦
మారీచుఁడు మాయాకురంగమై చనుట — ౩౪౨
లక్ష్మణుఁడది రాక్షసమాయ యనుట — ౩౪౩
రాముఁడు మాయాహరిణము వెంటనంటుట — ౩౪౫

౪. జటాయు మోక్షణ పటలము — ౩౪౭
లక్ష్మణుఁడు సీతకు ధైర్యవాక్కులాడుట — ,,
,, రామునికడ కేగుట — ౩౪౮
రావణుఁడు తాపసియై సీతకడకు వచ్చుట — ౩౪౯
,, కోపముతో నిజరూపము దాల్చుట — ౩౫౩
సీత రావణుఁ బదరుట — ,,
రావణుఁడు సీతం గొనిపోవుట — ౩౫౪
జటాయువు రావణు నడ్డగించుట — ౩౫౫
లక్ష్మణుఁడు రాముఁ గానఁబోవుట — ౩౬౧
శ్రీరాముఁడు సీత లేమికిఁ జింతిలుట — ౩౬౨
రామలక్ష్మణులు సీతను వెదకుచుఁ బోవుట — ౩౬౩
జటాయువుంగాంచి రాముఁడు చింతిలుట — ౩౬౫
జటాయువు రామలక్ష్మణులకు కర్మ ప్రభావము దెలుపుట ౩౬౬
శ్రీరాముఁడు దివిజులపై గినుకగొనుట — ౩౬౭
జటాయువు శ్రీరామునకుఁ గర్తవ్యము దెలిపి ముక్తుఁడగుట ౩౬౮

౯. అయోముఖి పటలము — ౩౭౦
రాముఁడు సీతం దలంచికొని పరితపించుట — ,,
నీరు దేఁబోయిన లక్ష్మణుఁ గాంచి అయోముఖి కాపించుట ౩౭౩
లక్ష్మణుఁడు రామికిఁ జింతిలి రాముఁడు వెదకఁబోవుట — ౩౭౫

౧౦. కబంధ పటలము — ౩౭౮
కబంధుచేఁ జిక్కిన రామునకు లక్ష్మణుఁడు ధైర్య వాక్కులు పలుకుట ౩౮౦
కబంధుఁడు శాపముక్తుఁడై రాముని వినుతించుట — ౩౮౨
,, కర్తవ్యము తెలుపుట — ౩౮౩

౧౧. శబరీమోక్షణ పటలము — ౩౮౪

కిష్కింధాకాండము.

౧. పంపా పటలము — ౩౯౩
శ్రీరాముఁడు జలపక్షుల తీరుగని సీతం దలంచికొని చింతిలుట ౩౯౯
,, సాయం సమయ కృత్యముల నిర్వర్తించుట ౪౦౦
౨. సాలభేదన పటలము — ౪౦౨
సుగ్రీవుఁడు రామలక్ష్మణులఁగని భీతిల్లుట — ,,
హనుమ రామలక్ష్మణుల తీరు లూరయుట — ,,

	హనుమ రామలక్ష్మణులకుఁ దను వృత్తాంతము తెలుపుట	౩౯౪
	హనుమంతుఁడు సుగ్రీవునకు శ్రీరామ వృత్తాంతము తెలుపుట	౩౯౬
	రామ సుగ్రీవులు మైత్రిచేయుట	౩౯౮
	హనుమ శ్రీరామునకు వాలి వృత్తాంతము తెలుపుట	౪౦౦
	హనుమ సుగ్రీవుని సంశయము దీర్చుట	౪౦౪
	సప్తసాల వర్ణనము	౪౦౫
	సాల భేధనము	౪౦౬
౩.	దుందుభి పటలము	౪౦౭
౪.	ఆభరణ దర్శన పటలము	౪౧౯
	సుగ్రీవుఁడు రాముని స్థితికి సంతాపించుట	౪౧౦
	శ్రీరాముని నిర్వేదము	౪౧౭
	హనుమంతుఁడు కర్తవ్యముం దెపులుట	౪౧౩
౫.	వాలివధ పటలము	౪౧౫
	తార వాలికి హితోక్తులు పలుకుట	౪౧౬
	వాలి తారకు శ్రీరామగుణము లభినర్ణించుట	౪౧౭
	వాలి సుగ్రీవుల సమరము	౪౧౮
	రాము బాణముచే వాలి నేలఁగూలుట	౪౨౧
	వాలి శ్రీరాముని నిందించుట	౪౨౩
	శ్రీరాముఁడు వాలి కుత్తరమిచ్చుట	౪౨౫
	వాలి శ్రీరాముని క్షమింప వేఁడుట	౪౨౮
	ఆంగద విలాపము	౪౩౦
౬.	పట్టాభిషేక పటలము	౪౩౭
	శ్రీరాముఁడు సుగ్రీవునకు రాజధర్మములు తెలుపుట	౪౩౫
౭.	వర్షర్తు పటలము	౪౩౮
	శ్రీరాముని విరహ సంతాపము	౪౪౪
	శరత్కాల వర్ణనము	౪౫౧
౮.	కిష్కింధా పటలము	౪౫౩
	తారలక్ష్మణుని సమాధాన పఱచుట	౪౫౯
	సుగ్రీవుఁడు సురాపానమును దూషించుట	౪౬౩
౯.	కపిసేనా సందర్శన పటలము	౪౬౯
౧౦.	అన్వేషణ ప్రేషణ పటలము	౪౭౩
	సీతా సౌందర్య వర్ణనము	౪౭౬
౧౧.	బిల నిర్గమన పటలము	౪౮౧
	కపులు స్వయంప్రభ మేడను కాంచుట	౪౮౪
౧౨.	మార్గాన్వేషణ పటలము	౪౮౯
౧౩.	సంపాతి పటలము	౪౯౫
౧౪.	మహేంద్రశైల పటలము	౫౦౨

శ్రీ రా మ.

కంబరామాయణము.

బాలకాండము

శ్రీ రామాయణకావ్య సిద్ధి విధయే సంభావయేయం ముదా
వల్మీకోద్భవ కంబముఖ్య కవి వాక్సూనార్చితాంఘ్రిద్వయమ్
మానుష్యాతిగ వీరకార్యఘటనా సంజ్ఞాపిత శ్రీపతిమ్
రామం శ్యామల కోమలాంగ సుభగం సీతామనోవల్లభమ్.

అవతారిక.

మ॥ అరుదై యూహల కందరానిక్రియ లో ♦ కాళల్ విస్పష్టించి యో
గిరముంగూర్చి తుదిక్ హరించుట మహా ♦ క్రీడా వినోదంబుగాఁ
బరఁగు నైజముగాఁగ నెవ్వనికి నా ♦ బ్రహ్మాండ భాండోదరుం
బరమేశుం గరుణామయుఁ మది సదా ♦ ప్రార్థింతు నిష్టార్థినై. ౧

ఉ॥ జ్ఞానులు సైతమెవ్వని వి ♦ శాల మహామహిమంబు సుంతయుం
గానఁగలేర యట్టి కరు ♦ ణామయు సద్గుణరాశి వర్ణనల్
పూనియొనర్ప నాతరమె? ♦ పూతచరిత్రుని సర్వమంగళా
నూన గుణాబ్ధిలో మునిఁగి ♦ యోలలొనర్తము రండు భక్తిమై. ౨

మ॥ హరి ఓమ్మంచుఁదొలిందుదిం బలుకుచుఁ ♦ సాంగంబుగా వేదముల్
సరపిఁ నేర్చిన పెద్దలుం, బ్రథితభా ♦ స్వద్భోగ భాగ్యంబులఁ
ధరణిం గ్రక్కిన కూడుగాఁ దలఁచు వి ♦ ద్వాంసుల్, సదా నిత్యమో
ఘ రమాదాయక దివ్యపాదములఁ ద ♦ క్కిం జూడ రన్యంబులఁ. ౩

ఉ॥ బేల గుణంబుగల్లు నొక ♦ పిల్లి ప్రయత్నముతోడ వేడ్కమైఁ
బాల సముద్రముం దటిసి ♦ పట్టుగ నిందలి పాలుమొత్తముం
గ్రోలెదఁగాక యంచుఁబని ♦ గొన్నవితంబున రామచంద్ర లీ
లా లలిత ప్రభావ విపు ♦ లంబగు దీనిని వ్రాయఁబూనితిన్. ౪

ఉ॥ శాపముచేతఁబోలెఁ దరు ♦ సంకముం దొలచేసినట్టి యా
పాపిడిమూరు సత్కథ న ♦ పార మనోహరలీల వ్రాసెముఁ

దాపసి తద్వచోఽమృతముఁ ♦ ద్రావిన యీ మనవారి కిష్టు నా
చాపల బుద్ధిచే నదియ ♦ చప్పిడి మాటలఁ జెప్పఁబూనితిఁ. ౬

॥ అపయశం బందఁగా లోకు ♦ లపహసింపఁ, గడఁక దీని వ్రాయఁ గతంబు ♦ గలదె వేఱు
తపసి వాల్మీకి వాఙ్మహా ♦ త్వమున పేర్మి, యందఁ జెఱుఁగంగ నగునను ♦ నాసగాక. ౭

॥ బహుచతుర గతుల్ వాల్మీకి ♦ పద్యతతులు, వినిన చెవుల నొప్పించు నా ♦ వెగటు కైత
వీణనాదంబు విని చాల ♦ వేడ్కఁజెందు *నశునపక్షి నపస్వర ♦ మలఁచినట్లు. ౮

‡. త్రివిధ భాషావిశేషముల్ ♦ తెలియు విబుధ, వరుల కొకమాటచెప్పెద ♦ వసుధయందు
భక్తులును మూర్ఖులును పిచ్చి ♦ వాండ్రు పలుకు, పలుకులెల్ల విమర్శింప ♦ భావ్యమగునె? ౯

॥ గదులుగా నాటపట్టులు ♦ గాఁగ గీచు, పడుచు గీతలఁగని కోప ♦ పడునె శిల్పి?
శాస్త్రవిజ్ఞాన మావంత ♦ జాడలేని, నాకవితఁగని విబుధులు ♦ నవ్వువారె? ౧౦

॥ సంస్కృతమ్మున నీరామ ♦ చరితఁదొలుత, వ్రాసినట్టి ¶మువ్వురయందు ♦ ప్రణుతిగన్న
చతుర వాక్యుఁడౌ వాల్మీకి ♦ సరణిఁబూని- వ్రాయఁదొడఁగితి దీనిని ♦ ద్రవిడభాష. ౧౧

॥ దశవిధావతారముల ను ♦ త్తమ పదంబు, నయచరిత్రంబు నుత్తమ ♦ నాయకు కథ
నతనిదయచేత నుత్సాహ ♦ యుతుఁడనగుచు, వ్రాయఁదొడఁగితిఁ †బూతల ♦ పట్టునందు

భూరిరాక్షససేన ♦ బూదిగాఁ గావించి, విజయమాలను దాల్చి ♦ వెలయునట్టి
కోదండమను విల్లు ♦ గొనబుగాఁ గరమున, విలసిల్లు శ్రీరాము ♦ విక్రమములు
వినుతించు వారికి ♦ విరివిగా వలసిన, కోరికలెల్లఁ జే ♦ కూరుచుండు
విజ్ఞాన కీర్తులు ♦ విస్తరిల్లుచు నుండు, భుక్తియు భక్తియు ♦ ముక్తి దొరకు.

॥ నతని యర్థాంగి వికచ ప ♦ द्మాసనస్థ, నిఖిల జగదేకమాత వ ♦ హ్నిప్రభూత
సీత కరుణాకటాక్ష వి ♦ శేషదృష్టి, వారిపైఁ బ్రసరించు న ♦ నారతమ్ము. ౧౩

౧ నదీపటలము. (౨౦)

చ॥ అతికలుష స్వభావ చప ♦ లాంతములై చను నింద్రియాళియుఁ
శితవిశిఖంబులుఁ, మణి వి ♦ శేష విఘర్షణ నాదమేదురాం
చిత కుచకుట్మలీక్షణ వి ♦ చిత్రశరాళియు ధర్మమార్గసం
గతిని చరించు కోసలము ♦ నఁ సరయూనదిఁగూర్చి పల్కెదఁ. ౧౪

---

* అపస్వరము విన్న వెంటనే వెలవెలపోయి ప్రాణముల విడుచునది అశునపక్షి.

‡ ఇయల్ (సాహిత్యము), ఇశై (సంగీతము), నాటకము.

¶ వాల్మీకి, వసిష్ఠుఁడు, బోధాయనుఁడు అని ఆంధ్రవ్యాఖ్య.

† జుట్టు వసింపు తిరువెణ్ణెయ్ నెల్లూరున కంబకవి వ్రాయ మొదలిడెను.

చ॥ పరఁగ విభూతిధారియగు ♦ భర్గునిదేహముఁబోలి మేఘమం
బరమునఁనేగి యంబుధిని ♦ మానుగఁదోయముఁ ద్రావి చంద్రనా
కరకుచయైన లక్ష్మినెద ♦ గాటపుఁబ్రేమను మచ్చయుంబలెఁ
మురువుగఁదాల్చు విష్ణువును ♦ పోలి చరించును తత్పురోపరిఁ. ౧౩

చ॥ కలఁచి తపింపఁజేసెఁ దన ♦ గాదిలిమామను సూర్యుఁడింకనే
జలకము లార్చి తాప ముప ♦ శాంతి వహింపఁ గొనర్తునంచునా
జలధి తలంచియత్నమున ♦ సాంద్రతరంబుగ నావరించె నీ
లలిసనగొప్పి యవ్వలిమ ♦ లఁ జలదంబులు గప్పు నిచ్చలుఁ. ౧౪

ఉ॥ వారనివేర్మి స్వర్ణమయ ♦ భాసురకాంతి హిమాద్రియొప్పఁగా
నీరసమూని త్రివ్వుటకు ♦ నెత్తిన రౌప్యపు గడ్డపాఱ లఁ
తీరుగఁ, జంచలార్ధతతిఁ ♦ దృప్తిని దానముసేయు గౌరవో
దారుని పోల్కి మేఘములు ♦ ధారలవీడుచునుండు నచ్చటఁ. ౧౫

ఉ॥ మానమునొంది ధర్మమును ♦ మన్ననచేయుచు నీతిమార్గముం
బూనిన రాజుకిఁ ద్రివలెఁ, ♦ బొల్పగు జ్ఞాన పథానుసారులై
మానుగవేదముల్ చదువు ♦ మాన్యుల కిచ్చిన యాగివోలెఁబెం
పూనుచునుండు వెల్లువ ల ♦ యోధ్యకుఁజేరిన దేశమంతటఁ. ౧౬

క॥ తల నడుము కాళ్ళు దడవుచు, నిలుకడ లేకించుకంత ♦ నిలుచుచు భూభృ
త్కుల సంపదఁగొల్లగొనుచు, వెలిచెలువలఁబోలి నడచు ♦ వెల్లువ లచటఁ. ౧౭

తే॥ కనక మగురువు నెమిలి యీఁ ♦ కలునుమణులు,గంధపుంజెక్కలునుగంధ♦ గజరదాళిఁ
గొంచుఁబోయెడి వెల్లువ♦ లెంచిచూడ, వ ర్తకులఁబోలె నడచు న♦ వ్వసుధయందు ౧౦

తే॥ పూలగుత్తులు పుప్పొడుల్ ♦ పుప్పరసము, కరుల మదజలమును హాట ♦ కంబుగతిని
వడిగఁబాఱెడు గొప్పర♦వాహవితతి, యింద్ర ధనువులఁబోలి యొ ♦ ప్పెనఁగుడుండు

చ॥ తరువులఁగూల్చుచుఁ గిరులఁ ♦ దారొక్కని చీల్చుచు నాకుఁగొమ్మలఁ
బరువడిగాఁగ వారుకొని ♦ పర్వులువాఁడు వెల్లువల్ గనఁ
గరడులు వాఱు సంద్రమును ♦ గట్టఁదొడంగిన నాటి మేటి వా
నరుల కడింది వెల్లువల ♦ నాణ్పుఁబద్ధతి తోఁచు, నయ్యెడఁ. ౨౨

తే॥ ఈఁగలును తేట్లు ముసరఁగా ♦ నెల్ల మీఱి, పొంగి నఁరుగులతోఁ లోన ♦ ముట్టికొపాటి
పడుచు లేచుచుఁ దీయని ♦ వారితోడ, దొరలు వెల్లువల్ త్రాగుఁబో ♦ తులనుపోలు

తే॥ తీఁగపడగలతోఁ మద ♦ నాగచయము, తోడఁ బలుకాల్నడలతోడఁ ♦ దొలఁకు దొనుల
తోడఁ బలరించు వెల్లువల్ ♦ దుడుకుతోడఁ, గడలితోడ తీఁగొనవచ్చు ♦ గతఁడోఁచు

సరయూ మహిమము.

మ॥ ఇనవంశోద్భవులైన రాజతతిచే ♦ నెల్లప్పుడుఁ మేటిపా
లనమం దెచ్చిరి ధర్మపద్ధతుల లీ ♦ లంబూని వర్తిల్లి పం
బిన యీవాహిని తల్లిపాలవలె నొ ♦ ప్పెఁ సర్వదా సర్వధా
వరజాతానన సృష్టియందమరు జీ ♦ వశ్రేణి కన్నింటికిఁ. ౨౫

తే॥ కుంకుమము గందవొడి కోష్టు ♦ గోఁగువేఁగి, పొన్న చందన మేలకుల్ ♦ పునుఁగు వట్టి
వేరు చెంద మగురు కురు ♦ వేరు తేనె, గలుగుటంజేసి నది యింపు ♦ గాలివీచు. ౨౬

చ॥ నిలుకడసేఁగి వర్ష మున ♦ నెవ్వడి భోయతలెల్లఁ గేలఁ గ
డ్పులనెద బాఁదుకొంచుఁ బరు ♦ వుల్గొసిపాఱుచు విండ్లనమ్మ్రులఁ
బిలపిలమూఁగి వారుకొను ♦ వెంటల నారయ వెల్వలొప్పె మేల్
గెలుపును గొన్నయబ్బునఁ ద ♦ లిర్చెడి భూవిభు వెల్వలోయనఁ ౨౭

ఉ॥ పాలుపెరుంగునేయి కడ ♦ వల్లల యట్లను వారిమింగి వ్రే
గోలల వల్వలం జవిరి ♦ కొంచును మద్దులఁగూల్చుచేగు నా
లీలలఁగన్నఁగాళియ బ ♦ లిష్ఠఫణావళి నాడినట్టి గో
పాలుని లీలలంబలెనె ♦ భాసిలుఁ దత్సరయూ ప్రవాహముల్. ౨౮

చ॥ కలకలమంచుఁ గాఁపులు క ♦ కావికలై పరువెత్తుచుండ ము
న్వలన జలంబు నించి తల ♦ వాకిళులం బడఁద్రోచి పైరులం
గలఁచుచుఁ దుమ్మెదల్ తొలుచు ♦ గంట్ల మణీతతిరాలుచుండఁ వ్రే
వల నెసరేఁగుచుం గరము ♦ పాఱు గజంబులఁబోలి వెల్లువల్. ౨౯

తే॥ ఫల్లమును మిట్టగా మిట్ట ♦ పల్లమునుగ, సమము వాఁగుగా వాఁగును ♦ సమముగాఁగ
ఫలమును తారుమాఱుగా ♦ సలుపుచుండు, నెల్లనలు కర్మఫలముల ♦ వీఁకఁదోఁచు

ఉ॥ కాల్వలయందు వెల్లువల ♦ గర్జనిసం బరువెత్తు కాఁపులా
కాల్వలఁజూడఁగా నెసఁగుఁ ♦ గంబుకణంబులు పొన్నముత్తెముల్
వెల్వడ వీచికావితతి ♦ వీఁగఁగ నొక్కటి పెక్కులౌచుఁబా
యల్వడి పాఱు వంశము మ ♦ హాద్భుతవృద్ధి వహించు పోలికన్ ౩౦

మ॥ హిమవంతంబునఁ బుట్టి వెల్వడి సము ♦ ద్రేశానుతోఁ బ్రేమ సం
గమముంజేయు ప్రవాహమెన్నఁగ మహా ♦ గణ్యంబులై నట్టి వే
దములుం దెల్వఁగలేనిబ్రహ్మమనఁ దొ ♦ ల్త మూలమందొక్కఁ డై
భ్రమచేఁ బెక్కు మతంబు లందివ బుధ ♦ ప్రామాణ్యముం బోలెడిన్ ౩౧

మ॥ మకరందంబులు చిందు సద్వనములం ♦ బద్మాకర శ్రేణిఁ జుం
పక సౌగంధిక పుష్పవాటికల ర ♦ మ్యంబైన గుంజాలతా
దిక వేలాయుత పూగ పుంజములఁబొం ♦ దెక వెల్లువల్ జీవుఁ డై
హిక కర్మాచరణంబునం దనుపులె ♦ న్నేఁజెందు చందంబునన్. 33

౨ దేశపటలము. (౬౧)

మ॥ సరసోక్తుల్ విరివారుచుండ బిబుధుల్ ♦ సమ్మోదముంబొంద ముఁ
వర మాధుర్య కవిత్వరీతిఁ దెలిపెఁ ♦ వాల్మీకి యెద్దాని న
ప్పర మోదారము గోసలంబు సపుడే ♦ వర్ణింప మేమొంటిఁ బ్రే
మ రసంబఁ మధువాని మూఁగ కడఁకఁ ♦ మాటాడు చందంబునన్. 34

సీ॥ పొలముల గనిమలం ♦ బొలుపారు ముత్యాలు, కాలువలందు శం ♦ ఖములరాశి
కాలువ దరుల బం ♦ గారు గడ్డలు నెను, ములు పొర్లు పల్లులఁ ♦ గలువ వనులు
చదునై సచోట్లఁ బుం ♦ జములై స సగడమూల్, వరిమళ్లలో హంస ♦ వరచయంబు
బీటినేలలఁ దేన ♦ పెరల సమూహాములో, తోఁటల యందెల్లఁ ♦ దేటి గములు

తే॥ ఇంపు సొంపార నారీతి ♦ నెసఁగుచుండ, సంపదలపెంపు నిఁకనిట్టి ♦ సరణిదంచు
వర్ణనముసేయ నరుదని ♦ వాసికెక్కి, భాసురంబగు నమ్మహా ♦ కోసలంబు. 35

సీ॥ పల్లంపునేలల ♦ యెల్లలలో నేటి, వెల్లువల్ గాపించు ♦ పెనుర వంబు
కాపులు చెఱుకుల ♦ గానుఁగ లాడంగ, సగు కిష్కు రోద లెడ్డ ♦ యదలుపులును
ఆగానుఁగలనుండి ♦ యధికంబుగా వెలు, వడి కడవలఁబడు ♦ పాలరవము
నీటిదరులఁజేరి ♦ నెఱయుచుఁదిరుగాడు, సంకు పుర్వుల కీఁచు ♦ నందడియును

తే॥ నీటుగాఁ గోడె లటనటఁ ♦ బోటులాడు, ధ్వనులు అంకెల బెడిదంపు ♦ నినదములును
జలములందెనుములు పడు ♦ నులివుఁగలిసి, యింతఘోషంబునెగడు న ♦ వ్వీటియందు

సీ॥ నందనంబును పోలు ♦ సుందర వనముల, సమఘలు పురివిచ్చి ♦ నాట్యమాడ
జలము సమృద్ధిగా ♦ వెలయు కొలంకుల, వెలిదమ్మి దివ్వెలు ♦ వెలుఁగుచుండ
నీల ఘనాఘన ♦ నికరంబు నిరుపమ, శ్రావ్యమృదంగ ని ♦ స్వనమునేయ
విరివిగా నెడయక ♦ తెరలుచు నుండెడి, కెరటాలు రంగుల ♦ తెరలు దింప

తే॥ మకర వీణా నినాదంబు ♦ మాడ్కిఁ దేటు, లింబుగా నచ్చటచట గా ♦ నంబుసేయ
మెచ్చి నల్లకల్వలు కను ♦ ల్విచ్చిచూడఁ, దనిసి నిండు కొల్వుండుఁ గే ♦ దారవిభుఁడు

సీ॥ ఇందిందిరంబులు ♦ నింపు పెంపొందించు, నిందిరయును తమ్ము ♦ లందు నిలుచు
వెలయాండ్రమూపులు ♦ విరివింటిమూపులు, కమన యువకుల వ ♦ క్షముల నిలుచు

వారాశి దొరయు ప్ర ♦ వాళకూ త్తికములు, మొగుళులయందును ♦ మొససినిలుచు
సత్యవాక్యంబును ♦ శాస్త్రధర్మములును, జనముల నాల్క-ల ♦ కొనల నిలుచు

తే॥ శాత్రవులయందు ప్రియులందు♦సంచరించుఁ,గోపమనియెడియొక దొడ్డ♦కొడిమెగుణము
దొర! ఎవరికే వర్ణింప ♦ సలవి యగునె? కోసలంబందు చెలువంది ♦ కొఱలుతీరు

చ॥ జలముల శంఖముల్, తరుల ♦ చాయల బట్టెలు, మూలలందు తే
టులు, జలజమ్ములక్-సిరి, కు ♦ డుంగములం గమఠమ్ములఁ, లిండ్ల వా
ములఁ దెలిపిట్టలుక్, దరుల ♦ ముత్తియముల్, వనులక్ మయూరముల్
పొలుపుగ గుంపుగుంపులయి ♦ పొల్చును కోసల భూమి నెల్లెడ-. 3౯

సీ॥ మడకలు దున్నఁగా ♦ నెడనెడలేచు బం, గారుపెళ్లలును శం ♦ ఖములు విడుచు
ముత్యాలరాసులు ♦ మునుమిడి చదునైన, పొలముల రత్నరా ♦ సులును వడ్లు
నిండఁగా బచ్చనై ♦ నెఱయు వెన్నులు మీలు, మానుగా రొదసేయ ♦ మధుపవితతి
మృదుల పత్త్రిములతో ♦ మెఱయుచెఱుకుతోఁట, లల్లి తామరలును ♦ నల్లగలువ

తే॥ లెల్ల విలసిల్లి యొచ్చట ♦ నేని చూడఁ, గాఁపు పడుచుల మొగముల ♦ కాంతితోడఁ
గలిసి కనులకుఁ బండువు ♦ గలుగఁజేయు, సర్వజననుతమైన కో ♦ సలమునందు ౮ం

సీ॥ వినఁగ వీనుల కింపు ♦ నెనయించు కుఱుచ వీ, ణియల వాయించు వై ♦ ణికులు,తేట
కలుద్రాని మెట్టుల ♦ కడనొక్కి-యింపుగా, వాయించుపాటలు ♦ ప్రతిదినంబు
వెండినాఁడెల్లనై ♦ పెలయు సౌధముల లే, యెండలుగాయు ప ♦ సిండి చప్ర
మంచములందు ర ♦ మాకుమారుని సంగ, రంబునఁబెనఁగి వి ♦ శ్రాంతి గొన్న

తే॥ సీలనయనముల్ మెఱుఁగారు♦నెమలిచాయ,కుందరదనముల్ పొలుచున♦క్రొమరు నెలఁత
లింపుగాఁగొన్న నిద్దుర ♦ యెడయలేపు, చుండును ప్రభాత మారుత ♦ మొలయువేళ

సీ॥ చెఱుకుగానుఁగ నోటఁ ♦ జెదరి బయల్పడు, తేనియవంటి తీ ♦ పైన రసము
ఁంకాయ పాళలఁ ♦ బొంకంబుగాఁగాతి, వెల్లువలై బయ ♦ ల్వోడలు రసము
ఉన్నతవనముల ♦ నొప్పారుతరువుల, ఫలములు వ్రయ్యఁగాఁ ♦ బొఱురసము
మామముగాఁబొడవగు ♦ తేనెపెరలనుండి, మదిచవి గొనఁ బొఱు ♦ మధురసంబు

తే. యువతులునుయువకులుకాంక్ష♦లూరఁదాల్చు,పూలసరములనుండియు♦బొలుచురసము
మేరమీఱి వెల్లువలయి ♦ వారిరాశిఁ, జొరఁగఁద్రావియందలి మీలు♦చొక్కుచుండు.

ఏ॥ కలుద్రావుచోఁగాతి ♦ కానంగనగు చొంగ, పొక్కులు వెలయుకాఁ ♦ పులు కడంక
సంగీతముంబోలి ♦ చవులూరఁజేయు ప, ల్కులువల్క- తమ వెలం ♦ దుల విశాల
సదన వదన చర ♦ ణకరాది శంబుల, కుపమలై జగమున ♦ నున్నతిగొని
[illegible] ♦ సుస్వరాదిరములు, చక్కఁదక్కి-సకల్పు ♦ తనరుగుంట

తే॥ యెఱిఁగి తీసిపై వఁగవారి ♦ యెడఁదడొప్పు, కట్టులిట్టు లూరక తిరు ♦ గాడుచుండ్రు
యువకులొకయప్సుయువతుల ♦ యెయ్యెప్పు ప్రేమ, బడసి రేనియమజిత్రో ♦ యవిడువఁగలరె?

చ॥ కడలియుఁ గ్రొత్తనీట జల ♦ కంబులుసేయు పడంతు లొప్పగా
జడలధరించు పూ లగురు ♦ చందనగంధమె వీచునన్న న
క్కడి వలకాండ్రు వాలు కడ ♦ కన్నులఁజూడఁగరేపు తేనె ప
ల్కడరు మెఱుంగుఁబోండ్ల పొలు ♦ పారెడి తీరుల నెన్న శక్యమే? ౨౪

ఉ॥ అమనిఁ గామినుల్ జలక ♦ మాడిన నీటి మహా త్వమెన్నఁగా
నేమగుఁ? దోఁటలుక్ బాలము ♦ లెచ్చటఁజూచిన జిడ్డువాఁ యీ
చామ లలందినట్టి మృదు ♦ చందన పంకము పేరినట్టి త
ద్భూమిని తేంట్లు గుంపులయి ♦ మూఁగును తేనియ నానునానమై. ౨౫

చ॥ పొలముల వాలుగంటులను ♦ పోలి చరించెడి రాజహంసులి
మ్ముల జలజంపుఁబొనుపులఁ ♦ బొల్పుగ నుంచిన పోతకమ్ము, లం
దులఁ జరియించు బట్టియలు ♦ దూడల నెడ్డఁదలంచి చేఁపఁ జా
థులు గొను పాలద్రావి వెల ♦ లుక్ మజీవై చుచుఁ గప్పగంతులక్. ౨౬

చ॥ సికవితతుల్ వినోదముగఁ ♦ బెండిలిసేయఁగఁ, గన్నుదిప్పుపాం
దిక గలస్త్రీల నర్తనపు ♦ తీరులకంటె మయూరసంఘముల్
రకముగఁగొమ్మలం దలర ♦ రాజ మరాళము లబ్జశయ్యఁ గూ
రికినిడ, మేలుకొల్పులు ద్వి ♦ రేఫతతుల్ దగఁబాడుచుండెడున్. ౨౭

సీ॥ కులధర్మముల కను ♦ గలమగు పడుచుల, వెదకి పెండిలి నెఱి ♦ వేర్చువారు
గ్రద్దతో స్వచ్ఛాయ ♦ గదలు కరణివచ్చు, పాటల సుఖములు ♦ పడయువారు
దేవామృతము కంకుఁ ♦ దీయనౌ సద్ధర్మ, విషయంబు లడుగుచు ♦ వినెడువారు
అతిథుల మోముల ♦ నరసి యన్నంబిడి, యత్యధికానంద ♦ మందు వారు

తే॥ కినుకయూరక మదిగొని ♦ కనులకంటెఁ, దామ్రమగు జుట్టఁజూపి యు ♦ త్సాహమునను
వీరగుణగుప్తి నుసుతెని ♦ వీడుకోళ్ళఁ, బోరఁ రేఁచుచు గెలివిమైఁ ♦ బొదలు వారు.

చ॥ పసువపుదుస్నలొండొకటి ♦ భగ్గుభగ్గుగోపము గొన్నపిడ్డులక్
నెరవునఁ దాకుచుక్ బగయు ♦ బెచ్చుపెరుంగఁగ నెల్లచోటులక్
విరిసిన మబ్బు రెండగుచు ♦ వింతగఁ బోరినయట్లు పోరు పో
ఱరసి ద్విరేఫముల్ నెగసి ♦ యూర్వ, ముడుల్పిడ నార్చువారలుక్. ౩౦

చ॥ మొలచుచు నున్న తామరల ♦ మొల్కలు నల్ల బనిండి మత్తేమల్
తొలఁగఁగఁగ్రద్దోచి రత్నవిత ♦ తుల్ చెదరం జెలిమంతపుడ్వలుం

బలవరమొందఁగాఁ గమఠ ♦ వర్గము మోడ్పుగొనంగఁ జాల్లఁజేఁ
పలు కడుఁద్రుళ్ల దున్నలను ♦ వార కదల్తురు కాఁపు లచ్చటన్. ౪౦

ఉ॥ పాడియెఱింగి యాసవిడి ♦ పద్ధతికోపమునూని కోరఁగాఁ
గూడిన వానిఁబొంది జన ♦ కోటికి మేలొనరించి కీర్తి ప
ర్వాడెడు తేఁడు కావ బరు ♦ వంతయు నీఁగుచు నూర్చుభూమినా
నోడలు వస్తువుల్ విడిచి ♦ యిందు నిరామము నిప్పళంబులన్ ౪౧

ఉ॥ కోసినయోడె లాకసముఁ ♦ గూడఁగ వాములనేసి పెద్దవా
ర్చేసిన బోధతో నుతిచి ♦ చేరిచి కళ్లపు బిచ్చగాండ్రకున్
వేసియుఁ దక్కువానిఁ దమ ♦ విందుల తోడ భుజింప బండ్లకుం
బోసి ధరిత్రిక్రుంగఁ గొని ♦ పోవురు కాఁపులు ధాన్య మిండ్లకున్. ౪౨

ఉ॥ తీఁగలఁగాచు కాయలును ♦ తీయని వాసనగ్రమ్మ్ తోటలన్
గాఁగల పండ్లు కందములు ♦ కాయల ధాన్యము మళ్లనుండియున్
రాఁగల ధాన్యముల్ నిలువ ♦ రంబుగఁ బూవుల నిల్చి తుమ్మెదల్
తేఁగల తేనెపోల్కిఁదగఁ దెత్తురు ♦ మెత్తఁగఁ గాఁపు లిండ్లకున్ ౪౩

ఉ॥ ఎచ్చోటఁగాంచిన ♦ నింపుసొంపారంగ, విప్రులు తమయిండ్ల ♦ విందులుగను
బంధువులును గాఁగ ♦ వచ్చినవారితోఁ ముత్తెఱంగుల పండ్లు ♦ ముందు గొనుచు
బలువగలై నట్టి ♦ పప్పులతోవాని, నింపి చెల్లువ మోపు ♦ నేతితోడ
గడ్డపెరుంగుతోఁ ♦ గండచక్కెరతోడ, నడుమ నడంగు ♦ న్నంబుతోడ

తే॥ మృదులప్రియవాక్యములతోడ ♦ ముదముతోడఁ, దనింటిదీఅనిదేవామ్మ ♦ తంబుఁబోలె
భోజనము చేయుచప్పుడ్లు ♦ పూర్ణమగుచు, నప్పు డొప్పారు నప్పరి ♦ చొప్పు గొప్ప.

తే॥ కాఁపు చెలువల వదన పం ♦ కజములందు, నెలయు కాటుకకన్నుల ♦ లలితరీతి
నొప్పు నాఁడుఁదేంట్లనిభము ♦ గప్ప వలచి,కడఁక మాగాణిఁ దిరుగాడు ♦ గండుఁదేంట్లు.

తే॥ కెరలు చూపుల మారుని ♦ గెలిచినట్టి, పంట పడఁతుల గ్బ్బిగు ♦ బ్బలు కడింది
మగలఁగినిసి లోఁగొను;నట్టిమళ్లప్రక్కఁ, బొళికలుద్రాని మదియించు ♦ వాలుమీలు

తే॥ నేలవ్రాలిన మేఘంపు ♦ నికరమనఁగఁ, జల్లనీటను దిరుగాడు ♦ నల్ల యెనుము
లెదలఁగ్రేపులఁదలఁపఁగాఁ ♦ బొదుఁగుచేపి, పాలుగాఁ గోముగ వరి ♦ పైరు పెరుఁగు.

ఉ॥ నిందుబాసనములు ♦ నినదింప వార్చిన, కడుగుసేటిచాళ్లు ♦ క్రమక వనము
లందు చొచ్చియచట ♦ సమరంగ నాటిన, యెఱ్ఱవడ్లపైరు ♦ నెలమిఁబెంచు. ౪౮

ఉ॥ తామచూడములు ప ♦ దంబులఁ జిదిఁగిత్రోసి, యంగనైన కుప్ప ♦ లందు మెఱయు

---

*ఆరఁటి, పనస, మామిడి.

మణుల జీనువాలు ♦ మిణుగుఱుఁబుర్వులం, చెంచి గూండ్లలోన ♦ నించుచుండు. ౫౯

ఉ॥ చేతుల సంకుగాజులును ♦ చేరికఁ గవ్వములాడు సవ్వడుల్
చేతముఁ జల్లఁజేయఁగను ♦ చెన్నగుకౌనులు వీఁగియాడఁగా
వ్రేతలు పెర్గు చిల్కుదురు ♦ వేసలు లూడఁగ మైచెమర్వఁగన్
భీతమనస్కులైన తమ ♦ పిల్లలు నిద్దుర వీడి లేవఁగన్. ౬౦

చ॥ చిలుకల పిల్లలుం బలుకుఁ ♦ జెన్నుగఁ బండిన కొట్టచేలలోఁ
బులుఁగుల పిల్లలుం బలుకు ♦ భూజనికుంజములన్ మనోజ్ఞతన్
గొలఁకుల తేటలుం బలుకు ♦ గుమ్మని వాసన వీచు తమ్మిలన్
గలకల సువ్వినాట లెస ♦ కంబుగ దాతలయిండ్ల నిండెడున్. ౬౧

ఉ॥ కోసిన వక్కలనేరిచి, త్రోసిసయని దొంగ చూపు ♦ తూఱుని పడుచుల్
చేసిన యిండ్లకు మంకెలఁ, బోసిన తఱిఁ జిందినవియు ♦ ముత్తెములె చుమీ! ౬౨

తే॥ కొదమ గొట్లలు గాంచిన ♦ బెదరులేని, గుఱ్ఱ మెలికల కొమ్ములఁ ♦ గొఱలుతగరు
లుఱుము కరణిని పిడుగుల ♦ సరణిఁదాఁకు, ధ్వనులకంజి గిరుల నీర ♦ దములుమొఱయు

ఉ॥ పిల్లలఁగన్న యేనుఁగుల ♦ వీడి మదావళ రాజిఁ బట్టఁగాఁ
బల్లులు ద్రవ్వినట్టి వన ♦ భాగములన్ మలక్రిందినేలలం
దుల్లసిలంగ నున్న జను ♦ లొక్కటఁజేయు మహానినాదముల్
మెల్లఁగ గొలంకులం దిరుగు ♦ మేటి మరాళములం గలంచెడున్. ౬౪

చ॥ గెనసులు త్రవ్వుచో నడుమఁ ♦ గేలికిఁదాలు మణుల్ విదుర్వఁగా
మునుకొని వ్రేలు మావులను ♦ ముట్టుడు నందలి తేనె తుంపురుల్
చినుకును బిందుసూపమునఁ ♦ జెన్నరు పుప్పొడి పైఁడిపోల్కిఁబై
నెనసిన పొన్నమంజరుల ♦ నింపుగఁ గూరుకు నంచగుంపుపై ౬౫

ఉ॥ కాఁపుచెలుల్ కరంబుల ర ♦ కంబుగఁగూర్చి వినోద లీలలన్
జూపుచుఁ బాడు పాటలు వి ♦ శుద్ధిగ*రెండువిధాలవేణువుల్
చాఁపుచుఁబట్టు గొల్లమొగ ♦ సాలలఁ గట్టిన యాలమూకలన్
జోఁపుచు లాలిపాటలలిఁ ♦ జొప్పుగ నిద్దురపుచ్చు హాయిగాన్ ౬౬

తే॥ కొండక్రింది నేలల నుండు ♦ కోములులు వి, నోద రీతిని పాడు వి ♦ నూత్న గాన
మలరఁ జిలు ధాన్యములు పండు ♦ నట్టి పొలము, గాచు నక్కఱలేకుండఁ ♦ గా ధ్వనింపు

ఉ॥ గాలికి వంశముల్ గదలి ♦ గాఁడఁగఁ గొండలనుండి పెన్ ఘణుల్
వ్రేలిన రీతిఁ గ్రొమ్మధువు ♦ వెల్లువ ధారలు పాఁ చెందొవల్

---

* కట్టలతోఁజేయఁబడినవి, వెదురుతోఁజేయఁబడినవి.

గ్రాలు కొలంకుల న్నెఱసి ♦ కాలువ తూములఁ బొచ్చి బైట రాఁ
గ్రోలి మొగమ్ము ముడ్చుకొని ♦ క్రుక్కును శంఖపుఁబుర్వు లయ్యెడఁ

తే॥ నిడుద నల్లని కనులక్రొ♦ న్నెల నొసళ్ళ, కలుకులకు విద్యయుఁజెడని ♦ కలిమిగలుగ
నొచ్చి వచ్చువారల కోర్కు♦ లిచ్చుటయును, అతిథిపూజయుఁబనిగాక ♦యన్యమేది?

తే॥ వంచనములేని సత్రముల్ ♦ వఱలుచోట్లఁ, గ్రొన్నెలంబోలు కొడవండ్లఁ ♦ గోసి కుప్ప
గూర్చుకూరగాయలు పప్పు♦కుప్పలు నెలి, ముత్తెముల వంటి బియ్యపు♦మూటలమరు

తే॥ కలము లొనఁగుఁగాఁపులకుఁగా♦ వలయుధనము, భూమిదేవి యొసంగును♦పూర్తిపంట
గనులొసంగును మేటియూ ♦ మణులసమితి, కులమొసంగును మేలైన గొప్పనడత. ౭౧

తే॥ దొనఁగులేమి సకాల్మృ -త్యువులులేవు, మదిని మదిమదియుంటఁ జే ♦రదు చిరాకు
పూని చేయు ధర్మేతర ♦ ములును లేమిఁ, గడకు దుర్గతి యన్న శం ♦ కయును లేదు

తే॥ క్రమముదప్పి వెల్లువలె యఁ♦ క్కడఁజరించుఁ, గుంకుమాంకభుజంబులే ♦గుఱుతుదప్పుఁ
జెలుల నడుములె యట నన్న ♦ గిలుచునుండు, వాసనలు గలయవి కేశ♦పాశతులె.

గ॥ అగురుపొగ బొసనంబుల, పొగయుఁ జెఱుకు పాలు కాఁగు ♦ పొగయును వేల్మిం
బొగతోఁగలియుచుఁదత్పురి, మొగుళ్ళులవలె నెల్లయెడల ♦ ముసరుచునుండున్. ౭౨

తే॥ కలికిమెచాయఁబోలి కే ♦ కులు చరించు, కలికి స్తనహారరుచివోలెఁ ♦ గాయునెండ
కలికి నెఱిజేణి వోలె మే♦ ఘములు క్రమ్ము, కలికి చూపులవలె వాలు♦గలును వెలయు

మ॥ కలఁగంబాఱి జలంబు పొంగ నులియం ♦ గం గౌను, లీఁదాడు కాఁ
పుల పూఁబోడుల యెఱ్ఱనౌపెదవులం ♦ బోలెఁ విరాజిల్లు చెం
గలువల్ విచ్చును మళ్ల లో; మడవలం గంజాతులంబోలి హం
సలు మెల్లన్నడతెంచు; వారిమొగమా ♦ సఁ విచ్చు నీరేజముల్ ౭౩

ళా॥ కేరున్నారుల యోరచూపు వ్రతులఁ ♦ గ్రీడించి యాడించుచుఁ
గేరుఁ వారినడల్ కరేణువుల చ ♦ క్కిఁగాంచి యెంతేనియుఁ
గేరుఁ నీరజకుట్మలంబుల పసం ♦ గేల్సాచి వక్షోజముల్
కేరుం బూర్ణ శశాంకు నొప్పిదపు భం ♦ గిఁ వారి ముద్ధాస్యముల్ ౭౪

చ॥ చెదరియున్నమణులు ♦ బెదరించుననుకాంతిఁ, గొబ్బెరలను గెలుచుఁ ♦ గొమల చనులు
వారి వలువలెల్లఁ ♦ బాలనురువు గెల్చు, వాద్యములు మొగుళ్ల ♦ ధ్వనుల నోర్చు.

తే॥ జలదములుపెద్దతోఁటల ♦ చాయఁబోలుఁ, బొన్నుమల యటఁగనవువా ♦ ములనుపోలు
జలధు లచ్చటిపెనుకొలఁ ♦ కులనుపోలు, స్వర్గపురి పలునిధుల కో ♦ నలముఁబోలు. ౭౫

ఉ॥ రాసుల వడ్లు లేనియెడ ♦ రాజిలు నచ్చపుటూడి ముత్తెపు
నాసులు లేనిచోనుపక ♦ రాశిని కూర్చిన తెల్లయుప్పుపె

గ్రాసులు, లేనిచో నదులు ♦ రాయుచుఁద్రోయుచుఁజేర్చుపెన్నిధు
ల్వాసిగ నవ్వి లేనియెడ - భాసిలు మాకిక సైకతంబులుక్ ౮౦

ఉ॥ చందనపుక్ ననంబులొకొ? ♪ సంపెగతోఁటలొ? చెప్పనొకొ?
కందుక కేళిసల్పు కుల ♪ కన్యలు కానఁగవచ్చు నిక్కువల్
సుందర నందనంబులొకొ? ♪ చొక్కపుఁగుందవసంబులొక్కొ?యీ
స్కందునిపోలు వారలెల ♪ సంబున విద్దెల నేర్చు తావముల్ ౮౧

ఉ॥ చక్కెరఁబోలెఁదీయసయి - జాసగుబాలల తొక్కుపల్కులం
బొక్కిపికాళినేర్చు బలు - సూటిగ; వారలనర్తసంబు లిం
పెక్కనెమిళ్ళునేర్చు; నల - యింతుల సొంపు రదాళిఁబోలు మేల్
చొక్కపు ముత్తియాలు విడు - చుఁరహిఁబర్వపు టాఁడుశంఖముల్. ౮౨

తే॥ కల్లుగీతురమ్మొడివారి - పిల్ల వాండ్రు, సేద్య మొనరింత్రు కాఁపుల - చిన్న వాండ్రు
వైణికుల పిల్ల లును వీణఁ - బాడుచుండ్రు, వాదకుల సుతుల్ భద్ర ర - వంబు నింత్రు

తే॥ మలయుహారముల్ సోనగా - మధువునొసఁగు, వలయుమణికనకంబులఁ - గలము లొసఁగుఁ
బూలయుమలయానిలంబె తుఁ - పురుల నొసఁగుఁ, గలయఁ జెవిచవ లచ్చటి - గాధలొసఁగు

చ॥ వనములయందు వేడుకగ - వారిజనేత్రలు లోలవేణులుఁ
ఘనకుచ బంధురల్ నడవఁ - గాఁ దమి వారల పోల్కిఁగాంచి యిం
పెనయఁ గలాపిపాళి తమ - యింతులకా! యని కోడికాండ్రనె
మ్మనములఁబోలె గంధసుమ - మండనయుక్తుల వెంబడించెడిక్. ౮౫

తే॥ ఎఱుగఁరా దీవిమహిమ పే - దటిమిలేమి, నరయరాదు శౌర్యమహిమ - యురులులేమిఁ
గనఁగరాదు సత్యమహిమ - కల్లలేమి, వెడఁగులేదు పెద్దలయొద్ద - వినమిలేమి. ౮౬

తే॥ కొట్ట లుద్దులు పెనలు నూ - గులును బొన్న, లులవలును తవిదలు చామ - లున్న బండ్లు
బురదనేలల నుప్పును - మోయు బండ్లు, త్వరితగతినేగ నొండొంటి - నొరయుచుండు

తే॥ సద్గతులనొంద సత్కర్మ - జరుపకుండు, నరులు వొందు ఫలతుల జన్మ - ములమాడిక్
బెల్లమును తేనెచక్కెర - పెరుఁగు కల్లు, వినిమయంబుగ జరుగు న - వ్వీటియందు. ౮౮

తే॥ వేణువులుపాటలు ధ్వనించు - వీథులందు, నదులు నదులును డీకొన్న - పదురుదోఁప
యజ్ఞముల కుత్సవములకు - నరుగుజనము, గుంపుగుంపులై యొండొంటి - గూడుచుండు

తే॥ ఊఁదునట్టి శంఖాదుల - యులివు మఱియుఁ, దట్టి వాయించు చర్మవా - ద్యములధ్వనులు
కట్టలంగొట్టు భేర్యాది - కముల రవము, నట్టల నదల్చు కాఁపు సం - దడుల నడఁగు. ౯౦

తే॥ రక్షగల యిండ్లులం బొల్లు - రమణఁగాఱు, పిల్ల లకు నన్న ముఁగుడుపు - తల్లు లమర
ముడుచుకొంగేలు వెన్నెల - ముడిఁగినట్టి, యెట్టిదామరలంబోలి - యెనక మెనఁగు.

తే॥ కుదిరెనరదంబు తమమంచి - గుణము వలన, అమలమగునీతినిలిచె స-త్యంబు వలన
వెలసె ధర్మంబు మగువల - ప్రేమవలనఁ, దనరెఁదజీవాన క్రొత్తడి -తనమువలన. ౯-౩

తే॥ పెక్కు-వనములు చుట్టిన - పెద్దదేశ, మెఱిఁగియెల్లలఁగని పల్క- -నెవరి తరము?
ఒత్తువెల్లువల్గల నర - యూనది పలు, దారులం దారియుం గన - నేరదయ్యె.

తే॥ ప్రళయకాల వాయువులచే—వనధిరేఁగి, పొంగి వచ్చిన నాశెంబుఁ - బొందనట్టి
కోసలంబుమహిమ యిట్లు - కొఱలు నింక, నరయుదము నగరంబు తీ - రబ్బు వఱకు.

3.నగర పటలము. ౭౫

మ॥ లలి మాధుర్యము నర్థపుష్టి సరసా-లంకారరీతుల్ ధ్వనుల్
గలయంబల్కు- మహాకవీంద్రులకు శ్లా - ఘ్యంబై యజాండస్థ జీ
వులు దుస్సాధ తపఃఫలాదికముచేఁ - బొందంగనై దివ్యులం
దలి జన్మంబున కాన సేయఁగ నయో - ధ్యాపట్టణంబొప్పెడిన్ ౯౫

మ॥ ధరణీదేవి ముఖాబ్జమో? తిలకమో? తన్నేత్రమో? దివ్యసుం
దర భద్రాయత సూత్రమో? కుచతటో - దంచన్మణీ హారమో?
వర జీవస్థలమో? రమావసతి యూ - పద్మంబొ? శ్రీనిష్ణుపే
రురమో? కౌస్తుభ హేమ పేటికయొ? దే - వోకంబుపై లోకమో? ౯౬

మ॥ ఉపమానం బొకటేని నెమ్మనములం - దూహించి యిన్నాళ్లుగా
త్రిపురద్వేషియు బ్రహ్మయున్ హరియు సా - ధింపంగలేకిరి యు
య్యుపమంగాంచ నడంపరాని తమితో - నుల్లంబు ప్రేరేఁపఁగా
నిపుడున్ జెప్పలు వాల్మ కంతరమునం - దీక్షింత్రు చంద్రార్యముల్. ౯౭

మ॥ అమరాధీశ ధనేశ పత్తనము ల - భ్యాసంబుచే నైన య
ట్లమరం జేసిన బ్రహ్మ యావలనె య - త్యంతంబు వైశాల్య మం
దము పెంపారఁగ సృష్టిచేసిన యయో - ధ్యంగాంచి సంకల్ప శి
ల్పము దేవాసుర కారువుల్ మఱుచుచో - వర్ణింపఁగా శక్యమే? ౯౮

ద్విపద॥ పుణ్యాత్ములకు స్వర్గ-మున సుఖంబనుట, గణ్యమౌశ్రుతుల వా - క్యంబద్ది నిజమ
తపము ధర్మంబును - ధరణి ఫలింప, నుపకరించిన ప్రభుం - డొక్క-రాముండు
తక్క- మఱెవ్వరా - తామరసాక్షుఁ, డిక్క-గాఁ గొనియేలె - నెల్ల లోకముల
నన దీనికంకెను - ఖానుభవమునఁ, దనుపు తలంబు భూ - తలమునఁగలదె? ౯౯

ఉ॥ తోరపు ధర్మము గరుణ - తోడి జితేంద్రియత భజించి పెం
పారు తపంబుచే నెఱుక - యబ్బిన వారలకున్ శరణ్యమౌ

శ్రీరమణుండు పుట్టి యటఁ - జెల్వుగ నొప్పెను సీతతోడ నూ
ఱాఱుల యొడ్డనంగ దివి - నైనను దాని సమంబు గల్గునే? ౧౦౦

చ॥ కలరట రాజులు న్నగలు - గల్గును గల్గు నమూల్యరత్నముల్
కలవు మదేభముల్ హరులు - కాంచనముల్ భువి గల్గు నన్నియుం
గలవు మునీంద్రయక్షసుర - కాండము వచ్చుచు నంస్తుతించు న
న్నెలవున కొక్క మేలుపమ - నేర్పునఁ దెల్పఁగ నుండినం గదా?. ౧౦౧

కోట గోడలు.

చ॥ చదరము శాస్త్రసమ్మతియుఁ - జక్కఁదనంబును పెద్దకొండలం
గుదురవు గాన నాపసిఁడి - కోటలకుఁ నరిరావు శాస్త్రముల్
చదివి ప్రయోజనంబుగల - చాడ్పునఁ గట్టిన వానిచెల్వ మే
పొదవు మహోన్నతంబుల మ - హోన్నతమై పెనుతెల్వి కైవడిఁ. ౧౦౨

సీ॥ శిల్ప విజ్ఞానంబు - చేఁ దుదిఁ గాంచఖి, వేదమ్ములంబోలె - వి స్తరిల్లు
భువిమీఁది దివిఁజేరి - పొలుపారు చుంటచే, దేవతలంబోలె - దేజరిల్లు
నతి బలిష్ఠంబులై - యడరు నింద్రియముల, నడఁచుటచే మునీం - ద్రాళిఁబోలు
నెల్లప్పు డేమఱ - కెసఁగి కావలి గాచు, కర్జంబుచే దుర్గ - కరణి వెలయు

ఆ॥ శూలమును ధరించి - శోభిల్లు చుంటచేఁ, గాళిఁబోలి భీతి - గానిపించు
నమిత గౌరవమున-నన్నింటిఁ బోలు చు, ప్రాపమగుట దేవు-భాతిఁబోలు ౧౦౩

సీ॥ నెలవంకలంబోలి - పొలుపారు నఖములు, చెందామరలఁ బోలి-చెలఁగుకాళ్లు
అలరుఁ దీవియఁ బోలి-యసియూడు మధ్యంబు, లెడనేటి కాయల-నెనయు చనులు
వంచిన వంగు లే - మించు వెదురు వోలె, లావ్వులై మృదువులో-లలితభుజము
లింపుసొంపుగ రుచి - యించుతేనియఁబోలు, సరస సుశ్రావ్య వ-చస్సు లమరు

తే॥ యువతులెల్లెడఁ గాంచిన - నొప్పుమిగిలి, నిండియున్న ప్రాకారంపు - నెలవుగలుగు
నయ్యయోధ్యకంటెను సాగ-నరయఁ గలదె?, అమృతభుక్కులు వసియించు-నమరపురిని

సీ॥ ప్రజలచేఁ గొలువంగఁ - బడుటచే శత్రురా - ణ్మకుటంబు లురలించు - మహిమచేత
శాస్త్రపద్ధతిఁ జను - చక్కందనముచేతఁ, దేజి చూడఁగరాని - దిటవుచేత
నధిక బలంబు పెం - పారుచుండుటచేత, నాయుధాభ్యసన వి - ఖ్యాతిచేత
గురు తంత్ర యంత్రముల్ -కుదిరియుండుటచేత, జయపతాకా విలా-సములచేత

తే॥ అమిత మహితోన్నతాశే - యంబుచేత, రాజచక్రంబు నడపు స-త్రక్షమముచేత
రాజరాజులకైవడిఁ - దేజరిల్లు, గరిమ గల్గిన యచటి ప్రా-కారవరము. ౧౦౫

చ॥ అతి శిత ఖడ్గ తోమర శ - రాసన శూల గదాది సాధన
వ్రతతులు గల్గి కార్ష్ణ్యని ప్ర - భంజను దోమల మానసంబు నే ౦

వితమునఁ జెంగనీయక వి-భేద మొనర్పఁగఁ జాలు యంత్రముల్
మితమును మించియుండునన - మిక్కి-లి చెప్ప నిఁకేమి యుండెడున్? ౧౦౬

చ॥ తొడవులకంఁటఁ గీరితియె - దొడ్డ గుణంబనియెంచి జీవనో
ల్లెడరుల నొందనీక జగ - ద్భీతుల దండము నాధికార్యముల్
దడయక స్వర్గము - దిశల - దాఁటియుఁ గాచును నుండఁ గోటలా
పుడమికి సారుగా వెలయు-భూషణమాత్ర మనం దొనంగొకో? ౧౦౭

॥ బంగారువెలగాఁగఁ♦బడయువేశ్యలమది, వితములోఁతయి నీచ ♦ వృత్తి యడరి
యల్పకవిత్వ మ♦ట్లమరి స్పష్టతలేక, లోని యర్థము దురా ♦ లోకమగుచుఁ
గులకన్యకల వలెఁ ♦ గోరి యెవ్వరి కంట, రాని యత్యధికమా ♦ రఁటఁ గలిగి
చక్రవాళము ప్రక్క-♦సంద్రంబు మాడ్కిఁ బ్రౌ, కారంబుఁ జుట్టి య - గడ్తయెప్పు. ౧౦౮

॥ మంచిత్రోవలఁ బోనీక-మార్చిచెడుగు, దారులం దోర్చు నింద్రియ-తతిని పోలి
యెడఁద కడలును గూర్చెడు-జెడిదములగు, క్రూరమకరముల్ మిక్కి-లి-కొఱలునందు

చ॥ తెరలెడు గుంపుగల్గిన ప్ర-ధాన పయోదము మేరమీఱి య
య్యురగ జగంబు లోఁతు విరి - వొప్పు నగడ్తను పోలఁ గాంచి భీ
కరమగు నబ్ధియంచుఁ గడఁ - కక్ జలమానుచులేచి యుప్పరం
బారసిన కోటఁగాంచి గిరి - యూహను వర్షమునించు దానిపై. ౧౦౯

॥ పరిఖయందున జనియించి - విరిసి పరిమ, ళంబు వీచు పంకేజ వ - నంబుచూడ
మున్ను మగువలసాగనుమో-ములకు నోడి, బలముచేఁ ముట్టడిగొన్న-వలను దోచు

॥ అరసిచేసినట్టి పలు ♦ యంత్రచయంబుల తోడ నొప్పు ప్రా
కారముఁజుట్టి నిండిన య ♦ గడ్త మునుంగుచు లేచుచున్ మహా
కారతనొప్పు నక్రములు ♦ కంధిని మత్తగజేంద్ర సంఘముల్
గోరిక మీఱు వేడుకలఁ ♦ గూడి చరించు విధానఁ దోఁచెడున్. ౧౧౧

చ॥ క్రకచముఁబోలు వాలమును ♦ ప్రక్క-లకార్చుచు లేతచందురున్
వికటముసేయు కోఱగవ ♦ వెల్వడి భాసిల నోరువిప్పి ని
ప్పుక లెసఁ గన్నులం దురలఁ ♦ బోరొనరించు మొనట్లు కిన్క-మై
జకచక రక్క-సుల్ కసిమ ♦ సంగి పెనంగెడు భంగి నొప్పెడున్. ౧౧౨

॥ తువల కావల ♦ కీడుచు విహరించు, రాయంచ లాతప ♦ త్త్రయములుగాఁగ
వింతలౌ మొసళులు ♦ వినువీథి గ్రహములు, తిరుగు మేరువ్రుఁబోలు ♦ కరులుగాఁగ
చలిత నాళములతో ♦ వెలయు తమ్ములతోడి, తరఁగల్ గుంపులు ♦ తురగములుగఁ
గొలుచుఁద్రుళ్లుదు ♦ మొఱయు మత్స్యంబులు, ఖడ్గాది బహువిధ ♦ కరణములుగఁ

తే॥ జూడఁజూడ గంభీరమై ♦ చూడ్కికడలు, నించి తుదిమొదల్ నడుము గాఁన్పింపకుండ
నల్లనల్లనఁ గదలు సై ♦న్యంబొ యనఁగ, నప్పురము చుట్టి యొప్పారు ♦ గొప్ప పరిఖ.

తే॥ ఓరదిన్నెలు వెండిచే ♦ నొప్పి లోని, పై డి తేకుల ప్రక్కనఁ ♦ బటిక తాలు
పొదుగఁబడఁగ నగడ్త నీ♦రిది యటంచుఁ, దెలియఁ జూపుదు మునుట ది♦వ్యులకు నరిది

తే॥ పరవి లోఁతైన పరిఖయఁ ♦ వనధిచుట్టు, బలసి బలిసిన యడవినాఁ♦బరఁగు వనము
కదలకుండు నిరులగుంపు♦ పొదలె ననుచుఁ, గోటకొక్క నల్లనగ యంచుఁ♦ జాటవచ్చు

గోపుర ద్వారములు

మ॥ నలుదిగ్వీథుల నిల్కఁడన్నిలిచి యుం ♦ టంజేసి నల్దిగ్గజం
బులఁబోలుఁ హరి స్వర్గముం గొలుచుచోఁ ♦ బొల్వారు పాదంబు క
న్నులలిఁ వర్ధిలి సర్వజీవులకు న♦ న్మార్గంబు తాఁజూపుటఁ
నలువేదంబుల మాడ్కి–నొప్పు నగరిం ♦ దద్గోపుర ద్వారముల్. ౧౧౬

తే॥ పొలఁతిఁబిల్చియు రామి గో♦పురము మీఁది, పెంటిచిత్రముఁజేర నా♦ప్రియయుఁ గినుక
గూశిపై ఁబూని తపసులు ♦ కోరిచేరు, నమరపురిలోని నందన ♦ మందు డాఁగు

సీ॥ మలిచినతాల న ♦ మ్మర్చి ముందర స్ఫటి, కపురాలఁగట్టి పై ఁ ♦ గాంతిగల్గు
బంగారు దూలముల్ ♦ రంగారఁగా నిల్పి, పై వెండిదంతెలు ♦ పరపి వాని
పైని వజ్రాల కం ♦ బంబులు నవరించి, పచ్చలబోదెలు ♦ పరఁగ నునిచి
రీతియూ రత్నచి ♦ త్రిత సింహాముల మీఁదఁ, బసుపు రాల్కయ్యలఁ ♦ బాదుకొలిపి

తే॥ యేడుజగముల వార్నిల్వ ♦ నెంచినట్లు, పెద్దయంతస్తులేడుక ♦ ల్పించు గోపు
రములు శిఖరాల నొప్పారు ♦ రత్నకలశ, ములు ధరాదేవి శీర్షక ♦ ములను పోలు

మేడలు.

కం॥ నల్లనిదె నెలయు ననఁదగి, వెల్లఁదనమునొంది నంకు ♦ వెల్లయడరు నా
తెల్లనిమేడలు గాలిం, దల్లడపడు పాలవెల్లి ♦ తరఁగలఁబోలుఁ. ౧౧౯

కం॥ నాగసగు పనిగల బంగరు, తగటి కొణిగలఁ విటంక ♦ తండములు కడుఁ
నెగడినమేడలు కై లా, సగిరిఁ లేయెండఁగాయు ♦ నరణి వెలుంగుఁ. ౧౨౦

కం॥ వెలి మణి కంబంబులఁ బ, చ్చల బోదెలపై న శిల్ప ♦ చతురిమ వెలయం
గలమేడలఁ గని తమరథ, ములె యని యమరులును భ్రమలఁ ♦ బొందుదురచటఁ

తే॥ పటపుగా నెలతాలను ♦ పటపిపై న, చందన స్తంభములు వరు ♦ నలుగ నిలిపి
పగడపుం బోదెలుంచి శి ♦ ల్పంబమర్చు, మణుల బొమ్మలమేడలు ♦ మలయుఁగోట్లు.

తే॥ బెడఁగుపనినేర్పుగలతూండ్ల ♦ యడుగు తమ్మి, రూపు పున్నాగయు క్తి ను ♦ రూపగరిమ
దర్శనీయ శిల్పంబు మ♦ధ్వంబు బయలు, పై తళుకుల మేడలు పోలుఁ ♦ బణ్యవీథుల

ఉ॥ లోపలఁజొచ్చువారు తమ ♦ లోచనముల్ దగనార్పకుండి సం
దీపితదేహులై సురల ♦ తీరువహింపఁగ, దివ్యలోకమే
తోపికతోఁ విహారములఁ ♦ దోఁచు విమానచయంబుఁబోలి యె
త్తైపరపైనమేడలు వి ♦ యచ్చరలోకమునంటి భాసిలున్. ౧౩౪

తే॥ కుందరదనలౌ చెలులు న ♦ రిందములగు, వీరవరులు యాత్రలుచేయ ♦ వెడలియున్నఁ
గనక రత్న గేహాముల్మలఁ ♦ గ్రమము చెడక, ప్రాతధర్మపద్ధతు లెఱఁ ♦ పడక నడచు

తే॥ మింటినంటఁబెరిఁగి మిటి ♦ మ్మీఱుకలిమి, కలిగి యున్నతి కాంతియు ♦ నలరుమేడ
లందనింద్య ధర్మప్రభు ♦ లట్లుమిభవ, యుక్తులగుచు నుదారులై ♦ యుండ్రుజనులు

చ॥ ధురములఁబోలి మత్తేముల ♦ జాలరు లొప్ప మొగుళ్లగుంపులన్
దొరసి ధ్వజాళియున్, మణుల ♦ తోరపుఁగాంతులు, హేమరాసులుం
బెరసి మయూరసంఘమున ♦ మెల్లలు రాజులుమేడ లారయన్
గిరివర సంచయంబనఁగఁ ♦ గీరితి కెక్కు మహోన్నతంబులై. ౧౩౫

ధ్వ జ ము లు.

తే॥ అగురుసేఁ బొగచూరి పై ♦ మొగుళులందుఁ, గలిసిపోయిన కేతనా ♦ గ్రములనున్న
శూలపంతతి కాంతుల ♦ జాలుకొనుచుఁ, బగటిపూటనె మెఱుపుల ♦ పగిదిమెఱయు

మ॥ స్తనభారంబును మోవలేనిపగిదిన్ - జవ్వాడు లేఁగౌనుతో
వనితల్ కాళులయందియల్ మెరయఁగా - వ ర్తించు తద్దేహకే
తనవస్త్రాంచల వాయు ఘర్షణ పత - త్కల్పప్రసూనవ్రజం
బనువందం గయిసేయు తోరణ విధం - బై యందు రాజిల్లెడిన్. ౧౩౭

తే॥ గిరులఁ గనవచ్చు కదళికా -కీర్ణ వసము, పగిది గ్రహామండలమునంటు - ధ్వజపటంబు
లొరయుటంజేసి ఘన్నత్వ - మొందిక్రుంగి, ప్రతిదినంబును శశి కృశ - త్వంబుఁగొనెడి

సంకీర్ణము.

చ॥ కలవటఁబైఁడి చప్రములె ♦ కాక సుమంబుల మండపంబులున్
గలవటఁ గొల్వుకూటములె ♦ కాక మహోన్నత మందిరంబులున్
గలవటఁ గృత్తి మాత్ర తతి ♦ గాక మణీమయ కుట్టిమంబులున్.
గలవట వట్టి ముంగిళులె ♦ కాక సుమాస్తక కాయమానముల్. ౧౩౮

తే॥ వన్నెమీఱిన బంగారు ♦ పనితనంబు, లధికముగఁ గల్గి పే రొందు ♦ న య్యయోధ్య
ఘనతఁ దీపమన సూర్య ♦ కిరణమునఁగ, లోకవెలుఁగ స్వర్గము హేమ ♦ లోకమయ్యె

మ. హరికాంతుల్ తొలివేళఁ దక్కువయి మ ♦ ధ్యాహ్నంబునందెక్కువై
చర మాహ్నంబునఁ గ్రుంగఁబొమ్మటకు నా ♦ చాంపేయ మాణిక్యసం

భరిత శ్రీ పుర మోహనాంగి తను శో ♦ భం బొందు భేదంబులే
తిరభూ కారణ మయ్యెనంచుఁదగ ను ♦ ల్పోక్తింత్రు విద్వత్కవుల్.

ఉ॥ అందపు మ్లేఖలల్ నడుము ♦ లందు ధరించిన స్త్రీలు మేడలం
దొందఁగవేయు ధూపముల ♦ నొడ్డుగ లోఁగొను మేఘుపంక్తి యొ
య్యందిగినట్టి యబ్ధియె మ ♦ హోద్భుత వాసన గుప్పు నన్నచో
దండడి నచ్చటం గురియు ♦ ధారల గంధము నేల చెప్పఁగన్? ౧౩౪

ఉ॥ వేణురవంబుఁబోలు ముడి ♦ వే యని కన్నెల తొక్కుపల్కులన్
వీణరవంబుఁబోలు నలి ♦ వేణుల యింపగు ముగ్ధవాక్కులన్
జాణల ప్రౌఢ వాక్కులు ప ♦ నందుగ మద్యము నమ్మి వాడలన్
గాణల నృత్యగీతయుత ♦ క్రమ రవంబును పోలు నెల్లెడన్. ౧౩౫

తే॥ కనుల మిడుఁగుఱుల్ రాల్చెడు ♦ కలభనమితి, నేలఁద్రవ్వఁగా ననువుగా ♦ బొలురాడు
వ్రంతలగుచుండు నటులాడు ♦ వానియందు, వారియొడలి గందపుఁబూడి ♦ పడుచు నిండు

తే॥ తరుణు లొక్కటఁజెండ్లాట ♦ తవిలి యూడ, రాలి ముత్యాలు చెదర వా ♦ రలనుప్రోత్స
హించు చెలు లవ్వలికిఁ ద్రోయ ♦ నించుకాంతి, చల్లనై పెన్నెలలు మీఱి ♦ వెల్లివిరియు

చ॥ తరుణులు నృత్యశాలల ము ♦ దంబున నాడుచు నుఱ్ఱు వారి సుం
దర విచల త్కటాక్షశర ♦ ధాటి విటాలి యెదం గరంచు నా
నరసుల ప్రాణముల్ చెలుల ♦ సన్నని కౌనువలెం గృశించుఁ బై
బెరిఁగెడి బాళి మాత్రమది ♦ వీడదు వారి యురోజపద్ధతిన్. ౧౩౭

తే॥ కొన్నివనములఁగ్రొందేనె ♦ గుసియుచుండు, మలయపవనంబునళులొప్పు ♦ మందగతుల
నందు విహరింప విరహ తా ♦ పాగ్నినుడుకు, వారి మైదీవలు కృశించి ♦ వాడు వాఱు

ఆ॥ మకర వీణారవము ♦ మద్దెల నాదంబు, చెలుల గీతికలకుఁ ♦ జెలువు నించుఁ
జెలుల తోడ నించు ♦ పలుకాడు చిలుకలు, వినుచుఁ గనులు మూసి ♦ కునుకుచుండు

తే॥ అరయ గనయంపునొసలు బిం ♦ బాధరంబు, గలుగు కలుకులు ప్రణయంపు ♦ టలుకనోఁది
మృదుపదంబులఁ దన్నఁగా ♦ మేటి వీర, వరుల భుజదండములు జాజు ♦ వాఱుచుండు.

చ॥ పగలునురేయి వేఱుపడు ♦ పద్ధతి గానమి సాటిలేని యా
నగరమునందు దీపము ల ♦ నం దగి వెల్లెడి పూజ్యరాంధ్ర కాం
తిగల శరీరదీధితులఁ ♦ ద్రిప్పనిచూడ్కులఁ జూడనేమొ? వ్రా
యఁగఁబడు కుడ్య చిత్రములు ♦ నయ్యరె! వ్రాల్పవు కంటిరెప్పలన్. ౧౩౯

చ॥ జలజ గృహాంతరస్థయు న ♦ చంచల లీల వచించుమేడలం
జెలఁగుచుఁ గాంతు లీనుచును ♦ చీకటులం దొలఁగించునట్టి వం

దుల గల నేతి దీపముల ♦ తోరపుగాంతులు గావు రత్నదీ
ప్తుల నికరంబు; కానియెడఁ ♦ బొల్తుల మేని మెఱుంగు వన్నియల్. ౧౪౩

ఉ॥ తాళ మృదంగ కీర్తన వి ♦ తానముతోఁదగు శాస్త్రపద్ధతిఁ
గాల జతు ల్గదించి నట ♦ నం బొనరింతురు నూత్నయౌవనల్
శీలన చేసి యాజతులఁ ♦ జెల్వుగఁజూపుచు నుండునట్టి వ
క్కాఁథుల మువ్వలందియలె ♦ కావు హయంబుల కాళ్ల గజ్జెలుల్ ౧౪౪

చ॥ చిఱు నగ వంకురించు నది ♦ చెచ్చెర మిక్కిలి కామవేదనం
బఱపును కాముకావళికిఁ ♦ బాటలగంధుల కొనులెప్పుడుం
దఱుఁగుచు నుండఁగాఁ దఱిఁగి ♦ తాఁ నురోజము లుబ్బరించుచుఁ
మఱిమఱి హేమ తాళ మణి ♦ మాలికలఁ ధరియించు బర్వుగఁ. ౧౪౫

చ॥ నడ బెడఁగైన లేవయసు ♦ నల్వ గుఱాలును వాలు మీలు నం
గడులగు గండుఁదేటులును ♦ గంధ గజంబులె కావు తానమా
డెడు పువ్వుఁబోండ్ల నేత్రముల ♦ కెక్కఁగు చూడ్కులు నొత్తరించి యు
పడర వెలుంగఁజేయు ♦ జలజాకర సంతతుల రకంబుగఁ. ౧౪౬

చ॥ కనలుస నెట్టినొ కనులు ♦ గల్గు మృగేంద్రము లొప్పు కందరల్
పనుపడ నున్నశైలముల ♦ వంటి మదేభనికాయముల్ బయ
గొను మదధారలం గురియ ♦ లోఁతుగ భూమిని పంకమేర్పడుఁ
గొనకొని వానిలోన ధ్వజ ♦ కూటము రాజులు తేర్లు పూఁడెడుఁ. ౧౪౭

చ॥ పడఁతులు క్రొవ్విరుల్ ముడువఁ ♦ బొఱఁగ నూడిచి వైచు ప్రాతపూ
వడములు వీథులం గునిసి ♦ పాఱెడు మూవుల కాళ్లఁగట్టి యూఁ
పెడిని; పునారతంబుఁ దల ♦ పెట్టు వెలందులు గబ్బిగుబ్బలం
దుడిచి విదుర్చు పంకములు ♦ త్రోవను పోయెడి వారి జార్చెదుఁ. ౧౪౮

తే॥ అశ్వములు గిట్ట లఱుగంగ ♦ నవనిఁ ద్రవ్వ, వెడలు ధూళిలో రత్నముల్ ♦ వెలుఁగకుండి
ధారణీశ్వర పుత్త్రులు ♦ తాల్చుమేటి, వీరసరులతోనె చిందఁగా ♦ వెలయు నపుడు. ౧౪౯

ఉ॥ వీచును వేఁగిగంద మెడ ♦ వీడక దంతి మద స్రవాహముల్
వీచును కల్వగంద మెడ ♦ వీడక చామల వక్త్రిబింబముల్
వీచును మేటికాంతులెడ ♦ వీడక బంగరు భూషణావళుల్
వీచును పూలగంద మెడ ♦ వీడక క్రొవ్విరిఁబోండ్ల క్రొమ్ముడుల్. ౧౫౦

చ॥ మునుపె మునీశ్వరుల్ తొడఁగి ♦ మోదిత పట్టస సప్తకంబునం
గొనని మహేంద్రపట్టణముఁ ♦ గూర్చి వచింపఁ బనేమి యిచ్చటన్?

మొనసి సమస్తవస్తువులఁ ♦ బూర్తిగఁ గల్గు నయోధ్యవీథులం
గనిన యనంతరంబ యిల ♦ కాపురి యెవ్వరి నొప్పఁ బూర్తిగన్. ౧౫౧

ఉ॥ రాజకుమార మండలుల ♦ రంజిల మ్రోఁగును వీరమద్దియల్
తేజమునిండు ఖడ్గముఖ ♦ దీధితు లెండలు గాయు సర్వదా
భ్రాజిలు రత్నభూషలును ♦ వాసిలుఁ గస్తురి, హారహారముల్
రాజిలు, మాలలక్ మధుక ♦ రంబుల గాన మనూనమై చనున్. ౧౫౨

తే॥ శంఖకాహళ కిన్నరీ ♦ స్వనము తోడ, సుషిర వీణా మృదంగ వి♦స్ఫురిత రవము
మతియు బహువిధవాద్యముల్ ♦ మట్టుమీఱి, డంబుమై నబ్ధి ఘోషమ♦డంచుచుండు

సీ॥ మెప్పుగాఁ బరరాజు♦లొప్పించు కప్పముల్, కానుకల్ లెక్కింపఁ ♦ గడఁగు చోట్లు
హంసయానలు విలా♦సార్థమై నృత్యంబు, లలవాటు లొనరింపఁ♦గలుగు చోట్లు
రాజకుమారకు♦లోజ నాయుధ విద్యఁ, దెఱఁగుగా నభ్యాస ♦ పటుచు చోట్లు
వేదముల్ నాలుగు ♦ విడువక వల్లించు, విప్రులచేఁ జాల♦వెలయు చోట్లు.

తే॥ చదివి తర్కించి మఱి విమ♦ర్శనముచేసి, యెఱుఁగఁదగిన శాస్త్రంబుల♦నెఱుఁగుటొకటు
ననువుగాఁగ విద్వద్గోష్ఠి♦లెనయుచోట్లు, దండిగాఁ గల్గు నాయయో♦ధ్యాపురమున

చ॥ పొలుచు జగామణుల్ తరణిఁ ♦ బోలిప్రకాశము నొందు తోరణం
బులుగల రాజవీథులను ♦ పొందికఁ బొఱఁగఁజూడ దిక్కులే
యలుపములై కనంబడును ♦ హస్తి మదాంబుర్వురుల్ గనన్ ర్వురుల్
కొలఁదిగఁ దోఁచు గుట్టముల ♦ గుంపులకున్ జలధుల్ కొలందుఁగా. ౧౫౫

చ॥ తమ శిఖరాలిచే మొగులు ♦ దాఁకెడు తోరణ సౌధవీథుల
రమణుల యాస్యబింబములు ♦ రాజిలఁ దోఁచు వెలుంగు లీనుచా
సుమహితనేత్రపద్మములఁ ♦ జూపులు తూపులు దోఁచు నవ్వి సిం
హాములను బోలు వీరుల హృ♦దంతరమందునఁ గ్రుచ్చిచొచ్చెడున్. ౧౫౬

ఉ॥ బంగరుతేరి నిస్వనము ♦ వాజులగంటలు కింకిణీధ్వనుల్
రంగరు వీరమద్దియల ♦ రావముతో నెదురొడ్డిమ్రోఁగు; హే
మాంగుల పాదనూపురము ♦ లల్లన మ్రోయఁగఁ గన్యకాళి ప్రే
మం గలఁగించు డిగ్గియల ♦ మానుగ హంసలు మాఱు కూసెడున్. ౧౫౭

మ॥ నరసోకుల్ పచరించుటక్ గినియుటక్ ♦ సాంగత్యముల్ సేయుటక్
బరిశుద్ధంబుగఁ బాడుటక్ వినుట మే ♦ ల్పన్నిట నీరాడుటక్
తరువల్లీ ఫల పుష్పవాటికల మో♦దంబొప్ప గ్రీడించుటక్
విభులంగోయుటఁ దాల్చుటక్ దినములన్ ♦ వెల్లింత్రు స్త్రీలచ్చటన్. ౧౫౮

తే॥ గిరులఁ బోలిన కరులపై ♦ హరులపైన, స్యందనములపైఁ గ్రీడలు ♦ నలుపుటందు
ధరాచకుల కష్టములు తీఱు♦నరయుటందు, బ్రోద్దువోవుఁ గొందఱకు నా♦పురమునందు

తే॥ కరులఁ గరులఁ బోరించుట♦గార్మ్మకంబు, లభ్యసించుటఁ గ్రొత్తపో♦యమ్ములెక్కి-
తిరుగుటఁ బంతియాట మొ♦గ్గరముఁగూర్చి,చర్చచేఁ గొందఱకుఁబ్రోద్దు♦జరగునచట.

తే॥ విరులఁగోయుట హరిణుల ♦ కరణిఁజేరి, ప్రియులతో నీఁదులాడుటఁ♦ బెదవియెఱుపు
వదల మధువునేవించుటఁ♦బగడసాలఁ, దరుణులకుఁ బ్రొద్దువోవుఁ బ♦ త్తనమునందు.

కం॥ పరవిన మొగుళులు కడలిని, తఱుచుగ జలమానుక్రియ సు♦ధాహార్య్యములన్
రిఁచిన ధ్వజపటములు తని, వఱు స్వర్గంగాజలంబు ♦ నలలుఱఁ ద్రావున్. ౧౬౨

చ॥ గొనబగు తోరణాల్గలుగు ♦ గోపురముల్ మఱి పై నడికోటలుఁ
బూనుపుగ స్వర్గముం గడచి ♦ పోవఁగఁ జోటులేక నిల్చెనా
నెససి మహావనీపతుల ♦ యీఱుమిఱాతిన కీర్తిరాశి బో
లినవయి నిర్జరావళుల ♦ లీలఁగ సిగ్గిలఁజేయుచుండెడున్. ౧౬౩

చ॥ దొరువులు సానువుల్ దొనలు ♦ తోఁటలు కొండలవాఁగు లంబుజా
కరములు శాద్వలంబులు స ♦ గడ్తలు పంటలచేలు గొప్పయు
ప్పరిగలు మేటిముత్తెముల ♦ పందిరు లొండికగల్లు తావులం
దరవిరి పానుపుల్ తలిరు ♦ టాకుల తల్పము లొప్పు మెప్పుగన్. ౧౬౪

చ॥ కడలియుఁ దేటనీరుగల ♦ కారుమొగుల్ దిగులొంద దుందుభుల్
జడియుచునుండు వీథుల ని ♦ జంబుగ దొంగిలువారు లేమి నం
దడరిన ద్రవ్యరాసులకు ♦ నద్దికమే కనరాదు దాతలు
గ్గడువుగఁ గీర్తికొక్కరొనఁ ♦ గం గొనువారలు లేకయుండుటన్ ౧౬౫

చ॥ చదువనివారు లేమి మఱి ♦ చక్కఁగనేర్చితిమన్న వారలుం
బూదలరు చూడఁ బొండితిని ♦ పొందనివారునులేరు సంపదల్
పొదుపుగ నన్నిమార్గములఁ ♦ బొల్చుటచేతను బీదవారలున్
వెదకినఁ గానరారు పెను ♦ విత్తముగల్గినవారు లేరటన్. ౧౬౬

చ॥ చదువను విత్తు మొల్కగొని ♦ శాస్త్రచయశ్రుతివేరి శాఖలం
గదిరి తపంబులన్ ఫలము ♦ క్రమ్మి తలిర్చుచుఁ బ్రేమ మొగ్గలం
బూదలి యపారధర్మమను ♦ పూవులుపూచి సుమాళిమన్ ఫలం
బూదవఁగఁ గొన్న యానగరి♦యొప్పిన వైభవ మేమి చెప్పుదున్. ౧౬౭

౪. పరిపాలన పటలము. (౧౨)

ఉ॥ తన్నగరేశ్వరుండు కడు ♦ ధర్మముతోఁ బరిపాలనంబు ను
ద్యన్నవలోక భూముల మ ♦ హామహిమంబుగఁ జేసినాఁడు పె
న్మన్నన గొన్న యీశతకు ♦ నాయక వీరుని గన్నతండ్రి పృ
థ్వీన్నరనాథ నాథుఁడు వి ♦ తీర్ణ సురారి చమూ సముద్రుఁడున్. ౧౬౮

ఉ॥ సత్యము ధర్మముఁ దయయు ♦ శాంతము తేల్వి పరాక్రమంబు సం
స్తుత్యబలంబు దానమును ♦ తోరపు నీతియు నెంచ మంచి సా
గత్యముఁ జేమిఁ బొచ్చెమయి ♦ కానఁగనౌఁ బెరరాజులం డహో
నిత్యపథానువర్తులయి ♦ నిల్చును తన్నగరాధినేతకున్. ౧౬౯

మ॥ చతురంభోధి పరీత భూతలమునఁ ♦ సత్కీర్తిపాత్రంబుగా
నతులోదారుని స్వచ్ఛదాన సలిల ♦ వ్యాప్తంబు గాకుండు మా
స్తతలంబే నహి వేదచోదితమహా ♦ ధాత్రీంద్ర దుస్సాధ న
త్కీర్తిం సంతానములెల్ల నావిభుఁడు ముఁ ♦ గావించి యున్నట్టివే. ౧౭౦

ఉ॥ ఆవిభుఁ డెల్ల వారియెడ ♦ నర్మిలిఁ బూనుటఁ దల్లిఁబోలు మే
లే విలసిల్ల జేయుటను ♦ హెచ్చు తపంబునుపోలు ముఖ్యుఁ డై
భావక సద్గతుల్ గలుగఁ ♦ బాల్పడుచుండుటఁబుత్రిఁబోలు శి
ష్టావిధి నౌషధంబగును ♦ జ్ఞానముఁబోలును ధర్మవిజ్ఞకర్. ౧౭౧

సీ॥ అధికమై యుప్పొంగు ♦ నర్థవారాశిని, దానమఁ తెప్పచే ♦ దాఁటినాఁడు
చూడనలవికాని ♦ సూక్ష్మధర్మాంబుధి, నెఱుకయఁ నోకచే ♦ నీదినాఁడు
వీరశత్రూద్వేగ ♦ భీకరాంభోరాశి, ఖడ్గమఁ నావచేఁ ♦ గడచినాఁడు
సంపల్లసిత మహా ♦ సాఖ్యసముద్రంబు, తనివియఁ తలముచేఁ ♦ దఱిసినాఁడు

తే॥ వెల్లువల మృగములఁబఱి ♦ వితతిఁ బణ్యాఁ, సతుల మనముల నొకరీతిఁ ♦ జక్కనడపఁ
జతురుదధివేష్టితావనీ ♦ చక్రమందు, స్థిర యశుండగు దశరథ ♦ క్షితివరుండు. ౧౭౨

తే॥ చక్రవాళగిరిశ్రేణి ♦ సాలములుగఁ, గడలి గంభీరమైన యం ♦ గడ్డ గాఁగ
శైలములు రత్నరాసుల ♦ సాధములుగ, నొప్పు మేదిని యతనికి ♦ యోధ్యఁబోలు

తే॥ రాజుచేతి ఖడ్గము త్రుప్పు ♦ రాలిపోవ, వాఁడిగా సానఁబట్టుట ♦ వలన నఱుకు
విభుల రత్నకిరీటాగ్ర ♦ వితతి పడుట, మాత్ర నతని బంగరు వీర ♦ మ్మద్దె లఱుకు ౧౭౪

తే॥ పృథ్విని సర్వమలఘ్ని జీవ ♦ వితతికెల్లఁ, జల్లనీడ నొనఁగ నిరుల్ ♦ సాగఁదోలఁ
జక్రి గొడుగును జాబిల్లి - చాలియుండ, నాకసంబున శశియుండు ♦ టధిక మేమును.

తే॥ వజ్రికవచి సింహబలుండు ♦ ప్రభుఁడు ప్రేమఁ, బ్రాణముంభోలె జీవుల ♦ నభిరక్షకాశ్

భువిఁ జరాచరకోటికి♦భూవిభుండు, ప్రాణములకు నిమ్మైన దేహంబుఁబోలు. ౧౭౬

చ॥ గిరినిభ పీన దీర్ఘభుజ ♦ గెల్పునె పొందెడి యాజ్ఞచక్ర ము
గ్రరుచుల భానుమండలము ♦ కై వడిఁ గ్రాలుచు నున్నతస్థలిం
బొరయుచు నిల్చి నిల్చి యెన ♦ వొందనిదై భువనంబులెల్ల సం
చరణముచేసి జీవులను ♦ చల్లఁగఁ గాచు విశేషపద్ధతిన్. ౧౭౭

ఉ॥ లెమ్మని బీరముల్ పలికి ♦ లీలగ యుద్ధముచేయు శాత్రవుల్
కిమ్మనలేమిఁ దీఁట యడఁ ♦ గింపఁగరాక యెలర్చుచుఁ మృదం
గమ్మును పోలు బాహువులు ♦ గ్రాలుప్రభుండు సమస్తభూతలం
బిమ్మగఁగాచెఁ జిన్నపొల ♦ మేర్పడఁ గాచెడు బీదపోలికన్. ౧౭౮

౫. అవతార పటలము. (౧౩౮)

ఉ॥ భూవరుఁ డొక్కనాఁ డజని ♦పోలు వసిష్ఠుని గాంచి మ్రొక్కి యో
దేవ! మదీయ సూర్యకుల ♦ దీపకులౌ తొలివార లెల్లఱున్
భావనచేసి మీచరణ ♦ పంకజముల్ భజియించుచుండ్రు మా
దైవము మోక్షసాధన వి ♦ ధానము ధర్మనిధాన మీరికా! ౧౭౯

తే॥ తెలియ మాపూర్వులనుకంటెఁ♦గులము మిగుల, వెలుఁగ దుష్కృ తిలేకపృ♦థ్వి ని భరించి
రిపుడు మేరలేని ధరణి ♦నే భరించు, టెల్ల మీకరుణామృత ♦ వృష్టిఁగాదె? ౧౮౦

తే॥ వెడలె నింతకు నటువది ♦ వేలయేండ్లు, శత్రుల నడంచి యేలితి ♦ జగతినెల్ల
నాకు వెక్కసకరాజక ♦ మై కలంగు, నేమొ? యనుచింత యొయిండెనా♦యెడఁదఁగలిగె.

తే॥ వరతపోధనులును భూమి ♦ సురులు దుఃఖ, మనుటయేలేక యిన్నాళ్లు ♦మనినవారు
నాపెనుకఁగష్టములు వారి♦నలఁచునేమొ?,యనెడి యొకచింతయేచాల♦నలఁచుననన్ను.

సీ॥ భేరుతెల్లప్పుడు ♦ విన్నంటమ్రోఁగెడు, నగరి వాకిలియుర ♦ త్నాలసరుల
పెనుకిరీటమ్మును ♦ విలసిల్లు రాజిల్లు, పలికిన యంత నా ♦ బ్రహ్మసుతుఁడు
క్షీరాబ్ధి నడ్డమను ♦ శేషశయ్యపయిని, యోగనిద్ర వహించు ♦ యోగినుతుఁడు
హింపయే వృత్తిగా ♦ నెనఁగు రక్కసుల యు, పద్రవంబులు నశిం ♦ పఁగ నొనర్చు.

తే॥ ననుచు మితిమీఱి వెతగూర ♦ నలఁగి దీన, వదను లెయున్న నిర్జర ♦ వరుల కవిన
పలుకు లపు డాను పూర్విగాఁ♦దలఁపునందు, దెచ్చుకొనియెను తన దివ్య ♦దృష్టివలన.

తే॥ అమరు లసురులవలనఁ గ ♦ష్టముల నొంది, యభవు పాదపద్మంబుల ♦ నాశ్రయించి
వేలుప వారలఁజంప నా ♦ వలన వీలు, కాదనుచు వారితోఁ దానుఁ♦గడచి నడచి.

తే॥ క్షీరశిఖరి నధమఁ దేట. యెయ్యుఁగులీను, రత్నమయ మండపముచేరి—బ్రహ్మకపుడు

వందనముచేసి దానవ - ప్రతతి నేయు, పిడుగు వంటిదుశ్చేష్టల-వినిచినారు. ౧౮౫౫

ఆ॥ ఇంద్రుఁ గొనుచు లంక - కింద్రజిత్తేగిన, నాఁడు తాన యతని - వీడుచు కథ
పద్మజుండు చెప్పెఁ ♦ భార్గవీశ్వరునకు, మొదటినుండి యాను ♦ పూర్వగాఁగ.

క॥ తలలు పది చేతు లిరువది, గలిగి తేలివిచెడిన పంక్తి - కంఠుం జంపం
గల నేర్పు మన యెడను లే, దల విష్ణుఁడె వానిఁ దునుము - నని వారలతో. ౧౮౫౭

తే॥ పాలకడలిఁ బరుండి దే - వత్వమొందు, మరక తాద్రిని పోలిన - మాధవునకు
గేలుమోడ్చి వినతిచేసి - కీర్తనంబు, నలుప, ముక్తి జ్ఞానులకిచ్చు - కలుషహారి.

చ॥ కమలవసంబు పూచి శశి ♦ కంజవినోదుల రెండుప్రక్క-లం
దమరికఁ జేర్చుకొంచు జిగి ♦ యారిన బంగరు కోడెనెక్కి-న
ల్లమొగులు వచ్చుపోలిక వి ♦ లాసముతో సిరితోడఁ దార్క్ష్యనె
క్కి-మధువిరోధి ప్రేమ తుల ♦ కింపఁగవచ్చెఁ బ్రసన్నమూ ర్తియై. ౧౮౫౯

ఆ॥ గరళకంధరుండుఁ - గమలాసనుండు నిం, ద్రాదులెల్ల సంభ్ర - మాదరముల
నిలిచి పొగడి పొగడి - నెగడుఁ నానందాశ్రు, పూర్ణులగుచు హరికి - మ్రొక్కిరపుడు.

తే॥ తులసిమాలలుగల పాద - జలజములకు, మ్రొక్కి- రక్క-సు లప్పుడే-ముగిసి రనుచుఁ
గడఁక ప్రేమ మధువునాని - యొడలు మఱచి, పాడిరాడి రిట్టట్టులు - పరుగులిడిరి.

ఉ॥ బంగరు కొండనుండి దిగఁ- బాఱు పయోదముపోలె లోకమా
యంగడఁబాపువాఁడు వెల - యగ్ర మముగాచెడు తార్క్ష్యనుండి మిం
టం గొనుదాఁకు మండపము - పాయుచు డిగ్గి మనోహరాకృతిఁ
సింగపుఁ బెడి గద్దెపయి - చెన్నలరార వసించి నంతటన్. ౧౮౬౩

ఆ॥ రాజమౌళి యబ్బు-రంబంది యుండ ప్ర, హ్లాయు మునీంద్రు లమరు -లంతఁ గదిసి
పాపదై త్యులెల్లఁ - బనివడిగావించు నెడరులెల్లఁ దెలుపఁ - దొడఁగినారు ౧౮౬౩

వేల్పులు రాక్షసబాధల విష్ణువునకు విన్నవించుట.

తే॥ అధిప! రావణుండును వాని ♦తమ్ములాది,గలుగు బలియురచేత స్వ-ర్గమును భువియుఁ
జలుపఁదగు తపంబులు చేయఁ- జాలకుండె,బ్రదుకు దెరువులేదని యూర్పు-వదలినారు

ఆ॥ అమరు లట్లు పలుక-నప్పుడు జాబిల్లి, రేలపూలు జడధ ♦ రించు భవ్యుఁడు
సంజ్ఞచేసి వారిఁ - జాలింపుఁడని విష్ణు, వదన మ్మెచ్చుచూచి ♦ పలుకఁదొడఁగె. ౧౮౬౫

తే॥ పద్మనేత్ర! రక్క-సులు మా -వరబలమున, మూఁడుజగముల హింసించి♦ముంచినారు
ఇంకనైన వారల వధి ♦ యింపకున్నఁ, జటికలో జగద్ధ్వంసంబు - చేయఁగలరు. ౧౮౬౬

క॥ అనిహరుఁడు విన్నవింపఁగ, వినతులగుచు నమరు లెల్ల - వినుతింపఁగ న
వ్వనమాలి చింతపడకుం, డని వారల తెలలఁద్రుంతు - నడలకుఁ డింకన్. ౧౯౭

తే॥ అయిన నొకమాట చెప్పెద♦నవధరింపుఁ, డమరులెల్లఁ గ్రోతులు గాఁగ♦నడవులందు
గొండలందునఁ బుట్టుఁడు-కూటములుగ, ననుచుఁ గరుణామో మలరంగ- ననియెనిట్లు.

తే॥ దానవుల వరముల జీవి♦తముల తోడ, మాఱులేని యస్త్రములచే ♦ నీఱుచేయ
జలధిఁ బోలిన చతురంగ ♦ బలము గలుగు, నాజికిం గుమారుఁడనయి ♦ యవతరింతు.

తే॥ వలమురియుఁ జక్రమును బడ♦భాగ్నినేని, మాఱ్చువినముతో విరివియూ♦మ స్తకములు
గలుగుశేషుఁడు నాకుఁ ద-మ్ములుగఁబుట్టు, వారలాయయోధ్యాపుర -వరమునందు.

క॥ అతఁడిట్లు పలుకఁగా వా, సిత తులసీమాలఁ ద్ధాల్చు - శ్రీవరుఁ డిపుడే
హితముగ ముము గాచె ననుచు,, గుతుకంబున నాడిపాడి♦ కునిసిరి వేల్పుల్. ౨౦౧

ఉ॥ కష్టము వీడెనంచు సుర - కాంతుఁడు మిక్కిలి సంతసించె నా
స్రష్టయు శ్రీగళుండు నమ - రప్రకరంబు ముదంబుమీఱ మా
యిష్టముకూడె హీనదశ - లెల్లను నేడె తొలఁగె సంచు సం
తుష్టిని పొందెఁ దార్క్ష్యవడి ♦ తో భువనోదరుఁడెక్కి లీలమై. ౨౦౨

తే॥ మాప్రభుండట్లు వరమిచ్చి మరలు పిదప, జాంబవంతుఁడు భల్లూక♦జంభభేది
పుట్టె నాయంశమున నల్లె♦ళ్లొలుపుతోడఁ, బుట్టుఁ డనియె నిర్జరులకు-మొదటివేల్పు.

తే॥ అంగదుఁడు వాలి నావార-లనుచు వేల్పు, తెఱఁగనంగ నావాఁడు సు♦గ్రీవుఁడనుచు
నర్కుఁడు వచించెనగ్ని నా-యంశమనుచు, నీలుఁబేర్కొనఁ సమ్మహా-నిలుఁడుచూచి.

తే॥ అంజనేయుఁడునాయంశ-మన్నయంత, హరుఁడు నాయంశమాతఁడే-యనియెబిదపఁ
దక్కు-వారలు భువిఁబుట్టఁ - దలఁచినారు, వారిలెక్క- యింతని యిడ - మేర కలదె?

మ॥ కరుణావారిధి పంకజోదరుని వా - క్యంబుల్ దలం దాల్చి య
య్యరవిందాసన శంకరాదులు స్వకీ ♦ యాంశంబులం దెల్పఁ భీ
కర కాంతార గిరీంద్ర కందరములం - గ్రవాద్య నాశార్థమై
సురవర్గంబు జనింప నిచ్చగొనుచుం ♦ జొచ్చెన్ వెనన్ నాకమున్. ౨౦౬

తే॥ మునుపె నడచిన దీయంశ-మని వసిష్ఠ, మునిమంబునఁ దలఁచి, భూ-పునకుఁబలికె
లోకములఁగాచు పుత్త్రుల నీకొసంగు, జన్న మొనరింప మదిని క♦ష్టంబు తొలఁగు.

తే॥ అని వసిష్ఠుఁడు పలుకఁగా ♦ నవని విభుఁడు, కేలుమోడ్చి మునీంద్ర మీ♦పాలఁబడిన
నాకు దుఃఖముల్లలవె? జ ♦ న్నమునకింక, వలయువానిఁదెల్ల ంబుగఁ-దెలుపుఁడనుడు.

నీ॥ శితికంఠుచేతను - స్తుతియింపఁదగువాఁడు, వేదశాస్త్రములందు - వినుతిగొన్న
జ్ఞానంబు శౌతంబు - సచ్చరిత్రము విన, యంబు మున్నగువాని-యందు విబుధ

విఖ్యాతుఁడగు తండ్రి - నిధముసఁజనువాఁడు, పరిశుద్ధులైన దే - వతలతోడ
దనుజదైత్యులఁగన్న - తండ్రికాశ్యపుసకు, కొడుకు విభండ కా - ఖ్యుండు తనకు

తే॥ సతని దయనొంది పెరిఁగిన-యమలగుణుఁడు, సర్వశాస్త్రార్థవేత్తని-శ్చలుఁడు బ్రహ్మ
సముఁడు లోక విజ్ఞానలే-శంబు లేని, వాఁడు హరిణ శృంగము తలఁ-వఁబలువాఁడు.

సీ॥ శేషుని పడగలఁ - జెలువారు భూమిపై మెలఁగు మనుష్యులు మృగములెయను
బుద్ధిగలాఁడు త - పోధనుం డారయ నజ్ఞానత్రిపు - రారి వినుత
శాంతాదిసద్గుణ -సంయుతుండగు ఋశ్య, శృంగునిచే వేల్మి - యొసకమెసఁగఁ
బూర్తిగావించినం ♦ బుత్త్రీలు నీకుఁగ, ల్గుదురని యమ్మని ♦ సదయుఁడగుచుఁ

ఆ॥ బలుక నతని పాద ♦ పద్మంబుల కెఱంగి, యాతఁడిప్పుడెచట ♦ సలరు? నిటకు
నెట్లువచ్చుఁ గృత్య ♦ మెయ్యది? యనిప్రభుఁ, డడుగ మానివర్యుఁ ♦ డనియె నిట్లు.

ఉ॥ పూని ధరం భరింపఁదగు ♦ పూజిత నత్త్వుఁడు ప్రేమ సత్కృపా
నూన పదాస్పదుండు నమ ♦ యోచిత బుద్ధిగలాఁడజయ్యుఁ డు
త్తానపదాఖ్యుఁ డొప్పు మను ♦ ధారణినాథు కులంబువాఁడు తా
మానిత రీతి రోమసము♦మాన్య వదాన్యుని గాంచెఁ బుత్త్రిగాఁ. 203

తే॥ అతఁడు పాలించు నంగరా ♦ జ్యంబునందు, చాలకాలము గాఁగ వ ♦ ర్షంబులేమి
జనులు పలుకష్టముల నొంద♦మనుజవరుఁడు, మునులఁబిలిచి కర్తవ్యంబు♦వినఁగఁగోరె

ఉ॥ వారలు ఋశ్యశృంగమని ♦ వర్ణని డెచ్చితివేని వర్షముల్
మేరకు మీజీవచ్ఛసన ♦ మేదినినాథుఁడు చింతనొంది యీ
ధారణి మానవావళి నె ♦ దఁ మృగజన్మము లంచునెంచు పెం
పారు తపోధనాఖ్య నిట ♦ కక్కట యెవ్వరు తెచ్చువారలఁ 203

సీ॥ అర్ధచంద్రాకృతి ♦ నలరారు నొసళులు, నీలంబులౌ దీర్ఘ ♦ నేత్రములును
అరుణాధరములు చం ♦ ద్రాభ మా వదనంబు, లాణి ముత్తెములపొం ♦ దమరుపండ్లు
బలిసిన బటువై న♦వక్షోజ యుగళంబు, తనరు రోచెలులఁ గొం ♦ ద అటలేచి
భూమీశ! మేమా త ♦ పోధనాఖ్యని దెత్తు, మనిన వారల పల్కు ♦ లాలకించి

తే॥ అంత కీరు తగరే? హరి - ణాక్షులార! యంచు వక్త్ర భూషల వారి♦ నాదరించి
పొండు కృతకృత్యులై వేగ ♦ రండటంచుఁ, బంప వారలు తేరెక్కి ♦ బయలుదేఱి.

తే॥ వగల జిగిగుల్కు-వెలయాండ్రు♦మిగులదూర, మేగి ఋశ్యశృంగుఁడునసి♦యించునెలవు
యోజనం బున్నదని యెంచి-యొక్కచోటఁ, బర్ణశాల యండుఁడ్రి తా -పసులఁబోలె

తే॥ ఆవల విభండకుఁడు లేని - యదను చూచి, ఋశ్యశృంఁడేరంగ నా ♦ ఋషినరుఁడు
తన్నుపోలు మెళములంచుఁ - దలఁచి వారి, కుచితరీతిఁ బ్రియముమీఱ ♦ నుపచరించె

తే॥ అర్ఘ్యపాద్యాదు లర్పించి♦యాసనమిడి, విశ్రమింపుఁ డనఁగ వా ♦ రిశ్రమించి

క్రమ మృదులోపచార వాఁక్యములు పలికి, వడిగఁ దమ యాశ్రమమునకుఁ దెడలినారు.

తే॥ అవలఁ గొన్ని నాళ్లఁగఁగా ♦ వరుగు దెంచి, భువన మోహినుఁగా వెల ♦ పూవుఁబోణి
లమృత రుచికంఁటే దీపై ♦ యరటి పనస, మావిపుల్లను దిననిచ్చి ♦ మనసు గూర్చి.

కు॥ మా యాశ్రమంబునకు ని, చ్చేయుండని ప్రార్థనంబు ♦ సేయఁగ నతఁడుఁ
వాయె త్తి మాఱుపలుకఁ, రోయాఁ బ్రమర వెండిఁ మ ♦ రుఁ గ్గాని చనియెఁ.

చ॥ తమ మదిలోలె నిభమము ♦ తద్వరుఁగూర్చు సమర్థురాఁడు మో
దమున నిదే యిదే యనుచు ♦ దారిని చూపుచు నేగుచుండ మే
ల్మమకము తోడ నుగ్మని న ♦ వాన్యుఁడు వెండిఁబోఁగు యంగదే
శము నట డాయుమున్నె నడిఁ ♦ జాలిన నర్పము భూమి శాంతిలన్. ౨౨౦

చ॥ వరవలు వెక్కు_లై నఱులు ♦ పట్టులు గల్గు కొలంకు లేఁగులుఁ
శరధులఁబోలె నిండ గిరి ♦ చాపుని కంతమువంటి మేఘముల్
కురిసెను కుంభవృష్టి; దగు ♦ ఘుండగు రా జివియేమి యంచు
చ్చెరువునఁ జింతచేసి తెలి ♦ నైఁ దగు హేతువు నెమ్మనంబునఁ. ౨౨౧

సీ॥ పంకజాన్యములు బిం ♦ బఫలోన్మములు ముద్దా, మలనంటి రదనముల్ ♦ పొగను పోలు
నీలంపు నెఱికురుల్ ♦ నెగడారు చిగిదేఁటు, నలచెలు బనువైన ♦ నెరవుచూచి
మరపించి తేరఁ గా ♦ నక్రోధమోహా ర, హితుఁడై పరమర్షి ♦ శృంగశర్మాని
నా గురు వచ్చెఁగా ♦ యని యెంచి యెదుఁటలు పూ, రింపఁగా నయ్యంగ ♦ నృపవరుండు.

ఆ॥ వేదవే త్తలైన ♦ విప్రులతోఁ బరి, వారసమితి తన్ను ♦ బలసిరాఁగ
వాద్యవితతి ప్రమోఁగ ♦ వై భవోపేతుఁడై, నడచె రెండు యోజ ♦నములు మున్ను ౨౨౨

ఆ॥ ఇట్టులేగి తావి-యించు వేఁబుగఁ, బారసణుఁ నడుమ ♦ బాఁతెపంబు
రూపుగొన్న కొండ ♦ రూపుస నేతెంచు, ఋశ్యశృంగ మునిని ♦ నృపుఁడు గాంచె. ౨౨౩

మ॥ అమితానందము నొంది డెందమున నే ♦ త్రాగ్గంబులన్ మాఁగి బా
ష్పము లొక్కు_మ్మడి వెల్లివాఁ మునికిఁ ♦ సాష్టాంగ దండప్రణా
మము లర్పించి; మహోగ్ర జీవములలో ♦ పన్నాగమంచుఁ సుదుఃఖ
ఖములం దీర్చితి రచ్చు రోనెలఁదులన్ ♦ శ్రోత్రానాథుఁ డగ్గంపఁగన్. ౨౨౪

మ॥ పనివారల్ మునినర్యులుఁ బురాజనుల్ ♦ ప్రీతిప్పుగోఁ జేరఁ గాం
చినయాతండిది వంచనంబనుచు యో ♦ చింపఁ సుపర్వాణులుఁ
ముని కోపంబున కంజ, నొప్పు నడఁ ♦ బ్యాపిమాఱు సంప్రార్థనఁ
ఘుపమర్యాద నతిక్రమింపని తగం ♦ గ శ్రీయుతాంభోధి నాఁ. ౨౨౫

ఉ॥ తోలఁ అయంబు వజ్రనిభ ♦ దుర్దమ ఖడ్గముఁదాల్చి పుట్టి భూ
పాలుఁ డనింద్య శీలుఁడగు ♦ బ్రహ్మ సమున్ దగఁ బెక్కు_సార్లుగా

గేలు మొగిడ్చి వేడి తమ ♦ కీడు తొలంగిన తీరు తెల్పఁగా
జాలి మనంబునం దవులఁ ♦ జయ్యన నమ్మునిఁ శాంతుఁ డౌటయున్. ౨౨౬

తే॥ మోహమడఁచిన సుజ్ఞాని♦మునివరుండు, ఋశ్యశృంగుండు వేడ్క–మై ♦ నృపవరేణ్యుఁ
గరుణ దీవించి యుపదేశ ♦ కర్ణలైన, మునులతో రథమెక్కి– య – ప్పురికి నేగె. ౨౨౭

క॥ నగరము కయిసేసి జనులు, మొగి నెదురు కొనంగ రాజ ♦ ముఖ్యుఁడు మునితో
నగరిం జేరి హిరణ్మయ, మగు సింహాసనము మీఁద ♦ నాతని నునిచెన్. ౨౨౮

తే॥ చెప్పఁదగిన దేదియు లేమి♦చెలువు లేని, యట్లు తోఁపఁగ నర్ఘ్యపా ♦ ద్యాదివిధుల
సర్చనముచేసి తనకూఁతు♦నతుల శాంత, శాంత నొసఁగి వివాహంబు ♦ సలిపివైచె. ౨౨౯

ఆ॥ వటుపు దీఱు మేఘు ♦ పఁ డక్కి నర్పింపఁగా, నంగదేశ కష్ట ♦ మంతరించె
శాంత యుపచరింప ♦ సన్మునిఁ తృప్తుఁడై, యొప్పుమీఱు నచట♦నున్న వాఁడు. ౨౩౦

సీ॥ నాపుడు మునివరు ♦ నకు వందనంబొన, రించి నేఁడే వెళ్ళి ♦ ఋశ్యశృంగుఁ
దోడితెత్తు ననుచు ♦ గారకోరా సామంత, నృపులు సుమంత్రాదు ♦ లిష్టజనము
లైన నండితి వరుల్ ♦ మాఁ గొలిచిరా, దశరథేశ్వరుఁడు ర♦ థంబునెక్కి–
దుఃఖసంతతి నేఁడె ♦ తుప్రయు క్తు సుర, వరులు పూవులవాన ♦ కురియ నడచి

తే॥ కాహళాదిక రావమ♦ కడలికంటు, జెలఁగి ఘోషింపఁ బెద్దలా ♦ శీర్వదింపఁ
దలిరుఁ బోడులు జయగీ ♦ తములు పాడ, నరుగుదెంచి రా నంగరా ♦ జ్యంబుచేరె. ౨౩౨

చ॥ స్తుతియశుఁడై న యాదశర ♦ థుం డరుదెంచు నెఱింగి యంగభూ
పతి మది నత్యుపండగుచు ♦ భ్రాజితభూషలు వంది మాగధుల్
నుతులొనరింప బాంధవ జ ♦ నుల్ పరివారము గొల్చిరా, మహా
తత నిభవాధికుండగుచు♦దవ్వుగ నేగెను తా నెదుర్కొనన్. ౨౩౩

ఉ॥ వచ్చిన రోమపాదుఁగని – వారనిప్రేమను కోసలేశ్వరుం
డచ్చుగ స్యందనంబు డిగ – నాతఁడు పజ్జలంబుపై బడన్
హెచ్చుగఁ గౌఁగిలించుకొని – యింపగు మాటల నాదుచుండఁ బె
న్మచ్చిగితోడ నగపతి – మ్మానుగఁ జేతులు మోడ్చి యిట్లనున్. ౨౩౪

చ॥ నిలుకడగాఁగ స్వర్గమును – నిల్పి యశంబును గాంచు మిత్రమా !
తలఁపని యట్లు మీరిటక – దాటున వచ్చుట చూడ నాతపః
ఫల మొకో? నూత్నజ సలుపు – భవ్య తపఃఫలమో? మతేదియో?
తెలియఁగదయ్య యంచుఁ దన – తేరుపఁ దోడ్కొనిపోయె నింటికిన్. ౨౩౫

ఉ॥ అంగవిభుండు హాటక మ – యంబగు సంతిపురంబు లోపలన్
రంగరు రత్నమండప వ–రంబున రాజిలు సింహపీఠిపై

సంగతి నుంచి మన్ననలు - నల్పుచు విందులుపెట్టి ప్రేమ ను
ప్పొంగుచు వచ్చు హేతువును - మోదముతోఁ దెలుపంగఁ గోరినన్. ౨౩౫

తే॥ తానువచ్చిన కార్యంబు - తగినరీతి, దశరథుఁడు దెల్ప, రోమ పా-ద ప్రభుండు
వినుత శలుని ఋశ్యశృం-గుని యచటికె, పిలుచుకొని వత్తునన రాజు-వెడలె మరలి

తే॥ వేదములు మూ ర్తిమంతమై-వెలసెనఁగ, నొప్పు మునిజేరి యంగరా-జొక్క-వరము
వేఁడ, నతఁడేదియో తెల్పు-మేఁడ! యనఁగ, నాతఁ డిట్లని పలికె న-యంబు మీఱు.

ఉ॥ పావుర పిట్టకై కరుణ - పారము ముట్టగఁ ద్రాసునెక్కి-నే
భూవరుఁ డట్టి సత్కు-ల వి - భూషణుఁ డంచిత ధర్మమూ ర్తి డై
త్యావళి నాజిఁ దున్మి దివి - జాలయ మెప్పటి నిల్పె నా యయో
ధ్యావని నాథుఁ డేలు పురి - కర్మలి మీఱుఁగఁ బోయి రండనన్. ౨౩౭

ఉ॥ మంచిది తేరు తె మ్మనఁగ - మానవనాథుఁడు మిత్రు కోరికల్
మించి ఫలించె నంచు నెస - మీఱిన సంతసమంది తేరు తె
ప్పించితి బాలచంద్రసమ - విస్తృత భాల రమాసమాస ప్రే
మాంచితమూ ర్తి శాంత యరు ౧ ధారఁగఁ దో నరుదేర లెండనన్. ౨౩౮

తే॥ మనుజపతి కేలుమోడ్చి స-మస్క-రింప,మునులు పెక్క-ండ్రు తనచుట్టు-మొనసి రాఁగ
శాంతతో ఋశ్యశృంగుఁడు-సంతసమున, రథమునెక్కి- యయోధ్యకు-రాణనేగెఁ౨౪౦

తే॥ తమ్ముగాల్చి హింసించెడు-దనుజవరుల, నడఁప నిష్ణుండు భూమిపై -నవతరించు
ననుచు ధర్మదేవతయు నిం-ద్రాది సురలు,వాద్యములుమ్రోగ మంచిపూ-లై వ్రచినారు

క॥ పూత లయోధ్యాపురమున, కేతెంచి మునీంద్రురాక-యెఱిఁగించిన నా
భూతల నాథుఁడు మీఱిన, కౌతుకమను సాగరమ్ము-కడలులఁ దేలెన్. ౨౪౨

క॥ అరదము చొర విరిసోనలు, గురిసెను; దుందుభులు పెల్లు-ఘోషించె; మునుల్
వరివిగ దీవన లొసఁగిరి; పరిసెసు మొదలంటఁ బాప-వితతులు భూమిన్. ౨౪౩

సీ॥ పుడమి యదరువుట్ట-బెడిదంపు భేరుల, మ్రోఁతతో దశరథ - భూమివరుఁడు
తన మదింగల దుఃఖ-మను పర్వతంబు ను,గ్గైనది యనియబ్బి - మానితముగ
గొప్ప తపములెల్లఁ - గూటువలై యక, లంకరూపము దాల్చు - లలివెలింగి
జింకతో లును నార - చీరయు ధరియించి, దివ్యుల కప్తముల్ - దీఱియజ్ఞ

తే॥ కర్మము లొసర్చు నేర్పది - కమురుగ వెలయు,వానిబ్రహ్మదండం బాత-పత్రిమును క
మండలువు గలవానిని - పండుతపము, గలుగువానిని కన్నులఁ-గాంచె విభుఁడు.౨౪౫

తే॥ రథము దిగి విభుఁ డతని చ-రణ సరోజ,ములకు మ్రొక్కఁగఁ బ్రాఁజదు-వులను తీఁగ
లెలమిఁబ్రాఁకమాఱాకు నా-వెలయునతఁడు,చెలఁగి యర్ఘవద్వాక్కు భా-ఖీస్సులొసఁగె

ఉ॥ ఆ ఋషితోడ వచ్చిన మ-హర్షులు దీవన సేయఁ దోయము
గ్గారలఁ బోలు దానజల - ధారలఁదోఁగు కరంబుల న్నమ
స్కారముచేసి భూపుడు ప్ర- శాల మనోహర నేత్రయుగ్మ మొ
ప్పారెడు శాంతతోడ రథ - మందునఁ దోడ్కొనివచ్చె నాతనిన్. 42

తే॥ రత్నమకుట విరాజిచ్చి. రస్కుఁడంతఁ, గమలవదనలు విజయగీతములు చదువఁ
జెవులు వాద్యఘోషములచేఁ - జిల్లులువడు, నగరముం జేరెఁ దా ముని - నాథుతోడ

తే॥ పాపమూలంబులో చెడు - పనులుచేయు, దొంగలై దుగురం దుంప-దూల్చినట్టి
మునివరుఁడు వసిష్ఠుఁడువేద-మూర్తి ఋశ్యశృంగుఁడును రాట్సభ వెలుంగ-జేరినారు

క॥ ఇహమునఁ బ్రాఁజదువులవలె, మహిమగలుగు ఋశ్యశృంగ-మానివరుని దా
బహుమాన పూర్వకంబుగ, మహిపతి యుపచారములఁ గ్ర - మంబుగఁ దేర్చెన్.

తే॥ ధర్మమును తపమ్మును మేను♦దాల్చినట్లు, వెలయు పరిశుద్ధమూర్తి! మీ♦లలితకరుణ
వలనఁ దరతర మెడలేక ♦ వచ్చు రాజ్య, పాలనము నెలకొనె నాత♦పము ఫలించె.

తే॥ అనుడు మునివరుఁ డిట్లను ♦ నసఘ! నీవు, వరతపోధను సాయంబు ♦ వడసినాఁడ
వమల కార్యంబులే చేయ ♦ నరయువాఁడ, విట్టి నిను బోలుదురె రాజు♦లెందఱేనిఁ?

క॥ గిరి నిభ చాప భుజా! నను, కరమరుదుగఁ బిలువనంపు♦కార్యము శ్రేయ
స్కరమగు హరిమేధముసకొ, మతి దేనికొ చెప్పవయ్య ♦ మనుజేంద్ర! యనన్.

క॥ కడగానని పెక్కేఁడులు, పుడమిని పాలించి వినుగుఁ ♦ బొందితి సుతులన్.
బడయనయితి రాచతగవు, తడవి నడపు తనయు నాకు♦దయచేయుము నాన్. 43

క॥ భువిమాత్రమె? పదునాలుగు, భువనంబుల నేలఁజాలు ♦ పుత్త్రుల నొనఁగం
దవు మఖము నిప్పుడే యిటఁ, దవిలి నడపు మనుచు ముని ము♦దంబునఁ బలికెన్.

పుత్రకామేష్టి.

ఆ॥ జన్నమునకు వలయు సామగ్రు లన్నిటి, నిరివిగాఁగ దెచ్చి ♦ పేర్చినారు
చక్రవర్తి శుద్ధ జలమున నీరాడి, శాస్త్రయుక్తి నమరు ♦ సాలఁజేరె. 44

తే॥ విధియుతముగ మూఁడగ్నులు♦వేల్చిమూఁపు,తులనొనంగుచుఁ బండ్రెండు♦నెలలుజరప
దేవదుందుభుల్ ప్రమోదెను♦దివిజులెల్లఁ, బైనిలిచి తృప్తుల మనుచుఁ♦బలికినారు. 45

తే॥ వదనములు వికసింప దే♦వతలు కల్ప, పుష్పముల దూసిచల్ల న- మ్మని వరుండు
సుతుల నొనఁగంగఁ దగిన యా♦హుతులవేల్చె, నగ్నికుండంబునందు శా♦స్త్రానుసరణి

తే॥ అంతఁజుట్టి మండెడు వహ్ని♦యనఁగనొప్ప, వెండుకలు నెట్టని కనులు♦వెలయు భూత
మొండు సుధఁబోలు నన్నంబు♦నిండుగఁ గల, స్వర్ణపాత్రమ♦తో నటఁ ♦ బైకి లేచె.

తే॥ లేచి యుపాత్రమటు నుంచి ♦ లీలతోడ, నందె మఱుఁగయి పోనన ♦ య్యతివరుండు
దశరథుంగాంచి యీయయ్య♦ తంబు నీదు, భార్యలకుఁ దగు రీతిగాఁ♦బంచు మనియె.

తే॥ అతని యాజ్ఞానకారమా ♦ యవనివిభుఁడు, వేశల వినిల గురుకేశ♦ పాశమును వె
లుంగు మోము బింబాధరం♦బంగుమీఱు,చుండు కౌసల్య కొకభాగ♦మొసఁగినాఁడు

తే॥ కొలఁకులును నదులును వన-ములును హంస, పిండుఁగల కోనలమునకు-విభుఁడు పిదప
మొదటి పద్ధతినే చేసె-మొగయు దాన, సగము క్రొ కేయి కొనఁగె ని - ర్జరులు పొగడ.

తే॥ శత్రు భీకర బలయుత - చక్రవర్తి, సగమొసఁగె సుమిత్రకుఁ దొంటి - చందమునను
శత్రువులు నశించిర యంచు-శచివిభుండు, తన్ను పోలు దివ్యులతోడఁ-దనిలి యూర్వ.

క॥ ఎడమ దెస శత్రువితతికిఁ, గుడిభాగము తక్కు జీవ - కోటికి నదరఁ
గడమయు సుమిత్రకే పద, పడి యొసఁగెఁ బ్రభుండు ప్రజయుఁ - బరితోషింపఁ.

తే॥ తురఁగమేధ యజ్ఞంబుఁ ము-త్త్రులకుఁ జేయు, జన్నమును సక్రమంబుగా-జరగు పిదప
జగములం గాచు బలశాలి -చక్రవర్తి, జనము స్తుతియింప నయ్యాగ-శాల వీడిచె.

చ॥ క్రమముగ శాస్త్రపద్ధతిని - కార్యకలాపము పూర్తి కాఁగఁ గ
ష్టములఁ గలంగు ప్రాణులును - సంతసమందెను వాద్యఘోషముల్
తుములముగాఁ జెలంగె గుణ - ధుర్యుఁడు కోసల భూవిభుం డపా
రముగఁ గృపాతరంగములు - రాజిల నిచ్చెడు కొల్వు చేరఁగఁ. ౨౬౫

ఉ॥ చేయఁగఁ దగ్గ పద్ధతులు - చెప్పెడు శాస్త్రవిధిఁ విరుద్ధముల్
డాయనిరీతిఁ జేయఁగఁ గ - డంగి రమాపతికిఁ సురాళికిఁ
దేయములౌ హవిస్సుల ను - దీర్ణత నిచ్చి మహీసురాళికిఁ
బాయక హేమవర్షము న - పారముగాఁ గురియించె నిమ్మగఁ. ౨౬౬

తే॥ రాజులకుఁ బ్రాలనము తోడ - రథ గజాశ్వ, ధన విభూషణాంబరములు - తగినరీతి
నిచ్చి వాద్యంపు ప్రోఁతితో-నేగి సరయు, వందు పెంపార నవభృథ - మాచరించె.

సీ॥ భేరులు శ్రేణులై - విన్నంట మునుప్రోఁగ, బహువిధ వాద్య రా-వములు చెలఁగ
ముత్యాల గొడుగులు - ముదమొప్పఁ బైనిల్చి, నినుపారఁ జల్లని ♦ నీడ నొసఁగ
పలువురు రాజులు - బలసి నల్వంకలఁ, గొలువ వెలలి రాచ - కొలుపుచేరి
బ్రహ్మయు సిగ్గిలు - ప్రాఁజదువులగని, యగు గురుపదములు - తగ భజించి

తే॥ దీవనలుగొని గొప్పకే-ర్తిని వహించు, మునికి ఋశ్యశృంగునకుఁగే-ల్మ్రొగిచి దేవ!
యో గృతార్థుడఁ నింక నా♦కేమి వలయు? నంచు నింపుమాటల గౌర-వించి మతియు.

చ॥ పరమ తపోనిధీ! భవద - పారకృపా మహిమంబుచేత దు
స్తర గురు దుఃఖరాశి కడు - దవ్వులకేగెఁ గృతార్థుఁడైతి నం

చరమరలేక పల్కిన ధ - రాధ్యున కద్దు వికాసమానసుం
డురు గుణుఁడౌ మునిప్రవరుఁ - డొప్పుగ దీవన లిచ్చెఁ బ్రీతిమై. 127

ఉ॥ తక్కుమునీంద్ర సంతతి యు- చారగుణుండగు రాజు భ క్తిమె
ల్మొక్కఁగ దీవనల్ సలిపి - మోదమునొందిన ఋశ్యశృంగుతో
నొక్కటఁ గూడి పైనమయి - రొప్పుగ భూపతి చాలదవ్వు పెం
పెక్కఁగ బోయి వీడ్కొలుప - నేగె స్వదేశము ఋశ్యశృంగుఁడుఁ. 128

తే॥ అవలఁ గొన్నినా ళ్లరుగంగ- సతని సతులు, గర్భములు ధరియించి వి-క్లమము నొంద
మోముతేకాక తక్కంగ-ములును పొంపు, నూనఁ జంద్రసమానలై -కాఁబడిరి. 129

శ్రీ రామ జనన ము.

సీ॥ ఉర్వికి రోమాంచ - మొదవఁ బునర్వసు, కటకముల్ మిన్నంది - గతులు లిడఁగ
మాసరాజము చైత్ర - మాసంబుగాఁగ స, మమి తిథులఁ గౌర-వంబు నొంద
సౌమ్యవారము చాల - సార్థక్య మొందంగ, శుక్లపక్షము మఱి - శుద్ధిగాంచ
గరుడ పన్నగ సిద్ధ - గంధర్వ కిన్నర - సాధ్య విద్యాధర - సముదయములు

తే॥ నిత్యనూరులు శ్రేణులై - నిలిచి యుత్స, హించి కోలాహలముసేయ - నెడఁదలోని
కలఁకవిడి ధర్మదేవత - యలరు చుండ, జీవకోటి సంతసమునఁ-జెలఁగుచుండ. 130

సీ॥ సకల సద్గుణఖని - సన్నుతి చారిత్ర, జనుల మేటి కౌ - సల్యగనిదెసు
నొకకాలమునఁ దన - యుదరంబునందు భు, వనముల నణఁగించి ♦ కొనెడివాని
నాల్గువేదములకు - సలువకు మునులకు, మానుగా నెఱుఁగంగ - రానివానిఁ
గాటుక క్రొమ్మెగుల్ - సీటు చూపుచును తే,జోరూపుఁడై వెల్గు - చాగసుతాని

తే॥ అఖిల శుభలక్షణంబుల - కాలవాలుఁ, గుదిమొదలు లేక యెఱుకకుఁ - దోచుశీలు
రాజున కులాంతకుని భ క్త-రక్షణాఢ్యు, ధర్మసంస్థాపకుని మహో-దార గుణుని 131

ఉ॥ మోదముతోడ నార్వసుర - ముఖ్యులు దిక్కుల మింటనిల్చి యిం
ద్రాది దిగీశులున్నమితు - లై యొగి దీవనలీయ వాయువా
మోదముతోడ వీవఁ బొర - పొచ్చెముగాంచని కైకపుష్యమిఁ.
గాదిలినూను నొక్కరుని - గాంచెను లగ్నము మీనమొప్పఁగన్. 132

మ॥ ఋతుధరోత్థిత వృక్షరాజయుత భూ-భృద్ద్వార దుర్వార ప
క్షతులంద్రుంచిన యింద్ర ముఖ్యదివిజుల్ - కై వారముల్ సేయ భూ
పతి ప్రేమంపుఁ గనిష్ఠదేవి సుతు నొ - ప్పంగాంచె నాశ్లేషతో
జత యయ్యెం గటకంబు పావనముగా - సంపూజ్యమానంబుగన్. 133

చ॥ పలుపడగల్ ధరించిన కృ - పాళుఁడు శేషుఁడు మోచు భూమియున్
చెలఁగి నటింప వేదములు - చెచ్చెర నాటకమాడ గీర్తి రా
జిల హరిరాశికిన్ మఖకు - శీలగుణాన్విత నీలనేత్ర పె
పలరు సుమిత్రగాంచె సుగు - ణాకరుఁడౌ మఱియొక్కపుత్త్రికున్. ౭౭౬

ఉ॥ అడిరి మేనకాదు లసు - రావళి నీల్గె నటంచు నుబ్బుచున్
బాడిరి కిన్నరుల్ మధుర - భావములన్ సుధఁబోలు పల్కులన్
దీఁడిరి పెక్కువాద్యములు - ది వ్యులు వ్యోమము బూరటిల్లఁగా
వేఁడిరి దైవమున్ భయము - వీడి చరించిరి దేవమానవుల్ ౭౭౭

చ॥ చెలువలు సాజీవచ్చి ప్రభు - శేఖరుతో సుతజన్మ వృత్తముల్
పలికిరి సంతసంబునను - పాడిరి యాడిరి బ్రాహ్మణోత్తముల్
దెలిపిరి జన్మలగ్నములఁ - దేరిన సత్ఫలముల్ జగంబునన్
గలిగిన కష్టసంతతులు - కష్టములొండెడి నంచు నుబ్బుచున్ ౭౭౮

తే॥ ధర్మ భాల పట్టముగల - దంతిబోలు, రాముజన్మంబు మేష్మచై - త్రంబు శుద్ధ
నవమితిథి పునర్వసువుల - గ్నంబు కటక, ముచ్చగతులు నల్వురు పదు - నొకటవారు ౭౭౯

తే॥ తగిన పద్ధతిఁబరికించి - తెక్కుముగుర, రీతి జాతకములు పైడి - టేకులపయి
వ్రాసి దేవగురుండును - ప్రస్తుతింపఁ, జదివినారలు తత్సభా - స్థానమందు. ౭౮౦

తే॥ చక్రవర్తి సంతసమున ♦ సరయువునకు, నరిగి స్నానంబుచేసి ధా ♦న్యంబు ధనము
నమితముగనిచ్చి భవ్యవా-ద్యములతోడ, గురునితోనేగి కొమరుల-కొమరుగాంచె. ౭౮౧

సీ॥ కాంచియుప్పొంగి రోమాంచుడై యేడేఁడు, లుర్వికిఁ-బన్ను లే కుండుఁగాక!
బొక్క-సంబుల తలు ♦ పులు తీసివేయుఁడు, యుద్ధంబు లింక లే ♦ కుండుఁ గాక
భూవిభుల్ తమదేశ ♦ ముల కేగుదురుగాక! ధర్మక్రియావృద్ధి ♦ తనరుఁగాక!
కిరునాళ్లచే దేవ ♦ తృప్తి యొప్పెడుఁగాక!, మూఁడువేళల పూజ ♦ మొనయుఁగాక!

తే॥ అగ్రహారముల్ చదుకము-లాలయములు, వేడ్క-వనములు క్రొత్తవి ♦ వెలయుఁగాక!
అనుచుఁ జాటింప జారుల ♦ కాజ్ఞయిచ్చెనఁగె, నెల్లమీఱిన యెలమి ని ♦ లేశ్వరుండు. ౭౮౩

తే॥ ప్రభువునాజ్ఞను గొని తల ♦ వరులు మంచి, యేనుఁగులనెక్కి- తుడుములు ♦ నీడ్చికొట్టి
దేశమందెల్లఁ జాటించి ♦ తెలిపినారు, పురుషులును స్త్రీలు సంతోష ♦ శరధి మునుఁగ. ౭౮౪

చ॥ క్రమముగఁ బ్రేమ మీఱఁగ బ ♦ రంపరలై చెలరేఁగె గేక లో
క్క-మొగిఁ జెమర్చి మేలు పుల ♦ కంబులకుం గులకంబులయ్యె వృ
త్తము వినునెల్లవా రెదురు ♦ దారొక్కను వారి కొసంగిరెచ్చు ద్ర
వ్యము; భగవంతుఁడే జనన ♦ మందుట వారియెదల్ గ్రహించెనో? ౭౮౫

చ॥ విరివిగ వీథులొప్పు నల ♦ వీట వెలందులు చేటికల్ చెలుల్
తరుణులు పౌరులుం దమి యె ♦ లర్పఁగ నూనెయుఁ జందనంబుఁ గ
స్తూరియును నేయి గందవొడి ♦ చొప్పడ వీథులఁ జల్లి ముగ్గులన్
మురువుగఁ దీర్చి పండుగలు ♦ మోదముతోఁ గొనియాడి రత్తఱిన్. ౨౫౫

తే॥ ఇట్లు పౌరులు మదినిండి♦యెల్లమీఁకి, వెల్లివిరియు మోదముతోడ♦వీఁగి యుబ్బి
తనుపు లెఱుఁగక పండ్రెండు♦దినములుండ, శిశువులకుఁ బేరు వెట్ట వ♦సిష్ఠుఁ డెంచె.

నా మ క ర ణ ము.

తే॥ మొసలి బారుటచే డస్సి♦పూర్వ జన్మ, పుణ్యముసఁ గజేంద్రుం డాది♦మూల! యనఁగ
వచ్చి యపుడె కాచిన నిత్య♦వస్తువునకు, రాముఁడను పేరు వెట్టె దూ♦రంబు చూచి.

తే॥ వ్రతములం దెల్పు వేదశా♦స్త్రములయందు, నిత్యవస్తువు నఱచేతి ♦ నెల్లిఁ బోలె
నెఱిఁగిన ముసిం(ముని)ద్రుఁ డవ్వలి♦చిఱుతవాని, కిడియె భరతుఁడ్ఁ నామంబు♦ నెడఁదనెంచి.

తే॥ పుట్టినప్పుడె వంచకుల్ ♦పొలిసినారు, సురలు బ్రదికిరి దుఃఖంబు ♦ ధరణి నీఁగె
ననుచుఁ గాంతి సొగసు బల♦మమరు బుడుత,కమరిచెను లక్ష్మణాఖ్య సా♦ర్థముగ వెలయు

తే॥ ము త్తెముల యొకబిడ్డ రూ♦పును వహింప, నందు చెందామరలు విరి♦యంగ నొప్పు
సొబగు గల్గు నీజ్యోతిచే♦(స్రుక్కు-నెల్ల, పగ లటంచు శత్రుఘ్నుఁడ్ఁ ♦ ప్రఖ్యుఁ డుంచె.

ఉ॥ పొల్లగు మార్గ మింతయును ♦ పొందని పుణ్యుఁడు వేదపద్ధతిన్
బిల్లల పెరు వెట్టఁ బృథ ♦ వీఁపతి చేతులనుండి దానమన్
వెల్లువ లుప్పతిల్లి తగ ♦ నిర్మల నిర్గుణ నిత్య తత్త్వముం
జల్లగఁ గాంచు మానస వి ♦ శాల తరాబ్ధుల నించె సత్తఱిన్. ౨౫౦

ఉ॥ సల్లని కల్వ లెట్ట నలి ♦ నంబులు నోజ లిఖించు తీరునం
జెల్లు మనోజ్ఞతం దనరు ♦ జ్యేష్ఠునియండె మహీశ్వరేశ్వరుం
డెల్లకు మీఱు ప్రేమము వ ♦ హించె శరీరము ప్రాణ మెప్పుడే
నొల్లపు వేఱువేఱుగ నొ ♦ కొక్కటి నిల్వఁగ నన్న చెన్నునన్. ౨౫౧

మ॥ అమృతం బొల్కెడు తొక్కు-పల్కులు బెడం - గా తప్పటడ్గుల్ క్రమం
బమరంగా నలవాటు గొంచుఁ దమి వా ♦ యం బుట్టు నాదిత్యు చం
దమునన్ శబ్దముచేతనే యెదుఁగు వే - ద ప్రక్రియన్ భూమి దే
ని మనస్సంకటముల్ సడింపఁగ వెసం - బెంపొంది రప్పు త్రోకుల్. ౨౫౨

క॥ నెలతాల్పుఁ బోల్వసిష్ఠుం, డలరుచుఁ జోలంబు నుపన - యసము జరపి యీ
కొలఁది యనరాని నిలుకడ, గలుగు శ్రుతులు శాస్త్రములును-క్రమముగ నేర్పెన్.

సీ॥ వారుల నెక్కు-టయును - కరుల నెక్కు-టయును, తేరుల నెక్కు-ట- నారనేర్పు

తక్కిన విద్యలఁ - దగు పద్ధతుల నేర్పి, పగఱ జయింప వీ - లగు శరాస
నాది వివిధ సాధ - నాళిఁ బ్రయోగించు, పద్ధతు లలవాటు - పఱచుచుండ
నాదిదేవుని యంశ -మగు రాముఁ డనుజుల, తోడ నర్థిలుచుండఁ- దొడరి మునులు.

ఆ॥ భూమిదేవి సురలు ♦ పుర వాసులును తమ, వ్యథలు దొలఁగెఁ బుణ్య ♦ పాప రూప
కర్మమెల్ల నణఁచి సేఁ ♦ గడఁకతోఁ నీ చోటు, వదల మనుచు నటకు ♦ వచ్చుచుండ్రు

సీ॥ భూదేవి నోచిన ♦ పుణ్య ఫలంబుల, నెల్ల వారలు కాంచి ♦ యెఱుఁగుపట్లు
శ్రీరామలక్ష్మణుల్ ♦ చిత్తముల్ రంజిల్ల, గ్రోవి తంతువ్రోలె ♦ గూడిమాడి
నదులందు మేఘముల్ ♦ నడుమూడు ననముల, విహరించుచుందురు♦ వేడ్క మెయిని
భరత శత్రుఘ్నులు ♦ వరమైత్రి జతఁ గూడి, కడలేని విద్యలఁ ♦ గఱచుచపుడు

తే॥ స్యందనాశ్వగజారోహ ♦ ణాదులందు, నాహరణాదులందు భుజించు ♦ వేళలందు
నొక్కఁ డణుగైన నెడఁ బాయ ♦ కుండువారు, కడఁక మమ్మేలు రామల♦క్ష్మణులఁబోలె

చ॥ పరిమళవాయువుల్ సరపు ♦ ప్రాంత వనంబులకేగి చల్లనౌ
కరుణనసించు సన్మునులఁ ♦ గాంచి ప్రమోదమెసంగ సంజలఁ
మరలుదు రాయయోధ్యకుఁ గు ♦ మారులు నల్వురు వారిఁగాంచి త
త్పురజను లుల్లసిల్లుదురు ♦ పొంగుచు వాసను గాంచు పైరునాఁ. 29

చ॥ అబలలు వారి దొడ్డ చను ♦ బాల్లు నెలుంగు బలంబుగల్గు వీ
రబలులు, వారిచుట్టములు ♦ రంజిలి వారి యెడఁబడలందు ప్ర
మ బలియనుండు దైనముల - మాటికి వేఁడుచునుండ్రు రాఘవుల్
ప్రబల చిరాయు రున్నతుల ♦ వర్ధిలఁగాఁ దలిదండ్రులంబలెఁ. 30

చ॥ శ్రుతి నికరంబుచే నయినఁ ♦ జూడఁగ మీర్ఛఁడైన రాఘవుం
డతనిని వెంట నంటి తిరు ♦ గాడెడు లక్ష్మణుఁడుఁ చరించుచో
రతనపుఁ డెంకియుఁ మొగులు ♦ ర క్షి కుఁకోయ నం కీఁబూచి దే
వతల సగంబుతోఁ సరుగు ♦ నైనమ యచ్చముగాఁ గసంబడుఁ. 31

చ॥ నెఱుఁ మమ్మగాచు నన ♦ నీసతి రాముఁడు సవ్వమోముతోఁ
దనకెదుఁటైన వారుల ము ♦ ఖంబుఁ గాంచుచుఁ గృత్యమేది? యె
వ్వని చెప్పుఁగేది యుఁ మఱని ♦ బోధ యెనర్పఁగా? సతీమణుల్
వినయ గుణాఢ్యులు సుతులు ♦ వేడ్క మెయిఁ సుఖులే కదా యనఁ.

ఉ॥ రామక పుణ్యరూప! నిను ♦ మాప్రభుఁగాఁ బడయం గొఱంత యెం
డేమియులేక యుండు టకు ♦ దే? వచియింపఁగ నేల? మా యసు
స్తోమము నేడు దీవ్రులుగఁ ♦ జొప్పడు భూతలమెల్ల నేలు మా
స్వామివి సౌఖ్యదాయివయి ♦ సమ్మతిఁ బెక్కగు బ్రహ్మకల్పముల్. 30

చ॥ అని యిటు తత్పురీజనము ♦ లర్మిలి నాతని ప్రేరి నిండఁ గీ
ర్తనములు సల్పఁ దమ్ములు ప ♦ దమ్ముల చాయ వసించి సంస్తుతుల్
బొరుప సర్వలోకులకుఁ ♦ బూజ్యులు నాయకులౌ త్రిమూర్తులక్
దనదగు నాజ్ఞ సడ్పు గుణ ♦ ధాముఁడు రాముఁడు భూమి వర్ధిలెన్. 30౨

తే॥ రాజరాజగు దశరథ ♦ రాజసూళ్ళి, ధరణియెల్ల నేకాతప ♦ త్త్రింబు నీడఁ
దనర జయశ్రీరమాంత రో♦దసియునిండ,మునులు పొగడ నాసందాబ్ధి♦ మునుఁగుచుండ

౬. అర్పణ పటలము. (౨౪)

చ॥ సనలుతలిర్చు కల్పక వ ♦ న ప్రభ మించెడు స్వర్గ పత్తనం
బున వసియించు నెల్లరును - పొందికఁ జేరెడు శంక గొల్పి నె
మ్మనమున కూహకందక య - మర్త్య జగంబునకంటె నున్నతిం
గనరిన రత్నమండపము ♦ పొల్పు వహింప నరేంద్రుఁ డుండఁగన్. 30౪

తే॥ అమల మార్దవ భూరి సిం ♦ హాసనమున, రమణ నుండు భూపతిని చా♦రణులుగాంచి
యిందుఁడని తొట్టితొలి సంజ ♦ యించి పిదప, వేయికనులు లేవని శంక♦పీడినాఁడు

కౌశికుఁడు దశరథుని గాన వచ్చుట.

చ॥ జగములఁబ్రోణులక్ సురల ♦ సారసగర్భునితోడ వేఱుగా
నెగడ సృజింప నెమ్మదిని ♦ నిట్టలుకన్ మొనకట్టినట్టి ప
ద్దుగలుగువాఁడు బ్రహ్మఋషి ♦ దుర్దమ సింహపరాక్రమాఢ్యుఁ బు
ణ్యగుణ విభూషణుఁ దశరథ ♦ ధావని నాథుని గాన వచ్చినన్ 30౬

చ॥ గురుమతిఁ బద్మసంభవుని ♦ కూర్మి నెదుర్కొను నింద్రుపోల్కి, భూ
నరుఁ డురమందు దాల్చిన ప్ర ♦ భా మణి హారము సూర్యుఁబోలె నం
బరమును కాంతిమంతముగ ♦ మార్పఁగ వైశ్యమలేచి, యమ్మునీ
శ్వరు పద పంకజంబులకుఁ ♦ జాఁగిలి మ్రొక్కె సభక్తికంబుగన్. 30౭

ఉ॥ మ్రొక్కి యనామయం బడిగి ♦ భూరిమణీమయ సింహపీఠి బెం
పెక్కఁగ నుంచి పాదముల ♦ నిచ్చ భజించుచుఁ గేలుమోడ్చుతో
ప్రక్కి మదీయ పాపములు ♦ శుద్ధ చరిత్రులు మీరు వచ్చుటన్
నిక్కము నేను ధన్యుఁడ ము ♦ నిప్రవరా! సరివారిలోపలన్. 30౮

ఉ॥ మోదముతోడ నేవలచి ♦ మ్రొక్కుటకుం దగునట్లు మీర లెం
తో దయనిట్లు రాఁగతము ♦ మోచనచేసిన దేశభాగ్యమా ?
కాదు; మదీయసత్కృతులు ♦ కారణమా? యనఁగాదు నాదు; వం
శోదిత పూర్వభూవరుల ♦ యుత్కట పుణ్యఫలంబె యయ్యెడున్. 30౯

సీ॥ అనుచు భూవరుఁడు ప్రి ♦ యంబు లాడిన గాధి, నందనుం డిట్లను ♦ నయము మీఱ
శత్రు విమర్దన ♦ శాత కృపాణ ద, క్షిణహా స్త! వినుపోలు ♦ మునివరులును
త్రిదివవాసులు నొక ♦ డెప్పరంబును పొంది, రేని నిక్కము వచి ♦ యింతు వినుము
వాసిత సమ స్త మ ♦ హాద్రి విలాసంబు, వెల్లని చల్లని ♦ వెండి కొండ

తే॥ పాల సంద్రంబు పద్మజు ♦ పట్టణంబు, కల్పక వికాస భాసి స్వ ♦ ర్గంపు నగరి
యింపు గులుకు మేడలుగల♦యీ యయోధ్య, తక్క వారికి నేకొక్క ♦దిక్కు గలదె?

సీ॥ రాజ శిరోమణీ! ♦ రమణీయ కిసలయ, ప్రచయ సుందర సుర ♦ పారిజాత
వృక్షంబు గందంబు ♦ వీ చుచు మధుకణం, బులు బొట్లు బొట్లుగా ♦ నొలుకుచుండఁ
జల్లనౌ నీడ వి♦శ్రాంతిఁ జెందుట వీడి, నీ యొక్క-టి గొడుగు ♦ నీఁడజేరి
తమ కొఅంతలఁదెల్పి ♦ తగు సాయ మర్థింపఁ, గులగిరి నిభభుజుఁ ♦ క్రూరచరితు

తే॥ శంబరాసురుఁ గులముతో♦ జావఁ బొడిచి, వశము గాంచికొని నాఁడు ♦ వాసవునకు
నీ వొనంగినదే కాదె ♦ నేఁడుగూడ, నతఁడు సాలించుచున్నట్టి ♦ యమరజగము.

కౌశికుఁడు యజ్ఞరక్షణార్థము రాముని గోరుట

చ॥ నలువుగ భేరి వాద్యము ల ♦ నారతముం జగడించుచుండు మో
సల గల భూవిభుండు ముని ♦ చంద్రుని వాక్యము లాలకించి ము
జ్జలధి మునింగి పొంగి ఋషి ♦ న త్తమ! రాజుగనుండి పొందు న
త్తలమును గంటి నింకఁ జలు ♦ పందగు దాని నిధింపుఁ డర్మిలిన్ 3౧౨

చ॥ అనవుడు మాని యిట్లను జ ♦ నాధిప! నేనొనరించు జన్నము
బనివడి యోగి వర్యుల త ♦ పంబున క య్యరిషట్క-ముంబలెఁ
దనుజులు విఘ్నముల్ చలుపఁ ♦ దార్కొ-ను వారలు, దాని మాప్ప నీ
తనయులలోన జ్యేష్ఠుని ము ♦ దంబున నా వెనువెంటఁ బంపుమా. 3౧3

సీ॥ అని ప్రాణమర్థించు ♦ యమునికై వడి వేఁడిఁ, తపియింపఁజేసిన ♦ తపసి పలుకు
నెఱుకు నాటఁగ నీఁటె ♦ నెఱవిన పుంటిలోఁ, గొఱవిదూర్చిన యట్లు ♦ గ్రుచ్చి చెవులఁ
గాఁడినయంతన ♦ కాలదండముఁ బోలు, నాయుధపాణియౌ ♦ సవనిభ ర్త
మనసునఁ జొడమిన ♦ పెనుచింత పట్టి వె, ల్పలికిఁద్రొబ్బఁగ ప్రియ ♦ ప్రాణ వితతి

ఆ॥ ఉదరి డోల కరణి ♦ నూఁగగఁ జనుపాంధుఁ, డెడను నేత్రములను ♦ పడసి మరల
నవియ నవని కుములు ♦ ననువున మిగుల నం, తాప మొంది కుందెఁ ♦దల్లడిల్లె.3౧౪

సీ॥ పెర యూరు త్రియఁదేనె ♦ కురియు సుగంధ మా, లిక ధరించిన ప్రభుఁ♦డొక విధముగఁ
జింతను మది నడఁ ♦ చి కొని కౌశికుఁ గాంచి, యిట్లను మునివర్య! ♦యితఁడు బాలుఁ
డృతాస్త్రుఁ డిదియ మీ ♦యాజ్ఞ యేని వినుండు, గంగాధరుండును ♦ కమలభవుఁడు
నిర్జరేశ్వరుఁడును ♦ నిలిచి యొక్కొ-క్కఁ డై, గుమి గూడియేనియుఁ ♦ గూర్చునట్టి

ఆ॥ విఘ్నతతికి మాఱు విఘ్నంబుచేసి ని, ర్విఘ్నముగ నొనర్తు ♦ వేల్మి మీకు
బాలు మాట మాని ♦ బయలుదేఱుండు మీ, వెంట నిపుడ నేన ♦ వెడల వత్తు. 5౧౫

నీ॥ పరమేష్ఠి సృష్టికిఁ ♦ ప్రతిసృష్టి చేసిన, కౌశికుఁ డతని వా ♦ క్యమ్ము వినుచుఁ
బెను కిన్క-తో లేవ ♦ విబుధులు ప్రళయ మం, చును కాదనుచు శంకఁ ♦ జొచ్చినారు
రవి మండలం బంబ ♦ రంబున మఱుఁగయ్యెఁ, గలతనొందినవి ♦ గంబులెల్ల
దిక్కు-లఁ దిమిరంబు ♦ నిక్కి-కావ్రులు గప్పెఁ, గుల పర్వతంబులు ♦ చలనమొందె.

తే॥ మునికిఁ గనుబొమల్ నొనటిపై ♦ముడుగునడియెఁ, బెదవు లదరెను జేగుఱు ♦ బెరసి కనుల
నిప్పుకలు రాలె సభయుల్ల ♦ నీలుకడ చెడె, తోడనే సవ్వ సై తము ♦ దోఁచెనంత.

తే॥ ఇంతయును వసిష్ఠుఁడుగాంచి ♦శాంతిబొందుఁ, డనుచు గాధేయవేడి జ ♦నాథ్యతోడఁ
బలుకు సుతునకుఁ బొందింప ♦ సలసి కాసి, మేల్గొన వచ్చుకాలము నాఁప ♦మేరయగునె?

తే॥ వానకురియంగ వెల్గువల్ ♦ పసువులెత్తి, యంబునిధిఁ జేరుచందాన ♦ సలవిలేని
యఖిలవిద్యలు తమయంత ♦ నరుగుదెంచి, నీకుమారుఁ జేరెడి వేళ ♦ నేఁడు కలిగె.

తే॥ అనుడు కులగురు వాక్యంబు ♦ లాలకించి యాజి విజయశీలుం డాజి ♦ యరిగి రాముఁ
బిలువుఁడన భటు లేతెంచి పిలుచునంత, బుద్ధిమద్వర్యుఁ డరుదెంచి ♦ పొంత నిలిచె.

రామలక్ష్మణులు కౌశికువెంటఁ జనుట.

ఉ॥ తమ్ముని తోడ వచ్చు గుణ ♦ ధాముని రాముని చూపి మాని ర
త్నవ్వమ్మ! మదీయ పుత్త్రిలకుఁ ♦ దండ్రిని మేలగు తల్లివీవె ప్రే
మమ్మున నొప్పగించితిని ♦ మానుగఁ గావుఁడు వీరిచేత మీ
కెమ్మెయి కార్యముల్ నలయు ♦ నెల్లను గైకొనుఁ డంచు నిచ్చినన్. 3౦

చ॥ విమలచరిత్రుఁడైన ముని ♦ వీరుఁడు భూవరుఁ డొప్పగించు నా
సుమతులఁ గాంచి మున్ను మదిఁ ♦ బొన్పిన కోపము వీడి ప్రేమతోఁ
దమిఁగొని దీవనల్ సలిపి ♦ దగ్గఱి పుత్త్రికులార! మేటి జ
న్నము మన మూని పూరితి యె ♦ నర్తమ? యంచుఁ జనం దొడంగినన్.

చ॥ జగములఁ గాచు రాముఁడు ని ♦ శాత కృపాణము సవ్యపార్శ్వమం
దు గడఁకఁదాల్చి గొప్ప మల ♦ ద్రోయిని పోలిన యున్నతంపు దో
ర్యుగమున సత్యధర్మముల ♦ యొప్పు వహించి కొఅంతకాని యా
శుగ యుత తూణముల్ చెరివి ♦ నూటిగఁ దాల్చె జయిష్ణు చాపమున్.

తే॥ తన్ను పోలిన తమ్ముఁడుఁ ♦ దాను జనకు, తీపిప్రాణముల్ వెలి బైలు ♦ దేఱు కరణి
నియతు గాధేయు వెన్నంటు ♦ నీడ వోలెఁ, గాంచనమయ దుర్గంబులఁ ♦ గడచి చనియె.

చ॥ వరములు వెల్లివోవక త ♦ పం బొనరించెడు వారు చేరు ని
ర్జర నగరంబులుఁ సవతు ♦ రాని పురంబును దాఁటి నృత్య మం
దిర నట దంగనా పద వ ♦ నేజ రట ద్వార కింకిణీ సమా
భ్యుదు రుత హంసయు క్త సర ♦ యూనదిఁ జేరిరి వార లంతటఁ. ౩౨౪

సీ॥ చెఱుకులు గాలికి ♦ నొరయఁ దగిలి పోఁక, క్రమ్మాకులఁ గాఁజిన ♦ మధురసంబు
గనిమలఁ బొరలు హరి ♦ ణానులఁ దిరుగాడు, హరిణాక్షులును: కృశో♦ దరలునై న
పొలఁతులు పొలుపార♦ముడిచి యల్లిన దీర్ఘ, కుంతల సులఁ బోలు♦కొమరుఁ దేఁట్లు
పసియింప నిరవై న ♦ వసమొందు గని యందు, నడసి యారాతిరి♦ విడిసి యవలఁ.

తే॥ బెను మొగుళ్ల తండములు కొ♦మ్మనునుగలిగి,ముఖపటముగల దంతినా♦ మొనయు నుదయ
శిఖరి శిఖరంబు మీఁదికిఁ ♦ జిలుకరంగు, వాజు లేఁకొక్క నది దాఁటి ♦ పయనమైరి.

చ॥ క్రతుభుజు లెప్పు నాలుకలఁ - గై కొను నాహుతిసేయ నిమ్ముగాఁ
గ్రతుముఖమందు లేచు పొగ - క్రమ్మిన యొక్క వనంబుఁ గాంచి న
మ్మతిఁ బురుహూ త్తమో త్తముఁడు - ఔర్మపతి పుత్త్రుఁడు రామచంద్రుఁ డో
యతివర! యీవనం బెవరి - దర్మిలి నాకు నెఱుంగఁ జెప్పవే. ౩౩౬

౭. తాటకవధ పటలము. (౨౬)

కవిరాజ విరాజితము.

అనవుడుఁ గౌశికుఁ డిట్లను మారుఁ డొ - కప్పుడు మోహనబాణము నీ
శుని పయి నేయఁగ నాతని నిప్పులు - జొబ్బిలు నేత్రమునుండి మహా
శని క్రియ లేచి యగ్నిదహింపఁగ - సారగు వాని శరీరము మం
డిన యదికోలె నసంగుఁడె యయ్యెఁ గ - డింది మగండగు కంతుఁ డిటఁ. ౩౩౭

తే॥ భవుఁడు మదనుని దహియింప♦వానియొడలు, బూదియై యిటఁ జిందుటఁ♦బొలిచె నిద్ది
యంగదేశంబనెడిపేర ♦ సార్థకముగ, విశ్వవినుత సుగుణచయ! ♦ వేదనిలయ! ౩౩౮

ఉ॥ ఆశయుఁ బాశముఁ మొదలి - కంట నశింపఁగ జన్మమఃఖముల్
నాశమునొంద దత్త్వము ని - నారత చింతనసేయు జ్ఞానులే
యీశు భజింతు రట్టి యగ .. జేశుఁడె యిందు తపించె నన్ని నీ
దేశ మహా త్వసంపద ను - తింపఁగ నెవ్వరికేని శక్యమే? ౩౩౯

చ॥ అని ముని పల్క నచ్చటికి ♦ నచ్చెరువందుచు నేగి సంతసం
బున నెమరైన సచ్చరిత ♦ ముఖ్యధసంబుగఁ గల్గు మానులఁ
గని మది సంతసించి గుణ ♦ గణ్యులతో నట నాఁడు వుచ్చి వే
యినుఁ డుదయాద్రి నెక్కుతఱి ♦ నేగి మరుస్థలిఁ జేరి రొక్కటఁ. ౩౪౦

మరుభూమి వర్ణనము.

మానిని॥ భానుఁడు మేదిని సారము పూర్తిగ - భాగుగ లాగఁ దలంచి పనిం
బూని జయధ్వజమెత్తి చరించెడు ♦ పోడిమి గ్రీష్మమె కాక మఱే
దేని ఋతుస్థితి లేమి నిటఁ జ్వాలి ♦ యించు మహాశానుఁడే మొగి నా
హీన పరిస్థితిఁగాంచ నెదం దపి - యించును సీర్విడుచుం గనులఁ. 330

కవిరాజు॥ ఉడుకును జిహ్వాయు నచ్చటి వేడిమి ♦ నొయ్యసఁ బూర్తిగఁ జెప్పినచో
నుడుకును పర్విన చీఁకటి, యండము - లుప్పర మారట మొందును వే
యుడుకును సూర్యుఁడు పుట్టినచో మఱి - యు-క్కును మించులు పిడ్గులు పై
నుడుకు సమస్తము నన్న మఱెయ్యది ♦ యుత్తల మందక యుండు మహిఁ? 331

చ॥ కదనమునందు శౌర్యమున - ఖడ్గ శరాదిక సాధనంబులం
బొదలుచు బాణ వర్షమునఁ - బోరెడి నేరుపు లేని వంచకుల్
గనురుచు నుటచేఁ బరుపు ♦ గర్వముఁ గోల్పడు నీరసర్యు నె
మ్మది బలెఁ దాప మాఱుకయె ♦ మండుచునుండు సతంబు నచ్చటఁ 332

ఉ॥ అవ్వన భాగమం దరయ ♦ నానలు రాలి మొగిల్లు, భూతముల్
సవ్వడి సోరు విప్పుకొను ♦ చాడ్పునఁ జీలిన వృక్షరాజముల్
చివ్వున వంశముల్ ప్రియులఁ - జిందిన ముత్తెములున్ ఘణిస్ఫుటల్
నెవ్వడి ప్రీల నివ్వటిలి ♦ నిండిన కెంపులు నుండు దండిగఁ 333

మ॥ ధరణీదేవియుఁ బోవఁజాల దెటులున్ ♦ దత్కాసముఁ బీడుచుం
బరుపుల్ వాఱు దరణ్యదేవతయు నా - భంగంబులంబొందు సం
ఁర వీథిఁ రవితేరు పాఱు దటఁ బ - ర్వం జాలపుఁ గేఘముల్
నెరయంజాలదు చల్లగాలియు నసం ♦ భ్రతంబు కాదయ్యెడిఁ 334

ఉ॥ ధారణి బీటలోఁ గనుల - వంష్ట్రలనుండి విషాగ్నిఁ గ్రక్కుశే
ఖోరగ శీర్ష రత్న కలి-కోత్కర కాంతులు బీటనుండి తొ
ల్కారు మెఱుంగు లట్లు నెడ - లం గనుపట్టెఁ ధాత్రి దేహికిం
దీవని మేనిపుండ్ల వెలి - దేఁడి యెఱుంగని నీచుకైవడిఁ 335

చ॥ అడఁపఁగరాని యాఁకట మ - హావ్యధనొందెడు పెద్దపాము తా
నెడముగ నోరునిప్పఁగ, ది - నేశుని తీక్ష్ణ మయూఖపాళిచే
నుడికిన దంతియొండు తల - నొక్కట దాఁచుకొనం దలంచి పే
రడలున గీఁకవెట్టుచుఁ ద - నంతఁ జొరంబడు నీడ యన్మతిఁ 336

చ॥ అనుపమ తీక్ష్ణ మూర్తియగు - నగ్ని మహాశయుఁడేలు నయ్యెడా
రిని గల కాకముల్ కరులు - ప్రేలుచు నాశిలి సల్లబొగ్గులై

పొనుపడి యుండుటల్ గనఁగఁ - బోలు సభక్తుల మెల్లఁ బర్వి యే
ర్చిన బడబాగ్నిఁ గాలి యిలఁ - ద్రెల్లిన మబ్బుల తున్కలో యనఁ 33౮

ఉ॥ అమ్మరుభూమి సంచరిలు - నట్టి మరీచిక గుంపు లారయ
గ్రమ్మిన వేఁడి యందడరి - క్రాసి సభక్తుల మంటునేని స్వ
ర్గమ్మును మాఁడుసంచు ననఁ - కగప సురావళిపైఁ గదించి తా
నిమ్మగఁ బశ్చిమాధిపతి - యేపున డిగ్గిన రీతిఁగన్పడుఁ 33౯

ఉ॥ వేఁడిమి నుండి తోఁచి పెను - వీఁకను సర్విన యెండమావు లా
పాడరి మండుచున్న వన - పాలుఁడు నేనఁగిఁ గూరుచుంటకై
పోఁడిమిఁ జర్చచేసి నడిఁ - బూన్చిన బంగరు కోడు లెత్తుగాఁ
గూడిన స్నాటికాసనము - కోరిక నిల్పిన శేవ దోఁచెడుఁ. 3౪౦

చ॥ కడు వగ నింప సేతువగు - కర్మములం దిగఁద్రోచి యవ్వలం
గడవఁగరాని ముప్పగఱ - గండగు కోటలదాటి మోక్షముం
బడయఁగ నెంచువాని మది - భ్రాంతిఁ బసిండి పణంబు గోరు రో
పడఁతుల శూన్య మానసము - వైఖరి ధారణి సారహీనమా. 3౪౧

ఉ॥ క్రేలిన పక్కఁ-తా శ్లేనసి - బీటలు వాతిన యూయెడారి పా
త్థాళము దాఁక త్రోవవడి - తక్కఁ-క పెద్దగఁ గానవచ్చుటఁ
వాలిస యెండఁ దాళుకోన - భారము దోపఁగ రాగరత్న భూ
గాలి చెలంగు శేషు నిల - యంబు చొరం దగియుండు నెప్పుడుఁ. 3౪౨

ఆ॥ ఇట్లు సెగలులేచి - యెడరిచ్చు మరుభూమిఁ, జేరినంతి మాని - పేరు గొప్ప
శ క్తిమంతు లయ్యు - సౌసుమార్యము గల, వారు గానఁ గష్ట-పడుదు రనుచు.

ఆ॥ ఎంచి వారిఁ గాంచ - నింగితజ్ఞులు మునె, యంత్రిం పంకజముల - నాశ్రయింప
బ్రహ్మసృష్టియైన ♦ పరమనిద్యులరెంటి, వారి కపుడు నేర్వె ♦ వాంఛతోడ. 3౪౪

కం॥ మనమున వానిని వారలు, మనసం బొనరించు నంత ♦ మరుభూమియుఁ జ
ల్లని తేటనీట నడచిన, యనువయ్యెను రాముఁడిట్లు ♦ లను సన్మునితోఁ. 3౪౫

ఉ॥ కౌశిక మౌనిచంద్రమ! త్రి ♦ కాల విదుండవు తెల్పుమయ్య యీ
దేశము లేలపూవులను - దివ్యనదిఁ జటఁ జుట్టినట్టి గౌ
రీశుని యగ్ని నేత్రమున ♦ నిట్టులు పాడగునేమి? దుష్ట భూ
మీశుని నేల కన్న నిది ♦ యెక్కువ నాశిల హేతువేదొ కో?. 3౪౬

తాటక వృత్తాంతము.

ఉ॥ నావుడుఁ గౌశికుండు రఘు - నాథుని ప్రేమను గాంచి యిట్లనుఁ
భూవరపుత్త్రి! సత్పురుష! ♦ ముఖ్యులఁ జంపి భుజించి వేయు నా

గావళి చేవగల్గి జము ♦ కంఠు భయంకర రూపమొంది దు
ర్భావముతోడ జరించు నొక పాపపు టింతి చరిత్ర చెప్పెదన్. 3182

చ॥ జగములు వింతనొందు బల ♦ శాలి కుబేరు కులంబువాడు మ
త్తు గలుగ కుండువాడు గజ ♦ దోర్బల యుక్తుడు వహ్నివంటి కి
స్క-గలుగువాడు జంతు వయి ♦ నం బనుకంప యొకింతయేని లో
నగపడకుండువాడు భువి - యందు సుకేతుడనం బ్రసిద్ధుడౌ. 3183

ఆ॥ నంతులేని చింత ♦ మంతనమ్మున సుకే, తునకు నలము కొనఁగ♦మొనసి మూఁడు
మూర్తులందు మొదటి♦మూర్తి బద్మాసను, గూర్చి చేసె దపము♦కోరి తడవు

తే॥ శాస్త్రవిశ్రుత సంపన్న! ♦సజ్జనాభి, రామ! ప్రాఁ జదువులగని ♦ బ్రహ్మ యతని
యెదుటి కేతెంచి సకోర్కి-♦యేది యనిసఁ, బుత్ర హీన దుఃఖమును దీ♦ర్పుమని వేఁడె.

చ॥ కొమరులు నీకుఁ గల్గ రొక ♦ కూఁతురు గల్గును లేఁతనెమ్మి మై
కొమరు వహించి లక్ష్మివలె ♦ గోమున నొప్పుచు వేయి మత్త నా
గముల బలంబుగల్గి త్రిజ♦గంబులఁ బేరువహించు సంచు నా
కమలభవుం డొసంగి మఱుఁ - గం జనియెఁదన యిమ్ము చేరఁగన్. 3184

చ॥ వనజభవ ప్రసాదమున - వానికిఁ గల్గిన పుత్రి లక్ష్మిశే
వను క్రమరీతి గోముగను - వర్ధిలి పెండిలి యీడు నొంద నొ
ప్పిన వరుఁడెవ్వఁ డబ్బునని - పేరిమి నారసి తండ్రి, సుందుఁడన్
తనకులమందు మేటి గుణ - ధన్యుని కచ్చెలిఁ బెండ్లిసేసినన్. 3185

తే॥ మేటి రతి మన్మథులఁ బోలు-మిథునమ ముద్ది, యనఁగ సుందుఁడు మోహిని-నెనయసుధతి
తాటకయు రేయుఁ బవలు మొ-దలు తుదియునుఁ, లేదనఁగఁ గూడి తేలిరి-మోద జలధి.

తే॥ చాల దినములు గడవ నా-చామయంతఁ, గాంచె మారీచు బలుమాయ-కాని సుతులఁ
బడసె గిరి నిభ బాహు సు-బాహు మల్ల, పేరు జగముల ప్రాణులు - భీతి నొంద.

ఉ॥ వారలు మేటి మాయయును - వంచనయుఁ దులలేని యుద్ధ సం
చార చణత్వముఁ గలిగి - చాతురిఁ దల్లికిఁ దొమ్మిదంతలై
మీఱినవారికే నెఱుఁగ - మేవడి చాలనిరీతి వర్ధిల
దేతిన మేటి సుందుఁడు మ - దించెను సంతసమంది యుబ్బుచున్. 3188

చ॥ చెడుగులు మేరమీఱి వెసఁ - జేయు సురారుల దోర్బలాని దుం
దుడుకులు మూలముట్టుగను - దోరఁగ నంబుధి తోయమంతయుం
బుడిసిటఁ బట్టి త్రాగిన త - పోధను నాశ్రమవాటిఁ జేరి య
క్కడి శరజాలము ల్వెతికి - కాసట బీసట చేసి యంతటన్.

మ॥ రమణీయ స్థితిఁగూర్చి వాటికి ముసిం - ద్రవ్రేమకుం బూర్ణపా
త్రములై యొప్పెడు కృష్ణసార రురు సా - రంగాదులక్ సాధు జీ
వములం జంపి భుజించి సుందర తరు - వ్రాతంబు భంజింపఁ గో
పమునం గుంభజుఁడల్గి చూడ నతఁడుక్ - భస్మంబయై నాఁకిలెక్. ౩౫

తే॥ సుందుఁ డీల్గుట యాతని- సుదతియైన, తాటక యెఱింగి యగ్ని వి - ధాన మండి
యమ్మని వినాశమొనరింతు-నఁనుచుసుతుల, వలుచుకొంచుఁదదాశ్రమ-స్థలికిఁజనియె

చ॥ పిడుగుల తో లయాగ్నియును - భీకరవాయుపు బెగడిల్లఁగా
వడఁకి సురాళి మోములును - వాడ రవీందులు త్రోవఁదప్ప మిం
చడరు మొగుళ్లు సంచలన - మంద ధిమీ యని యండగోళములే
ఱెడియుచు భీటలెత్త వడిఁ - బేర్చుచు నార్చుచు డాయనంతటన్. ౩౬

ఉ॥ ద్రావిడమక్ సముద్రము సు ♦ దారమతిం దయచేసి నాతఁడా
పావక సన్నిభుండు నిడు - పాటు క్రుధాగ్ని మిడుంగుఱుల్ వెసన్
గ్రోవుల పోల్కి వెల్వడిచె - క్రూరులు మీరలు దైత్యులై చెడం
జావుఁ డటంచు వజ్రనిభ- శాప వచస్సుల నాడి నంతటన్. ౩౭

ఉ॥ రాగి కరంగి వెల్వడిసి - రాణ బయల్వడు కోపవహ్నితో
నేగి జగంబులం గలఁచి - యేర్చి నరాసురకోటిఁ గూల్చుచున్
సాగి సమస్తజీవులను - చంసి భుజించుచుఁ గ్రూరకర్మ్మలై
క్రౌంచి చరించు నీచులగు ♦ రక్క-సులైరి రయంబ మివ్వరున్. ౩౮

తే॥ అట్టు లమ్మునిశాపంబు ♦ నధిగమించి, క్రీయాకుఁ బతిరెయ్యఁగించు శ ♦ క్తియును లేమి
నేగి వారు సుమాలితో - నేము సీకుఁ, బెలఁచు కొడుకు మమ్ము వాఁ ♦ చేసికొనిరి.

ఉ॥ తప్పుడు చెయ్యువాలం జలుపు ♦ తాటకభర్తృఁ బాసితోడఁ బొ
పొప్ప రసాతలంబునన ♦ యుండి, దశాస్యుఁడు గాంచి కూరిమిం
గుప్పుచు మామ లంచుఁ దము - గొప్పగ మిక్కి-లి గారవింప, వా
రెప్పటి హింసతోడ భ్రమి - యించిరి పెక్ సుడిగాలి పోలికన్. ౩౯

తే॥ గొప్ప బలవంతులగు కొడు - కులను పీడి, మునికినుకనెంచి మండెడుం ♦ మనసుగలిగి
త్రోవలెల్ల జ్వాలాగ్నికి - తావులైన, యివ్వసమఁజేరెఁ దాటక ♦ యేపుతోడ. ౪౦

ఉ॥ ఇలయెల్లఁగినుకతో ♦ నెల్లంగ వలసిన, జలధి నీటిని చల్ల - వలసిన యెడఁ
గోరి స్వర్గముఁ జీలఁ ♦ గొట్టంగవలసినఁ, జేసి ముగించు నా - చెడుగు జోడు
ఎన్న నలనికాని - హింసలు కుద్ధయై, యురుతరండె సన నొ - ప్పుచు దమీను
రెండుకొండల తోడ ♦ మండెడు నిషమతోఁ, బిడుగుల మించు శ - క్తి-డులతోడఁ

తే॥ బ్రళయ వహ్నితో నర్ధ చం-ద్ర ద్వయంబు, నొంది నడతెంచు కడలి యొం-డుండునేని
బెడిదముంగూర్చు సద్దాని -యెడలితీరు, కొంత యూహింపఁబోలు నీ-కువలయమున

సీ॥ కాంచిన పురుషులుం - గామినిత్వముఁగోరు, భుజ సుందరత్వంబు- పొసఁగు రామ!
బెడిదంపు శూలంబు - పెనుపాఁప కడియంబు, చేఁబాల్చియుండు నా- చెడుగుజోటి
యివ్వసంబున వసి - యించుచు నుండు నా, టకటొంకనేరు తా - టక యటుండు
మసఁసున బంధ మిఁగని లోభమొక్కటి, మాత్రముండిన లెక్క- మాలినట్టి

తే॥ సద్గుణావళి నాశంబు - నలుపుకరణి, నరసి యిడరాని కొడిమ బు ♦ ద్ధుల వలంతి
చెడని పంటలుగలుగు నీ ♦ క్షేత్రభూమి, వట్టి మరుభూమిగా మార్చి ♦ పాడుచేసె

తే॥ నీలమేఘ సుందరదేహ! నీరజాక్ష!, రావణాజ్ఞ చే నాచేయు - క్రతువు నెపుడు
పర్వత బలంబుతోవచ్చి - పాడుచేయు, నంగదేశ వంశంబు ల - డంగఁ దిరుగు.

చ॥ జగములఁగాచి ధర్మమునఁ - బాఁగెడి జీవులఁదన్ను పోలెఁ బెం
పుగఁ దలపోయు భూపసుతి! - బూటక తాటకఁ గూర్చి నీకుఁ బె
క్కుఁగఁ బలుకంగనేల? యిటు - కొన్ని దినంబులు సాఁగెనేని యీ
జగతి సమస్త జీవులను - చంపును నింపును పొట్టలోపల.

తాటకవధ.

తే॥ ముని యిటులు పల్క- నిని శంఖ-ము౯ ధరించు,చేత విల్లుదాల్చినవాఁడు-చిందుతేనె
గంద మలరు మాలిక సిగఁ-గదలుచుండ, నెట వసించు నయ్యది వచి-యింపుఁ డనియెఁ

చ॥ అనపుడు పూని మౌర్వి నిజి - తాశ్మముఁ డిట్టను హస్తయుగ్మముం
గానిన గిరీంద్రముక్ వంపును - కోడెను పోలిన రామునిఁగాంచి యీ
వనమగు దానికెల్ల యని - పల్కియుఁ బల్కక మున్నె మండుచుక్
వనజయు నంజనాచల ని ♦ ధంబుగ వచ్చె ధరిత్రి దద్దఱిక్.

తే॥ కొండలు గజ్జెలం గొనిపి ♦ కూర్చిన కొళ్ళ ధరక్ దిగంబడక్
గండుగఁ ద్రొక్కి యొక్కివడు ♦ గాతములందు పయోధి తోయముల్
నిండఁగ నిప్పుకల్ చెరుగు - నేత్రము ప్పు జముండు భీతిమై
గొండ గుహల్ చొరక్ గిరుల - కూటమి తన్నెయిదక్ గడుక్ వడిక్.

చ॥ ఎలయుచు నిక్కి కొంత చలి ♦ యించు భుజమల్ నెలవంకఁబోలు దం
ష్ట్రలు పెనుమూఁతగల్గు గుహ ♦ చాడ్పున నొప్పిన బాకి నోటితోఁ
బొలఁతుక నిండు సంద్రమునఁ ♦ బొల్చిన వార్వపుటగ్గి రెండు పా
యలు గొని నిర్గమించు క్రియ ♦ నగ్గి బయల్వడ విచ్చెఁగన్నులక్.

ఉ॥ తోరపు మత్త దంతులను ♦ తొండము తొండముతో ముడించి మేల్
పేరుగఁ దాల్చుటం గదలు ♦ పెన్నిడుముం గల దైత్య గట్టిగా
నాతిచె నన్ని లోకములు ♦ నన్ని దిశల్ మఱి యున్నిచోట్లు దా
ర్మాఱయి కాడ్పడఁ బిడుగు ♦ రావమునైతము పుల్ల గిల్లఁగన్. 523

తే॥ పిడుగు వానలఁ బోలిన ♦ బెడిదురాలు, గర్జనముచేసి వారిని ♦ గాంచి నగుచు
వాఁడి శూలమఁ కాలుని ♦ పాఱఁజూచి, పండ్లు గీటుచు గుహఁబోలు ♦ వాయిదెఱచి.

చ॥ కడిమి సజీయమూ బలము ♦ గల్గిన నా యురు రక్షణ స్థలిఁ
గడఁక నమస్త జీవులను ♦ గ్రచ్చఱఁ జంపితి నౌర! మీరలే
కడుకొని వచ్చినార లిటఁ ♦ గమ్మని మాంసము నాకు లేమినో?
చెడుఁవిధి త్రోవఁ జావనొకొ? ♦ చెచ్చెర నం చవలించి నవ్వుచున్. 3౭౫

ఉ॥ అంబుద నంఘముల్ నుఱుము ♦ లై పడఁ గన్నులు నిచ్చి చూచి యు
ల్లంబును మండ గొప్పమల ♦ లం బొడియై పడఁ గాలఁ దన్నుచున్
డంబగు బాలచంద్రు మొన ♦ డాల్గల కోలఁగీటు చార్చుచున్
బంబిన కీన్క ఱొమ్ములను ♦ ద్రవ్చెద నంచుఁ ద్రిశూలముం గొనన్. 3౭౬

చ॥ అరిది తపోధికుండు మని ♦ కద్ది యభీష్టమయయ్యు సద్గుణా
కరుఁడగు రాముఁడా వనిత ♦ కంతము ద్రుంచెదనంచు వింటవే
శరమును పూన్పఁడయ్యెఁ దము ♦ చంపుటకే బెడిదంపుఁ జెయ్వులన్
బరపుచునున్న దయ్యు నది - చానగదా యని యెంచె జాలిమై. 3౭౭

ఉ॥ వెల్లని పండ్లు నెట్టనగు ♦ పెండ్లుకలుంగల తాటకాఖ్య త
న్నెల్ల విధంబులం బొడువ ♦ నెంచి త్రిశూలము గొన్నఁ జంపఁగా
నొల్లకయున్న రాఘవుని ♦ యుల్లము దిట్టమెఱింగి వేదవి
త్తల్లజఁ డిట్లనున్ మదిని ♦ తత్తఱ మందుచు రామచంద్రుతోన్. 3౭౮

చ॥ ఇలఁగల పాప నంఘముల ♦ నెల్ల నొనర్చి రసంబులేని ప్రా
ణుల మని నిశ్చయించి మము ♦ నుగ్గుల నూచముచేసి క్రింగఁగాఁ
దలపోసకుండ వీడినది ♦ తా నొనరింపక వెల్లియై యిదే
కల దిఁక నేమనం గలదు ♦ కామిని యే యన దీనిఁజెల్లునే? 3౭౯

మ॥ త్రపయే ముఖ్య గుణంబుగాఁగలుగు కాం ♦ తా మాత్రముం జంపఁగా
నపహాస్యంబగుఁగాని వీర్యబల శౌ ♦ ర్య స్థైర్య తేజోయుతుల్
విపరీతస్థితి నొందువా రతివ పే ♦ ర్వి న్నంతనే భీతులై
చెపుమా యెచ్చటఁ బౌరుషంబు నిలువం ♦ జేయూడు నీమీఁదటన్? 3౮౦

తే॥ మఘవుఁడోడె సైన్యంబులు ♦ మడియ దేవ, దైత్యులోడిరి దీని దో ♦ ర్దండయుగము
మందరముఁ బోలునన నీక ♦ మగతనమున, మగలయందు దీనికి భేద ♦ మగునయేమి?

క॥ ఇఁక నీకుఁ జెప్పవలసిన, దొకటిగలదు వినుము ♦ రఘుకు ♦ లో త్తంనమ! ము
న్నొక కాలంబున నడచిన, ప్రకటక్రమ మిద్ధియనుచుఁ ♦బలికెఁ మరల్.

చ॥ భృగుమును భార్య ఖ్యాతియను ♦ పేర్గల వానుగకంటి మానసం
బుఁ గరఁచు ప్రేమనూని దివి ♦ పుత్త్రుల కొక్కెఁడు గొప్పసాయ మొ
ప్పుగ నొరిపెఁగా నెఱిఁగి ♦ పూర్ణమతిం దన చక్రధారచే
నెగఁ గొనె నామె ప్రాణములు ♦ తెంపున దైత్య విరోధి యయ్యెడన్.

తే॥ దేవ భూలోకములఁగల ♦ జీవసమితి, యుల్లఁదనకు నోరెంబని ♦ యెంచు కుమతి
కుమతియను పేరిదాని మ♦ య్యమరవిభుఁడు, కులిశధారచేఁదలఁ ద్రెంచి ♦ కూలఁద్రోచె.

తే॥ అఖిల జగదభిరామ! క ♦ ల్యాణధామ!, రామ! విష్ణువునకు దేవ ♦ రాజునకును
వర్ణనీయమా కీరితి ♦ వచ్చెఁగాక, దాన నొకనింద గలిగెనే ♦ తలఁచిచూడు.

ఉ॥ నీరజలోచనా! విమల ♦ నీరజమిత్ర కులాబ్ధిచంద్రమా!
సారమతిన్ నిజంబుగ నీ ♦ చారణసేయ బుధాళితో మహా
వై రమునూని ప్రాణివధ ♦ పాటిగఁ జేయుచు ధర్మనాశమున్
దారుచు దానికిన్ మగత ♦ నంబును గానలెనే వచింపుమా?

చ॥ అరులకుఁ గాలుఁబోలు నసి - హస్తమునం గల వీర! బ్రహ్మ యే
ర్పఱచిన కూయుప్పుం దెలిసి - పాడి యెఱింగి సమిాక్షతోఁ గృతం
బరయుచు జీవనంతతుల - నావలి లోకము చేర్చువాఁడు గా
కెఱుచికి దీనిఁబోలెఁ బసి- యెద్దునఁ జంపెడు కాలుఁడుండునే?

తే॥ పెక్కుప్రాణులఁదనపొట్టఁ - బెట్టుకొనెడి, దుర్గుణముకంటెఁబెడుగేది - దొరయఁగలదు
జడగలది మీసలేనిది - మడఁతి యనుచు, దీనిఁ దలఁచుట యనివేక - మే నిజంబు.

ఉ॥ న్యూనత నాశముం గనని - యుద్ధృత ధర్మము నెప్పినాఁడ నే
దీని పయిం జలంబుగొని - తీరుగఁ జెప్పెడివాఁడఁగాను నీ
మానసమందు జాలిపని - మానుము చక్కటికాదు రక్కసిన్
మానిని నాక యింకఁ బరి - మార్పుము యంచు మునీశ్వరుం డనన్.

చ॥ మునివచనంబు విన్న రఘు. ముఖ్యుఁడు వాకొను సత్యరూప! మీ
మనమున సందియంబు లీక - మానుఁడు ధర్మ విరుద్ధ కృత్యమై
నను తగఁజేయ నాజ్ఞ యిడ - నర్మిలి మీ నుడి వేదమంచు మే
ల్మిని పొనరించుచేకద చ - లింపని ధర్మపథంబు మాకగున్.

ఉ॥ భామిని రూపుఁదాల్చి దవ - వహ్నిని పోలిన తాటకాఖ్య గం
గా మధురాంబు పానస జ - గంబగు కోసలదేశమేలు రాట్
సోమని పుత్త్రీయత్నము క - డుఁ మదిఁగైకొని కిక్కఁ గన్నులఁ
బ్రేమమిడి దూఁకు మంటలును - రాఁజఁగ రూలము ద్రిప్పివైచినఁ. ౩౯ ౧

ఉ॥ క్రొత్త యముండనం దగిన ♦ మొమ్మ మనం బెరియంగ వైవఁగా
నెత్తిన రూల నామక ల ♦ యూగ్ని కడంక మునీంద్రు నాజ్ఞచే
బిత్తము నిశ్చలత్వముఁ ♦ జెందఁగ నిల్చిన రామచంద్రుపై
కెత్తున నిండు చంద్రుపయి ♦ కేగెడు రాహువు పోల్కి నేగఁగన్. ౩౯ ౨

చ॥ ఇరుకులపిరుఁ డా యదస - నే శరమెత్తుట కూర్చుటల్ శరా
సనమున నారి లాగుటయుఁ - జయ్యనఁగాంచి వారులేరు కా
లుని కడనుండి లాగికొని - లోఁగక తాటక యేసిపట్టి ము
మ్మొనలు గలట్టి వాలు పలు - ముక్కలఁ జూచిరి నేలపైఁ బడన్. ౩౯ ౩

తే॥ ఇరులు మొగులును గలరంగు♦పరఁగు పడఁతి,యొక్క పలువఁ డుం సంతలో- నుదధినిండఁ
జేయు పెనురాలవాన వ.ర్షించె నదియు, రామ కోదండముక్త వ.ర్షమున నడఁగె. ౩౯ ౪

శా॥ సీలాంభోదనిభుండు రాముఁడు వడి - న్నిర్ణిద్రోగ్ర శా
ఖాలాపంబును బోలు శాతశర మే - యఁగ వజ్రశైలాంతర
స్థూల ప్రస్తరరీతి నొప్పు చెలి వ - క్షోదేశముం జొచ్చి నెఁ
హేలాలీలను డుల్గు మూఁకలకు జ్ఞా - నేంద్రోపదేశక్రియన్. ౩౯ ౫

చ॥ కనక నగేంద్ర ధీరుడగు - కార్ముకపాణి నిశాతసాయకం
బునఁ బడి తాటకాఖ్య భువి - బ్రుంగుట దోఁచె యుగాంతకాల సం
జనిత మరుత్తులఁ దెసర - జంతు లయంబుగ నాకసంబు ప్ర
మ్మిన పెనుమేఘముల్ విడుగు - నించులలోఁ బగిఁ బడ్డకైవడిన్. ౩౯ ౬

సీ॥ దుమ్మునిండిన లవన్వ - నమెల్లర క్ప్రప, వాహమ్ము లతిశయిం . పఁగఁ బడిన
మెఱుపులకైవడి - మెఱుఁ గిడి కోఁటలుఁ, బోట నోరుఁ గల - తాటకాఖ్య
భువనవిజయుఁడయి . పొలుపొందు రాఘవే, శ్వరునకు మొదటి ది - శ్శకున మగుచు
నా దినంబున భూమి-పైఁ దొగిపడ్డ పగ, పైన జయధ్వజ . మసఁగ నొప్పె

తే॥ అడవి మార్పడి కడలియా - నట్లురమున, శరముగాఁడి దూసిన త్రోవ - జాతి నల్ల
సంజనెఱ్ఱనౌ మిన్నూత - జాతి యవనిఁ, బడినదియుఁ బోలె వసమెల్లఁ-బర్వెనపుడు.

సీ॥ కలికి క్రొవ్వారిదమ్మి - గద్దెనెక్కిన వానిఁ, బోలు కౌశికునాజ్ఞఁ - బూని నడపు
రత్నకాంచన భూమి - రాముని కన్నెక, య్యమున సాయుధహస్తు - లైన దనుజ

కులమువారల యసుఱుల నాస భయపడి, సిగ్గిలి మతి యాస - చిగురులెత్త
బ్రమయుచు నుండిన- జముఁడును నాఁడొక, మాత్ర చొక్కపు రుచి -మరఁగినాఁడు

తే॥ మా నివాసంబులు మఱల - మాకుఁదక్కె , క్రతుప్రసీకగు దివ్యాస్త్ర - హతు లితని
కిమ్మనుచు మునిత్రోచి - యించి సురలు, దండి గురిసిరి విరులు కో - దండిపైని.

ఘ. యాగపటలము. (౫౯)

ఉ॥ తీరిగు దేవతల్ సలిగి - దేవత లేగఁగఁ బుష్పవృష్టిచే
మీఱి ప్రశాంతమైఁ మరు - మేదిని దాఁటుచు లేమి మందనం
బేరు వహించు*దాసగుణ - నీరు సమోహ మహార్థయుక్త వా
గ్ధారకు దీటుగల్గు విశి - ఖంబు లొసంగెను వారికిన్ 3౯౯

ఉ॥ శాంతుఁడు జ్ఞాని కౌశికుఁడు - సన్మతినిచ్చిన దివ్యబాణముల్
సంతత శుద్ధ మానసుఁడు - చక్కటిఁజేసిన సత్కృతంబు జ
న్మాంతరమందు దోసి తన - యంతట వానిని చేరుసట్లు సు
స్వాంతుని రాఘవుంగదిసెఁ - జయ్యన వేడ్కమదించి పైకొనన్. ౪౦౦

శా॥ వీరాగ్రేసర! నిన్ను చేరితిమి నీ - వీడంగలే మెప్పుడున్
గారామార విధించు కార్యములు చ - క్కంజేసి నీయొద్దకే
చేరన్ వచ్చెదు నిదు తమ్ముని క్రియన్ - జేయంగ నూలూఁదు మం
చారం బల్కి మహాస్త్రసంతతుల శ్యా-మాంగుండు నెమ్మిం గొనెన్. ౪౦౧

తే॥ అంతరెండామడలు వార - లరుగ నచట, గొప్పశోభంబు వినబడ - గురు గుణుండు
రాముఁడిది యేమి యనఁగఁ గ-ర్మములు నీఁగఁ, దప మొనర్చిన మునిపల్లు-దానిగూర్చి

తే॥ మానసమునఁ బాడమి సర-యూనది యన, నొప్పి నిర్జరమునితుల - నొందు దానఁ
గలియు గోమతి రవమని-పలికి యవలఁ, బడచి భవహారియగు నొక -నదిని చేర. ౪౦౩

—:కౌశికీసది వృత్తాంతము:—

సీ॥ దేవతాస్తుత్యమై - తేలివొందు నొడి, వృత్తమేమని రఘు - పిరుఁ డడుగఁగ
గౌశికుం డిట్లనుఁ -గమలగర్భుఁడు తొల్లి, పొందిన గౌరవం - బును జయంబు
గొనిన రారాజగు-కుశుఁడు స్వపత్నియం, దమరంగ నుల్వురు - కొమరులఁగనె
వారు కుశాంబుఁడు - ప్రథితుఁడౌ కుశనాభుఁ, డా ధూర్తజుఁడు వసు - వనెడువారు

తే॥ అందుకౌశాంబియందుకు-శాంబుఁడుండె,నమరెఁగుశనాభుఁడుమహోద-యంబునందు
అలరె నాధూర్తజుండు ధ - ర్మాటనిగి, రివ్రజంబున వసువు కో - రికను నిలిచె

సీ॥ ఆ భూపతులఁ గుశ - నాభునకుంగల్గి, రలరెడు లలితవా - క్కులు ప్రవాళ
సుందరాధరములు - పొందిన సద్గుణ, వతులు నూర్గురు ప్రియ - సుతులువారు

---

* తిరువెల్లైయ్ నల్లూరి శ్రీజయప్ప వాక్యములను పోలిన యాస్త్రములను- అని మూలము.

గోముగా వర్ధిల్ల - కొమరు ప్రాయమునొంది, యొకనాఁడు విహరించు - నక్తంచరతను చెలులతోడ వనంబుఁ - జేరి క్రీడింప వా, యుపు వారిఁగని మోహా - మొంది కుంది

తే॥ మావి పిండె బోల్కన్నుల - మగువలారా!, మరుని గడుసుపడిన నంటి ♦ మార్గణంబు మదిని గాఁడి నొప్పించె నే♦మఱుఁగు చుంటిఁ, బెండ్లి యూడుఁడి మిమ్ము నే♦వేఁడుచుంటి

సీ॥ అని వేఁడఁగా వార ♦ లా సమీరణుఁగాంచి, మాతండ్రి వేఁడుము ♦ మమ్ముతాను దానపూర్వకముగా ♦ వయచేసెనేని సీ, కోరిక యప్పుడొందుఁ ♦ బొర మనఁగ గంధవహుండంతఁ ♦ గడఁకతో వారి పీఁ, పుల గూను గానించి ♦ పోవుటయును కర కంకణ స్ఫుట ♦ కాంతులాలయ సడ, వఁగలేక వారలు ♦ పడుచులేచి

తే॥ తండ్రికడకేగి యమృతంబుఁ ♦ దన్ననట్టి, గొనబు పలుకులతో నోరు♦కొతుకువడఁగఁ బోలఁజెప్పఁగ నోదార్చి ♦ చూళి కొడుకు, బ్రహ్మదత్తున కతఁడు వా♦రల నొసంగె.

మ॥ చెలులక్ వేదిక బ్రహ్మదత్తుఁ డెలమిం ♦ జేపట్ట నక్కన్నెకల్ లలితాకారము చాల్చి రాతని తపో ♦ లాభప్రభావంబునఁ జెలఁగఁగ నూనుఁడు లేమికిన్న నృపుఁడెదం ♦ జింతించి పుత్రేష్టి మా నులచే వేల్వఁగ నందు గాధి కలిగెఁ ♦ బ్రోద్యత్తురంగాళితోఁ. ౪౦౭

చ॥ సలువుగ రాజ్యమెల్లఁ గుశ ♦ నాభుఁడు గాధికి నప్పగించి య క్కులనిధి నాకలోకమున ♦ కుం జన గాధి మహోదయంబు స ద్బలయుతుఁడై ప్రపాలన ము ♦ దారమతిఁ జరుపంగ గాధికిం గలిగితి మంతఁ గౌశికియు ♦ గాదిల పుత్త్రుఁడు నేఁ గ్రమంబునఁ. ౪౦౮

తే॥ అవలమాతగడ్డి భృగుపుత్త్రుఁ ♦ డైన ఋచికు, నకుఁ బొసంగఁగ గుమారిఁగా ♦ శికినొసంగఁ గొన్నియేండ్లు త్రివర్గముం ♦ గోరి తెనిసి, లెమముచే సత్యలోకం ♦ బండు చేరె. ౪౦౯

చ॥ పతి గగనంబు త్రోవ నడు ♦ వఁ దెరహంబు సహింపలేక త త్పతి సదిరూపుగొంచు భుని ♦ దారిని వెన్దపులంగఁ గాంచి త త్పతి ఋచికుండు భూ జనుల ♦ బాధలఁ దోలుచునుండు మాపగా కృతిఁగొని యంచు నాజ్ఞ యిడి ♦ యేఁగె విరించిపదంబు చేరఁగన్. ౪౧౦

ఉ॥ సోదరి నిమ్ము గాకృతి వ ♦ సుంధరయండె వసించె నంచు నా త్యాదర మొప్పఁ గౌశిక మ ♦ హామని పల్కఁగ విస్మయంబు స మ్మోదము సెంది రాఘవులు ♦ ముచ్చటఁ గొంత పథంబుపోయి యం భోదముఁ గ్రమ్మియుండు వన ♦ ముం గని యెవ్వరి దంచు వారన. ౪౧౧

వామనచరిత్రము.

సీ॥ మాని యిల్లను భుని ♦ లోన మానినులకుఁ, బతికంటె గొప్ప దై ♦ వంబు లేద యనెడు పతివ్రత ♦ మనసుఁబోలి, శుద్ధ విషయమిది ♦ శ్రద్ధవినుము

వేద సంతతికిని ♦ విబుధుల బుద్ధికి దక్కి-నవారి కం ♦ దకయె యుండుఁ
గమల నాభుఁడు కొంత ♦ కాలంబు దుమ్మ-ర, లప మొసరించిన ♦ తా నమిద్ది

తే॥ అమరులునుభూజనములుబం♦ధములనీఁగ, వాని శ్రీనామమే నోటఁ♦బలుకుచుండ్రు
వాని కపటనాటక మెన్న ♦ వశముగాదు, అలని నుతియించు ఫలము శ♦క్యంబె తెలియ.

తే॥ కడకఁ దపియించె నూఱు యు ♦ గంబు లిచట, నాదినంబుల భూగోళ♦మమరు దంత
ములనుగల పోత్రిఁబోలిన ♦ బలియుఁడైన, బలి వశము చేసికొనియె ది♦వంబు భువము

తే॥ శంక యొక్కింత మదిలేక ♦ జరగు చాత, యురు తపశ్శాలి సురలకు ♦ సరిది యైన
సుఖము నెఱవేర్పఁబూని స♦మస్త భూమి, నేల వేలుపులకు నీ♦య ♦ నిశ్చయించె.౪౧౪

తే॥ జరుగుచున్నది యెఱిఁగి ని♦ర్జరులు హరిని, గలిసికే ల్మొడ్చి ప్రార్థించి♦బలి యొనర్చు
కొడిమెలం దొలఁగించి చే♦కూర్పు సుఖము, శాంతి యసనతఁడటుచేయ♦సమ్మతించె.

ఉ॥ శ్యామల వర్ణుఁడున్ మహిత - సాత్త్వికుఁడైన పరమేశుఁ డంతఁ ద
త్త్వామలవేది మూఁడు సమ - యంబుల చర్య లెఱుంగువాఁడు దై
త్యామర తాత కశ్యపున - కర్మిలి పుత్త్రికుఁడై జనించి తా
వామనుఁ డయ్యె నింద్ర పద - వటబీజము న్యాయ మొప్పఁగన్.౪౧౬

సీ॥ ఒప్పారుచేష్టలు - ముప్పురి జంధెంబు, మొలయుదు మూంజయు - గలుగువాఁడు
వేదముల్ విన్నప్ప - నిధిఁ బల్కు నాల్క-యుఁ, గరముఁ దగ్గియుఁ - గలుగువాఁడు
జ్ఞానులకే యెఱుఁ - గం దగ్గ లసపు చి, ద్రూపాభిధాన నొ - రూపుదాల్చి
యరుదెంచు వామను - నాగమనంబును, త్రిభువన జేతయు - ధీరుఁడు బలి

తే॥ యెఱిఁగి యచ్చెరువంది ము-న్నెదురువచ్చి, కొంచుఁ బోయు పూజించి సద్గుణగరిష్ఠ!
నిన్ను బో ల్వి ప్రలును లేరు - నిన్ను బోలు, ధన్యులును భూ లేరని - తనియఁ బలికె.

తే॥ అంత సమిత వివేకియై - యఖరు గుజ్జు, రూపుచకులు కోరుకం కు న - త్యధిక మొసఁగు
దీర్ఘభుజ! నీకడకు నేఁగు - దెంచునట్టి, వారి భాగ్యమిక్కుడు; రాని - వారు కారు.

తే॥ అనుచు పలికియింప నలరి యా-దనుజరాజు, వలసినది యేది తెలియఁగఁ-బలుకుఁడనిన
నెనరు కలదేని ముయ్యడ్డు - నేల వలయు, ననిసయంతి నిచ్చితి నని - యనుట తోడ

చ॥ కవి కొడుకు కిట్లు పల్కి-నిది ♦ కైతవవేషము నమ్మఁబోకు దా
నవ కుల చంద్ర! భూసురుఁడు - నల్లని మేఘముఁ బోలు నొక్క మా
నవుఁడని గుజ్జురూపని యఁ - నం జన దెల్ల యజాండ గోళముల్
తవిలి యొకప్డు తుందమున - దాల్చిన యాతఁ డెఱుంగుమా యనన్. ౪౨౦

తరల॥ దనుజదేశిక! మత్కరంబది - తద్దయుం బయిఁ గ్రాలఁగాఁ
దనకు నొప్పనిరీతి మిక్కి-లి ♦ తాఁటి యుండున దెన్నఁగా

నెన యెఱుంగని నీలవర్ణుని ♦ యిందిరేశుని శ్రీకరం
బనఁగ నాకీక నంతకంఁటె మ - హాత్మ! మేలెది చూడుమా! ర౪౧

తే॥ వలయువారలు వలవని - వారటంచుఁ, గనక నిర్ణయించిన యీవి-ఘనుల కొసఁగఁ
దగినదని ధర్మ తత్త్వవే - త్తలు వచింతు, రితనికి నమానుఁ లభికు లెం - దేని గలరె?

ఉ॥ ఒత్తుగ మేన వెల్లఁదన - మొందిన వాఁడవు గాన నంటి వి
ట్లుత్తములైన దాతలకు - నొప్పుగ నీయఁగరాని వంచునే
పొ తమునందు గల్గు నెవి! ♦ బొందిని తీయని ప్రాణమైనఁ దా
నెత్తిడి వేఁడు లెగ్గు మఱి - యిచ్చుట లగ్గు తలంచి చూడుమా! ర౪౩

ఉ॥ చచ్చినవాఁ లోకమునఁ - జచ్చిన వారలుకారు ప్రాణముల్
నొచ్చి సగంబు చచ్చి కయి - నూర్చ్కొనఁ జాఁచుచు వేఁడువారలే
చచ్చినవారు నిక్క-ముగఁ - జచ్చినవారలు లేచిరారు పై
నిచ్చినవారు గాక యిల - నెవ్వరు సుస్థిరులో వచింపుమా. ర౪౪

ఉ॥ పెచ్చు నిరాపనిందలను ♦ పెంచెడువారలు కారు శాత్రవుల్
ఇచ్చెడు వారిఁజేరి తగ ♦ నీయకుఁడీ యను వారె శాత్రవుల్
నిచ్చలునట్టిరే తమకె ♦ నిక్క-ము చేఁగొనరించు కొన్న వా
రిచ్చుట మాపుకంటె మఱి ♦ హెచ్చుగు పాపములేదు ధారణిక్. ర౪౫

తే॥ పెద్దల వాక్యముం దలఁచి ♦ పెచ్చుగ ద్రవ్యము చేత నుండఁగా
నెద్దడి నొచ్చువారలకు ♦ నిచ్చి యశంబు గడించి ధర్మముం
దద్దయు నాచరించి భవ ♦ ధన్యతఁగాంచెడు వారిఁ జేరి పే
రొద్దిక లోభముఁ విడకుఁ ♦ డో యను మత్కులె దొడ్డశాత్రవుల్ ర౪౬

తే॥ సయము లేని యాచార్య! దా♦నమును చెఱుచు, కృపణ! యొక్కరొకరికె త్తి♦యిచ్చుచుండ
భంగపఱుచుట దగునె? నీ♦బంధు సమితి, కూడు గుడ్డియులేక య♦ల్లాడుఁగాక! ర౪౭

తే॥ అని పలికి మంత్రిదుర్గుణుఁ♦డనుచు నెంచి, యాతనిని లెక్క-గొనక మూఁడడుగులిలను
నీవె కొలుచుకొమ్మని చెప్పి ♦ నీటిధార, బలి త్రివిక్రము చిన్ని చే ♦ తులను విడిచె.

చ॥ విమల సరో జలంబు బలి ♦ వీడిన ధార భరాన చిన్నిహ
స్తములను పడ్డమాత్రఁ దలి ♦ దండ్రులె వ్వ్వఁగదగ్గ గుజ్జు త
స్నమరఁగఁ జూచువారలు భ ♦ యంబును విస్మయముఁ భజింప ను
త్తములకుఁ బ్రేమతో నొసఁగు ♦ దాన ఫలంబు విధాన వర్ధిలెఁ. ర౪౯

ఉ॥ ఊనిన పాదమొండు వీపు ♦ లోర్విని నిఁడుచుఁ బిన్నదిద్దియం
చే నిజ మవ్వలం గడచి ♦ యేగదు; మిన్ను సమస్త మొక్క టఁ

బూని యడంచి స్వర్గ పద ♦ ముం గొని దానిని దాఁటి యువ్వలఁ
మానిత రీతి నేగుటలు ♦ మానెను సుంతయుఁ జోటు లేమిచేఁ. ౪౩౦

ఉ॥ గొండు పదమ్ములఁ నెలువ ♦ రించి నసు స్త జగమ్ముఁ గొల్చి బ్ర
హ్మాండముసందు మూఁడవ ప ♦ దాశ్రయ మెచ్చట లేమి దానికిఁ
నిండు ప్రియంబు గల్గు బలి ♦ నత్తియె తావలమయ్యె వింశ కో
దండ ధరాగ్రణీ! ప్రథిత ♦ దైత్యవిరోధియుఁ బిన్న వాఁడెకా! ౪౩౧

ఉ॥ నల్లనిసామి యింద్రునకు ♦ నల్వగుఁ గా కని యీ జగ త్త్రయిఁ
జల్లఁగ నేటి దోలుబడి ♦ నల్ప నొసంగి జగంబుఁగొల్చి రా
జిల్లి ప్రమించు పాదములు ♦ చేత రమాసతి తాఁకు రక్తిమఁ
జెల్లు మహా గభీరిమము ♦ చెందిన పాల్కడలిఁ బరుండెఁ దాఁ. ౪౩౨

చ॥ అరుదగు కర్మపాశి మొద ♦ లంట నశింపఁగఁజేయు రామ! యీ
పరమ పవిత్రమీ వనము ♦ బాధ రతిం గను వారు జన్మ దుఃఖ రహితులై చెలంగుదురు ♦ కాంచుమ వేద వచోనయుక్తి నా
కిరవుగ నూగిముం జలుప ♦ నిద్దియె యిమ్ము మహోండు లేదిఁకఁ ♦ ౪౩౩

శా॥ ప్రారంభించెద జన్న నివ్వనమునఁ ♦ రండంచు సిద్ధాశ్రమం
భారం జేరుచు విష్ణుముల్ దొలఁచి తి ♦ ద్యజ్ఞంబుఁ గాపాడఁగా
మారాకారుల రామలక్ష్మణులఁ బ్రే ♦ మ న్నిల్పి యజ్ఞీయ సం
భారంబుల్ సమకూర్చి కొంచుఁ దొడఁగెఁ ♦ మహాసంద్రుఁ డుద్యుక్తిమై

యాగరక్షణము.

అ॥ మన్ను మిన్నుఁగాచు ♦ మన్నీని కొమరులు, నన్ను వారిఁగూర్చి ♦ యెన్నఁజేయ
నరిదియైన వేల్మి ♦ నాఱు నాళ్లరసిరి, గన్నుగాచు తెప్ప ♦ కరణిఁ గాచి. ౪౩౪

తే॥ తిరుగుచున్న నగంబుల ♦ తెఱఁగుఁ దెలుపు, రాఘవులలోనఁ బెద్ద, న ♦ ర్వజ్ఞుఁడైన
గాధిజుం గాంచి యావిష్ణు ♦ కారులైన, యసుర లెప్పు డిటకు వత్తు ♦ రనుచు నడిగె.

తే॥ మానియై జటి మాతాడఁ ♦ బూనఁడయ్యె, వీరవరుఁడు రాముఁడు మ్రొక్కి ♦ వినతితోడ
వెనుదిరిగి మిన్ను చూడంగఁ ♦ బిడుగు మ్రోఁత, బిడియపడ నవచ్చెను ♦ వికటరవము.

తే॥ గుప్పిరేసిరి విసరిరి ♦ నిప్పునీరు, గురిసి రద్రులఁబెకలించి ♦ దొరలవైచి
రఱచి రదలించి తిట్టిరి ♦ మొఱకులపుడు, పరశువులవైచి మాయలు ♦ పఱపినారు.

తే॥ ఏచి కోపించి యేయఁగా ♦ నెఱచి కఱచు, కొనినయాయుధములు కాదొ ♦ నుభ్భుగురియు
కరణి వనమెల్ల విరియ రా - కాసు లంతఁ, గడలి మింటిఁగప్పి ననఁగఁ - గ్రమ్మినారు.

చ॥ మొలసెడి కత్తులుం గదలు - మిక్కిలి వైచుచుఁ బెక్కువాద్యముల్
మొరయఁగఁ జేయుచుక్ బిడుగు - మొత్తములంబలెఁ గంటగింపుగా
నఱచుచు దైత్యులేచుట యు - గాంతముతోఁ మహిం ముంచ నెంచి మి
న్నొరసి పగిల్చి కొంచుఁ దగు - నుద్ధతివచ్చు మొగుళ్లు నాఁ దగెన్. ౪౪ం

ఉ॥ కోటుల జంటలొప్పు మిడి - గ్రుడ్లను ద్రిప్పుచు రక్తరోమముల్
మీఱి వెలుంగ నెడాదు బిగి - మేకొన నిప్పులు గ్రక్కఁజూచుచుక్
బాఱుచు వచ్చువారు ముని - వంద్యుఁడు పల్కిన వారె యంచు నా
మోఱుకులక్ రఘూత్తముఁడు - మున్నొని తమ్మున కొందఁ జూపఁగన్.

ఉ॥ కాంచిన లక్ష్మణుండు కడ - కన్నుల నిప్పులు రాల మింట ని
గ్రాంచిత రీతిఁజూచి తన - హస్తశరాసముఁ గాంచి రాఘవా!
మించిన క్రూరరాక్షసుల - మేనుల కండలు తుండ్లు గండ్లు గా
నించఁగఁ గొండలై పడుట - నిక్కము చూచెదుగాక యియ్యెడన్. ౪౪౩

తే॥ అనుడు నీలులఁ బట్టిన - యసురవరులు, వైచు రక్తమాంసమ్ములు - పడఁగనీక
కాండముల నేసి వైకప్పు -గప్పివైచె, నిండుగా రాముఁడా హోమ - కుండమునకు.

ఉ॥ హాలహాలంబు పొంగి జగ - మంతట మూఁగ రోగునంతలోఁ
జాల వడంకి నిర్జరులు - చంద్రధరున్ శరణంబు నొందు నా
భోలిక మానులెల్ల భయ - ముం గొని సద్గుణధామ! జేరి యో
నీలశరీర! యెట్టులును - నీవె శరణ్యము వేఱు లేదనన్. ౪౪౪

చ॥ మదిని కలంక మొందకుఁడు - మానిజనోత్తములార! యిట్లె యి
య్యది లోలఁగింతు నంచభయ - హస్త మొసంగి గుణంబు కర్ణముక్
గదియఁగ లాగి రక్తమయ - కంధిగ భూమి నొనర్చి వీరతన్
గుదులుగఁ గూర్చి రాఘవుఁడు ♦ కూల్చె నిశాచర మూర్ధ శైలముల్. ౪౪౫

తే॥ కమలనేత్రుం దివ్యాస్త్రంబు - కఱకు రౌడిమ, రాలు తాటకగన్న పు♦ త్త్రీకులలోన
నొకని సంభోధిలోవైచె - నొకనిఁబట్టి, విందుగాఁగ గాలాంతకు - వీటికనిపె. ౪౪౬

మ॥ వనమాలా ధరుఁడైన రాముఁడు వడిన్ - బాణావలిన్ దక్కియ
న్న నరాశి ప్రకరంబుపై విడువ నా - నారాచముల్ మిన్నుగ
ప్పినఁ గాకుత్థ్సులు వీగ్గు కొండలపయిన్ - వేయెక్కి చంపం గలా
రని చెల్లాచెదరయ్యె దైత్యబలముల్ - ప్రాణంబులం గాచుకోన్. ౪౪౭

తే॥ విడుగుల వలె బెడిదములై, విడువఁ రామాస్త్రావితతి - వెన్నంటంగా
మిడియుచు మొండెము లాడెను, గడుఁగొని గ్రద్దలు పిశాచ ♦ గణము నుతించెన్.

ఉ॥ ప్రబ్బిన పుష్పవృష్టియట - ప్రగ్గల పందిరిఁ జీల్చు కొంచు బ
ల్గొబ్బున రాలె నంబునిధి - ఘోషణముంబలెఁ దూర్యరావముల్
మబ్బులు ప్రోఁగిడఁ బొకబల - మర్దన ముఖ్యులు గుంపుగూడి వే
రుబ్బున వచ్చి రామునకు - నున్నతి నిచ్చిరి మేటి దీవనల్. ౮౪౯

చ॥ పరమ పునీతులైన ముని ♦ వర్యులు గంధ సుమాక్షతంబులన్
శిరములఁ జిల్లి దీవనలు ♦ చేసిరి తద్వన వృక్షజాలముల్
విరులను రాల్చె మూని జన ♦ వీరుఁడు కౌశికుఁ డంత యజ్ఞమున్
గురుతర శాస్త్రపద్ధతిని ♦ గోరిక దీర ముగించి యిట్లనున్. ౮౫౦

చ॥ అఖిల జగంబులన్ మొదట ♦ నాదర మొప్ప సృజించి పిమ్మటన్
నిఖిలము కడ్పులోపలనె ♦ నించుచుఁ బెంచెడు నీవు పూని యీ
సుఖమును గాచు కొచ్చుగునె? ♦ మన్ననతో నిటకేగు దేర నా
సుఖతర భాగధేయ మది ♦ చొక్కము గొప్పది యంచు నెంచితిన్. ౮౫౧

చ॥ అసవుడుఁ బుష్పముల్ ఫలము ♦ లందము గూర్పఁగ వృద్ధిఁ బొందు వృ
క్ష నికరముల్ చెలంగి కడుఁ ♦ జల్లనయై వరబుద్ధి మహా
మునులను గూడియున్న గుణ ♦ పూర్ణుఁడు రాముఁడు మాని కౌశికుం
గని యిఁకఁ జేయఁగాఁ దగిన ♦ కర్జము మాకెది చెల్పుఁడీ యనన్. ౮౫౨

ఉ॥ నే నరుదన్నచే యయిన ♦ నీకరుఁడైన దియొండు భూమి లే
దైనను గొన్నియున్న యవి ♦ యావలఁ జూతము నీటియోర్వ మా
గానిదెగు చూడ నెల్లెడలఁ ♦ గ్రమ్మిన యమ్మిథిలా పురావనీ
జాని యజించువాఁ డతని ♦ జన్నము చూతము రండు లెండనన్. ౮౫౩

౯. అహల్యా పటలము. (౮౬)

సీ॥ మంచి దనఁగ వార ♦ లంచిత గతి మువ్వ, రును మిథిలాపురి ♦ శ్రోవఁ జనుచు
సమల రత్నశ్రేణి ♦ యసురు చందనము గం, దంబొప్పు పులిన త ♦ లంబు లనెడి
వక్షోజములును లేఁ ♦ బ్రబ్బలి తీఁగలన్, మధ్యంబు నూత్న ♦ మ్రతాన
మనుమేఖలయు గాన ♦ బగునల్ల యిసుకయన్, గొమ్మిడి శైలంబుఁ ♦ బమ్మివచ్చు

తే॥ కాల్వలను గజ్జెల రొదలు ♦ గలుగు కాళ్ళు, చెలఁగి చెలువంబుచేత న ♦ చ్చెరువు గొలుపు
శోణనదియను తెఱవను ♦ చూచివారు, మేరమీఱిన రహి దరిఁ ♦ జేరినారు; ౮౫౪

సీ॥ అంత భాస్కరుఁ డుద ♦ యాన నిచ్చిన చల్లఁ, దనము జగతి కిచ్చు ♦ తలపు గలిగి
జీవులఁ దపియింపఁ ♦ జేసెడి తనమేని, వేడిమి తగ్గించు ♦ వాఁడపోలె
నరుణుని నయనంబు ♦ లరుగుట కంజెను, ముందంజ వైచుచుఁ ♦ బోవు వారులఁ
గట్టిన యొంటి చ ♦ క్రపుఁ ధేరితో నేగి, పడమటి కడలిలోఁ ♦ బల మునింగె.

తే॥ జల్లనగు నీటిపట్టుల ♦ జలజగృహము, దళములను తలుపులు మూయఁ♦దలరి గండుఁ
దేంట్లు పెంట్లతోఁగూడి యే ♦ తేర ననువు, వెలయు నొక శారి నవముఁ♦విడిసినారు

ఇంద్రునకు పుర్వాస శాపము

తే॥ ఈ వనం బేరిదని రాముఁ ♦డెలమి నడుగఁ, గడఁగి గురు తపోఁబల దగ్ధ♦కర్ముఁడనియె
మున్ను దితియను కళ్యపు ♦ ముదిత యుచటఁ, దన కుమారులకై కుంది♦ తపమొనర్చె

శా॥ ఈ లోకంబుల కావలన్ వెలసి మ ♦ న్మంపారఁగా నేలు మా
లోలుం డున్నెడఁ జేరి సన్నియతిమై ♦ లోటాటి విద్యాధర
స్త్రీలం దోర్తు భజింపఁగా నలరుచున్ ♦ శ్రీలత్ప్ర భోత్కటమై
రోలంబ ధ్వని యొప్పు పుష్పసరమా ♦ ప్రోనుంగులి కిచ్చెఁ రహిన్. ౪౫౭

ఉ॥ ఆ సుమమాల వేణియకు ♦ నాపటఁ జుట్టి నిరించి లోకమున్
డాసినఁ గాంచి కచ్చెదుట ♦ డయ్యని కన్కఁడు దావలంబు సు
ర్వాసుఁడు లక్ష్మి సన్నిధిని ♦ శ్రౌవ్యసుగీతము లాలపించు నం
చా నకి కఁజలిం జలిపి ♦ హర్షముతో నినుతింప నామెయిన్. ౪౫౮

ఉ॥ లోకములన్ సృజించి కృప ♦ లోఁ గొని కాచుచు వెల్వరించు నా
శ్రీకరు వక్షమందుగ న ♦ సించి సమస్తముఁ గాంచు తల్లి యా
స్తోక ముదంబునన్ జడను ♦ చుట్టిన మాలిక నా లతాంగి వే
కై కొనుమంచు నాతనికి ♦ గారవ మార నొసంగి నంతటన్. ౪౫౯

ఉ॥ వేడుక లోకమాత తన ♦ వేణిని దాల్చిన మాలఁగాంచి నా
పోడిమి దొడ్డదంచుఁ గొని ♦ మోదముచే గరుపాటు నేనితో
బోడ జటన్ ధరించి భవ ♦ ముల్ సొనుఁగొంది విముక్తిగాంచు మే
ల్దాడ యిదంచు వేడ్క మెయి ♦ స్వర్గపురంబును డాయఁబోవుచో. ౪౬౦

సీ॥ రజతమయంబయి ♦ రాజిల్లు సుందర, నగముపై గురియు కా ♦ ర్మ్మగులు వెలసి
చెందామరలు వేయి ♦ చెలువుగా నికసింప, నెల్లని వెలుఁగుల ♦ నెనయు నినుని
కాంతి నొందినరీతిఁ ♦ గ్రాలుచుఁ బొలుపారు, తనువుతో నై రావ ♦ తంబు నెక్కి
చెలుకు రుచినినేని ♦ చేదుగా నొనరించు, లలితవాక్కులుగల ♦ లలనలైన

తే॥ రంభ మేనక మున్నగు ♦ కుంభకుచలు, చిత్తజుని శరావళుల వ ♦ ర్షించు తూణ
ముల నెనయు పదకినల నూ♦పురములులియ,నాడుచును పాడుచును మ్రోల♦నరుగుచుండ

సీ॥ బలు నీలగిరి కిరు ♦ వలఁకుల నిలసిల్లు, జ్యోత్స్నలనా నొప్పారు ♦ నురటు శాలయ
జాబిల్లి దిగివచ్చి ♦ జానొందె ననఁజెల్లు, భవ ఖాతపత్త్రంబు ♦ తనరుచుండ

పటహకాహళ శంఖ ♦ పణవాది రవములు, తఱచయి వంది గీ ♦ తముల ముంప
వేద చతుష్టయ ♦ నాద ముప్పొంగెడి, యంబుధి ఘోషంబు ♦ ననుకరింప.

తే॥ జగములను క్రమింగ వచ్చెడు♦పగిదిఁదోఁచు,నుత్సవ ప్రాభవముఁగాంచి♦యుబ్బి యబ్బు
రంబు గొని తానుదెచ్చిన ♦ ప్రసవమాల, కేలఁగొని హరికీయ నుం♦కించునంత.౪౬

తే॥ దాని దోఁటితోఁ గొనుచుఁ జో♦దంతి మెడను,సగవిభేది వైచు మును పు♦న్నాగమంతఁ
దాడిఁ బోలిన కరముతో♦దాని లాగి, కాలితోఁ ద్రొక్కి పేడయగా♦ కరణి నలఁచె.

ఉ॥ మున్నె కటూగ్రకోపి తను ♦ ముందటనే యటు లౌటఁ గాంచి తాఁ
గన్నుల నిప్పుకల్ వెడలఁ ♦ గ్రక్కున సజాంఛచయంబు బూదియై
చెన్నుఁ నంచు నించ్చి పఱి ♦ చెఱ సురసంఘము సూర్య చంద్రులుం
దెన్నులు దప్పఁ గప్పఁ దమి ♦ దిక్కులఁ దల్లడ మందె లోకముల్. ౪౮

ఉ॥ ఊరుఫలంబునుండి పొగ ♦ లొక్కట లేవఁ బురారి యట్ట హా
సారవ ళిల నార్చి ఱగె, ♦ యూససమంచు బొమ ల్ముడు ల్వడఁ
బారలుగాఁగ నాలుకిలు ♦ పర్వెడి యుజ్జ్వలితాగ్నిఁ గ్రక్కు సు
ద్ధోం కర ళి నేత్రముల ♦ ఘోర బురుహూతుని గాంచి యిట్లనెన్. ౪౯

శా॥ ఓరీ క్రూర! సురాధమా! తులువ! నీ ♦ యుద్వైభవం బెంత? లో
కారాధ్యుండును లోకనాయకుఁడు లో ♦ కాధారుఁడౌ విష్ణు వ
క్షోరంగంబున నుండు లక్ష్మి జడలో ♦ నాఁపోందు నిమ్మాల నే
నారం ద్రుంచితిఁ బూర్వ జన్మ సుకృ ఫ ♦ ణ్యప్రాప్తి గర్వాంధుఁడా! ౫౦

ఉ॥ నీ యురు వైభవంబు గన ♦ నీకిది తగ్గది యంచు నేఁడు మో
దాయతబుద్ధినై యనయంగ ♦ నంత యలప్యమ్ము చేసినాఁడవే
మాయురె! నీదు వస్నిధులు ♦ మంగళ సంపద లెల్ల నంబుధిఁ
మాయును గాతఁ డుంది యిడు ♦ మల్లడు నొందుదు గాక దుర్మతీ! ౫౧

మ॥ అని దుర్వాసుఁడు శాప మిచ్చుడును రం ♦ భాద్యప్సరోవర్గముఁ
బెను లిబ్బుల్ వెలి మూపు కామగనియుఁ ♦ వేగంటి చౌదంతి స్వ
ర్వను భూజాదికముల్ సమస్తమును సం ♦ రంభంబుతోఁ జేరెఁ బో
ఘన విస్తార తరంగ ఘోష యుతమౌ ♦ గంభీర వారాన్నిధిఁ. ౫౨

మ॥ కడు కిక్కుఁ గల మౌనిశాపమున స్వ ♦ ర్గంబాది లోకంబు ల
ట్లుడికెఁ లేవడి చీడ పట్టినటులై ♦ యుగ్రత్వముం జూప న
ప్పుడు నాకౌకసు లద్రిజారమణు నం ♦ భోజాసనుం గూడి పా
ల్కడలిం జేరిరి మాధవుం గని మొఱ ♦ ల్గావింప దైన్యంబుతోఁ. ౫౩

తే॥ కమలజుండును త్రిదశులు ♦ కతిపుఁ డైన, మునివలస నైన కష్టములు ♦ విని మాకు
నీచరణము లే శరణముల్ ♦ నీరజాక్ష!, యనుచు వేఁడఁ ద్రివిక్రముఁ ♦ డనిరి నిట్లు.

క్షీ ర సా గ ర మ థ న ము.

చ॥ కలఁగక మందరంబు తగు ♦ కవ్వము వాసుకి త్రాడు నిండు జా
బిలి తరిగంబమై తనర ♦ వేఱుగ వేఱుగ దేవ దానవా
వలి యిరు ప్రక్కలన్నిలిచి ♦ పాల్కడలిక్ జిలుకుండి యోషధుల్
దళముగ వైచి వెన్నపడు ♦ దాఁకను భూనికి వీడకుండఁగన్. ౪౭౧

ఉ॥ మేమును వత్తు మచ్చటికి ♦ మీరు బరానఁ బడండి యంచు ల
క్ష్మీ మహిళా మనోహరుఁడు ♦ మేకొని పల్కఁగ సింక నెవ్వ వే
యామడ లోడి పాఱెనని ♦ యూనిన సమ్మికిఁ జేసి ముదంబు నె
మ్మోములఁ దోప వేలుపులు♦ పోయిరి పాడుచు నాడుచుఁ ర్హిన్. ౪౭౨

ఉ॥ లీలగ మందరంబుఁ బెకి ♦ లించిరి వాసుకిఁ జుట్టినారు జే
జేల ప్రసాదము న్నిలువఁ ♦ జేసిరి కంబముగా మహౌషధుల్
కేలను గెల్లగించి కడ ♦ లిం బడవై చిరి చిల్కి రంబుధిన్
నేల చలించె శేషుఁడును ♦ నెమ్మోయిఁ గుంచె సహించలేమిచే. ౪౭౩

చ॥ అరయఁగ ధర్మ హీన హృద ♦ యంబులఁ జేరని కేశవుండు మం
దరమును వీపుపైఁ దిరుగఁ ♦ ద్రాల్చి బలిష్ఠులింద్ర రూపుఁ డై
గరి నిలువంగ మోచి వెయి ♦ కేలు గడల్కొనఁ జేసి మానియుం
టరమునఁ బోయినట్టివి కి ♦ డంక ఫలింపఁగఁ జేసె నత్తఱిన్ ౪౭౪

చ॥ మఱిగిన సంపదల్ మరల ♦ మమ్ము కృపామతి నేలువానిచే
బొరకెఁ బరస్పరంబు పగ ♦ దోఁచె సురాసురకోటి కంత శ్రీ
వరుఁ డొక మోహిని రమణి ♦ వాలక మూని సురారులన్ భ్రమం
పఱుపుచు మోసపుచ్చె సుధ ♦ వారక మెక్కిరి వేల్పు లంతటన్. ౪౭౫

చ॥ పెడిదపు టాలముఁ శశిని ♦ భీమునకుఁ సురభూరుహంబులో
పెడఁగగు వస్తువుల్ శిఖరి ♦ భేదికిఁ దక్కిన సంపదల్ ప్రియం
బడర సురాళి కిచ్చి కమ ♦ లాలయ లక్ష్మిని కౌస్తుభంబు మై
వడిఁ గయిలొంచు మాధవుఁడు ♦ పైనము చేసెను వై నతేయుపై. ౪౭౬

ఉ॥ అంత దురంత చింత దితి ♦ యందుఁ దనెమ్మది లేక భర్తనే
కాంతమునందు గాంచి తన ♦ హస్తముతోఁ ముకుళించి నానుతుల్

వంతల నొంది కుంది వసి ♦ వాడి నశించిరి దేనవంచనన్
బంతముతోడ వారిఁ జెఱు ♦ పం దగు పుత్త్రుని నాకొనంగవే. ౪౬౭

చ॥ అనవుడు కశ్యపుం డను ద ♦ యామతి నీకొక సూనునిచ్చితిన్
బనిగొని భూమి కేగి వెయి ♦ వత్సరముల్ తపమాచరింపు మ
ట్లానరిచితేని నీదు వర ♦ ముత్కటరీతి ఫలించుసన్నఁ బ
త్యనుమతి నామె భూమిని మ ♦ హా తపముం బొనరించె నిష్ఠమై. ౪౬౮

చ॥ అది విని వానవుం డడలి ♦ యామెకు సేవ యొనర్ప నేగి వే
కుదిరి తదీయకార్యమునఁ ♦ గొండొక దోసము గాంచి మెల్లఁగా
నుదరము చొచ్చి యాకరువు ♦ హోయన 'మారుద' యంచు నేడు తుం
డ్లదయతఁ ద్రుంచి తున్కలకు ♦ నోల మరుత్తు లనంగఁ బేరిడెన్. ౪౬౯

తే॥ ఈ స్థలం బిట్టి దచట మ ♦ హేశ్వరునకుఁ, బార్వతికిఁ గల్గి వాయువు ♦ వలన గంగ
వలన భరియింపఁగా రాని ♦ బలియుఁడు గువాఁడు, డడరు శరవణ మది యని ♦ నుడువుచుండ

చ॥ యమ తను కాంతులఁ జెగడు - నచ్చపుఁ జీఁకటులం దొలంచి లో
కములను గాచు వేవెలుఁగు - కాంచనచేలుని నాభియందు మె
ట్లమొదట బ్రహ్మ యిప్పతిల - డంబుగఁ బుట్టిన తెమ్మిపోలె నం
దము గల తేరితో విలస - నంబుగఁ బుట్టెను నిల నిరర్ధిన్. ౪౭౦

నీ॥ పొనఁగఁ ద్రిమూర్తులఁ - బోలెఁ గాధిజ, రామలక్ష్మణాంత - రయము మీఱఁ
గదలి యెట్టని కనుల్ - గల సృష్టిభేశ్వరు, నెక్కి రింతలోఁ మంజీ - రెక్కెముగను
పడసిన శంభు క - పర్దంబునుండి నం, డిసి మురారిదంబు - చినుకు రేల
పూల నిడ్చుకొనుచుఁ - మోఁపుచు నిరుపిరుల్, వృద్ధి గాంచి తనఁ గా - వేరిఁ బోలి

తే॥ విమల జలపూర్ణమైన యా - కన్నవాఁడఁ, గాంచి దీని చరిత్ర సా - కల్యముగను
దెల్పవే యని రాముఁ డ - ర్థించిన, నిట్టులనియెఁ గౌశామిత్రుఁ - డింపు నింప. ౪౭౨

గంగావృత్తాంతము.

నీ॥ మీవంశమునఁ బుట్టి - మేదినిఁ బాలించి, తగ నయోధ్యామహా - నగరమందు
నెగడు విజయశీలుఁ - డగు సగరునకు వై, దర్భియా తల్లి కళ్ళ - త్రింబునందు
జనియించు నసమంజ - సుఁ కంశుమంతుండు, కిలగి రెండవభార్య - ఖగకులేంద్ర
సోదరి సుమతి యన్ - సుదతికి నుదయించి, రఱువది వేవుర - త్యధిక బలులు

తే॥ తండ్రి కొడుకుల కడిమికిఁ - దనిసి పూని, గొప్ప యశ్వమేధంబు బా - గొప్పఁ జేయఁ
గినిసి సుమనసుల్ దాని చి - ష్ణుకుఁ దెలుపఁ, గపిలు వెనుక యాగాశ్వంబుఁ - గట్టుకొనఁడు
తే॥ హాయమువెంటఁ బోవుచు నున్న - యంశుమంతుఁ,
డెదఁ గలఁగి యింద్రు మోసంబు - నెఱుఁగలేక

వెదకి భుని యెల్ల గాలించి - వినిగి మరలి
తాత కా సంభవము నిశ - దముగఁ జెలిపె. ౪౫౪

తే॥ అతఁడు కొడుకులతోఁజెప్పి -కుతిలపడఁగ, బొడబము చాడుపుమండి పడుచువారు
తడయ కిలయెల్లఁ దడవి పా-తాళ జగము, కానఁబడు దాఁకఁ ద్రవ్విరి-కడఁక విడక. ౪౫౫

చ॥ పొడవు వెడల్పు లోతు పరి - పూర్తిగ నామడ యొక్క-నూఱు పెం
పెడలక త్రవ్వి యీశు డెస - నేగి రసాతలమందు మానముం
దొడరి తపించు కర్దమ ను - తుం గని చెంగటఁ దేజి యుండుటఁ
మిడుఁగుఱు లుర్వఁ జూచి కడు - నిట్టిరి తిట్టిరి చుట్టి రాతనిఁ. ౪౫౬

చ॥ తఱుఁగని కిన్కతోడ ముని - పెల్లజుఁ డుగ్రతరోషణంబులఁ
జుఱచుఱఁ జూడ మున్ను శశి - జూటుని క్రోంజిఱుచవ్వచేతనే
పురములు బూదియైన క్రిదుఁ - భూప కుమారులు బూదియై ధరం
దెరలిరి వేగ లంతఁ జను - దెంచి వచించిరి చక్రవర్తికిఁ

కం॥ విని కుమిలి చింత కంపము, నిరికి పృషతి యంశుమంతుఁ - గని జన్నంబుఁ
బూనరుచుటగా? నిలుపుటయా?, యన నాతఁడుఁ జనియె యజ్ఞ-హయమును వెదకఁ.

కం॥ చని కపిలు నాశ్రమమునకుఁ, గని జనకులు బూదియైన - గతికిఁ దలరి య
మ్మౌని వేఁడ వారివృత్తము, నినిచి యతఁడు హయముఁ గొనుచు-నే పొమ్మనిచెన్.

చ॥ అమలిన లేఖ్యఁ ర్షికర! - యట్టు లకల్మషచిత్తుఁడౌ మునీ
ప్రముఖుఁడు చెల్ల మ్రొక్కి - నగ - ర ప్రభు పొత్తఁగఁ డు వారునంబుఁ దే
ర ముఖము పూర్తి చేసి యను - ర ప్రకరంబులకుఁ - హావి స్నానం
గి మనుజ శేఖరుండు ధరి - ణి ఎం పొమ్మని కిచ్చి యవ్వలఁ.

చే॥ నగర సార్వభౌము డొగి - స్వర్గముసకు, సాగరులు త్రవ్వుటంజేసి - సాగర మను
పేర ధరిత్రి మహిమతో - వెలసె నంతఁ, మంతుఁ డేలుచునుండె న - మ్మహిత తలంబు.

చ॥ అతని కులంబునందె సమ - లాయతేజ రిభగీరథుండు సం
స్తుతమతి పుట్టి రాజ్యమును - శోభిలు రీతుల నేలుచుండఁగా
గతము నసిష్ఠుఁ డాని ఒబు - నెక్క కొని కొంపలమంది మేదినీ
పతి తిలకంబు చాఁగి గురు ♦ వర్యునితో నొకమాట యిట్లనెఁ.

ను॥ వరుని చోసి తా నుండఁ - గ్రాఁగిన మాఱ్కొల్పు ప్రారబ్ధ లెల్ల రుఁ
విపులతరార్తిమై నరక - వేదన నొందుచు నున్న వారెఁ వా
రు పడిన దుర్గతుల్ తోలఁగ - రూఢ యశఃస్థితి నాకుఁదక్కఁగాఁ
గృప నొక మార్గముం దెలుపుఁ - డీ యని వేఁడిన మాని యంతటఁ.

తే॥ ధరణివర! వార లొక్క- స ♦ ద్గతిని పొంద, నీవు కమలాననుని గూర్చి-నిష్ఠ మెయిని
గొప్ప తపము కావింపు చే - కుఱు ఫలంబు, చింత వలదని యకలంక -శీలుఁ డనియె.

తే॥ ఊర్వి యెల్ల సుమంత్రుఁ - కొప్పగించి, తలఁపుసకు సనుపగు హేమ - ధరణిధరముఁ
జేరి పదివేలయేండ్లు భ - గీరథుండు, తపము సేయ నిరించి ప్ర -త్యక్షు మగుచు. ౪౯ ౫

చ॥ అరుదగు నీటపంబునకు - నందితి సంతస మింక నన్నుసి
శ్వరు కినుకఁ గడించి చెడు - చావును పొందిన నీ పితామహుల్
సరసిము దాఁటి సద్గతి గ - సక్ దలఁపొందిన వారి యస్థులక్
ధీరఁ బ్రవహించు దేవనదిఁ - దప్పక గల్పుము కోర్కి - యయ్యెడుఁ ౪౯ ౬

చ॥ సుర తటినీ ప్రవాహము వ -సుంధరపైఁ బడ దాని వేగముఁ
గిరిశుఁ డొకండె సైఁచు నిఁక - నేకి మెడం గల చాయ నొప్పు భూ -
ధరసుత సర్వదేహముఁ - దాల్చిన యంధకవైరిఁ గూర్చి నీ
వురు తప మాచరింపు - మని యొప్పుగఁ జెప్పి ధాత యేగిన్. ౪౯ ౭

తే॥ నీవు నీ పగవేల యేండ్లు సు - స్థిర తపంబు, సల్పి మెప్పింప నతఁడు ప్ర -సన్నుఁ డగుచు
నిష్ఠముం కీర్తు నని పల్క- - నృపుఁడు పిదప, గడపె నైదు వేలేండ్లు గం - గను నుతింప

ఉ॥ గంగ లతాంగి రూపముఁ -గాంచఁగ వచ్చి మహీంద్ర! యీ తపం
బుం గయికొంటి వేలఁ నడిఁ - బొంగెడు గంగ ధరం దిగంబడన్
ప్రసంగకు సైచువారెవరు? - రుద్రుఁడు పల్కఁ డొక్క-సక్కెఁ-మాఁ
జెంగట ఘోరమీ తపము - సేయుము నివరముల్ ఫలించెదుఁ. ౪౯ ౮

సీ॥ అని పల్క- యరుగఁగా - నా నరపాలుండు, చింతించి తనపట్టు - చెదరనీక
రేల జిల్లేడు మా - రేసు నుమ్మెత్తయు, నిండి పసిండి వ - న్నియు మెఱుంగు
జడ గల్గి నిర్మల జాతవేదో ప్వాల, జ్వాలాకృతుండైన - శంభుఁగూర్చి
ధ్యానించి రెండువే - లైన నందల యేండ్లు, కడు నుగ్ర తపము - పెం - పడరఁ జేయ

తే॥ మెచ్చి కైలాసవాసుండు - వచ్చి యిచ్చ, నేది యపేతుండయి-నృపవరుండు
గంగ పొంగుచుఁ బల్కు- మా-క్యముల నుడువ, నగుచు నగధన్వియిటులనె-నరవరునకు

సీ॥ ఇనవంశ్య! యిఁకచుక్క- - యేని చిందఁగసిక, పట్టి కాచెద శం - భువదు నీకు
నని కొనియాడించి తా - నరుగఁగ రెండు వే, లైన వందల యేఁడు- లధిక ఘోర
తపము గావించి యం - తటఁ బ్రతిమిలును పు, ప్పొడి మోడిగిలు నీరు - కడకు గాలి
దినకరు కిరణముల్ - తిండిగాఁ నుదకది, వీడియు ముప్పది - వేల యేండ్లు.

తే॥ కరుణచేత జగంబులు ♦ కరఁగి సురుఁగ, గాధ తప మొసరించె గం -గయును దిగియె
పత్యలోకంబు స్వర్గంబు♦ పంఫలింప, మొరయుచు ధరిత్రి తల్లడం ♦ బున వహింప

చ॥ హారుఁడును గాంచి మేటి జట ♦ యుందునఁ జిందఁగసీకఁ చుల్లె స
వ్వార నది తచ్చికోగ్రమున, వర్తిలె నొక్క- తృణాగ్రమందునన్
మెఱసెడు వాఁకణంబు క్రియ ♦ మిక్కిలి దిగ్భ్రమ నొంద షోడు, శం
కరుఁ డడలంగ నేల యని ♦ కాఱుఁగ జాతిచె సల్ప భాగమున్. ౫౦ ౨

సీ॥ గంగ యయ్యంగంబు ♦ రంగార భూరంగ, మునకు దిగుడు రాజ ముందు నడచె
సమసిన సాగరుల్ ♦ సద్గతి వడయుదు, రను సంతసంబుగ ♦ నతి రయమున
నట ధ్యాన మగ్నుఁడై ♦ యమరు జహ్నుని యొగ, శాల సవ్వంక ముం♦చంగఁ గాంచి
నాల్కలు చాఁచుచు ♦ నూలొక్కనుకోపాగ్ని, చెంది యాతం డఱు ♦ చొ వారి

తే॥ త్రావివై చె గింగను శిష్య ♦తతులు చెలఁగ, రాఁ ప్రణతుఁడై యాతనిఁ ♦ బ్రస్తుతించి
జరుగువృత్తంబువివరింప♦గరుణతోడఁ,గొనుచుఁబొన్మనిచెవినిఁడి- మునియువదలె.

చ॥ సురసది దూఁకుచుం గదలి ♦ చూఁడిన సాగర భూతిరాశిపై
బరవఁగ దుర్గతుల్ దొలఁగె ♦ వారికి, దివ్యులు భద్రరావముల్
మెరయఁగ సన్నుతించి లలిఁ ♦బువ్వుల సోనలు రాల్చి రమ్మహీ
నరుఁడు కృతార్థుఁడై మరలెఁ ♦ బ్రబ్బిన మోదముతో నయోధ్యకున్

చ॥ అలమిన యండగోళములు ♦ కావలిదై కమలాతు లోకముల్
గొలిచిన కాలఁ బద్మజుఁడు ♦ గొన్న శుభంకర పాదతీర్థమై
తెలిసి భగీరథుండు గొని ♦ తేర హరుండు శిరంబునం గొనన్
బొలసి యిలాతలంబుఁ బరి ♦ పూత మొనర్చెను గంగ యిస్వధిన్. ౫౦౫

తే॥ కడఁగి సాగరులకు మేలి ♦ గతులు గూర్పఁ, దపముసేసి భగీరథ ♦ నృపుఁడు దేర
గంగ భాగీరథి యన నా ♦ ఖ్యం దనర్చె, జహ్నుచెవినుండి రాఁ జనె♦జాహ్నవియన

చ॥ అని ముని పల్క- నచ్చెరువు - నందుచు వందన మాచరించి గం
గను తరియించి యవ్వలఁ ద - గం జనుచుండ విశాల పట్టసం
బున వసియించు ధర్మ పరి - పూత చరిత్రుఁడు పార్థివుండు క
న్గొని శుభ వార్త లాడి తమ - కుం గురుపూజ లొనర్చి పంపఁగన్. ౫౦౬

విదేహదేశవర్ణనము.

సీ॥ నిద్దుర వీడిన ♦ నీరజంబులు గ్రాలు, పొలముల నారణ ♦ పులుఁగు లలరి
కలుపులుదీసెడి ♦ కలుకుల తళుకుల, బెళుకుల కనుల నీ ♦ డలను గాంచి
చేడిన మిాలంచు ♦ వేగ వచ్చి పొడిచి, బ్రమ పాటుసకు బిడె ♦ పడుచు నుండు
నురు శాల తోట ♦ పరివేషితంబయి. యింట్లా విదేహదే♦శంబు చేరి

తే॥ కలుపుగా నూడ్చు కలువలు♦ కంజములునా, కన్నులం బోలెఁ గానరాఁ♦గలుకు లుదరి
చూపులం ద్రిప్పికొనఁ బ్రియుల్♦నూచి నిసుగు,చుండు పొలములుఁవిలసిల్లు♦చుంటగాంచి

సీ॥ అందలి తోఁటలం ♦ దనకట్ట తూములు, ధ్వనులు మృదంగ ని ♦ స్వనము గాఁగ
నరవిరి నంకేళి ♦ విరు లంద మొప్పారు, ప్రసవముల లసిత దీ ♦ పములు గాఁగ
నరములఁ బోలి సో ♦ నలు కాఱు తేనియ, పరఁగు పుష్పములె వి ♦ ంచిగాఁగ
విరి దమ్ములం జెవి ♦ విందులుగా మధు, పము లొనర్చు రొదలె ♦ పాట గాఁగ

తే॥ సతత ఝిల్లీ రవంబులు ♦ శ్రుతులు గాఁగ, సకల పక్షులు గను సభా ♦ నదులు గాఁగ
నెగడఁ బురి విప్పి నెమళులు♦నృత్యలీల, నలుపుచుండుట గాంచి య♦వ్వలికిఁ జనుచు

సీ॥ కొలఁకుల యందు ని ♦ క్కి-లి మన మలరించు, సంచయా ల నడ ♦ యందము గని
తమ చుట్ట లనుచు హం ♦ సములు వెంబడి రాఁగఁ, గలకంఠకంఠంబులు ♦ జలముఁ దొంకంబుగా నాడఁ ♦ గుసుమ సంకటంబు, రహి రాఁడళ్ళంటఁ బ ♦ రస్పరంబు
కలహించు ఖగములఁ♦గాంచి నడులయందు, నెనుముల పాదుఁగుల♦నెసయు రసము

తే॥ తరువుల ఫలాఫలములు♦గురియు రసము,చెఱకు గానుఁగలందుండి♦తొరఁగురసము
తేనె పెరలఁ గాఁ జెడి రాపి ♦ సోన రసము, తక్కఁ దెలినీరు సోకుంట ♦ చొక్కి-కనుచు.

సీ॥ కొండ కొమ్ములఁ బోలు ♦ గురు కుచమ్ముల ప్రేఁగు, మోవఁజాలక నూలి♦పోఁగుకంచె
సన్ననౌ నడుములు ♦ చలియింప వర్షంబు, వంటి చూపు లొలయఁబడఁ-తులాడు
నాట్యశాలల మృదం ♦ గ ధ్వని కులికి లే, బచ్చెలు మడుగులఁ ♦ బాఱి కలఁప
వాలుగల్ దరిఁ బోక ♦ పాళల కుఱుకుట, కఱుకు చూపు కటారు ♦ లొలుల నడఁగ

తే॥ మునిఁగి తీరాబ్ధి దోఁచు ల - క్ష్మిని దలంపఁ, జేసి నీటి పిట్టలతోడఁ - జేతి బిగువు
తెల్లగాజులు మెరయ ము - దించి నీట, నాడు తలిరుఁబోడుల జల - క్రీడఁ గాంచి.

అహల్యా శాపముక్తి.

సీ॥ హర్ష మొందుచు విదే - హారామములఁ జూచి, వెలలి ప్రాకార సం - వేష్టితమగు
మిథిలా నగరి కొక్క - మేటి యలంకార, మై పొడవైన ధ్వ - జాళి వెలయు
బయటి ప్రహరికి వె - ల్పల వచ్చి నిల్వ గా, ర్హస్థ్యోచితము పతి - వ్రత గుణంబు
పదరి పాడొనరించి - భర్తృ శాపంబున, రాయియై పడియున్న - రామ యపుడు

తే॥ రాము పద ధూళి సోఁకఁ బూ-ర్వంబు మనసు, నలము నజ్ఞాన మత్తత- దొలఁగ నెఱుక
తేఱ రూపాంతరం బొంది-దేవు నెదుటఁ,బొలుచు జని పోల్కిఁ దొలి రూపు-తొలఁక నిలిచె

ఉ॥ క్రిందికి గంగఁ దెచ్చిన భ - గీరథు వంశమునం జనించు నో
సుందర! తృప్తిమై మెఱుపు - చొప్పునఁ గ్రేవ నొదింగి నిల్చు నీ

చెందోవ కంటి యిష్టపడి - చెడ్డ యొనర్చిన పాపవైరికిఁ
గ్రందుగి వేయి కన్ను లడు - గౌతమ పత్నిని యహల్య నాఁ జనుఁ. ౪౧౩

ఉ॥ కెంజడ లుల్ల సిలు ముని - కేసరి యట్లులు పల్క మిన్న (శ్రీ
కంజనివాసినీపతి సుకి - స్వీర పద్మ దళాక్షుఁ డిట్టనుఁ
నెంజలి యిట్టులోఁట తన - నొక్కొను పుణ్య కృతాంగరాధమం!
యంజక యప్ప మాప్పిన స్వ - యింకృతమా! చెలఁగి మీఁద బల్కవే

చ॥ అన విని భూరి పుణ్యుఁడగు - నమ్మునిఁ యిట్టను సద్గుణాలయా!
నీను మును ప్రజా యూర్ధ్వగతి - సేర్యుఁడు గౌతముఁ డిట్ట నేని పే
ళను హరిణాక్షి చంద్రముఖి - లా లక్షణ లక్షులఁ గి గతా
వనిత యహల్యతోఁ గలదు - వాఁ వహించె మిం లోపలన్. ౪౧౫

చ॥ తొలఁగి కహల్య చూపులను - తూపులు మార నిళాతి సాయకం
బులు పది గాఁడ పుణ్యతయుఁ - బొనఁ మదిం గల యూరటంబుచే
నలయుచునున్న యింద్రుఁ జూసి - యప్పుడు సాహసన్మ త్తి నాగృహ
స్థులను బియోగముంగొలిసి - చొచ్చెను గౌతమవేషధారియై యటన్. ౪౧౬

చ॥ ఇరువురు చేరి కామ మును - నింపుగ నాసవ మానుచుండు నా
తపికి నితఁ డింద్రుఁ డంచెఱిఁగి - ధర్మ మధర్మము మానసంబునం
దరయక సమ్మతించి చెలి - యంగజ సౌఖ్యములంది దేలె ని
త్తరుణమునన్ ముసీశ్వరుఁడు - లత్తఱ వచ్చె గృహంబు చేరఁగన్. ౪౧౭

చ॥ విలు పని లే కమోఘముగఁ - బెంఁ ఱుఁ దిట్ట వరంబు లిచ్చి వే
ల్పుల యెకిమినిఁ జేయఁగల - ప్రోడఁడు గౌతమ మూని డాయ రాఁ
దలఁగకి లోకి మెల్లెడ స - దా చెడకుండెడు నింద గొన్న య
వ్వెలఁది వడంకి నిల్చె బల - భేది చనం దొడఁగెన్ బిడాలమై. ౪౧౮

చ॥ అనుపమ నీతిశాలి యగు - నమ్మునిఁ కన్నుల నిప్పు లుర్ల గాఁ
గని కత యంతయుం దెలిసి - కార్మ్మకవీర! భవ త్కళత్రముతో
గ్ర నిశిత కాండముం జెనయు - ఖండిత వాక్కులతో శపించె వ
జ్రిని పది నూర్ల యోనుల ని - రీరము నొందుమ యంచు నత్తఱిన్.

తే॥ క్షణములో శాప ఫల మొంది - జంభభేది, యెల్లిదంబగు లజ్జతో - నేగు పిదపఁ
దెలువఁ గని వెలవెలఁది చే - ష్టలను బొంది, నట్టి నీవును శిలవగు - మని శపించె ౪౨౦

సీ॥ మౌని కాళ్లం బడి - మడఁతి యో మునినాథ!, మన్నింపు మీ తప్పు - నన్ను గావు
మన్న ల తప్పులఁ - బెద్దలు సైఁచుట, తగునని నీతివే - ల్లలు వచింతు

రని వేడఁ జ్వాలల - నార్చు రుద్రుని - పోలెఁ, గ్రుద్ధుఁడై కను ముని - ద్రుండు నంత
సతియెడ దయతోఁ బ్ర - సన్నుఁడై వనమాలి, రాముని శ్రీపాద - రజము సోకఁ

తే॥ నీయథార్థరూపమొందుదో-నెలఁతయనియె,నింద్రుఁగొని నిలింపులుమని.యెడకువ చ్చి
వేఁడ నతని యోనుల మాన్చి-వేయి కనుల,నిచ్చి పంపె నహల్య రా-యిగను పడియె

సీ॥ ఇది గత వృత్తాంత - మిఁక లోకమున నెల్ల, ప్రాణులు సుఖముగా - బ్రతుకుఁ గాక
దుఃఖ కారణమును - దొరయునే? జగములు, నీవు చే విల్లూని -నిలిచి యుండ
కర మహిమంబును - గంటి సచ్చట నంజ, నాద్రిఁబోల్ తాటక - నడఁచి నపుడు
శిల యూచు దిక్కు-లే - కిలఁ బడిన యహ్యాల,మనుప నిచ్చట సంఘ్రి - మహిమ గంటి

తే॥ అనుచు నిర్మల గుణుఁడు పు ♦ ల్కొనఁగ నిను,దల్లి!పతి కిరుణింప నా ♦ తని భజింపు
గతముదలఁచిచింతింపక ♦ బ్రతుకుమనుచు, నామె కెఱఁగెరాముఁడు,వార ♦ లవలఁదరలి.

సీ॥ ఘన తపోధనుఁడగు - గౌతము నాశ్రమ, స్థలిఁ జేరఁ దత్పత్నీ - జ్ఞాని యంత
సతిథులఁ గని పి - సితి మగనుఁ గొండయి, యెదురేగి తెచ్చి స - మ్ముదముతోడఁ
గావింప దగిన స - త్కారమ్ము లొనరించి, గాధేయుఁ జాతని - గాంచి పలికె
నంజనాచల లీల - రంజిల్లు మైఁగల, శ్రీరాము పద రజ - శ్శీ వహించి

తే॥ మాలతీ లతఁ బోలెను - మధ్య మొప్పు, నా యహల్య పూర్వాకృతి - సంఁదె నీవు
నెద దొసఁగఁ జేసె సతిని గ్ర - హింపు మనఁగ, బమ్మఁ బోలిన యమ్మని - నమ్మతించె.

చ॥ తమి గోను సద్గుణాశ్రయుఁ డు - దారతయుం గల రాముఁ డంతి గౌ
తముఁ డుదాత్తముల్ శరిము - దూరకఁగ మ్రొక్కి - ప్రదక్షిణించి యు
త్తమసతి నా యహల్య ముని - తల్లజ కై వసముం బొనర్చి మో
దము యతీంద్రతోఁ జనఁ బ - నిమ్మునితోఁ నటనుండి పోవఁగన్. ౫౭౪

౧౦. మిథిలాదర్శన పటలము. (౧౫౭)

ఉ॥ లక్ష్మణ లక్ష్యమైన కమ ♦ లాసతి కంజము కేడి నా తఁడు
బక్షయమై సలింప నట ♦ నిర్మలు నిచ్చి జనించెఁ గాంచు మో
రాఘవవై రి!చేకొనఁగ ♦ రమ్మని యమ్మిథిలా పురంధ్రి నం
తిక్షిత రీతిఁ జూచు నను ♦ చేతులఁ గంజలియించెఁ డొక్కిలుల్ ౫౭౫

చ॥ ఇతరు లనర్హు లంచుఁ దగి ♦ నే నిఁక దూల్యము సేయ లోక సం
స్తుతి సుగుణాకరక్ భువన ♦ స్తుత జానకిఁ బెండ్లియాడ నం
చిం గనుఁడైన రాముఁ డిటు ♦ నచ్చెర వచ్చెడి నంచు నచ్చరల్
జతవడుచుక్ నటించుక్రియ ♦ సాధములందు ధ్వజంబు లాడెడిక్. ౫౭౬

చ॥ హరి కిరణంబులుక్ మఱుఁగు ♦ లై నగసంబును తీరవార్ధి యక్
పరుసున గారా నుపరి ♦ భాగములందు పటంబు లొత్తుగా

గొఱలుచుఁ దెల్లనై మొగులు ♦ గుంపులఁ దాఁకుచు నాని తేమయై
హరువగు ధూప వంతతుల ♦ నాఱుట వారలు గాంచి రయ్యెడ్ఁ. ౫౨

చ॥ అమృతముఁ గుంచె సద్దుకొని ♦ యంగజుఁ డంగములఁ లిఖించు నే
ర్పమరిక చూచి చూచి భ్రమ ♦ ముందుట దక్కఁగ నెగ్గలేని సా
రమరిన జానకిం బడసి ♦ నందన లక్ష్మి వసించు తమ్మి చం
దమున వెలుంగు న మ్మిథిల ♦ దాసిరి లోనికిఁ జొచ్చి రంతటఁ. ౫౩

చ॥ నుడువుల తీ రెఱిఁగిన ఘ - నుండగు కుంభజుచేతఁ ద్రావఁగాఁ
బడిన మహాబ్ధి చందమున - భంబులు పర్వ సభంబు చాడ్పునఁ
బెడఁగు శశాంకఫాలలును - వీరులు వేసటఁ బొందవే వఁగాఁ
గెడసిన భూమినాథ్ళి గిల - గీముల వీదులఁ బోయి రంతటఁ. ౫౪

చ॥ నడచిరి యంకుశంబున క ♦ ణంగిని కొండలఁ బోలు నేనుఁగుల్
విడుచు మదాంబుధార లొక ♦ వెల్లువయై తురగాల నుర్వుచే
వడి నొక మార్పు చెంది రథ ♦ వర్గము లెప్పుడు సంచరింపఁగా
నడుసయి దుక్కి-యై బహు ద ♦ శాంతరము ల్గొను రాజవీథులఁ. ౫౩

చ॥ నడచిరి రెండు ప్రక్క-ల ఘ ♦ నంబగు ప్రేమ మొకింత ప్రేంపు లే
కడరి యసంగసంగరము ♦ నందు పెనంగి యలంగు బోట్ల కై
వడిసి పియోగ బాధ గల ♦ పల్లవపాణులు కిన్కఁ ద్రెంచు పూ
ఎడములఁ దేసె యోడిగిల ♦ పంకము నొందిన రాచవీదులఁ. ౫౩

సీ॥ కర పల్లవాంగుళు - లొరయ జనించిన, పీణారవముఁ జెవి - విందు సేయ
శ్రీవ్యంబుగాఁ బాడు - సరసిజాతుల గీతి, కా భావములు మదిఁ - గరఁచు చుండ
గంభీరమగు మృదం - గ ధ్వనుల్ పొందికఁ, జెలఁగి మిక్కి-లిగ ఘో-షించుచుండ
హస్తాభినయమున - కనువుగా నయనాభిఁ, నయము నయంబుగ- నడచుచుండ

తే॥ నయన నటన కుద్దిగను మ ♦ నంబు మోవ, భావ గతులును వెన్వెంటఁ ♦ బరుగులాడ
నున్నవో లేవో యను కొనుఁ♦లూఁగి యూడ, లలన లాడెడు నాట్యశా♦లలను గనిరి.

సీ॥ పగడాల బోలిన - జగడాలు గెలలును, మరకతి చ్ఛాయల - వటులు బోడె
లలరిన పోకఁ ప్రమా - కులలోనఁ బాడవుగా, వ్రేలాడుచుండు ను- య్యాలలందు
పాపజన్మము బోలి - వచ్చుట పోవుట, యెడతెగ కుండఁగా - నడరు చుండ
బడతుల సన్నని - నడుములలో యన, భ్రమరముల్ మునరుచుఁ-బరితపింప

తే॥ యువకుల మనస్సు ల్లల్లి యు - ట్టూత లూఁగ, నాకవనితలఁ గాల్ద్రివ్వ-నయముదోఁప
మింటికిం గాళ్లు చాఁచుచు - మీఁజే యెగసి, యూఁగు వారల బాగోగు - లోలిఁ గనిరి

ఉ॥ మేరకు మీఱు రత్నములు - మేలికడాని యు నాణి ముత్తెముల్
వారణ దంతిముల్ చమర - వాలము పీలియుఁ దావి కట్టలుల్
వారి కృషీవలుల్ గనిమ - వారక పోయు దరుల్ గలట్టి కా.
వేరిని పోలు నంగళులు - పెక్కులు గాంచిరి వారు ముందరన్. ×౩౪

ఉ॥ కామశరంబు కవ్వము ర - కంబుసఁ గాఁడ నసూత్కరంబుఁ బోల్
ప్రేమ గలట్టి కాముకుల - రీతిని భూమిధర ద్వయం బనఁ
సామజముల్ పరస్పరము - సంధిలి తొండము లెత్తి కీక్కతో
దీమస మొప్పఁ బోరుటలు - తేఁకువఁ గాంచిరి వార లంతటన్. ×౩౫

సీ॥ పడుచులు వాఁడి గో - ళ్ళడరు చిగురుఁ గేలు, నొవ్వులఁగ వీణియ - చెవ్వులఁ బట్టి
యొడిసిన కన్నుల - నొప్పు నరమ్ములు, చూఁగఁ దంత్రుల శ్రుతి - చక్కఁ గూర్చి
హస్తాంగుళుల త్రోవ - నటులు సోవంగ, నటుల దరి హృద - యంబు చనఁగ
వెలిదంతముల కాంతి - వెలువడ శ్రవణపే, యంబుగఁ దేట భా - వంబుతోడ

తే॥ జిలికి గానామృతంబు వ ♦ ర్షించుచుండ, వశము దప్పి యెదలు పర ♦ వశత నొంద
గర్ణ పుటముల సంతృప్తి ♦ గనుక త్రావి, నడచి రమ్మువ్వురును రాచ ♦ నగరి వీథి

సీ॥ కుమ్మరిచే వడి ♦ నిమ్ముగాఁ దిరుగు చ, క్రము లోలె గుండ్రన ♦ గాఁగఁ దిరిగి
పెద్దలతోఁ జేయు ♦ పెరిమి చెలిమి నా, నడుమంతరంబునఁ ♦ గడఁక విడక
జ్ఞానుల తలఁపుల - చందమ్ముగా గురు, మతి నిశ్చలత్వ మే ♦ మఱుక గలిగి
బ్రహ్మాబుభాతిఁ జ - ర్మంపుఁ జప్పులకు, నిట్టిట్టిదని సుంత ♦ మొఱుఁగ రాక

తే॥ పైఁడి కర్ణాభరణముల్ మొగమున్ను - పట్టు జీను, పిగిలి కుచ్చులుమున్నగు - నాగనులొప్ప
నురుగులు రువ్వుచు నేడ్తె అ ♦ బరుగువాఁతు, పేటివారువములఁగాంచి ♦ మించిచనుచు

ఉ॥ కాంచిన యాఁకలుల్ వలపు - రాయని విండ్లు శిలీముఖ ధ్వనుల్
మోచిన సీల కుంతములు - లుల్ నుని కౌనులు దాల్చి యెప్పుడున్
స్రుక్కిన కందు నీఁగి మణి - సౌధ గవాక్షములందు సొంపుగాఁ
దోఁచిన చంద్ర బింబములఁ - దూకొని కాంచిరి వార లత్తఱిన్. ×౩౭

కవిరాజు॥ పటికపు గిన్నెలఁ బోసిన క్రొత్త ను - వాసన వీచెడు తేట కల్లుల్
దిటసుగఁ ద్రావి బయల్పడు నవ్వునఁ-దీరు తడంబడు పల్కులతో
స్ఫుటమయి డాఁగని నెయ్యపు టల్క-ను -పొల్పుగఁ దెల్పెడి చూడ్కి- వగల్
పటువగు కైపు వెలార్చు బెడంగగు - పద్మనికాయముఁ గాంచి రొగిన్.

మానిని॥ కాయ సుఖంబు సమంబుగఁ జెందియుఁ ♦ గామిక పాళి మోహితులన్
జేయుచుఁ బై వెలయుం గొను వేశ్యల ♦ చిత్త మనన్ స్ఫటికం బనఁగా

నా యెలనాఁగల కాటుక చూపుల ♦ నచ్చము నల్లనివై కయిఁ గెం
జాయఁ దనర్చుచు రంగుల మార్పుల ♦ జానగు బంతులఁ గాంచి రొగిఁ.

కవిరాజు॥ కడియము లుంగరముల్ మణి చేగులు ♦ కమ్మలు వీణలు వస్త్రములు
బడలుగఁ బండెము లుంచి సువాసిత ♦ పాశము లూఁగఁగఁ గుక్కి మొగం
బడరెడు స్ఫాటిక శారులు రక్తిమ ♦ నందఁ గరంబులఁ బట్టుచు ను
క్కడమగు నీఁకెలఁ బోలిన కన్నుల ♦ నిన్నెక లాడుట గాంచి రొగిఁ.

చు॥ నలినము లుత్పలంబులును ♦ నాఁచును తీవియ లాకు లెల్లనౌ
ఫలములు సైకతంబులును ♦ వాలుగ బేడిస మీలుఁ గోకిముల్
వెలవెల పోవఁగా దమకు ♦ వే ఱుపమల్ తగ లేని యంగముల్
గల చెలు లీఁదు డిగ్గియలఁ ♦ గాంచిరి పెక్కులు వార లత్తఱిఁ. ౫౪౨

చు॥ అతి చపల స్వభావమయి ♦ యచ్చటి కిచ్చటి కడ్డు నింద్రియ
వ్రతతికి లోఁగి పర్వులిడు ♦ భావము భీతిఁ జలించి వింతలఁ
గతులఁ జరించి మై సలఁదు ♦ గందపు బూతి రవంతయోని సం
చ్యుతి గనకొక్క త్తు లను ♦ వొందఁగఁ ద్రిప్పెడి వారిఁ గాంచుచున్. ౫౪౩

చు॥ ఇన సమ హేజులఁ గొంతుక ♦ కిచ్చెడి వారల భర్తృ నింటి ని
ష్ఠుగ బడి లక్కయై కరఁగి ♦ పోవని మారులు వల్లు దాల్చు నె
ట్లనికరములఁ గలారి నుడు ♦ రాజ నిభాస్యల యల్కఁ దీర్చు ని
ష్టుర గడు సెట్టినో సిలము ♦ డుల్ గల వారలఁ గాంచి రంతటన్. ౫౪౪

ఉ॥ చక్కెర పాగుఁ బోలిన వ ♦ చస్సులు చిల్కలతోడఁ బుక్కిచున్
ముక్కలి సిగ్గు నొందఁ దిరి ♦ మొల్లలు పెల్లగిలం బొగిం సూనము ల్
చొక్కటపుఁ గోయఁ కేకి మయి ♦ చాదగ లాంగుల సించ లోడి లో
స్రుక్కఁగఁ జూచి తేఁటి గమ ♦ క్రోల్చు వనంబులఁ గాంచి రొక్కెడన్. ౫౪౫

చు॥ అమరులకుఁ గసింపఁ దగు ♦ హారి పారణ్మాసు సౌధసాల యం
చ్చమరిన నీడలో దివసు ♦ ండిమ సచ్ఛాయఁ జూపి గంగ చం
దమున గభీరమై యరి ని ♦ దారుని యంతిపురంబు చుట్టు కొ
ల్వ్యముఁ బరి గొన్న కందకము ♦ నంతెటఁ గాంచిరి వారు డాయుచున్. ౫౪౬

ఉ॥ పూవుల తావి సోల సవురు ♦ పొన్ను మొగుంగునఁ దేనె తీపు సం
భావిత సల్కసిత్వ హరి ♦ పస్వి రసం బుపమిల్లు రాజ క
న్యావలి యున్న యోవరుల ♦ హంసలు గుంపులుగా పటిం పొగా
పై విలసిల్లు ముంగిళుల ♦ నంతెటఁ గాంచిరి వారు డాయుచున్. ౫౪౭

సీతారాముల పరస్పర వీక్షణము

చ॥ పొగడఁ దొడంగుచో బలుకు ♦ బోటి మగండగు బ్రహ్మయాదిగా
నగిలిన సత్క వీంద్రు లుప ♦ మించి వచించెడు లక్ష్మియే స్వయం
బుగ విజయంబు చేయఁ దగు ♦ పోణిమిఁ బల్కఁగ నామె దక్క వే
ఱుగ నుపమాన మూరసి యె ♦ ట్లుగఁ దరఁగెఁ? నుతింప సాధ్యమే? ౪౮

ప॥ గిరిజాద్యు త్తమ సాధ్వులుక్ దలలు కే ♦ ల్దీలించి మ్రొక్కంగఁ ద
గ్గరహిక్ సద్గుణరాశియౌ జనక రా ♦ ట్కన్యా ఫలాసంబు ని
ర్జర వర్యు ల్దిలకించి సారు సొలిసే ♦ రం గాంచఁ గాంక్షించియే
తెఱఁగంత్తితిమి రెంపు కన్నులును బ్రౌఁ ♦ తిం గాఁ గలేవండ్రు నూ ౪౯

సీ॥ హరిణంబుఁ గూర్చి పే ♦ రందిన కుంతంబు, కొల యలవాలైన ♦ యలుఁగు వాలు
వెనుదీయ్ నాలుగల్ ♦ వెఱుగొందఁ జలియించు, కను లందు జానకి ♦ కవ్వపు మల
తిరుగఁ గో యని చూర్చు ♦ వర సుద్ధ వార్ధిలోఁ, గాక యీ శుద్ధాంత ♦ కాంత లచటఁ
గాంచిన యమృతంబు ♦ కరణి నొప్పినయది, యిక్కన్యఁ బోలు వే ♦ ఱొక్క కన్య

తే॥ నొనరుపు మటంచు సురలు వేఁడిరను బ్రహ్మ,వలన నిఁకనై న సృష్టింప ♦ వలనుపడునొ?
అమృతభుక్కులు బతిమాల ♦ సిద్ధమౌని, యిచ్చు సుధ దక్క వేఱెద్ది ♦ యీయఁగలరు?

తే॥ వలచి వేల్పులు తడవు ప ♦ ప్పరస లెల్ల, సీత మేనియందము గాంచి ♦ సిగ్గుపడుచుఁ
గంది కుందిరి వారి మొ ♦ గింబు లనెడి, యబ్జ మండలములకు నె ♦ ల్ల పుడు పగలె ౫౭

తే॥ ఇమ్మగువ సంకజమునుండి ♦ యిలకు రాఁగ, ఘోర తపమాచరించిన ♦ వారు సురలొ?
జగమొ? విప్రులో? స్వర్గమో? ♦ తగవొ? మెదియెయొ?, దీనినిజము నిజంబుగ ♦ దెలియ లేము

చ॥ అరయఁగ వేఱు వేఱు సను ♦ లందని సుందరు లండ నిల్చి యో
వర మృగనేత్ర! తల్లి! మధు ♦ వా! యరుదా సమృతంబ! యంచు నం
బరముస దూరపుం బులుఁ ♦ బజ్జను హర్షుగఁ జల్లి నిల్వ న
ప్పారులపయిఁ గనించు నలి ♦ వేణి సుఖంబుగ మెల్ల మెల్లనఁ ౫౩

చ॥ మృదులపదంబులఁ బసిఁడి ♦ మించులు గజ్జలు దాల్చి కొనుచఁ
బదులుగ మేఖలఁ మెడను ♦ నాఁడెపుఁజేరులు పూల మాలలుఁ
ముదితలు కూర్చి కాంచ మెఱు ♦ ముల్ శతకోటులు సేవ సేయ నా
స్పదముగ మించు రాణి ప్రభ ♦ నించె వసం దగి సీత యొప్పిదుఁ ౫౪

ఉ॥ చంపెడి కుంతముఁ శమనుఁ ♦ జక్కఁగఁ గెల్చును గెల్చునంచు బీ
రంపు నుడుల్ వచింప దగు ♦ రాణ వెలింగెడి కన్నులొండె వ
ర్ణింపఁగ వీలు కాని నవి ♦ నిల్వునఁ గాంచిన పర్వతంబులుఁ
బెంపగు గుండ్లు గోడలును ♦ పిల్లుఁ గరంగి ద్రవంబుగా నగుఁ ౫౫

శా॥ ప్రేమానందము గూర్చు నేత్రములకున్ ♦ వీక్షింపఁగాఁ బండువై
యామోదంబును పెంప నెల్లరు జగిలే ♦ జాత్యుల్ గనం గాతుకం
బీమాడ్కిం గలిగించుటన్ జెలులకే ♦ యింపొ సుధం బోలు కాం
తా మత్తల్లిక సీత రామునకు ♦ నే తాత్పర్యముం గూర్చునో? ౪౨౬

ఉ॥ భూషలు కుండలాదు లని - మున్నె సువర్ణముఁ బోలి శైత్యముం
బోషణ చేయు చూపు గల - పొల్పులతోఁ సలివడ్డ వై న నీ
యోషలమిన్న ధాత్రిసుత - యుప్పతిలన్ భువి సేమరత్నయు
గ్భూషలు మేటి భూషణముఁ - బొందిరవై విలసిల్లె నెంతయున్ ౪౨౭

తే॥ ఊహ కరుడైన సౌందర్య-మొందు సీత, యిట్లు నిలిన నిర్వర కన్ను-లెనసి యొకటఁ
గలిసి యిర్వుర తెలువులు - కలఁకవాఁడు, గాంచె రాముఁడు సీతయుఁ-గాంచె నటని

చ॥ జనకజ చూచు చూపులను - శౌణ విఘర్షణ కుంఠ యుగ్మమా
ఘన బలుడైన రాము భుజ - కాండములన్ దగ వ్రాలె ఘల్లనన్
ధ్వనిగొను వీర మద్దియలు - దాల్చిన రాముని చూపుఁదేంట్లు వ్రా
లెను జలజాత నద్మ లవ - లీ లలితాంగి ముఖాంబుజంబుపై ౪౨౮

చ॥ వలపు వహించు చూపు లను - పాశముచే నిరు మానసంబులున్
బలముగ లోఁగి లాగఁబడ - భూను కులాంబుధి సోము మానసం
బల జనకాత్మజాత యెద - యందు వసించెను సీత మానసం
బల రఘురామచంద్రు నెద - యందు దగుల్కొనెఁ బిత్రవై ఖరిన్ ౪౨౯

చ॥ కన నడు మింత లేని జన - కప్రభు పుత్త్రియు శుద్ధ మానసుం
డనఘుఁడు రాముఁడుం గలిసి - యంచితమైన తను ధ్వయంబునం
దునిచిన యొక్క ప్రాణమన - నొప్పిరి; మున్ను సుధాబ్ధి శేష శ
య్యను జత వీడి యిప్పు డరు - దందఁగఁ జేరుటఁ జెల్ప శక్యమే? ౪౩౦

ఉ॥ అంతము లేని సుందరత - నందిన రాముని గూడలేని హృ
చ్చింతను గుంది సీత యొక - చిత్రపటంబును బోలి యుండెఁ బే
ర్వంతఁ దలంపు బెట్టు చెలు - వంబును దార్ఢ్యము వెన్నుడక్ మహీ
కాంతుని పుత్త్రిఁడున్ దపసి - కౌశికు వెంటఁ జనెన్ మఱుంగుగాన్ ౪౩౧

సీతాసంతాపము.

తే॥ అట్లు వనమాలి కనుమఱు-గైన నయంత, నెడఁదయను మదద్విరదంబు-దృఢత యనెడి
యంకు శముఁ ద్రోచివై చె స్వే-చ్ఛానువృత్తి, సీత యాఁడుఁదనం బెట్టి-స్థితి భజించె?

చ॥ తనకు రఘూత్తముం డెదురు - దార్కొన సీత మనంబు మేను ప
ల్చనిదగు పోఁగు వంటి తన - జానగు కౌనును బోలె నూఁగఁగాఁ

దనుకుచుఁ గాల్వవంటి కను - దమ్ములో త్రోవను లోనికేగి ప
ర్వెను మరుబాధ దుగ్ధమున - వీడిన చేమిరి పర్వు శైవడిఁ౯ ౫౬౪

ఉ॥ నొచ్చును రానురాను గడు - నూలొ్ాని వర్ధిలు కామవేదనం
బచ్చుగఁ జెప్పలేక యెద - యంఁడ తలంచి కలంగ, మారుఁడుఁ౯
హెచ్చుగ మండు కుండమున - సింధనముల్ మఱి వైచు పోలికఁ౯
బుచ్చెను వాఁడి పుం ముసికి - పూర్తిగ నామె మనంబు గాఁడఁగఁ౯ ౫౬౫

తే॥ నేయి పూయక నిప్పున - నేయకుండు, వాఁడి యీఁకెను పోలి శ్రే - ణములఁ దాఁకు
కనులు గల సీత వలువతో - మనసు నలఁగ, ఏహ్నాఁ బడిన పూలతవోలె -వాడి పోయె

తే॥ ఉలియు మేఖలను ధృతిని - వలయముఁగొను, నాడు మనసును తెలిపిని - వపుపువన్నెఁ
దొరఁగి జాఱకి, వేల్పులు - తరప నెల్ల, విడిచినట్టి కడలిఁ బోలి - పెద యయ్యె ౫౬౬

చు॥ నగలునుపీడ నాఁ బడుగ - నానయునూడ నొయారి మందముం
దగడుగఁ బూఁడ మారు పిరి - తూపు స్తనాంతర మందుగాఁడుఁ దీ
పగు నసువుల్ తపించి యుగి - యూడ మొగంబును వాడఁ గాంచి వే
మగువలు జాఱకిం గొని శ్రే - ణఁబడి లోనికి నేగి రంతటఁ౯ ౫౬౭

ఉ॥ కమ్మలఁ బట్టి క్రిమ్మిగు గమ - కంబుల వచ్చిన మీలఁ బోలు నే
త్రమ్ములు గల్గు జాఱకి ప - దమ్ములఁ గేలను బో ల్చివుళ్ళ మె
త్తమ్ములఁ నొత్తుగాఁ బఱపి - దండిగ గొజ్జఁగి సిరు చల్లి శై
త్య మ్మెసకిలోట్లు పానుపున - ల్లనఁజేరిచి రంత మైథిలిఁ౯ ౫౬౮

కు॥ గిరిసైనఁ బోలి మంచుసకుఁ - గీడ్పడు తూఁప్పు గలట్టి క్రొత్త తా
మర కొలఁకుఁ౯, గటారి కెస - మాఱుని రాహుముఖ క్రిమింగిసట్టి చం
దురు నరి పోల్పఁగాఁ దగిన - తోయలి మైథిలి తాని నిచ్చు క్రొం
వ్విరి తలిమంబునం దొడలు - వేసటఁ జేర్చెను నెచ్చు నూర్చుచుఁ౯ ౫౬౯

కు॥ చినుకులు పర్వతాగ్రమునఁ - జిందిన సంచుసఁ జూచుకద్వయిఁ౯
గనుఁగవనుండి ముత్తెముల - కై వడి బొట్లుగ నశ్రు బిందువుల్
చినికెను;వింటి కోపు లలిఁ - జెన్నగు నెన్నుదుటఁ౯ జెమర్చి క్రాఁ
గు నెనటినుండి లేచు పొగ - కోపగు నూర్పుల మాసెఁ బిమ్మటఁ౯ ౫౭౦

కు॥ నిలుకడయై బలిష్ఠమగు - నెన్నుది గల్గియు వేటకాని తూ
పుల నిలఁ గూలు నమ్మిలిని - పోలిన యాయమ క్రాఁగుచున్న లో
పలి మదనాగ్నిమండి పొగ - వాఱఁగ మిక్కిలి వాడి నత్తలె.
మలఁగెడు పూ లతంబలె శ్రే - ణంబున గ్రుంగి యొఱంగెఁ బాన్పుపై ౫౭౧

చ॥ పొటుకునఁ బొన్పు క్రొవ్విరులు - బొందిని గ్రుచ్చుకొనెం జుఱుక్కు-నక్
జిటపటఁ దక్కు-లాషమును - చిట్లి మిడుంగుఱు లట్లు రాలె ను
త్కటమదనాగ్నిచే సరుల - దారము తాఁకి తెగెం బటాలునక్
బొటపొట నశ్రువుల్ చెదర - బొగ్గులె యయ్యెఁ బ్రసూన చామముల్.

తే॥ దాదులును తల్లులును చెలుల్-సోదరులును, నిగుఁబొ జంతించి మనసులు-నొగులనేమి
వేఁడ్రఁ మిది యని తెలియక - విరి పసంత, ముగను వృష్టి తీసిరి మీఁదు-మొనసి కట్టి.

క॥ ఆలావర్తము వినరు, గాలియుఁ గామాగ్ని వృద్ధి - గావింపఁగ భూ
పాలి విరిసరులు మాఁడఁగ, బాలికయుం గరగుఁ బైఁడి - ప్రతిమం బోలెన్. ౫౩

చ॥ విరినడుము ధరించి విరి ♦ పిం గొను చీఁకటి కాన యొక్కొ? సుం
దరతర మైన స్తంభములొ? తద్భుజ యుగ్మమొ? కాకయున్న పె-
మరకత పర్వతంబులొ? మంజుల పద్మయుగంబొ? కన్నులో?
యురుపు వహించి యల్లు గొను ♦ యుర్వికి డిగ్గిన మేఘమో? యనుక ౫౪

ఆ॥ మదిని చొచ్చి దిటవు ♦ మానినీతిర్యంబును, కరఁచి జీవములను ♦ గలఁచు వాని
మలల మాఱు మనలఁ గ ♦ భుజంబున నొప్పు, నల్లు చూడఁ దెఱకు ♦ నల్లుకాదు

ఆ॥ స్త్రీస్వభావమైన ♦ సిగ్గు మందంబు నా, మనసులోని తెలివి - మఱిఁగి పోయెఁ
గాన్క నొవ్వ నేలఁ ♦ గదలి యాతఁడు, కనుల త్రోవఁ గొచ్చు ♦ కిన్నగాఁడు ౫౬

తే॥ ఇంద్రనీలంబులంబోలి ♦ యిరులు గ్రమ్ము, కురులు నాజానుబాహులపుల్ ♦ కొమరు మోము
కప్పు ఱాల భుజమ్ములే ♦ కావు; స్మితము, మొనసి నాజీవముల లాగి ♦ కొనుచుఁబోదెఁ

తే॥ చూచు వారల యసుఱులఁ ♦ జూఱలాడు, సరపునఁజిమ్ము డుగుఁదా ♦ మరలెకావు
మదపు టేనుఁగ యధిపతి ♦ మంద గతులె, నాయెడఁదఁ జిచ్చి నెలవుకొ ♦ న్నవి నిజంబు

తే॥ అరసి పలుకుచో నసమేషుఁ ♦ డతఁడు కాఁడు, పిరియుచెందమ్మికన్నులు ♦ కిఱుకువాఁడు
కట్లు గల యిల్లు దాల్చిన ♦ ఘను భుజుండు, జన్మిదమ్మండె నిజము రా ♦ జన్యసుతుఁడె.

తే॥ సహజసద్గుణములుదీప ♦ సంబుదృష్టలె, యంత్రములుగాఁగదిరుగుక ♦ న్యాత్వమనెడి
ప్రహరిఁబడఁగనూల్చుసుందర ♦ బాహువులను, మరలజీవముల్ పడుమునెన్నె-యరయఁగలనె?

సూర్యాస్తమయము.

తే॥ అనుచునిటువంటివేపెక్కు-లనుచునిదిగొ, యెదుటఁదోఁ జెంచెనదిగొహో యెనెయటంచు
ఉడుకు మదిని నలపుచేత - నొకటిగాక, పెక్కు-దలఁచుచు మలయుచు - వేగుచుండ.

ఆ॥ హంసయాన కైన - యంగజ తాపాగ్ని, తన్ను గాల్వ నోర్వఁ - దలఁకు కరణి
పొడవు కరము లడఁగ - ముడిచి వేడి వెలుంగు, పరుగు వాఁటి ముసిఁగెఁ - బశ్చిమాద్రి

చ॥ విరిసిన పూలపైఁ బడుచు - వీచెడు పయ్యరత్రాడు, సంజయు
ప్పరమను నెఱ్ఱి వెండ్రుకలు - మైకము చేసి స్మరాగ్నిలోపలఁ
బెరుగఁగఁ జేయు మబ్బునెడి - చేరిన నల్పుమెయిఁ వహించి యు
ద్ధురగతి రాత్రియఁ జముఁడు - తోఁచె విదేహ నృపాల కన్యకున్. ౪౨౪

ఉ॥ పైఁ బ ధ్వనించు పక్షుల ర - వంబులు వాద్యముగాఁగ ఘోషముం
బూనిన యబ్ధియే యడుగు - మువ్వలుగా నెఱ మిన్నె ర క్తపుం
భానముగాఁగఁ జీఁకటియె - ప్రబ్బిన కంచెలగాఁగ సంజ యఁ
చాన మహోద్ధతిం బరఁగు - శాకిని భూతము లోలె వర్ధిలెఁ. ౪౨౫

సీ॥ కొలఁకు లనెడి యగ్ని - కుండంబులంబడి, విరియు పువ్వులనుండి - విసము గొనుచుఁ
బచరించు దక్షిణ - పవనుండు మారుండు, వ్రయ్యనేయఁగ నైన - వ్రణములందు
తూఁటి లో నేఁగఁగా - దూపిల్లు తెలివియు, మేలైన స్త్రీత్వంబు - నేలఁ గలియ
సంభ్రమించెడు సీత .. సంజను గని యిది యా? మన్నిఁ గొన వచ్చు - యమున రూపు!

తే॥ కడలియో! కాలమేఘమో! కప్పు మలరెరు! యెడరు గలిగించి కన్నెల - నేడిపించి
పోవిడీయు మఱేదియో-యను మనాఁ మె, మలయ నసురనన్నియ ముని-మాపువచ్చె

సీ॥ గగన నీలిమయు బు♦ ఉములను విష దంష్ట్ర,లును తెమ్మెరను నూర్పు♦లును విశాల
మగు జీవు లోకస ♦ మను విషధృతి యొప్పు, జగ నోరు గలిగిన ♦ సంజ పామ!
నాలుకతో లాగి ♦ జాలిఁ బూన్చుటయే? లా స్మయు నింపు ని♦ల్లమరువాఁడు
కొంచెమైనను చేయి ♦క్రిందికి దింపఁడే, ఉన్నది నా కొక్క ♦ యునుఁ సుమ్ము

తే॥ తప్పి బ్రదుకఁగ నేనుండ ♦ గొప్పరట్టు, ప్రాణ మ్యిట్టులు నన్నాడి ♦ పోసికొనఁగ
నేమి యపరాధ మొవరైనా ♦ దొడరి? నిదేల, నైర భావంబు సర్వలవంత పలుపఁ?

ఉ॥ క్రిమ్మిన మబ్బుహూ ప్ని నిటు ♦ గైకొని హాలహలంబు పొంగెనో?
యిమ్మెయి నబ్ధిపొంగెనో? ర ♦ మ్యోరు మేని హారంగు నెల్లవా
రిమ్ముగ నెంచుచుంట నది ♦ యే యిటుపర్వెనో? కాలునల్పు తో
రమ్ముగఁ గాటుకఁ మెదిపి ♦ రాచిరో మింటికి మంట కెవ్వరే?. ౪౨౭

చ॥ అరుదుగఁ గానవచ్చి సతిఁ ♦ డా మఱుఁగై చనె నప్పు డెట్టి నో
క్కరును గనంగ లేర యొకి ♦ కన్నెకి యెల్లిద మైన వంచు లో
నరయక మబ్బు సన్నిలిచి ♦ యమ్మలనేయు నవంగుఁ డిట్లు నీ
కిరవుగ నేర్చెనో? యిదియు ♦ నే నొనరించిన పాప రూపమో? ౪౨౮

ఉ॥ లంకిలి నొంది సీత యిటు ♦ లంగడఁ గ్రుంగుచు నెమ్మఁ గాంచ సు
భ్రాంగకిని సౌధమందు నెల ♦ ఱా జగ తిన్నియ చుట్టు నాభ్య దీ

పాంకురముల్ మహోష్మ మని ♦ యవ్వలఁ ద్రోయుచు రత్న దీపముల్
పొంకముగా నిసిం బవలు ♦ పోలికగా నొనరించి రా సఖుల్. ౫౯

చంద్రోదయము.

చ॥ వలమగు మందరంబు ఘణి ♦ పాశమునఁ బిగియించి సంద్రమున్
జిలుకఁగ లేచు రత్నములు ♦ చిన్నుఁలు రిక్కలకంటె మిక్కిలిన్
వెలుఁగ సురాసురుల్ తరచు ♦ వేళ సుధామయ హేమ పాత్ర వే
నెలలిన లీలఁ దోఁచెఁ గడు ♦ వెల్లని జాబిలి సల్లయంబుధిన్ ౫౬

చ॥ అజుఁ డొకి తేఁటియై చదువు - లంగముతోఁ బఠియింప విచ్చె నం
బుజ మొకఁ డద్ది మున్ను వట ♦ భూజ దళంబున బండి యాఁకటన్
గిజిబిజి గొన్న కైవడి జ ♦ గంబుల లోఁగొను వాని నాభియం
దు జనన మందె నంచుఁ బగఁ ♦ గోయధి యబ్జుని గాంచె నాఁదగెన్ ౫౭

ఉ॥ చుక్కల గుర్తు లుంచు క్రియఁ ♦ జుక్కలు మిక్కిలి పిక్కటిల్లె స
ల్లిక్కుల ♦ గ్రమ్మ నిర్ల గబ ♦ ళించిన వెన్నెల గుంపు లప్పు తో
ల్చక్కిన నెసంగు నెండి కల ♦ శంబున ప్రక్కనుఁ బోక పాళ నా
నిక్కెను నీతి కియ్యదియు ♦ నెంజలి సెంతగఁ గూర్చునో కదా? ౫౮

తే॥ రక్తి గల సంజ యను చేయి ♦ రమణ జూఁచి, యిరులమ్రింగి వెన్నెలల్లె ♦ యెడలఁబర్వె
*దళిత పాపుఁడై నిరశాన్న ♦ దాత యైన, విభుని విలసిత సత్కీర్తి ♦ విధము నంది ౫౯

చ॥ కడలి తరంగిలం బొడము ♦ కల్వల తేఁడను శిల్పి వెల్లుల
పొడవగు కేలు సాఁచి మును ♦ పోషణ చేసెడు వెన్నునాభిలోఁ
బొడమిన యంఁగోష్మములు ♦ పోయెను ప్రాతఁగ సంచు జ్యోత్స్న యఁ
దడమగు నెల్ల వేయు క్రియఁ ♦ దాఁకొనె నెల్లెడఁ గౌముదీ తతుల్ ౬౦

చ॥ విడక వసించు లక్ష్మియును ♦ వే రులిపుం గల తేంట్లు వీడఁగా
ముడిఁగెను వాఁడి జేకులును ♦ మూఁత వడంగ సరోజ షండముల్
విడిగెఁ దొగల్ మహా ప్రభువు ♦ పృథ్వి సయంబుగ నేలి స్వర్గముం
బడసిన యంత నల్ప నర ♦ పాలకు లొదల లెత్తు కైవడిన్. ౬౧

తే॥ ఇరులుగా వచ్చి లోకంబు ♦ లెల్ల మ్రింగి, వఱలు సల్ల నిప్పున లేదు ♦ బాడబంబ!
మాయియగు వనమాలి మై ♦ చాయ కోడి, యడలు కడలికి నాకును ♦ చెడుగవై తే?

తే॥ కడలిలోఁ బుట్టితివి చెడు ♦ గరివి కావ, అంబుజాలయతో సమ్మ ♦ తంబు తోడ
జనన మొందితి వెవరిని ♦ చంపకుండి, నన్ను కాల్తువే యని సోలె ♦ నలిననేత్ర. ౬౨

---

*తిరు వెన్నెయ్ నల్లూరి జటప్ప కీర్తింపఁబోలె అనిమూలము.

తే॥ వెన్నెలనెడి నమ్మోట నీల ♦ వేణిచనుల, పైఁబడఁగ వేఁడి నిప్పనఁ ♦ బడిన హాంస్ వోలె నోర్వక చెందమ్మి♦పూల పాన్పు, మీఁదఁ బడి పొరలుచు నుండె♦మోదము చెడి

తే॥ దొండడిగఁ గ్రమ్మి వెన్నెలల్ ♦తూఁటి తాఁకఁ, దల్లడిల్లి యుడికి సామ్మ♦సిల్లఁ బొన్పు వాడి చెందమ్మి జేకులు ♦ మాఁడిపోయెఁ, గీరవాణి దేహము చాల ♦ మాటిపోయె.

తే॥ చెలులు చలికలపంబు పై ♦జేర్చునంత, సీత మఱి యింత యుడుకుచుఁ♦బీఁదఱి గొనె వీవ వీవఁ గుచంబుల♦వేఁడి యెక్కె; మదిని మదన వేదన కేది♦మందు మహిని?.౬౦౨

తే॥ ఒడలి నుడికించి కామాగ్ని - యుబుకుచుండఁ, గినలయములు పుప్పొడి చిందు - వేసివాడఁగా వానిని-దీసివై చి,మార్చుచుండిరి తల్లి ప్రే-మంపుఁ జెలులు.[ప్రసవములును

తే॥ సుందరంబైన శుద్ధాంత ♦ మందు విరుల, శయ్యపై సీత యీరీతి ♦ శ్రమల నొందఁ గలికి మించు మైసంచును ♦ గాంచినట్టి, రాముఁ డెటులుండెఁజూతము ♦ రండుపొదము

తే॥ అట్లువారమువ్వ్రుకుచని♦యధిపుఁగాంచ, నతఁడు సత్కృతు లొనరించి♦ యమరనాథు సదనము బోలు చాంపేయ ♦ సౌధమందు, విడిది చూపఁగ ముదముతో♦విడిసిరచట

తే॥ అచటి కేతెంచె నతి బలుఁ ♦ డైన రాము, పాదధూళిచేఁ దొలిరూపు ♦ వడసి నట్టి మడఁతుక యహల్యకొడుకుస♦మస్త శపము, లొక్క-రూపొందెనని చెప్ప♦నొప్పువాఁడు

ఆ॥ కానిపించు మునిని ♦ గని మహోదారుండు,త్రిమొక్క-సుగుణధనుఁడు ♦ పెక్కు-శుభము లొనర దీవనలు న ♦ మున్నతి గావించి, గాధిజునకు నెఱఁగి ♦ గారవమున. ౬౦౭

క॥ గౌతమ పుత్త్రుఁడు కౌశికుఁ, గౌతుకమునఁ గాంచి మీరు - కడఁక నిటకు రా నేతపము చేసె నీపురి, నా తరమా తెలుప మాని - నాథా! యనఁగన్. ౬౦౮

క॥ చల్లని పద్మాసనమున, నుల్లసిలు పితామహుండె - యుపమకుఁ దగి రా జిల్లు శతానందుని ముని, తల్లజుఁడగు కౌశికుఁడు ము - దంబునఁ బలికెన్. ౬౦౯

క॥ ధీరచరిత! వినుము - మహో, దారుం డీ దారకుండె - తాటక యుసుఱుల్ పేరుగ నా యాగము పెం, పారఁగ సీతల్లి శాప - మరిదిగఁ దీర్చెన్. ౬౧౦

క॥ అరసి యిటు పల్కు- కౌశికు, నరసి శతానందుఁ డిట్టు ♦ లను మునిచంద్రా! అరుదగు నీ దయ గలుగఁగ, నరు దెయ్యది విజయ శీలుఁ - డగు రామునకున్. ౬౧౧

తే॥ కడలి నీలంబు మబ్బుల - గమియు నల్ల, గలువ లుపమగా నొప్పిన - కప్పు టూడలు గలుగు రాముని వదన మండలముఁగాంచి, యిట్టులను సహల్యా పుత్త్రుఁడింపునింప.

విశ్వామిత్ర చరిత్రము.

క॥ వనమాలీ! యిమ్మునిమును, జనపాలుం డగుచు పెక్కు- సంవత్సరముల్ మును నీతి దప్ప కేలెను, దన కెదు రెద్దియును లేని - తాత్పర్యమునన్. ౬౧౩

తే॥ ధర్మమార్గానుసారియై - ధరణి నేలు, చుండి యొకనాఁడు వేఁటాడ - నుల్ల మందు
కడఁక జనియింప దట్టంపు - టడవి కేగి, పూజ్యమగు వసిష్ఠాశ్రమ - మునకుఁ జనియె

సీ॥ అమ్మునిఁ యంత న - త్యధికాదరంబున, నాతిథ్య మొసఁగి జ - నాధినాథ!
ఇచట నేటికి వసి - యింపు మనఁగ నీతఁ, డల్లే యనుఁడు నాతఁ - డలరి సురభిఁ
బిలిచి యిప్పుడు రాచ - వీరుల కింపైన, యమృతముం బోలు నా - హార వస్తు
నిచయంబుఁ బిదుకుము - నీవని నియమింప, నదియు నవ్వారిగా - నపుడ కురిసె.

తే॥ షడ్రుచులతోడి యోరెంబు - సైన్య సమితి
తోడఁ దృప్తిమైఁ గొనుము మ - న్నీఁడ! యనిన
నందఱు భుజించి విరిసరుల్ - చందనంబు
తమ్మలము గొని శ్రమదీఱి - తనిసి యుండ.

సీ॥ కౌశికుండు వసిష్ఠుఁ - గాంచి యిట్లను మునీ, జనగణ్య! నీవు లే - చినది లేద
యీ ధేనువే మాకు - నెల్ల సైన్యములకు, నిష్ట మృష్టాన్నంబు - లిచ్చు కతన
కలుష దూరులు శాస్త్ర ♦ కర్తలు మునీశ్వర్తు, హారీతు పార్థివ' ♦ యనుట కతన
నీ కామధేనువు ♦ నీకుఁ దగ్గది కాదు, నా కిమ్మనవుడు మా ♦ నంబు గొనుచు

తే॥ క్షణమ నేపుండి యమ్మునిఁ♦చంప్రుఁడనియె, దారుణ కృపాణ దీర్ఘ హ♦స్తా! తపస్వి
వల్కలిని వేద నే నీయ♦వలఁతిఁ గాను, ఈవ కొనిపొమ్ము వచ్చు న♦ట్లేని దీని.

తే॥ అనిన గౌశికుఁ డట్టులే ♦ యనుచు లేచి, వసిని బంధించి యీడ్వ న♦ప్పశువు కట్లు
త్రెంచికొని మునిఁ జేరి న♦మ్మృపవరునకు, నిచ్చినాఁడవే యన నతఁ♦డిట్లు లనియె.౬౭౮

సీ॥ నేన యొనంగలే ♦ దీ నరపతి జయ, చ్ఛత్రంబు గలవాఁడు ♦ సరభసమున
బలిమిమైఁ గొనిపోవు ♦ వాఁడన నందిని, యితని బలంబు నే ♦ నిపుడ చెఱుతు
ననిఁ గోపమున దేహ ♦ మల్లార్ప రోమ కూ, పంబుల బోయలు ♦ బర్బరులును
చీనులు జోనకుల్ ♦ వేనవేలుగఁ బుట్టి, జననాథు బలము నా♦శంబు సేయ

తే॥ రాజపుత్త్రులు మునిరాజుఁ ♦ గ్రమ్మి కినుకఁ, బశుబలమ్ము గాదిది వీని♦వంచనమ్మె
పొడువుఁడనియార్వనాబుషి♦పుంగవుండు, నుఱికిమూడ వారలు మండి♦యుర్విఁబడిరి

మ॥ తన పుత్త్రుల్ మడియంగఁ గౌశికుఁడు క్రు♦ద్ధస్ఫూర్తి దుర్వీక్ష్యుఁడై
ధనువుం గొంచు గుణంబుఁ గూర్చి శరముల్ ♦ దంభోళి దోస్సారతన్
మునిపై నేయ వసిష్ఠుఁ డాయనును వే ♦ భూపాలుపై వైచెఁ జే
తను దాఁ దాల్చిన బ్రహ్మదండమును త ♦ ద్ధాత్రీశుఁడు న్నవ్వఁగన్.౬౮౦

మ॥ వర దివ్యాస్త్రచయంబుఁ దొట్టి తన య♦భ్యాస ప్రభుత్వంబు తా
శరముల్ వీడుచునుండ ద డ్డము మహా ♦ శ్చర్యక్రియన్ మ్రింగ భూ

వరుఁడంతం గనకాద్రి ధన్విని మదిం ♦ ప్రార్థింపఁగా మెచ్చి యా
శ్మరశత్రుం డొసఁగెన్ నరేంద్రున కసా ♦ మాన్యంబులౌ నస్త్రములు.

చ॥ అతఁ డవి యేసె నప్పు డమృ ♦ తాంధసు లవ్వడి సూచి లోకముల్
హుతవహు నోటఁ బడ్డవని ♦ యుత్తలమంది వడంకి రెప్పటిక్
యతిపతి హుమ్మనుటం చతని ♦ యస్త్రము లెల్లను మ్రింగి యుగ్ర తే
జిత తనుఁడయ్యె నిట్లు శశి ♦ శేఖరు నస్త్రము లెల్ల వమ్ములుగాఁ.

చ॥ కుశికసుతుండు కాంచుచు స ♦ కుంఠితతేజము సత్తపస్వికే
వశమసఁగాని తక్కుఁగల ♦ వారికి నుండుట కల్ల; లోకముల్
యశమున నేలు శక్తి యది ♦ యచ్చపు నత్త్వము గాద యంచుఁ దొ
ల్దిశకుఁ జనెఁ. మహా తపము ♦ తేఁకువఁ జల్ప వినిశ్చితాత్ముఁడై. ౬౨౨

ఉ॥ రాజగు కౌశికుండు ముని ♦ రాజు వసిష్ఠు జయంబు తీరు తా
నోజఁ దలంచి యంతఁ గడు ♦ నుగ్రముగాఁ దపియించి నిష్ఠమై
రాజిత శక్తినొంద సమ ♦ రావతి నాథుఁ డెదఁ భయంబునఁ
*దేజు దొఱంగి యచ్చరలఁ ♦ దేఱు తిలోత్తమ నంపెఁ బెంపునన్. ౬౨౩

వ॥ నృసతి తిలోత్తమా తను వి ♦ నిర్మల సౌష్ఠవ మొప్పఁ గాంచి తాఁ
జపల మనస్కుఁడై మరుని ♦ సాయకముల్ హృదయానఁ గాడఁగాఁ
దపము కృశింప నాచెలికిఁ ♦ దద్ద వశుండయి చాలకాల మ
ట్లుపఱువ మేలెఱింగి వెగ ♦ టుం గొని నవ్వె మనంబులోపలన్. ౬౨౪

తే॥ ఇంద్రు వంచన మిదియని ♦ యెఱ్ఱిఁగి కినుక, నవని మానిసివై పుట్టు ♦ మనుచు దానిఁ
దిట్టి యచ్చోటు వీడుచు ♦ ది గధిపతుల, నస్త్వవంతుఁడౌ జమదగ్ని ♦ సరగఁజేరె.

తే॥ ఇచ్చ మెయి సటఁ దపము వ ♦ హించుచుండ, శక్తి మదోధ్యయందు త్రి ♦ శంకువనెడు
ప్రభువు పాలించుచుండి త ♦ ద్వంశ గురుని, ముని వసిష్ఠుని గాంచి యి ♦ ట్లనుచు నడిగె.

మ॥ మయితో స్వర్గముఁజేరఁ గాంక్ష వొడమెన్ ♦ మన్నించి యిక్కార్యమె
మ్మొయి నైసం బొనరింపుఁ డన్న నతఁడున్ ♦ మోమోమియుం గాంచి యా
పయి నేనెవ్వరిచేతనై న నొనరిం ♦ పం జూతు నన్నంతనే
సయిరా! నాకపచారముం దలఁచి యా ♦ చార్యుం బరుం డెత్తువే? ౬౨౭

ఉ॥ అలము చేసియిట్లు మరి ♦ యూద దొఱంగితి గాన నీవు చం
డాలుఁడ వౌదు వంచు ముని ♦ నాథుఁడు తిట్టుడు సూర్యుఁడుం బ్రకా
శాలి రహింప హేతువగు ♦ సట్టి నృపాలక తేజ మాఱుగా
నలి యెవర్వఁగాఁ దగిన ♦ కీడ్పడు రూపము త్రెన్ని కేర్పడెన్.

*తిలోత్తమ యని మూలము.

ఉ॥ హారములుం గిరీటమునఁ ♦ హరి విభూషలు లోహభూషలై
జారు పటంబులుఁ మెడను ♦ జండెము తోర్పుగ మూఁటి దేహముఁ
బేరిన నల్లనై చెడఁగ ♦ వీడని చింత నృపాలుఁ డింటికిఁ
జేరఁగ నెల్లవా రచట ♦ సీయని రోయఁగఁ బోయెఁ గానకుఁ. ౬౩౯

తే॥ ఒక్క–నాఁడు విశ్వామిత్రుఁ ♦ డురు తపంబొ, నర్చు వనమున కేగఁ జం ♦ డాలుఁడవగు
నీవెవండ విటకువచ్చి ♦ తేలయన్న, మునికిఁ దన వృత్తమెల్ల భూ ♦ పుఁడు వచించె.

చ॥ అదివిని గాధిపుత్త్రుఁ డిది ♦ యాకథ! యంచు హసించి యజ్ఞముఁ
వదలక చేసి పంపెదను ♦ స్వర్కువికంచు వచించి మానులఁ
ముదమునఁ బిల్వనంప భయ ♦ ముంగొని వచ్చిరి వారలెల్లరుఁ
బదరి వసిష్ఠ నూను లిటు ♦ పల్కిరి గర్వము కందళింపఁగఁ.

ఉ॥ మాలఁడు యజ్వయంట! మఱి ♦ మాల పురోహితుఁ డంట రాజు! చా
ల్చాలును నమ్మతింప మన ♦ సన్మని కాశికుఁ డంత నుగ్రుఁడై
యాలముచేయు కట్టిడి దు ♦ రాత్ములు నీచపథానువర్తులై
మాలుదు రంచు శాపమిడి ♦ మానక యాగము పూర్తి చేయుచుఁ. ౬౩౭

ఉ॥ వేలుపు లార! రండనుచుఁ - బిల్వఁగ వారలు మింట నిల్చి యీ
మాలని కగ్ని కార్యము క్ర - మంబుగఁ జేయుచు మమ్ము పిల్చు నీ
శీలము వోలదంచుఁ బ్రభా - సింపఁగ నిమ్మని కిన్క–నూని దా
మేలితపంబుచే నమర ♦ మేదిని ఁజేరుమ యంచుఁ బంపఁగఁ. ౬౩౩

చ॥ మనుజవిభుండు వే చని వి ♦ మానమునఁ దివిఁజేర నిర్జరుల్
చను మిటరాకు మాలఁడవు ♦ చక్కటిదే యిది యంచుఁ ద్రోవ, నో
మునివర! కావుకావు మని ♦ భూపుఁ డధోముఖుఁడై పడంగ రా
ముని నిలునిల్వమం చశనిఁ ♦ బోలె నొనర్చె మహోట్టహాసముఁ. ౬౩౮

సీ॥ నన్నులెక్కింప కి ♦ ట్లున్నత గర్వులై, యవమతి గావించు ♦ నమరవరుల
పైను వై భవముకంటెఁ ♦ బేరిమిగాఁగ రెం, డవ త్రిదివంబు క ♦ డంగి యిపుడ
కావింతుఁ గమలా వ్త ♦ కమలారులును ఋక్షు, తతియును గ్రహములు♦తవిలి పొడుపు
వలదెన యందును ♦ వడకడఁ గ్రుంకును, గలిగి సంచారంబు♦గాంచుఁగాక

తే॥ అనుచు నానతి యొసఁగి తా ♦ నంతఁబోక, సురల దిక్పతులను చరా♦చర వితాన
ములను సృష్టింపఁ బూనె ని♦మ్మునివరుండు,భువన సముదయములు భీతిఁ♦బొందివడఁక

సీ॥ కల్పకవనమునఁ ♦ గాంక్షమై విహరించు,నెఱిదంట సలువయు ♦ నీలగళుఁడు
తక్కు–నిలింపులు ♦ తండంబులై వచ్చి, శాంతింపు మునివరా! సైఁపు మిపుడు

శరణ మందినవాని ♦ కరము వీడక కాచు, తగవు నీకమరుట ♦ మిగులలెన్న
త్రిశంకుండు న ♦ క్షత్రసంఘము తోడ, నుప్పరంబునఁగూడి ♦ యుండుఁగాక

తే॥ ఐదురిక్కలు నలదెస - యందునిలిచి, నీమహా మహిమను చాటి - నెగడుచుండు
నీవురాజర్షివై యొప్పు -దిది మొదలుగ, ననుచు వారలు నెలవుల - కరుగు నంత.॥३८

ఋశృంగోపనివృత్తాంతము.

సీ॥ కడలి రాయనిదెన - నడరు నడవికేగి, కౌశికముని నల్వ - ఘనతపంబు
అకాలమునఁ జతు - రంగ బలాధిపుఁ, డంబరీషుండను - నవని విభుఁడు
ప్రాణివర్గములకుఁ - బ్రాణసమానుండు, సుధఁబోలు పలుకుల - చొప్పువాఁడు
కొలచేసి జన్నంబు - నలిపెడు నరమేధ, మొనరింపఁ బిన్నవా - డొనరకునికి

తే॥నరయుచుంబోయి బుచికుని-యాశ్రమంబు,చొచ్చి యడుగఁగ మువ్వురు-సుతులలోనఁ
బిన్న నీఁజాల ననియెను - కన్నతల్లి, తనకు జ్యేష్ఠుండు కూర్చువాఁ - డనియెఁదండ్రి.

తే॥ మధ్యముఁడు నవ్వి విభుఁగాంచి-మానవేంద్ర!,ప్రేమఁ గని యెత్తిపెంచిన-పితరులొందు
వేదతేమివో వ్రదన్యమ్ము - వేఁడినంత, యిమ్మనుచు వారలకుమ్రొక్కి--యెక్కెఁదేరు.

తే॥ ఇనుఁడునడుమింటికెక్కంగ-మనుజనాథుఁ, డొక్కచోటమాధ్యాహ్నిక-మొనరుపంగ
నిలువ నాశునశ్శేపుడు - నియత కృత్య, ములను దీర్పఁగ మతిరయిక - కెలని కరిగి॥३९

ఉ॥ అచ్చట సన్మునీంద్రుఁ గుశి - కాత్మజుఁ గాంచి యడల్ పడఁబొక్కినఁ
జెచ్చెర పాదపద్మముల - శీర్షముఁ జేరిచి మ్రొక్కి యేడ్వఁగా
ముచ్చట నక్కుమారుఁగని - మూఁడిన యాపద చెప్పమన్న వాఁ
డచ్చముగాఁగఁ దెల్పెఁ దన -యమ్మయు నయ్యయుఁ జేయుకార్యముల్.॥४०

తే॥అక్కయును బావయును సుతు-నమ్మికొనుట, దెలిసి చింతించియతఁడు చిం-తింపవలదు
నీదుప్రాణముల్ గాచెద - నేనటంచుఁ, దనకుమారుల నతనికిచ్చినఁగఁ బనుప. ॥४०

చ॥ కొడుకులు సమ్మతింపమికిఁ - గోపమునం గను లెఱ్ఱఁజేసి దుం
దుడుకున రోమకూపముల - ధూళఁగఁ బ్రస్ఫుట విస్ఫులింగముల్
వెడమతులార! నాపలుకు - వెడ్డఱికంబున మీఱినారు మీ
రడవులలోఁ బుళిందులయి - యూరట మందుఁడి యంచుఁ దిట్టుచున్.॥४१

చ॥ మునుపు వసిష్ఠు కోపమున - బ్రుంగని నల్వురు శాపయుక్తులై
చనఁ దనయల్లునే పిలిచి - చక్కన నేరిపి రెండు మంత్రముల్
మొనసి పఠించితేనియఁ ద్రి - మూర్తులు వేల్పులు వచ్చి జన్నముల్
మనుతురు నిన్ను గాతురని - మన్ననతోఁదగ నంపె నాతనిన్. ॥४३

చ॥ ముని వచియించిన ట్లతఁడు - మునీంద్రుని మంత్రములం బఠింపఁగా
వనజజ విష్ణుశంభులు సు - పర్వులతో నటకేగి యక్కుమా
రుని యసువుల్, విధిక్రమత - రూఢిగఁజల్పిన రాజవేలిమిఁ,
గానకొనఁ గాచి రంతఁ జనఁ - గోరిక గాధిసుతుం డుదీచికిఁ. ౬౪౪

సీ॥ అచట విశ్వామిత్రుఁ డధిక నిష్ఠను హస్త, పద్మాంగుళుల ముక్కు ♦ పైన నునిచి
ఇడను పింగళతోడ - నెనయించి మనమునఁ, బ్రణవజపము బహు - వత్సరములు
నియతిమై నొనరించి - నిశ్చలుఁడై నిల్వ, మూలాగ్ని వలనఁ గ - పాల మంత
భేదిల్లి తమసంబు - విరిసిన యనువున, ధూమంబు లోకముల్ - తూలునట్లు

తే॥ త్రిపురదహనుండు గజము వధించితోలు, గప్పుకొన్న చెన్నుగమొగుల్ - కమ్మురహిని
జగములం బర్వ భానుతే - జంబు మాసె, దిగిభ దిక్పాల నేత్రముల్ - మొగిచికొనియె

తే॥ మొగులు నిండు గగనమెల్లఁ ♦ బొగలునిండ, జంగమ స్థావరంబులు ♦ నంచలించె
దిక్కు - లెల్లెడఁ గావులు ♦ తివిరి కప్పె, దివ్యులును వెఱగందిరి ♦ తేఱిచూడ. ౬౪౬

తే॥ పద్మజుఁడు పద్మనేత్రుండు - పద్మబాణ, వైరి కులిశియుఁ దక్కు - గీ - ర్వాణసమితి
యచ్చటికి వేఱువేఱుగా - వచ్చిచేరి, ఘన తపోధనుఁ గౌశికుఁ - గలిసికొనిరి.

తే॥ చంద్రవంశాళియు వనమాలి - జలజభవుఁడు, గాధిజుం గాంచి పరమ త ♦ పోధనాఢ్య!
వేదపారగుల్ నిను మించి - వేఱులేర, అని వచించిరి యెద నంది - యమ్మ లేక.

తే॥ అన్నఁడువుల పీనులువిచ్చి - విన్న యతఁడు, శిరమువంచికేల్ మొగిచివాం-ఛితఫలమ్ము
లానరె నేఁటికి నేను ధ - న్యుండ నైతిఁ, ననుడు వారు స్వస్థలముల - కరిగినారు. ౬౪౯

క॥ గతమైన చరిత్రంబిది, యితనికి సములైన తపసు - లిలలేరు మహో
న్నత నియతుఁ డితని కనికర, మతులితముగఁ బడయు మీకు - నరిదియుఁ గలదే?

క॥ అని గౌతమ పుత్త్రుండు చె, ప్పిన రాఘవు లచ్చెరువును ♦ వేడ్క-యుఁ గొని య
మ్మునికిం బ్రణమిల్లఁగ దీ, వనలిడి మరలెఁ స్వకీయ ♦ భవనంబునకున్. ౬౫౧

క॥ ముని యుం దమ్ముఁడుఁ దమతమ, కనువగు సైజ్జలఁ బరుండి ♦ రంత నిరులు పం
డును పోలు రాముఁ డును రే, యును శశియును దాను సీత ♦ యునుగా నొప్పెన్. ౬౫౨

క॥ జీమూతంబును వీడిన, యామెఱపే యిట్లు నెలఁత ♦ యంగముఁ గానెనో?
యేమో? యెఱుఁగఁగ రాదిది, నామదిఁ గన్నులనుదాని ♦ నవురే తోఁచెన్. ౬౫౩

క॥ విమలౌదార్య కరాబ్జము, లమరిన వెన్నుఁడు పరుండు ♦ నబ్ధి నెనయు నే
త్రములు గల రమణి నాహృ, త్కమలంబున నిలిచెఁగానఁ ♦ గమలయె యగునో? ౬౫౪

చ॥ నెన రెద లేని దయ్యెఁ దమి ♦ నొక్కనఁగాఁ గడుబేడిదంపు వే
దన మిడు నంజగల్లు కను ♦ జమ్ములచే ననుఁ లోఁగొనంగ సో

కనులకుఁ గానవచ్చెడు జ. ♦ గంబునఁ గల్గు చరాచరంబు లె
ల్లను వనితా సువర్ణమయ ♦ లాలిత సుందర రూపమే గొనెఁ

చ॥ పరవి నగల్ చలింపఁదగు ♦ బంగరుకుండలు వేర్మిలేని నా
యురమున నాటకుండినను ♦ జ్యోత్స్నలపోలిన మందహాసముఁ
బొరపఱు మోవి దొండయును ♦ భూషలుగాఁ బెనుపొందు నా మనో
హరి ముఖచంద్రమండలము ♦ నారయ నింకొకసారి గల్గునే? ౬౫౬

ఉ॥ అంచిత మేఖలంగలుగు ♦ స్యందనమొక్కటి వాలుఁబోలు నే
త్రాంచల యుగ్మముఁ గనుల ♦ కబ్బని పీనకుచద్వయంబు లో
గ్రుంచెడు మందహాసము న ♦ కుంఠితరీతి వహించుచుండు లె
క్కించగ నిన్నికావలయు ♦ నే సమవర్తికి నాయుధావళుల్?

తే॥ తావిగల పైడిబొమ్మయా-తలిరుఁబోడిఁ, దలఁచు మాత్ర నాపై నించు-విలుతుఁడిట్లు
బాణవర్షంబు గురియించి - పతిచె ననఁగ, బలమునెడి యాగుణంబేరి - వలన నిలుచు?

తే॥ పుడమిఁ గొల్లపెట్టుటకయి-పొంగిలేచు, పాలకడలి వెల్లువవోలెఁ - బరవు చంద్ర
కాంతి నాయుసుఱులఁ దీయఁ - గడఁగు కతనఁ, దెలి యిసంబొందు కలదను-తీరుదోఁచు.

॥ చరియింపఁదగని త్రోవను, బరుగదు నామనము నిజము - చక్కెర పలుకుల్
పరఁగునది పడుచెయగునని, పరితాపం బగ్గలముగఁ - బడుచుండు నెడఁ

తే॥ చెల్లఁ గాలంబు రీతిని - తెల్ల గొడుగు, పడుటఁబోలెఁ బశ్చిమ దిశా - వనిత నొసల
నడరు గుండ్రని పతకంబు - వడిన లీలఁ, జంద్రమండల మంతన - స్తమయ మందె

తే॥ ప్రేమపతి చంద్రుఁడేగ నా - శామృగాక్షు, లెల్ల వల్ల భుఁ డలఁదిన - తెల్ల కలప
మునుమనోవ్యథఁదుడిచిరో-యనఁగ మున్ను, పరవియుండినవెన్నెలల్-మఱుగుపడియె

ఏ॥ పొడవై స తోమాల - పొలుపుగాఁ దాల్చిన, రాముఁ డివ్విధమునఁ - గాముబాధ
నివ్వటిలఁగ నోర్చి - నిద్దుర లేకయె, సంతాప మొందుచు - జరపె రాత్రి
చెదరిన మదిలోనఁ - జింతించు చెందామ, రలను చెల్వల మొగ - మ్మును చెలంగ
విరివిగాఁ దఱుచుగాఁ - బరనిన యిరులును, గుహాలకుఁ జేరి మై - కుదుచు కొనఁగ

తే॥ ఎఱ్ఱచుక్కల మొగమొప్పు - నేస్తు చర్మ, మెనరఁగప్పినయుదయాద్రి-యనెడురుద్రు
నొసటిపై నగ్ని మయమయి-యెసకమెసఁగు, మూఁడవదియగుకన్ను నా-మొలచె నినుఁడు

సీ॥ వడియు సత్త్వముగల్గు-పచ్చనిగుత్తాల, గిట్టల తాఁకునఁ-గెరలుధూళి
విప్రుల యర్ఘ్యంపు-విరులఁగూడిన నీటి, చేఁదెమ్మగాఁ బూర్వ-శిఖరి మీఁదఁ
బూర్వాదిగ్దంతి మో - మున నుంచు సిందూర, తిలకంబు నా నొప్పె - జలజహితుఁడు

తే॥ తహతహాంగల్లు క్రొత్తడి-తరుణుల ముఖ, కమలములు విచ్చుక్రియను వి-కాసమందె
నరసిజాకర ముఖసరో-జంబులెల్ల, సూర్యకిరణంబు లెల్లెడఁ-జొచ్చినిండఁ. ౬౬౪

సీ॥ కిన్నరుల్ గానంబు - తిన్నగాఁ గావింప, జనములు భక్తియై - సంస్తుతింప
మునులు విప్రులువేలు-పులు కరములు మోడ్పఁ,గడలియు మద్దెలఁ - గా ధ్వనింప
గగనరంగమ్మునఁ-దగిలి నర్తించు భా, స్కరుఁడను రుద్రు బం - గారు జడలు
విరిసి భూతలమునఁ - బరవిన యనిపోలెఁ, కిరణ జాలంబు క్రి-క్కిఁ-జిసి పరవ

తే॥ విల్లుపూని చక్రంబు చే- విడిచి నతఁడు, పాలకడలి వీడి విచార - వనధి మునిఁగి
తరణి లేఁగరంబులఁ బొద-తలము లొత్త, రాత్రియను వార్ధితీరంబు-రమణనొందె.

ఉ॥ కల్పము దోరినట్లు లొక - క్కై వడి రాతిరి యేగ దంతి నాఁ
దల్పము వీడి ప్రాత రుచి - తక్రియల న్నెఱవేర్చి మేటి సం
కల్పముతో మునీంద్రునకుఁ - గై ముకుళించి యనుంగుఁదమ్ముతోఁ
బొల్పుగఁజేరె నాజనకు - పుణ్యసుపేటికి యజ్ఞవాటికిఁ. ౬౬౬

ఉ॥ అమ్మిథిలాధినాథుఁ డట - యజ్ఞము సాంగముగా ముగించి క
ర్ణమ్ములు దిమ్ములెత్తు శుభ - రావములొప్పఁగ రత్నమంటప
మ్మిమ్ముగఁజేరి యింద్రుని వ - హిఁ మునితోఁ ననుజన్ముతోడ వి
ల్లమ్ములుదాల్చుమేటి సుగు - ణాకరుఁడుఁ వసియింప నొప్పుచుఁ. ౬౬౭

మత్త॥ కూరుచుండిన రాకుమారులఁ - గూర్మిమోముల యంద మిం
పారఁగ్రోలెడు పోల్కిఁగాంచి మ - హాత్మ! యెవ్వరు వీరనఁ
వీరు నీమఖముఁ గిరీశు న - భేద్య చాపముఁ జూడఁగాఁ
గోరి వచ్చిరి మేరుధీరులు - కోసలేంద్రు కుమారకుల్. ౬౬౮

౧౧. వంశమహిమాను వర్ణన పటలము. (౭౯)

సీ॥ జలజా ప్తకులజుండు - తొలి చక్రవర్తి యా, మనువు నెఱుంగని - జనులు ఘనులె?
ప్రాణివర్గము గొద - వడి చెడకుండఁ బృ, థ్విం బిడికిన పృథు - వినవె నీవు?
వ్యాధులూడఁగ శత్రు - బాధలు మాఁడఁగఁ, బెద్దకాలంబు త - పించి శేష
శయను వెలుఁగు రూపు - జనులెల్లఁ గాంచ శ్రీ, రంగవిమాన ము - ర్వరకుఁదెచ్చు

తే॥ ప్రభువు ని ట్లొక్కొకు నెఱుఁగని - వారలెవరు? ఇంద్రుఁడెద్దయి తనుమోవ - నేగి యసుర
వరుని తలఁద్రుంచి స్వర్గంబు - బలవిరోధి,కొనఁగినకకుత్థ్సుఁడెలియని-యొకఁడుగలఁడె?

తే॥ నరపు ముడుతలు వృద్ధత్వ - మరణములును, వఱలకుండ క్షీరాబ్ధిని - తరచి సుధను
వేల్పులకొసంగి తనకీర్తి - నిశ్రుతముగఁ, బరపి నాతఁడీ వంశసం - భవ్రుఁడొకండు.

చ॥ కదసమునందు గెల్చి యొఱఁ - గాంచెడి ఖడ్గము దాల్చుభూప! యొ
ప్పిదముగ మూఁడులోకములు - వీరత నేలిన నద్దుగాకరుల్
పొదలిన వీరవంశమున - భూపుఁడె జింకలు బెబ్బులుల్ పగల్
వదలుచు నొక్కరేవునఁనె - పానము సేయఁగ నేలె నొక్కటన్ ౬౭

చ॥ అరినరపాల పూజిత ప ♦ దాబ్జ! సురాసురు లొక్కయప్డు సం
గర మొసరింప నాకులకు ♦ ఖడ్గము విల్లును దాల్చి పాడి దే
వరవలె బాసఁజె నిలిచి ♦ పట్టుగ రక్కసులక్ జయించి యా
సురపురిఁ గాచినాఁ డతఁడె ♦ సూ ముచికుందుఁడు వీరవంశ్యుఁడే. ౬౮

చ॥ మెఱుపును నవ్వు కాంతిగల ♦ మేటి నరాజిని దాల్చురాజ! కా
ళ్లొఱసెడు వీరమద్దియల ♦ నూనిన సూర్యకులంబువారు పెఁ
డెఱుకువ జీవరాసులకుఁ ♦ దియ్యని జీవమువోలె నేలి ర
త్తెఱఁగు శిబీంద్రుఁ డండజముఁ ♦ దేఁకువఁ గావ శరీర మిచ్చియఁడే? ౬౯

చ॥ రిపుల శరీరముల్ దొలువ ♦ రేఁగు కరాసి ధరించుభూప! యీ
విపులకులంబువారు పృథి ♦ వీధరముల్ కొనకాలఁద్రోయు చి
ప్పపగిది దోర్ల్గఁజేసి ముఖ ♦ వాజికినై జలరాశిఁద్రవ్వి ర
స్నపు డిఁకఁ జెప్పఁగావలెనె ♦ యీనృపవర్యుల వీర్యసంపదల్. ౭౮

చ॥ పగఱ దశేంద్రగ్రహించు కర ♦ వాలము గల్గినఱేఁడ! శేషుఁడే
తగ వివరింపలేఁడనఁ బ ♦ దంపడి నేఁ బలుకఁ వలంతినే?
సిగముడి రేలపూల నెలఁ ♦ జేర్చిన శంభునిపొందు నిర్జరా
పగ నిల కానయించిన నృ ♦ పాలుఁడు వీరల వంశజుండెకా! ౭౭

ఉ॥ కుండెటి మచ్చలేని నెల ♦ కుఁ గరివచ్చెడి యెల్లి గల్గు రా
జేందుఁడ! వీరిపూర్వుఁడొకఁ ♦ డే డైన వార్ధిపరీత భూతలం
బంది జయించిరఁ గరత - లామలకంబుగఁ జేసికొంచుఁ బే
రొందఁగ నశ్వమేధ శత - మూని యొనర్చె సురేంద్రుఁ డంజఁగఁ. ౭౫

ఉ॥ చందురు గెల్చి నాతఁడును - శర్వు జయించినవాఁడు దూపుచే
దుందుపుఁ గూల్చి నాతఁడును - తోఁచిన భాస్కర వంశమందె పు
ట్టొంది రఘుండు దేవవిభు - నోరిచి యెన్మిది దిక్కులఁ జయం
బంది యనర్ఘ్యంబగు ప - రాక్రమ మొప్పఁగ నేలె లోకముఁ. ౭౭

చ॥ ధనువను మందరంబు గొని - దర్పిత శాత్రవ రాజులఁ సుధా
వననిధిఁ ద్రచ్చి జ్యోతి మయ - బంధుర సుందర మందహాసముల్

ననుచుచు నుండు నింపుమతి - నాఁజను నిందిరఁగాంచి పద్మనా
భునిబలెఁ దద్భుజాళి నజ - భూపతి భూషగఁ దాల్చెఁ బెంపుమై. ౬౭

చ॥ మంగళ రావముల్ సతము - మానుగ మ్రోఁగు నజార మొప్పు భూ
పాంగ! జగంబునఁ దశర - థావని నాథు నెఱుంగకుండు వా
రుంగలరేమి? వారి కొమ - రుల్ గుణవీరులు వీరి నేరు పా
రంగ వచింప నల్పకుఁ ద - రంబె? యెఱింగిన యంత పలెఁ-దఁ. ౬౮

చ॥ సిలుగులు లేక ప్రాణి తతి - శ్రేయము లొంది భువిఁ సుఖింప వే
వెలుఁ గివముంబలెఁ జిమత - వీరుల దూల్చి జగంబుఁ గాచు వాఁ
డిల మనువు న్నయంబున జ - యించినవాఁడు ధనుస్సహాయుఁడు
జ్వలిత సుధర్మవర్మ్మఁ డజు - పట్టి కుమారులు లేని చింతచే. ౬౯

సీ॥ వింటికోపుల వంటి - వెడఁద నొసళ్లను, తొక్కు-పల్కు-లఁ బోలి - నిక్కు-నుడులు
నింపైన బింబాధ - రంబులు నీలవి, శాల నేత్రంబులు - సంకుమెడలు
నులియు మధ్యంబులు - వెలకిచ్చు భోగంబు, లలరు పణ్యస్త్రీల - సరసి కుచము
లను కొమ్మలను గల్గు - నడవిమెకంబులు, గానెంచి వారితోఁ - గదలివచ్చు

తే॥ ఋశ్యశృంగునిచే చింత ♦ లీఁగఁదలచిఁ, దుర్భగుఁడ నాకుఁగొమరులు ♦ దోఁపరైరి
నేల మొత్తము నావెన్క- ♦నేలఁదగిన, తనయుల నొసంగునునుచు నా ♦ తనికిమ్రొక్కె-.

తే॥ మ్రొక్కఁ నమ్మని యుత్సాహ-మున వచించె, భూమిమాత్రమే యననేల- భువనమెల్ల
నేలుపుత్త్రుల నీకిత్తు - వేలిమికిని, వలయు వానిని నమకూర్పు - పార్థివేంద్ర! ౭౨

తే॥ అనుడు వస్తువుల్ సమకూర్ప ♦ ననఘుఁడంత,బుత్త్రకామేష్టి సాగించి♦ పూర్తిచేసెఁ
గనక కలశంబునఁ సుధా ♦ కల్పమైన, యన్నముంగొని భూతమొం ♦ డందు వెడలె

తే॥ అన్నము గొని మునివరు ♦ ననుమతమున, తన్నుఁ బోలు దశరథ ♦ ధరణిధవుఁడు
మువ్వు రర్ధేందు నిటలల ♦ ముదముతోడఁ, బిలిచి నాలుగుపాళ్లు గా ♦ వించి యిచ్చె.

శా॥ పండంబాటి పగుళ్లు పుట్టిన మహా ♦ పాపక్రియాసిద్ధిచే
నిండంబాఁటిన వేదచోదిత లస ♦ న్నీతిక్రియాసిద్ధిచే
దొండంబోలిన నోరుగల్గిన నదా ♦ తుష్టాత్మ కౌసల్య యీ
దండ న్నిల్చు నలేఖ్యసుందరు జగ ♦ త్కల్యాణ దాయిం గనెఁ. ౭౫

చ॥ త్రోయఁగరాని నీతులను ♦ తోరపు కీఱులు వచ్చిచేర లో
తై యలరాకు సద్గుణచ ♦ యంబును నబ్ధి ననింద్య సద్గుణా
మేయ మనోహరత్వముల ♦ మేలుగ నీతనిఁబోలు పుత్త్రుఁ గై
కేయి గనెఁ మహోన్నతుల ♦ కీర్తిరతుఁ భరతుఁ సుధీరతుఁ. ౭౬

చ॥ అరుదగు చేవచే గెలుపు ♦ నందుచు ధర్మము పాడొనర్చు నే
ర్పరులగు దానవేంద్రుల భ ♦ రంబగు భీతిని ముంచు శూరులన్
వరధనువుల్ ధరించి నిలు ♦ వం గనకాద్రిని శాప్యశైలమున్
స్ఫురణకుఁ దెచ్చువారి నిరు ♦ బొట్టెలఁగాంచెఁ దగన్ సుమిత్రయున్. ౬౨

మానిని॥ నాలుగువేదములంబలె నొప్పిన ♦ నల్వురుపుత్త్రులు సూక్ష్మమతిన్
జాలి సరస్వతికిం బయివారయి ♦ చక్కటి నాలవ వేదమొగిన్
దాళక లొంగిన శాత్రవుకై వడి ♦ దాస్యముసేయఁగఁ బూర్ణ నిశా
పాలుఁడుపుట్ట ధ్వనించుచుఁ బొంగెడు ♦ వార్ధులకై వడి వర్ధిల్లఁగాన్

॥ ఒఱలోనె నిద్రించు ♦ చుండెడు ఖడ్గంబు, గల మిథిలాధీశ! ♦ తెలియ వినుము
కాస్కలతోఁ గూడఁ ♦ కడఁగి రాజన్యులు, వచ్చి మ్రొక్కులిడఁగఁ ♦ బాత్రమగుచు
వీరమద్దియలచే ♦ వెలుగొందు పాద ప, ద్మంబు లొప్పారిన ♦ దశరథేశు
కొడుకు లనెడు పేరొ ♦ కొండు మాత్రమె యుప, నయనంబుగావించి ♦ నయమునేర్పి

॥ శ్రుతులు చదివించి శాస్త్రసం ♦ తతులఁదెలిపి, యెల్ల కర్జంబులెల్లప్పు ♦ డెల్లవిధుల
జరపిపోషించి నాతఁడు ♦ గురుతపస్వి, చూళిబ్రహ్మనిభుఁడు వసి ♦ ష్ఠుండె చుమ్మ్మ.

ఉ॥ ఏనొనరించు జన్నము న ♦ హింపక పాడొనరించు క్రూరులన్
బూనికతో వధించు తలఁ ♦ పుం గొని యీసుకుమారపాదులన్
దోనడపించుకొంచు గుణ ♦ తోయధి! నావనమందు చేరితిన్
బూనితిఁ బూనిపూనకయె ♦ ముందుగఁ దాటక మమ్మ్మ దార్కొనెన్

చ॥ జడనిధిఁబోలు రాఘవుని ♦ శౌర్యము సుస్థిర శీల మందమై
పొడవగు దోర్బలంబు బల ♦ ముర్గనఁ జాలెదుగాకఁ యమ్మొకం
డడరుచు మండుకన్నుగవ ♦ నార్చెదు తాటకఁ బొమ్మఁదొల్చి వెన్
దొడరి మహీంద్రముల్ తరులు ♦ దొల్చుచుఁ దూతెను భూమిలోపలన్.

చ॥ ఎఱుపగు మిన్ను వన్నెయయి ♦ యేరుపుఁబోలిన కేశమూర్ధముల్
గుటికొని గుప్పతిప్పలుగఁ ♦ గూలె నొకమ్మనఁ గాలుప్రోలికిన్
బఱచె సుబాహు, విఁకొకఁడు ♦ పడ్డసలం బెయెఱుంగ వేలిమిం
గొఱఁతలులేక చేసికొని ♦ కూరిమితో నిటకేగుదెంచితిన్. ౬౯

చ॥ నృపవర! బ్రహ్మయేనెఱుఁగ ♦ నేరని రాము మహత్త్వ నత్త్వమా
విపుడె గ్రహింతుగాక! జగ ♦ మెల్లను కాలిచి బూదిసేయు నే
రుపుఁగల తూపులన్ మునుపు ♦ రూఢతపంబునఁ బొందియిచ్చు నేఁ
ద్రపగొన నయ్యవీతనికి ♦ దాస్యముచేయుచునుండె నిచ్చలున్. ౬౩

ఉ॥ ఈతని వీరమద్దెలు వ ♦ హించిన పాదసరోజ ధూళియే
గౌతముపత్నికిఁ మొదలి ♦ కాంతిని రూపము నిచ్చెఁ బ్రేమ సం
గాతము మెండు ప్రాణముల ♦ కంశెను రాముని యందు నాకు ను
ర్వీతలనాథ! యంచతని ♦ వృత్తము వీనుల విందుచేయఁగఁ. ౬౯

౧౨ కార్ముకపటలము. (౬౬)

చ॥ ఉరుతర చిత్ర కార్ముకము ♦ నుంకువ చేయుటచేఁ దలంపు పెం
పొరయ ఫలింప కుండఁగ మ ♦ ఱొండు వచింపఁగ నేమి యుండు? నీ
వరగుణుఁ డీశు చాపమును ♦ వారక యెక్కిడి లాగెనేని నా
వరము ఫలించు జానకి త ♦ పంబు ఫలంబు కరంబు నింబగున్. ౬౯

శివధనువును గని పలువురు పలువిధములఁ దలఁచుట

కం॥ అనిపలికి మునియు నీకొన ♦ జనకుఁడు తన భటులఁ గాంచి ♦ శంకరు ధనువుఁ
గొని తెండు వేగ పొండన ♦ ధనుర్గ్రహము చొచ్చి వారు ♦ దానిం గనుచున్. ౬౬

చ॥ కలభముఁ బోలు దొడ్డ దృఢ ♦ కాయులు కొండలఁ బోలు బాహువుల్
వెలి మెలి వడ్డ వా రయిదు ♦ వేల జనంబులు మధ్య మధ్య దం
డెల నెలకొల్పి క్రిందుగ వ ♦ డిఁ భుజ మూర్ధము లాన్చి మోచి పా
టల గతి తప్ప కడ్డులు త ♦ డంబడకుండఁగఁ దెచ్చుచుండఁగఁ. ౬౭

సీ॥ విపులయా ధర తన ♦ వీఁపు నొప్పిని మాన, మేరువు లజ్జను ♦ మించి పూన
వచ్చుచుండఁగ వార్ధి ♦ వంటి విశాలమా, పురమున జనులు గుం ♦ పులుగఁ గూడి
కలకలమంచు లో♦కంబునం డెల్లెడఁ, జోటు లేదన వచ్చి ♦ చొచ్చి చూచి
శంఖ చక్రమ్ములు ♦ జానుగఁ దాలిచి, మగ సింగముం బోలు ♦ మాధవుండు

తే॥ గాక వేఱెవ్వ రీ వింటిఁ ♦ దాకు వారు!, నేఁడు రాముఁ డీ ధనువు గు ♦ ణీకృతంబు
చేసెనేని శుభాంతమై ♦ సీత పెండ్లి, పొనరు నని యొక రొకరితో ♦ ననెడివారు.

సీ॥ కార్ముకం బనుఁ బెల్లఁ ♦ గైతవమే యగుఁ, గనకపర్వత మిది ♦ యనెడివారు
ధాత చేతుల తోడఁ ♦ దాకి చేయఁగలేదు, ఘన తపోబలముచే ♦ ననెడివారు
మును దీని నెక్కిడి ♦ తన కుపయోగించు, కొనినవాఁ డెట్టిఁడో ♦ యనెడువారు
మేరువునే యిట్లు ♦ మెదిపి చేసిరో వార్ధి, మునుచిల్కు కొండయో ♦ యనెడువారు.

తే॥ చిలువఁ జేఁ డిది యంచు వ ♦ చించువారు, వారిదమునుండి యింద్ర చా♦పంబు జాఱి
పడెనో మేఘని ధ్వని నని♦పలుకువారు, పడుచు చూచెనే యిదియని♦నొడువువారు.

సీ॥ పెను వింటి నిటకుఁ దె ♦ ప్పింపుఁ డనుచుఁ బ్రభుఁ, డాజ్ఞ యెందులకిచ్చె ♦ ననెడివారు
మృత్యు చెడి వచ్చిన ♦ మన్నింప డెవఁడోని, కలరె యింధని వగఁ ♦ బలుకువారు

పూర్వతపఃఫలం ♦ బున నైన నొకవేళ, కూడదో? యనుచు వా ♦ క్రుచ్చువారు
ఏత ద్ధనుర్విము ♦ క్తేషువునకు లక్ష్య, మై యమరున దేదొ ♦ యనెడువారు

తే॥ సీత పెండ్లికె దీనిని ♦ చేసిరనుచుఁ, జక్రిఁ బోలిన రాముఁడు ♦ చారు తనుఁడు
వీఁగ కెక్కిడునే యని ♦ విధివిధించు, చెడుగులిట్టివే యని జనుల్ ♦ నొడువుచుండ

తే॥ భటులుహారువిల్లుగొనిపోయి ♦ ప్రభునియెదుటఁ,బుడమి వీఁపునెటుక్కున ♦నడఁగి పల్ల
మడర నుంచి రా చాపంబు ♦ నరసి నృపులు, తెచ్చిరే యని కేలువి ♦ దిర్చి కొనిరి.

చ॥ కలభముఁ బోలు రాఘవుని ♦ కాయము నందము గాంచి వేదనఁ
గొలిపెడు ఏంటిఁ గాంచి తన ♦ కూఁతు నదృష్ట మెడందఁ గాంచు రా
ట్టి లకునిగాంచి గౌతమ జ ♦ టిప్రభు పుత్త్రిఁడు మండపంబునం
గల నృపరాజిఁ గాంచి నయ ♦ గారపుఁ బల్కులఁ మించి యిట్లనున్. ౭౦

సీ॥ మేరువు విల్లుగా ♦ మెఱయు శంభుఁడు తన, సామేన నసియించు ♦ సతికిఁ దండ్రి
యవమతి యొనరించె ♦ నను కారణమున ను, ప్పొంగి లేచెడు కిన్కఁ ♦ బూని యప్పు
డి విల్లు గొని వెస ♦ నేగి దక్షుని యాగ, శాలఁ జేరంగ న ♦ చ్చట: గలట్టి
కొందఱు పండ్లూడె♦ ♦ గొందఱు కరములు, విఱిగె వేలుపులును ♦ విచ్చి పాఱి

తే॥ పోవరాని వోటుల కెల్లఁ ♦ బోయి డాఁగి, రగ్నులనశించెముక్కంటి ♦ యలుకతోలఁగఁ
దనదు విల్లి చ్చె నీవంశ ♦ మున జనించు, దేవరాతున కమ్మహా ♦ దేవుఁ డపుడు ౭౩

తే॥ నేను శివ ధనుర్బలము వ ♦ ర్ణింప వలెనె?, చంద్రమౌళి బోలిన ముని ♦ చంద్ర! నీవ
తెలియఁ దగు వాఁడ వింక నీ ♦ కలికి సీత, జనన వృత్తాంతమును విను ♦ సాంగముగను

సీత వృత్తాంతము.

సీ॥ ఇనుముఁ బోలిన దీర్ఘ ♦ శృంగముల్ బలితంపు, టట్టులు గల కోడె ♦ లమరఁ బూన్చి
బంగారు మడకకు ♦ వ్రజంపు గట్టును, రత్నాల నొగయును ♦ రంజిలంగ
స్ఫటికంపుఁ గాఁడి యెు ♦ ప్పఁగఁ గూర్చి జన్నంబు, నకు సమఁపుపంగ ♦ నొకపొలంబు
మును దున్నఁగాఁ గట్టు♦ మొననుండి బాలభా,స్కరుఁ బోలు కాంతులు♦గలిగిభూమి

తే॥ దేవి వెలువడె నన నొప్పి ♦ తేజరిల్లి , పాల కడలిలో సుధతోడఁ ♦ దేలినట్టి
సిరియు దీనయై యెుమఁగు మే♦ల్చెలువు గలుగు, కలుకులకు రాణి యీ సీత♦గానిపించె

సీ॥ రమణి గుణంబుల ♦ రమణ యేమన నగు!, నవియ తమంతఁ ద ♦ న్వంగిఁ జేరి
మేలుపడఁగఁగోరి♦మీఁదుమీఁదుగఁద్రోచి, కొనివచ్చియెుండొండు♦పెనఁగుచుండుఁ
జెలువు నెలవు గోరి ♦ బాగు తపంబొనరించి, పూఁబోడి నెమ్మేని ♦ బొందినయది
బటువు కమ్మల కొమ్మ ♦ ప్రభవించినది మొదల్, మిగిలిన మగువలు♦మేల్మి తఱిఁగి

తే॥ వేల్పులే ఱుప్పరమునుండి ♦ పృథివిఁజేరఁ, దక్కు– నదులెల్లఁ బెంపునఁ♦ దఱిఁగినట్లు
లై రనఁగఁ జాలదే యెక్కు– ♦ వైతి యగునె?, మాని నక్షత్రగణరాజ! మహిత తేజ!

తే॥ విమల కర్తవ్య విజ్ఞత ♦ విధికృతంబు, వేఱుగా నుండ లక్ష్మీని ♦ వేల్పులెల్లఁ
గోరినల్లు సీతను నృపుల్ ♦ గోరినారు, దీనిఁ బోలిన చిత్రమెం ♦ దేని గలదె? ౭౦౭

చ॥ గురు మద దంతిఁబోల్న నృపులు ♦ ఘోషము గొల్పు చమూ సముద్రులై
యురవడి వచ్చి పెండ్లి పలు ♦ కొప్పుగఁ బల్కిన యెల్ల వారికిఁ
సరణి వచించి నార మల ♦ శర్వుఁడు పోరున నెత్తు వింటి నే
పురుషుఁడు వంచువాఁ డతఁడె ♦ పో వరుఁ డయ్యెడు సీత కియ్యెడ్ఁ. ౭౦౮

ఉ॥ శాప శరంబుచే జగము ♦ జక్కుఁగఁ జేయ వలంతి యైన యో
తాపసవర్య! యీధనువు ♦ దాఁకఁగ లేక ప్రసూన సాయకం
బోపఁగలేక పర్వత స ♦ మున్నత చాపముతోడ వచ్చు నీ
తా పరిశుద్ధమూ ర్తిఁ గని ♦ తత్పరతఁ నృపరాజి పోరఁగఁ. ౭౦౯

తే॥ అలరుకీ ర్తిఁగోరునుదారు♦కలిమి పోల్కి, జనకుసై న్యంబు తఱిఁగియుఁ♦ బెనుపుమిగిలె
భ్రమరయుతసుమవేణిపై ♦భ్రమవహించు, ప్రభులసై న్యంబుతమయాస♦మలెనెవిఱిగె

చ॥ విమల పథాను వర్తులగు ♦ వేల్పులు న త్వరిష్ణుఁ డుగ్ర చా
పము తన పట్టి కుంకువగఁ ♦ బల్కుటచే నగు పోరఁ గ్రుంగుచుం
ట మదిఁ దలంచి సేనల కు ♦ టంబుగ నంపుట గాంచి రేయి ఘూ
కముఁ గని పాఱు కాకముల ♦ కై వడిఁ బాఱిరి సేనతో నరుల్. ౭౧౧

ఉ॥ అప్పటినుండి నేటివఱు ♦ కప్పుడు పాఱిన వారలేని వే
తెప్పుడమీశులేనియు ను ♦ మేశుని చాపము డాసినారు కా
రెప్పటికేని పెండ్లి యగు ♦ లేర్పడదా? యని యుంటి మీతఁ డిం
పొప్పఁగ నెక్కు– వెట్టిన న ♦ హో వితఁ చెందదు సీత యందమ్ము. ౭౧౨

ఉ॥ అమ్మని పల్కు–వా ర్తఁ దగ ♦ నారసి కెంజడ లాడఁ గౌశికుం
డిమ్ముగ మూర్ధ మూఁచి యసి ♦ కే డ్తెఱఁ బూనెడు కోడె మాడ్కి– బీ
రమ్మునఁ గానవచ్చు రఘు ♦ రాముని మోమును గాంచెఁ జిత్ర రూ
పమ్మును పోలు మేను గల ♦ పార్థివ పుత్త్రుఁడు గాంచె సింగిణిఁ. ౭౧౩

రాముఁడు శివధనువు కడ కేగుట.

తే॥ నేయి పోయఁగ నట నుండి♦నింగి నంటఁ, బొంగి లేచెడు జ్వలితాగ్నిఁ♦బోలె లేచె
విఱిగె వార ధను వని వేల్పు♦లలుచినారు, విజిలకామాది రిపులు దీ♦ఁవించినారు. ౭౧౪

తే॥ విమల సత్తపోధనునిచేఁ ♦ బ్రేరితుఁడగు, రాముఁ డావింటినారి గూ ♦ ర్పంగమున్నె
నుందరుల మనముల నేయ♦నూన బాణుఁ, డెక్కు వెట్టెను పూన్కి మైఁ♦ బెక్కువిండ్లు

ఏ॥ కనఁబడు పెనువిల్లు ♦ కాలి బలిమిఁ బోలు, నని యగ్గలికఁ బల్కు ♦ లాడువారు
సిగ్గరియౌ సీత ♦ చెలువంపుఁ గెంగేలు, రాము కెంగేలు గూ ♦ ర్పఁబడదేని
పుట్టువుల్ సఫలతఁ ♦ బొందె వనెడివారు, నిసకులుఁ డిప్పు డె ♦ క్కిడఁడయేని
అలివేణి సీతతో ♦ నలఁతలేక మనము, నగ్నిఁ బ్రవేశింత ♦ మనెడివారు

తే॥ దాతయౌ మిథిలేశుండు ♦ సీత పెండ్లి, చేయఁ గోరుచోఁ గొను మని ♦ యీయకుండ
భవుని విలు దెచ్చి యీపిన్న ♦ వానిముందు,ననుచు నెంతయు నవివేక ♦ మనెడివారు

తే॥ మునికి లజ్జ లేదనువారు ♦జనకుకంఁ బెఁ, గ్రూరుఁ డొక్కఁడు లేఁడను ♦ వారు రాముఁ
డీ ధనువు వంప లేఁడేని ♦ యింతి జీవి, తంబు ధరణిపైఁ జాలవ్య ♦ ర్థ మనువారు.

తే॥ నెమలి మైచాయ మగువ లీ♦రమణఁ బలుక, సాధువులు వొంగ విబుధులు♦సంతసింపఁ
బ్రెఁడికొండ యేనుఁగు పెను ♦కోడె సిగ్గు, పడఁగ రామచంద్రుఁడు వింటి♦కడకు నడచె.

తే॥ కనక కంకణములు నంకు ♦ గాజు లొప్పి, పొంద నరుదైన రత్నంబుఁ ♦ బోని సీత
మెడను వైవ నెత్తిన విరి ♦ వడ మనంగ, నెత్తె రాముఁడు మేరువు ♦ నెనయు విల్లు.

ఉ॥ తోరపు విఘ్నముల్ సలుపు ♦ తొంగలి తెప్పల వాల్పకే సభా
స్తారులు చూచుచుండినను ♦ సభ్యుల నొక్కఁడునేని చాపముఁ
వారక కాలఁద్రొక్కుటయు ♦ నారి తగుల్చుట గానరైరి చే
నారఁగఁ జూచి రంత విని ♦ రారవ మాఁ గిలు తున్ని కూలుటల్. ౭౦

చ॥ అమరు లజాండ గోళమె ర ♦ యంబున ప్రీలె నిఁకేరి మర్వ్ చొ
త్త మని వడంకినా రనఁగ ♦ ధారణి వాసుల బీతు చెప్ప వ్య
ర్థమ యగుఁ దల్లివేరువలె ♦ ధాత్రిని మోయుచునున్న శేష నా
గము తన నెత్తిపైఁ బిడుగు ♦ గాటముగాఁ బడె నంచుఁ బెల్కు టొక్క. ౭౧

చ॥ గురు భయ దాసిచే జయము ♦ గొన్న విదేహ మహీశు పుణ్య మి
ప్పురుసునఁ బండె నంచు విరి ♦ వాన సురల్ గురియించి రంబుధుల్
గురిసెను రత్నముల్ మిగుల ఘోషము, సేయుచు నంబుదంబులుఁ
గురిసెఁ బసిండి వాన ముని ♦ టము దీవన లిచ్చెఁ బ్రేమమై. ౭౨

ఏ॥ అమృతంబుకంటె నిం ♦ పైన వివిధ వాద్య, ములునిండి యెల్లెడ ♦ బ్రోంగుచుండ
విరుల సరంబు లా ♦ భరణముల్ చందన, మును గందవొడియును ♦ పునుఁగు కడలి
ముత్తెముల్ రత్నముల్ ♦ పొన్నును సన్నని, వలువ లొండొరులపై ♦ వై చికొనఁగ
నగరంబు పరఁగంబు ♦ నఁ వారిరాశి ఘో, షించుట యోలె ఘో ♦ షించు చుండె

తే॥ మేఘములఁ గని పొంగు నె ♦ మిళ్ల మాడ్కి–, నలరి తరుణులు మకర వీ ♦ ణలనుపూని
యులివు తేనెలు గురియఁ గుం ♦ డలము లాడ, నగలుతళతళ మెఱయంగ ♦ నెగడిరపుడు

ఉ॥ బమ్మెర గొల్పు నాసవము ♦ పానము చేసినవారిఁ బోలె నే
త్రమ్ముల కెంపు గల్గు వని ♦ తామణు లంగద నీఁగి భ ర్తలం
గ్రమ్మి కవుంగిలించి రల ♦ కంధి జలంబును ద్రావు మబ్బు నా
నిమ్మగ వారుకొంచుఁ జని రెద్దడి ♦ బీదలు రాజు ద్రవ్యముల్.

తే॥ వై ణికులయు నటకులయు ♦ వైణుకులయు, మధుర గీతంబులను చెవి ♦ మాఁగ వినిన
దేవ మనుజ దేహాపు లొక్క– ♦ తీరుఁగాఁగఁ, జిత్ర సమముగ నిలిచె వి ♦ చిత్ర గతిని.

ఉ॥ రామ ధను ర్విఖండన వి ♦ రావము విన్న సుపర్వ భూమినుల్
ప్రేమను తద్ఘుజంబులను ♦ వీక్షణ సేయఁగఁ గోరి వచ్చి భూ
భామల రూప చేష్టలను ♦ పాటల నాటల భిన్నతల్ గనం
గామిని కైఁగిలించుకొని ♦ కన్నుల నార్ప భ్రమించి రవ్వలన్. ౭౭

సీ॥ దశరథ పుత్త్రిఁ డి ♦ తం డను వారును, కమలాక్షుఁ డనువారు ♦ కారు మేఘు
మనువారు పువ్వువంటి ♦ తను వను వారును, మనుజుఁ డీతండు కాఁ ♦ డనెడువారు
చొఱమీలు దిరుగాడు ♦ వర కలశాబ్ధిలోఁ, బండు విష్ణుండని ♦ పలుకు వారు
మనుజ దేహుం డంట ♦ మరులెపో యనువారు, నవని తపము చేసె ♦ ననెడువారు

తే॥ మేని యందము గనుఁగొన ♦ మెలఁత కింక, వేయి గన్నులు వలయు న ♦ బ్జాయతాక్షి
సారు గన నాతనికి నల్లె ♦ పీరి నిటకుఁ, దెచ్చు మునికి మ్రొక్కుండని ♦ తెలుపువారు.

తే॥ అతనిఁ గన్న ట్లియాతని ♦ యనుజుఁ గాంచుఁ,డనుచు నుండ నచ్చట సీత ♦ యవలఁజూడఁ
గోరు నాసచే నుసుఱులు ♦ కొంత నిలువఁ, బొరలుచుండెను పరితాప ♦ మునఁ బగంట.

సీత చింతనము.

సీ॥ ఉట్టూఁత లూఁగెడు ♦ నుసుఱులతోఁ వసి, వాడిన పానుపు ♦ వీడి చెలులు
ప్రమ్మిరా బద్మాక ♦ రము దరి స్ఫటిక హా, ర్మ్యంబున నెలతాల ♦ యరుగుమీఁదఁ
బన్నీరు చల్లిన ♦ పానుపుఁ జేరి యీ, తెఱఁగున ననుఁ దమ్మి ♦ తీఁగలార!
అబల కిటులు గల్గె ♦ నని యెంచి దయయుంచి, తన మేనివన్నె ప ♦ త్రములఁ జూప

తే॥ మ్లానతను వీడు చుంటిఁ బ ♦ ల్లవముఁ బోలు, నా యెడలి రంగు గొనిపోవ్ర ♦ నంటుకాని
కనుల రంగు మీ విరులచేఁ ♦ గానఁ జేసి, నాదు ప్రాణముల్ దీయఁ బూ ♦ నంగఁదగునె?

సీ॥ తన భుజంబులఁ గాంచి ♦ తాటి సిగ్గిలు మేరు, వును పోలు విలుదాల్చి ♦ గొనముతడవు
దో స్తంభ యుగ్మంబు ♦ తూణంబు వెన్నెల, పగిది జన్నిదమును ♦ వై జయంతి

పారలెడు వఱంబు ♦ మరలఁ గాంతున యేని, కాన నోపుదు నాదు ♦ ప్రాణములను
గగన సంచారి యగు ♦ తొగల రాయని తోడ, మధుపముల్ రొదసేయు ♦ మూలలుగల

తే॥ క్రొమ్మడియుఁ గల్గి పెనుగిల్లు గూడఁ దాల్చి, రెండుకన్నులుగలమబ్బి ♦ కండునాదు
ప్రాణ జీవనముల ముంచి ♦ క్రౌవ్వై చె, నది యెడఁద నిపు డున్న డె♦ ల్లపుడు నుండు

ఉ॥ తుంటరి మన్మథుండు నను ♦ దూదిని గాల్చెడు నగ్నివోలె తో
మ్మంటగ వేఁడి తూపుల ర ♦ యంబుగఁ గాల్పఁగఁ జంచలించు నా
వంటి సుకాసికిఁ బ్రబుకు ♦ పద్ధతి వచ్చి "భయంబు మాను నే
నుంటి" నటంచు దాపు గన ♦ నొప్పని దెవ్విధి పౌరుషంబొకో? 23౧

మ॥ అడఁగంబొఱుని యో పయోధరము లా ♦ రా! పైపయిం బొంగి యి
వ్వడువై యేమి యెసర్చి నార లీకనే ♦ పాపైన వే పొంది యె
క్కిడఁగా రాని ధనుస్సుఁ దాలిచిస ధా ♦ త్రీశాను వఱంబు నే
ర్పడ నాటం గఱుకూడునేని తప మెం ♦ పుం జేయుఁడీ వేఁడెదఁ 23౨

చ॥ అడరుచు నామదిం గల య ♦ సంగుఁడు నై చిన సాయకంబుచేఁ
బొడమిన చింత వర్ధిలుచుఁ ♦ బోసె నురోజ యుగంబుపై విసం
బెడపక యీతఁ డెవ్వఁ డిటు♦లేఁచెడు రాత్రులఁ బీడ నేయు చం
ద్రుఁడొ? నడుమం గలంకమును ♦ తోఁపదు వీఁ డెట నుండి వచ్చెనో? 23౩

మ॥ మనమా! భావజుఁ డెత్తి వచ్చి యెడఁదఁ ♦ మాఁడించి నాటించు తూ
పను సంజెంతో కలంపఁ గ్రాఁగక యెటో ♦ యీపై బయల్దేఱి న
ల్లని మత్తేభముఁ బోలు వాని పదముల్ ♦ పట్టింపుగాఁ బట్టి యీ
తని వెన్నాడిన ప్రాణముల్ మరలి వం ♦ తం గుంద రా నేలొకో? 23౪

ఉ॥ మింటను తోఁచు మెఱుగ్మగులు ♦ మించులతో దిగి వచ్చె నన్న తీ
రొంటిని ఱొమ్మునఁ మెఱయ ♦ నొప్పెడు ముప్పిరి నూలితోడ మా
యింటిని డాయు రాకొమరుఁ ♦ డెవ్వఁ డటం చెఱుఁగంగనై తి నా
కంటఁ బడించు సప్పుడును ♦ కారణ మేమొ యెఱుంగనయ్యెదఁ 23౫

ఉ॥ పెక్కు లొనంగి దాత యని ♦ పేరు వహించిన పాలవెల్లిలోఁ
బొక్కముగాఁజనించి యొక ♦ చో మఱి పుట్టని మందు పొందికఁ
జిక్కిన హేమకుంభమును ♦ చేకొనకుండెడు మూఢభంగినా
చక్కనివానిఁ జేవిడిచి ♦ జాలిని బొందెద మాఁట లేటికిఁ! 23౬

చ॥ మనసునఁ దూలి తూలి యిటు ♦ మానిని యందుచు వెచ్చ నూర్చుచుఁ
బనరుచు నుండఁ జల్లని స్వ ♦ భావము నల్లని కన్ను లొప్ప భా

మిని యొక చేటి రాట్సుభగ ♦ మేరు నిభంబగు విల్లు తున్గుటల్
గని తనలోని వేడ్క-నడ ♦ కంబుగ నుంచఁగలేక చెచ్చెర్ఁ 232

—మాలిని యను సఖి సీతకు హర ధనుర్భంగ వృత్తాంతము తెలుపుట:—

తే॥ కలువకంటి మాలిని యను♦కాంత తనకు, హారములు కుండలంబు లిం♦ద్రాయుధంబు
ఓలె వెలుఁగంగ♦వస్త్రముల్ మౌళికలును,చెదర మెఱుపుతీఁగియ వలెఁ♦బదరిపాఱె

తే॥ మొగసి వచ్చి మైథిలి కట ♦ మ్రొక్క-కుండ, నలని మీఱిన కుతుకాన ♦ నాడుచుండ
నేమి హేతువే దీనికి♦నెఱుఁగఁ బలుకు, మనిన సీతకుఁ జెలి యిట్లు♦లనియె దుదకు 237

సీ॥ చతురంగ బలములు ♦ చాలఁ గలుగువాఁడు, సర్వ విద్యావేది ♦ చతుర గుణుఁడు
మొగులు నాఁ గురిసెడు ♦పొడవు చేతులవాఁడు, దశరథుఁ డనెడు భూ♦దారవరుఁడు
త త్తనయుండు మ ♦ దను కంఱె సుభగుండు, సాలంబులను పోలు ♦ కేలువాఁడు
వైకుంఠుఁ డనుశంక వదలనీయనివాఁడు; శ్రీరాముఁ డనుపేరఁ ♦ జెలఁగువాఁడు

తే॥ తమ్ముతోడఁ గౌశికుఁడను ♦ తపసితోడ, మనపురికి శివ ధనువును ♦ గనఁగ వచ్చి
యమ్మునీంద్రు నానతిని చా ♦ పమ్ము డాసి, తేలికగ నెత్తె నాతఁడు ♦ లీల మెయిని.

చ॥ క్షణమున వింటి నొక్క-కొనఁ ♦ గాలను ద్రొక్కఁ జివుక్కు-మంచు సిం
గిణి యటు లేవఁ బట్టికొని ♦ కేలను మున్నలవాటుపడ్డ దీ
ర్ఘ్రణియను చాప మం చచటి ♦ ప్రేక్షకు లాడఁగ నెక్కు- వెట్టి త
ద్గుణమును లాగుడున్ విఱిగెఁ ♦ దోరపుఁ జాపము ధాత్రి దద్దఱి్ల. 278

చ॥ అనిమిషు లెల్లరుం బొగడి ♦ రాడిరి పూవులు చల్లి నార లో
జనకజ! యంచుఁ బల్క- విని ♦ సన్ముని వెంబడు మేఘుమంచుఁ దొ
ల్లనవలఁ బంకజాక్షుఁ డనఁ ♦ దాపముఁ గూర్చిన వాఁడె యంచుఁ గా
మిని మది శంక వీడెఁ డెగె ♦ మేఖలయుక్ జఘనంబు లుబ్బఁగ్. 279

చ॥ కలదని లేదటంచుఁ బలు ♦ కం దగు కౌనును గోమలంబులై
బలియు పిఱుందులుం గలుగు ♦ బంధుర దేహము బూరటిల్ల నా
లలనయుఁ జేటి చెప్పిన వి ♦ లక్షణముల్ గమనించి నిక్క-మా
లలితుఁడె, కానిచో నసువు ♦ లం దొలగించెద నంచు నెంచుచున్. 283

తే॥ జానకి తపించుచుండ నా ♦ జనకరాజు, వేల్పు శిల్పి నిర్మించిన ♦ విల్లు విఱుగు.
నులివు విని మేర మీఱిన ♦ యుబ్బు గలిగి, కౌశికునితోడ నొక్క-వా ♦ క్యంబు పలికె.

ఉ॥ ఓమునివర్య! ప్రేమ చిగు ♦ రొ త్తఁగ నీ వెనువెంట వచ్చు శ్రీ
రాముని పెండ్లి యిప్పుడె త్వ ♦ రన్ సెఱవేర్చుట మీకు నిష్టమా?

యీ మహిఁ జాటి యీ దశేర ♦ ధేశునకుఁ వినిపించి యందఱుఁ
బ్రేమను గూడి చేయుదమఁవే వి♦వరింపవె యన్న నాతఁడుఁ. ౭౮౫

తే॥ దశరథుఁడు వచ్చి చేరుట ♦ తగు నటంచుఁ, డెలుప జనకుండు నానంద♦జలధి మునిఁగి
నడచు వృత్తాంత మెల్లఁదె ♦ల్పుఁడి యటంచు, దూతలం బంపె శుభ లేఖ♦తోడనపుడు

౧౩. ప్రయాణపటలము. (౮-౨)

చ॥ వడిఁ జనఁజాలు దూతలును ♦ పాద బలంబున గాలి పోలిక
నడచి మృదంగ కాహళ ని ♦ నాదము రెచ్చు నయోధ్యఁ జేరి యు
ప్పుడమి నృపాలు దర్శనము ♦ పొందక రాణ్మకుటంబు లెల్ల రా
పిడి వడుచుండు తన్నగరి ♦ వీథులఁ గాంచుచుఁ బోయి యయ్యెడఁ ౭౮౭

చ॥ ధరణిపు నాజ్ఞ నొంది యుచి ♦ తం బగు రీతిని లోనఁ జొచ్చి భూ
వరు పద వారిజంబులకు ♦ వారని భక్తిని మ్రొక్కి రాజశే
ఖర! భవదీయ పుత్రకులు ♦ కౌశికు వెంటను పోవ్రటాదిగా
జరిగిన వృత్త మిద్ది యని ♦ సంతస మారఁగఁ బల్కి యవ్వలఁ. ౭౮౮

తే॥ అమిత సుగుణ భూషణ! యిది♦యదియ యనుచుఁ
జదువ నియమింపఁబడిన వి ♦ ద్వ దవతంసు
చేతి కొసఁగంగ లేఖఁ బు ♦ చ్చికొని యతఁడు
చదివె నెల్లరు విన రాజు ♦ ముదల నొంది.

ఉ॥ వీనుల సగ్గ పుత్త్ర్ర విలు ♦ విద్దె నమర్థత యఁ సుధారసం
బాసిన యంత రాజునకు ♦ సంగదముల్ వదనంబు విచ్చి బీ
టూని ధరిత్రి వ్రాలు క్రియ ♦ నున్నత వజ్ర భుజంబు లుబ్బె ము
న్నూనిన యాగ నశ్చలము ♦ పూర్తి భుజించు తెఱంగు దోఁపఁగఁ. ౭౮౯

తే॥ ఖండపరశువు దఱియా ♦ గంబు వేళ, నేడు లోకాల వారి జ ♦ యించినట్టి
బలితపు న్విల్లు రాముచే♦భగ్నమైన, ధ్వనియకా నెంతు మన మప్పు♦డినిన రవము.౭౯౦

తే॥ ఎప్పు డెప్పు డెట్టెట్టుల ♦ నెనఁగె ననుచు, నడుగుచుండు వసిష్ఠాదు ♦ లరయఁ బలుకు
దూతలకుఁ గయికొండని♦దోర్బలుండు, నగలు నుడుపులు మఱి మఱి♦తగ నొసంగె.

చ॥ మనుపటి సూర్య వంశజుల ♦ పుణ్యఫలంబునఁ బుట్టినట్టి య
మ్మనసిజమూర్తి యున్న పుర ♦ మార్గమఁ బట్టి దశంబు రాజులుఁ
మును నడవుండు బంధు హిత ♦ ముఖ్యుల రండని యేన్గు లెక్కి ప
త్తనమునఁ జాటఁ జేయుఁడని ♦ ధారణి నాథుఁ డనుజ్ఞ చేయఁగఁ. ౭౯౩

చ॥ జగముల నెల్లఁ గొల్వ మును ♦ చక్రి త్రివిక్రముఁ డైనవేళ నీ
జగతికిఁ దద్విధం బరయ ♦ శంభుఁడు దెల్పిన యట్లు వారువం
పు గమి కడల్లు గల్లు పుర ♦ భూమి సుధాంబుధి చుట్టి వార లే
నుఁగుల పయి న్నగారుల ధ్వ♦నుల్ చెలఁగఁ వడిఁ జూటి రంతటన్. ౭౫౮

క॥ చాటింపు వినక మున్నే, పాటించి కుమారతతి, ప్ర ♦ భంజనుఁడు వడిఁ
దాటించిన జలనిధి వీట, తాటం బగునట్లు పురము ♦ తడఁబడఁ దిరిగెన్. ౭౫౯

తే॥ అవనిఁ జోటు రవంతలే♦దనగఁ నిండి, వృషభ గంభీర యూనుని ♦ వీర నమితి
విలయ వాయువు వీవఁగా ♦ జలధికలఁగి, పొంగి పొరలిన చందాసఁ♦బోలిచి నడచె

తే॥ జగము చిన్నఁ దె యనఁదగి♦ స్యందనములు, వెలిఁగెఁ బ్రభులచే భానులఁ♦గలవి పోలె
రత్నముఖ పట కాంతి ద్వి♦రద చయంబు, నెలసె నింద్ర ధనుర్వ్యక్త♦జలద భాతి. ౭౫౭

ఉ॥ అంచలు పాలవంటి తమ ♦ యచ్ఛపు ఱెక్కల విచ్చి విన్నుపై
నించిన చందమై విరిసి ♦ నిండెను కాఁడలతోడి చుట్టువుల్
మించిన కేతనావళియు ♦ మిన్ను సమస్తము చర్మ మొల్వఁ గా
న్పించిన సంచునన్ వెలసి ♦ నిండె నభస్థ్సల మెల్లఁ బర్వుచున్. ౭౫౮

తే॥ దానధారలు గాఱు మా♦తంగములను, కడలి యని యెంచి యెల్లెడఁ ♦ గప్పి నీరు
త్రావ దిగు శరన్మేఘ సం♦తతులఁ బోలెఁ, బరవి చలియించెఁ దెల్ల ని♦ధ్వజపటములు.

చ॥ తొడుగులు దాల్చియుండునెడ ♦ దోరని వెన్నెల గాయు వెన్నెలల్
గొడుగుల నీడలం జెఱచి ♦ గుబ్బతిలున్ మఱి యవ్వి మేఘపుం
బెడఁగు చెడంగఁ బై విరిసి ♦ పేరిమి నెల్లెడ నిండు, మబ్బులున్
విడివడి పోవ దుందుభుల ♦ భీకర రావము మీఱి మ్రోఁగెడున్. ౭౬౦

చ॥ గరితల మోచికొంచు జను ♦ గజ్జెల గుత్తము లంచపిండులన్
వెరవున మోచు నాపగల ♦ విన్ననుమొందుఁ; బసిండి సొమ్ములున్
బిరుసు కుచంబు లల్లికల ♦ వేణులు గల్గిన స్త్రీలు మించనన్
వఱలఁగ వారి మోచు మద ♦ వారణముల్ జలదాళి నాఁ జనున్. ౭౬౧

తే॥ పడుచు లేచుచు నిఱుకుట ♦ వలన రాలు, నఖుల వక్షోజ కుంకుమ ♦ సంకుమదము
యువకు లలఁదిన చందన ♦ మొరసి రాలి, నడచు త్రోవయు మె త్తని ♦ పడకఁ బోలె.

చ॥ మృదు మధుర్యోక్త లొప్పెనఁగు ♦ మెల్లల పైఁటలలో మఱింగి క్రొ
వ్విదమయి మి త్తిఁ బోలెఁ జెడు ♦ వేదన గూర్చెడు చన్నుదోయిపైఁ
బూదలెడు తారహారములు ♦ పొల్పుగ వెన్నెల గాయు, రత్నముల్
పొదిఁగిన భూషణంబులు న ♦ మున్నతి పీఠను లేఁత యెండలన్. ౭౬౩

ఉ॥ దోసములేని మానిసులు ♦ దొడ్డ భుజంబులు గల్గువారు సం
వాసిలు క్రొమ్మడుల్ గలుగు ♦ వారలు ధన్యులు ఖడ్గధారులై
భాసిలు రాట్కుమారకులు ♦ భార్యల వెంబడిఁ బోవుచుండ్రి సం
తోసము తోడుతం బిడుల ♦ త్రోఁ జను గంధ గజాళి కైవడిన్. ౭౬౪

చ॥ మలసిన తావి క్రొవ్విరులు ♦ మబ్బులలో ధరియించినట్లు కొ
ప్పులఁ దగిలించు కామినుల ♦ ముద్దుల మోములు కానవచ్చుటన్
బెలుచనఁ బూర్ణచంద్రములు ♦ పెక్కురు పోవు విమాననంఘముం
బలెఁ జెలు లెక్కు పల్లకులు ♦ భాసిలుచున్ దగఁ బోయె నత్తఱిన్. ౭౬౫

చ॥ పరఁగి మదంబు కాఱు నగు ♦ పంకమునం గయిసేఁత గల్గు పై
ద్విరదము లంబుధిం బలె రు ♦ తిం బొనరించెడు నాసికాగ్రముల్
పరఁగు కరంబు లెత్తికొని ♦ పట్టుగఁ బోవుట చూడ నొప్పె ది
క్కరుల మదంబుచే నెదురఁ ♦ గా జతనంబునఁ బోవు కైవడిన్. ౭౬౬

ఉ॥ పంబెడి కింకిణీ రుతికిఁ ♦ బ్రౌఢ పడన్ లయ దప్పకుండఁ బా
దంబులు వైచుచున్ ధరణిఁ ♦ దాఁకియుఁ దాఁకక రోవెలంది చి
త్తంబు గతిన్ సుపర్వుల వి ♦ ధంబున మింటన పోవుచుండె వా
ర్వంబులు గ్రద్దనన్ గనిన ♦ వారలు దేవ హాయంబులో యనన్. ౭౬౭

తే॥ ప్రణయకోపంబుగల ప్రియరమణు లొకటఁ, జూచిచూడక బొమముడిచూపువిడక
యూర్చుచలరులుక్రొవ్వేదనుంచుకొనక, ప్రియులయసుఖులెయనడాసివెలలుచుండ్రి

మ॥ ఝుర సంకాశ మదప్రవాహ తటముల్ ♦ నద్య స్నృణీ సామ సం
స్మరణామర్షకముల్ మదావళ తతుల్ ♦ స్పర్ధిత్వ చింతారతిన్
దరుల్ మోది మహా తరూత్కరములన్ ♦ దాటించుచున్ గూల్చుచున్
విఱుగం ద్రోయుచుఁ బోవుచుండెఁ దటినీ ♦ వేగోద్ధుర ప్రక్రియన్

చ॥ అనదల కూతయూ నినకు ♦ లాధ్వ్యుఁడు కాలు గదల్పఁ డంతలో
నన నువ్వగింజ వైవ భువ ♦ నంబునఁ జోటు గనంగ లేదహో
మునుచను సైన్యమందు గల ♦ ముందటి భాగము పోయి చేరె నా
జనకుని కేతనాంచిత వి ♦ శాల విదేహ పురంబు చేరువన్. ౭౭౦

తే॥ పలు వగల నలంకృతములై ♦ వెలలు బండ్లు, చూచు వారల మనములఁజూఱలాడు
నీలవేణుల ముఖముల ♦ లీలచేత, నడచు చెందమ్మి కొలఁకులు ♦ నాఁగ నొప్పె. ౭౭౧

తే॥ శకట మెక్కిన యొక బోటి ♦ చనవు వలన, వెంటఁబడు నంటుకానిఁ గ్రీఁగంటఁ జూడ
నా కటాక్షంబునందలి ♦ యంజనంబె, యతని కమృతంబు వోలె సౌఖ్యంబుఁ గూర్చె

క॥ హరిణాక్షిం బెడఁబాసిన, తరుణుం డొకఁ డేగుచుండు ♦ దారిం బద్మా
కరమున వేడ్కఁ దిరిగెడి, వరటా మిథునమ్ముఁ గాంచి ♦ వసటం బడియెన్. ౭౭౩

క॥ చిందములు భేరు లబ్జము, చందమ్మున నులియ బెరయు ♦ చామరములచే
తం దెలి గొడుగులచేతన్, మందాకినిఁ బోలె దండు ♦ మలసిన తలముల్. ౭౭౪

క॥ ఇంపు పలు కాడు వారు ని, లింప సతులఁ బోలు వారు ♦ లికుచ కుచలు చూ
పంపఱఁ బురుషుల యెద నొ, ప్పింపఁగ నది సమరభూమి ♦ విధమై తోఁచెన్. ౭౭౫

తే॥ నెర సై స్తంభంబులంబోలు♦నెఱి భుజములు, మెఱ సై నాయుధ కాంతులు♦మెఱుపులట్లు
విరిసెఁ బాద సంతతులు తా ♦ మురల కరణి, బెర సెఁ గాల్బల మచటఁ గే♦సరులసరణి

క॥ చెలువ పయోధరములపైఁ, గొలిపిన కను లల్లె యుండ ♦ గ్రుడ్డియ పోలెన్
జెలువుఁ డొకఁడు చని చని యొక, కలభము డీకొనియె జనులు ♦ కలకల నవ్వన్. ౭౭౬

క॥ వర జాతి తురంగ మొకటఁ, గెరలి పఱువ నిలువలేక ♦ క్రిందఁ బడెడు తా
మరసాక్షి నొకఁడు చేతుల, ధర దింపక బెదర కనుచుఁ ♦ దడవ్రుచు నిలిచెన్. ౭౭౭

తే॥ పద్మ యుగళంబు నొవ్వ వెం ♦ బడిన వచ్చి, కంటి తూపుల నొప్పించు ♦ కలువకంటిఁ
గూర్చి పీన సుందర కుచ ♦ కుంభిఁ గట్టఁ, దనకుఁ దగిన స్థలంబు లే ♦ దనిదెను నొకఁడు

తే॥ తుఱుముక్రొమ్ముడిమధుపంబు♦లఱచుచుండ,నడకమదపుటేనుఁగుబోలు♦నంటొకండు
వనితకన్నులఁగనిచాల♦వాఁడిగలవి,యనుచుఁ దన యీఁటె నొకకంటఁ♦గనుచున్నుండె.

చ॥ అలలను పోలు వంకరలు ♦ నందము దీర్ఘము లైన కేశముల్
జలజముఁ బోలు పాదములు ♦ జానుగఁగుంతముఁ బోలు చూపులుఁ
గల చెలిఁ గాంచి యొక్కఁ డుఁడు ♦ క్రమ పయోధరలార! మీరు మీ
యులిసెడు కానుల మఱచి ♦ యుంచితి రెచ్చటఁ జెప్పరే యనెన్. ౭౭౯

తే॥ తీక్ష్ణ దృష్టులఁ దక్కఁ వా ♦ తెఱఁ గదల్చి. పలుక కేగెడి పడఁతితోఁ ♦ బలుకు నొకరుఁ
డింతి! బిగి యింత యున్న ని ♦ న్నేటి నీటఁ, జేతులం బట్టి దాఁటించు ♦ శీలి యెవఁడొ?

తే॥ దింపఁగా రాని బరువు నె ♦ త్తికొని పోవు, నొంకె యింపగు చివుళులఁ ♦ దింట వీడి
వేఁప మున్నగు వానిని ♦ వెదక సాగెఁ, బాలు విడిచి కల్దార్వి న ♦ ప్రాజ్ఞ నట్లు. ౭౭౩

తే॥ ఎఱ్ఱని కనులు నల్లని ♦ యిరులఁ బోలు, మేను భూప్ర బర్బరులు న ♦ మ్మెఱలు పాఱ
లూనిత్రోవలునమముచే♦యుచునుమూఁపు,లందుగావళ్ల మోయుచు♦నరుగుచుండి.

తే॥ పిచ్చి పట్టిన యేనుఁగు ♦ పెనఁగి కరిణి, పైనఁ దుండ మూనఁగ దాని ♦ పైని తరుణు
లదరి కను మూయఁ జేతుల♦కణఁగకుంట, మనసు క్రుంగ దుఃఖంబున♦మఱిఁగిరపుడు

తే॥ రత్న మేఖలా యుత లైన ♦ రమణులకెడఁ, జారునడ్య దుత్తుల్లకిం ♦ జవనమందు
కమఠముల మీఁది గోఁదురు ♦ కప్ప లనఁగ, హస్తినులపైన కుఱుచవాం ♦ డ్రడరిరినారు

తే॥ మద గజము వెంబడింపంగ ♦ మావొకండు, పాదములు వంచి పవన జ♦వంబుతోడఁ
బొదుచుంటఁ జూడఁగ నీమె ♦ పాకవైరి, కర్పూరాలని కొనిపోవు ♦ సట్లు దోఁచె. ౭౮౭

తే॥ తండ్రి శ్రీరాముచే శివ ♦ ధనువ్రమునిఁగె,ననుచుజనులాడవినినతో ♦ యలులుపరుగు
లిడిరి జడల ఎరులురాల ♦ ముడుచుకొనక, తెగిన మొలనూలుచిందఁగాఁ ♦ దెలిసికొనక

తే॥ కుండికలు గొడుగులు చేతఁ ♦ గూర్చి పట్టి, ముక్కు–మూసినవ్రేళ్ల క్లై♦ మొగిడియుండఁ
గరులతోఁ గామినులతోడ ♦ జరుగ నిష్ట, పడని మునివరుల్ మెల్లన ♦ నడచినారు

తే॥ తావి♦పూచులు తుఱిమిన ♦ తరుణులు తమ, కనుల నశ్రువు లురల న ♦ ల్క– గొనిచన్న
ప్రియులు గానరా వ చ్చుట ♦ వేడ్క–యేని, వచ్చి తేరెక్కఁ డని నన్న ♦ లిచ్చువారు

తే॥ అంగమైన శతాంగమా ♦ తంగముల తు, రంగముల మురజాదుల ♦ రావ మెల్ల
యెడల నిండి సర్వాఁగ సట ♦ నెచ్చరేది, నుడువ వినలేక మూఁకయై ♦ నడచె జనము.

తే॥ సాలె పురుగులు నేసిన ♦ నూలు నేత, వంటి సన్నని వలువలఁ ♦ బడఁతు లుడిచి
యందుకారావములతోడ ♦ నరుగుతుటుసు,కలకలంగూయుపులుఁగుల♦కొలఁకుఁబోలె

క॥ కెరటములు తెరలు కలశాం, బురాశిఁ జనియించు లక్ష్మిఁ ♦ బోలు మృగాక్షుల్
తెరచీరనుండి చూడఁగఁ, బురుషుల కను లుల్లసిల్లి ♦ పొలుపుగ నార్చున్. ౭౮౩

క॥ నెఱఁకులఁ దాఁకఁగ నాకెడు, కటి కన్నుల సకుల యందు ♦ కంబులు మంద్ర
స్వరము ధ్వనించుం దోడుగ, ఖరువుల సకిలింత లొప్పు ♦ ఘన గర్జ లలిన్. ౭౮౪

క॥ ధర పులకరింప నరిగెడు, తరుణుల కాంతి గల మోము ♦ దమ్ముల నిందిం
దిరము లనఁ బ్రియుల చూడుకు, లిరవ్రకొనియెఁ గాంచి మరుఁడు ♦ నెద ముదమంద౯

తే॥ అగపడని కొను పగడంబు ♦ పగిది నోరు, ఫలరసము వంటి పలుకులు ♦ గలుగుచెలుల
కోల మొలనీటికాయలఁ ♦ బోలు చనుల, నుండి రాలు గందవొడియె ♦ యుర్వినెఱసె.

క॥ తలఁప నరుదైన చిత్రం, బులు గల యరదములనెక్కి– ♦ పురుషులు స్త్రీలున్
బలువ్రకు దారి నెరసి పే, రులివ్రనఁ జనుదెంచుచుండి ♦ రొప్పారంగన్. ౭౮౨

తే॥ వారువంబులు తేరులు ♦ వీరవరులు, నేల నడవఁగ నెగసిన ♦ ధూళి నెరసి
మొగులునీరు వెల్వడు ద్వార ♦ ములనుగప్పెఁ, గప్పె దిగ్గజ దాన మా♦ర్గములఁగూడ

సీ॥ కాలియందెలు ఘల్లు ♦ ఘల్లున నడ తెంచు, చిలుకల కొలుకులఁ ♦ జెలువు గనుచు
డాలు దాలిచియున్న ♦ డాకేల వాఁడిదై, తళ తళ లాడు ♦ కత్తుల ధరించి
రత్న కంకణములు ♦ రాజిల్లు వలకేలఁ, దరుణుల మృదువుగాఁ ♦ దవిలిపట్టి
మదగజ ధారల ♦ పదనుచేఁ దడిసి పం, కంబైన యాత్రోవఁ ♦ గడవలేక

తే॥ చేల యొక్కింతపై కొనఁ ♦ గేలఁబట్టి, నడచు తమవారి మెల్లన ♦ నడపు కొనుచుఁ
బెండ్లి నడకల నప్పుడే ♦ వేడ్కఁజూపు, కరణి జతలుగాఁ బురుషులు ♦ కదలు చుండ్రి.

తే॥ పాలములందు మడుఁగులందు ♦ కొలఁకులందుఁవిరియు రకరకములగు తా ♦ మరలు
వదన కర నయనాదుల♦పదురు చూపఁ, గోసి యిండని కొందఱు♦కోరినారు. [తొవలు

ఉ॥ చూపుల కొప్పు గుబ్బముల ♦ జోటులు దిగ్గుచునుండి కుంజరం
బేపున డాసెనంచు నగ ♦ లెల్లెడ రాలఁగఁ గేశపాశముల్
వీఁపుసవ్వేల వస్త్రములు ♦ వ్రీలఁగఁ బ్రాణము మానమేఁచఁగా
దాపలి కేలఁ బట్టికొని ♦ తాఁతేరి పాఱిరి కేకులంబులెఁ. ౮౦౧

చ॥ గొడుగులు నేనుఁగుల్ పికిలి ♦ కుచ్చులుఁ డెక్కెఁవు గుంపు లొత్తుగం
దొడరికఁ బర్వి యెల్లయెడఁ ♦ దోరపుఁ జీకటి నిండఁజేయఁగాఁ
దొడవుల నాయుధంబులను ♦ దోఁచిన యీఱపు కొండ గాయ ని
య్యెడ నొకవేళ యందొకట ♦ నేర్పడె నింతగ రేయియుం బవల్. ౮౦౨

తే॥ వదన కంజంబులందున్న ♦ వాఁడియలుఁగు లెడఁదఁజొచ్చి యుచ్చుఁదొలంగు♦డెడగనను
దొలఁగకే తెంచు కుంభ స్త♦నులకుఁదొలఁగి, తాఁ బుదురుసూర్య తేజులాశూరవరులె. [చుఁ

సీ॥ తొలఁగ శక్యముకాని ♦ త్రోవలో నిఱుకుచేఁ, జిక్కి తునిఁగి ప్రకా ♦ శించుచుండు
రత్నముల్ ముత్తెముల్ ♦ రాలిగ్రుచ్చుకొని చా, లఁగ బాధవెట్టుఁ గ♦లాపములను
దాలిచి నట్టి సుం♦ దరుల పాదంబుల, యందెలు దురపిల్లు ♦ నట్టు లులియఁ
దడఁబడి కోమలు ♦ లడుగిడలేక యం, దంద నిలుచుచుండి ♦ రవలఁబోక

తే॥ ఉత్కటంబుగ వాద్యంబు♦లులియ నులికి, బండ్లయెడ్లు చానలుపాఱఁ♦ బరుగులిడుచు
భారములు పాశములు వీడి ♦ పడుచునుండ, మానులంబోలె నవియు శ్రే♦మంబు నీఁగె.

చ॥ కొలఁకులగన్న యేనుగులు ♦ కూరిమితోఁ దిగి మావటీండ్ర యుం
డల గణియింప కంగసల ♦ డంబగు గుబ్బలఁబోలు కుంభముల్
బలుపు రదంబులుండెలియఁ ♦ బాల సముద్రమునం జనించు నా
వెలిగవురుంబలె న్నిలిచె ♦ వే తట మెక్కఁక నీటిలోపలఁ. ౮౦౪

తే॥ సారుమీఱిన గాయనీ ♦ జనముతోడ, వైణికులు మావులెక్కి శ్రో ♦వ్యముగ మేఘు
రంజితంబు పాడుచు ననుఁ ♦ రాగమెసఁగఁ, దరలి నారలు కిన్నర ♦ దంపతు లన.౮౦౫

చ॥ నిమిరిన యంకుశంబునకు ♦ నిర్ఘర శైలముఁబోలు నేనుఁగుల్
క్రమముతొలంగి పర్విడఁగఁ ♦ గాతరులై జనముల్ తొలంగ నీ
లిమగల తెక్కలొప్పు మధు ♦ లిట్టులు తత్ఫలినుండిలేచి స్త్రీ
ల ముడులఁ జేరి యూలఁ బిడు ♦ లంబడి పోవుచునుండె వింతగఁ. ౮౦౬

రాజపత్నుల ప్రయాణము.

ఉ॥ పున్నమ చందమామ తగఁ ♦ బుట్టఁగ మోఁగు సముద్రమట్టు లు
ద్య న్నయవాద్యముల్ మొరయ ♦ ఁదారి శతాంగ తురంగముల్ కరుల్
మున్నుగ నేగ రక్కణ ♦ ముల్ గల కుంతముఁ బోలు కన్నులొ
ప్ప న్నవలల్ చనంగ గరు ♦ వంబున లేచిరి రాట్క్షత్రముల్. ౮౦౪

తే॥ అరయ విరిదమ్మికొలఁకున♦హంసి యనఁగఁ, గైక వేవురు వెలయాండ్రు♦గలిసికొలువ
వేల్పుటిల్లాండ్రు సిగ్గిల♦వెడలసాగె, చెన్నుమీఱిన రత్నాల ♦ శిబికనెక్కి. ౮౦౫

సీ॥ కారణ రహితమై ♦ కనులెఱ్ఱగలచెలుల్, కంచుకులును వేత్ర ♦ కరులు గూడి
యాశ్వికులై నేల♦ సరుగువారయి తడఁ, బడు నొడువులుగల ♦ వారలగుచుఁ
బట్టంపుదేవుల ♦ పాదము ల్గొలుచుచు, వినయ ముట్టిపడఁగ ♦ వెడలుచుండ
వేసడంబులనెక్కి ♦ విరిబోండ్లు పలువురు, కొలిచిరాఁ గవల పి ♦ ల్లలను గన్న

తే॥ యలసుమిత్ర కాంత్మాయిలున ♦వెలయు మెఱుపు, నాఁగ నీలముల్ చెక్కిన♦నాణెమైన
శిబికయందు గూర్చుండి వి♦శిష్టమైన, వీణగానంబు చెవులార♦వినుచు వెడలె. ౮౧౦

తే॥ సప్త సాగర వేష్టిత ♦ జగతియందు, నవల లీక లేరనఁగఁజెలుల్ ♦ నమలి హాంస
చిలుక గొరవంక ప్రతిమలు♦చేధరించి,చామరలు వీచు చంచల♦జరుగుచుండ్రి. ౮౧౧

చ॥ తెలి రదనాళితోఁ గళలఁ ♦ దేఱిన మోమును గాంచి చంద్రుఁడం
చెలమిని ఋక్షసంఘములు ♦ సేవలు సేయఁగఁ జేరెనన్న చె
న్నలరిన రత్నసంఘటిత ♦ మా శిబికన్ రఘురాముత్తల్లి వే
ల్పులు నుతియింపఁగా వెడలెఁ ♦ బొల్పుగ గాణలు పాఱుచుం జనన్. ౮౧౨

తే॥ గూనుముట్టికాళులవారు ♦ కుఱుచవారు, మగువలెక్కిన తెల్లని ♦ మావు లపుడు
హంసలం బోలి నడవఁగ ♦ నలరుఁబోణు, లోలి నిరుదెసఁ బిడినడఁ♦బోలి చనిరి. ౮౧౩

తే॥ మొగ్గ చనుగుబ్బ లడరిన ♦ ముగుద లజ్జ, నిలయకంఠెను సుందరుల్ ♦ నీటుగాఁగ
పలు వగల మణుల్ పొదిఁగిన♦బండ్లనెక్కి,ప్రతిమలం బోలి కౌసల్య♦బలసి చనిరి. ౮౧౪

సీ॥ బ్రహ్మకే నొచ్చెంబు ♦ పలుకఁజాలిన వారు, బహుళ శాస్త్రామృత ♦ పాయులైన
వారు త్రినేత్రప ♦ వాసులు జిహ్వాల, తోఁ గొను హవ్యముల్ ♦ తుష్టిగాఁగఁ
జేతులతో మంత్ర ♦ పూతంబుగా నిచ్చు, విభోక్తములు కొన్ని ♦ వేలమంది
తనచుట్టుఁ గొలిచిరా ♦ ముని పరివేష్టిత, బ్రహ్మ గౌరవమునఁ ♦ బరిఢవిల్లి

తే॥ నెలవెలుఁగుగాయుగొడుగుల♦నీడలోనఁ, గొలుచు ముత్యాల శిబికలోఁ♦గూరుచుండి
వేదపాఠ రవంబులు ♦ వేడ్కవినుచు, సతి యరుంధతితో వసి ♦ ష్ఠమునికదలె ౮౧౫

సీ॥ మెండొడ్డి పోరాడు ♦ శుండాల యూథముల్, వాయువేగంబొప్పు ♦ వారువములు
దేవవిమాన దీ♦ ధితులొప్పు తేరులు, వీరమద్దెలు దాల్చు ♦ వీరవరులు
సాగరం బొకమహా ♦ శైలంబుఁజుట్టిన, వడువునఁ దము చుట్టి ♦ వచ్చుచుండ
జయలక్ష్మి నిలుచు వ ♦ క్షంబులు గలనారు, దివ్యాంబకంబులు ♦ దివ్యధనువు

తే॥ లమరు కరములుగలవార ♦ లతిరథులగు, భరత శత్రుఘ్ను లమ్మని ♦ వరు వసిష్ఠు
వెంటఁజనిరి విశ్వామిత్రు ♦ వెంటఁజన్న, రామలక్ష్మణులంబోలు ♦ రాణయొప్ప.౮౬౬

సీ॥ ముత్యాల రత్నాల ♦ భూషలొప్పిన రాజు, నిత్యకృత్యంబులు ♦ నియతిఁదీర్చి
నారాయణునిపాద ♦ సలినంబులకు మ్రొక్కి, విప్రోత్తములకు నం ♦ ప్రీతితోడ
భూరి హిరణ్య గో ♦ భూ రత్న దానమ్ము, లొనరించి భవ్యము ♦ హూర్తమందు
బ్రాహ్మణుల్ రత్నకుం ♦ భములఁజేదాల్చి ప్రా, బలుకులు చదివి దీ ♦ వన లొనర్చి

తే॥ గటికతో నీరుప్రోక్షింప ♦ గరిమ మ్రొక్కి, రత్న మేఖలల్ దాల్చిన ♦ రమణులింపు
షల్కులను వంశగీతముల్ ♦ పాడుచుండఁ, ప్రభుఁడు దశరథనృపసూళి ♦ బయలుదేఱె

సీ॥ మురజ శంఖాదులు ♦ మ్రోగుచుండెడినంచుఁ, బ్రస్థాన భేరీర ♦ వంబటంచు
భూజానివెడలెఁ గాఁ ♦ బోలు నవ్వారలై, బలసిన రాజులు ♦ ప్రబ్బినచ్చి
మముచూడలేదని ♦ మముగాంచె నంచును, కుండలంబులు జాఱి ♦ క్రుంగె ననుచు
నీకరాజుడాయుట ♦ మెట్లోకోయనుచు నొం,డొరుఁ ద్రోసికొనుచు ముం ♦ దరకు జరగి

తే॥ గెలుపు నొందిన ఖడ్గముల్ ♦ వెలయుచుండు, భూపకరములఁ కెందమ్మి ♦ మొగ్గలెల్ల
మొగుడ మణుల తేరెక్కియూ ♦ భూవిభుండు, ప్రభలరెండవయినుఁడునా ♦ బయలువెడలె

తే॥ పైఁడిగాజుల చెలు లెక్కు ♦ పసిఁడిగజ్జె, లులియ తేజులు చుట్టును ♦ బలసికదల
జలజములు వికసించిన ♦ జలధియలల, తోడఁగదలిన చందంబు ♦ దోఁచెనపుడు.౮౬౯

తే॥ దుమ్ము మినుదాఁకె దిక్కులఁ ♦ దూఱిమూసె, గన్నులగపడకుండఁగఁ ♦ గ్రమ్మె నంతఁ
బోక సాగరవైరంబు ♦ పూనెనఁగ, కడలిలోఁజొచ్చి జలముల ♦ నడుసుచేసె.౮౭౦

సీ॥ పణవ కాహళ శంఖ ♦ పటహ భేరీ మహా, రావంబు లశని వ ♦ ర్షముల నడఁప
నాలవట్టంబులు ♦ పీలి జాలరులు ఛ, త్రంబు లాదిత్యుని ♦ ప్రభలఁ గప్ప
ధవళాతపత్త్రంబు ♦ తసరుటఁగాంచి జ, క్కవగొంగ సిగిలి ♦ యవలికరుగ
సమరుల యెదలు ది ♦ గ్భ్రమనొంద దేవేంద్ర, విభవుండు దశరథ ♦ విభుఁడు విప్ర

తే॥ సామ గానంబు లాశీర్వ ♦ చస రవంబు, వంది మాగధ కీర్తనల్ ♦ వరుస మీఱి
వేత్రహస్తుల సందడుల్ ♦ విరియ గీఁక, హేషలును దెసల్నిండఁగా ♦ నేగుదెంచె.౮౭౩

తే॥ తాను గాంచు దిక్కులనెల్ల ♦ దన్నె కాంచు, నరవరులు విరికేలు దా ♦ మరలు మోడ్పు
బొంగి యొండొండొరయు చతు ♦ రంగబలము, నెగచురజమున మిన్నుమ ♦ న్నుగనొనర్చి

ఉ॥ తేరులు వీరులుం గరులు ♦ తేజులు నిండిన సేన నిల్వఁగాఁ
దీరగు చోటులేద మటి ♦ తెల్వగ వేఱొక భూమియున్నదే?
ధారిణి వీఁపువంగి దిట ♦ దప్పి నెటుక్కుమనెఁ నృపాలు చే
ధారణి భారమొఁగెనని ♦ తథ్యముగా వచియింప నెట్లగున్? ౮౩

చ॥ ఇనుఁ డటు రెండుయోజనము ♦ లేగి పథమ్మునఁ జంద్రశైలముఁ
గని గిరిక్రిందఁ దా విడిసెఁ ♦ గంతుని దంతియుఁ బూలతూపులుఁ
వనితల గబ్బిగుబ్బలును ♦ బాలసమీరము చందనంబు భూ
పుని పెనుసేసయుం దిగియెఁ ♦ బ్రొద్దును బోయెను పశ్చిమాద్రికిఁ. ౮౪

౧౪ చంద్రశైలపటలము. (౭౭)

సీ॥ మేరువు నోడంగ ♦ మెండొడ్డి నిలుచున, వుసుఱులఁ దీయంగ ♦ నుసలు నవియు
మరునకు నిరవుగా ♦ నెరయునవియు ముత్తె, ముల సరుల్ గలవియూ ♦ మొగ్గచనులు
గారవంక పల్కులు ♦ కొమరొందు నబలలు, ప్రియుల భుజంబులఁ ♦ బెనఁగవై వ
నుప్పరం బందుచు ♦ నుండెడు వటశాఖ, లిలను విఱిగికూల ♦ నిలుచునవియు
తే॥ సరసులం గోరు వనియు మేల్ ♦ చాప ధరులఁ, గంతుఁ గేరెడు వీరులఁ ♦ గలవియైన
దంతు లట దేవదారు చం♦ దన మహీజ, ములకుఁ గట్టంగఁబడియె శృం ♦ ఖలల తోడ

ఉ॥ పేర్చి యడంపరాని యరి ♦ వీరుని నీతిబలంబుచేతఁ బెం
పార్చి జయింప నోనను న ♦ రాధిపు యోచన యోలె నేనుఁగొం
డార్చుచు మేఘమండలము ♦ నంటిన రెమ్మలతోడ సాలముం
జేర్చి యగల్చికొంచు నడ ♦ చెఁ వడి నొక్క గిరీంద్రముంబలెఁ.

చ॥ బటువగు కాండముల్ బలుపు ♦ వాఱిన కొమ్మలుగల్గు మద్దు లొ
క్కట మొదలంటఁ గూల వెను ♦ కం బడి దొర్లుచు వచ్చు తోటితోఁ
దటపటఁదోఁగు కృష్ణక్రియ ♦ దంతి యొకం డిరు దేవ దారువుల్
కటపెటఁ గూల మధ్యఁజనెఁ ♦ గట్టిన గూటము ప్రీలి వెంటరాఁ. ౮౭

తే॥ కినుక యడఁగ మచ్చిక బుజ్జ ♦ గించివశము, నఱచుకొనఁజూచుపరికాఁడు ♦ ప్రగడఁబోలె
మంత్రి హితముపదేశింప ♦ మదినిగొనక, స్వేచ్ఛవర్తించు నృపుఁబోలె ♦ నిభమొకండు

చ॥ పగఁగని నట్లు గొప్ప విర ♦ వం బొనరించుచు మేఘముం బలెఁ
నెగడు మదేభ మొక్కఁడు సృ ♦ ణిం గణియింప కరణ్య హస్తి ముం
దుగఁజను త్రోవ వెంబడిని ♦ దొమ్మిగ గ్రద్దలు వో మరుద్గతిఁ
దెగటునఁబోయె మున్నుచను ♦ తెన్నున వెల్లువ వోవుకై వడిఁ

చ॥ కరిఘటలొక్క చోటునన ♦ గట్టఁగ లేదు మదంపు వాసనల్
భరయఁగ నొక్క దంతి సిడి ♦ పో టసి వోవఁగ మీఱిరోఁగి యూ

-రువునఁబాఱి యొక్క- వడిఁ ♦ బ్రైంచుచు ముందఱి కాళ్లరాచుచుఁ
సురుముగఁజేసి వై చె నొక ♦ సుందరసాలము పాల వృక్షముఁ ౮౩౦

ఉ॥ లెక్క- యిడంగరాక యవ ♦ లేపము నొందిన వారణంబులుఁ
జిక్కని చెండ్రము న్నుదుటఁ ♦ జేరిచి దిద్దిన హస్తినీ తతుల్
మిక్కిలి గున్నలుఁ గలిగి ♦ మించిన తద్వనయూథమట్లు పెం
పెక్కఁ దదీయ చంద్రగిరి ♦ యేపగు యూథపుఁబోలె నయ్యెడఁ.

తే॥ పెద్దలగువారు పిన్నల♦యొద్దఁజేర, వారి చెడుపద్ధతులు.మార్చు ♦ వారలనుట
నిజము రథముల బంగారు ♦ నేమి దొరలి, నల్ల కొల్లకు తనదు వ♦ర్ణంబు నొనఁగె

తే॥ ఇంద్ర గోపంబులనుకవ్వి♦యెలయు ననుచు, దొండపండుఁబోల్నోళ్లను♦ తొడరిచూచి
హరిణ నేత్రల మైయంద ♦మరయు పూన్కి-, భ్రమయుచందానఁదిరిగెను♦నెమళులచట

తే॥ అశ్వముల నుండి దిగి చెలుఁ ♦ మాంస లట్లు, నడచి లేఁజెట్ల నీడకు ♦ బడలి చేర
వారినగలప్డు తళతళ ♦ ల్వాఱుచుండ, పూచి యున్న లతలఁబోలి ♦ పొలిచి రచట

తే॥ మాలికల నున్న తేంట్లు తా ♦ మరలటంచు, కలికిపదములమొగములఁ♦గ్రమ్మకొనఁగ
నళులు నిక్కంపు టొడలికై ♦ శంక నొంద, షటిక బండలపైవారు ♦ పండినారు౩౩౫

చ॥ మెఱుములతోడి మేఘములు - మేదినిఁ జేరఁగ నున్నవంచుఁ జూ
పఱు దలఁపంగ హస్తినుల - పైఁగల రామలు డిగ్గి ఢక్కనా
నిఱు కగు మధ్య మొప్పెసఁగ - నిందిర తామర వీడి భూమిపై
వఱలిన మూడ్కి నూపుర ర - వంబు చెలంగఁగఁ గూడి రచ్చటఁ. ౩౩౬

చ॥ పలు విషయంబులందు గొనఁ - బడ్డవి వన్నెలు చిన్నెలొప్పి పే
రలుకును గూర్చు హేషలు గ - లట్టివియుఁ గయు సేతయుఁ మహా
బలము జవంబు పొల్పెసఁగు - వార్వములం దగు మేతవెట్టి భూ
లలన యురఃకలాపమన - లాయము గట్టిరి పంక్తి పంక్తిగాఁ ౩౩౭

చ॥ తరఁగల నిల్పు పొల్పునను ♦ దండడిగాఁ దెరలెత్తి కట్టి రా
శరధులఁ గూర్చు మచ్చునఁ బ ♦ సారపు వీదు లమర్చి నారు పెఁ
శరద చయంబు చేర్చులలి ♦ సామజ పంక్తులఁ దీర్చినార ల
క్కరువలి బారు నిల్పు వహిఁ ♦ గత్త ళలఁ దగ నిల్పి రత్తటిఁ ౩౩౮

తే॥ నటన మొనరుచు నెమిళు ల ♦ నంగఁ దగిన, హరిణ నేత్రలు వీరులు ♦ నట్టు నిట్టు
లరసి ధ్వజములవలన భ ♦ ద్రారవముల, వలన నెఱిఁగి డాసిరి తమ ♦ ప్రభుల విడిది.

తే॥ పాలనురుఁగుబోలినసన్న ♦వలువలఁగొని,యువకులొడలినంటినదుమ్ము♦నూడ్చితుడువఁ
బిత్రకారుండు చిత్రముల్ ♦చికిలిచేసి, యుంచుక్రియ నుల్ల సిల్లిరి ♦ యువతు లచట,

తే॥ రాకుమారు లున్నత శిఖ ♦ రస్థ హారులు, మొగిసి దిగినట్లు దంతుల ♦ దిగి విరిసిన
పాళలంబోలు చామరల్ ♦ పరవ నేగి, చేరి రందమై తెలసిన ♦ శిబిరములను.౮౯౧

తే॥ కొక్కెములుగలతెల్ల కు ♦ టీరములను, పద్మ గంధుల మొగములు ♦ పరిధవిల్లె
విమల చంద్ర బింబము లల ♦ లలరు తేట, నిటఁదోచిన కైవడి ♦ నీటుగాఁగ. ౮౯౨

తే॥ పొరలి లేచి నల్లని ధూళి ♦ యురల దులిపి, శైల్ల తావిరజం బొక్క ♦ దెనను దాల్చి
కాళి సామేన ధరియించు ♦ కాలకంఠు, మాడ్కి నొప్పారె నటనొక ♦ మదగజంబు

తే॥ దుష్ట జనులతో స్నేహించు ♦ శిష్ట జనులు, వారి స్థితిఁగాంచి పిమ్మట ♦ వదలు నట్లు
తురగములు నన్న దుమ్ముగఁ ♦ బొరలిలేచి, చెదర బిదలించి కొనుచు నిల్చినవి పిదప

తరుణీతరుణుల విహారము.

సీ॥ అన్నాస మన్నాస ♦ పొన్నాస, యనియెడు, ముప్పురి త్రాటిని ♦ మొదలఁద్రెంచి
ధ్యానబలంబుచేఁ ♦ దమ్ము తాఁమెఱిఁగి యి, య్యిలఁగాంచి కర్తవ్య ♦ మెఱుకపడఁగ
సత్పథంబునఁ జను ♦ సాధుల చందానఁ, ద త్తడుల్ ముప్పురి ♦ త్రాటిఁద్రెంచి
చేష్టాబలంబుచేఁ ♦ జేతలఁదెలిసి య, నంతర మిలఁగాంచి ♦ యడఁగి మరలె

తే॥ కలదిదాఁచక యొసఁగు దా ♦ తలనుపోలి, నదులు వెల్లువ లడఁగియు ♦ వదలకొనఁగెఁ
దోడఁగాఁ దోడఁగా లోనఁ ♦ దోఁచుతేట, నీరు కొంచెకొంచెమ్ముగ ♦ వారికొదవ.

తే॥ మంచుఁబోలిన తెరలు చ - లించుసపుడు, లోన నచ్చనగండ్లాడు - చానల కను
లరయ సరసుల యలలలోఁ-బొరలు వాలు,మీలనఁగ నొప్పి మినమిన-మినుకుచుండు

చ॥ నెఱయు శిరోజముల్ నిరిసి - నిప్పులతో మెఱుపుల్ చరించు న
ట్లురమున రత్నహారముల - నొప్పిన వీరులు క్రొత్తవానసల్
పరవ గుడారులందు చొరఁ - బాఱిరి ధీరత సింగముల్ గుహాం
తరమునఁ జొచ్చులీల నము -దగ్రభుజోన్నతి వెల్లడించుచున్. ౮౮౭

సీ॥ మత్తసారంగముల్ - మావటీండ్రు తెలుపు, సూచనల్ గ్రహియించు - చొప్పువీడి
చుట్టుపట్టులనున్న - చుట్టంపు టేనుఁగుల్, చేరఁగఁ దీరంబు - చేరఁబోక
పెద్దలు చెప్పిన - బుద్ధివినక చుట్ట, పక్కంబు లడలింప - లెక్కగొనక
వెలయాండ్ర కలయిక - కలవాటుపడిన ముం, డల మార్ల ఁబోలె వి - డంబనమున

తే॥ నెట్టివెండ్రుకల్ కోఱలు - నెట్టి నొసలు, నీఁకెలును గంటరొదలొప్పు-నిభచయంబు
వెల్లువలఁ గాడుపఱిచె ముఁ - బిడక కలశ, జలధిఁ గలఁచిన మధుకైట-భులను పోలి.

తే॥ స్త్రీలు పురుషులు రవికాంతి ♦ తెలియరాక, ప్రొవుల నుంచు నగురుకట్ట ♦ పొగలుగ్రమ్మ
గర్జనములేని మొగుళులు ♦ కడఁకదిగిన, పఱపుకడలిని పోలె నా ♦ ప్రాతచోటు.౮౮౯

ఉ॥ భూధర కందరంబులకు ♦ భూషణ లీల వసించుచున్న వి
ద్యాధరులెల్ల దమ్ములదమ ♦ యక్కము పక్కము విస్మరించి స్రో
ణీధవు వర్గముంగనుచు ♦ నిశ్చలులై రది దేవలోకమే
యీధరఁ దప్పిదారి వసి ♦ యించె ననందగె వైభవోన్నతిన్. ౫౫౦

చ॥ రమణులు మున్నుగానె దిగి ♦ రంజిలు తత్ప్రియపాళియొద్ద బిం
కము సవ రింపు నింపు నలు ♦ కన్బికముంగని ముచ్చటించుచున్
భ్రమదముతోడ భ్రతిధ్వనులు ♦ వల్కెడి కొండలతోడఁ బల్కుచున్
నెమిటుల లీలఁగ్రుమ్మరిరి ♦ నెమ్మొయి చాయల నెల్లఁ గప్పుచున్. ౫౫౧

చ॥ పురుషులు, వీరమద్దియలు ♦ మ్రోయఁగ మాలికలందు తుమ్మెదల్
విరుతమొనర్ప ఖడ్గరుచి ♦ వింతగఁ జేవవెలుంగ నంగద
స్ఫుర దురురత్నకాంతి మెఱు ♦ పుల్ మెఱయన్ దమ కేలవంటి య
గ్గిరిఁగల యొప్పిదంబుఁ బరి ♦ కించిరి సింగములట్టులేగుచున్. ౫౫౨

తే॥ వనధి మేరువుఁగవియఁ జు ♦ ట్టినవిధమున, స్రోణిధవునేన శై లంబుఁ ♦ జుట్టివిడిసె
భూపులును రాణులునువారి♦పుత్త్రకులును, నెఱయఁజంద్రశై లముదర్శ♦నీయమయ్యె

తే॥ తేంట్లుగ్రమ్మిన కల్పక ♦ దీర్ఘశాఖి, కలను తాటిమ్రాఁకుంబోలు ♦ కరమ సాఁచి
చివుళులంద్రుంచి ప్రాణంబు♦పవిదినుండు, కరిణులకు నందియిచ్చెను♦కరిచయంబు.

తే॥ కొమరు గల్గిన యచ్చటి ♦ కొఱవతలకుఁ, చెలువుగాఁ బురోహితవృత్తి♦చేయువేఁగి
పూల వినుగొందు భ్రమరముల్ ♦పొస్న గుత్తు, లనుచు రిక్కలపై వ్రాలు♦నప్పుడపుడు.

సీ॥ ఋష్యంబు లనెడిక ♦ రేణువులం గూడి, వఱలు రేరాజను ♦ వారణంబు
వంపైన క్రొన్నెల ♦ వంకయ్ దంతాగ్ర, మున మిన్ను గ్రుమ్మఁగా ♦ పొదలిపాఱు
తేనియ మడవలఁ ♦ ద్రిప్పి పూఁచిచిక్కట్టి, కొఱ్ఱుచేల్గాచెడు ♦ కొఱవ లపుడు
చదలేటి నీరు వి ♦ చ్చలనిడి పాఱించి, వరిపైరు పెంతు ర ♦ వ్వారిగాఁగ

ఆ॥ తోలఁగి పోవలేక ♦ నిలిచిన చందురు, నొక్కప్రక్క నచటి ♦ యువతులు గని
తను యలంకృతులను ♦ దగదిద్దికొండ్రు రం, భాదు లవలిప్రక్క ♦ నవ్వికాంత్రు.

తే॥ కొలిమిఁబడక నేయి చిలుము♦గొనకయునుఱు, లూడ్చు బల్లెంబనెడికను♦లొప్పుచెలులు
నొనఁగలంగాంచి యర్ధేందుఁ♦బొనఁగఁగొలిచి, పోలికలఁగనుఁగొందురు ♦పురుషులచట.

తే॥ సింగపుంబిల్ల లేన్గు ని ♦ సుంగు లచటి,మంగిళులఁ జెఱులాడును ♦ ముదముమీఱి
వంకగలిగిన లేనెల ♦ వాంఛతోడఁ, గొఱవ పిల్లలతోఁగూడి♦తిరుగులాడు. ౫౫౪

మ॥ వర నీలద్యుతులుల్లసిల్లు శిఖర ♦ ప్రాంతంబులన్ గిన్నరే
శ్వర విద్యాధర నీలకేశ విలసత్ ♦ ప్రాగ్భార మూర్ధంబులన్

గరియూధంబులఁ జంపు సింహావితతుల్ ♦ గాళ్లుంచు నంకంబులుఁ
దరుణలక్షక యుక్తసిక్త పదచి ♦ హ్నంబుల్ ప్రకాశించెడున్.

సీ॥ వాలుగలంబోలు ♦ వాలికకన్నులు, చెవులవఱకునేగి ♦ చిందుగొనక
వెలిదంత కాంతులు ♦ వెన్నెలకాయక, గ్రొమ్ముడుల్ విడి యొడల్ ♦ గ్రమ్ముకొనక
రంగారు కనుబొమల్ ♦ రాణించి నిక్కక, కరరవమును కంత ♦ వర రవంబు
పరఁగనొక్కటిచేసి ♦ నరములమీఁటి య, మృతమూర రమణులు ♦ కృతులుపాడ

తే॥ వినిస కిన్నర పతులే ♦ వెఱఁగుపడును, వారికుంకుమ పంకమె ♦ ప్పారు పటిక
దొనలు కల్లునించిన కెంపు ♦ మణులగిన్నె, లట్లు విలసిల్లుచుండు నం ♦ దన్నియెడల

చ॥ పొలయలుకఁ వహించు పువ్వఁ ♦ బోణులు కాటుకతోడికన్నులఁ
నులుముచు నంటుకాండ్రురు మ ♦ నోవ్యథ హెచ్చఁగఁ దత్తఱింపఁగఁ
వెలలుచుఁ గ్రొవ్వెదల్ తిగిచి ♦ విచ్చి చెదర్పఁగ రాలినట్టి పూ
వులు వసివాడకుండ మధు ♦ వ్రక్కిడకొప్పెడి నచ్చటచ్చట.

ఉ॥ మావిచివుళ్ళ రంగడరి ♦ మై మెఱుఁగెక్కిన చెంచుకన్నెకల్
పూవడముల్ ధరించి తమ ♦ పోలికచూతురు వేల్పుకాండ్రతో
దేవనభామణుల్ మణుల ♦ దీధితు లొప్పిన గాజులూడ్చి మేల్
తావులుగల్గు మాలికలఁ ♦ దాలిచి పోలికగాంత్రు వారితో.

ఉ॥ అమ్మగలట్టి వింటి నెన ♦ యంగల కంటిబొమల్ నటింప గా
నమ్మలు వీణతోఁజలిపి ♦ నమ్ములతోఁ దగ నాట్యమాడి స్వ
ర్గమ్మున మేనకాదు లటఁ ♦ గ్లాంతిని వీడిన హారసంచయం
బిమ్మగ వానరాలి ధరి ♦ యింప ముదంపడు నాఁడుకోఁతులున్.

ఉ॥ చందనవృక్షముల్ పెరుఁగు ♦ సానువులం గల కావిఱాల రా
పుం దగఁగొన్న హస్తినులు ♦ పోలును కుంకుమ లిప్తదేహాలఁ
బొందికఁ బద్మరాగ రుచి ♦ ఫూరము గప్పఁగ నాకసంబు కెం
పుందనమంది నంజయను ♦ పొందిక నొప్పును సర్వకాలముఁ

తే॥ భూమిదేనికి ఁదొడరగఁ ♦ ముత్తియములు, చెదరి హారమీదఁ బడు నియ ♦ న్నదిని పోల
హేమముంజేరి పడు సెల ♦ యేళ్ల వరున, యలత్రివిక్రము నుత్తరీ ♦ యంబుఁబోలు

ఉ॥ పొన్న లవంగ పూవుల న ♦ మున్నతిఁగూరిచి తాల్చువారలుం
గ్రన్నన దేంట్లఁదోలి మక ♦ రందము పొందికఁద్రావు వారలై
కిన్నరసతులందు దిగి ♦ కిన్నరలోలె రహించి పాడఁగాఁ
గిన్నరు లల్కదీతి తమ ♦ కించి చరించుట గాంచి రయ్యెడన్

చ॥ యువకుల మొమ్మతాఁకెడు ప ♦ యోధర యుగ్మసుఁబోలు కర్ణికా
ర వితతి చెంతఁ గొనుల తె ♦ ఱంగున నూఁగెడు కొమ్మలందునం
దవిలి వసించుపెంట్లు తమ ♦ దట్టపుఁ గ్రొమ్ముడిఁ గండుఁదేటులుఁ
గవగొని క్రొత్తపెండ్లి పని♦గాంచుట గాంచిరి వార లయ్యెడఁ

చ॥ పటిక దొనల్ గనంబడఁగ ♦ బండలె యంచు భ్రమించి సుందరుల్
తటుకునఁ బోవ వస్త్రములు ♦ దావణులుం దడియంగ రత్నయు
క్తటకములొప్పు హస్తముల ♦ గట్టిగఁదట్టుచు వీరమద్దియల్
బటువుగ గాళ్ళఁదాల్చు నెఱ ♦ బంటులు నవ్విరి కేకవెట్టుచుఁ. ౮౬

సీ॥ చూచిరి పెక్కింటి ♦ సొంపుపూఁబొన్నల, బంగరు సరుల నా ♦ రంగఁగనిరి
గాంచిరి విరహాగ్నిఁ ♦ గ్రాఁగి మాఁడిన కిన, లయములు గలుగుత ♦ ల్పములుకొన్ని
కని రింద్రగోపంబు ♦ లనుపోలు తంబలఁ, బొరాణి యంటిన ♦ పటికతాలఁ
జిదిమి సరులుగూర్చి ♦ చెదరవై చిన వాని, నొరపిడిచేఁ దావి ♦ పొరయు తరులఁ

తే॥ బనయె లేదని వెలయాండ్రు♦వదలువిటులఁ, బోలె సుందరుల్ మితిమీఱి♦పుష్పరసము
త్రావి పాఱనై వఁగఁ బడి♦క్రాలుచుండు, క్రమ మధుపాత్రములు పెక్కు♦గాంచిరచట

సీ॥ కలువలఁబోలు క ♦ న్నులు మిక్కిలిచలింపఁ, బగడంపు నోటఁ జి ♦ ర్నగవు తొలఁక
కనుదోయి కింపైన ♦ చనుదోయిపైఁ దార, హారముల్ లేచుచుఁ ♦ దారుచుండ
ముఖచంద్రుఁ గబళింప ♦ మొనయు రాహువనంగ, వేణియు వెన్నంటి ♦వీఁగియాడఁ
గుండల యుగళముల్ ♦ గునిసియాడఁగ వేల్పు, గరిత లుయ్యాల లూఁ ♦ గంగఁగనిరి

తే॥ నిసులు పగలుగ మార్చెడి ♦ నేర్పుగలుగు, పటికబండలపై మరు ♦ పనులుపూని
బడలి నిర్జరకాంతలు ♦ నిడిచినట్టి, కల్పమాలికల్ తొడవులు ♦ గాంచి రచట. ౮౭

సీ॥ కరతలంబు వలె వి ♦ కాసమొందెడు కుట్మ, లాంగ మలరు నాగ ♦ లింగముఁగని
పడగపామని భ్రమ ♦ పడి శూలములఁబోలు, కనులనుముకులించు ♦ కొనెడువారు
మగతాలలో నీడ ♦ దగఁగాసనగు పూలఁ, గోసియిండని ప్రేమఁ ♦ గొనరువారు
కంగేలి చిగురులఁ ♦ గెంగేల గోళులఁ, జిదిమి వటుముల నుం♦చికొనువారు

తే॥ విరులఁ దమకించి కోయంగఁ ♦ బఱచువారు, వివిధ వర్ణముల్ నవరత్న ♦ వితతి వలన
నడరు మలయందు మలయుచు ♦నంచలట్లు, మొనసిదొడ్డదొనలలోన ♦ మునుఁగువారు

ఉ॥ కాంత!చలింపవెల్లు సహా ♦ కార సువర్ణదళంబు లన్నియుం
గాంతిచలింపవెల్లు సహా ♦ కార సువర్ణదళంబులే యగుఁ
సంతత మంజులప్రసవ ♦ సౌరభ సీమలె కొమ్మలయ్యెడఁ
సంతత మంజులప్రసవ ♦ సౌరభ సీమలె కొమ్మ లయ్యెడఁ ౮౮

క॥ శుకవాణీ కలకంఠీ, నికరధ్వని విని భుజంగ ♦ నివహము లేవన్
శుకవాణీ కలకంఠీ, నికరధ్వని విని భుజంగ ♦ నివహము లేచున్ 23

క॥ తావుల గోరంట కొమలు, తావుల గోరంట కొమలు ♦ తనివి చెలంగన్
మావుల మురువైన పరువు, మావుల మురువైన పరువు ♦ మన్నించి రొగిన్. 24

తే॥ రాజ ముఖ దర్శనంబునఁ ♦ దేజు మాసి, పుండరీక చయంబుల ♦ పొలుపు లడఁగ
రాజముఖ దర్శనంబునఁ దేజు మాసి, పుండరీక చయంబుల ♦ పొలుపు లడఁగె

క॥ తిన్నని యామోద మలరఁ, బున్నాగ చయంబు లచటఁ ♦ బొలుపుగ వెలయన్.
దిన్నని యామోద మలరఁ, బున్నాగ చయంబు లచటఁ ♦ పొలుపుగ వెలసెన్. 25

ఉ॥ శ్రీరమణీయ నీతి మహి ♦ షీయతి స్యందన వాహి నీంద్ర భూ
దార విహార భాసుర ము ♦ ద్దస్థితి చామర ఖడ్గభాతి వం
శీరుతి యూధ సంహతి వి ♦ శేషక ధాతు పరాగర క్తి సాం
పారు ద్విజన్మరీతి గన ♦ నవ్వని పొల్చె నృపాలు వీడు నాన్. 22

క॥ విలసిత గణికాతతి నర, సుల సుమనో మోద గరిమ ♦ సురుచిర మయ్యెన్
విలసిత గణికాతతి నర, సులసుమనోమోద గరిమ ♦ సురుచిర మయ్యెన్. 26

క॥ భోగి హరి నాగ సద్ధ్వజ, పూగమ్ముల నొప్ప రాజ ♦ భూభృద్వరుఁడున్
భోగి హరి నాగ సద్ధ్వజ, పూగమ్ముల నొప్పె రాజ ♦ భూభృద్వరమున్. 27

తే॥ భవ్యసురసాలములు వర ♦ ఫలముల్లొనఁగను, కతన నందన సరణిఁ బ ♦ ర్వతము వెలయు
శీత లాంబుశీకర ఝరీ ♦ శీర్షకంబు, నగుచు హారకపర్దమువోలె ♦ నంద మొందు. 28

తే॥ పొంగుచున్న తేనెనుద్రావఁ ♦ బువులలోన, మునరు మధుపంబులంబోలి ♦ మూఁగిస్త్రీలు
పురుషులుంగూడి యా గిరి ♦ చరియలందు, వీడ మదిరాక్ష క్రీడించి ♦ రాడిపాడి. 29

తే॥ దిగుట దలఁచిన గొప్ప వీ ♦ డగను దోప, దాని మాని యా గిరి వీడి ♦ తరలరైరి
స్వర్గ సుఖమును గోరు స ♦ జ్జనులవలెఁ ద, దేక మానసులై వీడి ♦ రితర చింత. 30

తే॥ మొగుళులొప్పనస్తాది యే ♦ నుఁగునుపోలెఁ, గమలమిత్రుండుముకుసిం ♦ గమునుపోలె
గజవిరోధి క్రుమ్మ్మటచేతఁ గాఱునెత్తు, కరణి నాకసమెట్లనై ♦ కానిపించె. 31

తే॥ మావి మ్రాఁకులెట్లని కాంతి ♦ మలయనొప్పె, గొఱఁతలేక క్రొంజిగుళులు ♦ కొఱలుసరణి
తన యొడలు మొత్తమా కాంతి ♦ తనరుకతన, రత్నఖచితవకారహినిప ♦ ర్వతము మెఱుసె

తే॥ కనుల పండువౌ తద్ద్రశ్య ♦ కాంతివలన, వెలుఁగు శిఖరముల్ పెక్కులు ♦ కలిగియుంటఁ
జందనం బురంబు పయి న ♦ లంది నట్టి, వెన్ను చందాన నమ్మల ♦ వెలసె నపుడు. 32

'కాంతి! చలింప' అను పద్యమునుండి ఎనిమిది పద్యములు మాత్రమునకు కేవల శబ్దాలంకార ప్రధానములైయుండుటచేసిఅనుపదిం పడబడక స్వతంత్రించినవి.

తే॥ ఒడలు ప్రాణంబులట్లు లొం ♦ డొరులు ప్రేమ, గలుగువారలుసింగముల్ ♦గజములేణ
ములును తమతమ పెంటులఁ♦గలిసి వెడలు, విధముఁగ్ వచ్చి మలక్రింద ♦ విడిసిరంత.

ఉ॥ వేఁడి మయూఖ జాలమను ♦ విస్తృత కేసరముల్ జ్వలింపఁగాఁ
బోఁడిమి నొప్పు క్రుద్ధ హరి ♦ ముఖ్యుఁడు నాఁ జను నొంటికల్లు తే
రేడు గుహాల జోదు పగ ♦ లేలిక క్రుంకుడుగట్టు చేర నా
జాడ యెఱిఁగి దంతులస ♦ సాగి బయల్వడె మబ్బు తెట్టువల్. ౮౮

సీ॥ మందారమును మించు మకరంద గంధంబు, పరవు దామము దాల్చు♦ప్రభువరేణ్యు
వాహిని యను పెను ♦ వారాశి యండెల్లఁ, జెందామరలు వూచు ♦ చంద మొంది
దీపముల్ వెలిఁగె నిఁ ♦ పే పార జనముల, మనముల రంజించు ♦ గొనము తోడ
యచ్చంపు టిసుకలో ♦ నాణిముత్తె ములీని, శంఖంబు చరియించు ♦ సరణి నమరి

తే॥ శీతలాబ్ధిలో బిందువుల్ ♦ చెదరఁజేయు, నలల నడుమను వెలువడి ♦ చలువజోతి
వేల్పుమూఁకల విందు వి♦స్వోదఁబోఁచె, జుక్కలెల్లను గొలుచుచుఁ♦జుట్టియుండ.

తే॥ పొలసునీచు వీచెడినల్ల ♦ జలధి తెల్ల, చంద్రుఁ గాంచఁగ నది యోర్వఁ♦ జాలనట్లు
భూపవాహిని మానసీ♦ముఖముల నెడి, విమల చంద్రులఁ గాంచెను♦వేలకొలఁది. ౮౯

చ॥ వెడలిచి రత్న హారముల ♦ వేడుకఁదాలిచి తారహారముల్
నడలిచి కేశపాశములు ♦ చక్కనితావి పొగల్ దగిల్చి ముఁ
ముడిచిన చల్లఁదేనెగల ♦ మొల్లసరంబుల నిచ్చలేమిచే
విడిచి మృగాక్షులంతఁ దమ ♦ వేణులఁ దాల్చిరి జాజిమాలికల్. ౯౦

సీ॥ నటకులు నటియించు ♦ నర్తన స్థలముల, వెలలు మృదంగ గుం♦డిల రవమ్ము
నతివల పాటల ♦ నలరు స్వరంబును, బిగినరంబులఁ దోఁచు♦వీమల రవము
లయవై చు కరతాళ ♦ లలితనినాదమ్ము, నిల్లనగ్రోవి పొం ♦ పిరి రుతమ్ము
క్రొత్తగాఁ బదములు ♦ గూర్చి పాడెడుధ్వను, లమరులు వెఱఁగంద ♦ నతిశయిల్లెఁ

తే॥ త్రావు వారల తొట్రు శ♦బ్దములు సతుల, కమరు రొదలును కరులగీఁ♦కలును హరుల
హేషలును గూడి యేదియు♦నెఱుఁగరాక, కలకలంబు లా గుంపులఁ ♦ గలయఁ బర్వె.

సీ॥ పొలుపుగాఁ బూర్వంబు♦భుజియింపఁబడనిను, ధంబోలు మదనళొ♦స్త్రనిషయంబు
లనుభవ విజ్ఞాన ♦ మొసరుట చేతను, దొరకక దొరకక ♦ దొరకినట్టి
యమృతంబుబోలు ల ♦ తాంగుల హృదయంబు, నం బుట్టు ప్రణయకో♦పంబు వోవఁ
బలు పాట్లువడి యూఱ ♦ డిలఁజేయు చేతలఁ, గ్రొత్తమట్టులఁగొని ♦ కూర్చుపదము

తే॥ పాడుఁ డనుచు వెలందుల ♦ వేఁడికొనుచు, వారు పాడఁగఁ జెవి చవ్వ ♦ లార వినుచుఁ
ద త్త్వము గ్రహించి కనుల న ♦ ర్తనముచేసి, రంజిలుటచేతఁ దెలియక♦రాత్రి కడచె

౧౫. పుష్పాపచయ పటలము. (౩౯)

చ॥ రిక్కలు పండ్లుగాఁజెలఁగు ♦ రేయను రాక్షసరాజుఁగూల్పఁగా
నెక్కసమైన వెల్లులను ♦ వేయికరంబులు మీఱుజూచి ప్రా
గ్దిక్కుధరం బనం జను ♦ దీర్ణకపోరమునందు దోఁచెఁ బెం
పెక్కఁగ భానుఁడక్షర మృ ♦ గేంద్రుఁడు సర్వజగంబు మేల్కనన్ ౮౯3

మ॥ ఇన రాజన్య విశిష్టుఁడౌ దశరథుం ♦ డింపారఁ గాల్యంబులన్
బొసరం దీరిచి తన్ను చుట్టి జనముల్ ♦ భూపాలురుం గొల్వ న్యం
దనమండెక్కి వసంబులుం దొరువులుం ♦ దనొప్పంగ నొప్పుశో
ణనదిం జేరె దినేశ్వరుండు నడు మిం ♦ టన్ జేరె నవ్వేళకున్ ౮౯౪

తే॥ రాజులును రాకుమారులు ♦ రాణువయును, తమ వరాంగులతోఁ గూడి♦తనియఁదిరిగి
సుమములం గోయ మనములు♦త్సుకత నొంద, సాంపుపెంపారునములఁ♦జొచ్చిరంత

చ॥ బాములు శరాసనంబులుగఁ ♦ బూనిచి చూపుల తూపు లేసి గా
యము లొనరింతు రంచుఁ జను ♦ నంగమునం ♦ జనె బర్హి సంఘముల్
ప్రమదల పల్కులన్ విని త్ర ♦ పం గొని చిల్క లొదింగెఁ గాల్నడన్
భ్రమసి బిడెంబు నొందు క్రియఁ ♦ బొదుచు నుండె మరాళ సంఘముల్.

తే॥ కుండలంబులు మెఱయంగ ♦నిండ ముసరు, తుమ్మెదలురొదసేయ నీఁ♦దుటలుచూచి
హితులు పతులు లతాంగుల ♦ లతలనుండి, యెఱుఁగలేక మిణకరించి ♦ రెంతో నేపు.

ఉ॥ కోయిల లయ్యెడన్ మణులు ♦ గూర్చిన భూషణముల్ ధరించి రా
గాయిత వాక్చమత్కృతుల ♦ నందిన యక్కలకంసు లుబ్బుచున్
కోయని యార్వ బెగ్గడిలి ♦ కూయక యుండగ లేదు సిగ్గుచే
వాయి గదల్వ వల్వులు సు ♦ వ్యక్తల సన్నిధి వా మెదల్తురే? ౮౯౫

తరువోజ॥ విసముకంకెను మించు♦మెఱఁద కన్నవల, వేడ్క సమృతమనఁ♦బ్రేమించిచూచి
యొసపరుల్ కేల్బట్టి♦ నొందఁగ నంప, నున్నతంబులయి పూ♦లొప్పిన లతలు
కుసుమ కోమలములౌ♦కోమల పాదములఁ,గూరిమిఁ బువ్వులు♦గురిసియడంగె
గొనరక సుమలతాం♦గులకడ నుటేది, క్రుంగ నమ్రములుగాక♦కొఱలువారెవరో

ఉ॥ ఇందిరఁ బోలు నిందుముఖు ♦ లిమ్ముగఁ దాకఁగఁ గేలు దమ్ములన్
సుందర పీన వక్షములు ♦ శోభిలు విక్రమ సింహ దోర్గిరుల్
చెందిన యున్నతిం గుదిసి ♦ చిక్కి వినమ్రము లౌచు నుండ న
న్నందన మొందు పూలతలు ♦ నమ్రము లౌటఁ దలంప నబ్రమే? ౮౦౦

చ॥ సరసులలోనఁ బూవని ప్ర♦శస్త వనేజ కువాలయంబులన్
దిరపడఁ జంద్రవంక గల ♦ తీవలు పూవఁగఁ గాంచి తుమ్మెదల్

వెరపున వచ్చి మూఁగి మఱి ♦ వేనరి తోలినఁ బోవకుండెఁ గ్రొ
త్త రుచులఁ గోరువా రొకట ♦ దక్కిన వానిని వీడువారలే? ౯౦౫

చ॥ శిలలనఁజెల్లి చేవమెయిఁ ♦ జెన్నలరారు భుజంబు లొప్పు వీ
రుల కడఁ జేరు కేకి నవు ♦ రుం గల చామలఁబోలెఁ గొన్ని పు
ష్పలతలు కోమలంబులయి ♦ వంగి యడంకువ నొప్పెఁ గొన్ని తీ
వలు మఱి చేతికందవును ♦ వంగవు కిన్వీడు వారికై వడిఁ. ౯౦౭

ఉ॥ పూవులు కోయఁగా లతలు ♦ పోడిమి మాయుటఁ గాంచి బొమ్మలఁ
గైవడి నొప్పు కప్పురపు ♦ గందులు కాంతుల కివ్వి యెవ్విధిఁ
మైవడి గూర్చునంచు మణి ♦ మండనముల్ కయిసేసి సన్నలో
తీవలఁ గాఁచుచుండి రటఁ ♦ దేఁకువఁ జల్లని తూపు చూపులఁ. ౯౦౩

ఉత్సాహ॥ అలరు విరులఁ దేనె ద్రావ్ర ♦ నళులు వికచ పుష్ప మా
లలను వదలి వట్టి వగు వె ♦ లందుల జడఁ జేరి ముఁ
వలచు పువ్వులఁ దలఁప ♦ వయ్యెఁ బ్రౌఢ వరులు సంగడం
బులు పొసంగు చోట సుఖము ♦ పొందువారలే గదా? ౯౦౪

ఉ॥ అందముచేత నిందిరకు ♦ నాభరణం బని చెప్ప నొప్పు రా
కేందు నిభాస్య కంజము క ♦ యిం గదియించి పలుంగు బండ నీ
డం దన బింబముం గని యె ♦ డంద తడంబడ నీరు గార్చె నీ
చందనగంధి నాప్రియు ని ♦ జంబుగ లోఁగొనె నంచు నెంచుచుఁ ౯౦౫

చ॥ పొలుపుగఁ దాల్చియున్న విరి ♦ పూసరముం గొని యొక్క భూపుఁ డి
మ్ములఁ బ్రియురాలి కంఠమునఁ ♦ పూన్పఁగఁ గాంచిన చెల్వ యోర్తు పే
రలుకను మోము వాడ్చె నయ ♦ నాశ్రులు ముత్తెము లట్లు గబ్బి గు
బ్బల పయిఁ జింద నేడ్చెను; న ♦ పత్నుల మేలిమి నోర్తురే చెలుల్? ౯౦౬

చ॥ ప్రియుఁడగు నొక్క రాజు తన ♦ ప్రేముడి కాంత మయూర లీలలఁ
గయికొని రాఁగ నామె మది ♦ గానఁగ నొక్క లతా నికుంజముం
బయికొసి డాఁగ రామ చొరఁ ♦ బాతి మనోహరుఁ గానలేమికిఁ
మయి తన ప్రాణముఁ వెదకు ♦ మాడ్కి మఱింగె సురింగెఁ జెంగటఁ.

ఉత్సాహ॥ కాటుక గల కట్టి కనులఁ ♦ గావి రంగు గానరా
మీటి యొఁకొ దాల్చి యున్న ♦ మేటి పైని యాసునఁ
జోటి యొకతె యందకుండు ♦ సుమముఁ గాంచి కోయుమా
మాటి కొందు ననుచుఁ గేలు ♦ పుడిచి వేఁడెఁ గోకిలఁ. ౯౦౮

తే॥ పెద్ద యొడ నీటి కాయను ♦ ప్రియుఁడు గాంచి, పడఁతి గుబ్బలఁ బోలు నీ♦ ఫల మనంగ
నే పడఁతి గుబ్బలని మది♦ యెరియ నేఁడ్చె, వెక్కి వెలవెల పోయెను♦ వెలఁది యొక తె.

తే॥ ఆల మన్నంతఁ బెల్లుబ్బు ♦ నద్రి భుజుని, పుష్పములఁగోయు స్మరనిభుఁ♦బూవుఁబోణి
నీలవేణి కోకిలవాణి ♦ కేలఁగనులు, మూసి, యెవరన నిట్టూర్చె ♦ మోము వాడ్చి.

తే॥ బురదఁ బుట్టని తమ్ములఁ♦ బోలు కేలు, చూచి పూలు గోరిన తన♦సకులఁ గాంచి
ననల నొసఁగక యొక్కఁడు♦నడుమ నిలిచె, దాఁప కీయకుండెడు లోభి ♦ దంభియట్లు.

తే॥ ప్రియుఁడు పొరపడి వేఱొక♦పేర బిలువ, నూఁది దీసిన చురియ నా ♦ నుఱిమిచూచి
పరువు తలవంపఁ బూవుతో♦వై చెనొకతి, అదియు నిట్టూర్పుచే నల్ల♦నయ్యె మాఁడి.

తే॥ కులసతులువిరిదమ్మిమో♦ములవెలుంగు, కతికకనులఁజూచి కాంక్షతోఁ♦గలయఁదిరుగ
మదజలముద్రావమధుపముల్ ♦మలయఁదిరుగుఁమదపులేనుఁగుఁబోలెను♦మన్నెఁడొకఁడు

ఉ॥ పొచ్చెము లేని ప్రాసు గల ♦ భూవరుఁ డొక్కఁడు నంజఁ దోఁచు శో
నెచ్చెలి వంక వంటి నయ ♦ నెన్నుదు రొప్పు లతాంగికిఁ మదిఁ
మెచ్చొనరించు వేఱు చెలి ♦ మిన్నకు సాముగఁ బంచు పువ్వులఁ
జెచ్చెరఁ జిమ్మి పోయి రటఁ ♦ జీఁదఱుతోడఁ గలాపపాళితో. ౯౧౮

సీ॥ నై జ గంధమునొంది♦నలువుగా విరిసిన, తుఱుము నెప్పటి యట్ల ♦ తుఱుముకొనక
జాతిన పయ్యంట ♦ నవదరింపక త్రోవఁ, జెదరిన ముత్యాల♦ చింత గొనక
తాను వెదకునది ♦ తనలోని ప్రాణమో?, యేదో? యనఁగ నెల్ల ♦ యెడలఁ దిరిగి
మకరంద బిందువుల్ ♦ రకముగఁ జిందు క్రొం, దలిరుల నెదకె సుం ♦ దరి యొకర్తు

తే॥ ప్రియుఁడు ముదమున వచ్చుచో♦బిట్ట బిగిసి, పలుక కాతంము వేసరి ♦ తొలఁగు పిదపఁ
దహతహంపడి దయితుని ♦ దారి నిలుపఁ, జిలుక నంపి తానును వెంట♦ వెలఁది నోర్తు

తే॥ విరుల సరములుదాల్చిన ♦ వేరురమున, విరుల శరములు విరివిగా ♦ విచ్చి తూఁగ
గృత్యమెఱుఁగక మాధవీ!యీయఁగలవె?, మంచిమందారసుమమని♦మనలునొకఁడు

తే॥ అగడు కల్పించుకొని కోప ♦ మాఱు కేడ్చి, వెదకి చేర్చి కూర్చిన తావి ♦ విరి సరంబు
దాల్చి యద్దంబు గని భ ర్త♦తడసి యున్కి,కడలుగొని చిడిముడిపడె♦మడఁతి యొక తె

చ॥ యమునకు నోరె మిచ్చు గుణ ♦ మందిన కుంతముఁ దాల్చు నాప్రియుం
డమిత ముదంబు నందు ననుఁ ♦ నానను దాల్పఁగలే దలంకృతుల్
తమి గొని యీ శరీరమునఁ ♦ దాల్పను జీవము లంచు భూషలఁ
గ్లమమున నూడ్చియిచ్చె నొక కామిని ♦ కోర్తి వియోగ వేదనఁ. ౯౨౦

ఉ॥ చెంగటి యీఱుమందు తన ♦ చిల్క యడంగుట గాంచి కంచెలఁ
లొంగక బూరటిల్లిన వ ♦ లుంద చనుంగవ మోవలేమితిం

గ్రుంగి వడంకు నెన్నడుము ♦ కూడని నొవ్వివహింపఁ జెచ్చెరఁ
బంగరు గిన్నెఁ బట్టికొని ♦ పర్విడు నొక్కవరాంగి కుందుచున్. ౯౧౯

ఉ॥ అంచను గాంచి దాని నడ ♦ యందము గాంచి సహాయ లీల నే
లెంచుట గాంచి మైత్రి కిరు ♦ దెంచె నటంచుఁ దలంచెఁ దోడు గా
నెంచెను నిన్ను గాంచు ఁను ♦ లెంచరె యందము లేని దంచు నీ
కించెఁ భూష లిత్తు ధరి ♦ యింపుమ యంచొక ముద్దరా లనెన్. ౯౨౧

చ॥ విమల శిరోమణిం గదిసి ♦ వ్రేలెడి కీల్జడఁ గాంచి పెఁ భుజం
గమ మని కాటి నెమ్మి వెను ♦ కం బొడువం గని సుందరాంగి యో
ర్తమిత భయంబునం బఱచి ♦ యప్పటి కుండిన కిన్క వీడి మో
దము వలకాని కెచ్చిరిలఁ ♦ దాఁ జెనుంగు నొడిం దటాలునన్. ౯౨౧

చ॥ అసదృశ సుందరాంగి యొక ♦ యర్మిలి కాంతను పైఁడిబొమ్మ! యిం
పెసఁగు మరందమా! ప్రియస ♦ ఖ! నను గన్గొను మంచుఁ గన్నులఁ
బొసఁగఁగఁ మూసి కోయఁదగు ♦ పుష్పలతా నికటంబు చేరి యో
హో సపరి! రోసి కాంచు మని ♦ యుబ్బున నవ్వెను గేలి గొట్టుచున్. ౯౨౨

తే॥ వింటి నారి లవంగ తీ♦గియలఁ జుట్టి, పంకజముఁ దాల్చి యువక ద♦ర్పకుఁ డొకండు
నీలవేణుల వదన వ ♦ నేజములకు, నుదయ రాగ భాస్కరుఁ బోలె ♦నొప్పు మిగిలె.

తే॥ చెఱుకువిలుకాఁడునిగ్గిలు♦చెలువ మమరు, మగలు కొందఱు తరితీపు♦లెగయఁగొలుపు
చెలుల కలికి పల్కులకు ని♦శేష ఫణితి, శాస్త్రములకు నలెఁ వ్యాఖ్య♦నలుపువారు.

తే॥ భ్రమర గీతముల్ నంపే ర♦వమ్ము గాఁగ, నసమ శరుఁడనువ్రేఁడు ల♦క్ష్యమ్ముచూపఁ
గదుపు నడుమను కోడెలు ♦ గదలు కరణిఁ, గలువ కంటులు చుట్టిరా♦గదలువారు.

తే॥ మదిఁ గడంకచే మునులు మ♦స్మథుని విఁటి, గెలుతు రనుకొంట వట్టి మా♦టలె నిజంబు
చిన్నిలతలఁ బ్రసూనముల్ ♦ చిపుము సీమె, కనుబొమలెవారిలొంగింపఁ♦గలవుచూడు.

క॥ పొన్న తరు వెక్కి నప్రియుని, యెన్నికలో నెక్కి నిలిచె ♦ నిందువదనయే
యెన్నఁదగు జ్ఞానులేనిం, దిన్నగ గురు కుచల గెలిచి ♦ తిరుగం గలరే? ౯౨౭

తే॥ దేవతలచేతనేని చి ♦ త్రింపరాని, సుషమ యంద తలంపును ♦ చూపు నిలిపి
పుష్పశాఖపై నుండిన♦పురుషుఁ డొకడు, మొగ్గలును చిగురులుగోసి♦ముగుదకొసఁగె

తే॥ గదను పోలిన భుజములు ♦ గల యొకండు, ప్రియసఖుని గాంచె నాయలి♦వేణి బింబ
ఫలముఁబోలునోటదుడుకు♦పలుకువలుకఁ, గనలు గొనె నని మదిజాలఁ♦ గలఁతనొందె

క॥ అను నిట్టి చెయ్యువలం గల, వనితలు పురుషులును గూడి ♦ వనమున విరులఁ
దనియఁగఁ గోసిరి వేసట, గొని జలముల నాడ సిచ్చ ♦ గొనిరి ముసముల. ౯౩౦

౧౬. జలక్రీడాపటలము. (౩౩)

చ॥ లలితులు దివ్యమూర్తు లక ♦ లంకులు దేవ గణంబు సిగ్గిలఁ
బొలసి శిరీముఖంబులు ప్ర ♦ ఫుల్ల సరస్సులనుండి ఝుంకృతుల్
సలుపుచు మూఁగి లేవ విల ♦ స ద్వనవాటులనుండి పెంటులం
గలిసి మదేభముల్ చను ర ♦ కంబున నేగిరి స్త్రీలతోడుతఁ. ౯౩౧

తే॥ కొలకులం దిగి క్రీడింప ♦ వెలయు లీల, మునుపు దుర్వాసుఁ డింద్రుని ♦ గనలి తిట్ట
నతని సంపద యప్సర ♦ స్సతులతోడ, గడలిఁ జేరిన దృశ్య మ ♦ య్యెడలఁ దోఁచె.

చ॥ కలుకుల కన్నులం బలెనె ♦ కల్వలు పూచెను కల్వలంబలెఁ
జెలువల కన్నుదోయి వికా ♦ సించెను కోకనదంబులెల్ల న
వ్వెలఁదుల మోమునమ్మి నలె ♦ విచ్చె వరాంగుల మోములెల్ల నా
జలజము లుల్లసిల్లు క్రియ ♦ జానుగఁ బొండె వికాస సంపదఁ. ౯33

ఉ॥ ఇందిరఁ బోలి కొందఱు ని ♦ జేశుల తొమ్మిదులఁ జేరినారు వే
కొందఱు వారి కేలు జత ♦ గూర్చి జయేందిర నాఁగ నుండ్రి పైఁ
గొందఱు పాళ విచ్చుక్రియ ♦ గొట్టములం గొని నీరు చిమ్మిరం
దమల మీలు త్రుళ్ళ భయ ♦ మందిరి చేరికి వారి కోఁగిలిఁ. ౯3౪

తే॥ గందవొడినొండొరులుచల్ల ♦ గడఁగువారు, సమలజలమునోళ్ళలఁబట్టి ♦ యుమియువారు
అంజలులఁ దోయములు చల్లు ♦ లాడువారు, కుచములంటిరులు పడఁ ♦ గుందువారు.

తే॥ మెఱుపుఁబోలిసమధ్యముల్ ♦ మెఱయువారు, వెదురుఁబోలినభుజములు ♦ వెలయువారు
విరియు కేశములు మొగములు ♦ మఱుఁగు పఱుపఁ, జేసి క్రీడింప నంచలఁ ♦ జీరువారు.౯3౫

సీ॥ పగడంబు డంబు బిం ♦ బంబు రాగంబు ప, ద్మంబు నింబారు మొ ♦ గంబు లలర
కువలయ నయనముల్ ♦ చవులించు నించు నం, చుస నించు మించి ♦ సుందరాంగు
లడరి జడమ్ములనడుమను నడయాడు, వాలుగ మీలను ♦ లీలఁ గనుచు
నీతటాకంబుల ♦ కెల్లను కన్నులు, కలవె యంచు హితులఁ ♦ బలుకువారు

తే॥ తమిని విభుల భుజంబులఁ ♦ దడవు పూన్కిఁ, దరుల నున్న మయూరముల్ ♦ విరిసిపాఱఁ
గుందసపుఁ గుండలమ్ములు ♦ గునిసి యూడ, దరులఁ జేరువారలు నై రి ♦ తరుణు లపుడు

తే॥ నిర్జరాంగనఁ బోలిన ♦ నెలఁత యొకత, నీటఁ బ్రతిబింబితంబైన ♦ నీడఁ గాంచి
నేను నవ్వ నవ్వునది నా ♦ నెచ్చెలి యని, గబ్బి గుబ్బల నర మీయఁ ♦ గడఁగెఁ బ్రీతి.

తే॥ అచటఁ బాసఁగిన దోసఁగేదో ♦ యరయరామ,మీలఁబోలియెట్టినిచాఱ ♦ వాలుకనుల
నెట్టఁజేసి సంకజములం ♦ దిమిడి నిలువఁ, జెలువమొగమేర్పఱుప శేఖ ♦ చేందెఁ బ్రియుఁడు.

చ॥ తలిరులవంటి హస్తములఁ ♦ దాల్చిన కంకణముల్ శిలీముఖం
బుల రొదతోడ నార్వ జల ♦ పూరమునం బొరఁబొఱ హేమమే
ఖలలు తునింగి కాల్ల ఁ బెనఁ ♦ గ్ర భుజగంబులు చుట్టు నంచు వె
ల్వెల గొని కంప మొందిరి వి ♦ భీత మృగాతులు కొంద అ త్తఱిక్. ౯౪౦

చ॥ తొలి కలశాబ్ధిఁ ద్రచ్చునెడ ♦ దుర్ఘటకూ సుధతోడఁ దోఁచు వే
ల్పుల జపరాండ్రు చుట్టుకొనఁ ♦ బొల్పగు మందరమట్టు లంగదం
బులు కడియంబులుఁ వెలయ ♦ పుష్ట భుజుండగు నొక్క రాజు త్ర
గలుకులు చుట్టి నిల్వ జల ♦ కంబుల నాపుచునుండె వేడ్క మై. ౯౪౧

ఉ॥ కంకణముల్ ధరించు కర ♦ కంజములుఁ జిఱునవ్వు కవ్వు రా
గాంకితమైన మోవులు ధ్వ ♦ జాంచలలీలఁ జలించు మధ్యముల్
పొంకముగాఁగ నొప్పు పువుఁ ♦ బోడులలోనఁ జెలంగు రాజ మీ
నాంకుఁడు తోఁచె నిర్ఘరిణి ♦ హ స్తినులం గల హస్తి కైవడిఁ. ౯౪౨

ఉ॥ కారు నెమిళ్ల క్రొవ్వు లడఁ ♦ గం దగు చాయలు గల్గి మబ్బులం
గేరిన కేశ పాశములు ♦ గీల్కొ ను చిల్కు ల కొల్కి కూటముం
జేరిన యొక్కఁ జోడు విల ♦ సిల్లె సురాపగ తీరమందు పెం
పారిన ఋక్ష సంచయ స ♦ మాశ్రిత పూర్ణ శశాంకు కైవడిఁ. ౯౪౩

చ॥ అరుదగు తుంట వింటి యస ♦ మాస్త్రసకుఁ వల పొండె కాక యం
పఱయు నొసంగు దృష్టి గల ♦ మానిని యోర్తు సఖ జనం బలం
కరణము గూర్పఁ జెల్వల ని ♦ కాయమునఁ వెలసెఁ మనోజయై
విరుల తటాకమందు కడుఁ ♦ బెద్ద జలేజము విచ్చు మచ్చునఁ ౯౪౪

తే॥ చెలులు పలువురు తన చుట్టు ♦ నిలిచియుండఁ, బ్రమద యొక్కఁ రు విరిసిన ♦ ప్రసవనికర
వల్లు లొకకొన్ని యొలయఁగాఁ ♦ బాల వెల్లిఁ, బూడమినట్టి కల్పకవల్లి ♦ పొడవు నూపె.

సీ॥ గురు రథంబుల నుండి ♦ కొన్న నితంబముల్, కొబ్బరి ప్రాకులఁ ♦ గొన్న కుచము
లేరి యొద్దను గొన ♦ నేరని యనవద్య, సౌందర్య మొప్పారు ♦ నన్ను తాంగి
కంచెలలోన బి ♦ గించిన వక్షోజ, ములును వెలికి దూక ♦ మునిఁగినంత
నిమల జలంబుల ♦ వెలుఁగు రాకా చంద్రు, ప్రతిబింబ మన మోము ♦ పరిఢవిల్లె.

తే॥ వలుఁద భుజములు వలువల ♦ వెలికి నుఱుకు, నుత్తరిదిపిఱుఁదులకుంభప ♦ యోధరమ్ము
లొండొకటి మీఱి క్రమ్మఁచు ♦ నుంటఁ జేసి, వెల్లువలు తటముల మీఱి ♦ విరియఁ బాఱె

తే॥ ఎఱ్ఱ నోరు తెల్లగ గను ♦ లెఱ్ఱగాఁగఁ, దావి గందము తొలఁగ వ ♦ స్త్రములు నలఁగ
జలజ వదనలు మునిఁగిన ♦ కొలఁకు చూడఁ, బ్రేమ మీఱఁగఁ గవిసిన ♦ ప్రియునిపోలె.

తే॥ మాన్యులంగూడితిరుగు సా♦మాన్యలేని,మాన్యులౌట యుక్తమకదా?మత్స్యములును
దరుణుల యొడళ్ల తావులఁ ♦ బరిమళించెఁ, బెర నిదర్శన మిఁక దీని ♦ కరయ వలెనె?

క॥ తరుణుల చందనములతోఁ, దరుణుల కుంకుమము గలిసి ♦ తగ నిండిన యా
సరసి నొకచోటు సీలపు, శరదమ్మున నెట్టి మొగులు ♦ చంద మ్మయ్యెన్. ౯౪౯

క॥ అలఁదిన యొడలి యగురుతోఁ, గలిసిన కలపంబు నీటఁ ♦ గడుగం బడఁగాఁ
దులకించు మెఱుఁగుఁబోణులు, విలసిల్లిరి సాఁదఁ దేఱు ♦ పెను మణు లనఁగన్. ౯౫౦

క॥ చెలువుని భుజమున నంగన, చెలువుగ గందమున వ్రాయు ♦ చిత్రము సరసీ
జలములఁ దుడువఁబడుఁటఁ తాఁ, దెలియక కను లెట్టఁజేసి ♦ తీక్ష్ణతఁ జూచెన్. ౯౫౧

తే॥ వలుఁద పిఱుఁదులు దర్పక ♦ జ్వరము కలుగు, నతివ యొక్కఁ తె కలపంబు ♦ లలరుఁదేనె
క్రొవ్విరులు పుప్పొడియుఁ గొలఁ ♦ కున జలంబు, తోడ నలనలనుడికెను♦ధూమమెగయ

క॥ వనజ నివాసిని భ్రాంతిని, దన కరమున జలక మార్చు ♦ దంతిం బోలెన్
వనమాలా భుజుఁ డొక్కఁడు, తన కరముల నీర మెత్తి ♦ తరుణిం దడిపెన్. ౯౫౩

తే॥ మెల్లని నడక నోడింప ♦ మెలఁత లుంచు, మృదు పదములఁ బోలిన వన♦నెదలఁ గనలి
క్రొక్కులాడుచున్నియనఁ♦దొట్రుకొనియె, నలినములమీఁదియంచపి♦ల్లలు నయారె

తే॥ చందనము వోనఁ దేటయై♦సారు గొనుచు, హేమ కుంభంబులంబోలి♦యెనక మెనఁగు
గబ్బి గుబ్బలఁ గని దర్ప ♦ క జ్వరమున, నడలు కాముకు లెందఱో ♦నుడువఁదరమె?

క॥ ఏలిక విరిసిన తామర, బోలిన కేల్సాఁచి జాడ ♦ పాలపము దెలుపఁ
లోలాక్షి చేటి కన్నుల ♦ మూలముగఁ గటాక్ష సంజ్ఞ ♦ బోఁడిమిఁ జేసెన్. ౯౫౬

తే॥ అలలు త్రోయుచుఁ బరువిడి♦యలముకొనఁగ,నురలు నీట ముసుంగు ర♦క్తోత్పలములు
హరిణనేత్రల మోమంద ♦ మందలేమి, మదిని సిగ్గిలి డాఁగిన ♦మాడ్కి నొప్పె. ౯౫౭

క॥ ఈరీతిం గ్రీడించిన, వీరులు మానినులు సరసి ♦ వీడుచు దరులం
జేరుచు దువ్వలువ లలం, కారంబులు దాల్చి రెల్లఁ ♦ గాంచిన తనిఁగన్. ౯౫౮

ఉ॥ కోరిన వట్టు నీరములఁ ♦ గ్రుంకి పదంపడి వీడినట్టి కా
సారము లొప్పె రిక్కలును ♦ చంద్రుఁడు వీడిన మిన్నువోలె నిం
డారఁగ విచ్చియున్న జల ♦ జావళి యెల్లఁ దొలంగి దోపు వో
గారము దక్కి కుంది మదిఁ ♦ గంది యలందురు వేద చందమై ౯౫౯

క॥ హరిణాక్షులతోఁ బురుషులు, బెరసి జలము లాడుచుఁట ♦ వీక్షించిన యా
తరణి యటులాడఁ గోరిన, కరణిం జని చాయతోడఁ ♦ గడలిఁ గ్రుంకెన్. ౯౬౦

క॥ బలహీనుఁ డగుచు నోడియుఁ, జలమున మఱి యరులపైకిఁ ♦ జను నృపుఁ బోలెన్
వెలఁదుల మ్రొగములు కోడిన, నెలయు మరలఁ బెకి నెక్కి ♦ నెలకొను కడిమిన్.

౧౭. మధుపానపటలము. (౬౭)

ఉ॥ తెల్లని కల్లు వెల్లువనఁ ♦ దేటగు పాటలు రూపుతో నిటుల్
చెల్లె ననంగ, నుల్లమునఁ ♦ జిక్కని మోహము నిండిపొర్లి యీ
వెల్లువ యయ్యె నా వెలసి ♦ పెల్లుగ వెన్నెల లెల్ల నేత్రముల్
చల్లన గాఁగ నెల్లెడల ♦ సాంద్రముగాఁ బరవెఁ జగంబునఁ.

చ॥ కలిసినవారి చేతలకుఁ ♦ గల్లుపోలి వియోగ మొందు వా
రల యసు ఱాను దుర్విష వ ♦ రంబయి నెయ్యపు టల్కఁ బూను క
ల్కులకును గూర్చు దూతియయి ♦ గొప్పగ విప్పగ వెన్నెలల్ జగం
బులఁ బరవెఁ మరుండు తన♦పూన్కికిఁ బాసట గోర వచ్చె నాఁ. ౬౭౩

అ॥ నదులు గంగలయ్యె ♦ నుదధులు పాల సం, దరములయ్యెఁ బర్వ ♦ తంబులెల్ల
వెండి కొండలయ్యె వెన్నెల పెల్లిద, మంగవించు టేమ ♦ నంగవచ్చు? ౬౭౪

ఉ॥ ఎల్లరు నెల్ల దిఙ్నిచయ ♦ మెల్ల పదార్థము లుల్లసిల్లి క్రొం
దెల్లని వాటచేత జగ ♦ తీ తల మెల్ల వెలింగెఁ దొల్లి యు
త్పల్ల నరోజ బాణుఁడిలఁ ♦ బుట్టిన నాఁడు రమా సుమాంగి లో
వెల్లిగఁ బాఱు సమ్మదము ♦ పేరిమిఁ గప్పిన వెల్ల యొల్లె నాఁ. ౬౭౫

మ॥ పొలఁతుల్ చేరిరి చుక్కలొల్లసఁగు మే ♦ ల్మాత్యాల పందిళ్లనీ
డల నంచార పయోసములు దిగెడు ద ♦ ట్టంబౌ వనాంతంబులన్
జెలమం దేటిన నీరువోలు స్ఫటిక ♦ స్ఫీత స్ఫుర ద్వేదికా
స్థలులం బుష్పిత కాయమానముల ని ♦ ష్టాగోష్ఠిఁ గ్రీడింపఁగన్. ౬౭౬

తే॥ పుష్పవేణులతోఁ గూడి ♦ పూల సెజ్జ, లందు కాలంబు వుచ్చెడు ♦ నానఁ బురుషు
లమృతముంబోలి తేటయై♦యలరు మధువు, హైమచషకంబులం గొని♦యూనిరపుడు.

తే॥ అమర గంధర్వ విద్యాధ ♦ రాబ్జముఖులఁ, గేరు సౌష్ఠవ మొప్పు న ♦ క్కీరవాణు
లలరులం దేంట్లు తేనియ ♦ లాను లీలఁ, జప్పరించి రానవమును♦చవ్వలు వాఱ.౬౭౮

తే॥ చంద్రికను పాలఁ బోలిన ♦ చషక మూను, చేతికాంతిచేఁ జెలువారి ♦ జేగుఱయ్యె
సుదతి యూనిన సుర్ఖరాగ ♦ సుధను పోలె, నింతి కనుఁగవ యప్పుడ ♦ యెఱ్ఱఁ బాఱె.

తే॥ అగురుపాగఱమ్మ క్రొమ్మడి♦యనఘళించు, మగువ త్రాగిన తెల్ల ని♦మధువువహ్ని
కుండమున నేయి వోసిన ♦ కుదురుదాల్చి,యుల్ల ముప నున్న కామాగ్ని♦నొలుకఁజేసె.

చ॥ విలసిత ఫాల యైన యలి ♦ వేణి యొకర్తుక పైఁడిగిన్నెలో
పలఁ దన నీడఁ గాంచి చెలు వా! మధు వానుడు రమ్మ యంచు వే

పిలిచె; వినంబుఁ బోల్కనుల ♦ వేఁడిమి వాక్కుల నబ్ధి వెన్నయుఁ
బెలయు మనోజ్ఞరాంద్ర యువి ♦ వేకపు దీటు మఱొండు గల్గునే? ౯౭౧

చ॥ అలుకఁగఁ దగ్గ కౌను గల ♦ యంగన యాసవ పాత్ర మందు వే
నలియును కెంపు మోవి చిఱు ♦ నవ్వు విష స్ఫురితాగ్ర కుంత వీ
క్షలు గల నీడఁ గాంచి వెఱి ♦ చానరొ యేమి యొనర్తు వద్ది యెం
గిలి యిదిక్రొత్త త్రాపు మని ♦ కేరెను కుట్మల దంత కాంతితో. ౯౭౨

ఉ॥ నూత్న విధంపు హింసలను ♦ నూలొక్కనఁ జేసెడి చూపులాఁడి మేల్
రత్నపు గిన్నెఁ గౌముది చొ ♦ రంబడఁ గల్లని సంభ్రమించి వే
యత్నముతోడ నానునెడ ♦ సంగన లెల్లరు కేరి కామినీ
రత్నముఁ గాంచి నవ్వ ♦ లల ♦ రామయు శీర్షము వంచి సిగ్గిలెన్. ౯౭౩

ఉ॥ వీణకుఁ బిల్లఁగ్రోవి కొద ♦ వించెను శ్రౌవ్యత యీమె యంచు వి
న్నాణముగా వచింపఁదగు ♦ నారి యొకర్తుక కల్వ తావి కల్
నాణెపుఁ బాత్రఁ బట్టి నయ ♦ నంబుల నీడను గాంచి యంత సిం
గాణి బొమల్ వెలుంగఁ దొలఁ ♦ గన్ వడి నూఁదె ద్విరేఫమన్ భ్రమన్.

తే॥ కైపు మిక్కిలి ఘూర్ణిల్లు♦కనులతోడఁ, గల్లునం దిందు బింబంబుఁ ♦ గాంచి యొకతె
యీపురాపుఁబుభయంబున♦నిచటఁ జాఁగి, యుంకొ?యడలకుమభయంబు♦నొనఁగితినను

క॥ సుడియే యనఁదగు పొక్కిలి, యడరు పడఁతి పూల పంది ♦ రందలి జ్యోత్స్నన్
సుడియు మతిచేత మధువని, తొడిఁబడి గిన్నియకుఁ బట్ట♦దొడఁగెం దొడ్తోన్. ౯౭౪

తే॥ మించు సంచుసఁ జలియించు♦ నించుఁబోడి, సుధను పోలిన పలుకుల♦ చొప్పు చెడఁగ
రశన నూడించి విరుల స♦రంబు చుట్టె, శిరసునం గ్రొత్త బంగారు ♦ సరిగ చీర. ౯౭౫

తే॥ కల్లుపాత్రలోఁ దనమోము♦ గాంచి యొకతె, నిందుఁ డానఁగ వచ్చెనం♦చెదఁ దలంచి
చంద్ర! పొలయల్క వేళలఁ♦ జల్ల నగుదు, వేని యీ కల్లు నీ కిపు♦డిత్తు నవియె. ౯౭౬

తే॥ ఒక్క తిలనాన ముంజేయి ♦ త్రోక్కులాడ, నాననముపయి నొలికించి ♦ యాసవంబు
మైకమున నెఱుఁగక మఱి ♦ మధువు నాన, గిండి కెమ్మోవిపై బోర ♦ గించె మరల.

చ॥ పిసిని ధనంబుకై యరిగి ♦ వేచిన యాచకు లట్లు తుమ్మెదల్
మునరి రవాళి సేయ నొక ♦ ముగ్ధ ముఖాబ్జము విచ్చి యానవం
బెనరఁగ నాన నానగొని ♦ యింబుగఁ గోరను నానవైచు నా
బినమున జుట్టసాగె నలి ♦ వేణులు వింతగఁ గాంచుచుండఁగన్ ౯౭౮

ఉ॥ వాలుగ మీలు బెట్టు చెడి ♦ పాఱ నొఱ వెలివాఱు కత్తి నా
వాలికలైన కన్నులును ♦ వాల్జడయున్ మధ భర్తృ చాయయున్

గ్రాలు లతాంత కోమల యొ ♦ కర్తు ప్రియుండు సురక్ గ్రహింపఁడక్
మేలి గుణంబుతో నదియు ♦ మేలొనఁ దానఁగ నుత్సహింపదుక్. ౯౮౧

తే॥ ఒక తెకోపాభినయ మూను♦నొఱపు దోఁపఁ,గన్ను లెఱుపొందనొనలు వ♦క్రతభఙ్గింపఁ
బండ్లు గొఱుకుచు సులలిత ♦ పల్లవముల, తిము రడఁచు కర తలములఁ ♦ ద్రిప్పుచుండె

చ॥ చలనమునొందు మోవియను ♦ జానగు నెఱ్ఱని దొండపంటిపై ఁ
డెలి నెల కాతులంగినిసి ♦ తేటిన తెల్లని పండ్ల నొక్కుచున్
దొలఁకుచు శత్రు రక్తమునఁ ♦ దోఁగిన ప్రాణముఁ బోలు కన్నులక్
జిలుకక చూచు చెల్వ మయిఁ ♦ జెమ్మట గ్రమ్మెను చిందు కల్లునాక్ ౯౮౩

ఉ॥ పండిన మోవి దొండపయి ♦ భాసిలు రక్తిమ రెండుకన్నులక్
నిండఁ, దలంచు టొక్కటియు ♦ నేర్పునఁ బల్కుట యొక్కటైన యా
యండజయాన మోమునెడి ♦ యబ్జములోఁ గల కన్ను బొమ్మ కో
దండము వంగెఁ గంపనము ♦ దాల్చెఁ జెమర్చెను భాలచంద్రుఁడున్ ౯౮౪

ఉ॥ బూరుగపూవు తీవి గల ♦ మోవి మెఱుంగునువీడఁ బండ్లయం
దూరిన నిరు తేనెవలె ♦ నొల్కఁగ, తొమ్మున త్రైకతోడుతన్
జీరయు జాఱి, వేనలియుఁ ♦ జిక్కయి జీరుకులాడ నేలి న
వ్వారఁ బ్రియాభిషంగమము ♦ నానవ సేవయు నొప్పె సామ్యమై ౯౮౫

తే॥ అసమశరునిచే వలవంత ♦ నందుచున్న, యో ర్తి ప్రియుఁ డేర జేటిక ♦ నొగిని పంప
నెంచియొంచెలీ!నీవునా♦యొడఁదవలెనె,యచటనేయుందొ?మరలుదొ?యనుచుఁబలికె

క॥ హరిణాక్షి యొకతె తనప్రియ, వరుఁ బిలువగఁ జెలులనెల్ల ♦ వరుసగఁబంపెన్
దరువాత వారివెంటనె♦తరలె నొకర్తుకయె తాను ♦ దయితుని కడకున్ ౯౮౭

క॥ వలచు విరి సెజ్జపై దరి, డెలియని మోహాబ్ధి మునుఁగు ♦ తెఱువ యొకతె తీ
పొలయఁగ వల్లభు పేరులఁ, బలుకు చిలుకఁ గాఁగిలించెఁ బ్రౌఢి♦ తొలంకన్ ౯౮౮

క॥ వనజాక్షి యొకతి శయ్యను, దన తోడగు చిలుక నలమి ♦ దయితుఁ బిలువ కే
మనియెదు? జక్కవతో నీ, వును తాపము గూర్తె? యనుచు ♦ బోరున నేడ్చెన్

క॥ ఱన నవతి పేర దయితుఁడు, తను పిలువఁగ నవ్వు వచ్చెఁ ♦ దరలాక్షికి వెం
టనె కనులనుండి పలపల,మని బాష్పకణంబు లురలె ♦ నలుకయుఁ దొలఁగన్. ౯౯౦

తే॥ మునుపు దొనఁగుచేయుప్రియుండు♦నెనరుదోఁప, బిఱుదుమొలనూలిపైఁ గేలు♦
దరుణికన్నులనశ్రుము♦ క్తములునేల,జిందెఁదెగుమేఖలామణుల్ ♦ చెదరుమున్నె[వెట్టునంతఁ

చ॥ అలుగుదునా ప్రియుం డిటకు ♦ నచ్చిక బుచ్చిక సేయ వచ్చినన్
కలియుదునా యొదం గలుగు ♦ కంతుని వంత తొలంగు నట్లుగా

పలుకుదునా మనోహరు స్వ ♦ భావ నిశ్చిత వీణ మీటుచుఁ
దెలుపుదునా మనోవ్యథను ♦ తేటగ నంచొక యింతి చింతిలెఁ. ౯౯౨

కం॥ ఒకరిత తన పొలయల్కను, సకులకుఁ దెలుపకయె వీణ ♦ చయ్యనఁ గొని హ
స్త కమల మెఱ్ఱన యగునటు, సుకముగఁ దన మదిని గలది♦చొక్కుఁగ బాడెఁ ౯౯౩

కం॥ కాంచును శకునం బొకసతి, కాంచిన యపు డెల్ల నవుఁ ♦ గాన వగచే
నించు వలుతు నేటుల నుసు, అంచితముగ వెడలఁ బాఱు ♦ నన నిట్టూర్చెఁ. ౯౯౪

తే॥ కందుకమున కందం బిడు ♦ సుందర కర, ప్రియుని పిలువఁగా జోటి నం ♦ పినది యంత
లోన వచ్చె నన్నంతఁ ద♦ల్పులను మూసె, నామె తలఁపేమొ యెఱుఁగశే♦క్యంబుగాదు

కం॥ అనరిచిన పానుపుగఁ జెలి, యమర్షముఁ దొలంచు త్రోవ ♦ యరయని దయితుఁ
వి మలాంగి కల్ల సోమరి, తిమురున నీలుగుచు నడిగెఁ ♦ దిన్నగ గడియల్ ౯౯౫

కం॥ పదరి యొకతె లత్తుక గల, పదమునఁ దాఁపగఁను నిండు ♦ వపువను చేనఁ
నెద వేయఁగ వల పొలకలు, పొదలె ననఁ గగురుపాటు♦పుట్టెఁ బ్రియునకుఁ ౯౯౬

తే॥ పగఱ నోరిచి మరలిన ♦ బంటొకండు, సుందరీ స్తనములు కృశిం ♦ చుటను గాంచి
పొంగి తన్ను మించిన ము ♦ దం బున మొగంబు, తేటనొందఁ భుజంబులు♦ మీటనిలిచె

తే॥ లలిత సుందరుఁ డొకఁడు త ♦ ల్పంబుఁ జేరి, కంతు నంపఱ యెల్లెడఁ ♦ గప్పి యున్న
పగిది నొప్పు పానుపు మీఁది♦పల్ల నములు,మాఁడుటం గంటఁగని దిగ్భ్ర♦మంబునొందె.

తే॥ కలప ముడుకు తాపము గల ♦ కదననిజయ,వరునకుంబ్రియురాలిబొం♦గరపుఁజనులు
తనకు నభిషేక మొసరింప ♦ ఘనులు నిలుపు, కనకపూర్ణకుంభములను♦గరిమఁగాంచె

ఆ॥ కనక లతిక ప్రియుని ♦ కడఁ జేర నుంకించి, గజ్జియలును రశన ♦ కంకణములు
దొలఁగఁజేసి పొరపు ♦ గల చందురుని మదిఁ, గనలి యుఱిమి చూచి ♦ కడఁక మానె.

కం॥ నవ మదనున కొక్కర్తుక, తవిలి పువులు కోసి చుట్టి ♦ తార్చిన నరికిఁ
బవి భుజ యుగళము లొంగెను, బువు నరము బలంబు నేము ♦ పొగడం దరమే?

తే॥ కుటిలకుంతల తనలోని♦కుములు దెలుప, మన్మథుని గాంచి తన చెలిఁ ♦ మరలఁగాంచె
నింతియుద్దేశమునుగ్రహి♦యించిసభయు, సుందరుఁడుచను త్రోవను♦చూడఁదొడఁగె

తే॥ రాజవీరుని కడ కొక ♦ రమణి వెళ్లె, నాతిఁబిలిచిన దూత మ ♦ నంబుఁ గలఁచు
మధువొ?మాకుతమొ?మాపొ?మరుఁడొ?యేమొ?అరసిపలుకంగనేరికి♦నయితిగాదు

తే॥ పొంగినట్టి మోహమునకు ♦ లొంగి వాన, వంటి చల్లని కనుల బా ♦ ష్పములు రాల్ప
నేమి మూఁడెనె యని హితుం ♦ డెదుర నవ్వ, నవ్వి సిగ్గు వీడిన దెల♦నాఁగ దోఁ ర్తు.

తే॥ లేమి నెలవగు కటి గల ♦ లేమ కనలు, ప్రబలఁ దడవిన చేతి న ♦ వ్వలికిఁ ద్రోచెఁ

ద్రోచునాచేష్టయాప్రియ ♦ మొమ్మునందు, కుంతముం గ్రుచ్చుటంబోలెఁ♦గుములఁజేసె

ఆ॥ చెలిమి కలిమి గలుగు ♦ చెలి చేయి దడవుచుఁ, జెలువుఁ బిలువుమంచుఁ♦జెప్పఁబూను
దన యెడంద సిగ్గు ♦ తలయెత్తఁ జెప్పకో, రంతఁ బ్రొద్దు నిలిచి♦యలమటించు. ౧౦౦౭

ఆ॥ నుడిసి వలపు పైకిఁ ♦ బొడుచుచుండ నొకర్తు, బయలి ప్రాణమైన♦వలపుకాని
చేష్టలెల్ల సఖికిఁ ♦ జెప్పంగ నుంకించి, బిడియమంది వేఱు ♦ నుడువ లాఁడె. ౧౦౦౮

తే॥ ఒక కొయ్యల్లముల్ ప్రాణము♦లొక టెనిండు, ప్రేమయొక పాటిదైన♦ప్రియుఁడుఁ బ్రియయు
నొడళు లొకటి చేయఁగఁ బోలు♦నొ త్రిబిగియఁ, గౌఁగిలించికొనిరివారు♦కాంక్ష లూఱ

క॥ సుందరుఁ డెదు రగుడు మా♦సు, ముందేగె మాఁంబుఁ బోలు ♦ మొగసును క్రమొక్కఁ
సుందరునకు నది క్రొ త్తగు, చందముగా సిగ్గు పూచెఁ ♦ జానకుఁ బోలెఁ. ౧౦౧౦

చ॥ పొలయలుకఁ జనించు వల ♦ పుం గొని దత్పల మూహ సేయు చా
పలమతి యో ర్తి కొంటిమెయి ♦ వల్లభుఁ డేరక రేయిఁ బోలెఁ గ
ర్వలివలెఁ జేటి చేరఁజని ♦ బంధుర దేహ! యిదేటి తీరు? పై
జులుకఁదనమ్ము గాదె? యని ♦ సూక్తులు పల్కెను తల్లి పోలికఁ. ౧౦౧౧

తే॥ సంజదయ్యము దాఁకిన ♦ సరణి నొప్పు, వలపరి యొకర్తు తల యెత్తు♦నిలుచుఁ జూచుఁ
బలుకునది యేమొయెఱుఁగదు♦ చెలువుఁ బిలువఁ, బంపుదూతితోఁదన తెల్వి♦నంపెనేమొ?

తే॥ జనన మరణ చక్రమువోలె♦ నంచలించు, మనసుతోఁ మొయిలునఁ దోఁచి♦మరలమఱుఁగు
మించువలె బయటికి వచ్చి ♦ కాంచుఁ బిదప, నేగుచుండు లోనికినొక♦యించుఁబోణి.

తే॥ మకరికా యోగ్యకృ చను♦మలల మీఁద, కంతుతూపులు తొలిచిన♦గాయములను
కేల సదుము నేడుచు నవ్వుఁ♦గినుకఁ జింత, వెల్లడించుఁ బొమ్మని చూతి♦వేఁడు నొకతె

తే॥ సంభవము నార్తినెఱిఁగిన ♦ జనులయొద్ద,, జెప్పికొనుటలు వృథయని♦చెమ్మరించి
యుడికి కృశియించి పడకపై ♦ బడుచు నోర్తు, ప్రక్కనిలిచిన చేటిని ♦ పాఱఁ జూచె.

తే॥ లికుచకుచలగు కన్యకా ♦ లికిని మించి, భ్రమయుచున్నాఁడు మదులందు♦పచ్చెకాని
కరణిఁ బొచ్చివారలు ద్రావు♦కల్లుతేటఁ, ద్రావెఁగాఁబోలుఁబూన్కిఁగం♦దర్పుఁడిపుడు.

తే॥ తరుణులం గూడ రహన లం♦బరము లూడ్చి, తొలఁగఁజేసిరి వల్లభుల్ ♦ తుడుమువంటి
వారలేనియు వెలి వఱు♦పంగఁ దగని, చెయ్వులొప్పార దగ్గఱఁ ♦ జేరఁ దగునె? ౧౦౧౭

తే॥ బయలి మేఖలల్ వలువలు♦వదలఁ జేయు, టబ్రమే? యొకర్తు బిడియంబు♦నవలఁద్రోచె
నాద పదిలంబు గలుగు స♦న్నాన్యసి వలెనె, తన్ననన్యసించుటయు ని♦త్తఱిని గలదు.

తే॥ తరుణుఁ డొకఁ డొక తరుణి కం♦దర్ప కదన, మందు సములైరి హెచ్చుత♦గ్గరయరాక
యిరువుర తలంపులూపిరు♦లేక మయ్యె, నన్నచో నెవ్వరందు గె♦ల్చందువాఁకు. ౧౦౧౯

తే॥ ఒక్క-రుఁడుకరముసఁదన♦యురముమూయ, నెదనువసియించుప్రాణనా♦యికకుఁబోటు
గలుగు నని వంచసమ్మునఁ♦గరతలమున, మూయుచున్నానుచు నొక♦ముదిత కనరె.

తే॥ పగడపు మ్రోవి వక్త్రోజ♦పర్వతములు,మృదుల హస్తముల్ భల్లంబు♦నెనయుకనులు
గలుగు సతియోర్తు నలపుల♦కడలియైన,ప్రియున కట రంభవలె మేటి♦ప్రేమ నొనఁగె.

తే॥ వలపు కాని యసత్య వా♦క్కులఁ దలంచి, మేర లేని కోపముగొని ♦ మార కదన
మందు మగపోడిమించేసి ♦ యడఁగి యున్న,యాసయేగెల్వ నొకచామ♦ యతిశయిల్లె

తే॥ హింస్ర సాధనములు రూప ♦ మెనసి సట్లు, మెఱయు కన్నుల చెలి తన ♦ యెఱుపు కాని
నలమి గుబ్బలి గెలుచు గు ♦ బ్బలు కడింది, విభు నురము దూసి చనెనని ♦వీఁపుచూచె.

క॥ చెలువల క్రొత్త వలపులను, వలకాండ్రు భజింప గంధ ♦ పంక మురలె వే
నలు లూడె గాజులందెలు, గలగల మనె నంచలించెఁ ♦ గటి సూత్రంబుల్. ౧౦౨౪

క॥ కలువల దాయ యివము వలె, వలపు కినుకఁ దోల నొకతె ♦ వడి నొడికముతో
బలు కల్ల నిద్దురం గొని, కల సాకున నొరిమకానిఁ ♦ గౌగిటఁ జేర్చెఁ. ౧౦౨౫

తే॥ ఇందు బింబాస్యయును తన ♦హితుఁడుఁజేరు, తరుణమబ్బుటచేదానిఁ♦దలఁగఁద్రోవ
కొడలి నాడలిఁగోఁ బెనవై చి♦యెడయిక నెద,నరయరై రియుదయసూట♦యరయరై రి

ఆ॥ కాంక్షిలూఁతునుత్సు ♦ కత వరులకు.వక్ర,కుంతలలకు రతులఁ ♦గూర్చురేయి
వలుఁద చనుల మోయు♦బలిమిఁ గాంచని మధ్య,ములను పోలి కార్శ్య♦మునుభజించె

ఉ॥ పున్నెపుఁ గర్జముల్ తొడఁగి ♦ పూర్తి యొసర్పని వారి నంపదఁ
జెన్నుగ మధ్య వచ్చుచు స ♦ ంచెడు రీతి విభుండు క్రుంకెఁ బై
వెన్నుని తొమ్మునం బరిధ ♦ నిల్లెడి కౌస్తుభ రత్న లీల వా
రాన్నిధియందు దోఁచె గ్రహ ♦ రాజు జగంబులు తెల్వినొందఁగన్ ౧౦౨౮

౧౮. ఎదురుకోలుపటలము. (౩౪)

సీ॥ చెడు నీతి త్రోవలలోఁ ♦ జెల్లక ధర్మ శా, స్త్రానుగుణ్యంబుగ ♦ నరుగు నెఱుక
నయము దప్పని పాల ♦ నను గల్గు దశరథ,చక్రవర్తియు గొప్ప ♦ సామజముల
మద జల ధారల ♦ నదులు పాఱుచునున్న, సేనా సముద్రంబు ♦ చేరి కొలున
నాగలోకంబును ♦ బొగుడగా గనఁబడు, పరిశుద్ధ సైకత ♦ ప్రభలు గలుగు

తే॥ త్రిపథగం జేరఁగా నాయు ♦ ధీయమైన,సైన్య వారాశి తజ్జల ♦ సమితిఁ గ్రోలె
దానిఁ గాంచిన యుప్పు నం ♦ ద్రంబు గూడఁ, దేట నీరు ద్రావెడు నాన♦దీటుకోనఁగ

తే॥ పృథుల కేదార వేష్టిత ♦ మిథిలఁ జేరు, నంత దశరథు రాకకు ♦ నలరి జనక
వల్లభుఁడు మహోదారుండు♦ వార్ధి వలెనె, పొంగి యెదురుకోల్వచ్చివి♦భుతఁ దెలుంగ

మ॥ ప్రబలోత్సాహము చెంగలింప మద సా ♦ రం గంబులుఁ దేరులుఁ
విబుధశ్రేణి తురంగపాళి బలయఁ ♦ వీరావళుల్ గొల్వ న
వ్విబుధేంద్ర ప్రతిమానుఁ గోసల విభుఁ ♦ వీక్షించి తోఁ డ్తేర ధీ
ర బలుండౌ జనకుండు వోయె రవిఁ జే ♦ రం బోవు చంద్రుండు నాఁ.

శా॥ గంగా ప్లావిత భూ విభూ త్తము చమూ ♦ కాండంబు షడ్వారిధుల్
తుంగోద్వీచుల శంఖ నాదములతోఁ ♦ దోతేర శ్రీలక్ష్మి నా
రంగం గాంచు సుధాబ్ధి సంతసమునఁ ♦ బ్రత్యుద్గమంబైన జో
కం గన్యామణి సీతఁ గాంచు జనక ♦ శ్మాపాలుఁ డేగెఁ వడిఁ. ౧౦౩౨

తే॥ పరఁగ నశ్వత్థ దళ రూప ♦భల్ల సమితి, యడరు దశరథుసేనకు ♦ నబ్ధి సప్త
కంబు చతురంగ బల రూప ♦ గరిమ నొంది, జగము పరవంగ నదియ పో♦సాటియగును

తే॥ జాలరులు జాలువారు ము♦ త్యాల గొడుగు, లోలి పీలి కుచ్చులు గప్ప♦నుప్పరంబుఁ
బగలు మఱిఁగి యిరులు గ్రమ్మఁ♦బ్రభుని సేన, రంగు పూవుల పద్మాక♦రంబుఁబోలె

మ॥ కమలాదేవికిఁ గాణయాచి విపుల ♦ శ్మాపాలు కెక్కెంబో? వ
ఱమొ? కోటీర మొ? నిస్తులీ కృత నళ ♦ ఱ చ్ఛత్రమో? సత్కుల
క్రమ నుపాదిత రాజ్యమో?బహుళ సం ♦ ఖ్యం బొల్చు సైన్యంబో? బల్
శ్రమలం జెందియు నిర్ణయించి పలుకఁ ♦ శక్యంబె యెవ్వారికిఁ? ౧౦౩౪

సీ॥ కంచుకాపూర్ణ కు ♦ చాంచితోరస్కుల, నీలవేణికలంపు ♦ నిండుతేంట్ల
ధ్వనులనే పోలు నా ♦ దస్వర స ప్తస్వ, రారావములు బహు ♦ వ్యాప్తి గనియె
రథనేమి రవము వా ♦ రాశి ఘోషముఁ బోలె, గజ ఘీంకృతులు మేఘ ♦ గర్జఁ బోలె
జగతి పరిఖయైన ♦ జలధి మెరకగాఁగఁ, బెంధూళి నిండి యా ♦ పిదపఁ బైని

తే॥ యేడు లోకంబులను ముంచి♦యెనఁక మెనఁగె, ననుట తేలిక మాటయా♦ననుర వైరి
జగములం గొల్చు పాదము ♦చన్న త్రోవ, నేగి యావలి లోకంబు♦లెల్లఁ బ్రాకె.౧౦౩౬

తే॥ పరవు గొడుగులవరుసలు♦ప్పరముగప్పఁ, గలుగునిరులఁదొలంచుట♦సులభమె యగు
మణి నిభూషలువెన్నెల♦మరిపుఁదెచ్చు,గొరడువై చునెండయుఁగాయు♦మెఱుపుమెఱయు

తే॥ కోసలేశుండు రా జన ♦ కుండు గరిమ, నెదురు వచ్చు పథము లెల్ల ♦ హేమరజము
గందవొడియుఁ బుప్పొడి పచ్చ♦కప్పురంబు, పెక్కు వగల తావుల ధూళి♦బెరసియుండె

తే॥ పునుఁగు కస్తూరి కుంకుమ♦పువ్వునగురు, కలిపి చల్లఁగా నైన పం ♦ కంబుతోడఁ
గరుల మద జలధారలు ♦ గలిసి పాఱు, నైన బురదలే వీథుల♦యందు నిండె. ౧౦౩౮

తే॥ నీడ లన్నియుఁ బరిమళ ♦నీల కచల, కనక రత్న భూషల కాంతిఁ ♦ గలుగు నవియ
పజయ చిహ్న పతాకలు♦వరియు మేలు, కట్లు గొడుగులు గప్పఁగాఁ♦ గలుగునవియు,

తే॥ దశరథుని సేనతోడ నుత్కంఠమెయిని, జనకు సేనయుఁ గలిసె ఘో ♦ షణమునిండ
ఘన తరంగాకులారావ♦కంధియందు,నదులు చేరఁగా జరుగు వి♦న్నాణమొప్పఁ.౧౦౮౧

తే॥ జనకుఁ డుత్సాహమున లోక♦జనకుఁ డనఁగఁ,దగిన దశరథు రథమును ♦ డాయవచ్చె
రథికవరులతోఁ దన మనో♦రథమువంటి, రథముపై నాసఁ బోలిన♦రయము మెఱయ.

అ॥ డాసి తేరు డిగ్గి ♦ మీసరంబగు సేన, వెనుక నిలువ మున్ను ♦ వెడలు నతని
దశరథుండు కేలు ♦ తగఁ జాఁచి యరద మె, క్కించికొనియెఁ గౌఁగి ♦ లించికొనియె.

తే॥ పులియెదుటి సింగము బోలి♦పురుషవరుఁడు, చెలిమి బంధు మిత్రాదుల♦సేమమడిగి
ముంచు జరుగ నిమ్మన ముద♦మంది యెల్ల , వారు మిథిలాపురంబును♦చేరినారు. ౧౦౮౨

అ॥ ఇట్టులింపుపెంప ♦ నిరువు రేగుచునుండ. తన్ను దాస పోలు ♦ ధన్య గుణుఁడు
శివుని ధనువు ఎఱుచు ♦ శ్రీరామచంద్రుండు, జనకు జనకు నెదురు ♦ కొనఁగ వచ్చె

అ॥ విబుధ మనుజ నాగ ♦ వినుతుండు రాముండు, బలసి వీరవరులు ♦ గొలిచి రాఁగఁ
దమ్ముతోడఁ దాను ♦ తపనీయ రథమెక్కి, వచ్చిచేరెఁ దండ్రి ♦ వాంఛవోలె ౧౦౮౩

తే॥ దశరథేశు నెదురొక్కనఁ ♦ దరలుసేన, లోన నేనుఁగులో? పిడు ♦ లో? హయములొ?
లెక్కఁ పెట్టంగ మానంబు లేకయున్న, యీ సమృద్ధిని పలుక శే ♦ క్యంబె తెలిసి?౧౦౮౪

సీ॥ నీలోత్పలమ్ముఁ ద ♦ మాల పుష్పముఁ బోలి, చిత్రసౌందర్యంబు♦చెడఁగ నొప్పి
యమర వినుతమైన ♦ యడుగుఁదమ్ములు గల, పిన్నవాఁడగు రామ♦విభుఁడు మున్ను
వదలిన ముఖ్య జీ♦వమ్ము పిదప వచ్చి, చేరిన కరణిని ♦ చేరి యంతఁ
దక్కువారు తనకు మ్రొక్కుచుండఁగఁ దన, కన్న జనకు పాద♦కమలములకు

అ॥ వినతుఁ డగుచు లేవ♦మనువసఁ దగు దశ, రథుఁడు గాఢముగ ను♦రమ్మునఁ జేర్చి
యలమికొనియెరుద్రు♦విలుద్రుంప మున్నేగు,మహితశౌర్యు గిరులు♦మఱుఁగుపడఁగ

అ॥ తొలఁగ వీలుకాని♦దుఃఖమ్ము మొత్తమ్ము, మాయ మైన యంత ♦ హర్మ్య విభుండు
లలిత రీతి మ్రొక్కు ♦ లక్ష్మణుఁ గ్రుచ్చిక, వుంగిలించికొనెఁ గ ♦ రంగుప్రేమ. ౧౦౮౬

అ॥ భవుని ధనువు ద్రుంచు ♦ నవ మన్మథుండంత, మరలి తల్లులకు న ♦ మస్కరించె
వారి యెడఁదఁ బొడమి♦పారమ్ము మీఱిన, సంతనంబు దెలుప♦శక్తు లెవరు? ౧౦౮౭

తే॥ మేటి భక్తి యతిశయించి ♦ తేట యైన, కరణిఁ గన్నీటి కణముల ♦ సరము లురల
మ్రొక్కు భరతుని తను తండ్రి♦మున్ను తడవు, పగిదినురమున, జేర్చె జీ♦వములఁబోలె.

శా॥ శ్యామాకారునితోడ వచ్చు ఘనుఁడౌ ♦ సౌమిత్రియుఁ విస్ఫుర
త్ప్రేమాకారునితోడ వచ్చు గుణవ ♦ ద్వీరుండు శత్రుఘ్నుఁడుఁ
ప్రేమ శ్యామల రూప భూషణములై ♦ పెంపారు పాదాబ్జముల్
మోముల్ చేరిచి మ్రొక్కఁ జొచ్చికొని రా ♦ మోదంబుతో వత్సముల్

తే॥ నీతిపరుఁడలే విభుని ని ♦ ఖ్యాత ధనము, లని యెఱిఁగిన తమ తండ్రి ♦ ననుగమించి
యనుప మాగమో క్త క్రమ♦మనుసరించు,నుతులునలువురుచూపఱు♦నుండ్కి-గొనిరి

అ॥ సాఖ్యయనఁగఁ దగ్గ ♦ నత్పరిపాలన, మడరఁ దల్లి♦బోలె ♦ నమరువాఁడు
దశరథుండు పిదపఁ ♦ దనయుని వీక్షించి, వై భవంబుతోడఁ♦బదమ యనియె. ౧౦౫౮

తే॥ కరులఁ బోలిన యప్పీర ♦ వరుల ప్రేమ, మెంతిదో? వారికౌతుక ♦ మెంత పొడువో?
కనఁగ లేము కుమారులు ♦ కదలునంతఁ, బరిజ నోత్సాహ మాతండ్రి ♦ పగిదిఁ బోలె.

తే॥ ప్రేమమయులగు తమ్ములు ♦ క్రీవలందు, సమ్ములై వేడ్క-తోఁ దురం♦గములమీఁద
రాఁగ నున్నత రథముపై ♦ రాముఁ డేగె, భేరి మున్నగు వాద్యముల్ ♦ బోరు కొనఁగ

తే॥ పరవి యభ్రంక హోత్తుంగ♦ భర్మ హార్మ్య,ములనుచిత్రాకృతులఁబోలు♦పొలఁతిగములు
వినము నిండిన ట్లుండిన ♦ వీక్షణములు, పుష్ప వర్ష మె యన నొప్పఁ ♦ బురము సొచ్చె.

సీ॥ అందంపు మేడల - యందెల్ల కర కంక, ణంబులు మెఱయ వే - ణులు నిరియఁ
జెందమ్మి పాదమ్ము -లం దాల్చు నందె లా, గమ సద్ధతుల తాళ - గతులు దెలుప
కుంభి కుంభంబుల - దంభంబు చెఱ డంబు, సింఱారు వక్షోరు ♦ హంబు లొప్పు
సన్నుతాంగులు గల - సౌధంబు లెల్లను, నర్తనశాల లే - నాఁడుఁ గావు

తే॥ దేవదేవుండు శ్రీరామ♦భూవరుండు, దరియ నా బాలికా ప్రౌఢ ♦ మరసిమఱుఁడు
ప్రేరణము సేయ వారు గా♦ నించు చేత,లెలమి నవధరింపఁగఁ గుతూ♦హలులుగండు.

౧౯. విహారపటలము. (౫౪)

సీ॥ పూలచేఁ దరియు క్రొ♦మ్మ్రుడు లొప్పు పఱతులు, జింకలగుంపులు♦చేరు పగిది
బర్హి సంఘంబులు ♦భ్రమియించుటం బోలి, ఋతు బృందము తేజ♦రిల్లు కరణి
మెఱుపుల రాసులు♦మెఱసిన కై వడి, దుమ్మెదల్ జుమ్మని♦క్రమ్మ యూర్వ
జాతిన క్రొమ్మ్రుడుల్ ♦ నవరించుకొనకయు, మ్రొగ్గనూలు నెగఁటయుఁ ♦ దెలియకుండ

తే॥ పై టలుంజూఁ అనవదరిం♦పకయుఁగొను,లులియ లెక్కిం♦పకయుఁడాసి♦తోలఁగుతోలఁగుఁ
డనుచు మధువు గ్రోలఁగ వచ్చు♦నళులయట్లు,సరభసంబున ముసరి రు♦త్సాహ గరిమ

సీ॥ కనులతోనే ప్రేమ♦ యను వస్తు రూపంబు, గాంతము గాక యో♦కాంతలార!
ఈ నాతి జన్మంబు♦చే నొందఁ దగు ఫలం, బీ నాఁడె కంద మో♦యింతులార!
రాతికిఁ దొలిరూపు♦రమణఁ గావించిన, పదములఁ జూత మో♦పడఁతులార!
కను బరువైన శ్రీ♦కంటు నిల్వీఁజిఁ, కరము లీక్షింత మో ♦ కలుకులార!

తే॥ అనుచు సీటి యెద్దడి నొచ్చు - హరిణ చయము,నిమల జల పూరముం గన్న-విధినిపల్ల
ములకుఁ బాఱు జలముఁ భోలి-వనను పఱవఁ, బట్టఁ బరుగిడు చందాన - బరుగు లిడిరి

ఉ॥ మానుగఁ దోరపై నగర - మార్గమునం జను రాముఁ డప్పు డ
న్నే నయనంబు లార్పక ర - హించి కనుంగొనఁ జున్న యట్టి కాం
తా నికరంబు కన్నులనె - దప్ప కెఱుంగఁగఁ జేసెఁ నత్తమ
జ్ఞానులు తన్ను కృష్ణుఁ డను - నామమునం గల యర్థ మంతయున్. ౧౦౬౧

చ॥ తలఁపును మించి యీతని ర - థంబు రయంబునఁ బోవ కిచ్చటన్
నిలుచునుగాక యంచుఁ దరు - ణీ మణు లెల్లఁ దపించుచుండఁగా
నిలను దివంబుఁ గొల్చిన ర - ఘేశుని రాఘవు నెప్డు గంటి మా
స్పల కటు దాఁటసీక నిలు - పం దగు మానిని యెంత ధన్యయో? ౧౦౬౨

చ॥ వలఁతి యొకర్తు స్త్రీల్పమును - నల్వయుఁ జిన్నెలు భూషణంబులున్
దెలివి తెఱంగు తేటయును - తేజము లజ్జయు మాశనంబు స
త్కులము బలంబు గౌరవము - గోలతసంబును గాత్రమున్ స్వజా
వ లవము దక్కఁ దక్కినది - పాయఁగ నిల్చెను పుత్రికాకృతిన్. ౧౦౬౩

తే॥ కమ్మలం దాఁటి వెలుగొందు కనులయందు, మబ్బులోఁ దెల నీరొడియంగ-మరుశరమ్ము
లెడము లే కెద గాఁడఁగ - వడఁకె నొకతె, మొగులు లేని మించనఁదగు-మొలనుపోలి

వ॥ ఉలినీలాలక లెల్ల తెప్ప లిడ కా - శ్యామాంగు మై యందము
గలయం గాంచుటఁజేసి నీలిమము నా - కన్నుల్ తగం బొందెనో
కలుకుల్ కాటుక కన్నులన్ మిరిసి యు - త్కంఠన్ విలోకించుట
నలుపై యొప్పెనొ రాము మేను తెలియం - గా రాదు సుంతేనియున్.

వ॥ చిగురుం బోడులు రాముపై నిరులు న - ర్పింపంగఁ గందర్పుఁడా
పగిదిన్ వారలమీఁదఁ బుష్ప శరపుల్ - వర్షింప నొక్కఁ డనుఁ
జగతీనాథుని చండ శాసనము నీ - శ్యామాంగు చిత్తోన్నతిన్
దగవు న్నేరక భీత నేత్రలకు బా - ధం గూర్చు వీఁ డెవ్వఁడో? ౧౦౬౪

చ॥ లలిత వరాంగి యొక్క తె య - లంకరణంబులు వీడి రాలఁగా
వలువ యొకండు మాత్ర కర - ప్లవ మందునఁ జిక్కఁబట్టుచున్
మలఁగుచు నిల్చె శిల్పకుఁడు - మాటలఁ గ్రోమల దాటి నిల్చు పె
వలపునె ముద్దచేసి చెలు - వంబుగఁ దీర్చిన చిత్రమో యనన్. ౧౦౬౫

ఆ॥ చెలుపు హింస గలుగు-ప్రేగంటి చూపుల, చెలువ మోర్తు నొసలు-చెమ్మరింప
మనసు సొక్క నిలిచి-మఱి యొండు గానక, రాముఁ డొంటి యున్నె-డామ!యనియె.

ఆ॥ మనసు కరఁగి యున్న-మగువ యొక్కర్తయూ, వంచకుం డెడంద - వచ్చి దొచ్చె
వెనుక కేగకుండఁ-గనుఁ త్రోవ మూసితి, పెజ్జ గదికిఁ బోదు-చేడ! యనియె రామ

ఆ॥ ప్రతిమఁ బోలు నతివ ♦ రతిపతి శరములు; గణన గొనక రక్కస ♦ కంచుకంబు
ప్రీల వచ్చి నిలిచి ♦ ప్రేమమై రాము మై, యొప్పుగాంచు హరి♦నుతిమి చూచె. ౧౦౭౦

తే॥ ఉత్సుకతతోడ నేతెంచి ♦ యువతి యొకతె, దీర్ఘ చపల నేత్రంబులఁ ♦ దేటి చూచి
తృప్తిపడి ప్రేమ గొని యెడ♦తెఱపి లేని, లోని సంతాప మడరంగ♦లోనికేగె. ౧౦౭౧

ఉ॥ తోరపుఁ గేశపాశములు ♦ దొడ్డ కుచంబులు బల్ పిఱుందులుఁ
దూఱఁగనీక దట్టమయి ♦ తోఁపఁగ, గన్నులఁ జూడలేక య
వ్వీరుని సొరు గాంచు తమి ♦ ప్రేరణ సేయ శుభాంగి యో ర్తి యిం
పారఁగ వారి కానుల బ ♦ యళ్లనె వంగుచుఁ గాంచె నత్తఱిఁ. ౧౦౭౨

చ॥ మదనుని సూన బాణములు ♦ మానసముల్ గలఁపంగ పీథులం
జెదరిన భూషణావళులు ♦ చిందిన గంధము జాఱు మేథలల్
గొదరిన తారహారములు ♦ క్రొమ్మిడి జాఱిన ప్రసరంబులుఁ
బొదలిన చోట్లు దక్క మఱి ♦ పుట్టదు వేఱగు తావు లాకింతయున్. ౧౦౭౩

సీ॥ భుజములఁ గనువారు ♦ భుజములే కాంచిరి, పదములఁ గనువారు ♦ పదులె గనిరి
ఆజాను బాహుల ♦ యందంబు గనువారు, వానినే చెప్పవా♦ల్పకయె కనిరి
వాఁడి కన్నులు గల ♦ వారిలో రూపంబు, పూర్తిగాఁ గాంచిన ♦ పుణ్యు లెవరో?
తమ మతానుష్ఠాన ♦ ధర్మంబు చొప్పున, చెప్పంగఁ బడు మహా ♦ చిద్విలాసు

తే॥ పెక్కురూపులుతోఁపనో♦క్కొక్కరూప, మొనరసద్భక్తిఁగాంచునో♦క్కొక్కమతము
వారిఁ బోలిరి వీక్షించు ♦ నారలెల్లఁ, జారుతరమూర్తి రాము వి♦హారవేళ ౧౦౭౪

క॥ తనుమధ్య యొకతె బ్రతుకుట, కనువుగ నతఁ డామె యెడఁద ♦ నడఁగె జగములఁ
దన కుక్షి నడంగించిన, ఘనాఘన నిభాంగుకంటె ♦ ఘనులెవ్వారల్? ౧౦౭౫

క॥ చెలి యొకతె తేర్చి తొడినవి, గలగల మనఁ బూవు రెమ్మ ♦ కరణి నరిగి యా
వల వలవల నేడ్చుచుఁ జె, ల్వల చేతులలోన మురలె ♦ భవనంబునకున్ ౧౦౭౬

క॥ గిరి నిభ ధనువును విఱిచిన, కరణిఁ జెఱకు విల్లు విఱిచి ♦ కావఁగఁ దగదే?
వరవీర! దాసి ననియెఁ, బిరుసు మనము గల యొకర్తు ♦ బింకము చెడఁగన్. ౧౦౭౭

క॥ చెలి యొకతుక యనియెఁ దపః, ఫల మనఁదగు రాఘవుండు ♦ బండిం దిగి క
న్నుల యెదుట నిలుకు త్రోవ, న్నిలిచిన యీ చేత కలయొ? ♦ నిజమొ?కపటమో?

క॥ కనకాంగి యొకత మదినే, తన దూతిగఁ గొనుచు నునుఱు ♦ తలరెడి చింతన్
వనజాక్షి జనకనందిని, మును ఘన తపములను చేసెఁ ♦ బూనిక ననియెన్. ౧౦౭౯

క॥ పోచ్చెంబు లేని చిత్రపు, టచ్చనఁదగు పడఁతి యొకతె ♦ యడలి బడలుచున్
ఆహెచ్చరి! యీ దృశ్యము మఱు, డచ్చముగా వ్రాసి యుంచ ♦ నగునో?యనియెన్

క॥ హరిణాక్షీ యో ర్తి యూరయ, నరునకు నీ లక్షణములు - నలువొందునె? శ్రీ
వరుఁ డితఁడు నిక్కమియ్యది, యరయఁగలరు కన్నులార - నినియో జెలులతో.

క॥ పనజాక్షీ తొడవు లూడఁగ, మనసు కరఁగ వాఁడి యితఁడు - మన పురమునకుం
జనుదెంచుట తొలఁ జేసిన, జనకు తపఃఫలమె యంచుఁ-జక్కఁగ బలికెన్. ౧౦౮

క॥ కను లశ్రులు రాల్ప నొకతె, తన యొడ లొడికంబు వీడఁ - దపియించి యితం
డనుఁగులు మునులును విడివడ, వనట దొలఁగఁ గలనునేని - వచ్చునె? యనియెన్

క॥ జలదమ్మఁ గాంచిమురియు నె, మలిబోలెం గనక లతిక - మది వల దాఁచం
దలఁచె, నది మారుఁ డెఱిఁగెను, తలఁపుల మది దాఁచినట్లు - దాఁచునె మోమ్మున్?.

ఆ॥ వాలుగంటి యొకత - పూల సానుపుఁ జేరి, పిడుగు ప్రోతవిన్న - పడగదారి
చాడ్పు మిట్ట యిఱుకు - చన్నులు చెమరింప, బుద్ధి చెడఁగ నూర్పు - పుచ్చుచుండె

తే॥ చెంగలువఁ బోలి యమృతంబు-చెంగలించు,సధరబింబ లిట్టులు లోస-నలయుచుండ్రి
నీత చేసిన వ్రతములు - చేయకుండు, వార లెటు లుండఁ గల రా ర్తి - వడయకుండ.

తే॥ ఒడలు చెమరించి ప్రాణంబు-లుడుకు నొకతె,విమలుఁడగురాముఁడింతేని-ప్రేమతోడ
నొకరిఁ జూడఁడ తలఁపడ-యుబ్బు గొనఁడ,వలపుసుంతేని మదిలేని-వాఁడొ? యనియె.

చ॥ పురమునఁ గల్లు పైదలులో - పూర్తిగ లెక్కకు మించినారు దా
శరథి శరీర సౌష్ఠవము - చూఁగురె! యెల్లయె లేనిదయ్యె నె
చ్చెరి చిరి రా తు మాత్ర మిఁకఁ - జేయునదేమి?కరంబునందు పూ
శరములు వట్టిపో వయిచేఁ ♦జయ్యన మొగ్గ కటారి దూయుచున్ ౧౦౯

తే॥ భువిని వెలఁదులకే గాక ♦ దినిని గలుగు, నారులకుఁ గూడఁ గలిగెను ♦ మారు పోరు
లిచట నుండిన మన మద్ది ♦ యెఱుఁగ లేద, ఇచట విడిచిన శరములే ♦ యచటఁ దాఁకె.

తే॥ మోహమునఁజిక్కి-భ్రమియించు♦ముగుదలింద, ఱుండనొకతెనేనిగొనమి♦యొప్పునేమి
ఇతఁడునన్నాన్యసియో?కాఁడు♦సతులపాలి, చెడుగుకొలకాఁడనుచునొక♦చెలువపలికె

తే॥ మఱుఁగు తాపము గల తను♦మధ్య యొకతె, కాలు సేతులు తూలఁగా♦సోలి పడియె
కనిన వార లయ్యో పాప♦మనుచు ప్రబుకుఁ, గాక!యనివచించిరి మి త్తి♦తాఁకెననుచు

తే॥ యువతియొక్క-లెయుయ్యెల♦యూఁక వోలె,గాళ్లుకాయలుగాయ న♦క్క-మలనేత్రు
వెంటఁబడి కొంత దవ్వేగి ♦ పిదపమరలి, చేరె యింటి కిదెవ్వరు ♦ చేయు తీరు?

తే॥ ఉత్కటంపు మనోభ్రమ ♦ మొప్పు మగువ, లందొకతె మఱియొక గోల♦నరసియచట
నా మనముఁగూడఁగాంచితే♦నాతి!యనియెఁ,దలఁపుమితివిూఱెడసిగ్గు♦నిలుచునేమి?

క॥ న కులము వారు శరణం, బనఁ గాచిన వార లొనఁగి ♦ యనువులనేనిన్

వనితల యసుఅులఁ గొసుటీ, తని కెట్లబ్బె నసి యొక్క ♦ తరుణీ వాచించెఁ. ౧౧౯౪

ఆ॥ సిగ్గుచేత నెలవు ♦ చెడిన చంద్రబానఁ, హరుని ధనువు నితఁడు ♦ విఱుచు నెన్న
సీతకొఱకుఁ గాదు ♦ చేపడు లుదిద్దె, వలఁతి తనము చూప ♦ వలచి యనిరొ.

ఆ॥ మేలి ప్రాణ నితతి ♦ తూలు నొక్కఁ రుక, ఘోర ధనువు దాల్చు ♦ వీరు నెదుట
మారుఁ డిట్లు మమ్ము ♦ మారాము నే సైడి, నెంత బల్లి రుండె♦యాతఁ డనిరొ.౧౧౯౫

ఆ॥ వనిత లెల్ల రిట్లు ♦ వలవంత పాలుఁగా, నిమల మూర్తి సుండు ♦ నినుత గుణుఁడు
చేరెఁ గౌశికుండు వ ♦ సిష్ఠుఁడు నృపవరుల్, కూడియున్న కొలువు ♦ కూటమందు.

ఆ॥ రాముఁ డంత మెఱుపు ♦ భ్రమియించు తీరున, హా నితతి చలన ♦ మందు చుండ
కాలమేఘ మొండు ♦ నేల వ్రాలు పరణి, చాఁగి శిరము వంచె ♦ నమ్మునులకు. ౧౧౯౭

తే॥ ధర్మమును గానఁ బుట్టిన ♦ తాటకారి, మ్రొక్కి దీవించి వారు కూ♦ర్చుండు మనఁగఁ
బుష్ప శిల్పంబు గల రథ ♦ మెక్కి పొన్న గద్దెఁ, దమ్ము లిరుగడ నిల్వ మ♦ ధ్యమునఁ బొప్పె.

క॥ నక్షత్రములు భజింపఁగ, బుత్తెంచుఁడు మిన్ను నెలుఁగ ♦ నే తెంచు క్రియన్
బత్తుల ప్రభలు గొలువ న, వెడ్డ మండపము దశర ♦ థేశుఁడు చేరెన్. ౧౧౯౯

తే॥ చేరి మునుల పదంబులు ♦ కోరి మ్రొక్కి, భూసురాశీ♦పదములతోఁ ♦ బుష్పవృష్టి
గురియ నుచితాసనంబునఁ ♦ గూర్చుండె, నగరిభేదియు సిగ్గిలి ♦ మొగము వ్రాల్చి.

సీ॥ గంగరాజులును కా♦ళింగులు వంగులు, నంగభూపులును కు ♦ళింగవరులుఁ
బాండ్యులు చోళు లా ♦ వంతికుల్ చేరులు, మాళవుల్ మాత్స్యులు♦మాగధులును
శకులు కొంకణులు సో♦మకులుచీఁలుపుళిం, దులుతురుష్కులును చై ♦ద్యులునుపౌర
వులు కటినాటి ♦ పులు తెల్గుదొరలును, యాదవుల్ నేపాలు ♦ రాదిగాఁగ

తే॥ నాదిభూతంబుచేఁ గ ♦ యంగఁబడిన, కడసటిది యగు పృథివిపై ♦ గల సమస్త
రాజు లెల్లఁ గిరీట ♦ భ్రాజమానులగుచు వచ్చిరి పెండిలి ♦ కిలవి లేక. ౧౧౯౭

ఉ॥ చక్కెరబొండ్లు పీచు వెలి ♦ చామరముల్ భువనంబు లెల్లెడఁ
నిక్కిన కీర్తి వృక్షమున ♦ నొక్కొను పల్లవ పం క్తియో యనఁ
మిక్కిలియు న్వెలింగె; బహు ♦ మేదుర వంశ రుతంబు బోలి పెం
పొక్కినసంగీతు లెల ♦ యించిరి ముగ్ధలు తత్సభాస్థలిన్. ౧౧౯౮

క॥ తన వంశంబునఁ బుట్టిన, జనకజ పెండిలిని నంత ♦ నంబునఁ గాంచం
దనయేందు చంద్రుఁడో యన, దనరెన్ దశరథుని గొడుకు ♦ ధవళిమ మీఱన్. ౧౧౯౯

ఆ॥ ఉన్న చోటనుండి ♦ రొదుగఁగ స్థలము లే, కునికిఁ జేసి గొప్ప♦యుదధిఁ బోలి
జనము చేరి నిలువఁజాలకు రాజ్యం బొక్క, పట్టణంబె యైన ♦ పగిది నొప్పె. ౧౧౯౧౦

తే॥ జనకరాజు కౌతుకమున ♦ సంపదలను, చల్లి సంతసించిన ప్రేమ ♦ జానకి యెడ
రామునెడ బీదలందును♦రాజులందు, రాముసందును సమముగా♦వ్యాప్తి నొందె.

౨౦. అలంకారపటలము. (౪౩)

చ॥ ప్రతిమలు ప్రాణముం గొనిన ♦ పాటిగఁ బ్రేవల రాణు భూప్ప నా
తత విభవేంద్రుఁడౌ దశర♦థ క్షితిపాలుఁడు సంతసించు నా
తతిని జసిష్ఠుఁ డారసి సు ♦ ధా మధురోక్తుల నిట్లు వల్కె సీ
సుత నిఁకిఁ బిల్వనంపుము య ♦ శోనయశౌర్యధనాఢ్య! మైథిలా! ౧౧౨౭

క॥ అనపుడుఁ బ్రియ మానందము, తొనఁకఁగ జనకుండు చెలుల ♦ తోఁ బృథ్వీజుం
గొని తెండన వారలు వడి, జని దాదుల కత్తెఱంగు ♦ జానుగఁ దెలుపన్. ౧౧౨౮

ఉ॥ ఆరుచు చెప్ప లక్ష్ములకు ♦ నందము గూర్ప నొనర్పఁబడ్డ యా
తీరున భూషణంబు లని ♦ తేటగు రూపముఁ గప్పనంచుఁ దా
నూరయలేక తీయఁదన ♦ మంబుధివొన్కకుఁ గూర్చు కైవడిన్
సారుకు సారు గూర్చిరి; వ ♦ సుంధర యజ్ఞత గొన్నదే కదా! ౧౧౨౯

తే॥ రామచంద్రుని మైనన్నె ♦ రామ యెడఁద, నెరసి తీఁగలువాఁకై పై ♦విరిసె ననఁగ
నొప్పు కప్పుఁ గొప్పుఁ బూవు♦లొందఁ జెరిసి, రంబుదంబున మందురా♦యందమంద.

తే॥ చుక్క లెల్లను తొగఁజేసిఁ ♦ జుట్టినట్లు, నెత్తి నిండఁ బాపటబొట్టు♦నెత్తి కట్టి
యబ్బుఁ డనుక్రేపుఁగన్నమ♦బ్బనెడిపశువు, చూచునాల్క–నాఁగఁ దురాయి♦సనదరించి

మ॥ హర కోదండ మెఱుంగినుం డదియుఁ బే ♦ రాగ్రేసరుం డౌనె? ము
న్నిరవై ప్రాణసులుక్ దపిపు వలచే ♦ నుట్టూట లూరించి నా
తరుణీత్వంబు గ్రహించువాఁడని యెడం ♦ దం జింతఁ గానించు సుం
దరికిం దాల్చిరి యూఁగుసట్టి మది చం ♦ దం బందు తాటంకముల్. ౧౧౩౦

మ॥ బలజాతాశ్రుల కెల్ల ధవ్యమగు ల ♦ జ్జం గల్గు కంబంబులం
దిలకంబై తగు సీమె కంఠమునకున్ ♦ దివ్య ప్రభా భూష
గిలవే? మాపతి దాల్చు శంఖమె యిటం ♦ గల్యాణ రూ[redacted]బుతో
నలరెన్నాఁ జను కంఠమం దిడి రమూ ♦ ల్యంబైన హారావళుల్

ఉ॥ పన్నుగ మింటి రిక్కలను ♦ ప్రావగఁ గూర్చిన కోవ యందమా?
నెన్నెల తేనిఁ జీల్చి తఱి ♦ వెట్టి కుదిర్చిన మాల యందమా?
చెన్నగు లజ్జతో నెసఁగు ♦ చిర్నవ్వు వెన్నెల పర్వె నందమా?
యెన్నఁగఁ దారహారము న ♦ యించిన ఫాందిక నేమనందుమో? ౧౧౩౨

ఉ॥ చిన్ని పదంబులక్ మఱుఁగు ♦ చేరిన తమ్మికి రాగ మిచ్చు నా
యన్నులమిన్న మేనఁగల ♦ యందము చందము సారు మీఱి పే
రెన్నికఁ గన్న చన్నుల ప ♦ యింద్రగు హారము దాల్చినంతనే
మున్ను వళక్షమై పరఁగు ♦ ముత్తెము లెట్టన యయ్యె నయ్యెడన్. ౧౧౩౫

తే॥ అంగదంబులు దాల్చిన ♦ హస్తములకు, తొప్పలల్లార్ప మిఱుమిట్లు♦ గప్పు పద్మ
రాగములు ముత్తెములు గూర్పఁ♦గ్రాలుపట్టి, వెదురు గల్గిన సమత నొ♦ప్పి కొనవచ్చు

ఉ॥ రాగపుఁ గేలు దమ్మి రఘు ♦ రాము భుజంబులఁ దాక నోచి త
ద్రాగము నొందఁ బాత్రమయి ♦ రాత్రులలో ముకుళింపవంచు బా
గోగుల నెంచి చంద్రముఖు ♦ లొందగ మానికములో ఖచించుటన్
జేగుఱు మీఱు గాజులను ♦ చెల్వొగఁ దాల్చిరి సీత కంతటన్ ౧౧౩౬

చ॥ నెలఁత కుచద్వయం బనెడి ♦ నీలమణుల్ గల కుందనంపుఁ గుం
డల పయిఁ బుష్పవల్లి రతి ♦ నాయకు చాపము నేణనాభి సం
కలితముగా లిఖించి కడఁ ♦ కం బరమార్థముఁబోలె శంకచే
గలదని లేదనం దగిన ♦ కైనును నొవ్వఁగఁ జేసి రెల్లరున్. ౧౧౩౭

తే॥ రంగు లీనెడు పట్టు వ♦స్త్రంబు గట్టి, రత్న భూషల్లరుల్ గల మొల♦క్రాసు చుట్టి
వివిధ కాంతు లొడలి నుండి♦వీచుచుండ, చెలులె ల్భమియించి నిలిచి రీ♦క్షింపలేక.

తే॥ లక్కము లేక యే రాగ♦లహరి వీచు, పదములు శ్లేషములకం బు ♦ మృదువులగును
వాని యందిడునందెలు♦వరునమ్రొయ్యు,మృదువులే మృదువులె మఱి♦మృదువులె యని

చ॥ సారిది నిషంబు మధ్యముఁగ ♦ జుట్టు సుధం గొని కర్ణ మూలముల్
చొరసియు వంచకత్వమును ♦ బొంగతికంబును లేక గోముగా
జెరఁగిన కన్నుదోయి నలి ♦ వేణులు నించిన యంజనంబొ? శ్రీ
వరుఁ డగు రాము మేని నును ♦ వన్నెయొ కాంచఁగలేము గల్లనన్. ౧౧౩౮

సీ॥ అందమై విరిసిన ♦ చెందమ్మిలోన నిం, పీవరద్వయ ముప్ప ♦ తిల్లునేని
వానిపైఁ [illegible]న్నెల ♦ వంక నిల్చునయేని, తన్మధ్యమునఁ జుక్క ♦ తనరునేని
యన యమ[illegible]ని వచి ♦ యింపంగఁజెన్నారి, త్రిభువన కన్యకా ♦ తిలకమైన
జనక కన్య నుదుట ♦ జానైన కస్తూరి, తిలకంబు దిద్దిరా ♦ తెఱవ లంత

తే॥ వివిధ మధు పాళి మునరిన♦ వివిధ వర్ణ,కుసుము నిచయంబు మాలికల్♦గూర్చియుంచి
తుతిమి చెరివిరి మె త్తిని ♦ మురువుగాఁగఁ, బొన్న పుప్పొడిఁ బోలిన ♦ పొన్ను ధూళి.

తే॥ నేతి దీపంబు చుట్టి ప ♦ న్నీరు పువ్వులు, చల్లి కుల దేవతల మ్రొక్కి ♦ తెల్ల యావ
పాడి నోపట నుంచి మూరతి ♦ బడిసి వై చి, రక్ష కట్టిరి సీతకు♦రాజ ముఖులు. ౧౧౩౯

తే॥ చిల్క-లకుఁ బల్కు-లను నేర్పు ♦ సీత చెలువ, మఱులవలె, నాని చెలువలే♦వలపుగొనిరి
ఏమి చెప్పుదు నావింత ♦ యెంచి చూడ, యువతులకు యువకుల కుల్ల♦మొండె కాదె?

చ॥ చెలువలు జానకీ రమణి ♦ చెల్వును పున్నమ చంద్రునట్లు క
న్నులఁ గని సాక్షి- సోలిరి; జ ♦ నుల్ పరికింపఁగ వాంఛ నీయమై
పొలఁతుల కొక్కొ-కంగమె ప్ర ♦ పూర్ణ మనోహర రీతి నొప్ప నా
చెలువములెల్ల నొక్క-యెడఁ ♦ జేరఁగఁ గాంచి భరింప శక్యమే?

ఉ॥ సంకు ధరించియుఁ గమల ♦ సద్మము నొందియు నెల్లవారి హృ
త్పంకజమందు చిత్రగతిఁ ♦ బర్వి తలంచిన యెల్ల చోటులం
బొంకముగాఁగఁ గానఁబడి ♦ పూరుష వర్యుని రాముఁ బోలె నా
సాంకవగంధి సీత యిఁకఁ ♦ జక్కఁగ వర్ణన చేయు కెట్లగున్? ౧౧౬౬

చ॥ పరవిన మేఖలల్ పసిఁడి ♦ పాప పటంబు మొగంపు టండియల్
కరములఁ గంకణంబులు ర ♦ కంబుగ మోఁగఁగఁ గీరవాణు ల
ప్సరసలఁ బోలు సుందరులు ♦ సారసగంధులు పెక్కు-మంది ని
ర్భర కుతుకంబు తో జనక ♦ రాజ కుమారిని గొల్చి చుట్టి రా. ౧౧౬౭

తే॥ గుజ్జులును గూనివారు స ♦ ఖులును బలయ, మణుల మేల్కట్టునీడ నా♦మగువమిన్న
చుక్క-లందునఁ జందురు ♦ సొంపు దాల్చి, నవయకుండు జోతిం బోలె ♦ నడవసాఁగె.

తే॥ తన్ను గన్న భూదేవి యా ♦ తన్వి మృదుల, పాదములు నొచ్చునని నేలఁ ♦ బఱచినట్టి
ననలు నా నొప్పు తన మేటి ♦ నగల డాలు, ముందు పరవఁగ సీత జా ♦ నొంద నడచె.

తే॥ వినుతి కెక్కిన తనయాన ♦ ముసుకు నోడి, పడుచు లేచుచుఁ జను తెలి ♦ పఱుల వలె
నిరు గెలంకుల నెల్ల చా ♦మరము లొలయ, బర్హ కాంతితోఁ జను బ్హర్హి ♦భాతి నడచె

తే॥ ఎల్ల లోకంబులందలి ♦ యిగురుఁ బోండ్ల, కంటి పాపమై యొప్పు నీ ♦ కన్య హవుసు
చూడ రామ వంశౌద్యుండు ♦ సూర్యుఁడె దిగె,నాఁగఁ జనుదితానము నీడ♦నడచివచ్చె

తే॥ మణి కలాపంబు చుట్టును ♦ మలసి వెలుఁగ, నడుము దేహ కాంతి మిగుల♦నొరుచూప
మండలాకృతి వెలయుంగఁ ♦ గుండలములు, కొను చలియింప నడచె న ♦ క్క-లికి మిన్న

తే॥ విరుల తావియు బంగారు ♦ మెఱుపు కాంతి, చందనపుఁ జల్లఁదనమును♦పొందియంచ
లచ్చరలు సుధ సిగ్గిల ♦ నవని పతులు, వఱలు రత్న ఖచిత మండ ♦ పమునఁ జొచ్చె.

తే॥ కల్పనాకర్త లేని యా ♦ గమ మనంగఁ, దగిన వలుఁద పాలిండ్లొప్పు ♦ మగువఁ గాంచి
స్త్రీలు పురుషు లెల్లరు వట్టి ♦ చిత్రములను, పోలి రాప్తక యూహ్యక ♦ తూల ప్రోక

తే॥ ఆమెయో? కాదొ? యని శంక ♦ నందుచున్న, ఇనకులేశ నందను డామె♦నెదుటఁగాంచె
వినము పుట్ట నిర్వేదించి♦వెనుక నమృత,ముద్ధ విల్ల హర్షిలు పురు♦హూతు రీతి ౧౧౬౩

తే॥ ముదురు చవి నుధఁ బెరిఁగిన ♦ పుణ్యఫలమె, నాఁగఁ దగిన బింబాధర ♦ నా యెడంద
యుందకాక వెల్పలను పెం ♦ పొంద నున్న, యదియొ! యని తలపోసె నీ♦లాబ్జ తనుఁడు

తే॥ ఎలమి మా చేయు గురు తపః ♦ ఫలము వలన,మహిని రాముఁడై పుట్టెను♦మాధవుండు
అతని ప్రేముడి పత్నియూ ♦ నజ్జ నిలయ, సీత యని వసిష్ఠుఁడు సంత♦ సించె మదిని.

తే॥ కోసలేశుండు జానకి ♦కొమరు గాంచి, యేడు దీవుల నేలిన ♦ వాఁడ నైన
నేఁడు తత్ఫల రూపంబు ♦ నియతితోడ, దైవ మొసఁగెనం చమిత మో♦దంబునొందె

ఉ॥ నైవళవీణఁ బోలు బలు ♦ నాణెపుఁ బల్కులు గల్గు సీత యూ
ర్మిలోవను పోవఁగా దశర ♦ థుఁడు మహర్షులు తక్కఁ దక్కు వా
రా వనితామణిం గనిన ♦ యంతన మొక్కిరి వారి డెందముల్
దైవము యంచు నెంచెఁ;దను ♦ ధర్మ మెడందకు లోకువే కదా! ౧౧౩

చ॥ విసిని నరోజముఖ్ విడిచి ♦ వేడ్క విదేహ గృహంబుచేరు నా
వసుమతి పుత్రి మానులకు ♦ భక్తిని వందన మాచరించి పెం
పెనఁగఁగఁ గోసలేంద్రునకు ♦ నిచ్చను మొక్కి యసంతరంబు సం
తసమున బాష్పముల్ వదలు ♦ తండ్రికడ్ వసియించె గద్దియ్ ౧౧౪

తే॥ ఈమె లక్ష్మియే యగు నిజ ♦ మితఁడు గిరిశు, వర శరాసన మననేల?వలయునేని
యేమ కొండల విఱువంగ ♦ లేఁడె యనుచు, నిరుసు వంటి వసిష్ఠ ము ♦ సీంద్రుఁడెంచె

ఉ॥ వేడుక వింటి నెక్కిడుట ♦ విర్చుట చెప్పఁగ నాలకించియ్
బోడిమి యండె సందియము ♦ పొందిన సుందరి శంక వీడి లో
వీడని రూపమ్ గనుచు ♦ వెల్పలి రూపము కంకణంబులన్
వాడుకచేఁ గుదిర్చెడు నె ♦ పంబునఁ గాంచెఁ గటాక్షవీక్షలన్. ౧౧౫

తే॥ లీలఁ గ్రేగంటి చూపుల♦డాలు వోయి♦బ్రౌఢి రాముఁడ్ జలధి జీ♦వనముగొనియె
దక్కు-సుధ పూర్తిగఁదానె♦త్రావినట్టు,లొడలుపొంగారె మెల్లన♦నూర్పువెడలె.౧౧౫౩

చ॥ తన మది నున్న వంచకుఁడె ♦ తథ్యము చాపముఁ ద్రుంచె నంచు నా
జనకజ లోని దుఃఖమును ♦ చయ్యన వీడెను జన్మదుఃఖ కా
రణ మగు మాయఁ దోలి తగు ♦ జ్ఞానముచేఁ దనలోనఁ దన్నుగాం
చిన జని ముక్తినొందు క్రియఁ ♦ జెందె నొకానొక ముక్తి నామెయిన్

తే॥ విమలకీర్తియూ దశరథ ♦ విభుఁడు వేద, విదుని కౌశికుఁ గాంచి యో ♦ వినుతచరిత
జానకీ రాములకుఁ బెండ్లి♦జరుగఁదగిన, శుభ ముహూర్త మడెప్పుడో ♦చూడుఁడనఁగ

సీ॥ వాణుగల్ మిడియుచుఁ ♦ బాఱఁగ్రుమ్మటచేత, శిఖరి మత్స్యంబులు ♦ చేరి దుముక
నేనుతుల మెదడును ♦ పృష్ఠముల్ వ్రీలంగ, కొఱమీలు పాళలు ♦విరియ దుముకు

చుండు సుక్షేత్రముల్ ♦ దండిగా, గలిగిన, కోసల జననాథ! కొఱంతలేని
శుభ ముహూర్తము రేపె ♦ సాంపారు నని గాధి, తనయుండు పల్కఁగాఁ ♦ దగు నటంచు

తే॥ జ్ఞేఁడు లెల్లరు మ్రొక్కఁగాఁ ♦ వీడుకొలిపి, భూరి వాద్య ధ్వనులు భువి ♦ బోరు కొలుప
మునులకుఁ మ్రొక్కి వారల ♦ యనుమతిఁ గొని, దశరథుఁడు లేచి విడిదికిఁ ♦ దరలెనంత

ఆ॥ అంచయూన సీత ♦ యరుదుగా నెడఁబాయ, హేమ సౌధమునకు ♦ రాముఁడరిగె
విభులు మునులు వారి ♦ విడుములఁ గేగిరి, మేరువున మఱింగె ♦ సూరుఁ డంత (౧౧౪౭

౨౧. కల్యాణపటలము. (౧౦౪)

క॥ స్థిర యశుఁడు మిథిల నాయకుఁ, డరు దారఁగ నుపచరింప ♦ సౌబాల ధరా
వర మొడలితోడ నిర్జర, పురిఁ జేరిన భాతి మోద ♦ ముం బొందె నటన్ (౧౧౪౮

సీ త త హ త హ .

క॥ భరియింపరానివెఱవున, విరివిగ దగ గొన్నవారు ♦ వెదకి జలేఁ
కరము గని త్రోవ లేమిఁ, సురుఁగు దశం బొందె సీత ♦ నుడివడు మదితోఁ (౧౧౪౯

క॥ కొలమిఁ జాతిరీ! యబ, లల వంచన నేఁచు వారి ♦ లం గలరొక్కో !
తెలవాఱఁ బ్రియుఁడు రాఁడో!, తెలవాఱుము దుఃఖ జలధిఁ ♦ దేర్చుము నన్నున్.

క॥ మునితోడఁ గూడి చను రా, మునితోడంబోయి మరలఁ ♦ బొడగానవ యీ
తనితో వత్తువె? మనమా!, మనుతోడుఁ వదలియుంట ♦ మరియాదయొకో. (౧౧౫౧

క॥ తాడిపయి చక్రవాకీ!, యేడు సముద్రములఁ బోలు ♦ నీరాతిరి నా
కీడునఁ జనదే? యూఱడిఁ, గూడుదువే యొంటిఁ బఱిచి ♦ కొఱమాలి యయో! (౧౧౫౨

క॥ వాఁడిమి కొడిమల పోఁడిమి, వేఁడిమితో నగ్గలించు ♦ వెన్నెల! దొనఁగే
నాఁడు గన కాఁ తిచే నా, నాఁడుం గృశియించు వారి ♦ నలఁచుట తగవే? (౧౧౫౩

క॥ తావికిఁ జల్లఁదనమునకుఁ, దావలమగు మలయ గుహాను ♦ తారు పయిర యీ
మూవన్నె మెకమ! యెరకై, వే వచ్చితె? కోఁ తలనెడి ♦ వెన్నెల విరియఁ (౧౧౫౪

క॥ తెరువునఁ దిరుగుచు నొకరుఁడు, నెరవిన పెను కాల మేఘ ♦ నిభ దేహుఁడు నఁ
బఱిచె నిసి పగలు వీడక, వర వంశ్యులు కన్నెల కడ ♦ వఱలుట తగవే? (౧౧౫౫

క॥ ఎడ నమ్మఁదగని పనులఁ, దుడుకఁడు నిర్దయుఁడు వాని ♦ దోర్యుగళంబుఁ
దడవఁ జనఁ దగదు; నల్లని, కడలి యపారంబు; రాత్రి ♦ కడచను నొక్కొ? (౧౧౫౬

తే॥ పాటులా తగ్గుటయె లేదు ♦ పగలు రాదు, కూరుకా లేదు నిసి వోదు ♦ కోర్కి విడదు
నుల్ల మునఁ నొవ్వివదలదు ♦ నునుఱుచనదు, నిట్లు కుందుట విధియే మొ ♦ యెఱుఁగరాదు.

తే॥ అమలజలధి! నీవును కంక♦ణములు జాఱఁ, బడుచు లేచుచుఁ గార్శ్యంబు♦వడసియెల్ల
వేళలందు నిద్దుర లేక ♦ వేగుచుందు, కన్యవో నీవు? మరునిచేఁ♦గలఁగినావొ?౧౧౩౫

రాముని యుత్కంఠ.

క॥ అని యీ విధమగు పలవర, మున నోగులుచు సొమ్మసిలుచు ♦ ముగుద యటుండఁ
ఘన నిభుఁడగు రాముఁడు తన, మనమునఁ దలపోసె నిట్లు ♦ మల్లడి గొనుచున్.

తే॥ మున్నె కాంచి వీడక రెండు ♦కన్నులనెడి,వ్రాత కలములు నామదిఁ♦వ్రాసె;మరలఁ
గనియు సుమమాంబునిధి దరి♦గానలై తి,మించుఁగనువారుమఱియొండు♦గాంచుటెట్లు?

తే॥ జానకీ ముఖమే యైన♦చలువ జేఁడ!, కామ బీజంబుఁ బండించు♦కలువ జేఁడ!
యేమి యీకార్య పద్ధతి?♦యింత యెఱుఁగ, వేల?నాయెడ బంధువై ♦యెనఁగరాదొ?

తే॥ ప్రాణముల వెలువడ నీడ్చు♦రామ కనుల,కరణి నిరులును పరవెను♦కొఱతవడక
విభుఁడు రణభూమి మరణింప♦విఱిగి పాఱు, వీరవరుని యపఖ్యాతి♦విధము దోపఁ.

చ॥ వన హరిణంబుఁ బోలు వర ♦ వర్ణినితోఁ జను మానసంబ! పో
యిన యదె పోక యంచుఁజని ♦ యెంచవడేనొకొ? చారిదవ్వొ? మ
న్నన గల చోట నిల్చుటలు ♦ న్యాయమె కాని యనాదరంబు గాం
చిన యెడ నిల్చు శిల్లిదము ♦ చెల్లునె సన్నుట విస్మరించుటల్. ౧౧౬౩

ఉ॥ కన్నులనుండి నిష్పుకలు ♦ గ్రక్కు భుజంగము కోఱల విషం
బెన్నఁగ నుంట నిక్క మది ♦ యెల్లెడఁ దెల్లమ మున్నె యిట్లొ నా
కన్నుల చూపులందు నెన ♦ కంబుగ మానసమందుఁ బర్వ నట్
బన్నుగ నేఁచుచుండునది ♦ భామిని కన్నుల చూపులోనిదే. ౧౧౬౪

శా॥ లీలోద్యానములుఁ బ్రకల్పిత గిరుల్ ♦ క్రీడా విరామ స్థలుల్
కేళాకూళులు చంద్రశాలలును లె ♦ క్కింపంగఁ బెంపారి హే
లా లోలాక్షి చరింప నుండినను వా ♦ ల్లభ్యంబుతో నామదిఁ
వాలాయంబు వసించుచున్నది మఱే ♦ వస్త్వంబు నిచ్చింపదుఁ. ౧౧౬౫

తే॥ రాముఁ డిట్టు లుల్లమున వి♦రాళిఁ గొనుచు, నుండ సీతా వివాహమ♦హోత్సవంబు
రేపె నగరమెల్ల నలంక♦రింపుఁ డనుచు,భేరి భేరీ రవములఁ జాటింపఁ బడియె. ౧౧౬౬

పురాలంకరణము.

ఆ॥ ఘోషణంబు వినుచు ♦ గుములయి పెద్దలు, పిన్నవారు స్త్రీలు ♦ వేగిరపడి
పరుగువాఱువారు♦పనిచేయువారునై, యపుడు పురము కడలి♦ననుకరించె. ౧౧౬౭

అ॥ రామవిభుఁడు జనక ♦ రాజపుత్రిని పెండ్లి, యాడు టెఱఁగి చూడ ♦ నరుగుదెంచె
ననఁగ నిరుల తెరను♦మొనసి గెంటుచు నిలుం, డేకచక్ర రథము♦ నెక్కి వచ్చె.౧౧౬౮

సీ॥ తోరణస్తంభముల్ ♦ తోరనాటువారును, వానికిఁ గైసేయఁ ♦ బూనువారు
మంగళపూర్ణకుంభంబు లెల్లెడ నిల్పి, వలువలు నవరించి ♦ యలరువారు
మందిరాంగణములఁ ♦ జందనాదులు చల్లి, కవచముల్ కైసేయఁ ♦ దివురువారు
విప్రదీనానాథవితతికిఁ బెట్టంగఁ, జెలఁగుచు వంటలు ♦ సేయువారు

తే॥ముత్తెములభూషలనుదాల్చి-మురియువారు,మణులతొడవులధరియించి-మలయువారు
పైఁడిసొమ్ముల వహియించు-పడుచువారు, పూలచే నలంకారముల్ - పూనువారు.

సీ॥ చందనంబు నగురు-గంధంబు పీథులఁ, జల్లుచు నందంద - జరుగువారు
విరులఁ జల్లుచు వేడ్కఁ-దిరిగెడువారును, సామ్రాణి పొగవేయ - సాగువారు
ముత్యాల జాలరుల్ - ముంగిళ్లఁ గట్టువా, రనఁటి మ్రాఁకులఁ గట్ట - నలరువారు
వివిధ వాద్యంబులు♦వినఁగ మూఁగెడువారు, మణిదీపములఁ గాంచ♦మలయువారు

తే॥ తిన్నియల రత్నపాలికల్ ♦దిద్దువారు, రిక్కలట్లు పండిట మణుల్ ♦ చెక్కువారు
మించుఁ బోలు దీపంబుల ♦ నుంచువారు, దీపములకుఁ గైసేయంగఁ ♦ దివురువారు.

ఆ॥ వజ్రమణులు వెలుఁగు ♦ పచ్చల మేడలఁ, డెక్కలమును వెలయఁ ♦ జెక్కువారు
బండ్లపైన విరుల♦పల్లవంబులు పండ్లు, నిండఁ గొంచుఁ దెచ్చి♦నింపువారు ౧౧౭౧

సీ॥ కలపంబులను మేన♦నలఁదుకొనెడువారు, విలువయౌ వలువల ♦ వెదకువారు
తుఱుములందు విరులు ♦ తుఱుముకొనెడివారు, తిలకముల్ నొసళుల ♦ దిద్దువారు
మాలికల్ మెడలందు ♦ తాలుచువారలు, నధరంబులకుఁ గావి ♦ యద్దువారు
కనులకు సాగసుగాఁ ♦ గాటుక యిడువారు, లత్తుక పదముల ♦ కత్తువారు

తే॥ కుండలము లెండ గాయఁగా♦గొఱవ యాట,లాడువారును కైసేయు♦నపుడుఁ బ్రణయ
కోపముం గొను వేళలఁ♦గొదరి విడుచు, వానిఁ గొని వీథులం బొఱ ♦ వైచువారు.

తే॥ ఏనుఁగులకుఁ గైసేయంగ ♦ నెలయువారు, తేజులకు బాగు సేయంగఁ ♦ దివురువారు
స్యందనంబుల కందంబు♦ నలుపువారు, బిరుద చిహ్నంబులం దాల్చి♦తిరుగువారు.

తే॥ వైభవంబులతో నృపుల్ ♦ వఱలువారు, వేద ఘోషల విప్రులు ♦ వెలయువారు
వైణికుల గాన సుధఁ గ్రోల♦శ్రేణులైన, వారు వెల వెలందుల యాట♦ గోరువారు.

తే॥ రాజ మకుట ఖచిత రత్న ♦ రాజి లొరసి, కంఠ తారహారంబులు ♦ గదిసి రాలు
మణుల పొంధూళి యచ్చటి ♦ మండపముల, నగరి వాకిటఁ గుప్పలై ♦నెగడుచుండె.

ఆ॥ అరిగ లెండగాయ ♦ నసులు వెన్నెల గాయ, ద్విరదములను పోలి ♦ తిరుగువారు
చెలులు నటన లభ్య♦సించువా ర్చిఱునవ్వు, చేత జీవములను♦చిద్రుచువారు. ౧౧౭౬

తే॥ అమిత కాంతుల నగపడు♦నవియుఁగానఁ, బడక ప్రతిఫలించుటఁజేసి ♦ పుడమిజనులు
నమరులుంగూడసురపురి♦యదిరెయిదిరెయి, యనుచు భ్రమగొనిదిక్కు-ల♦నరయువారు

ఉ॥ తేరులమీఁద బండ్లపయిఁ ♦ దేజులపై మణి దీప్తి లొప్పు నం
బారుల లోనఁ గాల్నడను ♦ బల్లకులందు జనంబు లెక్కఁకున్
మీఁజి సరోజనేత్రలు స ♦ మృద్ధ సుధాధరలున్ సుమధ్యలున్
సారవచోవిలాసినులు ♦ సామజ యానలు చేరి రొక్కెడన్. ౧౧౭౮

తే॥ తారహారముల్ ధరియించు♦వారు రత్న, హారముల్ విచ్చి విసరెడు♦ వారు పూలు
పెక్కు వగల జడలఁ గ్రుచ్చి ♦ పెక్కువగల, చీరలం గట్టు వారలు♦నై రి స్త్రీలు.

తే॥ మిథిల నిండిన సంపద♦మేదినిపయి, నొక్కచోఁ గాంచఁగా నిట్టు♦లొప్పు టరిది
పాకశాసను పట్టాభి♦షేక వేళ, నమరపురిఁ బోలె నొప్పారె ♦ నప్పురంబు. ౧౧౮౦

దశరథాదుల వివాహ మండపము చేరుట.

తే॥ ఎల్ల యెఱుఁగంగ నరుదయి ♦ హిమగిరివలె, నున్నతంబయి మైథిలి ♦ యుద్వహమున
కెల్ల సామగ్రి నిండిన♦ హేమ రత్న, రచిత మండపంబును దశ♦రథుఁడు చేరె. ౧౧౮౧

తే॥ నిండి తెల్లని గొడుగు వె♦న్నెలలు గాసె, నించు మించు నగల రాసు♦లెండ గాసెఁ
దేంట్ల గములు గీతమ్ములు♦తివిరి పాడెఁ, దురగ ఖురధూళి యెగసి యం♦బరము గప్పె

తే॥ నీరదముఁబోలె మంగళ♦భేరు లులిసె, శంఖములు మ్రోసెఁ గాహళ♦నమితి మొరసెఁ
బ్రౌఁజదువుల ఘోషణములు♦రాతివేళఁ, గొఱలుచుండు పారావార♦ఘోషమిాఱె

తే॥ కరి తురగ రథ నికరముల్ ♦ వరుసదీరి, నడచుచుండఁగ సామంతు ♦ లెడములేక
నిరతముం గొల్చువారలు♦నియతి నరుగ, నింద్రుసేవించు వేల్పుల ♦ యెనక మెనసె.

తే॥ అట్లు చేరవచ్చిన కోన ♦ లాధిపుండు, రత్నమయ హేమ పీఠి♦పై ♦రమణ నొప్పె
మునులు నృపులు గూర్చుండిరి♦జనకుఁ డపుడు, బంధు వర్గంబుతో మంట♦పంబుచేరె.

క॥ నృపులును మునివరులును వే, లుపులు జనులు హంసయాన ♦ లును నెఱయంగా
నపుడా పెండిలికూటము, విపులంబగు మేరుశై ల♦విధమున నొప్పెన్. ౧౧౮౬

తే॥ మేఘములుగ్రహ తారకల్ ♦ మెఱుఁగులుఱుము, లొకటమండలయుగళంబు♦నొప్పుమిగిలి
బమ్మచేసిన యండగో ♦ ళమ్ము నెనసె, మయవినిర్మిత తస్మణి♦ మండపమ్ము. ౧౧౮౭

క॥ మునులును నృపులును విబుధులు, జనములు నడఁగంగ నచటి ♦ సభ బ్రహ్మాండం
బును లోఁగొని యడఁచిన వి, ష్ణుని సల్లని కడుపువోలె♦జూడఁగ నొప్పెన్.౧౧౮౮

క॥ జగములె వేరేఁపఁగ నిం, బుగఁ జేరె జనంబు లనఁగఁ ♦ బొగడఁగ నగునే?
జగములు వేఁడుటవలన భు, జగ శయనము వీడు నతని ♦ చరితము వినుఁడీ.

రాముఁ డలంకరించు కొనుట.

తే॥ నప్తసాగరములనుండి ♦ నప్తనదుల, నుండి తెచ్చిన నీట శా ♦ స్త్రోక్త విధిని
మంగళ స్నాన మొనరించి ♦ మహిత రీతిఁ, బీత చీన వస్త్రము రామ♦విభుఁడు తాలె

తే॥ అజుఁడు మొదలుగఁ దృణముప♦ర్యంతమెల్ల,జీవులు దవులుపెన్మాయఁ♦జిల్చియవల
మరలిరాకుండుపరమమ్ము♦దోరయఁజేయు,తనదుతి కునామమునుదుటఁ♦దానుఁదాల్చె

క॥ యతివరులకు నాకర్ణా, యతనేత్రల నొసఁగి పెండ్లి ♦ యమరిచి తపముల్
స్తుతమతిఁ జేసిన యినకుల, పతులు గొలుచు మొదటి వెలుఁగు ♦ భక్తిక్రమొక్కెన్

క॥ పొనుఁగువడు తపము ధర్మము, పున రుద్ధరణమ్ము నేయఁ ♦ బూడమిన కరుణా
తనుఁడు తన మేన జలదము, నెనసిన వెన్నెలనఁ కలప ♦ మింపుగ నలఁదెఁ. ౧౧౯3

తే॥ కడలి మంగళ కర పూర్ణ ♦ కళలు గలుగు, తొగలతెనిఁ బూచిన దనఁ ♦ దగిన పగిది
సిగను క్రొవ్విరుల్ చుట్టి ప ♦ సిండి నరులు, ఫూలమాలిక లెసకంబు ♦ పొనఁగఁ బెట్టె

క॥ రేయిం బగటం బడు మరు, దాయము గని యిందుఁ డినుఁడు ♦దాత్యము గొని యా
తోయలి తోయము చెవులం, బోయి తెలుపు చెలువ నెనయు ♦ పోఁగులఁ దాల్చెన్

తే॥ శ్రీగళుఁడు పెనుజడయందు♦చిన్న చంద్ర, కలనుధరియించె నదియేటి♦కార్యమనుచు
పూర్ణ దివ్యకాంతినమితి♦పొలుపు మిగుల, దిద్దె నన వీరపట్టంబు♦తిలకమూనె.౧౧౯౬

తే॥ చక్రమును వెను దవిలిన ♦ శంఖ మునఁగఁ, దగిన కంఠమునందు ము ♦ క్యాల సరులు
సీత మందహాస రుచులు ♦ చేరి మదిని, వెలికి నుబికిన వన నొప్పి ♦ వెలయుచుండె.

తే॥ వజ్రములు మచ్చ లట్టులు ♦ వఱలుచుండ, పద్మరాగ దీ ప్తులు వహ్నా ♦ వలె వెలుంగ
నంగదంబులు మును మంద ♦ రాద్రిఁ జుట్టి, నట్టి కవ్వపుఁ దరిత్రాటి ♦ ననుకరించె.

తే॥ ఆణి ముత్యాల ముప్పేట ♦ హారమొప్పె, జగము రక్షించు దీర్ఘ భు♦ జముల నడుమ
పుజ్జగంబుల కితఁ డాది ♦ మూర్తి యనుట, కొప్పినట్టి యభిజ్ఞాన♦ముంచురీతి.౧౧౯౯

తే॥ వచ్చి వేఁడిన వారికి ♦ నిచ్చుకొఱకు, గల్పకంబు కాంచన రత్న ♦ కంకణములఁ
బూవుఁ గొమ్మల నుంచిన ♦ పొందు దోఁచి, దర్శనీయములై న హా ♦ స్తములు వెలిఁగె

ఆ॥ కనుల నిలయ లచ్చి ♦ కాణాచి యగు నురోఁ, తరమునందు మెఱయు♦సరులచయము
మెఱుము లడర నొప్పు ♦ మేఘంబు నడుమను, దోఁచు నింద్ర ధనువు♦తోయమండె.

ఉ॥ చేరుటకుం దొలంగుటకుఁ ♦ జెల్లిన విజ్ఞుల తెల్వి పోల్కిఁ బై ఁ
జేరిన యుత్తరీయ మెదఁ ♦ జిందు దయాకృతి కంఠమందు సాం
పారిన తారహార నిభ ♦ మంది వెలార్చిన కాంతిఁ బోలి వి
స్తారముగాఁగ లక్ష్మికి వ ♦ శంబగు మొమ్మునఁ దోఁచెఁ బేరిమిఁ. ౧౧౯౯

తే॥ చెనయరాని ప్రభాకరు ♦ చెన్ను దాల్చి, యున్న మొమ్మున ముప్పేట ♦ జన్నిదంబు
త్రిదశులును దెల్పలేని మూ ♦ ర్తిత్రయంబు, రూపమిదియెఱుఁగుండని♦తోపనొప్పె.

ఉ॥ అక్కమ పక్కముఁ మిగుల ♦ నంగగు బంగరు రంగు లీనఁగా
నక్కటి రత్న బంధనము ♦ నందలి మేరువు ప్రజ్వలించె వే·
ఱొక్క జగంబు దాని కజుఁ ♦ డొక్కఁడు వెల్వడ నాభియందు న
మ్యక్కనకాంబుజంబు పొలు ♦ నందఁగఁ బూచిన దన్న సంచునఁ. ౧౨౦౪

ఆ॥ అలవి దెలుపఁ గాక ♦ యమిత గంభీరమా, నీల వారి రాశిఁ ♦ గేలు సాఁచి
పాల కడలి యలమి ♦ పట్టిన విధమునఁ, దెల్ల పట్టు వలువ ♦ తెలియఁ గప్పె. ౧౨౦౫

తే॥ ము తెముల నీలముల కాంతి ♦ మురువునూపఁ, బసిఁడికాసియలోఁగ త్తి ♦ పరఁగఁజెక్కి
ము తెనరముల గుత్తులు ♦ క త్తిప్రక్క, బాల భానుకాంతుల సీన ♦ వ్రేల విడిచె. ౧౨౦౬

తే॥ రత్న కాంతులు, కాంచు నే ♦ త్రముల కాంతి, నిండఁగ, ననూనశిల్పము ♦ నెరయుమకర
ముఖముగల దంతపుంబీడి ♦ మొనసిమెఱుపు, లలినిమెఱసిదిక్కు లయెల్లఁ ♦ గొలిచిచూపె

చ॥ పరవిన రూపముం గలిగి ♦ పద్మజు నండము గొల్చు టింక నె
ట్లురవగు సంచు నొక్కొకటి ♦ యుం దగ విష్ణుము గూర్చు పోలికఁ
బెరయుచు నేరు నారసి క ♦ నుంగొన శక్యము గాని శిల్పముం
బొరసిన వీరమద్దియలు ♦ పొందగు నందెలు కాళ్ల శోభిలెఁ. ౧౨౦౮

తే॥ వేయి మాణిక్యదీపముల్ ♦ వెలుఁగు భుజగ, రాజు సైజ్ఞను యోగని ♦ ద్రను సురాళి
వేడ వీడిన రాముఁ డి ♦ ర్విధము తన్నె, పోలు నొక యలంకారంబు ♦ పూనె నపుడు.

మ॥ అరవిందాసన ముఖ్య మూర్తులకు నా ♦ ద్యంబై మునీంద్రాళికిం
బరమ ప్రాపకమై జగజ్జనకమై ♦ భవ్యంబు సేవ్యంబునై
నిరతా నంద మయంబునై యెసఁగు నా ♦ నిత్యాత్మయే వచ్చి యీ
సర రూపంబుసలంకరించి కొన న ♦ న్నా! తెల్ప శక్యంబొకో? ౧౨౧౦

తే॥ అమిత గో భూ హిరణ్య దా ♦ నాదికములు, సజ్జనులకు బీదలకును ♦ సరసులకును
విరివిగా నొనరించుచు ♦ వేద ధనులు, వినుతి సేయ రాఘవుఁడు స్వం ♦ దనమునెక్కె.

తే॥ గుండు బంగరు టిరుసును ♦ దెండి చక్ర, ములును వజ్ర మయంబులై ♦ వెలయుసడిమి
భాగమును చుట్టు రత్నముల్ ♦ ప్రజ్వలింప, రాము రథము మా ర్తండుని ♦ రథముఁబోలె

తే॥ మంచి లక్షణములు నూఱ్ఱ్మ ♦ మతిని తెలియఁ, దగుజవంబు బలంబునం ♦ దము మెలంకు
వోలయఁబురుషార్థములఁబోలి ♦ వెలయుతురగ, ములుజగత్ప్రభు తేరికిఁ ♦ బూన్పఁబడియె

తే॥ నరుణు కైవడి నొగలపై ♦ భరతుఁ డెక్కి, మోద బాష్పాంబుమిశ్రిత ♦ ముఖముతోడ
కశను చేకొని రథ చోద ♦ కత్వ మూనె, నిరు దెసల నిల్చి కవలు చా ♦ మరలు వీవ.

చ॥ అమరిన పొందికంగలుగు ♦ నందముచే నటు లయ్యెనేమొ? శాం
త మనసుచేఁ దలంచుటను ♦ తప్పక యప్పను రొప్పె నేమొ? స

త్యము నెఱుఁగంగ లేము తగి ♦ నట్టుల యయ్యెడుఁగాక! యయ్యెడం
దమి గొని చూడ నెల్ల కు న ♦ దా యనిమేషత దాల్చిఁ రివ్ముగ్గఁ.

తే॥ జగములను హింస నేసి నా♦శంబు గనక, యున్న పొలసుదిండులపాటు♦లాబ్ధిడయ్యె
నేఁడె యని వేల్పు కూటంబు ♦ నిండు వేడ్క, నచ్చరలఁ గూడినటియించె♦నిచ్చకొలఁది

తే॥ పుర పురంధ్రులు విరులను ♦ గురిసినారు, పసిఁడి వలువలు రత్నముల్ ♦ విసరినారు
రాము చెలువంపు సుధఁ బ్రేమఁ ♦ ద్రావిరేమొ? వారి చేతకు వేఱేది ♦ కారణంబు?

ఆ॥ తమకుఁ గల వొసంగి ♦ తాల్చినవియు నిచ్చు, వారి తీరుగా ను ♦ దారుఁ గన్న
నారు లమిత మొసఁగి ♦ నార లందపు మేనఁ, గలుగు నామ్ము లూడ ♦ నిలిచినారు.

ఆ॥ నృపులు మద కరీంద్ర ♦ నిచయంబువలెఁ జుట్టి, నిలువ దశరథుండు ♦ నెలపుగొన్న
కూటమందు చేరెఁ ♦ గోదండపాణి మే, రువును చేరు నూర్య♦రూపు దోప.౧౩౯

చ॥ వరదుఁడు తేరినుండి దిగి ♦ ప్రక్కలలో నిరుగేలు ప్రేమమై
భరతుఁడు లక్ష్మణుండు దయి ♦ వాఁడగొనఁ గ సముద్ధర్షతా ముసీ
శ్వరులు కెఱంగి తండ్రి పద ♦ పంకజముల్ దల సోక మ్రొక్కి యం
దఱకును మేని యందము ను ♦ దారత విందులు సేయుచుండఁగన్. ౧౪౦

సీ॥ పై నొక్క ధనువును ♦ వాలుగలను క్రిందఁ, గలిగి పూర్ణేందు మం ♦ డలముఁ దాల్చు
నెట్టని సుమలత ♦ యింపైన స్తనకుట్మ, లములతోఁ దేరిపై ♦ నమరి తూర్పు
దెసఁ బుట్టినదివోలెఁ ♦ దేజరిల్లెడు సీత, తో ల్త సుధాంబుధిఁ ♦ దోఁచి మరల
ధరణి నవతరించి ♦ తరువాత నొకమల, యొద్దఁ బుట్టిన దన ♦ నొప్పఁ బొడ్లి

తే॥ మండపము చేర వేల్పులు ♦ మనువఁ గాంచి, మరల రాముని గని సుధా ♦ మథన వేళఁ
బొడమ లక్ష్మి వెన్నని మెఱఁ♦బూల మాల, వైచునాటికంటెను సొంపు♦వఱలె ననిరి

తే॥ జగతి జనములకంటె ని ♦ ర్జరులకంటె, నాగలోక వాసులకంటె ♦ నాణె మొదవి
వెలుఁగు జాలకి పొడిలి ♦ నిభవ మెల్ల, వాప్తికైనె వర్ణింప♦ వలను పడునే?౧౪౨

తే॥ ఇంద్రుఁ డింద్రాణితో మిటి ♦ కేఁ పదొంచె, భవుఁడు చనుదెంచెఁ దరిలి ♦ భవానితోడ
బ్రహ్మయే తెంచె బ్రాహ్మితోఁ ♦ బ్రమదమంది, జానకీ రాముల వివాహ♦సరణిఁ జూడ

క॥ వడుగులు వైదికులును పెను, కడలి కరణిఁ జుట్టి రాఁగఁ ♦ గార్యంబును ప్రా
వడువున నడప వసిష్ఠుఁడు, వసి నుపకరణములతోడ ♦ వచ్చె ముదమునన్. ౧౪౩

ఆ॥ తండులములు పఱపి ♦ దర్భల నుంచి స్థా, నమును శాస్త్రవిధుల ♦ నమరఁజేసి
పుష్పములను చల్లి ♦ పూజించి హోమాగ్ని, నిరవు గొల్పి కార్య♦మెల్ల జరపె. ౧౪౪

ఆ॥ పెండ్లి వేదియందు ♦ ప్రేమంపుఁ దోడగు, భూమిజాతతోడ ♦ రామ విభుఁడు
కూరుచుండ వారు♦లొండొరుండఁ గలిసిన, భోగ మోగములను♦ హాలియుండ్రి. ౧౪౫

తే॥ శ్రీవరుండు లక్ష్మితోఁ బోలెఁ ♦ జెలఁగి నీవు, సీతతోఁగూడి భువి చిరం ♦ జీవి వగుచు
సమ సుఖంబుల ననుభవిం ♦ పుమ యటంచు, జనకరాజు రామునిచేత ♦ జలము విడిచె

క॥ విప్రపారీరావములు వ, ర ప్రమదా విజయ గీత ♦ రవములు రాజేం
ద్రప్రవరవంద్యులగు వీబు, ధ ప్రకరశోశీన్సుతోడ ♦ దరములు మొరసెన్ ౧౭౨౮

తే॥ వేలుపులు కురియించిన ♦ పూలవాన, పుడమిసతులు చల్లిన పైఁడి ♦ పూలవాన
తక్కువారలు వీనరు ము ♦ త్యాలవాన, గలిసి యాభూమి గగనంబు ♦ కరణిఁదోచె౧౭౨౯

తే॥ రాముఁడప్పుడు శ్రద్ధ మం ♦ త్రము పఠించి, యగ్ని కాహుతిగాఁగ నా ♦ జ్యంబు విడిచి
జానకీ మృదు కిసల హ ♦ స్తంబు తనదు, దీర్ఘబాహువు చాఁచి మో ♦ దించి పట్టె.౧౭౩౦

తే॥ తిరి చూమకార్యము తీర్చు ♦ దీర్ఘ భుజుని, వెంట నగ్నిని వలగొను ♦ వేళ గోల
సీత యుట్టు పుట్టువునయందు ♦ జీవమును శ, రీర మనుగమించిన యట్టి ♦ క్రియను దోచె.

చ॥ మురువగు కంకణంబు క్రియ ♦ ముప్పురి రక్ష ధరించి యున్న య
గ్గిరి భుజుఁడుఁ విదేహ జన ♦ కీర్తిత కన్యయు హోమకార్యముల్
హరువుగఁ దీర్ప జానకి న ♦ యంబుగఁ ద్రొక్కుచు సన్నెకింటి సం
దిరవుగఁ బూజలం గొని ర ♦ హించు నరుంధతిఁ గాంచె మ్రొక్కుచున్.

తే॥ చేయఁదగువానిఁ బూ ర్తిగాఁ ♦ జేసి సంత, సంబు నొందిన మునులకుఁ ♦ జాఁగి తెలచి
దశరథుని పదంబులకు స ♦ ద్భక్తి మ్రొక్కి, సీతతోడ శ్రీరాముఁడు ♦ చేరె మేడ. ౧౭౩౫

తే॥ చింపములు మ్రోసె, భేరులు ♦ చెలఁగె వేద, గోష్ఠి వెలసెఁ బా స్త్రములు పొ ♦ క్కులు పఠింప
బుడియె వందిమాగధనుతి ♦ బలిసె సురల, కలకలంబులు మిన్నందెఁ ♦ గడలి పొంగె౧౭౩౬

తే॥ కన్నతల్లి ప్రేమముకం ♦ బుఁగడుఁ బ్రియమునఁ, దన్నుగాంచు కైకేయి పా ♦ దముల కెఱఁగి
జనని చరణంబుల శిరంబు ♦ చాఁచి మ్రొక్కి, నిమలమతి సుమిత్రకడను ♦ నితుఁడై సె

తే॥ మగుర పాద పద్మంబులు ♦ మూర్ధమునకు, భూషణంబులుగా సీత ♦ మ్రొక్కుసంత
వారిఁ గని వార లుబ్బి రీ ♦ వారిజాస్య, రామునకు మేటి తొడవుగాఁ ♦ గ్రాలు ననుచు

క॥ కోమలెనుఁగాఁగిలి గొనితమ, కోమరునకుం దగిన దార ♦ కువలయమున నీ
యమ దిక్కుఁ గలదె యనుచుం, దమ మనములు కనులు దనియఁ ♦ దడవిరి ప్రేమన్

క॥ అలవి యఁట నిష్కములు వలు, వలు దాసీజనము నగలు ♦ వర దేశంబుల్
వెలఁదుల దేవత యగు నీ, యలికేశిని పొందుఁగాక ♦ యని యిచ్చి రొగిన్ ౧౭౩౮

శా॥ నీలాంభోనిధిఁ బోలు నొక్క కరుణో - న్నిద్రాబ్ధి శా స్త్రాంబుధిన్
వేలం గాంచిన విజ్ఞ వాక్ర్కమమునన్ ♦ బ్రేమాంబుధిన్ గొంచు నా
శ్రీలక్ష్మిం గల పూర్వపుం గలశవా ♦ ర్ధిన్ శేషశయ్యాభమా
లీలా తల్ప గృహంబు చేరెఁ బెను బా ♦ళిన్ సంభ్రమోత్కంఠతోన్ ౧౭౩౯

తే॥ మీనమాసంబునం దుత్త - రానుమంగ, దినమునందు సహస్రాభి - ధేయ సీతా
పెండ్లి నడపి షసిష్ఠుండు - వేద విధిని, మంగళంబు వర్ధిల్లు హో - మంబు చేసె. ౧౫౦

తే॥ నెపములేని విజయశీలి - నృపవరుండు, నాదు తమ్ముని బిడ్డల - మోదములర
రాము తమ్ముల కిత్తు మా - రాములేక, యనుచు నడిగినప్పుడ నిశ్చయంబుచేసె. ౧౫౧

తే॥ జనకుఁడు కుశధ్వజుఁడుప్రేమ - మున నొసంగ, *లక్ష్మణాఖ్యుఁడూర్మిళను కేల్వట్టెభరతుఁ
డుద్వహం బాడె మాండవీ - నుత్సహించి, కొనియె శ్రుతకీర్తి శత్రుఘ్నుఁడను గుణముగ. ౧౫౨

తే॥ అన్ని పెండ్లిండ్లు జరిగిన - యవల దశర, థుండు కూర్చియుంచిన కీర్తి - యొండుదక్క
దక్కు - రూపవస్తువులెల్ల - ధారవోసె, గోరువారు కోరిన వానిఁ గోరినంత. ౧౫౩

చ॥ నరపతి యిట్లు దానము లొ ♦ నర్చి యమేయ ముదబ్ధి ముగ్ధి యే
ర్పఱచిన శాస్త్ర విశ్రుతియు ♦ బాధతపంబును గల్గు ఘన్ములనీ
శ్వరులఁ గుమారులం గలిసి ♦ బాంధవ ధర్మముతోడ నుండె న
ప్పురమున మెల్ల మెల్లఁగనె ♦ పోయెను గొన్ని దినంబు లచ్చటన్. ౧౫౪

౨౨. పరశురామ పటలము (౫౦.)

తే॥ సీతయును రాముఁడును సము♦చితసుఖంబు, లొందుచుండఁగౌశికమునిఁ♦డెంద మలరఁ
గని యమోఘ వాక్యముల దీ ♦ వన లొసంగి, కృత మనోరథుఁడై హిమ♦ గిరిని చేరె. ౧

క॥ ఒకనాఁడు దశరథుఁడు కౌ, తుకమునఁ బురి కేగుదలఁచి ♦ తోడన సేనా
నికరమున కాజ్ఞ యిడి రా, జకులము సేవింప బయలు ♦ సాగె రథమునన్. ౧౫౫

చ॥ బలియుఁడు కోసలేశ్వరుఁడు ♦ బంధుర బాహు చతుష్టయంబు నా
నలువురు పుత్త్రులుం దమ జ ♦ నంబులతోఁ బరివార సంఘముల్
గొలుచుచు రా విదేహ జన ♦ కూటము ప్రాణము వీడు దేహమున్
బలె ఘన దుఃఖవార్ధి బడు ♦ మార్గము వట్టెఁ గుతూహలంబుతోఁ. ౧౫౬

తే॥ తండ్రి ముందేగ జనుల డెం ♦ ధంబు లెల్లఁ, దన్ను వెన్నంట నడుమను ♦ తన్ను భోలు
ననుజులుం జేరి రా మించు♦నంద మొందు, జానకిం గూడి రాముఁడు ♦ చనుచునుండె. ౨

చ॥ నడవఁగ నెమ్మి మున్నగు వ♦ న ద్విజముల్ కుటిప్రక్క వచ్చె న
ల్లెడమన్ము ముందుగాఁ జనుచు ♦ నెడ్డము వచ్చెను వామసాము ♦
వ్వడువు గ్రహించి దారి నొక ♦ పాటి నిరోధము గల్గునంచు భూ
పుఁడు తన యున్నతంపు రథ ♦ మున్నిలుపఁ జెలవిచ్చి యత్తఱిన్. ౩

తే॥ ఒక్క దెవ్వఁడు రావించి♦యున్న రూపు, నొత్తి పలుకు మనంగ నై ♦ భూపతికుండు
భూపరేణ్య! నట్టగాక కొండ♦వోలె వచ్చి, మంచువలె వీడి శుభమగు♦వచనములు బల్కె. ౪

---

* ఊర్మిళాశత్రుఘ్నులు మాండవ్యశ్రుతకీర్తులని మూలము.

చ॥ శరులను పాఱఁదోలు జిగి ♦ నెట్టు జడల్ గలవాఁడు గొడ్డలిఁ
గరములఁ గల్గువాఁడు నడ ♦ కల్ గల మేరువు బోలువాఁడు చి
చ్చురలు కను ల్గలాఁ డశనిని ♦ యొప్పగు సల్కులవాఁడు మేలి బం
గరు మయమైన నింటి నెన ♦ కంబుగ మూఁపునఁ గల్గు నాతఁడున్.౧౩౧

తే॥ ఱొదధిలోఁ బ్రభంజన హతి - నురలు కలము, పగిది జగములు గడగడ - వడఁక దిగ్గ
బమ్మి లట్టులె స్తంభించి - సామ్మసిల్ల, జలధి లోలో నుడికి పొంగి - నిలుక దప్ప.

చ॥ సురలు కకావికల్ వడ వ - సుందర నింగికిఁ బైన నిల్పనో?
ధరణి సమస్త జీవులను ♦ దండధ రానసమందు చొన్పనో?
దురుసున నింగిఁ గూల్పనొకొ? - దొడ్డ వ్రణంబు ముఖంబు వ్రీల నె
త్తురు క్రియఁ గన్నులం గనలు - దోఁచి వెలిం బడ హేతు వేమొకో?

చ॥ సమరమె ముఖ్యవృత్తిగ భు - జస్థలిఁ గ్రాలు పరశ్వధాగ్రధూ
మము వినుగప్ప భాస్క-రుఁడు - మార్గ మెఱుంగక రిచ్చలోవ సం
ద్రమునఁ గలట్టి బొడబ ము - ద్గత నుప్పర మంట లేచి లో
కములను బూది సేయు గమ - కంబున వేఁడి వెలుంగు పర్వఁగన్. ౧౩౨

ఉ॥ జానువు లంటు బాహువులు - చాఁగి దిశ ల్గొలువన్ వలంకులం
దాని తుఱుంగలించెడు జ - టాగ్రము మిన్నున నంగలింప న
చ్చో నెలయున్ గనంబడ వ - సుంధర తోయము వహ్నిగాలి వి
న్నానములై నశింపఁ బ్రళ - యోద్ధత రుద్రుని భంగిఁ బొంగుచున్.

మ॥ చతు రంభోధి పరీత భూతల మహా ♦ సామ్రాజ్య ధౌరేయుఁడా
కృతవీర్యాత్మజుఁ డన్ పృథూత్కట తరు ♦ శ్రేష్ఠం బుదంచద్భుజా
యత సాహస్ర సుశాఖముఁ విదళన ♦ వ్యాపారముం జేయు నా
తత విఖ్యాత కుఠారముఁ గురు భుజ♦స్తంభంబునం బూనుచున్.౧౩౪

తే॥ నింద నొందిన భూలోక ♦ నృపకులంబు, నిరువదొక్కమాఱు ఖండించి♦నియతిఁ బాడి
పొలమునందలి కలుపును ♦ దొలఁచి ర క్త, నదుల నొంటిమై మునుఁగుబెట్టిదపుజెట్టి

ఉ॥ ఓరుపు రూపుగొన్న క్రియ ♦ నొప్పు తపంబును మండు నగ్ని నా
నీరన గల్గువాఁడు తన ♦ యెట్టెదురన్ బుయిలోడి ప్రక్కకున్
దాఁ కుమారుఁ డై గనలి ♦ దర్పితుఁ డై విహగాళి యిమ్ముగాఁ
దూఁటెడు నట్లు కొంచమలఁ ♦ దొల్చిన ముల్కు-లెఱింగి నట్టిఁడున్.౧౩౫

తే॥ ధరణీధరములు క్రుంగ సం♦ద్రములు పొంగఁ, జేయు వలఁతి భార్గవుఁ డటఁ♦జేరునంత
నరుదుగా రాముఁ గన్న యన్నరవరుండు, కతిను రాకకుఁ గత మెఱుంగక తవించె,

తే॥ సేన భయపడి తడఁబడి ♦ చెదరి పఱవ, బొమలు ముడినడఁ గనుల.ని ♦ ప్పుకలు రాలఁ
బిడుగులోలె గర్జించి గం♦భీరుఁ డైన, రాము చెంతకు వచ్చె భా♦ర్గవుఁడు కడఁక.

చ॥ అతులిత భ క్తి సంభ్రమ న.యంబులు తొల్కఁగ జామదగ్న్య నా
క్షితిపతి యాతిథేయము ర.చింపఁగ డాసి తదీయ పాద సం
గతముగ శీర్ష మూన్చినది - గంబడ కుగ్ర లయాగ్నిఁ గ్రక్కుచున్
దత భయద స్థితిక్ సుగుణ-ధాముని రాముని గాంచి యిట్లనున్. ౧౨౬౧

చ॥ ఎఱుఁగుదు భగ్నమైన గిరి - జేశుని చాప బలంబు పూర్వమే;
యెఱుఁగఁగఁ గోరి వచ్చితి మ - హీశ్వరపు త్రోక! యంగదంబులక్
మెఱసెడు నీ భుజంబు బలి - మిక్ మునుక్షత్రియ కంఠనాళముల్
తఱిఁగిన మద్భుజంబులఁ దో - లంగదు తీఁటయు రాఁ గతం బిదే.౧౨౬౨

చ॥ అనవుడు భూపుఁ డిట్లను భ - యంబున నుల్లము గ్రుంగ ధారణిక్
మునుమిడి గెల్చి తిచ్చితివి - పొందుగఁ గశ్యపనాని కో మహా
మునివర! నీకు లెక్క-యె త్రి - మూర్తులు? మర్త్యులనంగ నెంత? ఈ
తసయుఁడు నాదు జీవములు -దప్పక ని న్నభయంబు వేఁడెదున్. ౧౨౬౩

చ॥ చెడుమతిఁ బాపకర్మములు - చేసిన దుష్టులు వధ్య లౌదు రీ
బుడుత ముదాతిరేకమున - బుద్ధి చెడం గొఱగామి చేసెనే?
పుడమి బలిష్ఠతోఁ దవిలి - పోరిసఁ గీ ర్తి లభించుఁ గాక యీ
బడుగులతోడఁ బోర బల - వంతుల చేవ ఫలంబు గాంచునే?. ౧౨౬౪

ఉ॥ కొమ్మని భూమి కశ్యపున - కుం దయచేసి జగత్ప్రపాలక
త్వమ్మునిభరింప వీడిన కృ - పాకర! వీడుమ యిట్టిచేత నే
మమ్మున మానవావళిని - మానుగఁ గాచెదు జోడ్లపట్లఁ గో
పమ్మును మాని తీవు పిద-పక వహియించుట పాడి యీనికో?. ౧౨౬౫

చ॥ పలువురు గేలిసేయ నొక - పఱిమ నూని గురుత్వ మొందు నా
బలము ఫలం బొసంగునొకొ? - పాడియె యయ్యది? ధర్మపద్ధతిక్
నిలిచి వహించు సయ్యశమె - నిర్మల సత్త్వ మనంగ నొప్పు; శూ
రు లనఁగఁ దగ్గ వార లొక - రుక్ బల మందురె దీని నెయ్యెడన్?.

చ॥ పగతుఁడు కాఁడు వీఁ డితని ♦ ప్రాణము వోయినఁ జుట్ట పక్కముల్
పగగొని పోరులుక్ మిగుల ♦ వందురి యెల్లరు వెంబడింప నే
నెగులున జీవముల్ విడుతు ♦ నిక్కము కింకరు నన్ను నాకులం
బగులక కావు మార్యవర! ♦ యంబలిలో శరణంబు వేఁడెదన్. ౧౨౬౭

చ॥ అని యిటు వేఁడు కోసల జ ♦ నాధిపు పల్కులు లెక్క సేయకే
కనుల ఖిడుంగుఱుల్ చెదరఁ ♦ గట్టలుకర్ వడిఁదేఁకి చూచి రా
ముని కడ కేగఁ బ్రాణములు ♦ మొత్తము శావులు దప్ప మించుఁ గాం
చిస భుజగమ్ము లేవఁ బతి ♦ చేయున దెయ్యది లేక యుండఁగన్. ౧౭౬

తే॥ మాని యగు దశరథుఁ డిట్లు♦మతిచెడంగఁ, దనకు నాగతి కానుంట ♦ దలఁప లేక
హర ధనువు బలహీనత ♦ సందు చరిత, పల్కఁదొడఁగె రామునితోడ భార్గవుండు.

తే॥ మేరు సారంబు దినకరుఁ♦ గేరు కాంతి, పాటవము డైర్ఘ్యమును విఱు♦వంగరాని
చేవ గల రెండు పిండ్లను ♦ చేసి మున్ను, తేర్చి విశ్వకర్మ యనెడు ♦ దేవ శిల్పి. ౧౭౭

తే॥ ఒక్కచాప ముమాపతి♦ యొగి గ్రహించె, రెండవది త్రివిక్రముఁడు వ ♦ రించికొనియె
నేయ దా రెంట మిగుల బ ♦ లీయ మనుచుఁ, ద్రిదశులందఱు చేరి వి ♦ రించి నడుగ

కం॥ జలజాసనుఁడును వేల్పుల, తలఁపు గొప్ప దనుచుఁ దలఁచి ♦ తగ వొక్కటి వా
రలకుఁ బూడ మించి యోధను, నులఁ గొని కడు నలుకఁ బెద్ద ♦ పోరఁగఁ జేసెన్.

తే॥ ఇరువ్రఱును రెండు చాపంబు ♦ లెక్కు పెట్టి, జగములెల్ల నిలుక దప్పి ♦ బెగడుగుడువ
బవర మొనరించుచుండఁ గ ♦ పర్ది విల్లు, చేవ చెడుటయుఁ గని మది ♦ శివుఁడు కీనుక.

తే॥ మరలఁ గలనికిఁ గడఁగ ని ♦ ర్జరులు నడుమ, నిలిచి వారించి రంతట ♦ నీలగళుఁడు
తన శరాసన మింద్రు హ ♦ స్తమున నునిచె, ఋచిక ముని కిచ్చెఁ దనవిల్లు♦ శ్రీవరుండు

తే॥ ఋచికుఁ డొనఁగె మా తండ్రికిఁ ప్రియముతోడ, సతఁడు నాకిచ్చె నీవింటి ♦ సమర నీవు
వంచితేని నీ సదృశు లె ♦ వ్వరును లేర, నేను నీతోడి యుద్ధంబు ♦ మాను వాఁడ.

చ॥ మొదటనె చేవ పోయినది ♦ మూలను పడ్డది త్రుప్పు వట్టి ప
ట్టు దొలఁగి యున్న దానిని పు ♦ టుక్కునఁ ద్రుంచుట దొడ్డ చేతయే?
పదరక దీని నెక్కిడుము ♦ పాయదు ప్రాత చలంబు నామదిన్
మదిమది నున్న శాంతనిధి ♦ మజ్జనకుం బొరిమాల్చు దుష్కృతిన్. ౧౭౬

చ॥ ఇరువది యొక్క మాఱులు మ ♦ హీతల మెల్లను చుట్టి రాజులన్
దరమిడి గొడ్డట స్నఱుకి ♦ తద్రుధిరమ్మున శాస్త్ర పద్ధతిన్
జరపి పితృక్రియల్ పిదప ♦ శాంతి వహించితి నీడ్చి కొల్వ మా
యురె పిడి దక్కు వాఁడు; మది ♦ నుత్తల మెట్టితి విట్లు బాలకా!

చ॥ కలఁతల గెల్చి యిమ్మహిని ♦ కశ్యపవాని కొసంగితిన్ వితో
ధుల కుల మార్చితిన్ గొలఁది ♦ దోపని పెందప మాచరించితిన్
బలువిడి శూలి చాపమును ♦ భగ్న మొనర్చిన మ్రోత నా శ్రవం
బులఁ జొరఁ గిన్క వచ్చితివి. ♦ పోటరివే నిది వంచు పోరెదన్ ౧౭౭

చ॥ అనుటయు మందహాస ముఖ ♦ లానన మందొక శోభఁ గూర్చి న
యిక్షినకుల వీరుఁ డిమ్మనుచు ♦ శ్రీశుని ధర్మముఁ గొంచు జామద
గ్న్యుని హృదయంబు భీతిమెయిఁ ♦ గ్రుంగ, స్వదోర్బలమొప్ప వంచి కో
పనుఁ డగు శూని గాంచుచు న ♦ పార కృపారస ధాముఁడిట్లనున్. ౧౨౭

ఉ॥ రాచకులంబు మాలిచిన ♦ రక్కసి వైనను మేటి బోడకుం
దోచి తపస్వి వేషమును ♦ దొడ్డితి గాన వధింపఁబూన నా
రాచము నాకరంబునఁ దొ ♦ ఱంగిన నూరక పోవ దింక నీ
వే చెపుమా బిరాన గుఱి ♦ యెయ్యది దీనికిఁ జూపుమా యనన్ ౧౨౮

చ॥ ఎఱుఁగ కొనర్చు దోషము న ♦ హింపును కావుము దేవదేవుఁడం
చెఱిఁగితి నెల్లప్రాణులకు ♦ నీశుఁడ వాది వనాదివైన నీ
కుఱవుగ నిందుమూళి ధను ♦ వుంకువ సేయఁగ నెత్తుసంతలో
విఱుగుట యబ్బురంబె? యది ♦ వేడుకఁ బట్టుట కేని చాలునే? ౧౨౯

తే॥ పురుష మోహన! నివిటు ♦ భువన రక్ష, పొంకె నవతరించుకతనఁ ♦ బొండె జగము
నెమ్మదిని నే నొసఁగిన ♦ నీదు విల్లు, నీ బలంబున కుఱవు గా ♦ నిదియె సుమ్ము. ౧౩౦

తే॥ కూర్చు నాశుగమ్మునకు నా ♦ గొప్ప తపము, నాహవతిఁగ నొసంగితి నన ♦ నపుడుచేయి
వదులు విడువ నస్త్రం బేగి ♦ పరశురాము, తపముపూర్తి వారుకొని యు ♦ త్తటిన మరలె

తే॥ నీల జీమూత నిభ గాత్ర! నిగమ వినుత, పాత్ర! పరిశుద్ధ సుగుణ చ ♦ రిత్ర! నీవు
తలఁచుకార్యంబులోనఁగూడఁ ♦ గలవునాకు, నెలవెయనిభార్గవుఁడు మ్రొక్కి ♦ తలఁగెనచటు

తే॥ అంత రాముండు పంచేంద్రి ♦ యక్రియాలి, తొఱఁగి సోలిన తన తండ్రిఁ ♦ దటిసి తడవి
మ్రొక్కి దుఃఖ సాగరమున ♦ మునిఁగియున్న, యతనికిం జూపె సమ్మోద ♦ మనెడు వేల

ఆ॥ తెలిసి తేఱి వంత ♦ దొలఁగ నిబ్బరమగు, నుబ్బు గలిగి లేచి ♦ యుర్విభుఁడు
అరిది దుఃఖ జలధి ♦ దరిఁజేరి దరిలేని, మోద వార్ధిలోన ♦ మునిఁగిపోయె. ౧౩౪

అ॥ కటికి పరశురాము ♦ కార్ముకంబును గొని, యంని నోర్చి నిలుచు ♦ నఘు విరాము
రాము నలమికొని శి ♦ రంబు మార్కొని సమ్మ, ఖాగ్రకుంభ వారి ♦ నాడఁ జేసె.

చ॥ నయమునఁ చిన్ననాటనె యె ♦ నర్చిన యద్భుత పౌరుషోచిత
క్రియల జగత్త్రయం బొకప ♦ రిం గమకించినఁ జేయఁగూడునే?
అయమనయంబులం జలుపు ♦ ప్రాణులకుం దగినట్లు లీతఁడి
మ్మాయి మఱుమై యెసంగెడు ర ♦ మాపతియే యని యెంచె నెమ్మదిన్.

తే॥ నిరులవానతో వచ్చిన ♦ విబుధులందు, వరుణుఁ గని క్రూర ఘోర చా ♦ పంబుగాఁచు
చుండుమని యిచ్చి తన వార ♦ లుత్సహించి, బలయ రాముఁ డయోధ్యకు ♦ వచ్చిచేరె.

తే॥ చేరి ప్రేమంబుతోడ వ ♦ సించుచుండ, దశరథుం డొకనాఁడు మో ♦ దమున భరతుఁ
గాంచి దై వవశమున ఘ ♦ టించినట్టి, విషయ మొక్కటి దాఁ దెలి ♦ పింపఁదొడఁగె.

తే॥ తనయ! నీ తాత కేకయ ♦ ధరణి ధవుఁడు, నిన్ను చూడఁ గోరినవాడు ♦ నెమ్మితోడ
పోయి రమ్మని యానతి ♦ నేయ సతఁడు, మంచిదని తండ్రి చరణ ప ♦ ద్మముల కెఱఁగి

తే॥ మొనసి రాము పాదములకు ♦ మ్రొక్కి యతని, కన్న వేఱు ప్రాణంబు లే ♦ కున్నకతన
ప్రాణముల వీడి గాత్ర మ♦వ్వలికిఁ బోవ్ర,విధిని భరతుండు రాముని♦వీడిచనియెఁ॥

తే॥ మేనమామతో భరతుఁడు ♦ మేనితోడి, నీడవంటి శత్రుఘ్నుండు ♦ తోడ రాఁగ
స్యందనం బెక్కి యేఁగు వా ♦ సరము లరిగి, యరయ సాంపైన కేకయ♦పురము చేరి.

చ॥ భరతుఁడు చన్న పిమ్మట నృ ♦ పాలుఁడు ధర్మపథంబునఁ జనుల్
జరుగఁగ దగ్గ పద్ధతిని ♦ సత్పరిపాలన నల్పుచుండఁగా
సురల మహా తపఃఫలము ♦ చోద్యము గావున మిక్కుటంబుగా
జరిగిన దెల్ల దెల్పెదము ♦ శ్రద్ధమెయిఁ వినుఁడీ మహాత్ములుల్. ౧౫౪

బాలకాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణమస్తు.

శ్రీ

కంబరామాయణము — అయోధ్యాకాండము.

౧. మంత్ర పటలము. (౯౯)

సీ॥ రాజు రెండవ భార్య ♦ రాముని పినతల్లి, కుబ్జయూ మంథర ♦ కొడిమ సేయ
రాజ్యంబు వీడి య ♦ రణ్యంబు సేరి న, ముద్రంబు దాటి న ♦ న్మని సురేంద్ర
మానవావళి యిడు ♦ మలు తీర్చు శ్రీపాద, ములు గల శ్రీరామ ♦ భూవరుండు
మూలప్రకృతిఁ దోఁచి ♦ భువనంబులందు వ్యా, ప్తిం బొందు పాంచ భౌ ♦ తికములైన

తే॥ జంగమ స్థావర పదార్థ ♦ సమితి యందు, మేను ప్రాణములో ప్రాణ వి ♦ జ్ఞానములును
గూడియున్నట్లులోవెలిఁ♦గూడియుండు,నాత్మయనిపల్కు-చుండ్రు మ♦హాత్ములెపుడు ౧

తే॥ రాజవర! నీవు భూమి పు♦ త్త్రికున కొనఁగి, దుష్క-రతపంబుసేయంగఁ♦దొడఁగఁదగిన
కాల మిదియని చెవిఁజేరి ♦లీలఁ దెలుపు, కరణి జెవిమూలమున నర ♦ గాన నయ్యె.౨

తే॥ ప్రాణికంటకుఁడైన రా ♦ వణుఁడు సేయు, పాపఫల మప్డు పలితమై ♦ వచ్చిచేరె
నసఁగ నరసిన నరపు న ♦ రాధివరుఁడు, ముకుర మందున నొకనాఁడు ♦ మొనసికాంచె

ఆ॥ శంఖ కాహళాది ♦ శబ్దంబు లంభోద, లీల మెరయఁ జామ ♦ రాలు బెరయ
మానవేశ్వరుండు ♦ మంత్రాంగ సభ కేగె, మనము సంచలించి ♦ మలఁగుచుండ. ౩

ఆ॥ ఏఁగి పిదప నృపుల ♦ నెనలేని చుట్టాల, సంగడించ్రఁ బ్రేమ ♦ సాగనంపి
యెసర జగము గావ ♦ యోగనిద్రవహించు, విష్ణువనఁగ నొంటి ♦ వెలసియుండె. ౪

ఆ॥ పూర్ణచంద్రుఁ బోలు ♦ ముక్తాతపత్ర మా, కసమునంట విభుతఁ ♦ గ్రాలుభూపుఁ
డమర గురునిపోలు ♦ నవదృశ మంత్ర వృ- ద్ధులను సభకు నంతఁ ♦ బిలువఁబనిచె. ౬

తే॥ అవని విభునకు రఘుచే ♦ నాజ్ఞ చేత, దైవమనుచు భావింపంగఁ ♦ దగిన వాఁడు
మూర్తులందున నాలవ♦మూర్తియనఁగఁ, దగు వసిష్ఠుఁడు రాజ న ♦ దంబు చేరె.౭

సీ॥ వంశమూలంబైన ♦ ప్రాతదనంబును, విద్యానవద్యత ♦ వెలయువారు
కార్యఫలంబును ♦ కడు చెడు గొనరిన, మాధ్యస్థవృత్తి నే ♦ మఱినివారు
కోపాదులం దెగఁ ♦ గోసి కడిందియూ, నద్ధర్మ పద్ధతి ♦ జరగు వారు
జరిగిన యదిగొని ♦ జరిగెడు దాని నూ, హము సేయఁజాలు కు ♦ శాగ్ర మతులు

తే॥ అదియుఁ గర్మానుగుణముగా♦ నైనఁదైన, మార్పఁదగు పట్టువలగల ♦ మార్యగుణులు
కులమునకు ననురూపమా♦గుణముగలరు,*చమరమృగమునుపోలుమా♦నముగలారు.౮

---

* ఒక వెండ్రుకయూడినను ప్రాణము విడుచునది చమరమృగము.

సీ॥ తరుణంబు స్థలము సా ♦ ధనమును చదివిన, మన్నెనీతి యెఱింగి ♦ మనలు వారు
దైవాను కూల్యంబు ♦ తగు సూక్ష్మమతిచేత, నెఱిఁగి ధర్మపు వృద్ధి ♦ పఱుచు వారు
సత్స్వభావంబు య ♦ శస్కరకార్యంబు, గలిగి రాడ్భాగంబు ♦ దెలుపు వారు
రాజు కోపించినఁ ♦ బ్రాణంబునకుఁ దెగి, కష్టమోరిచి నీతి ♦ గఱపువారు

తే॥ సత్పథంబు తొలంగని ♦ స్వచ్ఛగుణులు, తెలియఁ దగ్గ త్రికాలముల్ ♦ తెలియువారు
సాయకునకు మేల్కడుల ♦ పాయలరసి, వై ద్యుఁబోలె హితంబునే ♦ వలచువారు.౯

తే॥ మించిసంజీవి ప్రభు సంక్ర♦మించినపుడు, మొదలి పుణ్యస్థలముఁ బోలి♦యొదవువారు
వేలకొలఁదివారైనను ♦ విభుని హితము, పట్ల నైకమత్యంబునఁ ♦ బరఁగు వారు.౧౦

తే॥ మాటయొస్నఁడుఁ దప్పని♦మహిత మతులు, తొలఁకుచుండు సంపద్వృద్ధి♦కలుగువారు
పొరయుచుండు నలలు గల ♦ శరధివోలె, వచ్చిచేరిరి మాత్రాంగ ♦ భవనమునకు. ౧౧

తే॥ చేరి విమల విజ్ఞాని వ♦సిష్ఠ మునికి, జోతయొనరించి తమ భూభు ♦ జునకు మ్రొక్కి
తగిన గద్దెలపై గ్రమం♦బుగ వ♦సించి, యుచిత వాక్యజ్ఞ కనికర ♦ మొంది రంత.౧౨

ఆ॥ ఆజి వారి మోము ♦ లనుమొంద నీక్షించి, చెప్పఁ దలఁచు నరిది ♦ చెయిది గలదు
సాదు బుద్ధిఁబోలు ♦ నయగుణ విదులార! వినుఁడి సావధాన ♦ మున నొకింత. ౧౩

ఆ॥ ఇన కులంబు వారి ♦ యింపైన నడవడి, నించుకేని కొఱఁత ♦ గాంచకుండ
మీసహాయశక్తి ♦ మేదిని నఱువది, వేలయేండ్లు మెఱసి ♦ యేలినాఁడ ౧౪

తే॥ కొమిరెలకు నెల్లఁ దొడవగు♦క్రొత్తడి తన, మమరఁ బ్రేమ యొప్పార ధ♦ర్మము దలిర్ప
జీవకోటికి హితమునే ♦ చేయుచుంటి, నింక నాజన్మమున కిత ♦ వెంచినాఁడ. ౧౫

ఉ॥ కోరితపంబుకై తెరువు ♦ గూరుచు ముప్పును గన్న యేను భూ
భారము సర్వరాజకుల ♦ పర్వత దిగ్గజముల్ విరామ మిం
పారఁగ నొంద మోచితి న ♦ యంబున సప్తధి మోవఁజాల మా
వారలు పోయినట్టి పెను ♦ బాటనె పోయెద మోక్షమందఁగన్. ౧౬

చ॥ అమల మనస్కులై జగతి ♦ సంతయు నేలిన మాకులంబు దీ
పములగు పెద్ద లిప్పుడమి ♦ భారము పుత్త్రులు మోవ వీడి దు
ర్గమ విష యేషణంబులు తొ♦ లఁగి నశింపఁగ ముక్తి నొంది రా
క్రమమునె యేను పూనికొనఁ ♦ గాఁ దలపెట్టితి నిక్కువంబుగాన్. ౧౭

తే॥ త్రిజగములఁ గల యరుల దో♦రిచినయేను, దొంగలం బలె డాఁగి యెం♦దుంగు కామ
ముఖ మనశ్శత్రువులకు నీ♦ముదిమి యందు, వెఱచి నడ పీన్గు కరణి జీ♦వింపఁగలనె?౧౮

తే॥ అరుణ కిసలయ మృదుపద ♦ మైనకైక, కోలగొన దశాసుర ♦ రథికులను కూల్చు
నాకు మానస భూతంబు♦నడపునైదు, తేరులను గెల్చుటన దొడ్డ ♦ దియె తలంప?

మ॥ చతురంగ ప్రతివీర సైన్యమనిశోఁ ♦ జక్కాడుచుం జావరే
నతుల జ్ఞానము నొందరే నఖిల సౌ ♦ ఖ్యంబుల్ విచారింప శా
శ్వతముల్ గావని వీడరే సమల వి ♦ ద్వద్భానులం జేరి నం
సృతి విధ్వాంతము దాఁటరేని యగునే ♦ చేరంగఁ గైవల్యముఁ? ౨౦

తే॥ ఎన్న 'జాతస్య హి ధ్రువో ♦ మృత్యు' వనెడి,నుడిని మఱుచుట కంటెను ♦ చెడుగు గలదె?
యెనర సన్న్యాస మనుతెప్ప ♦ యొప్పదేని,జననమను మహాంబుధి దాఁట ♦ శక్యమగునె?

తే॥ మహిత సన్న్యాసము తదీయ ♦ మార్గమందు, బంధువగు నెఱుకయు నను ♦ పక్షయుగము
దొరయునేని జనన మను ♦ దొడ్డచెఱను, కడచు కంటె నింపగుగొప్ప ♦ కార్యమేది. ౨౨

చ॥ అరుదగు మేలనం దొడరి ♦ యవ్వల నెవ్వగ నించు నింద్రియా
వరణ సుఖంబులైన నయ ♦ వంచక శాత్రవవర్గ దుష్కృతుల్
వెరవున నీఁగి మోక్ష రమఁ ♦ బెంపునఁబొందఁగఁదృష్ణఁజేసి తో
దరపడు డెందమందున హి ♦ తం బగునే యిల నెండమావులుఁ? ౨౩

ఉ॥ ఏలితి మీరు తోడుపడ ♦ నిద్ధరఁ బద్ధతితోడ సత్కృతుల్
సోలఁగఁ జేసితిఁ యశముఁ ♦ బొందితి నీజననంబునందు నా
కీ లలి సాయపడ్డ సుహృ ♦ దీశులు మీరలు భావి జన్మసౌ
ఖ్యాలికి నిట్టులే తగ స ♦ హాయులు గండిడె మిమ్ము వేఁడెదన్. ౨౪

చ॥ నెగడిన పాపముల్ తొలఁగ ♦ నీఁగు తలం పనుకంప నింపు సెం
పగు తపమొప్పుగాఁ జలుప ♦ నయ్యెడునేని యమర్చియుంచు తీ
పగు నమృతంబు వీడి విస ♦ మర్మిలిఁ ద్రావుట పోలు నొక్కొ? బల్
నెగటుగఁ దోఁచె నాకుఁబుధి ♦ వీభర సౌఖ్యము లుల్ల మండునఁ. ౨౫

తే॥ భద్ర గజము మీఁదఁ - బరవు చికిలి పీలి, కుచ్చు లమరు వెల్ల - గొడుగు నీడ
సతము గాదనంగ - సహాయించునే చాల, కాల మనుభవించి - క్రక్కుతూడు. ౨౬

తే॥చిర మనుపుత్త్రిక చింత ము-చ్చిరుచు నుంటి,రాముఁ డాచింత దొలఁగించె-భ్రాంతి నించి
యింక నాతండు కష్టింప - నేను జీవ, యాత్రఁగడతేర్చుకొనుమార్గ - మరయువాఁడ.

తే॥ రణమునఁ మరణింపఁడు - రాము తండ్రి, వార్ధకం బొందియును ధర్మచ్ఛలమునుండి
సన్న్యసింపఁ డఁట వార్త సం-జనన మొందు, పిదపఁ బుట్టలే దనుకంటె-వేఱెయగునె?

చ॥ ఇరవుగ జ్యేష్ఠపుత్త్రి డుద - యించెను జానకి యఁట రమా సతీ
వరణము కన్నులారఁ గని - బంధుర మోదము నొందినట్టి యో
నురవుగ మానినీత్వమున - నొప్పిన భూ వనితా వివాహమున్
జరపి మధంతరంగమున - సంతస మెంతయు నొంద నెంచితిఁ,

తే॥ భూమిదేవియు శ్రీదేవి ♦ ప్రేమతోడఁ, జేరఁ గోరు నాయకుని వి ♦ శిష్ట మైన
ప్రాణములఁబోలెఁ బొందు త♦పఃఫలంబుఁ, దామసింపఁ జేయుట నాకుఁ♦దగవుకాదు

ఉ॥ కాన సమస్త రాజ్యమును ♦ గ్రచ్చఱ రామున కొప్పగించి య
జ్ఞానము వీడమిఁ విడని ♦ జన్మ పరంపర వీడఁగోరి నే
గానకుఁ బోఁదలంచితిని ♦ గాఢ తపంబొనరింప, సింక మీ
మానిత భావముల్ దెలుప ♦ మక్కువతోడ వినంగఁ గోరెదన్ 3౧

తే॥ దశరథుం డిట్లు వల్కఁ జి♦త్తముల నుండి, పొంగి పొరలిన యుత్సాహ♦పూర్ణులయ్యు
మంత్రు లవనిపు నెడఁబాటు♦మదిఁ గలంప, గ్రేపు జంట కడలు గోవు♦క్రియ నలంగి.

తే॥ అట్లు కుంది వేఁజేదియు ♦ నధిపు హితము, లేమి భూమిఁ బ్రాణితతికి♦ రాముఁబోలు
ను త్తములులేమి విధి బలం ♦ బుల్లములను, వంచ నెట్టకేలకు సమ్మ ♦తించినారు. 33

తే॥ నలువ కొడుకు వసిష్ఠుండు♦కుల హితుండు, సచివుల తలంపు పుత్త్రి వి♦శ్వాసము గల
తండ్రి తలఁపును లోక హి ♦ తంబు దలఁచి, తాఁదటస్థుఁడై యిట్లని ♦ తనియఁ బలికె.

ఉ॥ తొల్లిటి నీదువంశ గుణ ♦ ధూర్వహు లందున రాముఁవంటి న
త్తల్లజుఁ గన్న వారెవరు? ♦ తజ్జుఁడ నీకిది యు క్తకార్యమే
యుల్లమునందు మిక్కిలిగ ♦ యోచన చేసియె నిశ్చయించి తీ
వెల్ల విధంబులం దలఁప ♦ నియ్యెడ చేయఁగఁ దగ్గ దియ్యెడఁ. 3౪

ఉ॥ పున్నెము గూర్చు జన్నములు ♦ పూ ర్తిగఁ జేసిన రాజచంద్రమా!
యెన్నఁ దపంబు సేయఁదగు ♦ దేడ్తెఱ నీవిఁక నీదు పుత్త్రుఁడుఁ
నిన్ను దొఱంగఁ గాంచి ధర ♦ ణీ తరుణీ మణి యంధురాలు కా
దన్న తెఱంగునఁ బృథివి ♦ నంతయు నేల సమర్థుఁడే చుమీ. 3౬

చ॥ తగవాక రూపుదాల్చి యువ - తారము నొందిన దంటకంపె వే
ఱుగ నొకయర్థమెత్తి యను - రూపముగా వచియింపఁ గల్గునే?
పొగడిత కెక్కు నీవిజయ - భూషణుఁడెల్ల నృజించి కాచి త్రుం
గఁగ నొనరించు సమ్మగుర - కార్యములఁ బరిచిద్దు వాఁడగున్. 3౭

చ॥ స్థిరగుణ ధీర! లక్ష్మియగు - సీతయు భూమియు నింక నీతఁడే
యురవగు ప్రాణపంచకము - నొప్పిన తోడని యెంచు రాఘవుం
డిరవుగ స్వీయ జీవముల - కిష్టుఁడ యంట వృథా ప్రలాప మె
ల్లరకుఁ బ్రియుండు తన్నుగని - లాలన చేసిన నీకునుంబలెన్. 3౮

ఉ॥ రాజవరేణ్య! రాముని తి - రంబగు నాప్తము ప్రాణికోటికిఁ
ద్వేజమ్ముఁగూర్చి దుఃఖములఁ - దీర్చు కతంబున విజ్ఞులాద్రిగా

భూజనముల్ దలంత్రు తమ - పొందిన ధర్మ బలంబ యంచు వి
భ్రాజిత కీర్తిశాలివయి - భ్రాతిని గూరిచి యేల చెప్పఁగన్? ౩౯

సీ॥ కీర్తిమాతిన జాన -కీడేవి యంటి మా, భూదేవి కంకెను - పొడవుగలది
కలుముల జవరాలి - కంకెఁ గాశ్యాయని, కంకె సరస్వతి - కంకె దొడ్డ
శ్రీరాముఁ డంటిమా - సీతా కటాక్ష వీ, క్షణముల కంకెను - శాంతపరుఁడు
నేర్చిన వారలు - నేర్వని వారు త్రా, వెడు నీటికంకె జీ - వితము కంకె

తే॥ మించి నీజ్యేష్ఠ సుతునె ప్రే-మించు వారు, నర సురాదుల యిడుమ ల-ణంచి కాచు
వారు రాముకంకెను గొప్ప - వారు లేరు, కాన నీకుఁ దపముగాక - కలదె వేఱు?

తే॥ అనుమునీంద్రు పల్కు-లు విని-నంతఁ దండ్రి, కన్న నాటికంకె భవుని-కార్ముకంబు
విఱుచు నాటి కంకెను భృగు-వీరు గెలుచు,నాటి కంకెను గొప్పయూ-నంద మొందె

సీ॥ అట్టి సంతోషంబు - నందిన నరపతి, కనుల నానందాశ్రు - కణము లొలుక
నమ్మునిపాద ప - ద్మమ్ముల కెఱఁగి మా, నీంద్ర యింపుగ వచి - యించితయ్య
మీదయచేతనే - యీ దాసుఁ డీభూమిఁ, దాల్చె రామున కది - తగకయున్నె?
యుత్సాహమున హిత - ముపదేశ మొనరింప, మద్వంశ్యులగు పూర్వ -మనుజపతులు

తే॥ అఖిల కకుబంత విశ్రాంత-యశముఁగనిరి, వేలుములు లెక్క-కును మీఱి-వేల్చినారు
గురు తరంబగు తమ దయ - గొంటి మంటి, మింటి నంటితి ధన్యతఁ - గంటి ననియె.౮౭

తే॥ అంత నెంతయు సంతయు-మంతు సలుపఁ, జాలు మంత్రులు మొగముల-జూడవాసి
చూప నింగితజ్ఞుండు రా-జునకుఁ దగు ను, మంత్రుఁ డిట్లని పలికెన - మస్క-రించి.౮౩

ఆ॥ రాముఁడొందె రాజ్య-రమ యును ముదము మీ, నన్న్యసించు వా ర్త-సమయుఁజేసె
దలఁగఁ దగదు పూర్వ - ధర్మ పద్ధతు లీఁకఁ, దగవు కంకెఁ జెడుగు - ధరణిఁ గలదె?

ఆ॥ పౌరులకును రాజ - వరులకు మునులకుఁ, మంత్రులకును భేరి - మది ధ్వనింప
జ్యేష్ఠ పుత్రరాజుఁ - జేసి నీమఱు జన్మ, హితము చూచికొనుము - నృపశేఖరా! ౮౫

తే॥ అను సుమంత్రుని పలుకుల-కతఁడు మెచ్చి, రామ పట్టాభిషేక పూ - ర్వకము గాఁగఁ
దక్కి-నవి యెనరింపుఁ డీ - తరుణ మంద, యీవ వడినేగి రాఘవు - నిటకుఁ దెమ్మ.

క॥ అని దశరథుఁ డాడఁగ నా, తని పదముల కెఱఁగి విమల - తత్పరుఁడై యా
తని మదిబోలెఁ వైళమ, కనక రథముఁ గొనుచు రాము - కడకుం జనియెన్. ౮౭

శా॥ లోకంబుల్ వళిమైన చందమునఁ బూ - ల్పుం గాంచి యుప్పొంగి య
స్తోకామోదముతో సుమంత్రుఁడు వడిన్ - జొత్తెంచి సాధంబునన్
భూకన్యా మణితోఁ బ్రియానుజునితోఁ బొంగార భాషించు రా
మాకారామృత మానె నేత్రములతో, నానంద సంపూర్ణుఁడై. ౮౮

మ॥ కని కైమోడ్చి రఘూత్తమా! కలదు వే - గం గార్య మొక్కండు ర
మ్మని మీతండ్రి ముదంబుతోఁ బిలువ న - న్నంపంగ నేతెంచితిఁ
జనుదెండంచు వచింప రాముఁడు వడిఁ - సద్భక్తిమై లేచి స్వం
దన మెక్కెఁ బెను మేఘ మొండు కుధరేం - ద్రం బెక్కు చందంబునఁ

చ॥ తొడరిక దుందుభు ల్మ్రోయఁ - దోయజ నేత్రల కంకణంబులుఁ
నడలి ధ్వనింప గోరికలు - సాగె నటించు సుపర్వ లార్వఁ బూ
ముడిఁ గల చంచరీకములు - మూఁగుచు నందడి సేయఁ దేరిపై
వడివడి నేగె రాఘవుఁడు - వారనిప్రేమము తోల్కరింపఁగఁ ౫౦

ఉ॥ నిండెను వాద్య ఘోషములు - నిండెను మంగళ గేయ నాదముల్
నిండెను మారు తూపులును - నిండెను శింజిని మ్రోత పెల్లుగా
నిండెఁ దలంపుల న్నదులు - నిబ్బరపున్మది యూనకట్టగా
నిండెను సిగ్గు వీడి హరి - ణీ తతి నాఁ దరుణీ వితానముల్. ౫౧

ఉ॥ కుండల కాంతితో విరియు - క్రొవ్వెద తోడుతఁ జంద్రశాలలుఁ
మండిత గేహళీ తతులు - మూనిత రీతిని పూచెఁ దామరల్
గండెలు రక్కసి క్రమగు - కత్తులు కుంతములుఁ ద్విరేఫముల్
నిండి భ్రమించి నిల్వ జిగి - నెక్కొనఁ బూచె గవాక్ష పంక్తులుఁ. ౫౨

తే॥ నిండు జాబిల్లి వెలుఁగొందు - నీరదంబు- వంటి రాముతొమ్మున విరి - వడమునందు
విద్రుమోష్ఠుల స్థైర్యంబు.బిడెముతోడ, వాలుగలు మధుపములతో.వరుసఁ బూరలె.

ఉ॥ చిందెను కొన్ని పూవులు శ - శిప్రభ తోడ మొయిళ్లు జాఱుటఁ
చిందెను కొన్ని ముత్తెములఁ - జెందొవఁబోలిన వౌ కటాక్షముల్
చిందెను కొన్ని చందనముఁ - జిక్కని చన్నులు వేడిఁ దాల్చుటఁ
చిందెను కొన్ని పుష్పముల - శ్రీకర మందిర చంద్రశాలలుఁ. ౫౪

చ॥ తొలుక యెఱుఁ దిగన్విడిచి - తుంపెసలాడు నరాజి వంటియా
జలజఖిరోధి మోచికొని - చంచల మందిడి పైఁడి తీవలం
గల యెల నీటి కాయ లధి - కంబుగ సన్నని మంచు మొగ్గలఁ
నులియఁగ రాల్చు నొక్కయెడ - నువ్వుల పేలలవంటి పొంబొడిఁ ౫౫

తే॥ తెరువునం జేష్ట లట్లుగాఁ - బురుషు లెల్లఁ, దల్లిఁ దలఁచు క్రేపుల వలెఁ-దమిని నిలువ
విమలుఁడగు తమ్ముతో రాము-విభుఁడు కడచి,చేరె నృపతి యతనిఁ బ్రతీ-క్షించు నెడకు

తే॥ తొలుతఁ దమ కులగురునకుఁ - దెలుచి పిదపఁ, దండ్రి చరణాబ్జములకు వం-దన మొనర్ప
రాజ్యలక్ష్మి కిరవై న-రాము నురము,నలము కొనియె భూవరుఁడు ము-దగ్రులొలుక

చ॥ తనయుని కొఁగిలించె నని ♦ తక్కువగా వచియింప నేల? మే
దిని వహియింపఁగాఁ దగు స్థి ♦ తిఁ గ్రహియింపఁ దలంచి ధౌర్యగం
బును వసమూలకుఁ సిరికి ♦ ముఖ్య గృహంబు విశాల వక్షముఁ
దన భుజవక్షముల్ పఱపి ♦ ధారణి నాథుఁడు కొల్చె నేర్పడన్. ౫౮

ఉ॥ అంత మహా ముదంబున హృ ♦ దబ్జ మెలర్పఁగఁ జెంత నుంచి కొం
చెంతయుఁ బ్రేమ నిట్లను న ♦ హీనకుఠారక రాము కీర్తి య
త్యంతము శ్రుంగఁజేసిన మ ♦ హాభుజ! నిఁ గని పెంచినట్టి యీ
నింతగ వేఁడి పొందఁదగి ♦ యేర్పడె నొక్కఁటి విన్మ పల్కెదఁ. ౫౯

తే॥ కష్టమొందితి ముదిమియుఁ ♦ గదిరె నొడల, మోవఁగాలేక దుఃఖంచు ♦ భూమిభార
మనెడి చెఱవీడి సత్పథ ♦ మునఁ జనంగ, నెంచి నీదగు సాయ మ ♦ ర్థించువాఁడ. ౬౦

చ॥ స్పృహ గొని పుత్త్రిలం గనుట ♦ చెందిన దుర్దమ దుఃఖ మీఁగఁగా
నిహపరసౌఖ్యముల్ వడయ ♦ నే యని చెప్పుట పెద్దవారికిఁ
సవాజము ధర్మదేవత య ♦ నం దగు నిఁగని యిట్లలంగు టి
మ్మహిఁదగవే? యొయిడంబడుమ ♦ మానుగ నేఁ గడతేఱ నిష్టమేఁ. ౬౧

చ॥ మన మహిమాన్వయమున ♦ మానవ నాథులు పూర్వులెందఱో
తసయులు భూమి భారమును ♦ తాల్పఁగ నింద్రియ పంచకంబుచే
మొనసెడి దొడ్డ ముప్పగను ♦ మూలము ముట్టఁగఁ ద్రుంచి నిష్ఠమేఁ
జనఁ దమ జీవితంబులఁ బ్ర ♦ శాంతముగాఁ గడతేర్చి రిద్ధరన్. ౬౨

ఉ॥ తొల్లిటి జన్మ పుణ్యముల ♦ దొడ్డ ఫలంబున నీభవంబునఁ
గొల్లఁగఁజేయు యాగములఁ ♦ గూడిన భాగ్యముచేతఁ బేర్మి రం
జిల్లఁగ నిన్నుగాంచియును ♦ చెందిన లాభమదేది? ముప్పునఁ
జెల్లని రాజ్యచింతను ము ♦ నింగి యలందురుచుంటి నేనియున్. ౬౩

మ॥ ఒక పఱంబునఁ గుంటి వేఱొదెస యుం ♦ దుద్దండమూ బట్వ నో
పక యల్లాడు వృషంబు భంగి నలఁచెఁ ♦ వార్ధక్యముఁ రాజ్యముఁ
వికటించెఁ భువి భోగముల్ మనముసఁ ♦ వేసారితిఁ మోక్ష రూ
పక సామ్రాజ్య సుఖంబు గోరితిని త్రో ♦ వఁ దోడుగా వేఁడెదన్. ౬౪

చ॥ మును మనవారు సద్గతులు ♦ పొందు దశల్ చెడి బ్రుంగ వారికిఁ
మనుమఁడు వంశై వమగు ♦ మాధవు పజ్జలజంబు నుండి పు
ట్టిన యమరాపగఁ బలు క ♦ డింది తపంబునఁ దెచ్చి యవ్వలఁ
జననము లేని మోక్షమును ♦ చక్కనఁ గూర్చెడి యాపితాళ్లకుఁ? ౬౫

ఉ॥ వారక వీడఁదగ్గ పెను ♦ వంతల వీడిన వారు రాజులా
కారు సుధాంశు భోజనులు ♦ కారు సురేంద్రుని పోలు వారలా
కారు తపోధనాఢ్యులును ♦ కారు వ్రతంబులు చేయువారలా
కా రెవరన్న మాట వినఁ ♦ గాంచిన పుత్త్రులఁ గన్నవారలే. ౬౬

తే॥ ఐన జనకుఁడు వంచించి ♦ యీ ర్తిభరము, గూర్చె నాపయి ననికయి♦కొనఁగ వలదు
రత్న మకుటంబుఁ దాల్చి ధ♦ర్మమునఁ కావు,తండ్రి వియెడఁ బొందంగఁ-దగిన దిదియ

మ॥ జనకుం డివ్విధిఁ బల్క-రాముఁడెదని ♦ ష్టం బింత లేకున్న మా
అని వాఁడై విధియంచుఁ దండ్రి మది నా ♦ రం జూచి బోధించు నా
పని యేదైనను మాఱువల్కకొనరిం ♦ పం బూనుఁటే నీతి పు
త్త్రిన కంచూహముచేసి యొప్పికొన ♦ ను ద్యోగించె వల్లే యనెన్. ౬౮

ఉ॥ రాము తలం పెఱిఁగిన ధ ♦ రావరుఁ డాదట నావరంబు నీ
వోమితె యంచుఁ బ్రౌఢమున ♦ నొంటఁగఁ జేరిచి వేదసన్నిభుల్
ప్రేముడి మంత్రిపుంగవులు ♦ వెంబడిరా విభవాను భావుఁడై
హేమ మహీధరోన్నత మ ♦ హీశ్వరసాధముఁ జేరె వేడుకన్. ౬౯

ఉ॥ ఉత్తమ విప్రులున్ విభవ ♦ యుక్తులు రాజులు స్త్రీలు పూరుషుల్
చిత్తము రంజిలన్ వెనుకఁ ♦ జేరి ప్రమోద భరంబు తోడ రా
నొత్తి మెలుల్ వహించి పెను ♦ పొందిన సుందర దోర్యుగుండు తే
ర్మెత్తన నెక్కి యేగెఁ దన ♦ మేడకు భేరులు బోరు కొల్పఁగన్. ౭౦

సీ॥ జయ శీలురగు నృప ♦ జనముల రండని, బంగారు తోకుల ♦ పైనవ్రాసి
గరుడ ముద్రను వైచి♦ గరువంబుతోఁబంపు, కులగురు నీక్షించి ♦ కువల యేశుఁ
డానిక నను భగ ♦ వానుడా! మకుటాభి, షేక సామగ్రిని ♦ సేకరింపఁ
దగు నన నతఁడును ♦ తపసికూటముతోడ, వెడలుడు సామంత ♦ విభులఁగాంచి

తే॥ రాజ ధర్మాను సారంబు ♦ రామ విభున, కిమ్మహీతలమొసఁగంగ ♦ నియ్యకొంటి
ననిన యవ్వాక్య మైరేయ ♦మాని క్రమము, దప్పి మోదాబ్ధిమునిఁగిరా♦ధరణిపతులు.

చ॥ ఎడగల కాతుకం బుబికి ♦ యేపున రోమ బిలంబులందు వె
ల్వడఁ దమిఁబొంది తోడుతనె ♦ స్వర్గముఁ జేరినవారిఁబోలి యొ
క్కెఁడఁద గలారలై తమకె ♦ యియ్యిల దక్కిన యట్లులుబ్బి య
ప్పుడమి వరేణ్య భక్తిమెయి ♦ మ్రొక్కి-వచించిరి వార లివ్విధిన్. ౭౨

ఉ॥ ఇర్వదియొక్క- మాఱు చరి ♦ యించి నృపాలుర యన్వవాయముల్
గుర్వగ గొడ్డట న్నఅకి ♦ కూల్చిన యెక్కటి జామదగ్న్యు దు

ర్గర్వమడంచి మాకులముఁ ♦ గాచిన యాజగదేక వీరుఁడీ
యుర్వర నేలఁగాఁ దగును ♦ యుక్తమ నీవొనరించినాఁడవుగ 23

ఆ॥ మాఱువడక నృపకు♦మారులావిధిఁబల్క, వినిన విభుఁడు మదిని ♦ వేడ్క–నడఁచి
కొనుచు మఱియు నొక్క–♦గురు హేతు భూతమా, వాక్యమిట్లుపల్కె–♦వారితోడ.28

ఆ॥ పుత్రమోహమునను ♦ బుద్ధి నశింప ని, ర్వ్యార్థ నుడువ మీరు ♦ పలికి నట్టి
పలుకు మనసునిండఁ ♦ బలికినదో? లేక నన్నెయనునరింపఁ ♦ బన్నినదియొ? 24

ఆ॥ అనుచుఁ బ్రశ్నసేయ ♦ నాసభ రాజులు, నిండు గుణముగలుగు ♦ నీదుతనయు
పైనిగలుగు ప్రేమ ♦ బహు దేశవాసుల, పలుకు లివ్వి యనుచుఁ ♦ బలికినారు.25

ఉ॥ దానము ధర్మముం దగవు ♦ తజ్ఞుల శీలము నభ్యసించు వి
జ్ఞానము లోకమందుగల ♦ సద్గుణ పుంజములెల్ల నిండెన
మ్మానినితీరితి రాజ్యరమ ♦ మన్నన లొందఁగఁ జేరఁదగ్గ నీ
నూనుని ధైర్యశౌర్యములు ♦ చూపెడుఁబాయకయుండు నిచ్చలున్. 22

కం॥ ఉపయుక్త నరసి నాడఁగ, నుపయోగ కుజంబు పండ ♦ నొగి మొగిళుల వా
సపడంగ మళ్ల వెల్లువ, లు పఱువ నడ్డుకొను వార ♦ లుం గలరొకో–? 27

కం॥ భూమీశ! నిన్ను మిక్కి–లి, ప్రేమించెడు ప్రజలపట్లఁ ♦ బ్రియ మెట్లుండున్
రామునకు నట్టిప్రేమయె, రామునియెడ నుండు నిజము ♦ ప్రజ కెల్లపుడున్. 28

కం॥ అని పలుకఁ గోసలేశుఁడు, మనమున నానందవార్ధి ♦ మగ్నుం డగుచున్
దనిసెను చింతల నీఁగెను, కనుల ముదశ్రువులు రాల ♦ గడ కిట్లనియెన్. 29

కం॥ నడియునికి తగవు చెడుగుల, యెడఁ గతినత గలుగు శీల ♦ నృపులారా! యీ
తఁడు నాకొడుకెట్లగు మీ, కొడుకగు నిల్లడగ వీనిఁ ♦ గొనుఁడం చవలఁ 30

కం॥ రాజసభనంపి కోసల, రాజన్యుఁడు శుభదినమున ♦ రాజులు లగ్నం
బోజఁగన జోస్యులంగొని, యోజింపఁగ నొక్క–చవిక ♦ కొందగఁ జనియెన్. 31

కం॥ మడఁతులు నలువురుప్రేముడి, దొడఁకఁ బిగులు చన్నుకట్టు ♦ గలిగిన వారల్
పొడవు జడ గలిగి సన్నని, నడుములు గలవారు పరుగు ♦ నం జనువారల్. 32

కం॥ ఆడుచు నొడలి వివశతం, బాడుచుఁ జేడియల మీదఁ ♦ బడుచుఁబ్రియమునం
గూడుచు వారలకుం గై, మోడుచుచుం బఱచి డాయఁ ♦ బోయిరి వడిగా.33

తే॥ కాలజీమూత దేవాని ♦ కన్నతల్లి, వారి చేష్టలఁ గని చంద్ర ♦ వదనలార!
పట్టరానట్టి సంతోష ♦ వార్తయొండు, గలిగినటు దోఁచెఁ గలదేని ♦ పలుకుఁడనఁగ

తే॥ ధరణిపులు వీరకటక పా♦దములుగొలువ, నింపుమైభూమిఁ జిరము పా♦లింపుమనుచు

నీదుజ్యేష్ఠపుత్త్రునకు భూ♦నేత ప్రాఁత,మకుటముం గూర్పనున్నాఁడు♦మస్తకమునఁ.౮౬

తే॥ రామునకు రాజ్యసంపద ♦ క్రొత్తలె నసుచు, మునమునం దోచు నానంద ♦ వనధి గురుత
నవనిపుఁడు సన్న్యసించెడు ♦ ననెడి భయము, బొడబముఁ బోలె వట్టి పో♦వంగఁ జేసె

ఆ॥ అట్టిదయ్యు నామె ♦ యరుఁదైన మణిహార, నితతి ద్రవ్యరాశి ♦ వేడ్క– నొసఁగి
మైత్రి పాత్రమగు ను ♦ మిత్రతో నేతెంచెఁ, జక్రపాణి యమరు ♦సదనమునకు. ౮౮

ఆ॥ చేరి భక్తిమొక్కి ♦ శ్రీదేవి భూదేవి, తో సనాదియగుచుఁ ♦ దోఁచి యమర
వరుల్లకెల్ల మేటి ♦ ప్రాణంబు జ్ఞానంబు, నగు ముకుందు శ్రీప ♦ దాబ్జములకు. ౮౯

తే॥ లోకముల గొప్పయుదరంబు♦లోనడంచు, కొన్న నిశ్వేశ! వరద! నా♦కొడుకుఁ గాచు
కొల్ల నీయధీనంబని ♦,యుల్ల మంద, యడఁగు తపమొప్పు కౌసల్య ♦ యర్థిఁ బలికి.౯౦

తే॥ పొడశోప చారంబుగ ♦ శ్రుతి హితముగ, నాదిదేవు నారాధన ♦ మాచరించి
యచటనున్న తపస్వుల ♦ నాదరించి, వత్సయుత ధేను వితతుల ♦ వారి కొసఁగె. ౯౧

ఆ॥ భూసురులకు మణులు ♦ భూములు కన్యకల్, చందనంబు పసిఁడి ♦ సన్న వలువ
లన్నమును విభూష ♦ లరుదైన గేహముల్, నిరిని గాఁగ నొసఁగె ♦ వేడ్క– మెసఁగ

తే॥ ఒసఁగి శ్రీవరు పదముల ♦ కొనర నెఱఁగి, భాగడి సేసించి వలగొని ♦ నగరి కరిగి
ప్రాఁత వ్రతముల నన్నింటి ♦ నూఁత గొనియె, రామునకు మంగళంబులు ♦ రాజిలంగ

౨. మంథర బోధన పటలము. (౮౮)

క॥ భూమీశుఁడు జ్యోతిషికుల, మోములు వికసింపఁ గాంచి ♦ ముదితుండై శ్రీ
రామాభిషేక మతుల, కామెతగాఁ దగిన లగ్న ♦ మరయుఁడి యనిన్. ౯౪

తే॥ భవ్య లగ్నంబు రేపె రే♦పకడ నున్న,దనుచు సూహూర్తికులు నల్క–♦మనుజవిభుఁడు
విని యనింద్య తపోఽగ్రణి♦విమల సుగుణ,గణ్యుఁడు వసిష్ఠుఁ డిటువచ్చుఁ♦గాకయనియె

తే॥ దేవపీయూష మట్లరు♦దెంచు వానిఁ, గాంచి శుభ ముహూర్తము రేపె♦గాన మీరు
శ్రేయములు గూర్చు విధు లాచ♦రించి రాఁగ, వునకు వలయు నీతులను తె♦ల్పుఁడియనంగ

తే॥ తమియుఁదానుగా ముందేగి♦తపసి నరుఁడు,రాము సుందరోన్నతమంది♦రంబుఁదఱియ
మాని రాకయెఱింగి నం♦భ్రమము దొలఁక, నెనరు వచ్చి లోనికిఁగొని♦యేగె నతఁడు

క॥ నేరువఁ దగు శాస్త్రంబుల,గూరిమి విని తనివినొందు ♦ కొమరుని గని యో
వీరాగ్రగణ్య! రేపే, భూరమణుఁడు నీకుఁ బట్ట ♦ ముం గట్టుఁ జుమీ. ౯౬

క॥ ఉన్నవి నుడువఁగఁ దగిసవి, మన్నీనికి సావధాన ♦ మతివై విను మీ
విన్నవి మఱువక మనమున, నెన్నికఁ గొని యట్లు సడవు ♦ మిద్ధ చరిత్రా! ౯౭

క॥ హరి హరధాతల కంచెను, ధరాది భూతముల కంచెఁ ♦ దథ్యము కంటిఁ
స్థిర విబుధు లున్నతులు త, త్పర మతివై సలుపు తత్స ♦ పర్యలు వత్సా! ౧౦౦

క॥ అలిగి చెఱుపఁ గరుణించియుఁ, గలిమి నిలుపఁ గందువంబు ♦ గల వారలు వే
ల్పులె నొచ్చి విచ్చిరన నా, ర్యుల మహిమం గొలుచు బద్ద ♦ యున్నదె? వత్సా!

క॥ క్రూర గుణములకు మిక్కిలి, దూరుల చరణములు శిరము ♦ తొట్టఁ దెలిచి యిం
పారఁగ మాటాడుము నుడి, వారల దూషణము నేఁత ♦ వదలుము వత్సా! ౧౦౨

క॥ పొదలను ప్రిదులను వారల, ముదలఁ గొనియె విధియు నడచు ♦ మొగి నన నిఁక నె
య్యది గలదు పూజ్య పూజకు, నదృశం బిరు మెయికి నరయఁ ♦ జను నిది వత్సా!

క॥ పలుకు సుడివాలు శూలము, గలిగి వల్లతులైన ముగురు ♦ కర్తలకును ని
శ్చలత దయ తగవు లేదే, నలవడునే మేల్మి యించు ♦ కంతయు వత్సా! ౧౦౪

క॥ వసుధఁ జెలి యాది నప్త, వ్యసనంబులు నీకు లేని ♦ వగు నైన నవే
కసటుల కెల్లను కుదురులు, కసిమి లనుచు హృదయమందు ♦ కాంచుము వత్సా!

క॥ సమరస భావము గలిగిన, సమరమ్ములు గలుగ వసము ♦ స్రగ్గదు సేనల్
సమయవు తత్సుకృతస్థితి, యమరినఁ జెడఁగోర వలెనె? యరులను వత్సా! ౧౦౬

క॥ తనియఁగ నింద్రియములు కలి, మిని నిత్యము పెనిచి పాడి ♦ మిగులంగ దిటం
బున నేలుస దేల్చుడి య, ప్పని యసిధారా వ్రతంబు ♦ పాటిది వత్సా! ౧౦౭

క॥ హరి హర హిరణ్య గర్భులు, పొరసిన భుజ బలము పెంపు ♦ పొందిన యేనిఁ
నర వరులు సచివ బల మన, సరించుట బలీయమైన ♦ చక్కటి వత్సా! ౧౦౮

క॥ నరుల కమరులకు బలితపు, టరులగు నట్టుముల నిగ్ర ♦ హము చేయుటచేఁ
బెరుఁగునె సంపద జగముల, నరుదగు ప్రేమంబు మిగుల ♦ నడరక వత్సా! ౧౦౯

క॥ జనములె జీవముగాఁ దాఁ, దనువుగ నొప్పారు ధరణి ♦ ధవునకుఁ దగవ్వ
నెనరును నిచ్చలముగ ని, చ్చినచో జన్నంబు లేల ♦ చేయఁగ? వత్సా! ౧౧౦

క॥ ప్రియ వాక్యజ్ఞత యీగియు, జయము విమల గుణము శుద్ధి ♦ జతనము తగవ్వ
దయయుఁ బరామర్శము గల, నయ విదులం జేటు లలమి ♦ నలఁచునె? వత్సా! ౧౧౧

క॥ సిలుఁగులఁ దొలఁచుచుఁ ద్రాసుస, ములు పగిదిఁ దటస్థుఁడైన ♦ భూవరునకు మరి
త్రుల లక్ష్య సమీక్ష యెసగఁ, గల కాలము గాక కనులు ♦ గలవే? వత్సా! ౧౧౨

క॥ ధర ధూమకేతు లనఁదగు, తరుణుల వలలోనఁ జిక్కి ♦ తపియింపఁడయ్యో
సైరగను ఫేధను గలుగదు, నరళంబును లేదతనికి ♦ నమ్ముము వత్సా!. ౧౧౩

తే॥ తగ విమర్శింప నెడలేని ♦ తగవుపనులు, కోటగాఁగల ప్రాజ్ఞ వా ♦ క్కులకు లొంగి
తెరువు దప్పని విధియు వ♦ర్తించు వారి, కరుణ పడయ నదియు మేటి♦తెరువు వత్స!

తే॥ తత్త్వవిదుఁ డిట్లు పెక్కు వి ♦ ధాల సయము, భువన గర్భున కుపదేశ ♦ ముం బొనర్చి
యరయికను వెలిఁగించి న ♦ హ్రస్వ శీర్షు, నాలయంబుస కేతెంచె♦నతని తోడ. ౧౧౫

తే॥ శేష శయనుఁ డా లక్ష్మీశుఁ ♦ జేరికొలిచి, వేద పూత జలంబుచే ♦ వేగ జలక
మార్చి సద్విధుల్ చక్కఁగాఁ♦దీర్చి తెల్ల, దర్భలఁ బఱపి రామునా ♦ స్థలిని నిలిపి.

ఆ॥ రామచంద్రుఁ డందు ♦ రంజిల్ల నుపవసిం, పఁగ వసిష్ఠుఁ డేగి ♦ ప్రభుని కద్ది
తెలుప నతఁడు సేవ♦కులకు నాజ్ఞాపించె, లలిత రీతిఁ బురమ♦లంకరింప. ౧౧౬

తే॥ రామచంద్రుండు రేపు భూ♦రమణుఁడగుచుఁ, బట్టముం గట్టుకొన నుండెఁ♦బౌరులార!
పురముఁగైసేయుఁడని తల ♦ వరులు పూన్కి, భేరులఁ మొరయించిరి ♦ వేల్పులలర.

ఆ॥ గేయమాన విమల♦కీర్తి రాముఁడు రేపె, ప్రాభవంబు తోడ ♦ రత్న ముకుట
మును ధరించు నన్న♦మోదవాక్కు-లు వారి, కమృత మబ్బి నట్లు ♦ లయ్యెవినఁగ.

కం॥ జనములు కోలాహలముగ, ధ్వని చేసిరి తనిసి రాడి ♦ పాడిరి పులకల్
తనరఁగఁ బూరించిరి జే, నిని పొగడిరి తలవరులకు ♦ నినిచి రుపదలఁ. ౧౨౦

ఆ॥ ప్రేమతోడఁ బ్రజయు ♦ వేవెలుంగును కొస్తు, భమును సానవట్టు♦ పగిదినొప్పి
మునుపె యంద మగుచు ♦ మొనసిన నగరంబు, సంచుగా నలంక♦రించి నారు. ౧౨౧

కం॥ పలు రంగుల వెలయు పతా, కలు చూడఁ రాము కలిమిఁ ♦ గాంచెడు వేడ్కఁ
బలు వన్నెల పులుఁగులు వరు, నలుగా నప్పురము చేరు ♦ నరణిం దోఁచెన్. ౧౨౨

చ॥ పనితల నిద్దవమా తోడల ♦ వంటి యనంటులు వారి గొంతులం
జెనసిన పోక ప్రూఁకులును ♦ చెన్నగు వారి రదాళిఁబోలు సం
తనగల తారహారములు ♦ తత్కుచ సామ్య మహిష్ణు తప్త కాం
చన కలశంబులుఁ నగరి ♦ జానుగఁ గానఁగ నయ్యె నెల్లెడఁ. ౧౨౩

ఉ॥ అంబుధి సంభవుం దగులు ♦ నట్టి వినూతన తోరణంపుఁ గం
బంబులు వెల్గు గోపురపు ♦ ద్వారము లందలి డాలు సుప్రభా
తాంబుజ మిత్రుకాంతి వడ ♦ నగ్గలికంబుగఁ గ్రొత్త చంద మం
దంబుగ నొందియొప్పెఁ గను ♦ దమ్ములకుఁ మిఱుమిట్లు గొల్పుచుఁ.

తే॥ ధవళ కవచ రత్న స్తంభ ♦ తతులు భూతి, గలుగు నర్ధ నారీశ్వరు ♦ కైపు దోఁచె
విద్రుమ స్తంభములుమంచు♦విరియమఱిఁగి, యలరుమార్తాండురూపంబు♦ననుకరించె.

ఉ॥ ముత్తియముల్ మనోహరతఁ ♦ బూర్ణ శశాంకుని కాంతి వీవ నం
పత్తమ పద్మరాగములు ♦ ప్రాగుదయార్క గభస్తి లీన న

త్యుత్తమ నీల రత్న తతు ♦ లుత్కట గాఢ తమంబు నింపఁగా
గ్రొత్తగు వీథు లొప్పె గణ ♦ కు ల్దలిపించు దినంబులం బలెన్. ౧౩౬

ఉ॥ నృత్యము సేయు రథ్యములఁ♦నేరిచి కట్టిన తేరు లొప్పె సాం
గత్యము సేయ భూజగముఁ ♦ గాన నెరంగు విమాన పం క్తి నా
నిత్య లలాట పట్టములు ♦ నిచ్చలు శోభిలు దంతు లొప్పె నా
దిత్యునితోడ నాస నరు ♦ దెంచెడు పూర్వ దిగద్రులో యనన్. ౧౩౭

తే॥ పటిక గోడలఁ జేరిన ♦ వసునలందు, నిండు కెంపులు చీఁకట్లు ♦ నీఁగఁ జేయ
నచట నేశాఁడు నెడఁబాటు♦నరయ కుండ, జక్కవలు మది నెమ్మది♦నంతసిల్లు. ౧౩౮

తే॥ పూలజడి నీటిజడి గంద ♦ పొడుల జడియు, నాఁటి ముత్యాల జడి యెర♦ యంగ రాలు
నగల బంగరుజడి చేరి ♦ నెగడి జడిగఁ, దుఱఁగలించె మిక్కిలి యూప్ర ♦ తోళి కలను

తే॥ గంధగజములు కవచులు ♦ కటకపదులు, నైన వీరుల కైవడి ♦ నరుగు చుండె
వ్రేలు రశనా నితంబముల్ ♦ వెలయు సకుల, క్రియను కరిణులు నడచెఁ గిం♦కిణులతోడ

ఉ॥ పై పయి వృద్ధినొందు విభ ♦ వంబు సుఖంబు మనోజ్ఞతత్వముఁ
లోపము లేమిఁ గాంచి యిహ ♦ లోకముఁజేరిన వేల్పు లేమియుం
దోప కయోధ్యఁ జేరియును ♦ దూరము వచ్చియుఁ స్వర్గలోక మం
దే పరిగొంచు నుంటి మని ♦ యెంతయుఁ జింతిలుచుండి రచ్చటన్.

మ॥ వడిఁ గై సేసిన యప్పురో త్తమము భ ♦ వ్యంబై సురౌకంబు కై
వడి నొప్పార దశాననుం బలె నొన ♦ ర్పంగా నసాధ్యంబులౌ
కొడిమల్ పూని చరించు మంథర పురిన్ ♦ గోలాహల ధ్వానముల్
కడు వేధింపఁగ వీథిఁజేరి కనియెన్ ♦ గార్యంబులున్ హేతువున్.

సీ॥ కాంచి మంథర తగు ♦ కారణం బూహించి, త త్తఱమందు చి ♦ త్తంబు తోడ
వేదనతోఁ గోప ♦ వీక్షణంబుల తోడ, వడిచేతఁ దడఁబడ ♦ నుడులతోడ
ద్రిజగంబులకు నన ♦ దృశ పీడ యొనరించు, కడఁకతోఁ దొల్లి రా ♦ ఘవుని వలన
కార్ముక ముక్త మృ ♦ త్యఁ బాధితాంగయూ, కతము దలఁచి పెను♦ కనలు తోడ

తే॥ మణులతోఁగూడి విరియు తా ♦ మరలు గల్గు, పాల కడలి వీచికలఁ బ్ర ♦ వాళ లతిక
నాఁ గటాక్షముల్ పరవ మం ♦ చమునఁ బండి, యున్న కై కేయి కడ కేగె ♦ నుగ్రగతిని

తే॥ మృదుల నికచపద్మములు నో♦మిన వ్రతముల, వలన నుపమానతం బొంది♦ వెలయునట్టి
కై క బంగరు పదముల ♦ కడ వసించి, తడవె మెల్లనఁ గూరుకు ♦ తలఁగునట్లు.

తే॥ తడవ నుత్తమ సతి కై క ♦ తన విశాల, నేత్రముల నుండి పూ ర్తిగా ♦ నిద్ర విడమిఁ
గాంచి కట్టాఱడిం బొందు♦కలుచ రేఁచఁ, బలికె నిట్టులు నిర్బంధ♦ఫణితిఁ గుబ్జ.

తే॥ చెడుగుసేయువాలునుపోలి♦చిలుముగలుగు, రాహుకబళించువఱకుమా♦ఱునిమృగాంక
బింబమునుంబలె వెల్లువ ♦ విధినిరెచ్చు, దుఃఖములు సమీపింప ని♦ద్దుర వహించె?

ఆ॥ కొడిమ విసముఁ బోలు ♦ చెడుగరి గుజ్జట్లు, పలుకఁ గైక చాప ♦ పాణు లగుచు
నా కుమార వరులు ♦ నలి నున్న వారు ధ, ర్మంబు దలఁగరెట్లు♦మలయుఁగీడు? ౧౩౭

ఆ॥ పొగడఁ దగిన సుతులఁ ♦ బొందిన జనములు, కీడు దొలఁగి పో ను ♦ ఖంత్రు నిజము
శ్రుతులఁ బోలు రాము ♦ సాంపారఁగను నాకు, నాపదయును కలదె♦యవని యందు?

తే॥ గారమను నబ్ధి మునిఁగిన ♦ కైక యిట్లు, పలుక వంకరపాపంబు ♦ పగిది నొప్పు
కుబ్జయనుఁ, దూలె మేలిమి♦కూలె సిరియు, నేర్పు చేతఁ గౌసల్య య♦న్నియుఁగడించె.

తే॥అనుడుఁ గైకయిట్లనుభ ర్త♦యధిపుఁడగుడు, పొగడఁదగుగుణాభరతుండు♦పుత్త్రుఁడగుడు
నింత కంటెను కౌసల్య ♦ కేమి కోరఁ, దగిన సుఖ జీవితం బింక ♦ధరణిఁ గలదు? ౧౪౦

తే॥ వీరులు హసింప మగపాడి♦దూఱువడఁగఁ, దాటకంజంపురాముఁడు♦త్సాహియగుచు
నెల్లి రాజ్యాభిషేకంబు ♦ నెనయఁగలఁడు. కడకుఁ గౌసల్యగాంచు సు♦ఖంబు నిదియ.

తే॥ అనుచు మంథర యవ్వార్త ♦ వినుచు నంతఁ, గైక కౌసల్యల యెడంద ♦ లేక మగుచు
భేదముంబొందకుండె భూ♦విభుఁడుదశేర,థుండు కైకేయిమదిఁజొచ్చి♦యుండఁబోలు

చ॥ కలిగిన గొప్ప ప్రేమ యను ♦ కంధి విరావము తోడ నుబ్బఁగాఁ
గలఁగని నిండు చందురుని ♦ కైవడి నొప్పు మొగంబు తేటయై
వెలయఁగఁ గైక యుల్ల ముస ♦ వేడుక యెల్లను మీఱ మూఁడు వ
హ్నులకు శిరో విభూష యన ♦ నొప్పిన రత్న సరం బొసంగఁగన్. ౧౪౩

ఉ॥ వంచక దాసి నేత్రముల ♦ వహ్ని కణంబులు రాల జూచె గాం
ద్రించె నదల్చెఁ దిట్టె బెద ♦ రించె రదంబులు గీఁకె భూషలం
ద్రెంచెను నెత్తి గొట్టు కొనెఁ ♦ ద్రెళ్లెను బోరున నేడ్చె వెక్కిఁ గో
పించెను రత్నహారమును ♦ ద్రేసెను మేదిని పల్లమేర్పడన్. ౧౪౪

ఉ॥ వేసటఁ జూచి చూచి యవి ♦ వేకిని వింత యెఱుంగలేవు పె
ద్దోసము లేమి నింకఁ జెడి♦పోయెదు పుత్రుని తోడ నీవు, నా
కోసలరాజ పుత్త్రి తన ♦ కోరిక నొందెను నీ సపత్నికిన్
దాసుల కింక నేఁ జిరము ♦ దాస్యను సేయఁగఁ జాల నోర్పుమై. ౧౪౫

తే॥ అవనిజయు రాఘవుఁడు నున్న♦తాననములఁ, గ్రాల నీపట్టి యట నిల్చి♦కేలు మోడ్చి
పనుపు సేయ నీవొందు సం ♦ బర మదేది?. దీనఁ బొందిన నీమన ♦ స్థిరత యెద్ది? ౧౪౬

ఆ॥ తన మేలుఁ మది నెన్నఁడుఁ మఱువ దా ♦ తంత్రజ్ఞ కౌసల్య, త
త్తనయుండో తన తండ్రి రాజ్య రమఁ దాఁ ♦ దక్కించు కొన్నాఁడు, నీ

తనయుం డెల్లను నీఁగెఁ జచ్చి నతఁడోఁ ♦ దక్కెఁమియుం గాఁడ, యే
మని నీదుఃఖము దీర్చి కొందు భరతుఁ ♦ హా! నీవు కన్నావోగో! ౧౪౭

చ॥ ధరణిని రాముఁడే యతని ♦ తమ్ముఁడు లక్ష్మణు తోడ నేలుచో
భరతుఁడు వాని తమ్ముఁడును ♦ భారపు జీవిత కాల మంతయుఁ
దోరలఁగ రాజ్యము న్విడిచి ♦ దుర్గమ కాసన సీమలందు దు
ష్కర తపముల్ వ్రతంబులును ♦ చల్పఁగఁ బంపుట మేలు చూడఁగఁ.

తే॥ రథ గజాదులఁ గల్గి భూ ♦ రమణి వలచు, నంత సుందరుఁడై రాజు ♦ లందు లెక్క
పెట్టఁ దగినట్లు భరతుండు ♦ పుట్ట లేదు, కాన గిట్టుట యే మేలు ♦ కాదె తలఁప. ౧౪౯

తే॥ పుణ్య హీనుని భరతుని ♦ మున్నె తండ్రి, యాజ్ఞ యొసఁగి కారడవి ద ♦ వ్వరుగు సట్లు
వడిగఁ బంపిన హేతు వి ♦ ప్పట్ల నాకుఁ, దెల్ల మయ్యెఁ; బట్ట పగట ♦ దీప మేల? ౧౫౦

తే॥ భేద బుద్ధి మనంబునఁ ♦ బెట్టి యిట్లు, రాజ్య మాతని కిచ్చు కా ♦ రణము వలన
తండ్రి క్రూరుండు తల్లియు ♦ దైత్యరాలు, చిన్ని భరత! నీవే మిఁకఁ ♦ జేయు దయ్య

ఉ॥ రాజ కులంబునం బొడమి ♦ రాజ గృహంబుననే పెరింగి పై
రాజ గృహంబు సొచ్చి మఱి ♦ రాజ కళత్రమ వైతి వయ్య నీ
వోజను వేల గానని మ ♦ హోగ్ర విపజ్జల రాశిలోఁ బడం
గాఁ జనుచుంటి చెప్పినను ♦ కానవు నీకును లేదు బుద్ధియుఁ. ౧౫౨

ఉ॥ విద్యయు యౌవనంబు సల ♦ విం గనరాని బలంబు మేల్ ధను
ర్విద్యయుఁ బేర్మి యందమును ♦ వీర్యము శీలము సద్గుణంబులుఁ
హృద్యముగాఁగ నీసుతుఁ ♦ కేర్పడి యుండుట శాడ్వలంబుపై
నుద్యమ మొప్ప దేన సుధ ♦ నొ ల్కఁగఁ జేసిన చందమయ్యెఁగా!. ౧౫౩

తే॥ నాల్క చేదగు నట్లు మం ♦ థర వచించు, చెడుగు పలుకులు మండెడు ♦ చిచ్చునందు
ప్రాజ్యముం బోసినట్లు కో ♦ పంబుఁ బెంపఁ, గనులు కెంపుగదురఁ బల్కెఁ ♦ గైకయిట్లు

చ॥ దినమణి యాదిగాఁగఁ గుల ♦ ధీరులు ప్రాణ ధనంబు లూడినఁ
దనరిన నీతి మార్గమును ♦ తప్పరు; కేకయ వంశ నిశ్రుతుల్
మనుకుల మాఱు దూఱువడు ♦ మార్గము దెల్పెదే? క్రూరురాల! యే
మని వచియించి తిట్టు లిఁక ♦ నాడకు జీవము లింత తీపయే. ౧౫౫

చ॥ తనయఁగనాకు మేలల్గుపు ♦ దానవు కావిఁక నాదు పట్టికిం
జనవున శ్రేయము బొనరఁ ♦ జల్పెడు దానవు కావు రాచ పా
డిని గమనింప నీకును ఘ ♦ టింపదు లగ్గు వివేకహీన! నిఁ
గొని కలుషంబు దుర్విధియుఁ ♦ గోరిక నార్పఁగ నాడి తివ్విధిఁ. ౧౫౬

ఉ॥ పుట్టిన గిట్టిన న్నరులు ♦ పొందుట వీడుట కీర్తియే యనఁ
జుట్టలు వీడినఁ గుణము ♦ చూఁడిన నీతి విపర్యయ స్థితిం
బట్టిన వీఁక దప్పినను ♦ పాడి తపంబులు మూఁట పొందినం
బుట్టిన వంశ ధర్మమును ♦ పో విడువం దగునే నరాశినీ! ౧౫౭

చ॥ నిలువక పొమ్మ్ము నాయెదుట♦నిల్చి దురాపము లల్పవాక్యముల్
పలికిన నీదు నాలుకను ♦ పచ్చడి సేయక యోర్చి మానితిఁ
బలుకకు మిద్ది యొడ్లు వినఁ ♦ బాప ఫలంబును తప్ప కొందెదో
పలువ! దురాత్మురాల! యిట ♦ వాగకు మూయము నోరి నింకనేఁ. ౧౫౮

చ॥ వినమును తీసివై చినను ♦ వీడక ప్రాణిని కష్టపెట్టు న
న్లైనఁగి తదీయవాక్యముల ♦ కించుక జంకక కుబ్జ యోర్పు మై
గుసుమలతా! మదాశ్రయమ! కొంచక మెక్కఁ సమైన నీకు మే
లొనఁగు హితోక్తులఁ విడువ ♦ నోప నటంచును పట్టెఁ బాదముల్. ౧౫౯

తే॥ జ్యేష్ఠునకే రాజ్యభారంబు ♦ చెల్లునన్నఁ, దండ్రి కంకె రాముఁడు పిన్న ♦ తండ్రి కాఁడె
తోడి దీనికి సంగీక ♦ రించె ననఁగ, భరతునకు నీయ సక్రమ ♦ భంగ మగునె? ౧౬౦

ఉ॥ ధర్మము నిండు ప్రేమగల ♦ తాపస వర్యులకైన రాడమా
శర్మము నొందు నాపిదపఁ ♦ జయ్యన మాఁట స్వభావ ముల్లస
త్కర్మలె యయ్యు నింతవడి ♦ కష్టము గూర్పని వారు మీఁద దు
ష్కర్మవు లాచరింతు మదిఁ ♦ గాఁకయ సెందుచుఁ గ్రుంగునట్లుగఁ. ౧౬౧

తే॥ నూనుఁ డోలికయైన న ♦ నూయ యెడఁద, గలుగు కౌసల్య కత్యంత ♦ బలము గలుగు
నీకు నీకొడుకున కామె ♦ నెనరు చేసి, యిచ్చు నల్పంబు గాక వే♦తేమి గలదు? ౧౬౨

ఉ॥ ప్రేరణ సేయు కష్టమును ♦ బీదఱికంబును దొట్టి నిల్వ ని
ర్ధారిన వారికిఁ సవతిఁ ♦ గోరి యొసంగెదో? సిగ్గు నొందెదో?
మాఱని సంకటంబునను ♦ మాఁడెదొ? యూరక పొమ్మటందువో?
యీరహి జీవితంబు భరి ♦ యించెదో? కుందెదో? క్రుంగికూలెదో? ౧౬౩

ఉ॥ ఏమి యొసర్పు నీయెడఁద ♦ నెంచితి వింకను కొన్ని నాళ్లలో
లేమిని దీనతఁ మది చ ♦ లింపఁగ నిన్నను తల్లి దండ్రులో
ప్రేముడి చుట్ట పక్కములలా ♦ వేడగ వచ్చినవారొ కాంచుటల్
నీమహిమమొ? సీసవతి ♦ నిక్కపు సంపదయో వచింపుమా? ౧౬౪

చ॥ చనవును చూపు నీపతికి ♦ జంకియె నిక్కము సుమ్ము జానకీ
జనకుఁడు రాము మామ చని ♦ జక్కఁగఁ జేయఁగలేకపోయె నీ

జనకుని యింక నాతనికి ♦ సౌఖ్యమయంబగు జీవితంబు గ
ల్గునె? నినువోలె నాఁబడిని ♦ కుందఁగఁబుట్టిరె యేరు వీటిఁజీ! ౧౬౫

తే॥ క్రూర శాత్రవుల్ తండ్రి మాఁ♦దొక్కినఁ బోక, వీర లెంతమాత్రముతోడు ♦ గారుగాన
జయ మందెట్లబ్బు? నీవు నీ ♦ జనుల తోడఁ, జెడఁగ దుఃఖాబ్ధిఁబడ సాహ ♦ సించి తిట్లు

కం॥ నీ ముద్దు కొమరుఁ జెఱచితి, వీ మహిఁ తొలుదొల్త నబ్బు ♦ నెవ్వని కతని గా
రాము సుతుల కమ్మెయ్దు నా, పై మాటిక యల్లె వారి -వారికి నబ్బున్. ౧౬౨

ఆ॥ పలువ దాసి యిట్లు ♦ పలుక దివ్యుల మాయ, వలన వారు పొందు♦ వరబలమున
ఘనులు చేయు తపము ♦ కతమునఁ గై కేయి, విమల మనము మాఱి ♦ వెడఁగునొందె

తే॥ సురవిరోధుల క్రౌర్యంబు ♦ సురల తపము, పండి ప్రేరేపఁగ మధుర♦వాణి కరుణ
వీడుటఁ గదా రాముని ♦ వినుత కీర్తి, సుధను ద్రావుచున్నారలు ♦ సుజన వరులు

తే॥ అట్టి కై కేయి మంథర ♦ నలరఁ జూచి, నన్ను ప్రేమించి నా పుత్త్రి♦నకు నయంబు
నేయుదానవు ముకుటాభి♦షేకమతఁడు, పొందువిధమది పొసఁగఁ♦దెల్పుమ యటన్న

తే॥ దాసి యిట్లను కై మోడ్చి ♦ దైన్యమింక, నీకుఁగల్గునె? నావాక్య ♦ నియతి విడక
జరుగుదే నయోధ్యయెకాదు ♦ జగములెల్ల, సంతరింతు నీసుతునకుఁ ♦జదురు రాల!

తే॥ అరసి చెరఁగి గాలించి వా ♦ క్యం బూకండు,పలికెదను వినుమున్ను శం♦ బరుని కలన
గెలుచు నాఁడొనఁగిన వర ♦ ములను రెంటి, నిపుడు పడయుము విడక ప్రా♦ణేశునొద్ద

తే॥ ఒకట మేదినిఁగొని మతి♦యొకట సవతి, కొడుకు రాష్ట్రంబు త్యజియించి♦ఘోరకాన
నముల నలయ సంపుమునమ♦ స్తముష్ఠలించు,ననియెనొడలియల్లుడవంక♦యమరుకుబ్జ.

తే॥ దాసియూరీతిఁబల్క♦నం♦తసమునొంది, యలమికొనుచుఁ గైకయమూల్య♦హారమమిత
ధనమొసంగి నాసుతునకు ♦ ధరణియెల్ల, నిచ్చితీక రాజమాతవు ♦నీవ సుమ్ము. ౧౭౮

తే॥ మంచి వెరవు బోధించితి ♦ వంచితముగఁ, బొట్టివారికిఁ బుట్టెడు ♦ బుద్దులనుట
నిజము;నేఁడు నాకోరికల్ ♦ నెగ్గుటొ పతి, కడన జీవముల్ వదలుటొ♦గలుగుఁ బొమ్మ

మ॥ అనుచుం దాసిని సాగనంపి సుమశ♦య్యం డిగ్గి నీలంపుఁ గొ
స్తును విప్పెక్ విరులక్ విదిర్చెను శిరో♦భూషల్ త్యజించెక్ మహో
ఘన జీమూతమునక్ మఱింగిన నన ♦ ఛత్రు న్నిశానాథు బై
లునకుం దీసిన లీలఁ దేనియ కళు♦ ల్మ్రాగక్ రొదల్సేయుచున్. ౧౭౬

చ॥ పెరిఁగెడు కీర్తి వల్లికను ♦ వేరులతోఁదెగఁద్రుంచె నాఁగ బం
ధురలసదంగమా శశనఁ♦ ద్రుంచి విదుర్చుచుఁ గాలి యందెలక్
వర కటకంబులం దిగిచి ♦ వైచి శశాంకు కలంకు దుడ్చు వై
ఖరి నుదుటక్ రహించు తిల♦కంబును బోఁదుడిచెం దటుక్కునక్. ౧౭౭

చ॥ తొడవుల నొక్కొకండుగను ♦ త్రుంచి చెదర్చి ధరాతలంబుపై
బాడవగు వెండ్రుకల్ వలపు ♦ పొంపిరి వోవగ విప్పి కన్నులం
బడమిన యంజనంబు వడి ♦ ధారలుగాఁ గరఁగంగ నేడ్చుచుం
బుడమిని పొర్లుచుండె నట ♦ బువ్వలు రాలిన తీఁగపోలికన్. ౧౨౮

ఉ॥ పెచ్చగు తాపమొంది పృథి ♦ వింబడు జింకను పోలి నృత్యముల్
మచ్చికఁ జేయు నెమ్మి పురి ♦ మడ్చి యడంగిన భాతి సీత యన్
లచ్చి యయోధ్య వీడుటఁ ద ♦ లంచి ముదంబున నామె యక్కయం
దచ్చుగఁ జేరినట్లు పడి ♦ యూఱట నొందుచు నుండెఁ గైక దాన్. ౧౨౯

౩. కైకేయీ పటలము. (౧౧౦)

తే॥ అర్ధరాత్ర మరుగు నంత ♦ నవని విభుడు, కార్యనిర్వాహకులగు భూ ♦ కాంతు లెల్లఁ
గొలువ వీణాధ్వనియులోనఁ ♦ గుందఁదగిన, మధురవాణి కైకేయి వే ♦ శ్మమునకరిగె. ౧౩౦

ఆ॥ వెంట వచ్చిన రాజులు ♦ వినతులగుచు, వాకిటను నిల్వ దశరథ ♦ పార్థివుండు
పరిజనంబులతోడ లో ♦ పలికి నేగి, పడక వీడిన కైకేయి ♦ కడకు నరిగి. ౧౩౧

తే॥ కాంచి చలియించి కలఁగిన ♦ కత మదేది, యనుచుఁ జింతించి పిడియేఁ ♦ గునువహించు
వసగి జంబట్లు కైకను ♦ తన కరములఁ, గ్రుచ్చి లేవంగ నెత్తెన ♦ కూర్మిజేఁడు. ౧౩౨

తే॥ కాంతు ప్రాణములం బోలు - కైక తన్ను, తడవియెత్తిన దీర్ఘహ - స్తములఁద్రోచి
వైచి చలియించు మించు నా - వఱలి నేలఁ, బడి పలుకకుండ నూర్పులు - విడువసాగెఁ. ౧౩౩

చ॥ అదిగని రాజు బిట్టులికి ♦ యంగద యెయ్యది సంఘటించె? నీ
యెదకుఁ గలంక గూర్చు జను ♦ లేదు జగంబుల నున్నఁ జావు వో
దుదు రెటువంటి వారయిన - దోయలి! యెందిన దేదొ తెల్పి యూ
పిదప గ్రహింతుగాక పృథి ♦ వీపతి కార్యము లంచుఁ బల్కఁగన్. ౧౩౪

తే॥ విభుఁడు పలికిన పలుకులు ♦ విన్న కైక, మొగులుఁ బోలు కనుల బాష్ప ♦ములు తొనంకి
స్తన గిరులు నిండ నాయెడ ♦ నెసరు గలుగు, నేని నాఁడిచ్చు వాని నేఁ ♦ డిమ్మనంగ

తే॥ ఆ మెయుద్దేశ మెఱుఁగని ♦ యవనిపాలుఁడు, మెఱుపు తెఱఁగున నవ్వి యో ♦ మెలఁతవినుము
నీ కుమారుఁడు శ్రీరాము ♦ ని పయి నాన, వరము లిత్తు నించుకయు లో ♦ పంబు సేయ.

తే॥ అని పలుకఁగైక నామది ♦ నడరు చింత, దీర్తువేని వేల్పులె సాక్షి ♦ తేట పడఁగ
నాఁడు రణ రంగమున మెచ్చి ♦ నాకొసంగు, రెండు వరముల నేఁడు గోరెద ఫలింప.

తే॥ దృఢమనస్కయా కైకేయి ♦ యెడఁదఁగనక, వరముగొన నింతతడఁ బాటు ♦ వసటవలదు
నా బరువు తగ్గ నిత్తు నీ ♦ నాఁడె కొనుము, తెలుపుమదియేదొ యని రాజు ♦ తిలకుఁడనియె

ఉ॥ క్రూరుల లోనఁగ్రూరఁ, తన ♦ కోరిన రెండిట నొక్క–దానిచే
ధారణి నాతనూజునకుఁ ♦ దప్పక పట్టము గట్ట నొక్కటన్
నారలు గట్టి దుర్గమ వ ♦ నంబులలోఁ బదు నాలుగేండ్లు నీ
తారమణుండు చేర; నని ♦ ధైర్యము మీఱి వచించె రాజుతోఁ. ౧౯౯

తే॥ నాగముం బోలు కైకేయి ♦ నాల్క–నుండి, తాపకర వాగ్విషంబు తఁ ♦ దాఁకునంత
వడఁకి యొడలెల్ల నుడుకఁ భూ ♦ వరుఁడు సోలి, హగ రడంగు నేనుఁగు వలె ♦ భూమిఁగూలె

తే॥ ఉర్విపై ఁబడి పొరలిన ♦ సార్వ భౌము, నధిక దుఃఖముఁ దెల్ప సమర్థు ♦ లెవరు?
ఉమ్మలిక వడి ముదురంగ ♦ నుడికి యుడికి, కొలిమి నిప్పులఁ బోలె నూ ♦ ర్పులను విడిచె

ఉ॥ నాలుక వాడి యెండెను మ ♦ నంబు చలించెను కుంది ప్రాణ ము
ర్వ్యాలల నూఁగె నేత్రయుగ ♦ మచ్చుగ రక్తము లొల్కె–నష్టముల్
తూలెను చేయఁదగ్గదియె ♦ తోఁచక చంచలతఁ భజించె మూ
ర్ఛాలసతఁ సమస్తము ర ♦ యంబున లేనిద యయ్యె నంతలో. ౧౯౨

తే॥ పదరి జీవముల్ తపియింపఁ ♦ బార్థివుం డొ, కింత తెలివొందుఁ గుములఁగ ♦ నేడ్చు నిల్వ
యత్న మొనరించి మఱి కూలు ♦ నాఁ డయఁగఁజిత్రముం బోలెఁ జూచును ♦ చేష్టదక్కు–

ఉ॥ పాపినిఁబట్టి కొట్ట మది – భావన సేయు మడంతి యంచు రా
నోపిన నిందకుఁ బిడియ – మొందు వ్రణంబున బల్లెముం బొరం
జోపిన నొచ్చి కూలు కరి–చొప్పునఁ దల్లడ మందు లోని పెం
దాపముతోడ నూర్చు కను – దమ్ములు పోయిన యట్లు దూపిలుఁ. ౧౯౨

ఉ॥ స్తంభమునందు గట్టువడు – సామజముం బలె భూవరుండు సం
రంభము దక్కి దూషటిలి – ప్రజ్ఞదొలంగి యలంగుచుండఁగా
జంభ విరోధి ముఖ్యులును – జంకి వడంకిరి లోక విప్లవా
రంభము దోఁచె నైనను క – రంగదు కైక మనంబు నుంతయుఁ. ౧౯౩

తే॥ భర్తచింతను గని భయ–పడఁగ లేదు, మనసు కరఁగదు బిడియంబు – గొనదటంచుఁ
బలుక సిగ్గగుఁ బెద్దలు – వంచనం బె, యువిద జన్మమందురు దాని – కూఁత యనరు.

తే॥ అట్టిసితి నున్న కైకేయి – నట్లెచూచి, నీవు ప్రబసితివా? లేక – నేర్చినట్టి
వంచకుల బోధ కలదో? నా పైన నాన, నిజము వచియింపుమని పల్క–నృపతియుండు.

క॥ "నాథా! నే భ్రమియింపను, బోధించిన దింతలేదు ♦ మున్నొనఁగిన వే
సాధింతు నీయవేనిఁ, వేధింపఁగ నింద నిన్ను ♦ విడుతు ననువులఁ.

తే॥ రాముఁడే ప్రాణమగు దశ ♦ రథ విభుండు, వెలఁది పల్కు–నగము విని ♦ వినక మున్ను
చూఁడు బొబ్బపై బల్లెంబు ♦ గాఁడి నట్లు, లై నఁ దపియించి యుచ్చి ♦ యుమిత్రాలె

చ॥ త్రిజగము లంధు గెల్పుగొని ♦ తేజిన ధీరుఁడు, కాలకూటమా!
భుజగము! ఘృత్యువా! యనును ♦ మూలుగు మూలుగు విహ్వలించు మై
గజగజలాడ నేలఁబడుఁ ♦ గ్రమ్మఱ లేచును సత్యవాక్యమే
నిజముగ నన్ను చంపె ననుఁ ♦ నెంబలి ధర్మువె చెడ్డదా ననుఁ ౨౦౦

తే॥ వీరవరులు వీర్యంబులు ♦ బీఱు వోవఁ, జెనకి నాతఁడు జగము న ♦ స్త్రీకముగను
వాఁడి వాలున ఖండించి ♦ వై చియేను, నధము లొందు దుర్గతిఁ గొందు ♦ ననుచుఁ గనలు

తే॥ సత్యకీర్తియు దశరథ ♦ చక్రవర్తి, కేలు మోఁదు నాడుగొఱుకుఁ ♦ గీడెయయ్యె
సత్యమున ననుఁ గంపించు ♦ సంతపించు, నిప్పుపై ఘృతమట్లు గుం ♦ డెయుఁగరంగ ౨౦౧

సీ॥ సత్యవాక్యంబు ర ♦ క్షణము త్యజించి శి, క్షించినఁ జెడుగె యి ♦ చ్చినను చెడుగె
కలదని మోర్చుట ♦ కంటెను తన పట్టు, వదలని పాపినీ ♦ వధముకంటె
యాచింపఁబోఁ కార్య ♦ మని లేచి కట్టుగం, బముల లాగెడు ముద ♦ వాహణముల
బలము గలట్టి రా ♦ జులు ముందు తొడరి పూ, జించెడు చరణ రా ♦ జీవ యుగళ

తే॥ మనుష్యుఁ, దశరథుఁ డంత దో ♦ సములఁ ద్రోవ, దలఁచు వారలఁ బోలి రాఁ ♦ గలుగుమేలు
కలఁకయేని శాంతము కావఁ ♦ గలదె యయ్యంఘ్రి, దలఁచి భూపతి కైక ♦ ధములవ్రాలె.

క॥ నీకొడుకు రాజ్య సంపద, గైకొనఁ డటు కొనిన జగము ♦ కై కొనదెపుడుఁ గా
లోకమునఁ గీర్తినిలువదు, నీ కగ్గనది నింద యొకటె ♦ నిక్కము పడఁతీ! ౨౦౪

సీ॥ త్రిదశులు నంగీక ♦ రింపరు మర్త్యులు, ప్రాణము ల్విడుతురు ♦ పంకజాక్షి!
తక్కువారల కథ ♦ తడవంగనేల? నీ, వెవ్వరిఁ గొనిరాజ్య ♦ మేలు దాన
వేను పల్కుట వల్ల ♦ నే నమ్మతించిన, రాముండు నీదు పు ♦ త్రకుఁ గటుతె
తప్పక యొసఁగు; వ ♦ దాన్య కేకయుని పు, త్రీ! నాదు కన్ను ల ♦ ర్థింతువేని

తే॥ యిపుడ యొసఁగెద జీవంబు ♦ లింతువేని, నీవశమ కావె వరము లే ♦ నియును ధరణి
మాతృమున్నూనుము వేఁ డొండు ♦ మఱువుమబల!, నాపయిం దయయించైన ♦ జూపఁదగవె?

సీ॥ ఇచ్చితి ననిపల్కి ♦ యిఁకఁ దప్పఁగాఁ జాలఁ, బెను వగముంచి త ♦ పింపఁజేసి
నొంచకు మిట్లు యా ♦ చించినఁ బ్రూరపి, శాచ మేనియుఁ దల్లి ♦ చాయనిచ్చు
నిన్ను మిక్కిలి వేఁడు ♦ నీ మగనికి దీని, నొనఁగినఁ దొనఁగులు పొనఁగు నేమి?
యన్ని భర్తృతను వేఁడఁ ♦ దనసాటి తానౌచు, పిడుగుల ముద్దయూ ♦ చెడుగు నైక

తే॥ మున్నె వరము లొనఁగి యిప్పు ♦ పొక్కి యోట, గొనఁగ వేమండు? నీకసత్య ♦ మునుభర్తృ
నెవరు గల వారలో భువి ♦ నెక్కుఁగనైతి, ననుచు మది నుంత కరఁగని ♦ దై వచించె.

సీ॥ శల్లకీమృగము యె ♦ ట్లుండు గని నిత్యశీలిపూ, పాలుఁడా వాక్యంబు ♦ వాలకించి
జీవంబులుడుక మూర్ఛిల్లుచు నోర్చుచు, నీవనిజాధిపా ♦ మెంచిమూఁగఁ

జిలుమును చిమ్మును ♦ గలిపి చేసినయది, భూనుచు లజ్జించుచు ♦ నావిలేని
మనుజు నైఖరి నుండి ♦ మరల నిట్టూర్పులు, విడిచి దీనత దోప ♦ వేడికొనుచు

తే॥ నీకొడుకె రాజ్యమేలును ♦ గాక నీవు, స్వేచ్ఛ నధికారమును జర ♦ పింతు గాక
యింత వశమగుఁగాక పా ♦ లింతుగాక, యొనఁగితిని తప్పి దానికై ♦ విసుగనేను. ౨౦౭

సీ॥ నాప్రాణములను నా ♦ నయనంబులంబోలి, భువిఁబ్రాణి తతికెల్ల ♦ బుత్రుఁ బోలి
నడఁచు నాకొమరుఁ డీ♦పుడమి పీడకయుండు, మాత్రంబు కరుణింపు♦మకురవిడుము
తెలియ సత్యమె వేరు♦ తెగఁగోయు కార్యమూ,టకు నిట్లు వందువాఁ♦డను మృగాక్షి
నాల్క-పిడుచగట్టె ♦ నాకుమారుఁడు కన్ను, మఱ్ఱుఁగగునేని నే ♦ మఱిఁగి చత్తు

తే॥ నాదు జీవముల్ నిను శర ♦ ణంబు వేఁడు,చున్న వని యీమె పదముల♦నొత్తఁగఁ గైక
యిచ్చి యడుఁగకు మ్మనుట నీ♦కెట్లు పాడి, యమచుఁ ద్రోపాడె నిందయు♦నగడు గాసక

తే॥ కఠిన పాషాణహృదయ యీ ♦ కై కయట్లు, పలుకఁగొమరుండుఁ గానకు♦ వెలలుమున్నె
నేను జీవముల్ నీఁగుట ♦ నిజమటంచుఁ, బిడుగుపడు కొండవలెరాజు ♦ పృథివిఁ ద్రెళ్లె

తే॥ త్రెళ్లి క్రూర దుఃఖాంబుధి ♦ దిగి మునింగె, మునిఁగి దరి గానకావ్యాళ ♦ ముఖ కఠోర
వాక్కు- గుండెల నగలింపఁ♦ బాపచరిత, నీచతకు సహింపక పడి ♦ నేలఁ బొరలె. ౨౧౦

చ॥ సతులిల జీవితేశ్వరులు ♦ చావక మున్నె సుఖంబు రోయుచున్
బ్రతుకు త్యజించి రా యశము♦ బ్రాతిగఁ గోరక యింతదాఁక ద
త్పతుల వధించు నారులను ♦ ధారిణిఁ గానము వంశ నాశినీ!
పతి నిటు నీకరంబులనె ♦ పాపపుఁ జిత్రవధం బొనర్తువే? ౨౧౧

ఉ॥ పాపము లెక్క-లేదు కుల ♦ పద్ధతి మాడ్చితి ధర్మ వెంచవున్
దాపము నొందవున్ గరుణఁ ♦ దారొక్కని చంపితి వాక్కరాగ్నిచే
వేఁపుచుఁ దీపి ప్రాణముల ♦ వెంపర లాడి వధించి తింక నే
పాప మెఱుంగ కుండు ప్రజ ♦ ప్రాణములం గొన నాన చేసితే? ౨౧౨

చ॥ ముగుదతనంబు జంకు బిడె ♦ ముఖ్ నెతి భూషలుగాఁ గలాతలే
మగువలు; కీర్తికై బిడుము ♦ మన్నన సేయుట లోక ధర్మమా
తగవు గణింపరేని వని ♦ తల్ మగవారల లోనఁ జేరఁగాఁ
దగుఁ జెలి రూపుఁబట్టి వని ♦ తాతతిఁ జేర్చుట యెట్లు పొందగున్? ౨౧౩

క॥ బలమున బుద్ధిని రాజుల, గెలిచితి దేవతలవఱకు ♦ గీమున నొక స్త్రీ
వలఁ దవిలి చెడితి ననియెడు, బలు నిందం బొంద నిపుడు ♦ పాలైతిఁ గదే! ౨౧౪

క॥ మేరుగిరి చేఱు మేరువు, తో రాజిలు కరణి వెలయు ♦ దోర్యుగళుండా
భూరమణుఁ డగలుఁ బొగుల్చు, దూఱుఁ బోరలు లేచుఁ జూచు ♦ దూపిల్లు వెలన్,

అ॥ ఒఱలి యొఱలి ధూళి ♦ నెఱయఁ బొరలు రాజ, వరుని గారిచి కైక ♦ పదరి పలికె
వరము లిత్తువా? భ ♦ వ త్సన్నిధినె యిప్డు, ప్రాణములఁ ద్యజింతు ♦నా? వచింపు

అ॥ విరిసి యెరిసి జీవ ♦ వితతిఁ ద్రావెడు వహ్ని, వంటి కైక మతియుఁ ♦ బలుకు నిట్లు
ఒక్క-రాజు సత్య ♦ మొగిఁ గావ నొడలిని, కోసియాఁడె? యిచ్చి♦కుఁద ఫలమె?౧౧౭

ఉ॥ చచ్చునదే యటంచు మతి ♦ చచ్చియు స్త్రీ కొల చుట్టనంచు జే
డిచ్చితి నిచ్చితిం గొమరుఁ ♦ డేలఁగ దుర్గమ కాననంబు నే
జచ్చి దివంబు నేలుదును ♦ చావక నెత్తిని గట్టు కొంచు నీ
విచ్చను రాజ్యమ్ జలధి ♦ నీఁది దరిం గనలేక క్రుంగుమా. ౧౧౮

చ॥ పలుకఁ దొడంగు మున్నెనగ ♦ పాలు కొలఁ ముగియించు కతి నాఁ
జెలఁగు మనోవ్యథం గుదురు ♦ చెందని వాఁడయి చేష్ట దక్కి-తే
డిలఁ బడి యట్లుపల్కె- మది - నెంచిన దట్లు గడించి కైక పే
రలరున లోన నుబ్బుచు ర - యంబున సెజ్జకుఁ జేరె నెమ్మదిఁ. ౧౧౯

చ॥ అతిశయమైన నాళ్లనొక ♦ ప్రాణముఁ బోలిన మేటి కార్య సం
తతు లొనరించి వెండి పరి ♦ తాపమునొందిన భ ర్తఁగాంచి యీ
యతివ రవంతయైన నడ ♦ లందదు నవ్వెడి దీనిఁగాంచి యే
గతిఁ దలయెత్తనౌనని వ ♦ గ జనెఁ జల్లని రేవెలందియున్. ౧౨౦

తే॥ కైకవలనఁ దద్వరునకుఁ♦గలుగు చెడుగు, గని కలఁగి ఱొక్క-లనియెడుం♦కరములఁ గొని
కడుపు మోఁది కొనుచు నేడ్చు♦కరణిఁ దోఁచె, కొక్రొకోయనుకడజాము♦కోళ్లకూఁత.

తే॥ మదవతులకాలియండెల-రొదలఁబోలి, కొలఁకులందుమ్రోఁతలయందుఁ-గూడికూయు
పక్షులరుతంబు కైకేయి ♦ పరుసుగాంచి, మండి లోలోనఁ దిట్టెడు ♦ మాడ్కి-నుండె.

తే॥ మఱువఁ జాలని భద్ర నా ♦ మంబు గలుగు, రాముఁ డడవికి జానకీ ♦ రమణి తోడఁ
బోవ నేము దేశము వీడి♦పోదు మనుచు, లేచు కరణి శాలలనుండి♦ లేచెఁ గరులు.

చ॥ ప్రభగల పద్మనేత్రుఁడగు ♦ రాము బలిష్ఠ మదేభహస్త స
న్నిభ కరమందు కంకణము ♦ నిండఁగఁ గట్టకమున్నె చల్లనౌ
నభమున రిక్క-కూటువలు ♦ నాశలి తెల్లన యయ్యె నీడగాఁ
గ భువికి వైచు పందిరి య♦ గల్ప బటూబయలైన కైవడిఁ. ౧౨౨

ఉ॥ పూవిలు పోరు గల్గు నిసి♦పోయెను వచ్చెను వచ్చె నేటికిఁ
శ్రీవరుఁ గొల్చు పండువని ♦చెల్వుగ లేపుచు మ్రోఁగె భేరులా
రావము కొండపై జలధ ♦ రంబుల మ్రోఁతను పోలఁగా మయూ
రావళిఁ బోలి లేచిరి ము ♦ ఖాంబుజముల్ వికసింప నంగనల్. ౧౨౩

ఉ॥ కొందలు పెక్కులౌ విరుల ♦ గుత్తులపైఁబడ మందచారియౌ
గంధవహుండు మేఖలలఁ ♦ గారచన వస్త్రములక్ జెదర్పఁగాఁ
గుందిరి; తాపముల్ సురుఁగ ♦ గొందలు వల్లభులక్ ముదంబునక్
నందిటఁ గొన్న కైతవపు ♦ స్వప్నము లాఱు నలంగి రొక్కిడక్. 203

చ॥ ఇలువడి సున్నచేసి కుల ♦ మెగ్గుల బొగ్గులుగా నొనర్చి ని
శ్చలమగు నింద చేకొని య ♦ శంబును చూఱలు వుచ్చి సిగ్గుఱక్
నిలిచిన కైక చేష్టలను ♦ నివ్వెఱఁ గ్రొత్తడు లెల్లఁ గాంచి మో
ముల ముకుళించి రిట్లనఁగ ♦ మోడ్చెఁ గువాలయముల్ మొగంబులక్.

చ॥ కుతుకము నిండ నాలుకలు ♦ గ్రోసెడు మారుని వాడితూపులుక్
మతకరి మందమారుతము ♦ మాడ్చెడు వెన్నెల మేనిఁ గోయ జీ
వితముల రోయుచున్న యు ♦ రుభీతమృగాక్షుల కష్టు మేలు కొ
ల్పు తెఱఁగు త్రోచుఁ బాము చెవి ♦ లోఁ జొరఁబాఱిన చందమేర్పడెక్.

సీ॥ చక్రియౌ శ్రీరామ ♦ చంద్రుని పట్టాభి, షేకంబునకు నెడ ♦ నేయు చెడుగు
రాత్రి యుగాంత స ♦ రణిఁ బెద్దదె యుండు, లేలొకోయని పంక ♦ జాలయమును
భూతవితతితోడ ♦ మాతోడఁ దపము చే, సిన నయనంబులు ♦ చిత్తములును
సఫలత్వ మొందఁగ ♦ సమయ మిదేయని, మేలుకనిరి యీగి ♦ మేలువారు

తే॥ కనులు తెఱచిపండువుగరా♦ఘవుఁడుమకుట,ధారియగుచునూరేగఁగాం♦తమయటంచు
విరుల పాన్పుల నుసలి లే♦చిరి కడంక, నలరుఁదేటులు తోడ భ ♦మ్మనుచులేవ.

తే॥కుసుమకోమలుల్ దిట్టంపుఁ♦గోప మొంది, యుదయదుందుభుల్ మ్రోఁగంగ♦నులికినగలు
చెదర నడుము లల్లల నాడఁ♦జింత గొన్న, చెలువు లింపొందఁగాఁ గటా♦ఝంపరైరి.

ఉ॥ క్రాలెను పీలి గుచ్ఛములు ♦ క్రాలె వికాసిత పుష్ప మాలికల్
క్రాలెను దుందుభుల్ సగలు ♦ గ్రాలెను పఱులు క్రాలె వీణియల్
క్రాలె మదేభముల్ హారులు ♦ గ్రాలె రథంబులు క్రాలెఁ జిత్తముల్
క్రాలెను ముక్త మాలికలు ♦ క్రాలెను క్రాలె మదాళు లెల్లెడక్. 213

ఉ॥ ఏడు జగాలతోడ మఱి ♦ యేడు జగంబులు జీవ పాళితోఁ
గూడ విహాయితంబు లొనఁ ♦ గూర్చిన భూవర మాళి చింతచే
వేడుక దక్కి యంగములు ♦ వెల్వెల లోయి కృశించి నట్టి మై
చాడుపునక్ వికాసములు ♦ స్రగ్గి మినుక్కనుచుండె దీపముల్. 214

ఉ॥ మ్రోఁగెను కాహళాది రవ ♦ ముల్ మధుపాళి నినాద వైఖరిక్
మేఁగెను దీవనల్ మఱియు ♦ మీఱెను మేలగు మేలుకొల్పులుక్

వాఁగెను వాద్యరావములు ♦ ప్రబ్బె దర ప్రకారంబులుఁ
రేఁగెను క్రోవి నాదములు ♦ రెచ్చె హితంబుగ సామ గీతముల్. ౭౩౩

ఉ॥ భూపముపోలికఁ ముదుతు ♦ దొడ్డ తమంబను వైరి భీతిలఁ
దీపము లెల్లఁ దేజములు ♦ దీలుపడం దన వంశజుండు నం
తాపము నొంది క్రుంగ దురి ♦ తం బొనరించిన క్రూర కైకపైఁ
గోపము నొందె నాఁగఁ దొలి ♦ కొండను భానుఁడు దోఁచె నెఱ్ఱనై. ౭౩౪

తే॥ మూఁడు మూర్తులై వారికి ♦ మొదలు నైన, విశ్వరూపుని విశ్వేశు ♦ విల్లు విఱుచు
వాని యభిషేకమున గను ♦ వాంఛ నున్న,మగువల మొగంబులట్లు ప♦ద్మములువిరిసె

ఉ॥ ఆ సమయంబునందు గల ♦ యంబుధు లొక్కట లేచె నాఁ బురీ
నాసులు నేఁడు రామునకుఁ ♦ బట్ట మహోత్సవ మంచుఁ గాంత మం
చానను లేదు నా కలక ♦ లారవ వైఖరిఁ దెల్ప నేరి కూ
హా నముదీర్ణతల్ గలుగు?♦నంచుఁ దలంచి రొకొక్క రయ్యెడన్. ౭౩౬

తే॥ వీరుల మనస్సులను లాగు ♦ వెలఁదు, లెల్లఁ, బాదములకు లత్తుక యిడు ♦వారు సంకు
గాఁ జు లిడువారు కన్నుల ♦ కాటు కిడెడు, వారు క్రొవ్విరుల్ తుఱిమెడు ♦ వారునై రి

తే॥ మోద బాష్ప ధారలు గల ♦ మోము లందు, కల్లుద్రావువాలుగఁబోలు♦కనులచెలుల
గంద పంకంబు మ్మొలఁ ♦ గలుగువారు, పొదలు నుబ్బిన లక్ష్మణుఁ ♦ బోలెనై రి

తే॥ సతులు కౌసల్యఁ బోలిరి ♦ జన్ని గట్టు, లల వసిష్ఠుఁ బోలిరి తక్కు♦ లలన లెల్ల
సీతఁ బోలిరి జానకి ♦ సిరిని పోలెఁ, బ్రభుని దశరథుఁ బోలిరి ♦ పౌరు లెల్ల. ౭౩౯

ఉ॥ రాముఁడు గద్దె నెక్కు♦నని ♦ రాజ సమూహము వచ్చి చేరి న
య్యామని గాంచు వేడ్క♦ హృద ♦ యంబులఁ ప్రేరణ సేయ మున్నె యెం
తో మది నానరేఁప విభు ♦ ధుల్ సుధకై గుమి గూడు లాగునఁ
భూమి నయోధ్య తక్కుఁ బెర ♦ భూములు శూన్యము లయ్యెనో యనఁ.

సీ॥ చక్కెరఁ బోణులు ♦ సైకత శ్రోణులు, విద్రుమాధరలును ♦ పీన కుచలు
గుములయి పురుషుల ♦ గుంపులతోఁ గూడి, నడవ్రుఁడు నడవ్రుఁడు ♦ నడవ్రుఁడనుచుఁ
బలుమరు పలుకుచుఁ ♦ దొలి నున్న చోటనె, నిలుతురు వెడలెడు ♦ తలఁపు విడరు
ప్రభువుల కూటమే ♦ ప్రబల మనెడువారు, యీవతంబే పెద్ద ♦ దనెడు వారు.

తే॥ యోధ వారమే గొప్పది ♦ యువక సమితి, దొడ్డదను వారు వచ్చిన ♦ స్తోమ మెక్కు
డనెడువారు వచ్చెడుగుంపె♦యధిక మనెడు, వారు మొ త్తము నెఱిఁగిన♦వార లెవరు?

తే॥ అనుచు నీలోత్పలంబుల ♦ యంద చంద, మిఁకలు దొనంగులం జేర్చి ♦ కాటుక యను
విసము చంద్రు నందుంచిన♦ట్లొనఁగు కనులు, గలుగు సుందరుల్ నెమఱులు♦ కరణిఁజనిరి

తే॥ చాల వాసించు నవ వన ♦ మాలికాళి, రాముఁడగు రాముఁడటరాజ్యరమనుపొందు
భాగ్యమునుచూడరాకుండు♦వారులంక, గలుగువారును గిరులు దిక్కరులెయుగును

తే॥ ఇంద్రుఁబోలిన రాజులు ♦ చంద్రులనఁగ, నొప్పు ముక్తాతపత్ర ము ♦ లుప్పరమును
కప్పు నంచల గమి యన ♦ విప్పు గలుగు, చామరల తోడ వచ్చిరి ♦ చవిక కడకు. ౨౮౮

తే॥ విమల తపమున ఫలమొందు - వేదవిదులు, తాము కనిపెంచు ముద్దుల-తనయు పెండ్లి
నడపు లలి వచ్చిచేరి రా -నందమునను, రాడ్రమా రామ కల్యాణ-రంగమునకు. ౨౮౯

క॥ నించిరి సుర లంబరమును, నించిరి దిక్కు-లను మేది - నిం గల జనముల్
నించెఁ బసిఁడి జడి జలధుల - నించెఁ జెవుల బహుళ భద్ర - నినదారభటుల్. ౨౯౦

ఉ॥ దీపపుఁ గాంతి మించిన యు - దీర్ణ నృపాల కిరీట కాంతు లు
ద్దీపిత భాను మండలము - తేజముఁ గప్పె వరాంగనా విభూ
షాపృథుకాంతులొప్పె భువిఁ - జయ్యన గెల్చితి మింక నాకమి
ల్లేపున గెల్తమ్ వహి సు - రేశులకుఁ మిఱుమిట్లు గొల్పుచుఁ. ౨౯౨

తే॥ వలయుపరికరములు వస్తు-వులునుగొనుచు, మునులుశ్రుతులుపఠించుచు-మొనసిరాగ
ద్వార్థినతులు సంభ్రమంబున-దారి దొలఁగఁ, గులగురుండు వసిష్ఠుఁడా-స్థలికి వచ్చె.

తే॥ అమరవాహిని మొదలు క - న్యాకుమారి, వఱకుఁ గల తీర్థములు వార్ధి- వారియుంచి
వేల్మి నస్తువులును సిం హా-పీఠతోడ, వలయు ననినంటి నట సిద్ధ-పఱచియుంచె. ౨౯౮

తే॥ జ్యోతిషికులు లగ్నము డాసి - నని వచింప, జ్ఞాన దగ్ధకర్ముఁడు వసి - ష్ఠముని యాజ్ఞ
శిరమునం దాల్చి రాజేంద్రు-శీఘ్ర గతిని, తోడి తేర నెమ్మిని సుమం-త్రుండు చనియె.

సీ॥ అభ్రంకషం బగు - సంతఃపురీ సౌధ, మున సార్వభౌముని - గనక యచటి
వారి విచారించి - వడిఁ గైకయందిర, ద్వారంబు చేరి కాం - తా జనంబుఁ
గాంచి కార్యము దెల్పఁ - గా వడివడిఁ జని, చేటికల్ కైకకుఁ - జెప్పనంత
యముఁ బోలు నయ్యమ - యాతనిఁగని రాము, వడిఁదోడితెమ్మని - పనుచునంతఁ

తే॥ బొంగి బంగరు మండప - ములు చెలంగు, వీథులం జని తనలోన - వేడ్క-తోడఁ
దన్నుఁదాఁ దలఁచుచున్న -దనుజ రిపుని, మ్రొక్కి- యిట్లను వదనంబు-మూసికొనుచు

చ॥ ధరణిపులుఁ- మునీంద్రులును - తక్కు- జగంబున వారు తండ్రి తీ
రితి వహించి నిల్చి రర - యం బినతల్లియు మిమ్ము దోడితే
నిరవుగ నన్ను పంపె వడి - నెక్కు- శతాంగము బొమ్మికీకముఁ
శిరమునఁ దాల్తు గాక యనఁ - జెచ్చెర నప్పుడ లేచె నాతఁడుఁ. ౨౯౯

శా॥ ధీరోదాత్తుఁ డుదారుఁ డుత్తమ గుణ - స్తోముండు వారాశి గం
భీరుం డంత సహస్ర శీర్షునకుఁ గే - ల్వోమోడ్చి సామంత భూ

దార శ్రేణులు చుట్టిరా విబుధ బృం - దంబుల్ సుగీతంబు లిం
పారం బాడ విలాసినుల్ గన శతాం - గా రూఢుఁ డయ్యె్ లలిఁ. ౨౫3

చ॥ బొమిడికముఁ ధరించుటకుఁ - బోయెడి నం చుబలాట మొంది జీ
వము లటనెల్ల వారికొక - వైఖరినై రథమెక్కి యేగు రా
ము మొగము గన్న వారివలెఁ - బొందికఁ జూడనివారుగూడ మో
దము దయివాఱ గొప్ప నిన - దంబున మూఁగిరి రెండు ప్రక్కలఁ. ౨౫౪

చ॥ బెడిదపుఁ గైకవాక్యమున - వీరుఁడు పట్టము భూమి మాని కా
రడవుల కేగు మున్నె హరి - ణాక్షుల హస్తములఁ కరీరముల్
నిడుపగు వాలుచూపులను - నేజము లెల్లెడ నిండి యున్న పే
రడవిని చొచ్చె భాస్కర కు - లాంబుధి సోముఁడు రాముఁ డత్తఱిఁ. ౨౫౫

సీ॥ గంధంబు పుష్పముల్ - చందనం బపరంజి, తొడవులు చెదరంగఁ - దొందర వడి
గాజులు రాల మే - ఖలలు వ్రీలంగ నా, లీలను లజ్జను - కోలుమోయి
కందర్ప శరములు - గాఁడి గాయంబయి, యుబ్బిన పీన ప - యోధరములఁ
గామాగ్నిచే వెచ్చఁ - గ్రాఁగిన కన్నీటఁ, గలుకులు కొందఱు - కడుగువారు

తే॥ జాలి లేని యీశుఁడు నేల-నేలఁ దగిన, యతఁడె? యనువారు పుండరీ-కాక్షములును
నల్లయొడలును స్యందనం-బెల్లయెడల, నరయఁ బడె రాము లెందఱో-యనెడు వారు

సీ॥ అంగన లెల్ల ని - ట్లాడుచుఁ గూటువ, లై నిండఁ బౌరులు - మానివరులు
యువకులు రాముని -యొప్పుఁ గాంచుచుఁ బ్రేమ, కెల్లనుగానక - హృదయమందు
నీలోక మిక సుఖ - యించు ననెడు వారు, జన్నముల్ క్రమముగా - జరుగు ననెడి
వారు మా యాయువ్వఁ - బడసి చిరాయువు, గలిగి వెలయు మంచుఁ - బలుకువారు

తే॥ ఇంద్రియము లై దిటిని గృశి-యింపఁ జేసి, పొందిన తపఃఫలంబు ని-న్నొందుఁ గాక
యనెడు వారు మాపుణ్య ఫ-లాతి శయము, నీకె లభియించుఁ గాకని-నిలుచువారు.

సీ॥ కరుణ యేపారిన - కన్నులఁ బోలంగ, నబ్జంబు లేమి పు - ణ్యం బొనర్చె
మేని రంగును బోల - మేఘము ల్మున్నెట్టి, నోము నోచెనో యంచు-నుడుపువారు
బహు తపంబులు సేసి - భాగ్య దేవతఁబోలు, రామునిచ్చిన దశ - రథుని కరయ
నీడుగా బ్రత్యూప - కృతి యేది చేయంగ, ననువగుని ప్రేమ - ననెడు వారు

తే॥ రాము ననుకంప వారణ - రాజుఁ గాచు, హరికరుణఁ బోలు నంచుఁబ-ల్కాడువారు
శ్రుత్యతీతు నుత్తము మేని- సొబగుఁ గాంచి, కారణములేక ముద్వారిఁ-గార్చు వారు

సీ॥ నీల మేఘశ్యాము -నిండు బుద్ధియు శీల, మొరుల కెవ్వరి కేని - యరయఁ గలదె?
ఘన తపంబులు పెద్ద - కాల మొనర్చియు, గణుతింప రానట్టి - ప్రణవమూ ర్తి

యమరులలో నొక్కఁ - డగునెయట్లని యింత, వఱుకుఁ జెడితి మని - పలుకువారు
జలధిఁ ద్రవ్విన సాగ - రులకు స్వర్గరగను, నేలకుఁ దెచ్చిన - నిపుణులకును

తే॥ సురల కొఱకు దైత్యులఁ ద్రుంచు-శూరులకును, వేరుగల వన్నెతోడి వి-స్తారకీర్తి
నిశ్చలం బౌట యీతని - నెట్టి భుజములు, కూర్చు కీర్తిచే ననుచు వా-క్రుచ్చువారు.

సీ॥ ఇదె చందనపుగంద - మిదె చెందిరం బియ్య,దిదెు మంచి యూణి ము - క్తెముల రాశి
ఇయ్యవె మణి భూష - లియ్యవె మదకరు, లియ్యవె హారులివ్వి - హేమ సమితి
ద్రవ్యంబు లేని పే - దల కొసఁగుమ యని, చేతి కందిక గాఁగఁ - జేర్చు వారు
తన దూడ దుముకు చు ♦ త్సాహంబుతో రాఁగఁ, గూర్మిఁ గరఁగి కాంచు ♦ గోపుకరణి

తే॥ మెఱుపుఁ బోలిన తేరిపై ♦ మెఱసి వచ్చు,రాము మనసారఁగని శరీ ♦ రంబు కరఁగి
మనసు నీరుగాఁ బ్రవహింప ♦ మచ్చికఁ మెయి, చిత్ర రూపంబు కై-వడిఁ♦జెలఁగువారు

ఉ॥ ఛత్రము చల్వనీడ నిడ ♦ సైన్యము తో బహు శస్త్ర సంతతుల్
చిత్రముగా నెలుంగ నెదఁ ♦ జిందెడు నెమ్మని ధాత్రి మేల్మికిం
బాత్రము గాఁగ నేలు నర ♦ పాలురు రాఘవుఁగాంచి యుర్మిలిన్
బుత్త్రులఁగాంచు టింక సరి ♦ పోలదు పో యని నిల్చు వారలున్. ౭౬౧

తే॥ కారుమొగులు సౌదామినిఁ ♦ జేరు నట్లు, రాముఁడీ త్రోవ వడి వడి ♦ రథము మీఁద
నేగునేమొ యీ వీథిని ♦ హేమ రత్న, సమితి ప్రోగు పోయుఁడి యని ♦ చల్లు వారు.

చ॥ పెరుఁగఁడు తల్లి చేతులను ♦ పెద్దగ రాముఁడు కైక చేతులం
బెరిఁగెఁ దపః ఫలాధికతఁ ♦ బెంచిన యయ్యమ మోద మంది యీ
ధరణి నొసంగ నెంచినది ♦ తానుగ నాతని కామె సంతసం
బిరవుగఁ జెప్ప శక్యమగు ♦ నే యని లోన నుతించు వారలున్. ౭౬౩

సీ॥ పాప సందోహము ♦ ల్బహు జన్మ దుఃఖముల్, మొదలంటఁ దెగునని ♦ మురియువారు
భూమండలము నేఁడు ♦ రామునకే కాద, యెల్లర కౌనని ♦ యెలయు వారు
భువనకంటకులైన ♦ దివిజపరోధులఁ, బరిమార్చు నితఁడని ♦ పలుకు వారు
రాము నాజ్ఞలఁ దీర్చు ♦ రాజు లేతపమొన, రించిరో యని సంత ♦ సించు వారు

తే॥ పలు విధంబుల సీలీలఁ ♦ బలుకుచుండ, జవన తురగ ప్రకీర్ణక ♦ స్యందనమున
సాధపాళులు విలసిల్లు ♦ వీథిఁగడచి, రాచ నగరు ప్రవేశించె ♦ రామవిభుఁడు. ౭౬౪

తే॥ మందయానలు చేరి చా♦మరలు వీవఁ, గ్రొత్త యానంద మంది ర ♦ ఘు ప్రవీరుఁ
డతిశయ ప్రేమ నచ్చట ♦ నరసి తండ్రి, గద్దెపైఁ గొలు వుండుట ♦ గాన లేమి. ౭౬౫

చ॥ శ్రుతులు సమస్త శాస్త్రములు ♦ చొప్పడ నారసి తేఱు చూచి హృ

ర్ధత మయి భూచు * రూపములఁ ♦ గాంచిన రాముఁడు నూనులు స్మృహీ
పతులును మోదమందఁ బొల ♦ పం బయి నిత్యయశో విశేష సం
గత మగు కూటముం గడచి ♦ కైక గృహంబును చొచ్చె నెమ్మిమై. ౨౬౬

చు॥ అటు చనుచుండు రాముఁగని ♦ యందఱు నీతఁడు యుక్తకార్యమే
పటుతర రీతిఁ జేసెఁ దగు ♦ పద్ధతితోఁ దన తండ్రి పాదముల్
నిటలము సోక మ్రొక్కి యవ ♦ నీపతి యీయ దినేశు నుండి వి
స్ఫుట గతి వచ్చు సీనకము ♦ పొందిక నొందఁ దలంచినాఁడహో. ౨౬౭

చు॥ అనుచు వచించుచుండ సుగు ♦ ణాలయుఁ డచ్చట సామ్మసిల్లి తే
ఱని స్థితి నున్న తండ్రిఁ గన ♦ రాఁ బృథివీ పతి దీని నోటితో
వినుచుటకుం దెగింపఁ డిది ♦ విన్నెద నేనని, కన్న తల్లిగా
మనమున నెంచు రాముఁ గనె ♦ మారణ దేవతఁ బోలు కైకయిన్. ౨౬౮

తే॥ తేపకడఁ దల్లిఁ జేరిన ♦ క్రేపుఁబోలు, రాముఁ డామె పాదములకుఁ ♦ బ్రణతి నేసి
యొక్క చేఁబ్రవాళాస్యంబు ♦ నొసర మూసి, యొక్కచే వల్వసవరించు ♦ చొదిఁగినిలిచె

చు॥ యముఁడను పేరులేక యమ ♦ యాతన గూర్చెడు లోహ మానసం
బమరిన కైక యట్లు విన ♦ యంబున నిల్చిన పుత్త్రిఁగాంచి యు
త్తమ గుణరత్నమా! సువిశ ♦ దంబుగ నీ జనకుండు నీకు ని
క్కముగ వచింపఁ గోరినది ♦ కద్దది కోరెద వేని తెల్వెదన్. ౨౭౦

చు॥ అనవుడు రాముఁ డామెఁ గని ♦ యుమ్మరో! తండ్రి విధింపఁ దల్లి వీ
పనఁగల దొండు గల్గినఁ గృ ♦ తార్థుఁడనై తిఁ దపంబు పండె నా
జననము ధన్యమయ్యెఁ గెల ♦ సంబు పవిత్రతఁ గాంచె నింత కం
టెను మఱి గల్గునే పలుకుఁ ♦ డీ తలమోచి యొనర్తు నేనన్. ౨౭౧

చు॥ భరతుఁడు రాజ్యమేలఁగఁ ద ♦ పస్వి వలెఁ జడలూని వల్కలాం
బరములు పూని పాలనము ♦ మాని భయంకర కాననంబులన్
బొరిఁ బదునాలుగేండ్లు చనఁ ♦ బుచ్చి పదంపడి రమ్ము నేఁడె యీ
పురమును వీడి పొమ్మనుచు ♦ భూపతి యాజ్ఞ యొనంగె నావుడున్. ౨౭౨

చు॥ వినుతి యొనర్ప నాలుకకు ♦ వీలుపొసంగని మేర లేని మే
ల్గొనముల ప్రోకదైన రథ ♦ కుంజరు చెన్నగు మోము నన్ను పో

---

* ఆ రూపము లైదు.—చరత్వము, వ్యూహము, విభవము, అంతర్యామిత్వము, అర్చావతారము. చరత్వము = వైకుంఠవాసుఁడై యుండుట. వ్యూహము = పాలకడలిని శేషశయనముపై యోగనిద్ర. విభవము = శ్రీరామాద్యవతారములు. అంతర్యామిత్వము = భక్తహృదయకమలములందుండుట. అర్చావతారము = దేవాలయములందలి దేవతామూర్తులు.

లిన వెడఁగుల్ వచింప మొదఁ ♦ లేయను వొందదు; మున్ను కంజముఁ
జెరయు మొగంబు పూర్తి వికఁ ♦ సించిన పద్మము గెల్చె నయ్యెడఁ.' ౨౨౩

చ॥ అమల మనస్కుఁడైన ప్రభు ♦ నాజ్ఞను మీఱఁగ జంకి యజ్ఞలో
కమును భరించి కావఁగొను ♦ కష్టము, యుగ్యము కాఁడిక్రిందికే
గు మెయిని సమ్మతించి యన ♦ ఘుండొకఁ డవ్వలఁ గాఁడి విప్ప మో
దమునఁ దొలంగిపోయిన వి ♦ ధంబున వీడెను రాముఁ డత్తటిఁ. ౨౨౪

ఉ॥ అమ్మరొ! తండ్రియేల? భవ ♦ దాజ్ఞను నేనొసరింప నందునే?
తమ్ముఁడు పొందు భాగ్యమది ♦ తథ్యము నాయది కాదె? యింత కం
టె మ్మనికి యేది నాకొనరు ♦ తేవ? భవద్వచనమ్ము నాదు శీ
ర్షమ్మునఁ దాల్చితిఁ సెలవె? ♦ చయ్యన వల్లెద నేఁడె కాసకుఁ. ౨౨౫

౪. నగర విముక్తిపటలము. (౨౪౦)

తే॥ జానకీజాని యీరీతి ♦ చనవు తోడఁ, బలికి తల్లి పాదములకుఁ - బ్రణతి నేసి
తండ్రి యున్న దిక్కుఁ-సకు వం ♦ దన మొసర్చి, సరగ వెడలెను కౌనల్య ♦ సదనమునకు

చ॥ మొగుళులు గప్పియున్న నగ ♦ ముంబలె నొప్పిన రాఘవుండు మే
ల్దిగి గల బొమ్మిడీకమును ♦ శీర్షముసం ధరియించి రాచ ఠీ
వి గలిగి వచ్చు నంచు నది ♦ వేడ్క-వహించిన తల్లియొద్దకుఁ
వగ విధి ముందు గాఁగఁ దన ♦ ధర్మము వెక్కఁగ వచ్చె నొంటి మై. ౨౨౬

చ॥ బొమిడికఁ దాల్పలేదు బహు ♦ పుణ్యజలంబుల చేత సార్ద్ర శీ
ర్షము గనరాదు చిత్రమని ♦ శంక యొనర్చెడు తల్లికిం బ్రమో
దమున సమస్క-రించు గుణ ♦ ధాముని దీవన చేసి యామె ప
ట్టమునకు నడ్డపాఁకెదియు ♦ డాయదుగా యని ప్రశ్నచేయఁగఁ. ౨౨౭

క॥ మాతా! నీప్రియ తనయుఁడు, నాతమ్ముఁడు నిర్మలుండు ♦ నయగుణచరితుం
డాతతమతి భరతుండీ, భూతల మిఁకనేలు ననుచుఁ ♦ బుత్త్రిం డనుడూన్. ౨౨౮

చ॥ నలువుర నిమ్క-లంకమగు ♦ నర్మిలిఁ జూచుటయందు భేదముం
దెలియని కోసలేంద్రసుత ♦ ధీరున కిట్లను రాజ నీతికిఁ
వెలితి యొకండు గాక గుణ ♦ విశ్రుతుఁడౌ భరతుండు నీకు నే
వలనునఁ దీసిపోఁడు భువి ♦ భారము పూనఁగ నర్హుఁడే చుమీ. ౨౨౯

చ॥ మఱియొక టాలకింపుము కు ♦ మారక! భూవిభు నాజ్ఞ యిద్యెడఁ
నెఱుఁగనొ లేదొయంచు గమ ♦ నింపక యొప్పుట నీకు ధర్మమా

బెరిమను నీదు తమ్మునకుఁ ♦ బృథ్వి నొనంగి పొనంగి వానితోఁ
జిరతర భోగ భాగ్యములఁ ♦ జెందుచునుండుము దీర్ఘకాలముఁ. ౮౧

చ॥ అనుటయుఁ బూతమానసము ♦ నం దకలంక ముదంబు నొందు న
త్తనయుఁడు తల్లి కిట్టులనుఁ ♦ దండిరి సత్ప్రథితుండు నాకు ని
చ్చిన దొకయాజ్ఞయున్నదటు ♦ చెచ్చెర నేఁ బదునాలుగేండ్లు కా
ననముల సంచరించి తద ♦ నంతర మిచ్చటి కేగుదెంచెదఁ. ౮౨

తే॥ అనుచు రాముఁడాడిన వా ర్త♦యనెడి చిచ్చు, చెవులఁబడియుఁబడకమున్నె♦చింతచేఁగృ
శించె భ్రమియించెఁ గుందె శో♦షిల్లెఁ బరి త,పించెఁ బలనించెఁ గౌసల్య♦పృథివిఁగూలె

సీ॥ తనయ నీవీ భూమి ♦ స్తంభము వలె నిల్చి, కాతుగా కను మాట ♦ క్రొ తవంబొ?
అంత ర్విషమొ?నాదు♦ప్రాణముల్ చలియించె, బ్రదుకంగఁ జాల దు♦ర్భరమటంచుఁ
జేతిని చేతితోఁ ♦ జేరిచి నలఁచును, వట కిసలయమన ♦ వఱలు తనయు
నుదరంబుఁ గరమున ♦ నూరక తడవ్రుఁ బొ, గలు లేవ నూర్చు లోఁ♦గలఁత నొందు

తే॥ చక్రవర్తి కరుణ చాల♦సౌమ్య మయ్యె,ననుచు నవ్వు నాయన! యెప్పు ♦ డడవి కేగు
దనుచు లేచు నేనును వత్తుఁ♦జనుద మంచు,మించి పలవించు రోదించు♦మిగుల నొచ్చు.

క॥ మరణాంత వేళ యాతన, బెరసిన గతిఁ దల్ల డిల్లు ♦ విడిముడి జాఱఁ
నిఱుపేద వంచి మొగమును, కరమునఁ గప్పికొని యేడ్చు ♦ కరణిని వగచుఁ. ౮౪

ఉ॥ హాయను ధర్మమింకఁ గల ♦ దా యను దైవము! యిట్టి పాటు లా
నే యను దప్పెకండు గల ♦ దే యను నెక్కరణిఁ భరింప నౌ
నో యను పూర్వ కర్మఫల ♦ మో యను నుత్తమ పుణ్యకర్మ శే
లా! యను నక్కటా! యను న♦హా! యను లోకము లేనిదే యనుఁ. ౮౫

శా॥ క్రేపుం బాసి తపించు ధేనువు క్రియఁ ♦ గీడ్పాటు మైఁ జింత త
న్నేఁపఁ మూర్ఛిలి నేల వ్రాలు జననిఁ ♦ హృద్యంబులుఁ ధర్మ్యముల్
చే పట్టందగు వాక్య సంతతులచే♦ శ్రీరామ చంద్రుండు సం
తాపం బూడ్చి దిటంబు గొల్ప మదిఁ జిం ♦ తంజేసి తానిట్లనుఁ. ౮౬

శా॥ తల్లీ! మేటి సతీమతల్లి వయి సా ♦ ధారణ్య కాంతం బలెఁ
జెల్లం బోలునె? చిత్తమందు తగవుం ♦ జింతింపు మీయాజ్ఞ నే
నుల్లంఘింపఁగఁ బోలునమ్మ! విభు న ♦ త్యోద్ధారుఁగాఁ జేయఁగా
నొల్లంబాటు వహింతువే? యిదియు నీ ♦ యుల్లంబునం దోఁపదే? ౮౭

శా॥ నాకంబెం గడు నుత్తముండు సుగుణా ♦ నందుండు తమ్ముండు తా
నీకుం గాదిలి పట్టియా భరతుఁ డీ ♦ నేలం బ్రపాలింపఁగాఁ

గీ॥ కారణ్యములఁ వసించి పితృవాక్ ♦ క్షేత్రంబుఁ బండించు నా
యీ కార్యంబునకంటెఁ బుత్త్రునకు మే ♦ లేదీ ప్రపంచంబునన్? ౨౪౯

తే॥ మిన్ను మన్ను సముద్రముల్ ♦మిగులుపంచ, భూతములు సమస్తంబును♦పాలియుఁగాక
తండ్రియాజ్ఞను జవదాఁటఁ ♦ దగునె తల్లి! దీనికై నీవు చింతింపఁ ♦దేఁకు వగునె?

తే॥ అనుడునామెయిట్లనుఁగుమా♦రా!యకైన, జనకునాజ్ఞదాఁటఁగఁ బల్క♦సాహసింప
నిన్ను విడిచి యీజీవముల్ ♦నిలుపఁజాల, నన్ననీతోడఁగొనిపొమ్ము♦న్యాయ్యమనిన.

చ॥ తనయుఁడు రాజ్యము న్నడఁపఁ ♦ దండ్రి తపం బొనరింప నేగుచో
వనముల కేగి భర్త నెడఁ ♦ బాయక నోములు నోతుగాకిట్ట
నను విడనాడి కుందు జన ♦ నాథున కూఱటఁగూర్చ కీట్లు నా
వెనుబడి రాఁదలంపఁ దగ ♦ వే? మది ధర్మపథంబు నెంచవే? ౨౫౦

ఆ॥ ఎద కలంగ హేతు ♦ వెయ్యది? సురలును, మహిత తపము వలన ♦ మహిమఁ గనిరి
వనులఁ దనయుఁ డుండ ♦ వలసిన దినములు, పదియు నాలుగంచుఁ♦బదిప పడుము.

ఆ॥ మునుపు గాధి తనయు ♦ కనికరమునఁగొన్న, విద్య యవలఁ గల్గు ♦ విభవమెల్ల
వీడె నేమి?వారు♦విధియించుకార్యమ్ము, లొనరఁజేత మేల్మి♦యొదవు కొఱకె. ౨౫౨

చ॥ మునులకు సేవ చేసి గురు ♦ బోధము గైకొని కీడు లేని వి
ద్యను గొని వారి దీవనల ♦ నంతము లేని బలంబు నొంది పెం
పెనయఁగ దేవతాహితము ♦ నిచ్చను చేయుచు వారి వీడుకోల్
గొని యిట కేగు దేర బెను ♦ కూరిమిఁ గాంతువు గాక తల్లిరో! ౨౫౪

క॥ ధాత్రిం ద్రవ్విన సగరుని, పుత్త్రులు తమ తండ్రియాజ్ఞ ♦ పొసఁగించుటకై
గాత్రములు వీడు కతమునఁ, బౌత్రములై యొప్పె నుతికి ♦ వారల కీర్తుల్. ౨౫౬

క॥ శివు గద ధరియించిన భా, ర్గవుఁడు జనకు నాజ్ఞ దాఁట ♦ కయ తనతల్లిఁ
దివిరి తెగనేసె మనకుఁ, ధవు నాజ్ఞం దాఁటు చెన్నఁ ♦ దగునే? తల్లీ! ౨౫౮

క॥ అని యిట్లు పలు విధంబులఁ, దనతల్లిని యూఱడించు ♦ తనయుని పలుకుల్
విని యితఁ డెట్లును రాజ్యం, బును, విడుచున యనుచు నిట్లు♦మొగి నూహించెఁ

తే॥ భరతునకె రాజ్యపాలన ♦ పరఁగుఁ గాక, రాష్ట్రమును వీడి దుర్గమా ♦ రణ్యములకుఁ
దపము సేయ రాముని పోక ♦ తడయొనర్ప, నవని విభువేఁడియే తీర్తు ♦ ననుచువెడలె.

తే॥ వెడలుచున్న కౌసల్యకు ♦ వినతి చేసి, తల్లి నూరార్చి పనరెడు ♦ తండ్రిఁ దేర్పఁ
దగినది సుమిత్రయేయని ♦ తలఁచి యామె, సౌధమునకు శ్రీరాముఁడు ♦ సరగనడచె

తే॥ నడచి కౌసల్య కై కేయి ♦ నగరు సొచ్చి, వివశతం బడి యున్నట్టి ♦ విభుని గాంచి

దేహింకిం బ్రాణములు బయ ♦ ల్లేఱువేళ, దనువు కూలు నట్లులు తెల్వి ♦ దప్పిపడియె

సీ॥ చాలసేపటి కొక్క ♦ చందానఁ దెలివొంది, హా నాథ! యనును పా ♦ యంగఁ దగని
వారల నెడఁబాయఁ ♦ గారణ మేమను, నిదినీతియే? యను ♦ హితమె? యనును
సేవకు రాఁడ్రమా ♦ స్థితి దలంపవె యనుఁ, బొడియే యిది మహీ ♦ పాల! యనును
అనదల భాగదేయమ! ♦ యనుఁ గంటివే, యను మదీయాశ్రయ ♦ మా! నృపాల

తే॥ నాథ నాథా! యనును లోక ♦ నయవిశాల!, కర్జమే యను లెమ్మనుఁ ♦ గష్టమనును
అవని నాజీవితం బిక ♦ వ్యర్థమనును, ఇట్లు లౌటకుఁ గారణ ♦ మేమొ యనును. 3౦౨

చ॥ ఇరులను పోవఁ దోలెడు ది ♦ నేశునకుఁ సమమైన యూనతిఁ
జరపుటచేత నెమ్మదిగ ♦ సాగుచునున్న జగంబు కీడు పా
టూరసి లయంబు నొందు నటు ♦ లుల్లమునం దలపోసియో యిటుల్
కరుణ తొలంగి యుండుటకుఁ ♦ గారణమయ్యె జగచ్ఛరణ్యమా! 3౦౩

ఉ॥ వారిధి మేఖలా సుజస ♦ భవ్యతపఃఫల సంభవా! మహా
వీర! దయాసముద్ర! నయ ♦ విశ్రుత! వేద శిరోర్థ సన్నిభా!
శ్రీరమకుఁ నిశేషరమ ♦ చేర్చునుదార! యెదల్ ద్రవింప నీ
తీరునఁ గుందుచున్న మము ♦ దేర్పక యూరక యుంట పాడియే? 3౦౪

చ॥ నిలుకడ చెందు మించువలె ♦ నీటగు దేహము దేహి లేఁ డనఁ
దలఁపఁగ రాని దుఃఖమునఁ ♦ దద్దయు మున్ని నశేశ్వరుండు చే
ష్టలు విడి తెల్వి దప్పె నిది ♦ చక్కటి నాఁ డిదమిత్థమంచు నూ
హల కెఱుఁగంగరాదు తన ♦ యా! విభుచిత్తితీఁ జూడ రమ్మిఁకన్. 3౦౫

చ॥ ఇటు పలవించు రామ జన ♦ యిత్రి కలధ్వని విన్న రాజులుఁ
జటిలు లమంగళంబు విసఁ ♦ జాలము దీనికి హేతు వెద్దియో
తటుకునఁ గాంచి రండనుడుఁ ♦ ద తఱుతోడ వసిష్ఠుఁడేగి సం
కటపడి యేని మస్థితిని ♦ గాంచి సమా స్థియదంచుఁ జింతిలెన్. 3౦౬

సీ॥ మనుజుల శీలంబు ♦ మార్పఁడు విధములు, పరులకు నెఱుఁగ సు ♦ కరముగాదు
నృప వరుఁడో మర ♦ ణించి నాతఁడు కాఁడు, కాఁడన్న బ్రతికెడు ♦ వాఁడుగాఁడు
కౌసల్యయో వగఁ ♦ గ్రాఁగి క్రుంగుచు నుండె, నడిగినఁ జూడదు ♦ నుడువఁబోదు
పతి వివశుండయి ♦ పడియుండ నించుక, యేని చింతింపద ♦ యెడఁద పదిల.

తే॥ మూనె నియ్యమ దెల్పుసం ♦ చూహసేసి, యెదుటఁ గేలు మోడుపుఘటి ♦ యించినిలుచు
కై కఁగని యిది యేమనఁ ♦ గడచువృత్త, మెల్ల వివరించె నద్దేని ♦ పల్లటిలక. 3౦౭

సీ॥ పలికిన కై కేయి ♦ పలుకు చుండంగ వ, సిష్ఠుండు దశరథుఁ ♦ జేయి సాఁచి
లేవంగనెత్తి యో ♦ భూవర నీ నిట్టు, లజ్ఞాని కై వడి ♦ నడల నగునె?

కైకేయి గుణవిహీనుఁ గానని దొక్కొ? యీ, యమయె రామునకు రా ♦ జ్యంబొసఁగుటకు
నిది యెట్టి కార్యంబు ♦ ముది చింత వీడి లే, లెమ్మంచుఁ దాళ వృం ♦ తమ్ము మోడ

తే॥ వినరి పన్నీరు చల్లిన ♦ విషము బోలు, వెలఁది వాక్కుల మించుక ♦ వెనుక నడల
రామ రామ యటంచు నా ♦ క్రందనంబు, సేయు ధరణీశు ప్రాణముల్ ♦ చెలఁగి కాంచె

సీ॥ కాంచి రాజీంద్ర! నీ ♦ కటు దుఃఖమును మాను,పురుషో త్తముండెయీ♦ భూమిఁగాచు
దానికి విఘ్నములు ♦ తనరారు నేమి? న, ముంజన మందని ♦ యట్టి పలుకు
లాడు కైకయిదోసి ♦ యవని నొసంగును, నీల దేహుఁడె నేల ♦ నేల కుండ
వనుచు కేగెన దోని ♦ మన మిట నుందుమే, యను వసిష్ఠుని పల్కు ♦ లాలకించి

తే॥ గురు వరేణ్య! యీ సీతి నేను ♦ కూలు మున్నె, పట్టముం గట్టి రాముఁడు ♦ వనుల కేగు
తలఁపు మాన్పి నావాక్యములో ♦ దబ్బుగాక, యుండరక్షింపవేయని ♦ యెడయఁడనుడు

చ॥ మొనసిన పాప రూపమగు ♦ మూర్ఖ మొగంబును గాంచి శ్రీరఘు
జనసిన దాసవమ్మ యిటఁ ♦ జెప్పఁగ నెయ్యది గల్గు నీకు? నీ
తనయుని కీ థరాస్థలి ము ♦ దంబున నిచ్చి భవ న్మనోహరుం
దనుపుము ప్రాణమిచ్చి విశ ♦ దంబగు కీర్తి భరింపు మీవిధిన్. ౩౧౦

చ॥ పొలుపగు ద్వంద్వ కర్మముల ♦ మూలము ముట్ట నడంచి యున్నతుం
డలఘుఁడు నైన వంశ గురుఁ ♦ డవ్విధిఁ బల్కుచునుండఁ గైక భూ
తలపతి సత్య వాక్యమును ♦ తప్పిన నే నసుఖుల్ దొలంతు నా
పలుకులు నేఁడె నిక్క పఱు ♦ పం గల సంచునె యేడ్చె వెక్కుచున్. ౩౧౧

చ॥ పతి గతియించు నంచు జన ♦ వారము నమ్మతి నేయ దంచు నిం
గిత మగునంచుఁ బాపమును ♦ దెప్పరముం గలదంచు డెంద మం
దతివ తలంపదున్ జల మొ ♦ కంతయు వీడదు నే వచింపఁగా
హిత మెది గల్గు నంచు మది ♦ నెంచి వసిష్ఠుఁడు పాడి గాదనెన్. ౩౧౨

మ॥ తగు మోమోటమి లేక కుంది పతి యం ♦ తం బొందు నంచెంచకే
తగులుం గానక పుంటిలోఁ జొనుపు దు ♦ ర్దాహాగ్నియో? నంజొ? నాఁ
దగి వాక్రుచ్చుచు నున్న నీవు చెలియో? దావాగ్నివో! భూతమో?
మగఁ డింకేటికి నీకు? రట్టొ? వలదో? ♦ మన్నించు నిన్నిందుపై.

చ॥ నరపతి నోటితో నుతు వ ♦ నంబుల కంపఁగఁ బల్కు మున్నె ని
బ్బరమునఁ బల్కితీవ రఘు ♦ వర్యుఁడో దుర్గమ కాననంబులన్
దిరుగుటొ పొందుటో విడఁడు ♦ దీపిత కీర్యసువుల్ దహించు నో
శరనిధి బాడబంబ! మఱి ♦ సాటి యెనంగరు నీకు భూస్థలిన్. ౩౧౩

తేనిక్క–లంకుఁడమ్మునియిట్లు♦నియతినుడువ,నృపుఁడువినినాల్క–వినమున్న ♦ నెలతఁగాంచి
పాఱనీ! వనములకు నా ♦ ప్రాణములను, నీవపంపితివే? యతఁ ♦ డేగినాఁడె? 3౧౫

శా॥ నీ యుద్దేశము బాగుగా నెఱిఁగితిఁ ♦ నీజిహ్వికా దుర్విషం
బే యెంతో కుడిపించి తిప్పుడసువుల్ ♦ హేలం గొనం జూతు కై
కేయీ! శాకిని! నిన్ను వహ్నియెదుటం ♦ గేల్వట్టఁగా లేదు నా
యాయుర్వాతముఁదీయ మృత్యువునె యి ♦ ల్లాలంచుఁ జేపట్టితిఁ

సీ॥ కొడుకు గాకొక దృష్టి ♦ పడయని నాకన్నుఁ, బొడిచెదవేల యో ♦ పాలను దిండి!
అతఁడు గాకొక ప్రాణ ♦ మరయంగ లేని నఁ, జంపంగ నెంచితే ♦ అంపెలాడి!
సుతుఁడు గాకొక నాల్క–♦హితపడకుండు నా, జిహ్వను కాల్చెదే ♦ చిచ్చు పిడుగ!
వంశాంకురంబును ♦ వనులలోఁ గ్రాఁగింప, నెంచితే రవివంశ ♦ మృత్యుమూర్తి!

తే॥ హృద్విదారిణి! సిగ్గిడి! ♦ హెచ్చు లేల?, నీమెడం గట్టు సూత్రంబు ♦ నీసుతునకు
భరతునకుఁ బట్టముం గట్టు ♦ పట్టు నందు, ననువు గాఁగ రఘుబంధ ♦మగునుగాక.

చ॥ ముని కుల చంద్ర! యీచెడుగు ♦ భూతము నాసతిగాదు నేఁడె దీ
నిని మనసార వీడితిని ♦ నిక్క– మయోధ్యకు భర్త దీని కిం
దనయుఁడు నాకు మారకుఁడె ♦ తక్కఁ గుమారకుఁడౌనె యాతఁడో
జను మతి యూర్ధ్వదైహికము ♦ సల్పఁగ సర్వుఁడు కాఁడు సుమ్మిఁకన్.

చ॥ అని మఱి కోసలేంద్ర తన ♦యం గని ప్రాణపదంబు నన్నిటఁ
గనని విధాన నిన్ననటఁ ♦ గానకయే వనవాటి కేగనే?
యని పలవింప నయ్యమయు ♦ నచ్చటనైన విధంబెఱింగి వ
చ్చిన తలఁపుఁ మనంబుసనె ♦ చెచ్చెర వీడుచు వ్రాలె నేలపై. 3౧౯

మ॥ ఇది కై కేయి కుచేష్టితం బనియు భూ ♦ మీశుండు కై కేయికిఁ
ముద మందఁ వరమిచ్చి తత్ఫలముగా ♦ మూర్ఛిల్లి సంతాపముఁ
మదిఁ గొన్నాఁడని లోన నూహఁడిలి రా ♦ మా! తండ్రి వాక్యంబు నె
ల్లి దముం జేయక కాన కేగుమని ప ♦ లెఁక లేచి కౌసల్య తాఁ. 3౨౦

సీ॥ పతి పలవింపంగఁ ♦ బలవించు సందింప, నందించు నద్దేవి ♦ నాథుఁగాంచి
యో మహనీయ! యి ♦ ట్లుడుకఁగనేల? న, త్యంబునయందు సు♦స్థైర్యమతిని
అకలంకమైన నీ ♦ యౌదార్యమున కిప్పు,డించుక కలఁకఁ గ ♦ ల్పించెదేని
సుస్థిరగుణి యగు ♦ సుతునెడఁ గల్గు వ్యా, మోహంబుచే నగఁ ♦ బొగిలెదేని

తే॥ జగము వార లీపద్ధతి ♦ నమ్మతింప, రట్లు గావునఁ బుత్త్రి పై ♦ నడరుప్రేమ
నడఁచి యడవుల కానుతు♦నంపి సత్య, వాక్యుఁడవు గమ్మయశముఁగా♦పాడుకొనుము.

ఉ॥ నందసుఁ డేగకుండఁ డిఁక ♦ నాథుఁడొ జీవము నిల్పఁడంచుఁ దా
డెందమునందు కుంది వగ ♦ డిందును భర్తృ యశేంబుశిఁ దపిం
చుం దనయుం గృపాళుతను ♦ జూడుమ యంచును వేఁడఁబోవఁ దా
చందనగంధి యెట్టి చెడు ♦ సంకటపాటునఁ జిక్కెఁ దైవమా! 3.౭౭

చ॥ నతి యటులాడు వార్త విని ♦ సత్యయశస్కుఁడు భూమిభర్త నా
సుతుఁడిఁక మేదినిం గొనఁడు ♦ సూటిగ సింహ మదేభ భల్ల నం
తతులు చరించు కాననకె ♦ దప్పక యేగున యంచెఱింగి నం
తత పరితాప మంది వసు ♦ ధం బడె రాఘవ! యంచు భోలుచున్. 3.౭౩

మ॥ తనయా! కన్నులు నీరుగాఁగ నసువుల్ ♦ స్థానంబులం దప్పఁ జా
వనె యున్నాఁడను విప్రులగ్ని యెదుటన్ ♦ భవ్యాభిషేకంబు నీ
కొనరింపం గొని యుంచు తోయముల నా ♦ కూర్ధ్వక్రియ ల్నల్పి కా
ననము జేరు మనంతరంబు ననుఁ గా ♦ నం జాల వా మీఁదటన్. 3.౭౪

ఉ॥ రాజులఁ బెక్కుమాఱులు ప ♦ రశ్వథముం గొని నంహరించు వి
భ్రాజిత సత్త్వశాలియగు ♦ భార్గవరాముని వింటి చేత ను
త్తేజ మడంచు ధీర! కుల ♦ దీపక! సంతతి వారికెల్లఁ బే
రోజను వచ్చు శీర్షకము ♦ నుంచెద నంచని యిచ్చితిన్ జటల్. 3.౭౫

ఉ॥ నీల వలాహ కాభ శుభ - నిర్మలదేహ! మనోవచఃక్రియా
శీల! కృపాల వాల! శశి ♦ శేఖర చాప విభంజనా! సుధీ
శాలి హృదబ్జరంజన! కృ ♦ శత్వము నొందెడు నొంటి వృద్ధు ని
ష్ఫలల పరిత్యజించి తిఁక ♦ నేనును నిల్వఁగ నోప భూమిపై. 3.౭౬

సీ॥ అపరంజి కపరంజి! ఖ్యాతికి ఖ్యాతి, నీ గుణంబులును నీ ♦ నియత చరిత
సత్యంబులకు నిత్య ♦ సత్యరూపంబ! నా, కంఱెను ముందీవు ♦ కాన కేగ
నేఁ బసివాఁడనే? ♦ నీకంఱె ముందుగాఁ దేవలోకముఁ జేరఁ ♦ దివురువాఁడఁ
బ్రేమచేఁ గరఁగెడు ♦ పెనుపారు హృదయంబు, ప్రేమచేఁ బ్రాణము♦ల్విడుచు నోడలు

తే॥ పడసి యున్ననే నీ వంటి♦ వాఁడఁగాను, పరమ పావని సీతఁ జే - పట్టివచ్చు
నిన్నుఁ గాంచిన యీ కంట ♦ నీవ్రవనులఁ, జేర వీక్షింపఁజాల వీ ♦ క్షింపఁజాల. 3.౭౭

సీ॥ జగము నీ విరహాంబు ♦ సహియించు నేనియు, దేవతావళియుఁ జిం ♦ తింప దేని
నాతండ్రి! నాయన్న! ♦ నా జీవితంపు స, ర్వ స్వమా! నిను గన్న ♦ వాఁడ నైన
యే నెఱుంగుదు నీ మ ♦ హిమ నాస్థితిం గూర్చి, యేమని వచియింతు♦నిహము నొల్ల
నాల్గు వారిధులకు ♦ నడిమి భూతలమునుఁ, తఱుఁగక యేలరారు ♦ ద్రవ్య నమితి

ఉ॥ రథగజాదికములు రత్న ♦ రాజి తోడఁ, గీర్తికాముఁడ వగుచుఁ గై ♦ కేయి కొసఁగు
నీ యుదారతయే నిట్ట ♦ నిల్చువుగాఁగ, నాదు ప్రాణంబులం దీసె ♦ భయ గుణాఢ్య!

చ॥ నర సుర నాగ యక్ష కుల ♦ నాథుల యందును నిన్ను పోలు శ్రీ
కరగుణశాలి విశ్రుతుఁ డొ ♦ కండు గలాఁడొకొ? ముద్దుకూన! యీ
పరశువు చేతఁ బట్టు బల ♦ వంతుఁడు గర్వముచే నెదుర్వ నొ
క్కఁ-రువుఁడ నిల్చి మారొ్కఁ-ను మ ♦ గండు జగంబునఁ గల్గ నేర్చునే?

చ॥ అడవుల కీవుపోవ విని ♦ ప్రాణము తోడుత నుండినంగదా
పుడమి జనంబు లెల్ల నను ♦ ప్రువ్వఁగఁ దిట్టెడువార లిట్లు నీ
పడవుల నుండఁగాఁ గొడిమె ♦ లాఁడి గృహంబునఁ దీపి దేమొ మే
నెడపక యుంటిసేని బ్రదు ♦ కెల్లిదమూఁ గద? సద్గుణాకరా! 330

చ॥ స్థిర తప మాచరించి భవ ♦ దీయ బలిష్ఠ విశాల వక్షముఁ
మురువుగఁ గౌఁగిలించికొనఁ♦బూనిన లక్ష్మియు భూమి దేవియుఁ
ధర మనఁజాల రంతియ క ♦ ద్దా?మజి తోనును నిన్ను పాసి యు
ర్వరఁ దగ నుండుచోఁ గయిక ♦ వంటి దుతాత్ముఁడనే నిజంబుగఁ. 331

ఉ॥ కాంతులు గుల్కు-భూషలు జ ♦ గా మకుటంబు పసిండి గద్దె ము
క్తాంతరితాతప త్త్రి ముర ♦ మందున లక్ష్మి వెలుంగఁ జూడఁగాఁ
జింతిలుచుండు నే ముదుక ♦ చీర మృగాజినముఁ ధరించు టీ
వంతయుఁ జూచు మున్నె మృతి ♦ నండుట యెన్న సుకర్మమే కదా? 332

ఉ॥ పుత్ర విమోహ మిట్లు మదిఁ ♦ బొంగఁగఁ జాలు కరంగనేడ్చు రా
జ్ఞిత్రుఁడు ప్రాణము ల్తరల ♦ నీఁగు స్థితిఁ గృశింప భజింప లో
కత్రయ పూజ్యుఁడైన ముని ♦ కాంతుఁడు భూపతిఁగాంచి రాముఁడీ
ధాత్రిని వీడకే నిలిపె ♦ దఁ ధృతిఁ బూనుమ యోర్చుమా యనఁ. 333

ఉ॥ పావనుఁడైన మానిని యిటు ♦ వల్కఁగ వేదన నొందుచున్న పృ
థ్వీవరుఁ డీమహాత్మకుఁడు ♦ వెల్లి వచించిన రామచంద్రుఁడుం
బోవక నిల్చునంచుఁ దల ♦ పోసి యొకించుక తేఱి వెండి చిం
తావిల మానసుండగుచు ♦ నందఱు హాయనఁగూలె ధారణిఁ. 334

చ॥ తలఁపును ప్రాణముల్ మఱచె ♦ ధారణి నాథుఁ డటంచు డెందమున్
గలఁగఁగ రామతల్లి, కొడు ♦ కా! యిట రాజ్యముతోడ మమ్మిట్టుల్
దొలఁచితె? యంచు, నాథ! వెను ♦ దుఃఖమున న్నను వీడి మీరలుఁ
దొలఁగుట ధర్మమా? యనుచుఁ ♦ దూలుచు పోలుతుఁ గూలె వెక్కు-ళ్ళుఁ.

తే॥ మునకు నిలుపక విహారిట్లు ♦ మలఁగుచుండ, భోక మెల్లను పెను చింత ♦లో మునుంగు
వచ్చినను ముని తోడ తా♦ వచ్చుఁ గొడుకు, హైరలకుండని పతిసేవ ♦ దీర్ప బూని. 331

తే॥ పతి మొగంబును మేనిపి♦పాదయుగము, తన మృదుల హస్తయుగళానఁ♦దడవుచుండఁ
దెలివి దప్పిన నరపతి ♦ తేఱి మెల్ల, వచ్చునే వచ్చునే యని ♦ వార కనియె. 332

ఉ॥ కుటిల మనస్కకైక తన ♦ కుబ్జ కుబోధముచే వరంబులఁ
దటుకున నాదు ప్రాణములఁ ♦ దప్పక ధీయఁగ లోన నిశ్చయిం
చుటయును గాక యామె ప్రియ ♦ నూనుఁడు భూతల మెల్ల నేలఁగ
ల్గుటయును గాక రాము వని ♦ లోఁ జొరఁ బొమ్మని చెప్పెఁగా! కటా!
దశరథుఁడు కౌసల్యకుఁ దనపూర్వ శాపథుం దెల్పుట.

మ॥ వనితా! రాముధుఁ గాన కేగుటలు ద ♦ ప్పం బోడు నాప్రాణముల్
మును మున్నేచను శాంతయు న్నిజము నేఁ ♦ బూర్వంబు నందొక్క న
న్నుని శాపంబును బొందినాఁడ నది యం ♦ భోజాక్షి! చూడంగ నే
డనుభావ్యంబగు నట్టులుండె వినుమా ♦ యాద్యంత మాగాథయున్. 33౯

మ॥ మృగయూ కౌతుక మొక్కనాఁడు మదిలో ♦ మేండ్రింప సైన్యంబుతో
దగురీతిఁ వన భూములం దిరిగి భూ ♦ దార ద్విప శ్రేణులన్
మృగ రాజాదులఁ గూల్చుచుం గడచుచుం ♦ దృప్తిం గనం బోక యా
పగ తీరంబునఁ బొంచి యుంటి విధి నఁ ♦ బాధింపఁ బెన్జీఁకటిన్. 340

మ॥ ఒక జాత్యంధుఁడు భార్యతోడ సుతుఁడే ♦ యొప్పారు నెన్నూఁతగా
నికటంబందు తపంబు సేయు నెడలఁ ♦ నీరంబు గొంపోవ దా
రకుఁ డాయేటికి వచ్చి కుండికను నీ ♦ రం బందు ముంపంగ నే
నిక రావంబని యేయఁగా శరము వా ♦ నిం గూల్చెఁ దీరంబునన్. 341

ను॥ ఉదకం బాను మదేభ శబ్ద మని యే ♦ నూహించి యాత్రోవనే
ప్రదరం బేసితి శబ్దవేధిఁగొని త ♦ ర్వాతం బలాపింప న
య్యది మానుష్య రవంబ యం చులికి య ♦ త్యావేగముఁ దుఃఖముఁ
గదురం బాటితి విప్ర బాలు కడకుఁ ♦ గాఢాంధకారంబునన్. 342

ఉ॥ కుండికతోఁ గరంబు తెగి ♦ కూల ధరం బడి పొర్లుచున్న యా
కొండికఁ గాంచి లోకములె ♦ కూలిన యట్లు దలంచి చేతి కో
దండము జాఱ మై వివశ ♦ త న్మహిఁ గూలి తపించి కుట్ట! యె
వ్వండవు తెల్పుమా యన న ♦ బద్ధ మెఱుంగని యాతఁ డిట్లనెన్. 343

తే॥ మత్స్య మూర్తి యా శ్రీరమా ♦ మహిళ భర్త, నాభిఁ బుట్టిన పరమేష్ఠి ♦ నాల్గువేద
ములను పల్కిన నాల్గు జా ♦ తులను మొదటి, జాతిలో మమ్ము పుట్టించె ♦ జగతియందు

తే॥ అజుని పుత్త్రుండు కశ్యపుఁ ♦ డతని సూనుఁ, డవని వృత్తేశుఁ డనఁజను ♦ నతనికొడుకు వైదికుఁడు జలభోజి నాఁ ♦ బరఁగు మూని, యతని పట్టి సురోచనుఁ ♦ డనెడు వాఁడ.

మత్త॥ తల్లి దండ్రులు పుట్టు గ్రుడ్డులు ♦ త్రావ నీరము దెమ్మనన్
వల్లె యంచిటు వచ్చియిచ్చట ♦ బాణ విద్ధుఁడనై తి నా
తొల్లి కర్మఫలాన దీనికి ♦ దుఃఖ మందకు మేనుఁగం
చుల్ల మందు దలంచి యేసితి ♦ వొంద దియ్యెడ దోసమున్. 3౮౬

మత్త॥ దప్పిచేఁ దపియించు నా తలి ♦ దండ్రు లాన జలంబులన్
గొప్ప బుద్ధి నొనంగి యవ్వలఁ ♦ గూర్మిపట్టి గతించుటల్
చెప్పి స్వర్గముఁ జేర నంజలి ♦ చేసె నంచు వచింపు మా
యప్ప! యంచు దివంబు చేరె సు ♦ రాళి వేడ్క నెదుర్కొనన్. 3౮౭

చ॥ తనయుని రాక కై యెదలఁ ♦ దత్తఱ మండెడు వారి చోటి కా
తనయుని తోడ నీరు గొని ♦ చాయఁగ వారు కుమార! యింత నే
పెనయమికిఁ నిచారపడి ♦ యెయ్యదొ ముప్పునఁ గూడెనంచు మా
మనము తపించుచుండె నిక ♦ మమ్మ కవుంగిలి సేయు రమ్మనన్. 3౮౮

చ॥ మునిజనవంద్య! కోనల వి ♦ భుండను వేటకు వచ్చి సామజం
బును వడి నేయ వ్రేటు గొని ♦ పోయిన దానికిఁబొంచి యేటి గ
ట్టున మొగి నుండి యీతఁడు బు ♦ డుంగునఁ గుండిక ముంచు చప్పుడుఁ
విని కరియంచు నేసితిని ♦ వీక్షణ సేయను దొడ్డ చీఁకటిఁ. 3౮౯

చ॥ శరమొగిఁ దాఁకఁ గూయిడిన ♦ శబ్దముచేఁ గరి కాదటంచు నే
బరుగిడి కాంచి నీవెవరి ♦ బాలుఁడ వన్న నతండు సర్వముఁ
దెఱఁగు పడంగఁ జెప్పి వెన ♦ దివ్యపదంబున కేగె నంత నే
నురవడి బాలకుం జలము ♦ నొయ్యనఁ దెచ్చితిఁ దాపసోత్తమా!. 3౯౦

చ॥ కొడుకును చంపు క్రూరుఁడని ♦ కోపము సేయక చూడుఁడీ కృపఁ
బుడ బుడ మన్న శబ్దమున ♦ బుద్ధి కలంగి యెనర్చి నాఁడ మీ
కొడుకు బలెఁ సమస్తమును ♦ కూర్చెద సేవ యొనర్చెదఁ సదా
విడువక యుండెదఁ వనట ♦ వీడుఁడి యంచు వచించు నంతటన్. 3౯౧

ఏ॥ పడిరి మూర్ఛిల్లి రి ♦ పనవిరి హారలిరి, వగచిరి తపియించి ♦ వనరినారు
పల్లటిల్లి రి తల్ల ♦ డిల్లి రి కుమిలిరి, కుందిరి కృశియించి ♦ కూలినారు
నేఁడె మా కన్నులు ♦ నీఁగితి మనిరి మా, మనసుఁ బగిల్చితే ♦ యనిరి నీవు
స్వర్గమునందుండ ని ♦ చ్చట మేము వసియింప, మిదె వత్తు మీమీఁద ♦ బదుకమ్మనిరి

తే॥ కంటి పాపను పోలు మా ♦ కందుఁగోలు, పోయి యిహికసుఖములఁ ♦ బొందుచుంటి
మేని లోకు లాఱడి వెట్ట ♦ శ్రీ కుమార! నిన్ను నరింతు మని వెంటి ♦ నన్ను గాంచి 3౫౨

తే॥ అభయమంటిని క్షమియింపు ♦ మంటిగానఁ, బొమ్మనకై నిన్ను పాసిన ♦ పుత్త్రు కొఱకు
నేడ్చి మావలె సురపురి ♦ కేగుదనుచుఁ, జెప్పి వారలు త్రిదివంబుఁ ♦ జేరినారు. 3౫3

ఉ॥ నెవ్వగ యించుకే మది గ ♦ ణింపక పుత్త్రులు లేని నాకు వీ
రి వ్వర మిచ్చి రంచు ముద ♦ మే డ్తెఱ నొంది పురంబు చేరితిఁ
గ్రొవ్విరిఁబోణి! యీ పలుకు ♦ గూడెను రాముఁ డరణ్య మేగుటల్
నెవ్వడి నేను కుంది మర ♦ ణించుట యెట్టులుఁ దప్ప ద్దిత్తఱిన్. 3౫౪

తే॥ భూమి పతి యిట్లు పల్క– న ♦ తీ మతల్లి, రాము తల్లి వినుచు నేల ♦ వ్రాలెఁ గలఁగి
అల వసిష్ఠుఁడు విధి బలీ ♦ యం బటంచు, నెడ తెగని దుఃఖములఁ గని ♦ యెడ తపింప

తే॥ భువన విశ్రుత కీర్తియౌ ♦ భూపు మేడ, ముందు మంగళ వాద్యముల్ ♦ బోరు కొనఁగ
రాము సభి మేకముం జూడ ♦ రాజ చయము, మూఁగి యున్న నభంజేరె ♦ మునివరుండు

క॥ వచ్చిన ముని మొగముం గని, చెచ్చెరఁ బ్రత్యూహ మేమి ♦ చేకుఱె దుఃఖం
బచ్చటఁ బుట్టం గారణ, మచ్చుపడం దెలుపుఁ డనుచు ♦ ననినిపు లడుగన్. 3౫౭

ఉ॥ శంబరు తోడ భూవరుఁడు ♦ సంగరముం బొనరించు నాఁడు నే
మంబునం గైక గైకొనియె ♦ మూనుగ రెండు వరాలు, మాని వే
షంబున రాముఁ డుగ్ర వన ♦ సంచరణం బొనరించు నట్టు లా
యంబసుతుండు రాజ్య భర ♦ ణార్హుఁడు గా వరియించె నిత్తఱిన్. 3౫౮

తే॥ సత్యవాక్యుఁ డౌ మని పల్క– ♦ శ్రవణములను, చేరి చేరక మున్నె య ♦ శేష జనము
స్త్రీలు పురుషులు హా! యసి ♦ చెడితి మంచు, దశరథుం బోలె విలపించి ♦ ధరణిఁ బడిరి.

చ॥ వ్రణమున నిప్పు చొన్పు క్రియ ♦ వారని వేదన నొంది కుంది ధా
రణిఁబడి యెల్ల దేహములు ♦ రంజన దక్కు–చుఁ బొర్లె నేత్రవా
కణములు కాఱి కాల్వలయి ♦ కంధిని పోలిన దట్టిచో నవా
రణమగు రోదన ధ్వని భ ♦ రంబయి నాకము నంటుఁ బెల్లుగన్. 3౬౦

సీ॥ సుడి గాలి వడి వీవ ♦ సుడి సెడు సుమలతఁ, బోలిన కోమలుల్ ♦ బేల లగుచు
వెలలేని భూషణ ♦ వితతులు రాలంగ, మంగళ హారముల్ ♦ త్రుంగి పడఁగ
కొప్పులు వీడంగఁ ♦ గుచ కుట్మలములపై, వేడి బాష్పంబులు ♦ వెల్లి గొనఁగ
వెక్కు–చుఁ బరపురఁ ♦ బొక్కు–చు సురసుర, నుక్కు–చు నేలపై ♦ సోలినారు.

తే॥ అక్క–టా! జేఁడు కరుణ లేఁ ♦ డయ్యెనేమి?, ధర్మమిఁక వదలితి మని ♦ తలరి నృపులు
గాలిఁగూలిన తరువులఁ ♦ బోలి పడిరి, కడుపు చేవెట్టి కలఁచిన ♦ కరణి గాఁగ. 3౬౧

ఉ॥ భూరి వదాన్యుఁడైన రఘు ♦ పుంగవుఁ డేగునె యంచు శారికా
కీరము లేడ్వసాగె నట ♦ గీములలో వసియించుచుండు మా
ర్జారము లేడ్చె రామ విభు ♦ చందమెఱుంగని కూనలేడ్చె నం
సారము లేడ్చె నేడ్చినవి ♦ సాధము లార్యులఁ జెప్ప నేలొకో? 3ఉ-౭

ఉ॥ బింబము వంటి నోట బలు ♦ వెల్లని మొల్లలఁ బోలు పండ్లు గా
నంబడఁ జన్నదోయి పయి ♦ నాణెపు ముత్తెపు నాను త్రెవ్వి చిం
దం బడు చందమొప్పఁ గను ♦ దమ్ములఁ నశ్రు కణంబు లుర్లఁ గా
టంబుగఁ దొక్కు పల్కులఁ ప ♦ డంతులు రోదన సేసి రయ్యెడన్. 3ఉ-౩

ఉ॥ ఏడ్చెను తల్లి బోలెఁ బశు ♦ బృందము క్రేపులు నేడ్చె వారణా
లేడ్చెను తేరులేడ్చె మరు ♦ లేడ్చెను గూఁడుల నున్న పక్షి గుం
పేడ్చెను నాఁడు పూచు పువు ♦ లేడ్చెను తేనియఁగార్చు నందనా
లేడ్చెను వీథులేడ్చె మఱి ♦ యేడ్వక యుండిన దెద్ది యప్పురిన్? 3ఉ-౪

చ॥ బ్రదుకఁడు నాథుఁడంచు మది ♦ భావన సేయక రాముఁ గాన కం
గద గొని పోవు నట్లడుగు ♦ కైకయుఁ గ్రూర చరిత్రయైన యా
ముదుసలి కుబ్జ దక్కఁ మఱి ♦ ప్రోలున నేడ్వకయుండు వార లె
ప్పదురున వారు? నీరె యయి ♦ పాఱఁ దొడంగిన వెల్ల దేహముల్. 3ఉ-౫

తే॥ తోరములగు తేరులు పాఱ ♦ ధూళిదుకిక్కి, యైన వీథు లశ్రు ప్రవా ♦ హంబులయ్యె
వారలుచ్చా వచంబుగ ♦ వనరు చున్న, వారి యెదలు భిన్నంబులై ♦ పరఁగ కుండె

సీ॥ భూదేవి చేసిన ♦ పూర్వ పాపపు రాశి, బలుదొడ్డదగునంచుఁ ♦ బలుకువారు
శ్రీదేవి యెనరించు ♦ చెడుగులంతకు మించి, పొడవైనవే యని ♦ నుడువువారు
జగము వారల కనుల్ ♦ నలిపిన పాపంబు, వనధి కంకెను గొప్ప ♦ దనెడువారు
దుర్విధి మన యెదల్ ♦ దొలిచి పుండుగఁ జేసె, గోడుగా ననుచు వా ♦ క్రుచ్చువారు

తే॥ భరతుఁడిల యేలునే యని ♦ వనరు వారు, మరలఁడో రాముఁడీక నని మ ♦ ఱుగువారు
పట్టమే మన యముఁడని ♦ పనవువారు, విధి బలీయమనుచు నెంచి ♦ వెగచువారు. 3ఉ-౭

సీ॥ అతివ పై మోహాన ♦ మతిచెడి వరముల, నిచ్చె రాజని లోన ♦ నొచ్చువారు
ఇంత వినియుఁ జావ ♦ కిల నున్న మనకంటెఁ, గఠినులెవ్వారని ♦ కలఁగు వారు
మనము రాముని తోడ ♦ వనుల కేగుదము కా, దే నగ్గిఁబో త్త మం ♦ చెన్నువారు
ధరణి హస్తంబులఁ ♦ దడవుచు వెల్లయై, కన్నీటి తోడను ♦ కలుపువారు

తే॥ ఇంకఁ గౌనల్య బ్రదుకదం ♦ చేడ్చువారు, ఓర్వఁగలవె లక్ష్మణ! యని ♦ యడుగువారు
తండ్రి మరణించునే యని ♦ తలరువారు, కైకయే సాఁకె గదెయని ♦ కసరువారు. 3ఉ-౮

చ॥ కొడుకునకుఁ మహీతలము ♦ గోరె నరే రఘురాముఁ గానకుం
గడపఁగ హేతువెయ్యదియుఁ ♦ గానమ నిందను గొంట డక్క నా
గడునరి వేశ్యగావలయుఁ ♦ గావుననే మదిఁ బ్రేమలేక యి
ట్లాడికముతో వలనివ్వనరి ♦ యుర్వర లాగె వరంబు సాకునన్. 3౬౯

చ॥ స్థిర తపమాచరించి మృతిఁ ♦ జెందుటకో? జగమందు జీవులఁ
దరమిడి చంపఁ జూచుటకొ? ♦ ధారణి నాథుఁడు పూని యిచ్చె నీ
వరముల మేలు మేలు ధర ♦ వారలె యేలఁగ నిమ్ము కాన కై
ల్లరమును పోద మయ్య దక ♦ లంక పురంబగుఁ గొన్నినాళ్లలో. 3౭౦

చ॥ అనదృశుఁడైన జ్యేష్ఠ సుతు ♦ నందఱ ముందరఁ బిల్చి రాజవై
ధసుమతి నేలుమా యని న ♦ భ్దాస్థలిలో వచియించి కైక కై
వసమయి యూమెపుత్త్రినకుఁ ♦ బట్టము నిచ్చిన వత్యమెంతయున్
బొసఁగునె? యింతయేల? పతి ♦ బుద్ధి విపర్యయ మయ్యెఁజెల్లరే! 3౭౧

తే॥ రామునకు నొసంగిన ధరా ♦ రమణినొకరు, వలవఁగా రామ సీత యీ ♦ వసుధ వీడ
నామె తోడనె వెళ్లక ♦ బూమెలాఁడి, తనయు నంగీకరించి నిల్చునొకొ లక్ష్మి? 3౭౨

తే॥ నేయి పోయక యెగసన ♦ ద్రోయకుండ, గాలిచే నాడు దీపంబుఁ - బోలి స్త్రీలు
పుండరీకాక్షు నందంపు ♦ మురుపు చూపు, పొలయ కున్న నేగతియని ♦ యలయుచుండ

లక్ష్మణునికోపము.

తే॥ ఔర! కైకేయి క్రౌర్య మత్యధికరింప, వసుధఁ గైకొనఁ బతి నుండి వర నిభమున
నన్న కడవుల నొసఁగె నిట్లగునె యనుచు, లక్ష్మణుఁడు లయ కాలాగ్ని లలిని లేచె

చ॥ కడు బెడిదంపు టూరుపులు - గ్రాల నొడల్ చెమటన్ మునుంగఁగాఁ
గడ కనులఁ మిడుంగుఱులు - క్రాయ బొమ ల్ముడివొందఁ జండ భా
నుఁడు నడలూన నౌ డదర - నూల్కొను కోపము తోడ లక్ష్మణుం
డడరె స్వకీయమైన తొలి - యాకృతి నప్పుడు గొన్నకైవడిన్. 3౭౩

తే॥ హరి కిశోరంబునకు నిడు ♦ నామిషంబు, నొక్క మ్రుక్కడి కుక్కకు ♦ నొసఁగఁగఁగోరె
మెలఁత తెలి విద్ది మేల్మేలు ♦ మెచ్చ వచ్చు, ననుచుఁ గేల్దట్టి పికటాట్ట ♦ హాస మొదవ

సీ॥ మణులు చెక్కిన కత్తి ♦ మధ్యంబునఁ ద్రేఁగ, గరమునఁ బెను కార్ముకము ♦ కంబు గ్రాల
బొన్మలఁ గల పాము ♦ పుట్టలఁ బోలిన, తూణీరములు వెన్కఁ ♦ దూఁగి యాడ
బంగారు కవచముల్ ♦ రంగారు భుజముల, నెఱవైన యురమును ♦ మఱుఁగు పఱుప
పాదంబులందలి ♦ పైఁడి యందుకములు, కడలి బిడియమందఁ ♦ గా ధ్వనింప

తే॥ నారి టంకృతి లోకవి ♦ నాశకాల, కుంభ నప్త నముద్ర తో ♦ యములఁ ద్రావి
బెడిదపుం బిడుగుల తోడ♦నడరు కాల, జడద రావణుకంఠె ము♦మ్మడఁగుమ్రోఁగ

సీ॥ అంతంబు లేని భూ ♦ మ్యాకాశములు మొద, లగు భూతములు తమ ♦ యనువు దప్పి
త్రెళ్లె నేమో యని ♦ దిగులూని లోను న, న్నయుఁ దక్క సర్వ జ ♦ నంబు బెదర
సాయోధనమునకు ♦ నాయితం బగు వారి, జగతి భారము నీఁగఁ ♦ జంపు వాఁడఁ
జంపి వారల దేహ ♦ సమితి లోకము నిండ, గుట్టలుగాఁ గుప్ప ♦ గూర్చు వాఁడఁ

ఆ॥ బ్రకటితముగ నేఁడె ♦ మకుటాభిషేకంబు, చేయఁ బూని నాఁడ ♦ జ్యేష్ఠుఁడైన
రామవిభున కడ్డు ♦ రాఁదలంచిన వార, లుప్పు రండు వాంఛ ♦ లుబ్బ గొనఁగ

చ॥ నర సుర యక్ష కింపురుష ♦ నాగ నభశ్చర సిద్ధ సాధ్యులుఁ
హరి హర భర్మ గర్భు లొక ♦ మై నను మార్కొ్ని పోరిరేనియుఁ
ధర నిక స్త్రీ తలంపులకుఁ ♦ దావు నొసంగ సటంచు రోఁగి మం
దరము సుధాబ్ధి జుట్టిన వి ♦ ధంబునఁ జుట్టె నయోధ్య మధ్యమున్. 32

ఉ॥ పాపమునఁ విశేషవిధి ♦ భాసిలుకైక యొనర్చు కీడుచేఁ
దాపము నొంది కుందు పిన ♦ తల్లి సుమిత్ర గృహంబు చేరు నీ
రాపతి యాలకించెఁ దన ♦ తమ్ముని కార్ముక మేఘ మండముల్
ప్రేపున బీఁట వాఁయు గుణ ♦ భీకర నిర్గత వజ్ర నాదముల్. 30

ఉ॥ మేటి విభూషణా వళులు ♦ మిక్కిలి రాజిలఁ దారహారముల్
పాటిగ మించులీనఁ బెను ♦ వాయువుచే నెసరేఁగు పావకుఁ
నీటుగ నార్చు నొక్కకతి ♦ నీరదముం బలె రాఘవుండు శృం
గాటక మందు చేరెఁ గడు ♦ గమ్మని పల్కుల సోన చిందఁగన్. 30

చ॥ మెఱపును పోలు కోపమున ♦ మించిన బంగరు మేను మేఘముం
దఱుముగ మీఱు కేలుగల ♦ తమ్ముని గాంచి యిదేమి నాయనా!
యెరయ వొకింత యల్క ముసు ♦ పొక్కపు డిప్పుడు విల్లుపూని వే
రఱపున సంగరంబునకు ♦ నాయితమైతి కతంబుఁ బెల్పునూ? 30

చ॥ నావుడు సత్యనాశము నొ ♦ నర్చి భవత్పరిపాలనార్హమా
భూవిభుతం దొలంచిన న ♦ ముద్ధత కాటుక కంఠె నల్లనౌ
కావలురాలి మ్రోల నొగిఁ ♦ గట్టెదఁ బట్టము నీకునేఁడె ని
ఘ్నావలి సేయువారు సుర ♦ లైనను కాల్చెద దూది నగ్నినా

చ॥ ఘనమగు విల్లుచేఁ గలుగఁ ♦ గా నృపు లేమి సురాళులైన నా
ప్పనిదని సాహసింప రటు ♦ వచ్చిన మచ్చర దావవహ్ని కిం

ధనముగఁ జేసి నీకుఁ బదు ♦ నాల్గు జగంబుల రాజలోకముం
గానకొని కాచుకార్యము న ♦ కుంఠిత రీతిని కొమ్మొనంగెదన్. ౩౪౪

ఉ॥ తమ్ముఁడిటు ల్వచింప గుణ ♦ ధాముఁడు రాముఁడు మెల్లనిట్లనున్
సమ్మతి నీతి మార్గమున ♦ సాగుచు నుండును నీమనమ్ము నేఁ
డమ్మెయి దప్పి కోపమున ♦ కాకర మీయని నీయెడంద ధ
ర్మమ్ముడుగంట మాడ్చెడు తె ♦ ఱంగునఁ గిన్కయఁ జెట్లు పుట్టునో? ౩౪౫

చ॥ లలిత మృదూక్తి నిట్టులన ♦ లక్ష్మణుఁడుం బిఱు నవ్వు నవ్వి రా
ట్తిలకుఁడు నీది రాజ్యమనఁ ♦ దేఁకువ దానికిఁ సమ్మతించి శ
త్రుల వలనన్ సమస్తమును ♦ దోపిడి పోవఁగఁ గాన కేగుచో
వలవని కోపమింక మఱి ♦ వచ్చుట యెప్పుడొ చెప్పుమా వెనన్. ౩౪౬

ఉ॥ నేఁ గను చుండఁగా నవని ♦ నీకు నొసంగిన తండ్రి వెండి స్త్రీ
లోఁ గొన లేదు లేదనెడు ♦ లోభిని పోలె; భవద్విమాత నీ
పైఁ గడు నీసు పూని పెను ♦ వంచనఁ గానకు నంపె నింకిటన్
వేఁగుచు నెట్టలుందు నడ ♦ వీనుఁగునై జగ మీనడింపఁగన్. ౩౪౭

ఉ॥ తమ్ముఁడు కోపముం గొను క ♦ తమ్మటు దెల్పుచు నుండఁ గ్రోపుఁ బ్రభే
మమ్మునఁ గాంచు ధేనువు క్ర ♦ మమ్మునఁ గాంచుచు భూమిఁ బుట్టు ప్రా
ణమ్ములఁ గాచు నాజ్ఞయు ఘ ♦ నమ్మగు కార్ముక మూను పుష్టి మా
స్తమ్ములు మేటి సూ మను య ♦ శమ్మును గల్గిన రాముఁ డిట్లనున్. ౩౪౮

ఉ॥ చిచ్చును భాస్కరున్ మెదిపి ♦ చేసిన కైవడి దోఁచి మించుఁ బై
పెచ్చుగ గెల్చు వాలుగల ♦ వీర! నృపాలుఁడు కొమ్మనంగ ముం
వచ్చెడు కీడు గాన కొడఁ ♦ బడ్డ నెపం బది నాది గాక యిం
దచ్చుగఁ దండ్రికిం గలదె ♦ యూహఁడి? యింత యెఱుంగ వేల్గకో? ౩౪౯

తే॥ నీరు వట్టి పోక నదికి ♦ నిందకాదు, తల్లి దండ్రుల కిది యక్లె ♦ తప్పగాదు
భరతు దోషమింతయు లేదు ♦ వత్స! దైవ, కృతము దీనికై నీకింత ♦ కినుక యేల?

ఉ॥ ఊఁదిన కొల్మి మంటవలె ♦ నూర్చుచు మండెడు లక్ష్మణుం డనున్
భేదము గూర్చుకై క మతి ♦ కిఁ మఱిఁగూర్చి త్రిమూర్తు లేనియున్
భేదిలి దాఁటలేని విధి ♦ పేర్మిని సైతము గెల్చు నాదు వి
ల్లాదటఁ జేయు కృత్యము ర ♦ వంత యెఱింగెదు గాక రాఘవా! ౩౫౧

ఉ॥ నావుడు రాముఁడిట్టులను ♦ నాయన! నీతులు నేర్చు నోటితో
నీవిటులాడఁగాఁ దగునె? ♦ యీ ఘని ఘూర్ణ్యుల సమ్ముఖంబునన్

మేవడ నిల్వనేర్చునొకొ? ♦ మేదురబుద్ధిఁ దలంచి చూడుమా?
దావము పోలె మండి తలి ♦ దండ్రుల నొంచుట యెట్టి కార్యమో? 3ఁ-౨

ఉ॥ వారక తుల్యమూర్తి క్రియ ♦ వర్ధిలు లక్ష్మణుఁ డంత నో మహో
దార! గురుండు నీవ పుడి ♦ తల్లియుఁ దండ్రియు నీవ దైవముల్
ధీర గుణాఢ్య! నీవ తగు ♦ తెన్నును నీవ యితఃపరంబు నే
నేరనటంచు నెత్తెఁ గర ♦ నీరజముల్ ముకుళించి భక్తిమై. 3ఁ-3

ఉ॥ రాఘవుఁడంత నిట్లను వ ♦ రంబులు గైకొను తల్లి రాజ్యముఁ
దా ఘటియించు కొంట యది ♦ ధర్మమయా జనయిత్రి పల్కులఁ
మోఘము సేయకా భరత ♦ పుత్త్రుఁడు గొంట సమంబనంబ నా
కీ ఘనవృత్తికంకెఁ గన ♦ నెయ్యది మేలగు నీవచెప్పుమా? 3ఁ-౪

చ॥ కనఁగ నొకింత కందు మదిఁ ♦ గానక సత్పథ మంద యెప్పుడుఁ
జనఁ గల తోడు నీడ నను ♦ జన్మని చంపి జగంబు నన్నుతిం
చిన మహనీయుఁ దండ్రి నృప ♦ శేఖరుఁ జట్టలు చీటి యవ్వలఁ
జననిని చంపియే కినుక ♦ శాంతి వహించునొ యే మొ? తమ్ముఁడా! 3ఁ-౫

చ॥ అనువగు పల్కులఁ వలఁతి ♦ యూ తన యన్నను గాంచి తమ్ముఁ డి
ట్లనుఁ బగఱు న్నుతించు యశ ♦ మందిన యేను వినిష్ఫలంబుగా
ఘన గిరులంబలెఁ భుజయు ♦ గంబు ధరించి శరంబు విల్లు మో
చి నిలువఁ బుట్టితిఁ; బెదవి ♦ చేకొనఁ దా భువిఁ బేద కోపమున్? 3ఁ-౬

తే॥ ద్రవిడ సంస్కృత శరధి పా-రగుఁడు రాఘు, వుండు పల్కును మురిపంబు-పొదలనేటి
దనుకఁ గాచు తండ్రిని మీఱుఁ - దగదునాకు, నల్లి నామాట దాఁట నీ- కగునదేమి?

తే॥ వేదముల కడ్డుపల్కని - విధిని లక్ష్మ, ణుండు జ్యేష్ఠున కడ్డంబు - నుడువ జంకి
కడలి చెలియలి కట్టను - గడవకుండు, రహి నడంగి యూఱటఁ గాంచె - రామునాజ్ఞ

తే॥ పుట్టిన తుది మొదల్ గనరాని - తానుశివుని, గొఁగిలించిన కరణి ల -క్ష్మణుని చేర్చి
పిదప వాక్యజ్ఞ రాలగు - పిన్నతల్లి, గీము సాచ్చె రాముఁ డనుజు - కేలువట్టి. 3ఁ-౯

చ॥ వనముల కేగ సిద్ధపడు ♦ వాళలు కన్నులఁ బోలు నారలుఁ
మునుకొని రాగఁ జూచి మది ♦ పుండయి దుఃఖ మహాబ్ధి తీరముఁ
గనక తపించు తల్లిపద ♦ కంజములఁ శిరమూన మ్రొక్కి నా
వ్వనియెడు శల్యమూడ్చి యెద ♦ కాదట గొల్పఁగ రాముఁ డిట్లనున్. ౧౦

చ॥ జనకుని సత్యవాక్యునిగఁ ♦ జల్పుటకేఁ బదునాలుగేండ్లు కా
ననముల కేగి నెమ్మది న - వంతర మిచ్చటి కేగుదెంచెదఁ

వనముల కేగినన్ విపుల - వారిధిఁ జొచ్చిన స్వర్గమేగినన్
ననుఁ నొకఁ డేఁపఁగాఁ గలఁడె? -నాకు సమస్త మయోధ్యయే యగున్. ౪౧౧

చ॥ ఒడలు చలింపఁ బ్రాణములు ♦ నుల్లల నాడ వివేకముఁ జెడ్డ
ముడుఁగకు మమ్మరో! యనుచు - ముచ్చిరి తల్లిని నిప్పు నార్చు న
వ్వడువునఁ దేర్చుచుండ నట - వచ్చిరి తెచ్చిరి చెల్వ లెప్పుడుం
జెడని కళంకు నొంది వగఁ - జెందని కైక యొసంగు నారలన్. ౪౧౨

శా॥ కాలాంభోదముఁ బోలు రాముఁ గనుచోఁ - గన్నీరు మున్నీరుగా
జాఱుల్వాఱుట కంటె మున్ను మనముల్ - స్తంభించి తా ర్మాఱులై
సోలంగాఁ బరదుఃఖముల్ గనియు న - శ్రుల్ రాని కైకేయి మా
కేలం బంపిన నార చీర లివిగో - క్షేమంకరా! కొమ్మనన్. ౪౧౩

ఉ॥ సుందరు లీయ లక్ష్మణుఁడు - చూచి వసుంధర కాడుగా నొన
ర్పం దలపోసి కైక పను - సం దగు;నన్నియుఁ గైకొనంగ లోఁ
గందక యున్నవాఁ డితడు; ♦ కార్మిక మూనియు వట్టి పందనై
పొందుగ వాని నెల్లఁ గనఁ - బుట్టిన యేనును చూతుం; నిండనెన్. ౪౧౪

ఉ॥ చేడియ లీయ లక్ష్మణుఁడు - చోరొని యిందని దుఃఖ మీఁగఁగన్
దోడనె పోదుగాక యని - త్రోవక తల్లిరొ! యాజ్ఞయిమ్ము నీ
వాడిన పల్కె-యూఁతయగు - నంచు శిరంబునఁ ద ల్లిపాదముల్
గూడఁగ మ్రొక్కె-నంతఁ దన - కుందును వీడుచుఁ దల్లి యిట్లనెన్. ౪౧౫

సీ॥ అవనభూమియు - నీవేఁగఁ దగనిది, కాదు నాయన! యొండు - కలదు వినుము
అకాననమే సుమ్ము - నీ కయోధ్యా పురి, నీమీఁద మాఱుని - ప్రేమ గలుగు
రాఘవుండే దశ - రథుఁడు మా జానకి, యే రాజ్యమును వీడి - యేగు పిదప
మని యుండు సీతల్లి , యను బుద్ధితోఁ బొమ్ము, నీవిఁక నిట నిల్వ - నీతి గాదు

తే॥ తమ్ముఁడని కాక రాముని - దాసుఁడ నని, సేవసేయు మీతఁడు మము - చేరవచ్చు
నేని తోడనె రమ్ము కా - దేని మున్నె, ప్రాణములు వీడు మనుచు న-శ్రములురాల్చె

చ॥ ఇరువురు మ్రొక్కి-నిల్వ జన - యిత్రియు దూడల వీడి గోవు వా
చఱచు విధమ్మునం గురరి - చందమునన్ విలపించె సామ్యముం
దోరయని యక్కు-మారకులు - తోరపు దుస్తులఁ దీసివైచి యా
దరమున నార చీరలను - తాల్చిరి వచ్చిరి రాజవీథికిన్. ౪౧౭

తే॥ తాను ధరియించు నారలు - తమ్ముఁడు డువఁ, గాంచి కాకుత్థ్సవర్యుండు - క్రమ్రుఁగణితి
శ్రద్ధ నీ యు త్తమోపదే -శంబు నిమ్ముకు లక్ష్మణా! యంచు నిట్లు ప.ల్క-లగఁదొడ్డఁగె,

ఉ॥ తల్లులు తండ్రియుం గన యథాస్థితి లేరు మనంబు లెంతయుం
దల్లడిలంగఁ గుంది కృశతర్ భజియించిరి నన్నుపాసి వా
రొల్లక ప్రాణముల్ మఱియు నుత్కట శోకమునొందుచుండ్రు నీ
వెల్ల విధాల నాకొఱకు ♦ నిచ్చట సేవ యొనర్చుచుండుమా. ౮౦౯

ఆ॥ అనఘుఁడట్లు పలుక ♦ ననుజుండు భుజములు, వడఁక నులికి మరల ♦ వచ్చు నొక్క-
యసుఱు నడుమఁ గలఁగ ♦ నుమ్మలించుచు ననుఁ, దానుఁ డేమి మీకు ♦ దప్పెనర్చె.

చ॥ భువనము లుండఁ దామరస ♦ ముల్ కువలంబులు చేప లుండెడున్
భువనము లుండఁ జీవతతి ♦ పొందిక నుండును తీక్ష్ణభానుఁ డీ
దివి వెలుగన్ సమస్తమును ♦ దీపితమౌ నటు లేను సీతయున్
భువి నెవరుండ నుండుదుమొ ♦ పొల్పుగఁ దెల్పఁగదయ్య రాఘవా! ౮౧౧

ఉ॥ గాజులు చేధరించు నొక ♦ కాంతకు లోఁగి జగంబు వాడియ
త్తేజము వాసి ప్రాణములు ♦ తేఁకువ దప్పి చలింపఁ గానకుం
జాజరఁ ద్రోచియున్ బ్రబుకు ♦ సత్యధనుండగు చక్రవర్తికిన్
వాజ వహించు పుత్త్రుఁడని ♦ పల్కితివో యిటు జానకీపతీ! ౮౧౨

ఉ॥ దండక కీవు పోవుదని ♦ తాల్చిన కోపము నించుకైన లే
కుండ నశింపఁ జేసి తపు ♦ డొప్పక యిప్పుడు వెండి నన్ను వీ
డుండని యూజ్జసేయుచు ని ♦ టుల్ వచియించుట దానికంకెఁ బై
మెండగు నైశ్వర్యముం గలది ♦ మేలిమిఁ జూడుము జానకీపతీ! ౮౧౩

తే॥ శాత్రవ ప్రేమ పాత్ర క ♦ ళత్ర నేత్ర, రంజ నాంజస భంజన ♦ వ్యంజనాసి
దక్షిణకర! నీ పొందంగఁ ♦ దగిన భాగ్య, మెల్ల విడిచి మమ్మును వీడి♦యేఁగఁదలఁతె?

తే॥ అనుజుఁ డీరీతి వచియింప ♦ నగ్రజుండు, బదులు వలుకంగ నేమియుఁ ♦ బాలు పోక
తమ్ము మొగము నీక్షించుచుఁ ♦ దమ్మిఁబోలు, చక్షువుల బాష్పకణములు-జాఱనిలిచె

క॥ అంతట నృప సభ నుండి కొ, ఱంత గనని తపము ప్రేమ ♦ రాజిలు మునియున్
జెంతకు రాఁగా మ్రొక్కిరి, వంత నతఁడు చూచి శోక ♦ వార్ధి మునింగెన్. ౮౧౬

ఉ॥ అంచిత సత్యముం గనిన ♦ యమ్ముని వారల యూనసంబులం
గాంచెను వారి డెందములఁ ♦ గాంచెను కట్టిన నార చీరలం
గాంచెను వారి యత్నమును ♦ గాంచెను చెప్పఁగనేమి లేమియుం
గాంచెను మించి నెంజిలియుఁ♦గ్రమ్మఁగఁ దా మఱిచెఁ సమస్తమున్. ౮౧౭

మ॥ అభిషేకంబునకున్ సమగ్రముగఁ గా ♦ ర్యంబుల్ ప్రవర్తిల్ల నా
శుభ లగ్నంబునసే దురంత గతి న ♦ స్తోకాత్త శోకంబులా

రభటిఁ లేవఁగ రాఘవుండు వడి నా ♦ రల్‌గట్టె నా బ్రహ్మనే
నభవున్నేని నొగుల్చు దుర్విధిని త్రో♦ యఁ శక్యమే యేరికిన్?. ౪౧౪

సీ॥ కారాని యాపని ♦ కై కేయి యొక్కఁ తె, వలనఁ గలిగెనంచుఁ ♦ దలఁప రాదు
చూడంగ రాని యీ ♦ గోడు మోచింపంగ, రామున కొదవ న ♦ ర్హ్యమును గాదు
దేనిచే నైనదో ♦ యీ నిర్ఘృణత్వ మిం, కెవ్వరి తలఁపొ పై ♦ నెఱుఁగ నగును
అని మదిఁ దల పోసి ♦ యారాఘవుని గాంచి, వత్స! నీపీపుర ♦ వరము వడలి

తే॥ వనుల కేగిన నీతండ్రి ♦ బ్రదుకఁడనిన, శేష శయనంబు పై నిద్ర♦చేయు టుడిగి
భూమి నవతార మందు శ్రీ-రామ చంద్రుఁ, డిట్టులను గురువునకు న ♦ హేతుకముగ.

తే॥ చక్రవ ర్తి యాజ్ఞ ను శిర ♦ సా వహించి, నడచు కొన్న నావిధి ధరా ♦ నాథుఁజేరి
కుందు వాపి నెమ్మది నీవి ♦ కుల గురుండ, వై న నీ విధి యిదియె ధ ♦ ర్మంబు ననిన.

తే॥ అడవిఁ జేరఁగ సీతండ్రి ♦ యాజ్ఞ యిడఁడు, పగఱ బాణమువంటి య♦వ్వా ర్త పలుకు
కై క కా వరముల ముందు♦గాన కొనఁగె, ననుఁ వసిష్ఠుని పలుకుల ♦ నాలకించి. ౪౨౧

చ॥ తగవును నిల్పు కోస మవ ♦ తారము నొందిన రామచంద్రుఁ డిం
పుగ ననుఁ సన్మనీంద్ర! వర ♦ ముల్ ప్రియమందఁగ నిచ్చెఁ దండ్రి; నె
మ్మిగలుగు తల్లి కానల గ ♦ మింపఁగ నాజ్ఞ యొనంగె; నట్ల యేఁ
దగఁ జరియింపఁ బూనితిని ♦ దానిని మీఱలె యడ్డగింతురే? ౪౨౨

తే॥ అనుడు సవ్వసిష్ఠుం డేమి ♦ యనఁగ లేక, కంట నశ్రములు ధారగాఁ ♦ గాఱ నిలిచె
నమ్మహా భుజుఁడగు రాముఁ ♦ డతని కెఱఁగి, నగరి వాకిటి యొద్దకు ♦ నడచె నంత.

పు ర జ ను ల దుఃఖ ము.

తే॥ తెనర వల్కలములు దాల్చి ♦ తమ్ము తోడఁ, దమ్ము కంకెను తేటయై♦ నెమ్మొగంబు
కౌతుకం బొందు రాముని ♦ కడఁక యెఱిఁగి, పుర జనంబులు మిక్కిలి ♦ పొక్కి-నారు

తే॥ విప్రులును మునిపతులుఁ బృ ♦ థ్వీ వరులును, వనట యేనాఁడెఱుంగని ♦ పౌర జనము
దేశవాసులు గొనుచింత♦ దెలుపఁ దరమె?, కలఁగి కోరరు సురలు రాఁ♦గల శుభంబు

తే॥ దేవకన్యలఁబోలిన ♦ తీవఁబోండ్లు, రాముఁ జూచిన యంతనే ♦ తామర పయి
వ్రాలు తేటుల లేఁగొమ్మ ♦ బట్టి తోలు, పోల్కిఁ జేతులతోఁగనుల్ ♦మూసికొనిరి.

చ॥ కొఱవడ కెచ్చు ప్రేమమునఁ ♦ గొందఱు దేహము బెండగిల్ల ను
ర్వరఁ బడి నాకముం గొనిరి - రాముని తండిరి కంకె మున్నుగాఁ
దఱుచగు ద్వంద్వ కర్మములఁ ♦ దక్కక మూలము ద్రుంచు చేతనో
యుఱవగు ప్రాణముల్ మరల ♦ కుండుట చేతనొ కానమేనిటన్. ౪౨౮

ఉ॥ కొందఱు నేలపైఁ బడిరి ♦ కొందఱు క్రుంగిరి సొక్కి-సోలుచుఁ
గొందఱు లోననే కుమిలి ♦ కుందిరి దయ్యము సోఁకు చందమున్
గొందఱు పొందినారు మఱి ♦ కొందఱు మున్గిరి బాష్పవాహినిఁ
గొందఱు విహ్వలించి రెల ♦ కుంజము మంటను గూలు కైవడిన్. ౪౨౮

తే॥ కురుల నిప్పంటు కొని నట్లు ♦ పరుగు వాఁతి, తల్లిడిల్లిరి కొందఱు ♦ ముల్లె కొల్ల
వోవు బీద విధమ్మునఁ♦బాగిలి రారు, తోఁచ కేమియు ధరఁబడి♦దొరలి రారు. ౪౨౯

నీ॥ కొందఱు కన్నీరు ♦ కురియక యినుప గుం, డియ నాఁగ భ్రమ్మన్పడి ♦ నిలిచినారు
కాయముల్ తడఁబడి ♦ కంపించె జీవముల్, చలియించె నిక్కంపు - నెలవుదప్పి
మతులు గలంగెను - మనసులు దిగఁ బాఱె, వ్రణముల నెత్తురు ♦ వచ్చునట్లు
కనుల నీర్వట్ట ర - క్తంబు స్రవించెను, గగ్గోలు పడియెన ♦ క్కటక మెల్ల

తే॥ రెండు తుండము ల్లగుగు వే♦దండ లీలఁ, బూలుచు వారలు తెంపునఁ ♦ దలలు డొల్ల
నఱికి కొనినారు కొందఱు ♦ ఛురికలఁగొని, పొక్కుగనలేక కన్నులఁ ♦ బూడిచికొనిరి.

తే॥ చెదరెఁ దొడవులు మొల నూళ్లు♦చిందె రత్న,సమితిరాలెను తెగియెఁబూ♦సరములెల్ల
జెలుల నవ్వుల కాంతులు ♦ చెడియె వారి, సుందరాననములు చెంగెఁ ♦ జందురునకు.

తే॥ నిష్కలంక పతివ్రతల్♦నృపతిసతులు, రాణు లఱువది లేవురు ♦ రాము కడకు
వచ్చి పొంగు నుమ్మలిక మా ♦ పంగ లేక, వా విడిచి గోల వెట్టిరి ♦ వార్ధి వోలె.

ఉ॥ రాముఁడు తక్కవేఱొక తి ♦ రంబగు ప్రాణముఁబోలు పుత్త్రికున్
నోమని రామలా యడరు ♦ నొవ్వి సహింపక కేకి మాంసికా
స్తోమము తెక్కలూడ నిల ♦ సోలుచు వ్రాలు విధంబునన్ మన
స్తోమము దక్కి నేలఁబడి ♦ చిక్కిరి స్రుక్కిరి పొక్కి రొక్కటన్. ౪౩౩

సీ॥ ఆ రాజ కాంతల ♦ యమృతంబు కంటె నిం, పైన వాక్కులు మితి ♦ లేని చింత
గడలేని యూర్పులఁ ♦ గ్రాఁగి గద్గదికతఁ, దెరలి నావిడిచి రో ♦ దించు కతన
సుమిర వాద్యములగు ♦ సాంపైన పిల్లనఁ, గ్రోవి మున్నగు వాని ♦ రావములకుఁ
దంత్రీయుతంబులై ♦ తనరిన సారంగ, వీణాడి నిస్వన ♦ వితతి కొగ్గె

తే॥ వనులఁ జేరుద మని తన ♦ యునకు వగచు, చెలుల ముఖములచేఁ బ్రహ♦రులు గలట్టి
నగరుఁ గాపైను చెందొవల్ ♦పగటి పూట,చెలఁగి వెలుఁగొందు నొక వన♦క్షేత్రమనఁగ

చ॥ కనులు కలంగి వెల్వడిన ♦ కాల్వలు కుంకుమ పంకమందు నం
దును మొగి వండ గాఁగ నిడి ♦ తోరపు హారములం బెనంగు చు
బ్బిన స్తనశైల శీర్షమున ♦ బిందు సరస్థితి జాతి మేఖలా
గుణ కటి తీర వారిధి ని ♦ గూఢ గతిం జని చొచ్చెఁ జెచ్చెరన్. ౪౩౪

తే॥ దరశశధేశ సతీముఖ ♦ తామరసము, లను దినేశుండు గాంచె నా ♦ దినము నందు
నమర పతికైన నెడువేళ ♦ యమరెనేని, యెట్టిదుర్దశ రాకుండు ♦ నెంచి చూడ?

తే॥ తల్లులును ప్రేమబంధులు ♦ తదితరులును,చుట్ట ప్రక్కంబులును నిప్పు ♦ సోకఁ బరి త
పించు కరణిఁ దపించుచు ♦ వెలుకఁ బాఱి, ముంగిళుల సందు లేకుండ♦మూఁగినారు.

తే॥ గోల పెట్టుచు వారాశి ♦ కూడవచ్చు, పగిది నడవ రాముఁడు వారిఁ♦బనుచు తెరువు
నెఱుఁగ కూఱడించెడి ప్రోవ♦ యరయలేక, వడిగఁ దన మేడ వంకకు ♦ నడవసాగె.

తే॥ ఉన్నతంపుఁ గిరీటంబు ♦ నొగి ధరింప, రత్న మయమైన కాంచన ♦ రథము నందు
వెడలి నట్టి శ్రీరాముఁ డా ♦ వీథి నిపుడు, నారలం జుట్టి కాల్నడ ♦ నడవ సాగె.రశ్ర

ఉ॥ నల్లని మేను గల్లు రఘు ♦ నాథున కిట్టి కడింది సాటు పా
టిల్లఁగఁ గాంచియుఁ సురిఁగి ♦ డింకని ప్రాణము గుండెకంకె మేల్
చెల్లరె! గట్టి దయ్యె నిఁకఁ ♦ జెప్పఁగ నేటికిఁ దొల్లి భామునఁ
నల్లవొ! చేయు నోము లవి ♦ నంజుసకంటెను బెట్టిదంబులొ. రరం

ఉ॥ పట్టము మోమునఁ వెలయ ♦ వచ్చున యంచుఁ బ్రతీక్ష సేయు ని
ప్పట్టున నెండ లొక్క మిడి ♦ వాడఁగఁ జేయు వసంబు చేరు రా
పట్టిని చూచుటా? యొక య ♦ పాత్ర వినాశము సేయు దేశ మం
దిట్టులు కన్ను లొంది జని ♦ యించుట సైఁపము సైఁప మక్కటా!. రరం

ఉ॥ అందఱిలోనఁ బెద్దయయి ♦ యర్హ బలంబు గుణంబు గల్గు నీ
సుందర దేహముఁ డాల్చికొని ♦ చొచ్చుటయూ బహు దుష్ట సత్త్వముల్
క్రందుగ నున్న కానలను? ♦ కానల కేగుటఁగాంచి మేనితో
నిందుల నిల్చుటా? నిలిచి ♦ యేడ్చుటయూ? యిది మంచిప్రేమమే!. రరం

చ॥ బలము చెడంగ బుద్ధియును ♦ భ్రష్టత నొందిన రాజుకై మన
శ్చలసము నొంది ధర్మమును ♦ జాఱఁగ నిచ్చట నిల్తుమేని రా
కొలము నశింపఁ జేయు పెను ♦ గొడ్డటి వాని నడంచు రాముఁ గా
నలకుఁ దొలంచి నట్టి కుల ♦ నాశిని కైకను పోలు వారమే. రరశ

చ॥ మురువగు మేన వల్కలము ♦ పొందుగఁ దాల్చిన వాఁడు రాముకై
హరువుగఁ బంచ వాయువుల - నర్పణ సేయు ప్రతిజ్ఞ వాఁడు జో
డొరయని శోక దాగుణత ♦ యుల్లమునం గలవాఁడు తమ్ముఁ డొ
క్కరుఁడె యొకో రఘు ప్రవరు ♦ గాదిలి చుట్టము పట్టణంబునఁ. రరర

సీ॥ పెను బండకంటెఁ గ ♦ ఠిన మైన మనసును, గదలతోఁ బగుల మో ♦ దుదమయంచుఁ
బరుగులు వాతి త్రో ♦ వనుబొప్ప పంకంబు, లం జాతి పఱచుఁ గ ♦ లంగు వారు

రంగారు బంగారు ♦ రత్నాల సొమ్ములు, చెడఁ దెగి పడఁ దీసి - చెదర వైచి
మించును మించిన ♦ మేన ఘన్నెల వలు, వల నూడ్చి ప్రాఁతవి ♦ వలచు వారు

తే॥ తన్ముక్తఁబుత్తుల లోనఁ గ్రూఁరుం డొ కండు, చానఁ బ్రాణములఁ విడుతురు ♦ జనకులెందు
వ్వంశ మ్మండ్రను వనికంపి ♦ పలుకుగావ, మనిన తండ్రి గుండియ యిను ♦ మనెడివారు.

ఉ॥ శ్రీకరుఁడుఁ సుధీ జన వ ♦ శీ కరుఁడుఁ గరుణాకరుండు మే
ఘాకృతి గల్గు రాముఁడు మ ♦ హాటవిఁ జేరఁగ వానితోడనే
లోకులు పోవఁ బాడు సడి ♦ లోఁకువయైన ధరిత్రిఁ బుత్రుఁడుఁ
గైకయు నెత్తిఁగట్టుకొని ♦ కాతురు గావలయుఁ ముదంబునఁ. ౪౪౬

తే॥ క్రుంగు నడుములనొప్పించు ♦ కుచములొప్పు, సతులు మస్తములందు హ ♦ స్తములుచేర్చి
రోదన స్వరములఁ జాల ♦ ఖేద మంది, విరుల లతకూన లట్లు కం ♦ పించి నారు.

చ॥ సిగరములఁ నిశాకరుఁడు ♦ చిక్కులఁ బొందెడు పెద్ద మేడలఁ .
మ్ముగువలు పయ్యెదలఁ దడియ ♦ ,మ్రందిరి కొండ నెమిళ్ల కైవడిఁ
బొగిలిరి పంజరంబులను ♦ పొందిన చిల్కల పోల్కిఁ గల్కు లొ
ప్పఁగఁ గిటికీలఁ గాంచి రల ♦ బాష్పము లంజన మిశ్రితంబుగాఁ. ౪౪౮

ఉ॥ అందములైన నేత్ర వల ♦ యంబులనుండి స్రవించు నస్రముల్
బిందువు లొందు ధారలయి ♦ పెద్దప్రవాహములై కతంబునఁ
సుందర సౌధముల్ మిగుల ♦ స్రుక్కుచుఁ గన్నులు గుంటవాఱ నా
క్రందనముం బొనర్చు క్రియఁ ♦ గ్రాలెను శ్రీరఘువర్యు పోకకై ౪౪౯

కం॥ తల్లుల మఱచిరి తనయులు, తల్లులు లేమ సుతుల మఱచి ♦ తలరి సురిగి కం
పిల్లిరి కుత్తుక లెండఁగఁ, దల్లడిలిరి తండ్రు లెదలఁ ♦ దత్ జ్ఞత కలఁగఁగ ౪౫౦

కం॥ ఇంపును మృదువును కాకలి, సొంపుగలుగు పలుకు లొప్పు ♦ సుదతులు వీథిఁ
గుంపులు గూడఁగ మేడలు, కంపిల్లఁగ సిరి తొలంగు ♦ కమలముఁ బోలెఁ ౪౫౧

మ॥ తరణి వ్రాతము లీలఁ గుండలము లు - ద్యత్కాంతు లీనంగ ని
ర్ఝరిణీ వ్రాతము రీతి నశ్రువులు గా ♦ ఱఁ బ్రస్తకై శిక్యమై
తరుణీవారము బాణ విద్ధమయి సం - తాప ప్రభూర్ణంబు లౌ
హరిణీవారము ఓలె సంచలిత దే - హావస్థమై దూపిలెఁ ౪౫౨

మ॥ అడఁగెఁ గొండలఁ బోలు మేడలఁ బతా ♦ కాదుల్ మృదంగ స్వనం
బడఁగెఁ మంగళవాద్య ఘోషణము ల ♦ త్యంత ప్రమోదా రవం
బడఁగెఁ వీథుల ధూళి ధూసరము బా ♦ ష్పాంబు ప్రకీర్ణంబుగా
నడఁగెఁ భూసుర వేదఘోషములు స ♦ ర్వాశీ ప్రభూషంబుతోఁ. ౪౫౩

ఉ॥ నీఁగెను వంటయిండ్లు పొగ ♦ నీఁగెను మేడలు ధూప ధూమపటల్
నీఁగెను దేహళుల్ కళల ♦ నీఁగెను ఘాణములఁ హారుల్ కరుల్
నీఁగెను కీరపోతములు ♦ నీటగు బంగరు పాలగిన్నెలఁ
నీఁగెను మోదముఁ జనము ♦ నీఁగిరి తల్లులు తొట్ల కూనలన్. ౧౫౪

ఉ॥ వీడెను కాంతి ప్రాణముల ♦ వీడిన వానిని పోలి శూన్యముల్
వీడెను వర్ణము గురియు ♦ వేడ్క వినీల పయోద సంఘముల్
వీడెను వారువంబు లట ♦ విస్తృతమై తగు నశ్వశాలలఁ
వీడెను దంతి రాజి తని ♦ విఁ మధువ్రుం గొను తేంట్ల కై వడిన్. ౧౫౫

క॥ విడిచెను నీడల గొడుగులు, విడిచెను క్రొవ్వేదలు క్రొత్త - విరుల సరములఁ
విడిచె మరుశరము వేఁడిమి, విడిచెను కటకముల మేటి - వీరుల పదముల్ ౧౫౬

క॥ వదలెను ధ్వనులను భేరులు, వదలెను కింకిణుల రొదలు - వార్వముల గములు
వదలెను గీఁకల గజములు, వదలెను నేమిస్వనంబు - బంగరు రథముల్. ౧౫౭

చ॥ కలుగవు మంగళ ధ్వనులు - కల్గవు విప్రుల వేదనాదముల్
కలుగవు వీణారావములు - కల్గవు కాళుల నందుకధ్వనుల్
కలుగవు మేఖలాధ్వనులు - కల్గవు కోకిల శారికాధ్వనుల్
కలుగవు తేంట్ల శబ్దములు - గల్గవు పిట్టల శ్రావ్యగీతముల్. ౧౫౮

క॥ మఱచెను నిటిం బొలములు, మఱచెను లేబొట్టియలను ♦ మగువల కరముల్
మఱచెను నేతిని వహ్నులు, మఱచెను తత్త్వంబు జ్ఞాన - మాన్యుల మనముల్.

ఉ॥ కుందిరి గుంపు గుంపులుగఁ ♦ గూడుచు నాడుచు నుండు వారలుఁ
వందిరి శ్రావ్యగీతములఁ - బాడుచు నుండిన వార లట్లులే
పొందిరి కొందలంపు రొద - పొల్తుక లల్కలఁ గొన్న వారలుఁ
బ్రమందిరి ప్రాణనాథులను - మానుగఁ బొందిన సుందరాంగులుఁ. ౧౬౦

ఉ॥ చాఁపవు తొండము ల్కరులు - చాఁపవు నోళ్ళలు మేతకుఁ హారుల్
చూపవు పోతసంతతికి - సూటిగఁ బఱపులు తెచ్చు మేపులఁ
దాపవు పాలు దూడలకు - దాయఁగ నీయవు ధేనుకా తతుల్
మేపవు గోపులం బిదుక - మే కొనవుఁ దగ గోప వారముల్. ౧౬౧

క॥ మగల వెడందయురమ్ములు, మగువల కుచమర్దనంబు - మఱచెను తోడ్తో
మగల సొగసైన సిగలును, మగువల నిడుపైన జడలు - మఱచెను విరులన్. ౧౬౨

క॥ అందము నొల్లవు గజములు, పందెము నొల్లవును పరువు ♦ వలచిన మావుల్
గందము నొల్లవు వీథులు, చందము నొల్లవు సువర్ణ ♦ సౌధ పతాళ్. ౧౬౩

చ॥ సమముగ సౌఖ్య దుఃఖముల ♦ సన్మతిఁ జూచెడు యోగులే మదిం
గుమిలిరి; తగ్గ చోటరసి ♦ కూడిన దుష్కృత భాగ్యమంచుఁ దో
యపుగఁ దలంచువారు లన ♦ దంచిత కర్మఫలంబ యంచు డెం
దములఁ దలంచువారు సగు ♦ తక్కటి వారల చింత యెట్టిదో! ౨౬౨

ఉ॥ ఊహాములెల్ల వేఁడియగు ♦ నూర్పులతో నుసుఱుల్ చలించి నం
దేహమునొంద సందమును ♦ దీ ప్తి చెడక్ మది క్రుక్క- నట్ల సం
దోహము తాఱుమాఱగుచు ♦ దుఃఖము నొందఁగ మేనులెల్ల రా
డ్దేహము లోలెఁ బ్రాణములు ♦ తీఱుగతిక్ బురిఁ దోఁచె నెల్లెడన్. ౨౬౩

రాముఁడు సీతయున్న మందిరమున కరుగుట.

ఉ॥ పౌరులు విహ్వలించుచొక ♦ ప్రక్క-కె డెందము లెల్ల వ్రాలఁగాఁ
గాఁకియనొంది కుంది మెను ♦ కంబుడి రా గణియింపరాని యా
కారములొప్పు దేహులకు ♦ గాదిలి ప్రాణమొకండ నాఁగ నొ
ప్పారిన రాఘవుం డరిగె ♦ నయ్యెడ జానకి యున్న చోటికిక్. ౨౬౬

ఉ॥ తల్లులు ధారణీ సురులు - తాపస వర్యులు సంగకంబులక్
బెల్లుగ ధూళినిండ దుర ♦ పిల్లుచు వచ్చుచునుండ రాజసం
బొల్లని నారఁ గట్టికొని ♦ యొప్పని తీరున వచ్చు నాథుఁ దా
నుల్లము వాడఁ గాంచి యొక ♦ యూఁకున లేచెను సీత కొంకుచున్. ౨౬౭

ఉ॥ ఆగతి లేచు ధారణిజ ♦ నత్తలు కాటుక కంటి నీటితోఁ
గాఁగిలిఁ జేర్చి తడ్వుచును ♦ గద్దదికంబున నొక్క-పెట్టఁ దా
మాఁగక యేడ్వఁ గాంచి జన ♦ కాత్మజ వారలు దుఃఖముం గొనం
గాఁ గతమేదియో మదిని ♦ కానఁగఁ జాలక కాంచె రాఘవున్. ౨౬౮

తే॥ కాంచి మించుసంచునఁ జలి ♦ యించు మేను,గలుగు వై దేహి యిట్లనుఁ♦గాంతులోడ
చక్రవర్తి కేదేనియు ♦ సంభవించె, నేమి పల్కఁడు జాగు న ♦ హింప ననుడు. ౨౬౯

చ॥ అనదృశుఁడై న నాయనుజుఁ ♦ డక్కటికంబున ధర్మపద్ధతిక్
వనుమతినేలు వృద్ధజన ♦ వాంఛిత మిద్ది జగంబు నెమ్మదిం
బనఁగొనఁ గారణంబయిన ♦ వారిదము ల్వసియించు కానకుక్
వెనఁ జని వత్తు నీవు మది ♦ వేసట నొందక యుండు మిందనన్. ౨౭౦

ఉ॥ కాంతుఁడు క్రూరనత్త్వయుత ♦ కానన భూమికి నేగునంచు భూ
కాంతుఁడు గాక పోయెనని ♦ కష్టము సెందక యింటనుండుమా

వంతను వీడు వేగ చని ♦ వత్తు నటన్న సుతీక్ష్ణ వాక్కు లా
కాంత మనంబు మిక్కిలిగఁ ♦ గాల్పఁదొడంగ వహించె వేదనన్. ౪౭౧

మత్తే॥ క్షీర సాగరమందు వీలగు ♦ శేష తల్పముపై రహిన్
చేరికల్ విడి ధర్మ ముద్ధృతి - నేయ భూస్థలిఁ బుట్టఁగా
వారిజాక్షియుఁ బుట్టి వీడక - వచ్చు తన్ను దొలంచు నా
దారుణార్థము వీనుల న్వినఁ - దన్వి కూఱుట కూరునే? ౪౭౨

కే॥ జనసీ జనకుల యాజ్ఞ, దనయుఁడు తలఁదాల్చునేత ♦ తగవే యగున
న్యాయరఁగ నిచటనె యుండుమ, యనఁ గారణమేమి యనుచు ♦ నారట పడియెన్.

ఉ॥ రాముఁడు రామఁగాంచి యను ♦ రాక్షసరూపముఁబోలు కొండలున్
భీమములౌ విభావరుల ♦ వేఁడిమి తగ్గక యుండు ప్రస్తర
స్తోమము మొమ్మునల్ గలిగి ♦ త్రోవల నిండుగనుండి కాళులన్
వేమఱు బాధవెట్టు నలి ♦ వేణి! మరల్పుము నీయభీష్టమున్.

చ॥ అని తను గూర్చి పల్కు తన ♦ యర్మిలి భర్తకు సీత యిట్లనున్
గనికర మింతలేక ♦ మది గాటపుఁ బ్రేమయు లేక వీడి పో
నని తలపోసి నాఁడ విది ♦ పద్ధతియే? లయకాల భానుఁడున్
ఘనమగు నీవియోగమున ♦ కంఱెను కాల్చునె? ప్రాణ వల్లభా! ౪౭౪

చ॥ నలువగ రాముఁ డామె వచ ♦ నంబులు వింటయెకాక తన్మతిన్
దలకొను చింతయుం దెలిసి ♦ తక్కక బాష్ప పయోధి పొంగ నా
జలజ సుగంధిఁ బాయుటకు ♦ సమ్మతి లేని నదంత రంగుఁడై
నినిచెను కర్జమిద్ది యన ♦ నేరక నెవ్వగ నివ్వటిల్లఁగన్. ౪౭౫

ఉ॥ అత్తతి సీత విస్మృత గృ ♦ హాంతర సీమకు నేగి డెంద మం
దత్తలపాటుతోడ మృదు ♦ లాంబరము ల్విడనాడి సాహసం
బొత్తఁగ నార చీర ననుఁ ♦ వొందఁగఁ దాలిచి వచ్చి రాము ను
ద్వృత్త భుజంబు వట్టికొని ♦ యిమ్ముగ నిల్చెఁ బ్రయాణపాటునై. ౪౭౬

మ॥ అబలా రత్నము గోల కోమలి యనూ ♦ ర్యం పశ్య గావించు చె
ప్పు బహుక్లేశముఁ గూర్చఁ జావఁదగు పృ♦థ్వీ వ్రాలియున్ గాలుఁడున్
గబళింపం డవు జీవితంపు దినముల్ ♦ గల్గ శిరోగ్రంబునన్
బ్రబలంబౌ నొక గుండు వైచినను చా ♦ వం బోవ దే ప్రాణియున్. ౪౭౭

తే॥ చెలులు దాదులు దాస దా♦సీ జనంబు, మంటలోఁ బడి తపియించు♦మాడ్కి నైరి
రాఘవేంద్రుఁ డుత్తమ సతి♦రాజ వదన, యైన జానకిఁ గని యిట్టు ♦ లనియె మరల.

మ॥ నుదటీ! రాఁగల కష్టము ల్దలఁప వో ♦ సుంతైన నాతోడ రా
ముడ మొప్పారఁగ నుఁటి హెచ్చుగ శ్రమం ♦ బుల్గూర్తు వచ్చోనగ్
ముదమే కల్గును నన్ను వీడి చనఁగా ♦ ముఖ్యంబుగా నేనె మీ
ముదముం బాపఁగ నుంటి నోటు! నిజమే ♦ పో! యంచుఁ గోపింపఁగన్.

తే॥ మనసు కలఁగి ప్రతి స్థల♦మునను జనులు, పడుచు లేచుచు దుర్దశ♦బడయుచుండు
రాచ పీఠిని మెల్లఁగా ♦ రామ విభుఁడు, జానకిం దోడు కొనుచుఁ గ ♦ష్టమున నేగె.

తే॥ ముదిత వల్క–లములు దాల్చి♦ముందు వోవ, విల్లుచేఁ బూని యనుజుండు♦ వెనుకనడవ
నడుమ రాముఁడేగుట గాంచు ♦నాగరకుల, యడలు వర్ణింప నాబోటి♦కలవియగునె?.

తే॥ అశుభముగ వెన్క– నెవ్వరు ♦ నడల లేదు, తలరు మదితోడఁ జుట్టి సీ ♦ తా హృదీశు
కంకె మున్నుగఁ బోదము ♦ కాన కనుచు, నడచి రెల్లరు పెనుగోల♦యడరు నట్లు.

క॥ ఇనకుల జలనిధి సోముఁడు, జనకు నగరు డాసి యంత ♦ జననులఁ గని యిం
దునె యుండి తండ్రిఁ దేర్పుం, డన వారలు తల్లడిరిరి ♦ హాహా యనుచున్. ౪౮౪

క॥ సుడియుచు నాలుక తడఁబడ, వడఁకుచు నిలువేల్పులార! ప్రార్థింతుము కా
వుఁడు వీరల నని తనయులఁ, బుడుకుచు దీవించి సీతఁ ♦ బొగడిరి మిగులన్. ౪౮౫

తే॥ జననులను వీడి కులగురు♦చరణములకు, మ్రొక్కి–రాముఁడు తన ప్రాణ♦ములను పోలు
తమ్ముతోడను సీతతోఁ ♦ దప్త కనకో, రథముపై నెక్కి– వెడలెఁ బు ♦ రంబె కలఁగ.

౫. తైలగుప్తపటలము. (౮౭)

చ॥ నిలిచిరి రాణులెల్ల ధర ♦ ణీవరు నెప్పుడు వీడియుండమిన్
నిలిచెను భిత్తి చిత్రములు ♦ నొక్కొను ప్రాణము లేకపోవుటన్
దలఁపఁగ నెవ్వరింక నయ ♦ ధాముని రాముని వెంటఁ బోక య
న్నెలవున నిల్చినారలు గ ♦ ణించిన–చోఁ గలికానికేనియున్? ౪౮౭

తే॥ కాంచన స్యందనంబు మా ♦ ర్గమున యందు, వేడికన్నీటి కాల్వలు♦వెల్లి విరియ
మెల్లఁగా నేగుచుండ నా♦మేటి పీరుఁ, డబ్ధి విహరించు నాది మ ♦ త్స్యంబుఁ బోలె.

క॥ వనముల కరిగెడి రాముని, గనఁ జాల నటంచు నినుఁడు ♦ కనికరమునఁ దా
వనరాశి దూఁకెనో యనఁ, జని క్రుంకెం బసియు మరలి ♦ చన మందలకున్. ౪౮౯

క॥ నెలవంకఁ గొని యజుండో, కలిగించిన జిగి నొనట్లు ♦ గల కలుకుల మో
ముల వలె సరసిజములు మో, ములు మోడిచె నశ్రు లురలి ♦ మురువుచెడంగన్

క॥ మునిమాపున వేడిమి చెడ, ఘనమతి కై కేయి మదిని ♦ కటు మంథర బో
ధనమును విన ములమిన రీ, తిని తేటదనంబు వీడి ♦ తిమిరము క్రమ్మెన్. ౪౯౧

క॥ ఉడుసమితి వెలుఁగు గగనము, కడఁకఁ గౌతముని శాప ♦ కారణమున గం
డ్లడరు వెయిగనుల వేలుపు, టొడయని దేహంబు వోలె♦నొప్పెనలారెఁ. ౪౯-౨

క॥ నగరి విడిచి రెండామడ, లొగిఁ జని కాకుత్స్థవర్యుఁ ♦ డొక్క వనమునఁ
దిగి యచటి ప్రియస్నేహితు, లగు తాపస వరులఁ గలిసి ♦ యలరి వసింపన్. ౪౯-౩

చ॥ వినుత గుణాఢ్య రామ విభు ♦ వీడఁగఁ జాలక వెంటనేగు నా
జన నికురుంబ మవ్వనము ♦ చక్కటి నామడ చుట్టి నూవు గిం
జను విడువం గలట్టి యెడ ♦ సైతము పొందని రీతి నిండ న
వ్వన మొక కంచె కోటగల ♦ వై ఖరిఁ గానఁగనయ్యె నయ్యెడఁ. ౪౯-౪

క॥ ఎదియును నోటం బెట్టక, నిదురింపక పరితపించు ♦ నెంజిలిఁ దమసా
నది పులిన శాడ్వలంబుల, నొదిఁగి పడిరి జనములెల్ల ♦ నోర్వని చింతఁ. ౪౯-౫

క॥ క్రొస్వారి తామరలనఁ జను, మువ్వపు నయనములు గలుగు ♦ మడఁతులు పాలఁ
నివ్వటిలు నురుగుఁ బోలిన, దువ్వలువలఁ బఱచికొని రో ♦ దుంగఁగ నచటన్. ౪౯-౬

తే॥ నిడుపు పగలెల్ల మిక్కిలి ♦ యడలి యడలి, పరితపించి మొగ్గచనులు ♦ కఱకుటలుఁగు
కనులు తీయని పలుకులు ♦ గలపడుచులు, పెంచుతల్లుల యొడలని ♦ ద్రించినారు.

ఉ॥ కాటుక మాపిండెలకుఁ ♦ గల్గిన యట్లు రహించు కన్నులఁ
మాటి మొగిడ్చి నిద్రిలిరి ♦ మానిను లందు కొణంబులం బలెఁ
మేటి కరాసిపీరులును ♦ మేదుర గంధగజంబులం బలెఁ
బోటులకుఁ సమీపమునఁ ♦ బొందిరి కూరుకులం ప్రమంబునన్. ౪౯-౭

చ॥ అతిశయ ధర్మము దపము ♦ నందుట నున్నతి నొంది వల్లభ
ప్రతత కృపానురాగ రస ♦ భారలు కొందఱు లే మయూర సం
తతులు ముసింగి వ్రాలు క్రియ ♦ ధారిణిపైఁ బడి తీవ్రతాప సం
గతలయి వ్రాలినారు కసు ♦ గందులు స్తన్యముఁ ద్రావుచుండఁగన్. ౪౯-౮

ఉ॥ కొందఱు మాధవీ కుసుమ ♦ కుంజములఁ హరినీలవేదులం
జెంది మయూరవారముల ♦ చెన్నునఁ బండిరి సోలి వ్రాలుచుఁ
గొందఱు బంధుర క్రముక ♦ కూటములఁ ప్రాద తీర సైకతం
బందు పరుండి కూర్కిరెల ♦ యంచల పిండుల మించు నంచునఁ. ౪౯౦

క॥ వనమతీ చంపక వనములఁ, గుసుమ లతలు వాడుక్రియను ♦ కొందఱు గుములై
యిసుక పఱపుపైఁ గొందఱు, మనచెడి నిద్రిలిరి విద్రు ♦ మ లతల పగిదిన్. ౪౯౧

ఉ॥ కొందఱు కుంకుమంబు నెఱి ♦ గూడిన కొండను మంచు వ్రాలు పొ
ల్పొందఁగ మ్రొమ్మలందు దవ ♦ యొప్పఁ బరుండిరి నేల సోలుచున్

గొందఱు దిండుగాఁగఁ దమ ♦ కోమల హస్తములం గదించి కూ
ర్కందిరి మోము లంగు చెడి♦ యంబుజము ల్మ్రుకుళించు చాడ్పుగాఁ. ౪౦౨

ఉ॥ కొందఱు బండలందు మఱి ♦ కొందఱు రాలిన యాకుకుప్పలఁ
గొందఱు కొంగులం బఱచి ♦ కొందఱు పల్లవము ల్ఘటించుచుఁ
గొందఱు నట్టి నేలపయిఁ ♦ గొందఱు భర్తల పాదసన్నిధిఁ
గొందల మంది డెందములు ♦ క్రుంగఁగఁ బ్రాలిరి సోలి నిద్రకుఁ. ౪౦౩

తే॥ ఇట్లు మైవ్రాల్చి నిదురింప ♦ నెల్ల వారు, మైథిలీ భర్త యపుడు సు♦మంత్రుఁ బిలిచి
పావన గుణ వికాసి! నీ ♦ వలన మాకుఁ, గావలయు పని యొక్కఁటి ♦ కలదు వినుము.

మ॥ అధిక ప్రేమము గల్గు నీ జనులఁ బో ♦ నంపంగ లేనైతి ని
ర్విధి వీరిం గొని పోవఁ జాలనఁయితిఁ ♦ వే త్రిప్పి కొంపోవు నీ
రథ మార్గంబును కాంచి వీరు 'పురముఁ ♦ రాముండు చేరెఁ మనో
రథముల్ దీరెఁ'నటంచుఁ గ్రమ్మఱ జెడు వా ♦ రల్ దీనిఁ గావింపుమా. ౪౦౪

మ॥ రథిక శ్రేష్ఠుఁడు రాముఁడిట్లు పలుకం ♦ బ్రార్థించుచుఁ మేటి సా
రథి వాక్రుచ్చును నిన్ను వీడియును నా ♦ ప్రాణంబులఁ వీడఁ కీ
రథముం గొంచుఁ బురంబు చేరి కన నే ♦ రఁ గోడు, కాంచంగ దు
ష్పథముం బొందిన కైకకుఁ విధికి నేఁ ♦ బైచేయియే యౌదుగా! ౪౦౬

ఉ॥ తమ్ముఁడు దేవియుం గడు ము ♦ దమ్మునఁ దో నరుదేర రాము నం
దమ్ములు చిందు నందన వ ♦ నమ్మున వీడితి నంచుఁ జెప్పనా?
యిమ్ముగఁ దోడి తెచ్చితి న ♦ హింపుఁడి చూడుఁడి యంచుఁజెప్పనా?.
యెమ్మెయి జూతిగుండె గాని ♦ యేమని చెప్పుము వారి కచ్చటఁ? ౪౦౭

తే॥ ప్రాత మిత్రుఁడ నొక మచ్చ ♦ పడని వాఁడ, మృదుల పుష్ప ప్రకీర్ణ మా♦మేదినిపయిఁ
జెలఁగి నడవంగఁ దగిన యీ ♦ సీత తోడఁ, దనయలం గాన నీఁగితి ♦ ననఁగఁగలనె?

తే॥ ప్రబలములగు నింద్రియములు ♦ రాతి గుండె, గలుగు నేను శరీరంబు ♦ కార్శ్య మొంద
మది కలఁగి పరిదేవించు ♦ మనుజ నాథు,కడకు యమ దూతవలెఁ బోవఁ♦గలనె చెపుమ

తే॥ సగరవాసులు నీపుత్త్రి ♦ నయముతోడఁ, బిలిచికొని వత్తురని శాంతి ♦గొలుపుచుండ
సతని నిప్పుడు కట్టిడి♦ యముని పోలి,కఠినవాక్కున ఁగొలచేయఁ♦గలనె చెపుమ? ౪౧౦

తే॥ అరుదుగాఁ గన్నపుత్త్రి సిం ♦ హంబు లడవి, కేగెనని తెల్వఁ బోదునే? యీ సునీతి
పలుకఁ బోలునే? యత్తెఱఁ బ్రార్థింపనకుఁ, గైకయే మేలుచేయి నా ♦ కంచె నరయ

తే॥ వజ్రపాతంబునకు నుల్కా ♦ ఫణి నిధమున, వెలవెలంబోతి రామ భూ♦విభుని చరణ
సరసిజంబుల వ్రాలి యీ ♦ సచివుఁ డిట్లు, పెక్కు విధములఁ బ్రార్థించె ♦ వీడ లేక.

కం॥ జ్ఞానేంద్రియముల కందక, జ్ఞానమునకు నెఱుఁగనైన ♦ శాశ్వతుఁడు రమా
జాని సుమంత్రుని కరములు, తోఁ నెత్తుచుఁ దడవి నిరు ♦ తుమువుమ ననియెన్. ౪౧౩

కం॥ పుట్టిన పిమ్మట రాఁదను, పుట్టి సుపూర్ణముగనె ♦ యుండిన నీవుఁ
గట్టిగ శ్రమ గల దనుచుఁ, బ్రుష్టుఁ ధర్మంబు యెఱుఁగు ♦ అఁ డనాయుఁ బోలే? ౪౧౪

తే॥ జగతి నుత్తమ ధర్మంబు ♦ జగ మతముగఁ, జలిపి యుగణించిన ను నిచ్చి ♦ స్వర్గ మొనఁగు
నింపు గలదో చేయు చ♦నిష్ట మొనవ, వీను వాఁడెట్టి ధీరుఁడో♦చూపు మీవ.

తే॥ వాఁడి కైదవ ప్రొ ముగ్ధుఁడ ♦ గాఁడ నోర్వఁ, గలుగు నెన్నఁగ వీర♦లక్షణము గాదు
మరణ మొచ్చినఁ బరలో♦కమ్మసి పోవఁ, దగవు దప్పకుండు ఱు ముగ♦తనయు నువ్వె ౪౧౬

తే॥ శత్రు జీవాపహరణ న ♦ క్షుత్ర ప్రభాసి, ఖడ్గహస్త! వసుల కేఁగఁ ♦ గష్టమువుము
మరలితివ యేని దినమును♦చిరయుఁ గాము, గామ మాకాకదికలు♦కంబుగాదె?

తే॥ సకు-లా దర్మ పురుషుఁడు♦నశ్యమునకుఁ, దనయు వసుల కంపు టతని♦తపమువుకును
అతని యాజ్ఞను తలఁదాల్చి ♦ యవనిఁ కరుగు, టరయ నామీఁదికపము; నీ♦వడలు టేల?

తే॥ మొనటఁగులగురునకునామ♦మ్రొక్కఁగాఁగ, వినయపూర్వకముగ♦మ్రొక్కి♦పిదపనతని
తోడ మాతండ్రిఁగాంచిపు♦త్త్రులము జోత, సలిపె ననిచెప్పియవల నా♦తలఁపుదెలుపు.

చ॥ కులగురు నాజ్ఞ నొదలను♦గూరిచి ధర్మ పథాను వర్తివై
సలుపుచు నుండుమా శుభమె♦నజ్ఞ పాళికి దేవతాళికిఁ
వలవని నా వియోగమున ♦ వందురు తల్లుఁడ దండ్రి ఁదేర్పునీ
తలఁగని సత్ప్రవృత్తిని ♦ తమ్ముఁడకుం దగ విన్నవింపుమా ౪౨౦

ఉ॥ క్రూరుఁడు తండ్రి యిట్లు చెపు ♦ గుల్ ఘటియించె యంచు నీవు దు
ర్దారుణరీతి నొచ్చకము♦ దాఁపుర నాయెడఁ జూపు నుల్లస
త్కారుణికత్వమున్ దగు వి ♦ ధంబున మార్దవ ఘక్కనాతఁ డో
దారుపు చెపు నట్టులు ని ♦ దానముగా వినిపింప వేఁడెదఁ. ౪౨౧

తే॥ గురుముఖాదేవ్రతోనంతి ♦ పుత్రకి నేగి, మొనటఁ దండ్రి ము♦ఖము దీర్చి ♦ పిదప నతని
భరతుపై మీరు సాకృ కృ♦పఁ ఘటింప, వలయు వరము వేఁడితిరని♦పలుకు మయ్య!

తే॥ అడవులం బడుచాలుగు♦హాయనములు, కడపివచ్చి మీచరణ పు♦కడములు కడఁ
జేరు నడలుఁడమున ♦ సిద్ధ మౌ, వలనఁ జెప్పించి సాత్వన♦పఱుపుఁడు. ౪౨౩

చ॥! ననుఁగని పెంచు తల్లులకు ♦ నానెఱి దప్పని వందనంబులఁ
వినతి మొయి గదించి♦యను ♦ వెండియుఁ దండ్రి యనంత దీర్చి యా
తని మది నా వియోగమునఁ ♦ దాఱుక యుండఁగ నూఱడించుమఁ
బనవక వీడుకొమ్మఁడని ♦ ప్రార్థన చేసితి నందుఁ దెల్పుమా. ౪౨౪

ఉ॥ సేవకు కింకరత్వ మది ♦ చెందదు మార్పు సతం బటంచు సం
భావన జేసి యంతట ను ♦ మంత్రియుఁడు రాముని భద్రపాద రా
జీవములం భజించి భుని ♦ జీవికిఁ దప్పని సౌఖ్య దుఃఖముల్
దైవ వశంబులంచు వని ♦ తా మణి సీతకు మ్రొక్కి నిల్చుడున్. ౫౨౫

ఆ॥ వందనముల్ వచించె ననుఁ ♦ వత్సలతం గను మామగారికిన్
జిందెడు ప్రేమతోడ ♦ ననుఁ చేరఁగఁ దీసెడు ముగ్గు రత్తలన్
దెంద మెలర్ప మ్రొక్కెనను ♦ తేఁకువ ముద్దుల కీరి శారికన్
వందక పెంచఁ గోరెనని ♦ పల్కుము గాదిలి చెల్లి యండ్రకున్. ౫౨౬

ఉ॥ సీత నచించు వార్తవిని ♦ చింతయె కానని యామె కానలన్
జేతము స్రుక్క నెంత నగ ♦ చెందునొ యంచుఁ దపించు నుంత్రవి
ఖ్యాతుని గాంచి రాముఁడనుఁ ♦ గష్టము వచ్చినఁ దీర్చు నేర్పరుల్
భూతల మందు గల్గుదురె? ♦ పోవఁగఁ జూచినఁ బోనె ప్రాణముల్? ౫౨౭

తే॥ సుస్థిర ప్రేమచే మది♦స్రుక్క మంత్రి, రాము వాక్కులఁ గొంత యూ♦ఱటనుపొంది
ముదల గొనిమ్రొక్కి లక్ష్మణు♦మోముగాంచి,యేమిపల్కెద వన వచి♦యించెనతఁడు

ఉ॥ నామనముల్ సమస్త సుగు ♦ ణంబుల చేత జయించు రాఘువ
స్వామికి భూమి నిచ్చి యొక ♦ చాన కుబుద్ధికి లోఁగి పిమ్మటన్
రాముని కాన ♦ కంపి తన ♦ రాజ్యము స్త్రీకి నొసంగు సత్య వా
క్ప్రేముని రాజుగాఁ దలఁచి ♦ చెప్పఁగ నొక్కటి యేని యొప్పనే? ౫౨౯

ఉ॥ కానల జ్యేష్ఠ పుత్త్రికుఁడు ♦ కాయలు దుంపలు దిన్ను నుండఁగా
దాను సురేంద్ర భోగములఁ ♦ దప్పక పొందెడు సత్యశీలికిన్
దానికి మానినీ జిత వి ♦ ధానికి జీవము తోడ నుండి యిం
కేని దివంబుఁజేరఁజలి ♦ యింపని స్థైర్యముఁ జాటి పల్కుమా. ౫౩౦

చ॥ అవనికి రాజు కాఁదగిన ♦ యాతని తోడను పుట్టలేదు నే
నవనికి నిప్పు డేలి కగు ♦ నాతని తోడను పుట్టలేదు నా
కవరజుఁడున్ భుజిం గలుగఁ ♦ డంబుజసంభవుచేత నాకు నే
దవిలిన తోడుగాఁగ వసు ♦ ధన్ జనియించిన యో బలిష్ఠుఁడన్. ౫౩౧

తే॥ అనుచునిటు కోపమునఁబల్కు♦నను జుఁగాంచి,వత్స!యొప్పినములుగాని ♦పలుకులనకు
మనుచు నాశ్వాస మొసరింప♦ మనసు కుమిలి, చాఁగి మ్రొక్కి తేరి కడకు♦సాగెమంత్రి

ఉ॥ తేరికిఁ బూన్చె గుఱ్ఱములఁ ♦ దేఁకువఁ జేకొనెఁ గోలఁ గేల నా
దారి జనంబు లెల్ల విశ ♦ దంబుగఁ గాంచెడు నట్లు చోదక

స్ఫార విచటీణత్వమున ♦ నందడి యొక్కుడుగాక నిద్రకుం
గూరిస వారు మేలుకొనఁ ♦ గూడదు తీరునఁ దేరు తోలుధుర్. x33

ఉ॥ సీత పతివ్రతాత్వమును ♦ స్వీయ విశేష గుణంబులున్ లస
ద్ఖ్యాత యశంబు సత్యమును ♦ ధర్మపు విజ్ఞత కార్ముకంబు నం
ప్రీతుఁడు తమ్ముఁడున్ దనకు ♦ వీడని తోడుగ నా నిశీథినిన్
శ్రీతరుణీ మనోహరుఁడు ♦ చేరె వనంబులకున్ మనో ధృతిన్.

చ॥ కుటిల మనస్కులౌ దనుజ ♦ కుంజరులం దగఁ గూడి లోక సం
కటమగు కృత్యము ల్నలుపు ♦ కష్టుల కార్యము లడ్డుకోవిశం
కట గతి నొప్పి యెల్లెడలఁ ♦ గాటుక రంగు వెలార్చు చుండు చీఁ
కటిఁ దొలఁగించు వేలుపుల ♦ కాగడ నా నుదయించెఁ జంద్రుఁడున్. x34

ఉ॥ మర్మముఁ దాఁకు పాపముల ♦ మాయఁగఁ జేయ వలంతులైన స
ద్ధర్మములన్ వహించి మహిం ♦ ధర్మము నిల్ప సహాయపడ్డ యా
కర్మ ఫలంబు నెంచి కుతు ♦ కంబునఁ గానఁగ వచ్చినట్టి యా
ర్యర్మిలి ధర్మదేవత ము ♦ ఖ్యాబ్జ మనన్ శశి తాల్చెఁ దేజమున్. x35

మ॥ భయదారణ్యములం జరించు నసి తా ♦ బ్జ శ్యాము పే దర్మిఁగాం
చి యెదల్ నొవ్వ మొగంబు మోడ్చి నటు దోఁ ♦ చెం గల్వ లంభోజ నం
చయముల్ గన్పడె జెట్టిపోతుల శర ♦ శ్ఛాయన్ మనో వేదనన్
లయమై నోరులు మూసి కొన్నవవి యే ♦ లా చెప్పనన్యంబులన్. x32

ఉ॥ అంజన శైల సుందరుఁడు ♦ నట్టిఁడ మేలి పసిండి చాయమై
రంజిలు వాఁడు వింటికొన ♦ రాణ నొసల్గల భూమి జాత మె
ల్లం జస వేసటం గొనని ♦ లాగున నేగుట కాను కూల్యమై
కంజ విరోధి వెన్నెలలు ♦ గాసెను మొత్తని దూది వై చెనాన్. x30

తే॥ మిగుల లేఁగాను స్తన లక్ష్మి ♦ మెఱయు సీత, మృదు మృణాల పదంబుల ♦ మెల్ల మెల్ల
వెంబడించె విమలమైన ♦ ప్రేమ కంకె, గురు తరంబగు వస్తువు ♦ ధరణిఁ గలదే? x37

చ॥ ఇనుఁ డుదయాచలంబు శిర ♦ మెక్కెడు మున్నె రఘూ ద్వహుండు ల
క్ష్మినముగ యోజన ద్వయము ♦ కీడ్పడ కేగెను; మీఱి బాష్పముల్
కను గవ వీడఁగా మనసు ♦ కాతఱి తాపము నొంది కుందఁగా
మనికిత పాటు తోఁచని సు ♦ మంత్రుఁడు చేరెఁ బురంబు చేరువన్. x20

ఉ॥ చేరి దినేంద్ర వంశగురు ♦ శిష్టు వసిష్ఠుని గాంచి మ్రొక్కి కా
ర్యారము రామపోక్క బరి ♦ తాపముతో వివరింప భూమిని

ట్టూరుపు పుచ్చి కాఁగలది ♦ యుల్లమునం బరికించి యక్కటా!
భూరమణుండు తీఱఁ బుర ♦ ముం గలగుండు వడిం గదా యనెన్. ౪౮౧

తే॥ రాజు నిందకు జంకి మ ♦ రల్పఁ డయ్యె, ధర్మమును నిల్ప నెంచిన ♦ దాశరథియు
వినఁడ యింతయు నామాట ♦ విధిని దాఁట, నగునే? యని యేఁగె నతనితో ♦ నంతిపురికి

తే॥ దాశరథి వచ్చెననుచు ను ♦ త్కంఠమంత్రు, లరిగి పరిధి చంద్రుంబోలె ♦ నధిపుఁ జేరి
రాముఁగానక బాష్పవ ♦ ర్షంబు గురియు, నాసుమంత్రుని గని చాల♦నడలినారు. ౪౮౩

తే॥ తేరుమరలినదని యెల్ల ♦ వారు పలుక, రామఁ డేఁతెంచెనని దశ ♦ రథుఁడు కనులు
తెఱచి నా జీవ జీవ మే ♦ తెంచెనే? యని, యడిగెఁ దనయెద యుబలాట♦పడుచులేవ.

తే॥ బదులు చెప్పఁ జాలక మూని♦పరిలపించెఁ, దపసి మొగమె భూపతికి ను♦ త్తర మొసంగె
నెడఁద పగిలి భూమీశ్వరుఁ ♦డిలకు వ్రాలె,గొవరు చూడఁ జాలకమూని♦యవలి కేగె.

ఉ॥ దగ్గఱ నుండెనే సుతుఁడు ♦ దవ్వుల నుండెనె యంచు మెల్లనఁ
బ్రెగ్గడ నడ్డి యాతఁడు ద ♦ వీయ వనంబుల కేఁగఁ దమ్ముతో
సిగ్గరి సీతతో ననివ ♦ చించి వచింపక మున్నె భూవరుం
డగ్గలికంపుఁ బేర్మి ఁదన ♦ యా! యని హా!యని వీడిఁ బ్రాణముల్. ౪౮౬

వ॥ అపుడు పురందరాది సురు ♦ లుందఱు మాస్రభుతండ్రి వచ్చె నం
చుపగత మోద భావమున ♦ నొక్కటియై శశిఁబోలె శీతలో
తపము వెలార్చు తేరిపయి ♦ దాఁకొని పుట్టెడి తంటలెల్ల లే
క పొదలు పై జగంబునకుఁ ♦ గై కొని పోయిరి నమ్ముదంబునన్. ౪౮౭

మ॥ కని సందేహమునఁ ♦ సతీ తిలకమా ♦ కౌసల్య మైఁదాఁకి చ
ల్లనయై యావియు నాడ కుండుటలు పో ♦ లం జూచి నాథుండు ప్రమం
దెనకా నిశ్చయమంది గ్రీష్మరవి సం ♦ దీ ప్త ప్రతాపంబుచేఁ
దనుకం జొచ్చిన యెమ్ములేని జని చం ♦ దం బందుచుం దూపిలెన్. ౪౮౮

సీ॥ కమల గర్భుండాది ♦ గాఁగ సమ స్త జ, గంబుల సృజియించి ♦ కాచు హరిని
తనయుఁగాఁ బడయు ను ♦ త్తమ తపం బొనరించి, నట్టియన్నులమిన్న ♦ యుత్పకూలి
పీయూషమును జాఱి ♦ వీడి వందురు వారి, వలె మది మిక్కిలి ♦ పరి తపించి
మణిఁగోలు పోయిన ♦ ఫణి విధంబున నుల్ల, మల్ల లాడఁగఁబెల్లు ♦ తల్ల డిల్లి

తే॥ మగపులుఁగుఁబాసి ♦ మనమున మఱుఁగునట్టి, కురరి భంగిని గద్గద ♦ స్వరముతోడ
నెన్నువలు పల్కి వినువారి♦యెదలు కరఁగి,ద్రవముగాఁ బ్రలాపించె రో♦దనముతోడ

చ॥ వినుత మహా శయుండు నృప ♦ వీరుఁడు ధన్వి యొకండు వ్యాధియ
క్షినకళ తానుగాఁగ మృతి ♦ జెందెనె మమ్ము వియోగ దుఃఖ భా

జనముగఁ జేసి యంచు జల ♦ నద్మము వట్టఁ దపించు మత్స్యభా
తిని బలు తల్లడం గుడుచు ♦ దేహముతోఁ బృథివీస్థలిం బడెఁ. ౫౫౦

సీ॥ ఈ దేశమును గాచు ♦ నృపతులలోఁ కీర్తి, స్వర్గంబుఁ బాలించు ♦ వారెకాదె?
పొలుపుగా మనిన న ♦ పుత్త్రికులకు గతు, లొక్కెఁడనేని లే ♦ కుంట గలదె?
మత్సుతుఁడే తెంచి ♦ మదికి నూఱట గొల్పు, కిటు తండ్రి మృతికిఁ దా ♦ హేతువయ్యె
ననుఁ చిఁత యొక్కఁ ♦ నన్నాఁ ఱటంపెట్టెఁ, గైదువుపోటు రో♦ గంబు లేక

తే॥ ప్రాణములు వీడుగతికిఁ బా - ల్పడియె నకట, కన్నకొడుకులచే నిట్టి-గతియుఁ దగునె?
వెదురు శుక్తియరటియెండ్రి-విధమెయయ్యె,నీమహీంద్రుబ్రదుకుభరి-యింపఁదర మెం?

తే॥ మతి బలిమిచేత విభుబుద్ధి - మాఁడ్చివై చి, బదులు పలుకనీయని రీతి - వరము గొంటి
మగనిఁ జంపుకొంటివి తృప్తి-నెగడుచుంటి, కైక!మిగిలియున్న దె చేయఁ-గలదియింక?

ఉ॥ దుర్జయుఁడైన శంబరుని - దోర్బల శక్తి నడంచు వీర! నీ
యూర్జిత శౌర్యసంపదనె - యోడక నెమ్మది నందు చున్న యా
నిర్జరపాళికే యిపుడు - నెమ్మి గడించిన విందవై తివే
వర్జన సేయఁగాఁ దగునె - పార్థివ! నమ్మిన మమ్ము దీనల?ఁ ౫౫౩

చ॥ ననుగొని వేల్మి వేల్చిన మ ♦ నఃప్రియ! యిప్పుడు నన్నుఁ వీడి ప్ర
స్థన నొకరుండ వే చనఁగ ♦ నాయమె తత్ఫలముఁ భుజింప? స
త్యనయ ఫలంబు నానుటయు ♦ ధర్మ ఫలానుభవంబయేనియుఁ
జనునొ కొ సామి దేహమునఁ ♦ జక్క-నగా ననుభూతి నొందుటల్? ౫౫౪

చ॥ గజ విభుఁ బాసి తాపమునఁ ♦ గ్రాఁగు కరేణువు పోల్కి- కోసలా
త్మజ విభు తొమ్మునై శిరము ♦ దారిచి యిట్లు విలాప మొంది సో
లి జగతి వ్రాల నంతి పురి ♦ లేమ లురమ్ముల బాఁది కొంచు దుఃఖ
జనిత బాష్ప తోయములఁ ♦ గ్రాఁగుచుఁ దోఁగుచు స్రుక్కి- వెక్కు-చున్.

చ॥ విసము భయంబుచేఁగుడిచి ♦ విహ్వల మందుచు వ్రాలు కైవడిఁ
దెసచెడి నేలఁగూలుచుఁ బ ♦ తిన్ దివమందు భజింపఁ గోరి ని
ర్వ్యసన మనస్క-లొచుఁబ్రతి ♦ మాకృతిఁ దాల్చిరి ప్రేమకంచె ని
వ్వసుమతి వేఱొకండు చెడు ♦ వస్తువు గల్గునె పోలఁ జూచినన్?. ౫౫౬

సీ॥ ఉప్పళంబుల తీర - మొప్పారు కడలిచే, బలసిన యాధరా - తలము నందు
దివమున యందుఁ బై - భువనము లందును, కల కులనతుల వీ - రలను పోలు
నకలంక హృదయ లెం - దైనఁ గల్గుదురేమి?, యనఁగనొప్పి యడవి - నడరు వాఁక
గిరిఁ జుట్టి కవియ ను ♦ స్థిరముగా నిలిచిన, కొండపై నెమిళుల - కొమరు దాల్చి

తే॥ కొడుకుఁ బాసి డెందము వ్రీలు♦నుడువుచేతఁ, జచ్చియును మరణాంతంబు♦సత్యమండె
నిలుచు ప్రభునొడలిని వీడి-తొలఁగలేక, కిట్టి పలవించు చుండిరి-చుట్టు మూఁగి.

చ॥ మనుజుల బంధహేతువగు ♦ మాయ యనం జను చోఁ మీను చే
రిన జననాంబురాశిని త ♦ రింపఁగఁ దారకమంత్రరాజ నౌ
కను గొను మారి పోల్కిఁ బ్రభు ♦ కామిను లర్వదివేలమందియుఁ
మనమున దార్ఢ్యమూని యన ♦ మాన నునిశ్చలతఁ భజింపఁగన్. ౪౫౮

తే॥ రాము తల్లి లక్ష్మణు తల్లి♦వ్రాలి సోలి, మఱుఁగు చుండ నోరువని సు ♦ మంత్రుఁ డేగి
జరిగినది తెల్పఁగా రాజ ♦ గురుఁడు వచ్చి, ప్రభుని మరణంబునకుఁ జాల-బరితపించె.

తే॥ వరము లం॰నఁగి కుమారుని-వనుల కంపి, యూర్యుఁడు గతించెనని మది - నడలి యడలి
యబ్ధిలో నావ వ్రీల నా-యకుఁడు చావ, జిచ్చువడు మాలిమిం బోలె- బుషివరుండు

చ॥ జరుపఁగ దగ్గ సంస్కి-యలు - సల్పఁగఁ బుత్రులయందు చెంత నొ
క్క-రుఁడును లేమికిం గురుఁ డొ - కానొక మార్గమునెంచి యంతటఁ
భరతుఁడు వచ్చు పిమ్మటనె - పద్ధతిగా నొనరింప రాట్కళే
బరమును తైలరాశి నన ♦ పాయత గుప్తము చేసె నెవ్వఁడిఁ. ౪౬౧

చ॥ పతి కిట సంస్కృతు ల్దరుపు ♦ పట్టున మీరలు ధీరచిత్తలై
చితిఁ జొరవచ్చు బొండనుచుఁ ♦ జెచ్చెర రాణుల సాగనంపి సం
గతముగ లేఖ వ్రాసి యిది ♦ కైకొని కైక కుమారు రాజు నా
నతి యని వేగ తోడు కొని ♦ నై పుణి రండని పంపె దూతలన్. ౪౬౨

తే॥ సర్వసైన్యాధి పతియును ♦ సారథియును, మంత్రిముఖ్యుండు నైన సు-మంత్రుఁబిలిచి
యవసరంబులొ రాజ కా♦ర్యంబులెల్ల, జరుపుచుండుమ యనుచు నా♦జ్ఞ ప్తియొసఁగె

చ॥ తన కుల దీపకుండయిన ♦ ధారణి నాథుఁడు స్వర్గమేగెఁ ద
త్తనయులు చెంతలేరు నృప ♦ ధర్మము నాశిల కంతఁ దాఁకఁ బృ
థ్విని తగఁగాతు నంచుఁ జను ♦ దెంచిన కైవడి భాస్కరుండు తూ
ర్పున నుదయించె నిర్జరులు ♦ పుణ్యులు మ్రొగ్గఁ బయోధి మ్రోఁగఁగన్.

సీ॥ చింతింపఁ గూడని-చెన్నునఁ జింతించు, చుండిన వారలు - నొడలు మఱచి
కూర్కి-న వారును - కోదండ పాణియు, నిటనె యున్నాఁడని - యెంచినారు
నగు జనంబులు లేచి - యంబుద శ్యాముని, గానక మనమున - గాసిచెంది
మాయని కన్నులు - మాసి మనల నిట్లు, చెఱుప నెంచిన వని - మఱిఁగి నారు

తే॥ ధరణిఁ బొరలిరి దెనలకుఁ-బరుగు లిడిరి, పడిరి లేచిరి కుందిరి - వందినారు
నుసల దుఃఖ సాగరమున - మునుఁగ విడిచి, జాతి ప్రోధును రఘురామ-చంద్రుఁడనిరి,

సీ॥ చెడుపని చేసె రా-క్షుఁడు తగునే యిది? దండక భువిలోనె-యుండదేమి?
వెదకి చేరక యున్న - నెదలోన నూఱట, నందఁగాఁ గలమె ర - వంత యేని?
అరదంపుఁ గందువ - యరయుదమా యని, చని కొంత దూరంబు - గని జనములు
మరలె నయోధ్యకే - మన రాము తేరని, పోయిన ప్రాణముల్ - పొందినట్లు

తే॥ తలఁచి తలరిచి మేఘముల్-జలధిఁ గలిసి, ఘోష మొఱయించు తీరునఁ-గూడి యార్చి
క్రౌంచు కాటొంది పై నమ్మ - తంబు దొరకి, మరల శీవము ల్గాంచిన - కరణినొంది

ఉ॥ త్రోవ తొలంగ కుండఁ బురి - త్రోవనె స్యందన మేగుదెంచు నా
ప్రావను గాంచి మించిన యు ♦ పార ముదాన లయంబునాఁడు లో
కావలిఁ గప్పి ముంచికొని ♦ యవ్వలఁ జెల్లెలికట్ట లోనికిఁ
లోవు పయోధిఁ బోలి జను ♦ లుం దగఁజేరి పట్టణస్థలిఁ ౪౬౭

ఉ॥ చేరి ప్రభుండు నాకమును ♦ చేరెన యంచును రాఘవుండు కాం
తారమె చేరెనంచు నిని ♦ తద్దయు డెందము కుంది క్రుళ్ళ శా
రీరము కీఁచు లోవఁ దల ♦ రెక్క సొలసెఁ జనమెల్ల; గాలపుఁ
మేర తొలంగదేని మర ♦ ణించునె జీవి తపించుచుండినఁ? ౪౬౮

సీ॥ ఉసుఱు లీఁగిన పతి ♦ కొదవని వారును, వనులకేగిన రాఘు ♦ వునకు నల్లె
దుఃఖమఁ చెఱయందు ♦ తూలి తపించెడి, వారలఁ గాంచి తా ♦ పసవరుండు
నేనును తలఁపంగ ♦ రాని వంతకుఁ జిక్కి, యే చావకీ గోడు ♦ చూచుచుంటి
నని సమూహ్యాసింప ♦ సమ్మని పల్కుల, నందఱు బడబాగ్ని ♦ కలికి వేల

తే॥ మీఱకుండ కడలివోలె ♦ నూఱడిల్లి, రట నుదారుఁడౌ భూదారు ♦ నాజ్ఞ యనెడి
నాకుల తపఃఫలంబున ♦ సట్టనడిమి, రేయి వెల్లి నాతని విచా ♦ రింత మింక. ౪౬౯

౯. గంగాపటలము. (౩౯)

ఉ॥ కాటుక కొండయో? మరత ♦ కస్థిరమో? జలపూర్ణ మేఘమో?
నీటి సమూహమో? యనఁగ ♦ నిర్మల సుందర విగ్రహుండు ఘో
రాటవి త్రోవ మేని జిగి ♦ యర్యమ కాంతిని గప్ప నేగె న
ప్పాటల గంధితో ననుజ ♦ వర్యునితోఁ జరితార్థభావుఁడై. ౪౭౦

ఉ॥ లేదన నొప్పు కాను లవ ♦ లీ లలితాంగము నీలవేణి భీ
రోదధిఁ బెన్నఁబోలిన మృ ♦ దూక్తులు నింపుతపంబు వంటి శు
ద్ధోదము వంటి శీలమతి ♦ నొప్పు మనోరమతోడ రాఘవుం
డాదటఁ గాంచె మత్తకల ♦ హంసము హంసియుఁ గూడి యాడుటల్. ౪౭౧

ఆ॥ కాము బాణములను ♦ రాము కోదండంబుఁ, గొలిచి గెలుచు కనులు ♦ గలుగు సీత
రాఘవేంద్రు చరణ ♦ రాజీవములు హసి, యించు పంకజముల ♦ సంచుఁగాంచె. ౪౭౨

సీ॥ మకరందమును పరి ♦ మళము గుప్పెడు వేణి, నెలవంక బోల్నొసల్ ♦ గలుగునుదతి
జానకితో రామ ♦ చంద్రుఁడు మేఘము, మెఱుపుతో వచ్చెడు ♦ తెఱఁగు దాల్చి
నాగంబు పిడితోడ ♦ నడచు చందంబున, నడచుచు సుషిర ని ♦ నాద సరణి
తంత్రీ విరావామ్య ♦ తంబు కరణిఁ దేనె, వలెను చక్కెరపాగు ♦ పగిదినమరి

తే॥ చెలువమైన పల్కులు గల ♦ చిలుకవంటి,సీత కన్నులఁబోలిన ♦ చెంగలువల
మ్ళ్లలోఁ గల్పు తీసెడు ♦ మగువ మిన్న, లూడ్చి కుప్పవై చుటగాంచె ♦ నొప్పుమీఱి

ఆ॥ మద మరాళ యూన ♦ హృదయంబు నందించు, కేని గ్లాని యనుట ♦ యెఱుఁగ కుండ
విభునితోడఁ జనియె ♦ విహరణ లీలల, నించు గానుగలను ♦ కంచుఁద్రోవ. ౪౭౮

ఌ॥ చిందమ్ము లెక్కుడు ♦ చిందించు నాణిము, త్యములు వెలుంగు ప ♦ ద్మా కరముల
హంసలు నిద్రింప ♦ నను వైన తోఁటల, సంకు పుష్పులుగల ♦ సై కతముల
సుమము లొత్తుగరాలు ♦ సుందర వనముల, వర హేమమును వెలి ♦ వఱుచు నదుల
వరివెన్నులను మేయు ♦ వదనంబు లందుఱీ, రంబులు గార్చు హే ♦ రంబ సమితి

తే॥ తేనెఁ గ్రోలఁగ వ్రాలిన ♦ తేంట్లులేవ, వారి దుముకుచు లేచెడు ♦ వాలుగలను
హంస లట్లు చెలులు మున్లు ♦ హ్రాద చయములఁ,గనుచుఁ గోసల దేశంబు ♦ గడచిచనిరి.

చ॥ పరిధి గలట్టి కాంతులను ♦ భాసిలు భూషణ భూష్యతోడ స ౪౭౯
ప్పురుషులు మేటి క్షేత్రముల ♦ పొల్పెస లారెడు కోసలంబు దాఁ
టి రయమెసంగ వేదము ప ♦ ఠించి మహా త్వము నొందు తాపసే
శ్వరులు వసించు తీరములు ♦ భాసిలు గంగను చేరి రంతటన్. ౪౮౦

తే॥ అచటవసియించుమునులుమా ♦ యఖలవినుత, పాత్రమగుపరమార్థంబు ♦ వచ్చెనెనుచుఁ
గౌతుకంబున వచ్చి య ♦ క్ష్మల నేత్రుఁ, గాంచు వేడుక మూఁగిరి ♦ కడఁకతోడ.

చ॥ మతిఁ దలఁపంగఁ బల్క-నణు ♦ మాత్ర మశంగని ప్రేమమూపమిఁ
శ్రుతులకు దాఁటి వెల్లు పరి ♦ శుద్ధ సుధామయ మూర్తి నమ్మని
ప్రతతులు చర్మ చక్షువుల ♦ బంధుర మోదముతోడఁ గాంచి రం
దితర గృహస్థ లెయ్యెడల ♦ నేని వరాంగులఁ గాంచుకై వడిఁ. ౪౮౨

తే॥ వంశ ధరులగు ముని వరుల్ ♦ పద్మనేత్రుఁ, బాల కడలి వెన్నను పోలెఁ ♦ బరిగణించి
కనులఁ ద్రావుచు నెదుటను ♦ గంతు లిడుచు, నించు పాటలతోడ స్తుతించి నారు.

తే॥ ఇల్లు వీడిన కొడుకుల ♦ నెల్ల వేళఁ, దలఁచి తలరుచు వెదకుచోఁ ♦ దనయు లోకట
వచ్చిచేర నుత్కంఠమై ♦ వచ్చు తండ్రు, లం బలెఁ వచ్చి కనిరి ము ♦ దంబు గొనిరి.

తే॥ అతఁడు నడచు మార్గాయాస ♦ మఖ స్వనేత్ర, భాష్పశుద్ధ జలంబుతోఁ ♦ బరఁగనార్చి
మృదుమధుర వాక్య సుమముల ♦ నెద గదించి, చెడని ప్రేమామృతంబు భు ♦ జింపఁజేసి

తే॥ వనము లందుండి యేర్చి తె ♦ చ్చిన విశుద్ధ, కంద మూల ఫలంబులఁ ♦ గాన్క లిడుచు
విమలతేజ! కుఱుంగట ♦ వెలయు గంగ, యందు నీరాడి వేల్చి ర ♦ మ్మార గింపు.గళ.౨౨

చ॥ తగ నిటు ప్రేమ పూర్ణులగు ♦ తాపసు లాడఁగ రామ భద్రుఁడున్
మగువలలోన దీపమన ♦ మాన్యత గన్న విదేహ కన్యతోఁ
బొగడఁగ దేవ సంఘములు ♦ పూర్వము బ్రహ్మ కరంబుతోడ నిం
బుగఁ దన పాదముం గడుగు ♦ పూత జలంబుల మున్గె నత్తటిన్. ౫౮౩

ఉ॥ గంగయుఁ గేలు మోడ్చి కడుఁ ♦ గ్రమ మృదూక్తుల నిట్లు వల్కె శ్రీ
రంగ దురర్థ్యలా! ఘన త ♦ రంబగు పాపము గల్గు వార లా
రంగ మునింగి పాప్మ నిక ♦ రంబుల నాయెడ వీడువారు న
న్నుంగను తండ్రి వీవిట ము ♦ నుంగ భజించితి నేఁ బవిత్రతన్. ౫౮౪

ఉ॥ నాగ కులేశ కంకణుఁడు ♦ నాక నదీ జటిలుండు శైల పు
న్నాగ తనూజయు న్నిలిచి ♦ నందన మందుచుఁ గాంచుచుండ, నా
భోగ మనుష్యతం దెలుపఁ ♦ బుట్టిన రాముఁడు ముట్టి లేచు నా
భాగు రహించె గంగను క ♦ పర్దమునఁ ధరియించు పోలిక. ౫౮౫

చ॥ జనకజతోడ ముట్టి నృప ♦ చంద్రుఁడు లేచుట చూడఁ దొల్లి శ్రీ
వనిత కరంబు వట్టికొని ♦ పన్నుగ వెండిని పోలు సాల వె
ల్లిని ఫణి తల్పమందు పవ ♦ ళింతను వీడి జగంబు గావ లే
చిన రహి దోఁచె బుణ్య జన ♦ సేవిత శైవలినీ జలంబులన్. ౫౮౬

సీ॥ కానును గాంచి తీఁ ♦ గలు పుయి లోడంగ, ననుఁగు నడక కోడి ♦ హంసలాడుఁగఁ
బదముల కెదవడి ♦ పద్మముల్ తేలంగఁ ♦ గనుల కలికి వాలు ♦ గలు తొలంగఁ
బారాణిచే నీరు ♦ వన్నియ మీఱంగ, మృదు పదయుగ యగు ♦ మెలఁత మిన్న
పతి భుజంబును కర ♦ పంకజమునఁ బట్టి, పూత తోయంబుల ♦ మునిఁగి లేవ

తే॥ శూలి జటలోని జిల్లేడు ♦ రేలపూల, గంధముం బొంద నట్టి గం ♦ గా జలంబు
కుసుమవేణి క్రొవ్వెదలోనఁ ♦ బొసఁగు పుష్ప, వాసనయుఁ గస్తురియుఁ గొని ♦ పరిమళించె

చ॥ తరఁగలు పై నురుంగులఁ గ ♦ దల్చుటచే సరవొందు వేణి కా
భరము గలట్టి పెద్ద మగు ♦ వం బలెఁ గానఁగ వచ్చు గంగ సం
బరమున నీతఁ దృప్తి పఱు ♦ పం గొని పెంపుడు తల్లి కై వడిన్
దరఁగ కరంబు చాఁచి ప్రమ ♦ దంబునఁ దీర్థము లార్చె నొయ్యనన్. ౫౮౮

తే॥ సీత జడయను జీమూత ♦ జాత మపుడు, విరిసి వ్రాలి నీటను మున్గు ♦ విధము దోఁచె
గంగ నడుమను ప్రవహించు ♦ కట్టియమున, యుదక మందున్న పెనునుడుల్ ♦ కదలెనఁగ

తే॥ నరపులు వడుచు శబ్దించెడు ♦ సుర సరిత్తు, కనులఁ బోలిన తనువాలు ♦గలు చలించి
దునుకు వెల్లువళో సీత ♦ దోఁగి లేవఁగఁబాల కడలి లేచిన లక్ష్మి ♦ పగిదిఁ దోఁచె.

చ॥ తొలి నొక పాతమే కడిగి ♦ దోషము లెల్లఁ దొలంచి కొంచు ని
ర్మలినతఁ జెంది పూర్ణ మహిం ♦ మంబు గడించిన గంగ యిప్పు డా
సలలిత దేహమెల్లఁ బెలు ♦ చఁ స్పృశియింపఁగ నోచె నింక లో
కులు నరకంబుఁ బొందెదరో ♦ కో! తనయందు మునుంగ భక్తిమై? ౪౯౧

తే॥ వార లీరీతి రేవున ♦ నీర మాడి, యాశ్రమము చేరి జ్ఞాన గ ♦ మ్యంబు పరమ
వస్తువుదలంచిహితవచనుల♦భక్తి గొలిచి,మునులప్రేమంపుటాతిథ్య♦మునుగ్రహించి

ఉ॥ వేసట కోర్చి తానె యెద ♦ వించిన యయ్యమృతంబుఁ బ్రీతి స్వ
ర్వాసులకుఁ భుజింపుఁడని ♦ రాజుల నిచ్చిన మేటి యిప్పు సం
తోసము తోడ మానులిడు ♦ దుంపల నాకులఁ దృప్తిగాంచె; నౌ
వీసర మోవునే తనియు ♦ పెద్దల కొందఁగఁ జేయు కృత్యముల్? ౪౯౩

గుహుఁడు రాముని గానచ్చుట

సీ॥ అంత వే నావల ♦ కధికారి దివ్యాప్త, గా తీరవాసి వి ♦ ఖ్యా–ండ్రఁ మిన్న
కుధరి భుజ యుగుండు ♦ కుక్క–లు గలవాఁడు, తమ్మటమును జోళ్లఁ ♦దాల్చువాఁడు
చీఁకట్లు గుంపులై ♦ చేరెనఁగఁగ నొప్పు, మెఱుఁగారు సల్లని ♦ మేని వాఁడు
తనవెంట సేన రా ♦ దట్టంపుఁ గార్మ్మగు, ళ్లొగి లేచి నచ్చెనా ♦ నొప్పువాఁడు

తే॥ కొడుపుఁ గఱ్ఱతోడుందుదుభిఁ♦గొట్టువాఁడు, పంబి పంబ వాయించుసై ♦స్యంబుగలఁడు
తలిరుఁ బోలిన కెంపు తూ ♦ పులుగలాఁడు,గజఘటలవఁటిచుట్టముల్ ♦గలుగువాఁడు

తే॥ తొడల కందంపు టరలాగు ♦దొడిఁగినాఁడు,చుట్టు పులితోఁకలను వ్రేలఁ♦జుట్టినాఁడు
తెట్టి నామంబు నుదుటను ♦ దిద్దినాఁడు, భల్లుకాజి నోష్ణీషంబు♦పరఁగువాఁడు. ౪౯౪

సీ॥ పండ్లు కూర్చిన లీలఁ ♦ బరిఢ విల్లెడు గర్వ, లం గూర్చుహారము ♦ ల్దాల్చి నాఁడు
తాళ్లు క్రూర్చిన రీతి ♦ రవళించు సందియల్, పొలుపుగాఁ గాళ్లకుఁ ♦ బూనినాఁడు
చీఁకట్లఁ గట్టి చే ♦ ర్చినయట్లు చెన్నారు, సిగయందు వరివెన్ను ♦చెక్కి–నాఁడు
నూనియఁ ద్రావిన♦ జానున నొప్పారు, నిరుల వన్నియ మేసఁ ♦ బూరసినాఁడు

తే॥నిడుద కనుబొమల్ మిక్కి–లి♦వెడఁద మొమ్ము,గలుగువాఁడు కఱుకు తాళ♦కంటకముల
శూలు రోమముల్ ముంజేతఁ♦బొందువాఁడు,వజ్రముం బోలు మధ్యంబు♦వఱలువాఁడు

తే॥ పలుకు పొందిక లేకుండఁ ♦ బలుకు వాఁడు,చిలువ కంటెను క్రూర దృ♦ష్టులు గలాఁడు
నల్ల చిన్నెల దునెగల♦నడుము వాఁడు,జముఁడు సైతము వడఁకెడు♦స్వరము వాఁడు.

తే॥ బల మతిశయింప నెఱుచి చేఁ ♦ పలు భుజించు, కంపుగలిగి నవ్వాని నోరు♦గలుగువాఁడు
కినుక లేకున్న నిప్పులు ♦ కెరలునట్టి, కఱకు బెడిదంపుఁ జూపులు ♦ గలుగువాఁడు

ఆ॥ గంగ దరిని గలుగు ♦ శృంగి బేరంబను, నగరమున వసించు ♦ నాయకుండు
గుహుఁడు రాముఁ జూడఁ ♦గొనకొని తేనియల్, మీలు కాన్క– గొనుచు♦లీలఁజేరె.

క॥ ముదమున బంధులకడఁ దన ♦ ప్రదరంబులు, పిల్లు వాలు ♦ వదలి పమలమా
నెదయందు నెనరు నిండుగఁ ♦ బూదలు గుహుఁడు తపసి వాటి ♦ పొంతను నిలిచెన్.

తే॥ వేఁటరుల నాయకుండెదఁ ♦ బ్రేమనిండ, గుక్కఁ బోలిన నీనేవ ♦ కుండు వచ్చి
యాజ్ఞ నెఱవేర్ప నున్న వాఁ♦డనఘు చరిత!, కరుణ నేలు కొమ్మనుచు బి♦గ్గఱగఁబిలిచె

తే॥ పిలువ విని లక్ష్మణుండట ♦ వేగ వచ్చి, యెనఁడ వీవు వచ్చిన పని ♦ యేమి యనఁగఁ
గుర్కురము వంటి మీసేవ ♦ కుండు గుహుఁడు,పాద సందర్శనము చేయ♦వచ్చెననిన

చ॥ ఇచటనె యుండు మంచు వచి ♦ యించి పదంపడి లోని కేగి య
న్నచరణ పంకజంబులకు ♦ నర్మిలి మ్రొక్కి విశుద్ధ మానసుం
డుచితుఁడు తల్లికంటె నెన ♦ రొప్పిన వాఁడు గుహుండు నావికా
నిచయము గల్గువాఁడు నిను ♦ నెమ్మని చూడఁగ వచ్చి నాఁడనన్. ౬౦౩

ఉ॥ రాముఁడు సంతసించి కొని ♦ రమ్మన రమ్మని లక్ష్మణుండు ప్రే
మామృత మొల్కఁ బిల్వఁగ గు ♦ హుఁడు లోనికి వచ్చి భూన నా
కోమలికంబు గాంచి తన ♦ కుం గల కన్నులు ధన్యతంగొనన్
నేమము తోడ మ్రొక్కియట ♦ నిల్చెఁ గరంబున నోరు మూయుచున్. ౬౦౪

మ॥ ఇటఁ గూర్చుండుమ డాసి యంచు రఘు వం ♦ శేశుండు వాక్రుచ్చు నం
తటఁ గూర్చుండక యెల్ల మీతగిన ప్రియాం ♦ త ర్భూత భావాధ్యుఁడా
దట మీరోరెము డెచ్చినాఁడ మధు మ ♦ ధ్వంబుల్ గొనుండన్న మీఁ
దట రాముం డెల నవ్వుతో ననుఁ దపో♦ధన్యాత్ములం గాంచుచున్. ౬౦౫

ఉ॥ వీడని ప్రేమ పండి ప్రభ ♦ వించిన భక్తియె ముఖ్య హేతువై
నూడిదగాఁగఁ దెచ్చినవి ♦ చొప్పడు నెమ్మఁగ దుర్లభంబులౌ
బోడిమి కూర్మిచేత నవి ♦ పూతములౌ సుధకంటె నింపులౌ
వేడుకతోఁ గొనం దగిన ♦ వే భుజియించినవారమే కదా! ౬౦౬

క॥ మాఘిచట నుండిరేపట, రేపకడ సురాపగం ద ♦ రింపఁగ వలె నీ
వీపాట వెల్లి నావం, జేపడఁ గొనితెమ్ము సాహ్య ♦ చిత్తమునఁ జెలీ! ౬౦౭

ఉ॥ శ్యామల ధేనుఁ డిట్టులు ప్రి ♦ యంబునఁ బల్కఁ గుహుండు పీట్లనుక్
భూమిని సర్వసంపదలు ♦ పొల్పుగ నీయవికావె? నీదు తీ

రీమెయిఁ గాంచు కన్నుల స ♦ హించిన కృత్రిమ వేమి నేను నీ
బాములఁ జూచి నిన్ను విడు - వం గలనే? యిట సేవ చేసెదఁ. ౬౦౪

చ॥ విలుగల వీరులందు ఘన - విశ్రుతుఁ డాతని పల్కు-వించుఁ దొ
య్యలి జనకాత్మజం గని గు ♦ ణాకరు తమ్ముని మోముఁ గాంచి యీ
బలియుఁడు మేరదాఁటి చను ♦ భక్తిగలాఁడని పల్కు-చుఁ దయుం
విలసితనేత్రుఁ డాతనిని - పేరిమి మాకడ నుండుమా యనెఁ. ౬౦౫

ఉ॥ నావుడు రామ చంద్రునకు - నర్మిలి మ్రొక్కి- మునీంద్ర వాటికిఁ
గావలియుంచి సైన్యమును - కార్ముకముం దగ నెక్కు-వెట్టి బా
ణావలి చేతఁబూని కటి - యం దడిదంబు ఘటించి యంబుదా
రావముఁ బోలు కంఠమున - రాఘవుఁ బ్రస్తుతిసేసి నిల్చుచున్. ౬౦౬

ఉ॥ రాజ్య సుఖంబు వీడి యిటు - రాఁ గతమేమన సర్వలోక సం
పూజ్యుని తమ్ముఁ డంతయును - పోలఁగఁ దెల్పఁగ నానిషాద సా
మ్రాజ్యవిభుండు చింతిలి ధ - రారమ పెద్ద తపించియుఁ ఫల
ప్రాజ్యత నొందకుండెనని - వందురె గన్నుల నీరు చిప్పిలన్. ౬౦౭

చ॥ పరవిన చీఁకులఁ బగఱఁ - బాఱఁగఁ దోలి దిశల్ జయించి యు
త్తరదిశ నిల్చి పాలన ము ♦ దంచిత లీల నొనర్చి కీర్తి సం
భరితముచేసి సర్వజన ♦ మాన్యత పెల్లుగడించి పెద్ద ని
ద్దురగొను నాజికై వడిని ♦ తోయజ మిత్రుఁడు క్రుంకె వెండెసన్. ౬౦౮

చ॥ ఉరవడి సంజ కర్జముల ♦ నొప్పుగఁ దీరిచి రాఘవేంద్రుఁడుఁ
సురసుధ వోలు సీతయు వ ♦ సుంధర వర్ధిలు శాద్వలంబుసం
బారసిరి నిద్ర కార్ముకము ♦ పూని సుమిత్ర సుతుండు తెల్లవా
ర్వఱుకును కన్ను మూయక కఁరంబు మెలంకువ నిల్చెఁ గావుగఁ. ౬౦౯

ఉ॥ ఎండలు కాయు హేమగిరి - యింబు చెఱఁ విలసిల్లు ప్రాజ్యరుక్
షండము లీను వజ్ర మయ - కాంచన భూషణుఁ డర్క-వంశ్య చం
ద్రుండు మృగేంద్ర సన్నిభ గ - తుండగు లక్ష్మణు నిద్రచేర నా
యండ కయోధ్యఁజేరు దిన - మందున రమ్మని పల్క-నామెయిన్. ౬౧౦

శే॥ వీరనిధి లక్ష్మణుని విధి - మీఱలేక, యతని పాదపద్మములకు - నతి యొనర్చి
యార్య! మీయాజ్ఞ తలఁ దాల్చి-యల్లివత్తు, ననుఁ వెడలె నిద్రాదేవి-యచటినుండి

చ॥ కమల నికేతనాంశయగు - కాంత విదేహ నృపాత్మజాతతో
విమలుఁడు రాఘవేంద్రుఁ డట - వీఁ బవళించుటఁ గాంచి యెట్టి గా

రములను పొందు నంచితుఁడు - రక్కెన రీతి నిటం బరుండె హా!
యమవిధి యంచు లక్ష్మణుఁడు - నశ్రులురాల్చుచు నిల్చె బొమ్మనాఁ.

మ॥ పరికానిం గరియూథముల్ బలయు శే - వం జుట్టు చుట్టాలతో
శరము గూర్చిన వింటితో గుహుఁడు ప-జ్జ లక్ష్మణుం జూచి ని
ద్దుర గావించెడు రాముఁగాంచి మిగులఁ - దుఃఖించి కన్నీటితో
ధురముల్ వెల్వడు శైల లీల నిలిచెఁ - నంత్ప నర్వాంగుఁడై. ౬౧౭

చ॥ జననము లేని భాస్క-రుఁడు - స్వర్గ సుఖంబులు చావుపుట్టుకల్
దినగతి బోధసేసి కడ - తేఱు పథంబును తెల్పఁబూని భూ
జనముల మేలు కొల్పుటకుఁ - జయ్యన వచ్చిన వానిఁ బోలి తా
మునుపటి నాఁడడంగి మఱి - పుట్టెను పిమ్మటి నాఁడు తూర్పునఁ. ౬౧౮

తే॥ పంకజంబులు తేరిపై ఁ - బరఁగు భాను, మండలముఁగాంచి వికసించె-మటీయునొక్క-
నల్ల సూర్యుఁడనందగు - నాథుఁ గాంచి, సీత మోముఁ దమ్మియు వికసించె నపుడు

చ॥ పగఱకు భీకరం బయిన - బాహులకుం దగు కార్ముకంబు నొ
ప్పగ ధరియించు రాఘవుఁడు - పొల్పుగఁ దీరిచి కాల్యకృత్యముల్
మొగసలఁ జేరి నావికుల - ముఖ్యు గుహుంగని గంగ దాఁటఁగాఁ
దగు కలమొండు దెమ్మని ము - దంబున నానతి సేయ నంతటఁ. ౬౨౦

చ॥ మనమున వీడలేని ప్రియ - మండనుఁడైన గుహుండు భక్తిమై
జనకజకుం దమాల సుమ - సాగర నీరద నీలరత్నవ
ర్ణనకుఁ బ్రణామముల్ నలిపి - నొచ్చి కనుల్ వెనఁ గ్రుమ్మరించు వాఁ
కణములు వెల్లువై పఱువఁ - గై ముకుళించి కడంక నిల్లనుఁ. ౬౨౧

సీ॥ వనమాలి! విను మాత్మ - వాస మనత్య ప, ద్ధతిలేని శుద్ధ కాం - తార భూమి
అక్షీణ బలమున - నలరారుదుము మేము, భవదాజ్ఞ మిగుల న - ల్పంబ యైన
శిరసా వహించి చే - సెదము మమ్మెల్లర, నీ బంధువులు గాఁగ - నెమ్మి నెంచి
నీ వనవాసంబు ♦ మా వసంబునఁ గడ, పంగ నర్హింతు మా ♦ ప్రభుఁడ వగుచుఁ

తే॥ దేనె కొఱ్ఱలు దివ్య ల♦ర్థించు నెఱుచి, కలవు తోడుగాఁ గుక్క-ల ♦ కరణి నున్న
యల్పమైన మాప్రాణ చ♦యంబు గలదు, వనులు గలవు గంగయును దా♦పునఁ గలదు

సీ॥ పట్టుఁ బోలిన చర్మ - పట్టముల్ గలవు భు, జింప నింపగు పండ్లు ♦ దుంపలుండు
నూఁగు లాడుటకు మే ♦ లుయ్యాలలంబోలు, కలముల పై భాగ ♦ ములును గలవు
పరుగెత్తఁదగు కాళ్లు ♦ బలువిండ్లు గల కేలు, గలవు దుస్సాధము♦ల్సుభువు సేసి
నంబర వీథి ను ♦ న్నట్టి వస్తువున్నై న, గడియలోఁ దెచ్చి యీఁ ♦ గలమ్ము మేము

తే॥ విల్లుకాండ్రాజ్ఞ నెఱవేర్చు ♦ వేటరులును, బలియు రేఁబది లక్షలు ♦ కలరుమీర
లొక్కదినమేని మాయూరు♦టక్కయందు,నిలిచి మము ధన్యులం జేయుఁ♦డెలమితోడ

ఉ॥ ఆతని వేఁడికోలు విని ♦ హర్షముతోఁ జిఱునవ్వుతో హృద
భ్జాతము నిండు ప్రేమ రఘు ♦ వర్యుఁడు పల్కును వీరశేఖరా!
పూతములైన యాపగల ♦ పుణ్య జలంబులఁ గ్రుంకి పెద్దలం
జేతము రంజిలఁ గొలువు ♦ చేసి యనంతర మిందు వచ్చెదఁ. ౬౨౮

తే॥ అనుడు నింగితజ్ఞుండగు ♦ నాగుహుండు, వడివడిం జని యొకపెద్ద ♦ పడవఁదెచ్చె
జలజనేత్రుండు మానుల♦సెలవుగొనుచుఁ, దమ్ముతోఁ జంద్రభాలతోఁ దరణినెక్కి

ఉ॥ ప్రాణముఁ బోలు రాముఁడు త ♦ రంగిణిలో నడపింపు వే యనఁ
నాణెముతో మరాళ మటు ♦ నావ తరంగములందు పోవ ని
స్త్రాణ వహించి తాపసులు ♦ సంకటమున్ భజియించి చింతమై
బాణలి వైచు మిర్యముల ♦ భాతిని వాడిరి రాము పోకకై. ౬౨౬

ఉ॥ పాలను గెల్చు పల్కుల నృ ♦ పాల తనూజయుఁ దమ్ము నెచ్చెలిం
బోలిన రాముఁడుఁ నదిని ♦ పుణ్య జలంబుల మీలతోడుతన్
బోలఁగఁ గేల వారుఁగొని ♦ పొల్పుగఁ జల్లుచు నుండఁ దెడ్లతో
మాలిమి నడ్పు నావ పటి ♦ మం జనఁ గర్కట మేగు కైవడిఁ. ౬౨౭

ఉ॥ చందన సైకతస్థని ప్ర ♦ శస్త సురాపగ కాంతి పుంజముల్
చిందుమణుల్ తళ త్తళలు ♦ చెంద సుగంధ జలేజ రోచు లె
ఱ్ఱందన మొంది తేటగు త ♦ రంగములఁ కరమ్ములు టించి తె
చ్చెం దన దక్షిణంపుఁ దట ♦ సీమకుఁ ప్రేమ పరోధిఁ జేరుచున్

శా॥ ఆర్యుం డావలి తీర మెక్కి ప్రమదం ♦ భారంగ నచ్చో సుహృ
ద్వర్యుం గాంచుచుఁ జిత్ర కూటమునకున్ ♦ దారిఁ వెసం జూపి నీ
కార్యం భారయ నేగు మన్నఁ జెలిమిం ♦ గావంగఁ ప్రాణంబులుఁ
స్థైర్యం బొప్పఁగ సీయఁ దగ్గ గుహుఁడా ♦ సత్య స్థిరుం గాంచుచున్. ౬౨౯

ఉ॥ ఏనును వెంటవచ్చెదు న ♦ దృష్టము పొందుదునేని రాఘవా!
కాననమందు దారి నెఱుఁ గఁ వలఁతిఁ మఱి పండ్లు దుంపలున్
దేనెయు మీకు వేళకొగిఁ ♦ దెచ్చి యొసంగు పనిఁ సమర్థుఁడఁ
జూను కుటీరమున్ జలుపఁ ♦ జాలిన ప్రోడను వెంట వచ్చెదఁ. ౬౩౦

ఉ॥ దుష్ట మృగంబులఁ దిశలఁ ♦ దోలుదు శుద్ధ వనస్థలంబులఁ
గష్టము లేక రోసి వెసఁ ♦ గాంతును కోరిన వస్తు జాలముల్

మృష్టము గాఁగఁ దెత్తుఁ బని ♦ మేకొని చేయుదు రీయి వేళ వి
స్పష్టముగాఁ జరింతు నెడఁ ♦ బాయక యుండెద వెంట వచ్చెదఁ. ౬౩౧

చ॥ పలువగ దుంపలఁ శిఖరి ♦ పై లభియించినఁ గెల్లగించి తే
వలఁతిని చాలదవ్వు నడ ♦ వఁ జలమెచ్చట నున్నరోసి తేఁ
గలుగుదు విల్లుదాల్చి మిము ♦ గాతును కంటిని తెప్పలోలె నే
నలుకను దేనికిఁ శ్రమము ♦ నందను వీడక వెంట వచ్చెదఁ. ౬౩౨

చ॥ మురువగు వక్షముం గలుగు ♦ మోహనరూప! యభీష్టమేని సం
బరమున నాబలంబుఁ గొని ♦ వచ్చెదఁ గాచెద నొక్కవేళ ము
మ్మరు లెవరేని శాత్రవము ♦ నల్పి పయింబడిరేని లొల్ల నే
నిరవుగఁ దాఁకి ప్రాణముల ♦ నిచ్చెద వేఁడెద వెంటవచ్చెదఁ. ౬౩౩

చ॥ అనుచు గుహుండు భక్తిమెయిఁ ♦ బ్రార్థన సేయఁగ రాముఁ డిట్లనుఁ
వినుము సుహృత్తమా! సుగుణ ♦ విశ్రుత! ప్రాణముఁబోలు వాఁడ వీ
యనుజుఁడు నీకుఁ దమ్ముఁడు ల ♦ తాంగి ధరాత్మజ నీకు మిత్రురా
లును భవదాజ్ఞఁ కేను మఱి ♦ లోఁగిన వాఁడ నొరుండ నౌదునే? ౬౩౪

చ॥ శ్రమముల నొందు నంతఁ గద ♦ సౌఖ్యము గల్గును జీవకోటికిఁ
వెనుక సుఖంబుకై నడుమ ♦ వేఢ విరోగము గూర్చెనంచు నీ
మనమున నెంచి చింతిలకు ♦ మానుగ నల్వుర ముంటి మయ్య నె
క్కొనను మనమొప్పు సోదరులు ♦ కూరిమి నైదుగు రైతి మిద్దఱఁ.

ఉ॥ కాలవిపర్యయంబునను ♦ కల్లు సిలుంగు భరింపఁ దోడు కాఁ
జాలిన నీదు తమ్ముఁడు య ♦ శస్కరుఁ డొక్కరుఁ డున్నవాఁడు నా
కేలలి నేరితో నయిన ♦ నేల పగల్ జనియించు? నీవు నీ
ప్రోలికిఁ బొమ్ము నే మరలి ♦ పోయెదు నాటికి నిన్ను గాంచెదన్.

ఉ॥ అచ్చటి బాంధవ ప్రతతి ♦ నారయ నీ యనుజుండు గల్గెనం
ట్లిచ్చటి చుట్టలం గరుణ ♦ నేలఁగ నేరు గలారు పల్కుమా?
నచ్చిగ నీకు బంధువులు ♦ నాకును బంధులు గారొ? వారలుఁ
బెచ్చగు దుఃఖ మొందఁ దగ ♦ వే? మదనుజ్ఞను వారిఁ గావుమా.

ఉ॥ ఆనతి మీఱలేక మది ♦ సంగద వీడఁగలేక చూచు వా
రీ సరుఁడేదొ రోగపడె ♦ నేమొ యనం జను శృంగిభేర భూ
జానియు వీడుకోల్వడసె ♦ జానుగ భూషలు దాల్చుకేకిబోల్
జానకి లక్ష్మణుండు రఘు ♦ చంద్రుఁడు పట్టి రరణ్య మార్గమునన్.

౨. వనప్రవేశపటలము. (౪౭)

చ॥ వెడఁగులు పోఁడిమిఁ వలఁచు ♦ వేశ్యల డెందమువోలెఁ జెమ్మ యొ
క్కెఁడయును కద్దొ లేదొ యని ♦ యేర్పడ శంక వహించు నట్టు ల
ప్పుడమియు నెండఁ బొగు మిడి ♦ యొందుచు వేసఁగి వచ్చువేళ రా
ముఁడు చనుదేర మేఘములు♦మూఁగెడు జాడలు దోఁచె మింటిపై. ౬౩౯

చ॥ గ్రహపతి లేత వెన్నెలల ♦ కై వడిఁ గాయఁ దరూత్కరం బను
గ్రహమున నీడ లీన ఘన ♦ కాండము సోన వెలార్ప గంధ సం
గ్రహుఁ డనుకూలుఁడై వెలయఁ ♦ గైపున నెమ్మిఁ లాడఁ జారు వి
గ్రహు లెదఁ దాపముం గొనక ♦ కాననవీథిఁ దరించి రిమ్ముగన్. ౬౪౦

మ॥ ధరణీజాతను గాంచి రాముఁడను డెం ♦ దం బింపు సొంపార నో
హరిణాక్షీ! యిటు చూడు మింపయిన వ ♦ స్త్రీఖుల్ ఘటింపించు మే
ల్వెరవుం జూపెడు నింద్రగోపములు ను ♦ ర్వీ తలేపురాసులున్
ధరణీ దేవికి రత్నహార విధి ను ♦ ద్యత్కాంతులం జిమ్మెడున్. ౬౪౧

శా॥ రోలంబంబులు పాడ మద్దెల మొగుల్ ♦ మ్రోఁగింపఁ బించంబులన్
లీలన్ నిప్పి నటించు నెమ్మిఖులు నీ ♦ నెమ్మే నసంఖ్యాక నే
త్రాలం జూచుచు నీదు వేనలి క్రియన్ ♦ రాజిల్లకుండంగఁ బే
రీలన్ బర్హ్మ ముడ్చుకొన్న వయినం ♦ బింపారగాఁ జూచితే? ౬౪౨

చ॥ పరవిన కాంతు లుల్లసిలు ♦ పచ్చని మేనును రాగ వక్త్రిమున్
బొరసిన కీర వారములు ♦ పోల శిరీష లతాంత రాజిపై
నిరవుగఁ గూరుచుంట గణి ♦ యించిన నీదు ప్రకోష్ఠమందు వా
లు రహిఁ జెలంగుఁ గాంచితె వి ♦ లోల విశాల మృగాక్షీ! యియ్యెడన్.

తే॥ ఆమ్ర పల్లవ లలిత వ ♦ ర్ణాంగి! చూడు, సమలి పిల్లలు జింక కూ ♦ నలును నీదు
మేనివన్నియ చూపుల ♦ మేల్మిఁగాంచి, తమకుఁ జుట్టంబనియె యెంచి♦దాయుచుండె.

తే॥ ప్రసవ రాశిలో నిద్రించి ♦ వచ్చు కేకి, పించమునఁ దావి యుండుట ♦ పెట్ట గాంచి
ప్రణయ కోపాన దానిఁజే ♦ రంగ నీక, తిరుగుచుండుట చూచితే ♦ తెఱవ మిన్న!

తే॥ వికచ కంకేలి నెట్టని ♦ విరుల యందు, గండుఁ డుమ్మెదల్ వ్రాల బం ♦ గారునూఁదు
బొగ్గులందున లేచు ని ♦ ప్పులను పోలి, వెలయుచుంట వీక్షించితే ♦ విధు నిభాస్య!

తే॥ నాగలింగ కలిక నొక ♦ నమ్మిగాంచి, పామని తలంచి నోటితోఁ ♦ బట్టి కొన్న
సరణిఁ గని విరి మొల్లలు ♦ నలుపు చుండు, మందహాసంబు గంటివే♦మధుర వాణి!

ఉ॥ కోనల సంచరించు పులి ♦ కూనలు చీఁకటి ముద్దలన్న చె
న్నొనిన వా స్తి పోతములు ♦ నొద్దిక గొల్ల ల యింటి క్రేపులఁ
బూనికఁ గూడి వైరమును ♦ పొందక వీడెడు నిచ్చలేక మే
లానిక సంచరించి చెర ♦ లాడుచునుండుట గాంచితే చెలీ! ౬౮౮

చ॥ ముడువఁగఁ దగ్గ పూలు పరి ♦ పూ ర్తిగఁ బూచిన గుత్స సంతతుల్
దొడిగిన పెక్కుకొమ్మలు మ ♦ ధు ప్రసవంబులఁ దాల్చు కొమ్మ లొ
క్కెఁడ దిగి నీరవాడు క్రియ ♦ నింపగు తెల్లని పట్టువల్వకై
వడిఁ దగి తావ్రులం జిలుకు ♦ వారిని మున్నుట చూచితే సఖ! ౬౮౯

ఉ॥ సీటగు వింటి కొప్పు లలి ♦ నెన్నుదు రొప్పు వరాలకుప్ప! యీ
పాటలి మొగ్గలందు చొరఁ ♦ బాఱఁగ లే కెలదేంట్లు మిక్కిలిఁ
వాటము గాఁగ విచ్చు ప్రస ♦ వంబుల పై కెగఁ బ్రాకి యుండుటల్
హాటకమందు నీల మణు ♦ లంటిన చందము దోఁచుఁ గాంచితే. ౬౯౦

చ॥ పరిమితి మీఱి ప్రాగు మధు ♦ పాయులు కన్నులు తెర్వలేక బ
మ్మెర గొని సొక్కి మార్గము గ ♦ మింపఁగఁ గానక తూల, నాఁడు బం
భరములు గాంచి ముందుగను ♦ పాటలు పాడుచుఁ బోవ వెన్కఁ జే
కు రహిని నేగు చుండె సది ♦ గో కనుఁగొంటివె? యంబుజాననా!. ౬౯౧

చ॥ నిరి కయిసేత కన్యకలు ♦ వే యులవాటొనరించు నట్లు బం
గరుపు హొరారంగు రంగరువు ♦ గల్గిన వేఁగిన కొమ్మ లిందు నీ
వరసి తే? నీదు ముంగురుల ♦ యందపు భాలము నంట సూటిగా
బెరయు వినూత్న పుష్పముల ♦ వేడుకఁ జిందఁగఁ జేయుచుండుటల్. ౬౯౨

ఉ॥ సుందరి! తార హారమును ♦ సొంపుగఁ దాల్చు పయోధరంబుపై
నందు హరిద్ర లేపము క్రి ♦ యఁ సుర తావులు వీవఁ బుష్పిడుల్
క్రందుగ రాలపైఁ బడుచుఁ ♦ గప్పుట చేత హిరణ్య ఖండముల్
పొందుగ వానగా విరిసి ♦ భూస్థలిఁ బడ్డ విధానఁ గన్పడున్. ౬౯౩

ఉ॥ నీ పదకంజముల్ కరఁగు ♦ నే యని హార్వనఁ ద్రోవ నెల్లెడఁ
మోపఁగ మెత్త నౌ కరణిఁ ♦ బూవుల రాల్చిన చెట్లఁ జూడు మీ
దాపలి పూవుఁ గొమ్మలు సు ♦ ధామయదేహ! యుడుక్కఁ బోలి మో
పోపని నీదు కానుకకు ♦ నొప్పగ లేక చలించె వెల్లనై. ౬౯౪

సీ॥ నీరజంబులఁ బోలు ♦ నీ పాదముల నీదు, పాదంబులం బోలు ♦ పల్లవముల
మునరిన తేటి గుం ♦ పును గాంచెదె? చీఁక, టిం బోలు నీవేణి ♦ తీవి యొప్పు

మొగుళులఁజూచెదే? భుజములఁ బోలిన, యెల వెదుళ్ల గుములఁ ♦ లలినిగంటె?
ఈకోకిలలపాట ♦ లాకేక గమియాట, లీజింక చూపుల ♦ హేల కంటె?

తే॥ కలికలును సూనములు నిండఁ♦గలుగుకొమలఁ, బఱులటనటఁగూర్చుంట♦వగ్గివ్రాయు
పలుతెగల వ్రాల పఱుల ♦ విలసనంబు, వఱలు తెర చీరలం బోలు ♦ వానిఁ గంటె.

చ॥ అనుగల మొందు జానకికి ♦ నర్మము వంశ్యఁ డిటుల్ వచించుచుఁ
దనియు విహార పద్ధతిని ♦ దారిని చాల నతిక్రమించుచుఁ
దినమణి యస్తశైలమునఁ ♦ దేరును నిల్పుట గాంచి రాఘవుం
డెనసితి మంచుఁ బల్కెఁను ము ♦ నీశ్వర వాటముఁ జిత్రకూటమున్. ౬౫

రాముఁడు భరద్వాజు నాశ్రమము చేరుట

తే॥ మించు ప్రేమను మనసు పూ ♦ రించువాఁడు, చిరము తిరముగ సిద్ధికై ♦చేయుతపము
ఫలము గనుఁటెంగిస భర ♦ ద్వాజ మౌని, పూని భవరోగ వైద్యుని ♦గానవచ్చె.

కం॥ గొడుగును దండము కుండిక, జడముడులును జింకతోలు ♦ సంధించి వెసన్
దడఁబడక త్రోవఁగాంచుచు, నడచి యెదురు వచ్చె డెూగి ♦ నాథుం డటకున్. ౬౬

సీ॥ నాల్గు వేదములు ఘ ♦ నక్రమ పదరీతి, నటనంబు నలిపెడు ♦ నాల్కవాఁడు
సలున సృజించు ప్రా ♦ ణులు సమస్తం బొక, రూపునఁ గాంచు కా ♦ రుణ్యమూ ర్తి
యెల్ల లోకమ్ముల ♦ సృష్టించు నేర్పున, హరినాభిఁ బుట్టని ♦ యపర ధాత
మునినాథ నికరంబు ♦ ఘన శిరోమణి యగ్ని, పూజ తప్పక చేయు ♦ పుణ్యమూ ర్తి

తే॥ రాఁగరాఘవేంద్రుఁడునుమా♦ర్చనముచేసి, మునిపదములకుమ్మ్రొఱ్ఱు♦మ్రొక్కి లేవ
నతని గాఢ పరిష్వంగ ♦ మాచరించి, తపసి వేషంబుఁ గాంచి చి♦ తయు వహించె

కం॥ చిరము ధరనేలఁదగు నీ, తరుణంబునఁ దపసి రూపు ♦ దాలిచి వనుల
జరియింప వచ్చు కారణ, మరయఁ దగున యేని తెల్పు ♦ మా? యని యడుగన్

చ॥ జరిగిన వృత్త మాతనికి ♦ స్పష్టముగా వివరింప మౌని ని
వ్వెరగొని యిట్టి చెల్దు ప్రభ ♦ వించునె యీ యుగమందు సక్క-టా!
జరుగక తప్పునేమి విధి ♦ చక్క-టి; గొప్ప తపంబు చేయదీ
ధరణి యటంచుఁ జాలఁ బరి ♦ తాపము నొందెను డెందమందునన్. ౬౯

ఉ॥ వేశల క్రమ వాక్య వర ♦ చింబ సమోష్మి విదేహ కన్యతో
శ్రీశనిభుండవౌ నిను మ ♦ హిం బరిపాలన సేయు మంచు భూ
మీశుఁడు నాహితుండు వచి ♦ యించి యనంతర మిట్లు పంపి జీ
వాశ గడించువాఁడు భువి ♦ నాఱడిఁ బొందక యుండుఁ జెల్లరే ౭౭

చ॥ తొడరిక గాఁగ సౌఖ్యమును ♦ దుఃఖము వచ్చుట సాజమేకదా?
పుడమిని దేహి చేయు తన ♦ పుణ్యము పాపము చేత నవ్వియుం
దొడరును మిన్న కిక్కరణి ♦ దుఃఖము నొంది ఫలంబె? యంచుఁ దా
దడవ్వుచు రాముదేహము ము ♦ దంబునఁ దోకొని యేగె నింటికిన్.

ఉ॥ పూతగుణుండు యోగికుల ♦ పుంగవుఁడాదటఁ దోడి తెచ్చి ప్ర
స్ఫీత తలంబు చూపి గుణ ♦ వేశల వాక్కులనాతిథేయముల్
బ్రీతిగఁ జల్పి కాయలను ♦ పండ్లునొసంగి తనూజులం బలెఁ
బ్రీతిగఁ జూడ రాఘవులు ♦ వేడుక నిల్చిరి రేయి యచ్చటన్. ౬౬౪

తే॥ ఇతనితో మనమిట వసి ♦ యించు కతన, సుగతి గలదని తలపోసి ♦ సుజనహితుని
రాముఁగని భరద్వాజుండు ♦ ప్రేమతోడఁ, గలదు వచనీయమని యిట్లు ♦ పలుకఁదొడఁగె

చ॥ కలవిట నిండుగా జలము ♦ కాయలు పూవులు పండ్లు దుంపలున్
గలిగిన చింతలుం దొలఁగుఁ ♦ గ్రచ్చఱఁ బుణ్యము వృద్ధి నొందెడున్
గలుగద యింతకంటె మఱొ ♦ కండు ప్రశాంత సుఖస్థలంబు మీ
రలు మముగూడి యుండినఁ గ ♦ ర్ణంబు కృతార్థుల మగాదు మిమ్మహిన్.

శా॥ అంతర్వాహినియౌ సరస్వతియు సూ♦ర్యాత్మ్మయసంజాత యీ
ప్రాంతంబందె సురాపగం గలియు ది ♦ వ్యక్షేత్ర మీశావు వా
క్కాంతుండిందు వసింపఁగా నెడఁద ను ♦ త్కర్షించు మా బోటికిం
చెంతంజేరఁగ దుర్ఘటంబు లభియిం ♦ చెం బూర్వపుణ్యంబునన్. ౬౬౭

చ॥ అనియిటు పల్కు మూనిఁగని ♦ యంజలితో రఘురాముఁ డిట్లనున్
మునివర! కోసలంబునకుఁ ♦ బుణ్యతలంబిది దవ్వుగాదు మా
జనములు గుంపు గుంపులుగఁ ♦ జక్కన వచ్చి వసింతు రిందు మా
యునికి నెఱింగిరేని యది ♦ యొప్పదు మీరు గ్రహింపఁ జాలరే? ౬౬౮

ఉ॥ నావుడుఁ దాపసేంద్రుఁడను ♦ నాయమ యిద్ది నిజంబ యొప్పితిన్
వావిరి నీవసంబుఁ గడ ♦ వన్ దశయోజన దూరమందునన్
దేవతలెల్ల బ్రాంజలి ను ♦ తింపఁగ నొప్పిన చిత్రకూటమే
నీవు వసింపఁ దగ్గ దది ♦ నిక్కము నాకముకంటె నింపగున్. ౬౬౯

తే॥ మురిపమున నిట్లులను యతి ♦ వరునకెఱిఁగి, మూవురును చని పిల్లన ♦ గ్రోవులూఁదు
గొల్ల పల్లె లుపత్యక ♦ లెల్లఁగడచి, యమునఁ గాంచిరి కడఁక మ♦ధ్యంధ్దినమున. ౬౭౦

శా॥ సారంగంబులు నీరుద్రావుటలు భా ♦ స్వద్వ్యోమ సింహంబు లా
హ్వారం గాంచి పవిత్ర వాహినికి హ ♦ స్తాబ్జంబుల నోడ్చి ఖి

స్ఫారంబైన ధరా పరాగము విడఁ ♦ స్నానంబు గావించి కాం
తారాహారముఁ గొంచు నిల్చి రగ బృం♦దచ్ఛాయ విశ్రాంతికై. ౬౭౧

ఉ॥ అవ్వలి వాహినిం గడుచు ♦ టారయుమా యన లక్ష్మణుండు తా
నవ్వనిఁ గల్గు వంశముల ♦ సంటఁగఁ గట్టి కలంబు చేసి పై
జవ్వనియుఁ రఘూత్తముఁడు ♦ చయ్యన నెక్కఁగ రెండు చేతులుఁ
మవ్వపుఁ దెడ్లుగా ఋషము ♦మాఁకొని త్రోచుచు దాఁటె నన్నదిఁ ౬౭౨

తే॥ రాము తమ్ముని భుజ మంద♦ రంబు తిరుగ, నొక్క–ప్రక్క–నీరంబు తూ♦ర్పుదధిఁజేరె
మిగులు జలములు పడమటి ♦ మేరఁజేరెఁ, దెప్ప వై శంబ యూవలి ♦ దిక్కుఁజేరె. ౬౭౩

ఉ॥ సారలు దాల్చియుం ద్రిభువ ♦ న ప్రతిమూరులు దంతివై రి గం
భీరులు తీరమెక్కి–యట ♦ వి బహుదూరము వోయి కొమ్మలుఁ
వేరులు మాఁడి ధారణియ ♦ వేడిమి నొంది కసంగఁ జిత్తముఁ
నీరుగఁ జేయునట్టి యొక ♦ నిర్జల భూమిని గాంచి రయ్యెడఁ ౬౭౪

ఉ॥ జానకి యాభువిం గడవఁ ♦ జాలదయంచు విభుండు చింతిలఁ
భానుఁడు శీతభాను చెలు ♦ వంబునఁ జందన శీతలత్వముం
బూనెను మాఁడి నల్లనగు ♦ త్రోహులు వెంటనె పల్లవించె భూ
రానల మంత సంబుజ వ ♦ నాకృతి నొందె మనోహరంబుగఁ. ౬౭౫

ఉ॥ వేఁచిన విత్తులట్టి కజీ ♦ వేంద్రపు రాళులు కోసి మెత్తగా
వై చిన పూలఁ బోలినవి ♦ వేఁగిన తీఁగలు సన్నెఁ గోఱలం
బూఁచిన చిల్కమోయి సుధ ♦ వొంది భుజంగము లుండెఁ దృప్తిమై
దోఁచిన మేఘముల్ గురిసెఁ ♦ దుంపురులఁ భుననంబు చల్లఁగాఁ. ౬౭౬

తే॥ హింస్రకులగు వేటరులు ఋ♦మీంద్రులై రి, యాఁకలియె లేక పగవీడి♦యలరి తడవు
పులుల కడఁ జేరి సారంగ ♦ పోతకములు, పాలు ద్రావ సాగిన యవి♦ భయములేక

తే॥ కొండ చిలువలు క్రూరంపుఁ ♦ గోపమీఁగి, నీటదిగినవి వోలె శాం ♦ తిని వహించె
వంశములుచిటపెటమండు♦వరుసమాని,కుందరదనలబాహుల♦కొమరుదాల్చె. ౬౭౮

చ॥ కసవు పెరింగి పచ్చనగు - కంబళముం బఱపించి నట్టి సాం
పెనఁగె మయూరముల్ పురుల - నింబుగ విప్పుచు వేశ్యలంబలెఁ
బూనేఁగఁగ లాస్యముల్ సలిపెఁ - బోయెడు త్రోవల గండుఁ దుమ్మెదల్
దెనలనుఁ వైణికాళి బలెఁ - దృప్తిగ గానముసేసె నయ్యెడఁ. ౬౭౯

చ॥ ఫలము లకాలమయ్యుఁ బరి - పక్వములై యిల వ్రాలుచుండె దుం
పలు లేమ వేళ్లతోడ వెలి - వాఁటి కసంబడె భూమియెల్లఁ బూ

వులఁ దరుజాలముల్ సాగను - పూనిన చానలఁ బోలెఁ; బేమ మ
గ్గలముగఁ గూర్చు శీలమున - కంఱెఁ దపం బొకరుండు గల్గునే? ౬౮౦

తే॥ బోయ పల్లెయు మునిపల్లె - యాయెఁ గెంపు,మోలె నెడనెడ నారుద్ర-పురుగులోలసె
వృక్షములయందు చింతించు-పెంటులఁ గని, గండు కోయిలల్ ప్రియమున-గారవించె.

చ॥ వెనుకకు వచ్చువేళ విని ♦ పించిన నాథులఁగాంచి ప్రాణముల్
తనియఁగఁ గౌగిలించుకొని ♦ డాడికి నంపిన యూవతంబు నె
మ్మనముల కైవడిం గుముల ♦ మాఁడిన యమ్మరు భూమి, గెల్చి వ
చ్చిన ప్రియులం గనం జెలఁగు ♦ చేతములం బలె నయ్యెఁ జల్లనై. ౬౮౭

మ॥ మరుభూమిస్థలి దాఁటి మువ్వు రెల రే ♦ మన్నీఁడు గర్భంబునఁ
మఱుఁగఁ గర్జలు మేఘుపాళిఁ గని నం ♦ భ్రాంతాంతరంగంబుతోఁ
గరిణీవారముగాఁ దలంచి గజముల్ ♦ కై సాఁచు నెత్తైన భూ
ధరముం గాంచిరి చిత్రకూటము మునీం♦ద్ర ధ్యాన సంవాటమున్. ౬౮౩

ర చిత్రకూట పటలము. (౫౮)

చ॥ వినుత సురాళికిఁ మనకు - వేఱిమి నొందక యొక్కయూకృతిఁ
మొనసి వినిశ్చలం బయిన - పుణ్య పథంబునఁ బోవు రాఘవుం
డనఘుఁడు సీతకా శిఖరి - యందలి సుందర దృశ్య వీక్షణే
బూనరు పథిశ్రమంబు మఱు - పుచ్చుచు నిట్లను నిఁచుపల్కులన్. ౬౮౮

తే॥ అలరుఁబోఁడి!చూడుమ యుప-త్యకతలముల,నేలకులతీవియలును త-మాలములును
నీరదములు వారణములు - వేఱుపఱుచి, కాంచరానట్టి కరణిని - కాననయ్యె. ౬౮౫

తే॥ కువలయాక్షిరో! కాంచుము- కొండమీఁది,యురణములుమరకతరత్న - కిరణసమితి
బలయ భానుని పచ్చని - వారువములఁ, బోలి విలసిల్లు చున్నని-పూతచరిత!౬౮౬

తే॥ మదగజంబు లడఁగు పెద్ద-యుదరములను, దొరయు పాములపొరలు వె-దుళ్లయందు
దగులు కొని కదలుచు నయో - ధ్యాపురమున,సౌధశిఖర ధ్వజము లనఁ-జాలెఁగంఱె!

తే॥ పగడపులు పొదిఁగినయట్లు-ప్రభలు వెడలు, శైల పార్శ్వంబు లందెల్లఁ-బొలఁబోలు
చమర వాలముల్ గదల వి - ద్రుమగిరీంద్ర, జనిత నిర్ఝరిణింబోలు - చాయ గంఱె!

తే॥ కుపిత సింహా పాటిత గజ -కుంభములను, రాలుముత్తెముల్ మగువల-ప్రణయజనిత
కోపవేళను రాలు కుం ♦ కుమ విలి ప్త, మా క్తికములన నొప్పారు ♦ మఱువ కంఱె!

తే॥ శశికి విడిదిగా నెత్తిన ♦ చందమొప్పు, గొనబు కెంపు సొంపులు నింపుఁగొండకొమ్మ
హర కపర్దము గాఁగ నం♦ దలరు ఝరము, లందు వసియించు గంగ నా♦నడరెఁగంఱె

తే॥ తలల మానికములతోడఁ♦దరలు పన్న, గములు చూడఁగా మదకరీం♦ద్రములుకెంపు
ముఖ పటంబులతోఁ బోవ్ప♦ మురువు దోఁచెఁ,గంటివే సుధామయి!కంటి♦కఱువుదీఱె.

తే॥ రత్నఘటయుగళమును దా♦రంబు మోచు,ననువుఁ బోలు కానోప్పు ల♦తాంగి!కంకె
ననుచు చందన వనములు ♦ నభముఁగప్ప, నందు చొచ్చి పోయెడుక్రియ♦నబ్జుఁడొప్పు

తే॥ ఆకుకెమ్మలఁగొని మూఁగు - నళులఁదోలి, తేనియంగొని కరిణికి - నానఁ గరము
చేత నందిచ్చు నెలవంక ♦ జెనయు దంత, ములను గల హస్తిఁగాంచితే - తలిరుబోణి!

చ॥ మనుపఁగఁ గర్తయైన హరి ♦ మాయ నడంగి కనంగ రాకయు
న్నను విజితాత్ములైన ముని ♦ నాథులకుఁ బయలైన యట్టి భం
గిని తనయందు డాఁగి కొను ♦ కింపురుషావళిఁ గానిపించు పొం
తనము వహించెఁ గాంచుమి వి ♦ తర్కికలో పటికంపు బండలన్. ౬౯౪

ఉ॥ ఆడెడు నెమ్మికంకెఁ గడు ♦ సందము నొందిన కోకిల స్వరా!
మోడి యెడదంతోఁ బతుల ♦ మోమునఁ గాంచక యల్క- నూను నా
చేడెలు తామె వల్లభుల ♦ జేరఁ దపించుచు రోయునట్లుగాఁ
బాడెడి కిన్నరాంగనల ♦ పాటల వైఖరి నింకొ? యుగ్మలీ! ౬౯౫

ఉ॥ ఎక్కడు నిల్లువంటి నుదు ♦ రించుక వంచి కనుంగొనన్ వెదు
ళ్లక్కడ నక్కడన్ దగుల ♦ నారఁగఁ గాఱు మరంద బిందువుల్
మిక్కిలి, యందు వేఁటరులు ♦ మేగలి దుంపలఁ ద్రవ్వటించు న
ల్లిక్కల నిండెఁ జూచితె య ♦ హీన సతీత్వ మహిష్ణ జీవమా! ౬౯౬

తే॥ ఎలమితోఁ గుతుకంబుతో - జలకమాడు, నాఁడు కోతి నిర్ఝర జలం - బలమి చల్ల
నెదుటి దరిఁజేరి గడ్డయై - యెసఁగు మొగులుఁ, గలఁచి చల్లులాడెడు మగ-కపిని కంకె!

తే॥ వత్తిలేనట్టి యమృత దీ-పంబ! యెండ, వంటి పరిధి కాంతులు స్థిర - త్వంబునొందు
కెంపు గుండులు వెవ్వేఱు-క్రిందికి దిగు, నెక్కు-రవి బింబములఁ బోలి - వెలిఁగెఁ గంకె!

తే॥ శీలమా యరుంధతికిని - చెప్పుజాణ! ఇమ్మహావని వేఁగిన - కొమ్మలెల్ల
స్వర్ణ పుష్పాంబులం జల్లి - పాదములకు, నెఱఁగి లేచు వారిని పోలు - తెఱఁగు కంకె!

తే॥ తలిరుఁ బోణి! యుష్మకరుఁడు- తడవు నట్టి, శిఖరిపైఁ గొట్టచేల్గాచు -చెలువ లరసి
పిట్టలందోల నొడిసెల - విసరుమణులు, మింటఁ జుక్క-ల మాడ్కి-ని-మెఱయుఁగంకె!

తే॥ ఎఱుకు లగురు కట్టెలఁ గాల్ప-నెగయు పొగయు,మునుల హోమకుండమ్ముల-మొనయు
గలిసి పెనుగిరి శిఖరంబు-కరణిఁ బర్వె,రాజవదన!కంటివె యంబ-రంబు దెసను. [పొగయుఁ

చ॥ గుమగుమ గుప్పు వాసనలఁ - గూడిన దీర్ఘ వినీల కేశ భా
రమునఁ జలించు కానుగల ♦ రామ! వియన్నదిలోన బుట్ట సం

ఘము వలె మీలు గాన నగు ♦ కైవడి నట్టిన నిర్ఝరంబులఁ
గొమరుగ రత్నముల్ వెలసి ♦ కుప్పలుగాఁ గనిపించుఁ గాంచితే॥ ౭౦౨

తే॥ పఱపు కెంపు బండలలోన ♦ నిఱుము కొనుచుఁ, బచ్చబండలలోఁగానఁ♦బడుచునుండు
కినుక గొన్న విద్యాధరాం ♦ గనల యడుగు, లత్తుకల జాడఁగంటివే ♦ లలితవాక్య!

తే॥ జలకమాడు రంభాదుల ♦ జడలనుండి, విడిచివైచిన వినుత్రమాని ♦ విరులతోడ
దొరలివచ్చు రత్నములతో♦మెఱుపు వలపు,గలిగి పాఱుఱురులఁ గంటె? కలికిమిన్న!

తే॥ వేటరులు చేలఁగావంగఁ ♦ బెట్టినట్టి, పలక లెత్తి వాయించు కోఁ ♦ తులను గంటె!
అందికొని చేత నెలవంక♦కందుదుఱుచు, గోలయగు కొఱవతఁ జూచి ♦ తేలతాంగి!

తే॥ మాధవీ నికుంజములందు ♦ మగలఁబాసి, వేల్పు మగువలుండిన జాడఁ♦ దెల్పుచుండ
నల్లనై మాఁడినట్టి యీ♦ ననలతోడి, తల్పములఁ గాంచితే? సహా♦ధర్మచరిత! ౭౦౬

చ॥ తలఁచిన యట్టి దేవసుధ ♦ తప్పక యూనిన వారి మాడ్కిఁ భే
రెలమిని పొందు జానకి! ర ♦ హింపఁగ నీపెనుత్రమాఁకులందు దీ
వలఁ దగిలించి యుయ్యెలల ♦ వారక యూఁగుచుఁ జెంచువాండ్ర చె
ల్వలు రహిఁ బాడఁగా నశన ♦ పక్షులు వచ్చుచునుంట గాంచితే!. ౭౦౭

తే॥ మేనకాదులు క్రీడించి ♦ తాసమాడఁ, గలపమును కుంకుమముఁ గల్ప ♦ కంబు లించు
మంగళ ద్రవ్యములు గలి ♦ యంగ నీటి, తుంపురులు పరిమళముఁ♦బొందుటను గంటె!

తే॥ అడ్డుకొని మూఁడు జాలకే ♦ యధికమైన, చల్లఁదనము పాం♦థులకు నొ♦సంగుచున్న
శిఖరరాజంబు సూర్యుండు ♦ చేరమేటి, ముకుటముం దాల్చు తీరునఁ♦బొలిచెఁగంటె

తే॥ మానికంపు బండల మీఁద♦మలసివెదురు, పొదలు రాల్చిన ముత్తియ♦ములువెలుంగ
సంజ మిన్నంటఁ బర్వగ ♦ క్షిత్రసఖితి, కరణిఁ గానంగ వచ్చుట♦గాంచుమబల! ౭౦౦

తే॥ విజిత వంశ వీణారావ ♦ నిమల శుకమ! పూచు మోదుగు లెడనెడఁ ♦బొలుచుచుండ
వనము మండుచు నుండెడు ♦ పగిదిఁ దోచెఁ, గాంచితే దూర భాగంబు ♦ కన్నులలర

ఉ॥ చెందొవలందు గాజులను ♦ చేర్చిన చెన్నుఁ గానవచ్చుకే
లొందిన జానకీ! కలభ ♦ యూథము శుండము తోలుసంచి గాఁ
బొంది జలంబు నించికొని ♦ పోయి తపస్సుల కుండికానళిం
గ్రందుగ నింపుచుండుటలు ♦ గాంచితె యచ్చటి చిత్రలీలలఁ ౭౧౨

తే॥ వంపుతోఁకలు కూర్మికి ♦ వంగు మనసు, గలుగు కోఁతులు వృద్ధులఁ ♦ గనులులేని
తాపసులఁ గట్టులంబట్టి ♦ దారిచూపు, చుండు వేడుక గాంచితే ♦ యుత్పలాక్షి!

తే॥ పురులు విప్పివయూరముల్ ♦ మునులహోమ,కుండములనగ్ని వడిరాఁజు♦కొనఁగ వినరు

చుండుటలు చూచుచుం కెక్క♦శోదరీ! ప్ర, శస్తయతుల మహిమనెన్న♦శక్యమగునె?

తే॥ చెల్లఫలముల రాల్చెడు ♦ చెడుగుణంబు! చెలఁగు కోఁతులు ప్రత్తిని ♦ చిక్కుఁదీసి
పోగుచేసి జండెములకై ♦మునుల కొనఁగు,చుండుటలు కాంచుచుంటివే♦యువిదమిన్న!

తే॥ మావి పనస యరటిచెట్ల ♦ మంచిపండ్లఁ, దెచ్చి యిచ్చు కీశమ్ములఁ ♦ దెఱవ! కంచె
దుంపలం ద్రవ్వికొని భక్తి ♦ తోడఁ దెచ్చు, కీటముల నిటఁ గంటివే♦పైఁడి ♦ కీలుబొమ్మ!

తే॥ కొండవరి జొన్న రాగి కం ♦ కులును వెదురు, బియ్యమనుములు నీ నన♦చెయ్యివంటి
నోళ్లుగల కీరనికరమ్ము ♦ మళ్లనుండి, తెచ్చిమునుల కిచ్చుట గంటె ♦ మచ్చికంటి!

తే॥ దంతములు తేజరిల్లు మ♦ దావళములు, నెత్తుకొని మ్రింగు భుజగంబు ♦ లుత్తమజన
భాతి వినతివై జటిలులు ♦ పదములూని, త్రొక్కు మెట్లగు టరసితే ♦ నిక్కులాఁడి!

తే॥ చపలనేత్ర! యీకొండపైఁ ♦దపముచేసి♦ కన్నుల ముదశ్రువులు కుండ ♦ కరణిరాల్చు
వారలకు ముక్తినీయ దే♦వతలు వచ్చు, మింటి తేరు లెండలఁ బోలె ♦మెఱుఁసెఁజూడు

చ॥ తపనుని మ్రింగి యూజ్యమును ♦ త్రాపిన కుంతముఁ బోలి కాలుఁడుఁ
విపుల భయంబు నొందు కడు ♦ విప్పగు కాటుకకంటి! జానకీ!
ఉపగత సూతికాశ్రమము - నోర్వఁ గరేణువులఁ భరించి త
ద్ద్విపములు నొవ్వనీకొదవి ♦ తేఱిచి పట్టుచునుంటఁ గాంచితే!. ౭౨౦

తే॥ నీదు మైకాంతి మెఱుపని ♦ నిశ్చయించి, ఘనులు పుట్టలఁ దూఱుట♦పడఁతి! కంచె
జలద నాదంబు సింహా గ ♦ ర్జనమయంచుఁ, గలఁగిపాఱు వారణములఁ♦గలికి! కంచె.

చ॥ అటుని గృహస్థ ధర్మమున ♦ యుండె తపంబును సత్యముఁ దిటం
పటుచిన యూజి పుత్త్రికుఁడు ♦ పై దలి కిట్టి వినోదముల్ ముదా
కరముగఁ జూపుచుం జని ను ♦ కర్మ్ములు తాపసు లందు కానరా
నెఱఁగి ముసీంద్రవర్యులకు ♦ నెచ్చగు విందయి యుండె నచ్చటన్. ౭౨౧

క॥ వెనఁగాల నేమి నాఁజను, ననురుని యుసుఱుల హరించి - యరుణంబయి యా
కసమున వెలసిన చక్రము, పసదోఁచెం బశ్చిమాద్రి ♦ భానునితీరుల్ ౭౨౨

తే॥ చక్రదారిత దనుజ వి ♦ స్తారదేహ, గళితర క్తంబు నా నంజ ♦ కావి పరవె
వానినోర వీఁగు కోఱ ♦ పల్లుమోలె, నందమొందెను మింటలేఁ ♦ జందమామ.౭౨౩

క॥ సుదతులకు ముఖ వికాసము ♦ పొదలించుచు నలిన పుష్ప ♦ ములు ముకుళించెన్
పదపడిగగనముఁ బోలిన, హ్రాదముల రిక్కలను పోలి ♦ యలరెం గలువల్ ౭౨౪

తే॥ ఆఁడు మగ కోఁతులటమ్రాకు-లరయఁజేసెఁ, బిడుకులుదంతులుసానువుల్ -వెదకవెదలెఁ
గాన పిట్టలు నీడముల్ - గానఁ బోయె, జ్ఞాన వేద్యుఁడు సంజ క - ర్జముల కరిగె ౭౨౫

తే॥ కొన్ని పువ్వులు ముడిఁగెను.గొన్ని విడిగె, రామునకు లక్ష్మణునకు సు - ధామయి యగు
జానకికి హస్తనేత్రకం - జంబు లపుడుం, నీరజంబులకైవడి - నేముండిరింగె 232

లక్ష్మణుఁడు పర్ణశాల నిర్మించుట.

క॥ ఉత్తముఁడు సుమిత్రాసుతుఁ, డత్తఱి తనుమధ్యతోడ ♦ నసఘుం డుండఁ
జిత్తమున నెంచి యచ్చటఁ, దత్తఱమునఁ బర్ణశాల ♦ తగ నిర్మించెన్. 233

సీ॥ పంగ కట్టల నాటి ♦ పైఁ నడ్డంబుగాఁ, బొడవైన వెదురులఁ ♦ బొందు పఱచి
నడుమ నిట్రాడుల ♦ నాటి పై వాసంబు, లమరించి పొడియ ♦ లణఁగఁగట్టి
శాఖ పర్ణంబుల ♦ జానుగాఁ గప్పిపై, బోదకసవు వైచి ♦ బొద్దుగాఁగఁ
బ్రక్కల వెదురుల ♦ బ్రద్దల నల్లి మ, ట్టిని మెత్తి మణిగాన ♦ మొనరఁజేసి

తే॥ జానకికి రామునకు వేఱు ♦ స్థలము లుంచి, వాస్తు శాస్త్రోక్తముగ నెల్ల ♦ పనులు తీర్చి
లోనఁ గుంకుమ పంకంబు ♦ తోన యలికి, గోడలకు నదీ రత్నముల్ ♦ కూర్చి యంత.

తే॥ బర్హి బర్హ్యవితానంబు ♦ పరఁగఁగట్టి, కత్తిఁ గొని వ్రేలు క్రచ్చులఁ ♦ గత్తిరించి
చుట్టు వెలుగు వెదుళ్లతోఁ ♦ గట్టి సనలఁ, బఱచి కొవ్విరుల్ చల్లి ♦ తల్పం బమర్చె.

ఉ॥ ఈవిధి లక్ష్మణుండు రచి ♦ యించిన యొప్పగు పర్ణశాలలో
దేవతలక్ భజించి జగ ♦ తీపతి యంబుజగర్భునందు న
జ్జావళి నన్ను బోటి జను ♦ లందుఁ జరాచర కోటియందు నా
క్కేవిధి నొప్పు వాఁడు తన ♦ యింతినిగూడి నసించె నచ్చటన్. 230

ఉ॥ మాయను సీఁగినట్టివగు ♦ మానసముల్ శ్రుతులుక్ సుధాబ్ధియుం
బాయని తోల్లి కైంకియు న ♦ మ స్తము నియ్యదె యంచుఁ బల్కనో
చాయను లక్ష్మణుం డు కడు ♦ చాతురిఁగట్టు కుటీరమందు సీ
తాయుతుఁడై రఘుప్రభుఁ డై ♦ దం బరితృప్తి వసించె నత్తఱిక్. 231

తే॥ జానకీ సుకోమల - చరణయుగళి, కటు శిలాతల మార్గంబు ♦ గడవ నడచెఁ
దమ్ము కరములు గుడిసె నొం - దంగ ఁగట్టె, సాయమే లేని వారికీ ♦ జగతిఁగలదె? 233

క॥ అని చింతించుచుఁ దమ్ముని, గనుఁగొని యీపర్ణశాలఁ ♦ గట్టుడు పని యెం
దున నేర్చితి వని నిలుపక, కను గొలుకుల నశ్రువులను ♦ కార్చెను తోడ్తోన్. 232

చ॥ పొలుపగు సంపదఁ భరత ♦ పుత్రోన కిచ్చిన తండ్రి యానతిఁ
వెలలి వనంబు చేరి బహు ♦ విశ్రుత ధర్మముఁ గాచి భాస్కరుం
బలె వెలిఁగించు సన్నుతి ను ♦ పార్జన చేసితి నంటకంటె నా
కులతను నీకు మిక్కిలిగఁ ♦ గూర్చితి నంటయె యుక్తమాఁ గదా? 234

చ॥ అని యిటు రాఘవుం డనఁగ ♦ నంతటఁ దమ్ముఁడెడందఁ గుంది యు
న్నను తగఁగాంచి యిట్టులను ♦ నాయక! యన్నకు సేవసేతకై
యనుజుఁడు గల్గు నిక్కమిది ♦ మీరయఁ గష్ట ముఖాంకురంబు నా
టనె యుదయించి కాటనె రు ♦ టంబుగ నిల్చు చెఱుంగవే యనఁ. 23౬

ఉ॥ ఏన నటుండ నిమ్ము పరి ♦ హారము దీనికి లేదు ధర్మముఁ
మానుట కూడదంచుఁ దన ♦ మానస మందు తలంచి సేవపైఁ
బూనికయుం గుతూహలము ♦ పూర్తిగఁ గల్గిన తమ్ము చింతయుఁ
లోన నెఱింగి వాని యడ ♦ లుం దొలఁగింపఁగ నెంచి యిట్లనున్. 232

తే॥ ఉర్వి సంపదలకుఁ దుది ♦ యొండు గలదు, భావి సద్గతి యనెడి లా♦భంబుతోడి
అతుల నమ్మోద్భవరయ శా♦శ్వతముగాన,దీనఁగొఱఁతయేమున్నది♦తెలియుమయ్య

తే॥ తమ్ము రాఘవుఁ డిటు నమా ♦ ధానపఱచి, యమరులు నుతింప వ్రతముల♦నాచరించె
తబిసి యగు వసిష్ఠనియాజ్ఞ ♦ దరలిసట్టి, దూతలేమైరొ వారలఁ♦జూత మింక. 23౯

౯. దహనపటలము. (౧౪౫)

తే॥ సత్య వాక్యులౌ దూతలు ♦ సరగ నేయిఁ, బవలు నిలువక నడచి యూ♦భరతుఁడుండు
హార్మ్యము గని తమరాక♦యతని కెఱుక,పఱపుఁడని ద్వార్థి స్థితులతోడఁ♦బలికినారు.

తే॥ భరతు నానతిఁ గొనుచు లో♦పలికి వార,లరుగఁ గుతుకంబు మితిమీఱ♦నతఁడుకాంచి
రాజరత్న కిరీట నీ ♦ రాజితాంఘ్రి, యుగళుఁడగు తండ్రి సుఖుఁడయి♦యొప్పునె? యన

ఉ॥ రాజు సుఖుండనంగ యువ ♦ రాజుకు లక్ష్మణుఁడుఁ సుఖా స్థికిఁ
భాజనులే కదా? కుశల ♦ వర్తనులే జననుల్? తపోధనుం
డోజకు భద్రమే? యనుడు ♦ నుత్తర మిచ్చుచు దూతలెల్ల వా
రోజఁ జెలంగు వారనుచు ♦ నుంచిరి భూపతి శ్రీముఖం బటఁ. 2౮౭

తే॥ మఱియుఁ గల బంధువ్రజ యనా♦మయము లడిగి,తండ్రి పంపిన లేఖ మ♦స్తమున నునిచి
ముద్రగల దానిఁద్వరగ వి ♦ ప్పుచునె వారి, కిచ్చె నధికంబు గాఁగ న ♦ భీష్ట ధనము.

తే॥ మొగమునందునఁ జిఱునవ్వు ♦ మొలకలెత్తఁ, బులకములకు శరీరంబు ♦ కులకములుగ
నుబ్బి యగ్రజుఁగాంచనొ ♦ నుత్సుకతను, వీరు లవారిగాఁజల్లెను♦భరతుఁడపుడు. 2౮౮

తే॥ అరుగఁ బరివార వితతికి ♦ నాజ్ఞ యొసఁగి, పెద్దలకు మ్రొక్కి–వారి దీ ♦ వెనలఁబొంది
యాయితంబైన తేరిపై ♦ ననుజుతోడ, నెగడి తిథివారముల గమ ♦ నింప కరిగె. 2౮౯

సీ॥ మనుఁగుల్ ముందుగా ♦ నేగెను రాజ కు, మారులు బారులు ♦ తీరి చనిరి
సాయుధం బగు వీర - సైన్యము నాలుగు, ప్రక్క–లగ్రమముగా - బలసి వెడలె

నొత్తిరి శంఖముల్ ♦ మొత్తిరి భేరులు, వెలసెను ధ్వజములు - బలిసె ధ్వనులు
మెఱసెను గొడుగులు - బెరసె భూషణ కాంతి, మొరసె నేమి రవంబు-విరిసె సురటి

క్రొన్నెగె బండ్లపై బహువాద్య♦ములరవంబు, మూఁగెఁదేటులుక్రొవ్వి♦మ్రొగములందు
రేఁగె మిన్ను మన్నలము భూ ♦ రేణు చయము, సాగెభరతుండుమిక్కిలి♦సంబరమున

తే॥ మించి సకలించి తలల నా ♦ డించుసేయు, నింగికెగురుమన్ననువేడ్క♦నెగయునవియు
పోవఁ దగు వేళకే చేరఁ♦బోవు నవియు, మొగము వాంచిన వగు నశ్వ♦ములునుగదలె.

తే॥ విల్లు కాండ్రు రీఁకెలవారు ♦ మల్ల వరులు, చక్రతోమరాసి గదా ప్ర ♦ శస్త హస్తు
లనుభవం బున్న మావటీం ♦ డ్రధిక విజయ, శీలురగు వీరులును చుట్టి ♦ చెంత నడవ.

తే॥ పోటులాడుదున్నలుకోడి♦పుంజులునుఁబొ, టేల్లు కముఁజులు మఱియుఁబూ♦రేల్లుపెంచు
నట్టి వేటరుల్ మనముల ♦ నలరి వాని, వెంటఁగొని వేడుకగ ముందు♦ వెడలి నారు.

తే॥ ఉత్తములు కొంద ఱురముల ♦ నొరసికొనుచు, జరగి చాల్చాలుననిల్చి ♦జన్మమెత్తి
సురలు జ్ఞానులై యైహిక♦సుఖము వీడి, పూర్వ నాశ♦నోకముఁ♦గొన్న♦పోల్కినుండ్రి.

తే॥ మధువు చెవ్వులకుఁ గుడిపిన ♦ మాడ్కి- వఱలు, మాగధుల కీర్తనధ్వనుల్ ♦మలసె దివిని
ఒడలికిని ప్రాణముం బోలె ♦ నొప్పునట్టి, మద్దెల రవంబు లెల్లెడఁ ♦ దద్ద చెలసె. ౭౫౧

క॥ భేరి రుతి మించి ప్రా, శీరవము చెలంగె మేటి ♦ జెట్టుల పెను గ
ర్జారవము నించి వందులు, పేరుకొని వచించు వినుతి ♦ పెలుచం దాఁకెఁ

భరతుఁడు కోసలముఁ జేరుట.

క॥ అడవుల నదులను గిరులను, కడచి చెఱుకు రసము మడవ ♦ గనిమలఁ ద్రిప్పఁ
వడియు వలుఁద పొలములు గల, పుడమిని కోసలము నేడు ♦ పూటఁ జేరెఁ. ౭౫౩

క॥ పొలములు మడకల సీఁగెను, పొలముల పైరులను సీఁగి ♦ పోయె జలంబుల్
జలజాసన జలజంబున, నిలువక యేగుటయె గాక ♦ సీఁగె విషయముఁ

క॥ పండిన ఫలముల వెలువడి, నిండి రసము దరులఁ బాజి ♦ నిష్ఫల మయ్యెఁ
మెండగు పువ్వులు విరిసియు, నెండి దిగువ రాలి వితగ ♦ నెఱసెను మంటన్. ౭౫౫

తే॥ పక్వ కాలంబు నెఱుఁగు కా ♦ పరులు లేక, పండి వరిపై రు తలవ్రాల్చి ♦పాఱుచున్న
మావిపండ్లరసము గని ♦ మలను పొరల, మొదలు మురిసి ధాన్యంబులు♦ మొలక లెత్తె

తే॥ పశువు లాడు పొలంబులఁ ♦ బనులు సేయు, తిల సుమంబులఁ దెగడు నా ♦ నలు గలారు
పనులు సేయరు మడఁతులు ♦ ప్రణయ కోప, మొంది నట్టులు కలుపుల ♦నూడ్వకుండ్రి

క॥ చిలుకలు పలుకులు నిలిపెను, పొలఁతులకుఁ దూతి పనులఁ ♦ బోవుట తొలఁగెఁ
బలుకవు భేరులు పురవీ, థులలో నుత్సవము లెందుఁ ♦ దొడరక యుండెఁ. ౭౫౭

క॥ వేడఁబ్రశిరసులు వ్రూవుల, నాడవు చెలిగములు నీట ♦ నాట నెలవులఁ
బాడవు పిల్లనఁ గ్రోవులు, కాఁడవు మాడువుల నువ్వి ♦ కర్ణ బిలములఁ ౭౫౯

తే॥ వెలయు క్షిగములుచి మనవ్వు ♦ వీడియుండె, మాడుగులు తావిపొగలను ♦ మానియుండె
దీపములు ప్రకాశములేక ♦ త్రిక్కియుండె, మదవతుల జడల సుమముల ♦ వదలియుండె

క॥ పెరిఁగినపచ్చని పైరులు, చెఱువుల నుదకములు రామిఁ ♦ జెడు లోభుల మం
దిరముల వాకిండ్ల కడఁ, దిరిగెడు యాచకుల మోము ♦ తీరున వాడెఁ

క॥ వేలుపులు దూరమేగఁగ, నాలుకతోఁ బలుకరాని ♦ నయమున సుశ్లో
త్రాళులు పంటల వీడఁగ, నేలపొలుపు ద్రక్కి నసుఱు ♦ నీఁగు నొడలు నాఁ. ౭౬౦

క॥ అటువంటి కోసలంబును, తటుకున భరతుండు చూచి ♦ తన మదిలోఁ బే
రటమట పడి చెడుగేదో, యిట విన నగు నంచు నూర్పు ♦ లెచ్చుగఁ బుచ్చెఁ.

క॥ మఱి యోగి సత్య భూషుఁడు, తఱిమెడు నరదంబు కంటెఁ ♦ దద్దయు వడిగా
నెఱుకఁ బనిచి యాలో మెఱు, పాఁయని సాకేతమును స ♦ ముత్కంఠఁ గాంచెఁ.

తే॥ వేవెలుఁగుఁగని యిబ్భామి ♦ వేల యెల్లఁ ♦ దిరిగి యలసితి నిలువుము ♦ తిందు రమ్మి
వెనుకఁ బోవచ్చునని నిక్కి ♦ పిలుచునట్లు, గాన నగు ధ్వజ పటములఁ ♦ గానఁడయ్యె.

తే॥ ధర్మ పద్ధతి నార్జించు ♦ ధనము నెల్లఁ, గోరు వారలు వచ్చి కై ♦ కొనుఁ డటంచుఁ
గీర్తికాములు పిలిచెడు ♦ కేకవంటి, మురజ నిస్వనములు మున్ను ♦ మొనయ వినఁడు

క॥ సధనుల నుండి యిభంబుల, నిధులను దొడ్డ గొనువారి ♦ నెఱిఁగి గానుకలఁ
బంధులును గాయకులును మా, గధులును గొనిపోవు టతఁడు ♦ గానఁడు నగరిన్.

క॥ ఆవుల మద వారణముల, మావులఁ బెన్నిధులఁ బడసి ♦ మన్ననతో భూ
దేవతలు నడచుచుండుట, భూవిభునందనుఁడు కనఁడు ♦ పుర వీథులలో.

క॥ పురమున గాయను లిండ్లఁ, ద్విశేషములు వీణియలును ♦ తీయని సప్త
స్వరములు వెలిపఱుపమి సుం, దరుల కురుల కరణి నొప్పెఁ ♦ దార రహితమై. ౭౬౯

క॥ కరులను పల్యంకి కలను, హరులను రథములను బండ్ల ♦ నరిగెడు వారి
వ్వరు లేక నగరవీథులు, శర విరహిత సికత సహిత ♦ రుచిరముం బోలెఁ. ౭౭౦

క॥ ఉత్తమగుణియగు భరతుం, డత్తటి నగరంబు కాంతి ♦ యందము చెడుటల్
చిత్తమునఁ దలఁచి యనుజా!, యెత్తెఱఁగున నుండెఁ జూచి ♦ తే పురికి యనియెన్.

క॥ అరివీర భయద భుజబల!, పుర సంస్థితి చూడఁ జూడఁ ♦ బొలుపఱి దామో
దరు నతి వీడిన కలశాం, బు రాశి గతి నొప్పుచుండె ♦ బుధ నుత! కంటే. ౭౭౨

తే॥ రత్న భూషుండు సింహా ప ♦ రాక్రముండు, నై న శత్రుఘ్నుఁ డిరుగేల ♦ నంజలిగొని
యిప్పుడు గలిగిన దొక దొడ్డ♦యెడరు సతము,చెడని పురమును సిరిపీడు♦చెన్నుదోఁచె

భరతుఁడు కైకగృహంబున కేగుట.

తే॥ అట్లు పలుకుచున్నంతలో - స్యందనంబు, నగరుచొర వేగ భరతుండు ♦దిగి బిరబిరఁ
దండ్రివసియించు నట్టి సౌ ♦ ధంబుచేరె, మనమునందున శంకలు - మల్లడి గొన. ౨౭౪

తే॥ఉద్ధతభుజుఁ డుత్కంఠతో ♦ నుర్వినాథుఁ, డెలమివాడుకవసియించు♦ గృహముసొచ్చి
యెచటఁ గానక యిది యల్ప ♦ హేతుకంబు, గాదటంచు శంకించె మి♦క్కటముగాఁగ

తే॥ జనకు వెదకి విశుద్ధ హ ♦ స్తముల తోడ, వందనముసేయ నుంకించు ♦ భరతుఁగాంచి
యొక్కచేటిక మీతల్లి ♦ యుత్సుకతను, పిలుచు చుండెను రండని♦ పిలుచునంత. ౨౭౬

తే॥ వచ్చి తల్లికి మ్రొక్క న ♦ వ్వనిత తనయు, మనసు తనివొందఁ దడవుచుఁ ♦దనదుతల్లి
దండ్రి సేమంబులడుగ నా ♦ తండు వారు, భద్రయుతులని పలికి యా ♦ వలనుకాంచి

శా॥ తల్లీప్రేమము పెల్లగిల్లఁగను మా ♦ తండ్రిఁ వడిం గాంచ నా
యుల్లంబల్లల నాడుచున్న యది యెం ♦ దున్నాఁడో నానేత్రముల్
చల్లంగాఁ గనువాఁడఁ జెప్పఁ గదె ప్ర ♦ శ్నంబింకఁ జాలింపు మే
నొల్లం దండ్రిని కాంచు పిమ్మటనె నా ♦ కుత్సాహ మొప్పారెడున్. ౨౭౮

అ॥ అట్లు తనయుఁ డడుగఁగ ♦ నావంత యుల్లమ్ము,నందు వంతలేని ♦ యతివ తెగువఁ
బలికె ననుర బలము ♦ నడఁచిన మీతండ్రి, సురలెలర్ప దివము చొచ్చె♦ననుచు. ౨౭౯

ఉ॥ భగ్గునఁ గాల్చునట్టి చెడు ♦ వార్త చెపింబడ నెత్తివెండ్రుకల్
దిగ్గన నగ్గిఁ గాలుగతి ♦ దిక్కఱి వజ్రముచేత రావి ప్రా
ణెగ్గతిఁ గూలు నగ్గతిని ♦ పృథ్వినిఁ గూలి చిరంబు శ్వాసముల్
మ్రొగ్గక తెల్విదప్పి శవ ♦ ముం బలె నుండె జనంబు జంకఁగన్. ౨౮౦

చ॥ మొగమున కాంతి మ్రగ్గ నర ♦ మోడ్చిన కన్నుల నశ్రుబిందువుల్
బుగులుకొన్న వెనం గొఱవి ♦ పూర్తిగ వీనులఁ జొన్పు రీతి నీ
దగరము లాడ నిన్ను బలెఁ ♦ దక్కొరు లెవ్వరు డెందమందు ప
ల్కఁగఁ దలకొందురే? యిటులు ♦ కర్కశ మానస వెట్టులైతివో!. ౨౮౧

తే॥ గుహుని కంటె సుందరుండు స్రు♦క్కుచునులేచి,పరితపించుచు మతినేల♦వ్రాలివగచి
వేడిగా నూర్చివేదన ♦ వెక్కసముగ, నేడ్చి యేడ్చి తుదిం గాంచ ♦కిట్టు లనియె.౨౮౨

తే॥ ధర్మ నిరూపణము చేసి ♦ దయనుచంపి, శీతలోన్నత కరుణకుఁ ♦ జెలువు చెఱచి
మరణ మొందితి వనినీతి ♦ మఱచి నాఁడ, వింతకంటె హెచ్చగు దోష ♦మెద్ది తండ్రి?

ఉ॥ కోపము ద్రోసి కామమును ♦ గోసి యెడందను లోభ సంహతిన్
లోపము చేసి యున్నతిని ♦ లోకము నేలు నుదార! నీప్రజన్
దాపము సాలుచేసి తగు ♦ దారిని నీకయి చూచుకొంటయున్
లోపము గాదె? యద్దియును ♦ లోభముగాక యుదారమార్గమే?. ౭౮౮

తే॥ ఇనుఁడు మొదలుగా నీకుల ♦ నృపుల చరిత, ములను క్రొత్తలు చేసిన ♦ పూతచరిత!
భర్తుమేర్వంశమగు నిల్లు ♦ భంగపఱచు, ముద్దుకొడుకు నెల్లెడఁ♦ బాసిపోయి తిట్లు.

తే॥ ఆర్య! ధర్మచరిత్ర! యీ ♦ యవసియందు, భ్రమందు వార లేవంశము ♦నందులేమి
స్వర్గమున మైత్రిగలవారు ♦ చాలఁగలరు, పోదమని యెంచి యేగితే ♦ భువనవంద్య!

తే॥ తడవు చల్లనై యున్న నీ ♦ గొడుగు నీడ, వఱలు సలు జీవు లిప్పుడు ♦ వాడి నిలువఁ
గల్పశీతల చ్ఛాయ నా♦ కాంక్షచేసి, వెడలి నాఁడవె నీవార♦ లిడుమఁ గుడువ? ౭౮౭

క॥ శంబరుఁ బోలిన దనుజులు, వెంబడి మఱిముట్టరేమి ♦ విబుధులు కడగం
డ్లంబడి పరుగిడి నీచర, ణాంబుజములఁ బడిరె? దాన ♦ నరిగితె చెపుమా? ౭౮౮

ఉ॥ శాత్రవు లిచ్చినట్టి ధన ♦ సంపద విప్రులకిచ్చి దివ్యులన్
బాత్రముగా భజింపఁ దగు ♦ పద్ధతిఁ జేసితి వశ్వమేధముల్
పుత్రులఁ గంటి భక్తి శుచి ♦ పూజ లొనర్చితి వట్టి పుణ్యచా
రిత్రక! యిట్టి వెవ్వియు భ ♦ రింపని నాకముఁ జేరఁ గోరితే? ౭౮౯

తే॥ తండ్రి ! రాముఁడు వట్టి హ ♦ స్తములతోడ, నున్న వాఁడని నీచేత ♦ నున్నప్రభుత
నతని కీయఁగఁ దలఁచి యే ♦ బ్రతికియుండ, సమ్మతింపఁ డనుచు నిట్లు♦జరిగితేమి ?

చ॥ అరిది తపోబలంబు భువి ♦ నందమి రామున కీవు మోద సం
భరితముగాఁ గులక్రమ స ♦ మార్జిత శీర్షకముఁ ధరింపఁ జే
సి రహిమహోత్సవంబు బిల ♦ స్సిల్లఁగ నీదు విశాలనేత్రముల్
గరువము నొందు భాగ్యమును ♦ కాంచవు గావలయున్ నృపోత్తమా!

క॥ భరియింపలేని చింతను, భరతుం డిటు పనవి పనవి ♦ బాష్పాకులిత
స్ఫురితేక్షణుఁడై యొకవై, ఖరిఁ దేకి వచించె నిట్లు ♦ కైకం గనుచున్. ౭౯౩

తే॥ తల్లియును తండ్రి గురువును ♦ దైవతంబు, జ్యేష్ఠుఁడును మేరమీఱిన ♦ శ్రేష్ఠగుణుఁడు
రాముఁడే కాన నతని పా ♦ దామలాబ్జ, ములకు మ్రొక్కఁక నామది ♦ యులఁత లోదు.

క॥ అనిన న్నిని పిడుగుం బో, లిన పలుకుల నారి తేఱు ♦ భేమ కయిక నా
తనయా! జానకితోఁ ద, మ్మునితో రాఘవుఁడు వనికిఁ ♦ బోయె ననంగన్. ౭౯౮

క॥ అడవుల నున్నాఁడని తలి, నుడువఁగ శుచి మింగు కరణి ♦ నొగిలి మఱియు నే
చెడుగులు నే నినఁదగినవి, కడుమపడియెనో యటంచుఁ ♦ గంపము నొందెన్. ౭౯౯

చ॥ ఉలికి వడంకి క్రమాను వడి ♦ యూర్చి యలందురి రాఘవుండు కా
నలకు గమింప దోసము లగా ♦ నర్చెనో? దైవము కోపగించెనో?
యల విధి దార్చె నేమి? మరి ♦ యూద తొలంగెనో? దేని చేతనో?
కలఁక తొలంగఁ దెల్పుము క ♦ కావికలయ్యె మదంతరంగముక్. 2౯౬

తే॥ చెడుగులే రాముఁ డొక్కెడఁ ♦ జేయునేని, తల్లి కార్యంబు వోలె భ ♦ద్రదమయ్యగును
తండ్రి మరణించు పిదపనే ♦ దాశరథియు, ననుల కేగెనో? తెలుపవే ♦ యనుడుఁ గైక

చ॥ గురువులఁ దిట్టి కాదు మఱి ♦ కోపము చేతను కాదు దైవమున్
దొరయదు భానుఁ బోలి తన ♦ దొడ్డ కులంబునఁ బుట్టి నట్టి భూ
వరుఁడు సజీవుఁడై వెలయు ♦ పట్టుననే యతఁడేగఁ గానలఁ
ధరణి తనూజతోడఁ దన ♦ తమ్మునితోఁ జరియింపఁ బు త్త్రికా!

చ॥ అని తన తల్లి వల్కుటయు ♦ నాతఁడు దోసము లేద యేని యీ
సుఁ బగవారి కుట్రలును ♦ చోపవయేని విధి ప్రకారముఁ
బొనరక తండ్రి యుండఁగనె ♦ పుత్త్రిఁ డరణ్యముఁ జేరుఁ జేలఁ? మా
జనకుఁడు పిమ్మటన్ విసివి ♦ చావఁగ నేల? వచింపవే వెనఁ. 2౯౯

చ॥ అనుటయుఁ గైక యిట్టులను ♦ నయ్య వరంబుల నీయఁ గాంచి నే
వనులకు రాము నంపితిని ♦ వారక రాజ్యము నీకుఁ గూర్చితిఁ
దనయ వియోగముఁ బొందిని ♦ తాళఁగలేక విభుండు స్వర్గముం
జెనసెను నీవు నా కనులు ♦ శీతల మంద భువిం భరింపుమా. ౩౦౦

భరతుఁడు కైకను దూషించుట

ఉ॥ కైక కటూక్తి కర్ణముల - గాఁడక మున్నె శ్రవంబు మూసె ని
భ్రూకుటి దాల్చె నగ్నినెలి - వుచ్చెను కన్నులఁ జిందె నెత్తురుల్
వాకొన మానె రోమములు - వహ్ని కణంబులఁ గ్రక్కెఁ జెక్కులఁ
సోకె వడంకు కాళుల వ - సుంధర వ్రయ్యఁగ మోఁదె నార్భటిఁ.

ఉ॥ కాళుల నేల గ్రుద్దుటయుఁ - గంపము నొందె జగంబు మేరువుఁ
గాలికి వారిధిఁ సుడియు - గంధ గజంబుల నావకై వడిఁ
వేలుపులెల్ల భీతిలిరి - వెక్కస మందిరి దైత్యులయ్యెడఁ
గాలుఁడు కన్నులఁ మొగిచెఁ - గల్వల నూపును క్రుంకె జంకునఁ

చ॥ కలఁగిన క్రూరకోపమున - గ్రాఁగిన యా భరతుండు పాప పం
కిలయగు నామె తల్లియని - గీల్కొను గారవముం ద్యజించి ని
ర్మలుఁడగు రామచంద్రుఁ డెద - మన్నన సేయఁడ యంచుఁ జంపఁగా
దలఁపక యీసడించుచుఁ బ - దంపడి యిట్లనియెం గటూక్తుల.ఁ ౩౦౩

ఉ॥ రక్కసి వీవు నీ చెడు వ ♦ రంబునఁ దండ్రి గతించె నన్నయుఁ
దక్కక కాననంబులకుఁ ♦ దారిఁ దపం బొనరింప నిట్లు నీ
చిక్కులఁగూర్చు జిహ్వికను ♦ చీల్పక నెమ్మది విన్న యే నిటఁ
దక్కిన యంచు రాజ్యమును ♦ తాల్చిన వాఁడన కానె? పాపినీ!. ౯౦౪

ఉ॥ ఈవును సిగ్గు లేకెదుట ♦ నే నిలుచుంటివి క్రూరరాక్షసీ!
నీవిటులాడ వా తెఱఁగ ♦ నే ఛరికం గొని క్రుక్కకుండితిఁ
భూవలయంబుఁ గాచు పరి ♦ పూర్ణ గుణుండగు రాఘవుండు సఁ
గావలుఁ డంచుఁ దిట్టు నని ♦ కాక క్షమింతునె తల్లి యంచెదఁ?. ౯౦౫

ఉ॥ క్రూర వచస్సుచేఁ బ్రభుని ♦ గూల్చితి వంపితి వన్నఁ గాసకుఁ
గోరిక మీఱ రాజ్యమును ♦ కూర్చితి నాకయి మాయ లాడి! యీ
తీరొక ధర్మమార్గమని ♦ తేర్చెదొ? యిట్లగు నేని ధర్మముఁ
గోరక యుందుఁ గాక! జన ♦ కూటము కోరఁగ నిచ్చగించునే? ౯౦౬

ఉ॥ వంచకురాలు తల్లి చెడు ♦ పద్ధతిచేత సనాతనంబుగాఁ
గాంచిన వంశగౌరవముఁ ♦ గాటికిఁ ముఁ భరతుండు పంపినాఁ
డంచు జగంబు దూఱ బిడి ♦ యంబున నా తలవంచి మానముం
ద్రెంచి చరించు పీనుఁగయి ♦ త్రిమ్మరు కంటెఁ మఱేమి గాంతునో!. ౯౦౭

తే॥ తగు సతీత్వము ధర్మ ప ♦ ద్ధతిని వీడు, నిన్ను చేపట్టు పతిని క్రమఁ ♦ దించి వరము
గాంచు నీవొక పెనుభుజం♦గమవుకాక,కలికివే?మఱే యెవ్వరిఁ ♦గఱవ నుంటి? ౯౦౮

చ॥ పతి యసుఱుల్ హరించితివి - వ్యాధివొ? కావు పిసాచివీవు; జీ
వితము వహించు కంటె వడి - బిడ్డుట మేలటు దోరు; సన్ను గాం
చితి స్తన మిచ్చి పెంచితివి - నింద దృఢంబుగఁ గూర్చితింక నే
వితమున నేమి గూర్చెదవొ? - ప్రేముడి తల్లివి మిన్న కుందువే? ౯౦౯

ఉ॥ సత్యము మీఱలేని జన - సన్నుతు నీవిభు నావిఁ ద్రావి యీ
నిత్య విలక్షణంబయిన - నిందను గాంచి ధరఁ హరించి నం
స్తుత్యముగా సుఖింతు మని - సొక్కితి వాతఁడు వోవ ధేనుకా
పత్యము న్యాయముం జెనయు - పౌరులఁ గాంచియు బుద్ధిమాఱుదో?౯౧౦

ఉ॥ ఇచ్చిన మాటకుం గొఱఁత - యెంచక తండ్రి గతించె రాజ్యముం
జెచ్చెర వీడుఁ జేఁ తగవు - నేయుట యంచుఁ ద్యజించె రాఘవుం
డచ్చుగ వాని తమ్ముఁడగు - నాతఁడు తల్లి కుతంత్ర బుద్ధిచే
వచ్చిన రాజ్యమేలెనని - వాడెడు దూఱును నే భరింతునే? ౯౧౧

చ॥ జనకుఁడు తద్వియోగమునఁ - జచ్చుచెఱుంగక కైక యిందవిధా
యనువున మార్పు నొందఁగత ♦ మక్కట నేనని యెంచి నెమ్మదిఁ
జన పరిపాలనంబు తగఁ ♦ జల్వఁ గలాఁడని నమ్మి కానకుం
జనియెను గాక యొండయినఁ ♦ జల్పునె రాఘవుఁడిట్టి పద్ధతిఁ. ౮౧౨

చ॥ తరణికులాబ్ధిచంద్రుఁడగు ♦ తండ్రి తలంపది యేదియైన నా
గురుత మదీయ సేవనము ♦ కోరి యెనర్చుచు నుండినట్టి యీ
భరతుఁడె లోపలఁ గుటిల ♦ భావము నూనెన యంచు రాఘవుం
డురవ్రుగ నూహసేయ భవ ♦ దుగ్రవరం బొకటైనఁ జాలదే? ౮౧౩

చ॥ వసముల నగ్రజుండు కర ♦ భాజనుఁడై ఫలమూల సంతతుల్
దిన నిట నేను జీవములఁ ♦ దేకువ దాల్చి సువర్ణ పాత్ర మం
దుస రుచులూఱు నోగిరము ♦ తుష్టిగ మెక్కుట గాంచి లోన నే
మని జన మీసడించు? నది ♦ యర్హమె రామపదానుజన్మికిఁ? ౮౧౪

చ॥ అడవులఁ జేరె రాముఁడను ♦ నంతనె తండ్రి గతించెఁ గీర్తితోఁ
గడలి విసంబు నా నడరు ♦ కైక వచించిన యీ ఋణంబె నే
విడువక ప్రాణముల్ చెడుగు ♦ వ్రీల్పక కన్నుల నీరు గార్తుఁ బ్రభే
ముడి గలవారి పోల్కి నిది ♦ బూటక మంచు జగంబు పల్కదే? ౮౧౫

చ॥ జగములు సమ్మతిం గొనునె? ♦ చావక యే సపనిందఁగాంతునే?
నగరము నందు లక్ష్మి చర ♦ ణం బిడి నిల్చునె? యేరి తోడ నీ
తగవు తలంచి చేసితివి? ♦ తప్పుడు త్రోవల నేరుచూపి రి
ట్లగడు గడించి పాడి మొద ♦ లంటఁగఁ ద్రుంచి యదేమి గొంటివే? ౮౧౬

ఉ॥ నీ కొల నోటిచే జనకు ♦ నిల్వునఁ జంపితి నింత మాత్రమా?
లోకము నాడి పోయఁ బెను ♦ లుబ్ధత సన్నసు పాఱు దోలితిఁ
లోకము లేల నిల్చితి వి ♦ లుంతెత బుద్ధి రవంత దోసముఁ
సీకడఁ గల్గునే? తెగడు ♦ నీఁగెడుమార్గము నాకుఁ గల్గునే?. ౮౧౭

ఉ॥ ఏనొనరించు కార్యముల ♦ నింకను కొందఱు కన్నులారఁగాఁ
గానఁగ నిమ్ము; నాయెడఁద ♦ గానక లోకము ఱట్టుసేయు; నే
జానున సన్నమోము గనఁ ♦ జాలుదు? వంశ వినాశినీ! గరం
బానని వానిఁ జంప దను ♦ న్యాయము చెల్లెను నాదు మన్కికిఁ. ౮౧౮

ఉ॥ పాపిని వైన నీవరక ♦ భాజనమా నుదరంబుఁ జేరి నేఁ
దోఁపఁగ నైన పాతకముఁ ♦ ద్రోచి మనోవ్యథ లెల్లఁ దీఱు నం

స్థాపిత ధర్మదేవతయె ♦ సాక్షిగ లోకము చూచి మెచ్చ నే
దాపసి వేష మూని బెడి ♦ దంబగు కానఁ దపంబు పూనెదన్.

ఉ॥ జ్ఞానులు పల్కు నీతి వచ ♦ నంబులె యాడితి నింతనైన నీ
ప్రాణము వీడితేని చెడు ♦ పద్ధతి యోచన సేయలేక యే
పూనిన దానవున్ వినుత ♦ పూత చరిత్రవు ధన్యశీలవున్
మానిని వౌదు దీని కిక ♦ మార్గము పాచిత మొండు గల్గునే?

భరతుఁడు కౌసల్య గృహమున కేగుట.

చ॥ అని వచియించి యా భరతుఁ ♦ డంతట నీ చెడు క్రూర కర్మముల్
పనివడి పూని కాఁ జలుపు ♦ పాపిని యొద్ద వసింపఁ జాల నా
కొనరిన దుఃఖముల్ దొలఁగ ♦ నుత్తమ శీలయుఁ గోసలేశ నం
దనయగు తల్లి పాద నలి ♦ నంబుల వ్రాలెద నంచుఁ జయ్యనన్

ఆ॥ మెడలి యచట రెండు ♦ విధముల కౌసల్య, యడలుచుండ నామె ♦ యడుగుల కడ
పుడమి పగులు పగిదిఁ బడుచు నమ్మా! యని; యవలఁ బలుక లేక ♦ యడలెఁ బెలుచ.

ఉ॥ నాకులు నంతపింపఁ గరు ♦ ణంబుగ నేడ్చుచుఁ బలుఁ, దండ్రి యే
లోకముఁ జేరె? సద్గుణ ని ♦ లోలుభుఁ డగ్రజుఁ డెందు పోయెఁ? నే
కాకినయైన యేను వడి ♦ గాఁ జను దెంచుట గోడు చూడనే?
వ్యాకులపాటు దీర్పఁ దగు ♦ వారలు మీరలు గాక యన్యులే?

ఆ॥ ధూళి భుజములంట ♦ దొరలుచు మాయన్న, చరణ యుగళిఁ గాంచఁ ♦ జాలనై తి
రాఘవుండు రాజ్యధరమ వీడఁ దగువాఁడె, వలదు నారు తప్పు ♦ నలిసినారు.

తే॥ పాపు లెల్లరు కులమును ♦ పాడుసేయ, నేను తద్వాక్యముల నిశ్చ ♦ యింపలేదు
చెడుగు కడుపునఁ బుట్టిన ♦ చెనఁటి నౌట, మదిని తాపంబు దీఱంగ ♦ భ్రమసువాఁడ.

తే॥ చీఁకటులగొంగ మొదలుగోఁ-జెలఁగు శీల, వంశమున నొక్క-భరతుఁడు-ద్భవమునొంది
పూర్వగారవ మెల్లను - పోలియఁ జేసి, తార్చెనొక నింద నాచంద్ర - తారకముగ

ఆ॥ తండ్రి దివిని చేర - దనయుండు వనిఁజొర, గనులు లేని పగిదిఁ-గాంచి నాడు
ఘోర దుఃఖ జలధిఁ-గూలి తీరముగాన, కంటె మునిఁగి మునిఁగి-యడలె ననుఁడు.

తే॥ కులము నోర్పు నతీత్వంబు - కుదురుకొన్న, కరుణరూపిణి కౌసల్య - భరతుఁ గాంచి
రాజ్యముం గోరఁడితఁడు ని-ర్మలుఁడటంచు, నిశ్చయించి యిట్లనియెను.నెగులుతోడ

తే॥ కలుష మింతయు లేని ని-ష్కపటి వీవు, కైక వంచన మెఱుఁగవు - గాద! యన్న
గట్టువడిన సింగము పోలె - గర్జజేసి, భరతుఁడిట్లను ధర్మదే-వతయు నులుక.

భరతుఁడు శపథములు సేయుట.

సీ॥ ధర్మంబు చెడఁ బ్రభయ - త్నము సేయు వాఁడును, కరుణసుంతయులేని - కటికివాఁడు
పరుల వాకిటనిల్చి ♦ సరితపించెడు వాఁడు, పేదలపైఁ నఁ గో ♦ పించు వాఁడు
ప్రాణిహింస యొనర్చి ♦ బ్రబుకు దుష్టాత్ముండు, చామలఁ గ త్తితో ♦ జంపువాఁడు
సన్యాసులకుఁ గీడు ♦ సాధించు వాఁడును, బవరాని వెన్నిచ్చి ♦ పాఱువాఁడు

తే॥ యాచసాధనమును గొన ♦ నడరువాఁడు, హరిని పరమాత్మ కాఁడను ♦ నవగుణుండు
పోవు గతులకు నేనును ♦ పోవువాఁడ, రామునకు నెగ్గుదలఁచు దు ♦ ర్మతిన యేని. ౪౩౦

సీ॥ తల్లి యూఁకలిగొని ♦ తపియింపఁ దన పాడు, కడుపు నించుకొనెడు ♦ కావరుండు
తన నాయకుఁడు రణ ♦ స్థలినుండఁ జేవీడి, వెనుకకుఁ బాఱిన ♦ పిఱికిపంద
చరణంబులంబడి ♦ శరణు వేఁడినవాని, శత్రుల కొప్పించు ♦ స్వార్థపరుఁడు
యతి నిందకుఁడు ని ♦ యతి దూషకుండును, తఱుచుగా ధర్మంబు ♦ మఱుచువాఁడు

తే॥ సభనకూటసాక్ష్యమువల్కు–♦సాహసికుఁడు,నొచ్చువానినిమఱియును♦నొంచువాఁడు
పోవు దుర్గతులకు నేను ♦ పోవువాఁడ, రామునకు నెగ్గుఁదలచు దు♦ర్మతిన యేని. ౪౩౧

తే॥ కలన భీతిల్లి ప్రమాది - నిలుచువాఁడు, కొన్న శరణాంకమును లాగు - కొనెడువాఁడు
పోవు నరకంబులకు నేను-పోవువాఁడ, రామునకు నెగ్గు దలఁచు దు - ర్మతి నయేని.

సీ॥ అనఘుల యిండ్లకు ♦ నగ్గియిడెడు వాఁడు, నిసుఁగుల వధియించు ♦ నీచగుణుఁడు
ప్రాప్తివాకుండయి ♦ పక్షపాతము పూను చెనఁటి, వేలుపు నింద ♦ నేయువాఁడు
క్రేపు కృశింపంగ ♦ క్షీరంబు గొనువాఁడు, నిల్లడ గొని హరి ♦ యించువాఁడు
తోడని వచ్చు పొ ♦ ల్తుకను దొంగలు బాధ, వెట్టఁ గాపాడక ♦ వీడువాఁడు

తే॥ తోడివారలాఁకొనఁదినఁ♦దొడఁగువాఁడు,కృతముమఱచినిందించుదు♦ర్మతిపరుండు
పొందు పాపంబులేనును ♦ పొందువాఁడ,రాఘవున కెగ్గుదలచు దు ♦ ర్మతినయేని.౪౩౩

సీ॥ ధర్మమార్గము తప్పి ♦ ధనహరణగుణుఁడు, నమ్మించి చెఱచు దు ♦ ర్జన పరుండు
తనకుల ధర్మంబు ♦ దప్పియేగెడు వాఁడు, చెల్లుననుచుఁ బీడ♦ సేయువాఁడు
శరణు చొచ్చిన తన ♦ జనమును బాధించి, పాతిపోవఁగఁ జేయు ♦ పాలసుండు
కన్యకం జెఱచిన ♦ కడు కావరుండును, గురుపత్ని మోహించు ♦ క్రూరకర్మి

తే॥ లగుమనని రణమాలను ♦ తాల్చి శక్తి, కొలఁది పోరక పాఱు భూ♦తలవిభుండు
పోవుదుర్గతులకు నేను♦పోవువాఁడ,రామునకు నెగ్గుదలఁచు దు♦ర్మతినయేని. ౪౩౪

సీ॥ మంచి వంటక మొంటి - మై గుక్క–వలెఁ దన, కడుపుచూచు కొనంగ♦గతుకువాఁడు
క్లీబుఁడా!యన సిగ్గు - కరలించి తనకృత్య, మును తొల్లిటి యట్ల - నలపువాఁడు

పెద్దల పలుకులఁ - బెడ చెవినిడువాడు, పరుల దోషమె వెలి - పఱుచువాఁడు
నిర్దోషవంశంబు - దుర్దోషయుతమంచు, వ్యర్థకల్పన సేయ - నడరు వాఁడు

తే॥ కఱవుసర్ - బీదలన్నంబు - చెఱుచువాఁడు, జనుల నోరూర భక్ష్యముల్ - దినెడువాఁడు
పొందు దుర్గతు లేనును-పొందువాఁడ, రామునకు నెగ్గుదలచు దు-ర్మతినయోని. ౮౩౫

తే॥ అస్త్రశస్త్ర కార్యంబుల - వ్యర్థపఱచి, ఋణ వినశ్య శరీర ర - క్షణము గోరి
దయ దలఁచి యరులిచ్చు తూ-ర్పుంపుఁదిండి,తినెడు వాఁడొందు గతినాకు-నొనరుగాత

తే॥ తుయ్యనని పల్కి-తపియింపఁ -జేయకుండ, నున్నదని యిత్తునని చెప్పి - యురక యొకని
పలుమఱుల్ ద్రిప్పి యలయించు-పాపిగతికిఁ, బోవు వాఁడ రామునకెగ్గు-పూనియున్న.

తే॥ పగఱ గెలుచు ఖడ్గము కీలఁ - బట్టివెల్లి, నిత్య రోగాస్పదంబయి - నీచులూరు
నోడలిపై నాస సుదతులు -తోడరి నవ్వఁ, బగఱ కడఁగు దుర్గతులు నా - కగునుగాక

తే॥ ఘనములును గుళ్లు వరిమళ్లు - పఱువియుండు, తన విలాతిని పరరాజు- లనుభవింప
సంకెలల పాదముల తోడ - శత్రునెదుట, నిలుచు హీనగతులు నాకుఁ-గలుగుఁగాక

తే॥ ఆపిశాచ కార్యంబులే - నరసియున్నఁ, గుక్క-నై రోఁత కూడాని - కుష్ఠువొంది
చదిసి చత్తునుగాక న - ర్జనుల కడరు,గూర్చువాని గతులు నాకుఁ-గొఱలుగాక. ౮౪౦

చ॥ ఇటు లకలంక మానస మ - హీన గతిం దెలిపించు వాక్యముల్
పటుతర రీతిఁ బల్క- దన - పట్టి సుఖంబుల నీఁగి యేగి పి
మ్మటఁ జనుదేరఁ గాంచు గతి - మానిని తృప్తి వహించి యాతనిఁ
దటుకునఁ గౌఁగిలించెఁ బరి - తాపము గూర్చితి నంచుఁ బల్కుచున్

తే॥ పరమ పూత చేతస్కుఁడౌ - భరతుఁ జెయిది, కైకకార్యంబు కౌసల్య-గనినయంత
ఘన యుగంబున దుగ్ధంబు-జాలువాఱి, శోక మోర్వక మోమూఁద-ప్రుక్కి-యేడ్చె

తే॥ తలఁపఁ దలఁప మనసుక్రుంగి- తలరి కరఁగి, పనవు నాయమ యుత్తమ-పార్థివేంద్ర
మీతులంబున నినువంటి , మేటిగుణులు, పుట్టలేదని దీవించి - యొట్ట తడవె. ౮౪౩

తే॥ చిన్నతమ్ముఁడు మతిమతి - చిటిమి లేచు, శోకమున విక్లబుండయి-సురిఁగి తల్లి
చరణముల వ్రాలఁ గౌసల్య-సరగనెత్తి, వత్సలత మీఱ నూరార్చి-వానికుందు

కం॥ అత్తతి వసిష్ఠుఁడచటికిఁ, జొత్తేరఁగఁ గాంచి తండ్రిఁ - జూపంగదె యో
సత్తమ! యని పదములఁ బడఁ, జిత్తము తలరంగ భరతుఁ-జేర్చె నురమునన్. ౮౪౫

దశరథునకు శత్రుఘ్నుండు దహన సంస్కారాదులు సేయుట.

కం॥ నాథుని! మీనాయన చని, యీయెడ కీరేడుదినము - లేగెను పుత్త్రిల్
చేయంగఁ దగిన విధులం, జేయుదు గాకనుఁడు పల్లి - చేయుమ యనియెన్. ౮౪౬

ఉ॥ అనతి యిచ్చు తల్లిచర - ణాబ్జములక్ శిరమందు చేర్చి య
మ్మానిని కులేంద్రు వెంటఁ జని - మానుగ ధర్మముఁగావ వేమముల్
దానముసేయు ధీర విను - తంబు సనాతన ధర్మమూ ర్తి నా
జానగు తండ్రి దేహమును ♦ జాలి దగుల్వడఁ గాంచె నొక్క-చోన్. 282

క॥ కని ధరఁబడి పొరలుచు రో, దన మొనరించి యంతఁ జిన్ని ♦ దపుఁ జాయను పొం
దిన మేనిని కన్నీట్, మును ము న్నాడించి పూత ♦ముగఁ గావించెన్. 283

క॥ వేద విదులు పెను చింతను, భూదారు కళేబరంబు ♦ పొలుపగు రవముల్
మేదురముగ మ్రోఁగఁగఁగొని, యాదట బంగరు విమాన ♦ మందుంచి రొగిన్.

క॥ భూరమణ సమూహంబొక, తీరమువలెఁ దోఁచి కుమిలి ♦ తెరలుచు నుండన్
బారులు జలనిధి ఘోషము, తీరున రోదించిచుట్టు ♦ తీరిరి గుములై. 284

క॥ సారథులు హితులు మంత్రులు, వీరులు సేనాధి పతులు ♦ విరివిగఁ గనులన్
నీరము గార్ప విమానము, వారణ పృష్ఠమున నుంచి ♦ పదిలించి రొగిన్. 285

క॥ భేరీకాహళ మురజా, ద్యారవములు జాలి వుట్ట ♦ నడరుట చూడన్
బౌరాంగనాళి కన్నుల, వారక మోఁది కొని యేడ్చు ♦ వైనము తోఁచెన్. 286

క॥ హరులు కరులు తేరులు భూ, సురులు నృపులు నడవ రాజ ♦ సుదతులు వెనుకా
నర విభుని ప్రేతముం గొని, సరయూ తీరంబు చేరె ♦ జన సంచయముల్. 287

క॥ చేరి మహీసురులు తెలిపిన, తీరునఁ గార్యంబు లెల్లఁ ♦ దీర్చి భరతా!
రారమ్ము జనకునకు సం,స్కారము లొనరింపు మనుడు- సంయమి యనియెన్.288

క॥ నీతండ్రి కైకవలనన్, చేతము రోయంగఁ గలఁకఁ ♦ జెంది ప్రతిన్నమై
నీతోడి వావి త్రెంచెను, ప్రేతక్రియఁదీర్పఁ దగవు ♦ వీడుము వత్సా!. 289

ఉ॥ నీవలనన్ఁగులానుగుణ - నీతి విపర్యయ మండె నన్న యా
భావము తెల్పునట్టి వహి - వావిని త్రెంచెన యన్న తోడనే
తా వికలత్వ మొంది ధరఁ - దా త్రెను; రాజటు వల్కె-నప్పు డీ
పావన చిత్తము దెలిసి - పాల్పడునే యిపు డట్టి భీనకున్? 290

చ॥ మునియటు పల్కు- మాటవిని - మూర్ఛిలి కొండొక తేఱి మేలు మే
లని కడు నూర్చి వెక్కి- మది - నాఁపఁగఁబూనిన నాఁగకుండఁ బొం
గిన పెను వంతచేఁ గుమిలి - కీడ్పడి గద్గదిక స్వరంబుతోఁ
బనవుచు నెల్ల వారు వినఁ - బల్కె-ను రాలు కరంగు జాలితోన్. 291

చ॥ తుదకిటఁ ప్రేత కృత్యములఁ - దూలొన నర్హుఁడఁగాని నీచుఁడన్
బదపడి రాజనై ధరణి - పాలన కర్హుఁడ నైతిఁ జెల్లరే!

పొదలిన సూర్యవంశ్యులగు - పూర్వులలో నొకరుండు నావలెఁ
గొదరిన యిట్టి కీర్తిఁ గయి - కొన్న మహాత్ముఁడు కానవచ్చునే? ౮౫౮

ఆ॥ సారిది వచ్చు మా వ ♦ సుంధరాధ్యులు తమ, విమల ధర్మమునఁ ♦ వేల్పులై రి
ఎన్న నేను పుట్టి ♦ పిన్న నాఁడే నడ, వీన్గు నై తిఁ దనువ్రఁ ♦ బెంచి చెడితి. ౮౫౯

ఆ॥ కాంచి పెంచు తల్లి ♦ గాదిలిఁగూర్చిన, మేలు బళిరె! యెట్టి ♦ మేల్మి గలది?
డిందు లేక గాచు ♦ కొంకాయ గెల గూబ, ద్రొక్కు- కాయ రీతిఁ ♦ దోఁచినాఁడ.

తే॥ పలు విధంబుల నీరీతిఁ ♦ బలుకు చడలు, భరతు నూఱడఁ బల్కి- తి ♦ ద్వంశ గురుఁడు
తదను జన్మని గొని చేయఁ ♦దగిన కృత్య, ములను క్రమముగా జరపించి♦పూ ర్తిచేసె

చ॥ చలనము నొందు పూ లతల ♦ చందము నొందిన రాణులెల్ల భూ
షలును తదంగముల్ మెఱయ ♦ శై లమయూర చయంబు పత్త్రిముల్
వెలయ నికుంజముల్ తుఱఁగ ♦ లించు ననంబునఁ జొచ్చు కైవడిఁ
జ్వలనము నందు చొచ్చిరి వె ♦ సఁ మనముల్ పరితృ ప్తిఁ జెందఁగఁ

ఉ॥ తమ్ముల వై ఖరిఁ శశి వి♦ధమ్మున రాణుల మోము లంద చం
దమ్ములు దోప వహ్నియు ము♦దమ్మునఁ జందన శీలిగాఁగ డెం
దమ్ములఁ దృప్తిమోఁ బతి ప ♦ దమ్ములతోడ గమించుస్త్రీలు చే
తమ్ములు చల్లఁగాఁ గొను ప ♦ దమ్మును పొందిరి కాంక్ష తీరఁగఁ. ౮౬3

తే॥ వారలకుఁ జేయఁదగు క్రియల్. వరుసఁ జేసి, యరుగుఁ డెంచెను శత్రుఘ్నుఁ-డన్నకడకు
నాఱుమూఱును నాకుఱా -యూద కావ, భరతుఁడింటికి నేఁగెఁ బె-స్వనట మునిఁగి.

తే॥ భరత శత్రుఘ్ను లంతటఁ-బది దిసములు, యుగములం ద్రోచిసట్లుల-నొగిలి త్రోచి
పై తృకంబుల విధ్యుక్త - భంగిఁ గొఱత, వడక పూర్తి గావించిరి - కడఁక చెడక

చ॥ నియమిత పై తృకం బెదుట - నిల్చి యొనర్చు వసిష్ఠ మౌని య
వ్యయ గుణశాలులైన ముని - వర్గముతో భరతుం గనం జనెఁ
నయ విదులైన మంత్రులును - నాథుఁడు లేని విలాతి దుఃఖ సం.
ప్రయములఁ బొందు సంచతని - గాసఁగ వచ్చిరి వృద్ధపాళితోఁ. ౮౬౬

౧౦ ప్రయాణ పటలము (౫౯)

కం॥ కరుణాసుస్థిర చిత్తులు, వరమంత్రులు మౌని జన వి ♦ భ్భావసుఁడు సభఁ
బరఁగునని సంతసంబునఁ, బుర వృద్ధులతోడ వచ్చి ♦ మ్రొక్కి-రతనికిఁ. ౮౬౭

కం॥ సిద్ధులగు మునుల తోడఁ బ్ర, సిద్ధులు సండితులు నృపులు ♦ సేనాపతులుఁ
వృద్ధులు కవులును గాయకు, లిద్ధగుణుని భరతు బలసి ♦ యేర్పడ నుండన్. ౮౬౮

క॥ మతిమంతుండగు సుమంత్రుండు, తతమతి భరతుసకుఁ దనదు ♦ తలఁపు విశదవా
చితమగు ముఖ చిహ్నంబులఁ, బ్రతిభా శాలియగు గురుని ♦ వదనముఁ గాంచెన్.

తే॥ మంత్రి సంజ్ఞలను వసిష్ఠ ♦ మూని నోటఁ, గాక సంజ్ఞలతో బాగు ♦ గా నెటింగి
ధరణిఁ బాలింపు మిరిసీకు ♦ ధర్మమనుచుఁ, దెలియు నట్లుగ నిట్లని ♦ పలుకఁ దొడఁగె

చ॥ అరయుము నావచస్సు సుగు ♦ ణాకర! విప్రులు నృస్థులుఁ ముసుల్
సరపతు లాదిగాఁగల జ ♦ నంబులు సీకడ కేగుదెంచుటల్
తిరముగ నీతియుఁ దగవు ♦ త్రెవ్వక నెక్కొనఁ జేయుకోసమే
వినిగఁ జెప్పనేల? యిది ♦ విశ్రుత పద్ధతి నీవెఱుంగవే?. ౮౭

చ॥ ధరణిని ధర్మమున్నెఱయఁ ♦ దాల్చుట క్షత్రియధర్మమంచు నీ
వరయవె నీమనంబున? న ♦మంజస రీతిగ నిజగంబునం
బరమున సౌఖ్యమిచ్చు నిది ♦ పావన మానసులై స వారలే
జరపఁగఁ దగ్గ కార్యమగు ♦ సజ్జన సన్నుత సద్గుణాన్వితా!

తే॥ అరసి చూడంగ రాజు లే♦నట్టి భూమి, నలినమిత్రుండు లేని ది♦నంబు సరణి
కలువ చెలలేని రాతిరి ♦ కరణి జీవుఁ, డెడలు నొడలి వఱువునగు♦నృపకుమార!. ౮౩

తే॥ నాకలోకంబుఁను దైత్య♦లోక మందు, నీకను గల లోకములయందు ♦ నెన్నఁడేని
జీవులను గావ నొకఁ డేఁడు ♦ చెలఁగఁడనుచు, విసఁగరాదింతఁదాఁకను ♦విమలచరిత!

చ॥ క్రమముగ నిశ్చయించి మఱి ♦ కాంచిన బ్రహ్మ సృజించినట్టి స్వ
ర్గమునను భూమియందుఁ జి ♦ ను స్థితిఁ బొందిన జీవరాశియుఁ
సమసెడు ప్రాణికోటి యగు ♦ సర్వచరాచరముల్ విభుండు లే
కమరిక నుంట యే జనులు ♦ నారయ రప్పుడు నిప్పు డెప్పుడున్. ౮౪

మ॥ హరినాభికమలోద్భవుండయిన బ్ర ♦ హ్మంబొట్టి పుణ్యాత్ములె
ల్లరు కీ రించు యశంబుగాంచి సుజనో ♦ ల్లాసంబుగా నీ ధరా
తరుణిం జేకొని కాచిరింతి దనుకిన్ ♦ ధన్యాత్మ! యీ నాఁడు కా
పరులన్నిఁగి పయోధిలోఁ బగులు నా ♦ నంబోలి యల్లాడెడిన్. ౮౫

మ॥ తనయా! తండ్రి గతించె నన్నయును కాం ♦ తారంబులం జేరె నీ
జనయిత్రీ వర సంగృహీత ధరణీ ♦ సామ్రాజ్య మిద్దాని నీ
వనుకంపన్ గుణసంపదన్ మనుపుమా ♦ యతీణ రక్షామతిన్
జనముల్ మంత్రులు మేము గోరిన యభీ ♦ ష్టం బిద్దియే నావుడున్

తే॥ కనులనిండ బాష్పముల్లు ♦ గ్రమ్మ్యనతఁడు, గరళముం దినుమంచు ని ♦క్కచ్చిపఱుప
వడఁకు వాని కంఠమును గొప్ప ♦యడలుపూని, గడగడ వడంకి పుడమిని♦ పడియె నురిఁగి

ఆ॥ వడఁకి వడఁకి నాల్క-♦తడఁబడ నయసముల్, ముడుఁగ నాఁడువారి ♦ మొగిని వగచి
ప్రాణములును వాడఁ ♦ బదపడి తెలివొంది, తన తలంపు దెలియ♦ననియె నిట్లు. ౨౭

ఆ॥ మూఁడు లోకములకు ♦ మూల కారణమగు, జ్యేష్ఠుఁడుండ నేను ♦ శీర్ష కంబు
తొడువుటరయ గురులు ♦ నొడువు ధర్మంబయ్యెఁ, దల్లి కార్యమందు♦తప్పుగలదె?

ఆ॥ దుష్టురాలుకైక ♦ దొనఁగు సమగ్గించి, యు త్తములగు మీరె ♦ యొదవి పలుక
నడుమరెండు యుగము ♦ లెడలఁ బదనువచ్చు, కలియె డా సెననుచుఁ♦దలఁతునిపుడు

ఆ॥ రాజసభను నిలుచు ♦ రాజిత గుణులార!, నలువ మొదలు నేటి ♦ నరుల వఱకు
నన్నయుండఁ దమ్ముఁ ♦ డవని న్యాయంబున, నేలినాతఁ డుండె ♦నేని చెపుఁడ. ౨౮-౨

ఉ॥ నీతి తొలంగకుండు పెను ♦ నేమ మిదేయని మూఁదలించినఁ
భూతలముఁ భరించుటకుఁ ♦ బూని యొడంబడు వాఁడనే? మహీ
నేతగ రామునే యిటకు ♦ నేఁ దొడి తెచ్చెద మత్కులక్రమా
నీత కిరీట మాతనికి ♦ నొక్కొన నిచ్చెదఁ జూడుఁ డిందఱున్. ౨౮-౩

శా॥ నాచే నయ్యది కాదయేని వని న ♦ స్నం గూడి పద్నాలు గేం
డ్లా చందంబున నారలుఁ జడలు నొ ♦ య్యం దాల్చి తృప్తిం దపఃశ్రీ చెన్నారఁ జరింతు సడ్డులు మఱే ♦ రీతిం బ్రశంసించినఁ
మీ చెంతం ద్యజియింతు జీవములఁ జూం ♦ డీ యంచు వాక్రువ్వఁగఁ. ౨౮-౪

చ॥ భరతుని పల్కులఁ బినస ♦ భాసదులెల్ల సెబాసు! మేదినీ
వరుఁ డట మున్నె రాముసకుఁ ♦ బట్టముఁ గట్టఁగ సమ్మతించెఁ దం
డిరి సుభూమిఁ జేర వగ ♦ డింది ధరారమఁ ద్రోచివైచి తు
ర్వర నిను వోలె మీకుల యు ♦ వ ప్రవరుండొకరుండు గల్లెనే?. ౨౮-౫

తే॥ పుడమిఁ బాలించి ధర్మంబుఁ♦ బ్రోచి జన్న, ములను కావించి పెంచుఁగ♦వలయునేమి?
ఈచతుర్దశ భువనంబుఁ♦లెడలి చనిన, నీదుకీర్తి సుస్థిరమయి ♦ నెగడుఁ గాక. ౨౮-౬

తే॥ అనుడు భరతుండు తనతమ్ము♦నపుడపిలిచి, రాజపదయోగ్యుఁడైన శ్రీ♦రాముఁదోడి
తేర నరిగెద మని చాటి ♦ భేరి మ్రోఁగఁ, జేసి సైన్యంబు పయనింపఁ♦జెప్పు మనియె.

క॥ శ్రీకరుఁడు భరతునాజ్ఞ గు, ణాకర శత్రుఘ్నుఁ డంత♦ నరయ ంజేయఁ
శోకమునఁ బడిన ప్రజకా- వా కమృతముఁ బోల లేచెఁ ♦ బటు ఘోషంబుల్ ౨౮-౭

ఉ॥ ఇంద్రియ నిగ్రహత్కులు ము ♦ నీశ్వరు లాదిగ భూమిఁ గల్గు రా
జేంద్రులు వీరులుఁ జనులు ♦ నెల్లరు రాముఁడు రాజటంచు ని
స్తంద్ర విఘోషణంబు విని ♦ తద్దయు నార్చిరి మోద సంభృతిఁ
సాంద్ర నినాద మద్ది శ్రవ ♦ ణంబుల జుట్టు సురామృతం బొగో! ౨౮-౮

మ॥ భరతుం డన్నను కేతనాంచల పటు ♦ ప్రాంచన్మహాభోగ సుం
దరమూ నీ పుటభేదనంబునకు మో ♦ దంబొరఁ దోడ్తోరఁగాఁ
దురగ స్యందన దంతి వీర భట సం ♦ దోహంబు వే లెమ్మనన్
బుర పాథోనిధి కట్టి చాటు చెనసెం ♦బూర్ణేందు జన్మంబు నాఁ ౮౯

ఉ॥ ఎన్న యుగాంత కాలమున ♦ నేడ్తెఱ లేచు పయోధి స ప్తకం
బన్న యటుల్ చమూ సమితి ♦ యానము సేయుచునుండఁ గాంచుడున్
మున్నుగఁ గైక యూన చెడి ♦ మూలము ముట్టఁగఁ బెల్లగిల్లె; నా
మన్ననిఁ యుంచు పౌరులకు ♦ మక్కువ పొంగఁ దొలంగె సంగదల్. ౮౯

తే॥ కరులు తేరులు తురగములు - ధరణిఁ గప్పె, ఘన పతాకలు గగనంబుఁ - గప్పివై చె
వాహినీ పాద ఘట్టనన్ - వడిగలేచు, రజము సరసిజాసనుని నే - త్రములఁగప్పె

తే॥ రుద్రుఁడీలోకములనెల్ల - రుత్త చేయు, దినమునం దోచుధ్వనికంటెఁ-దివిరె మ్రోత
రాముఁగాంచు నుత్సాహంబు- ప్రబలమైన, యాసకంటెను సైన్యమ - త్యధికమయ్యె

తే॥ రాజ్యమును వీడినల్లు పు - రంబు వీడి, వృక్ష సంకీర్ణమగు మహా - విపినమునకు
చామయనుమించుతోఁ జను-రామమేఘు,మిదియ యనఁ గరేణువ్రజలతో-నేగెఁగరులు

మ॥ అరవిందంబుల యందమును దెగడు న - మ్యక్ష్వేదలై నట్టి సుం
దరులల్ మోచు కరేణు సంఘములు వే - దండంబులఁ వీడి యా
తరుణీ యాన విలాస సంపదలకుం - దథ్యంబుగా నోడి ముం
దరి పండెంబునకై నహించు కరణిన్ - దైవాజ్ఞ నప్పట్టునన్. ౮౯౫

తే॥ వేదనం గూర్చు భాస్కరు - వేడినార్పు, జలద శీకరంబుల వడిఁ - జల్లుచుఁ జను
తఱుచు ధ్వజ పటావళులు కో- దండ పాణిఁ, గనక చింతించు కాంతల-గతిఁ జలించె

ఉ॥ ఉన్నత మూర్తి యైన రవి - యొక్కటఁ బెక్కగు రూపు లొందిపై
దిన్నగఁ బూర్ణచంద్రు లరు -దేరఁగఁ గంధర సంఘ మర్వుపై
బ్రన్నసఁ బర్వి యొక్కమొగి ♦ బంధుర రీతిఁ జరించె నన్ను యూ
చెన్నున వెల్లినారు సృప ♦ శేఖరు లెల్ల మదేభపాళిపై ౮౯౭

మ॥ ఒక పాథోనిధి తేర్లపై మెడలె వేఱొ ♦ క్కం డిభశ్రేణిపై
నొక నీలాంబుధి వాజి సంచయముపై ♦ నొక్కబ్ధి యిద్ధాత్రిపై
నకలంక స్థితిఁ బోవఁ గాహళ మృదం ♦ గాది ప్రణాదంబు మూ
ర్ఖ కదంబంబునఁ బండితాళి కరణిన్ ♦ రాణించె మానంబునన్. ౮౯౮

చ॥ సురుచిర లజ్జయున్ గుణము ♦ సామ్యగ సామ్యలు దాల్చు పొందికై వే
సరి ధరియింపమిన్ సహజ ♦ చారుత వేలుపులున్ మరుల్గొనన్,

బెరసిన మందయాన లట ♦ వింగొను రాముని చూడఁ బోవు సం
బరమున నేగినారు కుసు ♦ మంబులు రాలిన వల్లులో యనఁ ౮౯౯

మ॥ చతురంభోధి పరీత భూతల మహా ♦ చక్రంబుఁ బాలించు భూ
పతి వంశాను గతాతపత్త్రిము పదుల్ ♦ భాసిల్లమిం జేసి యా
పృతనా వారమునందు పిన్నగొడుగుల్ ♦ వే పర్వ నక్షత్ర సం
తతు లొప్పార విభుండు లేని నిసి నాఁ♦ దాల్చెం బ్రభాహీనతఁ ౯౦౦

చు॥ చను నడచేత దిక్కులును ♦ చాలిన విస్మృతి లేనివంచుఁ దె
ల్పిన గురు సేననే యచల ♦ లీల వహించిన దన్నచోఁ జతు
ర్వనిధి వేష్టితం బగుచు - వర్తిలు ధారణి నొక్క- చానయం
చు నబల యంచుఁ బల్కు- మను-జుల్ నిజమారయ సత్యవంతులే? ౯౦౧

తే॥ గంద మగురువు కుంకుమ - కలపములును, తారహారముల్లేక లేఁ - తయును వలుద
యైన కుచములు వేఱు భూ-షాలిలేమి, సప్పు డెలనీరుకాయల-యందమొందె.౯౦౨

తే॥ తరుణి కుచలేపమైన చం - దనము చేత, నిరుల సరులచే మఱుఁగయి♦పరఁగకుంట
గుములు పొదలును లేసట్టి ♦ కొండలనలె, వీరుల బలిష్ఠ భుజములు- వెలసె నచట

ఉ॥ తావి పొగల్ గుబుల్కొ-నని ♦ తంబము నొంచెడు వేణులారు నే
ణ విమలాక్షు లయ్యెడ నిఁ ♦ బింప కలంక్రియలెల్ల మానఁగా
మేనిన యంజసం బధిగ ♦ మింపని కన్నులు, గెల్చి యావలఁ
బోవిడఁ జాలుల గడుగఁ ♦ బూల్చు కుశారముఁ బోలి రాజిలెఁ. ౯౦౮

తే॥ రణిత కింకిణీ విరహిత ♦ రథములట్లు, సఖుల సిఱుదుల మేఖలా ♦ స్వనము లేదు
మధుప రుతిలేని వికచ ప ♦ ద్మములరీతి, చిప్పరు టడుపుల నందెల ♦ రవము లేదు.

తే॥ తాల్పుదగిన హారాదులఁ♦ దాల్పకుంటఁ, దలరు నడుము లూపిరి నిడఁ♦దరుణమబ్బె
కైక పాడు వరంబు లీ ♦ కలున కంట్ల, నడుములకు మాత్రమే మేలు ♦ తోడరఁబోలు

తే॥ రాఘవుఁడు వీడి చనుటచే ♦ రమణచెడిన,సిరియుఁ దప మొనర్పఁగ దవ్వు♦చెందెననఁగ
మరుఁడు మస్తర దుఃఖాబ్ధి ♦మఱిఁగె ననఁగ, లెక్క- లేని సేన హారంగు♦దక్కి-యుండె

కం॥ దివి భువి దిశలను ముంపఁగ, దవిలి యుబుకు నుదధి యుపమ ♦ దగునన నెల్లాఁ?
దివిరి నడచు చమువు స్వయం, భువు కనులను మనసు మించి ♦ పొలిచెఁ దారిన్.

కం॥ కడలి జలముద్రావుటచేఁ, బుడమి తిరముగాఁగ నిలుపఁ ♦ బూనుటచే ౫
ట్టడఁచుటచే సైన్యము ద్రా, విడ భాసా నష్టఁబోలి ♦ విలసిల్లెఁ గడున్.

తే॥ నెఱలు నాబాల గోపాల-నుడరు జనము, సిరియు వీడుటచే సొంపు-చెడి యయోధ్య
అల యగస్త్యుఁడు జలమెల్ల - నాని విడువ, సురిఁగి చేప్పడి యుండిన - శరధిఁ బోలె

క॥ వనముల సుక్షేత్రంబులఁ, బెను ప్రాఁకుల నదుల గిరులఁ ♦ బృథివిం గనుచుఁ
జను నేసఁ త్రోవ నెఱి సే, యని సాకేతంబు వీథి ♦ యనఁ దగి యుండెన్.

క॥ ఘన గజముల మదజల వా, సనఁ దక్కఁగ నిరులో నరులో - చందనమో మేల్
ఫునుఁగో కస్తురియో కూ, ర్చిన కలపమొ తావి విరియఁ - జెందదు సేనన్.

క॥ మనుజులు కలమెక్కి చనెడి, వనినిధికంకెను విశాల - వాహిని యందా
వనితల మధ్యము దక్కఁ, ఘన తాటంకాది కాంతి - గప్పదు కనులన్.

తే॥ మురజ కాహళాదికములు♦ప్రమోఁగకునికి,సరుగుచున్న చమూసమూ♦హమ్ముచూడఁ
బృథుల కుడ్యంబుపైఁ గ ♦ త్రింపఁ బడిన, ప్రభు బలంబును బోలి యు♦ప్పట్లనుండె.

చ॥ అడవుల రామచంద్రుఁడు దు - రంత మనఃక్లమ మొందె నంచుఁ బూల్
ముడువ కలంకృతుల్గొనని - ముగ్ధల కన్నులనుండి వాఁడిమిఁ
విడిచిన యమ్ములా యువక - విస్తృత వక్షములందు గాఁడి నె
వ్వఁడి నుసుతాన లేదు మఱ - వజ్ర తనుత్రము లయ్యె వారికిన్.

చ॥ మదనుని పంచ బాణముల - మానక మున్ను తపించు డెందముల్
సుదతుల చన్ను దోయి పయి - నూటిగ వ్రాలి రమింప వయ్యెడన్
హృదయముల్లందు కైక యెడ - హెచ్చిరి కోప దవాగ్ని మండఁగా
మదమఱి యవ్వి మాఁడునని - మానెను కావలయున్ నిజంబుగన్.

తే॥ ఇట్లు పెను నేప నడవఁగా - నిద్ధ గుణుఁడు, భరతుఁడును నారలు ధరించి-ప్రక్క-వచ్చు
తమ్ము తోడ శతాంగంబుఁ - దఱిసియెక్కి-, పొడవు కొన్న నెవ్వగ తోడఁ-బోవుచుండె

తే॥ తల్లులును తపోధనులును -తండ్రిఁబోలు,మంత్రులునుబందుగులును సా-మంతవరులు
బ్రాహ్మణులు తోడరిక గాఁగ - బలసి రాఁగ, నగరి పెద్ద వాకిలి దాటి-నడచెనతఁడు

తే॥ మంథరయనుమృత్యువుజనుల్ -మలయుచుండఁ,ద్రోసికొనిపోవుచుంటన♦త్రుఘ్నుఁడు
మండి పరుగిడి గర్జించి - మగువఁబట్టి,తొక్కి-నింగికెగురవేయఁ♦దొడఁగునంత [గని

చ॥ భరతుఁడు చేయి వట్టికొని - పావన! పూర్వ నృపాల పద్ధతుల్
వఱదను గల్పి యిట్టి చెడు - పాప మొనర్చిన కైక దేహమున్
నఱకియె యుందుఁ గిన్క-యఱు - నజ్జుగ నజ్జుగఁ గాని, రాముఁడీ
కఱకుఁదనంబు సైఁపఁడని - కాక తలంతునె తల్లి యంచెదన్?

తే॥ కాన నీతిజ్ఞ! యంతము - లేని చింత, మనకు నెల్ల రకును కూర్చు - మంథర పయి
నలుక పూనంగఁ దగదన్న! - యన్న కినియ, ననుచునూరార్చితోడ్కొని-యరిగెనవల

క॥ జనములు సేనయుఁగ్రమముగఁ, జని చెంతనె చుట్టి నిలిచి - నంద్రము చంద
మ్మ్మననుండ, రాఘవుఁడు తొలి, దినమున దిగు వనము నంది - దిగియె నతండున్,

శా॥ ఆ రేయంతయు నిద్రలేక సయ నా - నంతాశ్రుపూరంబు నం
దారం దోఁగి వనంబులం దొరకు కా - ర్యల్ కూరలఁ మెక్కి యా
శ్రీరాముండు పరుండినట్టి పృథు లో - ర్వీ బర్ణ తల్పంబుపైఁ
జేరెం దమ్ముఁడు చెంతనుండి తెరలఁ - జింతాకుల స్వాంతుఁడై

తే॥ రాముఁడట నుండి నన్న మా-ర్గమున నడచె, నని శతాంగ తురంగ సా-రంగములను
వెంట రాఁబంచి భరతుండు-విసుఁగు లేక, కాలి నడకతోఁ జనియె నా- కారు టడవి.

౧౧. గుహ పటలము. (౭౩)

కం॥ కావేరీ తీరావని, కై వడిఁ గేదార ఫలము - ఘన కోసలమున్
వేవే కడచి చని చర, స్థావరములు నగవ గంగ - దరిఁ దారసిలెఁ.

తే॥ విరివిమై జలపూర్ణమై - నెలయునదిని, కరి మదాంబుపూరంబులు - గలియు కతన
నళులకుందక్కఁ ద్రావను - జలక మాడ, నొదవదయ్యె నత్తటిని గం - గోదకంబు

తే॥ తురగ ఖుర ఘట్ట నోద్ధూత - ధూళి పరగ, దివిజ శీర్షము లలముట- దెలియరాదు
కాని, జలమానుటేఁదుట - కడఁకఁబోరలు, మెచటఁ గాంచినఁ గానవై -యేపుమీఱె

కం॥ గంగా వాహిని యమృతపు, రంగుఁ దొలియట్లు తోయ - రాశిఁ గలియఁ జే
రం గాంచ దచట దగ యా, అంగం ద్రావినవి తత్త ♦ అంబున సేనల్.

కం॥ కానల కేగిన రాముని, గాన భరతు వెఁటఁ జనిన - క్రందగు జనముల్
సేనలు లెక్కించనచో, నానిక నార్బుదుల వేల ♦ యఱ్ఱెహిణులౌ.

కం॥ జనములు గంగాతీరము, ననువుగఁ జేరుటను కాంచి ♦ యంబుధి జలముం
గొను మొగులుఁ బోలు శ్రీరా, ముని మీఁదికి వచ్చెననుచు♦మొగిఁ గుహితుండై.

తే॥ కాలకల్పుండు ధీవర ♦ పాలకుండు, గుహుఁడు కనులెఱ్ఱఁజేసి భూ♦కుటి ముడించి
నాసికారంధ్రముల పొగల్♦ధూసరిల్ల, నట్టహాసమ్ముచేసి వి♦ల్లమ్ములు గొని.

సీ॥ కెరలిపాపులఁ జంప♦నేలఁ శూలము గొన్న, రుద్రమూర్తి యె పెక్కు-♦రూపులొందె
ననఁ బ్రాణి భీకర ♦ మైయొప్పు సై న్యంబు, గలవాఁడు బలువిల్లు♦గలుగు వాఁడు
సురియఁ జెరివి యా-డుగఱచుచుఁ బరుసుతోఁ,గ్రుద్ధనేత్రముల మిఁ-డ్డులుఱులు రాల
నలుకతోఁ గాంచి నేఁ♦డాలంబు గలిగెన, కాయని భుజముల♦గ్గలికఁ బొంగ

తే॥ మొగిసి యరుదెంచు నీ చమూ♦మూషికములఁ, గాలభుజగమనై యావి♦గాలిమింగి
కాడుగాఁ జేయు వాఁడ నీ♦కదనతలము, ననుచుఁ గటు వీర వాక్యంబు♦లాడికొనుచు

తే॥ పంచ నళముల కై వడిఁ ♦ బరఁగునేన, విలయ కాలాబ్ద నిర్ఘాత ♦ విధుల నార్చి
ప్రమ్మ జల్లదులు పొంగిన ♦ సరణిలేచి, తన్ను బలసి రా నది వల ♦ దరినిచేరి

క॥ సైన్యముఁగని భరతునితో, జన్యం బొనరించి నేనఁ ♦ జంపి శమన రా
జన్యపురి కంపి రాజ్యము, మాన్యత రాముసకు నొసగఁ ♦మది గుఱిగొంటిఁ.౯౩౪

క॥ విస్తారలును సమ్మతింపుఁడు, భేరులు మొరయింపుఁ డరులు ♦ వెడలక యుండఁ
దారులు రేవులు చెఱుపుఁడు, తీరపు నావలను నీట ♦ దింపకుఁ డెసఁగఁ. ౯౩౫

ఉ॥ ప్రాణహితుండు రాఘవుఁడు ♦ ప్రాయిఁడిగా భువినేల సీక ని
స్త్రాణునిగా నొనర్చి మహి ♦ సంపద వంచనఁ గొన్న భూపుఁ డ
క్షీణ బలంబుతో వనులఁ ♦ జేరిన యన్నను నొంప వచ్చె మ
ద్బాణ పరంపరఁ రిపుల ♦ భగ్నము చేసెదఁ జింతనూడ్చెదఁ. ౯౩౬

ఉ॥ పేరలఁ గూల్పనేని పృథి ♦ పే రలమే సను గేలి చేయ దే?
వీరలు గంగ దాటుదురే? ♦ భీతిఁ జలింతునె వీరి ధాటికిఁ?
గూరిమి తమ్ముఁడంచు నను ♦ గొప్పఁగఁ జూచిన రాఘవేంద్రుకై
పోరిని జీవము ల్విడువఁ ♦ బోలఁడె? యింతకు నేను చాలనే? ౯౩౭

ఉ! అగ్రజుఁడంచు సుంత హృద ♦ యంబున నెంచఁడు వేగివంటి న
త్యాగ్రహుఁడైన తమ్ముఁడొకఁ ♦ డంచు గలాఁడని లెక్క సేయఁ డ
వ్యగ్ర హితాత్ముఁడై గుహుఁడ ♦ వక్ర పరాక్రమశాలి మల్ల భూ
పాగ్ర సరుండు గల్గునని ♦ యైన మదిం దలపోయఁ డేలొకో? ౯౩౮

ఉ॥ దోసము పాముగా నడరు ♦ దూఱును మిత్రులు వీరు శత్రు లీ
వేసమువారలంచుఁ బృథి ♦ వీ పతులెందును చర్చ సేయరో?
చేసిననేమి? చేయమిని ♦ చేసెడిదేమి? గుహుండు జీవముల్
పాసిన పిమ్మటం గద నృ ♦ పాలుఁడు రాముని పైకిఁ బోవుటల్? ౯౩౯

ఉ॥ రాముఁడు నాడు పోవిడి య ♦ రణ్యములం దపియించుచుండ నీ
ప్రేమిడి రాజ్యమేలుటయె? ♦ ప్రాణము నాకు సుధాసనుంబొకో?
నేమహిఁ గీర్తి నిల్పి మర ♦ ణింపఁగ లేనె? యనుంగుతో వనీ
భూమికి నేగకుండుటయుఁ ♦ బోలెను నానెఱి నేఁడె తీర్చెదన్ ౯౪౦

మ॥ మదమాతంగ తురంగ సద్భట కదం ♦ బంబుల్ నదిం దాటుచోఁ
బిదపం జూతము మీఁది కార్య మిపుడే ♦ వే పోయి నౌకాతతిఁ
నదిలో నిల్పక తెండు పొండు సమరా ♦ సందంబు డెందంబులం
బొదలం జేయుఁడు మిత్రుకంఱె నసువుల్ ♦ మున్వీడఁగా నొప్పదే? ౯౪౧

మ॥ మన వీరావలి కొక్కనాఁటి యనికై ♦ మాఱాడ్డఁగా లేని యీ
మొన మీరేల సురాలి తాఁకినను నా ♦ పొల్వారు ♦ కైనున్న యీ

ఘన కోదండ ఘనాఘన ప్రసృత ని ♦ ప్రాక్కాంత ప్రభా పూర్ణమా
ర్గణ వర్షంబునఁ బ్రేత భూమిగ నొన ♦ ర్పం జాలనే వ్రేల్మిడిన్? ౯౮౨

మ॥ పరమో దారుఁడు రామ భూవిభునకుం ♦ బట్టాభిషేకార్హ వే
ళ రహిన్ వల్కలముల్ ధరింప నిడు కా ♦ లవ్యాళ సంకాశకున్
వర పుత్త్రుండగు వీని సైన్యముల మ ♦ ద్బాణ ప్రభూతంబులన్
మురియల్ నేయ శవంబులన్ జలనిధిన్ ♦ ముయ్యేఱు చొప్పింపదే? ౯౮౩

చ॥ రణమున వీరులం దునిమి ♦ రాముఁడు ప్రాకట ధర్మమూర్తి ధా
రణిఁ దగనేలనిచ్చి యమ ♦ రంబగు నీర్తి వహింపుఁ డీరు స
ద్గుణుఁయి రాజ్యముం దనకుఁ ♦ గొంకక వీడిన యీమహాత్ముఁ దు
ర్గుణుఁడయి కాన నుండుటకుఁ ♦ గూడ సహింపక యెత్తెఁజెల్లరే! ౯౮౪

చ॥ యతులకుఁజుట్టమై యడవు ♦ లందు వసించు మదగ్రజుండు స
న్మతి మది నొచ్చునో యనుచు ♦ నాయెద జంకెడిఁగాని లేనిచో
శిత విశిఖాగ్నిచే నివురఁ ♦ జేయనె సైన్యసముద్ర నప్తకం
బితవగు లేత సైరు పసి ♦ కిమ్మగ నబ్బిన చంద మేర్పడన్? ౯౮౫

తే॥ జెట్టివిలుకాఁడు రాముని♦చెలిమికాఁడు,గుహుఁడుమూఁకతోనిట్లువా♦క్రుచ్చుచుండఁ
గని సుమంత్రుండు సింహసం ♦ హనను భరతుఁ, జేరి మెల్లన నిట్లని♦చెప్పఁదొడఁగె.

సీ॥ ఈగంగ యిరుదరు ♦ లెలమి నేలెడివాఁడు, మగయేనుఁగుంబోలు♦మూబలుండు
లెక్కయిడఁగ రాని ♦ పెక్కునావలవాఁడు, రామ చంద్రున కతి♦ప్రాణ హితుఁడు
సాయుధ వాహినీ ♦ జలరాశిగలవాఁడు, గుహుఁడను ఖ్యాతి ♦ కుదురు వాఁడు
శైలబలుఁడు కరు ♦ ణాళుండు చీఁకటి, ముద్దఁ బోలినమేని ♦ ముకుపువాఁడు

తే॥ నీవు చనుదారికెదురయి ♦ నిలిచి నాఁడు,నిన్ను చూడఁ దలఁచినాఁడు ♦ నిర్మలాత్మ!
బలము నండెల్లఁ గాంచిన ♦ బాహువులును, నీలనీరద తనుకాంతి ♦ నెగడు సుభగ!

తే॥ పితృసముని సుమంత్రునిపల్కు♦లిన్న యంత, నలరి యనఘుండు రాముని♦యంతరంగ
హితుఁడ యగునేని ననుచూడ♦నేగుదెంచు, మునుపె నేఁబోయి కాంచెద♦ననుచులేచి

తే॥ తమ్ముతో మది నుబుకు ప్రే ♦ మమ్ముతోడ, వెలలి సురనది దరిఁజేరి ♦ నిలుచుభరతు
గుహుఁడు గని వానివేషంబు♦గూడఁగాంచి,చెన్ను చెడిన మోమరసి ని♦శ్చేష్టుఁడయ్యె

ఉ॥ నారలఁగాంచి మేనిపయి ♦ నం గడు నిండిన ధూళిఁ గాంచి పై
జారు తరాన్య బింబము కృ ♦ శత్వమునఁ జిగి పోక గాంచి యా
తీరు నిజంబుగాఁ గరుణ ♦ దేవత రూపును పోలఁగాంచి పెం
ఫారిన విల్లు జాఱి పడ ♦ నట్టులె నిల్చెను జాతి బొమ్మనాఁ. ౯౮౦

చ॥ పురుష వరేణ్యుఁడౌ భరత ♦ భూవిభుఁడుఁ రఘురాము పోలికఁ
బరఁగుచు నున్న వాఁడతని ♦ ప్రక్కఁనె నిల్చెను తమ్ము లక్ష్మణుం
దొరసిన వాఁడు వెక్కసపు ♦ దుఃఖ భరంబున కంతులేదు శ్రీ
ధరణిజభర్త తమ్ములును ♦ తప్పు లొనర్పఁ దలంపఁ బోదురే?

ఉ॥ తాపము నొందువాఁడు మదిఁ ♦ దాఁ అని ప్రేమగలాఁడు రాముఁ బో
లాపసి వేషముం దనరఁ ♦ దాల్చిన వాఁడగు కైక పుత్రుఁ ని
ద్రీపిత భావమెల్ల మఱి ♦ తేట పడఁ గని వత్తు నుండుఁడీ
యోపికఁ ద్రోవఁ గాచి యని ♦ యోధుల కాజ్ఞయొసంగి యంతటన్.

చ॥ కల మొకఁడెక్కి వచ్చి రఘు ♦ కాంతుని దిక్కుసమస్కరించు నా
యలఘుని చేరి మ్రొక్క నన ♦ ఘాత్ముల శీర్షహృదంతరంబులం
జెలఁగు యశస్కుఁడుఁ విధియుఁ ♦ జేతులు మోడ్పఁగఁ దగ్గ యాతఁడుఁ
దలిరిచి కౌఁగిలించికొనెఁ ♦ దండ్రికి మించిన కూర్మి తోడుతన్. ౯౫3

తే॥ భరతుఁ గాంచి గుహుండు నీ♦వచ్చు హేతు, వేమి? యన సలఁడను మామ♦హీశధర్మ
మందు నుండి తొలంగె మా♦యయ్య దానిఁ, బాప రాముఁ దోడ్కొనిపోవ♦వత్తుననుడు

తే॥ ఒనరుసవ్వార్త వినిగుహుం♦డూర్పుపుచ్చి, యుత్సుకతభాంగఁ బూరించి♦యుర్విపాలి
మరల భరతుని యడుగు దా♦మరలఁదనదు, హస్తములఁ బట్టియిట్లని♦ప్రస్తుతించె.

చ॥ నిమల యశోవిశాల! తలి ♦ వేఁడఁగఁ దండ్రి యొసంగఁ బాపకా
ర్యము వలె రాజ్యమ్ము విడిచి ♦ యాసనమందుస దైన్యమంది యీ
క్రమమున రాముఁ దోడుకొని ♦ క్రమ్మఱ నేఁగఁగ వచ్చు నీదు శీ
లము గన వేయి రాములు తొ♦లంకిన నీ సము లౌదురే మహిన్? ౯౫౬

ఉ॥ ఉత్తమశీలమే భుజ బ ♦ లోన్నతి గాఁగల ధీర! నీమహా
చిత్తవిశుద్ధి బోయ తెగఁ ♦ జెందిన నే వినుతింప నౌనె? రా
ట్సత్తమ సంస్తుతంబగు ప్ర ♦ శస్తదినేశ కులేశ కీర్తు లా
క్రక్కత్తున మ్రింగి నాఁడవు గ్ర ♦ హోన్నుఁడు తక్కటి కాంతులంబలెన్. ౯౫౭

మ॥ అని పల్కాడి గుహుండు కైకసుతుపై ♦ నత్యంత సౌహార్దముం
గొనియెన్ ధారణి నెవ్వరాతని యెడం ♦ గూర్మిం బ్రమోదించి యుం
చని వారల్? మది నూహకే యరిది యా ♦ సచ్ఛీలమే హేతువై
చనుఁగాదా? యట రాముపై గుహునకున్ ♦ సంగాతముఁ వర్ధిలెన్. ౯౫౮

మ॥ కరుణాశీలుఁడు కైకపట్టి యతనిఁ ♦ గారవ్య భావంబుతో
నిరవారం గని యన్న యీస్థలము నం ♦ దెచ్చోట నాఁడుండె నే

కరణిఁ నిచ్చె వచింపుమా? యనుడు నో ♦ కాకుత్స్థ వర్యా! యిదే
యరయఁ రమ్మని తోడి తెచ్చె గుహుఁడ ♦త్యంత ప్రమోదంబునఁ. ౯౫౯

మ॥ భరతుం డయ్యెడఁ బండుపైఁ దృణ త ♦ ల్పంబంది యారోయి భా
స్కరవంశాంబుధి చంద్రముండు నిదురం ♦ గావించుటం గాంచి దు
ర్భర దుఃఖంబునఁ దత్తళించి ధరపై ♦ వ్రాలెఁ మహా భూజ ము
ద్ధుర వాతాహతిఁ గూలు చందమున ఁదా♦దోదూయ మానాంగుఁడై. ౯౬౦

శా॥ ఈపాపాత్ముఁడు పుట్టు హేతువుగ నీ ♦ కీపాటు కైకేయిచే
నాపాదిల్లిన దంచు విన్నపుడు కా ♦ యల్ మూలములుల్ మెక్కి ని
శ్చాపల్యంబున నిందు కూరుకుట లేఁ ♦ చం గాంచుచో నిప్పుడుఁ
దీపో ప్రాణము వీడకుంటి నిఁక బృ ♦ థ్వీ భారముం దాల్పనో? ౯౬౧

తే॥ తమ్ముఁడా! అన్ననిద్రించు ♦ తలమిడైనఁ, గూర్మిచే భోగ భాగ్యము♦ల్గూలఁ ద్రోచి
వెంట వచ్చిన యూర్మిళా♦ధిపుఁడు రాత్రి,గడపె నెచ్చటఁ గాన్పింపఁ♦గదవెయనుడు.

తే॥ సీతయును రాముఁడిచట న ♦ సించి నిద్ర, సేయ నచ్చట వీలు దాల్చు ♦చేతితోడ
వేఁడినిట్టూర్పుతో నెప్ప ♦ వేయకుండ, నిలిచి తెలవాఁకు దాఁకఁదా♦నలఁగుచుండె

చ॥ అనవిని మాండవీ పతి గు ♦ హాఖ్యున కిట్లను తమ్ములంచుఁ బు
ట్టిన ముగురందు నొక్కఁడ ఘ ♦ టించితి నంతము లేని నేగి నా
యనుజుఁడు దానిఁ దీర్ప స్వసు ♦ ఖావలి వీడుచు నెంటనేగె భూ
మిని కడుఁ బ్రేమకుం గలదె ♦ మేరయు? నాబ్రదు కేల కాల్పనే? ౯౬౨

చ॥ అని యట నాఁడు ధూళిపయి ♦ సంగముఁ జేర్చి పులిందరాజ! ది
న్యనదిని దాఁటఁ జేసిన న ♦ నంత నిరంతర చింత దీర్చి రా
ముని కడఁ జేర్చి యీపదను ♦ పూర్తిగఁ బావిన పుణ్యమూ ర్తివో
దని భరతుండు కోరుటయు ♦ నాతఁడు సమ్మతిఁ జూపి యంతటన్. ౯౬౩

చ॥ సరియని బోయఁడు తన ♦ సంగడికాండ్రను చేరఁ జేరి మీ
రురవడి నేగి యోడల మ ♦ హోన్నతి నాయిత పర్చి తెండనన్
హరు రజతాద్రి రామ విభు ♦ హస్త విభంజిత మేరు శైలమున్
నర తురగేంద్రు పుష్పకము ♦ నాఁ బలు రూపుల నొప్పు నావలున్. ౯౬౪

చ॥ ఆవలి వారి నీవలికి ♦ నావలి కీవలి వారిఁ జేర్చులన్
దేవ మహీతలంబులకుఁ ♦ దేఁకువ జీవులఁ జేర్చు పుణ్యపా
పావలి నాఁగఁ జెల్వలు యొ ♦ యారపు యాసముఁ బోలి యొత్తుగా
నావలు చేరె నందముగ ♦ నాకనదీ జలమెల్ల నాడుచున్. ౯౬౫

క। భరతుని గని గుహుఁడిట్లను, నరవర! లెక్కకును మీఱు ♦ నౌకలు వచ్చెఁ
బరికింపుఁడన్న నతఁడును, త్వర నెక్కింపుఁడని తన ప్ర ♦ ధానికిఁ దెలుపఁ. ౯౬౮

ఉ॥ ఏపగు నాజ్ఞ నౌదల వ ♦ హించి సుమంత్రుఁడు గుంపు గుంపుగా
నోపిన పద్ధతిం జలపి ♦ యోడలఁ జేర్ప రథాశ్వ దంతి సే
నా పరివారముల్ మనుజ ♦ నాథులు బంధులు నెల్లవారు వీ
చీ పరిపాటి రత్నములు ♦ చిందు సురాపగ దాఁటి రయ్యెడ. ౯౬౯

మ॥ విల యాంతంబున మేఘముల్ గదియఁగా ♦ వేలేచి గర్జాళితో
జలముల్ పూర్తిగఁ ద్రావఁ దోయధిని వ్రా ♦ ల్చుందదంబునం బొందికఁ
గలముల్ పెందెర కంబము ల్పొనర శీ ♦ ఘ్రంబేగు నంగంబునఁ
గలభంబుల్ పయికెత్తి హస్తముల గం ♦ గా వారి నీఁదెన్వడిఁ. ౯౭౦

ఉ॥ సామజముల్ జలంబులను ♦ చప్పుడెసంగఁగ నీఁదు చుండ, ము
కామణులుఁ దరంబులు ను ♦ దగ్ర ఘషంబులు లేవఁ ద్రోవఁ బ్రో
ద్యీమ మహాబ్ధి తోయమును ♦ దివ్య నదిం జొర, దేవ గంగయుఁ
రాముని చూచు కౌతుక భ ♦ రంబునఁ దోఁచెఁ గూలమున్. ౯౭౧

చ॥ ఘనమగు తేరులందలి యు - గంధర చక్ర యుగానుకర్షముల్
పనివడి యుష్ట్ర మాదిగ న - వస్కరముల్ విడఁదీసి వానికిం
బనుపడఁ బూన్చు గుట్టములఁ - బట్టుగ నావలఁ బంపినారు చ
చ్చిన పిదపఁ శరీరములఁ ♦ జేర్చెడు కర్మములం బలె న్వడిఁ. ౯౭౨

తే॥ సాలసముద్ర శరీరముల్, భయము ముద్ద, మనసు, కరువలి ముద్ద కా ♦ ళ్లను గలట్టి
పవన జవన తురంగముల్ - బయలుదేఱె, నడకఁ బొఱి ముద్ద నాఁదగు ♦ నావలందు

తే॥ కలుకు లెదురెదు రయి యొత్తు - గాఁగఁజేరి, కానవచ్చుటచే భద్ర ♦ గజ చయంబు
లొండొకటిఁగ్రుమ్మసిలునఁగా ♦ నొప్పుమీఱు, దంతములభంగినుబ్బెన ♦ స్తనముల్రాపై

తే॥ ఉత్తరీయములం బోలి ♦ యొత్తుగాఁగ, నలలులేవ దిగిన మద ♦ హస్తి నికర
శిరములం గుంభ వరములు ♦ చెలఁగెఁ జూడ, జాహ్నవీ స్తనములఁబోలి ♦ జానుమీఱి

చ॥ ఉరవడి నావలేగు నెడ ♦ నొక్కటి నొక్కటి దాఁకఁ గోమలుల్
కరము మనఃకలంకమునఁ ♦ గాతరలై యిరువంకఁజూడ, దు
ర్భరమగు విభ్రమంబున, శ ♦ రంబులు త్రోవఁ జలించి భీతిమై
నుఱుకుచుఁద్రుళ్లి వాలుగల - యొప్పు వహించెను వారి చూడుకుల్.

చ॥ చెరచెర రెండు ప్రక్కలను ♦ చేరికఁ దెడ్డఁ గదల్ప లేచు తుం
పరలు వరాంగనా మృదుల ♦ వస్త్రములం దడుపంగఁ దోరపుం

బిఱుఁదుల కాంతు లుట్టి పడి ♦ వెల్వడ, డెందములందు కుంది ము
చ్చిరి తల వ్రాల్చు వీరులకుఁ - జింత రవంత తొలంగె నత్తఱిన్

శా॥ ఈ తీరంబునఁగల్గు వాహినులఁ బై ♦ నెక్కించి కొంపోయి వే
యూ తీరంబున డించి క్రమ్మఱిలు శూ ♦ న్యంబైన నౌకావళుల్
దాతృత్వం బఱవోక యిచ్చి మఱియున్ ♦ దానంబు సేయంగ సం
ప్రీతిఁ రత్న నివాసుఁ జేరెడి ఘన ♦ శ్రేణిఁ విడంబించెడిఁ.

ఉ॥ నమ్మిలి యీఁకలందనరి ♦ నల్లని ధూపము వోలె నాడు పొం
కమ్మగు కాఁడ లయ్యెడలఁ ♦ గంబములం బలె నిల్వ నాఁ జి ము
త్యమ్ముల జంపు లుల్లసిల ♦ నల్లల నాడెడి నల్ల కెక్కెముల్
క్రమ్మిన చాపలంబలె వి ♦ రాజిల నావలు వోయె నల్లనఁ.

సీ॥ గంగ యీకాశంబు♦గాఁగఁ జిందిన ముత్తె, ములు విరాజిలు బుఱు ♦ ములుగ నొప్పఁ
జెందమ్ములం బోలు ♦ నందంపు మోముల, మించుఁబోఁడులు పయ ♦నించునావ
లెలమి జలము లాడి ♦ బృందారకాంగనల్, గమనించు సుర విమా♦నములఁ బోలె
తుంపురుల్ లేవఁగాఁ - ద్రోచు తెఱ్ఱడుగుల, వలెఁ గానరాఁ జెల్వ♦లలరు నౌక

తే॥ వారిపాదంబులును నెలి♦ వచ్చితోఁప, ప్రాణములు పొంది నడచెడు ♦ పగిది నొప్పె
సేనలును పౌరవరులును ♦ చేడియలును, గంగ వెనుకఁ బడఁగ నట్లు♦కడచినారు.౯౨

ఉ॥ లక్కువ జాతిచేత ఘటి ♦ తంబయి త్రోనఁగఁ బూను నావపై
నెక్కక కామ వేగమున ♦ నేపున మిన్నున మూనివర్గముల్
చక్కన నేఁగె,నిక్కముగ ♦ సత్ఫల మిచ్చెడు కృత్య మొక్కఁడే
నెక్కఁడ నేనియుం గలడె ♦ యిద్ధ తపంబున కంకె నిద్ధరఁ?. ౯౩

చ॥ సుడులు గలట్టి వెల్లువలఁ ♦ జొప్పిలు గంగను దాఁటి యెల్లరుఁ
దొడరికఁ దీరముం గదియ ♦ దుర్ధన వాంఛలు నంచసంబులుఁ
విడిచి ప్రభుత్వముం జరపు ♦ వీరుల కీర్తుల గ్రిందు చేసి యీ
పుడమి మహోన్నత స్థితిని ♦ పొందిన యీ భరతుండు చెచ్చెరన్.

తే॥ అనుపమగుణశీలుఁడు♦జననులునుసు, మంత్రుఁడునుగుహుఁడొక్కఁ♦డాన్యుఁ
భరతుఁడొక్కిన యంతనా♦ పడస నడవ, సాగెఁ దెల్లను కాళ్లతో ♦ సత్వరమున. ౯౪

సీ॥ బాంధవుల్ దేవతల్ ♦ ప్రణతులై సేవించు ♦ కోసలేంద్రాత్మజఁ ♦ గుహుఁడు గాంచి
యీమె యెవ్వరి తల్లి ♦ యెఱిఁగింపఁ దగునన, భరతుఁడిట్లను వేని ♦ వాకిలికడ
రాజులు మనవికై ♦ రహిఁగాచి యుందురా, దశరథేశ్వరు జ్యేష్ఠ ♦ దార యీమె
కమలజు నాభిని ♦ గన్న మహాత్మ్యుని, ఘన తనుఁ గడుపారఁ ♦ గన్నతల్లి

తే॥ భువన తారకమగు రామ ♦ భూరిఫలము, కడఁక జగముల కొనఁగిన ♦ కల్పతరువు
అతనిఁ గనుటచే నొందు భా♦గ్యంబెల్ల, నేను జనియించుకతమున♦నీఁగికొనియె.౯౮౪

తే॥ అనుడు గుహుఁడామె యడుగుల♦నడలిపడఁగ, వత్సముంబాయు గోవునా♦వనరుదేవి
యీతఁడెవఁడనమాయన్న ♦హితుఁడుమాకు,నన్న గుహుఁడనిభరతుఁడా♦యమకుఁదెలుప

ఉ॥ నాయనలార! దుఃఖమున ♦ ణంపుము సత్య పరాక్రముండు భో ౯౮౫
గాయతనంబు రాజ్యరమ ♦ నందక కానకు నేగుఁజెన్న మే
లే యొనరం గతంబయిన ♦ దింక మహామతిఁ గూడి యేఁపుర
త్యాయత భూమి నేలుకొనుఁ ♦ డర్మిలి నొద్దికఁ జాలకాలముఁ. ౯౮౬

చ॥ అనుడు సుమిత్రఁగాంచి గుహుఁ ♦ డల్లన నిట్లనుఁ బ్రేమపూర్ణయై
జననిని గూర్చి పల్కుమనఁ ♦ జక్కటి వీడని చక్రవర్తి కొ
ప్పిన కడగొట్టు భార్య రఘు ♦ వీరుని సన్నిధి పాయకుండు నా
యనుజుని కన్నతల్లి సుగు ♦ ణాలయ యంచు నతండు దెల్పఁగన్. ౯౮౭

చ॥ తనపతిఁ గాటికంపి కుప ♦ థంబునఁ బుత్త్రుఁడు దుఃఖ వార్ధిలో
మునుఁగఁగ రాఘవుండు వన ♦ ముం జొర విష్ణువు గొల్చు లోకముల్
తనమది నున్న క్రౌర్యమునఁ ♦ దక్కఁగ గొల్చిన కైకఁ జూపి యీ
జననిని గూర్చి పల్కుమనఁ ♦ జయ్యన నా భరత ప్రభుం డనుఁ. ౯౮౮

ఉ॥ దొడ్డగు నెంజిలిఁ భువికిఁ ♦ దుందుడు కొప్పఁగ గూర్చి నిందయుఁ
బిడ్డను పెంచుతల్లి పృథ ♦ వీస్తలి ప్రాణములేని పోల్కిఁ బే
రెడ్డఁ దపించుచుండ లవ ♦ మేని యలందురు చిన్నె లేని యీ
వెడ్డరి యెవ్వరో యెఱుఁగ ♦ వే? నను గన్న మహాత్మురాలగున్. ౯౮౯

చ॥ అనియతఁ డాడు పల్కువిని ♦ యగ్గుహుఁడంతట వారికిం గ్రమం
బునఁ దనమేల్మి కేగ్యాగిచి ♦ మ్రొక్కెను హంసి యొకండు జొక్కులఁ
గొనక జలంబు నీఁది దరి ♦ గొన్న వితంబున ద్రోణియుం దరిఁ
గొనకొని చేరె జాహ్నవికిఁ ♦ గూరిమిఁ జేతులు మోడ్చి రందఱుఁ ౯౯౦

తే॥ దిగిన జనులను మువ్వురు ♦ తీరమందు, పల్లకీ లెక్కిచనఁగ నా ♦ భరతుఁడపుడు
క్రొత్త కన్నీటివెల్వలఁ ♦ జిత్తభార, మడఁగఁ గాల్నడ గుహునితో ♦ నడచి నడచి

తే॥ కర్మ భరము జ్ఞానాగ్నిచేఁ ♦ గాల్చివై చు, వరబలుండగు మునిభర ♦ ద్వాజుఁవనము
చేరె నమ్మని వారల ♦ తీరుగాంచి, వృద్ధయతులతో నక్కడ ♦ కెదురు వచ్చె. ౯౯౩

౧౨ పాదుకాపటలము. (౧౪౧)

క॥ అరుదెంచిన యతివరుఁగని, భరతుఁడు తండ్రివలె నెంచి ♦ ప్రణతియొనర్పఁ
హరుఁ బోలిన యమ్మునియును, భరతుని దీవించెఁ బుత్త్రి ♦ వాత్సల్యమునన్. ౯౯౪

క॥ భళిభళిరా! నీకుం జేరిన, ధరణిఁ గిరీటము ధరించి ♦ తాత్పర్యమునఁ
భరియింపక నారలు జడ, లిరవుగ ధరియించి రాఁగ ♦ నేమి కతంబో?. ౯౯౪

క॥ అనుడు మన మెరియఁగినుకను, మునివరుఁగని ప్రాజ్ఞతిలక! మొట్టమొదట ని
ట్లనువగు పనియొనరుపలే, దనుటయు మిము బోఁటివారి ♦ కర్హమె చెపుఁడీ!. ౯౯౫

మ॥ శ్రుతి శీర్షప్రతిపాదితాంఘ్రి యుగుఁడై ♦ శోభిల్లు శ్రీరామ భూ
పతికిం దమ్ముఁడనై నెఱిఁ విడిచి భూ ♦ భారంబుఁ గైకొందునే?
యతఁడే వెన్కకు వచ్చి రాజ్యము ప్రియం ♦ బారం గొనండేని ని
శ్చిత బుద్ధిఁ వనులంద యన్నకడ ని ♦ శ్చింతం బ్రవర్తించెదన్. ౯౯౬

క॥ అపలుకు భరతుఁ డాడఁగఁ, దాపస వరతనువు లుబ్బెఁ ♦ దన్మానసముల్
ప్రాపిత హరిచందన కృత, లేపమ్మునఁబోలె మోద ♦ లీలలఁ దేలెన్. ౯౯౭

క॥ మునుకొను నెనరున భరతుని, తన శుద్ధ కుటీరమునకుఁ ♦ దతమతిఁ గొని య
మ్మునిసేనకు విందులు పం, చిన వేడ్క నొనర్తు ననుచు ♦ వేలిమి చేసెన్. ౯౯౮

క॥ తలఁచిన యంతన దివియును, లలిత గతి న్నిలిచె జనము ♦ లకు వేఱొక పు
ట్టాలసిన గతి తమ ముందటి, నెలవు మఱువ సుఖ జలధి ము ♦ నింగిరి వారల్. ౯౯౯

తే॥ చెడని ధర్మ ఫలంబులఁ ♦ బడయువార, లంచు రంభాదు లెదు రేగు ♦ దెంచి పొగడి
యిందు మండలములఁ బోలి ♦ యెసక మెసఁగు, సౌధములకుఁ గొంపోయిరి ♦ సకలజనుల

తే॥ గందవొడి మేనఁగూర్మి న ♦ లందినారు, విన్నవాఁకలో మున్కఁగా ♦ వించినారు
శిరములం గల్ప సుమములఁ ♦ జెరివినారు, సుమములంబోలు వల్వలఁ ♦ జుట్టినారు

తే॥ కుసుమ లత కూనలం బలెఁ ♦ గునిసి నిలిచి, సుందరాంగులు నగలిచ్చి ♦ సాగనుచేసి
యొనర దేవ రాజాను పీ ♦ యూష కల్ప, మైన యోగిరములు పెట్టి ♦ యలరఁజేసి

తే॥ హంస కేకి తూలిక లెట్టి ♦ నైన పత్తి, తెల్లదూది బూరుగదూది ♦ తీర్చిచేయు
పట్టుసెజ్జల హరిణుల ♦ పగిది దేవ, వనితలు పరుండ నెల్లరు ♦ కునికినారు. ౯౦౩

తే॥ ఏలికలు మొదలుగఁ బల్ల ♦ కీలు మోచు, వారివఱకుఁ గ్రమంబుగా ♦ గారవమున
మహిమ నొందిన విబుధుల ♦ మాడ్కి నుపచ, రించి వారి యెడఁద లల ♦ రించినారు

తే॥ అటులు రంభాదులైన బిం ♦ బాధరలును, వారియాజ్ఞల దాసుల ♦ వలె నొనర్ప
భరతుతోవచ్చుకాంతలు ♦ భవ్యమైన, దివ్య భోగంబులంది సం ♦ తృప్తి గొనిరి. ౯౦౪

తే॥ నందనవన నవ ప్రసూ ♦ నములతావి, గొనుచు నంధులు కేఁ జూత ♦ గొని చరించు
కరణి నచ్చటి పిల్లతె ♦ మ్మెరలు పొలసె, సకలజనముల మనములు ♦ సంతసింప.

తే॥ హైమవతకుఁ జవ కలిపిన ♦ కబళములను, లేత వరియూకురాసి గ ♦ ల్పించి కల్ప
కంబు భోసఁగ భుజించెను ♦ గజఘటయంబు, మదజలముద్రావి మధుపము ♦ ల్మదముగొనఁగ

తే॥ నరక బాధలఁ దొలఁగించు ♦ గురుతగలుగు, నీరముల వారణంబు లిం♦పారఁద్రావె
పచ్చతా లేత కాంతులు - పరిఢవిల్లఁ, బెరుఁగు కసవుఁదురంగముల్ ♦ వేడ్క మేసె.

క॥ అందఱు నారీతిగ బలు, విందుల సురభోగ మనుభ ♦ వించిరి భరతుం
డందలి కాయల దుంపలఁ, బొంది యొడలు ధూళి నునిచి ♦ పోఁగడపె నిసిఁ

తే॥ తెలివిగలుగుచో వీడెడు♦కలయుఁ బోలె,నమ్మహాభోగములు పూ ర్తి♦యగుడుఁబుణ్య
ఫలము పొందిన జీవి క♦ వ్వలి విధా ప్తి, కరణి నిరులు తొలంగఁగఁ ♦ దరణి పుట్టె

తే॥ త్రికర ణైక్యంబుగాఁ బాడి ♦ తిరిరి చేయ, కుండు జీవికి వలె భోగ ♦ యుక్తిమాఱె
సురపదచ్యుతులై భువిఁ♦ జొచ్చువారి, వలెనె వారలు పూర్వభా♦వములఁగనిరిఁగఁగ

తే॥ నాఁటి యుదయాన్నఁ బెనుత్రోవ♦నడచునేనఁ, గాంచి దివ్యులు వననిధి ♦ గాదుభరతు
సైన్యమని యెన్న నయ్యది ♦ శైలవనము, లెల్ల దుక్కిఁగా మరుభూమి♦యెల్లఁజేరె

క। పెరిఁగిన రజమున మఱిఁగిన, తరణియు శీతకరుఁడగుచుఁ ♦ దాపము వీడెఁ
కరుల మదజలము నడవం, బొరయని రొంపియయి యెడరు ♦ పొలముగమాఱెఁ.

క॥ రాజులెల్లని గొడుగులు, రాజిలె గురుతరుల నీడ - ప్రాపిన కరణిఁ
రాఁజుకొను గులక రాల్లల, యా జగ మరు భూమి పంది♦రై యొప్పెనఁగెఁ.ఁగఁగర

తే॥ అధికరాజ్య సంపద గొను - మంచుజనని, పలుక నొందిన కినుక య ♦ గ్గలముగాఁగ
మొగమెఱుపు మేనునల్లనౌ-పుణ్యఁగాంచి, ప్రేమఁ గరఁగి యెండిన తరు-వితతి ననిచె

తే॥ జీవముల కంకె గొప్పది ♦ శీలమనుచు, సత్యవాక్కుకై మరణించు ♦ జన వరేణ్య
దడము క్రూరమానెడరుఁ గే ♦ దారమట్లు, దాఁటి చిత్రకూట శిఖరిఁ♦దఱిసె నంత.

భరతుని సైన్యమును కని లక్ష్మణుఁడు కోపించుట

సీ॥ అధిక భూరజమున♦శ్వాదులు రథములు, కోపాన జెలరేఁగు - కుంభిచయము
కలిగించు రవమును ♦ కాల్బలంబుల కల, కలమును విని గొప్ప - బలమె యనుచు
నేల యుబికి లేచు - పోలికఁజనునొక్క, శైలాగ్ర మెక్కి ల♦ క్ష్మణుఁడు చూచి
యిల శాశ్వతంబుగా - నేల నిచ్చించి దు, రాశచే దుర్బుద్ధి - యడర నిట్లు

తే॥ భరతుఁడే కూర్చుకొని సేన - పరశురాము, గెలుచు జోదుపై దాడి సా-గించెననుచుఁ
గ్రుద్ధుఁడై శిఖరంబు ను♦గ్గుగను ద్రొక్కి, దుముకి వడి నన్న యొద్దకుఁ♦దొడరివచ్చి

చ॥ భరతుఁడు తోడఁబుట్టువను ♦ పాటియు నెంచక గొప్పసేనతో
నురవడి దాఁక వచ్చెనని ♦ యొత్తిన కిస్కఁ గటారి చెక్కి తొం
దొరగ ధనుస్సు నెత్తికొని ♦ తూణముఁ దాలిచి యన్న పాద పం
కరుహాములఁ భజించి పలు ♦ కం దొడఁగెఁ మది తత్తఱింపఁగఁ.ఁగఁగ

చ॥ ఇహపర సౌఖ్యముల్ విడిన ♦ యీ భరతోద్ధుర బాహుశక్తియున్
సహచర సైన్య నత్వమును ♦ సత్యపరాక్రమ! నీదు తమ్ముఁ ను
న్నహన మహా సహాయ బల ♦ సంపదయున్ ముదమారఁ జూడు దు
స్సహతర కష్టము ల్దొలఁగి ♦ సంతస మందెదు నేఁడు రాఘవా! ౧౦౧౯

ఉ॥ పీనుఁగు పెంట చేసి యిటఁ ♦ బేర్చిన తుంగ మతంగజంబులన్
జానుతోఁ బుంగి పడ్డ రథ ♦సంఘముఁ ద్రెవ్వులు చింద కూలు సే
నేనల నుడ్డుగుడ్చి తెగి ♦ చిందఱ వందఱ యైన తేజులన్
మానగు రక్త వాహినుల ♦ మానక చూచెదు గాక రాఘవా! ౧౦౨౦

చ॥ తళతళ లొప్పు తూపు లడి ♦దంబుల చేతుల బొందడంబుఁ బం
దళమగు మ్మూలం దొలిచి ♦ దద్దఱు ప్రాణము తోడ వీఁపునం
గళచెడ డుస్సి రక్తము ♦ ఖంబుల నొప్పఁ వెల్ల దిక్కరుల్
కళవళ మంద నేచుటలు ♦ గాంచెదు గాక ప్రసన్న రాఘవా! ౧౦౨౧

చ॥ జవన తురంగముల్ కెరల - స్యందన హాటక శృంగ పంక్తులం
దరిళమై పిశాచము ల - హంకృతి నార్చుచు వ్రీలు కేడెముల్
దవిలి ధరించి హస్తములు ♦ దట్టుచుఁ బాటలు పాడు చాడుచున్
జవి గొన నల్లఁ ద్రావి కడు - జంపునఁ ద్రేన్చుట చూడు రాఘవా! ౧౦౨౨

తే॥ భరతు సేనా మహీజంబు - పాదుతోడఁ, ద్రుటిని వేరు లేకుండఁగఁ - ద్రుంచి వైవ
స్వర్గ పృష్ఠంబు విఱుగ స్వ-భార మ్మొగ, ధాత్రి యూఱట గొనుటయుఁ-దవిలి కనుము

చ॥ ఎససిన రక్త వాహినుల - నీదుటచే నొడలెల్ల్లనై న శా
కినులును ప్రేత భూత తతి ♦ గిట్టి కబంధములున్ సమస్త ప
ట్టసములు నీ కరంబుల న ♦ ఱంగిన వంచు సురావళిం బలెఁ
గని మనమందు సంతసిలి ♦ గంతుట గాంచెదు గాక రాఘవా!. ౧౦౨౪

కం॥ కరులు హరులు బలియురు తెగ, నురవడిఁ బ్రవహించు రక్త ♦ ముదధిం గలియన్
శరధులు రక్త శరధులై , కురయుటగని మనమునందు♦మోదింతు నృపా. ౧౦౨౫

చ॥ విఱుగ శతాంగముల్ రథిక ♦ వీరులు చావఁగఁ గైదువుల్ చెడన్
దఱిగిన దంతి వాజి భట ♦ తండ శిరమ్ములు నంఘ్రి లూరువుల్
బరులు కరంబు లొ డొకటిఁ ♦ బాసి రణస్థలి ఘోరభూమిగాఁ
బఱపు మదీయ బాణముల ♦ పద్ధతి గాంచెదుగాక రాఘవా!. ౧౦౨౬

చ॥ మురువగు తెక్కలున్ గనక ♦ పుంఖములుం గల మచ్చరంబు ల
య్వురువుర మ్మూలం దొలిచి ♦ యిచ్చలమెయిన్ గగన స్థలంబునన్

దిరిగెడు కంక గృధ్రములఁ ♦ దీయని విందొనరింపఁ బెల్వఁగాఁ
దొరతొరఁ బృష్ఠభాగమున ♦ దుయ్యుట గాంచెదు గాక రాఘవా! ౧౦౨౭

చ॥ ఒక సకియందు మోహమున ♦ నుర్వర నొంచిన రాజు నాజ్ఞచే
వికలుఁడు పొందినట్టి పృథి ♦ వీస్థలి నేలుట వీడి యివ్విధిఁ
బ్రకటితరీతి నన్నపయి ♦ వైరముతో నిట వచ్చినాఁడు నా
రకమున కేగు వాఁడిపుడు ♦ క్రన్నన నావలనఁ రఘూత్తమా! ౧౦౨౮

తే॥ పుడమివీడి కాననములఁ ♦ బొందుసీకుఁ, గలుగు నాపదఁగని నిన్ను ♦ కన్నతల్లి
యడలుటం గాంచి మోదించి ♦ నట్టికై క, నేలఁబడి పొర్లి యేడ్చుట ♦నేఁడుగనుము.

తే॥ ఒక్కత్రుటిలోనె యీ బల♦ముక్కడంచి, త్రిపురముల దహియించిన♦మృడుని భంగి
గ్రాలువాఁడ నటంచు ల♦క్ష్మణుఁడు పలుక, నల్ల నిట్లను జానకీ ♦ వల్లభుండు. ౧౦౩౦

ఉ॥ తమ్ముఁడ! నీ తలంపులకుఁ ♦ దగ్గ విధంబున సర్వలోక జా
లమ్ముఁ గలంగఁ జేయఁగఁ ద ♦ లంచితి విప్పుడు దానినాఁప శ
క్యమ్మొకొ? దానిఁగూర్చి యిఁక ♦ నాడుట కేమియు లేదు సావధా
నమ్మున విందుగాక యొక ♦ జ్ఞాన వికాస విధాన కార్యమున్. ౧౦౩౧

చ॥ జగముబలంబు మెల్చిన భు - జంబులు గల్గిన వీర! సుస్థిరం
బుగ మనవంశ జాతులగు ♦ పుణ్యుల లెక్కిడ శక్యమౌనె? యీ
సుగుణుల నొక్కరేని తమ ♦ సూనృత ధర్మములం ద్యజించిరే?
నిగమ హిత ప్రకారములు - నేర్చిన యీభరతుండు దుష్టుఁడే? ౧౦౩౨

చ॥ హితమతి సత్యవాక్యుఁడగు ♦ సీతఁడొనర్చు సమస్త కార్యముల్
శ్రుతి హితముల్; విరుద్ధములు ♦ చొచ్చుటగానమ; నీవు నాయెడ
మితి చెడనుంచు ప్రేమమున ♦ మించి పరాచరిసింపకుంటి వె
వ్వితమునఁ జర్చసేయుఁ గ్రుధ ♦ వెంచిన డెందము సత్కృతమ్ములన్?

ఉ॥ అడికిఁ బోవ నన్నయను ♦ నర్మిలి నాయెడ కేగుదెంచుచు
న్నాఁడు సమస్తభూతలము ♦ నాకొనఁగన్ మది నిశ్చయించి యు
న్నాఁడిది నీ నెఱుంగక ఘ ♦ నంబుగఁ బోరఁగ నెత్తినచ్చుచు
న్నాఁడని యెంచుటల్ మతి కొ ♦ నందగు బుద్ధతి యౌనె? తమ్ముఁడా!

క॥ భరతుఁడు నేలను సేనల, సిరి నొనఁగి ఱేమాపణంబు ♦ సేయఁగఁగోరఁ
బరిణతి వచ్చె ననుట విడి, యిరవుగఁ బోరంగ ననుచు - నెంచుట తగునే? ౧౦౩౫

తే॥ తెలియుమా సద్గుణంబను ♦ తేరి చీల, ధర్మమూ ర్తి భరతు నిట్లు ♦ తలఁపఁదగునె?
యిచ్చటికి నన్ను చూడనే ♦ వచ్చువాఁడు, పిదపఁ దెలియుంగఁ గలవిది ♦వినుతసుగుణ!

భరతుఁడు రాముని డాయ వచ్చుట.

తే॥ రాముఁడిట్టులు తమ్ము నూ ♦ రార్చు చుండ, భరతుఁడచ్చట సేన న ♦ వ్వలనె నిలిపి
తన్ను వీడని యనుజతో ♦ దగ్గఱించి, యన్నస్థితిఁ గాంచె నుమ్మల♦మధికరింప. ౧౦౩౭

ఉ॥ దోయిలి గూర్చు హ స్తముల ♦ తో వసివాడి కృశించు మేనితోఁ
బాయని దుఃఖవేధ జిగి ♦ వాసిన కన్నులతో జటాలితో
వ్రాయఁగ రాని దుఃఖమయ ♦ భావముతో నొక నారచీరతో
డాయఁగ వచ్చు నా భరతుఁ ♦ దప్పక రాముఁడు కాంచెఁ బూ ర్తిగ. ౧౦౩౮

తే॥ లక్ష్మణా! యిటు రమ్ము బ♦లంబు గలుగు,భరతు సంగర యోగ్య రూ♦పంబుఁ గంటె!
యనుజుఁ దమ్ముఁడు నాతని ♦ నట్టె చూచి, వ్రమానుపడి నిల్చెఁ గన్నీటి ♦వానతోడ.

తే॥ తాను నిందించు పలుకులు♦తనదు కినుక, నెంచి సిగ్గిలి డెందంబు ♦ సంచలింప
వింటితో వేఁడి బాష్పముల్ ♦పృథివిఁదొరఁగ,వాడిన మొగంబుతోఁజిచ్చ♦వడుచునిలిచె

ఉ॥ న్యూనత లేకయుండఁ దప ♦ మున్నతిఁ జేసి ఫలంబు పొందుచో
భానుకులేశుఁడౌ మగనిఁ ♦ బాసి శుభంబులఁ బాసి శోకముం
బూని కృశించు రాజ్యరమ ♦ పూనిక నంపిన దూతవోలె మో
డ్పూనిన కేలుతో భరతుఁ ♦ డుత్కటదుఃఖము తోడ డగ్గఁగా. ౧౦౪౧

తే॥ తఱిసి మరణించు తండిరి ♦ నరసినట్లు, కాంచి తగవు దలంపక ♦ కరుణ వీడి
నీతి మానితి వనుచు మై ♦ నెలవు తప్పి,పాదములఁబడె హా!యను♦రోదనమున.౧౦౪౨

తే॥ ఉసుఱు లున్నవో లేవో యం♦చూహసేయఁ, దగినతీరునఁగృశియించు♦తమ్ముఁగాంచి
నేత్ర కంజముల్ విడుచు క ♦ న్నీరు భరతు, ఁడల నించి పొరలి కాఱు ♦ జడిమ నిలిచె

తే॥ ఆదిదేవుఁడు ధర్మంబు ♦ నలము పగిది, నెల్ల నీతుల కిల్ల యి ♦ యెనఁగు రామ
వరుఁడు నిట్టూర్పుపుచ్చి బా♦ష్పములు వీఁపు,సం బడఁగఁ దమ్మునాలింగ♦నంబొనర్చె

క॥ అలమిన్నొని యతని వేషము, పలుమఱు గమనించి యరసి ♦ వత్సా! జనకుం
డెలమిని సుఖముం బొందునె? యిల నేలునె? దుఃఖ మొంద ♦ నేలా? యనుడున్.

తే॥ అన్న! నీవియోగ వ్యాధి ♦ యలము కొనఁగఁ, గన్నకైక వరంబను ♦ కాలువలనఁ
దనకుఁ దగిన సత్యఁబును ♦ ధరణి నిలిపి, స్వర్గలోకంబు చేరెను ♦జనకుఁ డనఁగ.౧౦౪౬

మ॥ పరలోకంబునఁ జేరె నన్న పలుకుల్ ♦ బల్లెంబుఁ గాయంబులో
జొర దూటించిన యట్టులై చెవులలోఁ ♦ జొత్తెంచు మున్నే వెసన్
సురలోకోపరిలోక మేలఁదగు సు ♦ శ్లోకుండు హృన్నేత్రముల్
సురుఁగం గాలిపటంబు చుట్టు కరణిం ♦ జుట్టెన్ ధర వ్రాలుచున్.౧౦౪౭

తే॥ మొదలు నఱికిన భూజంబు ♦ పుడమి వ్రాలు,సరణిఁ బడి పిడుగున కల్కి♦సర్పమువలె
తెలివి దప్పి యొకింతకుఁ ♦ దేఱి యూర్పు, పుచ్చి తపియించి యూఱక ♦పాగిలెనొగిలె

సీ॥ ఆఱని భానుకు ♦ లాలయ దీపమా! నిర్వ్యాజ గురు ధర్మ ♦ నిలయ! తండ్రి!
అరిమద గజసింహ ♦ మా! దయాలోల! యిం, కెవ్వరు సత్యంబు ♦ నేలువారు?
మాకు దిక్కెవ్వరు? ♦ మఱి తేర్చువారేరు? మరణించితే యిట్లు ♦ మమ్ముపాసి
యెవ్వరి నింకఁ దం ♦ డ్రీ! యని పిల్తుము, తగునె యిందఱు వీడి ♦ తరల నీకు

తే॥ మేటి ఋశ్యశృంగునిచేత♦మేల్మి వేల్మి, యెనరఁ గావించి ననుగాంచి ♦యుర్వియందు
కన్న గొప్ప ఫలంబేది? కడకుమమ్ము, వీడి యింపైన ప్రాణముల్ ♦ వీడుటొక్కొ?

తే॥ ప్రాణులకుమేలునేయు దా♦ర్వ్యంబు గలుగు,భూమి భారము నేఁదాల్పఁ♦బూడమువిఘ్ను
హేతు విదియొకో? నీయాని ♦ యెగురఁగొట్టు, కాలుఁడై పుట్టితినె జగ♦మేలుకొఱకు?

తే॥ శంబకుం జంపి వజ్రికి ♦ స్వర్గమిచ్చు, పార్థివేంద్ర! పాలనము మా ♦ వశము చేపి
యింద్రియములు స్వవశముగా ♦ నెనఁగఁజేసి, తపము చేసిన విధమిదే ♦ తండ్రిసీవు?.

ఉ॥ కోరఁగఁ దగ్గ పాలనము ♦ కోరిక నెల్లరు వేడఁ బూని యీ
ధారణి కెల్ల దుఃఖమును ♦ దార్చిన యల్పుఁడ నైతి మృత్యువుం
గోరుట దక్కఁ బ్రాణములఁ ♦ గూరిమి వీడని మేను వెంచి యే
నేరి మొగంబు గాంచుటకు ♦ నింకను మేదిని నుండఁ గోరుటల్?

తే॥ కోసలము వీడి యడవి నీ ♦ కొడుకు చేరె, ననుచు విన్నంతనే దివి ♦ కరిగితి వట
తండ్రి! నీమృతి నినియును ♦ తలరి తలరి, బ్రతికియే యున్న వాఁడను ♦ బ్రదుకుగోరి

ఉ॥ జానుగఁ బూర్ణ చంద్రుసకుఁ ♦ జల్లఁదసంబు నొనఁగు లోకన
మ్మాన సితాతపత్రినృప! మానసము దివ్యుల కేని మాన్పఁగా
రాసి బలం బుదారత తి ♦ రంబగు సత్యము నీతి ధర్ముఁ
దోస యడంచు కొంచు నిటు ♦ తూఱితె యెల్లర వీడి స్వర్గముఁ?. 514

తే॥ ఇట్లు పలువిధముల నెలు ♦ గెత్తి యేడ్చు, రామ చంద్రుని తమ్ములు♦రాజ వరులు
చేరి లేపి పట్టుకొన వ ♦ సిష్ఠుఁ డంత, హిత మితోక్తుల నోదార్ప ♦ నెంచుటయును.

తే॥ తాపస శ్రేష్ఠులగు భర ♦ ద్వాజుఁడాది, మునులు నేడు దీవుల లోని ♦ మనుజవరులు
మంత్రులును సైన్యపతులు రా♦ మ విభుఁజేర, వచ్చిరి మనంబులారట♦పడుచునుండ

తే॥ మఱియు రాఁదగు నెల్లరు ♦ మలసి వచ్చి, నిలువఁ బరితపించుచునున్న ♦నృపకుమారు
మోముఁగని బ్రహ్మనముఁడగు♦ మునివరుండు, వాక్యకోవిదుఁడీరీతి♦పలుకఁదొడఁగె.

చ॥ తతమతి సన్న్యసించుటయు ♦ ధర్మమొనర్చుట దక్కఁ నెమ్మదిఁ
బ్రతుకఁగ గోరు పుణ్యులకుఁ ♦ బ్రాపగు సాయమొకండు గల్గునే?.

మృతియును పుట్టువుల్ సహా ♦ జమే కద! ప్రాణుల కెల్ల భూమిపై
శ్రుతి హితపారగుండవు వి ♦ శుద్ధ చరిత్రుఁడవుల్ స్మరింపవే?. ౧౦౫౮

తే॥ స్థిరములేని జన్మంబులు - దెలుపనేల? కోట్లకొలఁదియూసవి కామ - కోపమోహ
దుఃఖసాఖ్యములొందునీ-తోయమెఱిఁగి,యముఁడుదాక్షిణ్యయుతుఁడని-యనఁగదగునె

ఉ॥ పుట్టక మున్నె జీవములు ♦ పోవ జనించుట చూచుచుండమే?
పట్టగు విద్యకల్మి భువి ♦ భారము నర్వదివేల యేఁడు లి
ట్టట్టు చలింప కోర్చి నెల ♦ వారిం ధర్మము కీర్తి నించి యే
ల్లిట్ట గతింప నిట్లు వగఁ♦దీల్పఁడు బాడియె? రాజనందనా! ౧౦౬౦

తే॥ శీలమును ధర్మమును భువిఁ ♦ జెడక నిలిపి, శూలమును చక్రమును వాణి♦ లీలఁ దాల్చి
మూల పురుషులై వెలయుము♦మ్మార్తులకును,కాలమను వలఁబడకుండఁ♦గావశెంబె?

తే॥ ఇంద్రియంబుల కెఱుకయై♦యిలను వెలయు, నన్నిటికిని మూలంబులై ♦యమరుపంచ
భూతములు నొక్కయప్పుడు♦పాలియు నవియె,యనఁగదీనికిఁ జింతింప♦నగునెచెపుమ?

తే॥ పూజ్యమగు పుణ్యమను నేయి ♦ పోసి కాల, మనెడి వత్తిడి విధియను ♦ సగ్గిచేత
జీవితమను దీపము నుద్దె♦సించి నిలుపఁ, గారణములు రెండును తీఱు ♦ నాఱు టరు దె?

తే॥ ఈజగంబున దుఃఖమం ♦ దేమునింగి, యీజగంబుస నరకంబు ♦ నండె మునిఁగి
మరల జన్మించి చిక్కుల ♦ మలఁగుచుండు, పెక్కు వగల జీవుల లెక్క ♦ పెట్టనగునె?

తే॥ వినుత సద్గుణాకర! తండ్రి ♦ యనెడు కతన, సృష్టి కర్తయీబ్రహ్మకుం ♦ జెందరాని
విష్ణులోకంబు నందున ♦ వెలుఁగు చుండె, సతనికీపు గావించు సా♦యంబిఁ కేది?౧౦౬౪

ఉ॥ ఆతని పోక్కై మది ర ♦ వంతయుఁ జింత యొనర్పరాదు పై
నాతని కింతకంఁ నర ♦ యం గడ తేఱు పథంబు లేదు నీ
వాతని కింకఁ జేయఁదగు ♦ నయ్యవి యున్నవి శ్రద్ధతోడ నీ
చేతులతో నొనర్పు మది ♦ చిత్తము శాంతిలఁ గారణంబగున్. ౧౦౬౬

ఉ॥ వాన పడంగ నీటివడి ♦ భాసిలు బుద్బుద పంక్తిభోలు నీ
మేనులఁ గూర్చిచింత మది ♦ మిాఱుట వేఱిఁడి లక్షణంబగున్
మానక బాష్పములిడిచి ♦ మానిసి గాంచు ఫలంబు గానముల్
గాన జలాంజలి నిడుము ♦ గాదిలి తండ్రికి జానకీశ్వరా!. ౧౦౬౭

తే॥ అనుడు శ్రీరాముఁడును చిత్త ♦ సవలఁద్రోచి, యాచతుర్వేద వేది ము ♦ హాతపస్వి
యగు వసిష్ఠుతో గంగకు నరుగు దెంచి, చేయఁదగు కృత్యముల భ క్తిఁ♦ జేయఁబూనె

తే॥ సకల జీవాత్మలకు నొకే♦చందమొప్పి, యెఱుక నొసఁగు మహాత్ముఁడ♦య్యేటమునిఁగి
గురుఁడు తెలిపిన విధులెల్ల♦గొఁతలేక,సలిపి మమ్మాఱు తర్పణ ♦ జలము వదలె.

తే॥ చేయఁదగుక్రియలనుపూర్తి-చేసియవల,మాన్యులగుమంత్రులునుసృపుల్-మానివరులు
తక్కు-వారలు తను చుట్టి - తరలిగాఁగ, జానకి వసించు నప్పర్ణ - శాలఁజేరె. ౧౦౭౦

తే॥ చేరునంతలో భరతుండు ♦ సీతయున్న, పర్ణశాలను గని యొంటిఁ ♦ బర్వఁగుచుంట
గని కరంబులతో మోఁది♦కొనుచుఁగనుల,రోదనముతోడఁ బడె నామె♦పాదములను

తే॥ ఇంద్రియములలో జలనిధు ♦ లేడునున్న, వనఁగ నెఱ్ఱనౌ కన్నుల ♦ బనవి పనవి
వెక్కి-వెక్కి-బాష్పాంబువుల్ ♦ వెల్లువలుగ, విడుచుచుండెను భరతభూ♦విభుఁడు వెలికి

క॥ పెను దుఃఖంబున మునిఁగిన, యనుజుని తన పొడవుచేతు ♦ లమరిచి రాముం
డనువ్రగ నెత్తుచు సీతను, గని జనకుఁడు మనలవీడి ♦ కడచెనె ననుడున్. ౧౦౭౩

క॥ వడఁకూను నెడఁదతోడ, బుడమింబడి యడలి యడలి ♦ పొక్కుచుఁబెలుచ
గడలికవ యనఁగఁ గనుఁగవ, యెడపక బాష్పములు విడిచె ♦ నెన్నువతోడ. ౧౦౭౪

క॥ కలకంఠంబున వనరెడు, జలజాక్షికి భర్తవెంటఁ ♦ జనిన యడవియుఁ
బిలసిల్లెఁ బ్రోలుగా నిపు, డలరాణ్మృతి దుఃఖ జలధి ♦ నడుగుల నిలిపెఁ. ౧౦౭౫

క॥ ముని పత్నులు తల్లుల వలె, జనక సుతను డాసి హస్త - సరసిజములతోఁ
గొని విమల జలములందున, మునిచి యడలు పోవఁ బలికి - మోదించి రొగిఁ.౧౦౭౬

క॥ నలువురు రాజ కుమారులఁ, బొలుపుగఁ. గను పూజ్యరాఁడు ♦ మువ్వురతోఁ వృ
ద్ధుల తోడ సుమంత్రుం డిన, కుల జలనిధి విధుని కడకుఁ ♦ గుములుచు వచ్చెన్. ౧౦౭౭

తే॥ మొదటి వాఁడగు నలువకు ♦ మొదటివాఁడు, తండ్రి వీడి వచ్చితిరె యో ♦ తల్లులార!
యనుచుఁ దచ్చరణాబ్జ చ ♦ యంబు లందు, వ్రాలి కన్నీటి కాల్వలోఁ ♦ బరితపించె.

క॥ వారలు నొక్కఁట రాముని, వారక కౌఁగిలిని చేర్చి ♦ వనట యుబుకఁగా
బోరున రోదించిరి యం, గారమ్ముస నేయి కరఁగు ♦ కరణిఁ గరఁగుచుఁ. ౧౦౭౯

తే॥ అవల నవ్వీరులంగిన్న ♦ యవ్వలచటి, తీయని యెడంద గలుగు వై ♦ దేహిఁ జేరి
చెలువకబ్బిన యప్పటి ♦ స్థితిని గాంచి, కడుపు మండి కట్టుకొని పె♦ల్లడలినారు.౧౦౮౦

తే॥ యోధవరు లయోధ్యంగల - యోగ్యజనము, రాజబంధువుల్ తక్కిన-ప్రజయువచ్చి
క్లిశిత మానసములతోడఁ♦గిట్టిరాము, వేషమును స్థితిగని చాల♦వెగచినారు. ౧౦౮౧

చ॥ పడగల నీడఁబాఁపు దణి - పాన్పునఁ బండుట మాని ధాత్రిపైఁ
బొడమిన లోక నాయకుఁడు - పొందిన తక్కుల నాథుఁ డౌటచే
నడరిన యంటు లోమునిఁగి - యర్ఘ్యా విధు ల్పొనరింప నేగె నా
బడమటి వార్ధిలోమునిఁగె - భాస్కరుఁ డంతట లోక శాంతికై. ౧౦౮౨

భరతుఁడు రాముం బ్రార్థించుట

సీ॥ అనాఁడు కడవఁగా - నవనీపతులు రాజ, బాంధవుల్ మునులును - బలసియుండ
శ్రీరామ చంద్రుండు-చెంతనెయున్న భ,రతుఁ గాంచి వత్స! యీ- హితమువినుము
జనకుఁ డవ్యయ పదం - బునకేగె నతనియా, జ్ఞానుసారముగ రా-జ్యంబు నీదె
మకుటంబు ధరియించి - మహినేల కీలీల, దపసి వేసము నూనఁ - దగునె? యనుడు

తే॥ నీవు కాఅడవులఁ జేరి ♦ యిట్టులుండ, ధర్మమూర్తు లెవ్వరు? పురి ♦ ధర్మమేది?
పాడి నీకంటె మున్నెయీ ♦ వనము చేరె, దానిఁబడసి కొంపోవంగఁ ♦ బూనినాఁడ.

తే॥ మనసు సమ్మతింపని వర ♦ ముననెనిన్న, తగని స్థితి నిల్పియంతట ♦ మగనిఁ జంపి
నట్టి కై కేయి కన్నట్టి ♦ పట్టిగాన, నాకు నీవేషముచిత మ ♦ న్యంబు తగునె?. ౧౦౪

చ॥ జగములు సంతపింప బలు ♦ జాలిని గూర్చిన దుష్టరాలి కిం
బుగ జనియించు పాపగుణ ♦ పూర్ణుఁడఁ గావున నాకుఁ జావఁగాఁ
దెగువయుఁ గల్గ లే దొడలి ♦ తీపియుఁ బోదు తపంబు సేయఁగఁ
దెగడికనుండి తప్పి కడ ♦ తేఁజెద నింత యనుగ్రహింపవే. ౧౦౫

తే॥ కొలముపాడి వీడిన సతి ♦ గుణము, నోర్పు, పరఁగకుండు తపంబును, కరుణవిడిన
ధర్మసుతుకు, పూర్వ వంశ ప ♦ ద్ధతులు నీఁగు, పాలనకు కంటె మేలయి ♦ క్రాలునేమి?

చ॥ జననము తోడ నీకుఁగల ♦ స్వామ్యము, వీడఁగ రానిదౌ సనా
తన కులధర్మమౌ పదవిఁ ♦ దప్పఁగఁ ద్రోసి తపంబు పూనె దీ
వనునెడఁ బట్టుపట్టి నయ ♦ మాతిచి ధర్మముఁ ద్రెంచి క్రింగువా
రిని బలె రాజ్యపాలన వ ♦ రించి చరింతునె నీకుఁ దమ్ముఁడన్? ౧౦౭

ఉ॥ మేళ యిడంగరాని పెను ♦ మేలిమి కూరిమితండ్రి చావఁగాఁ
గారడవిం జరించుచును ♦ కాయలు మెక్కుచు నీవు పోవఁగా
వేఱిమితోడ వంచనము ♦ వెంచి ధరాస్థలిఁ గవ్వికొంటకుఁ
బేరిమి క్రుంగి యున్న తఱిఁ ♦ బేరిచి నాఁచుకొనంగ వైరినే? ౧౦౮

మ॥ భువనాధీశ్వర! తండ్రి చేయు పొరపుఁ ♦ బోరామి లోకాలకుఁ
దవులం జేసిన కైక కీడు భువిఁజెం ♦ దఁ రాక రక్షింపఁ బ్రా
భవ సామ్రాజ్యము నేల రమ్ము జగముల్ ♦ భవ్యంబులం బొంద మా
భవ బంధంబులు డింద నంచు నిటు వి ♦ స్పష్టంబుగా నాడఁగఁ. ౧౦౯

తే॥ భరతు పల్కులు విని వాని - భావమెఱిఁగి, చింతనము చేసియతని నీ - క్షించి వత్స!
నాదు పలుకొండు కలదు వి,నంగఁదగును,చాల దోచింప ధర్మసూ-క్ష్మంబు దెలియు

ఉ॥ శీలము సత్యముఁ దగవు ♦ చెల్మియు నీతియు వాంఛనీయమా
మేలిమి మున్నుగాఁగలుగు ♦ మెచ్చగు సత్పథవృత్తులెల్ల భూ
పాలుర శాసనంబులకు ♦ బద్ధములై భువి నిల్చుచుండు నీ
లీల మనంబు నందు పది ♦ లించి తలంపుము సద్గుణాకరా! ౧౦౯౧

ఉ॥ ఉత్తమ శాస్త్రముల్ వినుట ♦ యుత్తమ బుద్ధి గడించు చుండుటల్
ఉత్తమశీలముం గొనుట ♦ యుత్తమవృత్తుల నభ్యసించుటల్
చిత్తము దేవుపై నిడుట ♦ చింతన సేయుఁగఁ బెద్దవారె కా
సత్తమ మార్గ దర్శకులు ♦ సత్యము నీవుఁ దలంచి చూడుమా. ౧౦౯౨

తే॥ ఆమహాత్ము లెవ్వారని ♦ యడుగ వలతే?, యెల్లవిధముల మనసున ♦ నెంచిచూడ
తల్లిదండ్రులు దక్కనీ ♦ ధరణియందు, వేఱెవరు లేరు నిక్కంబు ♦ విమలచరిత!

మ॥ జను లభ్యాసము సేయు శాస్త్రముల వై ♦ శారద్యముం గొన్న పా
వన చారిత్రిక! తండ్రి చూడ్క గొని నం ♦ భావ్యాన్వయాచిత్యభా
వనతో దానిని సమ్మతించితిని నీ ♦ ప్రార్థించుటంజేసి వీ
డినచో నయ్యది సద్గుణం బగునె? పా ♦ టింపంగ లేవే మదిఁ?. ౧౦౯౪

క॥ తనయులు తలిదండ్రులకుఁ, ఘన కీర్తిని కూర్చుటకొ? య ♦ ఘంబగు నిందం
బెనుచుటకొ నీవచెపుమా? జనియించిన ఫలము సుజన ♦ నన్నుత చరితా! ౧౦౯౫

ఉ॥ ఏను దురాశచే జనకు ♦ నీభవమందునఁ గల్గ రీనిగాఁ
బూనిచి రౌరవంబున గు ♦ భుల్లునఁ ద్రోచి వినోదసౌఖ్యనం
ధానక రాజ్య భోగములఁ ♦ దాల్మిని పొంది రహింపనేర్తునే?
మానవుఁడైన వాని కిహ - మాత్ర సుఖంబులు సుస్థిరంబులే?

చ॥ ధరణి నొసంగి సత్యమునఁ - దప్పక నిల్చిన తండ్రి పల్కుచే
భరత! ధరిత్రి నీదెయగు- ♦ బాలన సేయుఁగఁ దగ్గ నత్త్వముం
బొరసిన నీదెయౌ మహిఁ బ్ర ♦ భుత్వపు టర్హత నీకెయున్న దిం
కరమర లేల? యేలుకొను ♦ మయ్య జనంబులు సంతసిల్లఁగన్. ౧౦౯౭

తే॥ అనుడుభరతుఁడిట్లనుజ్యేష్ఠుఁ♦డగుచుఁబుట్టి,మూఁడులోకంబులనుసాటి♦మొనయకుండు
నీవ నాదిరాజ్యంబని ♦ యెంచితేని, నీక యొనఁగితి రమ్ము మ♦న్నించి మమ్ము. ౧౦౯౮

ఉ॥ భూమి సమస్తము గలఁగి ♦ ముచ్చిరు చుండఁగఁ జూచి చూచి పై
నీమనమందు దోఁచు లలి ♦ నే యొనరించితే? కలంకదేఱఁగాఁ
బ్రేముడి వచ్చి మమ్ముఁ గయి ♦ వీడక ప్రోవుమ యంచు దీనతన్
రామ పదాంబుజంబులుక ♦ రంబులఁ బొయక పట్టుఁ బట్టుడున్. ౧౦౯౯

తే॥ నెనరు మనసున నీ♦యిచ్చ ♦ నేర్చినట్లు, నేల యిచ్చుట కొనుటలు ♦ నీతియగునె?
నిందకై జంకి జనకుండు ♦ సీకునొనఁగ, నాఁడు నమ్మతించిన యేండ్లు♦నేఁడె చనెనె?

తే॥ సత్యమొక్కటి దక్క యీ♦జగము వేఱు, పూతగుణమున్నదని చెప్పఁ♦బూనునేమి?
సత్యమున నుండి జాఱు దు♦ష్కృత్యమయగుఁ,గాని వేఱొండగునె నీవ♦కాంచుమయ్య

క। ముదమున జనకుని యానతిఁ, బదనాల్గేండ్లేను వనుల ♦ వసియింపంగా
నదమలమతివై యంతకు, వదలక నాయాజ్ఞ సేవ ♦ వసుధం గొనుమా. ౧౧౦౦

తే॥ తండ్రి యపుడె కిరీటంబుఁ♦దాల్పు మనఁగ, నతని యాజ్ఞ మీఱఁగ జంకి♦యనుమతించి
నాఁడ నదియెంచి నావచ♦నంబు దాఁటఁ, దగునె? పని వినుముంకఁ జిం♦తనమువలదు.

వసిష్ఠుఁడు రాముఁ డయోధ్యకు రమ్మని కోరుట

ఉ॥ తేజిత సత్త్వశాలియగు ♦ ఘీరుఁడు రాఘవుఁ డిట్లు వల్క వి
భ్రాజిత కీర్తిశాలి ప్రతి ♦ భ్ఞ భరతుండు వచింపఁ బూన నం
భోజభవాత్మజుం డనియెఁ ♦ బూర్వ నిరూఢ పరాక్రమాఢ్యులౌ
రాజుల సచ్చరిత్రములు ♦ శ్రద్ధను విన్మరియాట దీఱఁగన్. ౧౧౦౫

ఉ॥ తొల్లి వరాహమూ ర్తియయి ♦ తోయజ నేత్రుఁడు కోఱ పంట జా
బిల్లి కలంకి మట్లు కసు - పింప ధర♦ జలరాశి నుండి యు
త్పుల్ల మనంబుతోడ జస ♦ ముల్ పరితోషమునొంద నెత్తి నాఁ
డుల్లసిత ప్రకాశమున ♦ నొప్పుచు నెప్పటియట్ల యుండఁగన్. ౧౧౦౬

మ॥ విల యాంతంబునఁ బంచ భూతములు ని - ర్వీర్యంబులై తేజముల్
ఖిలియ♦ దత్త్వము లెల్ల లీనమగుడుఁ ♦భూతేశుఁడా విష్ణు వీ
జలరాశి♦ సృజియించి యందు బవ♦ళించి ♦ శ్రీతిం గనంగోరి ని
ర్మలమూ మేటి వెలుంగు రూపమున ని ♦ ద్రం జెందె మత్స్యాకృపై. ౧౧౦౭

తే॥ ఉన్నతులగు వేల్పులకుఁ బీ ♦ యూష మొసఁగు, కడలి వంటి నల్లని మేను♦గలుగువాని
నాభియందు పుట్టిన నలి ♦ నంబు నుండి, యఖిల జగముల సృజియింప ♦ నజుఁడుపుట్టి

తే॥ అవ్విధించి జగంబుల ♦ నివ్వటిల్లఁ, జేయుచోఁ గల్గెఁ దొలుత వి - శిష్టమైన
మీ మహాన్వయ మందలి ♦ మేదినీశ, వరులు నెఱి దప్పు వారలే ♦ వఱకు లేరు

తే॥ శ్రుతులుశాస్త్రములిహపర♦సుఖములొందఁగఱపుగురుఁడెపోఘనుఁడుజ♦గంబులందు
తండ్రు లై దుగురం దని ♦ తద్జ్ఞు లండ్రు, నిక్క మిదియుఁ గుమారక! నీవెఱుఁగవె?

తే॥ సదమలాత్మక! యేను శా - స్త్రములు పెక్కు, లెలమి నేర్చిన ఫలము నా♦కెనయునట్లు
నాదు పనుపు గాదనక వె ♦ న్కకును వచ్చి, రాజ్య భారంబు పూనుము ♦ రామభద్ర!

తే॥ అట్లు పలికిన కులగురు ♦ నరసిరామ, చంద్రుఁడీరీతిఁ బల్కు–నం ♦ జలి ఘటించి
సర్వ శాస్త్రార్థ వేత్తలు ♦ సద్గుణులరు,కల వె మీరెఱుంగని ధర్మ ♦ గతులు ధరణి?

చ॥ అగుదురు గాక సద్గురువు ♦ లౌదురు గాక ఖ్యాత సూనులే
యగుదురుగాక దైవతము ♦ లౌదురు గాకయుఁ దల్లి దండ్రులే
యగుదురు గాక సత్యసుతు ♦ లాడి తొఱుంగమి కడ్డు లాడుటల్
తగునొకొ? మిమ్ముబోఁటి గుణ ♦ ధన్యులకుం దలపోసి చూచినన్?

ఉ॥ తల్లి విధించెఁ జేయుమని ♦ తండ్రియు నుత్తరు విచ్చియయ్యెఁ బై
జెల్లుదునంచు నియ్యకొని ♦ శీర్షమునన్ వహియింప కేగు నా
ప్రల్లదు పుట్టుకంటెఁ బడు ♦ పాటుల మంచియుఁ జెడ్డ గాన కే
పొల్లగు లంపటన్ దిరుగు ♦ ప్రొక్కఁడి కొక్క భవంబు మేలెకా?. ౧౧౧3

చ॥ ఎదుట విధించు పెద్దల యు ♦ భీప్సితముల్ నెఱవేర్తు నంచు బెం
పొదవఁగ సమ్మతించితి న ♦ మున్నత మానస మందు మీరలా
పదపడి యిట్టు లాజ్ఞ యిడు ♦ వారలు! నేనెది చేయు టొప్పుగున్
ద్రిదశే ముసీంద్రవంద్య! యుప ♦ దేశము చేయుఁడి ధర్మ సమ్మతిన్.౧౧౧౪

చ॥ అనుడు వసిష్ఠ మౌని యిఁక ♦ నాడఁగ నెయ్యది లేదయంచు శం
కను గొని యూరకుండె నటఁ ♦ గైక సుతుండను నట్లులైన మే
దిని పరిపాలనం జలుపు ♦ దిష్టము చిత్తము గల్గు వారలే
గానకొని యేలసి; యితనిఁ ♦ గూడి వనంబులనే చరించెదన్. ౧౧౧౫

తే॥ అనఁగ నత్తఁ వేలుపు ♦ లది యెఱింగి, గుంపులై తమ్ముఁడన్నను ♦ కొంచుఁ బోవ
మన తలంపులు సఫలమ్ము ♦ నెనయఁజాల, వనుచుఁ జింతించి యిట్లని ♦ రందఱు విన.

చ॥ వినుత గుణాఢ్యుఁడై న రఘు ♦ వీరుఁడు ధీరతఁ దండ్రి యాజ్ఞమై
వనులఁ జతుర్దశాబ్దము ల ♦ వారణ రీతిగ నుండువాఁడు స
న్మనమునఁ గైక పుత్త్రుఁడు జ ♦ నంబులఁ బ్రోచుచు రాజ్యమేలువాఁ
డినకుల వార్ధి సోములకు ♦ నియ్యది యుత్తమ ధర్మమై తగున్. ౧౧౧౭

ఉ॥ దేవత లిట్లు పల్క జగ ♦ తీ తనయా వరుఁ డంత నానుడుల్
త్రోవఁగ రాని వయ్య మది ♦ దొడ్డగ మోచన సేయ వయ్య నే
నీవని నుండు కాల మది ♦ యెంత? పదంపడి వత్తు నయ్య ని
న్నీవిధి వేఁడికొందు నని ♦ యిచ్చ గ్రహించెను తమ్ము హస్తముల్.౧౧౧౮

చ॥ ఇటులను నన్నకయ్యనుజుఁ ♦ డిట్లను నేమనువాఁడ నిందుపై
నటులె చతుర్దశాబ్దముల ♦ యమ్మలునాఁడె పురంబు చేరఁగాఁ
దటుకున రమ్ము రాకయటు ♦ తప్పిన నీపదమాన సుమ్ము ప్రో
త్కటతర వహ్నిఁ జొచ్చి కడ ♦ గాంచెద నాఁడె సురల్ నుతింపఁగన్

తే॥ అట్లు శపథంబు చేసి హృ ♦ దబ్జమందు, నెగులు విడిచెను భరతుండు ♦ పొగడుగుడిచె
నడరు సత్కీ ర్తి తనకంఱె ♦ బొడవుగాఁగఁ, గాంచు రామచంద్రుఁడు సమ్మ ♦ తించెనంత

చ॥ భరతుఁడు వేఱొకం డరుదు ♦ భావన చేసి మహాత్మ! పాదుకల్
స్థిరమతినిమ్ము తత్ప్రతిని ♦ ధిత్వము పూని ధరిత్రిఁ గాచి నీ
కరుణ గడింతు నన్నఁ బద ♦ కంజములం ధరియించు వానిని
ర్జరులకు నొందరాని స్థిర ♦ సౌఖ్యము లిచ్చెడు వాని నిచ్చినన్.

ఉ॥ వారక బాష్పధార లొద ♦ వంగల కన్నులతోడ ధూళి యొ
ప్పారిన మేనితోడ నమ ♦ రాది సమస్త జనాళి దుఃఖ ని
స్తారక రామ పాదుకల ♦ నమ్మతి రత్న కిరీట లీలఁ జొ
క్కారముగా ధరించి రఘు ♦ కాంతుని వీడ్కొని యంతఁ గ్రమ్మఱన్.

క॥ జననులు బంధులు పెద్దలు, మునులును సచివులును పౌర ♦ ముఖ్యులు తక్కుం
జనములు భరతుని వెంటనె, చనియెం జన లేక రామ ♦ చంద్రు నెడయుచున్.

తే॥ ధర్మశాస్త్ర వీరుఁడు భర ♦ ద్వాజుఁడేగె, మరలె సింగిని కూడిన ♦ సురగణంబు
కూర్మి మిత్రుండుగుహుఁడు వీ ♦ డ్కోలువడసి, భరతు వెంటనెచనెదుఃఖ ♦ భరితుఁడగుచు

సీ॥ ఈపాదములె కదా ♦ యింద్రాది సురల కా, పదవేళ నొదవెడు ♦ పట్టుగొమలు
ఈ యంఘ్రులే కదా ♦ శ్రేయంబు లొసఁగ గూర్చు, పావనగంగకుఁ ♦ బభవ గృహము
ఈచరణములెకా ♦ యింద్రియ జేతలౌ, యతివర హృదయ గే ♦ హముల దివెలు
ఈపదములె కదా ♦ యింతి యహల్య పా, పంబుల మాన్పిన ♦ పరుసవేది

తే॥ అనుచు భరతుండు తనినింద ♦ కాదుకొనిన, పాదుకల మస్తకంబున ♦ భక్తిఁదాల్చి
గంగదాఁటి పాడ్డె చెడు ♦ కాడుఁబోలు, పురము సాకేతమును చొర ♦ బుద్ధిగొనక.

శా॥ నందిగ్రామమునందు పాదుకల నం - దం బొప్పఁ దాపించె తా
ముందుం బోలెనె రామసన్నిభ సుఖం ♦ బుంబొంది రాజ్యంబు రా
జేందుల్ భక్తిని గొల్వ మోదమున ♦ కేకుల్ ప్రశంసింప స
ద్బృందంబుల్ సుఖయింప నేలె భువన ♦ శ్రేయంబు గేయంబుగాన్.

ఉ॥ రాముఁడు చిత్రకూట శిఖ ♦ రంబున నుండెడిఁ జూత మం చయో
ధ్యామనుజుల్ ప్రియంబు మెయిఁ ♦ దప్పక వచ్చుచు నెమ్మనంబు లో
లామతి సేయువారని త ♦ లంచుచు నచ్చటు వీడి దక్షిణా
శాముఖుఁడై యతండు చనె - జానకితో ననుజన్మతోడుతన్.

అయోధ్యా కాండము సంపూర్ణము

శ్రీ రామచంద్రార్పణ మస్తు.

ఓమ్. తత్. సత్.

శ్రీ

కంబరామాయణము - ఆరణ్యకాండము

౧. విరాధ వధ పటలము. (౬౨)

చ॥ మనుజవిభుండు సత్త్వగుణ ♦ మాన్యుఁడు జీవ హృదంతరాత్మయై
మననము సేయఁ జేయ మహి ♦ మం బొనఁగూర్చెడు వేదముల్ విరిం
చనుఁడుఁ దపంబుసేసి కనఁ ♦ జాలని సర్వ జగత్ప్రభుండు మా
మనమున కందువాఁడొ? పలు ♦ మార్గములఁ గమనించి చూచినఁ.

ఉ॥ ముత్తియముల్ కుదించి నటు ♦ ముచ్చటఁ గూర్చు స్మితంబు మోమునఁ
హత్తిన సీతతోఁ యువకు ♦ లాదటఁ జిత్ర శరాసనంబులఁ
జొత్తిలఁ దాల్చి పత్రఫల ♦ శోభితవాటి భవాబ్ధి పారగుం
డుత్తముఁ డైనయత్రి వన ♦ మొప్పుగఁ గాంచిరి వారుముందటఁ. ౭

చ॥ గొనకొని భూమి భారము క ♦ కుప్పల నిల్చి వహించు మత్తవా
రణములఁ బోలె వారు ముని ♦ రాజు వనంబునఁ జొచ్చి ముప్పగఁ
దునిమి ప్రశాంతమైఁ దపము ♦ తొట్టఁగఁ జేయు మునీంద్రుఁ గాంచి వం
దన మొనరించి నిల్వఁ బ్రమ ♦ దంబును పొందె నతండు పొంగుచుఁ. ౩

ఉ॥ బందుగులెల్ల గీమునకు ♦ వచ్చినచో గృహమేధి సంతసం
బందు విధాన నతి ముద ♦ మంది కుమారకులార! మీర లి
ట్లొందఁగ దర్శనం బొసఁగ ♦ నొక్కట దేవతలుఁ జగంబులుఁ
బొందుగ వచ్చి నట్లడరెఁ ♦ బుణ్యుఁడనై తి నటంచు మోదిలెఁ. ౪

ఉ॥ అతనితోడ నాఁడచలు ♦ నర్మిలిమై వసియించి సాధ్వియుఁ
బూత చరిత్ర యత్రిముని ♦ పుంగవు దేవ్యనసూయ సీతకుం
బ్రాఁతి నొసంగు గంధ ఫల ♦ వస్త్ర సుభూషణరాజిఁ గొంచు రా
మాతిలకంబు రా విబుధ ♦ మాన్యులు దండకఁ జేరి రంతటన్. ౫

సీ॥ మదవారణంబులు - పదునాఱు నంత రెం, డంతల సంఖ్య పం - చాసనములు
పదునాఱు శరభముల్ - గుదిగాఁగఁ గూర్చిన, ముమ్మొన వాలు చే ♦ బూని పట్టి
జుంజుఱు జేగుఱు - బొంపంపుఁ దలవాఁడు, విషగిరి నడచె నా - వెలయువాఁడు
క్రొ మ్మొగుల్ వసియించు♦కొండలు కాలఁద్రొ,క్కుఁడు దూదివలె లేవ-నడచువాఁడు

తే॥ వ్రణము లట్లు ప్రకాశించు-వనుల నుండి,మిడుఁగుఱులురాల రవిక్రుంగ-మిన్ను వడఁక
నవనియును దద్దఱిల్ల మహాబలిష్ఠుఁ, డైన యముని చేనయును కా -ర్య్యంబు నొంద.

సీ॥ సింహాసంఘము ప్రవే - శించి గర్జించెడు, శ్రవణ కందరముల - ప్రక్కలందు
నెల్లదిశల విల - సిల్లెడు మేరు శి, ఖరములు పోఁగుల - నొరయు చుండ
మొగుళులనందునఁ - బొడసూపు నెఱుని, యాకసమోయన . నతిశయిల్లి
నల్లచేఁ దడిసిన - నల్లని కాయంబు, చందన సిక్తమా - చందమొప్ప

తే॥ వీరులను తురంగమముల - వారణములు, నరదములను సింగంబుల - వ్యాఘ్రములను
చిక్కువాని నెల్లను కొండ - చిలువలందు, గూర్చు దండలు కుత్తుకఁ-గొమరుమిగుల

ఉ॥ కొండలఁ బోలె శూలమునఁ - గ్రుచ్చిన యేనుఁగులం గరంబు లొం
డొండుగ నంది యీయఁగ మ - హోన్నత పర్వత కందరంబు నా
నుండెడి బాకినోట నొక - యోరను ముడ్చి మెదించి మ్రింగుచుఁ
మెండగు నాఁకటం దనిసి - నొకొనకుండెడు బొట్టపొట్టతో.

ఉ॥ పన్నగరాజ రత్నముల - బంధురలీలఁ బొదింగి వానితోఁ
బ్రన్నన రాహు పాశమునఁ - బట్టి దిగీశ విమాన పంక్తులఁ
గ్రన్ననఁ గూర్చి ఋక్షములఁ - గట్టిన మాలికలోన గాములఁ
మన్ననఁ జేర్చితాల్చు జయ - మాలిక వక్షమునఁ రహింపఁగఁ.

ఉ॥ సంజను వహ్నిఁ బోలి పరు - సం బయి యెఱ్ఱఁ దనంబు మీఱు నా
ఁజుంజులు వెండ్రుకల్ విరియ - శోభన వారణ కుంభమట్లు లు
బ్బంజను భాలభాగమున - వాసవ సామజ భాల పట్టముఁ
రంజిలు పొన్ను పొన్ను రద - నంబులు చొక్కముగా నెలుంగఁగన్. ౧౦

తే॥ నలుపు మీఱుంగఁ గ్రూర గు-ణంబుపొంగ,నలుకఁ దగియున్న కొడిమెని-పాగ్నులట్లు
పొలయఁ దామసమను నిరుల్ -పూతగాఁగఁ,బూసికొనివచ్చుకలికాల-మోయనంగ.

ఉ॥ చంపిన వేఁగిచర్మములె - నన్నని వల్వగ దంతి చర్మముల్
జంపగు నుత్తరీయముగఁ - జాలగు దిగ్గజ మస్తముక్తముల్
పెంపగు నందుకంబులుగఁ - బెన్చిన లావగు కొండ చిల్వలే
సొంపగు కాసెగాఁ గయిఁద్రి - శూలము దాల్చి హరుండు నాఁదగన్. ౧౨

తే॥ ఫణి ఫణామణి ఖచిత కం ♦ కణము లొప్పు. చేతులందున వలమురి ♦ చిందమమరఁ
జేయు కడియంబులును దాల్చి ♦జేబులైన, మీసములఁ గిల్లువాసన♦మిగులఁ గొలుప.

శా॥ కైలాసంబును మేరు భూధరము ను - గ్రసూర్ఖ్రిఁ జెండ్లంబలెఁ
దూలందన్ను బలిష్ఠ పాదములతో - దుర్వార వేగంబుతో
వేలావేష్టిత భూతలంబు తనతో - వెన్నంటి రా నాదితే
యూలోకంబుల నంతరంగముల స - ల్లాడించు రౌద్రంబుతో. ౧౩

ఉ॥ స్థూలములైన భూతములు - చొక్కముగా నొక రూపమందెనన్
పోలిక వాఁడు మేఘ రవ - ముం దలపించు నెలుంగు వాఁడు గీ
ర్లాలసుఁ డిచ్చనిచ్చు నొక - లక్షయు నిర్వదియైదువేల నా
గాలి బలంబు గల్గిన య - జాండ భయంకర దుష్ట కర్ముఁడున్. ౧౫

చ॥ బెడిదములైన గుంపు మగ - పిడ్డులఁ బోలిన క్రూరకృత్యముల్
సడపెడువాఁడు కూళుఁడు చె - నంటి విరాధుఁడు డాసి వృక్షముల్
బెడియుచుఁ బెల్లగిల్లఁ బృథి ♦ వీ ధరముల్ వడి వ్రీల రేఁగి దుం
దుడుకున దొడ్డ విండ్లు గల - దోగ్ధలవీరులఁ గాంచి కేరుచున్. ౧౬

ఉ॥ కోఁతులఁ జూపుచున్ బఱపు ♦ కొండ గుహంబలె నోరువిప్పుచున్
మీఁదికి యదల్చి నిల్మనుచు ♦ మ్రింగెడు పోలిక వచ్చి తెప్ప ల
ట్లాఱుచుసఁతలోన వీక ♦ చాంబుజ మందు వసించు హంసి నా
సారు వహించు సీతఁగొని ♦ చయ్యన వ్యోమ పదంబు ముట్టఁగన్. ౧౭

మ॥ పురుషశ్రేష్ఠులు వానిఁ గాంచి మిగులం ♦ బొల్వారు కోపంబుతో
శరముల్ విండ్లను గూర్చి వెంటఁ జనుచున్ ♦ జా వేడి యిట్లల రా
జరుగంజూచెదు రాక్షసాధమ! యెటే ♦ చందాన నీవేగినన్
బరియల్ సేయక వీడఁ బోము నిలుమా ♦ పందా! యనన్ దైత్యుఁడున్.

మ॥ తొలి వేల్పిచ్చు వరంబుచేత నసువుల్ ♦ త్రుంగింపలేరెవ్వరున్
బలిమిన్ ముజ్జగ మొక్కఁ డై యెదిరి నన్ ♦ భంగింపఁగా లేదు నే
నిల నేకై దువు లేక యే యెసఁగి నూ ♦ యింతున్ సమస్తంబు మీ
కెలమిం బెట్టితిఁ బ్రాణ భిక్ష చనుఁడెం ♦ దే నీ చెలిన్వీడుచున్. ౧౯

మ॥ అన శ్రీరాముఁడు దంత కాంతు లొలయన్ ♦ హాసంబు గావించి యా
దనుజుం డెన్నఁడు పోరెఱుంగఁడు భుజో ♦ త్సాహంబు దర్పంబు నొ
క్క నిమేషంబున నూఱుశిల్లి సమయుం ♦ గాకంచు లోనెంచి ని
స్వన పూర్ణంబుగ నారి లాగుచు ధను ♦ ష్టంకారముం జేయఁగన్. ౨౦

విరాధయుద్ధము

తే॥ విరిసి యూర్ధ్వని సాగర ♦ వేష్టితంబు, కుధర భరితంబునైన యీ ♦ కువలయంబు
నమర నాగాది లోకంబు ♦ లధిగమించి, యశనిపాతంబు చందాన ♦ సతిశ యిల్లె. ౨౧

తే॥ వంచక బిడాల వదన గ ♦ హ్వారము నందు, చిక్కి తపియించు చిల్క నాఁ ♦ జెలఁగుసీత
నిలను వదలి దైత్యుఁడు సుంత ♦ చలితుఁ డగుచు, నంజనాద్రిఁబోలినరాము ♦ నడరి తాఁకి

శా॥ బేతాళాదుల యాఁకలిం దనుప వి ♦ ద్విడ్భృంద కీలాలముల్
భీతుల్ ప్రేతి నొనంగి వారి వినుతుల్ ♦ చేకొంచు నాదిత్య హృ
ద్గీతిం గూర్చుచు బాడబానల శిఖా ♦ దీవ్యత్ప్రభాయుక్తమై
చేతం దాల్చిన శూలముల్ విసరె నా ♦ శ్రీరాముపై నుద్ధతిన్. ౨౩

ఉ॥ దిక్కులు దిక్పతుల్ సురలు ♦ దిక్కరులుల్ భువనంబు సర్వముల్
దిక్కజి వెక్కసంపడ ను ♦ దీర్ణ హలాహల మట్టురాగ, న
మ్యక్కలశైలమట్లు కన ♦ కాచల మట్లు వెలుంగు చాప మం
దొక్కయలుంగు గూర్చి చెవి ♦ యొందఁగ లాగుచు రాముఁ డేయఁగన్.

తే॥ అసుర కుల మెల్ల నేఁడె పొం ♦ గాఁ తెననఁగఁ, బట్ట పగలునక్షత్రముల్ ♦ పడియెననఁగఁ
దుండ్లు తుండ్లయి శూలఁపుఁ ♦ దుంట లెల్లఁ, జువ్వలట్లులఁ బఱచుచుఁ ♦ బొమ్మెదిశల.

చ॥ సురలకు మృత్యు హేతువగు ♦ శూలము త్రుంగుటఁ జూచి రక్కసుం
డురవడిఁ జేతుల మలల ♦ నూడ్చి రఘూత్తము పైనవై వ న
గ్గిరులను వజ్ర సన్నిభ ని ♦ కృంతన భల్లము లేసి త్రుంప నా
పరియలు వానిపై మరలఁ ♦ బాటి శరీరము నొవ్వఁ జేయఁగన్. ౨౬

తే॥ దైత్యుఁ డంతట నొక మహా ♦ తరువు వెఱికి, విష్ణు లెవ్వని తత్త్వంబు ♦ వేడ్కఁ గాంత్రు
ధర్మ ముద్ధరింపఁగ నేఁడు ♦ ధరకు దిగియె, ప్రణవ మంత్రార్థ మెవ్వఁడా ♦ రామునేనె.

క॥ వీరుఁడు రాముఁడు నాలుగు, నారసముల దానిఁ ద్రుంచి ♦ నాటించెను నా
ఱాఱు శిత శరము లసురుని, వేరురమున బాహువులను ♦ భీకర లీలన్.

తే॥ కంటకములు వేష్టింప ముం ♦ గాళ్ల తోడఁ, దీయ నెంచి నంకటపడి ♦ దేహమును వి
దిర్చికొను నేదువలెఁ దన్ను ♦ దివిరినొంచు, ములుకులూడమేనినివాఁడు ♦ ముడిచివీడ్చె.

ఉ॥ నిప్పుల వంటి ములుక్కు లవ ♦ సీవిభుఁడేయఁగ నవ్వి మేనిపైఁ
గప్పక దూతి దూయుటయుఁ ♦ గష్ట విచేష్టితుఁడైన కూళయుల్
గుప్పున మేనినుండి వడి ♦ గ్రొచ్చిన గంటుల రక్త ధారలన్
దొప్పగఁ దోఁగి నత్వమును ♦ త్రుంగఁగఁ డెల్వి నశించి నిల్వఁగన్. ౩౦

చ॥ పిడికిటి పోరునందు బహు ♦ విశ్రుతవీరులు రామలక్ష్మణుల్
చెడని వరంబు గొన్న బల ♦ శీలి యితండు శరాళిచేతఁ జా
వఁడు మరల్ రణంబునకు ♦ వచ్చు నటంచు నరాసి దూసి కే
లెడయఁగఁ ద్రుంతమంచు ♦ ననురేసు భుజంబుల నెక్కి నాతఁడున్.

తే॥ పొంగిపాఱెడు శోణిత ♦ పూర మొప్ప, సుంత దెలిసి భుజంబుల ♦ శూరవరుల
నొక్కి నడక పదింతలు ♦ మిక్కుటముగ, గగన వీథిని పఱచె న ♦ గ్గలిక మెఱయ. ౩౭

తే॥ కనక గిరిఁ జుట్టు చంద్ర భా ♦న్క-తులఁబోలి,యిరువురొప్పారనసురయం♦బరమునందు
ర క్తకాయంబు తోడ ను ♦ ర్వడి గదించి, దిరిగె గిరగిర శరధి మం ♦ దరము మాడ్కి-.

ఉ॥ బంగరు చాయ వాఁ డసిత ♦ వాడిద వర్ణము వాఁడు భాహులక్
రంగరుచుండ మింటికిఁ ద్వ ♦ రక నెగయంజను సోకు చూడఁగా
సంగడి నన్నలం గొనుచుఁ ♦ జయ్యన మింటికి నేగు పాడి రూ
పుంగొని యొప్పు పక్షికుల ♦ పుంగవుఁ దార్క్ష్యుని బోలె నత్తఱిన్. 3౨

క॥ కరుణా కరుఁడగు తనపతి సురరిపుచేఁ బడఁగ సీత ♦ ♦ సుడి వడి హాంసక్
దొరఁగిన హాంసిం బలె వా, డొరసిన సుమవల్లి వోలె ♦ నుర్వర వ్రాలెన్. 3౩

తే॥ పదముపడి లేచి వేఱొండు ♦ పలుకఁ దోపఁ, కునికి నడు మసియాడ నా ♦ దనుజునంటి
చనుచుఁ బల్లి బోలిన దయా ♦ గుణుల వీడి, తన్ను భక్షింపుమని సీత ♦ ధరణిఁగూలె.

తే॥ పనవి పలుకులు తడఁబడఁ - బ్రాణములును, వాడఁ జేష్ట దక్కిన సీత - పగిది యెఱిఁగి
యన్నఁ గనుఁగొని లక్ష్మణుఁ - డార్య! దేవి, పరితపింప నిట్లుండుట - పాడియె? యన.

చ॥ జరుగఁగఁ దగ్గ త్రోవ యిటు - సాగుట మేలె యటంచు నెంచితిన్
దొరకొని వీనిఁ జంపుటది - దొడ్డయె? యంచు హసించి రాఘవుం
డురుతర పాదఘాతమున - నుర్వరఁ గూలఁగఁ దాఁప వాఁడు పెం
దరువు ప్రభంజనాహతికి - ధారిణిఁ గూలిన పోల్కిఁ గూలుచున్. 3౫

చ॥ ధరఁబడి రోఁజుచుండఁ గని - దైత్యుని రాజకుమారు లిద్దఱు
ద్ధురతర బాహుమూలములఁ - ద్రుంచుచుఁ దూక వి రాధుఁ డుగ్రుఁడై
యురవడి సూర్యచంద్రుల న - ముద్ధతి మ్రింగఁగ వచ్చు రాహు వ
ట్లిరవుగ రామలక్ష్మణుల - నెత్తుగడం గబళింప వచ్చుడున్ 3౬

చ॥ వ్రణముల నుండి యోడిగిలు - రక్తము పై పయి వృద్ధినొంద దు
ర్గుణుఁడగు దైత్య ప్రాణములు , క్రుంగమి రాముఁ డెడంద నెంచి ల
క్ష్మణుఁగని గుంట ద్రవ్వము ని - శాచరుఁ బూడ్చుట యుక్తమన్న స
ద్గుణయుతుఁ డొక్క- పల్లమును - క్రొచ్చెను బాణబలంబునన్ వడిన్

చ॥ నదుల జలంబునందు జత - నంబున దోమిని పాచితంబుకై
వదలక ముంచునట్లు రఘు - వర్యుఁడు త్రోవఁగరాని దొడ్డ యం
గదలఁ దొలంచు భక్త జన - కామదమైన పదంబు తోడ నా
మదయుతుఁడైన రక్క-సుఁడు - మ్రింగఁగ బల్లమునందు త్రోవఁగన్

చ॥ తొలుతను బ్రహ్మయై నెగడి ♦ దొడ్డ యజాండము సృష్టిచేసి యం
దుల వడిఁ దానొకఁడుంగను ♦ త్రోచిన రాముని కాలి తాఁకుచే

సలఘుఁడు సోఁకు ప్రాశ్వమల ♦ కాధిపుఁ డిచ్చిన శాపశక్తిచేఁ
గలిగిన ఘోరరూపమును ♦ గ్రక్కునఁ వీడి గమించె మింటికిన్. ౪౭

తే॥ ఎగిరి గంధర్వుఁడై నిల్చి ♦ యింద్రియముల, విషయములకు వశంబయి ♦ వీఁగుబుద్ధి
మాఱు సుజ్ఞానియై భక్తి ♦ మనసు నందు, గలుగ రాఘవు వినుతించె♦గారవమున. ౪౩

విరాధుఁడు రాముని వినుతించుట.

చ॥ శ్రుతులు నుతించు సీదగు ని ♦ శుద్ధ పదంబులు సర్వలోక సం
గతములు గాఁగ వ్యాప్తిగొనఁ ♦ గాఁ గడ మంగము లెట్టి వ్యాప్తివో?
రతసపుఁ డెంకి యందుసఁ ది ♦ రంబుగఁ గాక యొకండొకంటి తో
నతుకని పంచ భూతెముల ♦ యందును నిల్చిన నిఁ భరించునే? ౪౪

మ॥ గజనాథుండు జలగ్రహ గ్రహణ దుఃఖంబంది కేలెత్తి యో
త్రిజగద్వంద్య! ముకుంద! దేవ! శరణా ♦ ర్థింజూడవే ప్రోవవే
భుజగాధీశ్వర తల్ప! యంచుఁ బిలువం ♦ బూర్ణాను కంపామతిఁ
నిజ సంశీలత దంతిఁ గాచితివి ని ♦ ర్ణిద్రాప్ర మేయాకృతీ! ౪౫

తే॥ ఇహపరంబులు గన నడు ♦ నెడను నిలిచి, స్థిర కృపాకటాక్షంపు వీ ♦ చికలఁబరపు
దేవ! నీవొకో! ధర్మసు ♦ స్థితిని మనుప, నొంటరిగ గాలిపడగ నా♦నొలయుచుంటి. ౪౬

ఉ॥ పుట్టుట గిట్టు టాటలుగఁ ♦ బూన్చిన దేవ! విరాగ పూరుషుల్
పుట్టిన వారి పూర్వగతి ♦ పోవునె? తక్కినవారి కై వడిఁ
బుట్టుదురేమి? తొల్లి తమ ♦ పొందిన సంస్థితిఁ బొందు టబ్రమే?
యిట్టలమైన సద్యశము ♦ నెల్లెడ నించిన రాఘవేశ్వరా! ౪౭

చ॥ భయమును కూర్చునట్టి భవ ♦ వారిధి దాఁటఁగ నాశ్రయంబుగా
నయగతిఁ బూను సర్వమత ♦ నాయకులట్టి మతాధిదేవతల్
నియమిత తత్త్వరూపవయి ♦ నీవు జగంబుల నుల్ల సిల్ల నే
జయ మహిమంబు లొందుదురు? ♦ సల్పున దెయ్యదిఁ? రాఘవేశ్వరా! ౪౮

తే॥ బ్రహ్మ మొదలుగ నెల్ల ని ♦ ర్జర వరులకుఁ, దక్కు ప్రాణులకు మొదలి ♦ తండ్రివీవ
యైనచో లోక ధర్మంబు ♦ ననుసరించి, కాంచి పెంచెడు తల్లిగాఁ♦గ్రాలు కావరో?౪౯

ఉ॥ నీవె పరాపరంబు, గతి ♦ నీవె, సమస్త మహోండ జాలముల్
నీవె, చరాచరంబులును ♦ నీవె, విచారణ చేయఁ దేఱుటల్
నీవె, మతంబు లన్నియును ♦ నీచరణావధులే, యిటేల మా
యావిధిఁ గ్రీడసేయ వల ♦ పా? మఱి ధ్వంగ విధంబు లేల్లకో! ౫౦

ఉ॥ రానరుడైన వానిక్రియఁ ♦ గ్రాలుచు వచ్చు మహేశ! ధేనువుం
గానని దూడ వత్సమును ♦ కానని గోవును లేవు; లోకజా
లానకుఁ దల్లి నీవయిన ♦ లాలిత రీతి నెఱుంగు దెల్లయున్
గానఁగఁ జాల దీ జగము ♦ గాంచిన తల్లి నిదేమి మాయయో? ౫౧

చ॥ జనములు పెక్కు-డైవముల - సన్నుతి సేయఁగ నిచ్చగింతు రై
సను నినుగాక యన్యమగు - నాయకుడైవము గల్గునంట స
జ్జనుల కసర్వమా; కమల - జత్రిపురాంతక నిర్జరావళుల్
వినుతి యొనర్తు రిన్నెయని - విజ్ఞ సమూహ మెఱుంగ కున్నదే? ౫౨

తే॥ శ్రీనివాస! రమేశ!ని-ర్ణిద! జగతిఁ,బలుమతముల డైవములు ద్వం-ద్వములఁదగులు
వారివలెఁ దపించు; ని - ర్ద్వందుడ్వాడైన, యీవు సిద్రింప కీవేష - మేలకొంటి?. ౫౩

తే॥ మోయుచున్నాఁడ వహివయి , భూవరాంగి, నెత్తుచుంటిని బోత్రివై - యెలమితోడ
గ్రుక్క-గొందు వొక్కొ-కపరి-కొలుచుచుందు,విద్ది శ్రీదేని యెఱిఁగిన-నెరియకున్నె?.

తే॥ నీవు పుట్టించు జీవులు - నిజము నెఱిఁగి, కొఱల దానిచే నీకింత - కొదువ పడునె?
శర్వునకు నిచ్చు భిక్షచే - శంకవిడిన, వారు మర్త్య లమర్త్యలి - ప్పటికిఁ గలరు. ౫౫

మ॥ భువనోద్ధారణ! హంసవై నిగమముల్ - బోధించి తాబ్రహ్మకు
య్యవి నీకెవ్వరు మున్ను నేర్పి? రలవా - రంతంబు పాటించిరే?
భుని జీవాత్మల వేఱయై యొకటియై-పొంకంబుగానుండు సం
భవ మవ్వానిని వీడియో? విడకయో? - భావింప నేమాయయో?. ౫౬

చ॥ అసదృశమూ ర్తి! నీవు తొలి - నాదటఁ బండిన పాలవెల్లిఁ బా
పసకిన మంచము న్విడిచి - పాపుని దాసుని గాచుకై కృపా
రసము వహించి వచ్చి తమ - రక్ భవసాగర మీఁదఁగంటి నిం
పొనఁగు భవత్పదాబ్జ మహి - మోన్నతి నేఁపని సంస్తుతింతునో? ౫౭

తే॥ ఇట్లు వినుతించు సతని నీ-తేశుఁడరసి, యిట్టిజన్మంబు రాఁగత - మేమి తెలుపు
మనుడు నాతఁడసత్య జీ - వసము తొలఁగ, జ్ఞానమొసఁగు పదాంక! నా-చరిత వినుదె?

తే॥ అలకవాసిని తుంబురుఁ - డనెడు వాఁడ, రంభ నాట్యగానంబు లా - రంగఁ గాంచి
వలచి కలియుటచే శ్రీదు-వలన నాకు, నిట్టిజన్మంబు సిద్ధించె - నేమిసెప్ప? ౫౯

తే॥ తొడఁగి జ్ఞానంబు మొదలంటఁ-బడిచివై చు,కామరుజనన్ను వెన్నంటఁ-గలుగుకతన
కరుణ మాని కుబేరుండు - కసన డైత్య, రూపి వగుమని శిట్ట నీ - రూపువచ్చె ౬౦

క॥ ఈశాప ముక్తి తెలుపఁగ, దే శంకరమిత్ర! యంచునే - వేఁడ భవత్
పేశల పద తాడనమున, నీశాపము దీఱునంచు - నెఱిఁగించె దయన్. ౬౧

క॥ స్వర్గపదం బెల్లెడల న, నర్గళ గతిఁ దిరిగి వేఁచు - నరహంతకుఁడై
దుర్గముఁడై దానవకుల, మార్గుఁడగు కీలింజునకుఁ గు - మారుఁడ నై తిఁ. ౬౨

క॥ మంచియుఁ జెడుగు నెఱింగెడు, నంచిత మతిలేక చెడుగె - యూర్జించితిఁ ధా
న్పించిన ప్రాణుల వీడక, వంచి విఱిచి పొట్టఁ బెట్టు - వంచనకతనన్. ౬

తే॥ నన్ను సద్గతికిం ద్రిప్ప - నున్ననాఁడు, పూర్వకృతపుణ్యమున నిట్లు - పొగడఁదగిన
నిగమ నిశ్రేణిగల పద - నీరజములఁ, బొంది తేఱితి నెప్పటి - పొలుపు గొంటి. ౬౪

తే॥ నన్ను క్రుంగించు పాప గ - ణంబులఁడఁచు, నిన్ను వెడఁగనై నేచేయు - నేరములను
మన్నన యొనర్చి ప్రోవు స-న్మాన్య! యనుచుఁ, గ్రన్న నెలవంది దిచ్చు వెం-గంబునొందె.

తే॥ సాధువుల బాధ సేయు ని ♦ రాధుఁ డిలలె, ననుచు నలరిన విమలాంగి ♦ జనకజాతఁ
గూడి వేడుక వనములఁ ♦ బాడుచుండు, సఖీ కృతముల వినుచు న ♦ వ్వారుచనిరి. ౬౬

తే॥ కాలుఁ బోలు శరంబులు♦కరములందు, గలుగు రామ లక్ష్మణులు నాఁ♦డెలమి మిగుల
వేదములె రూపునొందిన ♦ విధిని వెలయు, మునుల వనముల మసలిరి ♦ ముదితతోడ.

౨. శరభంగ ముక్తి పటలము. (౪౪)

క॥ అరాత్రి వికచ సుమలత, సారుగల మహీజ తోడ - సౌఖ్యంబుగ స
య్యారామమందు కడపి శు, భారంభకులు శరభంగు - నరయఁగఁ జనుడుస్. ౬౮

క॥ సునిశిత శరసంపన్నులు, ఘను లచటికిఁ జేరునంతఁ - గలునల దొర పు
ట్టిన ముడుఁగని తమ్ములఁ బో, లక్-ను లొకవెయి గలుగు ప్రోడ - గానఁగనయ్యెఁ.

క॥ తెలిపిట్ట నడకగల వే, ల్పుల చెలువలు దాల్చినట్టి ♦ భూషణకాంతుల్
మిలమిల మని మిన్నున మెఱు,పులు మెఱయఁగ వాని నడుమఁ♦బొలుపుగొలుపుచుఁ

చ॥ పెలుచగు నీలదేహమున ♦ వేల్పు పడంతుల యూన్య పద్మ కో
మల వస చారులోనయన ♦ మంజుల భృంగ సహస్రకంబుతో
గలహ సుఖాశిచే మహతి ♦ క్రమ నినాద మధుద్రవంబు ని
మ్ములఁ జవిచూచుచుండు శ్రుతి ♦ పుష్పలతాంబులతో ముదంబుతో

తే॥ శాస్త్ర సమ్మతముగఁ గ్రతు - శతమొనర్చి, నట్టి మేటరి; మూర్తిత్ర- యంబుదక్క-
దక్కు- వేల్పుల మకుటము.ల్దాకు నట్టి, గండ పెండరములు కాళ్ల ఁ - గలుగు వాఁడు.

తే॥ జలజవాసినిఁ బోలిన - శచిని గూడి, ముమ్మదంబుల చౌదంతి - నెమ్మినెక్కి-
వెండి కొండపై నగజతో - వేడ్క-నుండు, లోకనాథుని శంభుని - జోక నెనసి. 23

తే॥ ఏను కలిగి వ్యర్థంబని - యెంచి విధుఁడు,బిడియ పడి కాంతి హీ నుఁడై - వెల్లఁ బాఱి
స్వర్గమే గొడుగయి తన - పైన నిలుచు, డంబు పంబు శ్వేతాతప - త్త్రంబుతోడ. 28

తే॥ దిక్కరుల మదమను బంకం - జిక్కఁ జుట్టి, బవరములయందు ధృతిచెడి - బడలి చాలు
సనురవరుల కీర్తులఁబట్టి - యంటఁగట్టి, నట్టులున్న వింజామర - లండ బెరయ. 24

తే॥ అరుణ కిరణుండు నిల్చిన - యట్టులున్న, మేటి బొమ్మిడికము తల - మెఱయువాఁడు
కౌస్తుభంబు కై వడిని ప్ర - కాశ మమరు, రత్న హారంబు లొమ్మునఁ - గ్రాలువాఁడు

తే॥ భాను నంకాశ రంజిత ♦ వజ్రఖచిత, కవచ మవయవంబుల మీఁద ♦ గలుగువాఁడు
విజయలక్ష్మి మందస్మిత ♦ విధము దోఁచు, హార కేయూర భుజములొ ♦ ప్పారువాఁడు

తే॥ లెక్క లేక రత్నంబులు ♦ చెక్కినట్టి, నగల జిగియెల్ల నొక్కఁ జై ♦ నెగడి చిత్ర
ఘంటికావెలుఁగంగనింద్రచా ♦ పంబుతోడి, మొగులుకుప్పనాఁదగి డాలు ♦ మునుమువాఁడు.

తే॥ సకలజగములఁ బరవు వా ♦ సనలు గలుగు, మధువు చిందెడు క్రొవ్వి ♦ మాలవాఁడు
మీల గెలిచిన వేలుపు మెఱుఁగుఁ బోండ్ల, కనులఁ బోలిన ఖడ్గంబు ♦ గలుగువాఁడు. 27

తే॥ భువన కంటకుఁడగు పది ♦ మోము లతని, మీఁద వై వఁగ వరిముక్క ♦ మేర యేని
మొక్క వోవక కాంతియుఁ ♦ బోలియకుండు, పవిని చేపట్టు నింద్రుండు ♦ పజ్జనిలిచె.

తే॥ ఉరు తపోధనుఁ డెదురేగి ♦ యుపచరించి, వచ్చుపనియేమి యన వజ్రి ♦ పలికెనిట్లు
నీతపంబును మెచ్చి య ♦ బ్జాతభవుఁడు, తోడి తెమ్మన వచ్చితిఁ ♦ దోడరమ్ము. 28

తే॥ స్రష్ట మీకిచ్చె నాతని ♦ సత్యలోక, మీరు వేంచేయ ధాతయు ♦ నెదురువచ్చు
శ్రేష్ఠ లోకంబునకు దానిఁజెప్పవలెనె?, యీర లెఱుఁగరే యన నాతఁ ♦ డిట్టులనియె.

తే॥ కదలఁజాలని బొమ్మల ♦ కరణినుండి, చెడెడు సత్యలోకంబు నేఁ ♦ జేరఁగలనె?
బాధ తపమూని పెక్కు క ♦ ల్పములు గడచె, నీవెఱుంగవె? యల్పంబు ♦ నిచ్చగింప.

తే॥ ఇట్టివార్త నీవును వచి ♦ యింపఁ దగునె?, బ్రహ్మలోకంబు పడసియు ♦ ఫలముగలదె
బవళ్ళ భాషలఁ కేలి? త ♦ ఃఫలమ్ము, వొందు కాలంబు డగ్గఱె ♦ భువనవంద్య! 29

తే॥ సుస్థిరంబయి నిలుకడ ♦ చొప్పు చెడక, పెరుఁగక నశింపక గుణము ♦ వేఱుపడక
సకల భూతముల్ నశియింప ♦ సమయకుండు, మోక్ష పదవిని నేనిప్డు ♦ పొందువాఁడ.

భూమలక్ష్మణులు శరభంగుని చూడవచ్చుట

తే॥ ఇట్లు శరభంగ ముని వచి ♦ యించు నెడను, దృఢధనుర్ధరులటవచ్చి ♦ యెదుటఁగలుగు
కలకలంబును విని యేమి ♦ కత మొయనుచుఁ, దమ మనంబుల తోఁచించి ♦ దాసి కాంచి

తే॥ బలితమై వజ్ర ఖచిత సం ♦ బములు వెలయు, నాల్గు రదనముల్ గల సిత ♦ నాగముఁగని
యిద్రుఁ డిమ్మునీంద్రుని గన ♦ నేగుదెంచి, యుండునమిదిఁదలపోసి ♦ యుత్సహించి

క॥ హరిణాక్షిని తమ్ముని ముని, వరు నాశ్రమ వసముబయట ♦ వదలి యొకండే
హరివలె వృషభమువలె రఘు, వరుఁ డటు కరుదెంచె వర శ ♦ స్త్రిం గాంచెన్

క॥ సురలోక నాయకుండీ, ధరనాలుగు వేదములకుఁ - దథ్య ఫలంబౌ
వరమూర్తి రామభాస్కరుఁ, బరుఁగాంచె సహస్రనయన.పద్మము లలరన్. ౮౯

తే॥ కాంచి మదినొచ్చుకొని తన్ను ♦ గాచుశతని, బ్రహ్మవిద్వరులకు నధి ♦ పతియునైన
రాము సలితంబుమ్రొక్కు- శి♦రంబుతోడ,భుజములను వంచి సాష్టాంగ♦ముగ నెఱంగె.

సీ॥ జయకేతనంబెత్తి ♦ శత్రులఁ బరిమార్చి, వేదార్థముల నేర్పి ♦ విశద ఫణితి
సద్ధర్మమును సదా ♦ సన్మార్గమునఁద్రిప్పి, సంపదనొసఁగి మో ♦ క్షంబు నిచ్చి
శరణాగతులకు వ ♦ జ్రకవచ మయ్యును, ప్రాణంబులయ్యుఁ ♦ దసంబు నయ్యు
నయనంబులయ్యు సు ♦ జ్ఞానంబు నయ్యు వే, ల్పడకఁ రక్షించు శ్రీ♦రాముఁ జూచి

తే॥ యధిక సమ్మోద భరమున♦నవశుఁడగుచు,మనసుకిరఁగఁ బజ్జనునిల్చి ♦మఖువుఁ డంత
నేమి తెలియని కరణిఁ దా♦నెఱిఁగి నంత, తెలియఁ బలుకుచు నిట్లు స్తు♦తింపఁదొడఁగె

ఇంద్రుఁడు శ్రీరాముని స్తుతించుట.

సీ॥ ఎల్ల వస్తువులందు ♦ నేకరూపంబంది, యంటి యంటకయుండు ♦ నాత్మరూప!
నిస్సంగ నియత ము ♦ ని ప్రవరాధార! వేదాంత విద్యాని ♦ వేక వేద్య!
కరుణాసముద్ర! ర ♦ క్షణకార్య నిర్ణిద్ర!, తల్లియు నీవ మా ♦ తండ్రి నీవ
ధాసులమగు మేము ♦ దైత్యులచేఁ బడ, రాని పాటులు పడి ♦ దీనులమయి

తే॥ త్వత్పాదంబులఁజేరి కా ♦ పాడనేఁడ, నాఁడొసంగిన యభయంబు ♦ నేఁడుపూ ర్తి
నేయ నిట్టులే తెంచిన ♦ చిన్మయుఁడవు, నీపదాబ్జాతముల భవీ ♦ నీతినొండె. ౭౮

సీ॥ క్షీరసాగర శయ ♦ నా! రమాలోల! నీ, కెవరు మిత్రులు? శత్రు ♦ లెవరు? లేయి
యెయ్యది? పగలెది? ♦ యెందు గలప్రి భాల్య, తారుణ్యవార్ధక్య ♦ దశలు నీకు
నెదియాది? యెదిమధ్య? ♦ మెదియంత, మగుఁగాంచ? లింగవచన నామ ♦ లీలగలఁడె?
ముందేది? వెనుకేది? ♦ సందేది? యెడమేది? ♦ సొంపేది? యెడయేది? చందమేది?

తే॥ అట్టి నీవిట్లు పురుషమో ♦ హనుఁడవగుచుఁ, జేరఁ గోదండమూని మా♦చేతములను
నొవ్వ నడవనకుండిన నీకు ♦ నెవ్వగలఁడె?, చి త్తరంజన! మఱునేలు ♦ చెందఁగలవె? ౮౩

సీ॥ నీనాభిఁబొడమిన ♦ నీరజోద్భవుఁడు బి, లయ కాలముల నెల్ల ♦ లలినిరీతిఁ
గొలత కల్పగఁజేసి ♦ పలుకల్పకాలముల్, గొలిచినఁదఱుఁగని ♦ గుణగణాఢ్య!
మున్ను మేదినికుంభ ♦ ముగ నీరుపెరుఁగుగా, మందరగిరి తిరి ♦ భ్రమానుగాఁగ
నీహ స్త పద్మంబు ♦ లోహాటింపక నొవ్వ, జిలికి పీయూషంబు ♦ చిక్కఁదనుక

తే॥ దాని మాకు మాత్రమెనంగి ♦ దైత్యవరుల, మోసగించితి వలఁపఁ ♦ మానఁజేసి
దానులము మేము వారు శా ♦ త్రవులె నీకు?, ధర్మవైరంబు నడఁగించు ♦ తలఁపుగాక

చ॥ మొదట నొకండవై సిదప ♦ మొత్తమవై తుది నొక్కఁ డ్వ లన
త్పద! గుణతత్త్వ భూజ సవ ♦ పల్లవ! మావెత దీర్చునాయకా!
కదియుచు సజ్జనావళులఁ - గాచెదు దుష్టులఁగోపగింతు; దు
ర్మదమెనరించు దుష్కృతియు - మాయురె! నీదగు సృష్టియే కదా! ౯౫

శా॥ మాతృగా పేష్టిత తత్త్వమా! జనము నీ - మాయఁ బ్రభిన్నంప నీ
వే యధ్యాత్మ వటంచుఁ గాదనుచు ను - య్యేలాడు డెందంబులఁ
నీచూఢిక్యము సన్మునుల్ భృగుసిచే - నిక్కంబుగాఁ జూచుచో
నీయోగ్యత్వ మెబర్వఁ జేసితి జగ - న్నిర్మాత వంచేర్పడఁ. ౯౬

తే॥ ఇట్లుసహస్రభంగులను నుతి-యించి యింద్రుఁడు, డచటిమునికగు భాగ్యంబు-నరసియంత
వర ముసేంద్రుని యానతి - వడసితొగు, వచ్చుదారిని మరలి ది - నంబుచేరె. ౯౭

సం॥ తరలిన యింద్రుని మది ఋషి, వరుఁడు దెలిసిరాముకడకు -వచ్చిన నతఁడ
ప్పరమ మునీంద్రుని పదముల, కెరఁగ ముదశ్రువులు పులక-లెగయఁగ నతఁడున్. ౯౮

క॥ సుకముగ వర్ధిలుమని జా, నకితో లక్ష్మణుని రమ్మ ♦ నఁ వారలు కౌ
తుకమున వచ్చిరి రాముఁడు, స్వకీయ పూర్వ సుఖ నిభ శు ♦ భంబులఁ దేలెన్. ౯౯

క॥ రాముఁడు సీతయు,లక్ష్మణుఁ, డామాపమ్మని వచించు ♦ న్యాయము లెల్లన్
ప్రేమమన సనుచుఁ గిడపిరి, భూమిం డుదయించు దనుకఁ ♦ బ్రమదాలసులై. ౧౦౦

తే॥ పరఁ యుఱవగు కాంతులఁ♦బరఁగు భానుఁ,డొక్కఁ టిగి నల్లుకొని యున్న ♦దిక్కుఁదుంగ
మందు కరముల నాతప ♦ మను నరాసిఁ, గొని తమంబను తీఁగలఁ ♦ గోసివై చె. ౧౦౧

శరభంగుఁ డగ్నిం ప్రవేశించి శాశ్వతపదంబు నొందుట.

తే॥ తత్త్వ విజ్ఞాని!శరభంగ ♦ తాపసేంద్రుఁ, డతని యెదుట నగ్నిని చొర ♦ నాత్మ నిశ్చ
యించి ధ్యు క్షముగ వహ్ని ♦ యేర్చుఁడింక, నాకు సెలవిండనుచుఁ దన్మ♦నంబునిల్పె

ఉ॥ చాప నిశారదుం డపుడు ♦ శాస్త్ర శారదుఁగాంచి పల్కు-నో
తాపసచంద్ర! మీరిట ము ♦ దంబునఁ జేసెడు కార్యమేది? మా
కోపికఁ దెల్పుఁడన్న సతఁ ♦ డొయ్యన నిట్లను రామచంద్ర! నే
దీపిత వహ్నిఁజొచ్చి ముగి ♦ తిం గొనసెంచితి నాఁ గృపాళుఁడున్. ౧౦౩

తే॥ తాపసేంద్ర! నేవచ్చిన ♦ తరుణ మండె, చేయు పేల? యను కుమార♦సింహుఁగాంచి
మారజితుఁడై స తపసి రో ♦ మములు నిక్క-, నిట్లలంపు మోదంబున ♦ నిట్టులనియె.

తే॥ విజయ శీల! నేనిచ్చట ♦ వేవిధములఁ, ధర్మ మునుంటి నీ♦దర్శనంబు
గలుగునను నమ్మకంబుతో♦ఁగలిగె నేఁడు, ద్వంద్వములునశియించెనే♦దలఁతము శ్రీ.

తే॥ నిన్న మాపున వేల్పు మ ♦ స్నేఁడు వచ్చి, బ్రహ్మమీకిచ్చేఁ దన సత్య♦పదము రండ
నంగఁ బరమపదంబు నొం♦దంగఁ గోరి, యఁటి కేగక నిలిచితి♦నయ్య! యనుచు.

చ॥ మనసునకుఁ వచస్సులకు ♦ మానిత నైగమ శాస్త్రపాళికిఁ
దనరఁగ నందకుండు పర ♦ త్వత్వముఁ గాంచిన మానిచంద్రుఁ డిం
పుగఁ గరుణింపుమంచుఁదన ♦ పొల్తుకతో ననలంబుఁజొచ్చి తా
ననుపమ మోక్షభాగ్యరమ ♦ నందె జనంబు వెఱంగు పొందఁగఁ. ౧౦౭

ఉ॥ భావియెఱుంగు పంకజ భ ♦ వ ప్రభృతి త్రిదశాలిచేత వి
జ్ఞావలిచే మమత్వము న ♦ హంకృతి పూర్తిగ నుజ్జగించి ద్వం
ద్వావధి వీడి చేరఁదగు ♦ నట్టి మహాపదముఁ భజించె న
ప్పావని తత్త్వవేత్త శర ♦ భంగుఁడు పెన్నిధి రాము నన్నిధిఁ. ౧౦౮

మ॥ ఒక చోనాడిన యూటవస్తువులఁ దా ♦ నుత్సంగ మందుంచు బా
లికపోల్కిఁ నకలాండ జాలముల నో ♦ లిం గర్భముం జేర్చు న
య్యకలంకేశుని నామ సంస్మరణ పు ♦ ణ్యంబెన్నఁగాదన్న, నా
యకు శ్రీరాముని గాంచువారు కను భా ♦ గ్యంబద్ది సామాన్యమే? ౧౦౯

3. అగస్త్య పటలము. (౫౯)

తే॥ అట్లు శరభంగుఁడంతంబు ♦ నందఁగాంచు, కతన వ్యాకులతఁ బొంది ♦ ఘనగభీరు
లతని యాశ్రమస్థలి వీడి ♦ యవలికేగి, రవనిజం గూడి విసుఁగుతో♦నాదతోడ. ౧౧౦

క॥ వనములు వృక్షంబులు నదు, లును గిరులును కొండచఱియ ♦ లును మనమలరఁ
గనుచుఁ గుసిగుంపు వడయక, చని రమ్మువ్వురును దాఁటి ♦ సమ్మదలీలన్. ౧౧౧

తే॥ వలువమనుమలు వాలఖ♦ల్యులునుమాన,యుతులు బోడలుజటిలులు♦యతివరులును
దండకాతణ్య వాసు లౌ ♦ తపసులెల్ల, ముదముసంది రాముని గన♦నెదురుకొనిరి.

క॥ క్రూరగుణుల రాకాసుల, పోరుపడఁగ లేక క్రుంగి ♦ పొనుఁగు పడిన య
వ్వారలు రాముఁగనిరి జల, ధారలఁ గనినట్టి మ్లాన ♦ తరువులఁ బోలెన్. ౧౧౩

క॥ పెలుకుఱి రాకాసుల పే, రులు తడఁబడఁ బలికి దుఃఖ ♦ రోగులయిన మా
నులు మండు నడవి వెలువడి, తలిఁ గను క్రేపుల విధానఁ♦ దనిసి రెడఁదలన్. ౧౧౪

క॥ రాక్షసులు సేయు బాధల, మోక్షము గనలేక కుందు ♦ మునివరు లబ్ధిన్
రక్షింప నీకె రా నుప, లక్షించిన పగిదిఁ గని తొ♦లంచిరి కలఁకన్. ౧౧౫

క॥ తమ్ముతపమే పండియి గా, రమున నెదురు వచ్చు పగిది ♦ రాముఁడు రా మో
దమున మునులు భవ కారా, నిము క్తి గను యోగులట్లు ♦ నిలనిల్లి రటన్. ౧౧౬

క॥ కోరిన వారికిఁ గోరిన, కోరికలిడు తపము నూని ♦ గురుశాంతులునౌ
కారణమున శాకాసుల, పోరుపడగ లేక కష్ట ♦ ములఁ బడి రోర్మిన్. ౧౧౭

క॥ లేచిరి వచ్చిరి మేఘము, పూచిన సనఁబోలు రాఘు ♦ వుని డాసి రతం
డేచిన భక్తిని మ్రొక్కిన, నోచిన ఫలమొంద వరుస ♦ నొడివిరి జయముల్

తే॥ వారిఁ గొనిపోయి చక్కని ♦ పర్ణశాల, యొసఁగి యాతిథ్య మిడి తమ ♦ యనికికేగి
యవల సోఁతులవలన సం♦భవములైన, తొందరల దొంతరలఁ దెల్పఁ ♦ దొడరి చనిరి

ఆ॥ వచ్చు మునులఁ గాంచి ♦ చెచ్చెరఁ గూర్చుండఁ, బనిచి యూ♦ర్జయడుగి♦ వారుతనిసి
చక్రవర్తి తనయ! సమకుఱినట్టి మా, నొగులు వినుమ యనుచు ♦ నుడివిరిట్లు. ౧౨౦

చ॥ కనికర మింతలేని మది గల్గిన రక్కసిమూఁక పాప వ
ర్తనమునఁ గష్టపెట్టి చెడు ♦ దారులఁ దీసితపంబు పాడుగా
నొనరిచి చేయరాని కడు ♦ నొప్పములం బొనరింప మాతపో
ధనసథ ముజ్జగించి కడ ♦ గండ్లను పొందుచు నుంటి మిచ్చటన్. ౧౨౧

తే॥ పులులవనమున జింకల ♦ పోల్కి మేము, రేయిఁబవలు గగ్గోలాంది ♦ కృశతనంది
చితికి ధర్మపథంబు వీ ♦ డితిమి మాకుఁ, దలఁప ముక్తి యుఁగలదె కో♦దండపాణి!

ఉ॥ కాము తపోనియుక్తులము ♦ కాము శ్రుతుల్ చదివించు వారముఁ
గాము పఠించువారమును ♦ కాము మఖంబులు వేల్చువారముఁ
గాము పరార్థ చింతకులు ♦ కాము నియామక కార్యనిష్ఠులుఁ
గాము గురుత్సవర్తనులు ♦ కామిఁక బ్రాహ్మణులున్ రఘూత్తమా! ౧౨౩

తే॥ ఇంద్రుఁడో దానవుల యూజ్ఞ ♦ మెడఁదయందు, శిరమునందును తాలిచి ♦ చెలఁగువాఁడు
కాన మాతండ్రి! మాకడ ♦ గండ్లఁ దీర్చు, వారులేరు మాభాగ్యాన ♦ వచ్చి తీవు.

తే॥ రాజరాజ సుతుండవు ♦ రాత్రివంటి, దుఃఖమున నేమి యెఱుఁగక ♦ దొరలుచుండఁ
దివిరి రవివోలె నీవరు ♦ డెంచి తయ్య, అభయమంటిమి కరుణామ ♦ యాత్మ! కావు.

శ్రీరాముఁడు మునుల కథయ మిచ్చుట.

తే॥ జనకజాజాని యిట్లను ♦ దను జవరులు, నన్ను శరణొందరోని యెం ♦ దున్న నేమి ?
మచ్చరాసన నిర్ముక్త ♦ మార్గణముల, నేలఁ గూలు వారలు దుఃఖ ♦ మేలమీకు?

ఉ॥ తండిరినాకమేగఁ, బిన ♦ తల్లి వరంబులు గోర, నాదు త
మ్ముండును నిందకైయడల ♦ భూరిగుణాఢ్యులు పౌరులేడ్వఁ, గో
దండము నూని సీతయును ♦ తమ్ముడుఁ దోనరుదేర, నిట్లు నే
దండకఁ జేరుచున్న మదు ♦ దాత్త చిరంతన దివ్యమే సుమీ. ౧౨౨

ఉ॥ ధర్మపథానువర్తుల యు♦ దార మహత్వ మెఱుంగలేని యీ
దుర్మతులన్ వధించి మహిం♦ దొరపు ధర్మము నిల్పనేని నే
గార్ముకమున్ ధరించి వృథ♦ గాదె జగంబున సంచరించుటన్?
నిర్మల భాగ్యమన్న మఱి♦ నెక్కొనునే యితరంబు నాకిటన్? ౧౩౮

తే॥ ఘన తపస్వులరగు మీరుం - గష్టులైన, రక్కసుల కబంధములు న♦ర్తనము సేయ
ధనువుమోసిన నాశాహు - దండములును, దగిన విశ్రాంతి నొందుత -ధరణియందు. ౧౩౯

తే॥ గోవులను విప్రులను దీన.కోటి శరణు, చొచ్చువారి రక్షణముకై -చచ్చువారి
వేలుపులు గూడ వినుతింప-జాలినట్టి, దేవతాశ్రేష్ఠులగుదురు - దివమునందు. ౧౪౦

తే॥ తారకారి త్రిపురవైరి - దనుజవైరి, వచ్చికాచిన, నెవరు దు-ష్పథులు వారి
వారివారిని తుదముట్ట - వ్రచ్చువాఁడ, శంకమాని సుఖంబుండుఁ-డింకమీరు. ౧౪౧

క॥ అనిన విని మదిని ముదమం, దినవారు త్రిదండములను - త్రిప్పుచుఁ బన్నా
లను పఠియించుచు నర్తన,మొనరించుచు నిట్టులనిరి - ప్రోత్సాహమునన్. ౧౪౨

క॥ లోకేశ! నీవు కినియఁ గ్రి, లోకంబులఁ బోలు కోటి - లోకము లెదురై
తాఁకిన నేమగు? నిక్కపు, సాకిరు లీ శ్రుతులు తపము - జ్ఞానము తగవున్. ౧౪౩

క॥ కావున నీగడువగు నేం, డ్డీవనమున నిలిచి మాయ - భీష్టార్థంబుల్
కావింపు మనఁగ రాఘవ, భూభుఁ డందు డమోద -మున నీకొనియెన్. ౧౪౪

ఆ॥ వారలటఁ బదేండ్లు ♦ వసియించి యుండిరి, మునులు పిదప దీర్ఘ ♦ ముగఁ దలఁచి
యిద్ధగుణుఁ డగస్త్యు ♦ డెలమి వసించు న, వ్వనముఁ జేరుఁడన్న ♦ వారలేగి.౧౪౫

సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణుం గాంచుట

ఆ॥ బీటలైన చోట్లు ♦ వెసళ్ళులు గలచోట్లు, పొదలు దట్టమైన ♦ పదములందు
చనుచు వడి సుతీక్ష్ణుఁ ♦ డను బ్రహ్మతేజస్వి, తపమొసర్చుచున్న ♦ తలము గనిరి. ౧౪౬

ఆ॥ గర్వరహితులైన ♦ కాకుత్స్థ వర్యు ల, మ్మునికి మ్రొక్క సతఁడు ♦ ముదముతోడ
నిట వసింపుఁ డనుచు ♦ హితమతిఁ బల్కఁ వా, సిత సుగంధ వని వ♦సించినారు. ౧౪౭

క॥ శ్రీరామునకుం దగు నుప, చారమ్ములు చేసి వత్స! సమ్మద మారన్
మీరిట కరుదేరఁగ నే, పారిన నాతప మడెంత ♦ యతిశాయి యొకో!. ౧౪౮

క॥ అనవుడు రాఘవుఁ డిట్లను, మునివర! బ్రహ్మన్వయమునఁ ♦ బొడమిన ఋషులన్
మునుకొని మీవలె ఘనతప, మొనరించిన వార లెవ్వ ♦ రు తమ చరితా!. ౧౪౯

క॥ సాధుజన దర్శనంబున, నేధన్యుఁడనైతి నన ము ♦ ని ప్రవరుఁడు ప్రే
మాధికత విందవగుచుఁ ద, పోధన ముఖలంబు గొనుము ♦ పూత చరిత్రా!. ౧౫౦

క॥ అను మునికి రామ భూనిభుఁ, డను మీకృప తపము కంటె ♦ నధికమయైనఁ
మనమున నగస్త్యఋషివరుఁ, గననెంచితి నదియ కొదువ ♦ గావింపుఁడనఁ. ౧౪౧

క॥ రామా మేలే తలఁచితి, యే ముందే యదియ తెలుప ♦ నిచ్చించితి నీ
వా మహాసీయుం గాంచుము, క్షేమంబులు నీకునెల్ల ♦ జేకుఱు నచటన్. ౧౪౨

క॥ అతఁడును నీరాకకు స, మ్మతిని ప్రతీక్షించుచుండు ♦ మానుగ నటఁజే
రితివేని జనులకును దే, వతలకు శ్రేయంబులగుఁ గృ ♦ పాపర! యనుచున్.

క॥ ఆదారి చూపి యాశీ, ర్వాదమ్ములు నేసి యనుప ♦ రఘురాముఁడు స
మ్మోదమునఁ దేనె వాఁకల, పాదులుగల యయ్యగస్త్య ♦ వనముంజేరెన్. ౧౪౪

శ్రీరాముఁడు కగస్త్యుఁ డెదుట వచ్చుట.

చ॥ ధరణిఁ ద్రివిక్రమం బలెను ♦ ద్రావిడ భాషను గొల్చినట్టి స
ద్గురు వరుఁడో నగస్త్యుఁడు, క ♦ కుత్థ్సకులేశులు రామలక్ష్మణుల్
హరువుగఁ గాంచవచ్చు సడి ♦ యారసి పైపయి నుబ్బు మోద సా
గరము జగంబునిండఁ బద ♦ కంజము లాతఁడు గొల్వఁగాఁజనెన్

ఉ॥ మున్నొకవేళ రక్కసులు ♦ ముంచిన వారిధిఁ జూపి వీరలన్
మన్ని గొనంగ వేఱొకఁడు ♦ మూర్ఖములేమి కృపన్ వహింపవే
యన్న సురాళి కాయిమిని ♦ యంబుధి తోయములెల్ల నొక్కచే
తన్నెఱిఁనించి త్రాగి విశ ♦ దంబుగ నుమ్మిననాఁడు సిమ్మటన్ ౧౪౬

తే॥ వంచకుండగు వాతాపి ♦ సంచితముగ, మెసఁగి జీర్ణించికొని వాని ♦ యసువు దీసి
వానియసువు సిద్ధముచేసి ♦ ప్రాణకోటి, నెఱిని గాచిన ధీరుండు ♦ కుఱుచవాఁడు.

ఉ॥ యోగులు విభ్రమం బొరసి ♦ యుత్కట సంకట మొంది వేఁడ ను
ద్యోగిత సూర్య చంద్రులను ♦ వ్యోమము నంటి పెరింగి యడ్డు వి
ధ్యాగమముఁ గాలనూని భుజ ♦ గాధిసలోకము దాఁకఁద్రొక్కి పు
న్నాగము నెక్కు డోలిక్ - జత ♦ సంబున నెక్కిన యట్టి జాణఁడుక్. ౧౪౮

ఉ॥ పార్వతి పెండ్లి వేళఁ ద్రిభు ♦ వంబులప్రాణులు చేరు హేతువై
యుర్వర క్రుంగి యోరగిల ♦ నొయ్యన దక్షిణ మేగు మంచు నా
శర్వుఁడు కోర దక్షిణ ది ♦ శంగల శైలము నెక్కి ధారిణిన్
సర్వసమంబుగా నిలుపఁ ♦ జాలిన తత్త్వ మహత్త్వ సత్త్వుఁడుక్. ౧౪౯

తే॥ తనియ ముక్కంటి యొసఁగిన ♦ద్రావిడ భాష, వినియె నేర్చెడుశ్రుతికంటె♦వేగటంచు
ఘనుల వాడుక బట్టియుఁ ♦ గవితఁబట్టి, చింతనము చేసి వెల్లడిం ♦ చిన ఘనుండన్న

తే॥ స్వర్గ మర్త్య నాగములందు ♦ సకల జీవ, రాశి యెడఁదల ఱుక్కు–లఁ ♦ గ్రాలు నాతఁ
డితఁడ యని యెల్లరు తలంచు♦ధ్యేయవస్తు,త త్త్వమగురాముఁగాంచును♦తక్–ంతవాఁడు

చ॥ వినుతగుణంబుల న్నెగడు - వేదములం బతియించి పెంచు జ్ఞా
న నిశేషమందు రాచి జత - నంబునఁ దోయజగర్భుఁడుం దుదిం
గనుఁగొనలేని త త్త్వమని - గారము రామునిపైఁ జేర్చి యా
తనిఁగని పల్కు– భాగ్య మది - దక్కు–టకుఁ ముదమందు నాతఁడుఁ.

తే॥ అనమద్దై త్య బలంబను ♦ వినము వేరు, తొట్టి మాయించు మంచి వై ♦ద్యుండువచ్చె
బ్రదికి రమరులు మునులు జీ ♦ వములఁ గనిరి, ధర్మవ ర్తనులై నారు ♦ తక్కు– జనులు

తే॥ ఇతర జీవులఁదిన హరియిం - చు దైత్య, భయద నిష్ఠుత సంఘాత - పాత సదృశ
కోపవహ్నిఁ జల్లార్ప ర - ఘు ప్రవీరుఁ, డంచి రాంబుదమూ ర్తి యే - తెంచెననుచు.

ఉ॥ తీరుగ సర్వలోకములు - దిక్కు–లు దార్ఢతి నీఁగి సద్గతిం
జేర నుదారతఁ బహు వి - శిష్ట తపఃఫల జాతయైన కా
వేరిని కుండికం గొనుచు - వేడుకఁదెచ్చు నగ స్త్యమౌని యా
శ్రీరఘు వీరుఁగాంచి విల - సిల్లి ముదశ్రులు రాల్చినిల్చెనఁ. ౧౫౫

తే॥ మన్మ–రీంద్రుని గనుచు న–మన్మ–రించి, సీతయును రామలక్ష్మణుల్ - చెలఁగినిలువ
ద్రవిడ భూపాప్రసిద్ధుండు - తనిసి యలమి, స్వాగతము వచియించె స–ద్భాషణముల.

తే॥ యతివరులు పననలు వో్క–యతినిఁ జుట్టి, తమకమండలు జలము మ - స్తమునఁ జిలికి
విరులు నల్ల నగస్త్యుండు - విశదమైన, తన ప్రశాంత వనమునకుఁ–గొనుచు నేగె. ౧౫౭

తే॥ వీరుఁడాతని పర్ణకు - టీరమందు, విందుప్రేమతోఁగొని హర్ష - మందియుండ
ఘనతపము సేయు మా తపో - వనముచేరి, తపము పూ ర్తిగావించి తు - దా త్తచరిత!.

చ॥ అని వచియించు మానిఁ గని ♦ యాతఁడు పల్కు– సమస్తదేవతల్
మునులును వృద్ధులుఁ నృపతి ♦ ముఖ్యులు నావలె మీకృపఁ భరిం
చిన ఘనులేరు లేరు పలు ♦ శ్రేయము లొందితి స ప్తలోకముల్
మునుమిడి గెల్చినాఁడఁ బొలు ♦ పుఁ గడియించితి జన్మధన్యతఁ. ౧౫౯

చ॥ శశిధరసన్నిభుండయిన ♦ సన్మని రాముని గాంచి యిట్లనుఁ
వశమయి * యష్టమంగళ గు ♦ ణంబు లెసంగిన రామభద్ర! స
ద్యశము గడించి తండ్రిని య ♦ థార్థ వచస్కు– నొనర్చి దండకా
దిశ కరుదెంచు నాఁడె యరు ♦ దేరుదు వియ్యెడ కంచు నెంచితిఁ. ౧౬౦

---

*ఆపహత పాప్మత్వము. విజరత్వము, వ్యపమృత్యుత్వము, వీతశోకత్వము, విచికిత్సత్వము, ఆభిజాత్యసత్యము, సర్వైకామత్వము, సత్యసంకల్పత్వము, అనుసవి అష్టమంగళములు.

తే॥ ఇంద నీవుండు మిట వసి ♦ యించియున్న, మాతపంబు లభీష్టముల్ ♦పూఁజేయువ్యూహ
క్రూరులగు రక్కసులు వచ్చి ♦ కొడిమెసేయ,వారి వధియించి మాయెద్దఁ♦వనటదీర్తు.

ఉ॥ పాలనమఁ హాలంబు గొని ♦ పాడియె పంటయొనర్చు రాట్సుతా!
శీలము నీతియుఁ శ్రుతులు ♦ చెల్వగు ధర్మము వృద్ధి నొందెడుఁ
మేలు గడింత్రు వేలుపులు ♦ మృత్యువు గొండ్రు నిశాచరుల్ నదా
యోలల నాడు సమ్మద ప ♦ యోధి జగంబు నిజంబు నిల్వుమా. ౧౬౨

ఉ॥ అమ్మని యట్లు పల్కఁగని ♦ యాయతబాహుఁడు రాముఁ డిట్లనుఁ
సమ్మతి మీయనుజ్ఞ గొని ♦ చంపెద రోకుల దిమ్మనూల్చెదఁ
నెమ్మది గూర్తు మీకు నిది ♦ నిక్కము సమ్ముఁడు యూతుధాన నం
ఘమ్మ చరించు దిక్కుకడఁ ♦ కిఁ మునుపేగుట యుత్తమానన. ౧౬3

అగస్త్యుఁడు రామునకు వైష్ణవధనువు నొసఁగుట.

ఉ॥ మించిది పోయిరమ్మనుచు ♦ మానివరుండు రమా హృదీశ్వరుం
డంచిత రీతిఁదాల్చు జగ ♦ ద్ప్రతిమాన శరాసనంబు పూ
జించుచు నుంటి సక్రియ వి ♦ శిష్ట నిమంగము తోడ నిత్తు దు
ర్వంచకులైన వారి సమ♦ రంబునఁ ద్రుంపుమ యంచు నిచ్చుచున్. ౧౬౪

తే॥ ఈజగములెల్ల నొకతల ♦ యిద్ది యొక్క, తల యనఁగ నొప్పు కత్తియు ♦ దర్పకారి
నగ ధనువుగొని పుర దహ ♦ నంబు నేయు, నసదృశంబగు విశిఖంబు ♦ నమరనిచ్చి.

చ॥ కుజములు సైకతంబులును ♦ కొండలు నెత్తుగఁగల్గి ప్రక్కలఁ
సజలములైన వాహినులు ♦ చల్లగనొప్పి ప్రశాంతభూమియై
సుజన మనోభిరామమయి ♦ సూన గుచ్ఛ వికాస భాగ్యమై
యజిర వినోదమై పరఁగు ♦ నట్టిది పంచవటీ స్థలంబగున్.

తే॥ అచటఁ దోక వడ్లును తేనె ♦ యరటి పండ్లు, గలవు కావేరివంటి యే ♦ ఱులునుకలవు
జానకిం గూడి యూడ హం♦ సలును కలవు,అందు వసియింపఁ దగుదు వీ♦వార్యవినుత!

తే॥ అనుడు నీలమేఘ శ్యాముఁ ♦ డతని కెఱిఁగి, యూర్జ్జితుఁ గొని పికవాణి ♦ యైన సీత
యనుజుఁడగు లక్ష్మణుండు వె ♦న్నంటి రాఁగ, నమ్మునీంద్రు మనస్సుతో ♦నచటికరిగె.

4. జటాయు దర్శన పటలము. (౪౮)

ఉ॥ చేరిక గల్గి నట్టివియుఁ ♦ జేరక వేఱుగనుండు భూమిభృ
ద్వారము గాంచి యెక్కుచును ♦ దాఁటుచు వేగయుతంబులైన వాఁ
పూరము లందు తెప్పపయిఁ ♦ బోవుచు దవ్వు తరించి కాంచిర
వ్వారలు ప్రేమ వేగి పరి ♦ భావితవాయువు సజ్జటాయువున్.

తే॥ కరఁచినట్టి బంగారంబు♦కరణి నుదయ, గిరి శిఖరముపైఁ జేరు భా♦స్కరుఁడు దిశలు
వెలయఁ గిరణపటంబుల ♦ విరియఁజేసి, యున్న మాడ్కి ను త్తేజుఁడై ♦యున్నవాని.

తే॥ నీలగిరిఁ బోలు కచ్ఛప ♦ నేత పైని, క్షీరవార్ధిలో శశికాంతి ♦ చేరియుండ
నిర్జరులు మథియింపంగ ♦ నిలిపినట్టి, మందరాగంబు కై వడి ♦మలయు వాని. ౧౭౧

క॥ నీలాకాశ వికాసము, మూలంబడ రక్తకాంతి ♦ మొనయు పదములఁ
నీలగిరి మీఁదఁ బొడవుప్ర, వాళ లలరు పరవు వెరవు ♦ పరవిన వానిఁ. ౧౭౨

ఉ॥ లోపము లేనివాఁడు గుణ ♦ లోలుఁడు సత్యయుతుండు శీలి నం
తాపము లేనివాఁడు నెఱి ♦ ధర్మపథంబు లెఱుంగు ధీరుఁడుఁ
గోపము లేనివాఁడు పెను ♦ కూరిమివాఁడు కుశాగ్రబుద్ధి దు
ర్లాపము లేనివాఁడు సుక ♦ లావిదుఁ డార్యుఁడు దూరదర్శియుఁ. ౧౭౩

తే॥ అనిశ మింద్రు నంకుశధార♦నెనయుచంచు, పుటముతోఁ గ్రూరరాక్షస♦ఘటములను వి
దారణముచేసి యమునకుఁ ♦ బారణమ్ము, చేసి పిదప గాత్రముల భు ♦ జించు వాని.

తే॥ గ్రహచయము నేలు ధ్రువచక్ర♦గతిఁదనర్చు, రత్నఖచితహారము మెడఁ♦ గ్రాలువాని
మేరు గిరి మీఁద వెలుఁగొందు ♦ మిహిరుఁబోలు, ఘనకిరీటంబుశిరమునఁ♦గలుగువాని

తే॥ వర్ణనాతీతమగు కీర్తి ♦ వఱలువాని, నిరులు నశియింప నుదయించు ♦ నరుణు తనయుఁ
గల్పకాలముల్ త్వరలోనఁ ♦ గడపుపట్టి, దినము లట్టులఁ జూచిన ♦ తెఱఁగు వాని.

తే॥ శైలమున నిల్చి యది మోవఁ ♦ జాల కిలకుఁ, గ్రుంగి నట్లుండు తోఁపిక♦కొఱలువానిఁ
గాంచి రామలక్ష్మణులు శం ♦ కా విలగ్న, హృదయు లగుచు నాతని దరి ♦కేగి రారు.

క॥ తన ముగియిక తాన వెదకి, కొని వచ్చిన రక్కసీని ♦ కుహనారూపం
బనియును బలియుఁడు గరుడుం, డనియును దలపోసి చూచి ♦ రలుకన్వానిఁ. ౧౭౮

తే॥ దృఢ ధనుష్మంతులును వీర ♦ తేజులైన, రాకుమారులఁగని జటా ♦ రాజియున్నఁ
దాపసులు గారు వేడ్క కై ♦ ధరకు దిగిన, సురలొయని జటాయువువారి♦నరసిచూచె

ఉ॥ కాంచితి వాసవున్ సురలఁ ♦ గాంచుచునుందు నతంబు భక్తిమో
గాంచితి మాధవున్ గనక ♦ గర్భుని శంకరు నిట్టివారలం
గాంచను మారుఁడేనియును ♦ కాంచిన సిగ్గిలి మూలదాఁగువాఁ
డించితులైన వీరి చర ♦ ణాబ్జ పరాగము నేని పోలునే? ౧౮౦

చ॥ గొనలొని మూఁడులోకములు ♦ కూడ ♦ భరింపఁగఁ జాలు భద్ర ల
క్షణముల దేహముల్వెలయు ♦ కార్ముకవీరులు లక్ష్మణుల్ రఘు
వ్వనజదళాక్షితో హరుల ♦ వై నముసం జరియింపనేల? నా
మనమును చూఱగొన్నగుణ ♦ మాన్య లదెవ్వరి పుత్త్రులోకదే? ౧౮౧

ఉ॥ ఒక్కఁడు చూడ నీలగిరి ♦ యొక్కరుఁడో యరుణాచలంబు పే
రక్కడ లక్ష్మికిన్నెలవు ♦ లందపుఁ గన్నులొ పద్మపత్త్రిముల్
చెక్కిళ్ళు లద్దముల్ మఱియుఁ ♦ జెన్నగు మొక్కటులెల్లఁ జూడ నా
మక్కువకాఁడు కోసలర ♦ మాపతి పోలికలే కనంబడున్. ౧౪౩

తే॥ ఇట్లు మోచించుచున్నంత ♦ నిసకులేశు, లతని డాసి రంత జటాయు ♦ వాదరమున
ధనువులం దాల్చి మునులచం♦దమునవచ్చు,వీరులారా! మీరెవ్వారు♦వినుచుఁడనుడు.

తే॥ సత్యమే తక్కవేఱు కాం ♦ చని కుమార, వరులు ధారణి నేకాత్త ♦ పత్త్రిమగను
దివిజవైరుల గుండియల్ ♦ దిగ్గురనఁగ, పాలనము సేయు దశరథ♦ప్రజలమనిరి. ౧౪౪

జటాయువు దశరథ మరణము విని శోకించుట.

తే॥ అనిడు నానంద వననిధి ♦ మునిఁగి లేచి, ప్రీతి వారలఁజేర్చి ప ♦ రిష్వజించి
జనకు దీర్ఘ బాహులు బలి ♦ ష్ఠ ములె చెప్పు, డింపుమై నన నవ్వార ♦ ల్లిట్లు లనిరి.

క॥ అనుమాటను మతి తప్పుట, యనుచితమని జనకుఁ డేగె ♦ నమరపురికి నం
చను నంత నాజటాయువు, వనట భరియింపలేక ♦ వ్రాలెఁ ధరణిఁ. ౧౪౫

క॥ ఇరువురు కరములఁ బఱీ, శ్వరు లేవఁగనెత్తి బాష్ప ♦ జలముల మొగముఁ
బరిమార్జన మొనరింపఁగ, మఱలఁ దెలిసి నొంది యతఁడు ♦ మఱుఁగుచు వంతఁ

ఉ॥ త్యాగము చత్రముఁ శమము ♦ దాల్చిన నిఁగని సిగ్గునొందు క
ల్పాగము చంద్రుఁడుఁ భువియు ♦ నందఁగరాని ప్రమోదమంద, యా
ఛాగుణపాళి ధర్మమును ♦ నన్నును దుఃఖపయోధి ముంచి మా
కేగతి చూపి పోయితి? నృ.♦ పేంద్ర! యశస్కర! సత్యభూషణా! ౧౪౬

చ॥ జగముల కెల్ల నీడనిడు ♦ చత్రము దాల్చిన చక్రవర్తి! యీ
జగములఁ గాచు కార్యమొక ♦ చక్కిని వీడి మదీయ మైత్రి నీ
వగఁ బరికింప నేగితివొ? పాపపుఁ బుంజమనైన యేను గ్ర
ద్దగ జనియించి ధర్మములఁ ♦ దప్పి యడంగక యుంటి నిచ్చట ౧౪౭

ఉ॥ శంబరుఁద్రుంచు కాలమున ♦ సర్వ జగంబు లెఱుంగ నీవు ప్రా
ణంబులు నేను దేహమని ♦ నమ్మఁగఁబల్కుట తప్పవే కదా?
వెంబరయూ కృతాంతుఁ డవి ♦ వేకముచేత నసూత్కరంబు భూ
మింబడ దేహముంగొని భ్ర ♦ మించి దివంబున కేగె నేమొగో?. ౧౪౮

తే॥ కీర్తి వ్యాపింపఁగా నగ్ని ♦ కీలలఁబడి, మాఁడవలయునుగాక యి ♦ మ్మాడ్కి నబల
యట్లు దుఃఖింపఁ దగునె? యం♦చతఁడులేచి,వత్సలార! వినుఁడనిపల్కె నిట్లు.౧౪౯

సీ॥ దక్ష ప్రజాపతి ♦ తనయులఁ గాంచె నేఁ, బండ్రెండు వారల నొక్క– ♦ పగిదినున్న
పదుమువ్వురను కశ్యప ప్రజాపతికిచ్చె, వారిలోఁ దిలకమై ♦ వఱలు నదితి
ముప్పదిమూఁడు కో ♦ ట్లప్పు సురలఁగాంచె, దితియను సతి పూర్వ ♦ దేవతాళి
నఱువది మూఁకొకో ♦ ట్లడరంగఁ గనియెను, దనువను చెలిగనె ♦ దానవులను

తే॥ మనుజతతిఁ గాంచె మతియను♦నడఁతి, సురభి, కాంత కామధేనువుతురం♦గంబులాది
మృగములం గాంచె, సింహక్ర ♦ మేల గార్ధ,భాదులను క్రోధవశేయను ♦ సతివపడసె.

సీ॥ వినతా వనితగాంచెఁ ♦ బిడుగుల మెఱుపుల, నరుణుని గరుడు ది ♦ వాంధములను
కంకంబు లాదిగాఁ గల పెనుపక్షులఁ, దామ్రయ ♦ పడఁతి యొం ♦ దంగఁగనియెఁ
బిచ్చుకల్ పూరేళ్లు ♦ బెళవలు కోఁజులు, ముస్నగు పినపిన్న ♦ పులుఁగు తెగలఁ,
గళయను నామె తీఁ ♦ గలు చెట్లుగుల్మముల్, మొదలగు నుద్భిజ్జ ♦ ములను పడసె

తే॥ భయద ఫణములుగల యహి♦ప్రతతిఁగాంచెఁ,గద్రువయనువెలందినా♦గములుతక్కు–
వానిఁ గనె సుతయనునది♦తానరిష్ట,యుడుము లుడుతలు తొండలు♦పడసెఁ బుడమి

సీ॥ జలచరంబులఁ గాంచె ♦ నిలయను నెలనాఁగ, యట్టులా చెలులు చ♦ రాచరముల
విరివిగాఁ బడసిరి ♦ వినతా సుతులలోన, నరుణుండు రంభ ♦ యం ♦ దమరఁ గాంచె
మమ్ము, మాయన్న సం ♦ పాతి నన్ను జటాయు, నండ్రు దివౌకసు♦లందు నుండి
తక్కు–జాతుల వేఱు ♦ లెక్కించు కాలాన, జనియించి నాఁడ మీ ♦ జనకుహితుఁడ

తే॥ నరుణుఁ డెందెందు వర్తించు ♦నందు నందుఁ, దిరుగనేర్తు నెదురులేక ♦ దివ్యతేజు
లార! మిము గంటి మీతండ్రి♦నారఁ గాంచి, నట్టులయ్యె మనంబున♦ నలరు మిగిలె

తే॥ ఆతఁడిటు వల్క– రాఘవు♦లంజలి గొని, యుబుకు వంతచే బాష్పంబు ♦ లురలఁ గీర్తి
నిచటనిల్పి నాకంబున ♦ కేగుతండ్రి, మరలి రాఁజాలు కై వడి♦ మనలినారు. ౧౯౪

ఉ॥ అ తతి రామలక్ష్మణుల ♦ నర్మిలిఁ బట్టములందు చేర్చి రా
జో త్తములార! నాకుఁదగ ♦ ను త్తరకార్యములెల్ల మీరలే
యి త్తఱిఁ జేయఁగావలయు ♦ నిద్దఱు మూర్తుల కొక్క– జీవమై
వ ర్తిన మిత్రుఁడేగ భర ♦ మైకనుదేహము నగ్ని సేఁగెదన్. ౧౯౫

కll అను పక్షీరాజు పలుకుల, ఘనులగు రాఘవులు వినుచుఁ ♦ గై మోడ్చి వెనఁ
గనులను ముత్తెంబుల యను, వున బాష్పము లురల ననిరి ♦ పొక్కఁ–చు వనటన్.

తే॥ కడఁక మూఁజీవిత సహాయ ♦ కారియైన, తండ్రి సత్యవాక్యంబుకై ♦ తరలె దివికి
నిప్పుడీవును మము డించి ♦ యేఁగునెడల, మాకు దిక్కె–వ్వరింక నీ ♦ లోకమందు?

ఉ॥ వీడఁగరాని ప్రేమపద ♦ విశ్రుత రూపులఁ దల్లిదండ్రులన్
వీడితి మాప్తబంధువుల ♦ వీడితి ముద్ధతమౌ నయోధ్యయున్

వీడితి మెల్లనంపదలు ♦ వీడని కానలలోని కష్టముల్
వీడితి మేను మీవలన ♦ వీడుట పాడియె మీరు నిచ్చటన్?. ౧౯౯

తే॥ అని తపించుచు నిల్చిన♦ యనఘులఁ గని, యిపుడు నేను దేహము వీడు♦టింపు గాక
యున్న మీరయోధ్యకుఁ జేరు ♦ క్రమ్మవించి, దశరథుం జేరు వాఁడనో♦తనయులార!

మఁ జనకుండుఁ ది ఁకేగఁ బూజ్యమగు రా ♦ జ్యంబీరు పాలింప కి
వ్వసికిఁ రాఁగలఁమేమి? యేమి జరిగెఁ ♦ బల్కుండు దూపిల్లు నా
మనముఁ నిర్జరదైత్య సన్నగ రిపు ♦ త్రాణాథు లేకేని నే
గని గాపించుఁ దీర్చి మీకు సభిపే ♦ కింతుఁ మహిఁగ్రమ్మఱున్. ౨౦౧

తే॥ జనకుండైన జటాయు వీ ♦ సరణిఁ బలుక, నన్న తమ్ముని గ్రేగంట ♦ సరయునంత
నతఁడు పినతల్లియగు కై క ♦ కటిం జరసు, వృత్తమెల్ల స్పష్టంబుగా ♦ విన్నవించె.

తే॥ తండ్రి సత్యవంతుం జేసి ♦ తల్లి పలుక, తలను దాల్చి రాజ్యమ్మును ♦తమ్ముకు నొ
సంగు త్యాగమూ ర్తీ! తండ్రి! సంతసగను, నీ పనుల్ మఱి యేరిచే ♦ నెగడు? ననుచు.

తే॥ కమలనేత్రుని వీగియూరఁ ♦ గౌఁగిలించి, శిరము మూర్కొని యశ్రువు♦లురలఁగాంచి
యోసమర్థకుమార! నీ ♦ వీసరణిని, పితరునకు నాకు యశము ♦ గాపించి తనుచు.

తే॥ గాజులం దాల్చు నొక హంసి ♦ కరణి నున్న, జనకజం గాంచి యీతన్వి♦చందమేమి?
కుసుమకోమలి మీతోడఁ♦గూడిరాఁగఁ,గారణం బేమి?యనుడు ల♦క్ష్మణుఁడు పలికె

చ॥ తమిగమిఁ బోలి ఛకొలుపు - తాటకిఁ జంపుట గోలె శంభు ధ
ర్మముగొని తుండ్లు నేయుటయు - మైథిలి పెండ్లియుఁ బట్ట భంగముఁ
తమ పినాగమంబు పితృ - తర్పణముం బొనరించు దాఁక స్ప
ష్టముగ వచించెఁ బక్షికుల - చంద్రముఁ డెల్ల నెఱుంగునట్లుగన్. ౨౦౬

కం॥ భోగకర రాజ్యమెల్లను, భోగి కుబుసమూడ్చు పోల్కిఁ - బోవిడిచిన వై
రాగులు మీరీవనమున, నాఁగుఁడు రక్షించుచుందు - ననవరతంబున్

చ॥ అని వివాగేంద్రుఁడాడ విని - యార్యుఁడు రాముఁ డగ స్త్యమౌని చె
ప్పిన దగు గౌతమీ తట వి - ఖ్యత తలంపున నుందుమన్న న
య్యనఘుఁడు లెస్సయయ్యెఁ దగ ♦ నాస్థలమందె తపంబుసేయుఁ డ
వ్వనిఁ గనిపింతు రండనుచుఁ - బక్షము నీడనె కొంచుఁ బోవుచున్. ౨౦౭

తే॥అమలహృదయుండు గుణనిధి♦యగుజటాయు, వెదుట నున్న పంచవటి న♦య్యిద్ధగుణుల
కెఱుక పఱచి చనిన యంత ♦ నినకులేశు, లవ్వనంబునఁ జేరి ర ♦ త్యాధరమున. ౨౦౮

ఉ॥ అచ్చటనున్న రాక్షసుల ♦ యాశ్రయ సత్త్వములెల్లఁ జక్కఁగా
నిచ్చ నెఱింగినట్టి వివా ♦ గేంద్రుఁడు క్రొత్తడియైన జానకిన్

మచ్చిక నక్కుమారులను ♦ మాటికి మాటికి వచ్చి పిల్లలఁ
ముచ్చటఁ గాంచు సండజము ♦ వోలెఁ గనుంగొనుచుండె నంతటఁ. ౨౧౦

౫. శూర్పణఖాపటలము. (౧౪౩)

ఉ॥ వీరులు రాఘవుల్ గనిరి ♦ పృథ్వి కలంకృతియై సమస్తసం
భారము లిచ్చి పార్శ్వములఁ♦*బంచ విధంబుల పంట భూములుఁ
దారిత పాతకంబులగు ♦ దారుల రంజిలి యూత్తలఱిణో
దార కవిత్వ పద్ధతిని ♦ హారి నినిర్మలయైన గౌతమిఁ. ౨౧౧

చ॥ కమల ముఖంబులఁ గలువ ♦ కన్నులఁ గాంచి తరంగహస్తముల్
క్రమముగఁ జాఁచి పుష్పములు ♦ క్రందుగ వారలపై విసుర్చుచుఁ
బ్రమద నిహంగ రావముల ♦ స్వాగతపద్యము లల్లుచుండె గౌ
తమి యతిథుల్ రఘూత్తములు ♦ తిన్ను రయంబునఁ జేరఁ గాంచుచోఁ.

ఉ॥ మిక్కిలిప్రేమ సుప్రతులు ♦ మేదిని నాయక పుత్ర రత్నముల్
చక్కటికై వనంబులకు ♦ సాగిన కష్టముఁగాంచి యోర్వలే
కక్కటికంబుచేఁ దరఁగ ♦ లఁ కరముల్ గొని మోఁదుకొంచుఁ బే
రక్కిలినొంది యుత్పల క ♦ టాక్షములఁ నడిఁగార్చె బాష్పముల్. ౨౧౩

సీతా రాముల గౌతమీ తీర విహారము

ఉ॥ నాళయుతంబులైన నలి ♦ నంబులపై వెసఁ జక్రవాకముల్
వ్రాలుట గాంచి రాఘవుఁడు ♦ వారకి సీత కుచంబులం గనుఁ
ఆ లలితాంగియుఁ విభుని ♦ యంగద బాహుల సారు గాంచి ర
త్నాల మెఱుంగు లీను గిరి ♦ నాయకముం గనుచుండు లీలమై. ౨౧౪

తే॥ హంసి యటఁదొలఁగుట గని ♦ హంసకులుఁడు, సీత నడకను గాంచి హంసింప నామె
సీరు ద్రావి నివర్తిలు ♦ గొను నడక, గాంచి రాము నడక చూచి ♦ కడఁక నవ్వె. ౨౧౫

తే॥ తీయలు కదలుట గని ♦ తీవఁబోఁడి, నడుము గాంచె రాముఁడు, సీత ♦ నాథుతనువు
నల్ల కలువల నడిమి యుత్పల్ల వసజ, యుగము నెగదిగ నిట్టట్టు♦లారసి చూచె. ౨౧౬

ఉ॥ అట్టి వినోద దాయక మ ♦ హానది గౌతమి చెంతఁ గొండలం
బుట్టిన నిర్ఝరంబులును ♦ ముచ్చట గూర్చు శకుంత రావముల్
పట్టుగ మ్రోఁగు పంచవటి ♦ బంధుర లీలల లక్ష్మణుఁ డెడఁం
గట్టిన గట్టి పర్ణకుటిఁ ♦ గాంచి వసించిరి వారలంతలఁ. ౨౧౭

---

* (1) కతీంజి=కొండయు, కొండక్రింది నేలయు. (2) ముల్లై = అడవియు, అడవిప్రక్క నేలయు (3) సెద్దుల్ = కడలియు, తీరభూమియు. (4) మరుదం = మా గాని. (5) పాల్లై = మరుభూమి.

శూర్పణఖ రామసందము గాంచుట

ఉ॥ జీవముతోడ దేహమునఁ ♦ జేరి క్రమంబున వృద్ధినొంది యా
జీవముతోడ దేహమును ♦ చీల్పఁ దఱిం గమకించు దొడ్డ రో
గావృతిఁ బోలునట్టిదియు ♦ నచ్చపుఁ బచ్చలకొండవంటి యా
రావణు మూలముట్టుగిఁ గ ♦ రంబు వినాశము సేయు జాణయున్. 209

తే॥ జేగుతైన వెండ్రుకలును ♦ చిక్కుగొన్న, రాహువును పోలు దేహంబు ♦ గ్రాలునదియు
విబుధవరులకు మునులకు ♦ నిశ్చలజనుల, కొక ముగింపు సన్వేషింప ♦ నూను నదియు

తే॥ భావి కలుషంబులకు నొక ♦ పట్టుగొమ్మ, అడవి నెప్పు డొంటరిగఁ జి ♦ ట్లాడుకొమ్మ
వడిగ లోకమెల్ల దిరిగి ♦ వచ్చు బోటి, శూర్పణఖ యను జోటి య ♦ చ్చోటికేగె. 210

తే॥ చెట్ట తన బందుగులకు సూ ♦ చించు గోతి, చుప్పనాతి నాకులు వేఁడ ♦ సోకుమూకఁ
జంపఁ బాప సెజ్జను వీడి ♦ జగతి యందు, నవతరించిన శ్రీరాము ♦ నరసి కాంచె.

చ॥ మదనుఁడె యందమా యెడలు ♦ మాఁడినదెన్నఁడొ! యింద్రుఁడందమా
పొదలవ్ర వేయి కన్నులు! భ ♦ వుండని యందము ఫాలమందుఁ క
న్నొనదవదు! నాభి పంకజము ♦ నుండి జగంబుల సృష్టిసేయు ల
చ్చి దయితుఁ డందమా యలరు ♦ చేతులు నాలుగు లేవు కాంచుచోఁ.

క॥ భవు కంటి మంటచే నివ్ర, అవు మారుఁడు నాఁటఁగోలె ♦ నకుదగు తపముఁ
దవిలి యొనరించి యిట్టి వ, పువ్వు బొందంబోలుఁ గాక ♦ పొలుపుగ నిలపై. 213

మ॥ అసమానంబగు లీల జానువుల నొ ♦ య్యంద్రాకి సాంపైన యి
య్యసమేషు ప్రతినూన బాహులకుఁ గ ♦ ల్పాగంబు హేమాద్రి యొ
ప్పెసలారఁ గరిగావు బల్లిదములై ♦ యేపారు దిక్కుంభి హ
స్త సమంబుల్ సుకుమార సుందరములై ♦ దర్పించు దోర్దండముల్. 214

తే॥ పురువ వక్ష్య బాహువులకు ♦ ముదిరియున్న, నీలగిరిసాటియగుఁ దక్కు ♦ శైలములును
రాలుగలయవి మేరువు ♦ రసమయంబు, గాన నిసుమంతయును సాటి ♦ కావుకావు.

తే॥ కమల దళములఁ బోలిన ♦ కన్నులొప్పు, కొండవంటి యీపురుషుని ♦ గురు భుజములఁ
గాంచ నా కనుల్ దీర్ఘముల్ ♦ గాకపోయె, నంతకంటె వెడంద లో ♦ మ్మమరుఁగదవె!

చ॥ అల్లనికి మించి కాంతు లల ♦ రారు మనోహరు శౌర్యతేజముల్
తొలఁకెడు నెమ్మొగంబునకుఁ ♦ దోయజముల్ సరి తూఁచరాదు లే
జలజ విరోధి మోమునకు ♦ సాటియె యన్నఁ గలాఁటియం బటఁ
గలుగును నిండుచందురుఁడొ ♦ కందొకఁ డొందినవాఁడు చూడఁగఁ.

ఉ॥ ఏమి యొనర్ప నెంచి యితఁ ♦ డిట్టి మనోహర రూప మొందెఁ? నీ
కోమలికంబు పాడుగ నొ ♦ కొండు తపంబిటు లేల సేయు? డై
త్యామర సిద్ధ సాధ్య మను ♦ జావళి లోఁగొనఁ జాలు ధీరుఁ డి
ట్లీ మహిలోఁ దపింపఁ దప ♦ మే తపముం బొనరించెనేమొలో!. ౨౮౮

తే॥ ఏణలోచన గిరికుచ ♦ యిభ్యయాన, సైకతశ్రోణి ఘనవేణీ ♦ జలజపాణి
వనధిచేల భూదేవి యీ ♦ వరుని పదము,లంటి శోడ్వాల రోమాంచ ♦ యగుచునుండె

తే॥ ఈ సుభగు కాంతి దినకరుఁ ♦ డెఱుఁగఁడేమొ?భువనమంసుస్వల్పంబగు♦పొల్పునించి
బిడియ మొందక సభమున♦ నడచువాఁడు, తా నె యసమ తేజస్విగాఁ♦దలఁచినాఁడు?

తే॥ చాటు సతు డైన గిరులను ♦ సాటి గొనని, యున్నత భుజంబు లొప్పు నీ ♦ వన్నెకాని
యధరమునకుఁ బ్రవాళ సా ♦ మ్యంబు వలుకఁ,జను లిసీయ సమటి యేది♦సవతుగలదు?

కం॥ చక్కని నిండు కళలతో, నిక్కు నిశానాథుఁ డెగసు ♦ నీటరి కటిపైఁ
జెక్కిన వల్కలముం బలెఁ, బెక్కున తపియింప వేమొ ♦ పీతాంబరముల్?. ౨౩౨

తే॥ మొగులు దొంతుల కరణిని ♦ మొనలు దిరిగి, దట్టమై నల్లనై యున్న ♦ జుట్టు విడిచి
జడలఁ బూనఁడయేని చం ♦ చలములగుచుఁ, జెలుల మాస ధనంబులు♦చెడకయున్నె?

తే॥ తారహారముల్ మల్లికా ♦ దామ వితతి, నిత్తఁడు దాల్చిన జిగియున్నె ♦ యింతకంటె
ఘనతరోజ్వల మాణిక్య గౌరవంబు, వేఱు రత్నంబుచే సభి ♦ వృద్ధియగునె? ౨౩౪

ఉ॥ భద్రగుణాలి యెల్ల బహు ♦భంగుల నేర్చి విరించనుండు సా
ముద్రిక లక్షణంబుల న ♦ మున్న తిఁ జూపు నిమి త్త మిట్లు ని
ర్నిద్రత వీనిఁజేసియును ♦ నిందను పొందె సమస్తలోక సం
పద్రతి వజ్రి యొందెఁ దన ♦ పాద రజంబును పోలకుండియున్. ౨౩౫

ఉ॥ వెల్లువలున్ సముద్రములుఁ ♦ బిన్నవిగాఁ గనుపట్ట డెందమం
దల్లిన మోహమున్ జలధి ♦ యీమెను ముంప, దరిద్ర దూషణల్
పెల్లుగ నోర్చి యెంత విల ♦ పించిన నొక్క తృణంబయేని యీ
నొల్లని లోభికిర్తివలె ♦ నుంకెడు శీలము గల్గు డై త్యయున్. ౨౩౬

చ॥ వడలి తపించి కుంది రఘు ♦ వర్యుని యున్నత దోర్యుగంబుపైఁ
బడఁ దన చూపుల న్నిలిపి ♦ వాని మరల్పఁగలేక శిల్పి నే
ర్పడర లిఖించు బొమ్మయన ♦ నట్టె చలింపక నిల్చి యేదియున్
దొడఁగఁగఁగ బాలుపోక మది ♦ తుంపెనలాడఁగ డై త్యయవ్వలన్. ౨౩౭

ఉ॥ వీని విశాలవక్షమును ♦బిగ్గ గవుంగిలిఁజిక్కఁగాంచుఁ గా
దే నమృతంబు నిచ్చిన ఱొ ♦ యించుట సిక్కము మిన్న కేఁగఁగా

లేను మదీయ దిష్టము ఫ ♦ లింపఁగ నీ నవమారు నన్నిధిఁ
మానుగఁ జేరు కెట్లనుచు ♦ మంతన మొందఁగఁ జేసి యంతటన్ ౩౭౮

చ॥ కుటిల కరాళ దంత, బహు ♦ కోటుల జీవుల వై చికొన్న యు
త్కటి కుహరోప మోదర, య ♦ తర్కణ మిట్లు దలంచి యాతఁడీ
కటుతర రూపముఁ మదిని ♦ కైకొనఁ డంచు నెమిట్లఁ కోకిలల్
పటుమతి వెంటనంటఁ దగు ♦ భవ్య తరాకృతి గాంచ నెంచుచున్. ౩౭౯

శూర్పణఖ కామరూపిణియై రాముకడ కరుగుట

తే॥ నీరజాలయ నెడఁద ధ్యా - నించి తనకు, సిద్ధియై యున్న మంత్ర మా-చెలి జపింప
నబ్బుఁ దెగడు మొగము తోడ - నంగకాంతి, దెసలఁ బర్వు సుందరియయి-తేజరిల్లె

తే॥ ఎట్టు ప్రవృత్తియుఁ జిగురాకు-సీల గొనఁగఁ, దగ్గ చరణాబ్జములు గల్గి - తనివి నొనఁగ
మాటలాడు మయూరి నా - మానసాక, మఁగ లేదీఁగ యన విన-మనఁగ వచ్చె

తే॥ లక్ష్మియందంబుసీలోత్ప లములసొబగు,గలుగునయవకుంతంబులు-వెలుఁగు మొగము
నఱులయువతిరూపముఁగొన్న-వాఁ స్త్రీ మొండు, మెఱుపుతోఁగాకమింటితో-నెఱఁగెననఁగ

తే॥ కల్పకముగన్న యెలదీవ ♦ కై పుగలిగి, కామదంబగు మధుర వా ♦ క్యములుగలిగి
యందగ త్తెయై భీత ♦ మృగాక్షియగుచు, నమిలి నడచిన కయివడి ♦ నడచివచ్చె. ౩౮౩

తే॥ రశనయును నూపురములు వ♦ స్త్రమును కురుల, విరుల బంభరముల రోదఁవి స్తరింప
నింతి యొకతె వచ్చెడు ననిఁ ♦ దెంచి రాముఁ, డాదెసను దృష్టిసారించి♦యరయసాఁగె.

తే॥ ఒక్క యమృతంబు నాకస♦మొసఁగె ననఁగఁ,గుచభరంబున మధ్యంబు♦కునియరాఁగఁ
దలఁపు నిచ్చియజ్ఞానంబు ♦ తలఁగఁద్రోచి,జ్ఞానదృష్టి నిచ్చెడువాఁడు♦నకియాఁగనియె.

మ॥ సురలోకంబున నాగలోకమున నీ ♦ క్ష్మోణిన్ గనన్ రాని యా
వరరూపంబును కాంచి రాఘవుఁడు భా ♦ వంబంద యూహించె నె
ల్లర సౌష్ఠవ్యము లీమె యంద యడఁగెన్ ♦ లక్ష్మించి వీక్షించినన్
సరిపోల్పందగు చామలుంగలరె యీ ♦ సౌందర్యవారాశికిన్? ౩౮౬

చ॥ తనమది రాఘవున్ వలచు ♦ దైత్యయు నాతని సుందరంపు మో
మును తలపోయుచుం జరణ ♦ ముల్ తన హస్తములన్ మొగిడ్చి మొ
క్కి-నిడుపుక్రేవ చూడ్కిఁ దిల ♦ కించియుఁ జూడని యట్లు సుంత ల
జ్జను గొని యేణి యట్టులొక ♦ చక్కిఁదొలంగి మలంగి నిల్వఁగన్. ౩౮౭

ఉ॥ ఆగతయైన శూర్పణఖ ♦ నాగమవేమ్యఁడు కాంచి పల్కుఁ దా
రాగత పద్మగంధిరొ! శు ♦ భావహ మయ్యెడు నీదురాక నీ

కీగతి నిందు రాఁ గత మ ♦ దెయ్యదిగ? యెయ్యది వానభూమిగ? నీ
బాగు వదింపు నామమెది? బంధువులేరుగ? వినంగఁ గోరెదన్. ౨౮౮

తే॥ అనుడు వయ్యది యిట్లను♦ నబ్జగర్భు, పౌత్త్రి పుత్త్రిని త్రిపురారి♦మిత్రుఁడగుచు
దిక్కరులగెల్చి తారాద్రిఁ ♦ దివిరి యెత్తు, ఘనుని చెల్లెల నాపేరు ♦ కామవల్లి

తే॥ అనిన రాముఁడు సందేహ♦మంది దీని, నడత చెడ్డది యగునైన ♦ నరయుదమని
రావణుని చెల్లెలై న నా ♦ రజపు రూపు,గలిగె నెవ్విధిఁ దెలియంగఁ♦బలుకు మనఁగ

చ॥ తడఁబడకుండు వాక్యముల ♦ దానవి యిట్లను రామచంద్ర! క్రు
క్కడులును మోసగాండ్రు నగు ♦ కర్కుర సంఘము తోడి జీవితం
బెడయఁగ రోసి నా యెడఁద ♦ నింతవివేకము గల్గ ధర్మము
న్నడపుచుఁ బాపమూఁడ్చి సుమ ♦ నస్కులచేఁ దగఁ గొంటి నీయెడన్. ౨౯౧

ఉ॥ ఆ పలు కాలకించి సుగు ♦ ణాఢ్యుఁడు రాముఁ డనుఁ మహేంద్రుఁడున్
బ్రాపఱి లొంగి సేవలొద ♦ వింపఁ ద్రిలోకము లేలు వానికిఁ
జాపలనేత్ర ! చెల్లెలయి ♦ నంగడు లెవ్వరు లేక యొంటిమై
నీపగిదిఁ వనంబులకు ♦ నీ వరుదేరఁ గతంబు తెల్పుమా. ౨౯౪

తే॥ అనిన రాముని ప్రశ్నకు ♦ నసృతవాది, ని యగు నాపె యిట్లను రాజ! నీచదైత్య
నగతిని మాని దేవప ♦ ఱుంబు నూని, వచ్చితిని కార్య మొండు నీ♦వలనఁ గలుగ

తే॥ అనుఁడు స్త్రీలమానసములు♦గనఁగఁదివుట, యోగ్యములుకావనుచు నెంచి♦యువతి! యే
పని గలదు తెల్పు మయ్యది♦భావ్యమేనిఁ, తప్పకయొనర్తు నని పల్కఁ♦జుప్పనాతి. [మి

తే॥ తాముపొందిన వలవంత ♦ తామె తెలుప, మానినులకుఁ దగనిదైన ♦ మాఱు దిక్కు-
లేకయుంటి మస్మథుఁ డద♦లించి నేయు, సిలుగులం ద్రోచి నన్ను ర♦క్షింపు మనిన.

కం॥ వాలికలై కన్నులు పెను, పోలికలై తిరుగుచున్న ♦ పొలఁతి తలంపుల్
చీలికలై సిగ్గటి వల, వేలికలై చెడిన వనుచు ♦ నెంచుచు నుండన్. ౨౯౮

తే॥ తేంట్లు పోరాడు వేణి నొం♦దిన వెలంది, మానమున నున్న రాముని♦మనము నెఱుఁగ
లేక ప్రేమించి నన్ను పా♦లించు నొక్కొ, కాదనునొ యంచుఁగలఁగియీ♦కరణిఁ బలికె.

ఉ॥ రామ! యలేఖ్య సుందర! స ♦ రాగముతో నిట కీవు వచ్చుటల్
నే మును కాసకే మునుల ♦ నేమకముల్ పొసరించుచుంటి నా
కామనకామినీత్వహను ♦ గారపు యూహన మింత కాలమున్
గామిది కానఁ గాయు క్రియఁ ♦ గాసట బీసట యయ్యెఁ గాంచితే? ౩౧౮

ఉ॥ నిందితురాలు దైత్యసతి ♦ నీతిని మాలి యిటుల్ వచింప రా
జేందుఁడు వేఱుకార్యమున ♦ కిట్టులు వచ్చిన దంచు నెంచి యో

సుందరి! బ్రహ్మవంశమున ♦ జోటివి నీవు నరేంద్రవంశ్యుఁడన్
బొందిన వర్ణధర్మములు ♦ బూదిని గల్పుట యుక్తమా? యనన్ 217

ఉ॥ తండిరి బ్రహ్మవంశజుఁడు ♦ తల్లి యరుంధతిఁ బోలు నామె దై
త్యుండు సుమాలి కూఁతురగు ♦ దోషము లేదు వృథా వివాదముల్
మెండుగఁ బల్కి- యిట్లు కడ ♦ మీఁటుదువేని భరింపఁ జాల నీ
దండనె ప్రాణము ల్విడుతుఁ ♦ దప్పదు పాపము నీకు సుందరా! 218

చ॥ వలపెద నగ్గలం బగుడు ♦ వారక రావణు చెల్లె లీగతిం
బలుకఁగ సుస్మితంబను ప్ర ♦ భా తరళంబగు మించుతోడిదో
జలదము భాతి శోభిలు ప్ర ♦ జాహిత చిత్తుఁడు ఖేలనారతిఁ
జెలువ సురారి కన్యకను ♦ చేకొన మర్త్యున కొప్పునే? యనన్. 219

చ॥ తలఁపఁగఁదగ్గ శ్రద్ధ ప్రమ ♦ దం బగు భక్తి ఫలంబు పెద్దగాఁ
దలఁపక లోందరం దవిలి ♦ దైత్య వరాంగిని పంక్తికంఠు చె
ల్లెల నని పల్కి- చే లెలివి ♦ లేమిగ నెడ్డఁ దలంచి గొప్ప వే
ల్పుల వరశక్తి దైత్యతను ♦ పూర్తిగ నీఁగితి నంచుఁ బల్కఁగా. 220

చ॥ ఇనకుల చంద్రుఁ డిట్లు వచి - యించు సుభాషిని! నీదు సోదరుల్
ఘను లొకరుండు వీరత జ - గంబుల నేలెడి ధీరుఁ డొక్కఁడో
ధనదుఁడు వారు నిన్ను ప్రమ - దంబున నిచ్చినఁ గేలు పట్టుటల్
పనియగుఁ గాక యన్యమగు - పద్ధతి యుక్తము కాదుచుమ్మనన్. 221

తే॥ మరునిచే నైక్యమైయున్న - మనసులొప్పు, స్త్రీలకును మగలకు శాస్త్ర-సిద్ధమగుము
వఱలు గాంధర్వవిధి యట్లు - జరుగు పిదప, నన్నలును సమ్మతింతురు - వన్నెకాఁడ!

చ॥ ఋషులపయిఁ విరోధము వ - హించు సురారులు నిన్నుగాంచి వి
ద్విషుఁడని నైరమూనరు మ - దిం దలపోయ నొకండ వ్రుంటి వీ
విషయమె వంశమైత్రికొక - వేడుక వారధి గాఁగనొప్పు స్వ
ర్విషయము నీయధీన మొన - రింతురు మిక్కిలి మేలు గూర్తురున్. 222

చ॥ అనవుడు రామచంద్రుఁడను - నంగన! నీ సుఖమందితిఁ బలా
శనుల కృపం గడించితిని - సంపద నొందితి మేలుపొందితిఁ
జనపదముం ద్యజించి విపి - నంబునఁ జేయు మహాతపంబు గాం
చిన ఫలమొక్కఁడా? యనుచుఁ - జిర్నగవుం బొనరించు నంతలో 223

శూర్పణఖ సీతను కాంచుట.

సీ॥ త్రిభువనవాసుల - దృష్టిభూషలచేత, వెలయుచు వానసల్ - వీచుచుండు
నాకు సీమున నుండి - యన్నుల మిన్న ని, ర్జరులు పొందిన మహో - వర్ధము ఫలన

భూమిలో రత్నంబు - పోలిక నుద్భవిం, చిన సీత యుచటికిఁ - జేరరాఁగఁ
గాలెడు మోహంనంబు - గతికి పొక్కిన యూన్య, మొప్పిన మతిహీన - చుప్పనాక

తే॥ కాయమున వెల్వడిన సూర్య-కాంతివంటి, కాంతి యొక్కండు ప్రక్కఁ- గ్రాలనరసి
ధరను నింగిని నిండిన క్రంచరాట, వ్రులను కాల్చు పతివ్రతా - నలముఁగాంచె. ౨౬ ౭

ఉ॥ రావి కురుల్ గలట్టి వసి ♦ రామణి నీతఁడు తోడఁగొంచు ని
ట్లీ వని కేగుదేరఁడు మ ♦ హీతలమం దిటువంటి సుందర
శ్రీ విలసిల్లు కామినులు ♦ చెందరు లక్ష్మియె సద్మమైన రా
జీవము వీడి భూస్థలిని ♦ చెన్నగు కాళులు తేయ నచ్చెనో? ౨౬౮

చ॥ అని భ్రమియించి చూచి కమ ♦ లాసను సృష్టి మతింపు మీఱు నం
చున నొక హద్దులేని బలు ♦ సోయగముం గలదంచు నెంచి క్ర
న్నన నొక యాఁడుదాన నగు ♦ నాకె కనుల్ మనముఁ మరల్పఁగాఁ
బనుపడకుండె నింక మగ ♦ వారలు గాంచిన నేమి యూదురో?. ౨౬౯

ఉ॥ రాముని చూచి చూచి మఱి ♦ రామను తప్పక చూచి చూచి యూ
రామరసాసనుండె యొక ♦ రావునఁ గాంచఁగఁ దగ్గ యట్లు చే
తో ముద మొందఁగాఁ దలఁచి ♦ తోన యజాండమునందు గల్గు న
ల్కో-మలికంబు లొక్క-యెడఁ ♦ గూరిచి చేసెను వీరి నిద్దఱన్. ౨౭౦

ఉ॥ కుందనముం బలెం బురుడు ♦ గూడని నీలపయోద గాత్రుఁ డీ
సుందరమూ ర్తి యీతనికి ♦ జోడగు నేమిది సన్నువోలె? నీ
చందనగంధి నావలెనె ♦ చయ్యన మధ్యనె వచ్చెఁగాదె? దీ
నిం దొలఁగించి త్రోవ నిత ♦ నిం బురికొల్పెద నంచు రాముతో ౨౭౧

చ॥ సుగుణగణాఢ్య! యీచెలువ ♦ చూడఁగ రక్క-సి మాయలాఁడి దీ
ని గుణ మెఱుంగరానిది గ ♦ ణింపఁగనేల? పలాశి దీని సో
ద్యగమును నమ్మఁ బోకు నిజ ♦ మైనది కాదిది నీకు హాని గూ
ర్పఁగఁ దటి వేచియున్నది త్వ ♦ ర్త దొలఁగింపుము మేలు కోరినన్. ౨౭౨

చ॥ అనవుడు రాముఁ డిట్టులను ♦ నాసురికిన్ దరలాక్షి! మేలు! నీ
సునిశిత బుద్ధి మెచ్చితిని ♦ సూక్ష్మమతి న్నిను గెల్చువారు భూ
మిని కలరేమి? నీ పలుకు ♦ మేలున నీ హృదయం బెఱింగితిన్
గనువడ దీనిదైత్యయని ♦ కాంచెదు గాకని నవ్వె నల్లనన్. ౨౭౩

చ॥ సుధయు వసిష్ఠ వానయును ♦ జోడనఁదగ్గ వరాంగి సీత రా
వ ధరణినాథు డగ్గఱఁగ ♦ మండెడు నిప్పులఁ బోలు కన్నులన్

గ్రుధ గొనఁ జుప్పనాతి కని ♦ కుచ్చితురాల! విలానవేళలోఁ
బ్రధనము సేయ వచ్చితివె ♦ పానక మందలి పుల్ల కై వడిన్. 212

ఉ॥ చంపెదఁ జూడుమంచుఁ బరు - షంబునఁ జూడ భయంబునంది యా
చంపకగంధి సీత కడు - సన్నని కౌను వడంక దూది చం
దంపుఁ బదంబు నొవ్వ జల - దంబున మించును పోలె రాము నా
డెంపు భుజాంతరంబునఁ బ - డెం జెడుగొ జమపూని యత్తఱిన్. 213

ఉ॥ దుష్ట గుణంబులే యడరు - ధూర్తులతోడిది ఖేలయయ్యుఁ బై
గట్టములే వెలార్చు నని - కార్ముకపీరుఁ డెదం దలంచి నీ
యిష్టము గాననయ్యె సుద - తీ! యిట నిల్వకు లక్ష్మణుండు నీ
చేష్ట లెఱింగెనేని తగు - నీఁడ యొనర్చును హొమ్మ వే యనన్. 214

చ॥ జలగిరి పద్మసమ్మలును - శంబరవైరియుఁ దక్కఁ వేలువుల్
జలగిరి పద్మ సంస్థితులఁ - జాలఁ దపింతురు నన్ను పొంద, నీ
చెలువ రచించు మాయ వలఁ - జిక్కితి మోసము వచ్చు సీకు నా
పలుకులు నమ్మమం చసుర - పల్కుచునుండఁగ రాఘవేంద్రుఁడున్.

తే॥ తగులు నీతోడ వలదను - సగిదిఁదెలుప, మెఱుపు వెన్నఁటు మేఘంబు - కరణి సీత
వెంట శ్రీరామచంద్రుండు - వెడలి పర్ణ, శాల లోనికిఁ జనియె ని - శ్చింత మెయిని.

తే॥ తెలివి నశియించి నిశ్చేష్ట - యెలయు దైత్య, యంత శ్వాసంబునిడువక-యంతరంగ
మవశ మగుముఁ గోపించి యీ - యతివయందు,గాఢమగుప్రేమగలదని- కలఁకనొంది

మ॥ ఉరుసౌందర్య పయోధియైన రఘు వ - ర్యుం బొందు మార్గంబు లో
నరయం జూచుచు నేగు శూర్పణఖ యు - ద్యన్నత్త వీని వే
రురమున్ గొఁగిటఁ గూర్పనేని తమ వు - ద్యోగింతు వీడంగ నం
చిరవౌ స్ఫాటిక కందరంబునకుఁ దా - నేగెఁ విచారంబుతోఁ.

శూర్పణఖ సంతాపము

ఆ॥ జలజ హితుఁడు గ్రుంకె - సాంధ్యరాగము గ్రమ్మె, శూర్పణఖకుఁ గ్రూర-నర్వవిషము
వోలె దేహమెల్ల - దూల వ్యాపించె న, మ్మరుని వలని బాధ-మరులు పోల్కి.
క॥ తాటక వఱింబున మును, నాటిన శ్రీరాము మార్గ - ణము వలె మరుఁడున్
గాటముగ నేయు బాణము, నాటుటచే సంకటంబు - నం దూపిల్లెన్.
క॥ మలయూ నిలమను నస్త్రము, నిలయూవేదనము గూర్ప ♦ వెలవెల గొనుచున్
నెలఁజేని వ్యంజనంబుగ, వలఁజేనిం దినఁదలంచె ♦ వడి నాతురయై.
తే॥ సంకటము గొల్పు వార్ధి ఘో ♦ షంబడంగఁ,గొండలంద్రోచిపూడ్పంగఁ♦గోరియంతఁ

గువలయాప్తుండు తన్ను నం♦ కోచ పఱుప, మాని తాపంబుచేఁజాల♦మాఁడుచుండె

తే॥ విరులు పొడియగు నట్లు లీ ♦ పృథిని గలుగు, వనములనుధ్వంసమొనరింప♦వాంఛచేసి
జక్కవలు కవగూడిన ♦ చంద మరసి, వాని ధ్వని విని మది క్రుంగ ♦ వడఁకు చుండె

తే॥ కడఁగి శశిబ్రమింగ నొక భుజం ♦ గంబుఁదెత్తు, ననుచుఁ గోపించి చను దోయి♦నంటిచల్ల
గాలి సోఁక సంకటపడి ♦ కడఁకమానను, రాముపైఁగల వలపున ♦అంపె లాఁడి. ౨౯౬

తే॥ ఉడుకు చనుదోయిపై మంచు♦నుంచు కొనియెఁ, గామశరవహ్ని మేన మి ♦క్కుటము
వేఁడి బండపై నుంచిన♦వెన్నముద్ద,మాడ్కిఁ గరఁగి నీరయ్యె న♦మ్మగువకడియు. [గాఁగ

చ॥ జలనిధిఁ గ్రూరుఁడో కుసుమ ♦ సాయకు డాఁచి యడంప యోగ్యమా
స్థలమెది యంచునెంచి యసు ♦ నంచయ మూఁగుచునుండు దుస్థితిఁ
గలిగి స్మరాగ్నికిఁ జడిసి ♦ కంధిని మున్గి మునింగి నట్టి యా
జలమును వేఁడియూటఁగని ♦ చామ బిడెంబును పొందె నత్తరిఁ. ౨౯౮

తే॥ చెమ్మగిల నెలతాలు ను ♦ ష్ణమ్మునొంద, మదిఁ దపించు దై త్యాంగన ♦మరులుసోఁకి
కారు మొగుళులు నీలంపుఁ ♦గంబములును, కానవచ్చినఁ గేలోడ్చుఁ ♦గళవళించు.

తే॥ మారుతమ్ము దోషాకర ♦ మన్మథులును, తన్ను చూడకుండఁగ భయ♦ దంపుదంప్ర
లుండు సర్పముల్ వసియించు♦చుండునట్టి, కొండ గుహలోనఁ జేరె ర ♦క్షోమృగాక్షి

క॥ అట వీచు మారుతము మును, పటికంబెఁ మించి వేఁడి ♦ పాటి చనులు గా
లుటచేతఁ గర్జమెఱుఁగక, తటమట పడి చిగురుటాకు ♦ తల్పమునఁ బడెఁ. ౯౧౦

క॥ రాముని రూపము గనఁబడఁ, జాలయు నత్కంఠనొందు ♦ సంకోచించుఁ
జోము గొని సోలు సిగ్గిలు, రాముఁడు మఱుఁగైన మరుని ♦ రాయిడి మఱుఁగున్.

ఆ॥ కారుమొగులుఁ గాంచి♦కాకుత్థ్సుఁడని యెంచి, చనుల నాన నలమి ♦సంతసించు
వేడిచేత నదియు ♦ విరియంగఁ జాలిన, నడలు, దానియలఁత ♦ కంతు గలదె? ౯౧౩

క॥ విలయాగ్నిం బోలు స్మరా, నలమునఁ గ్రాఁగియును శూర్ప ♦ణఖ రాముని మే
నలమి మనునాన జీవం, బులు విడునఁగ లేదు నలపు ♦ పొలుపెట్టిదియో?

క॥ అంజన గిరినన్నిభ! యిటు, నెంజిలిగొను నాయెడంద ♦ నిలిచి కరుణతో
రంజిలు మంజిలి యిదెయని, నంజు గొనినదాని పోల్కి ♦ నడుఁకు నడలునన్.

ఉ॥ ప్రాణము పోయినన్ మరులు ♦ పాయని మాయిని చుప్పనాతి నం
త్రాణము లేదటంచుఁ గొల ♦ డాఁకిన కైవడి నంతపించు న
య్యేణ విలోలనేత్ర భువి ♦ నిండిర కంటెను సుందరాంగి గీ
ర్వాణ నుతుండు దాని విడి ♦ పాపిని నన్ను పరిగ్రహించునే?

ఉ॥ ఇచ్చటనున్న సుందరియు ♦ నిందిరయేయగు; నాకుఁగల్గు నీ
మచ్చిక వానికింగలదె? ♦ మారుఁడు చూపెను పట్టపాత మం
చెచ్చిన బాళిఁగుందునెడ ♦ నీతఁడు రాఁగనలోక తామసిన్
గ్రచ్చఱమ్రింగు భాస్కరుఁడె♦కా! యని చూపఁగఁ బుట్టెభానుఁడున్. 37

శూర్పణఖ సీతను పట్టఁబోవ లక్ష్మణుడు దాని ముక్కు సెవులు గోయుట

మ॥ ఉదయం బందుట గాంచి శూర్పణఖ లో ♦ నుత్సాహముం బొంది యి
మ్ముదితారత్నము చెంతనుండు వఱకు ♦ న్మోదింపఁ డీతండు నా
చదురుల్, దీనిని దాఁచియుంచి యితనిన్ ♦ సంతృప్తిమోఁ బొందినన్
బ్రదుకంగల్గుదునంచుఁ బొంచి చనియెన్ ♦ రామామణింబట్టఁగన్. 38

ఉ॥ అంగన, రాముఁడొక్కసర - మం దుదయాదిక కృత్యముల్ పొన
ర్పంగను పోయియుండుటలు - బాగుగఁ జూచెను పర్ణశాలచెం
తం గనిపెట్టి లక్ష్మణుఁ డ - తండ్రితఁ జీఁకటియైన తోఁట నుం
టంగనలేక సీతను క - డంక గ్రహింపఁగఁ బోయె నెవ్వడిన్. 39

ఉ॥ ఒంటరియై లతాంగి యిట - నున్నది నాతలఁపుల్ ఫలించెనీ
దంటను పట్టి దాఁచెద న - తండు నిజంబుగ నాకు లొంగు నా
కంటను పడ్డ యిక్కలువ - కంటియుఁ జిక్కక పోనె? యంచు వె
స్నం కొను లక్ష్మణుండు నను - రాంగన వచ్చుట గాంచి యుగ్రుఁడై. 300

శా॥ ఓసీ! యెచ్చటి కేగె దింక నిలు నీ - యుద్యోగముల్ చాలు రా
కాసీ! యంచుఁ దురీలునం బఱచి త - త్కాంతత్వముం గాంచి బా
ణాసం బూనక కీలఁబోలు కురుల - హస్తంబునం బట్టి బ
ల్లోసం బారఁగ వస్తిఁదన్ని కరవా - లుం బూని యుగ్రాత్ముఁడై. 301

శా॥ ఉత్సాహంబునఁ దన్ను మోచి కొనుచుఁ ♦ వ్యోమంబునం జేర ను
ద్యత్సంరంభము నొందు దానివడిఁ గ్రిం ♦దం ద్రోచి కోపాన దు
ర్మాత్సర్యంబులు మానుమంచుఁ జెవులుల్ ♦ రంగారు ముక్కుం జనుల్
తత్సౌందర్యము వోనఁగోసి విడిచెన్ ♦ దైత్యాంగనం దిట్టుచున్ 302

తే॥ అప్పుడా దైత్య వాయె త్తి - యఱచు నటపు, దిశలనిండి దివ్యుల చెవిఁ - దివిరిసొచ్చెఁ
గాఱు నెత్తుట భువి నాని - కరఁగఁబొచ్చె, నసఁగ దాని పడిన పాటు - నరయవశమె? 303

తే॥ చంపఁ బుయిలోడి రక్కసి - చనులు ముక్కు, నాన గోసిన కార్యమె - న్నఁగ దశాస్య
రత్నముకుటమస్తకభూధ - రములఁ ద్రెంప, వరముహూర్తంబుగుఱుతించు - కరణినొప్పె. 304

తే॥ పృథివి యదరఁగఁబడి కాళ్లు - విదిరిచికొని, యఱచురక్కసి ఖరవధ - కొఱకు లేచి
ర క్కవర్షము గురియు నీ - రదము వోలెఁ, బెరిఁగి రోసంబు నవమతి - పెనఁగొనంగ. 305

ఉ॥ ఎన్నఁడు జంకు కొంకు వెత - లించుక యొందని పూర్వదేవ సం
పన్నఁ కులంబునం బొడము - పైదలి మింటికి లేచు ధారణం
దన్నఁదపించుఁ జూకురు న-ధైర్యమునందుఁ జలించు వందుఁగే
ల న్నలఁచుఁ విదుర్చు వెత - లం బడు నుత్తలమందు సిగ్గిలున్. 3౦౬

ఉ॥ ముక్కు-ను చేతనద్ది తడు♦ముం గొలిమిం గల మంట కైవడిఁ
మిక్కి-లి యూర్చుఁ గేలఁ బుడ♦ మిం గడు మోఁదుఁ గుచంబు లంటుచుఁ
దిక్కట మక్క-టంపడుచు ♦ దిక్కు-లు సూచుఁ జెమర్చు వెక్కు-వే
చొక్కు-ను పండ్లు గీఁటు నటి ♦ చుఁ బఱచుఁ వెఱచుఁ దలారుచుఁ

చ॥ జొట జొటఁ గొండ యూటవలె ♦ జొబ్బిలు రక్తము చేతనైన యు
త్కటతర పంకమందు తడ ♦ కట్టుగఁ జుట్టుచుఁ జుప్పనాతి సం
కటపడి వేల్పులుఁ జముఁడుఁ ♦ గాతర సెందఁగఁ దగ్గ రాక్షసో
ద్భటులను వేరుకొంచుఁ బలు ♦ వార్తలఁ బల్కుచుఁ బిల్వ మేకొనెఁ.

చ॥ అనలము చేతఁబట్టు నిట ♦ లాక్షుని శైలము నెత్తి నట్టి యో
దనుజవరేణ్య! నీవు ప్రమ ♦ దంబున మేదని నుండ మానులుఁ
ధనువులఁ దాల్చి క్రుమ్మరుట ♦ తక్కువకాదె? విరోధి వర్గముల్
మునుకొని నవ్వ నీకు మొగ ♦ ముం గనిపించుట యెట్లు? కానవో? 3౦౯

చ॥ విలయము వేళనైనఁ దగ ♦ వేసట నొందని బ్రహ్మ విష్ణు శం
భులకును నిర్జరాళికిని ♦భోగుల దైత్యుల కంకె మేటి దో
ర్బల! పులి యుండఁగా నిసుఁగుఁ ♦ బట్టఁగ నౌనె? యటంచు లోకుల
పలుకులు నేఁడు నాయెడ న ♦ బద్ధను యయ్యె నిఁకేమి చెప్పుదుఁ? 3౧౦

మ॥ అమరానీకము చుట్టిరా ముదముతో ♦ నైరావతం బెక్కి- యు
ద్ధము గావించిన యింద్రు నోర్చిన బలో ♦ దగ్ర్డంబరుఁ శంబరుఁ
సమయం జేసిన యాజి నాజిఁ బఱవం - జాఁగించు నో రావణా!
యమరేఁ నీకపకీర్తి దొడ్డదిగ ర - మ్మా కాంతు గా కిచ్చటన్. 3౧౧

ను॥ భవుచే ఖడ్గము గాంచు వీర! వరుణుఁ - నై వస్వతుఁ బావకుఁ
దివిజౌఘంబు నవగ్రహంబుల జగ - ద్విఖ్యాతిగా సేవకుం
దవులం జేసిన విక్రమం బిపుడు చెం - దం గల్లె బెన్నింద మా
నవులఁ వీరి నెదుర్వ జాలమిని స - న్న్యాసుల్ పిసాళింపఁగన్ 3౧౨

మ॥ మద దిగ్వారణ దంతరాజి నిటుగఁ - మాఁతాటముం జేసి దు
ర్మదులన్ కొండలు పిండిసేయు బలవీ - రా! రూప సౌందర్య సం

పదలక మస్మథు మీఱు వారయిన నం - యదమ్మాభి నీ కాలి చె
ప్పుదవం బోలని యీ నరాధములపైఁ - బూనింపవో కోపముక్. 3౧3

తే॥ సురల డెసలకుఁ దోలిన యరిది బలము, నఱులు రావణునకును సో - దరుల కీపుడు
చేఁగ సమసెనా? దనుజుల - కోగిరంబ, యైన యిమ్మాసవుల కడ - నడఁగెనేమి?

మ॥ భవుఁడో ధాతయొ వెన్నుఁడో యని తలం ♦ పం దగ్గ తేజమ్ము నం
స్తవ రీతిం బొలుపారుచుండు ఖర! కాం - తారమ్ములం దాఁగుచుఁ
యవలక మెక్కెఁడు వగ్గు తాపసుల వీ - ర్యంబో ? మనుష్యాద దా
నవ హుంవీరుల యోటయో? యెఱుఁగవే - నన్నిట్లు వీరేఁచుటల్?

మ॥ దివిమన్నాథుఁడు బ్రహ్మయుక్ విబుధు ల - ర్థిం గొల్వ నింద్రాణి గా
రవ చిహ్నంబులఁ బొడ నప్తజగముల్ - ప్రాగల్భ్య మగ్గింపఁ బ్రా
భవ మొప్పఁ ధవళాతపత్త్రిము యిఁ - భాసిల్లఁ గొల్వున్న నీ
కివురా చూపఁగఁ గూడునేమి? వికృతా - స్యంబుఁ జనుల్న వ్వఁగఁ

చ॥ ఇది ఖరుఁడున్న కాన మఱి - యిచ్చట నిట్టి పరాభవంబు నా
కొదవఁగ మీకుఁగాదొ? బల - మ్మొగ్గఁగ నన్ను ధరాస్థలిం బడఁ
జదుపుచు ముక్కు గోసిన భు - జరుబుల నిక్కుఁడు జూచికొంచు దు
ర్మదుఁడయి మానవాధముఁడు - రాజిల మీ భుజశక్తి గాల్వనే? 3౧2

ఉ॥ దిగ్గజ వేగముల్ తఱుఁగ - దీకొని పోరి తదీయ దంతముల్
నుగ్గుగఁ జేసి సద్యశము - నూల్కొన ముబ్బిన బావనత్వ! నే
మొగ్గిన యొక్క యాసగొని - ముక్కును నీఁగితి రట్టు నొందితిఁ
సిగ్గిడి నైతి దీనసగు - చిన్నతనంబును నీది కాదొకో? 3౧౮

చ॥ త్రిదశుల గెల్చి దేవవిభు ♦ శృంఖలలక్ దగిలించి నొంచి యొ
ప్పిదముగు సేవలు గొనిన ♦ విశ్రుత మల్లుఁడ! యల్లుఁడా! వనిఁ
మదమున నిక్కి గ్రుమ్మఱుచు ♦ మానవు లిద్దఱు నన్ను త్రోచి సి
గ్గొదవఁగఁ జేయ నే గుఱిలి ♦ యూరక చచ్చుట నీకుఁ దృప్తి యే? 3౧౯

తే॥ అఖిల భువనముల్ గడగడ♦లాడ నన్ని,దిశల నోర్చి యింద్రుని గెల్చి♦తిపురు మేఘ
నాద! యీమానవుల చేవ♦నఱుమ రమ్మ, వీరిఁ గూల్వక నీకీర్తి ♦వృథయె చుమ్మ.

ఉ॥ కొండలు పిండిసేయు రణ ♦ కోవిదులార! ఖరా! త్రిశీర్ష! దో
ర్దండ పరాక్రమాఢ్యులయి ♦ రాజిలు సేనలఁ గూడి కుంభక
ర్ణుండును పోలె నిద్రగొని ♦ బ్రుంగుచు నుంటికొ? నేను తోలుటల్
కొండొకయేని మీచెవుల ♦ కుఁ బినరాదొకొ? యింత జాలమే?

తే॥ ఇట్లు పలువిధంబులఁ బల్కి ♦ యీసుగొన్న, చుప్పనాతి భూమింబడి ♦ స్రుక్కు-చుండ
నరవరేణ్యుండు గాతమీ ♦ నదిని నియత, కృత్యములఁ దీర్చికొని యట ♦ కేగుదెంచె

చుప్పనాతి మరల రాముని బతిమాలుట

ఉ॥ వచ్చిన రాముఁ గాంచి దశ ♦ వక్త్రిని చెల్లెలు కడ్పునల్పుచుఁ
బెచ్చుగ బాష్పధారలను ♦ భీకర శోణిత ధారతో భువిఁ
రొచ్చుగఁ జేయుచుఁ నృపశి ♦ రోగ్రణి నీసొగసైన రూపముఁ
మచ్చిగఁ గోరి యీగతిని ♦ ప్రేమదితీఁ జూడుమ యంచుఁ జూపఁగఁ.

ఉ॥ ప్రీలఁగ ప్రేలు వెండ్రుకల ♦ వెక్కు-రు రక్కసి క్రూరచేష్ట యే
దో లలిఁ జేసి యుండు నని ♦ యుఁ దన తమ్ముఁడె చేసియుండు నం
చోలిఁ దలంచి నీవెవతె ♦ వాయ్యన నియ్యెడ కేల వచ్చి తీ
లీల నొనర్చి రెవ్వరు చె ♦ లీ! వివరింపుమ యంచు జేడనఁ. 3_౭౪

ఉ॥ రక్కసి పల్కు-నన్నెఱుఁగ ♦ రా! పగవారను వేరె యెక్కఁడఁ
నెక్కొ-ననీకొనర్చు రజ ♦ నీచరనాథుని చెల్లెలన్న, నీ
యిక్కల రక్కసు ల్వదల ♦ నిచ్చట మేము తపించుచున్న యీ
చక్కటి కేల వచ్చితివి? ♦ సంఘటనం బిది యేలొకో యనఁ. 3_౭౫

చ॥ కుమిలెడు వేఁడి కామ రు జ ♦ కుం దగు మందగు రామ! నిన్ననే
సుమశరు బారి మ్రగ్గి వడ ♦ స్రుక్కు-చు వచ్చుట విన్మ రించితే
కమలదళాక్ష! యన్న రఘు ♦ కాంతుఁడు జేగుఱు రేఖలొప్పు మీ
నముల క్రియం జలించు నయ ♦ నంబులతో నరుఁదెంచు టీకొకో? 3_౭౬

తే॥ అనుడుఁ జెవులుముక్కు-నుపోవ ♦ నంగుచెడదె? యనుచురక్క-సిపల్క-, నోయస ఖ! యీత్ర
పడి యిటేల చేసితి వని ♦ పలుకు నన్నఁ, గాంచి కేలొగ్గి చ్చి నుడివె ల ♦ క్ష్మ ణుఁడు మెల్ల

చ॥ పలుచవ లూరఁగా నమలి ♦ పారణ సేయుటకో? మఱేమొ? కా
వలి గల రక్క-సుల్ కఱపి ♦ పంపిరొ? కానఁగరాదు గాని ని
ప్పలు గురియంగ మావదినెఁ ♦ బొంచుచుఁ బట్టఁగఁ బోమె నన్న వ
ల్క-లు విని యంతకుఁ మరులు ♦ క్రుంగక రక్క-సి పల్క-నీగతిఁ. 3_౭౮

తే॥ అడుగ త్త మండూకము ♦ నండ నుండఁ, గాంచి చూలైన మండూకి ♦ కలఁతపఱచు
పుష్క-రిణి గల కోసల ♦ భూప! నవతిఁ, గన్నపుడు మదిలో నల్క- ♦ గలుగకున్నె?

చ॥ పొలఁతికి రాముఁడిట్లను న ♦ పుంసకు లట్లు మఱుంగు నుండి పో
రులు పొనరించు రాక్షసుల ♦ రూపడఁగింపఁ బ్రతిజ్ఞపూని యి

వ్వలనికి వచ్చినార మిటు ♦ వ్యర్థ వచస్సులు వల్కి యూరకే
పోలియక వేగ పొమ్మనుడు ♦ పోవక మూర్ఖతఁ బల్కి నివ్విధిఁ. 330

చ॥ ముదిమియుఁ జావులేని యజ ♦ ముఖ్య సురాళి దశాస్యుఁ గాంచఁగాఁ
గాదుకుచుఁ గాన్క లిచ్చి పడి ♦ కొల్తురు వాని యనుగ్రహంబుకై
మదిగొన కిట్లు మీరు మతి ♦ మాలి యొనర్చితి రిట్టి చేఁతలఁ
బ్రబుకఁ దలంతురేని యొక ♦ పల్కు వినుండది మీకు లగ్గగున్. 331

చ॥ చెలియలి ముక్కు వోయెనని ♦ చెప్పిడి వారల నాల్కఁ గోయు దో
ర్బలునకు మేర లేని తల ♦ వంపుగ నాదగు ముక్కుఁ గోసి నా
చెలువము గడ్డిఁ జిందఁగను ♦ చేసి భవత్కుల రూప సంపదల్
పోలియఁగఁ గోసికొంటి రిఁక ♦ బోవును యెట్టులుఁ దప్పి దాఁగఁగన్. 332

ఉ॥ నాకము గాచువారలును ♦ నాగము గాచెడు వారు భూమిన
స్తోకమతిఁ భరించు బల ♦ శూరులు నేని త్వదీయ శీర్షముల్
కాకులు గ్రువ్వకుండ నిటఁ ♦ గాచు సమర్థులు కారు మీరు న
న్నీకొని కాతురేని మిము ♦ నేనును కాచెదఁ బ్రాణమిచ్చియే. 333

మ॥ తమ మానంబును తామె గాచికొను కాం♦తల్ పల్కఁగా నేర్తురే
తమయుత్కర్షము? నైన నేనె డెలుప ♦ దకొంటి మీమీఁది ప్రే
మముచే నియ్యది నిర్జరీగళ చల ♦ న్మాంగల్యవిచ్ఛేది దై
త్యసుహృచ్ఛానుని చెల్లెలంచుఁ డెలుపం ♦ దారొక్కమ్మ నీతమ్ముతో. 334

సీ॥ పెనుపోరులందు కా ♦ తును మోచికొని మింటఁ, జనుదు నెచ్చటికేని ♦ క్షణములోన
మాంసమ్మువంటి క ♦మ్మని ఫలములఁ దెచ్చి, యిత్తును కోరిన ♦ దీయఁగలను
రక్షించువారిఁ ది ♦రస్కరించుట మేలె? కోమలి నీతచేఁ ♦ గూడునేమి?
వలఁతులఁ లైనచోఁ ♦ బలుకుఁడీ జగమున, స్వర్గంబునందున్న ♦ సతులలోన

తే॥ జాతియుఁదుఁ గోరిన దిచ్చు ♦ నీతియందు, నేర్పునందును గుణముల ♦ పేర్పునందుఁ
బలుకులందు సుఖమునందుఁ ♦ గులుకులందు, యౌవనమునందు నాసాటి ♦ యరయఁగలరె?

ఉ॥ ముక్కును కోసినై చితిరి ♦ మూర్ఖత నైనను లోపమేమి? నఁ
మక్కువఁ గొందురేని క్షణ ♦ మాత్రములో మఱుముక్కు గొందు మే
ల్చక్కఁదనంబునొందుదును ♦ సత్కృప గల్గినఁ జాలుఁ దక్కువే
ముక్కుఁడి స్త్రీత్వసంపదకు? ♦ మూఁడెడు ముక్కు వికారమేకదా? 335

చ॥ మనసు కవింపకున్నఁ గద ♦ మానినిఁ గోరఁగ రాదటండ్రు మీ
మనమున నేను కోరఁబడ ♦ మానము ప్రాణము మీఁదికాఁదే? కాం

చిన జనులెల్లఁ గోరఁదగు ♦ చెల్వముకూడ విషంబయూఁగదా?
కొనియెద నీవు సమ్మతిలు ♦ కోమలికం బవలం గ్రహింపవో? 332

చ॥ మృదుఁడును పద్మగర్భుఁడు ర ♦ మేశుఁడు వజ్రియు ధాత్రినొక్కఁ డై
పొడమిన యట్టులున్న యొఱ ♦ పుఁ మెఱపుఁ గల వన్నెకాఁడ! దీ
టడరని పుష్పబాణమున ♦ సందఱఁ జంపెడు మన్మథుండు త
మ్ముఁడె యగునేమి? లక్ష్మణుని ♦ పోలిక నిర్దయుఁ డయ్యె నాయెడ. 333

సీ॥ ఈర్ష్యాషమున నిడి ♦ యిచ్చటనేయుండు, నెచటికి వెడలఁ బో♦దెనరుఁ గొనరు
అనియెంచియే యిట్టు ♦ లగనరించి నారలు, కాకదీనికి వేఱు ♦ కతము కలదె?
యీ రు తప్పెనరింప ♦ రే నది యెఱిఁగియే, రెట్టింపు ప్రీతిఁ జే ♦ రితిని తెలివి
లేనిదానవనే? యుగ్రు ♦ లౌ సరాసు లెఱింగి, కోపింప జగమెల్లఁ ♦ గూలిపోవుఁ

తే॥ దగు కులీనులు ధర్మంబుఁ ♦ దలఁచువారు, శోకనాశకార్యములకు ♦ లోనుగారు
అరసి నన్నేలి మీకగు ♦ నగడు ద్రోచి, కూడి సుఖయింపుఁడని వేఁడి♦ కొనఁ జనిలిచె.

ఉ॥ ప్రల్లద మిట్లు పల్కుఁ జెడు ♦ రక్కసిఁ గన్గొని రాఘవుండు నీ
తల్లికిఁ దల్లివంటిదగు ♦ తాటకఁ గూల్చిన బాణమున్న జే
నుల్లమునం దపంబె కడు ♦ నూఁకువఁగాఁ గొని రాక్షసాళిఁ
ద్రెళ్ళఁగఁ జేయవచ్చితిని ♦ దెప్పరమూఁ జుమి చేష్టచేసినన్. 329

చ॥ అసదృశుఁడైన కోసల ధ ♦ రాధిపు పుత్త్రులమేము తల్లియా
జ్ఞ సకల సంపద ల్విడిచి ♦ చయ్యనఁ గాఁగకు వచ్చి చేరి తా
పసు లిట నర్థిమెఁగొనర ♦ వాసము చేయుచునుండి క్రూర రా
క్షస కులమెల్లఁ జక్కఁడఁచి ♦ క్రమ్మఱువారము మా పురానకున్. 330

చ॥ చెఱువడినారు దేవతలు ♦ చిక్కిరి సురారుల కోడి వీర లి
ద్దఱు నరులంచు లెక్కిడక ♦ దంటవయేని క్రుధాసమేతులుం
గఱుకరులుఁ బలాఢ్యులగు ♦ కర్బుర సంఘము యఱుకోటి న
క్క-అగొని తోడితెమ్మ వెసఁ ♦ గ్రచ్చఱఁ జంపెద సీదు ముందఱన్. 331

సీ॥ అని రాఘవుఁడు పల్క ♦ నానురి యనుఁ బై పె, దని ప్రేలిపండ్లెల్ల ♦ దంతురముగఁ
గనఁబడు వాగల ♦ కాముని యని తలం, పక నన్ను నెమ్మిని ♦ వలఁతువేసి
సోఁకులఁ జంప వ ♦ చ్చును వారి మాయల, నెఱుఁగంగ వచ్చు జ ♦ యింపవచ్చు
నన్నియు సాధ్యంబు ♦ లౌ సీత వదలవ, యేని నేనుంటయు ♦ నెక్కువగునె?

మాయులగు రక్కసులు మీకు♦మఱుఁగు నుండి, పఱపుమాయలఁ దొలఁగింతుఁ♦ బాము
ష్ణామి యెఱుఁగు నన్ సామెత♦ప్రభుఁడ వినవో,నన్ను చేకొను నీకిది నయముసుమ్ము[కాళ్లు-

ఉ॥ నెమ్మది నాపయిం బొరఁగ ♦ నీయక జానకి యున్న దన్నచో
ముమ్మరమైన యుద్ధమున ♦ మువ్వురముం దలపడ్డ దైత్య శీ
ర్ష మ్ములఁ ద్రుంపవచ్చు నిది ♦ చక్కటియంచు నెఱుంగలేని మీ
తమ్ములకిం దగం బలికి ♦ తార్ప్షము రావణు లెక్కకుం గొనఁ. 3౪౪

ఉ॥ మీరలు కోసలంబునకు ♦ మేలుగ నేగెడువేళ నేను మీ
కోరిన రూపు గై కొనెదఁ ♦ గోపి సుమిత్ర సుతుండు ముక్కిడిఁ
జేరఁగఁ దీయఁ జాలనని ♦ చెప్పిన మధ్యములేని సీతతో
నారకయుందుఁగాఁ దెగి యని ♦ పల్కుము నీ వనుచుండు నంతలో. 3౪౫

ఉ॥ రక్కెసఁ జంపఁగా నొక శ ♦ రంబును లక్ష్మణుఁ డోరకంటితోఁ
గ్రిక్కునఁగాంచి యార్య! యడఁ ♦ గించెద దీనిని చంపకున్నచో
మిక్కిలి పీడనేయు నన ♦ మేచక దేహుఁడు పోవకుండు చో
ద్రెక్కొన వచ్చు సన్నఁ గను ♦ ద్రిప్పుచు దానవి లేఁగి యుగ్రమై.

ఉ॥ చక్కని ముక్కు వీనులును ♦ చన్నులు వోయియు మిమ్ము గూడి నే
నిక్కడ నుండ నొక్క ఘడి ♦ మేని సహింతునె? మీగుణంబు ల
మ్మక్క! గ్రహింపఁగోరి యిటు ♦ లాడితి వాయువు నగ్ని మీఱు నా
మొక్కలి మీ యమ్ము ఖరుని ♦ పోఁడిమిఁ దెచ్చెద నంచు వే చనెఁ.3౪౭

౬. ఖరవధ పటలము (౧౯-౨)

ఉ॥ ఘూని చలుబ్బు శూర్పణఖ ♦ భూరి జవంబునఁ బాఱి యా జన
స్థానమునఁ వసించు ఖర ♦ దానవు పాదముఁబొందు వ్రాలె జా
లూనిన నెత్తుతో ముఱికి ♦ యూడ్చెడు కాలువఁ బోలు ముక్కుతో
వేనలి వీడ సంజ జిగి ♦ వేర్చిన విప్పగు మబ్బుకెవడిఁ.

తే॥ విలయ మిదియని జముని సం ♦ ప్రేరణమున, మ్రోఁగు భేరినా ర్తరోదస ♦ ముంబొనర్చి
పిడుగుచేఁ గాలి సంకట ♦ ఘడియ త్రాఁచు, పోల్కి నేలపైఁబడి వడిఁ ♦ బూరలి యేడ్చె.

తే॥ మాటతోఁ గూడఁ బాగలేవ ♦ మండి ఖరుఁడు, నిన్ను చూచి భీతిల్లక ♦ నిబ్బరమున
నిట్లు చేసినవెవఁడో వాఁ ♦ డెఱుఁగఁబలుకు, యమునితలఁదన్నిశివునెత్తి ♦ నుమియువాఁడు

చ॥ అనవుడు దైత్య యిట్టులను ♦ నన్న! మనుష్యులు మూనివేసులై
ధనువులఁ దాల్చి క్రాలుదురు ♦ దర్పక సుందరు లాజి పుత్రికుల్
ఘనభుజు లున్న తాంగులును ♦ కయ్యము సేయఁగ దానవావళిఁ
వనముల రోయుచుఁ దిరుగు ♦ వారలు సింహపరాక్రముల్ బలుల్.

ఉ॥ ధర్మమునం జరింతురఁట! ♦ దానిని నొక్కఁడ గూర్తురంట! వే
దుర్మదులైన రక్కసుల ♦ దోర్బలయుక్తిని త్రుంతురంట! మీ

వర్మకృపాణ బాణ ఘన ♦ బాహు బలోద్ధతిఁ గీటు పుచ్చు స
త్కర్మఠులంట! వారి బల ♦ గర్వములఁ బ్రవరింప శక్యమే? 3౫౨

చ॥ ఇరువుర తోడ నొక్క– చెలి ♦ యిందును వేల్పుల నెందు నేరికిఁ
దొరకని నూత్న సుందరత ♦ తో విలసిల్లు మదీయ చక్కువుల్
పొరసి తరింప లేక యటఁ ♦ బొర్లుచు నుండె వచింప శక్యమే
తరుణి విలాస సంపదలు ♦ ధాతకు నాతని తాతకేనియున్? 3౫౩

తే॥ ఇంతిఁగాంచి లంకాపతి ♦ కిత్తుదీని, నని చలించిన బుద్ధితో ♦ నచటి కేగఁ
గోపమున వారు నాముక్కు–♦గోసినారు, చూడుమా యన ఖరుఁడుచి♦చ్చువలెమండి

చ॥ ఎదురుగఁ జూచు వారల ద ♦ హించెడు తీరున గ్రుడ్లు నార్చుచుం
బదరుచు ముంజెలూడ్చు పిద ♦ పంగల తాళఫలంబు తోఁట్టి ల
ట్లదరక ముక్కు– గోసిన దు ♦ ర్మాత్ములఁ జూపుము చీల్తుఁగూల్తుఁ జం
పుదు నుఱుమాడుదుం బొడుతుఁ ♦ బుల్లని పచ్చడిచేసి మ్రింగుదున్. 3౫౫

చ॥ నిలిచి సమస్త లోకముల ♦ నీరుగఁ జేయఁగఁ జాలు కంటి ని
ప్పులు చెదరంగ మండిపడి ♦ ముద్దుల సోదరిఁ గాంచి యీ దురా
త్ములు మనుజాధముల్ మతి వి ♦ దూరులు నావలన న్నశించిన
జెలియరొ! యీశకలంకము న ♦ శించునె మేదిని యున్న యంతకున్? 3౫౬

ఖరసేనాపతులు పదునల్వురు రాముచే మడియుట

సీ॥ రథముఁ దెమ్మనిన మా ♦ త్రన హస్తముల తోడి, నీలాద్రులఁ బోలి ♦ నిలుచువారు
పృథివి నొక్కొక్క చేతఁ ♦ బెకలింపఁగలవారు, మమ్మంపుఁడని చుట్టుఁ ♦ గ్రమ్మువారు
పరశు పట్టిన శూల ♦ పాశ గదా తోమ, రాది సాధనముల ♦ నలరువారు
చతురబ్ధి వేష్టిత ♦ జగతీతలంబెల్ల, వడఁకించు హుంకృతి ♦ వఱలువారు

తే॥ హాలహలమె రూపొందిన ♦ యట్టివారు, చెలఁగి సేవ ధన్యముగ నీ ♦ శ్రీపు మధిప!
యనుచుఁ బదునాల్గు వెల్వల ♦ కధిపులైన, వారు ఖరు నధిక్షేపించి♦పలుకుటయును.

ఉ॥ లెన్స వచించినారు కడు ♦ లేబర మాఁగద స్వచ్ఛకీర్తి యా
తుస్సులతోడ నే రణము ♦ తూలొనుచో విబుధుల్ హసింత్రు రం
హస్సున మీరలేగి మను ♦ జాధములఁ వధియించి వారి యం
హస్సమయంబు లాటిచి త ♦ దంగనతోఁ జనుదెండు పొండనన్. 3౫౮

తే॥ ఖరుని యాజ్ఞ సేనాపతుల్ ♦ కడఁకమ్రొక్కి–, సిగ్గిడియుజముదాతనాఁ♦జెలఁగుచుప్ప
నాది ముందేగ శుభశకూచ ♦ నముగ వాఁ, లినకులేశ్వరులున్న శా ♦ వునకుఁ జనిరి.

తే॥ విమల శశ్వత్సహస్ర నా ♦ మములు గలిగి, క్షీరసాగర శాయియూ ♦ శ్రీముకుందు
పాదపద్మముల్ స్మరియించు ♦ పద్మనేత్రుఁడు, జూపె జేసన్న వారికిఁ♦జుప్పనాక.

తే॥ వీనిఁబట్టి నింగికెగుర ♦ వేయవలయుఁ, జేతనందు కోవలయును ♦ చీల్పవలయుఁ
గట్టవలెఁ గొందవలెఁ గడి ♦ కండలుగను, రండు రండని రక్కసుల్ ♦ రాముఁగదియ.

తే॥ లక్ష్మణుని గాంచి యార్యుఁడీ♦లలనఁ గాచి,యుండుమనికల్పకము వ్రాచి♦యున్నపగిది
నొప్పుకరమున గొనయమె♦క్కుఁచినట్టి,కార్ముకంబందికొనె నిషం♦గములతోడ.3౬౨

తే॥ తోయజాతుఁడా వింటినం ♦ దుకొని తూణ, ములను తాల్చి పర్ణకుటి య♦వ్వలకునేగి
యిచ్చటికి రండనును వారి♦నెల్లఁ బిలిచి, తొడఁగె యాతుధానులతోడ♦దురముసేయ

తే॥ ప్రళయ కాలాగ్నిఁ బోలిన ♦ వారిపాశ, బాణ శూలాదికములఁ గం ♦ బములవంటి
యిరువ దెనిమిది భుజముల ♦ నటకి వై వ, మ్రోడులం బోలువారలు♦మోహరించి.

తే॥ వారిశస్త్రాస్త్రములతోడ♦బాహువులును, తునుఁగనురములబలిమిచే♦దురముసేయు
రక్కసులతలల్ సునిశితా♦స్త్రములఁద్రుంచి,పాఱఁజూడ ముక్కిడియును♦పాఱిపోయె

తే॥ కనలు సింహంబుచేఁ గరి ♦ ఘటలుగూల, హస్తమును నెత్తిపై కెత్తి ♦ యడలివఱచు
కరిణిఁ బోలి శూర్పణఖ యా ♦ ఖరునికడకుఁ,బోయి జరిగిన వృత్తాంత♦మునువచించె.

క॥ వృషవాహనునకు నరుదగు, విషమనఁదగు ఖరుఁడు దనుజ ♦ వితతి మడిసెనే?
విషధరుఁడు గరుడు ద్రుంగెనె?, విషమించెనె? యనుచుఁ గనుల ♦విషముం(గక్కెఁ.

తే॥ సింగములును భీతిల్ల గ ♦ ర్జించి ఖరుఁడు, రథముఁ దెండుసైన్యంబుల ♦ రండనుండు
త్వరగ వాయింపరేమి ప్ర ♦ స్థానభేరి, లెండులెండని వడిఁ గద ♦ లించె సేన. 3౬౮

తే॥ స్వర్గపాతాళములు వడ ♦ వడ వడంక, భేరిమ్రోఁగ లెక్కిడరాని ♦ వారిదములు
కెరలు కరణి యుయుత్సజి ♦ గీషువులగను, రథికులెల్లరు గుంపులై ♦ ప్రబ్బినారు. 3౬౯

తే॥ గురుతరాభీల భాంకృతుల్ ♦ ఘోషములుగ, వీఁగు భుజములె యలలుగా♦విలయవేళ
పెద్దకడలి ప్రభంజన ♦ ప్రేరణమున, రేఁగినట్లు విజృంభించెఁ ♦ బృథులసేన. 3౭౦

ఉ॥ అఁకలి యింకదీఱునని ♦ హర్షముతోఁ దిరుగాడు శాకినీ
డాకినులట్లు దట్టమయి ♦ డంబుగ మిన్ను మఱుంగుచేసి య
స్తోకగతిన్ వెలుంగు కడుఁ ♦ దోరపుఁ డెక్కెము లోలిఁ బర్వఁగా
సాకులు భీతినొందఁ గద ♦ సంబునకుం జనె సైన్యనంఘముల్. 3౭౧

తే॥ బంధములఁద్రెంచికొనిస్వేచ్ఛ♦బరుగువాఱు,రెండుతొండముల్ గలుగువే♦దండములనఁ
గ్రాలు దానవకరముల ♦ ఖడ్గనికర, ఘర్షణమున నగ్నులు పుట్టి ♦ కాన యెరియ. 3౭౨

క॥ పంబల రోదతో నేమో, కంబరవము గలియ నిరుల ♦ సంఘాతంబుల్
పంబి కమలాప్తుతో సమ, రం బొనరుప వచ్చెనఁగఁ ♦ గ్రాలక సేనల్ ♦ 3౭౩

కం॥ అహిరాజు మేను గుదివడ, మహిం నిలుకడ దప్పి క్రుంగ♦మాఱొడ్డి మహా
మహి ధరము లొక్క వరున ని, వహముగ రఘురాముపైకి ♦వచ్చినవనఁగన్.328

తే॥ పులుల గుంపులో? వారిద ♦ పుంజమొక్కో?, వారణాళియొ?పర్వత ♦పంక్తియో?
కాదు కాదు హార్యక్షని ♦ కాయమనఁగ,సాయుధీయ బహుళసైన్య♦ చయములరిగె.

సీ॥ అరికట్టరానట్టి ♦ యమునిపోలిన యనే, కసవాస్ర వితతులో ♦ కాల్బలములు
శరనిధియో యనఁ ♦ బొరలి వచ్చినపుడు, శరభ సింహ గజ భీ ♦ కర లులాయ
శార్దూల జంబుక ♦ శ్వాన భూత పిశాచ, గంధర్వ కిటి వృష ♦ గార్ధభములు
కట్టంగఁ బడినవి ♦ కంటికందిన యంత, దవ్వుగాంచెడు గృధ్ర ♦ తండయుతము

తే॥ లగుచు జయశంఖ నినదంబు ♦ లడరుచుండు,రథచయంబులు సూక్ష్మనే♦త్రములుర క్త
వదనములు గల వారణ♦వ్రజము వాయు,గమనమొప్పతురంగముల్ ♦గములుగట్టె.

సీ॥ పరశువుల్ శక్తులు ♦ వజ్రఖడ్గంబులు, ముసల తోమర శూల ♦ ముద్గరములు
దండముల్ వంకర ♦ దండముల్ పాశముల్, వక్రకుంతంబులు ♦ వజ్రములును
చక్రముల్ కుంతముల్ ♦శంఖముల్ బాణ బా, ణాస నాంకుశ గదా♦ద్యాయుధములు
భానుఁడగ్నియు సిగ్గు ♦ పడనొప్పు కాంతులు, రక్తమాంసములతోఁ ♦ గ్రాలునవియు

తే॥ వేలుపుల కెల్ల బాధ గ ♦ ల్పించినవియు, విజయ చిహ్నంబులంగూడి♦ నెలయునవియు
నై నహేతి సందోహంబు♦లన్ని యొడలఁ,గిఱుకఁ దళతళమనుచుఁ ♦గ్రిక్కిఱిసిమెఱసె.

సీ॥ బయలు దేఱినసైన్య ♦ పతులనొక్కొక్కఱ, వేయి గొరుల చేవ ♦ వెలయువారు
భూమండలము నొక ♦ ముద్దగా గొనువారు, క్రూరాగ్ని వంటి క ♦ న్గ్రిడ్డవారు
పదునలువురు వారి ♦ బలమొక్క రొకరికి, నఱువది లక్షలు ♦ పఱఁగుచుండు
పలువురు చతురంగ ♦ బలమెనిమిది కోట్ల, నలువది లక్షలు ♦ గలుగుననియు

తే॥ ఒక్కొకని దళమొక కోటి♦ లెక్కయనియు,పదునలువురు నాయకులకుఁ♦బదియునాల్గు
కోట్లసైన్యంబులనియుఁ బె♦క్కురువచింతు, రమితమై లెక్కయిడరాని♦దదినిజంబు.

సీ॥ బలయతుల్ పిడుగుల ♦ వలె బొబ్బలిడువారు, విసరు కైదువు కేల ♦ వెలయువారు
బ్రహ్మచే వరములఁ ♦ బడసిన వారలు, మొగుళులు గిరులనఁ ♦ దగినవారు
దురహంకృతులు తమ ♦ దోర్బలశక్తికిఁ, దగువారు లేరని ♦ నెగయువారు
ఆకాశమును కొల్వ ♦ నగు నొడల్గలవారు, కతిన విశాల వ ♦ క్షములవారు

తే॥ధరణిఁ గొల్వంగఁ దగిన పా♦దముల వారు,విబుధులుమతింపు సేయఁ గా♦వించు సమర
మిదియటంచు పీరావేశ♦మెనయు వారు, మొగి నహంపూర్వికగ నని ♦ మొనయువారు

సీ॥ అమరులు వైచిన ♦ యాయుధముల నుగ్గు, గావించు దృఢ దోర్య♦గముల వారు
యమునిడును సేవించి ♦ యడఁగి యుండఁగఁ జేయు, చండశాసనములఁ ♦ బలికినారు

హాలాహలంబగ్ని ♦ యడరి రూ పొందిన, గతి నున్న కాయములు ♦ గలుగువారు
రక్తకేశములు క్రూ ♦ రత్వంబు వక్రదం, తమ్ములు మిడిగ్రుడ్లు ♦ తనరువారు

తే॥ కాటుకయుఁ దెల్పెయనఁదగు ♦ కట్టివారు, బలిమి బెడిదంబుగని పిల్వ ♦ పతియుఁదనకు
మిత్తులనుచు భీతిఁజెంద ♦ మిడుకువారు, జడుపు దయసుంతయును లేని ♦ యెడఁదవారు.

సీ॥ గండపెండెరములు ♦ కాళులఁ గలవారు, పుష్పహారములచేఁ ♦ బూలుచువారు
కవచులు రత్నకం ♦ కణ లురుదంష్ట్రిలు, జ్వాలలవంటి కే ♦ శములవారు
నంగరోత్సుకులు తు ♦ రంగముల్ సింగముల్, క్రోతులు భూతముల్ ♦ ప్రేతములును
శరభ భల్లూకముల్ ♦ శార్దూలములు సార, మేయంబులను శంక ♦ మీఱువారు

తే॥ నిప్పులం బోలు మొగముల ♦ నెగడువారు, కాలకూటంబుఁ బోలిన ♦ కనులవారు
కాలుసేతులు మొగములు ♦ గణనసేయ, మూఁడు నాల్గేసి లేదులై ♦ పొనరువారు. 3౮౧

తే॥ వజ్రియును కోపఘూర్ణిత ♦ వదనమరసి, పెడిసి వెన్నుచూపఁగఁదగు ♦ బెట్టిదులును
బవరమే లేమిఁ గడతీఱి ♦ బడసియున్న, భుజగిరులు గలవారలు ♦ భూరిబలులు.

సీ॥ యతులనుండి కొ ♦ న్నవి రాక్షసేశు లి, చ్చిన దేవతల వం ♦ చించి లాగి
కొన్నవి గంధర్వ ♦ గుహ్యక సిద్ధుల, బాధించి కై కొన్న ♦ ధ్వజచయంబు
జాలరు గొడుగులు ♦ చామరంబులు స్యంద, నవితానములు నిండి ♦ కవియుకతన
మార్తండు కిరణముల్ ♦ మఱుఁగు పడంగఁ జ, తుర్దశ లోకముల్ ♦ తొడరిగెలుచు

తే॥ దనులు పదుసల్వురును వారి ♦ దళపతులును, ఖడ్గఖేటక శూలాది ♦ కములుదాల్చి
పులులవలె సింహములవలెఁ ♦ జలముమెఱసి, డాడి వెడలిరి జగములు ♦ తల్లడిల్ల. 3౮౩

తే॥ విండ్లు కత్తులు గలవారు ♦ పెపవులపయిఁ, బండ్లు కనఁబడు వారలు ♦ పైఁడికొండఁ
బెల్లగించు వారలు దై త్య ♦ మల్లు నాజ్ఞఁ, దీర్చుటయె ముఖ్యమైయుండు ♦ దీఱువారు.

చ॥ త్రిశిరుఁడు దూషణుండు పెను ♦ తేరులనెక్కి జయేందిరన్ వెనన్
వశ మొసరించి నట్టి ఘన ♦ పాశ గదాదులఁ దాల్చియుద్ధక
ర్కశులగు వీరవర్యులు స ♦ కాశమునన్ విజయాంక గీతముల్
విశదముగాఁ బఠింపఁ గడు ♦ వీకను వచ్చిరి సంగరార్భటిన్. ౩౮౪

ఉ॥ మిక్కుటమైన మల్లభట ♦ మేఘ కదంబము భేరి మ్రోతతో
జక్కరజోడు మిన్నొరయు ♦ స్వర్ణగిరిం దగఁజుట్టి నట్టు లై
మొక్కలులై నరక్కసులు ♦ నుంగల వెన్కల నన్ని ప్రక్కలన్
నిక్కుచు రాఖసుండు పయ ♦ నించె జగంబులు బెగ్గడిల్లఁగన్ ౩౮౫

మ॥ మదమాతంగ ఘటల్ తురంగ చయముల్ ♦ మూల్యంబులున్ దేరులున్
మదఫేనార్ద్ర మహీతలంబునఁ జరిం ♦ పం ద్రొక్కుడై యెండిపై

ల్లిదమై ధూళి వియత్తలంబు పరివ్ర ♦ లీల్ర జగద్బంధు ప
చ్చేదనంబంధిన గుఱ్ఱముల్ రథము న ♦ చ్చంబయ్యె వీక్షింపఁగన్. 3ర్ర

ఉ॥ సాగర ముల్బణంబయిన ♦ చందమునర్ర మితిమీఱి కాల్బలం
బాగతి సాగఁ బాఱఁగ వ ♦ నాంతరమెల్లను దుక్కి–యయ్యె శై
లాగములందు మింటఁగల ♦ నబ్బములన్నియు నెండెఁ; బూఁడెఁబో
సాగరమన్న రాత్రిచర ♦ సైన్యరజంబు వచింప నెట్లగున్?. 3ర్ర

ఉ॥ కొండలమీఁద వేఱుపెను ♦ కొండలు వింతగ నెక్కు–రీతి వే
దండ శిరంబులందు సెగ ♦ దాఁకు వినంబును పోలి హింస లు
ద్దండతఁ జేయు రక్క–సులు ♦ దాఁటుచు మీఱుచు హుంకరించుచుర్ర
దండితనంబుఁ జూపుచు ము ♦ దంబున నేగిరి కొంద ఱుద్ధతిన్. 3ర్ర

శా॥ మాయాబంధము పూ రిగాఁ దొలఁచు స – న్మాన్యాళికిం ద్రోవ నే
చాయర్ర శౌక్యముగాక తోడనె నివా – సంబంది ప్రాణంబులం
బై యామ్యేశున కందియిచ్చు రుజశే – వర్ర సైనికాగ్రంబునం
దాయుర్వర్ధన సూచకంబుగఁ జనెం – బ్రాపేశమై విగ్రయర్ర. 3ర్ం

ఉ॥ భేరి రవంబుచే గగన–వీథిఁ బయోదము లోట నొందఁగా
జ్యారుతికిం గడుంజడిసి – ప్రోదినులుం బయిలోడి పాఱఁగాఁ
బేరులివ్రుల్ వినంబడఁగ – వెన్నుని శుంకియు లజ్జనూనఁగా
వీరవరేణ్యులున్న యట – వీస్థలిఁ జేరె సురారిసైన్యముల్. 3ర్ం

చ॥ పరిన సేనఁగాంచి మృగ – పక్షులు చూపులు దిగ్గమింపఁ, ద
త్తఱపడి నోరులెండఁగ, రు – తంబులు గీడ్పడ, మేలుసోల, దె
ప్పరిలుచు రోఁజుచుం బఱచెఁ – బౌర్తివ పుంగవు తోడ శత్రు భీ
కర ఖరసేనరాక వడి – గా మును దెల్పెడు వేగులో యనర్ర. 3ర్ఁ

శ్రీరాముఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట.

చ॥ ఘనులగు రామలక్ష్మణులు – క్రన్నన ధూళిదివంబు గప్పుటల్
దనుజుల పాదఘట్టనఁ బొ – దర్లు మహీజము లుక్కి–కూలు ని
స్వనములు భీతిఁబాఱు మృగ – పక్షుల గందరగోళ పాటు చూ
చిన తఱి దైత్యసైన్యములు – చెచ్చెర వచ్చెనకాఁ దలంచుచున్. 3ర్3

శా॥ తూణీరంబులు పూని ఖడ్గకవచా ♦ దు ల్దాల్చి హస్తంబునర్ర
బాణాసంబు ధరించి లక్ష్మణుఁడు కో ♦ ప స్వాంతుఁడై రాము గీ
ర్వాణ ప్రార్థిత జన్మ్యఁగాంచి నను నం ♦ గ్రామార్థి నంపుండి యా
యేణీలోచన తోడ నిందలరి నా ♦ యేపుం బరీక్షింపుఁడీ. 3ర్ర

మ॥ అనుడుఁ రాముఁడు తమ్ముఁగాంచి వినుమ ♦ న్నా! మున్ను నన్నర్థిమై
మునిసంతానము కోర రాఁటన బలం ♦ బు న్నేనె మాయింతుఁగా
కని పంతంబును పూనియుంటిని మదీ ♦ యంబైన పల్కు వ్యర్థా
చన కుండం బరిమార్తుఁ గావు మిట భూ ♦ జాతఁ మది న్నెమ్మదిఁ. 3౮౪

మ॥ అని తమ్ముం గడు బుజ్జగించుచు నర ♦ ణ్యంబెల్ల నాశంబుగా
నని నేయం జనుడెంచు నద్ది ఖర సై ♦ న్యంబంచు నూహించి క్ర
న్ననఁ గోదండ తనుత్ర తూణములు పొం ♦ దం దాల్చి సన్నద్ధుఁడై
యనుజుం గ్రమ్మఱఁ గాంచి యిట్లను ఘన ♦ శ్యాముండు రాముం డొగిన్.

శా॥ అన్నా! క్రమ్మఱు టక్క జంబయిన యీ ♦ యాయోధనం బందు వ్య
గ్రన్నం దాఁకిన దైత్యమర్త్య సుర నం ♦ ఘంబుల్ బలంబేది యా
పన్నత్వంబునఁ గ్రుంగి ప్రమదునని చె ♦ ప్పఁ లేదు దోస్సత్త్వ నం
పన్నత్వంబున ప్రాలుమాలికఁదొలం ♦ పం బంపుమా వేఁడెదన్. 3౮౨

ఉ॥ నావుడు లక్ష్మణుండు రఘు ♦ నాథు పరాక్రమ సత్త్వసంపదల్
వావిరిఁ గాంచు వాఁడగుట ♦ భ్రాతృ నిదేశము మీఱకుండ సం
భావనసేయు వాఁడగుట ♦ మాఱు వచింపఁగ లేక మ్రొక్కి బా
ష్పావిల నేత్రమైన జన ♦ కాత్మజ చెంగట నిల్చె భక్తిమై. 3౮౮

శా॥ తాలంకంబులఁ దాల్చు పూర్ణశశి నొం ♦ దం బూచు పూఁగొమ్మకున్
సాటింజెందిన సీత సోలిపడ ని ♦ ష్వానంబు తోడ న్నిరా
ఘాటం బొప్ప మహా గుహన్ వెడలు సిం ♦ గం బట్లు రాముండు దో
పాటుల్ గర్జిల వీడెఁ బర్ణకుటి నిం ♦ ద్రాదుల్ ప్రహర్షింపఁగన్. 3౮౯

చ॥ నిడుపు వెదుళ్లఁ బుట్టు చెడు ♦ నిప్పడవిం దమ వంశ సంతతిన్
బొడవఱఁ జేసి తీలుపడు ♦ పోలిక నొప్పిన చుప్పనాతి త
ల్లడపడి రాముఁగాంచి మన ♦ లం బరిమార్పఁ బ్రతిజ్ఞఁ గొన్నయా
దుడుకఁ డితండె యంచుఁ దన ♦ తోయము వారికిఁ జూపె నాతనిన్. ౪౦౦

ఉ॥ నింగిని రశ్మిఁ గ్రుంచి రవి ♦ నిల్వ విమానములన్ జరించు వే
ల్పుం గమినోర్చి కీర్తి పొలు ♦ పుం గడియించు ఖరుండు భూమిభృ
త్పుంగవుఁ గాంచి రాక్షసుల ♦ తోడ వచించు మనుష్య నీతనిన్
భ్రమంగఁగఁ జేసి నే విజయ ♦ మాల ధరించెదఁ జూచుచుండుఁడీ. ౪౦౧

చ॥ దుడుకఁ డొకఁడు వీఁడు! మన ♦ దుర్దమ సైన్యములెల్ల నిల్వ నీ-
యుడువియె చాలకున్నది! న ♦ యంబున నేఁ గొనుగెల్ల గొప్పదై

యుడరునె? యల్పకార్యమిది ♦ యందఱుఁ జూచుచు నుండుఁడోనె యొ
క్కఁడుపున వీనిఁబట్టికొని ♦ ప్రాణము తోడుత మ్రింగివైచెదఁ. ౮౦౨

చ॥ ఖరుఁడిటు పల్కుచుండఁగ న ♦ కంపనుఁడట్ట బుధత్వల్లజుండు సం
బరమున నడ్డువచ్చి విను ♦ మా యొకవాక్యము దైత్యనాథ! సం
గరమున మిక్కిలింగినుఁ ♦ గాంచుట మంచిదె కాని నేఁడు దు
స్తరతర ధుర్నిమిత్తములు ♦ తారొక్కనె గాంచుమయుంచు నిట్లనున్. ౮౦౩

అకంపనుఁడు ఖరునకు దుర్నిమిత్తములఁ దెలుపుట.

తే॥ తోయదములు గర్జించి నె ♦త్తురులు గురిసె,'నక్కబింబంబు పరివేష♦మమరెఁజూడు
నీధ్వజమునీఁదఁ గాకముల్ ♦నిగిడిపోరి,పడుచుఁ బసవ్రుచుఁ బొరలాడుఁ♦పగిదిఁగనుము

తే॥ ఖడ్గధారలపై మక్షీ♦కములు మసరె,నెడమ కనులు భావాలు వీఁగె♦నెక్కటులకుఁ
గుదిరెల్ల నిల్వనని తూఁ♦గుచును పడియె,నూళవెట్టెఁ గుక్కలు నక్క♦లొక్కటగుచు

తే॥మదజలముగార్చేఁగరిణులు♦మదకరులకు,విజిగేఁగొమ్ములుమహితూలఁ♦బిడుగులురలె
దెనలు మండె శరంబులఁ ♦ గునుమచయము,సొలసువాన వీచె నీ♦పొలముగనుము.

తే॥ ఇట్లగుట వీని నరుఁడని♦యెన్నఁ దగదు, వీనిఁ జూడఁ దోచునవి యె♦న్నెని గలవు
పన్ను మన మాయ లిచ్చటఁ ♦ బనికిరాఁవు, వీఁదు కినియక నన్నుఁ ♦మింపవయ్య.

చ॥ అనుచు జగంబు లొక్కపరి ♦ యల్లల నాడఁగ నవ్వి యూ ఖరుం
డను విబుధావళుల్ మెదుగ ♦ నాజిని నూఁగ నన్నెపౌత్రముం
జెనసిన మద్భుజాగ్రములు ♦ చెచ్చెర మిక్కిలి బూరటిల్లె నా
వినుత పరాక్రమ స్ఫురిత ♦ వృత్తి మనుష్యుల కంత చుల్కయే? ౮౦౯

క॥ అనుచుండ సింహమును గవి, సిన సామజములను పోలి ♦ శ్రీరాముని దై
త్యునిసైన్యము దట్టముగాఁ, జెనసె మడిసె నార్చెఁ బేర్చెఁ ♦ జిడిముడి పడుచున్.

ఉ॥ విండ్రులు వంచినా రసుర ♦ వీరులు పిమ్మట రాఘవుండు కో
దండము వంచి బాణములు ♦ దట్టముగాఁ బఱపంగ ధారలై
దుండిగ వారువంబులకుఁ ♦ దున్గెఁ బదంబులు పిడ్గుపాటుచేఁ
గొండలఁ బోలెఁ దొండములు ♦ కోల్పడి రూలె మతంగజంబులున్. ౮౧౦

తే॥ విటిగ శూలముల్ ఖడ్గముల్ ♦మురిసెగదలు, తెగిమె భిందిపాలంబులు ♦ త్రెవ్వె విండ్లు
తునిగెఁజక్రముల్ దండముల్ ♦తుంగెఁదోమ, తములునుగ్గయ్యెఁగేడెముల్ ♦ వ్రయ్యఁ

క॥ చెడియెం గర్ధుల పదంబులు, పడియెం గంకణము లొరయ ♦ భల్లకరంబుల్ [బడియె
నిడిసెం ధ్వజాల్ వలలు ఘటిల్, బెడిసె శరీరాంగములు భిన్న ♦ భిన్నాంగములై. ౮౧౨

చ॥ ఖరుపుల డుస్సి యండఁగల ♦ గంధగజంబుల డుస్సి వే డిగం
తరములఁ జొచ్చురాఘవుని ♦ డారుణ శాత శరాళిచేత ని
బ్బరముగ వీరలక్ష్మికిని ♦ వాసములౌ దనుజాళి వక్షముల్
విరిసెను శీర్షముల్ తెగియె ♦ వెల్లువలై ప్రవహించె రక్తముల్. ౪౧౩

తే॥ కంజనేత్రుని యస్త్ర మొ ♦ క్కండు నూర్లు, వేలు లక్షలు కోటులై ♦ పెరిగి గిరులో
గిరుల శిఖరములో యనఁ ♦ బరఁగు సోఁకు, మూఁకలం గూల్చి వీనుల ♦ ప్రోగుచేసె.

ఉ॥ భ్రూఁకులు కారుటగ్గి బడి ♦ భ్రూలుచునున్న తెఱంగునం దలల్
వ్రేకన త్రుంగ మొండెములు ♦ డ్రెళ్లెను రక్తమయంబు లొచ్చుఁ బై
నాకసమందు పాఱు కమ ♦ లాక్షు శరావళి వారి ప్రాణముల్
వీకున మ్రింగ వెంటఁబడి ♦ వీడక యేగిన చందమై తగెన్. ౪౧౪

ఉ॥ స్త్రీల కనుంగవం బలెనె ♦ దీర్ఘములై బెడిదంబులైన శ్రీ
లోలుని వాఁడి తూపు లరి ♦ లోకము ఖడ్గ కరంబు లుర్వ ఁగం
తాలి తెఱఁ జిరాలు విరి ♦ యంగఁ బదంబులు త్రెవ్వఁ జూపముల్
సోలఁ జెదర్చె దిక్కులకు ♦ సోఁకుల వింతగు శీర్ష రాసులన్. ౪౧౫

మ॥ క్షితిభృద్వీర మహేంద్ర చాప శరవృ ♦ ష్టిన్ జాఱు కీలాల నం
వతిదై తేయ కబంధబంధవృతి యో ♦ ర్వశీ మహాశుంభులై
తత విస్ఫార వనాశయాళిగ వనాంతం బెల్లఁ దత్పూర్వ సం
స్థితి మార్పం బడి యెప్ప టట్ల వెలసెన్ ♦ చిత్రంబుగాఁ జూచుచోన్. ౪౧౬

క॥ ఆ రక్త సాగరంబున, శూర శిరో బాహుదండ ♦ శూల పతాకా
వారణ రథగజ ఘోటక, వారంబులు దేలియాడెఁ ♦ బరిపరి విధులన్. ౪౧౭

క॥ అప్పుడు బలియురు కొందఱు, నిప్పులు గ్రక్కుచును చూచి ♦ నిగుడుచుఁ గొండం
గప్పిన జీమూతము లనఁ, గప్పిరి శరవృష్టి తోడఁ ♦ గాకుత్థ్సవరుల్. ౪౧౮

క॥ వారల బాణాసారము, వారక యాతఁడు వారించి ♦ పటిపి దెనలకున్
ధారణి నడుము విఱుగఁ గాం, తారము నిండంగ నటకె ♦ డైత్యుల శిరముల్.

తే॥ అట్టలాడెఁ గ్రొన్నెత్తుట హారులు కరులు, మునిఁగెడై త్యవరులక్రొవ్వు ♦ ముక్కువఱికు
మెసవి క్రక్కుచు భూతముల్ ♦ మేలుమోవ, లేక మెలమెల్లఁ గాల్గద ♦ లింపసాగె.

తే॥ కల్లు మత్తు వంచనమును ♦ గలుగు నసుర, వరుల నేత్ర రత్నంబులఁ ♦ గరట చయము
కొల్లగొనె; ధర్మ సత్త్వ మ ♦ కుంఠితంబు; దుష్టులకుఁ జేటుమూఁడుట ♦ కష్ట తరమె?

చ॥ ఇరులఁ దొలంచు భాను క్రియ ♦ నేచిన రాఘవు మీఁద నీఁ కిలం
దొరసిన రోష ధృక్కులను ♦ దొండడి సేసి యుగాంత కాల భీ

కర జలదంబు లొగ్గి వడ ♦ గండ్లు వెలార్చిన లీల యామినీ
చర నికరంబు లొక్కమొగిఁ ♦ జల్లె వెనక సకలాయుధంబులన్. ౪౨౩

సీ॥ వీరులై చినవారు ♦ వీరు వీచినవారు, వీరు వేయఁ దలంచు ♦ వారలనియు
వీరు నేర్చినవారు ♦ వీరునేరనివారు, వీర లెక్కటి పోరు ♦ వారలనక
నిలిచిన వారల ♦ నలిగిన వారలఁ, గాందిశీకులఁ దిట్టి ♦ కఱపువారి
రేఁగెడు వారల ♦ రేఁపు వారల నెది, రించు వారల హుంక ♦ రించు వారిఁ

తే॥ గసి మనఁగి త్రుంపఁగా మస్త ♦ కములుకొన్ని, మేఘమండలమునఁగొన్ని ♦ మిథునరాశి
గొన్ని ఋక్ష మండల మునఁ ♦ గొన్ని గిరులఁ, గానలోఁ గొన్ని కొన్ని ది ♦ క్కరులఁజేసె

చ॥ తరఁగల తోడి శోణిత న ♦ దంబులఁగూర్చ సురారి శైల కం
దరములఁ దొల్చు రామనిభృ ♦ ద్దారుణ శాత శరాళి భూమిపై
గిరుల పయిం బడెడుదములఁ ♦ గీలొక్కనేఁ గొన్ని పడెడుధిఁగొన్ని క
ర్బురుల తను వ్రణంబులను ♦ గ్రుచ్చుచుఁ గొన్ని యెలర్చె నెల్లెడన్. ౪౨౪

ఉ॥ హారయుతుల్ మహోజ్జ్వల దృ ♦ గంచితు లాయుధ హస్తు లుత్కట
స్ఫార శరీరులై మగలు ♦ భానుకులేశు శితాస్త్ర పాళి చే
నురలి తునింగి నుగ్గయి శ ♦ రోద్ధత ఘోర సమీరణంబునన్
శరధిని చేర నిర్జరులు ♦ నంతన మందిరి నింగి నార్చుచున్ ౪౨౫

చ॥ ప్రబల తురంగ సంహతి త ♦ రంగ వితానము గాఁగర క్తమున్
కబరజలాన గుండెలను ♦ కంజ వనంబు రహింప వారణా
లుబికిన నక్ర బృందముగ ♦ నూడిన ప్రేవులు శైవలంబుగా
గబగబ భూతరాజి దుము ♦ కన్ విలసిల్లె రణోర్వి సంద్రమై. ౪౨౬

ఉ॥ కొందలు కుయ్యి వెట్టి రొక ♦ కొందలు సోలిరి కొందఱల్గఁగాఁ
గొందలు పాట్ల వ్రీల మఱి ♦ కొందలు కాథులు చీల తోలుచుం
గొందలు దొర్ల నెత్తురునఁ ♦ గొందలు మున్గుచుఁ జచ్చి తేలఁగాఁ
గొందలు పాఱఁ గొందలటఁ ♦ గుందిరి రాముని బాణవృష్టిచే. ౪౨౭

ఉ॥ ద్రవంతల భీతిఁ బాఱు సుర ♦ వైరులఁ గాంచుచుఁ దిట్టి నవ్వి కా
లాంతకుఁ బోలు రాఘవ గ ♦ ణాధిపతుల్ పదునల్వు రొక్కటన్
ద్రుంతము క్రుంతమంచు ఘన ♦ దోర్బల గర్వమునన్ మహేశ దు
ర్దాంత విషంబు నా నడరి ♦ దండడిఁ జుట్టిరి రామచంద్రమున్. ౪౨౮

తే॥ శివుని కవిసిన త్రిపుర దా ♦ నవుల కరణి, రాముఁ గవిసి మతింపక ♦ రాజు కనలుఁ
గనుల నూపుచు మేఘుంబు ♦ నెనయు ధనువు, కేలఁ గొన్న చూపునిఁగొట్టఁ ♦ గిట్టినారు

చ॥ ఒకరుఁడు ఖడ్గముఁ వయిచె ♦ నొక్కఁడు చక్రముఁ ద్రిప్పి వీడఁ వే
ఱొకరుఁడు పాశముఁ విసరె ♦ నొక్కఁడు తోమరమేసెఁ జేన నిం
కొకరుఁడు కొండలం బఱపె ♦ నొక్కఁడు దండము వీచె నుగ్రుఁడై
యొకరుఁడు కేరి తిట్టె మఱి ♦ యొక్కఁ డదల్చె నొకండు హుమ్మనెఁ.

చ॥ వెలువడు రామ శాత శర ♦ బృందముచే రథ రథ్య వర్గముల్
పొలిసె మతంగజంబులును ♦ భూమికి మ్రొగ్గెఁ దురంగ సంఘముల్
తలలను కోలుపోయె నవి ♦ తామరసాప్తుని చుట్టి గుఱ్ఱు నాఁ
దొలఁగిన సోకుమూఁకయును ♦ దోరె రణస్థలి పీన్గు కుప్పగాఁ. ౪౩౨

ఉ॥ సోలిన దైత్య దేహముల ♦ శోణితముల్ వ్రణరంధ్రముల్ విడఁ
జాలుగఁ జిల్లున న్నెగసి ♦ హ్రస్వతలమెల్లను కప్పివై వ దే
వాలియుఁ గేల మూసి కొనె ♦ నక్షియుగంబుఁ గృతాంత దూతలుం
గాళులు నొవ్వఁ గాఁపడము ♦ కాఁచుచు మోచిరి ప్రాణబృందముఁ.౪౩౩

ఉ॥ ఓలి పిశాచము ల్దిరుగు ♦ యుద్ధము నున్మద వృత్తిఁ గోరు దై
త్యాళుల వక్త్ర గహ్వరము ♦ లందు శునీతతిఁ దొచ్చెఁ దచ్ఛిరః
పాళుల నొక్క లెక్కఁ దమ ♦ వాత శరంబులు గ్రువ్వ వారి ము
గ్ధలముఁ జేరు కర్బుర ని ♦ కాయము భ్రాంతినులట్లు గ్రమ్మఁ దెఱఁ. ౪౩౪

చ॥ తలలురలెఁ గనుల్చెదరేఁ ♦ తన్నయనంబుల నిష్పకల్ వడిఁ
మలలుగ నేల దొర్లి నవి ♦ మత్త గజంబులు దిక్కమూహా మ
ల్లుల పడఁ గొల్మినట్లు మిడుఁ ♦ గుల్లెగసెఁ సమసెఁ వరూథినుల్
లలిత నృపావతంసు కర ♦ లాఘవ మెట్లు వచింప శక్యమా? ౪౩౫

తే॥ స్యందనములతో నాయుధ ♦ చయముతోడ, దళపతులు పదునల్వురు ♦ తక్కవారి
సైనికనికాయ మెల్లను ♦ సమసి పొలసు,కంపుగలర క్త జలధిలోఁ ♦ గలిసిపోయె.౪౩౬

ఉ॥ వారలు సంగరాంగణము ♦ వారకచూచి శరంబుతోడి వా
రేరును లేమి రాముపయి ♦ నేపునమండుచుఁ బండ్లు గీటుచుఁ
మోరలు నిక్కఁగా నరద ♦ ముల్ రఘువర్యుని క్రోవఁద్రోలుచుఁ
ధీరత హుంకరించుచు మ ♦ దించుచు గర్వపు మాటలాడుచుఁ.

ఉ॥ వచ్చినఁగాంచి రాఘవుఁడు - వాఁడిశరంబులు నాఁటనేసి యొ
క్కచ్చునఁ దచ్ఛతాంగముల - నర్వుడుసేయ గుఱాలు సారథుల్ -
విచ్చిన నేము లచ్చులును - ప్రేలిన పెక్కములుఁ గాయగాంత మం
దెచ్చిరి గాలిచే నెగసి - యేగెడు పోలిక దోఁచె మింటిపై. ౪౩౮

తే॥ స్యందనము లట్లు సమయఁ బ్ర - చండ భంగి, నవుడుగఱుచుచు భూమియు-నగలునట్లు
క్రిందికిం దడాఁకి ధనువులు ♦ కేలఁదాల్చి, పిడుగులం బోలు శరములు ♦ విడిచినారు.

తే॥ దిశల భేదింపఁ జాలిన ♦ నిశిత విశిఖ, తతుల నడుమన ఖండించి ♦ దాశరథియు
వారి బాణాసనంబుల - వరుస పెట్టి, విఱిచి మానిచె వారల - వింటిపోరు. ౪౮౦

క॥ కోపమున వాతు కొండల, నేపున బెకలించి కొని ది - నేశుని తేకుం
బ్రేపు చెడ ♦ నె త్తి పయికా, టోపంబున వైచి రుగ్రుఁ ♦ డుఱ దిగులూనన్. ౪౮౧

క॥ గొనయముతో ఁగను బొమ్మలు, నినకులునకు వంగె వాహి ♦ నీశుల తలలుఱ
ఘన గిరులతోడఁ బడె మే, దినిపయిఁ గరలాఘవంబు ♦ దివ్యులు పొగడన్. ౪౮౨

క॥ ఈలాగు వారు గూలఁగ, మూలబలము గడిసి రాము ♦ ముట్టెం బెలుచఱ
బోలఁగ దివి భువి దెనలని, తేలికఁ దెలుపంగరాక ♦ తికమక పడఁగఱ. ౪౮౩

తే॥ దుందుభులతోడ నేనుఁగుల్-క్రందునలిపెఁ,గటుగుగుణధ్వనితోడ శం.ఖములుమొరసె
తురగ హేషలతో రణ - దోహాలులగు, రక్క-సుల వేరెలుంగులు -పిక్క-టిల్లె. ౪౮౪

ఉ॥ అంబర వీథి నిండె నను - రావలి కైదువు లెల్ల వాని మ
ధ్యంబునఁదూఱి రామవిభు - డారుణ మార్గణరాజి నుగ్గునూ
చంబుగఁ ద్రుంపఁగాఁ బెటిలి - చయ్యనమింటికి నేగ నిర్జరా
ఘంబులు పాఱె దిక్క-రులు - కన్నులనార్చె జగంబు బెగ్గిలెన్. ౪౮౫

త్రిశిరుని సంగరము.

మ॥ బలవంతుండు పసిండి బొమ్మికము లు ♦ ద్రాభిల్లు వాఁడుం గడుఱ
దళము ల్లల్లినవాఁడు మూడు తల లు ♦ ద్యద్రీతి రాజిల్లు నో
కులమస్నేఁడు ఖరానుజుండు గిరిశ ♦ క్రూర త్రిశూలంబు నా
జెలఁగెఱ రాఘవసేనమధ్య శరవృ ♦ ష్టింగూర్చు చాపంబుతోఁ. ౪౮౬.

మ॥ లయకాలాంబుధిరావ మో యనంగ జగముల్ ♦ మార్మ్రోగశబ్దించుచుఱ
భయద ప్రోద్ధతిఁ దన్ను చుట్టికొనఁ జా ♦ పశ్రేష్ఠ మాత్రంబు తో
డయి యొక్క-ండుగ నిల్చు రాఘవ విభుం ♦ డవ్వేళ నొప్పెం దమో
మయ రంగస్థలి వెల్గు దీపమన స ♦ మ్యగ్రీతి యుద్ధావనిన్. ౪౮౭

మ॥ శరఖడ్గాదులతోడ భీకర ధను ♦ ష్టంకార హుంకార ని
ర్భరరావంబులతోడఁ గ్రూర నయన ♦ వ్యాపారుఁడై రాముఁడా
ఖరుతమ్ముంగని వానిసేనను పృష ♦ త్క- క్రూర కాఠిన్యముఱ
పరదోస్సారముఁ గానిపించె సమతక్ ♦ భ్రాగల్భ్య మేపారఁగఱ. ౪౮౮

తే॥ తెగెను కాళ్లులు తలలును♦ తెగెనుకేలు, తెగెను తొడలును నడుములు♦ తెగెనుభుజాళ్లు
తెగెను మోకాళ్లు పాదముల్♦ తెగె గొడుగులు, తెగెనుపాశాదికంబులు♦ తెగెరణోర్వి.

తే॥ అరదములు పతాకలును ధ్వజములతోడఁ,బ్రుంగిపుడమినిపడియెదుం♦దుళులతోడఁ
దుండములు తెగి తత్తవే♦దండచయము,పిడుగుచేఁ గూలుగిరులట్లు♦ బెడిసిపడియె.

కం॥ తలలు తెగువారు తెగుటలు, తెలియక శరవృష్టి గురిసి ♦ తీఱుదు రిలపైఁ
దలదెగని వారు రేఁగుచు, జలదము క్రియఁగురియుచుండ్రు ♦ శరవర్షంబున్. ౪౫౧

చ॥ కరములఁ గేడెము ల్దనరఁ ♦ గాటుకకొండలవంటి కర్బురో
ల్కరము కబంధముల్, కనక ♦ కంకణ నూపురముల్ ధ్వనింపఁగా
మురియుచు నాడు వేలుపుల ♦ బోటులు జన్నపు రోవెలందులున్
వెఱఁగు పడంగ నాట్యములు ♦ పెక్కువిధంబులఁ జల్వ నయ్యెడన్. ౪౫౨

చ॥ గొడుగులు చామరాలు నురు ♦ గుల్ కరులున్ దెగు బాహువర్గముల్
సుడులుగఁ డొక్కలుల్ పడవ ♦ సోలుపులై తగ రక్తవాహినుల్
కడలిని చేర నుప్పనయి ♦ క్రందుగనున్న సముద్రశీలముల్
విడువఁగఁజేసి నూత్నమగు ♦ వేరిమి గూర్చె రణప్రకారముల్. ౪౫౩

తే॥ రామశరములచే శరీ♦ రములు విడిచి, వక్రదంతులు రక్కసుల్ ♦ స్వర్గవాటి
నమ్మనారులతోఁ గూడి♦తమ కబంధ, ములు నటించు నాటకము లి♦మ్మొగను గనిరి.

ఉ॥ వేలుపు టింతులం గలిసి ♦ వేడుకఁగా ననిఁ జూచు పూర్వదే
వాలి ధరన్ రఘూత్తము శ ♦ రావలిఁ ద్రెవ్విన స్వీయ బాహువుల్
వాలి పిశాచపాళి యొక ♦ వంకకు శ్వానము లొక్కవంకకున్
గ్రోలుచుఁ బోరి లాగుటలు ♦ గోరికఁ గాంచుచు నవ్వి రయ్యెడన్. ౪౫౪

శా॥ జ్ఞానాస్త్రంబులు సోకఁ జీలిన హృద ♦ బ్జాతంబుల్ దైత్యుల
జ్ఞానావస్థ దరించి పాపముల నో ♦ జ గొసి దివ్యాత్ములై
ధ్యానాసక్తత నద్వితీయుఁడయి యు ♦ ద్ధంబొడు శ్రీజానకీ
ప్రాణేశుంగని రద్వితీయ పరత ♦ త్వంబంచుఁ జిత్తంబులన్. ౪౫౫

ఉ॥ తుండ యుగంబుతోడి కరి ♦ తోయము నొందిన రామచంద్రు కో
దండ ధనుర్విముక్త నిశి ♦ త ప్రదరంబులు మూల ముట్టుగాఁ
దుండము లొనర్చి నొంచినవి ♦ దుష్టులఁ గాంచిన వారి నెల్లరన్
జండి యశాంతియై నసృత ♦ సాక్ష్యము వల్కిన వాక్కులంబలెన్. ౪౫౬

ఉ॥ రాజిలు నొక్కలొన్వ్ర భ్రమ ♦ రంబు లభించిన కీటకంబు ను
ద్వేజిత రీతిఁ గాంచి తన ♦ తీరు నొనంగిన భాతి పూత ఛా

త్రీజ మనోహరుండు తన ♦ తీవ్ర శిలీముఖ రాజిచేత ర
క్తోజన కీటకంబులను ♦ శోభిలఁ జేసెను ఖేచరాళిగన్. ౪౫౮

చ॥ కడుబెడిదంపు టామున నొ ♦ కానొక మానిసి సాహసించి యు
క్కడముగ దైత్య సంఘములఁ ♦ గాడుగ బీడుగఁ జేసె నంచు ను
గ్గడువునఁ బం క్తి కంఠునకుఁ ♦ గార్యము దెల్ప సనంగ నచ్చటం
దుడిచిన దానవాంగముల ♦ తోఁ జనె లంకకు రక్తవాహినుల్. ౪౫౯

చ॥ బలసిన మోహరంబుగల ♦ వాహిని రాఘవు నస్త్రరాజి బో
ర్కలనునఁ ద్రుంగఁ గాంచి త్రిశి ♦ రస్కుఁడు మీఱిన కోప మానియై
కలసిన రక్తమందు మునుఁ ♦ గం బడు తేరును త్రోలు మంచు ని
ట్టలముగ నార్చి యాజికిఁ గ ♦ డంగెను దున్నహతేజుఁడై వెసన్. ౪౬౦

తే॥ సత్యమునకు నెల్లరకును ♦ సాక్షియైన, రామచంద్రునిపై ముఖ ♦ రంబులైన
శాత సాయక ములు గుప్పి ♦ చంద్రసూర్యు, లకును రాఘవుఁ గనరాని ♦ లలినొనర్చె

తే॥ త్రిశిరుఁ డేసిన తూపులఁ ♦ ద్రెంచివై చి, మరలరాముఁడుపదునాల్గు ♦ మార్గణములఁ
గనక రథము ధ్వంసము చేసి ♦ కడఁగి యొక్క, భల్లమున సారథి శిరంబు♦డుల్ల నేసె

తే॥ మఱియు దేవత లార్వంగ ♦మనుజనిభుఁడు,స్వర్ణపుంఖబాణమునరా♦క్షసునిమూఁడు
తలల నొక్కటి ఖండించి ♦ ధరణిఁ బడక, మునుపె రెండవ తలగూడఁ♦దునియనేసె.

తే॥ రథము నిరుదల వోఁ ద్రిశి ♦ రస్కుఁడనెడు, పేరు చెడినను బలిమియు ♦ బిగువు చెడక
గగనమున నిల్చి తన కార్ముఁ ♦ కంబు వంచి, విశిఖ వర్షంబు గురిసె భూ ♦విభునిమీఁద

తే॥ భ్రుకుటి వికటంబుగాఁ జూచి♦భూవరుండు, కారుమేఘంబుమెఱుపుతోఁ ♦గానఁబడఁగ
గాలిఁ జెల్లా చెదరులై న ♦ కరణి వాని, యంప వానను తూలించె ♦ నాశుగముల.

చ॥ మఱియును దొడ్డ సాయకము ♦ మాటి త్రిశీర్షుని విల్లుద్రుంపఁగా
వెఱవఁడు మోము కాంతియును ♦వీడఁడు బాహుల సత్త్వ సంపదం
దొఱఁగఁడు కోప దృష్టులను ♦ దోర్వఁడు కొండలువై చు పోడిమిన్
దఱలఁడు వీరవాక్కుల వ ♦ దల్వఁడు వాని కడంక యెట్టిదో? ౪౬౬

ఉ॥ మాయలు వన్ని యొక్కఁ డై సు ♦ మాళమునఁ బలుమంది పోలిక
జేయుచు సింహగర్జనలఁ ♦ జేయుచుఁ గ్రూరతఁ బోరుచుండు డై
తేయని రెండు పాదములఁ ♦ ద్రెంచుచు రెంటను రెంటఁ జేతులఁ
మాయఁగఁ జేయ నంతటను ♦ ప్రాలక రాముని విట్టదల్చుచున్. ౪౬౭

ఉ॥ కాళ్లును గేలు పోయినను ♦ కర్బుర వీరుఁడు విక్రమంబునఁ
ద్రుళ్లుచు శీతభానుభయ ♦ దూఁకెడు రాహువు పోల్కి నె త్తిపై

సుప్లును కోఱలుండు గుహా ♦ చొప్పునఁగన్నడు బాకి నోటితో
మళ్లక వచ్చునాని దయ ♦ మాలి వధించెను రాముఁ డత్తఱిన్. ౪౬౨

చ॥ త్రిశిరసుఁడన్ మహీధరము - దివ్య రఘుప్రవరాఖ్యగోత్ర భి
న్నిశిత శరాశనిం దెగుడు - నిల్వక దూషణుఁ డడ్డగించినన్
వశమఱి రక్తవాహనుల - వారక తూఱుచుఁ గాలి పండెముల్
పిశితము ప్రేవులుం దనిలి - మెక్కిన పెట్టఁగ బాఱి రందఱున్. ౪౬౯

ఉ॥ కొందఱు దేవతా వితతి - గొల్లున నవ్వఁగ భూమి పల్లసుం
బొందఁగ దూఁకి పాఱి యటఁ - బూఁడిన క్రొవ్వునఁ గాళ్లు జాఱఁగా
నందె మునింగినారు చది - యంబడు పీనుల నెక్కి జాఱఁగా
సందుల ప్రమదుచుం దొరలి - చావక కొందఱు తప్పి రయ్యెడన్. ౪౭౦

ఉ॥ కొందఱు మధ్యభాణములు - గ్రుచ్చి పదంబులఁ ద్రెంచి క్రుంచఁగాఁ
గుందుచుఁ గూలినారు మఱి - కొందఱు నెత్తురు లేళ్ల మున్గి క్రొ
వ్వొందిన పంకమందు దిగి - దోపిక లేవఁగలేక కొందఱుఁ
దందడి రక్త పూరముల - దాఁటఁగలేకయె యాల్లి రెందఱో ౪౭౧

చ॥ నడుములనుండి జాఱి చర - ణంబుల పైఁబడి త్రెంచుచున్న వే
రడిదములం గణింపక భ - యం బురు వానిన రీతి బుద్ధియుం
జెడి పరుగెత్తు రక్కసులు - చెచ్చెర రాఘవుఁడేయు నంపఱుల్
విడువక వట్టము ల్దొలువ - వీఁకను రాశి తొలంగి రా పథిన్. ౪౭౨

చ॥ పరువిడుచున్న రక్కసులు - వ్రస్సి గుహాంతర సీమ కైవడిం
బరఁగిన వారణోదర ని - వాసములం భజియించి సన్నిధిన్
దొరసిన మొండియమ్ముల నొ - దుంగుచుఁ గాంచి వయస్య! వీరలన్
దురమునఁ జూడలేదను మి - దో కయివారము లందు రొంటునన్. ౪౭౩

దూషణుఁడు దురమునఁ బాఱు సేనలఁ బ్రేరేఁచుట.

ఉ॥ దూషణుఁడందు నిల్చి తమ - దోర్బల శక్తులు గ్రుంగఁ బాఱుచున్
రోషము దక్కు రాక్షసుల ♦ రూఢి దృశం బరికించి తాపస
ప్రేషిత మానవాధముని - బీరము నోపఁగ లేక పాఱునో
దోషితలార! నావచన - మొండు వినుం డిది వీరధర్మమే? ౪౭౪

చ॥ పిఱికికి మనుష్యులం గనుచు - భీతిలి పాఱుచు నిందమోచు న
మ్మొఱఁతకులఁ గాంచి గాజులను - మోదముతో ధరియించు కాంతలున్
వెఱవరు నిబ్బరంబనెడి - వేరణమే పదిలంబు గాంచు పె
న్నుఱవు; భయంబు ప్రాణముల - కొప్పిన తొడ్డగునే? భక్షింపుఁడీ: ౪౭౫

తే॥ విష్ణుతోఁ ద్రివిక్రమార్తులతోడఁ - జెనకి చేయు,యుద్ధమున నిశాచరు లెవ్వ - రోడినారు?
విభీషి తనమును మీతోడి - వెఱచిపాఱు, వేలుపులయొద్దఁ గొంటిరే - వెడఁగులారా!.

చ॥ సుకముసె గాంచి యెల్లపుడుఁ ♦ జొక్కిన రక్కసులారా! యిందు మీ
రొక నరుచేత నోటునడి ♦ యొక్కరి నొక్కరు ద్రోచి కొంచుఁ బొం
దికగఁ బురంబు చేరఁగ మ ♦ ది౦ దలపెట్టితి రేమి? యందు మీ
సకుల పయోధరంబులను ♦ చయ్యనఁ గాఁగిలిఁ గాంచఁ గందురే? ౪౭౭

ఉ॥ జేగుఱు చూపు వెల్లనఁగఁ ♦ జొక్కొని పాఱెడు పందలారా!మీ
రాగిణులైన కాంతల క ♦ రణ్యములం జనువేళ వీఁపులం
దోఁగిన కట్ల గీట్లు రణ ♦ దోహాలతం గను పోటు లందురో?
మేఁగిన వట్టములో తొడరి ♦ క్రిందిగిన తూపులఁ జూపికొందురో? ౪౭౮

చ॥ జగములు కూఁటి మార్కొనఁగ ♦ సాధ్యముకాని భవత్కులోత్తముం
డగు దశకంఠు చెల్లెలికి ♦ నంగము లోయిన నింద చాల కీ
వగ ననిఁ బాఱి మోములను ♦ వంతురె పెద్దల క్రియాల? మర్త్యుఁడే
మగఁడయి పోరునల్వె నవ ♦ మానము వేఱొకఁ డింతకుఁడు నే? ౪౭౯

శా॥ వీరావేశము తోడ యుద్ధముల వి ♦ ద్విడ్రాష్ట్రమున్ గూల్చి త
త్కోరాస్త్రంబులఁ బుచ్చికొన్న విలన ♦ ద్రోర్వీర్యు లారా! యిఁకన్
మీరల్ ముత్తెము లమ్మ వర్తకముకై ♦ మేకొందురో? లేక భూ
చారప్రక్రియ కాయుధంబుల నొగిం ♦ దట్టింతురో కఱ్ఱుగన్? ౪౮౦

ఉ॥ మీరలు నా ధనార్బలము ♦ మిన్నక మూచుచునుండుఁ డాతనిన్
మాఱుతఁ నేన యంచు జన ♦ మాన్యుని మార్కొనియెన్ భయంకరా
కారుని దూషణున్ సురలు ♦ గాంచి యెడందలయందు దిగ్భ్రమం
బారిరి కాచుకొమ్మని యు ♦ దగ్రుఁడు రాముఁడు నిల్చె ముంగలన్.

రాముఁడు దూషణుని వధించుట

చ॥ దురమున నాయుధంబులను ♦ తుండములున్ రదనంబులున్ గరుల్
బలియలుగాఁగఁ ద్రుంచి రథ ♦ వర్గము కేతనముల్ శిరోగ్రముల్
పరిపరి త్రోవలయ్యె వరి ♦ వైరుల కోతలఁ బోలెఁ గుత్తుకల్
దఱుగఁ దురంగ సంఘములు ♦ దట్టముగాఁ బఱవైపె ధరం బడెన్. ౪౮౩

సీ॥ రామధనుర్ముక్త ♦ భీమ సాయకములు, ప్రాణంబు లున్నట్టి ♦ పట్లువెడకి
వారి యాయుధములు ♦ బంధుర కవచముల్, చెండుచుఁ గొండల ♦ నుండి పాఱు
నదులకై వడి రక్త ♦ నదులబ్బి పాఱంగ, డాలుల యందు మై ♦ చాలులందు
తూఱుచు ద్రవ్వచుఁ ♦ ద్రుంచుచుఁ దజ్జీవ, ములలోడ నచ్చటఁ ♦ గలిసెఁ గొన్ని

తే॥ యట్లు కలిసి పోనొల్లని ♦ యర్ధచంద్ర, కాండములు గొన్ని కల్పించే ♦ గణపతితోఁ
గొన్ని వంచకహృదయములో ♦ గ్రొచ్చివై చె,దాసి భూమ్మీల పీఁపులఁదూసెఁ గొన్ని

తే॥ దూషణుఁడు వేయు శరములు ♦ తునుఁగుటట్లు, వానిసేనల కై దువుల్ ♦ వ్రయ్యునట్లు
యుద్ధ ఖేలఁ గావించి స ♦ మిద్ధ తేజుఁ, డా చమూ సాగరము వట్టి ♦ యడఁగఁ జేసె

తే॥ కాంచి వేలుపు లార్చి మో ♦ దించినారు,రుధిర పూరములో ♦ గుధరములను
గూడఁ బెకలించికొని పాఱెఁ ♦ క్రూరశరము, లన్ని దెసల సోఁకుల ధర-నడఁచి వై చె

తే॥ దురము గోరి నిల్చిన వారు- కెరలు చుండ, వారి జీవము ల్గొనిపోవు-పనిని దవిలి
పిసిఁగి వేసరి శోషిల్లెఁ - బ్రేతరాజు, చెలఁగి పీనుఁగుఁదిండ్లాట - చెప్పవలెనె? ౪౮౯

చ॥ కరులు గుఱాలు తేరులును - కార్ముకముల్ తలలుఁ గబంధముల్
గురువులు చేఁయు నెత్తురులు - క్రొవ్వు మెదళ్లును కాలుగేలు నొ
డ్డొఱకముగాఁగ నిండిన ర - ణోర్విని దాఁటి రథంబు రాము ద
గ్గఁ కదలించి తోలుమని - కర్బురవర్యుఁ డదల్చె సారథిన్. ౪౮౨

చ॥ తగవునె చంపఁగాఁ దిరుగు - దానవదేహ పరంపరాద్రు లె
త్తుగఁ బడియుండియుఁ రథము- దోలఁగఁ గల్గిన గాలిచేతఁ బె
ల్లెగ సెను గాలిగుమ్మటము - లేగినకై వడి నట్టి దారిలో
దిగిన రథంబు వొందుగతి - తీరుగ నెట్టులు పల్క-శక్యమా?

చ॥ తమముఁ దొలంచినట్టి హిమ-ధాముని పోలిక వెల్లు రామచం
ద్రుని నిశాత బాణమను - ధర్మ్మని సన్నిధికిఁ స్వయంబుగాఁ
దమిఁగొని పోవు జీవువలె - దర్పముతోడుత నిర్వ్యాజ దు గు
ఱ్ఱములను పూన్చు తేరిపయి - రాసెను దూషణుఁ డాజి రాఘవున్.

తే॥ దాయు నరదంబు జాపంబు-దాల్చుశై ల, సరణిఁ దేరిపై ఁబొలుచు దూ-షణునిగాంచి
నీదునిలుకడమేలు!ని - న్మెచ్చవచ్చు, ననెడునంతలో సోఁకు మూఁ - డమ్ములేసె.

చ॥ మురువుగ దిక్కు-ల న్నిలిచి - మోయు గజేంద్రుల తోడ సాయమై
బరువు వహించు కచ్ఛపము - పన్నగ రాజులలోన నొక్క-రిఁ
ధరణిని మోవ నిల్పి మఱి - తక్కొ-రుఁ దోడుగ గొన్న జానకీ
వరు నుదుటన్ ధరించు జయ - పట్టముఁదాఁకె శరత్రయం బటన్

తే॥ దూషణుఁడు వైచు సమయంబు-దొడ్డకడిమి; లెస్సయని రామభద్రుండు-లేతనగవు
తోడ వాఁడి యలుఁగునొని ♦ తొడరియేసి, తునియలుగవానియరదంబు ♦ ధనువుదునిమి

తే॥ తపసు లాశీర్వదింప వే ♦ లుపులు పొంగ, వలఁతి వై తేని గుణి దప్పి ♦ బ్రదుకుమనుచు
వాఁడి యమ్మేయ మేఁడును ♦ పండ్లు గీటు, క్రూరదృష్టులతోఁ దలఁ ♦ గోలు పోమె

తే॥ అనుజుతలతెగుటయురాము♦సంపవాన,మునుఁగుసైన్యంబు గని కడుఁ♦గినిసి ఖరుఁడు
కొమ్మలం గల్గు దిక్కరి ♦ కొమరువిల్లు, నాయుధమ్ములు దాల్చిన ♦ హస్తమెత్తి.

ఖరు ని యు ద్ధ ము .

క॥ యముఁడును భీతిల్ల దనుజ, చమూ జలధి తోడ రేగి ♦ చండురుని మొగుల్
గము లలము లలిని కోదం, డముఁ దాల్చిన రాముపై న ♦ డరి వేట్టించెన్. ౪౯౫

క॥ అక్షీణ పాప కర్ములు, రాక్షస వరు లొక్కపెట్ట ♦ రథ గజ హారులన్
దక్షత ఫణిరాజ ఫణము, లక్షమమున నీయ నడపి ♦ రతి రభసమునన్. ౪౯౬

శా॥ శ్రీరామ ప్రభు శాత సాయక హతిం ♦ జీకాకులై యేనుఁగుల్
తీక్షణ్ణ నేలకు వ్రాలె వారువము లుర్వీ ♦ దేరుల్ రజంబయ్యెఁ గే
యూరాంచద్భుజముల్ తునింగె మకుట ♦ ప్రోద్యత్ప్రభాచ్ఛర్మముల్
చేరెం ధారిణిఁ గాళ్లు త్రుంగె గుదులై ♦ జీరాడె నాంత్ర చ్ఛటల్ ౪౯౭

క॥ మీటిన ఖడ్గాటని శూ, లాటవి ధనురటవి తోమ ♦ రాటవి గురుబా
హాటవి మున్నగు దను వం, శాటవి శ్రీరామ శర ద ♦ వాటవి నడఁగెన్. ౪౯౮

క॥ తగవే రూపొందిన గతిఁ, దగు రామ శరౌఘ మపుడు ♦ తారాపథమున్
దగ దూసి చనియె నన మృదు, వగు తనువులఁజొచ్చి డుస్సి ♦ యరుగుటయరుదే?

క॥ చుట్టును మట్టిన మూఁకలు, తెట్టెలుగాఁ గూల నేగు ♦ దివ్యాస్త్రంబుల్
నెట్టన న్యాయసభను కడు, దిట్టలు కపటమునఁ బకులఁ ♦ దిగుచుటఁ బోలెన్

క॥ ఖరుఁడను క్రూరాభిఖ్యుఁడు, ఖర గుణులగు నసుర లెల్లఁ ♦ గడతేఱుటచే
గురు కోపి యగుచు శోణిత, శరధిని మందరము ఓలెఁ ♦ జక్కన నిలిచెన్

తే॥ నల్ల కడలిని చనునొక ♦ నావయనఁగ, నొప్పు నరడంబుపై నెక్కి ♦ యుగ్రదృష్టి
మిడుఁగుఱులు రాలఁజూచుచు ♦ మింటసూర్యు,కరణివెలుఁగురామునిఁ♦కడకువచ్చె

చ॥ భువనము లెల్ల నొక్కపరి ♦ బూది యొనర్పఁగ లేచు నగ్నినా
నెవడి సుతీక్ష్ణుఁడై ఖరుఁడు ♦ నిల్చిన యంత నుమేళు చాపమున్
దనిరి భువింబడంగ వడిఁ ♦ ద్రెంచిన దోర్బల వీర్యశాలి రా
ఘవుఁడు నిశాత మార్గణ ని♦ కాయము లేర్చి ధరించి నిల్చినన్. ౪౦౩

క॥ అనల జ్వాలలఁ గురిసెడు, ననిల జవము గలుగు వాఁడి ♦ యమ్ములు వేయిన్
జనవరుపైఁ బఱపఁగ నా, ఘనుఁడును నట్టివియు విడిచి ♦ ఖండించి వెసన్. ౪౦౪

క॥ లోకైక నాయకుండగు, కాకుత్స్థుఁడు తొమ్మిదింట ♦ గర్బురు నేయన్
నీకున వాఁడును నతుమసె, తేకువ ఖండించి నవ్వె ♦ దిక్కులు వడఁకన్ ౪౦౫

శా॥ దుష్టుండంతటఁ బోక మానవుఁ డసా ♦ ధ్యుం డంచు మాయా విధా
వష్టంభుండయి మీఱి దానవుఁడు స ♦ త్త్వ స్ఫూర్తి శోభిల్ల దు
శ్చేష్టన్ మేఘమనన్ శరంబులను వ ♦ ర్షింపంగ నిర్భీతుఁడా
ధృష్టుం డాద్యుఁడు కిన్కఁ బూని ధనురా ♦ కృష్టిం బ్రకృష్టంబుగన్. ౫౦౬

మ॥ ఒక బాణమ్మున వీని యాలము ముగిం ♦ పొందింతు నంచున్ వెసన్
గ్రక్కచనూర్తి శరంబు దొడ్డి గుణ మా ♦ కర్ణంబుగా లాగఁ గా
ర్ముకమున్ ఫెళ్లున వ్రీలె నిర్జరులు మా ♦ వూర్ణాశలున్ గర్వమున్
వికటంబయ్యెనె యంచుఁ జింతిలిరి వి ♦ ల్వోఁడంటఁ లేమికిన్. ౫౦౭

తే॥ ధనువు విఱుఁగుట కొంటిమైఁ ♦ దనరుటకును, కలఁత నొందక రాముఁడు ♦ తత్ర్పిధర్మ
విధిని తన దీర్ఘ బాహులు ♦ వెనుక వంకఁ, జాఁచి నిల్చిన వరుణుఁ డా ♦ నడి యెఱిఁగి

ఆ॥ చెంత కేగుదెంచి ♦ చింత వలవదంచుఁ, దొలుత జామదగ్న్యు ♦ గెలిచినపుడు
కొనుచు నిల్లడగను ♦ తనయొద్ద నునిచిన, వింటి నంది యిచ్చె ♦ విబుధు లలర. ౫౦౯

ఆ॥ విల్లు నందికొనుచు ♦ వినతిమైఁ గే ల్మోడ్చి, వంచి యెడమ చేతఁ ♦ బట్టి నంత
ధర్మదూరులైన ♦ దానవావళికెల్ల, నెడమ కనులు భుజము ♦ లెగయ నదరె

ఆ॥ త్రుటిని నారిఁగూర్చి ♦ దురమున యముఁవంటి, వారు మెచ్చ నొడ్డి ♦ పోరు నలిపి
ఖరుని రథము నూఁకు ♦ కఱకుటమ్ములచేతఁ, దుత్తునియలు గాఁగఁ ♦ ద్రుంచివైచె

తే॥ అరద మట్టులు చెడ ఖరుఁ ♦ డార్భటించి, చలము వీడక యంబర ♦ స్థలికి నెగసి
రాము భుజగిరుల్ మునుఁగనా ♦ రాచవృష్టి, మొగులులై వడిఁగురియించె ♦ మ్రోఁతతోడ.

తే॥ తగ్గుచున్న తూణము నుండి ♦ యగ్గివంటి, శరములం గురియించెడు ♦ ఖరుని చేయి
యట్టియ నిమంగమందుండి ♦ యందుకొనిన, యొక్క ♦ యిషువున రాఘవుఁ ♦ డుర్విఁగూల్చె.

తే॥ కుడికరము పడిపోవఁగ ♦ నెడమ చేత, నొక్క ♦ యినుప రోకలి గొని ♦ యుక్కుమీఱి
వైచినంతనె జానకీ ♦ వరుఁడు దాని, నడుమఁ దుండ్లుగా నొక కోల ♦ నఱికివైచె.

తే॥ తాఁకరాని విసముగల ♦ దంష్ట్రిలూఁదు, పాము బుసపెట్టి నట్టులా ♦ బలియుఁడూర్చి
వృక్షమొక్కండు గొనిరాము ♦ వేయునంత, మొగి నొకేశరమున దాని ♦ నెగురఁగొట్టి.

మ॥ వరగర్వంబున మాయలం బలిసి స ♦ ప్తద్వీపముల్ నప్త బం
ధురలోకంబుల బాధనేసిన మహా ♦ దోషంబులం బొందఁగా
ఖరుమా స్తంబును పోలె వాని తలయున్ ♦ ఖండించి శ్రీరామ భూ
వరుఁ డొప్పారెను మించువో నలరు భా ♦ స్వన్మండలంబో యనన్. ౫౧౩

తే॥ ఖరుఁడు పడుటను గని సుర ♦ వరులుగూడి, యాడిపాడి యానందించి ♦ యడరిపొగడి
పారిజాత సుమంబులా ♦ పంకజాక్షు, మీఁద నొత్తుఁగఁగురియించు ♦ మిడిసినారు.

తే॥ ముష్టులుచేరా లక్ష్మణాగ్రిముఁడుమ్ముదము, నందిఘోరయుద్ధమునకుఁ బ్రాణమొండె
వెడల నొంటిమ్మె నున్నట్టి ♦ యొడలి వంటి, క్రొణిజాత డెుమరుచూచు ♦ చోటికరిగె

ఉ॥ మింటికినేగి డాఁగు మిడి ♦ మేలపు సోఁకుల మేని నెత్తు దు
మ్మంటిన యంఘ్రియుగ్మము ♦ దశ్రుల ధారనచేసె దమ్మఁ డా
యెంటికి నంటు ధూళియు వ్ర ♦ ణోత్థిత వేదనవోవ నిమ్మళం
బొంటఁ గవుంగిలించె నను ♦ వొందఁగ జక్క-వచంటి సీతయున్. ౪౧౯

తే॥ ఒక ముహూర్తమాత్రంబున♦నుక్క-డఁగిన, యసుర రక్తవాహినులు ది♦గంతములకు
నడరెఁ గడలి ఘోషంబు నా♦నమరులార్చి, పొగడరాముఁడు సంతోష♦మునుభజించె

తే॥ రావణుని చెల్లెలైన శూ ♦ ర్పణఖచూచి, చేతఁగడుపు మోఁదికొని ని♦ శ్చేష్టఁగుడిచి
ఖరునిపైఁబడి నెత్తురు ♦ వఱదఁబారలి, రోదనముచేసెఁగనుల న ♦ శ్రువులుదొఱఁగ

చ॥ మనసున నాస నుంచితిని ♦ మానవుపై నది ముక్క-దీసె సి
గ్గున మదిలోఁ దపించి మృతిఁ ♦ గోరన కోరక మిమ్ముఁ జేపి మీ
తనువుల మంటఁ గల్పితిని ♦ దారుణ కర్మము నాచరించితిఁ
బనుకుచు నింక నేపనికిఁ ♦ బొల్పుడుదాసనొ యంచు నేడ్చుచున్. ౪౨౨

మ॥ జయమాలల్లొను నాయుధంబులను హా ♦ స్తంబందు సంధించు దు
ర్జయులౌరక్క-సులుం దదీయ కులముల్ ♦ అంపిల్లు పాపంబులుఁ
క్షయముం జేయఁగఁబూని శూర్పణఖ రుషం ♦ ర్ఘుమారుతంబట్లు వా
త్యయుఁ బోలెఁ మది తత్తఱంపఁ జనియెఁ ♦ ద్రాఁచుంబలెఁ లంకకున్.

౭ మారీచ వధపటలము. (౪౩-౭)

మ॥ బలవంతుల్ చనిపోక శూర్పణఖ భా ♦ వంబందు చింతింపకే
జలదశ్యాముని మేనిసారు మదిలోఁ ♦ సంధించి లం కేశుఁడా
కలికిఁ రాఘవుదేవిఁ గైకొను వహిం ♦ గాఁదింతునేనిఁ నను
ష్యలలాముఁ దగఁ బొందవచ్చు ననుఁ నూ♦హంజేసెఁ దా లంకకున్. ౪౩౪

సీ॥ నశ్వరంబగు భువ ♦ నంబును సచరాచ,రముగ సృష్టించిన ♦ బ్రహ్మకైన
నరుదయి విజ్ఞాన ♦ వరమార్గమునను శ్ర, మంబొంది చేయుధ ♦ ర్మంబుపగిది
మయుని నైపుణ్యక ♦ ర్మంబు పూర్తిగఁదెల్పు, రత్నఖచిత సభా ♦ రంగమందు
దిగ్దంతిదంత వి ♦ దీర్ణభుజాంతర,సీమ పూర్వాద్రినాఁ ♦ జెలఁగుచుండ

తే॥ ద్వాదశార్క-బింబమ్ము లి♦ర్వదిగ నగుచు, వెలయుకరణిని కర్ణకుం♦డలము లలర
భాహుపురి మణుల్ వింశతి♦భాహులందు, వహ్నిసర్వత శిఖరాల♦పగిదివెలుఁగ. ౪౩౫

సీ॥ వ్యాఘ్రాజినుండు పీ ♦ తాంబరుఁడును పంక, జాసనుండేనొక♦వీనమేని
ప్రభుఁగంపఁ జాల ర ♦ నంగఁ జప్పిచివేల్పు, లాశలక్క-యేయని ♦ యొసగినిలువ

సన్నని నడుములు ♦ స్తన హేమకుంభమ్ము, లెట్టినిరేఖల ♦ నెసఁగు కనులు
చెలువారు చెలువలు ♦ చెనయు నల్లకునువం, గని కిరీటాంచిత ♦ మణులు తేలుఁగ

తే॥ శేషమణిఫణావళి యట్లు♦చెలఁగుభుజము,లడరఁ జుక్కలన్నియుఁజుట్టి♦యలరుచుండ
గ్రహములు పట్టియుంచిన ♦ కారణోలె, నిండురత్నహారంబులు♦నీటుగులుక. ౪౭

తే॥ సాటిలేని పరాక్రమ ♦ శాలులైన, రాక్షసుల రత్నమకుటముల్ ♦ రాయు కతన
నజిగి యజిగి మహిమనొంది♦యడుగులందు, రత్నకటకముల్ మిక్కిలి♦రవమొనర్ప

తే॥ మూఁడులోకంబులందును ♦ ముఖ్యులైన, పెద్దలొనఁగు నుపాయన ♦ బృందమునఁగ
దేవతలు రాక్షసులు భక్తి ♦ దిక్కులందు, చల్లిన సుగంధ పుష్పసం♦ చయము వెలయ

తే॥ ఇచట నీతటిఁ గనునని ♦ యెటఁగి శిరము, లందు చేతులు జోడించి ♦ వందనములు
చేసి వరుసలు వరుసలై ♦ చేరి నిలిచి, కొలుచు విద్యాధరులు చుట్టి ♦ నిలిచియుండ

తే॥ చెప్పినది స్త్రీలసహయమై♦చెలఁగుచున్నఁ, దమ్ముఁగూర్చియే యనియెంచి♦తలరిమొక్కు
వారు భయభక్తులును కల ♦ వారునైన, సిద్ధవరులు సింహము లట్లు ♦ చేరినిలువ.

చ॥ సచివులఁగాంచి పల్కినవ ♦ చస్సులు తమ్ముఁగుఱించి యంచు న
డ్కుచు, ముదలఁ గ్రహింప మదిఁ ♦ గొంకుచు నిల్చి భజించు కిన్నరుల్
విచలితులై పరేతవిభు ♦ వీక్షణ గాంచిన జీవులం బలెఁ
బ్రచుర వికంపన స్థితికిఁ ♦ బొల్పడు నాగులు చుట్టి నిల్వఁగన్ ౪౩౧

తే॥ దిక్కరుల గెల్చి భవుఁడును♦ తెగడుకొందఁ, బెండిమలనెత్తి స్వర్గంబు ♦ బెండువడఁగ
నిద్రుని జయించు భుజముల♦రుద్రకీర్తి, తుంబురుఁడు పాడి ప్రభుని సం♦తుష్టిపఱుప.

తే॥ వినెడి వారల కరములు ♦ వివశతమెయి, తాళములు వేయ నారద ♦ తాపసేంద్రుఁ
డొప్పు మీఱఁగ మహతి చే ♦ నూని వాణి, విధిని వాయించి చెవులకు ♦ విందుచేయ.

ఉ॥ వారిధి నేత కల్పవిట ♦ పంబులఁ బూచిన క్రొత్తపూవులఁ
దీరగు పొన్నపూలఁ గల ♦ తేనియతోడఁ బరీమళించు ప
న్నీరుగ్రహించి సుందరుల ♦ నెమ్మెయి సోఁకునొయ్యన్న భీతితో
వారిధరాఖ్యఁ జెన్నెసఁగు ♦ భస్త్రికలం జిలికించుచుండఁగన్. ౪౩౨

చ॥ రకముగ బొమ్మిడీకములు ♦ రాచుకొనం బడు మూకికావళుల్
వికసిత నూన మాలికల ♦ వ్రీలు లతాంత నికాయముల్ భువిఁ
చకచక రాలు మున్నె భయ ♦ సంభ్రమముల్ మది నూల్కొనంగ శా
రుకొని సభాంతరంబును మ ♦ రుత్తుఁడు శుభ్ర మొఱ్ఱచుండఁగన్. ౪౩౩

తే॥ కంచుకులు పైఁడి బెత్తముల్ ♦ గలుగువారు, పలువు రందందు నిల్చిన ♦ పార్థివులకు
క్రమముగా వెండి బంగారు ♦ గద్దెలిచ్చి, శీఘ్రగతి గౌరవంబులు ♦ సేయుచుండ ౪౩౪

తే॥ రోమయుత చర్మ దుందుభి♦ప్రమోఁగునపుడు, యముఁడు శూలదండాదుల ♦నవలపీడి
కేల నోరుమూసికొనుచుఁ ప్రాణవనొదిఁగి, నిలిచి ప్రశ్నించు కాలంబు ♦ దెలుపుచుండ.

తే॥ తావినేయి కప్పురము మ♦ర్దన మొనర్చి, నన్న ప్రతితో ముట్టించి♦నరసులందుఁ
దామరలు పూచినట్టి ప♦ద్ధతిగఁ జెలులు, మించి దీపపంక్తులను వె♦ల్గించు చుండ. ౫౩౮

తే॥ కల్పతరులు చింతామణి ♦ కామగనియు, నవనిధులు కోరినవి యెల్ల ♦ నవ్యములుగ
నిచ్చుచుండఁగఁ బ్రభునకు ♦ నీయఁదగిన, వేళ యెఱిఁగి సుధారు ల♦ర్పించుచుండ.

తే॥ కుండలములు మున్నగుమేటి♦మండనములు, దట్టమగుకాంతు లొలయఁగాఁ♦బట్టపగలె
కాక రేయియుఁ గలఁదెయ్యా♦లోకమందు, చూడఁడనుచుసభ్యులువా ర్త♦లాడుచుండ

తే॥ గంగ కావేరి మున్నగు ♦ సంగనాళి, స్తన భరంబునఁ గానులు ♦ సంచలింప
నడచి కెంగేల ముడ్వఁగ ♦ ణంబుఁ బోలు, కుసుమ లాజాక్షతంబులు ♦ కోరిచల్ల.

తే॥ భావరాగ తాళంబులు ♦ పరిఢవిల్లఁ, జూపరుల హృదయంబులు♦చూఱఁ గొనుచుఁ.
గారు మొగుళులఁ గన్నమ ♦యూరమట్లు, మించి యూర్వశీ సభను న♦టించు చుండ

తే॥ దుర్భర తపంబుచేతను ♦ దోర్బలమునఁ, ద్రిజగముల జయించిన దశ♦గ్రీవుఁడొప్పెఁ
గలుపకనుఁ ధనువ్రవంటి♦కన్ను బొమలు, గలుగు చెలువల చూపుల♦గములయందు.

శూర్పణఖఁగాంచి రక్కసులు వాపోవుట.

తే॥ తలను కేలుంచుకొని ర క్త♦ధార వలన,నిండు చనులతో ముక్కుతోఁ♦గుండలములు
లేని చెవులతోఁ గారొగ్గు♦లెన్నఁగడియుఱుము, చొప్పనఁ జోలు నోటితోఁ♦జుప్పనాక

ఉ॥ డాలులు చుట్టుఁ బర్వ మకు ♦ టంబులు మిక్కిలి రాయ రాజు లు
ద్వేలముగాఁగ ప్రక్కి–ఱియు ♦ దీపిత శస్త్రశతాలఁ జేరి క
ల్లోల పయోధికైవడి వి ♦ లూన కుచ్ఛవనాన యుగ్రతన్
జోలుచుఁ జేరవచ్చెను పి ♦ ఱుందన దైత్యులుగాంచి దూపిలన్. ౫౮౫

తే॥ లంకయందలి రాక్షస ♦ లలనలెల్లఁ, ముజ్జగంబుల జేనికి ♦ ముద్దు చెలులు
ముక్కు–లోఁగొట్టుకొనఁ దాల్మి♦మొనయఁగలరే?, యెదురఁగడుపుమోఁదికొనుచు♦నేడ్చి

ఉ॥ అక్క–జమంది కాంచి యసు ♦ రావళి యాయమతోడఁ బల్క–ఁగా [నారు.
ముక్క–యుఁ దోఁపకుండుటను ♦ మూతులు జేఁగుఱువాఱ నూర్చుచుఁ
గక్క–స మందుచుఁ మెఱయ ♦ కన్నుల నిప్పులు గ్రక్క–చీగతిఁ
బుక్కి–న వాఁడివండొ గద ♦ రా? యని చేతులు నల్పుచుండఁగన్. ౫౮౭

ఉ॥ ఈగతిఁ జేసి యీల్గుటకు ♦ నెంచినవాఁడు సురేం[దుఁడో మహా
భాగుఁడు ప్రబహ్మయో హరియొ♦భర్గుఁడొ యెవ్వఁడొ యంచుఁ గొందఱుఁ

బాగుపడఁ మడిందలఁచు ♦ వారలొనర్పరు శాత్రవుల్ జగ
త్ప్రాగము నందు లేర యిది ♦ పోలునె యేరికి? నంచుఁ గొందఱున్. ౪౮౮

ఉ॥ రావణు చెల్లెలంచు వివ ♦ రంబుగఁ దెల్పినఁ దల్లి! యోర్వుమో
బ్రోవుమ యంచుఁ బాదముల ♦ ముట్టుట మాని యిటుల్పొనర్తురే?
యేవగ నెవ్వఁడేని యిల ♦ నిట్టు లొనర్పఁగ సాహసించునే?
శావరమంది చేసికొనెఁ ♦ గావలెఁ దానె యటంచుఁ గొందఱున్. ౪౮౯

ఉ॥ పాక విరోధి వేరుచెడఁ ♦ బాదము లొత్తుచు నున్నవాఁడు ల
క్ష్మీకలితుండు చేవచెడి ♦ క్షీరపయోధిని పవ్వళించె గా
రీకమనుండు తారక గి ♦ రిం భజియించె నిటుల్పొనర్చువాఁ
డే కలుపాత్ముఁడో? తనకు ♦ నెంత దిటంబొకో? యంచుఁ గొందఱున్. ౪౯౦

ఉ॥ ఊరును పేరు లేని యొక ♦ యుక్కువఁ డిట్టులు చేసెఁ దెంపుమై
బేరుగలట్టి వారు పిఱు ♦ వీఁగకొనర్తురే? అంపులాఁడి యీ
సైవ్వరిని వంశకీర్తి చెడఁ ♦ బాపిన దంచు ఖరుండె యల్కతో
సారు చెడంగఁ గోసి యిటు♦సాగఁగ నంపెనో? యంచుఁ గొందఱున్. ౪౯౧

తే॥ తాపమునఁ గ్రుంగి సోలు త్రి ♦ దశుల పోల్కి, దెబ్బ దినని వారలు మతి♦తెరలువారు
మూఁడు జగములు నశియించు ♦ ముప్పొనర్పఁ, దలఁచినారనికొందఱు♦తలఁచినారు

ఉ॥ నూతన కల్పమింక భువి ♦ నూల్కొను నంచుఁ దలంచికాక యీ
పాతకముం బొనర్ప మగ ♦ వారలు పాల్పడ శక్తిమంతులే?
యీతత నిష్ఠమై వనుల ♦ యందు తపంబొనరించు తాపస
వ్రాతము పొందు కోప దవ ♦ భారతరస్థితి యంచుఁ గొందఱున్. ౪౯౩

పౌరస్త్రీలు చుప్పనాకంగాంచి పలవించుట

చ॥ పలుకుచు నుండ లంకఁగల ♦ భామలు గాజులు క్రొయ్యఁ బల్లవం
బులఁ దలపించు హస్తములు ♦ పొక్కఁగ నల్పుచుఁ జేమిరిడ్డ పా
ల లలిని నిల్పు లేమిని క్రప ♦ లాపము లాడుచుఁ బాఱు తెంచుచుఁ
బెలుకుటఁ గాంచి రే మనుభ ♦ వించితె? యంచుఁ గవుంగిలించుచున్. ౪౯౪

తే॥ పటహ వీణా మృదంగాది ♦ బహుళ రవము, తక్క వేఱు నినాద మె♦త్తఱిని లేక
విభవముల సొప్పు లంకలో ♦ పెక్కు గోల, నాఁడు మొదలయ్యె నాచుప్పనాతి కతన.

ఉ॥ మద్యము లొప్పు గిన్నియల ♦ మధ్యమునం దిరుగాడు తుమ్మెదల్
మద్యముమీఁది డెందమొక ♦ మార్గము వట్టఁగ దైత్యనారులా

యుద్యమముల్ త్యజించి నెఱ ♦ యోడికలంబలె నీరుగార్చివి
ద్యుద్యుత వారిదప్రతతి ♦ యోజ నలందురి రొక్క పెట్టునన్.

తే॥ విభులపై బాలయల్కలు ♦ వీడకుండు, కఱన నెఱ్ఱ బాఱిన కనుల్ ♦ కలఁకఁజెంది
మఱియు నెఱ్ఱనై కన్నీటి ♦ వఱద లొప్ప, శూర్పణఖ పాదములఁ బడి ♦ స్రుక్కినారు

తే॥ తమ శిఖల యందు పచ్చలు♦దాల్చుకిరణిఁ,బోఁకమ్రాకులశిఖరముల్♦పొలుచుచుండ
మణుల గొలుసుల యుయ్యెలల్ ♦ మలయనూఁగు, చెలులు విసిగి వీథికివచ్చి ♦ చేరినారు

తే॥ ఒలయఁ బెరఁచిన విభుల బా ♦ హువుల వీడి, మీఁదములఁ బోలుకన్నుల♦మిట్టిపడెడి
ముత్తెములఁబోలుబాష్పము♦ల్పారలుచుండఁ,గొందఱాయమఁగనిలోనఁ♦గుమిలినారు

తే॥ వైరిభీకరాయుధముల ♦ వఱలువాఁడు, భువన విజయుండు దైత్య వి ♦ భుండు దీని
నెఱిఁగెనేని జగములెల్ల ♦ నేమి యగునొ?, యనుచు నేల దొరలి చాలఁ ♦ బనవినారు.

తే॥ మధు మదంబున సోలిన ♦ మగువలెల్ల, మగల వలని సౌఖ్యంబులు ♦ మఱచికేళి
బంధములు ప్రీల నీవులు♦వదల జనులు, త్రుళ్ళ నడచుచు నేఁడ్చిరి♦దొరలిరచట.

తే॥ తారగిరి లీలనెత్తిన ♦ దైత్యు చెల్లె, లిట్టి గతి నొందెనే ఁటని ♦ యేడ్చి కేళి
పాశములు వీడఁ గెంగేల ♦వలుఁద చనుల, మీఁద మోఁది కొనిరి వంత♦మీటుచుండ.

ఉ॥ రావణ పాలితం బయిన ♦ రాజ్యమునందు మృగంబులేని ము
న్నేవగఁ జింత నొంద విటు ♦ లేర్పడె నేఁడిఁక నేమి యబ్బునో?
పైవిడి పోయెఁ గీరుతులు ♦ బాధలు నొందఁగ నుంటి మంచు నే
త్రాంబుల బాష్ప పూర్ణలయి ♦ యంగదలం బడి నొచ్చుచుండఁగన్.

శూర్పణఖ రావణుతో మొఱయిడుట

తే॥ పలువిధంబుల లంకలోఁ ♦ బౌరు లడల, సభను నిల్చిన వారును♦జాఱఁ దలఁపఁ
గొండక్రిందఁ జేరిన కాకొ♦మ్మ గులు విధమున, నంగనాచి రావణు చర♦ణములవ్రాలె.

కు॥ కులగిరులు గదలె శేషుఁడు, తలలను వంచెను తమంబు ♦ దశదిశ లలమెఁ
దలఁకుచు రవియుం బఱచెను, తలరెఁ దిక్కరులు తలలు♦దాఁచి రమరులుఁ.

ఉ॥ అంగదముల్ చెలంగెడి భు ♦ జార్గళముల్ వడిబూరటిల్లఁబై
నంగడి జ్వాలలం గరియు ♦ చక్షుల చెంగట వక్రదంతముల్
వలిగి రహింపఁగా భ్రుకుటి ♦ ఫాలము దాఁకఁగఁజూచు రావణున్
ముంగలఁగాంచి సేవల న ♦ మున్నతిఁజేయఁగ జంకిరెల్లరున్

చ॥ పితృపతితోడ వేలుపులు ♦ భీకరవృత్తినిగాంచి నేఁడు దు
ర్గతి మనకో మఱేరికొ లో ♦ అంగద యంచుఁ దపించి భీవసం

తతులును దేహముల్ నిలుక ♦ దప్పివడంకుచునుండ భూజనుల్
మతిచెడి యేమియన్నఁ బరి♦మార్చునొకో యని తూలుచుండఁగన్. ౫౬౭

ఉ॥ మూసిన యూస్యకందరల♦ ముమ్మరమై పొగగ్రమ్మ రోమముల్
మీనములుక్ గగుర్పుగొన ♦ మిక్కిలి యూర్చుచు నోడునొక్కపెఁ
రోసముతోడ దంతముల ♦ రోచులు దిక్కులఁదూఱ మేఘు గ
ర్జాసమ వాక్కులంగినిసి ♦ రావణుఁడెవ్వరి చేష్టయిద్దినాన్. ౫౬౮

చ॥ అవనిని గాచువారు కుసు♦ మాస్త్రుని పోలినవారు భూమిపై
దివమున నాగలోకమున ♦ దేహముగల్గిన వారిలోన నీ
డెవరును లేనివారలు న♦ రేంద్రులు కానకు వచ్చి కత్తితో
దివ్వుచుచు నన్నెకాదు భవ♦ దీయ యశంబును గోసి రుద్ధతిన్. ౫౬౯

చ॥ మనుజులొనర్చిరం చసుర ♦ మానిని పల్కఁగ బిట్టునవ్వి యే
మని వచియించితే యని ద♦ శాస్యుఁడు కన్నుల నిప్పులుర్ల గా
మినిఁగనుఁగొంచు నల్వులగు ♦ మేదినివారలఁగూర్చి నీవు ప
ల్కుసదిటులా? యసంగతము ♦ గ్రొచ్చక సత్యమునే వచింపుమా! ౫౭౦

చ॥ అని దనుజేంద్రుఁడాడఁ జెలి ♦ యల్ వచియించును మారుఁబోలువా
రును దృఢబాహుసత్త్వమునఁ ♦ గ్రుంగఁగ మేరువు నూడ్వఁజాలువా
రని పలుకంగనేల? విలు ♦ నమ్మలచేఁ క్షణమాత్రలోన నీ
వనజ భవాండమెల్ల సుల ♦ భంబున బూదియొనర్ప నేర్పరుల్ ౫౭౧

చ॥ మునుల యెడఁ విధేయులు ప్ర ♦ పూర్ణనిశాకర వంటి కాంతి మం
డన ముఖ లుల్లసిల్లు నలి ♦ నంబులఁబోలిన నేత్రయుగ్మముం
దనరినవారు కోమల ప ♦ దంబులు చేతులు గల్గువారు స
న్మనుని జనులందు పారికి స ♦ ముల్ గలరే త్రిజగంబు లారయన్? ౫౭౨

ఉ॥ నారలు దాల్చినారు చర ♦ ణంబులఁ బెండరముల్లలారు వి
ల్వీరులు జన్నిదంబు దగి ♦ లించినవారలు సత్యవాక్యులుఁ
శూరులు నీకు లోఁబడరు ♦ చూడ నినుం దృణలీలనెంచు వా
ర్ధీరులు శాస్త్రమట్లు తుది ♦ తేలని యట్టియ తూణధారులున్. ౫౭౩

ఉ॥ వారలఁ జేరి మాని జన ♦ వర్యులు రాక్షసబాధముద్ది యు
న్నారము భీంద్రియ ప్రకట ♦ నంబగు జ్ఞానములేనివారమై
నారము కావరే యనుడు ♦ నాకవిరోధులఁద్రుంచి భూమి ను
ద్ధారణ సేయువారమని ♦ దారుణమైన ప్రతిజ్ఞ చేసిరిఁ. ౫౭౪

మ॥ ఒకచో నిద్దఱు మారులీ భువనమం ♦ దున్నారు నత్యింబు వా
రికి విల్విడ్డెను మించు వారలు గలా ♦ రే యన్నిలోకాల? వా
రికి నీడైతగు వారలుం గలుగరీ ♦ పృథ్వీతలంబందు వా
రొకరొక్కండ్రె త్రిమూర్తి నన్నిభు లహో ♦ యుద్ధక్రియా పారగుల్.

తే॥ ధరణి యెల్ల నేకచ్ఛత్ర ♦ నరణినేలు, ధర్మపరతంత్రు దశరథు ♦ తనయులైన
వారు నిర్లోపులగు వారు ♦ ప్రభునియాజ్ఞ, గాన నున్నారు రామ ల ♦ క్ష్మణులనంగ.

చ॥ చెలియలి నాసికఁ దునియఁ ♦ జేసిన వారు నరుల్ నజీవులై
వెలయుచు నున్న వార లట ♦ వి ట మజీయేటికి నేను గల్గితూ
తులువలు తెంపుమై వనులఁ ♦ దోఁచుచునుండఁగ సిగ్గువీడి యి
య్యిల మనినాఁడ నంచు దను ♦ జేరుదుఁడు మండె మనంబులోపలన్. ౨౭౭

చ॥ పెలుకుఱి లోకముల్ గెలిచి ♦ భీకరతేజుఁడనై నమస్తముఁ
బొలుపుగ నేలు నాకుఁ దుదిఁ ♦ బొందిక నబ్బె నపాఖ్య కీర్తికిం
జెలువగు స్తోత్రపాఠములు ♦ చిచ్చున మాడ్చితి లోకమంతటన్
గలిగినవీరులం దునిమి ♦ కాల్చిన నీ యపకీర్తి మాయునే? ౨౭౮

ఉ॥ శాశ్వతనింద నా కునుపఁ జాలిన మానను లుండిరంట! నా
కీశ్వరుఁడిచ్చు కైదు వొక ♦ టిచ్చినదంట! నరుల్ నజీవులై
నశ్వర మొంద కుండిరఁట! ♦ నాకును వింశతిబాహులుండె నీ
విశ్వమునందు నేను నసు ♦ బృందముతోడుత నుంటిఁ జెల్లరే!

మ॥ మనసా! మాయని క్రొత్తనింద మన వం ♦ శంబందుఁ బ్రాపించెనే
యని లజ్జంబడి కుందుచేల? యవదూ ♦ ఉత్యంతమున్ మోవఁజా
లిన కేలుం దల లిర్వదిం బదియు నో ♦ లిం దార్ఢ్యన త్త్వంబుతో
డనె యొప్పారెడిఁ గ్లేశమందకుము హృ ♦ ష్టస్థైర్యముల్ పొందుమా. ౨౮౦

చ॥ అని వికటంబుగా నగి న ♦ హాయబలంబులు లేని యిద్దఱి
ట్లనువుగఁ గానయంచె నడ ♦ యాడ ఖరాదులు శౌర్యమానవ
ద్దనుజులు వారిఁబట్టికొని ♦ దారుణభంగిని చీల్చిమింగ కి
ట్లనువు పడంగ వీడిరొకొ? ♦ యన్నఁదదగ్రజుఁ గాంచి ఖిన్నయై. ౨౮౧

తే॥ కనుల బాష్పప్రవాహము ♦ ల్గార్చునదియు, వక్షముం బాదుకొనునది ♦ వసుధఁబొరలు
నదియు నగు శూర్పణఖ నెత్తి ♦ యందుచేతు, లుగుచుకొని వారలేడ్వ వ ♦ ంచించెనిట్లు.

ఉ॥ నాయవమానముఁ దనుజ ♦ నాయకు లెల్లరుఁ గాంచి క్రుద్ధులై
యాయుధనీతులం ధనుమ ♦ నప్పుడ సాయుధులై ఖరాది సం

స్థేయులు వచ్చిచుట్టి నర ♦ సీజదళాక్షుని యొంటి వింటిచే
నాయమరావతిం గదిసి ♦ రక్కట! యొక్కముహూర్తవేళలోన్. ౪౮౩

ఉ॥ వ్యూహబలంబుచే నడరి ♦ యుర్వరగెల్చిన దైత్యసైన్యనం
దోహముతోడ నాఖరుఁడు ♦ దూషణుఁడున్ త్రిశిరుండు దోస్సమి
ద్దోహలు లొక్కమానవుని ♦ దోర్మలసంపదచే నశించి ర
వ్యూహవమంద యన్న విష ♦ యంబునకై యొడలుం జెమర్పఁగన్. ౪౮౪

చ॥ కలిగిన కోపచింతలు వి ♦ కావిక సేయుచు వహ్నివర్ధిలన్
బిలికినినేయిపోలెఁగడుఁ ♦ జీఁదఱి వృద్ధియొనర్ప వారలి
ట్లలుకను నీదు ముక్కుమొద ♦ లంటఁగఁ గోయఁగ నీవు వారికిన్
బలిపిన నేరమేమి? యది ♦ చయ్యనఁ దెల్పుమ యన్న నామెయిన్. ౪౮౫

శూర్పణఖ సీత చెలువమును ప్రశంసించుట.

మత్త॥ వేరిచేతను వ్రాసి చూపఁగ ♦ వీలుకాని వరాంగుతో
సారసంబును వీడి వచ్చుచు ♦ శంపనుండియె కాను బం
గారు నుండి శరీరముం బథ ♦ కంబుగా గ్రహియించి యా
కారు కానను చేరు కామిని ♦ కై జనించెను నావుడున్. ౪౮౬

మత్త॥ రామ యెవ్వరి కాంత యంచును ♦ రావణుం డను నంతలో
నామె యిట్లనుఁ బల్కుమాటల ♦ నార నారసి చూచు కో
మ్మామనోహరి గబ్బిగుబ్బలు ♦ హాట కోళలు పాదముల్
భూమి నోచిన భాగధేయము ♦ ముగ్ధనామము సీతయూ ౪౮౭

చ॥ భ్రమరుల గీతముల్ తెలి మ ♦ రందముఁ బోలిన తీయనైన వా
క్యములు సుగంధకేశములు ♦ గల్గి సురాదులు నంస్తుతించు చం
దమునల లక్ష్మియుం దన యు ♦ దాత్తతకుం దగు చేటి కాదనన్
భ్రమదమనోజ్ఞకత్వములు ♦ పల్కెద నంటయు మూఢ్యమే యగున్. ౪౮౮

సీ॥ వ్రాలిన కేశముల్ ♦ వర్షధారలఁబోలు, మృదు పదంబులు ప్రతి ♦ క్రియనుపోలు
వ్రేళ్ళులు మేలైన ♦ విద్రుమంబులఁబోలు, సొగసైన వాక్కులు ♦ సుధనుపోలు
వదనం బలోపమా ♦ పద్మంబుఁ బోలును, కడలికంటిను మించి ♦ కనులు వెలయు
కందర్పుఁ డామెను ♦ కాంచి తపించి ని, క్కచ్చిగా మాటాడఁ ♦ గడఁగియె చుమి

తే॥ దీర్ఘరోగవ్యథను పొంది ♦ దినదినమ్ముఁ, గార్శ్యముంబొంది ఫలతఁ ♦ గాంచకునికి
మాఁడి మసియయి తుది రూపు ♦ మాసెఁగాక, హరునికంటిమంటనశించె ♦ ననుటకల్ల.

చ॥ పగలు వసించు స్వర్గమును ♦ బాగుగాఁ జూడు ఫణామణిచ్ఛటల్
జిగిగల నాగలోకమును ♦ చేరికఁ గాంచుము కంధి మేఖలా
జగముఁ బరీక్ష సేయు మెటఁ ♦ జక్కఁనఁ గన్నను కాంచ లేవ య
మ్మగువ ధరిత్రిలోనిదె సు ♦ మా నిలింపసకన్యమే యగున్. ౪౯౦

చ॥ భుజములఁ గూర్చి పల్కుదునా? ♦ మోమును కన్నులఁ బల్కరింతునా?
నిజముగ సారె గుబ్బలన ♦ నీటగు చన్నులనే వచింతునా?
గుజగుజ నాడు కొట్టుకొని ♦ కొంకుచు నూరక యుంటగాక ప
ల్కఁ జనదు రేపె కాంచెదవు ♦ గాని మఱొక్కటి విన్మ పలెఁదన్. ౪౯౧

సీ॥ బాములు శరాసన ♦ మ్మును పోలు నన్నను, కనులు కుంతంబుల ♦ నెనయు ననిన
దంతముల్ ముత్యాల ♦ బంతిఁ జెనయు నన్న, విద్రుమంబుల నేలుఁ ♦ బెదవులనినఁ
దొడ లంటి కంబాల ♦ దొరయున వన్నను, కమఠంబువంటి మిఁ ♦ గాళులనిన
ముక్కు-చందము నువ్వుఁ ♦ బువు సరి యూహనఁ, గంఠంబు సాగసైన ♦ కంబువన్న

తే॥ పలుకు సరిపోలుఁగాని త ♦ ద్వస్తు తత్త్వ, మెన్న సరిపోవునే? వరి ♦ తృణముఁ బోలు
ననుట పొసఁగునె? యుపమ♦లయ్యనుపమాంగి, కెటదొరకును డై త్యకు♦లేశఁ చెపుమ

తే॥ ఇంద్రుఁ డింద్రాణిఁ బడసె మ♦హేశుఁ డుమను,పడసెహరియు రమానతిఁ♦బడసె సీత
నీవుఁబడసితి వారికి - నేడ సుఖము,నీకసుఖము నిజంబుగ♦ నిర్జరారి! ౪౯౩

తే॥ ఒకఁడుసామేననుంచెవే♦ఱొకఁడురమున, నుంచె మఱొకఁడాస్యంబున♦నుంచుకొనియె
నీవు సౌందర్య♦సదనయా♦నెలఁతఁగొన్న, నెచట నుంచి సుఖింతుమో♦యెఱుఁగరాదు.

చ॥ తరుణిని నీవు గాంచిన ప ♦ దంపడి నేలను నిల్వఁబోవు నీ
యురవగు నెల్లసంపదల ♦ నుగ్గులిఁకై విడువంగలాఁడ వె
ల్లరకగు మేలు నీకమర ♦ లాభము నేఁగలిగింతుఁగాని నీ
గరితలకున్ సుదుఃఖ తతి ♦ గల్గఁగఁజేయుదుఁగాదె చూడఁగన్. ౪౯౫

ఉ॥ వేలుపు లోకమందు పృథి ♦ వీ తలమందును కల్గుస్త్రీల గ
ర్వాల జనించినట్టి జవ ♦ రాలదిగాదు సురాసురుల్ మహా
భీలముగాఁగఁ జిల్కుతఱి - ద్వీపవతీపతి పంకజాసనక్
బోలఁగఁ జక్రికిచ్చెనని ♦ భూమియు దీని నొనంగె స్పర్ధమై. ౪౯౬

ఉ॥ అంబుధి మేఖలా జనము ♦ లానన దుమ్మెదలాడు క్రొమ్మడిం
డంబుగఁ గల్గు రాఘవు ప ♦ డంతుక యీ హరిణంబుతోడ నీ
వింబుగ నాడు మేను కసి ♦ యేదగ నాడఁగ నీదు ఖడ్గ స
త్త్వంబు జగంబెఱుంగ నిన ♦ నంశ్యభి నాకు నొసంగుమా రహిన్. ౪౯౭

చ॥ తపసులు నేనియుఁ విధిని ♦ దాఁటఁగ లేరు లభించు వేళ ల
భ్యపడు సమస్తముఁ దొరకు ♦ నవ్వి లభింపని వేళలందు ల
భ్యపడవు చేతు లిర్వదియు ♦ నాస్యములుఁ బది వీనకూ నురం
బు పడసినట్టి భాగ్యమును ♦ బొందుట నీ వింకమీఁదనే సుమీ. ౪౯౮

ఉ॥ సీతను గొంచు నీకడను ♦ చేర్పఁ దలంచితొ పట్టఁబోవ దు
ర్జాతుఁడు లక్ష్మణుం డకట! సంభ్రమ మందుచు నడ్డువచ్చి వే
వే తొలి ముక్కుఁగోసె మను ♦ వే చెడిపోయెను నీకుఁ దెల్పి త
ర్వాతనె ప్రాణము ల్వదల ♦ భావన చేసితి నన్న! నావుడుఁ. ౪౯౯

రావణుఁడు సీతచందమువిని విరాళిచేఁ బరితపించుట.

సీ॥ కోపంబు వీర్యంబు ♦ గురుతరమానంబు, బలిసిన నెంజిలి - బలమువలనఁ
బాపంబు పండు తా ♦ వలమున సంపదల్, తొలఁగిన కరణిని ♦ తొలఁగిపోయె
దీపంబు మతియొక ♦ దీపంబుతోఁ జేరు, నపుడుండు రీతిగా ♦ నాదలోని
తాపంబు కామంబు ♦ తనరనొక్కటియయి, ప్రాణంబునందయె ♦ ప్పారఁ గలిసె

తే॥ ధరణిజాతను మఱవని దైత్యరాజు, ఖరుని మఱచెఁ జెల్లెలి ముక్కు ♦ తఱిఁగినట్టి
నృపుల బలమును మఱచెను♦నిందమఱచెఁ, బ్రబలశత్రునిచేఁ పూర్వశాపమునుమఱచె

చ॥ జనకజ నామముఁ మనముఁ ♦ జక్కనొక్కటియై లయించు నా
వెనుక నొకం డొకల్లు విడి ♦ వేఱొక దానిఁ దలంప వేఱుగా
మనమొకఁడుండునే? మఱచు ♦ మార్గమిఁకెయ్యది? పండితాళికిఁ
మనము నడంచు జ్ఞానమది ♦ మాఁడఁగఁ గాము జయింప శక్యమే? ౪౦౧

క॥ లంకాధిపతి మయూర వి, శంకట గమనఁ మహీజ ♦ సాధింపక ము
న్నంకిలి పడు నెడఁదఁ గడుఁ, సంకట పడి యెండ వెన్న ♦ చందంబందెఁ. ౪౦౨

చ॥ తనవిధి బల్మిచే జరుగఁ ♦ దగ్గ పరిస్థితిచేత లంకకుం
బనుపడు చేటుచే మతి యఁ ♦ వారణ సంభ్రమ మొందుచుంటచేఁ
జెనకిన దొడ్డ కామరుజ ♦ చెల్లఁబఱింపని మూర్ఖుఁ డజ్ఞతం
బొనరుచు చెట్ట కై నడిసె ♦ పూవులు పండులు గాఁగ వర్ధిలెన్. ౪౦౩

ఉ॥ బంగరుబొమ్మ సీతఁ దన ♦ భావమునం జొరనిచ్చు త్రోవచే
బంగిని ద్రావు వానిక్రియ ♦ భ్రాంతిని మై వివశత్వ మొందుటఁ
రంగుగఁ గాంచి మారుఁడు శ ♦ రంబుల నొంప సమర్థుఁడయ్యె వా
నిం గొను కామభావనను ♦ నిల్చె బలంబు కుదించు శక్తియుఁ. ౪౦౪

చ॥ కొలువును వీడి రావణుఁడు ♦ కూరిమి దీవనలిచ్చినారు పె
ద్దలు చెలువల్ సుమంబులను ♦ దండడిఁ బల్లెర కొంఖ దుందుభుల్

చెలఁగె సభాస్థలమ్ చనిరి ♦ చెడ్డ మనంబు తపించి తొందరం
జలుపఁగ హేమరత్నమయ ♦ సౌధముఁ జేరె సురారి చింతమై. ౬౦౫

మ॥ సుమతల్పంబులఁ జేరకే నతులపైఁ ♦ జూడ్కిం బ్రసారింపకే
ప్రమదారత్నము లుల్లసిల్లి పలుకం - బల్కింపకే యొంటిమైఁ
దమి నొండొక్కట నిల్చి సీతసయిఁ జి ♦ త్తంబుంచి తా విన్నత
ద్రమణీ యాంగములఁ స్మరించె మది నం ♦ తాపంబు పెంపొందఁగఁ. ౬౦౬

మ॥ తొలఁగింపంగ నశోక్యమూ తమి మదిం ♦ ద్రొక్కాఁడీ యుష్ణాతగాఁ
గలఁగింపఁగఁ బరీమళ ప్రసవ నం ♦ ఘాత ప్రకీర్ణస్ఫుర
త్తలిమం బంధలి ఫూలువాడి యొడలుం ♦ ద ప్తంబుగాఁ జిత్తముఁ
మలఁగం బ్రాణము తల్లడిల్ల మఱిఁగెఁ ♦ మారప్రహారంబులఁ. ౬౦౭

ఉ॥ చల్లని గంధముం గినల ♦ సౌరభ పుష్పములఁ వెలందుకల్
మెల్లనఁ గొంచుఁదేర నవి ♦ మించిన నిప్పగు మందుచే నొడల్
తల్లడ మందు రీతిఁ గడుఁ ♦ దాపముఁ గూర్పఁగఁ గొల్మిగుంట రా
జిల్లెడు నగ్ని నా మిడుఁగు ♦ చిందఁగ నూర్చుచు నుమ్మలించుచున్. ౬౦౮

చ॥ మునుపు మనంబు నెమ్మదిని ♦ పొందిన రావణుఁడిప్పు పాపముఁ
దనికెడు నిందయుం బగయుఁ ♦ దా మడి నించక యబ్ధికుంత మా
ర్గణ హరిణోత్పలంబుల భూ ♦ రంగు జయించిన కన్నులొప్పు నా
జనకజఁ గాంచఁ గోరి తమిఁ ♦ జాలఁ దపించె మనోభవవేదనఁ. ౬౦౯

తే॥ దిగ్గజంబుల నొంచిన ♦ ధీరుఁడపుడు, తరువులం దొలిచెడు బెండు ♦ పురువులీలఁ
గంతు తూఁపులు తనదు వ ♦ క్షంబుఁ దొలువఁ, గుంది సోలి కుమారిలి♦క్రుంగి కూలె.

తే॥ ప్రసవముల తోడి లేగొమ్మ ♦ వంటిదొకటె, వచ్చిమదిఁ జేరెనని భ్రమ♦పడెడియసుర
వరుఁడు మరు నమ్మువలె నెద♦వ్రయ్యసోకు,మలయ పవనునిపైఁ జాల♦మండిపడును.

తే॥ పొక్కిపొరలి కర్తవ్యతా ♦ మూఢుఁడైన, రావణుఁడు లేచి వడిఁ బలు♦రకములైన
వీణలను కేరు పలుకుల ♦ వెలఁదులెదుర, దీపికలు గొని రా నాక♦తోఁపుఁజేరె. ౬౧౨

సీ॥ మాపిచెట్లకు హీర ♦ మణులు పసనలకు, మాణిక్యములు పోక ♦ మ్రాఁకులకును
నీలముల్ కురువింద ♦ మోలి సాలములకు, గోఁగుల కరవింద ♦ రాగమణులు
నరఁటి కంబములకు ♦ మరకత రత్నంబు, లేపి భూజములకు ♦ హేమరాశి
పాటల తరులకుఁ ♦ బగడముల్ పున్నాగ, ములకును శశికాంత ♦ ములును నారి

తే॥ కేళములకు వెండిని పోల్పుఁ♦దేలుఫలము,గల వెఱిమిన్నంటఁ బెరిఁగి వ్రూ♦వులకుఁబక్క-
రిక-లకు వేర్మి గనరాక ♦ నిక్కియున్న , వనమునం దొక శయ్యఁ♦ వంతఁజేరె. ౬౧౩

రావణుని విరహతాపము.

మ॥ ఫల పుష్పంబులనుండి వచ్చు మధువుల్ ♦ వాటంబుగాఁ ద్రావు చె
ల్వలు పైకంబులు బంభరంబులును చి ♦ ల్కల్ పిచ్చుకల్ శారికల్
పలుకుల్ రజ్జులు మాని దానవ జగ ♦ త్ప్రఖ్యాత వీరప్రభుం
డలుకం బూనునో యంచు మూఁగల క్రియల్ ♦ వ్యాహారముల్ నేయఁగన్.

చ॥ శిశిరముచేత గాలియును ♦ జిల్లను మంచును గూడి మెల్లఁ బం
చశరుని తూపులుచ్చి యెడ ♦ సందులఁదూఱఁగఁ గాలునేతులుం
బ్రళమన మింతలేక నళు ♦ పం దొడఁగఁగ 'ఋతువెద్దిరా' యనన్
శిశిరము వోయె భీతిమెయిఁ ♦ జెచ్చెర వేసవి వచ్చెఁ జిచ్చునాఁ. ౬౧౫

ఉ॥ లావగు పెద్ద మ్రాఁకులు శి ♦ లాతలముల్ గిరులుల్ హిమస్థలుల్
ప్రోవుగ మండిపోయెనన ♦ బోడిమి వేసఁగి వేఁడి యిట్టిదం
చేవిధిఁ బల్క శక్యమగు? ♦ నిట్టలపు న్వలపన్వియంబునే
త్రావిన మందులుం గలవె? ♦ తాఁకె నెడంద సుఖంబు దుఃఖముల్. ౬౧౬

చ॥ అతని మదిం జనించిన స్మ ♦ రాగ్ని దిగంతము దాఁకఁ గాల్పఁగా
వెతల భజించి యొండయును ♦ వేదన గూర్చెను దీనిఁ దోలి ముల్
ఋతువునె దెండియన్న నది ♦ యే డ్తెఱ రా నొడలుం దపింప నీ
ఋతువును కాల్చుచున్నదిది ♦ యెప్పటిదే యని చీఁదఱుంగొనన్. ౬౧౭

తే॥ దైత్యచంద్ర! మీయాజ్ఞను ♦ తప్పినడవ, ఋతువులెల్లను భయపడి ♦ కొతుకుననుడు
ఋతువులెవ్వియుఁ బనికిరా ♦ విచటనాకుఁ, దటిమి వేయుఁడీభటులారా! త్వరగననియె.

చ॥ వలదను నంతలోనె ఋతు ♦ వర్గము ధర్మములెల్లఁ దప్పి యో
గులవలె సర్వసంగములు ♦ గొబ్బున వీడెను దేశమంతయున్
బలుపగు రోగముల్ జనన ♦ భంధము వీడి తపస్వు లొందునాఁ
కలియును దప్పిలేని దివి ♦ కైవడి దోఁచె మనంబులోపలన్. ౬౧౯

చ॥ ధరణిని వేడియుం జలియుఁ ♦ దగ్గ దశాస్యు శరీరమెల్ల దు
ర్భరముగ నేయిలేక ప్రఖ ♦ రంబుగ మండెడు వహ్నిభంగి నొ
త్తరముగ మండెఁ గాలమది ♦ తార్చునదొక్కటియా? స్మరాగ్ని ము
మ్మరమగు మంట జ్ఞానమున ♦ మాయను గాకొక దాననొనా కో?

ఉ॥ ప్రబ్బిన మబ్బు నాఁ దనరు ♦ రావణుఁ డప్డు బినంబులన్ రసం
బబ్బిన పూలమాలల హి ♦ మాంబువు చల్లిన లేజివుళ్ళతో
బొబ్బిలు చందనంబు నిడి ♦ చూచియు నోర్వక మేలు గోరువా
రుబ్బున గొబ్బునం బఱచి ♦ యోషధి నాథుని పట్టి తెండనన్. ౬౨౦

చ॥ అలుకదెలి శీలమై తగు ద ♦ శాస్య పురంబు పయిఁ భయంబునం
బూలయక యవ్వలం దొలఁగి ♦ పోవు నిశాకరుఁ గాంచి రక్కసుల్
పిలుచుచు నున్నవాఁ డసుర ♦ వీర వరేణ్యుఁడు రావణుండు నీ
వలుకక రమ్మలెమ్మన హృ ♦ దబ్జము ఝల్లన లేచె మెల్లనఁ. ౬౨౨

శా॥ శంకం బొందుచు వెన్నెలల్ పరవు నా ♦ సంద్రంబుపై నిల్చి తా
సంకోచించుచు గుండ్రనఁ వదలి ముఁ ♦ శాత్రవ్యుచే నొచ్చువాఁ
డంకాపొంకముతోడఁ దగ్గ యదనఁ ♦ దంకించు చందాన నే
ణాంకుం డప్పుడు దోఁచె రావణునకుఁ ♦ యూమ్యేశు తోయంబునఁ. ౬౨౩

ఉ॥ అంబరవీథి వచ్చి కిర ♦ ణావళి పర్వఁగఁ జంద్రుఁడొప్పె మో
హాంబుధి మున్ను నాతఁడు శ ♦ శాంకుని దూషణసేయుచుండ ఖీ
రాంబుధిఁ బవ్వళించిన ము ♦ రారి తఱిం బరికించి దైత్యరా
డ్డంబర జీవము ల్గొనఁ గ ♦ డంగి విధించు సుదర్శనం బనఁ. ౬౨౪

ఉ॥ తన పుట్టింటనె చెంతనుండు సుధ మో ♦ దం బొరఁగాఁ బ్రావి చ
ల్లన వ్యాపించిన చంద్రువెన్నెలలు, క ♦ ల్కిం బాటి రక్తాక్షుఁ డై
జనిత భ్రూకుటి ఫాలభాగుఁడగు దో ♦ షాచార భూజానికిఁ
దనరెఁ వహ్నిఁ గరంగు వెండిఁబయిఁ జిం ♦ దం బోయు చందంబునఁ.

శా॥ భూరిప్రాభవమై రమాలలితమై ♦ పుణ్యంబు నిండారు కే
దార శ్రీమిథిలేశు నల్లుఁడగు నీ ♦ తానాథు సౌందర్య పా
థోరాశిఁ వినినంతనే కడచె నం ♦ తోషంబు మాఁడించె ర
త్నోరాట్చంద్రము నద్ది మానితు రిపు ♦ శ్లోకంబు చందంబునఁ. ౬౨౬

ఉ॥ శూరులు ధర్మరాజు మది ♦ స్రుక్కఁ దవింపఁగఁజేయు రావణుం
డారభటించి నా తెలఁపు ♦ నారసి చల్లని చంద్రుఁడెమ్మనఁ
గ్రూరవిషంబు గ్రక్కు పెను ♦ కోఱలఁ గల్గిన క్రౌంచువంటి యీ
నూరుని దోడితెచ్చిన ప ♦ సుల్ బలుశుంఠలు వారలేరనఁ. ౬౨౭

ఉ॥ సేవకు లంగముల్ ప్రిదిలి ♦ శీర్ణతనొంద వడంకుచుం బ్రభూ!
దేవరయాజ్ఞ లేని యెయుకుఁ ♦ దెచ్చుట పల్కఁగఁ బోలునేమి? రా
జీవ హితుండు తేరిపయిఁ ♦ జెందక రాఁడిటు క్రూరచేష్టలఁ
మైవడి నేఁచు నాతఁడు వి ♦ మానయుతుండగు చంద్రుఁడే యనన్. ౬౨౮

చ॥ పరిణతి సీరసంబయిన - భామలపొందున కిచ్చగించి నం
బరపతి కోడికాండ్రు వల ♦ వంతల నొందు మనోగదంబు నె

ప్పరుసునఁ గాననట్టి సుర ♦ వైరి కులేశుఁడు కాల్చుచుండు వై
ఖరిని గ్రహించి శీతకరుఁ ♦ గాంచి దయామతి తోఁప నిట్లనున్. ౬౨౯

శా॥ నక్షత్రేశ! కృశించితేమి? కడు వి ♦ న్నంబోయి యున్నాఁడ వీ
వఱీణవ్యథ నొందెదే? మఱిఁగెదే? ♦ యంగంబు కందయ్యె మీ
నాక్షీ సీతను నన్నుపోలె విని యి ♦ ట్లాదర మదిం బొందితే?
యాఁజేపింపక నన్నుగావ నెవర ♦ య్యా! యున్నవా రీయిలన్?. ౬౩౦

మ॥ విరహం బేఁచఁగ బుద్ధిచే నణఁచు స ♦ ద్విద్వాంసులుంగల్గరే?
దారయ న్నావగు జీవపాళికిని మృ ♦ త్యుప్రాయమై యున్న యా
తరుణీకై రవయు క్త పద్మసునకుం ♦ దథ్యంబుగా నోడి యి
ట్లారుసుం బొంది కృశింప గెల్పు గొనెదే ♦ యీమీఁదఁ? జై వాతృకా! ౬౩౧

తే॥ అనుచు నలఁతనుపొంది రే♦యినిశేశాంకుఁ, దొలఁచి పగలును ప్రొద్దును♦కలుగుఁగాక
యనినయంతనె రేయియు♦హరియుఁదొలఁగె, పగలునూర్యుండుఁదోఁచిర♦ప్పట్టునందు

మ॥ క్రతుకుండంబునఁ బోయు నేయివలె బం ♦ గారంపుఁదీవల్వలెఁ
తత ఖద్యోత మయూఖము ల్పరవఁ బ ♦ ద్మంబుల్ ప్రకాశించెఁ ద
త్క్రతుకుండాగ్నిని పోలి కల్వలు మహా ♦ ద్రవ్యంబులంబొందిం యు
ద్ధతిఁ గొన్నాళ్ళకె రిక్తుఁడై వెడఁగు చం ♦ దంబండె నప్పట్టునన్. ౬౩౩

చ॥ ప్రతత మయూఖ భూషణుఁడు ♦ పద్మహితుండొక ప్రక్క లేవఁగా
మతి బిడియంబు నూని జిగి ♦ మాసి వడంకుచుఁ గ్రుంకె యామినీ
పతి యొకవంక యామినియుఁ ♦ బజ్జనె యేఁగెను సార్వ భౌము నా
నతిఁ జరియించు చిన్న నర ♦ నాథుని చందము నొందియయ్యెడన్. ౬౩౪

తే॥ రాక్షస స్త్రీలు రేయి భ ♦ ర్తలను చేరి, పొలయలుక వీడి పుష్ప శ♦య్యలఁ బరుండి
కలల యందును కౌఁగిలి ♦ కడపకుండి, త్వరితగతి రేయి పోవుట ♦ యెఱుఁగరి రి.

తే॥ తెల్ల వాతిన నడురేయి ♦ వల్ల భులును, తొలఁగిచనఁ దృప్తినొందని ♦ చెలువలపుడు
విరియు కలువలు తేనెను ♦ వెలుచు రీతి, బాష్పములు గార్చిరా రేయి♦పగలెయగుట.

క॥ కొందఱు శయ్యలపైఁ దరు, బృందముఁ జుట్టిన ప్రవాళ ♦ వీరుధములన
గ్రొందలిరు చేతులఁ మగ, లం దగిలిచికొంచు నిద్ర ♦ లం బడి రచలన్. ౬౩౬

తే॥ కల్లు కడవల మూఁగిన♦గండుఁడేంట్లు,నడికి రేయి వింతగఁ బొద్దు♦ పొడుచు వెఱుఁగ
కుండ నిద్రించె మత్త వే ♦ దండ చయము, క్రాగుఁబోతుల కరణి ని ♦ద్రాభుల్లయ్యె.

తే॥ కలఁగుచుండు ప్రోషిత భ ర్తృ ♦ కల మొగంబు, వోలె దీపంబు లన్నియు♦నోలిమండు
చుండి తైలంబు కొఱఁతలే ♦ కుండియు జిగి, తగ్గి వెలవెల వాఱుచుఁ ♦ గగ్గుచుండె.

తే॥ వేకువను వికసిరంచెడు ♦ విరిదళములు, ప్రొద్దు పుట్టియు విప్పును - పొందకుండె
సెజ్జలందు నిద్రించెడు - చెలుల నేత్ర, పద్మములు వికాసములేక - పరఁగు పగిది.౬౪౦

తే॥ పవటియందును నిద్రింపఁ - దివురువారు, కనులఁ దెఱవరు గావునఁ - గఱుకుఁగనులు
బిచ్చమిడని లోభుల యింటి_వీదితలుపు, లెపుడుమూయఁ బడెడు లీరు-నెనసియుండె

తే॥ ఒక్క_రేయి రెండుల్ల వియోగ-మొర్వరాక, వంత గుందు జక్కవలు రా-వణుని కరుణ
నంతరమున సుఖించు భాగ్యంబు నొంది, చెఱను విడివడు నరులట్లు - చెలఁగుచుండె

తే॥ నడుమనేర్పడు నాజ్ఞ చే - నాఁడు విభుఁడు, తొలఁగ వికసింప కుండెడు-తొగలఁజేరి
యళులు గౌరవకార్యముల్ -నలుపకుండు, ధనులఁ జేరు గాయకు లట్లు_దైన్యమొందె

తే॥ అర్క_కిరణముల్ రత్న గ♦వాక్షములను,తూఁటి మేల్కొల్ప నిద్రచేఁ ♦దూఁగి లేచు
చెలులు జ్ఞానంబుచే నిజ ♦ స్థితి నెఱుఁగక, కఱచు నజ్ఞులవలె మూర్ఖ♦గరిమ నుండ్రి

తే॥ అసురనేతృ నాజ్ఞాబల ♦ మరయ లేక, దినఫలంబులఁ దెలుపు జ్యో ♦ తిష్క_నమితి
జాములం దెల్పుకోల్లు న♦ జ్ఞానదశను,మలఁగి తమకార్యములఁ దాఁ♦మాఱుగుడిచె.

తే॥ ఇట్లులోక విపర్యయ ♦ మెనయుచుండ, దైత్యవిభుఁడు రవింగని ♦ తనమనంబు
నిప్పుచేఁ గాల్చుచున్న యీ♦నిష్క_రుణుఁడు, చంద్రుఁడే యగుననిపల్క_♦నరసవారు.

తే॥ చంద్రుఁడీతండు గాఁడు ప ♦ చ్చని గుఱ్ఱాల, తేరుగల వేఁడివెలుఁగగుఁ♦దివిరియితఁడు
కాల్చునేగాని చల్లని ♦ కైరవాప్తు, కరణిఁ జల్లదనంబును ♦ కాంచఁడనిరి. ౬౪౭

తే॥ కొమ్మలంగల్లు కాటుక♦కొండఁబోలు,దైత్యవిభుఁడు క్రూరుని సూరుఁ♦దఱిమివైచి
సాగరధ్వనిఁ దొలఁగించి ♦ సంజవేళ, వెలయులేఁజందురుని వేగ ♦ పిలువఁ డనియె.

తే॥ అశనివంటి పల్కు_విని భో ♦ డశకశాఖ్ర, పూర్ణుఁడగు చంద్రుఁడప్పుడే ♦ శీర్ణుఁడగుచు
విదియ జాబిల్లియై మింట ♦ వెలసె; దుష్ట, శాసనంబన నిట్టిదే ♦ జగతియందు. ౬౪౯

తే॥ అసురపతి కాంచియిదిబడ♦బాగ్ని యేమొ?,ధరణిమోచు శేషుని విష♦దంష్ట్రియేమొ?
కాక నాపై న దొడ్డయ ♦ ల్క_ను వహించి, సంజయే కత్తిగొని యిట్టు♦ జరుగఁబోలు.

తే॥ పాలకడలి మధ్యమున నీ ♦ పద్మవైరి, మొలచినట్టి వేళనె హాలా ♦ హాలము కంఠ
మందుధరియించుహరుఁడువీఁ♦డంతకంఁటె,గ్రూరవిషమనియేయుంచు♦కొనియెఁదలను

తే॥ అతికరాళ విషంబున్న ♦ యహులయందు, పెద్దదని పిన్నదని రూప ♦ భేదమేల?
పెద్దచంద్రుఁడేపిన్నయై♦పిడుగువోలె,మిడుకు మ్రింగునప్పటికంటెఁ♦జెడఁగలేదు.౬౫౨

తే॥ చాలుమానిసి నన్నిట్లు ♦ చంపువాఁడు, లోకములఁ గాల్పఁడంచుఁబ♦ల్క_టలుతగునె?
దుష్టమణియేమేలు వీనిని ♦ త్రోవుఁడింక, గుబులుకొను నిరులిప్డు క ♦ న్గొంద మనియె.

తే॥ అపుడు సర్వంకషంబయి ♦ యంధతమము, సురుఁడులను గొనివస్తువుల్ ♦ చూడ నగుచు

హాస్యముల నసంఖ్యాక దీపాభులొప్ప, గాఢముగఁగ్రమ్మె దెసలెల్లఁ ♦ గానఁబడక.

ఉ॥ అక్షయవస్తు తత్త్వమది ♦ యూహ్యులచేఁ దగనాలకించి య
క్షక్షయమొంది జ్ఞానమను ♦ చక్షువువిప్పని గ్రుడ్డివాని దు
ర్లక్షణ నిష్కృపా హృదయ ♦ రంగముకంటె మహాంధకారమే
పక్షమునందు తక్కువని ♦ పల్కఁగఁగ్రమ్మె ధరాతలంబునన్. ౬౫౫

ఉ॥ చీఁకటియన్ జముండడటు ♦ చెంది జగంబులు నిండి యందుపై
నాకస మంటఁగాఁబెరిఁగి ♦ యంతట సత్కృపవీడి క్రమింగ నీ
లోకములెల్ల వ్యర్థముగ ♦ లొగ్గడియై నశియించునంచు లో
గె కొనకిట్లుతోడుగొనఁ - గంఠ విషంబు హరుండు క్రక్కెనో? ౬౫౬

చ॥ హరుఁడు గ్రసించినట్టి హల - హాలము నందిది భ్రాంగియుండునే?
ధరణిని స్వర్గముఁ రసనఁ - జాఁకుచు లేహనముం బొనర్చు భీ
కర విలయాగ్ని మెండుకొని - కర్కశ రీతి నెదుర్చు చండ దు
ర్దరళము క్రమింగి నల్లనయి - క్రాలినదీ తిమిరంబు చెల్లరే!. ౬౫౭

చ॥ శరములు నగ్నియుంజొరఁగఁ - జాలని సాంద్రతమంబు లోన నొం
టరినయి కుందు నా కుఱఁగ - టఁ బయిమేఘముఁగొప్ప సాటికం
బొరయని విద్రుమంపు లత - పొందిక లే యెడనీరుకాయలం
దిరముగఁ దాల్చి చంద్రుఁగొని - దీపము నా వెలుఁగొండెఁ జూచితే. ౬౫౮

చ॥ చతురతఁ బూని చూపుఁ జొరఁ - జాలని చీఁకటిలోనఁ గుండలాల్
వితముగఁదాల్చి నల్లనగు - వేణికతో నొక చంద్రబింబ మీ
తతిఁ గనవచ్చుచున్నదిది - తన్మయరీతిని గల్గుభ్రాంతియో?
సుతనుఁడు క్రొత్తచందురుఁడొ? - సుందరమీ నవ దృశ్యమేదియో? ౬౫౯

చ॥ ఉరమును పూర్తిగా నలమి - యుబ్బు పయోధరముల్ పిఱుందులున్
మురువగు బంధురంబు నడు - ముం గనరావు నిజంబు తక్కునుం
దర తరుణాంగముల్ గని ము - దంబు గడించితి నిద్దిమెల్లఁగా
గరగరికైన కాంతయయి - గట్టిగ నామది నున్నదే చుమీ. ౬౬౦

చ॥ మునుపె నమస్త లోకముల ♦ ముగ్ధలఁ గాంచితి నిట్టి రూపముం
గనివిని యుండలేదు ఘటి ♦ గల్గునె యిట్టిది వేఱొకండు? క
ల్లిన దని చూపువారెవరు ♦ లేరిట నాచెలియల్ వచించు మా
రుని తురగం బపుష్పమగు ♦ రోపము నిక్కువ మామె యాడెయే. ౬౬౧

ఉ॥ ఏఁ గొను కామవేదన న ♦ హింపదు దీనిని రోసి తెచ్చెన
న్నిఁగని చెల్లె శూర్పణఖ ♦ యిందొక భేదము సేయఁ బూనునే?

వేగుచు నున్న నాకడకు ♦ వే చనుదెంచిన సుందరాంగి ముఖ
దాఁ గనినట్టిదేమొ? నిశ ♦ దంబుగఁ దెల్పుఁ గాఁ దలంచుచున్. ౬౬ ౨

తే॥ పిలుచుకొని రండనుచుఁ ద్వర ♦ విభుఁడు పలుక, నసుర లేగిపిల్చిన యంత♦నతనికులము
దుంపతోఁ ద్రెంపఁ బుట్టిన ♦ ధూర్తురాలు, మరునికాఁకతో నచటికిఁ ♦ దెరలి వచ్చె.

ఉ॥ కల్లలు నిండు మానసము ♦ కంటె భయంకర రీతిఁ గ్రాలు నా
చెల్లెలిఁ గాంచి దైత్యకుల ♦ శేఖరుఁ డీఁటులఁ బోలి కాటుకన్
నల్లలితంబుగా నిడిన ♦ చఱులతోడ మయూరి పోల్కి స్త్రీ
తల్లజ కానవచ్చునది ♦ ధారణి జాతయె? యన్న దైత్యయున్. ౬౬౮

శా॥ చెందమ్మిన్ హసియించు నేత్రములతోఁ ♦ జెల్వంపుఁ గెమ్మోమితో
నందంబై తగు దీర్ఘబాహువులతో ♦ ప్రశాస్తి న కంఠంబుతోఁ
బొందంగోరు విశాలమౌ నురముతోఁ ♦ బొలైన నీలాద్రి యట్
చందం బొందిన ధన్వి యాతఁడె ఘన ♦ శ్యాముండు రాముండనన్. ౬౬౫

మ॥ తరుణీ రూపము నాకుఁ గానఁబడఁగాఁ ♦ దన్వంగి! నీ కేదియో
పురుషాకారము గానవచ్చె ననుచుం ♦ బొంకాడుచున్నావె? య
చ్చెరువయ్యెన్ మనయొద్దనే మనుజు లీ ♦ జిత్తుల్ ప్రసారింతురే?
యురగశ్రేష్ఠుని యొద్దనే యెలుక మా ♦ యోపాయముల్ సాగునే? ౬౬౬

చ॥ అనవుడు నుల్కి యామెయను ♦ నన్న! మహీజ పయిం హృదబ్జముం
జొనిపితి వింత మోహమతిఁ ♦ జొక్కితి కావున నెద్ది గాంచినన్
వనితగ నీకుఁ గానఁబడు ♦ వైఖరినై జము నీమనంబునం
బనుపడు కాంతయే యిపుడు ♦ భ్రాంతిని యెల్లెడఁ దోఁచు నావుడున్.

చ॥ చెలియల! ముమ్మరంపు వల ♦ చే నని పల్కితి వొప్పుకొంటి నీ
వల రఘువల్లభున్ గనెడు ♦ నగ్గలపుం బనియేమి? యన్న నా
పొలఁతియు వాఁడు నాకు నుడి ♦ వోవని దుఃఖము గల్గఁ జేయుటన్
మలఁగుదు నాఁటనుండి యవ ♦ మానము సోర్వమిచేఁ గదా యనెన్.

చ॥ నిజమెకదా! యటంచు రజ ♦ నీచర నాథుఁడు చూచి నామనో
రుజ కీఁక నేదిమందు? నను ♦ క్రూరుఁడు మారుఁడు వేఁచుచున్నవాఁ
డజితుఁడె యన్న శూర్పణఖ ♦ యన్న! కుమారిలనేల? పోయి భూ
మిజఁ గొని తెచ్చుకొమ్మిటు భ్ర ♦ మింపఁగ నేటికి నంచుఁ బల్కుచున్.

తే॥ వెడల రావణుఁ డొడలెల్ల ♦ నుడికి తెలివి, నందకుండ మూర్ఛను పొంద ♦ నచటివారు
పడఁకి రింకను మనుగడ ♦ వటులుకతన, మరణమందఁడు నిర్జర ♦ మర్దనుండు. ౬౬౯

రావణుఁడు శశికాంత శిలామంటపంబు చేరుట.

తే॥ చచ్చివాతఁడు బ్రదికిన ♦ చందమొంది, తెలివినంది యంచున్న డై ♦ తేయులఁ గని
పితుకు పాలట్లు నీరు ద్ర ♦ వించునట్టి, చంద్రకాంతమండప మొందు ♦ నలుపుఁ డనియె.

తే॥ మయుఁడుసనఁ దెంచియూపితా ♦మహుఁడుసిగ్గు, పడఁగ నూహించి శిల్పంబు♦పరిఢవిల్ల
వేయి కంబముల్ నడుమను♦ వెలయునట్లు, మేటి రత్నమండపము ని♦ర్మించె నపుడు.

తే॥ కాలమున కనువయి చంద్ర♦కాంతి లేక, చెమ్మ గ్రమ్మెడు నెలఱాల ♦ చేత మీఁదఁ
గ్రిందఁ గప్పి తెమ్మెర కిటి♦కీల నుంచి, యావిభ్రాఁకుల యుద్యాన♦మేర్పఱించె. 23

తే॥ స్వర్ణమణిమయ కాంతుల ♦ జాలువాఱు, దీపములు చీఁకటులఁ దోల ♦ దేవనతుల
నగల కాంతులు ప్రక్క–ల ♦ సొగసునింప, వచ్చె ననురేంద్రుఁ డమ్మండ♦పంబుచూడ.

తే॥ పెక్కు–కోట్ల చీఁకట్లొగిఁ ♦ బేర్చినట్లు, గలిగియున్నను చెలువల ♦ చలువ గలుగు
బహు తథాస్యసుధాంశు బిం♦బంబు లచట, వెలయు కతన నా చీఁకట్లు♦ విరిసిపోయె.

తే॥ క్ష్మోణి నిల్చిన కల్పక ♦ జ్యోతి రంగ, తరుమహోద్యుతిఁ గేరు ర ♦ త్నముల శోభ
వలనఁ జీఁకటి మాసె ది ♦ వాకరుండు, పోయియును రేయి కాదయ్యె ♦ భూరికాంతి.

తే॥ అవయవంబులు వివశత్వ♦మంది తన్నె, యటకుఁ గొనివచ్చు చేష్టల ♦ నరయలేక
పూర్వభవ వాంఛ తజ్జన్మ♦మునను పడయు, రహిని నూత్నస్థితిం బొందె♦రావణుండు.

తే॥ జగముఁజల్లఁజేయఁగఁగోరి♦జలధికిదిగు, మొగులుగములపోల్కిం దేంట్లు♦మునరుచున్న
పసిఁడి తరువుల చివుళులఁ♦బ్రసవములనుఁ, బ్రుచు పానుపుపైఁజేరెఁ♦బంక్తిముఖుఁడు

తే॥ అందు మదనుండు తనకు ద♦శాస్యుఁ బట్టి, విందుగాఁబెట్ట సమృతంబు ♦ విధినివేడలి
యసువు లొసఁగు నేరుపరి మం♦దానిలుండు, కొమల కొప్పుల విరితావిఁ♦గూడివచ్చె

ఆ॥ కాపురించు నింటఁ♦గాల సర్పము చేరు, పగిది వచ్చు మంద ♦ పవనుఁ గాంచి
కోప చండరక్త ♦ ఘూర్ణ నేత్రుండయి, సేవకులను పిలిచి ♦ చీఁదఁగొని. 270

ఆ॥ పొంగి కూప జలము ♦ భువనంబులను ముంచి, నట్లు నన్ను పవనుఁ ♦ డలఁచె నిటకు
నేలవచ్చె నాజ్ఞ ♦ నెనయకఁ? నానిని, పట్టి తెండటంచుఁ ♦ బదరి పలికె. 271

తే॥ వారు వాయుదేవుని గొని♦వచ్చు నంతఁ, బండ్లు గొఱుకు చుఱమి మంద♦పవనమునకు
మేలి గుణమేల యీవన ♦ మీరలిట్టి, తగవు నొంది దానిని తిట్టఁ ♦ దగవె? యనుడు.

తే॥ వాయుదేవుని కోపించి ♦ ఫలములేదు, సీతకృప నొందనేని ప ♦ రేతరాజు
చేరుఁ గానఁ గష్ట నిము క్తి ♦ చెప్పఁ గలుగు, ననుఁగుమంత్రులఁబిలుఁడని♦ యాజ్ఞ చేసె.

క॥ వారలు పిలిచిన వెంటనె, వారణములఁ బల్లకీల ♦ వారువములఁ బెఁ–
దేరుల నెక్కి– భువిం దివి, వారలు శంకింప వచ్చి ♦ వ్రాలిగి పెలుచఁ. 272

రావణుఁడు మారీచుఁ గాన నేగుట

క॥ వచ్చిన మంత్రులతోఁ దగఁ, జెచ్చెర యోచించి తెలివి ♦ చెడి మారీచుం
డచ్చుగఁ దప మొనరించెడు, నచ్చటికిఁ దశాస్యుఁ డరిగి ♦ యతనిం గాంచెన్. ౬౮౫

తే॥ ఫంక్తి వదనుఁడు రాఁగాంచి ♦ భయము వలన, వడఁకి కొంకుచు నెదు రేగి ♦ వానిఁ దోడి
తెచ్చి మర్యాద గావించి ♦ తెలచి యతని, వదనమునఁ జూడ్కి నిల్పి తాఁ ♦ బలికెనిట్లు

తే॥ కల్ప వృక్షంబు నీడను ♦ కాంక్షఁ దిరుగు, నింద్రునకు యమునకు నోట ♦ యెదుగునట్లు
పాలనము సేయు దేవ! యీ ♦ వనికిఁ బేద, కరణి నరుదుగ వచ్చిన ♦ కార్యమేది? ౬౮౬

చ॥ అనవుడు రాగఁ దగ్గ యవి ♦ యైనవి ప్రాణముతోడ నుండియుం
బనవెడఁ గీర్తితోఁ బరువు ♦ మాసెను వేల్పులఁగాంచి యింక సి
గ్గునఁ దల వంపఁగా వలసె ♦ ఘోరతరంబగు నింద నేటికిఁ
మనుజులవల్ల వచ్చె నిఁక ♦ మానము వోనది యెట్లు చెప్పుదున్? ౬౮౭

చ॥ బలయుతులైన మానవులు ♦ బాహుమదంబున ఖడ్గమూని య
మ్మ్మలుచలు నీదు కోడలికి ♦ ముక్కు సెవుల్ మొదలంటఁ గోసి రి
ట్లలమిన నిందకంకె ఘన ♦ మా నపదూఁకు మఱొండు గల్గునే?
యిలను ప్రసిద్ధమైన మన ♦ యిద్దఱి యన్వయ శీలసుల్ చెడన్. ౬౮౮

చ॥ ఒక మనుజుండు చేత ధను ♦ వూని రుషా విపరీత చిత్తుఁడై
యకట! నిశాచరావళుల ♦ మాయువు మ్రింగి ఖరాదులన్ సుర
ప్రకర జయేందిరా కచభ ♦ రంబు గ్రసించిన మానరాదులన్
గకవిక చేసి చంపె ననఁ ♦ గా మన జన్మము లేల కాల్పనే?

ఉ॥ కాఁక యడంప లేక మది ♦ గాసిలి దూపిలుచున్న నేను నా
కాఁక యడంగ నీచులను ♦ గ్రచ్చఱఁ జంఘఁగ సాటికామి య
ట్లూఁకువ సేయకుంటిఁ దమ ♦ యొద్ద వసించు మడంతి మిన్నఁ గొం
చాఁక నడంచి నిందను న ♦ యంబునఁ ద్రోనఁ దలంచి వచ్చితిన్. ౬౮౯

చ॥ అని దనుజేంద్రుఁడాడఁ గొడు ♦ పగ్గిని గాల్చి దిటన్ శ్రవంబులం
జొనిపిన యట్లుగాఁగ మది ♦ స్రుక్కి యినీ యని యాశ దొడ్డదే
యని విలయంబు తప్పదని ♦ హావడిరా య్యని యోటలేక యి
ట్లని వచియించె నాతఁడు న ♦ యంబున మేను మనంబు కంపిలన్. ౬౮౯

ఉ॥ ఆయువు నొల్ల మేమి? మతి ♦ నక్కట పంకము నందు ద్రొక్కితే?
యీ యపమార్గ మిట్లు వడి ♦ నెవ్వరు నీకనుకూలశత్రులై
తీయని పల్కులం గఱపి ♦ తీర్చిరి? నీ తలవ్రాతయే చుమీ
వేయన నేల? యేను బలు ♦ వీఱిఁడి నై ననుఁ మేలు సెప్పుదన్. ౬౮౩

ఉ॥ త్రెంచిన చేతులం దలలఁ ♦ ద్రిక్కటి చేతుల నందికొంచు హో
మాంచిత కుండమండిడి యు ♦ మాధిపుఁగూర్చి యనేకవత్సరాల్
కొంచక నిద్ర యోగిరము ♦ గోరక చేసి తపంబు సంపదం
గాంచితి లోకనింద గొని ♦ కాంచఁగ శక్యమె యిట్టి సంపదల్? ౯౯౪

ఉ॥ పాపగుణంబుచేన? మఱి ♦ పావనమైన గుణంబుచేతనా?
యీపగిదిం దపంబు ఫలి ♦ యింప సు నంపద నీవు పొందుటల్?
కోపము మాని పల్కు- మిది ♦ క్రూరగుణంబున నొంది తేమి? యు
ల్లాపునఁ గీడు చేసికొని ♦ యెల్ల నశింపఁ దలంపు గొంటివే?. ౯౯౫

చ॥ దుడుకున మిత్రరాజ్యమును ♦ దొడ్డ యొనర్చిన, ధర్మ మార్గముల్
చెడ వలపక్షమూని సభ ♦ చేసిన, మోసముతో గృహస్థుల
గొడవల నొంచి తత్కు-సుమ ♦ కోమలులం జెఱ గొన్న, ధర్మమే
మడియఁగఁ జేయు; నెవ్వరిల ♦ మాఁడక నిల్చిరి దుష్ట వర్తనుల్? ౯౯౬

ఉ॥ నాక విభుం డహల్య వల ♦ నం బడరాని యసహ్య దేహముం
జోకొనె నింద్రుఁ బోలిన ప్ర ♦ సిద్ధు లిఁకెందఱో కామపీడచేఁ
గైకొనినారు చేటులు ని ♦ కంబుగ లక్ష్మ్ని పోలి యెందఱో
నీకు సతుల్ గలారు వగ ♦ నెక్కొన నీ మతి మాసె నేమనఁ?. ౯౯౭

ఉ॥ కాదని పూనితేని చెడు ♦ కావలముఁ గడు దూఱు గాక వే
ఱేదియుఁ గాంచలేవ యెల ♦ యించి ఫలంబును పొందితేనియుఁ
సాదుల శాప సన్నిభ పృ ♦ షత్కములఁ రఘురామ భూవరుం
డే దమియించు నీదయిన ♦ యిద్ధ బలంబు కులంబు సర్వమున్. ౯౯౮

ఉ॥ నీదగు సేనకంకెఁ గడు ♦ నేర్పున లావున మేటి యంచు సం
పాదితకీర్తి మోచిన య ♦ వారణ సైన్యము తోడ నా ఖరుఁ
మేదినిఁగూల్చె నొక్కఁడె ని ♦ మేషము లోన, సమస్త దైత్యులఁ
మోదముతో వధింప మదిఁ ♦ బూనిన వాఁ డది నీ వెఱుంగవో?. ౯౯౯

ఉ॥ రావణ! నీయనుంగుల వి ♦ రాధునకంకెను శూరుఁడున్నె? వాఁ
డేవగ రామ బాణ హతి ♦ నీల్గె నెఱుంగవె? యింక నే విధిం
బోవఁగ వచ్చు నంచు మదిఁ ♦ బ్రుంగుచు నుందుఁ జెడంగనేల? నే
వే విధముల్ వచించినను ♦ వీనుల కెక్క- దిదేమి తెల్వియో? ౨౦౦

చ॥ మడిసిరి నిన్ను మించిన స ♦ మానులు దైత్యులు చావఁగోరి చే
సెడి పనిచేయఁ బూనకుము ♦ చేసిన నాయువు మాయు టబ్రమే?

పుడమి మఱెందఱెందఱో ప్ర ♦ పూర్ణ బలంబున నేలినారు పె
ద్దుడుకులు చేసి భూస్థలిని ♦ త్రుంగని వారలఁ బల్కు మొక్కఁడే. ౭౦౧

శా॥ తమ్ముండైన సుబాహువుఁ జనని దో ♦ ర్దండ ప్రభావుండు నా
కమ్ముం గూర్చినదాది దైత్యబలముల్ ♦ గగ్గోలుగా వారి నా
మమ్ము ల్విన్నపుడెల్ల నామనము కం ♦ పంబొందుఁ గాఁబట్టి యే
నిమ్మార్గంబునఁ గుందుచుందు దనుజా ♦ ధీశా! పరీక్షించితే? ౭౦౨

తే॥ భువిఁ జరాచరములు నిల్క ♦ పొందవనుచు, నిజము దెలిసితి మసురేంద్ర! నీవు దుష్ట
చేష్టలను మాని యున్నట్టి ♦ శ్రేష్ఠమైన, సంపదలఁ బొందు నామాట ♦ చక్కఁ వినుము

మ॥ అన దైత్యేంద్రుఁడు శంభుఁ డారగిరి లీ ♦ లాంకంబుగా నొక్కఁ చే
మొనయం దాల్చిన నాబలంబు చులుకం ♦ బో నాడుచుఁ మర్త్యు నొ
క్కని నాముందఱ నొప్పవాఁడనుచు వీఁ ♦ కం బల్కుచున్నాఁడవా?
యనుచుఁ భ్రూకుటి భీకరంబుగను మా ♦ టాడి విలోకించుచుఁ.

చ॥ నడచిన కార్యమింతయు మ ♦ నంబున నెంచవు నామనస్థితిఁ
బెడిసి పడంగఁ దిట్టితివి ♦ వీకునఁ జెల్లెలి ముక్కుఁ గోయు నా
దుడుకరుల న్నుతించితివి ♦ దోసము నొందని వారలంచు నీ
బుడి బుడి మాటలఁ సయిఁపఁ ♦ బోలునొకో మఱినీవ చెప్పుమా?

మారీచుఁడు రావణునకు నీతి కఱపుట

ఉ॥ అని లంకేశుఁడు కోపియై పలుకు ప ♦ ల్కాలించి మారీచుఁ డిం
కను తాఁబల్కిన మండి దూఁకునని య ♦ ల్కంబోక తానిట్లనుఁ
నను కోపింపఁగ లేదు నిన్నును భవ ♦ న్నందఁ భవద్వంశమున్
ఘన కోపంబునఁ బ్రుంగఁ జూచితి వపా ♦ ఖ్యం దాల్తువే నీతలఁ?. ౭౦౬

ఉ॥ ఎక్కఁడుమన్న భార్గవుని ♦ యేడ్తెఱఁ గ్రుంగఁగఁ వంచుశై లమున్
బెక్కువ రాట్నభఁ విఱిచి ♦ వేర్చిన శైలము నెంచి చూడ నీ
వెక్కటి నెత్తినట్టి పర ♦ మేశ్వరు శైలమె? మేరు శైలమే?
మిక్కిలి యాకసం బొరయ ♦ మీటిన వింధ్యమె? నీవ చెప్పుమా?. ౭౦౭

ఉ॥ కానవు రామున త్వమును ♦ కాంచి వచించిన నా సయోక్తులఁ
వీనులఁ బొన్పవుఁ జెడెదు ♦ వీరవరేణ్యుఁడు కేలఁ జాపముఁ
బూనక మున్నె ప్రాణములు ♦ పోవుట నిక్కము మూర్ఖ బుద్ధిచే
జానకిఁ గాంతఁగాఁ దలఁతు ♦ జానుగ రాఁటన పాప రూపమా. ౭౦౮

ఉ॥ చుట్టలతోడ సంయమనిఁ ♦ జొచ్చుట నిక్కువమంచుఁ దప్పెటం
గొట్టిన రీతి గుండియలు ♦ గోడుగఁ బాడుగఁ గొట్టుకొంట నీ

పట్టునఁ గానవేమి? విష ♦ పానముచేసెడు వారిఁ గాంచి యు
ప్పట్టున నున్న వారదియు ♦ భావ్యమెయంచు వచింపఁ బోలునే?. ౭౦౯

ఉ॥ భూపకుమారకుం బ్రియము ♦ పొందునఁ గౌశిక మూని మెచ్చి నా
గోపమమైన దివ్య విశి ♦ ఖోత్కర మిచ్చెఁ దదస్త్రజాలముల్
లోపము లేని కోపమున ♦ లోఁగొనఁ జాలు క్షణంబులోన న
ప్రోపరిలోకముల్ మహిమ ♦ నున్నతి నొందిన యీ త్రిమూర్తుల్. ౭౧౦

చ॥ అమిత బలంబునం జయము ♦ నందిన యర్జును వేయి చేతుల్
సమితిని త్రుంచి కూలిచిన ♦ క్షత్రియ భీకరు జామదగ్న్య చా
పమును జగంబు జేయనఁగ ♦ వంచిన రాము నమోఘబాహు న
త్త్వము మన చేతులం గలఁడె? ♦ తత్త్వమెఱుంగక మాటలాడెదే? ౭౧౧

ఉ॥ కావివిషంబు దేహమును - గాసిలఁజేయఁగ బుద్ధిమాలి నీ
వీమెయి దుష్టవాక్కు-వచి - యించితి చేటును దెచ్చు నాయనా!
మామను నీకులంబునకు - మాన్యతఁ గూర్చెడువాఁడ నీతలం
పోమక యడ్డు పల్కు-నని - యుగ్రత నొందక వీడు మీ పనిన్. ౭౧౨

ఉ॥ నీచపథంబు మాను రఘు - నేతృబలంబు దలంపుమన్న మా
రీచుఁ దిరస్కరించి వల - రెక్కొనును రావణుఁ డిట్లు పల్కు-నో
యీ! చతురాగ్రగణ్య! జన ♦ యిత్రి వధించిన మానిసీనికిన్
శోచితరీతి జంకు నిను - నేరుఁడవంచుఁ దలంపఁ జెల్లునే? ౭౧౩

। దిక్కరు లొగ్గి డాఁగికొన - దివ్యులు నిల్కడఁ దక్కి పాతి లో
స్రుక్కఁగ ధూమధామముగఁ - జుమ్మలు చుట్ట దివంబుఁ గాల్చి పే
రుక్కున ముజ్జగంబుల మ - హోన్నతి నాజ్ఞలఁ జెల్లనిచ్చు నే
నెక్కడ? తుచ్ఛులా మనుజు - లెక్కడ? నన్నుజయించుకీడనో? ౭౧౪

। త్రిజగము లండు నన్నెదురు - ధీరులు లేరటు గల్గిరేని నా
భుజముల తీఁటవో నడుతు - మోదము దీనికి మించి కల్గునే?
గుజగుజ పోక నాముదలఁ - గూర్చెడు మంత్రుల ధర్మపద్ధతుల్
నిజముగ వాఁటిపోవ్రుటయు - నీతియె? చెప్పిన యట్లు చేయవో? ౭౧౫

త్రోసి తొలంగి పోయినను ♦ ద్రోవక నీశర ముత్తరించి నా
యానను నేనె పూర్తిగ ర ♦ యంబునఁ గాంచెదఁ గాక మాన మ
న్నాన వహించితేని బదు ♦ లాడక ప్రాణము గోలుపోక యు
ల్లాసముతోడ నాదగు త ♦ లంపు ఫలింపఁగ నిల్వుమా యనన్: ౭౧౬

చ॥ కరఁగిన రాగిపైఁ జిలుకు ♦ కంబుకణంబున క్రుక్కిక్రుంగి ట
క్కరియగు తాటకేయుఁ డెద ♦ గర్వము నిండిన వారు నాశముం
బొరయుట నిక్కువంబు తమ ♦ పొందఁగఁ గోరిన కార్యమెల్ల నా
గరువము చేతనే ఫలము ♦ గాంచెద మంచుఁ దలంతు రిమ్ములన్. ౭౧౭

ఉ॥ నీపని చూచి యే నిచట - నిక్కపు సంస్థితి చెప్పఁ బూనితిన్
నాపని గాంచి యే భయము - నం బడి పల్కఁగ లేదు నాశమే
చేపడువేళ మంచియును - చెడ్డఁగఁ దోఁచుట నిక్కమల్ప బు
ద్ధీ! పనియేమి సత్వరమ - తెల్పుమ యంచు వచింప నుబ్బునన్. ౭౧౮

చ॥ కవ్వఁగిలి గొంచు రావణుఁడు - కాఁకతొలంగఁగ నోయి మామ! నే
దివిరి యసంగు నస్త్రముసఁ - ద్రెళ్లిటకంపెను రాము తూపుచే
భువిఁ బడుకొన్న భావ్యమని - పూనితి మందసమీర వైరమున్
దవిలిచి నట్టి సీతను ము - దంబుగ నాకు నొసంగుమా యనన్. ౭౧౯

తే॥ సిగ్గు చెడఁగఁ దపోవనిఁ - జేరి మున్ను, రామ దివ్యాస్త్రనితతిచే - రాక్షసులును
సోదరుఁడు చావ భయమున - సురిఁగి పాఱి, వచ్చినట్టి నేనిప్పుడే - పని యొనర్తు? ౭౨౦

చ॥ అని మరణంబు నోటమియు ♦ నప్పుడ పొందిన యట్లు తాటకా
తనయుఁడు పల్క- రావణుఁడు ♦ తత్తఱ నిట్లనుఁ జింతయేల? నీ
జననిని చంపు దుర్జనుని ♦ చంపఁగ నాయిత మైతి మేటి వం
చనమున సీతఁగైకొనుచె ♦ సమ్మత మిప్పటి కార్యమా ననన్. ౭౨౧

చ॥ వెనుకను పోవ్వలేమి? బల ♦ వీరుని రాముని సుందరిం దురం
బున విజయంబు నంది కొను ♦ పోడిమి మెచ్చగుఁ గాక వంచనన్
గొనుటది యెల్లి దంబుగద ♦ ఘోరరణంబున నీ పరాక్రమం
బును వెలయింపుమా యశము ♦ భూమిని నింపుమ యన్న నవ్వుచున్

తే॥ వారల జయింప సేనలు - వలయునేమి?, ప్రళయచంద్రహాసముచాలు-వారుమడియఁ
దెఱువయనుచచ్చుఁగాన నా- తెఱఁగువీడి, మాయఁ గైకొంధమనిదైత్య-మల్లుఁడనుడు

మ॥ ఇనవంశోత్తము దారఁ దాఁకుటకు ము - న్నే వీని మూర్ధంబు లా
తని బాణంబులఁ ద్రెవ్వకున్నె? యనునా - తత్తఱంబు యోచింప నా
కును తద్భూమికిఁ నేగి క్రమ్మఁదడు ల - గ్గుం గల్గునో? కల్గదో?
ఘనమా నావిధి యెట్టిదో? యనుచుఁదాఁ - గర్తవ్య మూహించుచున్.

మారీచుండు మాయా కురంగమై చనుట

తే॥ ఆజ్ఞ యేమని మారీచుఁ - డడుగ దైత్య, విభుఁడు బంగారు జింకవై - పెడలి సీత
యాన పడఁ జేయుమని పల్క - నతఁడు ఓయె;వింశతిభుజుఁడు వెడలెను-వేఱుత్రోవ.

తే॥ మునుపు రామబాణబలంబు-గనుటవలనఁ, దానుగాఁగాక ప్రభునిప్రోత్సాహమునను
జింకరూపొంది పోవఁ ద- చ్చిత్తవృత్తి, యెట్టులున్నో?యమూహించియు-నెఱుఁగుటరిది.

క॥ కల బంధువులను చావం, గల వీరులఁ దలఁచి కొంకి ♦ కళవళపడుచుఁ
మిలు విషజలములఁ దెరలెకు, లలిఁ దెరలుచు మేనువడఁక ♦ లావఱి క్రుంగున్. 2-32

తే॥ మునిముఖంబును చెఱుపంగఁ - బోవునాఁటి, నుండిశోకించి నిలుకడ - నొందలేక
మూఁడవ తడవ మరణింపఁ - బూనిరాముఁ, జేరె సింగంపుగుహా దంతి-చేరునట్లు.2-33

క॥ మెఱపులు భువిదివిఁ దోఁపఁగఁ, బొరి నభిమానంబులేని - భూరిమయంబౌ
హరిణాకృతిఁ గొనిసీతా, హరిణాక్షి చరించుతావు - నరయుచుఁబోయెన్. 2-34

తే॥ జింకలను గన్నవారలు - జింకకంటి, నరయుబంగరు జింకనొ - రరసి యెడఁద
లఁటులేని వేశ్యల చూపు-లనెడివలలఁ, బడినవడువునఁబడ జింక-నచ్చెనటకు. 230

తే॥ అనదు లేనడు మల్లల - నాడుచుండ, శ్రమను నడచుచు మృదులహ- స్తంబులనెడు
కోయఁబడనిపుష్పములతో-గుసుమచయము, గోయుచుండెజానకియటఁ-గూర్మితోడ

తే॥ తలఁపఁ దరమయ్యెఁగాని చూ - దంపుచూపు, చెన్నఁటులునిద్రలోఁగాంచి-రన్నపగిదిఁ
నెన్నరాని దుఃఖములొంద - నున్న సీత, గాంచె నచ్చెరువఁది బం - గారు జింక.

మ॥ దశకంఠుండును వాని జీవితమును - ద్యద్భోగభాగ్యంబులుఁ
నశియింపం దటీయాట ధర్మము ప్రస - న్నత్వంబు కా నుండుటఁ
విశదప్రేక్షణ సీత మున్నెపుడుఁ బృ - థ్వీం గాన కున్నట్టిరూ
పశరీరంబుల నొప్పు జింకను మదిఁ - వాంఛించెఁ దా బేలయై.

క॥ తరళాక్షి ముదురు టాసను, హరిణంబును పట్టి యీయ - నడిగెద ననుచుం
ద్వరపడి పూవులు చిందఁగఁ, బరువున రాఘవుని కడకు - వచ్చి నయము మై. 238

తే॥ కాళ్లు చెవులును మాణిక్య - కాంతి గలిగి, మేను బంగరు చాయయై - మెఱుఁగుచేత
గగనము వెలుంగఁ జేసెడి - సాగసు గులుకు, లేడిగలదు కాంతురుఁదు -లీలననఁగ.

క॥ సీత యిటుపలుక నది యే, జాతిది యటువంటిలేడి - జగమునఁ గలదే?
భ్రాంతి యని తలఁపకెంతయు, నేతేరఁ దలంచె రాముఁ - డింతి పిఱుందన్ 23౯

ఆ॥ సీతయాస గొనిన - చేష్టచే నాజింక, యెల్లబోటి గామి - యెఱుఁగకుండ
వెడలఁ దలఁచుచున్న - విమలాత్ము రాముని, లక్ష్మణంబుగాంచి - లక్ష్మణుండు. 232

లక్ష్మణుఁడు డది రాక్షస మాయ యనుట

క॥ కరచరణంబులు వాలము, నరుదగు రత్నములఁబోలి - హేమాంగంబౌ
హరిణంబు గలదె ధరణిని, సురవైరుల మాయయనుచుఁ - జూచెఁ ననుజుఁడున్.23౮

క॥ రాముండిట్లను లక్ష్మణ!, భూమిని పలుకోట్లు రూప - ములు పలుతీరుల్
నేమమున సకలమెఱుఁగఁగ, లేమిటు లననేల? వింత ♦ లేదనఁదగునే?. ౨౩౯

తే॥ ఏమితలఁచి తొకేరీతి ♦ నెనయుచుండు, నవయవంబుల సూటిగా♦నరయుదేని
సూక్ష్మభేదముల్ దెలియుట♦చూడలేవె?, యేఁడుపై ఁడిహంసలుపుట్టు♦ఱెఱుఁగవేమి?

తే॥ లెక్క-లేని ప్రాణులలోన ♦ నొక్క-తీరు, నొక్క- యంతంబు లేదను ♦ చుండు నంత
మీరు మాటాడుచుండ బం ♦గారు జింక, దూరమేగునొ యని సీత ♦ తొట్రుపడియె.

చ॥ అటువలెఁ దత్తఱిల్లు జన ♦ కాత్మజ చిత్తమెఱింగి రాముఁ డం
తటఁ గుటిలాలకా! పడము ♦ తక్కక కాంతమ యంచు నేగ సం
కటమున లక్ష్మణుండు వెను ♦ కం జన దాఁటఁగ రాని దయ్యమై
తటుకున వచ్చి నెట్టదుట ♦ దంభముతోఁ గనుపట్టె లేటియుక్. ౨౪౦

ఉ॥ తమ్మునె కాంచు జింకఁ గని ♦ తామరసాక్షిరొ! దీనిఁ జూడఁ జి
త్తమ్మున నేమియుం బలుక ♦ దాకొన దియ్యది మంచిదే యనెన్
వమ్ముగు నేమి? దేవతల ♦ ప్రార్థనముల్ సుకృతమ్ము శేష త
ల్పమ్మును వీడి యీధరణి ♦ భారము దీర్పఁ దలంచి వచ్చుటల్. ౨౪౩

ఉ॥ దీనిని చూడు వత్స! యిది ♦ దేనిని పోలును? ధాత్రి సాటియే
గానము ముత్తెమట్లు రద్ద ♦ కాంతులు గ్రమ్మును శాడ్వలంబుపై
నానెడు నాల్క- మించు దొర ♦ యం దగు దేహము మేలి హేమముం
బోనిది మచ్చలెన్నఁ గవి ♦ పుత్త్రుని జోతి సధఃకరించెడిక్. ౨౪౪

ఉ॥ ఈ హరిణంబుఁ దేఁకి కను ♦ నింతులకుక్ మగవారి కింత సం
దేహము లేక డెందములు ♦ దీనిపయిం జొరఁ బాఱకుండునే?
యీహలు లేచుచుక్ మిడుత ♦ లేపుస దీపముఁ జేరు పోలికక్
దోహలమందుచుక్ వడిగ ♦ దొర్లుచుఁ బోవుచునుంటఁ జూచితే? ౨౪౫

ఆ॥ అన్న యట్లు పలుక ♦ నాజింకఁ గని యిది, మంచి గాదటంచు ♦ మది నెఱింగి
తమ్ముడఁనియె దీనఁ ♦ దనరు ఫలంబేమి?, మరలి చనుట యింక ♦ మంచిదనుచు.

ఉ॥ లక్ష్మణుఁ డిట్లు పల్క- శుభ ♦ లక్షణ లక్షిత సీత, యీ లస
ల్లక్ష్ముము లొప్పు లేఁడు బది ♦ లంబుగఁ బట్టి యొసంగఁ జూప జి
త్సక్ష్ములులై న సోదరుల ♦ భావము లూర నయోధ్య కేగి యో
సూక్ష్మమతీ! విరామముల ♦ సొంపుగ నాడుకొనంగ నిమ్ముగున్. ౨౪౭

చ॥ అనవుడు నవ్వి తెత్తు ననుఁ ♦ నంత విచక్షణ ధర్తుఁడై న ల
క్ష్మణుఁడు వచించు నార్య! యది ♦ కర్బుర మాయ దురాత్ములై న యీ

దనుజులు ధర్మపద్ధతిని ♦ తప్పి చరింతురు వారి మాయలన్
మనసు నిదియొక్క-టే నను మఁ ♦ డుట్టతుడం దెలియం గలాధనన్. 2౮౪

ఉ॥ తమ్ముని కన్న యిట్టులను ♦ దైత్యుల మాయయె యైన మేలె యౌ
క్కమ్మునఁ గూల్చి వచ్చెద ర ♦ ఘుమ్మునఁ బట్టిన ధర్మముఁ ఫలం
బిమ్ముగఁ గాంచు నిక్కమగు ♦ నేణమయొని గ్రహించి తెత్తు రెం
టమ్మున కేమియుం జెడుగు ♦ డాయదు నీవ తలంపుమా యనన్. 2౮౫

ఉ॥ దీనిని మున్నుగాఁ బనిపి ♦ దీని పిఱుందన నిల్చువార లే
వైనము వారలో? మతియు ♦ వారల మోనము లెట్టివో? యిటుల్
దీనిని పంప నేలొకో? మ ♦ దిం దలపోయ నశక్యమయ్యె దు
ర్మానులు రోయు వేట కొల ♦ మాత్రమ కా దగఁ చాట్ల నిచ్చునాఁ. 2౮౬

చ॥ దనుజులు వైరులంచు బహు ♦ ధర్మవిదూరులె యంచు మాయలం
బనుపడు వారలంచుఁ దగఁ ♦ బల్కుచుఁ బూను వ్రతంబు వీడఁగా
జనములు నవ్వరేమి? యిటు ♦ జంకుట త్వత్కుల ధర్మమేమి? యె
ట్లును బలు మంచిదే యగు వి ♦ లోలత తోలని రాముఁ డాడఁగన్. 2౮౭

ఉ॥ డాసిన కార్యముల్ తగ నె ♦ డంద విచారణచేసి చేత యు
ద్ధాసిత రీతిఁ గ్రాలు రఘు ♦ వర్య! మృగంబు పిఱుంద నెట్టి రా
కాసులు నున్న మచ్చర వి ♦ ఘుర్ణ వారల యుక్కడంతు నా
శ్వాసము చెందుఁ డీ రది ని ♦ జంబగు లేడియయోని తెచ్చెదన్. 2౮౮

మ॥ అని సౌమిత్రి వచించుచుండ నమృతం ♦ బంగారఁగా నొల్కు ప
ల్కున ముద్దై తగు చిల్క-ఓలె వదరెం ♦ గొంచించుచుఁ సీత యి
ట్లనుమానించుచుఁ బట్టి యీయరు గదా ♦ యంచున్ వినోదంబుతోఁ
గనులన్ ముత్తెము లట్లు భాస్వకణముల్ ♦ గ్రమ్మఁ గెనన్ గ్రమ్మఁ జెన్.

రాముఁడు మాయా హరిణము వెంటఁ నంటుట.

చ॥ చనవు మెయిం గనర్గొనుచు ♦ సాగిన జానకిఁ గాంచి రాఘవుం
డను ననుజా! కురంగమిపు ♦ డమ్యలివేషికి నేనె నెవ్వఁడిం
గాని చనుద్దెంతు నిచ్చటనె ♦ కూరిమితో సతిఁ గాచియుండు మం
చు నిశిత బాణముల్ ధనువు ♦ సొంపుగఁ దాల్చిచనెన్ వడిన్ వడిన్. 2౯౮

తే॥ మున్ను వేల్మిఁ జెఱుపవచ్చు ♦ మువ్వురఁ, తప్పిపోయిన ♦ వాఁడని తలఁతు వీని
మొగిని గమనింపు మని లే ♦ మోడ్చి పలికి, లక్ష్మణుఁడు పర్ణశాల వెల్పులసె నిల్చె.

తే॥ అరసి లక్ష్మణుఁ డనుమాట ♦ నాదరమునఁ, గొనక జానకి కై కొన్న ♦ కోపమునకు
మందహాసంబు గొని మటు ♦ మాయజింక, మెంబడించెను సుందర ♦ వీరవరుఁడు.

ఉ॥ నేలను నిల్చుఁ జింక మెడ ♦ నిక్కుఁ జివుక్కున దాఁటు నింగికిఁ
లీలను నేలఁ ద్రవ్వ ఖుర ♦ క్షించిన తీరున దూఁకు డాయుఁ బెఁ
గాలి మనంబు వేగిరము ♦ గాఁ జను రీతికిఁ గ్రొత్తమార్గ మ
వ్వేళను నేర్పఁ బాదములు ♦ పేరురమున్ దగులంగఁ బర్విడున్. ౭౫౭

ఉ॥ చాఁచుచు నెత్తి యీభువన ♦ జాలముఁ గొల్చిన పాదనత్వముఁ
బూఁచి వచింప నేఁకొ య ♦ పూర్వ భగోళము గల్గునేమి? తా
నేఁచఁగ నేగినంత వడి ♦ నేఁగెను జింకయు నింతమాత్రమే
తోఁచును నాఁటి వేగమున ♦ తోరము దెల్ప నశక్యమేరికిఁ. ౭౫౮

తే॥ కొండలెక్కు మేఘంబులఁ ♦ గ్రుంకువెంటఁ, జేర దూరమేగును తామ ♦ సింప డాయు
నిలిచి యున్నట్లు కనఁబడి ♦ తోలఁగిపోవు, పైఁడి యీన వేళ్యల మది ♦ పాఱు నట్లు.

చ॥ తొడఁగిన దొక్కఁ బై తుదిని ♦ దోఁచిన దొక్కటి యయ్యె మున్నె త
మ్ముఁడు తలపోసినట్టి తలఁ ♦ పుల్ తగ నామదిఁ దోఁచియున్న ని
క్కఁ ధ కీటురాను వట్టిశ్రమఁ ♦ గర్బుర మాయలఁ జిక్కిపొందితిఁ
దడయఁగ నేల కోసదమ ♦ దం బొనరించుట మేలు చూడఁగన్. ౭౬౦

తే॥ వీఁడు మాయావి చేపడు ♦ వాఁడు కాఁడు, చెండుఁ బే కార్యమనుచు సం♦సిద్ధుఁడై న
రాము మదినెఱిఁగిన వాఁడు♦రయముమీఱు,మాయ నెగిరెను నింగిని♦మఱుఁగుపడఁగ

తే॥ రాముఁడాఋణమందెచ ♦క్రంబు రహి న, మోఘశర మొండు సంధించి♦మోసగాఁడు
పోవుచోటికి వెంటాడి ♦ పొరిగొనుమని, నారి తెగ దీసి పఱపె న ♦ న్నారసంబు.౭౬౨

తే॥ ఆ శర్రంబు మాయావి తో ♦ మ్మింటఁ దాఁకెఁ, దాఁకి నంత నోరు దెఱచి♦దశదిశలను
దాఁటిచన లక్ష్మణా! యంచుఁ♦దద్ద యఱచి, ప్రాణములుపీడి మారీచుఁ♦డవనిఁగూలె

తే॥ నిక్కువపు రూపమునసోకు♦నీల్గఁగాంచి, తమ్ముఁదలఁచియాతఁడు జాణ♦తారకముగ
వెంట వచ్చునతఁడు ప్రోడ♦వేయునేల, ప్రాణసముఁడు నేర్పరి యని♦హర్ష మొందె.

తే॥ దిక్కులదరంగ నఱచుచుఁ ♦ దీఱి కూలు, నీచుదేహంబు నచ్చట ♦ నిలిచిచూచి
మున్ను కౌశిక యాగంబు ♦ పూనిచెఱువ, నరుగుదెంచు మారీచుఁడే♦యని యెఱిఁగె

తే॥ శరముతోఁ మ్ముననాటఁగ ♦ శ్రమమునొంది, మడియుచోఁ దై త్యుఁడొనరించు ♦మాయ
నాదు కంఠంబుతోఁ లక్ష్మ♦ణాయటంచుఁ,బిలిచె నదివిని మైథిలి♦కలఁగునేమో?.[యందు

చ॥ పిలుపు నిజంబు కాదనుచు ♦ వీఱిడి దై త్యుఁడు పల్కెనంచు మ్ము
దెలివిని నాకు హెచ్చరిక ♦ దెల్పిన తమ్ముఁడెఱింగి తెల్పఁగా

నలమట వీడి సీత హృద ♦ యంబున నూఱట చెందు నంచుఁ దా
దెలిసి యొకింత నెమ్మది గ ♦ దించె మదిన్ రఘురాముఁ డయ్యెడన్. 2౬౭

ఉ॥ చావఁదలంచి వచ్చిన ని ♦ శాచరుఁ డీతఁడు గాఁడు మద్గృహా
రావము లోలెఁ గూసిన వి ♦ రావము నందు తలంచిచూడ న
స్థావహ మొండుఁ గల్గు నది ♦ యారట పెట్టక మున్నె వెక్కసం
బోవ్రుట మంచిదంచుఁ దల ♦ పోసి విరాగిఁ జనంగఁ బ్రగ్మ్మజెన్. 2౬౮

ఁ. జటాయు మోక్షణ పటలము. (౨౨౫)

తే॥ రాముఁడట్లు మారీచుని ♦ నామ మడఁచి, వడిగ వచ్చుచు నుండంగఁ ♦ బర్ణ శాల
నున్న సీత యా దీనపు ♦ టులివు విన్న, యంత దిగులునఁ గళవళ ♦ మందె మదిని.

తే॥ పరభృతంబు వృక్షము నుండి ♦ పదరి జాతి, పడిన వడువునఁ బుడమినిఁ ♦ బడుచు లేచి
కడుపు చెయివెట్టి కలఁచిన ♦ కరణిగాఁగ, విభ్రమము నొంది విలపించె ♦ వివిధగతుల

తే॥ ఏల యజ్ఞానమునఁ బట్టి ♦ యిమ్మటంచుఁ, గోరి యీజీవితము చెడఁ ♦ గొట్టికొంటి
నేదిగతి? ముందు వెక్కల ♦ నెఱుఁగనై తి, యేమి చెడుగుల దుర్విధి ♦ యోఁచఁగలదొ?

లక్ష్మణుఁడు సీతకు ధైర్యవాక్కులాడుట.

తే॥ వత్స! లక్ష్మణా! సద్గుణ ♦ వార్ధియైన, యన్న రాఁటనమాయచే ♦ నలుగుల పడి
పృథివిఁ దూలె ననుచు నీవు ♦ వినియు నింక, నిచటనే నిలుచుంటివా ♦ యెడఁదఁగొనక

తే॥ అనుడు లక్ష్మణుఁ డిట్లను ♦ నమ్మ! యీ జ, గమున రాముని కంఁటెను ♦ కడిమియందు
మించు శూరులున్నారని ♦ యెంచఁదగునె?, ఆడుఁదనమున నరయ కి ♦ ట్లంటి గాక.

క॥ జలధులు నిఖిల జగంబులు, కులశై లము లొక్కటగుచు ♦ ఘోరరణంబున్
జలిపిన రాఘవు బలముం, జలియింపం జేయఁ గలవె? చింతింపు మెదన్. 2౭౪

క॥ పుడమియు జలమును వహ్నియుఁ, గడలును రాఘవుఁడు దనిసి ♦ కాంచెనయేనిన్
పొడియై నీటఁ బోవవె? తడఁబడి యెవ్వానిఁ గతనిఁ ♦ దలఁచితొ తెలియన్. 2౭౫

తే॥ రక్కసున కోడి కష్టించి ♦ రాముదేవుఁ, డిట్లు పిలుచునె? పిలిచెనే ♦ నెల్ల జగము
లట్టి నిలువునఁ గూలవె? యఖిల జీవ, లింతకే మండి మాఁడి ల ♦ యింప కున్నె?

క॥ పలుమాట లేల? దివి భువిఁ, గలవారు నుతించు గరళ ♦ కంఠ ధనువు ము
క్కలుగా విఱిచిన శ్యామల, జలద నిభ నెదుర్చువారు ♦ జగములఁ గలరే? 2౭౭

క॥ పతియే నొవ్వియుఁ బొరయఁడు, హతుఁడగునటా? త్రిభువనంబు ♦ లడఁగవు రవియుఁ
గతిదప్పఁ డుదధి యింకడు, మతిమాలిన చింత నొంది ♦ ఘనుఁగం ధగునే? 2౭౮

తే॥ ధర్మమున్నది దివ్యులు ♦ తనియుఁగలరు, వచ్చు రాముఁడు వైళంబ ♦ వంత వలదు
చచ్చునపుడు రక్కనుఁడట్లు ♦ చావుకేక, వైచె నదివిని విభ్రాంతి ♦ పడకు తల్లి!

తే॥ అనుడు మిక్కిలి కోపంబు ♦ నశలు మనము, చంపి నంతటి వేదన ♦ చండ దృష్టి
గలుగు సీత నీ విచ్చట ♦ నిలిచి యుంట, నీతిమంతము గాదని ♦ నెట్టనాడి. ౭౦

చ॥ ఒకపరి మైత్రి గూర్చికొను ♦ నుత్తము లక్కట ప్రాణమైన దాఁ
పక యిడువారు చేవెచెడి ♦ ప్రార్థన చేసిన యన్న కోరికం
గకవిక చేయు తమ్ముఁడిఁకఁ ♦ గల్లునె నీవలె? దిక్కు లేదు నా
యకుని తలంచుచుఁ విడుతు ♦ నగ్నిని జీవము లిప్పుడే వడిన్. ౭౧

మ॥ అని చెందమ్మి వనమ్ములై వెదకు చ ♦ క్రాంగిం బలెం గిన్కమై
ఘన ధూమావృత దావ వహ్ని వెదకం ♦ గాంతారము గూర్చి యే
గిన వైదేహికి నడ్డు వచ్చి వినతిం ♦ గేలోడ్చి యో తల్లిరో!
నను మన్నింపు చలంబు వీడుమని దై ♦న్యం బంది తా నిట్లనున్ ౭౨

లక్ష్మణుఁడు రాముని కడకేగుట

చ॥ మరణము నొందనేల? యను ♦ మానము మానము నీప్రతిజ్ఞకుఁ
దెలుతు మతోమియుం బలుకఁ ♦ దెక్కనముం ద్యజియించి యిండె యే
మఱక వసింపుమమ్మ బలు ♦ మాయవిధిం గెలువం గలారమే?
యిరవున నిల్మి సేవకుఁడ ♦ నేగుచునుంటిఁ గలంక వీడుమా. ౭౩

తే॥ అదను గని యాపదలు వచ్చు ♦ నమ్మ!మీరు,ప్రభునియాజ్ఞ నాశ్రేపించి ♦పలుకుచుండ
వెనుక నూయి ముందుగ గోయి♦విధమునొంది,పదిందపించెదననియేఁగె♦ముదలనొంది.

చ॥ నిలిచితి నేని యీయమయు ♦ నిప్పున దూఁకక మానదంచు నే
వెలలితినేని రక్షణము ♦ వీడ మహాపద చెందు నంచుఁ జం
చలుఁ డయి కార్యమేది యని ♦ చూనల పల్కుల కుల్కి యిట్లు రా
దలఁచుట పాడియే యనఁ బ ♦ దంపడి యేమని యందు నన్నకున్. ౭౪

ఉ॥ పాడి దలంతు నేని యది ♦ భావ్యము భవ్యము గాని, యీమె యె
గ్గాడి మరించు దీనిఁ గను ♦ లారఁగఁ గాంచుట కంటెఁ గర్మచే
నాడికఁ బుట్టి కొందలము ♦ నందెడు వెంగలి యే మఱేమియుం
జూడక యిచ్చటున్ వదలి ♦ నూటిగ నేగుఁ జాల యుక్తమా

ఉ॥ ఏనిదె పోవుచుంటి నెది ♦ యేని యవాంత్రము వచ్చునేని న
మ్మానిత రీతి నెల్లపుడు ♦ మమ్ము భరించు జటాయు వున్న వాఁ
డానిక వచ్చి త్రోవఁగలఁ ♦డంచును పల్మఱు వెక్కిఁ జూచుచున్
భానలు నొందుచుం జనె ను ♦ పర్వుల పుణ్యము పండు పండఁగన్, ౭౬

రావణుడు తాపసియై సీత కడకు వచ్చుట

తే॥ అదను గనిపెట్టు చున్న ద ♦ శౌస్యుఁడంత, వంచనముసేయమదినెంచి♦వాటమగు త్రి
డండమును నారలును జడలో ♦ దాల్చి జనము, గౌరవించు తాపసి రూపు♦కడఁకనందె.

తే॥ కార్శ్యమును మేని బడలిక ♦ గానఁబడఁగఁ, బాట గతిదప్పక నటించు ♦ వాని మాడ్కి–
వీణవంటి కంఠంబును ♦ వేదములను, స్వరము చెడక పల్కు–చు ఘన ♦ నరణి తోడ.

చ॥ మెలఁకువఁ బూలు విచ్చుగతి ♦ మెల్లన నేగెడు వాఁడు భూమిఁ జి
చ్చిలమిన చోటఁ గాలిడిన ♦ యంగముతో నడతెంచు వాఁడు న
గ్గలమగు వేషనం బలము ♦ కాళ్లు కరంబులు గల్గువాఁడు ని
య్యాల జరయు– వరించుటకు ♦ నేవపడం దగునట్టి వృద్ధతన్. ౭౯౦

చ॥ నలినముఁ బోలు తేట నయ ♦ నమ్ములు కచ్చపలీల నింద్రియ
మ్ముల యడకమ్ము గూనియును ♦ పొల్పగు జన్నిదమొప్ప నొక్క–ని
శ్చల ముని వోలె దైత్యకుల ♦ జాల్మఁ డరుంధతిఁ బోలు జానకీ
నిలయము చేరె దిక్కు–లను ♦ నిక్కి– కనుంగొని మాటి మాటికిన్. ౭౯౧

క॥ త్రిదశులును భ్రమయునట్లుగఁ, ద్రిదండి యయి రావణుఁడు వి ♦ దేహతనయ యు
న్న దెసంగని వా తడఁబడఁ, గదిసి యెవరు మీరలనుచుఁ ♦ గడఁకం బలుకన్ ౭౯౨

క॥ సాదగు యోగి యితండని, మోదంబున జనకరాజ♦ పుత్రి యతని న
త్యాదరమునఁ గాంచుచు సుమ్ము, దూదార వచోభిరామ ♦ యొద్దకు వచ్చెన్. ౭౯౩

తే॥ మదజలముగాఁ బునట్లుచె♦మ్మటలు గ్రమ్మఁ, దొలఁకువలపున దైత్యుండు♦తొడవుతొడవు
ప్రణుతి పాత్ర సతివ్రతా ♦ రత్నమైన, సీత సుషమ సుషమ కనుల ♦ చెలఁగఁగాంచె.

తే॥ వ్యసనమున వాడియున్నయా♦వామ ముఖము, సురసతీ ముఖంబులకంటె♦సొబగుమెఱసె
తన్ముఖమ్మును చూచి నం ♦ తనె సురారి, రెట్ట లుప్పొంగి కృశియించె ♦ హృదికలంగె

ఉ॥ వాని కనుంగవల్ విరిసి ♦ పార్థివ పుత్రి మనోజ్ఞకంబునం
దాని ప్రసూన మాఘ్రికము ♦ నాని మదంబునఁ గ్రాలుపువ్వలి
ల్చ్చేనివలెఁ బ్రమోదమును ♦ చెందిన వంచు వచింపనేల? య
వ్వాని మనంబులోలె ముద ♦ పాన్నిధి మున్ని తరింప వశ్యముల్. ౭౯౪

మ॥ వనజావాసము వీడి భూస్థలికి దీ ♦ వ్యద్రత్న సంకాశమా
తను వల్లం గొని వచ్చినట్టి చెలి సౌం ♦ దర్యంబు వీక్షింప నా
కను లొక్కి–ర్వది చాలునే? తలఁప భ్రా ♦ క ద్వేషి చందాన నా
క్షణమేమస్థితి నొందు నేత్రములు వే ♦ య్యైనం గనంబాలునే? ౭౯౫

క॥ తరమణి తోడి సుఖ మను, వారిధి దాటంగఁ దపము - ఫలముగ నజుచేఁ
గూరిన యాయువు చాలునె, సారగు మూఁడు నఱ కోటి - సంవత్సరములే? ౭౯

చ॥ దివిజులు దిఙ్మహీశులు త - దీయసతుల్ రజనీ చరావళుల్
తవిలి భయంబునం గొలువఁ - దక్కక యీ భువన త్రయంబు ని
య్యనతియె యేల నేనును న.యోక్తుల నీయమ కాలఁ చూప గా
రవమునఁ జేయఁ బూనుదు శి - రంబున జీవితమే తరింపఁగన్. ౭౯

ఉ॥ వేదన తోడి క్లేశమున ♦ వెల్వెలయైన ముఖస్థ శోభయే
యీదివి భూమి గెల్చునన - నించు స్మితంబునఁ గూడియున్నచోఁ
బైదలి మోము గోము గరు - వం బది యెంతగ నొప్పునోకదా?
సోదెగ నీచెలిం దెలుపు - సోదరి కిత్తు నమస్త రాజ్యమున్. ౮౦

తే॥ ఇట్లు లవినీతుఁడై మది ♦ నెంచుచున్న, కపటమునిఁగాంచినంతనే ♦ కనులవారిఁ
జేతఁదుడిచికొనుచు దయ ♦ సేయుఁడనుచు, సీత యుపచారవాక్కు- వ ♦ంచియంత.

తే॥ డాసినం గని యామె వే ♦ ల్రాసనంబు, చూపికూర్చుండుఁడన మాయ ♦ తాపసుండు
జింకతోలు త్రిదండంబు ♦ చెంతనునిచి, కొంచుఁ గేశవాయంచును♦గూరుచుండె ౮౩

క॥ వృక్షములు గిరులు మృగములు, పక్షులు భయమంది వడఁకి ♦ పాఱె దెనల కా
రాక్షస వరుఁగాంచి హరిణు, లక్షమమునఁజెదరి కొదరి♦యదరుచుఁ దొలఁగెన్. ౮౩

తే॥ ఎవరిదీపర్ణశాల?మీ ♦ రెవ్వారిందు, గలుగు మునియెవ్వఁడనిదశ ♦ కంపఁ డడుగ
నితఁడు వెరవిడి యని సీత ♦ యెదఁదలంచి, పలుకఁదొడఁగె మహాదర ♦ భావమెసఁగ.

తే॥ ఓమహాత్మక! కోసల ♦ భూమిపాలు, దశరథేశసుతుఁడు పిన ♦ తల్లికోర్కి-
వెలయఁదమ్ముతోనీయట♦వీస్థలమునఁ,గొఱలుచున్నాఁడతని నెఱుం♦గుదురే?యనిన.

తే॥ ఔనవును వినియున్నాఁడ ♦ నరయలేదు, గంగప్రవహించు కోసలఁ ♦ గంటి నొకట
నరిదియగు కాల మడవిలో♦జరపుచున్న,వారు మీరేరి తనయలో♦పలుక నలతు ౮౬

చ॥ అనుకపటంపు మౌనికి ధ ♦ రాత్మజ యిట్లను మౌనిచంద్రమా!
అనఘులు సచ్చరిత్రులు మ ♦ హాత్ములు మీవలెనున్నపుణ్యలో
మునులయెడఁ మహాదరము ♦ పూను విదేహ ధరాతలేంద్రుఁడౌ
జనకుని ప్రేమపుత్రి నను ♦ జానకియందురు రాముఁగేహినిఁ ౮౭

తే॥ కఠినపథముల నడచి వి ♦ క్లమముఁ గొంది,నారు నృద్ధులు ద్వంద్వముల్ ♦ పాఱఁదోలఁ
దలఁచినారలు మీరలే ♦ స్థలమునుండి, వచ్చినారన నిట్లురా ♦ వణుఁడుపలికె ౮౮

సీ॥ వ్రాయనలవికాని ♦ వరతనుభాసితుఁ, డింద్రునకింద్రుండు ♦ సాంద్రయశుఁడు
బ్రహ్మవంశజుఁడును ♦ స్వర్గమ్ముతోడ న, మస్తలోకములేలు ♦ ఘహితగుణుఁడు

వేదవేది రజత ♦ పృథ్వీధరము లీలఁ, బెల్లగించిన భుజ ♦ భీమ బలుఁడు
చొదంతి కొమ్మువ ♦ క్షుమునకుఁ దొడవుగాఁ, బోకుసల్పిన లోక ♦ వీరవరుఁడు

తే॥ అతనివీథి వాకిట నిల్చు ♦ నట్టివారు, వేలుపులెనుమ్మి యారామ♦వీథులందు
తరువులెల్లను కల్పక ♦ తరువులెయగుఁ, గాపురంబౌ ప్రభునిది లం ♦ కాపురంబు. ౮౦

సీ॥ పాదంబులొత్తుట ♦ పాదరక్షలుమోచు, పనులు రంభాదుల ♦ పనులె ముగుద!
అడపక త్తెలు పాఁప ♦ పడఁతుకల్ కాళంజి, గొనువారు గంధర్వ ♦ వనజముఖులు
తన చండశాసన ♦ మున భానుచంద్రముల్, శీలముల్ మార్పడఁ ♦ జెలఁగువారు
ఇంద్రాది దేవత ♦ లెల్లరు తనయింటి, కావలివాండ్రయి ♦ క్రాలువారు

తే॥ నాకమునయందు భూమిని ♦ నాగమందు,గల యపూర్వ వస్తువులెల్లఁ♦గడమలేక
యుండునాతని నగరాన♦యువతి! యేమి,చెప్పనేర్తును? విభవ మొ♦చ్చెంబులేదు.౮౧

తే॥ అజుఁడొనంగిన యమితాయు♦వందువాఁడు,భవునిచేఁ జంద్రహాసంబు♦ పడసినాఁడు
గ్రహములంబట్టి చెఱలోనఁ♦గట్టినాఁడు,సకలసద్గుణవంతుండు♦సన్నుతాంగి!. ౮౨

తే॥ మంచినడవడి గలవాఁడు - మహితధర్మ, శాస్త్రవేత్త కందర్పుఁడా - శ్చర్యపడఁగఁ
దగిన పరువంబుగలవాఁడు - తప్పులెన్ని, యజహరాదుల గౌరవ - మడఁచువాఁడు.

తే॥ సకలలోకంబు లందున్న - నన్నుఁ తాంగు, లెందఁజూనాని దయగోరి - మెలయువారు
వారికోర్కులఁదాఁ ద్రోచి-వై చి యొక్క, కాంతఁ బ్రేమించి యామెకై - కాచినాఁడు.

తే॥ అతఁడు పాలించు లంకయం - దాసమెయిని, కొంతకాలంబు వసియింపఁ-గోరి చాల
కాలముండి క్రమ్మఱికినాఁడ-లోలనేత్ర!,యనుచుఁబల్కి రాయమ తలం-పరయఁదలఁచె

తే॥ తనువె భారమంచుఁదలంచు - తాపసేంద్ర!, తపసు లార్యులు కోరంగఁ -దగనిహింస
నేయు నసురల నగర వ- సించుచుండ, వలసినంత కారణమేమి - వచ్చెమీకు?. ౮౫

చ॥ వనముల నిష్ఠమై దపము - వారకచేసెడివారి చెంతలన్
మొనసి వసింప కార్యజన - పూజ్యులు రాజులు గల్లు చోటులన్
దనిని వహించియుండ కిటు - దర్పితులై బహు దుష్టకార్యముల్
పొనరుచు క్రూరదానవ స - మూహములోఁ బనియేమినిల్వఁగన్?. ౮౬

చ॥ అనివచియించు సీతఁగని - యంతటఁగై తవమాని యిట్లు ప
ల్కునను మృగనేత్ర! యీరసము - క్రూరపథంబునఁ బోక హింసయున్
దనుజుల యొద్దనుండుమని - తప్పుగ నెంచితి నిర్జరాళికం
బును దనుజుల్ దురాత్ములె?క - డిందిగ యోగ్యులు మమ్ముబోంట్లకున్.౮౭

ఉ॥ రావణుఁడిట్లు పల్క రఘు ♦ రాముని దేవి తపోఽధికుల్ సదా
సావనులైన వారు చెడు ♦ పాపులఁ జేరఁగ రాదయంచు మా

యాశ్రులు రక్కసుల్ తలఁచి ♦ సట్టి స్వరూపము దాల్చువారలన్
భావన లేని దాట నటు ♦ పల్కఁగ నించుక వాఁడు కొంకుచున్.

ఉ॥ తథయము శంకనొందెనని ♦ యెంచుచు దానిని కప్పి పుచ్చఁగాఁ
దోయము మార్చి యిట్టులనుఁ ♦ దోయజనేత్ర! బలిష్ఠులైన దై
తేయులు వారికిం బరులు ♦ దెప్పరముల్ పొనరింపకున్నచో
న్యాయము దప్పి లోకముల ♦ కాపద గూర్పరు వారలెన్నఁడున్.

ఉ॥ ఆమె మనస్థిరత్వము ను ♦ రారి యెఱుంగఁగఁ గోరి యిట్లనన్
భూమిజ యిట్లు పల్కు రఘు ♦ ముఖ్యుఁడు కానల నున్న యప్పుడే
యీ మనుజాశనావళుల ♦ నందఱఁబట్టి వధించుఁ బిమ్మటన్
క్షేమము చిత్తశాంతి మని ♦ సింహములు చెందెద రెల్ల కాలమున్.

ఉ॥ నావుడు రావణుండు సుమ ♦ నస్వినీ! నుర్యులు రాక్షసాళికిన్
హావడి గూర్చి కూల్తురన ♦ నౌర! శశంబు గజంబుఁ జంపదే?
వావిరి జింక చంపదె య ♦ వారణ ధీరత వారణ ద్విషున్
జేవచెడన్ ఖగాధిపుని ♦ జిహ్మగముల్ వధియింపవే యసన్.

తే॥ క్రూర ఖర దూషణా దుల ♦ బౌరి సమరు, టీరు వినియుండ లేదొ ము ♦ సీంద్ర! యనియె
నాఁడు రాముసకైన బ ♦ న్నంబు దలఁచి, వెడలు దుఃఖాశ్రుకణములఁ ♦ దుడిచికొనుచు.

ఉ॥ పుణ్యచరిత్ర! శూరులయి ♦ పొల్చు దినేశ కులేశ ధర్మ నై
పుణ్యమునీత లంకఁగల ♦ పుణ్యజనుల్ నళియింప నేఁటి జి
ద్దణ్యులు సజ్జనుల్ శ్రమలు ♦ దక్కి సుఖించుట నేఁట రేపటన్
న్యాయము గాఁగ జూచెదరు ♦ న్యాయ మధర్మ తతిన్ జయింపదే?

తే॥ చక్కిరయుఁ దేనె యమృతంబు-చిక్కఁగలిపి, నట్లు సీత పల్కఁగ ముద-మందుచున్న
యసుర మనుజులు గెలిచెద - రన్నమాట, ని స సహింపక గరువంపుఁ - గినుకఁ దాల్చె.

చ॥ కినియుచు నొక్కమానవుని - కిన్ సరిగాక సమర్థులైన య
ద్దనుజులు శూలిరందువు గ - దా? దశకంధరు బాహు మారుతం
బున నరుఁడొక్క యూఁపునను - బూరుగ దూదియుఁ బోలెఁ దూలి యే
వననిధిఁ గూలువాఁడొ కిన - వచ్చును రేపె వరాంగనామణీ!

చ॥ చదురులు పల్కుచున్న వన - జాత ముఖా! దశకంఠు వేనిగా
నెదఁ దలపోసి యిట్లు వచి - యించితి మేరువు నెత్తఁ గోరిన
ద్రిదివము గూలఁద్రోయఁగ స - రిత్పతి సంక్షుభితంబుసేయ నౌ
ర్వదహను నార్పివేయఁగ ధ - రం దలక్రిందుగఁ జేయు వర్ష్మఁడొ.

ఉ॥ ఈ కరణిన్ వచించు దను ♦ జేశ్వరుతో నృపపుత్రి పల్కినా ♦
నాకవిరోధిఁ బట్టి చర ♦ ణంబులఁ గట్టి యడంచి బందిలో
నూకిన కార్తవీర్యుని యు ♦ నూన భుజంబులు వేయు, నొక్క రెం
డే కరముల్ గలట్టి నను ♦ జేంద్ర నిరోధియె త్రుంచివేయఁడే?

రావణుఁడు కోపముతో నిజరూపము చూపుట.

ఉ॥ జానకి యిట్లు పల్కఁగ ని ♦ శాచరు కన్నుల విస్ఫులింగముల్
వానగఁ జిందె దిక్కులకుఁ ♦ బర్వ్వ భుజంబు లొకొళ్లొకొళ్లతో
నూనిక మోఁదె బొమ్మికము ♦ లుప్పరమంటఁ బయోధిరావ మ
ట్లూనికఁ బడ్లుగీఁకె ముని ♦ యాకృతివోయే జలంబు పెంపునన్. ౮౭౮

చ॥ ఇతఁడు తపస్వి గాఁడనుచు ♦ నెంచి కలంక వహించి యెవ్వఁడీ
మతకరియంచు లోన లవ ♦ మాత్రమెఱుంగ నశక్యమైన దు
స్థితి గొనుసట్లు క్రూర విష - జిహ్మగ మల్కఁ ఫణంబు విప్పి వి
ద్రుతగతిఁ బైఁబడం దొడరు - తోసిక నొప్పెద శాస్యుఁడయ్యెడన్. ౮౭౯

మ॥ అనిరోధుండు యముం తుఱుమాడ్పుకొన స - హ్యంబెంతయుఁ లేని జీ
వునిచందంబునఁ గంప మొంది సురిఁగెక్ - భూపుత్రియా-చ్ఛోభయం
బును పోకార్చఁగ నేరఁ బిల్చు? నుడువం - బోనేమి గల్గున్? వెసం
బొనరింపంగ మఱేమియుండునుగ? తలం - పుంబోవ దేత్రోనకున్ ౮౩౦

మ॥ అమరేంద్రాదులు సేవలంజలుపు బా - హాశక్తిసామర్థ్యముల్
తమినీక్షింపుమ యంచు రావణుఁడు దై - త్యక్షేణి నిందించెదే
ప్రమదారత్నము గాన మానితిఁగృపా- భావంబునం గానిచో
దెమలంబట్టి కఱుక్కునం గొఱికి యేఁ - దింపున్ రుషాశాంతికిన్. ౮౩౧

మ॥ జలజాతేక్షణ! వల్గ కెచ్చిరిలు శీ - ర్షక్షేణిపై శీర్షకం
బుల చందంబున భక్తిపూర్వకముగాఁ - బొంకంబుగాఁ దాల్పు వే
ల్పుల చెల్వొల్ భవదీయ పాదరజముల్ - పోకార్చి సేవింప రం
జిలి పద్మాలుగు లోకముల్ సుఖముమైఁ - జెన్నారఁ బాలింపుమా!. ౮౩౨

సీత రావణుని బెదరుట.

శా॥ ఆమాట ల్విని శ్రోత్రయుగ్మకముఁ దా - హస్తంబులన్ మూసి కాం
తామత్తల్లిక సీత, కుర్కురము పూ - తంబౌ హవిర్భాగముం
బ్రేమం గోరిన రీతిఁ బుణ్యచరిత్ - శ్రీరాము సత్పత్ని స
న్నేమన్నావుర దుష్ట! బాలిశ! నరా - ళీ! ద్రోహి! పోఁగాలమే?. ౮౩౩

చ॥ తృణమున నిల్చు కంకణము - తీరగు ప్రాణము కోస మాసమై
గుణవతులైన వారు కుల - కోమల ధర్మములం ద్యజింతురే?
ఫణులను పోలు రాఘవుని - బాణకదంబము నీ శిరంబులం
గణకను త్రుంచుమున్నె బదు - కం దలఁతేని తొలంగి పాఱుమా?. ౮౩౪

తే॥ అనుడు రావణుఁడనుఁ గకు-బ్భ స్థిరదన,కిణము లొప్పు వక్షమున నీ-యినుఁడు వైచు
విశిఖములు కొండపైఁ బడు ♦ విరుల కరణి, వ్యర్థములు గాక యేమేని♦ఫలముగనునె?

ఉ॥ ఓ వరవర్ణినీ! మదనుఁ ♦ డుత్కట బాధలఁ బెట్టుమండె నా
యీ కృశింపసాగె నికఁ ♦ బ్రాణము నీయఱచేత నిల్చె న
న్నేపధినైన నఁ గావు మమ ♦ రేశ్వర కాంతలకుఁ దురాసదం
బై నిలసిల్లు భోగముల ♦ సందుమ యంచుఁ బదంబులం బడెన్. ౮౩౫

తే॥ కత్తిపోటుచేఁ బ్రాణము ♦ ల్లలఁగిపోవ్లు, తనువునుండి జీవంబులు ♦ తరలి నట్లు
లా ర్తినొంది జానకి లక్ష్మ♦ణా! యటంచు, నార్య! యంచు నా క్రందింప♦నయ్యదనుస

రావణుఁడు సీతం గొనిపోవుట.

తే॥ తొంటి శాపంబుఁ దలఁచి య♦ దుష్టుఁడై త్యుఁ, డురుభుజంబుల నానేల♦నొక్కఁ బెట్టఁ
బెల్లగించి సీలను దాఁటి ♦ వెడల సిక, చేతులంబట్టి రథమునఁ ♦ జేర్చిపెట్టె

తే॥ ఊరముపై భయముఁజేతు♦లుంచుకొనిన, చెలునతనప్రాణములఁగూడఁ♦దెలియదయ్యె
మట్టితో నామె మెఱుపులో ♦ మఱఁగిపోయె, రావణుం డాకసంబున ♦ రథముఁదోలె.

తే॥ అనలమునఁబడ్డపూఁగొమ్మ♦యట్లునీతె, వాడుఁదపియించుదోరటును ♦ వనటఁగుందుఁ
ద్రుల్లి పడి లేమఁగాలుసే♦తులు విసుర్చు, దిక్కు-లం జూచు వెఱగొందు♦దిక్కు-మాలి

నీ॥ ధర్మమా! యీ యాప ♦ దము తొలఁగింపవే, యిదిగదా రక్షింప ♦ నదను సీకుఁ
బావనివమ్మ గో ♦ దావరీ దేవి! నీ, వేని దెల్పఁగఁ దె యి ♦ య్యెడరు పతికి
వనదై వతములార! వందనములు మీకు, నాస్థితిఁ దెల్పరే ♦ నాధిపునకు
శై లంబులార! వృ ♦ క్షములార! పిక మయూ, రములార! మృగ నిక ♦ రంబులార!

తే॥ మొగుళులార! మీకును దయ ♦ పుట్టదేమి?, ఓదినేశ! భవత్కు-లా♦మోదకరుఁడు
రామునకు నీవు చెప్పఁగా ♦ రాదె? నీకు, లనుఁగ కీయ్యది యొక్క-క్ష♦లంకు కాదె?

శా॥ అన్నా! లక్ష్మణ! యాపదల్ తలఁగ రా ♦ వన్నా! గురు జ్ఞా నం
పన్నా! నిన్నటినీతిమైఁ బనిసితిఁ ♦ మన్నించి వేరమ్మ యా
సన్నక్ రక్షణ సేయుభారమది నీ ♦ పై నుండెఁగాదే? దురా
త్మున్నిచుం బరిమార్పరే భరత శ ♦ త్రుఘ్నుల్ కృపాపూర్ణులై. ౮౩౭

మ॥ భ్రమ గొన్నావు కలంగినావు సుడియక్ ♦ వత్సంబు గోల్పోయి దుఃఖముసం గుండెడు ధేనువట్లు మిగులం ♦ గ్రగ్గిల్లు చున్నావు గా తమి! నీనెంజిలి చూడఁగా నెఱుఁగు మ ♦ త్రాణోశుతో నీదు పు ణ్యము పెంపారఁగ గొబ్బునం డెలుపవే ♦ నాదుష్ట కర్మస్థితిక్. ౮౪౩

తే॥ ఎదురుపడు దొనలార! మృ♦గేంద్రులార!, పక్షులార! యీభూమిలో♦ వ్రచ్చినన్ను పట్టు నిరువది చేతులు ♦ పది శిరములు, బ్రుంగి ధరఁబడఁ గాంచిన ♦ వ్వీదురు గాక.

మ॥ ఉరుదుఃఖంబున సీత యిట్టులన నా ♦ యుష్కాలముం గోలుపో వు రహిం బూనిన రావణుండు తరుణీ! వ్రూఁబోణి! సింగారి! చ క్కెర బొమ్మా! నను మానవుల్ గదిసి యా ♦ క్షేపించి గెల్వొంది నిఁ వెరవారక విడిపించు వారె? యని న ♦ వ్వెం జేతులా దట్టుచున్. ౮౪౪

ఉ॥ రావణు పల్కులక్ వినిన ♦ రాముని దేవి దురాత్మ! నీచ! మా యీవి మృగంబుఁ బంపి భవ ♦ దంతకు రాఘవు దవ్వుచేసియే యీవల నన్ను పట్టితి కు ♦ లాపశదా! యనిసేయు తెంపు నీ కావిధినున్నఁదోలకు శ ♦ తాంగము నిల్పుము మాటలేటికిక్?. ౮౪౬

ఉ॥ వీరుఁడవై తివేని పెను ♦ భీతిని దొంగిలనేల? సంద! నీ వారలు రోషమూనఁగ భ ♦ వత్సహజాతకు మక్కుఁగోసి యీ తీరున వారిఁజంపు రణ ♦ ధీరులు కానన వీథియందె యు న్నారని గాక కుర్కుర గు ♦ ణంబున వచ్చితివేల? బాలిశా! ౮౪౭

చ॥ అనుటయు దైత్యుఁడిట్టులను ♦ నబ్జముఖి! నిను నన్ను బోటికిక్ మనుజులతోడ నాహవము ♦ మానక చేసిన నిందరాదె? రు द्రుని ధనశ్శైలమెత్తిన యు ♦ దూఢ భుజంబులు దొడ్డ న్యూనతం జెనయవె? వంచనమ్మె తగు ♦ చెయ్దము మానవపాళి పట్టునక్. ౮౪౮

చ॥ అది విని సీత నిర్దయత ♦ నావడి చేసెడి క్రూరదైత్య ధు ర్మదులకు శత్రుసమ్ముఖము ♦ క్రాలుట లోపము వారితోడ బె ట్టిదపు దురంబు సేతయు బి ♦ డెంబగు సాధ్వుల మోసగించు టా ప్పిద మగు నిట్టిపాపులకు ♦ వీర్యము మాన మనంగ నున్నదే? ౮౪౯

జటాయువు రావణు నడ్డగించుట

సీ॥ అనునంత ధుష్టాత్మ! యరిగెద వెచటికి?, నిలుమంచుఁ గాలాబ్ద - నినద లీల గర్జించి నిప్పులు - గ్రక్కు-కన్నులతోడఁ, బిడుగులఁ బోలిన - నుడులతోడ మేరుగిరియె లేచి - మింటఁదిరుగుచున్న, దాయనపొప్పు కా - యంబుతోడ శంపాభమా బలి - ష్ఠంపుఁ జంచువు తోడఁ, గొండ కొండయు ధాకి ♦ పిండిగాఁగ

తే॥ జలధి చెలరేగి భూమితోఁ - గలసిపోవ, నిలయవాయువ్యకి వడి - వీచుచున్న
పటుమారుతమునఁదరు-వ్రజము విఱుగ, గరుడుఁడని పుట్టలనుభుజం-గములుచొరఁగ

క॥ జెక్కలఁ బుట్టిన కరువలి, నక్కజముగఁ బైకి నెగసి ♦ యాకసమందుం
గ్రిక్కిఱిసి తూలు మృగములు, మక్కెక్కఁగ మిన్ను మిగుల ♦ మూఱుపు చెందన్

క॥ అరదమున ధరణిజం గొని, యురవడి నెట కేగు వాఁడ ♦ వుండు నిలుము నీ
గరువం బడఁచెద నీచా!, తెరువు గలదె నీకుఁ బోవఁ ♦ దేకువ? నరుచుఁ. ౪౫౨

తే॥ ద్రోహిరావణుఁ దలలతోఁ ♦ ద్రుంపనెంచి, యెఱ్ఱకాఱులు మస్తక ♦ మెఱ్ఱకుతిక
తోడఁగైలాసగిరి వోలె ♦ దొడ్డ తెల్ల, తనువ్రుతోడ జటాయు వ ♦ త్తఱిని వచ్చె.

క॥ బిడ్డ! భయపడకు మనుచు, నడ్డముగా నిలిచి యసుర ♦ నవలించుచు వీఁ
డెడ్డెతనమూని తాఁకఁ, డొడ్డాడెన యనుచు సుంత ♦ యూఱట పడుచుఁ. ౪౫౩

చ॥ చెడితివి నీవు బంధులకుఁ ♦ జేఁగొనరించితి దైత్యనాథ! యీ
పుడమి కుమారి సీత నిటు ♦ మోఁకుకు బుద్ధిని పట్టి తెచ్చితే?
విడువుము వీడవే నసువు ♦ వీడుట నిక్కము జీవితంబు గో
రెడు జనులెవ్వరేనియుఁ జ ♦ రింతురె యిట్టి కుమార్గ వర్తనన్?. ౪౫౪

క॥ ఖరదూషణాది వీరుల, దురమునఁ బొలియించి పితర ♦ ద్రోకుఁ దనియ వీం
దురవుగఁ బెట్టఁగ నాతఁడు, నరుసముతోఁ గొనుట యెఱుఁగ ♦ వా? యవివేకీ!

తే॥ కోప ఘూర్ణిత మదకరి ♦ కొప్పరింప, శిలలు వైవఁ దలంచితే? చెపుటి! పక్షి
యేఁడ? నను చంపువాఁడని ♦ యెంచితేమి? వినుము భ్రమింగియు భ్రదుకును ♦ విశ్వసింతె?

క॥ హరిణములు పులులఁ గాంచిన, కరణిని దిక్పతులు జనులు ♦ కాలుండును దా
శరథులఁ జూచుచు నుందురు, వెరవేకివి నీవు భ్రతుకు ♦ వెంటయుఁ గలదే?

క॥ సుతసోదర సహితముగా, హతమాటకు నింతకంటె ♦ నధికమగు దురా
గతమును కలదే? కుగతికిఁ, గలమిది, యే జన్మమునకుఁ ♦ గలుగవు శుభముల్. ౪౫౬

క॥ ఈ నరవరులు త్రిమూర్తుల, లో నగ్రియు లాత్మలగుట ♦ లోకములో నె
వ్వానికిఁ బోల్పఁగ నగు? నిది, మానుగఁ దెలియంగలేక ♦ మత్తుఁడవై తే? ౪౫౭

క॥ అమరులఁ గాచిన నరవరు, కోమరుఁడు కోదండ ధరుఁడు ♦ కోల్ల నడరక్
నమయించుఁ దప్పదీ వీ, యమ విడి పరుగిడుము నేనె ♦ యతనిం జేరున్. ౪౫౮

తే॥ బ్రహ్మయిచ్చినయాయువు ♦ భర్గుఁడొనఁగు, ఖడ్గమునుమాయమంత్రముల్ ♦ కడఁకతెల్ల
సత్యవంతుఁడో రాఘవు ♦ సాయకములు, బయలు వెడలు నంతవఱకె ♦ బలయుతములు

తే॥ అనిన విని దైత్యవల్లభుఁ ♦ డొడ్డు గఱచి, కనుల నిప్పు లురలఁ జూచి ♦ గ్రద్ద! నీవు

త్రోవ వీడుము కాదేని ♦ యీవు పొగడు, వారిఁ జూపుము తలగిల్లి ♦ వైచు వాఁడ
తే॥ శిత శరాళిచే సీఱ్ఱాఁమ్మి ♦ చీల్చికొనక- త్వరగఁ దొలఁగుము నిలువకు ♦ తప్తలోహ
గత జలం బది క్రక్కినఁ ♦ గ్రక్కుఁగాక, యీమధురవాణి మీకడ ♦ కింక రాదు.

తే॥ ఇట్టు లసుర పల్కఁగఁ గోప ♦ మినుమడించి,సీతఁగని జటాయువు,తల్లి !చెనఁటివొడలు
ఖండ తుండ ములగ; మహా ♦ క్రందనంబు, నలకు మనవారు లేరను ♦ వంత వలదు.

ఉ॥ కన్నుల నీరు ముత్యముల ♦ కై వడి రొమ్మునఁ జిందఁ నేడ్వ కో
యన్నల రాణి! యూఅడిలి ♦ యూరయు తాలఫలాఘ గుచ్ఛమ
ట్లున్న శిరంబులే ఱది న ♦ ముక్తి ముస్నితఁడేలు దిక్కులన్
భిన్నములై నిరూపమలఁ ♦ బోర్చి పడం గనుమంచు నుగ్రుఁడై. ౮౬౬

చ॥ ఎఱకల బల్మిచే నశని ♦ యేపుఁ జూపఁ బడంగఁ ద్రోసి య
మ్మొఱుకు తలల్ ధరం జడియ ♦ మోఁదుచు ముక్కునఁ గన్నులూడ్పఁగాఁ
బెఱుగు జటాయు వయ్యసుర ♦ నీరుని వేరిని వీఁకఁ జెక్కుమ
ఱిఱుగఁగఁ దన్ని తొల్దొలుత ♦ వేల్పుల దీవన లందెఁ తత్తఱిన్. ౮౬౭

ఉ॥ ఎన్నఁడు నిట్టి భంగ మెరి ♦ యింపని దైత్యమనంబు దిగ్గనఁ
గన్నులు క్రాఁగు లక్కవలెఁ ♦ గళ్లెఱు పొందఁగ సర్వలోకముల్
క్రన్నన సంచలింప దశ ♦ కంధరుఁ డయ్యెడ బిట్టు నవ్వుచుం
బన్నుగ వంచె భ్రూకుటిల ♦ బంధము తోఁ దనదొడ్డచాపమున్

ఉ॥ క్రొన్నెలరేకవంటి నెఱి ♦ కోఱలు దైత్యుఁడు చిత్తజల్లు గాఁ
బన్నిన బాణజాలసుములఁ ♦ బాతుమరుత్తుఁ గొన్ని దూల్చుచుం
గొన్నిటి గోళ్లతోఁ జఱచెఁ ♦ గొన్నియముండును భీతి నొందఁగా
భిన్నము చేసెఁ జంచువుల ♦ భీమబలుండు జటాయు వయ్యెడన్. ౮౬౯

ఉ॥ క్రూర భుజంగమంబులను ♦ గొబ్బునఁ గైకొన వచ్చు పక్షి రా
డ్డిరుని వోలె గృధ్రపతి ♦ డిగ్గొని రక్కసి బొమ్మిడీకముల్
తేరిపయిం బడం బద హ♦ తిం దొరలించుచుఁ గర్ణ కుండలాల్
వేరిమి డుల్చి పైకెగిరె ♦ వెక్కసమంది సురారి చూడఁగన్. ౮౭౦

చ॥ దనుజుఁడు పట్టరాని బెడి ♦ దంబగు కోపముతోఁ బడేను మా
ర్గణముల నాజటాయువు ను ♦ రమ్మున నాటఁగఁ నేసి వెండియున్
ఘన నిశిఖమ్ములం దనువు ♦ గాసిలఁ జేయ ఖగేంద్రుఁడప్డు క్రుం
గెన యని వేలుపుల్ మిగుల ♦ భీదమునొందిరి పిచ్చలించుచున్. ౮౭౧

ఉ॥ గాయములందునుండి వడిఁ ♦ గాఁడి శోణిత ధారతోడ న
త్యాయత నత్త్వయుక్తుఁడు జ ♦ టాయువు చూడఁగ ముఖ్య ఖరాద్యన్న

క్తోయధి నుండి తెల్లనగు ♦ తోయదమొండు ద్రవంబు గొంచు నా
ప్యాయముగా జడిం గురియు ♦ వైనము దోఁచె నభస్థ్సలంబునన్. ౮౭

ఉ॥ ఊరుపు పుచ్చి కోపమున ♦ నుగ్రముఖుండయి పక్కి-జేఁడు దే
వారి భుజంబు లిర్వది న ♦ ఖావళి నుక్కుచు దూఁటి ముక్కు-తో
వారక తొక్కలం జఱచి ♦ వాని మహోజ్జ్వల తారహార యు
క్తాస్థిర విశాల వక్షమునఁ ♦ గ్రుబ్బిన కంకట మంటఁ జించఁగన్. ౮౮

చ॥ ఎరియుచు రావణుండు కతి ♦ నేషు శతంబునఁ బక్కి-తోని వే
ధురమును గాఁడ నేసిన ముహూ ర్తము లోనన నెచింతనొందు ని
ర్జరులును మోదిలం బులుఁగు ♦ రాయఁడు దైత్యుని వింటినారి ని
ష్ఠురమునఁ బట్టి లాగెఁ దన ♦ బంధుర చంచువుతో బలంబునన్. ౮౯

తే॥ ఈశుతోడఁ గె లాసంబు ♦ నెత్తినట్టి, లావరి శరాసనము నోట ♦ లాగి కొంచు
నింద్ర ధనువుతోఁ దెల్లని ♦ సాంద్రమేఘ, మట్లు వెలసె; నాతని బల♦మరయ వశమె?

మ॥ వెను చూపింపని వక్షముం బొరయు నా ♦ వేగంటిఁ బాఱంగఁ జే
సిన దైత్యేంద్రుని విల్లు శూలిధనువ్రం ♦ జెండాడు శ్రీరామ చం
ద్రున కుం దండ్రిగ నొప్పి యాజికి సుమి ♦ త్త్రింజైన పక్షీంద్రుఁ డు
క్కున నోటంగొని కాళ్లతో విఱిచె ది ♦ క్కుల్ చూచి మేల్మెలనన్. ౯౬

తే॥ లోక కంటకుఁడైన యా ♦ నాకవై రి, విల్లు ఱంగుట గని కోప ♦ వివశుఁడగుచుఁ
ద్రిపుర సంహరకారకో ♦ ద్దీప్తమైన, శరమువంటి శూలమువై చె ♦ జగము వడఁక.

ఉ॥ శూలము తన్ను చంపునని ♦ స్రుక్కక నీడజ రాజు కాంచి నా
మేలిమిఁ జూడుమంచుఁ గడు - మేకొని వక్షముతోడఁ దాఁకఁగా
వేలుపు లిద్ది సాహసము ♦ విస్మయ మంచు వచించి చేతులన్
బోలఁగఁ దట్టి కేకలిడి ♦ బోరన నార్చిరి మెచ్చులాడుచున్

చ॥ వెల చెలియింటికిం జనిన ♦ వేదను బోలె, సతీమతల్లి వ
ర్తిలని గృహంబునం దతిథి ♦ బృందమువోలె, బరేశు చింతయే
చెలువము గాఁగ నొప్పు ముని ♦ సింహునిగాంచిన యొప్పులాఁడి చూ
పుల వలెఁ, గ్రమ్మతిల్లె వ ♦ డిఁ బోయిన రావణు శూలమత్తఱిన్. ౯౫

చ॥ కినుకను వేఱుకై దువును ♦ కేలఁ గొనం గమకించు సంతలో
నన రథచోదకుం జదిపి ♦ నాలుక వెల్వడ మూర్ధ మూఁడ్చి రా
వణుఁడు కలంగి వందురఁగ ♦ వాని ముఖంబులు రక్తసిక్తమై

తే॥ విసరికొట్టిన తలఁగాంచి ♦ వెక్కసమగు, బిడియమును కక్కసంబును ♦ పెనఁగొనంగ
రావణుఁడు దండమునఁ బఱిఁ♦రాజుఁ గొట్టె, బర్వతమువలె భువిఁ బడెఁ♦బక్షితేఁడు.

తే॥ అంతఁ దీక్ష్ణదృష్టియును వె♦న్నంటఁ జాల, నట్టి వేగంబుతోఁ దానె ♦ స్యందనంబు
నడపుకొని పోయె దానవ ♦ నాయకుండు, సీత పుంటిపై నిప్పుంచు ♦ చెన్నుఁ గొంద.

ఉ॥ మ్రుక్కఁడి దైత్యుఁ డేగుటయు ♦ భూమిజ దుఃఖముఁగాంచి చెచ్చెరఁ
నిక్కిమహోద్ధతిఁ మెఱవ ♦ ణించుచు శోకము నొంద కమ్మ! యీ
టక్కరిఁ గూల్తు నేసని జ ♦ టాయువు దివ్యుల సంతసంబుతోఁ
నెక్కడ కేగెదంచు దను ♦ జేంద్రు శతాంగము నడ్డగించుచున్. ౮౮౩

చ॥ బలమున వాని దండమును ♦ పట్టి తటాలున లాగివైచి వా
ఁజులఁ దన శాత చంచువున ♦ జొత్తిలఁ బొడ్చి వధించె జీవితం
బులు గొను మృత్యుదేవతయు ♦ భూరిభయంబునఁ గేలుదోయి కం
పిలఁ గొనియెఁ రథం బవల ♦ భిన్నము చేసెఁ దదున్నతుల్ సెడఁ. ౮౮౪

చ॥ అరదము నుగ్గుచేసి భుజ ♦ హంకృతి మాపి శరాసనంబులఁ
గరముల నూడ్చివైచి రణ ♦ కర్మము సాగక చేసి లోభులం
బొరసిన ద్రవ్యరాశి క్రియఁ ♦ బొల్చు నిషంగములఁ సరాలునఁ
గెరలిపడంగ లాగికొని ♦ కీడ్పడఁ జేసె జటాయు వాలనిఁ. ౮౮౫

చ॥ చలమున వాని శీర్షములఁ ♦ జక్కఁగ మోఁది శ్రమంబు గూర్చి బా
హులపయి తొమ్మిపై శిత న ♦ ఖోత్కర శక్తిని ఱక్కిముక్కుతో
నలిగులిసేయ దైత్యకుల ♦ నాథుఁడు స్రుక్కుచు విహ్వలించుచున్
నిలిచినఁ గాంచి నీ బలము ♦ నేరుపు నింతయె యంచుఁ గేరఁగఁ.

క॥ ఉగ్రుఁడయి దైత్యనాథుఁ డు, దగ్రత హరుఁడిచ్చు చంద్ర ♦ హాసము పెలుచన్
వ్యగ్రమతిఁ బూని వానిని, నిగ్రహమున నేసె విబుధ ♦ నివహము బెదరన్. ౮౮౭

చ॥ అపజయ మెట్టిదో యెఱుఁగ ♦ నట్టి జటాయువు వృద్ధుఁడౌట మో
ఘపదము చేరువాఁడగుటఁ ♦ గ్రవ్య భుగీశ్వర చంద్రహాస సం
తపన మహోగ్రతన్ బలము ♦ దక్కి సురేంద్రుని వజ్రధారచే
విపుల గరుచ్ఛిదం బయిన ♦ పృథ్వి ధరం బనఁ గూలె నేలపై. ౮౮౮

చ॥ ఎఱకలు త్రుంగి మేదిని ప ♦ యింబడె గృధ్రవిభుండు దేవతల్
పరుగులు వాఁటి రెచ్చటికొ ♦ పార్థివనందన దిక్కులేనిదై
సురిఁగె నటంచుఁ జిత్తముల ♦ శోకము నందిరి తాపసేంద్రులన్
ఱెట్టిని సువర్ణ పుష్పములు ♦ దండడి రాలెను కంకరాజుపై. ౮౮౯

ఉ॥ రావణుఁడార్చె వాఁగుర ♦ నొఱంగి దగుఁబ్రాణ లేడివోలె భూ
దేవి తనూజ నివ్వాలత ♦ దీల్పుడె నూర్చె వడంకె నొచ్చె దుఃఖా
విల తప్తచిత్తయయి ♦ యూదరువో కొమత్రుంగిపోవఁగాఁ
దీవియవోలె నేలఁబడి ♦ తేఱుకి మిక్కిలి కుంది దూపిలెన్. ౪౯౦

తే॥ నన్నుఁ కాపాడ వచ్చిన ♦ నయగుణుండు, గృధ్రరాజు గతించె ది ♦ క్కెవ్వరింక
నను చు జానకి మిక్కిలి ♦ యంగలార్చె, నాదరువులోన వెల్లువ ♦ నలయుభంగి. ౪౯౧

చ॥ తెలివి యొకింత లేక గుణ ♦ ధీయుతు లక్ష్మణు పల్కులన్ని రా
కలనముచేసి కోపమునఁ ♦ గాఱులు పల్కితి సాగనంపి త
ల్ఫల మిపు డొందితిం దనిలి ♦ పాసటయైన జటాయు వీల్లేఁ గా
వల మది యెట్టి కష్టముల ♦ పాల్పడఁ జేయునో? యేమి చేయుదుఁ? ౪౯౨

చ॥ శరణ మొసంగి రక్షణము ♦ సల్పఁగ వచ్చిన యాతఁ డీల్గుటా?
నరకమునొందఁగాఁ దగిన ♦ ..ంబుడుదిండి జయంబు నొందుటా?
కరకరిపాపమే జయము ♦ గాంచునె? ధర్మమె యోడిపోవునే?
ధరఁగల సర్వశాస్త్రములు ♦ దబ్బఅలే? సుకృతంబు వ్యర్థమే? ౪౯౩

ఉ॥ కొంకక యేను బేలనయి ♦ కోరుటఁ బట్టియె దూరమేగు వీ
రాంకవరేణ్యులార! తగు ♦ న్యాయపథంబున నేగువారికిం
బొంకపు మార్గదర్శియగు ♦ పూతచరిత్రుఁడు తండ్రికంఁ బు ని
ర్వంకలఁ బ్రీతిశాలి యగు ♦ పత్నివరేణ్యుని చూడ రండిటన్ ౪౯౪

తే॥ క్రొత్తడి తనంబు చెడఁగొట్టు ♦ కొనకయుంట, నాశ్రయ మ్నే మెయె,వి ♦న్ననువు సెందు
రాముకోదండమునకు నే♦ రాణఁజొచ్చు, వంశమునకొ బ్బె నాచేటు♦వలసఁబబ్బు. ౪౯౫

తే॥ కొడుకుకై ప్రాణములువీడు ♦ కోసలేంద్ర!, మైత్రికై ప్రాణములుఁ వీడు ♦ మానసీయు
నజ్జటాయువు దివిఁబరి ♦ ష్వంగసుఖము, గొనఁగఁబలిచితే? లా నిన్ను ♦ గూడవచ్చె.

తే॥ ఒఱలుచిటులుండు జానకి ♦ నెఱకలు తెగి, వడు జటాయువుఁగని పోరి♦పయిని మట్టి
పెళ్లతో సంసమున నామెఁ♦బెట్టికొనుచు, నగరవీథిని పఱచె నా♦క్రవ్యభుజుఁడు ౪౯౭

తే॥ చెనఁటి యాకాశ వీథిని ♦ శీఘ్రగతిని, జరుగఁ గన్నులు మనసును ♦ గిరగిరమని
తిరుగ ధృతిచెడి ♦దిక్కు లు♦ తెలియకుండ, రన్నమఱచి జానకిచేష్ట♦దప్పియుండె. ౪౯౮

తే॥ పిదపనిసుమంత, తెప్పిలి ♦ విహగ విభుఁడు,మింటిదెనఁగాంచి దైత్యుండు♦మిగులవేగ
మునను జనకనందిని గొని ♦ పోవుటరసి,మనసు తపియింపఁగుంది యి♦ట్లనియెఁ దుదకు.

ఉ॥ లేరె రి తనయు లిచ్చట, రారె రి ధరాత్మజాత ♦ రావడి యడుపం
గ్రూరాత్ముల రాకాసుల, నేరీతిం గూల్చు వారొ? ♦ యెయ్యది తెరువో?. ౪౯౯

క॥ రాకాసులఁ బరిమార్పఁగఁ, గాకుత్థ్సులు జగతిబద్ధ ♦ కంకణులగుచో
సీకరణితగునె సీతకుఁ, గైకేయి కడంక యెంత ♦ గావించెఁ దుదిన్?. ౯౦౧

క॥ పరమాత్ముఁడె రాఘవుఁడై, పరఁగె నసురవధముసేయఁ ♦ బాపాత్ముఁడు కా
వరమున నిటువంచించెను, పురుషోత్తము నెదుట నిలువఁ బోలియకయున్నే?. ౯౦౨

క॥ నాముద్దుల తనయుఁడు శ్రీ, రాముఁడు రక్కసులనెల్లఁ - గ్రచ్చఱఁబంపున్
దామరస జన్మశాపము, చే మానిని దాఁక నెఱుచుఁ ♦ జెనటి యసురయుఁ. ౯౦౩

క॥ జనకజ రక్కసిచెఱఁబడె, ననిసేయఁగఁ దగినతెక్క ♦ లఱువ్వైనన్
వనితారత్న సతీత్వం, బనునెఱుకలు త్రుంగవనుచు ♦ నారట ముడిగెన్. ౯౦౪

ఉ॥ సత్వవ తగ్గి తెక్కలును ♦ జాఱఁగ సీత చెఱన్ వదల్పలే
కత్తిన సిగ్గు రాఘవుల ♦ యందలి ప్రేమయు మానసంబులోఁ
గ్రొత్తలువాఱ నిద్రగొను ♦ కోపునఁ గన్నులు మూసియుండె లో
నుత్తలపాటుతోఁ దెలివి ♦ యొయ్యనఁ దప్పకయుండె ధీరతన్. ౯౦౫

తే॥ త్వరగఁ బదిలంబుగాఁగ రా-వణుఁడుజనక,తనయఁగొనిపోయియామెను-తాఁకవెఱచి
విసమువంటి రాకాసుల - పెండుపడుమఁ, బాదినుంచె నశోకికా - వనమునందు. ౯౦౬

లక్ష్మణుఁడు రాముఁ గాసఁ బోవుట

తే॥ అచట హేమకురంగంబు - నంటిపోవ, నసఘురాఘవ ప్రేమంబు - నరసిరాఁగ
సీతయంపిన సౌమిత్రి - చెలువునింక, నరయఁబోదము వారల - మఱువనగునె? ౯౦౭

కు॥ జానకి నొంటిగ నిడుచుట, చే నేమగునో యటన్న - చింతను సీతా
జాని నిడఁ గాంతి మాసిన, యీనగరము వీడు - భరతు నంగముతోడన్. ౯౦౮

క॥ సాగరమున నౌకంబలె, వేగిరమున నడచి రాము - వీక్షించి మన
స్సాగరము నడఁచి పరిము, త్సాగరమున మునిఁగెఁగనులు - తనివింబొందెన్. ౯౦౯

కు॥ తడఁబడి భీతిం బొరయఁగ, నెడమగు మూరీచురవము - నెఱుఁగవిలీ వలనన్
బుడమి తనయ బెగడెడుసని,యెడఁదఁదలఁచు రాముఁడతని.నెలమింగనుచున్. ౯౧౦

ఉ॥ దేహముతోడ మానసము ♦ దీఱని విఘ్నమముంది వచ్చె సం
దేహముతోడ మానసము. ♦ దీఱని విఘ్నమమందు నాకడ
మోహముతోడ మానసము ♦ మూర్ఖులఁ దొందఱు పెట్టి పంప వై
దేహియె కారణంబగు ని ♦ ధిం దొలఁగింప జనుల్ సమర్థులే? ౯౧౧

చ॥ అని తలపోయు చున్న తన ♦ యన్నను డాసి నమస్కరింపఁగా
ననుజుని కౌఁగిలించుకొని ♦ యత్తరపాటుప వచ్చుటేలనన్

వినుటకు వింతయైన ధ్వని ♦ వీనులఁ జేరఁగ నుమ్మలించి మ
జ్జనని భయంబు నొందెఁ బలు ♦ చందములఁ దగవ్రాఁది పల్కినన్.

ఉ॥ నీవరశక్తి ధైర్యముల ♦ నేనెఱిఁగింప నినంగ నొల్లకే
పోవక యుందువేని పడి ♦ పోయెదఁ జిచ్చున నంచుఁ గానలో
దావముఁ గూర్చి పోవునెడ ♦ ధర్మము కాదని యందు నిల్వలే
కీవగ నామెఁగావ మది - నెంచితి నంచనుజుండు పల్కఁగన్. ౬౧౩

ఉ॥ చావఁగనున్నఁదప్పనొకో? - సంకటముల్ దొలఁగంగ నూఁకు నే
ర్పేవిధి లేని దక్కట! వి ♦ హీనమతిం బడరే న్నిజంబుగాఁ
గావలి లేనిచో నెడరు ♦ గల్గును వచ్చిన యాపదావళుల్
పోవవు వేఱుసేయుటకుఁ ♦ బూనిన సోఁకుల తంత్ర మియ్యదా. ౬౧౪

ఉ॥ నీయెడఁ దప్పులేదు గుణ ♦ నీరధి! ధీ రహితాత్మ సీత నీ
వాయెడఁ బల్కు పల్కుల న ♦ నాదృతి చేసెను నేఁదలంచి న
ల్లీయది పూని నన్ జెఱచె ♦ నే యని యెన్నఁడు నేని డెంద మ
త్యాయతమై కలంకమతి ♦ నందని రాముఁడు కుండె నెమ్మదిన్. ౬౧౫

ఉ॥ కాలము ప్రోవఁగా ఫలము ♦ గల్గము జానకిఁ గాంచు పిమ్మటన్
దూలును చింత వేఱొకట ♦ దోరదయంచు వచించి క్రించరన్
జాలగ దవ్వు నారసము ♦ చందమున న్నడతెంచి లోల వ
క్రాలక సీతయుండిన మ ♦ హావనముల్ దరిసించి యయ్యెడన్. ౬౧౬

శ్రీ రాముఁడు సీతలేమికిఁ జింతయిట.

ఉ॥ శ్రీరఘువీర శేఖరుఁడు ♦ చింతను పర్ణకుటీరమందు కాం
తారమునందు నెచ్చటను ♦ ధారణి కన్యక జాడ గానక
ల్లూరక ప్రాణముల్ విడిచె ♦ నో తిలి కాయము జీవువీడి సి
స్సారత నొంది పిమ్మటను ♦ సంకట మందుచు రోయు నెవడిన్. ౬౧౭

ఉ॥ జీవితవాంఛపై నిసుగు ♦ చెందిన రాఘవ సార్వభౌముఁడ
ద్దేవిని కానమి న్నిలిచె ♦ దివ్యనిధిం దనకంచు డాఁపఁగాఁ
జేవిడఁ జోరుఁడొక్కరుఁడు ♦ చేరి ధరాస్థలిఁ గెల్లఁ గించి కొం
పో వెతనొంది దిగ్భ్రమము ♦ పొందె యలంగెడు దీనుఁ నెవడిన్. ౬౧౮

చ॥ తిరుగఁగఁ జొచ్చె భూమియు న ♦ దీనదముల్ కడు సంచలించె సా
గరములు ఘూర్ణిలెన్ గిరులు ♦ క్రక్కదలెన్ దొలివేల్పు కన్నులుం
దిరిగెను సూర్యచంద్రులును ♦ దిక్కఱి త్రోవలఁ దప్పినారు శ్రీ
వరుఁడు తపింప నెయ్యది ధ్రు ♦ వంబుగ నిల్వఁగఁ జాలుఁ జెప్పుమా!:

శా॥ కోపంబూనునొ పాడిపై? దనదయం ♦ గోపించునో? పాపమున్
గోపంబారఁగఁ జూచునో? త్రిదశులం ♦ గోపించునో? వానులం
గోపస్ఫూర్తిని కాంచునో? శ్రుతుళపై ♦ గోపించునో? వేనిపై
గోపంబూనునొ? యేమియౌనొ? యనుచుం ♦ గుందెఁ జగజ్జాలముల్.

చ॥ సకలము డింది లోకవిభు - చక్కని గర్భము సాచ్చుకేళలో
గకవికచెంది లోకములు - క్రన్న విపర్యయ మొందుకై వడిఁ
సకల జగచ్ఛరణ్య గుణ - జాలుని రాము మనంబు వేఁగఁగా
మెకములు కొండలుం జనము - మేదిని నాకము చెందె దుఃఖముఁ. ౯-౭౧

ఉ॥ కాంచుము తేరి చక్రము ది - గంబడి పోయినదారి యియ్యెడఁ
గాంచును దేవిఁ దాఁక భయ - కంపితుఁడై భువిఁ బల్లగించుటల్
కాంచఁగరాదు కార్యమిటఁ - గాడ్పడి యజ్ఞులపోల్కి నిశ్చిన
కాంచఁగ నోను వాఁకు దవు - గాఁ జను ముందని లక్ష్మణుండనన్. ౯-౭౨

రామలక్ష్మణులు సీతను వెదకుచుఁబోవుట.

చ॥ సరియని రామచంద్రుఁడును - చయ్యన నాయుధముల్ ధరించి పెం
దెరువును పట్టి వ్రాఁకు లవ - నీ ధరము ల్నలఁగంగ వేగమై
నరదము భూమిమీఁదఁ జని - నంతకు దుర్గమ కాననస్థలిఁ
దరియుచు దాఁటుచుం గడఁక - తక్కక యేగె ననుంగుఁదమ్ముతోఁ. ౯-౭౩

చ॥ ధరణి శతాంగ చక్రముల - దారియు గుర్తులు తేలిపోయి యం
బరమున నేగినట్లు సడి - సాఱుటచే వ్రణమందు నీఁటి పో
టారసిన లీలఁ దోఁపఁ గన - నోపుట కెయ్యది మార్గమంచు నం
బురుహావిలోచనుం డనఁ బ్ర - పూర్ణ గుణాంబుధి లక్ష్మణుండనున్. ౯-౭౪

శా॥ అన్నా! చూడుము తేరు దక్షిణదిశా - ప్రాంతానకుం బోయిన
ట్లెన్నంగాఁదగు నీశరంబు పొడవే - యీవ్యోమ మార్గంబు నీ
కన్నుల్ బాష్పము గార్చుచుండ నెదియుం - గాన్పించునే? పోదమీ
తెన్నుంబట్టి యుదంతముల్ తెలియనౌఁ - దెల్లంబుగా మీఁదటన్.

చ॥ అన నది యుక్తమంచు వసు - ధాధిప వర్యుఁడు తమ్ముతోడ యో
జనములు రెండు దాఁటిచని - చక్కటి నొక్క-నగేంద్రమే ప్రభం
జనహతిఁ దల్లక్రింపులుగ - జాఱినకై వడి వీనెకెక్కి మొం
డనువుగ ధారణిం బడుట - యల్లనఁ గాంచెను సంశయించుచున్. ౯-౭౬

చ॥ కని జనకాత్మజాతకయి - కయ్యము గల్గిన దియ్యెడఁ భరం
బున దనుజాళితో విబుధ - ముఖ్యులకంటెఁ దలంచి తుండ మ్ము

ర్దనమునడాలు ప్రీలఁగని - తద్దయుఁ గన్నుల బాష్పబిందువుల్
తొనఁకఁగ లక్ష్మణుఁగని సు - దుఃఖముతో రఘురాముఁ డిట్లనున్. ౨౬౭

చ॥ అరయుము లక్ష్మణా! జనకుఁ - డైన జటాయు కరాళ తుండ దు
ర్భరహతిచేతఁ ద్రుంగినది - రాజిత సత్త్వముచే నెదుర్చు న
ప్పరమగుణాబ్ధి కేమిగతి - పాటిలెనో? యొకరుండు దేహముఁ
వరలెను వార్ధకాసఁ బలు - వత్సరముల్ కడద్రోచె నావుడున్. ౨౬౮

ఉ॥ మంచిదె తండ్రి చాల మతి - మంతుఁడు వృద్ధుఁడు సత్త్వశాలియుఁ
గ్రంచరనేగి యాతనిని - కాంతము వారల నడ్డగించుచున్
మించి నిశాటులం దునిమి - మేలుగ సీతచెఱఁ వదల్చు యో
చించుచు నిట్టులుంట సుగ-సే యని తమ్ముఁడు పల్క రాముఁడున్. ౨౬౯

ఉ॥ జాలమొసర్పకేగుటయు ♦ చక్కటియంచుఁ దలంచి భూమిపై
గాలివలెం జరించుచును ♦ గాలిపటంబు క్రియఁ భజించి జం
ఘాలురు రామలక్ష్మణులు ♦ కార్ముకమొక్కటి ఘింద్రచాపముం
బోలెఁ బయోధి వీచికయుఁ ♦ బోలెఁ దునుంగుట గాంచి రచ్చటన్. ౨౭౦

ఉ॥ తమ్ముఁడ! కాంచితే ధనువు ♦ ధారణిఁబడ్డది దేవదానవుల్
క్రమ్మ పయోనిధిం జిలుకు ♦ కవ్వపుఁగొండను బోలు సత్త్వుఁడుం
దమ్ములపొందుఁ బోలిన ప్ర ♦ తాపము గల్గిన యజ్జటాయువే
యమ్మొయిఁ ద్రుంచెనంచు సమ ♦ రావనిఁజూచుచుఁ బోయిరిద్దఱున్. ౨౭౧

తే॥ మతియుఁగొంతదూరముపోయి ♦ మరలఁగనిరి, నూలమొక్కఁడునారాచ ♦ జాలమున్న
తూణములు రెండు కొండల ♦ తుండులట్లు, పడి విరాజిలు టాశ్చర్య ♦ భరితులగుచు.

తే॥ మతియుఁగొంతదూరముపోయి ♦ వెఱఁగుగొలుప, సూర్యచంద్రులురిక్క-లు ♦ సారిదిఁజేరు
కరణినున్న బొందడమును ♦ కానయెల్లఁ, గ్రమ్మకొనఁ జిల్చివైచుట ♦ గాంచిరచట. ౨౭౩

తే॥ పవన జవన తురంగముల్ ♦ పడినచోటు, సారథియుఁ దలదెగిపడి ♦ చచ్చుతావు
వానియనుచరుల్ కెడసిన ♦ తానములును, పంక్తికంఠుఁడు సోలిన ♦ పట్టుగనిరి. ౨౭౪

తే॥ ప్రళయవేళను భానుబిం ♦ బములు పెక్కు-, లుర్విఁగూలిన కరణి ర ♦ తోన్నిజ్వలత్ప్ర
శస్తకుండలములు విభూ ♦ షణచయంబు, తెరలుటంగని కేలువి ♦ దిర్చికొనిరి. ౨౭౫

తే॥ అంగదములు కుండలములు ♦ హారరత్న, మకుటములు పెక్కు-లున్నవి ♦ మనజనకుఁడు
వృద్ధుతోఁ బోర నిల్చిన ♦ వీరవరులు, శరభములఁ బోలుపెక్కం-డ్రు ♦ జాడ దోచె. ౨౭౬

తే॥ శ్రీశుఁడిట్లన లక్ష్మణ ♦ సింహమునిని, తలలుచేతులు పెక్కు-లై ♦ తనరుకతన
తండ్రితోఁ ననిసేసిన ♦ దైత్యవరుఁడు, దశముఖుండని నామదిఁ ♦ దలఁతు ననియె

తే॥ తమ్ముపలుకులు నమ్మిడెం ♦ దమ్ముకనులు, నిప్పులురలంగఁ జూచుచు ♦ నెగచినడచు
రఘువరుండు రుధిర సాగ♦రమునఁదేలు,నురుతరాద్రినాఁజనుజటా♦యువునుశాంచె.

జటాయువుంగాంచి రాముఁడు చింతిలుట

ఉ॥ త త్తఱమంది రాఘవుఁడు ♦ తామరతోకులవంటి కన్నులం
జొ త్తిలు బాష్పముల్ తెరువు ♦ చూపఁగ నీయక యడ్డువెట్టఁ దా
నొ త్తిలి తండ్రికై వడిన ♦ సూత్కర వైఖరి నొప్పు పక్షిరా
జో త్తముపైఁ బడెన్ భవు ♦ లోచ్చయమందొక యంజనాద్రినాన్. ౯౩

తే॥ గడియసేపు రాముఁడు ఘమ్మ ♦ గాంచి యుండె, లక్ష్మణుం డశ్రుమిళిత జ♦ లంబుచల్ల
నలినదళలీల గల నయ ♦ నసులుదెఱచి, మెల్లమెల్లన నిట్లని ♦ పల్లటిల్లె ౯౪

చ॥ పితరులఁ జంపుకొంచుఁ ♦ బృథివీస్థలి నెవ్వఁడు తోల్లి నావలెన్
బ్రతికెను?మున్నె కన్నపితృ ♦ పాపుని వీడితి మాకుఁగాఁగ నీ
తతి నసువుల్ త్యజించితిని ♦ తండ్రివి నీవు నిఁకేవి దిక్కు? దు
ష్కృతినగునేను మీయెడఁ బ ♦ రేతవిభుండనుగా జనించితిన్. ౯౫

చ॥ జననిని బోలు ప్రేమగుణ ♦ శాలివి భావి నెఱుంగ కిట్టులే
నసయము నొందితిన్ దెలివి ♦ నందని జాలకి కీడుద్రోవఁదో
డెనయక యొంటిమై నిడుమ ♦ నెన్నక మిత్రఋణంబు దీర్చితో
క్కనికిగాని నేనిఁక వ ♦ గం గడియించుట యే ఫలంబుకై?. ౯౬

ఉ॥ ఏనును తుచ్ఛజీవనుల ♦ సీఁగియె యుండును చూడలేని న
న్నోనుల దుఃఖముల్ దొలఁప ♦ మాటయొసంగితిఁగాన జీవముల్
పూనినవాఁడ ప్రాణివలెఁ ♦ బోల్చి సుకృత్యము చేయకున్నచో
నీనరజన్మముక్ నిలుప ♦ నిచ్చవహింప ధరాతలమ్మునన్ ౯౭

చ॥ తరుణి చెఱం దగుల్పఁడుట ♦ ధర్మగరిష్ఠుని నిన్నుఁ జంపు ము
ష్కరుఁ డసువ్రూని యుండుటయు ♦ గాదిలి తండ్రివి మమ్మువీడుటల్
మెఱమెఱనింప హా స్తమున ♦ మేరువువోలిన విల్లువ్రూని చి
త్తరువు క్రియం జలింపక వి ♦ తంబజి నిల్చిన వాఁడఁజెల్లరే!. ౯౮

మ॥ ననుపోల్కిరితిగల్గు వారు గలరే - నాఁజెంబుగాఁ బ్రాకృతం
బనుభోగించుచునున్న సీత గనుగో - నవ్యాహృతైశ్వర్యముల్
దనరంజూపి కృతార్థతంగొను మహా - తాత్మ! యొక్కనీచుండు ని
న్నసుమానింపక కూల్చిపోవ సిఁక శౌ - ర్యం బుండియుం గాల్పనే? ౯౯

తే॥ పలువితంబుల నృపుఁడిట్లు - పనవిచిత్త, వికలతం జెందె;సౌమిత్రి - వెగడుకుడిచె;
నపుడు సుంత తెలివినొంది-యండజేంద్రుఁ, డూర్పుపుచ్చుచు నిర్వర.నొగినిగాంచె.

తే॥ రాఘవులఁగని సమ్ముద - ప్రసములుగురియ, తెగినఱెక్క-లు ప్రాణంబు - తివిరిన ప్ర
భువనములఁ బొందుపోలికఁ-బొంగినింద-పాపివై చితిననియల్లఁ-బలుకఁదొడఁగె. ౯౪౭

జటాయువు రాములక్ష్మణులకుఁ గర్మప్రభావము దెలుపుట.

ఉ॥ పుణ్యచరిత్రులార! పొలి ♦ వోవు శరీరము వీడ నుంటి నా
పుణ్యవశంబునం దెలియం ♦ బొందితి మిమ్మని చేరఁ బిల్చి యా
పుణ్య జనేశు శీర్షములఁ ♦ బొడ్చిన ముక్కున భానువంశ రా
డ్జన్యుల మస్తకంబుల రు ♦ టంబుగ మూర్కొని వెండి యిట్లనున్. ౯౪౮

ఉ॥ వంచనచేత జానకికి ♦ వచ్చె దొసంగని మున్నె యెంచితిఁ
జంచలనేత్ర నొంటి నుట ♦ జంబుస వీడితిరేల? యన్న ధ
ర్మాంచిత మూర్తి లక్ష్మణుఁడు ♦ హావడి కారణమెల్లఁ దేట గా
వించి వచింప నాతఁడును ♦ వీనులు క్రుంగ వినంగ లేమికిఁ. ౯౪౯

తే॥ వెండి మోమును గన రామ♦విభుఁ డెఱింగి, తెలుసఁ జెవికిడ సౌమిత్రి♦తెలియఁ బలుక
విని గ్రహించి కుమారులు♦వెగడు పడక,యుండునట్లు పల్కఁగ నెంచి♦యెయ్యనియె

తే॥ క్రొత్తగా నొక్క-రెద్దియుఁ♦గూర్పలేరు, జన్మ సుఖ దుఃఖములు కర్మ♦సంచయమునఁ
గలుగు నని యెఱుంగక యున్నఁ ♦ గర్మములను, బుద్ధిచే జయించుట యెట్లు♦పొసఁగు

చ॥ విధి కృతమంచు నెంచఁదగు ♦ పీడలు గల్గినవేళ మానసం [జెపుఁడ? ౯౫౧
బధికముగాఁ గ నొవ్వఁ దన ♦ యక్క-ఱ మానుట ధీరధర్మమే?
బుధనుతమైన లోకమును ♦ పోఁడిమి సృష్టి యొసర్చి నట్టి యా
విధికిని మస్తకం బొకటి ♦ వీడఁగఁ జేసిన కర్మ మల్పమే?. ౯౫౨

మ॥ సుఖదుఃఖంబులు గల్గువేళ తొలఁగం ♦ జూడంగ నౌనట్టిదే?
మఖ విద్వేషి కపాలియై తిరియఁగా ♦ మార్పించె రాహు గ్రహ
ప్రఖరాళీ గ్రసితుల్ రవీందులు, చెడున్ ♦ వర్ధిల్లు శుభ్రాంశుఁడీ
నిఖలాండంబులు కర్మచేతఁ బొడమున్ ♦ నిల్చున్ నశించున్ దుదిన్.

కే॥ చెడుగులు వచ్చుట తీఱుట, పుడమి జనుని పూర్వ కర్మ ♦ ముల నగు నిక్క-ం
బిడుమల నింద్రుఁడు పెక్కు-లు, కుడువఁడె తొలి? మీరు వినరె♦గురుశాపమునన్?.

ఆ॥ సాటిలేని మోఘ ♦ శంబరాసురునిచే, నిర్జరాధిపుండు ♦ నింద నొంద
నపుడు వానిఁ గూల్చె ♦ నజు పట్టి మితండ్రి, కర్మవునన యిన్ని ♦ గలుగుఁ జువ్వె.

ఉ॥ వీరవతంస! జానకిని ♦ వీడుటయున్ దనుజాళి ధర్మ్మవ్రు
మీఱి చరించి త్రెంచుటయు ♦ మిక్కిలి ఖేదము సంఘటించె నీ
ధారణి సజ్జనావళికి ♦ దానిఁ దొలంపుము క్రూరదైత్యులన్
ధీరత సంహరింపుము క ♦ దింపుము కీర్తిని నిల్పు ధర్మ్మమున్. ౯౫౬

ఉ॥ భూమిఁ బెకల్చి యెత్తి కొని ♦ భూమిజఁ గైకొని పోవుదైత్యు నా
స్థేమముఁ జూపి పోరితిఁ దు ♦ దిన్ దనుజేంద్రుఁడు శంభుఁ డిచ్చుప్రో
ద్యోమ కరాసిచే జతను ♦ వీసరవోవఁగ నిట్లు చేసె నా
కీ మరణార్తి గల్గినది ♦ యిప్పుడె రాజకులావతంసమా! ౯౫౭

శ్రీరాముఁడు దివిజులపైఁ గినుకఁ గొనుట.

క॥ అమాటలు చెవిఁబడ శ్రీ, ధాముని కనుదోయి రక్త ♦ధారలఁ గురిసెన్
భీమముగ భ్రుకుటి ముడివడె, ధూమముతో నగ్నిలే చెఁ ♦ దొట్రిలె జగముల్. ౯౫౮

చ॥ నిలుకడ దప్పె ధాత్రి ధర ♦ నీ ధరముల్ పెటిలెన్ దినేశ చం
ద్రులు గ్రహముల్ గతుల్ బెడియఁ ♦ దోయజగర్భుఁడు లెక్కఁ జెన్ జగ
ద్వ్యలయము నాకము న్వడఁకె ♦ దిగ్గజముల్ బెదరెన్ సమస్తముం
దెలిసికొనెన్ రఘుప్రవరు ♦ దీపిత నత్త్వపరాక్రమ స్థితుల్. ౯౫౯

తే॥ ఎవరిపై వ్రాలునొక్కొయీ♦యీర్ష్యయనుచు,జగములెల్లను బెగడొంది♦సంచలింపఁ
బూగయు నిప్పును వెలువడ ♦ భూరి భీక, రముగ నట్టహాసంబుతో ♦ రాముఁ డనియె.

చ॥ తెలివి యొకింతలేని యొక ♦ తెక్కలి దైత్యుఁడు నాసతీమణిన్
బలమునఁ గొంచుఁ బోవ నొక ♦ పాటిగ మీరిటు గాఁగ సుంతి నీ
తిలని దిశావృతంబు జగ ♦ తీ తలముం గని యూరకున్న ది
ప్యులఁ బరిమార్తు నిప్పె కని ♦ యూఱట నందుమ తండ్రి! యీయెడన్.

ఉ॥ రిక్కలు రాల సూర్యుఁడును ♦ ప్రేల సభస్థ్నలి నిప్పుగ్రమ్మఁగా
నొక్కటఁ బంచ భూతములు ♦ నుర్వి చరాచర జీవ కోటులున్
స్రుక్క సమస్తలోకములు ♦ చూర్ణముగా దిశలుం బగుళ్లుగా
నుక్కటి బ్రుంగుచుండఁగ స ♦ మిత్తునకతన్ గను తండ్రి! యిత్తఱిన్.

చ॥ అని రఘుపుంగవుం డడర ♦ సంబుజ మిత్రుఁడు మేఘ మండలం
బున నడఁగారె దిక్కరులు ♦ పొక్కుచుఁ బాఱె జగంబులెల్ల జం
కెనయును బిమ్మిటిం గొనిన ♦ ఖేదము చెప్పఁగ నేల? దిట్ట ల
ట్లున్మణుఁడును జంకెనన్న నుడి ♦ చాలదొ? తక్కటి యేల పల్కఁగన్?. ౯౬౩

జటాయువు రామునకుఁ గర్తవ్యము దెలిపి ముక్తుఁడగుట.

ఉ॥ రాఘవు కోప జృంభణ భ ♦ రంబు జటాయువు గాంచి యిట్లనున్
నీ ఘనకోపముఁ విడుము ♦ నిర్జరులుఁ ముని చంద్రులుఁ వరా
మోఘు భవద్బలంబుసన ♦ మోఱుకు సోఁకుల పోరుసేఁగి దుఃఖ
ఖౌఘములం ద్యజింతురు దు ♦ రాత్ముల వేఱొక రీతి దోర్తురే?. ౯౬౮

చ॥ అజుని వరంబుచే మదము ♦ నంది దురాత్ముఁడు చేయు చేఁత ల
క్కజముగ నాయెడం దెలిసెఁ ♦ గాదె? మఱొక్కటి యేల చూపఁగన్?
భుజగులు వేల్పులు న్నరులు ♦ పూజ్యుఁడు బ్రహ్మయు వానిసేవలన్
గుజగుజలోవ, ధర్మమును ♦ గోరి చరించెడు వారలుందురే?. ౯౬౯

ఉ॥ వైరులయొద్ద సేవకుల ♦ వైఖరి స్త్రీలనలెం జరించుచున్
భూరి సుఖంబుల న్విడిచి ♦ పోక్కుచుఁజావక వేల్పు లెల్ల ముఁ
శ్రీరమణుండు పాల్కడలిఁ ♦ జిల్కిన వేళ ననుగ్రహించి దే
వారుల నేమఱించుచు ద ♦ యఁ సుధ యీయఁగ నుండి రింతకుఁ.

ఉ॥ బావలు బలాఢ్యులార! వర ♦ వర్ణినిఁ గాసల కొంటి డించి మా
యా హరిణంబు వెంటఁ జని ♦ యచ్చపు మీకులగౌరవంబు సం
దాహా మొనర్చినార లది ♦ తప్పక మీదగు తప్పుగాక సం
దేహములేల? మాసప్రులు - డెప్పిన వారల నేరమానొకఁగే? ౯౭

ఉ॥ కావునఁ గోప మండకుము - కాంతె యరుంధతి వంటి సీత దుఃఖ
భావలిఁ బాపి వేలుపుల ♦ యంగద క్రుంగఁగఁ బాఁడి వర్ధిల
రావణుఁ గూల్చి లోకముల - రక్షణసేయుము యంచుఁబల్కి- తా
పావిల మానసుండయి ద ♦ యాళు జటాయువు మూసెఁగన్నులన్.౯౭౮

మ॥ విహగశ్రేష్ఠు వినీతి సంభృత వచో ♦ విన్యాసపుఁ మూర్ధమం
దహశేషాన్వయుఁడూనె నాత్మ పితృవా ♦ క్యాళింబలెఁ; ధర్మ సం
గ్రహమఁ దైత్య వధంబు ముఖ్యమగు నా ♦ కర్తవ్య మిచ్చోఁ గ్రుధా
బహుళ వ్యాహృతులేల యంచు నుడిగెఁ ♦ బ్రజ్ఞాయుతుండై వెసన్.

మ॥ శ్రమగొన్నారలు బాధ నొందితిరి ని ♦ శ్శాంతిం గొనుం డేను పో
డిమి మీయాజ్ఞ శిరమ్మునం దునుచు కం ♦ కేఁ వేఁటు నాకేది మో
దము గల్గించును? సీత నెచ్చటికి నా ♦ దైత్యుండు కొంపోయెఁ? ద
ల్తెమముం దెల్పుఁడు నా జటాయు వలసెన్ ♦ దప్పెన్ స్మృతిన్ మీఁదటన్.

మ॥ అరవిందాసన శంకరాదులును సర్వా ♦ మ్నాయముల్ వేని పా.
ద రజంబుం గనుఁగొంటకై శ్రమములఁ ♦ దైవాఱఁగా నోర్చియున్

బొరయం జాలమో యట్టి రామ చరణా ♦ బుల్ గాంచి ధన్యాత్ముఁడై
దొరసెఁ శాశ్వతమోక్ష లక్ష్మి నిహగేం ♦ ద్రుం డాత్మ సాక్షాత్కృతిఁ.

మ॥ అటఁ బక్షీంద్రుఁడు ముక్తినొందఁగ నిలిం ♦ పాదుల్ రఘుశ్రేష్ఠు లు
త్కట శోకావిలచిత్తు లెరి యల కాం ♦ తార ప్రదేశంబు నం
కట పాటొందె మృగాళితోఁ దరులతో ♦ హ్మా భృత్సమూహంబుతో
బటు దుఃఖంబున శీర్ష్మమందు కరముల్ ♦ బంధించె లోకావభుల్. ౯౭౨

మ॥ శ్రమలం బొందితి దుష్టరాక్షసునిచే ♦ శౌర్యంబు గోల్పోయితిఁ
దమినై ఘోర తపంబు సేయుమన? చై ♦ త్యశ్రేణి మర్దింతునా?
యమినై ప్రాణములం ద్యజింతునన? మహా ♦ యం బెయ్యదో తెల్పు శ్రీ
యములం గూర్చెడు తండ్రిఁ గోలుపడి యె ♦ ట్లంకింతు జీవంబులఁ?.౯23

మ" అను నన్నంగని తమ్ముఁడిట్లను మహా ♦ త్మా! నిత్యతేజా! పురా
తన కర్మంబుల నింద సేయఁ దగునే? దాయంబు రెచ్చెన్ జిం
తను పొందఁ ఫలమున్నె? రక్కసులఁ గ్రో ♦ ధం బాఱఁ జక్కాడి యా
వెనుకఁ దుఃఖము నొందఁగాఁదగు మదిఁ ♦ వీక్షింపుమా తత్త్వముఁ.

శా॥ అన్నా! మీరు మదిం గలంగి కడు నై ♦ న్యంబూని విభ్రాంతి నా
పన్నుఁ మావదినెఁ విడఁ దలఁతురే ♦ బుద్ధీకృతఁ? బుద్ధి సం
పన్నుండా మనతండ్రి గీటడఁచు క్ర ♦ వ్యాదుఁ వడిం జంప కి
ట్లెన్నఁ శోక పయోధిఁ గ్రుంకుచుఁ దపం ♦ బే కొంటయు బోలునే?

మ॥ అనుజ శ్రేష్ఠుని వాక్కులాలించి విని ♦ దైన్యంబుఁ విసర్జించి యా
దనుజ శ్రేణి నభించుటే తగవుగాఁ ♦ దర్కించి సౌమిత్రితో
మనుజాధీశుఁడు పల్కు నీతనికిఁ నం ♦ స్కారంబు గావింతమా
తనుజన్మ ల్వలె నార్ద్ర దైహికములం ♦ దాత్పర్యమేపారఁగఁ. ౯౭౬

తే॥ అని యగురు చందనేంధనా ♦ లరసి తెచ్చి, వేర్చి దర్భలు పఱచి పై ♦ విరులు సల్లి
యరణి మథియించి యనలంబు ♦ నెరియఁజేసి, నిమల జలమున స్నానాది ♦ విధులుదీర్చి

చ॥ కరములఁ బట్టి యెత్తి తగఁ ♦ గాష్ఠము సేర్పునఁ జేర్చి వేద వి
ద్వరుఁడు రఘూద్వహుండు శ్రుతి ♦ పద్ధతిఁ దక్కకచేసి యస్వల
శిరము కెలంకునం గొఱవిఁ ♦ జేర్చి దహించి కొలంకులోనఁ గ్రుం
కి రహిని తర్పణాదులను ♦ గీష్పడ కుండఁగఁ జేసి నెమ్మదిఁ. ౯౭౮

తే॥ పితరులకు నెల్లఁ దర్పణ ♦ నిధులు తీర్చి, యించుక జలంబు తాఁ ద్రావి ♦ తృప్తికొంద
బ్రహ్మ మొదలుగ నెల్ల జీ ♦ వ ప్రతాన, మునును సంతృప్తిహొందుచె ♦ మోదగుంది

ఘ॥ జయ శీలుండగు రామ భూవరుఁడు ఈ ♦ స్త్ర ప్రక్రియల్ దీర్చి సం
శయముల్ మాని నిశాట మర్దన మహా ♦ సక్తిం బ్రకాశింప ని
శ్చయ సంతోషమునఁ దలిర్చెఁ గ్రతు భు ♦ క్సంఘంబు, భానుండుఁ ద
త్క్రియఁ దానుం బొనరింప నేగెనన గ్రుఁ ♦ కెం బశ్చిమాంభోనిధిఁ. ౯౮౦

౯ అయోముఖి పటలము (౧౦౧)

చ॥ సరగున రామ లక్ష్మణులు ♦ సంజను తత్ఫలి వీడి కారు చి
చ్చు రవులు వెల్లుచేఁ దెరువు ♦ చొప్పు గనంబడ నొక్క నల్ల నౌ
గిరివరమందు చేరి రటఁ ♦ గీలొక్కనె నింద్రు జయించి రేఁగు రే
దిరుగుడు మూఁకలట్లు కడుఁ ♦ దెట్టియలై యిరు లగ్గలించుచున్. ౯౮౧

ఉ॥ అయ్యెడ కానలుఁ గిరులు ♦ సన్నియుఁ దేనియ చింది వాఁగులఁ
గ్రయ్యఁగ మఃఖమొందు క్రియఁ ♦ గాసఁగ నయ్యెను వారి చింతతో
నెయ్యి జటాయుపాతమును ♦ నిండిన కోపము నాన తెల్వియుఁ
డయ్యుటయుం బెనంగొని యె ♦ డందల మిక్కిలి నొంచి యూరిచెఁ. ౯౮౨

మ॥ ఘన విజ్ఞానము లేని మూఢుఁడు తగం ♦ గర్మంబుచే నొందు సం
జననంబుంబలె రేయియుఁ, ఘృతము నో ♦ జం బోయ వర్గిల్లు న
గ్నిని పోలెం గడు వేఁడి యూర్పులు పెరిం ♦ గెఁ, నిద్రరాదయ్యె రా
ముకు న్నిందిత రీతి దార జనకుల్ ♦ పోరాములం బొందుటఁ. ౯౮౩

రాముఁడు సీతం దలంచికొని పరితపించుట.

రాము నేత్రపద్మంబులు ♦ రాత్రులందు, ముడుఁగకుండుట సీతయఁ ♦ జడధి కన్య
వీడి యుంటకో? తన్ముఖ ♦ చంద్రుని చూడఁ, కుంటవలననో? మది తన ♦ యొద్దలేదో?

తే॥ అతని కన్నుల మ్రోలఁ గన్పడి ♦ నట్లులున్న వసుంధరా
సుత వరాకృతి కప్పు కుప్పలు ♦ శోషిలం బొలుపారెఁ దా
మతిని నిబ్బరమంది లక్ష్మణు ♦ మాడ్కి నెప్పలు వ్రాల్పఁ క
ట్టలితివ రూపు నిమేషణ స్థితి ♦ నంది కాంచుచు నుండఁగఁ. ౯౮౪

తే॥ మైథిలాత్మజా శోభాయ ♦ మానమైన, మోము గాంచితి నని తాను ♦ మురియుసట్లు
మలయపవనసర్పముప్రాకు♦మలచఛ్ఛాయను, కాంతిగల చంద్రబింబంబు♦కానఁబడియె.

చ॥ అతనుఁడు పొంచియున్న తెర ♦ నవ్వలఁ ద్రోచి జగంబు లెల్ల నా
యతమతిఁ గాంచు చట్లులు ర ♦ యంబుసఁజేసిన చంద్రకాంతు లు
ద్ధతి భుజగంబు ఘోరవిష ♦ దంష్ట్రలతోడ వియోగ బాధిత
ప్రతిని కాటువై చి ఒలు ♦ వంతలు గూర్చెడు నట్లు లేపరే. ౯౮౫

చ॥ జనకజ లేని చింతయు వి ♦ నంబును చల్లెడు చంద్రుపీడయుఁ
బెనఁగొన నేమిదోఁచక వి ♦ భిన్నతనొంది ఫణీంద్రువంటి ప్ర
న్నని మృదురోమరాజి నలి ♦ సమ్మును మించిన మోము పాలఁ బో
లిన పలుకుల్ గలట్టి లవ ♦ లీ లలితాంగిఁ దలంచి కుందుచున్. ౯౮౮

క॥ పెదవులఁ గఱచుచు నిట్టూ, ర్పొదవ భుజము లదర నిన కు ♦ లో త్తముఁడు మదిఁ
మదగజము విటిచివై వఁగఁ, గుదివడు లేఁ గొమ్మవంటి ♦ కోమలిఁ దలఁచుఁ. ౯౮౯

ఉ॥ వంచిన నింటితోఁ వడిగ ♦ వచ్చును వచ్చునటంచు దిక్కులం
కించుచుఁ జూచె నేమొ కిల ♦ కించితవర్ణన నంచు లోన భా
వించుచు వార్ధిపై నిరియు ♦ వీచికలంబలె నెచ్చుతగ్గుగా
వించెడు నూర్పుతోఁడఁ బల ♦ వించె మదిం బయ లుబ్బకుండఁగన్. ౯౯౦

తరల॥ మెఱుపుఁ బోలిన వక్రదంష్ట్రలు ♦ మీఱు భీకరరూపుఁడై
వెఱపు పుట్టఁగ నిల్మునిల్మని ♦ వెక్కసించుచుఁ బంక్తికం
ధరుఁడు డాసినవేళ జానకి ♦ తత్తఱించెనొ? సోలెనో?
విరవిరం గొని విహ్వలించెనొ? ♦ భీతి నన్ను తలంచెనో? ౯౯౧

తరల॥ విషధరంబు గ్రసించుచుండఁగ ♦ నిన్ననో విధువై ఖరిఁ
విషమ సంస్థితినొందు మైథిలి ♦ వీరుఁడేలొకో రాఁడు నా
విషయమే యిఁక విస్మరించునొ? ♦ నిశ్రవస్సుతు ధాటికిఁ
విషధరాభ శరీరుఁ డల్కఁ బో ♦ వీడెనంచుఁ దలంచెనో? ౯౯౨

తే॥ అనుచుఁ బరువును ప్రేమంబుఁ ♦ దనకు జ్ఞప్తి, పఱుపఁ గష్టమునొందిజీ ♦ వములుకలఁగ
దైన్యమందిన శ్రీరామ ♦ ధాత్రివరుఁడు, తలరి నాకింక విల్లు కా ♦ వలెనె? యనుచు

తే॥ ధనువు నెగ దిగఁ జూచి మం ♦ దస్మితంబు, నేయు భుజగిరులం గాంచి ♦ చిన్నపోవుఁ
జెలువఁ గాపాడలేమికి ♦ సిగ్గునొందుఁ, గడకు రాఁగల నిందకుఁ ♦ గలఁగి జంకు. ౯౯౪

తే॥ మంద పవనునిచే మేను ♦ మలయుచుండ, నానరారోహ కులసతి ♦ నన్ను పాసి
పరితపించెనో ప్రాణముల్ ♦ పాసె నేమొ, యనుచు నిట్టూర్పులొనరించు ♦ నటమటించు

క॥ జగములఁ గావఁగఁ బూనితి, మగువ నొకఁ తేఁ గావలేక ♦ మఱుఁగుచు నుంటిఁ
జగజెట్టి గానె యేనని, సగు సిగ్గిలు సలఁతనొందు ♦ నవయుం గుములుఁ. ౯౯౬

క॥ నుసలును తమ్ముఁడు పఱచిన, కిసలయములు మాఁడిపోవఁ ♦ గెడపును నూత్న
వ్యసనము వర్ధిల్లఁగ మా, నసముం దపియింప భ్రమయు ♦ నలఁకువ సెందుఁ. ౯౯౭

ఆ॥ కమలములను బోలు - కనుల జెప్పలు వ్రాల్చి, కల్పకాలములను - కడపు నతఁడు
నిసి ముగింపు గనఁడు - నెలఁతఁ లేమిరయొ? యభి, మానమునన్నొ? క్రతము - కానరాదు,

కll అన్నాలక్ష్మణ! దివసము, లన్నియు ముహు ర్తమములగుట - యరయుదు గద నేఁ
డిన్నియమమ్మున నిన్నటి, కన్నను నిసి దీర్ఘమైన కత - మెయ్యదియో?. ౯౯౯

కll చెలి మోము సాటి నెనయమి, నలఁగుదు సిగ్గునను దిన ది - నంబు మలయుచుఁ
నెలతేఁడా! నాసతి ముఖ, జలజము ముఱుఁగగుడు నేఁ డె - సంగెదు కడిమిఁ.౧౦౦౦

కll గగనమున నుండి సూర్యుఁడు, బొగడొందిన తనకులంబు - పొలుపు సమసి నేఁ
డగడొందె ననుచుఁ జింతను, జగతీస్థలి దాఁటి యవలఁ - జని మరలండో? ౧౦౦౧

ఆll ఇనుఁడు పుట్టకుండె ♦ నేల? వివస్వంతు, గుఱ్ఱములను రథము ♦ గూడఁబట్టి
కట్టి రావణుండు ♦ కారాగృహంబున, నుంచఁబోలుఁ గాక ♦ యున్నరాఁడె? ౧౦౦౨

ఆll ఉడుకఁబోలుఁ మధ్య ♦ మొప్పారు జానకి, కానకుండు పొడవు ♦ గలుగు రాత్రి
తోడ లోకలయము ♦ తోఁతెంచు జాడలే, యెఱుఁగనయ్యె మదికి♦ నింతనిజము.౧౦౦౩

తేll తాపసులకుఁ క్లేశముఁ గూర్చి♦ధాత్రిచరంచు,ప్రాణులంజంపి తిను దైత్య♦వరులు బ్రతికి
యుందురేనియు ధర్మవ్ర♦నూఁదియున్న, వారు నిల్తురే? తగవున♦వఱలునేది? ౧౦౦౪

ఆll చెఱుకు వింటఁ దేంట్ల ♦ శింజిని నెక్కించి, విరి శరములఁ బూని ♦ వేయఁ దొడఁగె
మారుఁ డంబరంబు ♦ మఱుఁగునినిల్చిరా, ఘవుని మనసు తలరి ♦కలఁగిమలఁగ.౧౦౦౫

ఉll వీడిన దానిఁ గైకొనఁగ ♦ వీ లిసుమంత లభించునేని యూ
వీడినదానికై జతను ♦ వేకొను మానవుపోల్కి– రాముఁడై
పోడిమిఁ గాంచి మానసము ♦ పొక్కఁగ మారుఁడు కుందె మున్ను తా
నాడిక రుద్రుకంటి సెగఁ ♦ దాఁకిన మేనిఁ దలంచి పొందఁగన్. ౧౦౦౬

తేll నీలనీరదశ్యాముని ♦ నెమ్మనమునఁ, దూఁటి యారాతి శూలమై ♦ దూసిపోవఁ
గమల గర్భుని కల్పాంత ♦ కాలమట్లు, కడచెఁ జీఁకట్లు కొండల ♦ గవుల కేగె ౧౦౦౭

ఉll క్షీరపయోధిఁ దా వలచు ♦ శేషుని శయ్యను నిద్రవీడి నీ
తారమణీ మణీ విరహ ♦ దాహ రసాంబుధి మున్గుచున్న యూ
వీరుఁడు నీడజాది వన ♦ విశ్రుత నాదము తోడఁ దన్నిషం
గారవమొప్ప లేచె; నటు ♦ గల్గక జీవులకున్నె నిల్కఁడల్? ౧౦౦౮

చll నెమిళిలు జింకలుఁ గరులు ♦ నెమ్మది జంటలుగాఁ జరించుటల్
తమకుచుఁ గాంచు రామునకు ♦ ధైర్యము నిల్చునె? తేనె కోకిలం
బమృతము వీణ వేణువు వ ♦ రాంగ రసాలముఁ గేరు కమ్ర వా
క్యములు గలట్టి మైథిలిని ♦ కానలఁ గోల్పడి కుందకుండునే? ౧౦౦౯

చll తెలతెలవాఱఁ గాంచియును ♦ తేఱువ జానకి యించు పల్కులఁ
దెలియని రామచంద్రునకు ♦ నిన్న జలేజముపై వసించు హం

సిలలి వహించు నమ్మగువ ♦ సీత నిజంబుగ నేఁడు లేమి ని
చ్చలముగ జూపురీతిఁ దొలి ♦ చక్కని భానుఁడు పుట్టె నయ్యెడన్ ౧౦౧౦

చ॥ అడవులఁ గాంచి యందు తిరు ♦ గాడెడు జక్కవజంటఁగాంచి నె
న్నడగల కేకులం గని వ ♦ నంబుల హంసలఁ బూలగుత్తులన్
బెడఁగగు నేణులం గని వి ♦ భీతమృగాక్షి వరాంగపాళిఁ దా
నెడఁదఁ దలంచి చింతగొను ♦ నిచ్చట నచ్చట నిల్చు నార్తిమై ౧౦౧౧

చ॥ ఇటులు తపించు నన్నఁ గని ♦ యెడ్డ కలంగి సుమిత్రపట్టి సం
కటపడి లోనలందురి వి ♦ కారము వెల్వలఁ దోఁపనీక మీ
రిట నెతచెంది మావదినె ♦ నేర్పడ రోయక నిల్వఁ బాడిగా
దట మనతండ్రి పల్కు దను ♦ జాధషు తావును కాన లెండనన్ ౧౦౧౨

తే॥ సరి యసఁగ నిర్వురును కొండ ♦ సందులందు, తూతీపెక్కు వనంబులు♦చొడ్డగిరులు
నదులు దాఁటుచుఁ జనిచని ♦ నాఁడు పూర్తి, నడచి పదునెన్మి దామడల్ ♦కడచినారు.

తే॥ వసుమతీ తపఃఫల సంభ ♦ వంబు జాన, కేసతిం గానఁ జాలమిఁ ♦ గిన్క యడర
నిశ్వసించుచు వారలు ♦ నీడజాత, నాద మేమర మైన వ ♦ నంబుఁ జేర ౧౦౧౩

తే॥ తనకు లేశుల హృదయ చిం ♦ తనము లెఱిఁగి, యన్ని చోటుల జానకి ♦ నరసి యరసి
కనక మేరువు నపరభా ♦ గమున వెదకఁ, జనితెఱఁగున భానుఁడ ♦ స్తమయ మందె

ఆ॥ జ్ఞానఫక్కి నెఱుఁగఁ ♦ జాలని మూఢుల, మనసుకంకె మించి ♦కనులు గాన
రాని రీతిఁ జెలఁగి ♦ రాముని తనుకాంతి, గెలువనేమొ దిశల ♦ నలమె నిరులు ౧౦౧౪

తే॥ వీణతంత్రులకును సాంపు ♦ నలయనేర్పు, శారికలు చిల్క లకు బడి ♦ చదువునేర్పు
వనమునం జంద్రమండల ♦ ఫక్కి నున్న, పటిక తా♦ మండపమున ని ♦ ల్వఁగఁ దలంచి

ఆ॥ కూరుచుండి రామ - ధారణీ నాథుండు, తమ్ముఁగాంచి యిచట - దాపునందు
నీరు గలుగునేని - నెమకి తెమ్మన లక్ష్మ, ణాఖ్యుఁడరిగె విల్లు - నమ్ములూని ౧౦౧౫

నీరు తేఁబోయిన లక్ష్మణుని అయోముఖికాంచి కామించుట

ఆ॥ జలము వెదకి వెదకి - తెలియక సౌమిత్రి, యొంటరిగ మృగేంద్రు - నొప్పునఁజను
నచట నెలవుకొన్న - యది యయోముఖయను, కాంత గాంచె నతనిఁ - గాముకియయి

తే॥ మంత్రముసకు లొంగని పాము ♦ మాడ్కి వెంట, నంటియసుర యా సౌమిత్రి ♦ నరసినంత
గర్వకోపమ్ములను ద్రోచి ♦ కడఁకనితఁడు, మరుఁడె నన్నిందు వెదకుచు ♦ మనలువాఁడు.

క॥ అనియంధకార మందున, ఘనతర మోహాంధకార ♦ కలిత హృదయయై
మనసిజుని కవయుఁ గోఁగిలి, గొనుటొప్పునుగాని క్రింగఁ ♦ గూడునె యనుచున్. ౧౦౧౭

ఆ॥ వేడుదాన వీఁడు ♦ వినఁడేని కడుదవ్వు, గొనుచుఁబోయి యచటఁ ♦ గుదురుపఱచి
యలమి యెడఁదఁగలుగు ♦ నలమట నెడలింతు, ననుచు నెదుట నిలిచె ♦ ననురవనిత.

సీ॥ నిట్టూర్పులందుడి ♦ నిప్పులు చల్లుచు, పెనుపండ్ల నిభముల ♦ విఱిచి నమలి
క్రిందంగనుబ్బిన పొట్ట ♦ మీఁదఁజుట్టిన కొండ, చిలువల చనుకట్టు ♦ గలయఁజూచి
శరభ సింహాముల దా ♦ సరి పాములంగట్టి, కాళుల నందెలు♦గా ధరించి
యన్ని వస్తువులఁ గ ♦ ల్పాంత మందున క్రిందు, మి త్తిఁబోలిన మోము ♦ నెత్తి పైకి

తే॥ కడలి నీటినెల్లను ముంచు ♦ గరిఁ కెపగిది, నెలయు నోటితో బడబాగ్ని ♦ విధమునొంది
విరిసియున్న వెండ్రుకలతోఁ♦బృథివిఁ గరిఁచి,గొలుచునట్టిపాదములతోఁ♦ దలముమీఱి

సీ॥ గ క్తమాంస క్రియల్ ♦ క్రమ్మి చాలుగఁ జిందు, ఘనకటి శవముల ♦ కాంచి యొప్పఁ
బ్రళయ కాలానల ♦ ప్రభనొప్పి మిడుఁగుఱుల్, చిటపట కన్నులఁ ♦ జెద్దరు చుండఁ
బొడ నంఘట్టన ♦ మేదిని వణఁకుచు, జానయూ యిదియని ♦ సంశయింప
వసనిధి మోఁకాటి ♦ బంటిగాఁ గొండలు, తిప్పలై దొరలుచుఁ ♦దెరలిపడఁగ

తే॥ పాప కడియముల్ ముంగేలఁ ♦ బరిఢనిల్లఁ, బులుఁ దండ లష్టాపద ♦నుల మినుకులు
సింహముల కుండలమ్ములు ♦ చెలఁగుచుండ, నడచె లక్ష్మణు నెదుటికి ♦ బెడిదురాలు.

తే॥ నిలిచి వలపున నానంద ♦ జలకణంబు, లెఱ్ఱ చిన్నకన్నులనుండి ♦ వఱ్ఱువాఱఁ
జూచెఁ దద్దండ్రి కాకాంతిఁ♦జొప్పడంగఁ,గాంచె లక్ష్మణుండును దాని♦ కాయసుషమ.

తే॥ మునుపు ముక్కంటఁ దెగిన శూ♦ర్పణఖగుణము,తోడఁ దాటక గుణమును♦కూడినట్టి
యీచెడిపె దుష్టగాక్షస ♦ బృందమందు, తిరుగునొక కరాళికయని ♦ తెలిసె నతఁడు.

ఉ॥ వీరలు పాపవర్తనలు ♦ వీఱిఁడులుఁ బలుపాఱు సైన్యరిఁుల్
కారణమొండె నూకడకుఁ ♦ గ్రచ్చఱి వచ్చుటకంచు లక్ష్మణుం
డారసి ఘోరకాననము ♦ నందు నిసిం జనుదెంచితేల?సి
వేరి పడంతివౌదు వచి ♦ యింపుము వైళ్ళమ యన్న వెంబడిన్. . ౧౦౨౭

తే॥ బిడియము లేనిది చలియించు ♦ నెడఁదగలది, యగు నయోముఖి యిట్లను ♦ నాసతోడఁ
జాలకాలంబు నీయొద్ద ♦ జనవులేని, దానినై ననుఁ కాంచితిఁ ♦ దమి వహించి. ౧౦౨౮

క॥ సుందరవీరా! మున్నెవ, రుం దాఁకని నాసఖత్వ ♦ రుక్మము నీకుం
జెందఁగఁ జేసితి సుఖముల,నొందుము తొలఁగింపు మరుని♦యూగాత్యంబుల్.౧౦౨౯

క॥ ఉపశమమున రక్కసి యిటు, లుపకరమున వచింప ♦ నుడుకుచుఁ గినుకన్
జపలిని! యిఁకనిట నిలిచినఁ, గృపమాలిన నాశరములు ♦ గీటడఁచు నినున్. ౧౦౩౦

క॥ తొలఁగుమ యనిలక్ష్మణుఁడన, నలుగక రాకాసి యను న ♦ నంగ సుభగ!జో
తలు సేసెద నాప్రాణం, బుల నిలుపుము చెడుగులేదు ♦ పుణ్యమె గలుగున్. ౧౦౩౧

క॥ అభయం బిచ్చితి ననుచో, రభసంబున గంగ పుష్క- ♦ రమె తెచ్చెద నో
యిభభిద్విక్రమ! నిన్నును, సభమున గొనిపోదు తలఁపు ♦ నం గొనుమెడకున్. ౧౦౩౨

క॥ అనుపలుకుల మన్నింపక, కనలున సౌమిత్రి నీదు ♦ కర్ణంబులతో
డను నాసిక తెగఁ గోయక, మునుపే, తొలఁగుట శుభంబు ♦ పొమ్మన నదియున్.

క॥ నే వీనిం గొని నాగుహ, లో వైచిన పిదప నాకు ♦ లొంగును సౌఖ్యం
బౌవహిల ననుచుఁ దలఁచుచుఁ, ద్రోవ విడిచి యొక్క- క్రేవ ♦ తొలఁగుచు నిలిచెన్

క॥ మొదటన్ మోహనమంత్రము, కొదుకుచు లక్ష్మణుని వారు ♦ కొని గగనమునం
దెదగందు తోడఁ జను తో, యద మనఁ బఱచెన్ మనోజు ♦ నంగదవలనన్.

చ॥ కరతలమందు పెట్టుకొని ♦ కన్నుల నద్దుచు మ్రొమ్మి చేర్పఁగా
సారగు తొలంగి లక్ష్మణుఁడు ♦ జోటిక మూఁపున నిల్వ, నబ్ధి మం
దర మటు లుండె నింద్రు మద ♦ దంతిని పోలుచుఁ గుంత హస్తుఁడౌ
హారసుతుఁడెక్కు- కేకివలె ♦ నయ్యెను రక్కసి లేమ యయ్యెడన్. ౧౦౩౬

తే॥ దాని కేలను మొమ్మునఁ ♦ దలను మెడను, నిలిచి సౌమిత్రి గజ చర్మ ♦ కలితుఁ డభవ్యుఁ
డైన లయకాల రుద్రు మ ♦ హా సకేశు, కొమరు విలసిల్లె జంకును ♦ కొంకులేక.

లక్ష్మణుఁడు రామునికిఁ జింతిలి రాముఁడు వెదకఁబోవుట

ఆ॥ అటులు దైత్యకాంత ♦ యనుజుని గొనిపోవ, నిచట నిరహ బాధ ♦ నెనయు చున్న
యిన కులుండు నీరు ♦ కొని తేరఁ బోయిన, తమ్ముఁ గుట్టు రామిఁ ♦ దత్తఱించె. ౧౦౩౮

శా॥ నీరంబుల్ లభియింపవో? తెరువునన్ ♦ విఘ్నంబు లేపారెనో?
నారామామణిఁ గొన్న వార లెదురై ♦ నారో? దురంబయ్యెనో?
క్రూరాత్ముండగు పంక్తి కంఠుఁ డితనిం ♦ గొంపోయెనో? యేమొకో?
మేర మీఱుఁడు వేగవచ్చు నతఁడ ♦ మ్మేథాని రాఁడేలొకో?. ౧౦౩౯

శా॥ నాజీవంబును పోలు లక్ష్మణుని వి ♦ జ్ఞాస ప్రబోధంబులన్
రాజద్రీతి గణింపకే జనకజన్ ♦ రామామణిన్ మానముల్
దేజఃకాంతులు కోలుపోయి వనట ♦ దీల్పాటు నొందంగఁ దా
నోజం గానఁగలేక ప్రాణములనే ♦ యుజ్ఝింపగాఁ బూనెనో?. ౧౦౪౦

శా॥ దట్టంబయ్యెఁ దమంబు దగ్గఱి పదా ♦ ర్థంబుల్ గనన్ రావు నే
నెట్టీ చీఁకటి నెంతు రోయుదు మన ♦ స్సే పుండుగా బాధ యూఁ
కట్టెన్ దోఁప దిఁకేమియున్ జెడితి నా ♦ కాయంబు భారంబుగాఁ
దట్టెన్ జీవితమేల నాకు ననుజా ♦ తా! నీవు లేకుండఁగన్?. ౧౦౪౧

చ॥ ఎడతెగకుండు యుద్ధముల ♦ నేపునఁ బూనిన నాకుఁ బ్రాణమై
యడరిన నీవుఁ గూడ మఱుఁ ♦ గైతివె? తమ్ముఁడ! అన్న! నాయనా!
విడిచెదఁ బ్రాణముఁ ధరణి ♦ వీఱిఁడినై బ్రదుకంగ నేర్తునే?
కడుఁ జెడుగే యొనర్చితివి ♦ గావున నీపని యొప్పు నేరికిఁ?. ౧౦౪౭

చ॥ లోలఁగని డెప్పరంబులను ♦ త్రోపుడు సేయఁగఁ జాలు తమ్ముఁడా!
తలఁగని చింత నామదికిఁ ♦ దాపము గూర్చితి భాహుశౌర్య వి
స్ఫలిత మహావీర! యెద ♦ చంపి యిటుల్ ననుఁ వీడ నాయమే?
వెలుపల నింత కాల మిటు ♦ వీడి వసించుట నీకు నొప్పునే?. ౧౦౪౩

చ॥ ననుఁగను తల్లితండ్రులను - నర్మిలి సీతను వీడి జీవినై
చనుటయు నిన్ను పాయ మది ♦ చాలమిచేఁ గద! జానకీ నిమో
గ నిభృత తాప కర్శితుని ♦ గ్రమ్మఱ నీవును వీడి నిన్ను నో
యను పని గూర్చి రెండవ మ ♦ హా ర్తిని నాకిట సంఘటించితే? ౧౦౪౪

ఉ॥ తమ్ముఁడ నీవుక్రుమ్మరిలు ♦ దారి వచించెదు వారు లేరు న
న్నిమ్ముగఁ జేరవేని త్యజి ♦ యించెద జీవము నిక్కువంబు న
న్నమ్మిన సీతయుం జెడును ♦ నాకము దప్పును తండ్రి కింకఁ బ
ట్టమ్మున నెల్ల రీల్దురు ♦ డబ్బఱి యింతకుఁ గూర్పఁ బోలునే? ౧౦౪౫

శా॥ మాంధాత్రాది మహీశ వంశమున సా ♦ మ్రాజ్యంబు గైకోక స
ద్బంధు ప్రేమను వీడి వచ్చు ననుఁ ని ♦ ర్బంధంబుతో నెల్ల న
ద్బంధుల్ వల్దన సర్వసౌఖ్యముల మ ♦ త్తైక్యంకర్య సంసిద్ధికై
సంధర్షించు ప్రియూను జన్మ! యిట నీ ♦ చక్కిఁ విడంబాడియే?. ౧౦౪౬

తే॥ అనుచు లేచును ధరఁబడు ♦ సలయుసొలయు, మలయుఁదెలియనుమెఱు పైన ♦ మెలయు
నిట్టి చీకటు లలమె నిం ♦ కెట్టు లనును, నడచుఁ బిలుచునుబమ్మెర ♦ నడలుబడలుక్రుండు

తే॥ సీతతోడ నాప్రాణంబు ♦ చెలఁగి కావ, నిద్రసై తను వీడిన ♦ నిశ్చలుండు
రామికిం గతమేమి? భా ♦ రమగు పాప, కర్మ కాతనిఁగను నోము ♦ గలదె? యనును.

తే॥ ధర్మ మనునది జగమునఁ ♦ దనరునేని, మాఱు జన్మంబునందు న ♦ మ్మాన్యుఁడగుచు
నన్నయగుఁ గాక యతఁడు నా ♦ కనుచుఁగ త్తి, దూసిప్రాణముల్ పోకార్పఁ ♦ దొడఁగు నంత

తే॥ మాయనుండిమే ల్కొన్నల ♦ క్ష్మణుఁడుదాని, ముక్కుఁగోయఁగనొచ్చిన ♦ మొఱుకుటసుర
వై చేఁ బెడబొబ్బ యదినిని ♦ పద్మనయనుఁ. డక్కజంపాటుతోఁ దమ్ము ♦ నిక్కువరసె

తే॥ గులకఱాల యడవియందు ♦ గూడిదైత్య, నమితి లక్ష్మణుతో నని ♦ సలుపుచుండె
నాఁడు ముక్కుపోయిచుప్ప ♦ నాతియే మొ, నేఁడు పేరొల్లఁగనఁగూసె ♦ నిక్కువనుచు

క॥ నీలాబ్ది నిభుఁడు జ్వాలా, మాలా భీలంబుగలుగు ♦ మార్గణమును కెం
గేలం గీలింపఁ దమో, జాలంబులు తొలఁగి పగలు ♦ చందం బయ్యెన్. ౧౦౫౨

క॥ కొండలు నలఁగఁగ భ్రూఁకులు, తుండములుగ విఱుగ ధరణి ♦ తొడిఁబడ వాతో
ద్దండ గతి నడచె దిశలును, దండ ధరుఁడు సడల వడిగఁ ♦ దమ్ముని దెసకున్. ౧౦౫౩

ఆ॥ విలయకాల కాల ♦ జలధి భూస్థలి మీఁదఁ, దెరలివచ్చు కరణి ♦ సరవరుండు
సరగ రాఁగఁ జూచి ♦ సౌమిత్రి కష్టంబు, నలదు వలదటంచుఁ ♦ బలుకరించె. ౧౦౫౪

క॥ మీకృపచే మీ భృత్యుఁడు, మీకడ కే తెంచె ననుచు ♦ మిక్కిలిభక్తిన్
బై కొని మ్రొక్కుచుఁ గనఁబడె, పోకాడిన చూడ్కి మరల ♦ బొందు పగిది గాన్.

క॥ కన్నీరు దొరఁగ నిల్చిన, యన్నయుఁ దనలేఁగ వెదకి ♦ యలయుచుఁ జేఁపుం
గొన్న పసి కరణి లక్ష్మణు, పెన్నొడలిం దడవి తడవి ♦ విరవిర మానెన్. ౧౦౫౬

చ॥ పలుమఱు దేహము న్నిమిరి ♦ బాష్పముగాఁగఁ బరిష్వజించి య
శ్రుల ననుజన్మ మైరజము ♦ చొక్కముగాఁ దొలఁగించి తమ్ముఁడా!
తొలఁగితి వంచు నెంతయును ♦ దుఃఖము నొందితి నింతసేపు కా
సల నిటు రేయి తామసిల ♦ నామన మెట్లగునయ్య నాయనా! ౧౦౫౭

ఉ॥ కూరినదేమి తెల్పువనఁ ♦ గూరిమి నన్నకుఁ దమ్ముఁ డయ్యెడఁ
దారిగఁ దెల్ప రాఘవుఁడు ♦ తాపము మోదము నంది యిట్లనున్
దోరపు జన్మకారఁబడి ♦ దుఃఖములం గసియింపఁబోలునే?
వారిధిఁబడ్డ వాఁడలల ♦ పాటుసకుం జడియంగఁబోలునే?. ౧౦౫౮

తే॥ మూఁడు జగము లొక్కమ్మడి ♦ ముమ్మరించి, చెనకినను లెక్కసేయక ♦ చీల్చివై తు
నొక్కఁడవు నీవు నాయొద్ద ♦ నుందు వేని, చాలు; వేఱు రక్షణము నా ♦ కేల చెపుమ?

క॥ పోయెడి వెల్లను పోనీ, వేయాపదలైన వచ్చి ♦ విరియ విరియ నీ
నాయయ్యా! నీవున్నం, బాయును గా కడరి నన్ను ♦ పఱుపంగలవే? ౧౦౬౦

క॥ రాకాసిముక్కు గోసితి, నీకడకున్ మగిడితినని ♦ నిగదించితి వా
పోఁకను చంపపు గద కరు, ణాకర! యను రాఘవునకు ♦ నతఁడిట్లనియెన్. ౧౦౬౧

క॥ చను కట్టుతోడఁ జనుగవ, దొసయుం బలె నున్న ముక్కు ♦ దొడ్డ మొరఁ బెలఁ
జెనసెడు చెవుల నసింగొని, తునుమఁగ నేఁచినది యనుచుఁ ♦ దుది నవ్వుటయున్.

క॥ మను వంశ సంభవా! కిను, కను నిను వెన్నంటు నసురఁ ♦ గనలి పయిం ద్రై
క్కొనక దయ తలఁచి విడిచితె, యని రాముఁడు తమ్ము నలమి ♦ యశ్రులు రాల్పన్

క॥ అంగదలు తొలఁగ వారలు - గంగాధరు వరుణుఁ దలఁచి ♦ కట్టియఁ బుడమిన్
రంగారఁ దొలిచి యంత, ర్గంగం గొని క్రాగి యచటఁ ♦ గడపిరి రేయిన్. ౧౦౬౪

క॥ అడవులఁ జివుళ్లులు పూవులు, తోడరికఁగా లక్ష్మణుఁడు వి ♦ ద్రుచు మృదు శయ్యం
బడి రామవిభుఁడు తమ్ముం, డడుగుల నొత్తంగ రాత్రి ♦ యట శయనించెన్.౧౦౬౫

క॥ జానకి చెఱ వడు పిమ్మట, మానము వేధించుచుండ ♦ మలఁగి యొక ఫలం
బేని భుజింపని రాఘవుఁ, డానిక నిద్రింప కలఁగి ♦ యలయుచు నూర్చున్. ౧౦౬౬

క॥ కన్న పెను కాన జానకి, కన్నులకుం గట్టినట్లు ♦ కానం బడులల్
మన్నీఁడు మఱువమినో? లే, కున్న రాక్షసుల మాయ ♦ యో? తెలియముగా!

క॥ జనకజ చెంతం దోఁపఁగఁ, దనుకుచు బయలలమి లజ్జ ♦ దలరును నన్నిన్
వనితామణి డాయును మఱి, వెనుదీయును తనదు నడుము♦విధమున మఱుఁగున్ ౧౦౬౭

క॥ జానో వదనాంబుజమునఁ, దేనియఁ గల దొండపండు ♦ తీరగు సధరం
బానితి నిప్పుడు కనులం, బూనికఁ దెఱవంగ డాఁగుఁ♦ బో! నిదికలయో? ౧౦౬౮

తే॥ తలఁపుకంకెను పంచభూ ♦ తములకంఁకెఁ, బెద్దదగు దుఃఖ మీరాత్రి ♦ పీడనేసె
చలున తావియు నలుపును♦ వెలయు కురులు,గలుగు కలికి కన్నులకంకె ♦ ఘనమెరేయి

చ॥ జలకణ కీర్ణకారక వి ♦ సార విరాజిత వారిరాశిపై
నలమి విధుండు పుట్టి బడ ♦ బాగ్గి కరార్చులఁ జిమ్ముచుండ నూ
ష్మలత భజించి యాకసము ♦ మై సకలంబును బొబ్బలెక్కిని
ట్లలముగ నన్న తీరునఁ గ ♦ డల్కొనెఁ జుక్కలు మిక్కుటంబుగన్ ౧౦౭౧

తే॥ నలువిధంబుల నీరీతిఁ ♦ బలవరించి, కార్శ్యమొంది రాముఁడు మదిఁ ♦ గలఁతఁజెందఁ
గాంచి లోక బంధుఁడు కని ♦ కరముతోడ, వెలుఁగు తగ్గించి కొనెనన♦ మొలచి వచ్చె

౧౧ కబంధ పటలము (౫౮)

తే॥ ఉర్విళికంకెను మిక్కిలి ♦ యోర్పుతోడి, క్రొత్తడితసంబు గల సీత ♦ కొఱకు వెదకఁ
బఱపులును పలవించిన♦ పగిదిఁ గూయు, వేకువను రాఘవులు లేచి♦ వెడలినారు ౧౦౭౩

తే॥ చాలదూరంబు రామల ♦ క్ష్మణులు నడచి, తమ్ముఁ డెచ్చెలి గగన మ ♦ ధ్యంబు చేరఁ
జేతులను చాఁచి ప్రాణులఁ ♦ జేర్చి క్రుంగి, బ్రతుకుచుండు కబంధుని♦ వనము చొరఁగ

తే॥ ఆపిపీలికానేకప ♦ మైన జీవ, వితతి పరుగెత్తి యలసెను ♦ బెదరుచూపు
లొలయ జంకుచు నుండెను♦ వలను దగులు, కొన్న రీతిని నిలిచి♦ కొనుచునుండె.౧౦౭౪

సీ॥ ప్రజల కులాచార ♦ పద్ధతుల్ నెలకొల్ప, లేనివాఁడును కావ ♦ లేనివాఁడు
బలహీనుఁడగు నొక ♦ ప్రభు దేశమున జన, ప్రతతికై వఱి భయ ♦ పడెడు నవియు
చెదరునవియు గుంపు ♦ చేరుననియుఁ బఱు, చునవియు విభ్రాంతి ♦ నెనయునవియు
పర్వతక్రియ దొర్లి ♦ వచ్చెడు భూజముల్, పెల్లగిల్లిన యేటి ♦ నెల్లువలును

తే॥ తిరిగిపడు మేఘములు పొంగి♦పారలువార్ధి,గాఁగఁ గాలుసేతులు పెరుఁ♦గంగఁజూచి
నకల జీవులఁ గుప్పగా ♦ జవిరి నోట, వై చికొను కబంధునిచేతఁ ♦ బట్టువడిరి. ౧౦౭౬

చ॥ జనకజ కారణంబున ని ♦ జంబుగ రక్క-సిదండు వచ్చి చు
ట్టినదని రామలక్ష్మణులు ♦ డెందములం దలపోయుచుండఁగాఁ
జనఁజనఁ జక్రవాళమను ♦ శైలము డాయుచుఁ జుట్టుచుండె నాఁ
జను బహుభు క్క-బంధు కర ♦ సాలములోఁబడి చిక్కి-రయ్యెడ౯ ౧౦౭౭

తే॥ జానకిని దుఃఖమున ముంచు ♦ దానవేంద్రు, నగర మీయెల్లలోనిది ♦ నవయఁజేయు
మన మనోదుఃఖ మీనాఁడె ♦ మ్రిగ్గునను చు, నన్నపల్క-ఁగ లక్ష్మణుఁ ♦ డనియె నిట్లు

తే॥ దనుజసైన్యమేయెనఁ జిం♦దముల తుముల, రవము దుందుభి పటహాది♦రావములును
గలుగ వియ్యెడఁ గావునఁ♦దలఁచి చూడ, నేదియోయిది వేఱని♦యెంచువాఁడ ౧౦౭౯

తే॥ పాలనంద్రంబుఁ జిలుకంగఁ ♦ బొలుపడిన, వాసుకియొ? లేక మఱియొక ♦ పన్నగంబొ?
తలయుఁదోఁకయు వట్రువ♦గలుగఁ ద్రిప్పి,దొరకు వానిమ్రింగెడు చొప్పు♦దోఁచునాకు

ఆ॥ తమ్ముఁడనిన ఫలుకు ♦ తగియున్నదని రామ, ధరణివిభుఁడు మదిని ♦ తలఁచునంత
మూఁడు యోజనములు ♦ముందఱఁ జని కొండ,పగిదినున్న యూక♦బంధుఁజేరి ౧౦౮౦

సీ॥ ఇద్దఱు సూర్యుల ♦ నేక పర్వతమునఁ, బూడ్చిపెట్టిన యట్లు ♦పొలుచు కనులు
కడుపు మధ్యను నోరు ♦ కడలిగాఁ బండ్లసం,దులు యోజనాయతి ♦ యెలయుచుండ
దనుజులు సురలబ్ధిఁ ♦ ద్రిచ్చుచోఁ జాఁగిన, యహిరాజుఁ బోలిన ♦ హస్తయుగము
కొలిమి తిత్తి నిపోలె ♦జ్వలన ధూమంబులఁ, జెదరఁ జిమ్మెడు ముక్కు-ఁ ♦ జెరమలొప్ప

తే॥ బాడబ జ్వాలవంటి జి ♦ హ్వాయును చేతు, లనెడురాహున కడలి న ♦ ల్లనిమహీధ్ర
గుహనుచేరిన చంద్రము ♦ గ్రొచ్చి రెండు,గాఁగఁజీల్చినట్లగు దంష్ట్రి♦కలును మెఱయ.

సీ॥ పంచ భూతములును ♦ పంచపాతకములు. కూడి రూపొందిన ♦ కొమరు మేను
కను లను రవి చంద్రు ♦ లను మింగ వచ్చి ప, క్ష్మలములఁ ♦ పాములఁగాంచి రాహు
కేతు లాపనిమాని ♦ క్రేవల నలరారు, గుహల నిద్రిలి రనఁ ♦ గొఱలు చెవ్వులు
కల్లసాక్ష్యములు-క ♦ కఱకరు లొండెడు, ఘన రౌరవముఁ బోలు ♦ గడ్డుకడుపు

తే॥ కాల మాసన్నమగు ప్రాణి ♦ గణముఁబట్టి,పడవ వంటి చేతులజే రి ♦ కడుపునందు
వై చు కొనుటలో యమునింటి ♦ వాకిలివలె, నున్న కడుపెద్ద నోటితో♦నొప్పువాఁడు.

తే॥ వారిధింబలె ఘోషించు ♦ వాఁడు హూల, హలమువంటి నల్లనిమేను ♦ గలుగువాఁడు
చక్రమునఁ దలదెగి పడ♦స్రగ్గు కాల,నేమివలెఁ బెనుమొండెంబు♦నెగడువాఁడు.౧౦౮౨

తే॥ పంతమున శిఖరంబును ♦ పవనుఁడెగురఁ, వై వఁ దలలేని మేరువు ♦ వంటిమేను
గలుగువానిఁ గబంధుని ♦ గాంచినారు,రామలక్ష్మణు లిర్వు ర ♦ బ్రుంబుతోడ.౧౦౮౩

మ॥ చతురంభోధి పరీతమైన జగతీ ♦ చక్రంబు సర్వంబు నం
గతమై తూఱఁగఁ దగ్గ నోరుగని యీ ♦ తొ్మ్మి భృద్దుహోద్వార ము
ద్ధత రక్షఃపుర సాల మార్గమగు న ♦ త్యంబంచు సీతేశుఁ డు
ద్ధృతినుండం గని లక్ష్మణుండు కడు సం♦తేహంబుతోఁ గాంచుచున్.౧౦౮

ఉ॥ క్రూర కరాళ భూతమిది ♦ ఘోరకరంబుల కబ్బు జీవులన్
వారి కుదించి నోటఁబడ ♦ వైచెడు సట్టిది దీని చేతులం
దారితి మింకఁ దప్పు కొను ♦ దారి గనంబడదన్న! చేయఁగాఁ
గారియ మేదియున్న దనఁ♦గా రఘువర్యుఁడు పల్కుఁ దమ్ముతోన్.౧౦౭

చ॥ కుతలము నుద్ధరించు వర ♦ ఘోణిని పోలిన లక్ష్మణా! వెసన్
గతుకఁగఁ జూచె భూతము; జ ♦ గంబున దీనికి నిల్వఁ దానమున్
వెతకిన లేదు దొడ్డ దిది ♦ పృథ్వి సమస్తము చుట్టివచ్చు దీ
ర్ఘతమ కరంబు లొప్పిసది♦కాఁగల దెయ్యది యింకఁ దమ్ముఁడా!. ౧౦౮

తే॥ ధరణిజాతఁ గోల్పోయితిఁ ♦ దండ్రిపోయె, నిందమోచితి బ్రతుకంగ ♦ నేర నేను
దీని నోటను పడియెదఁ♦ దృప్తితోడ,నీవుతప్పించు కొనిపొమ్ము♦నియతచరిత!౧౦౯

ఉ॥ తల్లులు చింతమోఁ దలరఁ ♦ దమ్ములు వంతలనొంద వృద్ధులున్
దల్లడమంద లోకములు ♦ తప్పక దెప్పెడు జీవితంబు నే
నొల్లను సీత రాక్షసుని ♦ యొద్దఁ ద్యజించితి నంచు భూమిభృ
త్తల్లజుఁడైన యీజనక ♦ ధారణినాథు మొగంబుఁ గాంతునే?. ౧౧౦

క॥ సీతను కావఁగఁ జాలని, భూతలపతి లక్ష్మణుండు ♦ పొలుపుగఁ గావ
బ్రీతిం బ్రతికెడు వాఁడన, నాతరమా యసువు నిలుప ♦ నయగుణ వర్యా!. ౧౧౧

ఉ॥ బమ్మెర రాముఁడీ కరణిఁ ♦ బల్కఁగఁ దమ్ముఁడు కాంచి యిట్లనున్
నెమ్మని మీకు దాసుఁడయి ♦ నేఁజనుదెంచిన పిమ్మటం గదా
యిమ్ములు దప్పుచున్నయవి ♦ యీ మరణింపక తప్పునేని వ్య
ర్థమ్మగుఁగాక యీడెము కృ♦తార్థత నొందునె యెన్నిభంగులన్?.౧౧౨

కబంధుచే జిక్కి-నరామునకు లక్ష్మణుఁడు ధైర్యవాక్కులు పలుకుట

ఉ॥ వచ్చిన యాపదన్ గెలుచు ♦ వారలె శూరులు యుద్ధభూమిలో
జచ్చెడు వారిఁ జంపుటలు ♦ సాహసకార్యము కాదు చూడఁగా
నచ్చుగఁ దల్లిదండ్రులకు ♦ నన్నలకున్ సిలుగొందు వేళఁ దాఁ
జచ్చినఁగాదె మున్ను తన ♦ జన్మము సార్థకమౌ ధరాస్థలిన్. ౧౧౩

మ॥ తరళాక్షిన్ జనకాత్మజన్ గొని మహో - దారుండు రాముండు డె
ప్పరమౌ కాసల నుండఁగా నిమరయున్ - వర్జించి రక్షించె న

పరమోదారుఁడు లక్ష్మణుం డనినయా - భవ్యాత్ములే వీఁడు ము
ష్కరుఁ డన్నన్ వదినెఁ ద్యజించె ననిప - ల్కఁ సైఁపఁగా నేర్తునే?

మ॥ భవదీయాగ్రజు నాజ్ఞకుఁ వశుఁడవై - భద్రంబులం గూర్పు నీ
కవు దుఃఖంబుల లెక్కఁ వెట్టకుము నీ - ప్రాణంబులఁ జాసకీ
ధవునై వీడఁగఁ గూడునేని యది మో - దంబొందఁ గావింపు మం
చవధానంబుగఁ బల్కఁ తల్లిపలుకుల్ - వ్యర్థంబు గావింతునే?. ౯౦౫

మ॥ నను గన్నట్టి సుమిత్ర యేనును భవ ♦ న్మాతల్ నినుఁ గొల్చుచో
జనముల్ మెచ్చుచు సంస్తుతింపఁగ మన ♦ స్సంబంధముల్ మార్పులఁ
గొన కిట్లెన్ని విధాల కష్టములు మా ♦ కుం గల్గినఁ మీకునై
తృణ కల్పంబుగఁ ప్రాణముల్ విడుతు ము ♦ ర్విం గీర్తి నంలబ్ధికై

మ॥ ధర నామ్నాయములుఁ సురేశ్వరులు నం ♦ తంబొందినఁ నాశముఁ
బొరయంబోవని నీవు, దంతి నిచయం ♦ బుం దిన్ను నీ కానలో
గురువు ల్వాఁడైడు భూత మొండు బలముం ♦ గ్రుంగించి హింసింపఁగా
నఱుటల్ సమ్మఁగఁబోలునే? విను జనుల్ ♦ హాస్యంబు గావింపరే?

తే॥ సీత విడిపించి కీర్తిని ♦ చెందలేక, బవరముం జేయఁ జాలక ♦ భయము నొంది
ప్రాణములఁ బాసైనని లోకు ♦ లందురేని, దాని కంటె నపఖ్యాతి ♦ ధరణిఁ గలదె?

తే॥ లోకనాయక! యిది లెక్క ♦ లోని దగునె?, మనల లాగు నీచేతులఁ ♦ దునుకలుగను
ఖండనం బొనరించెదఁ ♦ గాంచు మిప్పు, డనుచు ననుజుండు ముందున ♦ కరుగునంత

తే॥ తమ్ము డాఁటి ముందునకేగె ♦ దాశరథియు, నతని వారించి సౌమిత్రి ♦ యరిగెమున్ను
అన్య లెవ్వరు లేరు వా ♦ డాట దీర్ప, ననుచుఁ గనిన సురలు చింత ♦ నందినారు.

చ॥ ఒక మొగ మందు కన్నుదుగ ♦ యొప్పున నిర్వురు డాయునంతనే
మెకమెక పాటుతోఁ గినుక ♦ మీఱి కబంధుఁడు యుద్ధ వీర నా
యకులగు మీర లెవ్వరన ♦ నల్క-యుఁ జింతయుఁ గల్గి యెప్ప వా
ల్పక నిలుచున్న వారిఁగని ♦ లక్ష్యము చేయర యంచు నాతఁడున్. ౧౧౦౧

ఉ॥ రోష రుహాగ్నిచే నొడలి ♦ రోమము లెల్లను మాఁడుచుండ వి
ద్వేషము వెంచి వాఁడు కసి ♦ దీఱ గ్రసించి మెనంగువాఁడ భూ
రీషణతోడ నంచు గ్రహి ♦ యింపఁగ వాని భుజంబులఁ మహా
భీషణ ఖడ్గ ధారలను ♦ వీచ మడంగఁగఁ ద్రుంచి రొక్కటఁ. ౧౧౦౨

తే॥ కేలు తెగి యొడలున నిరు ♦ క్రేవలందు, చిట్లుచిట్లున ర క్తంబు ♦ చిమ్ముచుండ
పొడవు వెదుళులు తెగిపడఁ ♦ బొలుపు చెడిన, పర్వతంబుచందమునఁగ ♦ బంధుఁడుండె

కబంధుడు శాపముక్తుడై రాముని వినుతించుట

మ॥ తన హస్తంబును రాముఁ డంటు కతనన్ ♦ దత్పూర్వ శాపంబుతో
ఘన పాపంబులు దీటిపోవ దనువన్ ♦ గంధర్వ వర్యుండు తొం
టి నిజాకారము దాల్చి పఱివలె మిం ♦ టిం జేరి శ్రీరామ ల
క్ష్మణులం గాంచి భయంబు భక్తియు మదిన్ ♦ సంధిల్ల గేలొగ్గుచున్

శా॥ పుణ్యాత్ముండు గడించి యత్యధిక స ♦ మ్మోదంబు డెందంబునన్
గణ్యం డీతఁ డజామరాధిపులకున్ ♦ గష్టింప విజ్ఞాన నై
పుణ్య ప్రక్రియఁ గానవచ్చెడు తపః ♦ పుణ్య స్వరూపంబు లా
వణ్య వ్యూహ మటంచు భక్తి వినుతిం ♦ పం జొచ్చె నుత్సాహియై.

శా॥ శ్రీకాంతా! బహు పాప సంచయముచేఁ ♦ జింతించుచున్నట్టి నా
యీ కాలుష్యముతోడ శాపమును పో ♦ యె న్నిన్ను గన్నంతనే
లోకేశుండవు ధర్మసాక్షి విఁక జా ♦ లుం జాలు నీరూపమే
లా కైకొంటివి మమ్ము బోంటులకు నె ♦ ల్లం దెల్పఁ గానేకదా!. ౧౧౦౬

ఉ॥ మూలములేని నీవు జగ ♦ ముల్ దగవూనఁగఁ జేయు వేయు వే
సాల నె ఱుంగ నెవ్వనికి ♦ శక్యము? నీదగు లీలలెన్న నే
జాలుదునయ్య! నీవు వట ♦ సాలమొ? పత్త్రిమొ? యందు పండు నం
శీలుఁడవో? ముకుందుఁడవొ? శ్రీదుఁడవో? తెలియంగఁ బల్కవే. ౧౧౦౭

ఉ॥ కాంచెడు వాఁడవున్ దెలియు ♦ కాంచనమున్ గను కన్నులుం గనం
గాంచిన శక్తి వీవ యొడి ♦ కంబున దేనిని తాఁకకుండు వీ
వంచనయేల? యీభువన ♦ వర్గము గర్భమునం ధరించి వె
ల్లించెడు నీవు పూరుషుఁడొ? లేమవొ? రెండును గావొ? తెల్పవే. ౧౧౦౮

ఉ॥ ఈవ విరించియున్ హరుఁడ ♦ వీవ జగంబులు నీవ వస్తువుల్
నీవ శ్రుతుల్ తదర్థమును ♦ నీవ యసంతుఁడ వీవ సర్వరూ
పావలి కావలన్ వెలుఁగు ♦ నాదిమ తత్త్వమునీవ సర్వము
న్నీవ యటన్న తక్కుఁగల ♦ నిర్జరు లల్క వహింపనేర్తురే?. ౧౧౦౯

చ॥ ఎనిమిది దిక్కులే బిగి వ ♦ హించిన గోడలు గాఁగ లోకముల్
పెనుగదుపై రహించు ఘన ♦ వేశ్మమునందున మూఁడు త్రోవలం
బనుపడు చోట నిచ్చ విరి ♦ వాఱని సారస కర్ణికాంతరం
బున వసియించు జ్యోతిమయ ♦ మూర్తివి నిన్నెఱుఁగంగ శక్యమే?

ఉ॥ ఎల్ల యెఱుంగ లేని దెన ♦ లెన్మది లోపలనున్న భూమిపై
మొల్లముగా ధివిక్షసులు ♦ మోదము నంద నొనర్చువేల్మలం

దెల్ల మావిన్ను నీవ భుజి ♦ యింతువు దివ్యులకిత్తు రెండు నీ
యుల్ల సితంపు వేడ్కలని ♦ యుల్లముసం గనువార లెవ్వరో?. ౧౧౧౧

ఉ॥ ఓయి సనాతనా! జలధి ♦ యుబ్బుచుఁ దగ్గుచు నుండునట్లు త
త్పాయిక బుద్బుద ప్రకర ♦ భంగి జగంబులు పుట్టి పొల్చుచుఁ
నీయుదరంబునం దడఁగు ♦ నీదగు లీల లెఱుంగలేము నీ
మాయను దాఁటి నిన్నుగన ♦ మాటలాకో యది మమ్ము బోంట్లకుఁ?

ఉ॥ నీదగు లీలలం దెలియ ♦ నిర్జర వర్యులు నేర్చినారలో?
వేదము లట్లు పల్కినవొ? ♦ విప్పుగ మేమెఱుఁగంగలేము బ్ర
హ్మాదులు వొందఁగా నరిది ♦ యైన మహోదయ మొందినాఁడ నా
మాదిరి భాగ్యమెవ్వరు న ♦ మంచిత రీతి భజింప రెయ్యెడన్. ౧౧౧౩

చ॥ సిలుగుల కాలవాలముగఁ ♦ జిక్కిన జన్మ పరంపరల్ తెగం
దొలఁచితి దుష్టదేహమును ♦ దోర్చితి సుందర దేహమిచ్చి బు
ద్ధి లవము గూర్చి మోద జల ♦ ధిఁ మునిఁగించితి మోహ దుఃఖముల్
తొలఁగిన వెట్టి సత్కృతులు ♦ తూకొని చేసితి నిట్టి సిద్ధికె?. ౧౧౧౪

ఉ॥ అంతయు నీ యపార కరు ♦ ణాకర త త్త్వముఁ గాంచి పొందితిం
జితులు దక్కినాఁడ ననని ♦ చింతన సేయుచు వీరి పుట్టువుల్
సుంత వచించిన సుమన ♦ సుల్ తలపోసిన వెంట కెగ్గు మో
చింతుఁ గదా యటంచుఁ బసి ♦ చెంగటి లేఁగ విధాన నిల్వఁగఁ. ౧౧౧౫

ఉ॥ శ్రీరఘురామచంద్రముఁడు ♦ చి త్తము రంజిలఁగాంచి లక్ష్మణా!
తా రజనీచరత్వమును ♦ తక్కి మహోజ్జ్వల దేహమంది పెం
పారఁగ నిల్చినాఁడితని ♦ నారసితే యన లక్ష్మణాఖ్యుఁడుఁ
గారవ మారఁ గాంచి యడు ♦ గఁ దను విట్లని పల్కె వారికిఁ. ౧౧౧౬

కబంధుఁడు కర్తవ్యము తెలుపుట

సీ॥ దనువను పేరి గం ♦ ధర్వుండ వర తపో, బలముసఁ గామ రూ ♦ పంబు వడసి
యొక్క రక్కసిరూపు ♦ నొంది వేడుకస్థూల, కేశుఁడఁ ♦ మునిఁజేరి ♦ కోరినంత
నాతఁడీ రూపె నీ ♦ కగుఁగాక యన వేఁడి, శాపమోక్షము తీరు ♦ చక్కనెఱిగి
యిం(దునితోఁ బోరి ♦ యిట్టిరూపము గొంటి, మిమాహస్తములు దాఁక ♦ మేలుగంటి

తే॥ లోకరక్షణ వినుత సు ♦ శ్లోకులీరు, మిమ్ముఁబొడగంటి సుఖముల ♦ మిఱుచుంటిఁ
దండ్రులకుఁదండ్రులగుమిమ్ము ♦ ధాత్రిఁగాచు,వారులేరైన నాకూర్చు ♦ పల్కువినుఁడు

తే॥ తరణిలేని వారికి సము ♦ ద్రంబు దాఁట, నరిదియగు పగిదిని సీత ♦ నరయు కొఱకుఁ
దోడులేనట్టి మీకు శ ♦ త్రులఁగెలువ, దుష్కరం బగుఁ గావునఁ♦దోడుగొనుఁడు.

ఉ॥ లోపము లేని మీస్థితిని ♦ లోఁకువ యంచు వచింపఁ జాల మీ
చాప శరంబులే గెలువఁ ♦ జాలు జగత్త్రయ, మైన లోక సం
తాపము గూర్చువేళ నగ-ధన్వి వెనం బ్రమథాళిఁ గూడియే
యేపు వహించుఁ గాదె యటు ♦ లే యిపు డీరును కొండు బాసటన్.

చ॥ కుజనుల మైత్రి గొన్నఁ దమ ♦ కుం గడగండ్లు లభించు టబ్రమే?
సుజనుల గూడువారలకు ♦ శోభనముల్ పురణించుచుండు స
క్కజముగ జీవరాసులను ♦ గాదిలి తల్లినిపోలెఁ గాంచు చా
రజమున మిమ్ము గాంచు రహి ♦ రాజిలు నాశబరిం గనుండొగిన్. ౧౧౨౦

ఉ॥ ఆవల సూర్యపుత్త్రుఁడు మ ♦ హాగుణశాలి కపీంద్రుఁడైన సు
గ్రీవుని ఋశ్యమూకమున ♦ ఝీరజలంబులఁ బోలెఁ గూడి మీ
దేవిని గాంచు యత్నమును ♦ తేర్చుట మేలని పల్కి మ్రొక్కి ను
శ్రీ విలసిల్ల వీడుకొని ♦ చెచ్చెర నేగె వియత్పథంబునన్.

తే॥ దనువు పల్కిన మార్గానఁ ♦ జనుచువారు, శై లకాననముల దాఁటి ♦ సంజవేళ
రెండు మాతంగములు చేరు ♦ క్రియ మతంగ, మౌని శ్రీమస్థలికి స♦మ్మతిని చనిరి.

౧౧ శబరీ మోక్షణ పటలము (౯)

ఉ॥ కోరిన వారి కోరికలఁ ♦ గొంచక యిచ్చెడు కల్పశాఖులన్
తీరున నందఱుం గొనఁగఁ ♦ దియ్యని పండ్లను తావి పూవులన్
మీఱి యొసంగు నాశ్రమము ♦ మేదిని వారల స్వర్గ భూమియన్
సారున ధర్మయుక్తులకు ♦ నమ్మద మోక్షమనంగ నొప్పఁగన్.

చ॥ కని ముదమంది రాఘవుఁడు ♦ కల్గు పథిశ్రమమెల్లఁ ద్రోచి నె
మ్మనమునఁ దన్ను తాఁ దలఁచి ♦ మాన్యతపం బొనరించుచున్న వృ
ద్ధను శబరిన్ సమంచిత ము ♦ దంబునఁ గాంచి మహాత్మురాల! యో
జనని! యనామయంబె? యన ♦ సంభ్రమ హార్షము లుల్లసిల్లఁగన్.

ఉ॥ రామ! రమాభిరామ! జయ ♦ రామ! శుభావహనామ! సద్గుణ
స్తోమ! యవిద్య మాసె మన ♦ సుం దపసుం బరిపక్వమందె నా
బాము కృతార్థమయ్యెను కృ ♦ పామయ! నీవిట కేగుదేరఁగా
నీముఖ పంకజంబు గని ♦ నేఁదనువందు ఫలంబు గాంచితిన్.

ఉ॥ ఆఁకలి గొంటివయ్య నడ ♦ యాడి శ్రమంబు వహించితయ్య నే
నీకొని నీకుగా ఫలము ♦ లేఱిచి యుంచితి నానుమయ్య నీ
యాఁకలి దీఱ లోకములు ♦ హర్షము నందవె యంచు మున్నుగా
మేకొని పండ్లఁద్రుంచి చవి ♦ మిక్కిలి వాని నొసంగె భ్రాంతిమై. ౧౧౨౯

ఉ॥ ఆతఁడు ప్రేమమైఁ గొని ఫ ♦ లావళి నానుచునుండ నింద్రుఁడుఁ
ధాతయు శంభుఁడుఁ సురలు ♦ తత్పరులై చనుదెంచి నీదు వి
ఖ్యాత తపంబు సత్ఫలము ♦ నందెడు వేళ సమీపమయ్యె నీ
తాతరుణీపతిం దనిపి ♦ తక్కిక మాయెడఁ జేరుమా యనన్. ౧౧౩౭

ఉ నీనిట కేగుదెంతువని ♦ నిర్మల భక్తిని యిన్నినాళ్లుగా
భావమునందు నిన్నె బహు ♦ భంగుల సంస్తుతి సేయుచుంటిఁ భ్రా
ణావలి నిల్పియుంటి ఫల ♦ మందెను పుణ్యచయంబు తండ్రి! నేఁ
డీవహిలాన్న, వారు జన ♦ యిత్రి! శుభంబుల నొందుమా వెసన్. ౧౧౩౮

ఉ॥ నీవలనన్ శ్రమంబులను ♦ నీఁగితి మమ్మగో! దుఃఖ సంతతుల్
ద్రోవఁగఁ గంటి మింకు తలి ♦ తోఁపఁగఁ బుత్త్రులకున్న యెల్ల క్లే
శానిల పంకముల్ తొలఁగ ♦ నాఁ యని యచ్చట నిల్చిరానిసిఁ
వేసిన బుశ్యమూక పద ♦ విం దగఁ జూపె నిపాది ప్రీతిమై. ౧౧౩౯

ఉ॥ మోక్షము చేరఁదగ్గ పథ ♦ ముఁ వివరించెడు జ్ఞానికై వడిఁ
శిక్షితరీతి నాశబరి ♦ చెప్పిన పల్కులు శాస్త్రరీతులఁ
సుక్షములై నవారు విని ♦ సూటిగ జ్ఞాన సుధం గ్రహించి ప్ర
త్యక్షిత తత్త్వులై యలరు ♦ నందమునన్ వినిరా రఘుప్రభుల్ ౧౧౪౦

తే॥ శబరి యవ్వలఁ దన యోగ ♦ శక్తివలన, శాశ్వతంబగు ముక్తిక ♦ శాశ్వతంపు
తనువు విడువఁగఁ గని చోద్య ♦ మనుభవించి, యామె తెలిపిన త్రోవనే♦యరిగినారు.

తే॥ వనులు కొండలు నదులును♦వెనుకఁ బడఁగ,నడచు జనులెల్లఁ జేయు స్నా♦నంబుకతనఁ
బాపమును నగ్ని చల్లాఱి ♦ పాడి కరఁగి, పరవి నట్లున్న పంపను ♦ తటిసినారు. ౧౧౪౨

ఆరణ్య కాండము సంపూర్ణము.

శ్రీ రామ చంద్రార్పణమస్తు.

ఓమ్ తత్ సత్.

కంబ రామాయణము. ❀ కిష్కింధా కాండము.

౧ పంపా పటలము. (౪౨)

మ॥ స్రుజన ధ్యేయ విధానమై శుభదమై ♦ సుశ్లేయమై మూలతో
యజమై వ్యక్త గుణాత్మకంబునయి జ్ఞా ♦ నానంద తత్త్వంబునై
త్రిజగత్కారణమై చరాచర సుహృ ♦ త్పీఠస్థ హంసంబునై
యజముఖ్యార్థిత జన్మమై వెలయు బ్ర ♦ హ్మంబండ్రు నీతావిభుఁ. ౧

మ॥ మకరందంబులఁ జిందు తామరలచే ♦ మాన్యంబయై మత్తదం
తి కదంబంబులు స్నానమాడఁదగి, నీ ♦ తిం బోలె లోఁతై, సితో
దక పూర్ణంబయి వార్ధినా, మెఱుపు ల ♦ బ్దంబుల్ పురాణింప ద్యో
తకమౌ నంబరమట్లు, పంప వెలసెఁ ♦ దద్భూల్ ప్రశంసింపఁగన్ ౨

చ॥ మలిచిన నిద్దపుం బటిక ♦ మాడికి నొప్పెడు స్వచ్ఛ పుష్కరం
బులు తెర లుప్పతిల్లఁ బొలు ♦ పుం గొను వన్నెల తూల మెట్లకుం
దలకొని పెక్కు రంగులను ♦ తాల్చి, బహుశ్రుతుఁడయ్యుఁ ద త్త్వముం
దెలియని యజ్ఞ మానసము ♦ తీరునఁ గానఁగవచ్చె నయ్యెడన్. ౩

ఉ॥ ముత్తెపుఁ గుప్ప లెల్లెడలఁ ♦ బొల్చు తటాకము విద్రుమప్రభో
ద్యత్తతిఁ బోలు పాదరుచి ♦ యందిస హంసము హంసిమూఁకతోఁ
జిత్తము రంజిలం దిరుగు ♦ చెన్ను రహించెను ఋక్షసంతతుల్
మొత్తము చుట్టి రా నడుమఁ ♦ బూర్ణ శశాంకుఁడు క్రాలు మిన్ననాఁ. ౪

చ॥ అసమ తపస్వి గాధిసుతుఁ ♦ డబ్ధి పరీత మహీతలంబు జీ
వ సమితి వేద పారగుల ♦ బ్రహ్మకు మాఱుగ సృష్టిసేయఁగా
ననమునఁ బూను కాలమున ♦ సంబుధి మాఱుగ శుద్ధ తోయధిన్
వెన సృజియించె నొక్కొ యనఁ ♦ బెంపయి యొప్పెఁ దటాక మయ్యెడన్. ౫

చ॥ రవి నెదిరించు తేజమునఁ ♦ గ్రాలు ఫణామణు లొప్పు పన్నగుల్
తవిలి వసించు లోకమిది ♦ తక్కక చూడుఁడి యంచుఁ జూపు లో
తు వఱలి యుండియుఁ వెలసె ♦ దోష నిహీన విభాసి సత్కవి
ప్రవరుని కావ్య భావ రస ♦ పద్ధతిఁ బ్రస్ఫుటమై ప్రపేయమై. ౬

చ॥ జల విహంగంబులందు ♦ పలు ♦ చందములఁ విహరించు చీవలా
వలకును పాఱు చస్పుట ర ♦ వంబులు సేయుచునుంట పెక్కు- భా
షలు గల పెక్కు- దేశముల ♦ జానపదావళి యొక్క- పట్టన
స్థలి నొక వీథిలోఁ దిరుగు ♦ చాడ్పు వహించె వినోద పద్ధతిఁ. ౭

చ॥ సరసున రక్త తామరస ♦ షండమునఁ వసియించు హంస లా
సరసిజవాసినిఁ ధరణి ♦ జాతను గూర్చి వచింపలేమి ము
చ్చిరుచును రాము నెమ్మొగము ♦ చేరికఁ జూడఁగలేక ఖిన్నతం
బొరయుచు వహ్నిలోఁ బడెడు ♦ వైనమునం గనుపట్టె నయ్యెడఁ. ౮

చ॥ ఎఱుకువ నిర్మలంబయిన ♦ యేపున నుండియు నప్పు డప్పు డు
స్మరమగు మాయ గప్పఁగ ని ♦ జస్థితి గానక పోవు రీతిఁ బు
ష్కరిణిని గల్గు ముత్తెములు ♦ గట్టు నసిల్చి పరీక్ష సేయఁగా
మఱుఁగగునుండు నందు జల ♦ మధ్యమునం గల నాచు మొక్క-లఁ. ౯

ఉ॥ మోదములేని రామ జన ♦ ముఖ్యుఁడు చూచినచో సతీత్వమ్-
సాదుగుణంబు రూపమగు ♦ జానకి కన్నుల చుట్టలంచుఁ బెం
పేదఁ దలంచి బాష్పజల ♦ మ్మీడని కన్నుల నీరు గార్చి వి
చ్ఛేద మనస్కుఁడౌ ననుచుఁ ♦ జింతిలి లోన నడంగ వాలుగల్. ౧౦

చ॥ వెసరుల నుండి పంక మద ♦ విశ్రుత వారణ మస్తకంబులఁ
జెదరిన ముత్తెముల్ మఱియుఁ ♦ జెన్నగు పెక్కు వినూత్న రత్నముల్
మెదలుచు మీఁద రాజిల గ ♦ మించుచు వచ్చెడు వాఁగు వెల్లువల్
మదవతు లుల్లసిల్లి చనుఁ ♦ మాడ్కిఁ గనంబడుచుండు నయ్యెడఁ. ౧౧

చ॥ మదకరు లుల్లసిల్లి జల ♦ మధ్యముచేరి కలంపఁ బుష్కరా
స్పదము భుజంగ పుంగవులుఁ ♦ నల్పిన దర్పక సంగరంబుచే
నదవదయై శ్రమం బతిశ ♦ యంబుగ నొందిన వారకాంత యొ
ప్పిదమున నుండెఁ; స్వార్థపర ♦ వీరుల కార్యము లిట్టివే కదా?. ౧౨

చ॥ కొదరుచు నింగి రాయు పెను ♦ గొండలనుండి స్రవించు తేనెయుఁ
మద గజ ధారలుఁ గుసుమ ♦ మంజరులఁ భ్రమరంబు లూడ్చు పె
ల్లిదపు మధుద్రవంబు నట ♦ లీనముగా జలపాయు లెల్ల రు
న్మదితులై యాట నయ్యదొక ♦ మానిని యౌవ్వనమం బనం దగెఁ. ౧౩

ఉ॥ బానలయందు బంధురత ♦ భాసిలు లక్షణ లక్ష్యజాలముఁ
బీన మెఱుంగకుండు పెను ♦ వేఱిడు లొక్కటఁ గూడి వేడ్కమైఁ

గాసటబీసటం బలుకు ♦ కైవడి నన్వయ బంధ శూన్య ని
ష్కాసిత వాగ్వినోదములఁ ♦ గ్రాలు విహంగచయంబు లయ్యెడఁ. ౧౪

ఉ॥ ప్రాణసమంబుగాఁ దలఁచి ♦ బాళిని కొఁగిలి గాంచు హంసికఁ
బ్రాణములఁ గళేబరము ♦ పాసిన కైవడిఁ బాయు హంస గీ
ర్వాణ పదంబునుండి యుల ♦ రఁ మునుఁగం జను వేల్పుబోట్ల శిం
జాన మృదుస్వనంబు తన ♦ జాయ యెలుంగని సంభ్రమించెడుఁ. ౧౫

చ॥ పెను గిరులందు నుండి బహు ♦ వేగముగాఁ బ్రవహించుచుండు వా
హినులు సుగంధ వృక్షముల ♦ నిడిచి తేచుచుఁ దెచ్చి నింపఁ బ
త్తస జను లిమ్ముమై నొరసి ♦ దండిగఁ బాత్రను నించు గందమ
స్ననువున నొప్పు వర్షబుతు ♦ వందలి యయ్యమృతాలయాంబువుల్. ౧౬

ఉ॥ సాంకవగంధి మోవికిని ♦ సాటి వహించెడు హల్లకంబులం
బొంకముగా స్రవించు మధు ♦ వుం దగఁ గ్రోలి మదించు సక్రముల్;
సంకెలలం బలెఁ సారిది ♦ జన్మ మృతుల్ వహిఁయించు లీల ను
ల్లంకు లొకొ ల్లొకల్లుగ మి ♦ లం గొన మున్నుచుఁ దేలుచుండెడుఁ. ౧౭

ఉ॥ ఇంచుగ రామభద్రునకు ♦ నిందిర జానకిఁ దెచ్చి యిచ్చు నే
ర్పించిత శక్తి లేమిఁ దమ ♦ కైన తెఱంగున మేలు గూర్ప యో
చించి మరాళముల్ నడకఁ ♦ జెంగలువల్ కనులఁ బ్రవాళముల్
కాంచనదేహ యోష్మమును ♦ కానఁగఁ జేయుచు నుండె నత్తఱిఁ. ౧౮

చ॥ తొడవులకాంతి దిక్కులను ♦ దూఁటఁగ నిత్యముఁ దానమాడ నం
దడిఁ జనుదెంచు నిర్జర మ ♦ దావళ యానలు చేతి హంసలఁ
గడఁగుచు నందియాయఁ జెలి ♦ కత్తెలు తత్తట మందు నిల్చు కై
వడిని సరస్తటస్థ సుమ ♦ వల్లులు హంసలతోడ నొప్పెడుఁ. ౧౯

ఉ॥ మేటి తటాక సీరమున ♦ మీఁదు బక ప్రతిబింబ దృశ్యముల్
స్ఫాటిక కాంతులం గులుకు ♦ స్వచ్ఛ జలంబుల నుండు మత్స్యముల్
పాటిలఁ గాంచి భీతిలుచుఁ ♦ బొఱుచు దాఁగ బకోట ఝాటముల్
నీటుగఁ జెట్లకొమ్మలను ♦ నిల్చి విదుల్చుచునుండు నెక్కలఁ. ౨౦

ఉ॥ తీరమునం దొకొక్క దెసఁ ♦ దీరిచి చెక్కిన యట్టులున్న జం
భారి వినీల రత్న రుచి ♦ యంతటఁ బర్వ నొకొక్క ప్రక్కఁ బెం
పారిన పద్మరాగముల ♦ యంచిత కాంతులు పర్వ, జక్కవల్
నేరక రేవగల్గు తరు ♦ ణీ కుచ యుగ్మముఁ బోలు నిచ్చలుఁ. ౨౧

ఉ॥ వాలసుఁ బోలు మీలు కర - వాలము ద్రిప్పిన రీతి నాడఁగా
వాలు తరంగ మధ్యముల - వారి శునీ లతి గజ్జిగట్టి యు
ల్లీల నటించు గారడి న - లె స్మటనంబు బెడంగు సేయ భే
కాలప మద్దిగాంచి యహా - హా! భళిరా! యను పోల్కిఁ గ్రాలెడిన్. ౨౨

శ్రీరాముఁడు జలపక్షుల తెరుగని సీతం దలంచికొని చింతిలుట.

ఉ॥ సుందరమై మనోజ్ఞ గతి - శోభిలుచుండు సరోవరంబు రా
మేందుఁడు డాసి యందుగల - యింబగు హంసలఁ దమ్మిపూల నిం
దిందిర వారముం గని వి - దేహ తనూభవ యొద్దలేమి నా
నందము రోయు బుద్ధియును - నాశల మిక్కిలి చింతనొందుచున్. ౨౩

సీ॥ కవ వీడకుండు జక్కవలార! యందంపు, టంస మెత్తిన మేటి - హంసలార!
ఎడఁబాయ నొల్లని - యిల్లాలు చెఱువోయెఁ, జిక్కి సోలుచునుంటిఁ - జింత మునిఁగి
ఇయ్యెడనైన మీ - రెదుట నిల్వరదేల? యెడయిక వంత న - న్నేఁచు చుండఁ
గరుణించి నిల్చిపఁ - గొఱయరాని మీకేర్పరి?, మిముగాంచి యూఱట - మెలయరాదె?

తే॥ ఎన్నఁడు వియోగ బాధల - నెఱయకుండు, నాకు మది సుంతనెమ్మది - సోకునట్లు
చెవ్వుల కింపగు పల్కొండు - దవ్వులఁ బలుకఁ, గీడు మూడునే? యూడిక-కిట్టునేమి?

చ॥ వికచ జలేజముల్ సురభి - వీచెడు కైరవముల్ చెలంగ జా
నకి నెడఁబాసి కుందెడు మ - నంబున కౌషధమా తటాకమా!
సకియ మొగంబుఁ గన్నులును - చక్కఁగ జూపెదు నీవు పూర్ణమై
సుకముగఁ జూపు; మేర్పరఁ - జూడని లోభులు కీర్తిఁ గాంతురే?. ౨౫

చ॥ కమలినిఁ బద్మ కోకసద - కైరవ హల్లక వల్లుల దరం
గములను శైవలంబులను - గండు మిలం గని, యోసరంబ! నా
రమణిని పట్టి వ్యోమమున - రావణ హంతకుఁ డాహరించుచో
భ్రమయఁగ నంగిముల్ చెదరి - పడ్డవె? యంచడుగున్ భ్రమంబునన్. ౨౬

చ॥ ఉదుటున నాడుచున్ ముదము - నొందుచు నిక్కెడు కేకి! నామన
స్సదనకు నాఁడె యోడితివ - సంబున నిప్పుడు తృప్తిపొందితే?
సుదతిని గాంచలేక యిటు - స్రుక్కెడు నాపయి జాలి గల్గదో?
కొదుకక చెప్పవేమి యెయి - గొప్ప కనుల్గల నీవు కానవో?. ౨౭

చ॥ అలుకక రండు మీ యెఱుఁగు - నర్థము దెల్పుఁడు హంసులార! నా
వలన దొసంగు లేదు మద - వారణ యాసదెమిమ్ము గెల్చె నా
కలికి పయిం బగం గొలుపఁ -గాఁ దగుఁ గాని నమానదృష్టితో
నలువుఁగాంచి సంతసిలు - నాయెడ మీరలు కోపగింతురే?. ౨౮

చ॥ దళములఁ జేరి గీతము ము - దంబునఁ బాడ ద్విరేఫపాళికిన్
జెలువుగఁ జోటునిచ్చు నర - సీజములార! తొలంగరాని లో
య్యలి ననువీడి స్వీయ నిల ♦ యంబగు మీకడఁ జేరె; లేదనం
బాలుపగునేమి? కల్గియును ♦ బొంకెడు వారల మైత్రిఁ గాంతురే?. 29

చ॥ ఒక పలుకైన నాడకిటు ♦ లొత్తిలి సీతముఖంబుఁబోలు హా
ల్లకము కుఱుంగటం గలది ♦ లక్ష్మణశైవలమా! కడంగి జా
నకి వదనంబు సేవయిన ♦ నర్మిలిఁ జూపుము తత్సుధా ద్రవ
ప్రకట చణంబులై పరఁగు ♦ పల్కులఁ నేవిన నిచ్చగింపవో?. 30

ఉ॥ అంతర మేల బ్రాహ్మ! లలి ♦ తాంగి శ్రవంబవుకాని వేఱుగా
వింత పరాకులేల? కృశి ♦ యించుచు దిక్కులు దోఁపకిట్లు పే
ర్వంతలఁ జిక్కు నన్నగని ♦ వారిజనేత్రను గూర్చి తెల్పవో?
యింతిగ వేఁడుచున్న దయ ♦ యింతయుఁ బూనక వైరమూనెదో?. 31

చ॥ పగడము లెఱ్ఱదామరల ♦ పై ఖచియించిన లీల నొప్పు ప
ద్మ్యగళ మలక్తకాంగుళులు ♦ తోయద మండలిఁ బోలు ముంగురుల్
నెగడఁగ నన్ను పాయు ధర ♦ ణీసుత కన్నుల మాడ్కి నొప్పు న
ల్ల గలువలార! నన్ను వెత ♦ లం బడఁ జేయుచు నవ్వ నాయమే?. 32

ఉ॥ క్రూర విమోగ తాపమునఁ ♦ గుందుచు నూర్పులు పుచ్చు రామ భూ
దారుఁడు పూఁ బొదళ్లుగల ♦ తత్తటమందున నిల్చి చూచి కా
సారమ! నామనోహరిని ♦ జానకిఁ బాసి తపించుచుండ నో
దారుప కూరకుందు విది ♦ ధర్మమొకో తలపోయ నీకనుఁ. 33

మ॥ కరుణావారిధి రాఘవుండు మద పం ♦ కం బొప్పు సారంగముల్
కరిణీ వారముఁగాంచి తుండముల నా ♦ కర్షించి తోయంబు మో
దరసార్ద్రిఁ మునుఁగంగ నంది యిడుటల్ ♦ దర్శించి తన్వీమణిఁ
ధరణీజాత విమోగ మెంచు నెద నం ♦ తాపంబు వర్ధిల్లఁగఁ. 34

శ్రీరాముఁడు సాయం సమయ కృత్యముల నిర్వర్తించుట.

శా॥ ప్రేమానర్ఘనిభూషణుండు సుగుణ ♦ శ్రేష్ఠుండు తమ్ముండు శ్రీ
రాముం గాంచి దివాకరుం డపర భూ ♦ ధ్రం బొందె సంధ్యావిధుల్
నేమం బారఁగ నాచరించి భవ దు ♦ న్మేష ప్రకీర్తిం బలెఁ
భూమున్నిండు త్రివిక్రమేశు పదముల్ ♦ పూజింపు మన్నా! యనఁ. 35

ఉ॥ రాముఁడు చింతతోఁ జని త ♦ రంగములఁ బొలుపారు నత్తటా
కామల తోయముల్ తొలుత ♦ నందు తపంబు ఫలింప, సిగ్గుచే
సామజముల్ తొలంగ రభ ♦ సంబున వారి శకుంత జాలముల్
భూమిజపాళిఁ జేర జల ♦ ముల్ దరిముట్ట మునింగె నచ్చటన్. 3౬

తే॥ అతఁ డానీట మజ్జన ♦ మాడునంత, నతని దహియించు విరహాగ్ని ♦ యా తటాక
వనము లెట్టగఁ గాఁచిన ♦ యినుము ముంచి, నట్టికరణిని నలనల ♦ మనుచు నుడికె. 3౭

ఉ॥ స్నానము చేసి యంతట స ♦ నాతన ధర్మ పథానువర్తియై
మానుగ సాంధ్య కృత్యములు ♦ మక్కువఁదీరిచి యర్ఘ్యముల్ రమే
శానున కప్పగించి విల ♦ సద్గుణులౌ ముని ముఖ్యులున్న యా
కానన మంద యొక్క యొడి ♦ కమ్మగు తావున నిల్చెఁ దమ్ముతోన్. 3౮

ఉ॥ నంజను చందనాదికము ♦ చక్కఁగఁ దాల్చు విదేహ కన్యయున్
రంజిల రామికిన్ మనసు ♦ రాగ వియోగ మహార్ణ గుందుచున్
గంజదళాక్షుఁ డుండునెడఁ ♦ గంజ హితుం బలెఁ దీక్ష్ణదేహుఁడై
కంజ విరోధి పుట్టెఁదొలి ♦ గట్టుపయిం బలు దిట్ట కైవడిన్. 3౯

ఉ॥ తమ్ములు మోడ్పు సెందె ద్విర ♦ దమ్ములు నిమ్ములఁ జేరె నీడజా
తమ్ములు గూండ్ల కేగె మృగ ♦ తండము లెల్ల నడంగెఁ గీర సం
ఘమ్ములు పల్కులన్ వదలెఁ - గానల నాట్యము మానె నెమ్మి మొ
త్తమ్ములు గీతముల్ పరభృ - తమ్ములు నిల్వె ముడింగె నాకులున్. ౪౮

ఉ॥ నిద్రిలెఁ బ్రాణికోటి ధర - ణీధర సంస్థిత జీవరాసులున్
నిద్రిలె వ్యాళ సంఘములు - నిద్రిలెఁ దామరసాకరంబులున్
నిద్రిలెఁ బక్షి జాలములు - నిద్రిలె భూత పిశాచ సంతతుల్
నిద్రిలలేదు పాల్కడలి - నిద్రిలు సామజ యుగ్మ నేత్రముల్. ౪౦

ఉ॥ జ్ఞానము గల్గినంతఁ దన - జన్మరుజల్ విడిపోవు కైవడిన్
భానుఁడు పుట్టుడుందొలఁగె - బాధ తమంబును విచ్చెఁ గంజముల్
శ్రీనిధి రామ భూవరుఁడు - సెందెడు దుర్భర చింత తేలికై
జానుఁ వహింపఁగా భువన - జాలము మేలుకొనంగ మెల్కొనెన్. ౪౨

చ॥ ఘనులగు రామలక్ష్మణులు - గ్రక్కున మేల్కని క్షీరవార్ధికి
న్యను హరిణాక్షి రాకొమిరె - నందముతో వనులందు శైలకా
ననముల రోయుచుం జని మ - నంబున కంజెను వేగ బుశ్యమూ
క సగము చేరఁ బోయి రెస - కమ్మున లెక్కఁడకుండఁ గ్లేశముల్. ౪౩

౨. సాలభేదన పటలము. (౧౪౫)

సుగ్రీవుడు రామలక్ష్మణులఁగని భీతిల్లుట.

ఉ॥ వచ్చుచునున్న రాఘవుల - వారక యర్క–సుతుండు కాంచి యీ
వచ్చెడు వార లింద్రజుని - పంపున వచ్చిన వారలంచుఁ దా
హెచ్చగు భీతి గుంది వెర - వేది రయంబునఁ బాఱఁ బ్రాణముల్
మచ్చికఁ గావఁ బూని యభి - మానము వీడి బిలంబు చేరఁగన్. ౪౪

ఉ॥ పాఱుచు నాంజనేయుఁగని - పావని! కాంచితె యీ సుధన్వులన్
వారలు వాలి పంపుగొని - వచ్చిన వారలు నన్ను చంపఁగాఁ
గారణ మింక వేఱొకటి - గల్గద యంచు భయంబు పెంపునన్
దూఱెను దొడ్డ కందరము - తోయజ మిత్ర సుతుండు గ్రక్కునన్. ౪౫

ఉ॥ తారుఁడు నీలుఁడున్ హనుమ - తక్కు వనేచరరాజితోడ న
ట్లూరక పాఱు సూర్యసుతు - నొయ్యన నెయ్యొకాని పోవ్రుచుండ, భూ
దార కుమారకుల్ శబరి - తత్పరతన్ వచియించు త్రోవ నీ
తారమణీ మణిన్ వెడకు - దారి కనంబడు నంచు నెంచుచున్. ౪౬

చ॥ వెడకుచు వచ్చుచుండఁ గపి ♦ వీరులు కొందఱు పోయి వారు చిం
త దవిలి చంచలత్వమును ♦ దైన్యము తోఁపఁగ వచ్చువారు జం
భదనుజవైరి పుత్త్రుకుని ♦ పంపున వచ్చిన వారు కారు భీ
తిదులును గారు చూడుఁ డనఁ ♦ దేకున మారుతి తేఱి చూచుచున్. ౪౭

శా॥ జ్వాలాభీల హలాహలంబు డెసలం ♦ బర్వంగ నాదిత్య దై
త్యాళుల్ పొందిన భీతి మాన్పిన పరా ♦ పాతుం బలెన్ జ్ఞానమన్
వేలంగాంచిన యాంజనేయుఁడు భయో ♦ద్వేగమ్మునన్ మానసా
లోలత్వంబు భజించు వానరుల క ♦ ల్లోలంబులన్ మాన్పుచున్. ౪౮

హనుమ రామలక్ష్మణుల తీరు లాలయుట

చ॥ భయపడ కిందె యుండుఁడని ♦ పల్కి యొకానొక బ్రహ్మచారియై
రయమున వచ్చి రాఘవుల ♦ రాజిత చాపుల మానివేషులన్
నయవిదులన్ మఱుంగున న ♦ ణంగి కనుంగొని శంక నొంది సం
శయము తోలంగ నిట్లని వి ♦ చారణ చేసెఁ గుశాగ్రబుద్ధియై. ౪౯

॥ దేవతా పూజ్య మూ ♦ ర్తి త్రయంబా యన్న - నిద్దఱే యిచ్చట ♦ నెనఁగువారు
పటు చాప హస్తు లి ♦ వ్వారలఁ బోలిన, వార లే జగమున ♦ వఱలఁబోరు
వీరి కసాధ్య మీ ♦ పృథివిని గల్గునే?, వీరల సాటిగాడి ♦ వెరవులేదు
క్రమ్మున మది నొచ్చి ♦ సోలు నట్లున్నారు, వీరు చింతిలఁ దగ్గ ♦ వారుకారు

తే॥ సురవరులుగారు సామాన్య ♦ నరులుకారు, వీరి చింత యదెయ్యదో ♦ పెద్దదగును
భ్రాంతిఁ గొల్పెడి యరుదైన ♦ వస్తువ్ వండు, ఖిన్నులగుచు న న్వేషించు♦ చున్నవారు

సీ॥ ధర్మ శీలంబులే ♦ ధనముగాఁ ♦ గలవారు, శాంతి యుక్తులు కృపా ♦ సాగరులును
లోకహితులు దేవ ♦ లోకేశుఁడును వెఱఁ, గందు గభీరిమ ♦ మొందినారు
ధర్మదేవతయుఁ ద ♦ త్తఱపడు శీలంబు, గలుగు వారలు జిత ♦ కామ తనులు
కాలుండు నడలూను ♦ ఘన పరాక్రమ ముఁజాల్, వీరి కార్యము నెంచ ♦ వేఱుకాదు

తే॥ ధర నలభ్యమౌ దేవామృ ♦ తంబుఁబోలు, నరిది వస్తువు నెడ వీడి ♦ యరయు వారు
సింహములక్రియ దెనల వీ ♦ క్షించు వారు, వంచనములేని మోముల ♦ వఱలు వారు

చ॥ అసదృశ బుద్ధిశాలి యగు ♦ నంజని పుత్త్రుఁడు చాలనేపు మా
నసమున నిట్లు పెక్కు వయి ♦ నంబులుగాఁ దలపోసి ప్రీతిచే
నెసఁగి యెడందయుం గరఁగ ♦ నెచ్చిరు భక్తియు హెచ్చరింప నం
తసమునఁ గాంచుచుండె మును ♦ తప్పిన నెయ్యురఁగాంచు కైవడిన్. ౪౨

ఉ॥ క్రూరగుణంబు గల్గు మృగ ♦ కోటి పిశాచములుం గనుంగొనన్
గ్రూరత మాన్పి సాధుగుణ ♦ కోటిగ మార్పుఁగఁ దగ్గి శక్తి యే
పారు మహాత్ములం గని య ♦ హా! పగవారని వైరిసేనలో
వారని యెంచి భీతిగొని - పాఱఁగ హేతు వొకండుఁ గల్గునే?. ౪౩

చ॥ విహగము లెల్ల నందమగు ♦ వీరి శరీరము లెండ సోకఁగా
సహనము నొందలేక బలు ♦ జాలిని తెక్కల విప్పి పైపయిన్
బ్రహితులఁ బోలెఁ బందిరిగఁ ♦ బర్వుచు వచ్చెడి మేఘ సంఘముల్
తహతహ డింపఁ దుంపురులఁ ♦ దన్పుగఁ జల్లుచు వెంబడించెడిన్. ౪౪

ఉ॥ ఆతప తప్త గండశిల ♦ లన్నియు వీరి పదారవింద సం
పాతమునన్ మధుద్రవము ♦ పైకొను పుష్పము లట్లు మేకొనున్
భ్రాంతిగ గుల్మముల్ లతలు ♦ పాదపముల్ భువి వంగి వ్రాలుచున్
జోతలు సేయులీలఁ దగఁ ♦ జూడఁగ వీరలు ధర్మమూర్తులో? ౪౫

మ॥ ఘన తాపత్రయముల్ సడల్చి మఱి యా - గామ్యాది కర్మాళి వీఁ
కను పోకార్చి యమాలయంబునకుఁ బో -కల్మాన్చి కైవల్యముల్
గొనఁ గాన్పించెడు నిష్ణుమూర్తులొగా? కరం - గుల్ శల్యముల్ పైపయిన్
దనరున్ భక్తి యపారమై కతము కా - నఁ గారాదు నిక్కంబుగన్. ౪౬

మ॥ అని యాలోచన సేసి వారలును డా - యంగన్ విసితాత్ముఁడై
యనుఁ దేజస్వుల రాక భవ్యమయి యి - ట్లావా ప్తి చేకూరుతన్

బొనుఁగొఁ గాత మనిష్టముల్, కుశలమే?పుణ్యాత్ములారా? యనఁ
దనుజధ్వంసియు నీవెవండవన ను - ద్యత్ప్రేఁ దానిట్లనున్.

హనుమ రామలక్ష్మణులకుఁ దమ వృత్తాంతము తెలుపుట

మ॥ వనదశ్యామల! పంకజేక్షణ! జగ - త్రాణా ప్రసాదంబునన్
వనితో త్తంసిక యంజనాఖ్య గనియెన్ - బ్రఖ్యాతిమైఁ బేరునన్
హనుమంతుండను సూర్యపుత్త్రునకు మం - త్రాలోచనల్ సెప్పువాఁ
డను భవ్యాత్మకులార!నే వనచరుం-డన్ దానుఁడన్ మీకడన్.

తే॥ ఇచట సుగ్రీవుఁడను వాఁ - డీశ్వరుండు, మిమ్ముఁగని తన మది శంక - మీఱుకతన
నరసి రమ్మన నాతని యాజ్ఞనూని, వచ్చినాఁడ నిటకు వీర - వర్యులార!.

తే॥ అనుడు శ్రీరామచంద్రుఁ డా -హనును పలుకు, లరసి విక్రమంబునను శా-స్త్రార్థవితతి
నెఱుకయందు సద్గుణము-లితనిసదృశు, లెవరు లేరని తమ్ముతో-నిట్టలనియె.

కం॥ ఇతఁడు పఠింపక మానిన, శ్రుతులును శాస్త్రములు లేవు - సూనృత వాక్యం
డతులిత మృదుల మధుర వా, గ్వితతి గలుగు నితఁ డజుండొ? - వృషభధ్వజుఁడో?

తే॥ జగతిసామాన్యుఁడగుబ్రహ్మ-చారిగాఁడు, విక్రమంబునుమహిమయు-నెలయువాఁడు
సుస్థిరుండు నిష్క-పటి వి - శుద్ధగుణుఁడు, నిజము సేవు పిమ్మట గమ - నింపఁగలవు.

తే॥ఋషులయందునాకులయందు-నిట్టివాక్య, చతురుఁడెవ్వఁడుగలఁడు?ని-శ్చయముగాగ
నితని నేలు నాతని కీల. నేది కొదువ?, యనుచు హనుమంతుఁగని వెండి-యనియెనిట్లు

తే॥ ఓయి ధీవీర!కోశ కు - లో త్తముఁడు, రవిసుతుం డెందు గలఁడు ని - ర్వ్యక్రగతిని
అతనిఁ గను కోర్కి-తోడనే - యరుగుదెంచి, నారమస నుత్సహించి వా-నరవరుండు.

చ॥ ఘనభుజులార! మీకుఁ ద్రిజ ♦ గ బుల నెవ్వరు సాటి? మీరలి
ట్లనుపమమైన నైర్మ్యమున ♦ నా కపినాథుని చూడ రాఁదగే
ననితరసాధ్యమైన తప ♦ మాతఁడు పూర్వ భవంబునందు చే
సినది ఫలించె నిప్పు డని ♦ చిత్తమునం దలపోసి పొంగెదన్.

మ॥ బలభిత్సూనుఁడు వాలి కోపమున దు ♦ ర్వారంబు వర్ధిల్లఁ గా
వలుఁడై చంపఁగ వెంబడింపఁ బురమున్ ♦ వర్జించి యీకొండపై
బలు దుఃఖంబులఁ బొందుచున్ దిగులుతో ♦ వర్తించు మాఱేని కో
రలు విచ్చేయుట భాగ్యదేవత కృపన్ ♦ ప్రత్యక్ష మాకే కదా!.

సీ॥ తమ వాంఛల్ నెఱవేర్చుకొంటకయి కా ♦ దా జీవ సందోహముల్
ప్రమదంబొందఁ బ్రయత్నముల్ సలుపుటల్? భావింప యజ్ఞాది ధ

ర్మములం జేయుము రీ జగచ్ఛుభముకై ♦ మాన్యుల్; భయంబందు ప్రా
ణము గాపాడుటకంటె ధర్మమొకఁ డ ♦ న్యంబున్నె ధాత్రీస్థలిన్? ౬౭

సీ॥ మను గావ మీరు స ♦ మర్థు లనుట చాలఁ, జులుకన మాటయై ♦ నిలుచుఁగాదే?
యనిమిషులాది చ ♦ రాచర వితతితో, నలరారు కృతకంబు ♦ నకృతకంబు
కృతకాకృతకమయి ♦ యెసఁగు నీ పదునాల్గు, జగములఁ గానంగఁ ♦ జాలువారు
శరజన్మ్రఁ బోలిన ♦ చక్కఁదనమ్ము ప, రాక్రమ గుణము లొ ♦ ప్పారు మిమ్ము

తే॥ శరణ మొందిన మాకింక ♦ జయముగాక, వేఱు గలుగునే? మాపరి ♦ వృఢుఁడు నన్ను
వార లెవరని ప్రశ్నింపఁ ♦ బలుకవలయు, వై నమును మీరె సెలవిండు ♦ భద్రగుణులు!

తే॥ సత్యమను చేని కంచెయౌ ♦ శ్వసన తనయుఁ, డిట్టు లడుగంగ సౌమిత్రి ♦ యించుకంత
పొరపులేని తీరునఁ దమ ♦ పూర్వచరిత, పలుకఁ దొడఁగెను మృదుల వి ♦ స్పష్టఫణితి.

సీ॥ జగతీతలంబు నా ♦ జ్ఞా చక్రమునఁ జేసి, చతురత నడపిన ♦ చక్రవర్తి
శంబరాదులఁ జంసి ♦ జన్నంబు సఁ నరించి, యమరలోకం బేలు ♦ విమలకీర్తి
కరుణా కటాక్షు వీ ♦ క్షణముల నర సురా, దుల మన్ననలఁ గొన్న ♦ యలఘుమూర్తి
సత్యసంధుండును ♦ సహజ సద్గుణుఁడును, నీతి విఖ్యాతుఁడౌ ♦ నియతవర్తి

తే॥ మనుకులాభరణంబు ప్రా ♦ మాణికుండు, ధరణిముఖ తిలకంబనఁ ♦ దగునయోధ్య
నేలు నాతండు జయశాలి ♦ హిత కృపాలి, ప్రథిత గుణశీలి దశరథ ♦ రాజమౌలి. ౭౦

శా॥ ఆ రాజన్యుని ముద్దుపట్టి రఘురా ♦ మాఖ్యు డితం డుర్వరా
భారం బెల్లను తండ్రి పల్కు నిలుపఁ ♦ వై మాత కోరంగ నా
మేరం దమ్మున కిచ్చి యుల్లమున సం ♦ ప్రీతిఁ మహారణ్యముఁ
జేరఁ వచ్చె మహాత్ముఁ డీతనిని నే ♦ సేవించు సద్భృత్యుఁడఁ. ౭౧

ఉ॥ రాముని పుట్టుఁదొట్టి నివ ♦ రంబుగ దండకఁ జేరు హేతువు
బూమెలు చేసి రావణుఁడు ♦ భూమిజఁ బందిగఁగొంచుఁ బోవుటల్
తామును రోయుచుండుటలు ♦ తక్కఁక దెల్ప సమీరుపట్టి చే
తో ముదమంది చాఁగిలెను ♦ తోరపు భక్తి మనంబు నిండఁగఁ. ౭౨

చ॥ అటులు నమస్కరింపఁ గని ♦ యంబుజనేత్రుఁడు విప్రవర్ణ వ
ర్కట కయిమోడ్వఁగాఁ దగునె ♦ క్షత్రియ వర్యున కంచు నవ్వఁగాఁ
బటుతర నీతివిక్రముఁడు ♦ పావని యిట్లనుఁ గింకరుండు మ
ర్కట కులజుం డటంచుఁ బలు ♦ కండొకొ! మీర లెఱుంగకుంటిరే?. ౭౩

చ॥ అని గురుధర్మ పద్ధతుల ♦ కాదరువై న మరుత్కుమారుఁ డ
య్యనకులు లక్కఁజంపడ వ ♦ ఱించె నిజంబగు తోంటిరూపు మే

దిని గల సర్వవస్తువులు ♦ తిన్నని పిన్నని నంచుఁ బల్కు వి
న్ననువునఁ, గాంచు వారల మ ♦ నంబులు మిక్కిలి పిచ్చలింపఁగన్. ౭౮

తే॥ జగముఁ గాలితోఁ గొలిచిన ♦ చక్రి లోక, రక్షకుఁడు రాఘవుండె ది♦గ్భ్రమము నొంద
మేరు నిభ శరీరుండును ♦ మిహిర శిష్యుఁ, డైన పావకిఁ వర్ణింప ♦ నరిదికాదె?

ఉ॥ తమ్ముఁడ! కాంచితే విమల ♦ తత్త్వము నత్త్వము గూపుదాల్చిన
ట్లిమ్ముగ మోఁచుమే యొక క-పీశ్వరు నాకృతి నొందు భాతిఁదే
జమ్ముల పుంజమై వెలసె ♦ సమ్మతి నిమ్మహనీయుఁ జేరి దుఃఖ
మ్ముల నీఁగునట్లి యొసఁ ♦ కమ్మ నెఱుఁగంగ నయ్యె నియ్యెడఁకన్. ౭౬

చ॥ ఎడఁదల దుఃఖముల్ తొలఁగు ♦ నింక సుఖమ్ములు వచ్చు నిక్క-మీ
కడీఁది పరాక్రమ స్థిరుని ♦ గల్గిన సూర్యసుతుం డదెట్టిఁడో
ఎడయక యెట్టి కార్యతతు ♦ లేని వలంతులు నీతిమంతులె
య్యెడఁగల రట్టి భూపునకు ♦ భృత్యులచే సమకూరు నన్నియున్. ౭౭

చ॥ అని రఘువంశ పుంగవుఁడు ♦ స్వాంతము పొంగ వచించి యానను
బును వికసింపఁ గాంచుడు స ♦ ముగ్ధ తి మారుతి వారిఁ గాంచి స
జ్జన నుతులార! మాప్రభుని ♦ చయ్యనఁ దోడ్కొని వత్తు మీర లి
చ్చను ఋణ మింద యుండుఁ డని ♦ సత్వరుఁడై మరలెన్ ద దాజ్ఞమై

చ॥ అతులిత నీతిమంతుఁ డగు ♦ నా హనుమంతుఁడు చిత్తమందు శ్రీ
పతి గుణభూతి మాటికిని ♦ భావన సేసి జగంబు నేను మా
పతియును కష్టముల్ తొలఁగ ♦ బంధుర సౌఖ్యము లొందువారమై
బ్రతికితిమంచుఁ గీశవిభు ♦ పాలికి నేగె వడిన్ ముదంబుతోన్. ౭౯

హనుమంతుఁడు సుగ్రీవునకు శ్రీరామ వృత్తాంతము తెలుపుట

శా॥ వాలిం గీలి వధించు కాలుఁ డిటకున్ ♦ వచ్చెన్ మనోవేదనల్
తూలెన్ ధైర్యమునొందుఁడింక మది నౌ ♦ త్సుక్యంబు సిద్ధించు న
త్యాలంబయ్యె నటంచు మారుతి మహా - కాలుండుపోలెన్ ముదా
లోలల్లీల నటించుచుం దెలిపె మే ♦ లుం గూర్చి సుగ్రీవుతోన్. ౮౦

చ॥ దివి భువి నాగలోకమున ♦ దిక్కులఁ దక్కు జగంబులెల్లెడన్
నెవడిన వారిచేతలను ♦ నేత్రములన్ నుడులన్ మనస్సులం
దవిలినవారు శత్రులకుఁ ♦ దల్లడమందెడు వారలెల్ల వా
చవి సుధఁ బోలి చూడఁగల ♦ చందము వారలు రాకుమారకుల్. ౮౧

సీ॥ కల భూమియెల్ల నే ♦ కచ్ఛ్రపముగ నేలి, నాతఁడు విమల వి♦ఖ్యాతయశుఁడు
రాజ రత్న కిరీట ♦ రంజిత పాదుఁడౌ, దశరథేశ్వరుని పు ♦ త్త్రీకులు ఘనులు

నీతిమంతులు కృపా ♦నిరతులు యువకులు, మహిమాన్వితులు ధర్మ♦మార్గరతులు
కీర్తికాములు నీకుఁ ♦ గీశరాజ్య మొసంగి, యుపకార మొనరింప ♦ నోపువారు

తే॥ వారిలో జ్యేష్ఠుఁడగు రామ♦వల్లభుండు, తాటకను సుభాహుని చంపి♦తపసి మఖము
గాచి దివ్యాస్త్రములఁ గొని ♦ గౌతమ సతి, శాపముం బాపినాఁడు ని♦శాలగుణుఁడు

నీ॥ జనకుని పురికేగి ♦ శంభు చాపముఁ ద్రుంచి, యవనిజాతను పెండ్లి ♦ యాడినాఁడు
త్రోవలో నెదిరించి ♦ దుడుకుతనము చూపు, పరశురాముని భంగ ♦ పఱచినాఁడు
తండ్రివాక్యము నిల్పఁ ♦ దల్లికోరిక దీర్ప, నిలయెల్లఁ దమ్ముల ♦ కిచ్చినాఁడు
వనమున డిగ్గొన్న ♦ జన విరోధు నిరాధు, యమునిఁ పురంబున ♦ గంపినాఁడు

తే॥ దండకావనమెల్ల నిర్ ♦ దైత్యముగను, సలుప ఖర దూషణాదులఁ♦ జంపినాఁడు
కాలగళుకంఠ ఘన పరా ♦ క్రమము వాఁడు, రామచంద్రుండు సజ్జన ♦ రక్షకుండు.

తే॥ అతఁడు క్షీరసాగరశాయి ♦ యైన హరియె, త్రిదశు లర్థింపఁ బుట్టిన ♦ దేవదేవుఁ
డతనితో మైత్రి నెఱపుమా ♦ యుపదాళి, యరుగఁ గను మంచు ♦ కైవడి♦నడఁగిపోవు

క॥ మాయిని మారీచు నొకే, సాయకమునఁ ద్రుంచె జమునిఁ♦ సాటికబంధుఁ
మాయించె శబరి ఫలము ల, మేయ ప్రేమమున నొనఁగ♦మెసఁగెం గరుణన్. ౪౫

చ॥ కపివర! సంయమీశ్వరులు ♦ గాఢ తపంబు చిరంబు చేసి యా
నృపవరు దర్శనంబుకయి ♦ నింగిని గాచిన చాతకంబు చా
డుపు వహియించి బంధములు ♦ డుల్లఁగ గాంచిరి మోక్షసంపదన్
జపలుఁడఁ దన్మహత్త్వము వి ♦ చక్షణచేసి వచింపనేర్తునే?. ౪౬

ఉ॥ క్రూరుఁడు రావణుండు కడు ♦ క్రొవ్వున వంచనచేసి రామ భూ
దారుని ధర్మపత్నిఁ గొని ♦ దండక మార్గముఁ బట్టిపోవ నా
వారిజ లోచనన్ వెదక ♦ వచ్చిన వారలు నీ సఖత్వముం
గోరినవారు నీసుగుణ ♦ కోటియు మున్నుగ విన్నవారలున్. ౪౭

మ॥ మనమీఁదం గృప నూసినారు మసకై - మర్దింతు రయ్యింద్రజున్
గనిసెన్ నీసుకృతంబులున్ శుభములం - గాంక్షించి కాకుత్స్థులన్
గని మైత్రిం బొసరింపఁగా నడవుమా - కాలంబు మేలయ్యె లే
మ్మని రాణ్నీతి విశారదుం డఖిల కా - ర్యజ్ఞుండు వాక్రువ్వఁగన్. ౪౮

మ॥ తనపై నెమ్మని మారుతాత్మజుఁడు చం - దంబొప్ప వాక్రువ్వ నం
తనగా సూక్ష్మమతిన్ గ్రహించి విపులో - త్సాహుండు సుగ్రీవుఁ డ
త్యనుమోదంబునఁ బొవనిం గని గుణా - ఢ్యా! ధీయుతుఁ మంత్రిగాఁ
గొను నా కెయ్యది దుర్ఘటం బనుచుఁ గా - కుత్స్థుం గనన్ వెల్వడిన్. ౪౯

రామసుగ్రీవులు మైత్రిసేయుట.

మ॥ కనులారం గనె భానుసూనుఁ డచటన్ ♦ గార్కొమ్ముం బోలె వి
చ్చిన యంభోజముఁబోలె మోడశ కళల్ ♦ చెన్నారు చంద్రుంబలెన్
ఘనమౌ పచ్చలకొండవోలెఁ దగు శ్రీ ♦ కాకుత్థ్సు నత్యర్ణవే
ష్టన హీనంబగు నెమ్మొగంబును కడున్ - జ్వాలాసకందోయియున్ ౯౦

చ॥ కని చిర మ్ములు నిల్చి రోస ♦ కంబున ధాత సృజించినట్టి భూ
త నివహమెల్లఁ బుట్టిన మొ ♦ దలొక్కని నిన్నటి దాఁకఁ జేయుచుం
డిన సుకృతంబు లన్నియుఁ బ ♦ టిష్ఠతఁ గూడుచు రెండు దేహముల్
గొని యిటు పుట్టిఁ గావలయుఁ ♦ గోరిక నంచుఁదలంచె నెమ్మదిన్. ౯౧

ఉ॥ ఇమ్ముగ విష్టరశ్రవసుఁ ♦ డీ యవతారమునందు మానవ
త్వమ్ము భజింపఁ గోరి యిటు ♦ వంటి శరీరము దాల్చెఁ గాన లో
కమ్మున బ్రహ్మగా హరుఁడు ♦ గా వహియించిన లీలకంటె మ
ర్యమ్మున మానవుం డగుట ♦ నన్ని భవంబులకంటె మేలగున్. ౯౨

మ॥ అని సూర్యాత్మజుఁ డాత్మనెంచి పులకల్ ♦ హార్షంబుచేఁ గ్రమ్మఁగం
దన నేత్రద్వయి నాస దీఱఁ గని యా ♦ నందాబ్ధి నోలాడుచుం
జన శ్రీరాముఁడు ప్రేమ మీఱఁగఁ గరా ♦ బ్జాతంబు వే చాఁచి ర
మ్మని సమ్మోదకరంబులైన కుశల ♦ వ్యాహారముల్ సేయుచున్. ౯౩

శా॥ శ్రీరాముండును వాసరేశ్వరుఁడు రం ♦ జిల్లంగ సంధించి దు
ర్వారుల్ క్రూరులు దాసవాళి యను ని ♦ ర్లం ద్రోలి ధర్మంబు సి
ద్ధైర్య ప్రక్రియ నిల్పఁ బూనిన యుగ ♦ ద్వంద్వక్రియానంధి నా
నారం బొల్చిరి దర్శ జేరు శశి కం ♦ జా ప్త ద్వయంబో యనన్. ౯౪

మ॥ తొలి పుణ్యంబుఁ బ్రయత్న మొక్కటిగఁ దో♦డ్తో జేరు మాడ్కిన్ గ్రుధా
కలిత క్రూర నిశాచరాఖ్య కలుషౌ ♦ ఘంబుల్ వినూలింప శా
స్త్ర లసద్ జ్ఞానము తత్ప్రవిజృతయుఁ బ్రౌ ♦ ప్తంబైన చందంబునన్
దలఁపుల్ గూడఁగఁ జేరి రర్కసుత మా ♦ ర్తండాన్వయుల్ నమ్మతిన్. ౯౫

చ॥ రవిసుతుఁ డంత నిట్లనియె ♦ రాఘవుఁ గాంచి నయంబు మీఱ నో
రవికుల దీపకా! సకల ♦ రాజిత సద్గుణ రాశివై జగ
ద్భవుక వినోద కార్య సుఖ ♦ భావనుఁడౌ నినుఁజేరఁగంటి నా
భవము కృతార్థమయ్యె ననుఁ ♦ వంటి తపోధనుఁ డున్నె యీభువిన్? ౯౬

ఉ॥ పున్నెము పండు వాఱఁ దలఁ ♦ పుల్ నెఱవేఱుట యింకఁ జోద్యమే?
యన్న రఘూత్తముండు సుగు ♦ ణాకర! మాకు నిపాది లేల్పె నీ

యున్న తెఱంగు నీవలన ♦ నుత్కట శోకము నీఁగునంచు మే
మెన్నిక వచ్చినార మది ♦ యేఁగినదే యగు నన్న నాతఁడున్

చ॥ సడవడి తప్పి తమ్ముఁ డగు ♦ నన్ను మహా బలశాలి వాలి దుం
దుడుకున సర్వభూమియును ♦ తోయధులున్ ఘన చక్రవాళముల్
గడచని పోవఁగాఁ దతిమి ♦ ఖండన నేయఁ దలంపఁ బ్రాణముల్
విడువఁగ లేక యీగిరిని ♦ వీడక యుండు భయంబు పెంపునన్. ౯౮

చ॥ మిము శరణంటి నన్ను కృప ♦ మీఱఁగ నేలుట మీకుఁ బాడి చం
ద మనుఁడు రామచంద్రుఁ డను ♦ ధర్మ గుణాకర! యింతదాఁకఁ దో
రముగ భరించినట్టి కడు ♦ రాయిడి తీఱెను రేఁగ దింక సౌ
ఖ్యములును దుఃఖముల్ మనకుఁ ♦ గల్గు సమంబుగ నింత యేటికిన్ ౯౯

నీ॥ నిను పఱిచెడువాఁడె ♦ నినుపఱిచెడు వాఁడు, నీ విరోధియె చుమ్ము ♦ నా విరోధి
నీ చెలికాఁడెపో ♦ నా చెలికాఁడు నీ, బంధు వితతి నాకు ♦ బంధు వితతి
నీకు దుఃఖబేది ♦ నాకు దుఃఖమ్మది, నీ సుఖం బైనదే ♦ నా సుఖమ్ము
నీవు ప్రాణమువంటి ♦ నెయ్యుఁడవై తనఁ, గపులెల్ల ముదమను ♦ కడలి మునిఁగి

తే॥ రామచంద్ర విభుని వాక్య ♦ రాజి సకల, జగములకు వేదముల మించి ♦ నెగడుననిరి
హనుమ పులకితగాత్రుఁడై ♦ యాడె సురలు,విరులు గురిసిరి మొగులు తుం ♦పురులు చల్లె

ఉ॥ అంతట రామభద్రునకు ♦ నంజలి చేయుచు నాంజనేయుఁడో
సంతత తేజులార! స్థిర ♦ సంపద మీ చెలికార మొందిక
ల్పాంతముదాఁక లోకులకు ♦ నర్మిలి నించెడు తారకాణమై
మంతు వహించుఁగాక యిఁక ♦ మా భవసంబున కేగుదెండనన్. ౧౦౧

చ॥ సరియని రామలక్ష్మణులు ♦ సారసమిత్రసుతుండు లేవ వా
నరులును చుట్టిరా బనస ♦ నాగ తమాల రసాల సాలముల్
సరసులు గల్గి పుణ్యఫల ♦ సంపదవోలె వెలింగి పుష్ప వ
ల్లరులు రహించు తోఁటకు వి ♦ లాసముతోఁ జని రుల్లసిల్లుచున్. ౧౦౨

ఉ॥ చందన నృక్ష సంతతులు ♦ స్ఫాటిక సుందర కందరంబు లం
దందు రహించు నిర్మల జ ♦ లాశయముల్ వికచాంబుజాతముల్
పొందుగఁ దత్తటస్థ ఘన ♦ భూజ శిఖాంతర డోలలందు వే
ల్పుం దలిరాకుఁబోండ్లు తమి ♦ నొంగఁగ నూఁగుట నేత్రపర్వమా. ౧౦౩

ఆ॥ విబుధసభను మూర్ఖ ♦ వెలయని రీతి ను, ద్యానమందు మణి వి ♦ తానకాంతి
పుంజ మెదుట గార ♦ ముం బొందలేవయ్యె, సూర్య చంద్రముల వి ♦ శుద్ధ రుచులు

ఆ॥ అట్టియందమైన ♦ యలరుల తోఁటలో, రాఘవులును ప్లవగ ♦ రాజు విరుల
యానసంబులను సు ♦ ఖాసీనులై వేడ్క, ముచ్చటించుకొనుచు ♦ముదితులై రి. ౧౦౫

ఆ॥ కందమూలములును ♦ కాయలు పండ్లును, చవులు మీఱు మంచి ♦ శాకములును
కపులు గొంచుఁదేరఁ ♦ గాకుత్థ్సతిలకుండు, స్నానమాడి మెక్కి ♦ శ్రమము వీడి.

ఆ॥ అనఘుఁ డిట్టు లతని ♦ కతిథియై ముదమంది, సరితితోడఁ గని గృ♦హాస్థ ధర్మ
మెడలకుండ నడప ♦ గృహిణిని నీవును, పాసితేమి యనుచుఁ ♦ బ్రశ్నసేసె. ౧౦౭

హనుమ శ్రీరామునకు వాలివృత్తాంతము తెలుపుట

క॥ శ్రీరాముని ప్రశ్నమునకు, మారుతి కేలొగ్గి నిలిచి ♦ మహనీయగుణా!
పూరితిగఁ జెప్ప దగునది, మీరలు నవధామతిని ♦ నేకొని వినుఁడీ. ౧౦౮

క॥ శంకరు ననుగ్రహమున ని, శంకటగతి వరబలంబు ♦ సామర్థ్యంబుఁ
జంకు గొలుపు విక్రమ మక, లంకంబుగఁ గొన్నవాఁడు ♦ లావు గలాఁడుఁ. ౧౦౯

తే॥ దేవదానవుల్ క్షీరవా ♦ ర్ధిని మథించు, తఱిని తరిఁ దాటి యొప్పుమే ♦ సరుగునట్లు
లోకఁడే యిరుగేలను, ♦ చిక్కఁబట్టి, తరిచినట్టి బాహాబలంబు ♦తనరువాఁడు. ౧౧౦

తే॥అవనిజలమతేజమువాయు ♦వనెడునాల్గు,భూతములసత్త్వమొక్కఁ♦బొలుచువాఁడు
చక్రవాళంబునుండి యీ ♦ శైలమునకుఁ, దేలికగ లీల దాఁటఁగఁ ♦ జాలువాఁడు

తే॥ బవర మొనరింప నెదిరించు ♦ వారి బలము- సగము లాగికొనెడు వర♦శక్తి గలఁడు
ప్రతిదినంబు దిక్కుల కొన ♦ వఱకు నేగి, వార్ధి నీరాడి హరుఁ గొల్చి ♦ వచ్చువాఁడు.

ఉత్సా॥ గాలి వాని యుగ్రగతిని ♦ గడవఁజాల దెప్పుఁడుఁ
శూలి సుతుని బల్లె మతని ♦ సూటి తొమ్మి పొడువదుఁ
వాలి వాలు చొరని తావు ♦ పం క్తికిరుఁడుఁ బోవఁడుఁ
వాలి యనెడువాఁడు కలన ♦ వాలువాఁడు మిక్కిలిఁ. ౧౧౩

తే॥ వాఁడు కుప్పించి రొ గసిన ♦ వడికి గిరులు, పెకలి లేచును ఘనభుజ ♦ వేగమునకు
జలదములు గ్రహసంఘముల్ ♦కలఁకఁబాటి, గతులుదప్పును వివరింప♦గలమె బలిమి?

మ॥ ధరణిం గోఱలఁ గ్రుచ్చి యెత్తు కిటి మం ♦ థానాద్రి యంభోనిధిఁ
దరువ న్నిల్చిన కూర్మముఁ ♦ హరిపద ♦ ధ్యానైక శీలుఁ గుణో
త్కరు రక్షింపఁగ నా హిరణ్యకశిపుఁ ♦ దర్పించి చక్కాడు భీ
కరరూపుండు నృసింహుఁడుఁ గపివరుఁ ♦ గయ్యంబులో గెల్తురే?

తే॥ వేయి పడగలతో ఫణి ♦ విభుఁడు మోచు, పుడమి నగచరుఁడగు వాలి ♦ నడచుచుండి
యే భరింపఁగలఁడు వాని ♦ యేపు కొలిచి, తెలుప వేల్పులకేనియు♦నలవికాదు.౧౧౬

తే॥ సతము జలధి ఘోషించుట ♦ శ్వసనుఁడెపుడు,నంచలించుచుండుటవివ♦స్వంతుఁడెల్ల
వేళఁ దిరుగుచుండుట వాలి ♦ బెట్టిదంపుఁ, గినుకకై బీట్లు బెదరియె ♦ యని తలంతు.

ఉ॥ వానరసేన కంతకును ♦ వాలి యధీశుఁడుగాఁగ నుండఁగాఁ
బ్రాణములం గొసంగ సమ ♦ వర్తియు జంకుచునుండు వాని యా
రాణువ లెక్క–వెట్టఁగ వి ♦ రాజిలు డెబ్బది వెల్వలా సుప
ర్వాణ నగంబునేని కడ ♦ వం దలక్రిందొనరింప శక్తముల్

తే॥ మొగులు మొరయుచుమీఁదుగాఁ♦బోవవెఱచు,సింగములుకందరములగ♦ర్జింపవెఱచు
విరులు రాలంగ వాయువు ♦ వీవ వెఱచు, వాలి పౌరుష మేమని ♦ పలుకనేర్తు?

తే॥ వాలి వాలంబుచే బల ♦ వంతుఁడైన, రావణుని భుజములఁ బట్టి ♦ రాణ చెడఁగఁ
జుట్టి కొంపోవ నెత్తురు ♦ సోఁకకుండు, తలము నాతఁడు పోవని ♦ తలముఁగలదె?.౧౭౦

క॥ శతమఖునకు ప్రియ సుతుఁడగు, నతఁ డుడుపతి సాటియైన ♦ స్వచ్ఛ తనుండుఁ
బితృపతికి నాప్త యిడఁదగు, ధృతిమంతుఁ డితని యన్న ♦ తేజోయుతుఁడుఁ.

ఉ॥ ఈవిధి వాలి వాలి ప్లవ ♦ గేశ్వరుఁడై మము గాచుచుండ సు
గ్రీవుఁడు యూవరాజ్యమునఁ ♦ గీర్తి వహించుచునుండ నీచు మా
యావి యనంగ నొప్పు దను ♦ జాధముఁ డొక్కఁడు వచ్చి మించి దు
ర్భావముతో రణంబునకు ♦ రమ్మని వాలిని పిల్చెఁ బెల్చనఁ. ౧౭౨

చ॥ పిలువఁగ వాలియుఁ దనుజ ♦ వీరుని దాఁకి కలంచి నొంపఁగా
నిలువఁగలేక రక్క–సుఁడు ♦ నిల్వునఁ జంపెడి నంచుఁ బాఱుచుఁ
నిలువక నెంబడించు కపి ♦ నేతను గన్గొని ప్రాణ భీతిచే
వెలవెల వోయి రొక్క– బల ♦ వీథిని చేరఁగ వాలి యంతటఁ. ౧౭౩

ఉ॥ నెంబడి వచ్చుచుండు కపి ♦ వీరుని తమ్ముని గాంచి సావధా
నంబున నీ గుహాముఖము ♦ న స్మిలుమేను సురారిఁదెత్తు శై
ర్యంబునఁ దాఁకెనేని సమ ♦ రం బొనరించి వధించి వత్తు ధై
ర్యంబున నుండుమంచుఁ గుహ ♦ రాంతర సీమను చొచ్చి యవ్వలఁ. ౧౭౪

క॥ పదునాలుగు ఋతువులు దు, ర్మదుని వెదకి యెట్టులయిన ♦ మడియించెడు ప
ర్యంతదఁ దలపోయుచునుండఁగ, నది సుగ్రీవుండు దుఃఖ ♦ మగ్నుం డగుచుఁ. ౧౭౫

చ॥ మతకరి రక్క–సీఁడు మటు ♦ మాయముగాఁ జనె నన్నకింతకే
వితము ఘటించెనో యెఱుఁగ ♦ వీలు గనంబడ దేనునేగి యా
హతకు వధింతుఁ గానియెడ ♦ నంతము నొందెద వానిచేత నం
చితఁడును పోవఁగాఁ దొడర ♦ నేమును పౌరులు నడ్డుమెట్టుచుఁ. ౧౭౬

చ॥ తగదని లోకనింద యని ♦ తా మది నొప్పకయున్న నెన్ని యో॰
తగవులు పల్కవేడుకొనఁ ♦ దక్కటి వారలు చింతనూని యొ॰
ప్పుగఁ బురికేగుదేరుమని ♦ పొందికతో బతిమాలఁ ద్రోసి పు
చ్చఁగ మదిరాక తుట్టతుద ♦ నమ్మతిచూపెఁ బురంబు చేరఁగన్. ౧౨౭

చ॥ తలకొని వాలిఁ జక్కడఁచి ♦ పై త్యుఁడు ద్వారము దాఁటి పట్టున
స్థలికిని వచ్చునేమొ? యని ♦ తద్బిలముఁ బెను తాత మూసి పె
క్కులు శిల లొక్క పేరుపుగఁ ♦ గూర్చితి మా శిల కూఁతగాఁగ న
వ్వల రవిపుత్రుఁ దోడుకొని ♦ వచ్చితి మయ్య పురంబు చేరఁగన్. ౧౨౮

మ॥ అట మాయావిని గూల్చి ప్రాణ మధువు ♦ ద్వ్యత్రైపథిమైఁ గ్రోలి యు
త్కట మత్తుండయి వాలి ధీరత గుహా ♦ ద్వారంబు దాపించి య
చ్చటి మూఁతంగని సూర్యజుంబిలిచి యే ♦ చందాన మార్మాట యొ
క్కటియుఁ లేమికి తెచ్చనొంది వడి ను ♦ గ్రక్రోధుఁడై యంతటన్. ౧౨౯

ఉ॥ వాలముతోడఁ బాదమును ♦ పై కెగయించి బలిష్ఠచండ వా
తూలముఁ బోలెఁ దన్న వడిఁ ♦ దూలి శిలా నికరంబు లువ్వునన్
దూలము పోల్కిఁ గొన్ని చని ♦ తోయద మండల మంకెఁ గొన్నిది
గ్జాలము దాఁకెఁ గొన్ని పడె ♦ సాగరమందున తివ్వ తివ్వునన్. ౧౩౦

చ॥ ఉరవడి వాలి వెల్వడి మ ♦ హోద్ధతిఁ గాంచిన వారలెల్లఁ బె
ల్కుఁటి పఱువంగ నచ్చటికి ♦ ఘోరతరాకృతితోడ రా, గుణో
త్తరుఁ డకలంకుఁ డాశ్రీవుఁడు ♦ తామరసాప్తసుతుండు చూచి త
చ్చరణములంపు వ్రాలె భయ ♦ సంభ్రమ భక్తులు ముప్పిరిం గొనన్. ౧౩౧

ఉ॥ వ్రాలి నమస్కరించి ప్రభు వర్య! ♦ భవ త్పునరాగమంబు మా
కేలొకొ లేమిఁజేసి తపి ♦ యించి మహాపద మూఁడె నంచు మీ
పాలికి రాఁ బ్రయత్నపడ ♦ వానర సూరులు మంత్రివర్యు లీ
కోలును చూప కిచ్చటికిఁ ♦ గోరికఁ దెచ్చిరి తమ్ము గావఁగన్. ౧౩౨

ఉ॥ వారల యాజ్ఞకుఁ వెఱచి ♦ వచ్చితి నిచ్చటి కిట్టు లీ భరా
భారము పూని మీకడకుఁ ♦ బట్టుగ రామికి సిగ్గునొందు నా
తోరపు దోషమ్ముఁ దయను ♦ ద్రోచి కృపామతి నాదరింపుమా
నేరమి పిన్నలం గలుగ ♦ నేర్చిన పెద్దలు సైఁచు టొప్పగున్. ౧౩౩

ఉ॥ తమ్ముఁ డిటుల్ వచింప భయ ♦ దమ్ముగ నింద్రసుతుండు కాంచి గ
ర్భమ్ములు ప్రేవులుం గలఁగ ♦ రక్కసమాటలు వల్క తమ్ము దే

హమ్మ్మనలంగ మోఁదె జల ♦ జాప్త తనూజుఁడు డిల్లవోఁ బ్లవం
గమ్ములు దొడ్డభీతిని క ♦ కావికలై దిశలఁ భజింపఁగఁ. ౧౩౪

మ॥ పరితాపంబున సూర్యసూనుఁడు భయ ♦ భ్రాతిం బయోరాసులం
బరఁగం దాఁటి యజాండ భిత్తిక సమీ ♦ పం బొందఁగాఁ జేరినఁ
గరుణా సంగములేక వాలి హరి సం ♦ కాశుం డనాయాస స
త్వర సత్త్వంబున దాఁటి పోయెనన సీ ♦ తానాథుఁ డగ్గించుచుఁ. ౧౩౫

మ॥ మన సుగ్రీవుఁడు వాలిచే నపుడె సా ♦ మర్థ్యంబునఁ దూఁకుచుం
జను చందంబులు నేర్చెఁ గావలయుఁ గ ♦ ష్టంబొంది యంచాంజనే
యుని వీక్షించి యనంతరంబు త్రిదివే ♦ శోత్తమ మార్తాండ సం
దనులే జాడలఁ బోయిరో యన జగ ♦ త్ప్రాణాత్మజుం డిట్లనుఁ. ౧౩౬

చ॥ జలధుల కవ్వలం జరగి ♦ సారసమిత్ర మయూఖ సంతతుల్
చెలఁగని చక్రవాళగిరిఁ ♦ జేరియు వెండి యతిక్రమించుచుఁ
జలజభవాండ భిత్తికను ♦ చయ్యన నింద్రసుతుండు డాసి య
చ్చలమునఁ బట్టె నాతని వి ♦ శంకట వృత్తిని పిచ్చలింపుచుఁ

ఉ॥ సోదర హింసకుం డనెడు ♦ సుద్ది జగంబు వచించు నంచు సుం
తేఁ దన మానసంబున మ ♦ తింపక దొడ్డకరంబు లెత్తుడుఁ
ఖేదిలు నీతఁ డయ్యదను ♦ కీడ్పడకుండఁగఁ జూచి వేగ ని
ర్మోదమతోడఁ బాఱెఁ దన ♦ ముందటి వెల్ల నలంగఁ ద్రొక్కుచుఁ

చ॥ పటపటమంచు వాలి తన ♦ పండ్లను గీటిన కాలుఁ డేనియుఁ
దటతటపొంది తా నభయ ♦ దానము చేసిన వానిఁ గావఁగా
నటమటనూనుఁ బూర్వము మ ♦ హాత్ము మతంగుని శాపభీతిచేఁ
గటకట! రాఁడు గాన మనఁ గల్గె ♦ నితం డిట నిన్ననాథ్లుగఁ. ౧౩౯

తే॥ ఇతని ధర్మపత్నిని రుమ ♦ నతఁడు కోరి, చేరఁదీసె నీతండు సు ♦ శ్రీని స్త్రీని
వదలి రెంటికిం జెడ్డ రే ♦ వఁడుగ నున్న, వాఁడనుచుఁ బల్కెఁ దత్క-థ ♦ పవన సుతుఁడు.

తే॥ నిత్యనిర్మలుఁడగు రామ ♦ నృపవరుండు, మిత్రకథ విని కోపంబు ♦ మిగులనూనెఁ
గ్రుంగువేళ జగంబుల ♦ క్రిందుగునట్టి, పెదవి కంపించెఁ గెంపొందె ♦ వీక్షణములు. ౧౩౧

చ॥ అరయఁ జతుర్ముఖుండు నిట ♦ లాక్షుఁడుఁ దక్కఁ సురాధిపాదులే
పరమని వాఙ్మనఃక్రియల ♦ భావనసేసి గ్రహింపనేర రా
హరి తన పాదపంకజము ♦ లాదట ధాత్రి వహింపనుంచుటల్
ధరణి నధర్మముం జెఱిచి ♦ ధర్మము నిల్కఁగ నిల్పనే కదా? ౧౪౨

చ॥ దయ యొక యింతలేని పిన ♦ తల్లి వచించిన దంచుఁ దమ్ముఁకై
రయమున సర్వసంపదలు ♦ రాజ్యభరంబు నొనంగు నా కృపా
మయుఁడు దయం దొఱంగి యొక ♦ మందుఁడు తమ్ముఁ సతిఁ హరించుటల్
స్వయముగ విన్నవించు తరు ♦ వాత సహించుచు నూరకుండునే? ౧౪౩

ఉ॥ వానర వీరులార! త్రిభు ♦ వంబులఁ గల్గిన వీరు లెల్లరుం
బూనిక వచ్చి వాలి యసు ♦ వుల్ పరిరక్షణసేయ నిల్చినఁ
మానక యుక్కడంచి కపి ♦ మాస్యధరిత్రి రుమా యుతంబుగఁ
మానుగ నీకు నిత్తు ననుఁ ♦ మానము మానుము వానిఁ జూపుమా. ౧౪౪

ఉ॥ నావుఁడు దుఃఖసాగరము ♦ నం బడి మున్గి తపించుచున్న సు
గ్రీవుఁడు తత్తటంబుఁ దిల ♦ కించి ముదంబను వార్ధిఁ జొచ్చి తా
నావల రాముఁగూర్చి ప్లవ ♦ గావళితోఁ దలపోయుఁదగ్గ నం
భావన గల్గునంచు మతి ♦ మంతులఁ బోవని ముఖ్యమంత్రులన్. ౧౪౫

ఉ॥ దూరముగాఁగ నింగితులఁ ♦ దోడ్కొని పోవఁ గపీంద్రుఁ గాంచి సా
మీరి వచించు నీతలఁపు ♦ మేలిన భావ మెటింగినాఁడ జం
భారిసుతుఁ వధింపఁ గల ♦ యట్టి పరాక్రమ సత్త్వ సంపదల్
వారికిఁ గల్గునే యని య ♦ వారణ సంశయ మందనేటికిఁ? ౧౪౬

హనుమ సుగ్రీవుని సంశయము దీర్చుట.

ఉ॥ అతని హస్త పాదముల ♦ యందు సుదర్శన శంఖరేఖ లు
ద్యోతక విశ్వ వంద్య లస ♦ దుత్తమ పూరుష లక్షణాళి వి
ఖ్యాతము గాఁగ నున్నవి జ ♦ గంబున నేరికిఁ గానఁ గాన ల
క్ష్మీ తరుణీ విభుండె యగు ♦ సిద్ధము సమ్ముము నా వచస్సులఁ. ౧౪౭

చ॥ త్రిపురములఁ దహించి యతి ♦ తీవ్ర రుషా సహితుం గృతాంతు ము
న్వ్యాపగత జీవుఁ జేసిన క ♦ పర్ది కరాంచిత భీష్మ చాపమున్
ద్రుపగొని రాజనూనులు శి ♦ రంబులు వంపఁగ నెక్కుఁ వెట్టి చి
ద్రుప లొనరించు సత్త్వుఁడు చ ♦ తుర్భుజుఁ డొక్కఁడు దక్కఁ గల్గునే?.

ఉ॥ నా జనకుండు వాయు వొక ♦ నాఁడు 'కుమారక! ధాతఁగన్న పం
కేజదళాయతాక్షునకుఁ ♦ గింకర వృత్తి నడింతు వీవు త
త్పూజలెం నీకు నాకు భవ ♦ దుఃఖము లెల్లఁ దొలంచు జన్మము
త్తేజితరీతిఁ బొల్చు' నని ♦ తెల్పఁగ నేనును సంశయించుచున్.

ఉ॥ అప్పురుషోత్తముం దెలియ ♦ నంగముఁ దెల్పుఁడి యన్న నాతఁడుఁ
ముప్పు జగంబులొందు తఱిఁ ♦ బుట్టి ప్రసన్నతఁ గానవచ్చుఁ బో

విప్పగు భక్తి చేకుఱు ద్ర ♦ వించును ప్రేవు లకారణంబుగా
నప్పుడు తత్కృపాకరు ప ♦ దాంబుజ సేవ యొనర్పుమా యనెన్. ౧౫౦

ఉ॥ వానరవర్య!తద్విధమె ♦ వర్తిలె నిప్పుడు శంక లేల? శ్రీ
జాని మహత్త్వనత్త్వముల ♦ చందమెఱుంగఁ దలంచితేని ల
క్ష్మానకు లొంగకుండు తరు ♦ సప్తక మొక్క- శిలీముఖంబుచే
నూనము లేక తూటి చన ♦ నొయ్యన నేయుట చూతమా యనన్. ౧౫౧

చ॥ భళియని తోడునీడయగు ♦ వాయుకుమారుని గట్టిగాఁ గవుం
గిలి గొని మోదమంది తుల ♦ కించుచు రాముని చెంతకేగి ప్రా
జలి ఘటియించి రండని ని ♦ న్నమ్రతఁ దోడ్కొని పోయి యొక్క-చో
నిలిపి నభంబు రాయు నవ ♦ నీజములం గనిపించి యిట్లనెన్ ౧౫౨

తే॥ ఈ మహోన్నత సాలంబు♦లేదు నొక్క-, యిషువుచే రంధ్రములు వహి♦యించునేని
ప్రబ్బి యున్నట్టి నామనో ♦ వ్యాకులతయుఁ, దాఱునని వచియింపంగ ♦ దాశరథియు

క॥ ఇనసుతు కోర్కి- జెలిసి మో, ము మందస్మితము చెలువ ♦ పొలు పారఁగనె
ట్టన ధనువున గుణమెక్కిడి, ఘన తరువుల చెంత కరిగె ♦ గజ గమనుండై ౧౫౩

సప్తసాలవర్ణనము

చ॥ యుగములు మాఱినన్ నిలుచు ♦ నున్కి- నశింపదు లోక జాలముల్
తెగు తఱియైన నీ తరులు.♦ తీఱువ సప్తకులాచలంబులే
యగములుగాఁగ నిల్చినవి ♦ యంచు వచింపఁగ దగ్గ సంస్థితిన్
నెగడి మహోన్నతంబులయి ♦ నింగిని రాయుచునుండు నెప్పుడున్. ౧౫౪

చ॥ ఇన శశు లీ మహీ-జ శిఖ ♦ రేంద్రముఁగాంచి తరింప లేక చిం
తను తపమూన బ్రహ్మయు ను ♦ దగ్ర మహోత్కట సాల సప్తకం
బును గని దచ్చిరోగ్ర దళ ♦ ముల్ గని తెల్పఁగలేక పోవఁగా
మనుజులు దాని యున్నతిని ♦ మానుగఁ గొల్చి వచింపనేర్తురే? ౧౫౫

చ॥ ప్రతిదినముం బ్రతిక్షణము ♦ భానుని వాజులు ప్రాలు మాల కి
ట్లతితర వేగముం గొని ప్ర ♦ యాణము నేయ మహోక్క-హేతువున్
వెతకినఁ గానరాదు తరు ♦ వి స్తృతి దిక్కు-లఁ బర్వి పూర్ణసాం
ద్రత గొన దాని నీడ నలఁ ♦ తం భజియింపకయుండు నిత్యమున్. ౧౫౬

చ॥ చదలఁ జిరంబుగాఁ బొదలు ♦ చక్క-ని చుక్క-లు గాము లుప్పరం
బు దనిలి యెల్ల దిక్కు-లను ♦ పొల్పు వహించెడి విందు పూచు నా
ప్పిదమగు పూవులే; విటప ♦ వేధముచే వ్రణమైన మచ్చలో
యెద శశి కంధటంచు వచి ♦ యింపఁగ నొప్పెఁ దదున్నత స్థితుల్. ౧౫౭

ఉ॥ భేదము సేయరాని పృథి ♦ వీజము లందలి కొమ్మ రెమ్మలా
చ్ఛాదనసేసి వ్యోమము ది ♦ శా వలయంబును గప్పియుంటచే
వేదములట్లు పొల్చుటను ♦ వేలుపుఁబెద్ద మహామాయి మంసితో
మోద విహారముల్ నలుపఁ ♦ బోలు నటంచు వచింపఁగాఁ దగున్. ౧౫౯

ఉ॥ గాలి చలింపఁగా విసరఁ ♦ గమ్మని వానన వీచు పుష్ప ప
త్రాలియుఁ బండ్లు కాయలు న ♦ మస్తము చెట్టుల నుండి డుల్లి య
వ్వేలుపువాకయందు పడి ♦ వేళమ భూమికిఁ జాటి తోయధిన్
బోలఁగఁ జేరఁగాఁదగు న ♦ మున్నతి నొప్పెను నప్తసాలముల్. ౧౬౦

చ॥ కొనలు గనంగ రా వజుని ♦ గోళములం దగదాఁటి యవ్వలన్
మొనరఁగఁ బోలు నన్న విధ ♦ ముగ్ వహియించి త్రివిక్రముంబలెం
బొనరి ధరిత్రి మధ్యమునఁ ♦ బొల్చు హిరణ్య నగంబువోలె లా
వునఁ దనుపొంది చూపులకు ♦ భూరి భయంకరమై విరాజిలున్. ౧౬౧

తే॥ వాలి నుగ్రీవుల మనంబు ♦ పగిది చేవ, గలిగి, యాది శేషుని పడ ♦ గలను గూడఁ
జీల్చుకొని క్రిందికిం బోవఁ ♦ జెనయు వేళ్లు, గలిగి మద్దు లభేద్యమై ♦ వెలయుచుండు

తే॥ పెరిఁగి దట్టమై పరవిన ♦ విటప చయము, భాస్కర నిరోధ శంక యా ♦ వహిలఁజేసి
యుదయ చరమ గిరులకంటె ♦ నున్నతిగొని, యోజనంబువి స్తృతితోడ ♦ నొప్పుచుండె

మ॥ ఇటు లొప్పారెడు సప్తసాల నికరం ♦ బీక్షించి రాముండు త
త్పటు బాహాబల మంత వారలకుఁ జూ ♦ పంబూని జీవశ్రవః
పుటముల్ గింగురు మోవ నిర్జరవరుల్ ♦ మున్నెన్నఁడున్ లేని సం
కటముం బొందఁగ నుల్లసిల్లి గుణ టం ♦ కారంబు గావింపఁగన్. ౧౬౪

ఉ॥ దగ్గఱ నున్నవారలును ♦ దవ్వుల నుండెడివారు దిక్కరుల్
బెగ్గిలి సామ్మవోవ నర ♦ వింద భవుండు దినంబు లెంచ మి
న్నొగ్గె ఫణీంద్రుఁడున్ వడఁకి ♦ యోరకుఁ వాల్చె ఫణంబు లన్నిటిన్
మ్రొగ్గతిలంగఁ బడ్డవి న ♦ రోజ హితాశ్వము లచ్చలించుచున్. ౧౬౫

తే॥ శత్రు సంహారకుండు దా ♦ శరథి చాప, గుణ నినాదంబు విన్న ల ♦ క్ష్మణుఁడుదక్కఁ
దక్కువారలు పడు నవ ♦ స్థల వచింప, నవమతించిన చందమే ♦ యగునుగాదె.

తే॥ హనుమ దాదులు నిబ్బర ♦ మంది రాము, నస్త్ర విద్యా మహత్త్వమ్మునరయఁగోరి
పూన్కి నిలువ నాకర్ణాంత ♦ ముగను లాగి, నీరజాతుండు పఱపెను ♦ నిశిత శరము.

సాలవేధనము.

ఉ॥ సాయక మంత సాల తరు ♦ సప్తకముం దొలచేసి క్రిందస
ప్తాయత లోకముల్ దొలిచి ♦ యవ్వల నేడగు వస్తుపాళి లే

దే యని క్రమ్మఱిల్లి వసు - ధేశు నిషంగము చేరె నప్ప సం
ఖ్యాయుతముండుచోఁ దొలిచి - యవ్వలికిర జన కేగుదెంచునేఁ. ౧౬౮

చ॥ జలనిధు లూర్ధ్వలోకములు - శైలములుఁ బుషు లర్కవాజులుఁ
మలయు మరుత్తులుఁ భువన - మాతృకలుఁ గ్రహరాజి యుల్కి చం
చలత భజించి యే డనెడు - సంఖ్యను గల్గుట రామబాణ మి
మ్ములఁ దొలచేసి చంపునని - పొల్పును వీడి వడంకె నయ్యెడఁ. ౧౭౯

శా॥ లోక త్రాణపరాయణుండయిన శ్రీ - లోలుండు దుష్టాత్ములఁ
జోకఁ గూలిచి ధర్మము న్నిలుప సు - శ్లోక స్ఫుర జ్జన్మముఁ
శ్రీకారుణ్యము తోడ నొందెనని సు - గ్రీవుండు నిర్భీతి న
స్తోక ప్రాభవ భవ్య పాదముల సం ♦ స్తోత్రంబు గావించుచున్. ౧౭౦

సీ॥ సుర పూజితంబులౌ - చరణాంబుజములకు, శిరము సోకఁగ మ్రొక్కి - చేమొగిడ్చి
పంచ భూతములీవ - పంకజాసనుఁడీవ, క్షీర సాగరమందు - చెలఁగు దీవ
పాపమ్ములం ద్రెంచు - పరదేవతవు నీవ, వెలుపల లోపల - వెలుఁగుదీవ
మత్పూర్వ పుణ్యక - ర్మములె యీదాసుని, కడకుఁదో డ్తెచ్చెని-ష్కలుషహృదయ!

తే॥ ఏఁ గృతార్థుఁడనై తి నా ♦ కేది కొదువ? పాపములు త్రెవ్వి పుణ్యంబు ♦ పండె నేఁడు
రాక్షసవిరామ! భవ్యతా ♦ రక సునామ!, సద్గుణ స్తోమ! శ్రీరామ ♦ సమర భీమ!

చ॥ అని వినుతింప వాలి యిడు ♦ సంగదచేఁ దపియించు వానరుల్
గని కపిరాజుపాలి కొక ♦ కాలుఁడు నేటికి వచ్చెనంచు ము
ద్వనినిధి మున్ని రుచ్యమగు ♦ వారుణి నాని చెలంగి పాడి న
ర్తనములు సేసి గంతులిడి ♦ దాఁటిరి దూఁకిరి తొంగలించుచున్. ౧౭౨

ఉ॥ అండచయంబు లొండయి యు ♦ గాంతము వేళ మహాగ్ని కీలలు
ద్దండతఁ గాల్పఁగా మిగిలి ♦ తప్పిన యెమ్మెలకుప్ప కైవడిఁ
మెండయి దొడ్డ కొండవలె ♦ మిక్కిలు దుందుభి యెంపగూడు కో
దండధరుండు కాంచెఁ దన ♦ దారిని నెమ్మది నబ్రమంచుచున్. ౧౭౩

ఉ॥ ఇయ్యది కాలు వాహనము ♦ నెమ్మెల కుప్పరొయ్? దిగ్గజం బొకం
డొయ్యనఁ గూలెనో? మకర ♦ మొక్కటి చచ్చి కృశించి యెండెనో?
యియ్యెడ నిట్లులుండుటకు ♦ హేతు వదెయ్యది? తెల్పఁగోరెదఁ
నెయ్యరి! యన్న నిట్లను వ ♦ నే చరనాథుఁడు సంతసంబునన్. ౧౭౪

౩ దుందుభి పటలము, (౧౫)

ఉ॥ శాత్రవ హింసనాయత రు ♦ పామతి దుందుభి దానవుండు న
త్రపటిం బెకల్చు సుని ♦ శాత మహోన్నత శృంగధారియై

చిత్ర తరాకృతిఁ మహిష ♦ శీర్షముతోఁ జని మందరాద్రి నా
ఛాత్రముతోఁ బయోధిఁ బెలు ♦ చం గలఁచెఁ హరి రోయు కోనమై.౧౭౫

చ॥ హరియును ప్రోలనిల్చి యిటు ♦ లాలము చేయుట యేల యన్న సం
గర మొనరింప రమ్మనుచుఁ ♦ గర్బురుఁ డాడఁగ నన్నుఁ బోఁటి న
త్వ్వరహితు నేల కోరెదవుఁ ♦ తార గిరీంద్రము చేరి పార్వతీ
వరుని దురంబు నేయఁ బిలు ♦ వం దగునం చసురారి పల్కఁగన్. ౧౭౬

చ॥ వడివడి వాఁడు రుద్రభగ ♦ వానుని శైలముఁ జేరి కొమ్మలం
బూడిచి పెకల్చి త్రోయఁ బని ♦ పూనుడు శూలియు ప్రోల నిల్చి నీ
వడుగు నదేమి తెల్పుమన ♦ న య్యసురుండును సంగరానకుం
దొడఁగుమ యన్న శంకరుఁడు ♦ దుందుభిఁ గాంచి హసించి యిట్లనెన్.

ఉ॥ నీకు సమాన దోర్బలుఁడు ♦ నిర్జరనాథుఁడు భీకుఁడైన నే
నీకొను శ్రేష్ఠపౌష్కల సు ♦ రేంద్రుని చెంతకు నేగి దైత్యుఁడున్
నాకు రణంబు నిమ్మనఁగ ♦ నాక విభుండును గాంచి నీకు న
స్తోక భుజాగ్ర కండువునఁ ♦ ద్రొక్కఁటయేని వచింతుఁ బ్రీతిమై. ౧౭౮

ఉ॥ ఆహవ దోహలుండు ప్లవ ♦ గాధిపుఁ డొక్కఁడు నా కుమారకుం
డోహరి సాహరిం బెనఁగ ♦ నోపును వాలి యతండు పౌష్కల
దాహకుపోల్కి నేగి రణ ♦ దర్పుని వాలిని పిల్చి యూగిరిన్
బాహులఁ గొమ్మలం గెలఁకి ♦ పాఁతరిపఁగఁ దాఁకె వాలియున్. ౧౭౯

సీ॥ వడిఁదాఁక నిరువురు ♦ వలపల దాపల, గిరిగిరఁ దిరుగుచు ♦ నొరయు నప్పుడు
వారి నేర్పఱుపంగ ♦ వలను గాకుండఁగఁ, బఱుపురు విడుపురు ♦ తొడరుచుండ్రు
నిలుతురు పిలుతురు ♦ నెగయుచుఁ దిగియుచుఁ, ద్రోతురు లేతురు ♦ త్సుకత మెఱయఁ
బాద ఘట్టనలచే ♦ బలువిడి యగ్నిపై, కెగసెను ధూళియు ♦ నెగడె దిశల

తే॥ భూధరంబులు హుంకార ♦ములకుమాఱు, మ్రోఁగె భూస్థలివడఁకుచు ♦ మ్రొగ్గెఁబక్షు
నిలుకడం దప్పి చెలువంబు ♦ నీఁగె వార, లెచ్చు తగ్గులు గనకిట్లు ♦ పెచ్చు పెరుఁగ.

సీ॥ అంబుదంబులు నంబ ♦ రంబు నంబుధులు నం, బుధి వేష్టితాఖిల ♦ భూతలంబు
ధూసరావృతమయి ♦ తో తేరకుండె ని, య్యిది యది యని నిర్ణ ♦ యింపరాక
పంక్తిండు నెలలిట్లు ♦ తీండ్రంబుగాఁ బోర, విజిగీషునౌ నగ ♦ భేదిసుతుఁడు
ప్రోన్నత శృంగముల్ ♦ పోడిమితోఁ బట్టి, యీడ్చి యీడ్చి శిరంబు ♦ నేయునంత

తే॥ నసురుఁ డంతఁ బర్జన్య గ ♦ ర్జానుకారి, యైన ఘన గర్జితంబు మి ♦ న్నదరఁజేసి
నిలువ వాలియుఁ గోపంబు ♦నిలుపలేక, పిడుగుకె వడి నెత్తిపైఁ ♦ బొదువ వాఁడు.౧౮౧

ఉ॥ దిమ్ముగొనంగ నెత్తిపయి ♦ దెబ్బపడ్డ విఱుగ్ బదమ్ము లం
గమ్ములు నుగ్గుగాఁ జదియఁ ♦ గందరలీలను పొల్చు నోట ర
క్తమ్ములు గ్రమ్మి వెల్లువలు ♦ గాఁ బ్రవహింపఁగ జీవపాళి యొ
క్కుఁ-మ్మడి లేవ వజ్ర హతి ♦ నుర్లు గిరింబలెవాఁడు డుల్లఁగన్. ౧౮౩

చ॥ మఱియును వానిఁ బట్టి పలు ♦ మాఱులు చామర మట్లు త్రిప్పుచున్
దిరుగుచునుండ శోణితము ♦ దిక్కు-ల జిట్లునఁ జిప్పిలంగ ది
క్క-రుల యొడళ్లు ధాతుపుల ♦ కాంతి వహించిన లీలఁ గ్రాలె నీ
గిరివరమెల్ల నొక్క- ఘన ♦ కింశుక వృక్షముఁబోలె భాసిలెన్. ౧౮౪

మ॥ పటు బాహా బలశాలి వాలి యటుపై ♦ పైఁ ద్రిప్పి వైవంగ నొ
క్క-ట మేఘుంబుల దాఁటి భానుశశి న ♦ క్షత్రప్రభా మండల
స్ఫుట భాగంబులు దాఁటి యూర్ధ్వ భువనం ♦ బుల్దాఁటి ప్రాణంబు ల
చ్చటనే నిల్వ శరీర మిచ్చటఁ బడెన్ ♦ శక్రాదు లగ్గింపఁగన్. ౧౮౫

ఉ॥ దుందుభి పిస్తు కంపెనఁగు ♦ తోరపు దేహము బుష్యమూకముం
గ్రింది కడంగఁగాఁ బడుడుఁ ♦ గిన్క-మహామహాఁడొ మతంగ మా
నీందుఁడు శాప మిచ్చె నది ♦ యే యుపకారిగఁ గాచుచుండె న
న్నిందని సూర్యసూతి వచి ♦ యించెను పూర్వ చరిత్ర మింపుగన్. ౧౮౬

ఉ॥ రామవిభుండు తక్కధక ♦ రంబు రహింపఁగ వించుఁ జూప వి
ద్యా మహనీయు లక్ష్మణు ము ♦ దంబుసఁ గాంచి యనుంగ! దీని ని
చ్చామతి నిందునుండి యొక ♦ చక్కటికిం దొలఁగింపు మన్న ని
ర్వ్యామల శీలచిత్తుఁడు ప ♦ దాంగుళితో నెగమీఁటె మీఁటఁగన్. ౧౮౭

చ॥ అదియును సత్యలోకమున ♦ కవ్వలి చోటికిఁ బోయి క్రమ్మఱ
జిదియఁగ నచ్చటం బడియెఁ ♦ జెచ్చెరఁ గోతుల మూఁకయూర్చెనీ
రదము క్రియన్ రఘూత్తముఁడు ♦ రాజిత పుష్ప వనంబుచేరి న
మ్మదమున నుండ భాస్క-రుని ♦ పుత్త్రుఁడు సన్నిధి నిల్చి పేమమై. ౧౮౮

౪. ఆభరణ దర్శన పటలము. (౪-౨)

చ॥ మఱి యొక మాట దేవ! విను ♦ మా యొకనాఁ డిట మేను గుంపుగాఁ
దిరుగుచునుండ రావణుఁడు ♦ తేక్క-లివై తమ కాంతనేమొ పే
రురవడిఁ గొంచుఁ బోవునెడ ♦ నుగ్మలి యుమ్మలికించు చీ వనో
త్క-రములఁ గల్గు త్రోవలను ♦ గాంచుచు రోదనముం బొనర్చుచున్. ౧౮౯

మ॥ తన మార్గంబు తదీయ నాథునకు దాఁ ♦ తం బోతెఁ గాన్పించుఁగా
కని కాఁబోలును భూషణావళుల న ♦ య్యబ్జాక్షి చేలాంచలం

బున నొప్పఁ ముడివై చి జాఱి విడిచెఁ ♦ బూర్ణాశ్రు వర్షంబుతోఁ
గని మేమయ్యది యంతరిక్షమునఁ జి ♦ క్కిం బట్టి హ స్తంబులఁ. ౧౫౯

మ॥ ఒక చో దాఁచితి మావిభూషలను మీ ♦ కొప్పారఁ జూపింతు మో
పిక వీక్షింపుఁడు మీ సతీతిలకమా ♦ పృథ్వీజవో? కావొ? యం
చకలఁకుండు దినేశ పుత్త్రికుఁడు ప్రే ♦ మాలాపముల్ నేయుచుఁ
సుకలుండొ రఘురామ భూవరునకుం ♦ జూపెఁ బ్రమోదంబునఁ. ౧౬౦

శా॥ సీతాదేవి విభూషణంబులఁ బరీ ♦ క్షించెఁ నిమేషంబునఁ
జేతం బగ్నిఁ గరంగు మైనముక్రియం ♦ జెందెఁ విభూషామృత
ప్రీతిం బొందెను సొమ్మసిల్లె నని వ ♦ ర్ణింపంగ నెట్లౌను? త
జ్జాతస్ఫీతహృదంతరస్థితి మహో ♦ చాంచల్యముం బొందఁగన్

శా॥ నారీరత్నము నంగకంబులను వి ♦ న్నాణంబుగా నొప్పు మం
జీరా ద్యాభరణావళుల్ జనకజా ♦ శ్లిష్టాంగముల్ జ్ఞప్తికిం
దేరం గానఁగనయ్యెఁ బూప మవి యీ ♦ ర్ష్యం గూర్చునే కాక పే
రారాటంబును మాన్పనేర్చునొకొ నుం ♦ తైనఁ ధరా జానికిఁ? ౧౬౨

చ॥ ఎడయికచేఁ గృశించిన మ ♦ హీశుని తెల్విని దెచ్చె నందునా?
దుడుకున రాము జీవముల ♦ దోరిచె నందున? చందనంబుకై
నడి సుఖ శైత్య మిచ్చెనని ♦ పల్కుదునా? కడు నుగ్రతాపమే
యిడె నన నేర్తునా! మఱియు ♦ నేమని చెప్పుదు? నెట్లు దెల్పుదుఁ? ౧౬3

చ॥ కొసరి నచించు సీత తొడు ♦ గుల్ రఘువర్యుఁడు ప్రేమ మూర్కొనం
గుసుమములయ్యెఁ దాల్చుటకుఁ ♦ గోరఁగ నొప్పిన వృత్తరీయమై
విసృమర కాంతి యుల్లసిలి ♦ వే రురమందున గందమట్లు లో
పెసఁగె శరీరమెల్ల రహి ♦ యించి విరాజిలె దుప్పటంబు నాఁ. ౧౬౪

చ॥ కనుగవ నుండి యశ్రువులు ♦ కాఱి యటం గల వస్తుజాలముం
గొని వడిఁ బాఱె దేహముఁ గ ♦ గుర్పొడిచెఁ భరియింపరాని మో
దనమున నుబ్బి నిక్కి భుజ ♦ దండము లయ్యెడ రామభద్రుఁ డొం
దినయది నంతనఁ బొ? మఱి ♦ త్రెవ్వని తాపమొ? మేని సొమ్మయో?. ౧౬౫

మ॥ తనువెల్లఁ విషబాధ నొందు వహి నం ♦ తాపించి శ్వాసంబుఁ బ్ర
జ్ఞను పోనాడి ధరిత్రి వ్రాలు నరసీ ♦ జాతాతు సుగ్రీవుఁ డొ
య్యన వఱుఁబున రోమబృందము చుఱు ♦ క్కుం చూనఁ గేల్సాఁచి యొ
మ్మున కానించికొనెఁ మసమ్మున దిగు ♦ ల్పుట్టింప మూర్ఛిల్లుచున్: ౧౬౬

సుగ్రీవుఁడు రాముని స్థితికి సంతాపించుట.

మ॥ అటు సుగ్రీవుఁ డురమ్మునై ఁగొదువలే ♦ కానించు కొంచుఁ మహో
త్కటమౌ రాముని దుర్వ్యవస్థఁ గని చి ♦ త్తంబందు సంతాప లం
పటుఁడై కుందుచు నిట్లనున్ రఘువరా! ♦ పాపాత్ముఁడౌ నేను సం
కటపాటుం గలిగించినాఁడఁ దొడవుల్ ♦ గాన్పించి నీ కియ్యెడన్. ౧౯౭

శా॥ వేదోద్ధారక! యీ యజాండమున న ♦ స్వేషించి నాలావు దై
త్యాదుల్ రావణ దుర్విదగ్ధుఁ డెఱుఁగన్ ♦ వ్యక్తంబుగా నీ యశ:
కేదారస్థల భూసుతన్ భువన ల ♦ క్ష్మీం దెత్తు సందేహమున్
లేదిల్లేల తపించి సొమ్మసిల? వే ♦ లెమ్మా జగన్నాయకా!. ౧౯౮

మ॥ అమృతోద్ధార! పతివ్రతానియమముల్ - వ్యక్తీకరింపంగ జ
న్మము తాఁ గాంచిన లోకమాత భయ కం ♦ పంబుల్ వెసం జెంద నొ
ప్పమి గావించిన నీచ రావణ శిరో ♦ బాహార్గళుల్ గాక లో
కములున్ నీయొక బాణ సంహతికి ల ♦ క్ష్యంబై నఁ గాఁజాలునే?. ౧౯౯

మ॥ భువనోద్ధారక! యింద యుండుము మహా ♦ వీర్య ప్రతాపంబునన్
దివిజుల్ మెచ్చఁగ లంక యేటికి జగ ♦ ద్భృందంబు శోధించి దా
నవ రాజన్యుల మస్తకంబులను చూ ♦ ర్ణం బాడి నీదేవి నీ
నవు మేల్మేలనఁ దెత్తు సేవకుని కా ♦ ర్యం బిద్ధై వీక్షింపుమా. ౨౦౦

ఉ॥ దానవ మర్దనా! భవ దు ♦ దార గుణంబులఁ గొల్చి నిల్చి నీ
యానతిసేయు నెయ్యురఁ, మ ♦ హార్య పరాక్రమ శోభితుండు స
మ్మానితుఁడైన లక్ష్మణుఁడు, ♦ మస్తక మందు జగమ్ములెల్ల నీ
యానను, నిన్ను నీవ యిటు ♦ లక్కట చూచెదె యల్ప దృష్టితో?. ౨౦౧

మ॥ తమ సామర్థ్యము తామె చెప్పుకొన రు ♦ ద్యత్ప్రీతిమై సజ్జనుల్
తమ కార్యంబులఁ బట్టి లోకమె గురు ♦ త్వంబుఁ గనన్నేర్చు ధ
ర్మము నీవేకద నిన్ను గాకితర ధ ♦ ర్మంబుల్ భువిం గల్గునే?
భ్రమలం బొందుచు నుమ్మలింపఁదగునే ♦ భ్రాంతాత్మ చందంబునన్?.

చ॥ అకలుష వాగ్విశారద! పు ♦ రారియు బ్రహ్మయు విష్టరశ్రవుం
డొకటిగఁ జేరుచో సమత ♦ యొప్పగుచుండునుగాని వార లొ
క్కొకరుగ వేఱువేఱయిన ♦ నొప్పరు నీకు సమాన సత్త్వులై
వికచ జలేజనేత్ర! యిటు ♦ వీ ఱడిఁ బోల్కిఁ దపింపఁబోలునే?. ౨౦౩

ఉ॥ కాంచన చిత్ర పంకరుహ ♦ కార్ముక! నా కుముఖోర్కి నిప్పుడే
కొంచక చేయుమా యనుచుఁ ♦ గోరుట లేదు విళంబనంబు లే

కంచిత లీల నేగి యసు ♦ రాధిపుచే నగచాట్ల నొంది శో
కించెడు దేవి బంది దొలఁ ♦ గింతము లెమ్మని పల్కు-సంతటఁ. ౩౦౪

క॥ రాముఁ డొక విధమునఁ మూ, ర్ఛా మేఘము తొలఁగఁ దేఱి ♦ ప్రబ్బిన బాష్ప
స్తోమము వెలియం గడు గా, రాముఁడు సుగ్రీవుఁ గాంచి ♦ క్రచ్చఱ ననియెన్. ౩౦౫

శ్రీ రాముని నిర్వేదము.

ఉ॥ పాపుఁడనైన యేను నొక ♦ పర్వత మన్నిభ చాప మూని పె
ల్లోపిన శౌర్యశాలివలె ♦ నర్వరఁ బ్రాణముతోడ నుండ దు
ష్పాపిని దురంత దుఃఖముల ♦ వందురి జానకి భూషణంబులఁ
దూపిలి దూసె నా బ్రతుకు ♦ దుర్భర భారము గాదె భూమికిన్?. ౩౦౬

చ॥ అలఘు పతివ్రతా గుణము ♦ లారసి గౌరవకీర్తులఁ మహిం
జెలఁగిన స్త్రీలపట్ల నిటు ♦ చేసిన వారలు పూర్వమెవ్వరేఁ
గలరొకొ? దేవియట్లు కడ ♦ గండ్లను బొందుచు నుండ నే శిలా
తల గిరి కాననంబుల వృ ♦ థా తిరుగాడుచునుంటిఁ జెల్ల రే! ౩౦౭

ఉ॥ దారిని బోవువారయిన ♦ దగ్గఱి చామల కెద్ది యేని యొ
డ్డారము సేయువారల న ♦ డంపఁగఁ బ్రాణము లిచ్చినైన మేల్
కూరుచువారు నద్దుణులు; - కోరిక దిక్కుగ జీవగట్టగా
వారక నన్నె నమ్మిన సు - భాసినిఁ గావఁగలేక యుండితిఁ. ౩౦౮

మ॥ గుణ సంపన్నులు మత్కులోద్భవులు కా ♦ కుత్థుల్ పయోరాశినే
కణకం ద్రవ్విరి గంగఁ దెచ్చిరి యశ - కార్యంబులం జేసి ధర్మ సం
చణతం జింకలు దువ్వులొక్కదొన ని - చ్చన్నీరు ద్రావించి రేఁ
బణతిన్ నద్దుణ నంయుతన్ సతిని గా ♦ వన్లేకయుంటింగదా?. ౩౦౯

చ॥ స్థిరుఁడగు ధర్మరాజునకుఁ ♦ జేరఁగ శక్యముగాని వీరు శం
బరుఁ దునుమాడి యింద్రు దుర ♦ వన్థలఁ బాపిన రాజుపట్టినై
గురుతర దుఃఖపాత్రమగు ♦ గోడు నాహారు భరించి దానితో
శరములు చాపముల్ బరువు ♦ చాలక మోయుచునుంటిఁ జెల్ల రే!. ౩౧౦

చ॥ జనకుని సత్యవాక్కు-సకు ♦ జాఱుడు గల్గుట యొప్పదంచు నె
మ్మనమున నెంచి రాజ్యము శ ♦ మంబున వీడి యరణ్య సీమకుం
దనియఁగ వచ్చి యిందు సహ ♦ ధర్మిణిఁ గోల్పడి శాశ్వతంపు నిం
దను జను లీసడింపఁ దలఁ ♦ దాల్చితి నెట్లు తొలంచుకొందునో?. ౩౧౧

తే॥ ఇట్లు దుఃఖించి పనచెడి ♦ యెన్నరాని, శోక వేదనాహతుఁడయి ♦ నిమ్మసిల్లు
రామచంద్రుని వానర ♦ రాజు దుఃఖ, వారిరాశి తీరము చేర్చి ♦ యూఱడించె. ౩౧౨

ఉ॥ నీ యుపచారవాక్యముల ♦ నీఁగితి దుఃఖ మొకింత మిత్రమా!
పాయంగ నెంచినాఁడఁ దను ♦ బంధము వేఱొక త్రోవ లేదు నా
కీ యెడ గడ్డనింద సమ ♦ యింపఁగ, నీకొనరించు పంతముఁ
బాయక తీర్చి యవ్వల స ♦ మాహిత చిత్తుఁడనై మరించెదఁ. ౨౧౩

హనుమంతుఁడు కర్తవ్యముం దెలుపుట.

క॥ అని రఘురాముఁడు పలుకఁగ, విని మారుతి కేలు మొగిచి ♦ వినయ సమితుఁడై
జనపాలక! యొక మనవిని, వినవలతును జరుగవలయు ♦ విధ మోపికమై. ౨౧౪

తే॥ మొదటఁ గ్రూరకర్ముని వాలి ♦ సదమదంబు, నేసి భాస్కర పుత్రుఁ గి ♦ ష్కింధ నిలిపి
యసదృశంబగు ప్లవగ సై ♦ న్యంబు గూర్చి, కున్న దై త్యుల తావు రో ♦ యుట కడింది.

క॥ దై త్యులకు నెలవు ధరనో? య, ధిత్యకలనో? నాగమునన్ ? ♦ దివినో? యెటనో?
సత్యముగ నెఱుఁగలేమ య, గత్యముగా వలయు వెదుకఁ ♦ గపి సైన్యంబుల్ ౨౧౬

మ॥ ఋణకాలంబునఁ జుట్ట నేరుతురు లో ♦ కంబెల్ల నిష్టార్థముల్
చణులై కూర్తురు పూర్వకర్మవలె హిం ♦ సల్ చేయ నేతెంత్రు దు
ర్గుణు లెల్లెట్లొ తొలంగుచుండురు మహా ♦ ఘోరాపదల్ వోవు ధో
రణి వారేగు పథంబు లా కుటిల చ ♦ ర్యల్ కాంచ దుస్సాధ్యముల్. ౨౧౭

ఉ॥ అంచిత రీతిమై జగము ♦ లన్ని యొకేపరి నివ్వటిల్లగా
లించి మహీజఁ గానఁగ వ ♦ లెఁ బరి దప్పి యొకొక్కచోఁ బ్రో
ధించుచుఁ బోవుచో వితగఁ ♦ ద్రిప్పలగాక ఫలంబు లేదు దో
చించఁగ నేండ్లు పూండ్లు కడ ♦ చెల్లును మీరుఁ దలఁచి చూడుఁడీ

ఉ॥ వానరసేన కల్పమున ♦ వారిధి పొంగిన రీతి లోకముఁ
బూనిక గప్పఁగాఁ గలదు ♦ పూర్తిగ డెబ్బది వెల్వ లుండు నం
భోనిధిఁ ద్రావఁగాఁ జగముఁ ♦ బోఁడిమితోఁ దలక్రిందు సేయఁగా
నైనను చాలియుండు భవ ♦ దాజ్ఞ శిరంబునఁ దాల్చు నిచ్చలున్.

ఉ॥ కావునఁ దొల్త వాలిఁ గడఁ ♦ కఁ వధియించి యనంతరంబ మీ
దేవిని రోయఁబూనఁగ వి ♦ ధించుట కార్య మటంచు నెంచెదఁ
దేవ! యనంగ శాంతినిధి ♦ ధీరుఁడు రాముఁడు మంచిదంచు నం
భావన సేసి నేఁడె చని ♦ వాలిని గూల్తము రండు లెండనఁ. ౨౨౦

సీ॥ భయద నేత్రంబుల ♦ వఱులు శరభ మొండు, కడిమి నొప్పారు వ్యా ♦ ఘ్రములు రెండు
గమన కౌశల మొప్పు ♦ గజములు రెండు ప, రాక్రమ స్థిర మృగ ♦ రాజ యుగళి

త్రోవఁ జన్నట్లు సు ♦ గ్రీవుండు నల నీల, తార మారుతులు ను ♦ దారగుణులు
రామలక్ష్మణులును ♦ రాజిల్ల గదళీర, సాలతమాలత ♦ క్కోల సాల

తే॥ వట పనస సుర పున్నాగ ♦ బదరికాది, తరువు లేలాది లతికా ప్ర ♦ తతులు క్రమ్మి
యున్న చరియల మార్గాన ♦ నుద్ధతిమెయి, నేడుగురు కూడి వెడలినా ♦ రొనకమెనఁగ.

సీ॥ ఆమార్గ మండెల్ల ♦ హరిణాళు లై నట్టి, హరికాంత లూఁగు ను ♦ య్యాల లుండు
నుయ్యాల ల్లేని చో ♦ ట్లొప్పుగాఁ జందన, తరులచే నిబిడమౌ ♦ చరియ లుండుఁ
జరియలు లేనిదే ♦ శముల మేఘావృత, మగు ఘనగిరి శిఖ ♦ రాళి యుండు
ఘనగిరి శిఖరముల్ ♦ గలుగని చోటులఁ, దావులు వెదజల్లు ♦ తీవ లుండు

తే॥ తీవ లల్లిబిల్లిక గల ♦ త్రోవలుఁ డుఁ, ద్రోవలందు విశ్రాంతికై ♦ తోఁట లుండుఁ
దోఁటలం దొడ్డ డిగ్గియల్ ♦ దోఁచుచుండుఁ, డిగ్గియల హరిణంబులు ♦ డిగ్గుచుండు.

తే॥ అద్రు లెక్కి నప్పు డుదిగఁ ♦ నప్పు డు సహజ, వరరుతమునేయు గండపెం ♦ డెరములులియ
రామలక్ష్మణుల్ వీరహ ♦ ర్యక్ష భంగి, నడిచినారలు తోడి వా ♦ నరులతోడ. ౨౦౩

సీ॥ కాకుత్థ్సవర్యుల ♦ కపికులో త్తంసుల, గమన వేగమునకుఁ ♦ గరులు బెదరె
జీమూతసంఘముల్ ♦ చెదరెఁ దుంపురులు చిం, దర వందరై వసుం ♦ ధరను రాలె
సురపొన్న వృక్షముల్ ♦ సొంపారఁ బెరిఁగిన, చఱియల నురగముల్ ♦ పరుగులెత్తె
శరభ శార్దూల ♦ కేసరి కిరి భల్లుక, గవయాదులును భీతిఁ ♦ దవిలి పాఱె

తే॥ వాని వేగాన విఱిగిన ♦ పాదపములఁ, దేనెతెట్టెలు చితికి ధా ♦ త్రిని ద్రవింపఁ
బోవు త్రోవ యెల్లెడఁ జాల ♦ బురదయగుచు, నడవ సులభంబుగాక జా ♦ ఱుడుగ నుండె.

తే॥ పద్మరాగ మణి ప్రభా ♦ పటలి పరవి, మండుచున్న కొండలఁబోలె ♦ మలసె గిరులు
వానిఁ జల్లార్ప జలదముల్ ♦ ప్రబ్బు కరణి, రాఘవుల దేహకాంతులు ♦ క్రాలుచుండె.

ఉ॥ పాఱు వియన్నదీ జలము ♦ పర్వత సానువులందు ద్రోణుల
బాఱుఁ బాలంబులందు గల ♦ పైరుల కందలి మ్రోలు చాలుగ
బాఱు ఝరంబులుఁ బొడువఁ ♦ బాఱు మదావళపాళి వెన్నులం
బాఱుఁ బతత్రి బృందములు ♦ పాదప శాఖలఁ బాఱుఁ గోతులు. ౨౦౬

సీ॥ ఏలా లతాజాల ♦ డోలా సమాలోల, ఫల వాసనలు సుర ♦ పాళిఁ దివుచు
మకరంద నిష్యంద ♦ మలయజ సాను ని, ర్ఝరములు నక్షత్ర ♦ సమితిఁ దివుచు
బహురత్న జాత ప్ర ♦ భా మరీచీ జాల, మింద్రచాపంబుల ♦ నేచి తివుచుఁ
బటుతరవిస్ఫుట ♦ స్ఫటిక శిలాతల, సందోహములు బాల ♦ చంద్రుఁ దివుచు

తే॥ విరులగుత్తులుగ్రహకాంతి ♦ విరియఁ దివుచు, సాంద్రగుల్మముల్ మేఘసం ♦ చయముఁ దివుచు
వృక్ష సంతానములు మిన్ను ♦ వ్రీలఁ దివుచు, రమ్యతమమైన యవ్వన ♦ రాజమందు,

మ॥ కమనీయంబుగ నిట్టు లుల్లసిలు త ♦ త్కాంతార మార్గంబునన్
శ్రమ లెక్కింపక పోయి స్వర్ణమయమా ♦ స్వర్గంబె యచ్చోటికిన్
సుమనోరాజసుతుండు తెచ్చె ననఁగా ♦ శోభిల్లు కిష్కింధ మో
దము పెంపారఁగ డాసి చేయఁదగు చం ♦ దంబుఁ విచారించుచున్.

౫. వాలివధపటలము. (౧౫౩)

చ॥ అరి బల మర్దనుండు సుగు ♦ ణాఢ్యుఁడు రాముఁడు కొంతసేపు క్ర
చ్చఱఁ దలపోసి యర్కసుతు ♦ నాదటఁ గాంచి బలీముఖేంద్ర! నీ
వరమర లేక వాలిని ర ♦ ణావని కామికతోడఁ బిల్చి సం
గర మొనరింపు మొక్క విశి ♦ ఖంబునఁ గూల్చెద దవ్వునుండియే.

ఉ॥ నావుడు మేలుమేలని ఘ ♦ నంబగు నూహమటంచు నుబ్బి సు
గ్రీవుఁడు సింహనాద మొన ♦ రించెఁ బయోధులు పుల్లగిల్ల మే
ఘావళి సిగ్గిలంగ నమ ♦ రాలి కలంగ జనంబు క్రుంగ ది
గ్భావలయంబు పిక్కటిల ♦ వ్యోమము మిక్కిలి బూరటిల్లఁగన్. ౩౩౦

సీ॥ రమ్మిదిరించి పో ♦ రఁగ సమరంబున, నంత కాంతికమున ♦ కనుపువాఁడ
నని యూడుగఱచి భు ♦ జాస్ఫాలనమ్మొగిఁ, జేయఁ దద్రవము కి ♦ ష్కింధయందు
దడిమంబునం బాల ♦ కడలికై వడి నిద్ర, సెందిన యవ్వాలి ♦ చెవులఁ జొరఁగఁ
గరిరాజు గీఁక కే ♦ సరి విని కోపాన, లేచు కై వడి వాలి ♦ లేచి నిలిచి

తే॥ తమ్ముఁ డాజి కాయితమయి ♦ దాసి సింహ, నాద మొనరించె నని పెద్ద ♦ నవ్వు నవ్వె
నా నగవుచేత నొకపరి ♦ యదరె సగరు, పరిజనంబులు వానర ♦ వరులు బెదర. ౩౩౧

మ॥ లయకాలంబున వారిరాశి తరఁగల్ ♦ ఉంపిల్లఁగా లేచు నొ
ప్పయి తల్పంబున వాలి లేచి చల మే ♦ పార్ఖ ధర్ఖ దాఁచెఁ ద
ద్భయదాఘాతముచే గిరీంద్రము దిగం ♦ బాత్రెక్ మహీజాత సం
చయముల్ దొర్లె భుజంబులక్ విదురుపక్ ♦ జండాశుగ ప్రోద్ధతిక్. ౩౩౨

శా॥ క్రోధావేశముచేత రోమతతి గ ♦ గ్గురొ్వొందె నందుండి నీ
రోధ ప్రక్రియఁ జిట్లి పెట్లి మెడలెక్ ♦ రూఢంబుగా నిష్పకల్
వేధోండంబు వడంక మిడ్డుఱులు ప ♦ ర్వెక్ నేత్రయుగ్మంబునన్
బాధించెం దవ ధూమమట్లు పొగ లు ♦ చ్చా్వసంబుచే స్వర్గముక్. ౩౩౩

చ॥ కరతలము ల్వడిం జఱచు ♦ కర్కశ నాదము భూమి మోయు ది
క్కరులకు భీతిఁ గూర్చె గిరి ♦ కందరముల్ మఱుమ్రోతఁ జేర్చెఁ బ్ర
స్తరములు దొర్లు పేరులివు ♦ దండడిచే జలదంపు గర్జనల్
కొఱవడెఁ బ్రాణికోటి కల ♦ గుండు వహించెఁ జగరుబు కంపిలెక్. ౩౩౪

తే॥ అధమ! వచ్చితి వచ్చితి ♦ నసెడి వీర, వాక్యములు దిక్కులకు విన ♦ వచ్చె నడరి
నిలువ శీర్షక శిఖరంబు ♦ నెగడి తగిలి, ఋక్షజాలంబు పలపల ♦ క్రిందరాలె. ౩౩౫

సీ॥ నడతెంచు వేగాన ♦ నడరిన పెనుగాలి, వీవఁ గిరిశ్రేణి ♦ పెల్లగిల్లి
దెనల కొనల దాక ♦ నినరుకొనుచుఁ బోయి, ధరణి దద్దఱిలంగ ♦ దొరలి పడియె
శ్వేత రోమంబుల ♦ చివరల వెడలిన, యుదరు లజాండ కు ♦ డ్యముల మూసె
మి త్తికన్నులు మిఱు ♦ మిట్లు గొల్పెను తెఱు, గంటులు పఱుచిరి ♦ గతులు దప్పి

తే॥ పండ్లు పటపట గీటఁగా ♦ వఱలు నగ్ని, కణము లశనిపాతమువోలె ♦ గడలఁ జెదరెఁ
బుజము లప్పళింపఁగ బాహు♦పురుల రాలు,రత్నములు మెఱుపులక్రియ♦రాలుచుండె

చ॥ నరులును వారిధుల్ సురలు ♦ నాగులు భూతగణంబు త త్త్వముల్
ధరణియు నాసిరిల్లు తఱిఁ ♦దార్కొను చండతరాగ్నివోలెఁ జూ
పఱుకుఁ గనంబడెఁ భయము ♦ భ్రాంతియుఁ గొల్పుచుఁ బూర్వమందు తాఁ
దరిచిన పాలవెల్లి బెడి ♦ దంబుగఁ బుట్టు నిషంబు కై వడిఁ. ౩౩౭

తార వాలికి హితోక్తులు పలుకుట

తే॥ తార తిలకినీ తిలకంబు ♦ తనను భర్త, కనులనుండి నిష్పకలు మొ ♦ గంబునుండి
పొగయు వెలువడి మేనిని ♦ ముంగురులను, కాల్చుచుండ నడ్డముపచ్చి ♦ కరమువట్టె.

తే॥ మగువ! విడువుమ యడ్డగిం ♦ పకుమ నన్ను, బలిమి నినికిఁ బిల్చిన ప్రొద్దు♦పట్టిఁ బట్టి
జలధివలెఁ ద్రచ్చి తజ్జీవ ♦ ములను గ్రోలి, వేగ మరలెద ననవుడు ♦ వెలఁది పలికె.

మ॥ జయశాలీ! భవదీయ దోర్బలము నో ♦ ర్చన్లేక యల్లాడి దు
ర్భయ చిత్తంబునఁ బాఱువాఁడు నవ స ♦ త్త్వంబొందఁగాలేదు వి
స్మయమౌ నూతన జన్మమొందఁడును భా ♦ స్వత్సుత్తుఁ డివ్వేళ ని
ర్భయుఁడై రా బలశాలి యొక్కరుని తో ♦ డ్పాటుండు నిక్కంబుగ్.

చ॥ అన వికటంబుగా నగి సు ♦ రాధిప పుత్త్రుఁడు పల్కుఁ దొయ్యలీ!
వినుము త్రిలోకజీవు లొక ♦ పెట్ట నెదిర్చినఁ గొప్పరించి యు
క్కునఁ బరిమార్తుఁ దారసిలి ♦ క్రుంగక నిల్చిన శూరుఁ డొక్కఁ డిం
దనుకను వింటివేమి? వితథంబుగ భీతిలనేల చెప్పుమా? ౩౪౧

సీ॥ మందరశైలంబు ♦ మంథానముగఁ బాఁప, జేఁదు దిట్టపుఁ దరి ♦ క్రాడుగాఁగ
చక్రి పీఠంబుగాఁ ♦ జంద్రుండు తరికంబ, ముగ నుంచుకొని దేవ ♦ పూర్వదేవ
బృందంబు క్షీరవా ♦ ర్ధిని చిల్కి– యలసిన, తటి నొక్కఁడన పట్టి ♦ తరిచి సుధను
వారి కొసంగు నా ♦ బీరంబు మఱువంగఁ, దగినదే? నీకుఁ జం ♦ దన సుగంధి!

తే॥ దేవ దానవు లెదిరించి ♦ దీలుపడిరి,ప్రాణిప్రాణంబులను వేఱు ♦ పఱచు యముఁడు
నా యభీధ విన్న గడగడ ♦ నడుఁకువాఁడు,బోర నాతోడ నెవ్వాఁడు♦ పూనువాఁడు?

చ॥ అటు లగాకవేళ మందమతి ♦ యై యొకరుం డెదిరించెనేని యు
త్కటతపమూని మేలిమిని ♦ గాంచు వరంబున శత్రుదేహ వి
స్ఫుటపటు సత్త్వమం దరులు ♦ స్రుక్క సగంబు బలంబు చెందు న
న్నిట నెనరొడ్డువాఁడు ఫల ♦ మేమి గడించును? చింత యేటికిఁ?. ౪౪౩

తే॥ వాలి యిటు పల్క విని తార ♦ ప్రాణనాథ!, రామచంద్రుండు దశరథ♦రాజ సుతుఁడు
రవిజ మిత్రుఁడై నిను చంపఁ♦బ్రతినచేసె, ననుచు హితులచే వింటి నే♦డనుడు నతఁడు

వాలితారకు శ్రీరాము గుణము లభివర్ణించుట

ఉ॥ పాపిని! యేమి పల్కితివి? ♦ బంధములం దెగఁ గోయలేని బా
ధా పరితప్త దేహులకు ♦ ధర్మపథంబు గమించి చూపు ల
క్ష్మీపతి కిట్లనర్హ్యమగు ♦ చెట్టలు గల్గదవేమి? యిట్టి నీ
పాపము పోవ నింక నొక ♦ పాపితమున్ గలదేమి? వెంగలీ. ౪౪౪

చ॥ ఇహపర సౌఖ్యముల్ తనర ♦ నిచ్చు సుకుందున కిట్లునేత ము
ద్వహ మెకో? గౌరవార్హ మెకొ? ♦ తత్కృతి లాభకరంబొ? ప్రేమయు
క్తసహనము రూపుగా సకల ♦ జంతుప్రలక్ బరికక్షఁ జేసి లో
క హితము గోరు ధర్మమె స్వ ♦ కర్మ మడంచుకొనంగఁ జూచునే? ౪౪౫

చ॥ జనకుని సత్యవాక్యునిగఁ ♦ జల్ప విమాతృ నిదేశ మూని వ
ర్ణన మొసరింపలేని కరు ♦ ణామతిఁ దత్ప్రియసూతికిఁ స్వమే
దిని విడిపించి కాననకుఁ ♦ దృప్తిగ వచ్చిన యుత్తమోత్తముఁ
దనియ నుతింప కిట్లు నడి ♦ దార్చెడు ప్రల్లద మాడఁగూడునే? ౪౪౬

ఉ॥ అండములెల్ల నొక్కటయి ♦ యూజి నెదిర్చినఁ గేలఁ బూను కో
దండ సహాయుఁడై విజయ ♦ తామరసాసన చెట్టఁబట్టు ను
ద్దండుఁ డనన్య సామ్య గుణ ♦ ధాముఁడు రాముఁడు వేరు నూరు లే
కుండెడు నీచుతోఁ జెలిమి ♦ యొప్పుగఁజేయునె మత్తకాశినీ!. ౪౪౭

చ॥ అనుజులకంకె వేఅయిన ♦ ప్రాణము లేదని యెంచి వారితో
నెనరునఁ గూడి వర్తిలు వి ♦ సీతుఁడు కారుణికుండు నాదు వే
ల్పునగు రఘుప్రభుండు తన ♦ పూజ్యత మాయఁగ నేనుఁ దమ్ముఁడున్
మొసినవేళ మధ్య శర ♦ ముల్ దెగ నెక్కెడునేమి? కోమలీ!. ౪౪౮

చ॥ క్షణ మిట నుండు మియ్యదన - చయ్యన నేఁజని ఘోర సగరా
గణమున వాని క్రొవ్వడఁగఁ ♦ గాఁ జదియించి యసుగ్రజు బవా
రణగతిఁ గారణల్ సలిపి ♦ క్రచ్చఱ తోడుగ వచ్చినట్టి సు
గ్రీవులకు భంగపాటు నొడఁ♦గూర్చెద వచ్చెదఁ జింత దక్కుమా. ౪౪౯

చ॥ అనవుడు భర్తమాట కెదు ♦ రాడ కుదార కపీంద్రుదార తా
రా నిలిచె వాలి యుత్సుకతఁ ♦ గ్రన్నన బాహువు లుబ్బఁ బూర్వ ది
గ్భున గిరి మీఁద దోఁచు రవి ♦ కై వడిఁ గ్రాలి మహోగ్ర చండ కో
పనుఁడయి దుర్నిరీక్ష్యగతి ♦ వాలి కనంబడెఁ తన్మహాద్రిపై. ౨౩౧

చ॥ భుజబల దార్ఢ్యమందు పెను ♦ పోఁడిమినొందు గిరీంద్రుఁ బోలు నిం
ద్రజుఁడు, నిశాచరేంద్రుని మ ♦ దం బడఁగింపఁగఁ బూని గుంజ న
క్కఁజముగఁబట్టు నా సరమ్మ ♦ గ్రప్రభు సంచుసఁ గాంచువారలుఁ
గజగజలాడ వచ్చెఁ దము ♦ కంబున నక్కఁజుఁ డున్నచోటికిఁ. ౨౩౨

వాలిసుగ్రీవులసమరము.

ఉ॥ గర్జిలు తమ్ముఁ గాంచి ఘన ♦ గర్జన చేసె సురేంద్రసూతి త
ద్గర్జ త్రివిక్రమేశుని ప ♦ దంబు పెరింగిన యట్లు లోకముల్
దుర్జయలీల నుగ్రముగ ♦ దూఁకెను మేఘ సమూహమెల్ల వి
స్ఫూర్జిత రీతిగాఁ బిడుగు ♦ పుంజములఁ బడి రాల్చె నెల్లెడఁ. ౨౩౩

ఉ॥ అప్పుడు రాఘవుండు తన ♦ యర్మిలి తమ్ముని గాంచి యిట్లనుఁ
దప్పక చూడు నాగ ణ్బు ♦ ధ ప్రకరంబులు రాకుసాళి నీ
ర్కొప్పయు మేఘరాజియు మ ♦ రుత్తు లయాగ్ని మఱేవియేని యీ
యొప్పగు మేనితోఁ సమత ♦ యొప్పునె? భీకరదేహ వీఁడనఁ. ౨౩౪

చ॥ అవరజుఁ డిట్లనుఁ వినతి ♦ నార్య! నిశాకరసూతి జ్యేష్ఠు నా
యువుఁ గొనఁ గ్రూరకాలుని స ♦ ముద్ధతిఁ దోడ్కొని వచ్చె నేఁడు సం
స్తవగతి సంగరంబు బెడి ♦ దంబుగఁ బూనినవాఁడు కాఁడ యీ
ప్లవగుఁ డటుంచు నా మనము ♦ పాయని వేదన నొందు నిత్తఱిఁ. ౨౩౫

ఉ॥ చిత్తజరూప! ధర్మము నశింపఁగ నమ్మిగ మాయు చెయ్వులఁ
జిత్తముచేర్చు బాలిశుని ♦ శిష్టులు నమ్మఁగరాదు నమ్మికో
లుత్తమ రీతికాదు తన ♦ యుల్లమునందు విరోధి వోలె ను
న్మత్తుఁడు జ్యేష్ఠుఁ జంప జత ♦ నం బొనరించె నిఁకెట్లు నమ్ముటల్?. ౨౩౬

చ॥ అను తనతమ్ము మోముఁగని ♦ యూర్యుఁడు పల్కును లక్ష్మణా! వివే
చన మొక యింతలేని మృగ ♦ జాతుల శీలముఁ గూర్చి యిట్లు చిం
తన మొనరింపఁగూడ దొక ♦ తల్లి కుమారులలోనఁ దమ్ము లె
ల్లను తమ యన్నజాడల మె ♦ లంగినచో భరతుం డెలర్చునే? ౨౩౭

ఉ॥ చాప కిణాంక సుందర భు ♦ జా! భువి శిష్టులు కొందఱే సుమీ
పాపులె పల్వు రుండుదురు ♦ బాళి యెలర్చిన చోట సద్గుణా

వాపమె గాంచుచుంట గుణి ♦ పద్ధతి యట్టుల గాకయున్న ని
ష్పాపులు లోకమందుగల ♦ వారొకొ సూక్ష్మమతిన్ గ్రహించిరన్?౨౫౮

తే॥ బలియుఁడగు రామలక్ష్మణ ♦ ప్రభువు లిట్లు, మాటలాడుచు నుండఁగా♦ మంచుఁగొండ
లట్లు దిగ్గజంబులపోల్కి ♦ సర్క- శక్ర, పుత్రు లిరువురు పోరాడఁ♦ బూనినారు.౨౫౯

ఉ॥ కొండయుఁ కొండ డీకొనిన ♦ కోపున నొప్పి బలంబు హింసయున్
దండితనంబు గల్గిన యు ♦ దగ్ర మృగేంద్ర యుగంబు క్రేవడిన్
జండతరంబుగాఁ దిరిగి ♦ సారెకుఁ గుమ్మరి దోర్బలంబునన్
మెండుగఁ ద్రిప్పి సారె కర ♦ ణిన్ గుడిచుట్టుచుఁ బోరి రుద్ధతిన్. ౨౬౦

చ॥ తొడలు తొడల్ పెనంచి భుజ ♦ తుండములన్ మెలివైచి దంతు లు
గ్గడువుగఁ బోరురీతిఁ దడ ♦ కట్టుచుఁ బట్టుచుఁ బట్టు వీడుచున్
దొడఁకక చెంగుచున్ మరల ♦ దూఁకుచుఁ బట్టుచుఁ బట్టు వీడుచున్
బెడమఱఁ ద్రిప్పుచున్ మెఱసి ♦ బెట్టిదులై వడిఁ బోరి రిర్వురున్ ౨౬౧

చ॥ భుజ బల వీర్య సంపదలఁ ♦ బొల్చిన భీకరమూర్తు లేక గ
ర్భ జనితు లొక్క- కాంతకయి ♦ పట్టుగఁ బోరుట చూడ మున్ను బే
రజమున వచ్చు నచ్చర క ♦ రంబు గ్రహింపఁ జలంబు మీఱఁ బె
చ్చు జతన పోరు సుందు నుప ♦ సుందుని పోలిరి వార లయ్యెడన్.౨౬౨

చ॥ జలనిధు లొండొకొళ్లఁ బెలు ♦ చన్ సరిపోరుట రెండు మేరువుల్
తలకొని మించి డీకొనుట ♦ దర్పము రోషము మాఱుకొంట యి
య్యిలఁ గనలేనివార మిఁక ♦ నే డెఱ వాలియు సూర్యసూతియున్
మలయుచుఁ బోరుచుంట కుప ♦ మానము తెల్పఁగఁజాల మియ్యెడన్ ౨౬౩

ఉ॥ వానర నాథు నేత్రముల ♦ వారక వెల్వడు విస్ఫులింగ సం
తానముచేఁ బయోదములు ♦ తాఁ బెను కొండలు మండె దిక్కరుల్
పూనె వడంకు నాకులును ♦ పూర్ణ భయంబున డాఁగఁబాఱె నా
రూనములై చతుర్విధము ♦ లొప్పిన భూస్థలి వీడెఁ దద్దతుల్.

ఉ॥ వారు మహేంద్రలోకమున - వారొ? ధరాధర సాను భూమిపై
వారొ? ధరిత్రిపై వఱలు - వారొ? దిగంతములందు నిల్చి వా
రో? రహి సమ్ముఖానఁ గల - రో? యని చూపఱు భ్రాంతి నొంద వి
స్ఫార జిగీషులై దిగులు - వాఱక నమ్మికఁ బోరి రుద్ధతిన్. ౨౬౫

చ॥ కఱచుచు రక్కి-కొంచుఁ బెను - గాయములన్ రుధిరంబు కాల్వలై
వఱలఁగ వార్ధి లొండొకటి - పై కొని సేసెడు మ్రోఁత కైదు పా

ళ్ల అచుచు ముష్టిభూతముల - తూరవము ల్లయకాలమందు మ
బ్బుఱిమిన లీలఁ గ్రాలఁగ మ - హోన్నతులై యెసరేఁగి రయ్యెడఁ.

ఉ॥ వా రితరేల రాహతుల - వాఁడి నఖంబులఁ బంటి కాటులఁ
బోర వపు ఱితంబులను - బోరన ర క్తము చిమ్మి మిన్ను వి
స్తారము తోఁగఁ జేయ నుడు - జాలము భ్రాముని పోలె, సాంద్ర సాం
ధ్యారుణ శోభితంబయిన - యంబరముంబలె నొప్పె మేఘముల్. ౨౬౭

సీ॥ కొలిమి నెఱ్ఱనగఁ గ్రాఁ - గుడు లోహమును దాకఁ, బెట్టి సమ్మెట్లతోడఁ - గొట్టునంతఁ
జిటపటమని దెసల్ - మెదరు మిడుంగుల, కిరణి నిప్పుక లెల్ల - కడల బెరయ
నిరువుర భుజముల ♦ నిరువురు పిడికిళ్ల, ఁ డాఁ డింత్రు ఘన నినా ♦ దంబు లెగయ
నురములతోడఁ ద్రొ ♦ యుదురు పూదమ్ము తోఁ, దన్ని చుండుదురు హా ♦ స్తములతోడ

తే॥ బొడుతు రఱుతురు తరుబృంద ♦ ములను పెఱకి, వై తు రద్రులఁ బెకలించి ♦ వై చుచుండ్రు
బెదర నార్భటింతురు కోప ♦ వీక్షణములఁ, గాంచుచుందురు లోకముల్ ♦ కలఁతఁ జెంద

సీ॥ పై కెత్తుదురు పట్టి ♦ పాఱవై తురు ద్రొమ్మి, గాన్వింతు రురమున ♦ గాఢ ముష్టి
లొక్కఁగాఁ బొడుతురు ♦ లోఁగొన సవ్యాప, సవ్యపద్ధతులఁ గే ♦ సరుల సరణి
నరికట్టుదురు పెన్క ♦ కరుగుదు రొండొరుల్, పెనవడి పడుచురు ♦ పృథివి యదర
ద్రొమ్మి త్రోఁకరంజుట్టి ♦ యెమ్మలు పొడిగాఁగ, లాగుచుఁ గాళ్లతో ♦ లాగి త్రోతు

ఆ॥ రీఁ కెతోడఁ బొడుచు ♦ వాటాన ఖర నఖ, రముల నెత్తు ర్లొలుక ♦ ఉక్కు చుందు
రలసి సొలసి లేచి ♦ యలవు బలంబును, చలము మీఱు రణము ♦ సలుపుచుండ్రు.

ఉ॥ భూమిని పాదుకొన్న తరు ♦ వుల్ శిలలుం బొడిగా ధరాధర
స్తోమము సర్వవస్తువులు ♦ స్రుక్కక వైవగ నొండొకండు పై
వ్యోమమునందె నుగ్గయి ప ♦ యోధిని దిక్కులఁ జేర వారు సం
క్షేమము దక్క కొక్కరును ♦ చిక్కక పోరిరి భీకరంబుగ. ౨౭౦

ఉ॥ పూచి రహించు మోదుగుల ♦ పొల్పున దేహము లొప్ప నిర్వురు
బూఁచి చలంబు పెంపఱుక ♦ పోరఁగ నెండిన భూజ పుంజముల్
పూచిక లున్న కాన దవ ♦ ముంబలె రోమములందు వహ్నియుం
దోఁచె సురల్ వడంకి పలు ♦ త్రోవలఁ బాఱిరి తక్కలేటికిఁ?. ౨౭౧

ఉ॥ వీరులు వానరాధిపులు ♦ విక్రమసంపద సొంపు పెంపఁగాఁ
బోరొనరించుచుండఁ బటు ♦ భూరి భుజా బల శీలి వాలి క్రో
ధారుణ లోచనుండయి గ ♦ జాధిపు సింగము నొంచు కైవడిఁ
గ్రూరముగా నలంచి పడిఁ ♦ గొట్టె మనస్థితి సంచలింపఁగన్. ౨౭౨

మ॥ ఘన దర్పంబున వాలి వాలి పెనుని - ర్ఘాతంబు నా ప్రేయ నొ
చ్చిన సుగ్రీవుడు పాఱి వచ్చి పడుచుఁ - జింతాకుల స్వాంతుఁడై
యిన వంశోత్తముఁ గాంచి దీనుఁడయి న - న్నిట్లుల నేయంగ నే
వన శ్రీరాముఁడు లోన నొచ్చుకొని యి-ట్లాడెఁ దయాసాంద్రుఁడై .323

సీ॥ ఖేద మొందకుము సు - గ్రీవ! మీలో వాలి, యెవ్వఁ డనుచు మది - నెఱుఁగనై తి
గజపుష్ప మాలను - కంఠమం డిడికొని, యీసారి పోమ్ము మే - లెనయు నీకు
నని పంప సుగ్రీవుఁ . డతి రభసంబునఁ, దారకల్ గూర్చిన - తీరు మీఱు
వేరు దాలిచిపోయి - వేరెత్తి వాలిని, చీరి వేరులిపునఁ - జేరె యతఁడు

తే॥ వెఱవఁ బొడిచి హింసింప న - ప్పీగుఁ డులికి, పాఱిపోయిన వాఁడేల - వచ్చెననుచు
నెగడి కోపించి రవిసుతు - నెఱుకులంటఁ, బొడిచె దంచెను గ్రుద్దెను - మోఁదెదన్నె.

చ॥ రవిజుఁడు ప్రాణములెల్లడలఁ - గ్రక్కొను నెత్తురు వచ్చెఁ గన్నులం
జెవులను నొచ్చి యాతఁడును - శ్రీరఘురాముని దిక్కుఁ జూచెఁ బై
దవిలి సురేంద్రనందనుఁడు - దారుణ హింస యెనర్పఁ జూచె రా
ఘవుఁడు నమోఘసాయకము - కార్ముక మందునఁ గూర్చెఁ జెచ్చెరఁ .324

చ॥ కటిపయిఁ గంఠమందు నొడి - కంబుగఁ జేలు గదించి యెత్తి యు
ద్భటగతి నేలపైఁ జదుమ - వాలి దినేశుని పట్టి నెత్తఁగాఁ
బటుపుగ నారి లాగి రథు - నర్యుఁడు లక్ష్యముచేసి యేసె ను
త్కటుఁడగు వాని తొమ్మి వడిఁ - గాఁడ నమోఘ శరంబు గ్రక్కునన్.

రామ బాణముచే వాలినేలఁ గూలుట.

సీ॥ ఆ రామ శరరాజ - మయ్యెడ జలమును, జలముఁ బుట్టించు వై -శ్వానరుండు
వైశ్వానరునిగన్న - వాయువు వానికా, ధారమై వెలసిన - ధరణి యనెడు
భూత చతుష్కం-బుపొలుపు బలంబు నొం, దిన వాలి యురమునఁ-దివిరి తూఁటె
నరఁటి పండున నూది - యవలీలఁ దూఱిన, పగిదిఁ దన్మహిమంబు - పలుకవశమె?

తే॥ నిర్దయుండయి తమ్ముని - నేలమోఁది, కడప యత్నించు వాలి ది - గ్భ్రాంతిఁ గూలెఁ
బ్రళయవేళఁ బ్రచండ - ప్ర భంజనగతి, వేల్ల తోఁ బెల్ల గిలు మేరు - విధముఁదోప.

తే॥ విలయవేళను భాస్క-ర బింబ మురలి, నేలఁ గూలిన లీలను - వాలి గూలి
తరణిపుత్త్రుని గొన్న హ-స్తముల వదలి, నిగుడు శర మురమ్మునఁ దూఱి-నీక పట్టె.

ఉ॥ పెంపున రామసాయకము - భీకరలీల నురంబు గాఁడ ను
త్కంపితగాత్రుఁడై యతఁడు - క్రన్నన లోఁబొరనీక వాలుతోఁ

దెంపునఁ గాలఁ గేలను గ - దించుచు నాఁపుటఁ జూచి తా శిరఃకంపన మాచరించె నల - కాలుఁడు గూడఁ దదీయ శక్తికిన్. ౨౭౯

ఉ॥ చీల్చి ఖగోళ మాత్రుటిని - చిందఁజ లాడెద నంచు లేచు నే
గాల్చెదనంచు దిక్కులను - గాంచు సమస్త జగంబు లిప్పుడే
కూల్చెదనంచుఁ ద్రుళ్లిపడుఁ - గ్రొచ్చెద భూస్థలి నంచు డొల్లు నన్
మాల్చినవాఁ డెవం డనుచు - మాటికి దిక్కులు సూచు హాయనున్. ౨౮౦

ఉ॥ నేలను మోఁదు నేత్రముల - నిప్పులు రాల్చు శరంబుఁ బట్టి వే
వాలునఁ గాలఁ గేల వెలి - వాఁఁగఁ జేయఁ గఁించు రామికిన్
దీలుపడున్ దపించుఁ బడుఁ - దెప్పిఱు లేవఁగఁ జూచు వేధమై
సోలుఁ గృశించుఁ గ్రుంగు వెత - స్రుక్కుఁ జుఱుక్కునఁ దత్తళించుచున్.

ఉ॥ బాణము నేసి వారలు ది - నంబుల నుండెడు వేల్పులేమొ? గీ
ర్వాణులు నిట్టు లేయఁగల - రా? యిటులేయఁ బనేమివారి కీ
జాణ యెవండో? యంచు నొక - సారి హసించు నతండు దైత్యజి
ష్ణ్వాణు విరించి తుల్య బల - శౌర్యము లొందినవాఁడెపో యనున్. ౨౮౨

శే॥ చక్రమో శూలమో కాక ♦ శక్రుచేతి, వజ్ర మిట్లులు నా యురః ♦ పథముఁ దూఱు
శక్తి క్రొత్తగాఁ బడసెనో ♦ సంశయంబు, గలిగె నంచు నాక్రోశించుఁ♦గలఁగు నలఁగు.

చ॥ ఉరమునఁ జొచ్చియున్న శర ♦ యోగము గాంచుచు నొక్క- వింటిచే
బఱపిన తూపు గాదు శర ♦ పన్నగకి నింతటి శక్తి యే? మునీ
శ్వరు లొగి మంత్రశక్తి తగు - సాయముగా విడిపించినారొ? యే
కరణియొ? యంచు దంతముల - గట్టిగఁ గీటు నలంగు దీల్పడున్. ౨౮౫

చ॥ శరమిది ఘోరమంచెఱిఁగి - సంశయమంద ఫలంబులేదు నా
యురమునఁ బ్రౌఢ ముండఁగనె - యుద్ధతిఁ దూటిన యియ్యలుంగు నా
కరములఁ గాల వాలమునఁ - గ్రహ్మనఁ దీసెద నేసినట్టి యా
పురుషుని పేరు గాంతునని - పోడిమి దానిఁ దివంగ మేగొనెన్.

ఉ॥ చేవయు మేటి సాహసము - జిత్త దృఢత్వము ధైర్యవిక్రమ
శ్రీ విలసిల్లు వాలి తప - ఃఫలము నొవ్వఁగఁజేయు బాణ మ
చ్చో వెలికిడ్డె దేవ దను - జుల్ కయివారము సేసి రార్చుచున్
భూవలయంబునం దెవఁడు - పోల నుతింపఁడు ధీర మానసున్?. ౨౮౬

చ॥ అడవులఁ గొండలం గడచి - యంబుధిఁ జేరెనొ నాఁగ నెత్తురుల్
నవల ముంచి పోయు క్రియఁ ♦ గాయము గాయమునుండి చిమ్మునన్

వెడలెను క్రోఁతతోఁ గనిన ♦ వీరుల యుల్లములెల్ల నీరమై
కడవఁగ ఘోరదృశ్యమయి - కన్నులు మూఁతవడం దటాలునన్. 2

తే॥ వాలి యురమను దొడ్డప - ర్వతమునుండి, వెడలు నెత్తురు ఏలయేటి-విధము చూచి
సోదరప్రేమ పాశ ని ♦ యుక్తుఁ డైన,సూరసుతు నేత్రముల వారి♦ధార దొరఁగె.

ఉ॥ మేరువుఁగూడ భగ్నముగ ♦ మేకొని చేయఁగఁజాలు చేవయున్
గీరితి గల్గు వాలి తన ♦ కేల శరంబును పట్టి క్రుంప నూఁ
కారఁగ నంగవించియుఁ బ్ర ♦ యత్నము వ్యర్థమ యంచు దానిపైఁ
దీరుగనున్న వ్రాలు కను ♦ దేటిచి చూడఁదొడంగెఁ గ్రక్కునన్ 3

మ॥ త్రిజగత్సేవన మూలమంత్రము భవా - ర్తి బాపు దివ్యౌషధం
బజ రుద్రామర నిత్యపూజితము శ్రే - యఃపాళి హర్మ్యంబు భ
క్త జన శ్రేణికిఁ దారకంబు నిగమాం - త జ్ఞాన వేద్యంబు తా
భజియింపంగల రామ నామ మెవఁ డో - వ్వంగాంచె నేత్రద్వయిన్. 4

మ॥ గృహిధర్మంబుల వీడి కాననకుఁ గో - ర్కిఁ వచ్చు ధీరుండు ని
ర్వహణీయంబయి ఉ త్తరావంశమునకున్ - రాణించు సద్ధర్మ సం
గ్రహ కార్యంబుల నాకునై విడిన యీ - రాముండు జన్మింపఁగా
గ్రహరాడ్వంశము దుష్టమయ్యెనని వీఁ - క న్నాన చెందె న్నగెన్ 5

సీ॥ ఫరఁగ నగాధ జం - ఘాల ఘటల మగ్న, మగు గజరాజంబు - పగిదినున్న
వాలి సిగ్గున మణి - జాల సంశోభిత, శీర్షక యుతమగు - శిరమువంచు
నవ్వు నాలోచించు - నరవరేణ్యుల కిది, ధర్మ మేమో యని - తలఁచి తలరుఁ
బ్రాణకోటికిఁ బ్రభు - వగు రాముఁడే నితి, దప్పిన జనులెట్లు - తలఁగకుండ్రు?

తే॥ మేటి నియతి నాకొఁ అకె న - ట్టిటఁ గలిపె, ననుచుఁ జిం తాకులితుఁడగు - నతనియెదుట
నిలిచె ధర్మసంస్థాన - నియతికోఅకు, జగతి నుద్భవించిన రామ - చంద్ర విభుఁడు.

సీ॥ నీలనీరదమొండు - నీరజ స్వయముతో, విలసిల్లుచున్నట్టి - పొలుపుదోఁపఁ
జక్కటి తా శిల్ప - చాతుర్యమున నొండె, నవయవ స్ఫూర్తి నా - నతిశయిల్లఁ
జీకటి వ్రాఁకునఁ - జెలఁగు తీవియలోలె, బలు విల్తెడము కేల - వెలయుచుండ
తృతీయధర్మంబు - సచ్ఛీలమార్గంబు, క్రమపడ నిల్పంగఁ - గాంక్షనేసి

తే॥ ధారణకి దిగినట్టి సౌం - దర్యరాశి, సుగుణరాశి తేజోరాశి - సుకృతరాశి
రామభద్రుని గన్నులా రంగఁ గాంచి, యేమిచేసితి నని వాలి - యిట్టు లనియె. 8

వాలి శ్రీరాముని నిందించుట.

ఉ॥ సత్యము నాభి జాత్యమును - చక్కటిఁ గావఁగఁగోరి ప్రాణ సౌం
గత్యము వీడు పుణ్యకరు - ణానిధి పంక్తిరథేశు పట్టి వీ

వత్యమలాధ్యుఁడౌ భరతు - నన్నవుగా జనియించితే! నృపుల్
సత్యము మీఱి ధర్మ మనఁ - జాలుమురే యధికార గర్వులై?

చ॥ కులము బలంబు విద్యయు న - కుంఠిత శౌర్యము లోకరక్షణా
కలిత మహాశయంబు నధి - కారము శీలము నీదు సొత్తులై
వెలయఁగ నన్నియుం దెలిసి - పీఱిఁడికైవడి నీగుణాలి ని
ష్ఫల మగుఁటల్లు వీడుపడి - పల్లటమై చనఁజేయ నొప్పునే?. ౨౯౫

చ॥ ఇలఁగల రాజధర్మము ది - నేశ కులాధ్యుల సొత్తుకాదె? ని
ర్మలగుణ ప్రాణతుల్యయును - మైథిలు పెంచిన రాజహంసి వే
ల్పులయెరవోలె సబ్రముగఁ - బొందిన జానకిఁ బాయు మీఁద నీ
వలసిన కార్యపాళి తుడఁ - బడ్డవె యేమెయు యాలోక్య సుందరా!. ౨౯౬

చ॥ దనుజులు కీడునేయఁ గృప - దప్పి కపీంద్రుని త్రుంపుమంచు నా
మనువు వచించెనేమి?మతి - మాలి దయాగుణ మేడపీడి తీ
యనువున నన్ను చంపుటకు - నారసి తెయ్యది యొగ్గు?నీవ యి
ప్పని యొనరింప సద్యశము ♦ ప్రాఁతిగ నేరు భరించువారలో?. ౨౯౭

మ॥ కరుణావార్ధి! చతుస్సముద్ర పరిఖాం - కంబైన యీధాత్రిపైఁ
బరుగుల్ వాఁటు ప్లవంగరాజికె కలి - ప్రారంభ మిట్లయ్యనే?
వరశీలాదులు దుర్బలావళికె యే ♦ ర్పాటయ్యెఁ గాఁబోలు! భూ
వరు లెగ్గూనిన నిందగాక యశము ♦ ప్రాప్తించునే రాఘవా!. ౨౯౮

శా॥ నాటం జేసితి వొక్క చిత్రమొగి నా ♦ నందంబునం దండ్రి యా
పాటక్ రాజ్యమునీయఁ దమ్ముఁనకు న ♦ ర్వంబిచ్చి యామీఁద నీ
కాటక్ జేసితి వొక్క చిత్రమును వీఁ ♦ కం బూని కిష్కింధకే
చోటక్ దమ్మున కన్నఁ గూల్చి తిక నె ♦ చ్చోఁ గల్గు నీ పద్ధతుల్?. ౨౯౯

ఉ॥ శాంతినిధీ! సరాక్రమ ని ♦ శాలురు చేయు పనుల్ నుగంటిమిక్
సంతసగాఁగఁ జెల్వుఁగద! ♦ సత్య సనాతన ధర్మపాళి కా
ద్యంతము నీవ కర్తనయి ♦ యక్కట నాయెడఁ జేయు కార్య మి
ట్లింతలుగాఁగ, రావణుని ♦ యొగ్గులు వల్క నెడంబు గల్గునే?. 300

చ॥ ఇరువురు పోరుచుండ సమ ♦ మ్మృత్యునితి దూరముచేసి యొక్కరుం
గరుణను గాంచి వేఱొకని ♦ గైతవ మొప్పఁగ డాఁగి క్రూరమా
శరమున నొమ్ముఁ జీల్చి వడిఁ ♦ జంపుట ధర్మమొ?వేఱొకండొ?దు
ర్భరతర నిందకుం నెలవొ? ♦ ప్రాజ్ఞులు మెచ్చని పక్షపాతమో?. 301

ఉ॥ కాదిది విక్రమంబు విధి ♦ కాదు ఋజుత్వము కాదు ద్వేషముం
గాదు భవత్ప్రపాలిత జ ♦ గంబున నా తను వొక్క- భారమే?
నీ దయివాఱు సత్క-రుణ ♦ నీతియు మాని దురాకృతంబు పెం
పేద నొసర్చితేల? భువి ♦ నిట్టిది కూడునె నిన్నుబోఁటికిఁ?. 30౨

చ॥ ఇహపర సౌఖ్య పద్ధతుల ♦ నెంచి సమ ప్రతిపత్తి నిల్చి వి
గ్రహములఁ దోలి యెల్లరక ♦ ఖండిత లాభము గూర్చు కార్య సం
గ్రహ మది ధర్మము ♦ న్నిలుపు కార్యముగాకిటు పక్షపాత ము
త్సహనము తోడఁ బూని విప ♦ థంబున మర్క-టుఁ జంపు నెట్టిదో?.30౩

ఉ॥ చింతిలఁజేసి నీసతిని ♦ చేకొని చన్న సురారిఁ జంప ని
క్లాంతయు వీని సాయము గ్ర ♦ హించితి నందువ యేని దొడ్డదౌ
దంతి శిరోంతరస్థ పిశి ♦ త గ్రహ లాలస కేసరిం గొనం
జింతిల కేన్గు కాల మృతిఁ ♦ జెందు శశంబును గోరు నెట్టిదో?. 30౪

తే॥ జగము వెలిఁగించు చల్లని ♦ చంద్రునఁ జంపు, పుట్టుతోడఁ గలంకంబు ♦ పుట్టె ననుచు
రవికులంబునకును నిల్వ ♦ రంబుగాఁగ, నిలుపఁ బోలుఁ గాలుష్యంబు ♦ నీవు పుట్టి.30౫

తే॥ ఒకఁడు పోరున కహమహ మి♦ఁకను సిలువ,వచ్చు ననుఁ డాఁగి కూల్చి త♦ర్వాత నిచటఁ
దక్కు-వారి యెమట నాన ♦ దడవకుండ, నిక్కి- మగసింగముంబలె ♦ నిలిచితేమి?.30౬

తే॥ శాస్త్రధర్మముల్ కులవృద్ధ ♦ చరితములును, శీలమును పూని నీవు ర ♦ క్షి పలేక
వాలిఁగూల్చి తంతియ కాదు ♦ ప్రాభవంపు,ధర్మ మర్యాద చెఱచితి ♦ దారుణముగ.

ఉ॥ నీదగు ధర్మపత్ని నొక ♦ నీచుఁడు దొంగిల మాఱుచేత నిం
పొదిగఁ జేయ కిట్టు లన ♦ యంబు నొసర్చితి నీశరంబు దు
ష్టాదముకాదొ? నివిల శ ♦ రాసన విద్యల నారితేఱుటల్
మోదముతో నిరాయుధుల ♦ మ్రుచ్చుగ నేయుటకా? వచింపుమా. 30౮

తే॥ పండ్లు పటపటఁ గొఱుకుచుఁ♦బ్రజ్వరిల్లు, కనుల మిడుఁగుఱు లురలఁగాఁ♦గఠినవాక్కు-
లిట్టులాడు వాలిని గని ♦ యెదుట నిలుచు, వీరుఁడగు రాముఁ డనియె నీ♦విధముగాఁగ

శ్రీ రా ముఁ డు హా లి కు త్త ర మి చ్చు ట.

సీ॥ మాయావి వెన్నాడి ♦ మడియింప బిలమున, కొంటిమై యేగి రా ♦ కునికిఁజేసి
యీవ్ర పోయిన త్రోవ ♦ నేగ సంసిద్ధుఁడౌ, సుగ్రీవుఁ గని బుధుల్ ♦ చుట్టములుగను
రాజవు గమ్మని ♦ ప్రార్థింప విసక జ్యేష్ఠు, ని చంపు దుష్టుని ♦ తునిమి పిదప
నేనును చచ్చెద ♦ నింతియ యన్నకుఁ, ధరువాత రాజ్యంబు ♦ దాల్పు నని న

తే॥ వారు ప్రాభేయపడుచుని ♦ ర్బంధపఱచి, నిష్కలంకుని సుగ్రీవు ♦ నియత చరితుఁ
బిలుచుకొని పోవఁగా మాఱు ♦ పలుకలేక, తుదకు నేలికై కాలంబు ♦ ద్రోచుచుండ.

సీ॥ మాయావి మాయించి ♦ మరలి వచ్చిన నిన్ను, గని సంతసమున వం ♦ దనమొనర్చి
బలిముఖుల్ ప్రార్థించి ♦ బలవంతమునఁ గట్టు, నీరాజ్య మిదియని ♦ నీకు నొనఁగి
నిర్మమత్వంబున ♦ నిన్ను వేడినవాని, యెడఁ దప్పులేదని ♦ యెఱుఁగు పిదప
శరణు బొధింపకు ♦ కరుణఁ జూడుమ యను, తమ్మునిపై నీవు ♦ దయను వీడి

తే॥ మన్ననలు గోర మానక ♦ మండిపడుచుఁ, ద్రుంపఁ బూనితి వంత జి♦ తోస్మియనుచుఁ
నిటల తట ఘటిత్తాంజలి ♦ పుటుఁడు నగుచుఁ, గాళ్లఁ బడి బతిమాలినఁ ♦ గావవై తి.

సీ॥ భయమొంది పఱుగిడు ♦ వాఁడని యెఱిఁగియుఁ, గొంచెమేనియు దయ♦ యుంచవై తి
అవరజుం డఁగఁగదా ♦ యనుచు నక్కటికంబు, పూనక త్రెఱుముట ♦ మానవై తి
మునిశాపమున నీవు ♦ మొనయని గిరినెక్కు, దనుక వెన్నంటుట ♦ తప్పవై తి
పాఱువారల వెంటఁ ♦ బడుట శూరులకు గ, ర్హితమని సుంతయు ♦ నెంచవైతి

తే॥ ప్రేమకృత్యంబు లుత్తమ ♦ కృత్యములును,శౌర్యఫలితంబు ప్రాజ్ఞులు ♦ చదువుఫలము
నొకఁడు వలచిన సతిఁ గాచి♦యొనఁగు ఫలము, గాక వేఱొంటఁ గలుగునే♦గారవంబు?

చ॥ మదమున వీరధర్మమును ♦ మాలిచి దుర్బలుఁ గోపగించుటల్
సదయులు ధర్మదూరమని ♦ చాటుదు రొక్కఁడంతి భర్తతో
ముదమున నుండ మానమును ♦ మూర్ఖత ప్రాల్చుట పాడి వీడుటే
గద! యిది గాన కీవు పలు ♦ కం గమకించెదె ధర్మి పోలికఁ?. 3౧3

తే॥ పొలుచు ధర్మంబు నై హికా ♦ ముష్మికంబు, లిట్టివని పరిశీలించి ♦ యెఱుఁగవై తి
వనుజ జీవితేశ్వరిని మ ♦ ర్యాదవీడి, పొందినాఁడ నిదియు నీకు ♦ బుద్ధి యగునె?. 3౧౪

తే॥ ప్రాణ మిత్రుండు భానుపు ♦ త్రుకుఁడు కాన, నిన్ను చంపితి సంబంధ ♦ మెన్నలేని
వారియైన దుర్బలులగు ♦ వారి సిలుఁగు, సేఁగఁజేయుటే నామనో ♦ నిశ్చయంబు.

క॥ అని సుందరుఁడగు సన్మని, వినుతుండనఁ దగవుకాని ♦ వెడ పనులం జే
సిన వాలి యిట్టులను మా, కొనరవు నీ వాడు నీతు ♦ లొక్కటి యేనిఁ. 3౧౬

సీ॥ మీ కులధర్మముల్ ♦ మేటి పతివ్రతా, ధర్మముల్ వానిని ♦ దవిలియుండు
వ్రీడాది గుణములు ♦ వెలయ నారులకగు, మాంగల్యధారణల్ ♦ మాకులేవు
స్వేచ్ఛావిధిగఁగ్రీడ ♦ సేయుచుఁ దిరుగ వి, రించియే మాకు వి ♦ ధించినాఁడు
ఇచ్ఛాప్రవర్తన ♦ మే గాని వేదో క్త, మార్గ నంచరణంబు ♦ మాకులేమ

తే॥ వంశ సంగతి వచ్చిన ♦ వర గుణములు, మాకు లేవు నేఁజేయు ప్ర ♦ మాద మెదియు
లేకు శకునమని గౌరవ ♦ శ్లిష్టభణితిఁ, బలుకు వాలికి శ్రీరామ ♦ భద్రుఁ డనియె.

ఉ॥ మీరలు నిర్జరాంశముల ♦ మేదినిఁ బుట్టిన వార లింద్రియ
క్రూరవిశేష దోషములఁ ♦ గోరిక మీఱఁ నెఱింగి ప్రాక్తనా
చార నిగూఢ పద్ధతులఁ ♦ జక్కఁగ నేర్చిన వారలౌట నీ
ధారణిఁ బోల్పఁ దగ్గ మృగ ♦ ధర్మము సెందిన వార లౌదురే?. 3౧౪

ఉ॥ హారముసేయువారు జయ ♦ హారము దాల్చినవారు మీర లి
ట్లారయ నింద్రియాళి గల ♦ యంగికిఁ జేరునె ధర్మ మార్గముల్
తీరు పరీక్షచేసి కడ ♦ తేఱిన తెల్వికిఁ జెందుఁగాక యీ
గౌరవ పద్ధతుల్ దెలిసి ♦ కాని పనుల్ పొసరింపఁ బోలునే?. 3౧౫

చ॥ మకరము వట్టిలాగ విడు ♦ మార్గము గానక చక్రహ స్త! నా
నికలత మాన్పవే యనుచు ♦ వేఁడిన జ్ఞానఫలంబుచేతనే
యకలుష ముక్తియుగ్మకము ♦ నందిన యీ గజరాజుకూడ మీ
మొకముల జాతి యాతఁడె న ♦ మీక్షణ సేయుము శక్రసందనా!. 3౧౦

ఉ॥ సంతత ధర్మవృత్తిఁ జన ♦ సమ్మతుఁడౌటనుగాదె జాంబకీ
చిఁతను తీర్పఁ బూని విల ♦ సిల్లెడు సాహస ధైర్య శౌర్య వి
క్రాంతులఁ జూపి యాపనికిఁ ♦ బ్రాణము లిచ్చిన పెద్దతండ్రి నా
వంత యెఱుంగకుందువె జ ♦ టాయువు నాతఁడు గృధరాజెకా! 3౧౧

చ॥ పరువున మించిచెడ్డల స్వ ♦ భావ మెఱుంగు విమర్శ స్థితిం
బూరయక సంచరించుటయె ♦ మూర్ఖ మృగాదిక లక్షణంబు నీ
వరయని ధర్మపద్ధతు లి ♦ హంబున లేవని నీ వచస్సులే
విరిగఁ జాటుచుండ నిఁక ♦ వేఱెఁడి చందము లేల యూఱఁగ?. 3౧౨

తే॥ ఇదియ తగు నిది తగదని ♦ యెఱిఁగి నీతి, పద్ధతిని నడవని వారిఁ ♦ బశువు లండ్రు
పశువులే యైన సద్ధర్మ ♦ పద్ధతిఁ జన, వేల్పు సమము లౌనని ధర్మ ♦ విజ్ఞు లండ్రు.3౧౩

క॥ కాలునకుఁ గాలుఁడగు శ్రీ, కాలగళుం గొలిచి ఫలము ♦ గంటివి విజయ
శ్రీలం జెలఁగితి కొంటిని, నాలుగు భూతముల బలము ♦ నయ మెఱుఁగవొకో?3౧౪

తే॥ దోషులందును నిమ్ములం ♦ దును గలారు, ధర్మమార్గంబుఁ దప్పక ♦ తరలు వారు
మునులయందును దేవతా♦జనులయందుఁ,జెడుగు లొనరించిచింతించు♦జడులుగలరు

చ॥ అరయ యథార్థ మిక్కరణి ♦ యూటఁ గులీనులకేని యేరికే
నరవడి మేలు కీడులు స్వ ♦ యంకృత కర్మలఁ బట్టి నచ్చుటీ
వరసియు గర్వబుద్ధిని ప ♦ రాంగన శీలము పాడుచేసి తి
ట్లరసిన మూఢచిత్తు లెవ ♦ రైనను నీవలెఁ గానవత్తురే?. 3౧౬

చ॥ అని తగు తెల్వి యబ్బు నటు ♦ లాడిన మాటల నాలకించి రా
ముని గని వాలి యిట్లను న ♦ ముద్ధతి యుద్ధము సేయువేళ నే
గన నముఖమ్మున న్నిలిచి ♦ కాండము నేయక డాఁగి యేయు టే
లన విని లక్ష్మణుండు సము ♦ దంచిత రీతి వచించె వాలితో. 302

ఉ॥ నీయనుజుండు తొల్ల గుణ ♦ నీరనిధిన్ శరణంబు వేడ న
బ్జాయతనేత్రుఁ డంత నెటి ♦ యాటల నిన్ను కృతాంతుప్రోలికిన్
బాయక పంపువాఁడ నని ♦ బాస యొనర్చెను గానఁ బోరిలో
నాయనఁ గాంతువేని శర ♦ ణందువొ యంచు మతిం గె నివ్విధిన్. 303

ఉ॥ బాల్యమునుండి సజ్జనుల ♦ పజ్జ శ్రుతి స్మృతి మార్గరీతి సా
కల్యము విన్న వాఁడగుటఁ ♦ గంజహితాన్వయుఁ డాడు వాక్యముల్
కల్యము లౌట సమ్మతిని ♦ గైకొని రామ విభుండు ధర్మ వై
కల్యము సేయఁ డంచుఁ గపి ♦ కాంతుఁడు మూర్ధము వంచి యిట్లనున్. 304

వా లి శ్రీ రా ము ని క్షి మిం ప వే డు ట.

ఉ॥ తల్లిని బోలి జీవక వి ♦ తానము పట్టను వత్సలత్వముం
గొల్లగఁ బూని ధర్మము న ♦ కుంఠిత వీర్యము సద్గుణావళుల్
చెల్లిన నీవు ధర్మపరి ♦ శీలన దృష్టిని చూడ దోషముల్
పెల్లుగ నుండవే? నెనరు ♦ పేర్మి క్షమింపుము రాఘుసాంతకా! 330

చ॥ తెలియని కోతియంచు మదిఁ ♦ దేల్చి వెలార్చిన నావచస్సులం
దలఁపకుమయ్య! చింతలిడు ♦ దారుణ జన్మ రుగౌషధంబు నీ
సలలిత నామమే కద! వి ♦ శంకటవృత్తి శరంబునేసి నా
కలఁకను పాపి జ్ఞానమను ♦ కంటి నొసంగితి మోక్షదాయకా! 331

సీ॥ ముమ్మూర్తులీవె త ♦ న్మూలంబు నీవె పా, పంబును నీవె పు ♦ ణ్యంబు నీవె
శత్రుత్వమును నీవె ♦ మిత్రత్వ మీవె యౌ, దాసీన్య మీవె కృ ♦ ల్పన్నంబు నీవె
త్రిపురారి మున్నగు ♦ దేవత లిచ్చిన,వరములు నిఫలమౌ ♦ కరణి దూసి
యకలంక దార్ఢ్యప ♦ రాక్రమోపేత వ, క్షముఁ దొలచేసి స్రా ♦ ణములఁ గ్రోలి

తే॥ నట్టి నీతూపు ధర్మంబ ♦ యరమరేలఁ?, హారుఁడు కొల్చిన వారికి ♦ వరములీగి
నీ లన న్నామ సంస్తుతి ♦ నియతి గాదె?, యట్టి నిను గంటి మోక్షంబు ♦ నందుకొంటి.

సీ॥ చరములు నీవ యం ♦ చరములు నీవ సు, స్థిరములు నీవ యం ♦ స్థిరము లీవ
ఋతువులు నీవ యౌ ♦ ఋతుఫలంబులు నీవ, విరులందు వాసన ♦ వెలయు లీల
సర్వవస్తువులందు ♦ సమరీతి నుందువం, తగూఢ మగుచు న ♦ త్యప్రకాశ!
నీవిట్టి వాఁడని ♦ నీగుణాలివియని, నాజ్ఞానమే యిట్టు ♦ నాకుఁ దెలిపె

తే॥ కాన నట్టియలోకసు ♦ ఖంబు లరుదె?, నన్ను వెన్నంటు కర్మముల్ ♦ నిన్ను గాంచు
వఱకెకద! నీదు దండంబు ♦ వలసఁ బోసి, నాయఘంబులు నుతిపాత్ర! నలిననేత్ర!333

చ॥ అనుజుఁడు నన్ను చంపులకు ♦ నై నిను దోడ్కొని వచ్చి యల్ప చిం
తనము గలట్టి వానర మ ♦ తంబున నిమ్మల రాజ్య భారముల్
బూనుపుగఁ బోంది నాకుఁ బరి ♦ పూర్తిగ శాశ్వత మోక్షరాజ్యముల్
దనియఁగ నిచ్చె నింతకును ♦ తమ్ముని మేలు మఱుండు గల్గునే?. 33౪

ఉ॥ సేవకుఁడైన యేనొకటి ♦ చిత్తమునం దలపోసి వేడెదఁ
నావలె నాదుతమ్ముఁ డొక ♦ నాఁడు మధుద్రవ మూని మందుఁడై
కానర మందునేని నను ♦ గ్రచ్చఱ నేసిన నారసంబు సు
గ్రీవునిపై వడిం గినిసి ♦ కీడ్పడ నేయకుమయ్య! రాఘవా! 33౫

చ॥ మఱియొకమాట రామ విను ♦ మా! రవిసందనుఁ గాంచి నీదు సో
దరు లాకవేళ గేలికయి ♦ తక్కక భ్రాతృవధంబు సేయు ము
ష్కరుఁడని యూడిరేని తగు ♦ చందము కాదని మందలింపు నీ
వరములు పూర్తిచేసి తిఁక ♦ వాఁడును తప్పి చరింపనేర్చునే? 33౬

ఉ॥ వేఱొకమేలు నీకు నొద ♦ వింపఁగ లేను దశాస్యుఁబట్టి వా
లూరక గట్టిగాఁ దిగిచి ♦ లూమముతోఁ గొనితెచ్చి నీకు నై
వాఱఁగఁ గాన్కగా నిడెదు ♦ భాగ్యము నోచకయుంటి నన్నిటన్
దేఱిన వాయుపుత్త్రుఁడు సు ♦ ధీమణి చాలిన బంటు నీకగున్. 33౭

ఉ॥ శూరుఁడు సద్గుణాకరుఁడు ♦ సూనృతవాది మహోశయుండు సా
మీరి భవత్కరం బధిగ ♦ మించిన బాణముగాఁ దలంపుమా
సూర కుమారు నీ యవర ♦ జుంబలెఁ గాంచుము వీరిఁబోలె నీ
కేరును దోడ్పడం దగు మ ♦ హిష్ఠ బలాఢ్యులు లేరు భూస్థలిన్. 33౮

శా॥ వీరింగొంచు సమస్తదేశములన ♦ న్వేషించి నీ జానకిం
దేరం గాంచుమ యంచుఁ బల్క ♦ యనుజుఁ ♦ దీర్ఘంబులౌ బాహులం
జేరం దీసి కుమార! నీకు నుపదే ♦ శంసంగఁ దగ్గట్టి మే
లారం దెల్పెద నాకునై వగవ రా ♦ దయ్యా! సుధీంద్రోత్తమా!. 33౯

మ॥ వరవేదంబులు ధర్మశాస్త్రములు న ♦ ర్వంబుఁ దపోధన్యులుఁ
పరమేష్ఠ్యాదులు తక్కువారలును నం ♦ భావించి వాక్రుచ్చు నా
పరమేశుండె కడంక ధర్మమును ని ♦ ల్పంగోరియే శత్రు నం
హరణ క్రీడన లాలసంబయిన యి ♦ ష్వాసంబు చేఁ బాల్చుచున్. 3౪౦

దు॥ విజయంచేసెను రాముఁడై నిజము నా ♦ విజ్ఞప్తి లోనమ్ముమా
సుజనుల్ ముక్తికి రామనామమును నఁ ♦ శుద్ధాత్ములై నిత్యముఁ
భజియింపఁ గలవారు సీపితని న ♦ త్వం బారయం గోర నం
కజమా లీలను నన్ను గూల్చుటయె సా ♦ క్ష్యం బింక వేయేటికిఁ. 3౪౧

మ॥ అనివార్యంబగు దుష్టకార్యము లనం ♦ ఖ్యాకంబు మోసంబుతో
దినముం జేసెడివారలే యయిన వి ♦ ద్వేషంబుతోనైన రా
మునిఁ యస్త్రాహతిఁ గూలువారు విలస ♦ న్ముక్తి భజింతెప్పు డా
తని పాదాంబుజ సేవకావలికి ♦ ముక్తత్వంబు సందేహమే?. 3౪౨

మ॥ తన సత్కర్మలె తోడు రా జని కసా ♦ ధ్యంబెద్ది? చూతాడి తిం
దున నుండుం గల సౌఖ్యజాలముల నెం ♦ దు న్యూనత ల్లవీ
ఘన లక్ష్మీయుత వక్షు నాజ్ఞ యె సదా ♦ కర్తవ్యమం చన్య చిం
తనము ల్మాని తలం ధరించి విలస ♦ ద్బాహ్యంబులం బొందుమీ. 3౪౩

సీ॥ మూర్ఖ్యంబు పెనుపారు ♦ మర్కటచేష్ట లు, న్మత్తగుణంబు పూ ♦ ర్ణముగ విడిచి
శ్రీరామవిభుఁ డొన ♦ ర్చిన మహోపకృతి మ, నంబున నిడి సమ ♦ యంబు రాఁగఁ
బ్రాణంబులైన న ♦ ర్పణసేయ ఋణుఁగకు, మంచిత గతి ప్రసా ♦ దించు నితని
యాజ్ఞానుసారంబ ♦ యఖలకార్యంబులు, జరపి దుర్లభ పున ♦ ర్జన్మ రహిత

తే॥ పదవి నొందుము తుచ్ఛమా♦ప్రాభవంబు, గలిగె ననుచు ను పేక్షింపఁ♦గడఁగకయ్య
నెరసు లొనరినఁ గృపను మ♦న్నింపరయ్య, నృపులు ప్రజ్వలితాగ్నిన♦న్నిభులు తండ్రి!

చ॥ అని హితవాక్యముల్ పలికి ♦ యవ్వల రాఘవుఁగాంచి సత్ప్రభూ!
యినజుఁడు రక్షితవ్యుఁడు ప ♦ యింబయిఁ దెల్పఁగనేల? యంచు కే
ల్మొగసి నమస్కరించి రవి ♦ పుత్రుని గన్గొని తోడితెమ్ము నీ
తనయుని నంగదాఖ్యు ననఁ ♦ దత్పటిఁ దోడ్కొని వచ్చె నాతఁడున్ 3౪౫

తే॥ అంగద మటెన్నఁ డెఱుఁగని♦యంగదుండు, నిండు నెలవోలె నచ్చి క♦న్పించి యచట
మృదుల సుమశయ్యగా కవ్ర ♦ నదమునందు, గాసి పొందిన తండ్రిని ♦ కనులఁగాంచె

అంగదవిలాపము.

సీ॥ రవినిభ కుండల ♦ రాజ ద్వారాంగద, సంగత భుజుఁడగు ♦ నంగదుండు
ప్రాణపదంబయి ♦ క్రాలు తండ్రినిగాంచి, కన్నుల బాష్పర ♦ క్తమ్ము దొరుఁగ
ననువు దప్పి పడిన ♦ యబ్జ బింబంబుపైఁ, బడునొక నక్షత్ర ♦ భాతిఁ బడుచు
హాతండ్రి! నిను గని ♦ యడలక మృత్యువు, డాసెనే? దాని న ♦ డంపఁ దరమె?

తే॥ వాఙ్మనఃకర్మపాళి నే ♦ ప్రాణికేని, యెట్టి కీడొనర్పని నీకు ♦ నిట్టిపాటు
లైనచో నేమని పల్కుదు? నెందుపొత్తు?, నపజయ విదూర! వీర భ ♦ ద్రావతార!,

సీ॥ మేకులిడినయట్లు ♦ మేకొని దిక్కుల, మోయు గజంబుల ♦ మొనసి గెలుచు
రావణు హృదయంబు ♦ లావైన యాదోక, వాటమై యందమా ♦ వాలుఁ దలఁచు
నపుడెల్లఁ దటతట ♦ నదరు నీ మీఁదట, వాని భయంబును ♦ వదలిపోయెఁ
జక్ర వాళముఁ గుల ♦ శైలముల్ నీపాద, హతిఁగల్గు దద్దురు ♦ లందవింక

తే॥ సురలు ప్రార్థించిరేని నీ ♦ కరణి జలధిఁ, జిలికి యమృతంబు నిచ్చువా ♦రలును గలరే?
యమరులై రి వారలు నీవొ ♦ హతుఁడవై తి, హరపదాబ్జాత శీర్షాంక! యగచరేంద్ర!.

తే॥ పలువిధముల నంగదుఁడిట్లు ♦ పనపుచుండ, వత్స!దుఃఖ మొందకుమని ♦ వాలియలమి
నాయనా!చూ పు మీ జగ ♦ న్నాయకుండు, చేయు పుణ్యఫలంబిది ♦చిన్నితనయ!.

చ॥ జగతిని దేహధారులకుఁ ♦ జావును పుట్టువు వీడకుండు నా
యగణిత పూర్వ పుణ్య ఫల ♦ మయ్యది యిట్లు రణాంగణంబునం
దెగడని మంచి చావును వి ♦ ధించె జగంబుల సాక్షీభూతుఁడై
నెగడిన రామమూర్తి కరు ♦ ణించెఁ దనంతన వచ్చి మోక్షమున్. 3౫౦

చ॥ జనకుఁడనైన నా ♦ పలుకు ♦ జార్పఁ కనుత్తమ మద్వితీయమున్
ఘనమగు తత్త్వమిట్లు పద ♦ కంజము ధారణి సోకఁగా శరా
సనమును కేలఁబూని మను ♦ జత్వముఁ దాలిచి కన్నుదోయికిం
గనఁబడుచున్న దిందు పుల ♦ కంబులు గ్రమ్మ నమస్కరింపుమా. జీ౫౧

మ॥ భవరోగంబులఁ బాపు నౌ ♦ షధము నా ♦ ప్రాణంబులందీసె నం
చవహేలం గమనింపకన్న! రఘురా ♦ మాజ్ఞాసారంబుగా
బవరం బబ్బిన నీవుఁ దోడ్పడుము స ♦ ద్భక్తిం దదీయాంఘ్రియు
గ్మవనేజంబుల శీర్షమం దిడుము స ♦ త్కల్యాణముల్ నీకగున్. 3౫౨

మ॥ అని యీరీతి హితంబు పల్క తన ♦ వ్యామోహ మేపారఁ బు
త్రుని గాఢంబుగఁ గౌఁగిలించి రఘు వ ♦ ర్యుం గాంచి యీ నా సుతున్
దనుజౌఘంబను తూల భారములకున్ ♦ దావాగ్ని నా నొప్పు వా
నిని రక్షింపుము సీదు భారమిది న ♦ న్నిశ్చింతుఁ గావింపుమా. 3౫3

మ॥ అనుచుం బుత్త్రుని రాముకేల ముద మే ♦ పారంగ నర్పింప వాఁ
డును శ్రీరామ పదాంబుజంబులకుఁ దో ♦ డ్తో మ్రొక్క లోకేశుఁడున్
దన ఖడ్గంబు ననుగ్రహించి శుభవా ♦ స్తం బుత్తమాంగంబుపై
ననిచెఁ వాలియు నెమ్మదింగొనిమె దే ♦ వౌఘంబు లగ్గింపఁగన్

ఉ॥ అంతట వాలి యూర్ధ్వగతి ♦ నందఁ గరంబుల పట్టువీడఁ శ్రీ
కాంతుని సాయకం బురము ♦ గాఁడి పడిం భువిఁజొచ్చి యయ్యెడ

స్వాంతములోనఁ దోఁగి మగ ♦ నంబున దివ్యుల కల్పహారముల్
సంతనఁదాల్చి రాఘవు ని ♦ షంగముఁ జేరఁగ వచ్చెఁ గ్రమ్మఱఁ. 3౫౫

ఉపట్టాభిషేకపటలము. (౫౪)

ఉ॥ వాలి మృతిం భజింప రఘు ♦ వర్యుఁ డపార కృపా రసాంబుధిఁ
దేలుచు మోఁకు మిచ్చి తన ♦ దివ్యకరంబుల భానుపుత్రికుఁ
వాలి కుమారుఁ గొంచు నొక ♦ వంకకు నేగఁ గపీంద్రు దార య
వ్వాలి మరించు వార్త విని ♦ వచ్చి యెఱుంగెను వాని మేనిపై 3౫౬

మ॥ కొపురుల్ తీరిన కొండ కొమ్ములకు రం ♦ గుల్ గూర్చు పాలిండ్లపై
నపుడే వెల్వడు నెత్తు కుంకుమ రస ♦ వ్యాప్తిం బ్రసాదింపఁగాఁ
దిపురు ల్గట్టిన ముంగురుల్ రుధిర దీ ♦ ప్తిం బొంద శోకాచరా
ధిపు వక్షంబున వ్రాలెఁ దార పెను సం ♦ దెఁ మించు చందంబునఁ. 3౫౭

సీ॥ అవ్యక్తమధుర వీ ♦ ణాదికరవముల, రహఁడీల్చు కంఠస్వ ♦ రంబుతోడ
నేక మనస్కయై ♦ యింకఁ దపించు గ, ద్గదికతో నిట్టూర్పు ♦ గాడ్పుతోడ
రక్త పంకిల శరీ ♦ రంబుతో నేత్రముల్, వరలెడు కన్నీటి ♦ వఱదతోడఁ
గనువారి గుండియల్ ♦ కరఁచి నీరుగఁజేయు, కరుణంబు నించు వా♦క్యములతోడ

తే॥ నధిపు మస్తక ముత్సంగ ♦ మందు చేర్చి, దీర్ఘకుంతల జాలంబు♦తివిరి కప్ప
మొగులులోని విభాకరు♦ మొగినిదోఁచు, మోము గని తార యిట్లు బి♦మ్మచును వగచె

శా॥ నాజీవంబ! మనోధనంబ! గుణమా! నాపాలి సర్వస్వమా!
తేజస్సూర్జిత బాహు పంజరమునఁ ♦ దీపించి యేనాఁడు నే
యోజఁ దుఃఖము లెట్టివో యెఱుఁగకే ♦ యున్నట్టి యేనిస్పృ డీ
నీ జోకం గనఁ జాలకుంటిఁ గద మ ♦ న్నించఁడా! భయం బయ్యెడిఁ. 3౫౯

మ॥ అనుకూలప్రియ జీవితేశ్వర! భవ ♦ ద్వ్యత్యస్త ఘోరస్థితిఁ
దనుకం గాంచియుఁ ప్రాణముల్ విడని దై ♦ త్యఁ ప్రేమతోఁ బిల్వవా?
నను దుఃఖంబుల పాలు చేసిన విధీ ♦ నాజీవముల్ పోవఁగాఁ
దనువీ మేదిని నిల్చునే? యొకటి చే ♦ తఁ రెండు గావించితే? 3౬౦

శా॥ ప్రాణంబుల్ గొనిపోవుకాలునకు ముఁ ♦ వారాన్నిధిం ద్రచ్చి గీ
ర్వాణ స్తోమముతోడ నీయవె సుధా ♦ ద్రవ్యంబు? నీవేళ నీ
ప్రాణంబుల్ హరియించి కొంటకును సం ♦ భావించెనే తాను? మ
త్ప్రాణేశా! జముఁ డింతలోఁ మఱచెఁ గ్రూ ♦ రస్వాంతుఁడై శ్రేయమున్

తు॥ కక్షుబంతంబుల కెగి దివ్యసుమముల్ ♦ గై కొంచు సామేన నం
బిక్ఁ బ్రేమఁబునఁ దాల్చినట్టి హరు ము ♦ వ్వేళ్ళ వినిశ్చింతులం

బకలంకంబగు భక్తిఁగొల్తు వది నే ♦ డాలస్యముం జేసి యూ
రక యిట్లుండుట పాడియే? దనుజ న ♦ గ్రమాడ్గర్వ విధ్వంసనా!. 3౬-౨

చు॥ వర సుమతల్పమందు మృదు ♦ వక్త్రముపైఁ బవళించు నీవు నే
డిరవుగ వట్టి నేలపయి ♦ నెడ్డియవోలెఁ బరుంటఁ గాంచి దు
ర్భరమగు దుఃఖ తాపముల ♦ వ్రాలుచు నేడ్చెడు నన్నుగాంచి యొ
ప్పరికము నేయునంత యప ♦ పాడి యొనర్చితినేమి నాయకా! 3౬-3

ఉ॥ ఇచ్చట నిన్నుపాసి తపి ♦ యించుచు నుండఁగ నన్ను వీడి నీ
వచ్చట స్వర్గలోకసుఖ ♦ మందుచు సంతసిలంగ నాయమే?
నచ్చిక మీఱఁ బల్కితిని ♦ నా వర జీవము నీవయంచు నా
పొచ్చెములేని పల్కుపుడు ♦ పొల్లుగ నేల చరింతు వల్లభా!. 3౬-౪

ఉ॥ నీమది నే వసించుటలు ♦ నిక్కమయేని రిపుప్రకాండ మీ
భూమిని నన్నుగూడఁ బొరి ♦ పుచ్చియె యుండును గాదె? నీవిటఁ
నామనమందునుండినను ♦ నావలె జీవముతోడ నుందు వి
ట్లేమొకో రెండు పద్ధతులు ♦ నేర్పడఁ గల్లయ యయ్యె వల్లభా! 3౬-౫

ఉ॥ నీదయచేత నెల్లరము ♦ నిశ్చల జీవిత మొందినార మ
య్యా! దరిఁ జేర్చితంచు విబు ♦ ధాళి కృతజ్ఞత చూపి నిన్ను నా
మోదముతో నెదుర్కొని ప్ర ♦ ఫుల్ల నిలింప మహీజపుష్పముల్
సాదరవృత్తిఁ జల్లుచును ♦ స్వాగతమిచ్చిరె నీకు వల్లభా!. 3౬-౬

చు॥ కలశ పయోధిఁ ద్రచ్చి తెఱ ♦ గంటులకుఁ సుధయిచ్చు నీకు ని
మ్ములఁ వడి డాఁగి నీపయిన ♦ మోహ శరం బొగి నేసినట్టి మై
థిలి హృదయేశ్వరుండె పని ♦ దెల్పి యొసంగఁగ నాజ్ఞయిచ్చుచోఁ
బలువకు నీదు తమ్ములకు ♦ భాగ్యము లన్నియు నీయకుండువే?. 3౬-౭

ఉ॥ తమ్ములతోడఁ బోరుటకుఁ ♦ దారొకఁ డేగెడు వేళఁ గూడదం
చొమ్మిక నెల్పితిఁ రఘుకు ♦ లోత్తముఁ డన్నెము లాచరింపఁడం
చిమ్ముగఁ బల్కి నమ్మి యటు ♦ లేగి యుగాంతము చూడఁదగ్గ నీ
విమ్మెయిఁ గూలినాఁడ వికఁ ♦ నెన్నఁడు నిన్ను గనంగ నయ్యెడిఁ?. 3౬-౮

ఉ॥ నీవెదిరించి డీకొనిన ♦ నిగ్గగు కాంచన శైలమైన ను
గ్గెవడి రాలునన్న నొక ♦ యమ్మెదురై భవదీయ వక్షమున్
వాఁకిఁ జీల్చివైచె ననుఁ ♦ పల్కుల నమ్మఁగఁజాల కుంటి ని
ట్లీవగఁ జచ్చియుండు ప్లవ ♦ గేశుఁడు వేఱొక వాలియే మొకో!. 3౬-౯

మ॥ తనయా! అంగద! నీపితృవ్యుఁడు తోలి ♦ దా వాలి తమ్ముండనన్
ఘనసంపూజ్యత నొంది యిప్పుడు పగ ♦ గార్పణ్యముం బెంచి వా
లిని శ్రీరాము నమోఘ బాణమునఁ గూ ♦ ల్పించెం బ్రభుత్వంబు కై
మన సౌభాగ్య పవిత్ర జీవితము లి ♦ మ్మాడిక్ స్నశించెం గదా?. 320

మ॥ పర కష్టంబుల నౌషధంబువలెఁ బొ ♦ పంజాలు విల్లాఁడు తా
మరసాక్షుం డొక వీరుఁడేని యెనరిం ♦ పఁ రాని దుష్కార్యముల్
జరపెం; బెద్దలు వారివారి పనులే ♦ సద్రీతిఁ దద్యోగ్యతల్
ధరజూఁప న్నికషోపలంబు లను న ♦ ర్థంబెన్న వ్యర్థంబొకో!. 228

తే॥ అనుచుఁ బరిపరివిధములఁ ♦ బనవి పనవి, సోలినట్టి సంభవమును ♦ చూచినిఁతి
మంతుఁడగు హనుమంతుఁడు ♦ మానవతిని, చెలులతోఁ గొనిపోమ్మని ♦ చెప్పిపంపి

తే॥ అవల వాలి మేనునకుఁ జే ♦ యంగఁదగిన, చరమ కర్మంబు లంగదు ♦ కరముమీఁద
గడఁకఁ జేయించి జరపిన ♦ కార్యమెల్ల, విన్నవించెను శ్రీరామ ♦ విభునియొద్ద. 223

తే॥ దోషనిధి సమూలంబు ♦ త్రుంగిపోవఁ, జెలఁగు నక్కుండు చరమాద్రిఁ ♦ జేరుచుండ
నతని బింబ మంతిమదశ ♦ నందినట్టి, యింద్రనందను మొగమట్లు ♦ లెఱ్ఱనయ్యె. 328

తే॥ రవియుఁ గ్రుంకెను ధీరుఁడౌ ♦ రామవిభుఁడు, సీతఁగూర్చి చింతించుచుఁ ♦ జెంతనొక్క
నెలవ్రన స్వసియించి యూ ♦ నిడుదరేయి, యనెడు కడలి నెట్లో యీఁది ♦ యెనసె దరిని

చ॥ తనయుఁడు నాఁడు రత్ననము ♦ దార కిరీటము దాల్చునంచుఁ ద
జ్జనకుఁడు చూడవచ్చె ననుఁ ♦ చక్కటి భానుఁడు వేగలేచి యా
పనికి రహించి తోడుపడు ♦ పంకజవాసిని వచ్చిచేర నె
ట్లని కరపాళితోఁ దెఱచె ♦ రాశిత పద్మ దవారరంబొగిన్. 32౬

ఉ॥ అంతఁ గృపాసముద్రుఁడగు ♦ సర్వకులాగ్రణి యర్కసూతి క
త్యంత ముదంబుతోడఁ బ్లవ ♦ గాధిప పట్టము శాస్త్రపద్ధతుల్
సాంతముగా రహింప నెల ♦ సంబునఁ గట్టుమ యంచుఁ దెల్ప ధీ
మంతుఁడు లక్ష్మణుండు హను ♦ మంతుని గాంచి వచించెఁ గ్రచ్చున్. 327

మ॥ అభిషేకం బొనరింపఁగా వలయు దీ ♦ వ్యద్భవ్య సామగ్రులన్
రభసం బారఁగ సేకరింపు మన స ♦ ర్వంబయ్యె సిద్ధంబుగా
నభిషేకం బొనరించె భానుజునకున్ ♦ బ్రాంచన్మణీ పీఠపై. 328

శా॥ కార్యంబుల్ క్రమరీతిఁ దాపసవరుల్ గా ♦ వింపఁగా దేవతా
వర్యుల్ కల్పకసూనముల్ ముదముమై ♦ వర్షింపఁగా వృద్ధు లా

శీర్ష్యక్తంబుగ నశ్రుతంబు లిడఁగా ♦ శీర్ష్యంబునఁ శీర్షకం
బార్యశ్రేష్ఠుఁడు వెట్టె వానరుల క ♦ త్యానంద మాపాదిలఁ. 32ఉ

చ॥ అవలఁ గిరీటధారియగు ♦ నర్కసుతుండు కృతాహాలుండు రా
ఘవ చరణారవిందముల ♦ గాటపుభక్తి భజింప నాతఁడు
త్సవ మలరారఁగా నలమి ♦ సాదర మేదురమైన దీవనల్
తవిలి వచించి వెండియు ను ♦ దార వచస్సుధ లూర నిట్లనుఁ. 33ం

శ్రీరాముఁడు సుగ్రీవునకు రాజధర్మములు దెలుపుట.

సీ॥ కీశకులాధ్యక్ష ! ♦ కిష్కింధకేగి నీ, కర్తవ్యములను చ ♦ క్కఁగ నెఱింగి
విధ్యుక్త విధులఁ గా ♦ వించుచు రాచకా, ర్యము లాచరింపు కొ ♦ ఱంతలేక
యంగదుతోఁ గూడి ♦ యానంద జీవిత, మనుభవింపుము పుట్టు ♦ సార్థకముగ
జ్ఞానధనాఢ్యులౌ ♦ సచివులతో వీర, వరులగు సైన్యాధి ♦ పతులతోడఁ

తే॥ బావనంబగు నెయ్యంబు ♦ పాటిలంగ, నలరి కలుషవిదూర కృ ♦ త్యములఁ బ్రేమ
నిలిపి ప్రజలకు నాశ్రయ ♦ ణీయుఁడవయి, ధీకరుఁడవై గభీరిమఁ ♦ వెలయు మయ్య.

సీ॥ ధూమంబుగల చోట ♦ ధూమధ్వజుండుండు, ననువాక్కులో సత్య ♦ మరయుమయ్య
శత్రుమిత్రులయెడ ♦ ననురీతి మధుర వా, క్యములఁ బ్రసన్నత ♦ నాడుమయ్య
అమరు లతిశయించి ♦ భ్రమియింపఁదగిన నం, పద్గారవంబుఁ గా ♦ పాడుమయ్య
ముల్లోకములయందు ♦ మూఁడు తెగలవారు, మునులకుం గలరని ♦ మనఁగదయ్య

తే॥ ఎవరి విషయంబునను క్రౌర్య ♦ మెంచకయ్య, దూషణము లాడినను చెని ♦ దూర్పకయ్య
యించి వర్ణాశ్రమములఁ బా ♦ లించుమయ్య, దేవుఁడని ప్రజల్ దలఁప వ ♦ గ్గింపుమయ్య

తే॥ పరుల కుపకృతి సత్యవా ♦ క్పాలనంబు, పరులధనమునకై యాస ♦ పడమి యనెడు
పద్ధతులె జగమున గౌర ♦ వంబుగూర్చి, సద్గతిం జేర్చునవి యని ♦ జరగుమయ్య. 33

ఉ॥ తక్కువవారటంచు ఘన ♦ దర్పముతో నెటువంటివారికిఁ
జిక్కులు గూర్పఁగాఁదగదు ♦ చేటొనఁగూర్చును బాల్యచేష్టచే
నొక్క యవజ్ఞచేసికద ♦ యొందితి మంథరచేత నింతయుఁ
నిక్కము దీని నాత్మ గమ ♦ నించి చరింపుము మిత్రరత్నమా!. 34ఴ

ఉ॥ స్త్రీల నిమిత్తమే జనులు ♦ చేటుల నొందుదురన్న యర్థముఁ
బోల నెఱుంగు మిద్ధ్వీధము ♦ పూర్తిగ నియ్యెడ వాలిచేతలఁ
దేలెను వారి మూలమున ♦ దీఱని దుఃఖజనాపవాదముల్
తేలికయుఁ ఘటించు నని ♦ తేర్చితి మీయెడ నేల వేఱొకఁ? 35ఴ

చ॥ ఇతఁడొక నాయకుండొమన ♦ కేడ్డడ తల్లియుఁ దండ్రి చుట్టముఁ
హితుఁడును గాఁడె యంచు గణి ♦ యింపఁ బ్రజాహిత తత్పరుండవై

ధృతిగొని క్రూరకర్మలను ♦ తెక్కలి వారలఁబట్టి ధర్మ ప
ద్ధతి చెడకుండఁ గాచుటకు ♦ దండన చేసెదు గాక మిత్రమా!. 3౮౬

చ॥ ఋజుమతిఁ జర్చచేయునెడ ♦ నెక్కువ తక్కువ చూపు పుట్టుకల్
ప్రజలకుఁ బూర్వకర్మములఁ ♦ బట్టియె వచ్చు నధర్మవృత్తు ల
య్యజునకునేని జీవిత మ ♦ హావధిఁ గ్రుంచును ధర్మవృత్త మ
క్కజముగఁ బెంచుచుండు నను ♦ గణ్యుల పల్కులు నమ్మి మిత్రమా!.

చ॥ కలిమియు లేమియుం గలుగఁ - గారణమూనవి పుణ్యపాపముల్
బలితములంచుఁ బల్కుదురు ♦ ప్రాజ్ఞులు పెద్దగ నిశ్చయించి యా
కలిమికి హేతువైన శుభ ♦ కర్మ సమూహము నుజ్జగించి లే
ములఁ గలిగించు పాపములఁ ♦ బూని యొనర్చుట మెచ్చుచేతయే?. 3౮౮

మ॥ నృపధర్మావళి యిట్టిదంచు మది ని ♦ ర్ణీత విచారించి స
త్కృపఁ బాలింపుము క్షీశరాజ్యమును; ప్రా ♦ వృట్కాలమంతంబుగాఁ
గపిసంఘంబులతోడ నాయెడకు వీఁ ♦ కఁ రమ్ము పొమ్మన్న సం
తపడఁ భాస్కరసూతి యిట్టులను సీ ♦ తాహృత్సరోజారుకతోఁ. 3౮౯

కం॥ చెట్టుల్ చేమలు ద్రోణులున్ వెలయు కి - ష్కింధాద్రి కీశాలి కిం
బట్టా నంచొక పేరె గాని యరయఁ - స్వర్గంబుతో సామ్యముం
దొట్టున్ వైభవ సంపదావళులతో - దుఃఖమ్ములం దోలి మా
పుట్టుల్ ధన్యముగాఁగ సేవ గొనుమా - పుణ్యాత్మకా! వేఁడెదఁ. 3౯౦

చ॥ నిను శరణంబు గోరి మఱి - నీయనుకంపకు భాజనంబులై
నిను సెడఁబాసి భోగముల - నిచ్చలు గోరునె మా హృదబ్జముల్?
జనకజ రోయఁగా నదను - సంధిలు దాఁకఁ బ్లవంగ పట్టనం
బున వసియింపఁగా వలచి - మ్రొక్కెడు వార మనుగ్రహింపవే. 3౯౧

చ॥ అనవుడు మందహాస రుచి ♦ రాననుఁడై రఘురాముఁ డిట్లనుఁ
వనులఁ జరించు సుమ్రతులు ♦ పార్థివ భోగము లందఁజెల్లునే?
పనిగొని నీవు మమ్ము కడు ♦ భ క్తి సపర్యలు సేయుచుండఁ బా
లనమున లోటు లేర్పడ వి ♦ లాతి నధర్మము రేకులెత్తదే? 3౯౨

ఉ॥ కానల సంచరింతుమని ♦ కైక నయుష్మ నందు పల్కితిం
గాన వసింప నొల్ల మహి ♦ కాంతుల కిమ్మగు రాజధానిలో
మానవతీలలామ యగు - మైథిలిలేమి నలంగు నాకు స
మ్మానిత సౌఖ్యముల్ గలవె ♦ మ్రొక్కులమందు తలంచిచూడుమా!. 3౯౩

మ॥ తనదారక్ దనుజుల్ హరింప మదిఁ జిం ♦ తాలేశమున్ లేక యు
బ్బిన రాజ్యోగములంది స్నేహితులతో ♦ వేంచేసి యాతిథ్యముల్
గొనుచున్నాఁడని లోకు లాడుకొను వా ♦ క్కుల్ లోకమున్నంతదాఁ
కను డై వాఁకయంతరంబుగ నడం ♦ గం బాఱునే మిత్రమా! 3-౪౪

మ॥ గృహిధర్మంబులు వీరధర్మములు మూ ♦ రింబోవ నల్లాడు నే
మహి నెయ్యుండ్రను గూడి పౌఖ్యముల న ♦ మ్మానించుటల్ రోఁత;మ
ద్గృహిణిం గోల్పడ నేనుచేసిన సుదు ♦ ష్కృత్యంబు లింకంగ ని
న్నుహతోఁ దాపసధర్మనృత్తి వనులం ♦ జింతామతిం బూనెదన్ 3-౪౫

మ॥ పరిపాలింపఁగఁ దగ్గ కార్యముల నం ♦ భావించి రాజ్యంబుఁ ద
త్పరణిం జేయుచు నాల్గుమాసములు వే ♦ డ్కాటన్ మహాసేనతో
వెరవారన్ ననుఁ గాంచ రమ్మనియ నా ♦ వేడ్కోలు సుమ్మంచు భా
స్కర వంశాంబుధి సోముఁడాడ మఱి ప ♦ ల్కన్ లేక సుగ్రీవుఁడున్. 3-౪౬

మ॥ కనులన్ బాష్పకణంబు లుబ్బి యురలం ♦ గాకుత్థ్సు నాజ్ఞానువ
ర్తనమే శ్రేయముగాఁ దలంచి తదభి ♦ ప్రాయంబు గుర్తించి యా
తని పాదంబు శిరంబుతోఁ దడవి చిం ♦ తావారిధి న్మున్గి లి
బ్బిని గోల్పోయిన వానిలీల నడచెన్ ♦ వెన్కాడు పాదాలతోన్. 3-౪౭

ఉ॥ పాలికుమారుఁడుం గదిసి ♦ వారని భక్తి నమస్కరింప శ్రీ
లోలుఁడు ప్రేమతోఁ దిగిచి ♦ లోభి పసిండిని పోలెఁ జూచి స
చ్ఛీలుఁడ నాటకున్ జనకు ♦ చెన్నున సీపినతండ్రి నెంచి త
త్పాలనలో సహాయుఁడయి ♦ భాసిలుమా యని పల్కి యంతటన్. 3-౪౮

ఉ॥ పావనిఁ గాంచి నీవును వి ♦ భాకరసూతికిఁ దోడుగా వనా
టావని పాలనంబు నర ♦ యందగు నన్న నతండు దేవ! మీ
సేవకుఁ డిందయుండఁ గృప ♦ సేయుఁడు దాస్యము సేయుచుండు మీ
కేవిధమైన తక్కువల ♦ నేర్పడనీయక చూచువాఁడనన్. 3-౪౯

ఉ॥ రాముఁడుపల్కు గౌరవము ♦ ప్రాజ్ఞత పౌరుష మొందినట్టి రా
టోన్ముఁడు తాల్చియుండిన వ ♦ సుంధర వేఱొకరాజు పూన నౌఁ
గాములు గల్గవచ్చు నటు ♦ గాన భవాదృశ బుద్ధిమంతులా
భూమిపు చెంతనున్నఁగద ♦ పోలఁగఁజెల్లును రాచకార్యముల్. ౪౦

శా॥ మాన్యుండైన దినేశసూనునకు స్వా ♦ మ్యంబైన ప్రాగ్భార రా
జన్యత్వంబు స్థిరంబుగా నిలిపి యా ♦ చందంబునన్ వచ్చి పా

జన్యన్నూర్ధ్వ వహించి నాదగు పనుల్ ♦ సాధింప నీకంటె నా
కన్యుల్లేరిపు డేను గోరిన విధం ♦ బారంగఁ గాంచుమా!. ౪౦౧

మ॥ అను శ్రీరాముని గాంచి మారుతియు మీ ♦ యాజ్ఞ ప్తి యిట్లైనచో
నన నేమున్నది కింకరుం డటులె నే ♦ యంగల్లు వాఁడంచుఁ ద
ద్ఘన పాదాబ్జములక్ భజించి కపులం ♦ గన్నాకు కిష్కింధకుం
జనియెం బిమ్మట వేఱుకొండ కరిగెక్ ♦ సామిత్రితో రాముఁడున్. ౪౦౨

మ॥ ఇనవంశోద్భవునాజ్ఞ ఁ బూని కపి లో ♦ కేశుఁడు కిష్కింధకుం
జని భూభారముఁదాల్చి బాంధవ సుహృ ♦ త్సామంత సేనాపతుల్
తను గొల్వం జని మాతృభావమున నా ♦ తారం బ్రశంసించి వా
లిని డెందంబునఁ దండ్రిగాఁ దలఁచి పా ♦ లించెం గపివ్రాతమున్. ౪౦౩

శా॥ దిగ్రాజన్యమహోపభోగములతో ♦ దీపించు శాఖాచరుల్
వ్యగ్ర ప్రక్రియ బాంధవావళి లలిక్ ♦ భాసిల్ల నాజ్ఞావిధుల్
సుగ్రీవాజ్ఞ యటంచు నానుడిగ వి ♦ జ్ఞుల్ వేర్కొనం జేసె నా
సుగ్రీవప్రభుఁ డంగదుండును యువ ♦ త్క్షోణీశుఁడై యొప్పుగన్. ౪౦౪

మ॥ వినుతుల్ సేయఁగ వీలుకాని గుణగం ♦ భీరుండు శ్రీరాముఁ డ
వ్వనమున్ దాఁటి మతంగమౌని నిలయ ♦ ప్రాంత ప్రదేశంబునక్
దన తమ్ముం డొనరించు పర్ణకుటిలోఁ ♦ దాత్పర్య సంయుక్తుఁడై
తన జాయం దలపోయుచుం జరపెఁ ద ♦ త్కాలంబు సామిత్రితోన్. ౪౦౫

౭. వర్షర్తు పటలము. (౧౨౧)

ఉ॥ పుత్తడిబొమ్మ చందమునఁ ♦ బొల్పు బెడంగును మించు జానకిక్
దత్తఱపాటుతో వెదక ♦ దక్షిణ దిక్కునకుక్ రఘూత్తముం
డత్తఱిఁ బంపినట్టి యొక ♦ యర్మిలి కాలరివోలె భాస్కరుం
డుత్తరదిక్కునుండి తగు ♦ నోజను వెల్వడె దక్షిణాశకున్. ౪౦౬

తే॥ నల్లమబ్బులు ధరయను ♦ మల్లకమున, వారిరాశియక్ నెయివోసి ♦ మేరువనెడు
వత్తిలోన భాస్వరుని దీ ♦ పము రగిల్చి, కాటుకం గొని పెట్టిన ♦ కరణిఁ దోఁచె. ౪౦౭

క॥ జీమూతంబుల వలనక్, వ్యోమము గరకంపు కుతికఁ ♦ బోలి యధిక్యమై
తామసి గప్పెను భాస్కర, ధామంబుల తేక్ష్ణ్యముడిగి ♦ ధర చల్లారెక్. ౪౦౮

శా॥ నీలాకాశము నంజు చందమున ము ♦ స్నీటింబలెక్ గాటుకం
బోటం దిద్దిన స్త్రీల కన్నులవలెక్ ♦ బొల్చారు కేశంబులం

బోలెఁ నంజుడు దిండ్లఁ దేహాముల చా ♦ డ్పుఁ బొంది తచ్చిత్తముం
బోలెం జేష్టలఁ బోలెఁ గారు మొగుళుల్ ♦ మూఁగెఁ జగంబంతటఁ. ౪౦౯

మ॥ చిరకాలంబుగ వార్ధి తోయముల వా ♦ సిం గ్రోలు మేఘుంబులఁ
మెఱుపుల్ పుట్టెను సంగరస్థలి విజృం ♦ భింపఁ మదేభంబులఁ
ఖర ఖడ్గంబుల వీర బృందములు వ్ర ♦ క్కఁల్ సేయఁగాఁ దోచు నె
త్తురుతోఁ కూడిన దుర్వ్రణంబులఁ గఱుల్ ♦ తోఁపంగఁ జూపించె నాఁ. ౪౧౦

తే॥ కారుమొగుళులు భద్రేభ ♦ కాండమట్లు, గానిపించెఁ గరళ్ల తోఁ ♦ గడలిపొంగి
గగనమెల్లను వ్యాపించి ♦ గర్జనంబు, లొనరఁజేయు విధంబున ♦ నుఱుమసాగె. ౪౧౧

తే॥ హరిహయుడుల భూషణో ♦ త్కరములట్లు, కరువలం దగ్గి తరువులఁ ♦ గాల్చినట్లు
నవ్యఫక్కి దిగ్దేవతల్ - నవ్వినట్లు, నింగి శంపా పరంపరల్ ♦ నెగడి మెఱసె. ౪౧౨

తే॥ గగనమను బొగ్గులను వడ ♦ గాలి యనెడి, తి త్తిచే నూఁది వడివడి ♦ దిక్కులనెడు
కమ్మరీండ్రు రగుల్ప నిం ♦ గలములుమియు, కొలిమియనన్ పెమెఱుపుతోఁ. జలదచయము

తే॥ పన్నగములు విమోహినుల్ - పరితపింప, నిన మయూఖముల్ కోసి పె - ట్టిన విధాన
నశని జిహ్వాలో యన మిట్టి - యతిశయిల్లె, నిఖలదిక్కుల సౌదామి-నీ వ్రజంబు. ౪౧౪

తే॥ ఒనర విద్యాధరులు నమ - రోర్వీయందు, రక్తసిక్త కరాసుల - రమణఁ ద్రిప్పు
రహిఁ బదచ్యుతులైన ది - గ్రాజదంతి, ఫాలపట్టికలట్లు శం - పాలి మెఱసె. ౪౧౫

చ॥ అవనిని మోయుచున్న భుజ - గాష్టక మష్టదిశాంతసీమలఁ
దివిరి నభంబు నాకఁ బలు - తేపలు జిహ్వాలు చాఁచెనో యనఁ
నెవడిను చంచలాలతలు - నీరదముల్ వనజాక్షు మేను నా
మివులుచు నిశ్వసించె నన - మిక్కిలి వీచెను శీత వాయువుల్. ౪౧౬

ఉ॥ పల్లము మిట్ట నాక మటి ♦ పై యని క్రిందివి నాక వాస గా
డ్పెల్లెడ వీవసాగెను మ ♦ హీధ్రములందును పట్టణంబులఁ
బల్లెలఁ గానలఁ; గుణము ♦ వంశము యోగ్యత లెక్క-పెట్టకే
పల్లవు లిచ్చు రోయికయి ♦ పడ్డువి చాఁచు మనంబు కైవడిఁ. ౪౧౭

తే॥ మగలనెడఁ బాసి వెతఁజెందు ♦ చిగురుఁబోండ్ల, పొగులుకుచములమాంసపు ♦ ముద్దలనుచు
క్రింగవచ్చు భూతంబు ల ♦ నంగ నొప్పి, దారుణంబుగ నడరె నీఁ ♦ దరలు ధరణి. ౪౧౮

తే॥ ధూళిక్రమ్మి యాకసమునఁ ♦ దోఁచుకతన, మెఱుము లడిదంబులంబలె ♦ మెఱియుకతన
మొగులు మురజంబు కైవడి ♦ మొరయుకతన, గగన మయ్యెడ రణరంగ ♦ గతినిదోఁచె.

తే॥ జనకజం బాసికుందు దా ♦ శరథిమీఁద, మారుఁ డరవిరి శర పరం ♦ పరల నేసి
నట్లు సౌదామినులతోడి ♦ యంబుదములు, వర్షధారలఁ గురిసెను వసుధమీఁద. ౪౨౦

చ॥ అడవులఁ గొండలందు సడు ♦ నంబుదధారలు శక్రు వింటితో
విడిచిన బాణరాజివలె ♦ వేగముతోఁ బడె నందునుండి రా
ల్పిడుగులు రేలఁ గొండల వె ♦ లింగెడు మూలికలట్లు కాంతు లు
గ్గడువుగ వీచు రత్నముల ♦ కై వడి రోచులు వీచె నయ్యెడ్ఁ. ౪౨౧

ఉ॥ తోరపు వర్షధారలట - దొడ్డగు గుండ్లపయిం బడ్ఁ సమి
ద్ధీరులు శత్రు మత్తగజ ♦ బృందముపై నిగిడించు నీఁకొలఁ
తీరున నుండె నాదరువు - తీఱఁ గరంగఁగ దొర్లు రాళ్లు త
ద్వారణముల్ రణస్థలి మ - దంబఱఁ బొర్లిన పోల్కిఁ గన్పడెఁ. ౪౨౨

ఉ॥ అంబుదముల్ రమాసుతుని - యందమునొందఁగ నింద్రచాప మా
శంబరవైరి చాపమను - చందము నందఁగ వర్షధార పు
ష్పాంబకలీల నొంద గిరు - లందలి సానువు లొప్పె మన్మథా
స్త్రుంబుల నొచ్చి విచ్చుచుఁ గ - రంగు వియోగుల మేనులో యనఁ.

చ॥ జలజహితాన్వయుల్ ప్రబల - శౌర్యులు కీశులు నొక్కఁ బాటచేఁ
బోలిసిరి రావణాదు లని - పూర్ణ ముదంబున వేల్పు లార్భటుల్
సలిపిన యట్లు మేఘములు - సందడి గర్జలెఁ గల్ప సూనముల్
జలజల రాల్చు కైవడిని - జాఱెను దండడి వర్షబిందువుల్. ౪౨౩

తే॥ రావణుఁడు జానకిం గొని - రయము మీఱి, గగనవీథిని పోవుచోఁ - గలికి మిన్న
కనుల నశ్రువుల్ మిక్కిలి - కార్చినట్లు, లంబుదము లంబుధారల - నవనిగాల్చె.

ఉ॥ రాజధరుండు మున్ను త్రిపు - రంబులఁ గాల్చిన చిచ్చుటమ్మి నా
రాజిలు చంచలాలతలు - రాచిన కుంతము వోలెఁ జిత్తపం
కేజములందు గాఁడి యుడి - కించె వియోగమునొంది కుందు ని
ర్వ్యాజ రుషా పరీతమగు - యూవతపున్ యువక వ్రజంబులఁ.

మ॥ ధన మార్జింపఁగ దూరదేశముల కు - త్సాహంబుతో నేగి వ్ర
ద్ధన రాకుండెడు నాథులం గలఁచి వం - తం గ్రమ్మఱుం జేయుటఁ
ఘన చింతాకులితాత్మలౌ సతులకుం - గల్యాణదంబైన కా
రును పోల్పంగ వియోగ దుఃఖ ఫణి తా - ర్క్ష్యండన్న నంచై తగెఁ. ౪౨౮

తే॥ జలధరములు గర్జించు జలముగురియు, చొక్కటినొక్కటి తాఁకుచునుంట-యొప్పెగొప్ప
కరులు గర్జించుచు మదము - గార్చు చీర్ష్య, దవిలి పోరు సాగించు చం - దంబునంది.

తే॥ పయర తెమ్మెర సుడిగాలి - వానగాలి, యీఁదనెడిపెళ్లతో వాయు - వేచి వీవ
జలకణంబులు బాణవర్షంబుమాడ్కిఁ, బడియె దిక్కులుదిక్కులు ♦ పొడిచెనఁగ. ౪౨౯

చ॥ సకల జనాలి కూఁతయగు ♦ సంపద పెంపఁగ దూరదేశ వ
ర్తకముల కేగు నాయకులు ♦ క్రమ్మఱఁ గ్రమ్మఱఁ బ్రాణమొందు పొం
దిక నలరారు నాయికల ♦ తీరున వాడిన వృక్షజాల మా
నికను తలిర్చి పూచి నసి ♦ నిండి యెలర్చెను వానకారునన్. ౪౩౦

సీ॥ పాటలీ తరువులు ♦ ప్రసవ దూరంబులై, దుఃఖంబు నొందిన ♦ తోయమొప్పఁ
బ్రేంకణంబులు ప్రస ♦ వించి విరాజిల్లఁ, గువలయంబులు కంది ♦ కుందుచుండ
దినకరుండును స్వీయ ♦ తేజో విహీనుఁడై, కరములు క్రుంగఁ బే ♦ దఱిమి నొంద
సంపద లలరార ♦ సంతృప్తి గానుపోల్కి, నమ్ములు నెమ్మనై ♦ నర్తిలంగ

తే॥ తమ్ములఁడనాఁజిచన్న బాం♦ధవులనెదక, వలసియుత్సాహరహితులై ♦ యలయుజనుల
మొగిని పికము లడఁగి మూన ♦ ముద్రఁ బూన, నెనకమెనఁగె నీరామని♦ దెనలఁ గ్రమ్మ.

మ॥ పలురంగుల్లల బంభరంబులు వెనఁ ♦ బంగారు రంగారు వ
న్నెలచేఁ గ్రాలు ప్రియాళి సూనములపై ♦ నిండారుటల్ పొల్చె నీ
తొలికారామని నూఁడ్చి గెల్చెఁ గద యెం ♦ తో మేలు మేలంచు భూ
లలనాకాంత్నము గ్రీష్మ మాఁపఁగను పె ♦ ల్చం జూచు కెంగేలనన్. ౪౩౨

మ॥ తమ శీర్షంబుల కైవడిం దనరి - నిద్దంబై వళక్షంబునై
భ్రమలం గొల్వెడు నాగలింగ కుసుమ - వ్రాతంబు నీఱీఁచి్న
ర్పములే యంచు భుజంగ బృందము పరి - ష్వంగంబు గావించెఁ బు
ష్పము లామోదము చెందినట్టులె వికా - సం బందె నాకూటమిన్. ౪౩౩

ఉ॥ సీమలు గాని సీమలకుఁ - జేరిన నాథులు గీము సేరఁగాఁ
బ్రేముడి మీఱు తత్సతులు - తృప్తి వహింపఁగఁ బెక్కుకీతులన్
గామునికేళిఁ దేలి తమ - కమ్మున నమ్మిన తమ్మలో యనన్
భూమిని నూవుగింజ పడఁ - బోలక నిండిన విండ్రగోపముల్. ౪౩౪

ఉ॥ నేరెడుపండు డుల్లిపడి - నింగిని తాఁకెడు నెత్తు ఎొల్చు న
మ్మేరువునుండి బంగరువు - మిక్కిలి తెచ్చెడి నేరె లీఱున
జాతిన వెల్లువల్ నెగడి - సర్జక పుష్పము లారె తేల పూ
ల్గూరిచి తెచ్చుచుం గలియఁ - గూచుచుఁ బాఱె భయంకరస్థితిన్. ౪౩౫

ఉ॥ అందము చందముం బొడవు - నందిన కాఁడలతోడి మోరటుల్
పొందిక నుల్లసిల్ల దళ - మూలములుం బడి యింద్ర గోపముల్
చిందిన తేల పూవులును - చెన్నలరారె ధరిత్రిదేవి సొం
పొందఁగ బాడు తేటులకు - నొప్పన నేయు కరంబులో యనన్. ౪౩౬

సీ॥ జుంజుమ్మనుచుఁజుట్టి - సుడియాడు మధు లిడ్వి, రావంబు కిన్నర - రవముఁబోల
ఘుమఘుమ ధ్వనులతో - ఘూర్ణిల్లు మేఘుగ, ర్జనము మృదంగ ని - స్వనముఁబోలఁ
బురివిచ్చి యాడు సా - రంగయు మయూర నృ, త్యంబులు చెలుల న - ర్తనముఁబోలఁ
దాలిపూవులు కంచు - తాళంబులను పోలఁ, భ్రేంకణంబులు దీప - వితతిఁ బోల

తే॥ కాకికలువలు సభ్యుల - కనులఁ బోల, దేవసభ నాఁగ నా భూమి - తేజరిల్లెఁ
బ్రౌవృడంబుదజాత వ - ర్ష ప్రకీర్ణ, శాంత నిర్మల విశ్రాంతి - సదనమగుచు. ౪౩౭

మ॥ సుర పున్నాగ విశిష్ట పర్వతములక్ - స్రోతస్వినుల్ జాఱు చా
ప్పరయక్ జీవులఁ గావ ధాత్రి కరుణా - వ్యాసంగయై మేదినీ
ధర వక్షోజములందు చేపిన పయో - ధారా ప్రవాహం బనం
బరఁగెఁ; జీవనదాత్రి భూమియె కదా - బ్రహ్మాండ భాండంబునన్

సీ॥ కోరిన వారల - కోరిక లొసఁగంగఁ, బత్ర పత్రమునకుఁ - బసిఁడిసరులు
వ్రేలనొప్పెడు కల్ప ♦ వృక్షంబువై ఖరి, తేలతరువు లొప్పెఁ ♦ బూలతోడ
నేపంకఁ గనుగొన్న ♦ నేపారు తుమ్మెద, రొదలతో వెలయు పూఁ ♦ బొదలు పొదలె
కామ మగ్గిలముగాఁ ♦ గ్రాలు మృగంబులు, పరిమళ తరువుల - కొరసికొనుడుఁ

తే॥ గ్రాసత్రాణ కస్తూరి కంపె ♦ గుబుకొనఁగ, హరిణు లారసి తముపీడి ♦ యన్యజాతి
మృగులతోఁ గూడె సనఁశంక ♦ నొగిలి యలుక, చెంది చెంతకు రాసిక ♦ కుందుచుండె.

మ॥ క్షితిదూరంబున కేగ వానతటి నె ♦ వ్వంబొంది దూపిల్లు ప్రో
షిత నాథాత్మిక కన్నులట్లు ముకుళిం ♦ చెఁ వాడి యిందీవర
ప్రతతుల్; నాథుఁడు క్రమ్మఱిల్లఁగ ని ♦ శ్వాచ్యప్రమోదోత్తరం
గిత సుస్వాంత వినూత్న హాస రుచుల ♦ గెల్పొందె జాతీ లతల్. ౪౪౦

మ॥ దరి సర్పించు కుశీలవ ప్రభృతి ను ♦ ద్యత్ప్రీతి మన్నించు భూ
వరుమాడ్కిం దరి నాడు నెమ్ములకు నొ ♦ ప్పఁ హేమమృత్పిండముల్
దరులం ద్రోచెను వెల్వ; లింట నతిథిఁ ♦ దన్పించు సాధ్వీము ఖాం
బురుహా ప్రక్రియ లేచెఁ బంకజము లం ♦ భోదంబు నీక్షింపఁగఁ. ౪౪౧

మ॥ కందర్పాగమకోవిదుఁ బహుళ సం - ఖ్యాకామినీ సంగమా
నందం బొందు విధానఁజేరి యళిబృం - దం బన్ని పుష్పంబులం
గ్రందై చిందు రసంబు నొక్కఁ యెడఁ గూ - ర్పంజొచ్చె స్ఫూర్జద్రసా
నంద శ్రీకర రూపకంబు కవి తి - స్నఁ గూర్చు చందంబునన్. ౪౪౨

మ॥ మన రమ్యేష్టల గెల్చి మించు ధరణిఁ - మాయావి మారీచుఁ డీ
మన రూపంబె ధరించి యాపదలు ప్రా - మంజేసె నంతోషమున్

మన మీ రాముని మ్రొలఁ జూపుట యనం - భావ్యంబయో నగుచు న
న్నుని భావంబు వహించెనో యనఁగ నొ - ప్పెఁ జింకలయ్యద్రిపై. ౪౪౩

చ॥ చిర మెడఁబాయఁ బ్రేమమునఁ - జెల్వల చిత్తము వాడియుండ ని
ర్భర కృప వచ్చి మోహము భ - రంబుగఁ జేసిన భర్తలం బలెఁ
వరటి జలంబు లేనివగు - వాహినులందు రసంబు పొంగ సం
భరమున వచ్చి చేరినవి - వారక తండములై మరాళముల్. ౪౪౪

శా॥ పారావార జలంబు గ్రోలి విను త్రో - వం బోవు మేఘాలితో
దారామూర్మము చేరనేఁగు బకముల్ - దామోద రోర స్థలిఁ
దోరంబై చను తారహారమన ను - త్తుంగోత్తరీయంబనఁ
గారామార వెలింగెఁ దక్కినవి చు - క్కలొ్వలెఁ గన్పట్టఁగన్. ౪౪౫

శా॥ కోపాత్ముండు నిరంకుశుండు తపన - క్షోణీశుఁ డేగంగ ని
ల్లోపుండుఁ సుగుణాభిరాముఁడగు ప్రా - వృడ్భూపుఁ డేతేర హృ
త్తాపం బాఁటి ధరిత్రి మేనఁ బులకల్ - స్తంభించె నా శాడ్వలం
బేపారెఁ గనుపండువయ్యె ధరణీ - వృత్తంబు లెందేగినన్. ౪౪౬

మ॥ నలువందొట్టి మహాత్ములెల్లరును వి ♦ జ్ఞానేశ్వరుండైన కో
సలరాజాత్మజు దుఃఖముం గని కృపా ♦ సంగాత్ములై జానకిఁ
గలయఁ రోయఁగఁ గన్నులఁ బఱపి యూ ♦ కారించిరో నాఁగ మం
దల బర్హంబుల విప్పి యాడినవి కా ♦ నఁ నీలకంఠావళుల్. ౪౪౭

మ॥ అరి రక్తార్ద్రి కృపాణ కుంతధర వీ ♦ రాగ్రేస రోత్కర్ష శో
ర్ష రుహ ప్రాక్తన వర్ణముం జెఱుచు రా ♦ జద్రాజ బింబాననా
చరణాలక్తక భంగి నెఱ్ఱనగు న ♦ బ్జంబుల్ విరాజిల్లెఁ ద
ద్వార మధ్యంబులఁబోలి వ్రాలతిక లు ♦ త్కంపించె లీలాగతిఁ. ౪౪౮

మ॥ పికరాడ్బృందములార! మిమ్ముబలె తి - విం బల్కఁ నాసీత నో
పికమైఁ గాననసీమలందు దగ న - న్వేషించి తో డ్రెండనన్
బికముల్ నమ్మతి నెల్లదిక్కులను వే - వేరొక్కఁ చుఁ బేరొక్కఁ చుఁ దోఁ
పిక వేసారి యలంగి కూయిడుట లా - పెంబోలు నీరామనిన్. ౪౪౯

చ॥ కడిమిడి మేసి లేఁగ గమి - గంతులు వేయఁగఁ బుట్టక్రోవు లె
ల్లెడఁబడి బజ్జియె చెదరి - యేపతి మార్గికవోలెఁ గన్పడెఁ
గడిమినుముంబు లుల్లసిలి - కానఁగనయ్యెను వ్రేత లీడి పెఁ
గడవలఁ బోయఁ బైకుబికి - కన్పడు పాల నురుంగుకైనడిన్ ౪౫౦

సీ॥ కొండచేరువనేలఁ గొండగోఁగులు పూచి, కొఱవత కురుల ఘుం ఘుమలొనర్చె
సురపొన్న పూవులు విరిసి బెస్తల యువి, దల కచముల తాఁటి యలరఁజేసె
బల్లంపునేలల భాసిల్లు కలువలు, భిల్లుల తలలు వా సిల్లఁగూర్చె
నద్యో వికస్వర జాతీ సుమంబులు, వ్రేఁతల వెండ్రుకల్ వెలయనొప్పె

తే॥ ఎచ్చటిచట విచ్చిన విరు లచ్చటచటి, మానినీ మస్తకముల న మ్మానమొంది
జనన సాఫల్య మొనరించు కొనుచునుండె, వాసికెక్కు వారల కిదే వర్తనంబు.

మ॥ విరిసిల్కాని కవారిగా శరతతుల్ వేకూర్చు నీరామనిఁ
సరసీజాక్షి ప్రసన్నసుందర తరా స్యస్ఫార్తి గాంచంగలే
కురుతాపంబునఁ గ్రుంగి కుందఁ రఘున ర్యుండెట్లులోక్షుం గటా!
ధర నెందే సతిఁ గోలుపోవు జనికిఁ దారొక్కన్నె నమ్మోదముల్?.౪౫౨

మ॥ అతిదీర్ఘంబగు వానకారడర ధై ర్యంబెల్ల మానీంద్ర నం
తతికేనిం జెడుచుంట తథ్యము సుధా ధారా నిషిక్త స్ఫుటీ
కృతవాక్యఁ జనకాత్మజఁ విడిచి తా నేకాకియై కుందు నా
శ్రిత రక్షామణి యేగతిం గడపుఁ బ్రా వృట్కాల మా కాననలోఁ. ౪౫౩

శ్రీరాముని విరహ సంతాపము.

మ॥ స్ఫురదిందీవరగాత్రుఁ డయ్యెడ మదిఁ స్రుక్కుఁ విచారించు దు
ర్భర తాపమ్మునఁ గ్రుంగుఁ గుందు బలస త్వంబుల్ దిగంబాఅ ని
ష్వేరపొందుఁ జలియించు నూర్చు వెత ని శ్వేదించు నిశ్చేష్టుఁడౌ
ధరణీజాత ముఖాంబుజాతము నిఁకఁ దర్శింతు నొక్కొయనుఁ. ౪౫౪

మ॥ వనదంభా! వనజాక్షి నాఁచికొని క్ర వ్యాదుండు బంధించి దాఁ
చిన తావుం దెలిపింపవో? తెలుపనీ చిత్తంబు మెకోదొ? జీ
వనసంధాతవు నీకు నాపయిని స ద్భావంబు పాటిల్లదో?
నను క్రుంగించి హృదబ్జముం గలఁతువే? న్యాయంబె యిక్కార్యముల్?

చ॥ మెఱుపను కోఱపండ్లు గల మేఘమ! నల్లని చాయ గల్గి భీ
కరముగ బొబ్బ పెట్లు చెటఁ గాంచిన నచ్చటఁ దోఁచుచుంటి దు
ర్భరమగు క్రూరచేష్టలును వంచనయుం గల దైత్యరాజి వై
ఖరి గల నీవు ప్రాణములఁ గైకొనికాని నివృత్తిసెందవో?. ౪౫౬

కవిరాజు॥ తరళమృగాక్షి సుధామయవాణి మ దావళయాన హిమాంశు ముఖి
ధరణి కుమారిని తోడ్కొని వచ్చి వి తాకును దైన్యము నొందిన నా
కురవ్రుగఁ గూర్పు మనేక సునేత్ర మ యూరమ! నేను వియోగముచేఁ
గరఁగి కృశించుట గాంచియుఁ గారుణి కత్వము పూనమి నాయమొగో?

ఉ॥ తెమ్మెరతోడఁ జేరుకొని ♦ తేఁకువ నయ్యది యూర్చు భంగి నే
మమ్మున నాడుచుండెడు సు ♦ మ వ్రతతీ! చెడునంటు బల్మి నా
యమ్మల గ్రుచ్చి నొంచెను ధ ♦ రాత్మజ మధ్యము వోలె నాడుచున్
నెమ్మది నున్ననాకు మును ♦ నెమ్మని గూర్చుట విస్మరింతువే?. ౪౫౮

చ॥ తరలను దుష్కృతంబులకు ♦ దంచిత సత్కృతు లందు నుండియున్
మరలను మంచిచెడ్డలను ♦ మానుగఁ గాంచెడు తెల్వి నుండియున్
దొరలను సోలితిం జెడితిఁ ♦ దూలితి నన్నియుఁ బోయె బుద్ధియుం
దెరలెను సీతఁగూర్చి నను ♦ దేర్పు కురంగమ! పుణ్యమబ్బెడిన్. ౪౫౯

కవిరాజ. మృదుపద జానకి నిష్కలుషాత్మక ♦ మేదిని పుత్రిక యున్నెడ నన్
వదలఁగ సీవు వలంతివె యైన సు ♦ భాసిని వెంటనె యేగవొక్కో?
సుదతియ నీకును నాయిక యీ పరు ♦ సున్ వెడజీవమ! యెంచవొక్కో?
మదిమది నుండక మాలుమ యంచు సు ♦ మధ్య త్యజింప సుఖంతువొక్కో?.

తే॥ ప్రసవ సరములు ప్రేలు నా ♦ రగ్వధంబ!, కలికి కురులతోఁ బగఁబూను ♦ కతన నన్ను
గలఁచుచుంటి వియ్యది గుణ ♦ క్రమమె చూడ?, నెయ్యమెప్పుడునీకుండు♦నియతులందు?

మత్త॥ సాంద్ర కోరక దంత సంగతి ♦ సర్పముంబలె జాజియున్
జంద్రుతో మరణార్థిఁ గూర్చుచుఁ ♦ జంపనే తలపెట్టె ని
స్తంద్రుఁడౌ సురవైరి కోపమె ♦ చాలయుండఁగఁ జంపెఁగా
యింద్రుకోపమె యింద్రగోపమె ♦ యింతియోష్ణముఁ జూపుచున్. ౪౬౨

శా॥ మారీచుండు ధరాత్మజాతను హరిం ♦ పం దగ్గ యాలోచనన్
సారంగాకృతిఁ దాల్చెఁ దొల్లి యిపుడో ♦ చంపం గృతాంతుండు దు
ర్వార క్రూర గుణాత్మకంబయిన యీ ♦ వాత్యాకృతిం దాల్చె మా
కారాటం బొనఁగూర్చు వారలకుఁ గా ♦ మ్యాకారముల్ గల్గెగా!. ౪౬3

ఉ॥ క్రూర నిశాచరావళుల ♦ కోపున గర్జిలు కాల మేఘుఁడా!
నీరసమొందె రాముఁడని ♦ నెమ్మినిసీతను తెచ్చి యీయకీ
తీరున మాటి మాటికి వి ♦ దేహ తనూభవ మేని కాంతులన్
బేరిమిఁ జూపి డాఁచెదవు ♦ వేఱిమి చేఁతలు నీకు నచ్చెనో?. ౪౬౪

మానిని॥ ప్రాణము నిల్వఁగ తావు నొసంగక ♦ యంతట నిండిన తావము నా
ప్రాణములన్ వెలి ద్రోచిన పిమ్మటఁ ♦ బ్రాణము లేని శరీరమునన్
బాణము లేయుట రోత గదా సుమ ♦ బాణ! తొలంగుము తమ్ముఁడు నీ
ప్రాణము తీయుఁ దదీయ రుషా పరి ♦ పాశ మడంపఁగ లేరెవరున్. ౪౬౫

చ॥ అసమశరా! భవచ్చరము ♦ లార్తులపైఁ దెగ నేయుఁగా నమం
జసములు కావు చేవయును ♦ స్థైర్యము గల్గిన వారిపట్లనే
యసమున వైవఁగాఁ దగుఁ; గృ ♦ శాంతుని యట్లనుకంప లేక నీ
కసి మఱి నాపయిఁ విడువఁ ♦ గా ఫలమబ్బునె? కీర్తి దక్కునే?. ౪౬౬

చ॥ అసదృశ దుఃఖ వారినిధి ♦ యందు మునింగిన రాముఁ డివ్విధిఁ
బనిచెడి పల్వరింప గుణ ♦ బద్ధుఁడు తమ్ముఁడు కాంచియోర్చు సా
హసము చలింపఁ గేలోగిచి ♦ యార్య! యెఱుంగవు నిన్ను నీవు, దు
ర్వ్యసనము కార్యభంజన క ♦ రంబని పల్కుచు వెండి యిట్లనున్. ౪౬౭

ఉ॥ రామ! శమాభిరామ! గుణ ♦ రాజిత ధామ! యలంగనోలె? నీ
రామని దీర్ఘమైనదని ♦ యూహ? దనుజేంద్రుని శౌర్య మెంచియా?
కామిని యున్న తావు వెద ♦ కం గపి సేనలు రావటంచునా?
నీమదిఁ గుంద నేమిటికి? ♦ నెవ్వగపాలయి వాడ నేటికిఁ?. ౪౬౮

చ॥ శ్రుతులు నళించినఁ బ్రిదిలి ♦ సూర్యుఁడు చంద్రుఁడు త్రోవ దప్పినఁ
వితత నభంబు భూమియును ♦ వీఁగి విపర్యయ మందినఁ భవ
న్మతి చలియింపరాదు కల ♦ నఁ బలు దైత్యుల విక్రమ క్రమ
స్థితులు భవ చ్ఛల ద్భృకుటి ♦ సింగిణి వంగెడు దాఁకనే కదా?. ౪౬౯

ఉ॥ మారుతి శౌర్య ధైర్యములు ♦ మానుగ బింటిమి, తక్కువారలుఁ
వీరులు కీశు లేడు పది ♦ వెల్వలు, పాపములంబలెఁ సదా
తీఱని పీడ వానతతి ♦ దీఱెను, జానకి వచ్చిచేరు నీ
వారట పొందఁగా వలవ ♦ దాఱడి లేదిఁక నూఱడిల్లుమా. ౪౭౦

ఉ॥ దండకయందు మానులకు ♦ దానవ వారము వేరు మాయ ను
ద్దండతఁ గూల్చి సాఖ్యములఁ ♦ దార్చెద నంటివి తగ్గయక్లె యూ
దుండగులుఁ ఘటించిరి సు ♦ దుఃఖము; వారలఁ జంపి దేవతా
తండము నాకవాసము ము ♦ దంబునఁ బొందఁగఁ గీర్తి నిల్పుమా. ౪౭౧

చ॥ పగతురఁ గూల్పఁగా విజయ ♦ భాగ్యము నిన్ను వరించు; రిత్త యీ
పగిదిఁ దవింపటల్ మగల ♦ పద్ధతి గాదు; సుఖంబు దుఃఖముఁ
జగతిని సర్వజీవులకు ♦ సాజము; నీవు ప్రయత్న పడ్డచో
నెగడని దేదియుం గలదె? ♦ నీమది చింత యదేల? రాఘవా!. ౪౭౨

ఉ॥ ఈకరణిఁ హితంబు వచి ♦ యించిన తమ్ముని యూఱడింపులఁ
శోకము మాని రాఘవుఁడు ♦ శోక వహించెను కొన్ని నాళు ల

శ్లోకడచన్న మీఁద నొక ♦ యీఁడ్రమ సేసెను గోరుచుట్టుపై
రోఁకటిపోటు రీతిని చు ♦ రుద్ధురమై జడివట్టి క్రమ్మఱఁ. ౪౭౩

సీ॥ కాసారము లెలర్చె ♦ భూసారము తలిర్చెఁ, దటపట లాడుచుఁ ♦ దరగ లురలె
ధరణి వేఁడిమి తగ్గెఁ ♦ దరణి వాఁడిమి మ్రగ్గె, దిక్కు-లు నల్లనై ♦ తెలియవయ్యెఁ
నెడఁబాటు బరువయ్యెఁ ♦ దడఁబాటు గురువయ్యెఁ, పక్షివితతి జత ♦ పాయకుండె
లోకంబు శాంతించె ♦ భేకంబులు రుతించె, నీటియెద్దడి యెల్ల ♦ నీఁగిపోయె

తే॥ చాలినంతకు మీఱి వ♦ర్షంబు గురిసె, జనులు ఘటికార యంత్రంబు♦ సాయమునఁ నె
గడియ లెఱిఁగిరి రేయిం బ♦ గళ్లు మునరి, పెక్కు- దినములు జడిపట్టి♦ విడని కతన

సీ॥ కీరవాణుల వాక్య ♦ కీర్తి కి సిగ్గిలి, చిలుకలు ధాన్యరా ♦ సులను డాఁగె
సుదతుల సుందర ♦ రదనంబులకు నోడి, ముత్తెంబులు తరంగ ♦ ములను డాఁగెఁ
గలకంఠకంఠుల ♦ కలరవంబుల కోడి, కలకంఠములు కుడుం ♦ గముల డాఁగె
అంచయానల నడ ♦ యందంబులకు నోడి, యంచలు మానస ♦ మంద డాఁగె

తే॥ పూల పొన్నలు బంగరు ♦ పోకముడిని, విప్పినట్టి పగిదినుండ ♦ వెలఁదు లూఁగు
నుయ్యెలల గాలివలె నేగి♦ యువకహృదయ, ములనుక్రాఁగించెఁ జలిగాలి♦ మునరివినరి.

తే॥ సర్వసంగములఁ విడిచిన ♦ సాధులట్లు, కదలకుండు గ్రావంబుల ♦ కరణి సామ
జము లహోరాత్రములును వ ♦ ర్షమునఁ దడిసి, నిద్రలేక చలింపక ♦ నిలిచియుండె.

మ॥ చలిచేఁ గంపిలు హంసలెల్ల నుటజ ♦ స్థానంబులక్ గూఢ వే
దులపై వ్రాలెఁ బ్లవంగికల్ గుహలలోఁ ♦ దూఁగెక్ బ్లవంగాళి ముం
దల నిల్చెక్ బుమీసత్తముల్ దరులఁబ్రి ♦ త్యాహార యోగస్థితిక్
నిలుకం జెందిన మాడ్కి- నెల్ల సుఖముల్ ♦ నీఁగంగ నవ్వేళలక్

లయగ్రా॥వీఁకజడి వట్టియెడ♦మీక కురియంగఁ బెనువాఁకలు కొలంకులుత♦టాకములు నిం
జోకగొని కామిను ల♦శోకమతి నాడమి వి♦తాకువడి తావులును ♦సోకువడకుండెక్ [డెక్
ఆకసము నంటుకొను ♦ పోకతరులందు బలు ♦ తేఁకువను కట్టఁబడి ♦ టీకు గొనియుండక్
శ్రీకర విలాసినులు♦చేకొనమి నుయ్యెలలు♦వాకమగు మంచెలును ♦మూకవడియుండెక్

చ॥ మొగలి పొదళ్ల మీఁదఁ గల ♦ మోహన దీపక పుష్పరాజి బం
దుగుల విధంబునం బలసి ♦ తోరముగా వెలయక్ బకోటముల్
తిగిచిన ఱెక్క-లక్ ముడిచి ♦ దేహము చాపలమంద నూరికిక్
మగలను పంపి దూపటిలు ♦ మానినులంబలె నొప్పె నయ్యెడక్. ౪౭౬

సీ॥ పలుపలు వన్నెల ♦ జల విహంగంబుల, స్వనము మృదంగ ని ♦ స్వనముగాఁగ
బహువిధ భృంగ రా ♦ వంబులు శాస్త్ర ప, ద్ధతి నొప్పు సరస గీ ♦ తములుగాఁగ

కీకుల నృత్యమం♦ నేక విధంబులై, డంబించు భరత నా ♦ట్యంబుగాఁగ
నుఱుముల కులికి బె♦దరు చూపులం జూచు,సారంగ తతులు ప్రే ♦ క్షకులుగాఁగ

తే॥ వెలయు సుమలతా వేష్టిత ♦ వేణితోడ, చిగురు టాకుల చేలంబు ♦ చిందులాడ
నలరు వనదేవతా సభా ♦ నిలయమందు,ముదము దీపించు వేడుకల్ ♦ పొదలుచుండె

చ॥ నకినెల మంచమందు సుమ ♦ శయ్యల ధూపపు దావి క్రమ్మఁగా
సుకముగఁ దీగ కొనుగల ♦ సుందరులెల్లరు చొక్కుచుండఁగా
వికచ జలేజ రాజిఁ జలి ♦ వెక్కసమంచుఁ దొలంగి తుమ్మెదల్
రకముగఁజొచ్చె గంధ తరు ♦ రంధ్రములక్ సుఖనిద్ర సేయఁగన్. ౪౪౧

ఉ॥ అంచలు కాణయూచియగు ♦ నంబుజ పుష్పములం ద్యజించి వృ
థాంచిత వాటిఁ జేరి కొమ ♦ లందు వసింపఁగఁ దావికట్టలక్
జెంచులు నంచు నించి ర ♦ చించిన మంచెలఁ గప్పుక్రిందుగన్
జెంచెత లంటసిల్ల నొగిఁ ♦ జేరి వెచ్చని హాయి నిద్రకున్. ౪౪౨

ఉ॥ తీవలు ప్రక్కలం బలియ ♦ దీర్ఘములౌ పెను చెట్లక్రింద న
త్తావుల మేఘబృందముల ♦ నారసి నిల్చిరి గొల్ల లొక్కెడన్
త్రోవలుగాని త్రోవలను ♦ దొంగలకై వడి నేగు నా పిళా
చావలి పండ్లు గిట్టుకొని ♦ యూఁకలిచేఁ గృశియించె నెల్లెడన్. ౪౪౩

ఉ॥ నింగిని మ్రింగునట్లడరి ♦ నీరద పంక్తులు బాణవృష్టి భా
తిం గొని యేఁపఁ దేనియల ♦ తెట్టెల పట్టులు ప్రేలు కోనలన్
సంగడిగా వసించు నసి ♦ చాలక డాఁగఁగ నొంటి యొంటి మా
తంగము లేగెఁ బర్వత ని ♦ తంబములం గల కందరాలికిన్. ౪౪౪

ఉ॥ దీటొకయింతలేని గుణ ♦ ధీరుఁడు రాముఁడు వర్ష వేళలోఁ
గాటుకకంటి తామరస ♦ గంధి సుహాసిని ధాత్రిజాతపై
మాటిన చింతతో సయిఁచు ♦ మార్గము గానక తన్ను చూచుచున్
మాటికి మాటి కూర్చుచుఁ గు ♦ మారిలి తమ్ముని గాంచి యిట్లనున్.

ఉ॥ పంకజగంధి జానకిని ♦ పాప విచారుఁడు రావణుం డొగిన్
లంకకుఁ గొంచుఁబోవుతఱి ♦ లావఱి సోలి పయోధిఁ గూలెనో?
సంకటమందుచున్ ధనుజ ♦ సన్నిధి జీవములం ద్యజించెనో?
జంకి కృశించుచుం బ్రదుకఁ ♦ జాలెనో? యేగతి నోర్తు దమ్ముఁడా!.౪౪౬

చ॥ అరి జన భీకరంబులగు ♦ నక్రము లిట్లు నిసుంగమంద ని
ద్దుర గొన దీర్ఘ పుష్ప దృఢ ♦ దోర్యుగళంబు కృశించి పోవ దు

ర్భరమగు దుఃఖ తాపమున ♦ ప్రేమాలుచు నుండుట నాకు నై జమై
పరఁగిన దీఁకె పోటుసకు ♦ వ్రయ్యక యున్నది ఱొమ్ము తమ్ముఁడా!.౪౪౭

ఉ॥ జీనువ లించు సీడములఁ ♦ జేరి మిడుంగురుఁబుర్వు వెల్గునఁ
జానుగ ధర్మచారిణుల ♦ సంగతి హాయిగ నిద్రసేయఁగా
నేనిటఁ దుంట విల్తుఁడు ర ♦ తీశుఁడు పొంచుచు బాధముష్టిచే
సూనశరంబు లేయ మది ♦ స్రుక్కుఁచు మ్రక్కుఁచు నుంటి లక్ష్మణా! ౪౪౮

క॥ ఉఱుముల మెఱుములఁ గని పెలు, కుఱు సర్పముభంగిఁ గ్రుంగి ♦ కుందుచునుంటిఁ
నెఱిసిన కార్యము లేమిని, వెఱపరులు న్నవ్వనుంటి ♦ నిజ్ఞాననిధీ!. ౪౪౯

చ॥ ఉడుగక యిట్లె వాన పడు ♦ చుండిన-చోఁ దపియించి జీవముఁ
విడిచి దివంబు చేరుటయె ♦ నిక్కము; దైత్యుఁడు దొంగిలింపఁగాఁ
బడఁతిని గోలు పోవు నప ♦ వాదము రెండవ జన్మమె త్తినఁ
విడివడునో? తపోధనుల ♦ వృత్తిని వీడునో యే మొ? లక్ష్మణా!. ౪౫౦

తే॥ ఇచ్ఛటనె యుండి దైత్యుల ♦యిక్క డెలిసి, కొనఁగఁ జిరకాలమేగు నా♦పనియెవలదు
విరహవహ్నిచే గ్రాఁగి దా ♦ శరథి యిాల్లె, ననుటయే నాకు గౌరవ♦మనుచుఁదోఁచె

మ॥ అలిసేలాలక విభ్రమోష్ఠి గురు క ♦ ప్రేమాలాప వై దేహి ని
ర్మల భవ్యాత్మక సాహచర్య గుణ ధ ♦ ర్మశ్రీల మోదించు నే
నిలఁ దామ్రద్రవ వైఖరిం గురియు ప్రా ♦ వృట్కాల దుశ్శీకరం
బుల గాత్రం బెరియంగఁ దల్లడిలి ము ♦ ప్పుం బొందనయ్యెం గటా!.౪౫౨

మ॥ పురుషార్థంబుల పొంచె నీ గృహిణిగాఁ ♦బూఁబోణి వై దేహి భా
స్వరు సాన్నిధ్యము నం దొసంగితిఁ గృపం ♦ బాలించు కొమ్మన్న భూ
వరు సీరధ్వజు ధర్మ నిర్ణయము వి ♦ ధ్వంసంబు గావించు నీ
దురదృష్టాత్మున కున్నె సౌఖ్యముల పొం ♦ దుం దమ్ముఁడా! చెప్పుమా!

ఉ॥ డొఱుట పల్కఁగా ననుజుఁ ♦ డుండ వియోగభరంబు నోర్చి పై
నూఱడ నేను సమ్మతిలి ♦ యుండఁగ జానకి యిందు వచ్చి నా
కూఱటగాఁ గసంబడునె? ♦ యుత్కట దుఃఖము నాసిరిల్ల నా
కూఱట గొల్పలేరు మఱి ♦ యొక్కరు దీనికి నంతమేదియో?. ౪౫౪

మ॥ శితభల్లంబుల బ్రహ్మలోకము మొదల్ ♦ చీకాకు గావించి సం
గత-రోషంబున సర్వలోకముల వీఁ ♦ కం గూల్చి దిక్పాలక
ప్రతతిందొట్టి సుపర్వ రాజున నర ♦ వ్రాతంబులఁ మాడ్చి ని
రతి గావించినఁ గాక కాంచఁగలనే ♦ కల్యాణి నా జానకిన్?. ౪౫౫

మ॥ ఘనగర్జా సమ శింజినీకృతరవా ♦ క్రాంతాష్టదిఙ్మండలా!
ఘన రోషంబున నీ ప్రపంచ లయముఁ ♦ గావింప కిట్లుంట ధ
ర్మ నిబద్ధ స్థితిగాదె? దానవ సుర ♦ వ్రాతంబు లొక్కండయై
యనిలోఁ నన్నెదిరించి నిల్వఁగలవే ♦ ప్రాణాలతోఁ? లక్ష్మణా!. ౪౯౬

మ॥ అన సౌమిత్రి వచించు నార్య! కడత్రోఁ ♦ యం బూని యున్నట్టి నా
ల్గు నెలల్ వోయె శరత్తు వచ్చినది ర ♦ క్షోనాథుఁ డెవ్వోట నీ
వనితారత్నముఁ దాఁచెనో? బలిముఖ ♦ వ్రాతంబు వే రోయఁగా
ననువౌ కాలము డాసె మానుమిఁక నీ ♦ యూరాటముల్ రాఘవా!ఁ ౪౯౭

లయగ్రాహీరజలరాశిఁగని♦యూరకయ తెమ్మనిన,మాఱుపలుకాడుటకు ♦ నేరకయతానే
తేర రహినుండ వెర ♦ వార నటు లానయిడ, కోరిమిని మందరము♦నార భరియించెన్
వీరులగు వేల్పుల సు♦రారులను చేర్చికొని,♦వారకమథించియె చొ ♦కారమగువెన్న
శ్రీరమణిఁ జెండె హరి ♦ ధారణిని కార్యములు, తేరకు ఫలింపవువె♦తారపడకున్న

మ॥ తన సంకల్ప నికల్ప మాత్రమున భూ ♦ తత్రశేణితో లోకముల్
తనియంజేసి హరించు శక్తిగల ని ♦ త్య శ్రీనిభుం డెప్పుడుఁ
ఘనచక్రాచులఁ బూనియే దనుజులం ♦ గారించి లోకత్రయం
బును రక్షించుచునున్నవాఁ డిదిగదా ♦ ముఖ్యంబు మాన్యాలికిఁ ౪౯౯

చ॥ త్రిపురములఁ దహింప మదిఁ ♦ దేకువఁ జేసిన శూలి యోచనల్
తపమా నుదాత్త యత్నము ను ♦ దంచిత యూనముఁ దక్కఁ దివ్యమా
నుషకరణంబులుఁ విసఁగ ♦ నూహ మొనర్ప మతింప శక్యమే?
తపనకులాగ్రగణ్య! ఘన ♦ ధర్మ శరణ్య! తలంచి చూడుమా. ౫౦౦

తే॥ పలు తెఱంగులఁ బలుమఱు♦ప్రాణహితులఁ, తోడ నాలోచనముచేసి♦తోడుగొనుచుఁ
బోవఁదగు నదనునఁ బోయి ♦ పోరొనర్ప, జయము చేకుఱు ననుటకు ♦ శంక లేల?

చ॥ నిలువర మొందఁగా ధరణి ♦ నిర్మల ధర్మము నిల్పఁబూని రా
కలిమిఁ ద్యజించి కానఁ గడ ♦ గండ్లు గడించిన నీకుఁగాక యూ
పలువలు రేయిద్రిమ్మరులు ♦ పాపహితాత్ములు క్రూరచేష్టలే
చెలునని యెంచినట్టి దృఢ ♦ చిత్తులు వారికిఁ గీర్తి యబ్బునే? ౫౦౨

ఉ॥ పావని ధాత్రిపుత్రి పతి ♦ బాములు బాములనొంద సౌఖ్యమో
దావలి నొందు; నీకుఁ గల ♦ యూఅడి యూఅడిపోవు; నిచ్చలుఁ
దేవ మునీంద్ర సంతతి ప ♦ దింబది సారులు వేఁడ వారి ర
క్షావిధి నిర్వహించు మన ♦ కా యపవాదులు? రాజవల్ల భా! ౫౦౩

ఉ॥ తమ్ముఁ డిటుల్ వచింప నవి ♦ తథ్యముగా మది నిశ్చయించి శాం
తమ్ము వహించె వర్షఋతు ♦ దర్పము తగ్గె శరన్మహంబు మొ
త్తమ్ముగ లేచె నోజగొని ♦ ధారణి వంశ పరంపరాత్తవి
త్తమ్మగుఁ గాదె? స్త్రీలకు న్వ ♦ తంత్ర దశల్ గలవే జగంబునన్? ౫౦౪

శరత్కాల వర్ణనము

ఉ॥ కొంకొక యించుకంత మదిఁ ♦ గూర్పక యర్థుల కిచ్చియిచ్చి కూ
లంకష లట్లు రిక్త త న ♦ లంగెడుచో నొక యర్థి రాఁగ ల
జ్జా కురితాననంబు తెల ♦ యైన ఁఅంగునఁ గాలమేఘముల్
బింకము దక్కి ఘోషములు ♦ వీఁగఁగ వెల్లన యయ్యె నయ్యెడన్ ౫౦౫

ఉ॥ మేదిని మేలుకీ ళ్గధిగ ♦ మింపఁగఁ దెల్పు శ్రుతుల్ పఠించి క
ర్మాదుల పద్ధతుల్ తగు ఫ ♦ లావళి శీలన చేసిచేసి జ్ఞా
నోదయ మొందునంత నడి ♦ యొందు నవిద్యవిధిన్ శరత్సమా
సాదనవేళ నంధతమ ♦ సంబు పలాయన మొందె మబ్బుతోన్. ౫౦౬

శా॥ వీరశ్రేష్ఠు లొనర్చుచుండిన నమి ♦ ద్వ్యాహృత్తంబు శాంతించుచో
భేరీ ధ్వానములంబలెన్ జలద గం ♦ భీర ధ్వనుల్ శాంతిలెన్
నారాచంబులఁబోలె దుంపురుల ని ♦ ర్మాణంబులున్ శాంతిలెన్
నారాజీ ల్గుఅయందు దాఁగినక్రియన్ ♦ జాటొందె శంపా లతల్. ౫౦౭

తే॥ గిరుల చఱియల దరులఁ గొ ♦ ప్పరములందు, వల్లులొడ్డిన సెలయేళ్లు ♦ వట్టిపోయె
న త్తఱిం గొండ లుతరీ ♦ యంబు సంత, రీయముం గట్టిపెడిన ♦ రీతిఁ గ్రాలె. ౫౦౮

తే॥ జలదములు పర్వతోపరి ♦ తలములందు, వ్రాలి కురియ నాకసముని ♦ ర్మలినమగుచు
న్యాయపథమునఁ గూర్చి న ♦ న్మార్గవృత్తి, వ్యయముచేయు ఘనుని కల్మి♦వలెవెలింగె

మ॥ మద మాతంగ సమూహముల్ బెరయు సా ♦ మ్యంబంది జీమూతముల్
చదలం దెల్లెడఁ గ్రమ్మియుండి తెర వ ♦ స్త్రం బూడ్చు విన్నాణమై
యొదుఁగంబాఱఁగ నర్కకీ వదన బిం ♦ బోన్మేషముంబోలె నా
ప్పిదమై వెల్వడి వెల్గెఁ జంద్రుఁడు సభో ♦ వీథిన్ మహోల్లాసుఁడై. ౫౧౦

చ॥ పసిమి కడాని రంగుగల ♦ వాలుగకంటుల గబ్బిగుబ్బలన్
నసిగ నలంది తెమ్మగొను ♦ చందన పంకము లాఱిపోవఁగా
శ్వసనుఁడు పుష్పితా తతుల ♦ పైఁబడి నీరములాడి నెండియున్
మిసికినఁ దాఁకుడొందునని ♦ మెల్లన మెల్లన వీచె హాయిగన్ ౫౧౧

తే॥ దాశరథి చింత దొలఁగింపఁ ♦ దగినయదను, దొరకె మేమును జనకజ♦ నరయనేర్తు
మాశమని పోవుక్రియ దివి ♦ బారుగట్టి, నలువతేజీలు నలు వలం♦ కులకుఁ బాఱె

కవిరాజు॥ చెఱువుల నీరము సాధుతపస్వుల ♦ చిత్తములంబలె నిర్మలమై
పరఁగెను తూలముపై నిడుమా యని ♦ పల్కిన మాత్రనఁ బొక్కులు ని
బ్బరముగ లేచెడు లే యడుగుల్ గల ♦ పాయపుఁ జెల్వల కాటుకరం
గొరసెడు కన్నుల కై వడి నందలి - యుల్చలు మిక్కిలి మిట్టిపడెఁ ౫౭౩

చ॥ ముదిరిన పంకజంబు లొక ♦ మూలకు వ్రాలి చిరాకు నొంది యొ
ప్పిదము తొలంగు కామినుల ♦ పేద మొగంబులఁ బోలియుండె న
ల్లఁదనము నొందు పూవులఁ జె ♦ లంగి వెలింగెడి నీరుపిప్పలుల్
చిదియఁగఁ బీల్చఁగా వెలయు - చెల్వల యోష్ఠము లోలె రాజిలెఁ ౫౭౪

సీ॥ పిన్నబాలకు లొజ్జ - సన్నిధి నాతని, బెత్తంబుసకు భయంగి - భీతితోడఁ
బలువిధంబులు గల - పాఠముల్ గొంతెత్తి, యఱచుచు నుండెడి- తెఱఁగుదోఁప
వర్షర్తువనయందు ♦పరిపరి తెరువుల, బెకబెక లాడెడు ♦ భేకనికర
మా శరత్సమయాన ♦ నంతటఁ దమతమ, కలకలంబులు మాని ♦ పలుకకుండె

తే॥ తమ వచోనై పుణికి♦గార♦వమును ఫలము, గొఱలకుండు నవస్సుల♦గ్రుక్కు–మ్రిక్కు–
మనక మానమే భూషణ ♦ మనుచునుండు,చతురులగు బుద్ధిమంతుల ♦ చందమమర

తే॥ వాన వెలిసిన యంతట ♦ బర్హములను, ముడుచుకొని విసుగున దుఃఖ ♦మును భజించి
నెమలి గుంపు లెల్లడ ధర ♦ ణీకుమారి, చందమునఁ జింతతోఁగూడి ♦ కుందుచుండె.

చ॥ జలనిధి వీచికా కరము ♦ చాఁచి జలంబను వల్వ నీడ్చి ప
త్తులఁ గవఁ గూడ లాగికొను ♦ తోయమునఁ గనుపట్టెఁ; వాహినుల్
పొలుపుగ భర్తతోఁ గలిసి ♦ పూర్ణసుఖంబులఁ దేలి మోదముం
దెలుపఁగ నవ్వెనో యనఁగఁ ♦ దేలెను ముత్తెము లంతటంతటఁ. ౫౭౭

చ॥ ఎడయికచేఁ బడంతుక ల ♦ హీన మనోహర వర్ణమొందు న
వ్వడువున నద్విధుల్ పినెడు ♦ భక్తులపోలికఁ బోఁకమ్రాఁకులం
బడరి రహించునట్టి గెల ♦ లద్భుత రీతిగఁ బై డి వన్నియం
బడసెఁ గ్రమంబుగా జనుల ♦ భావన హెచ్చుగుకై వడిఁ వడిఁ. ౫౭౮

తే॥ చాలకాలంబు నీటనే ♦ గ్రాలుచుంటఁ, జలికి నోర్వక లేయెండ ♦ చిలుకునట్లు
తటముల జేరి సుఖముగాఁ♦దనిసి కూర్కె, సక్ర సంఘంబు లందందు ♦ వక్రగతుల.

తే॥ కొనరి మాటాడు చిలుకల ♦ కొమరు గలిగి, సాలయు తేంట్లను నలకల♦సొంపుగలిగి
తలిరు టాకుల చేల యం ♦ దంబు గలిగి, తను లతాంగుల కై వడిఁ♦దనరె లతలు. ౫౭౦

తే॥ తవ్వలన నుద్ధవించు ము♦త్యములు స్త్రీల, పలువరుసతోడ సామ్యంబు♦పడయకునికి
వారివాహములఁ గన నాన ♦ వాటి యడుసు, లోన మునిఁగె నాళు క్తులు ♦ కానరావు,

తే॥ పద్మలతలు వర్ధిల్ల నా♦పత్త్రిములను, మఱుఁగుగొని లోభులంబోలె♦మఱుఁగువడఁగ
ద్వారముల మూసికొని లోనఁ♦జేరుకొనియెఁ, గర్కటములు కర్కటులతోఁ♦గలసిమెలసి

ఆ. కిష్కింధా పటలము. (౧౩౯)

ఉ॥ వెన్నెలకాలముం జనఁగ ♦ వీరుఁడు రాముఁడు తమ్ము లక్ష్మణున్
గ్రన్ననఁ జూచుచున్ గడువు ♦ కాలము మీఱియు నింత నిద్రమై
నన్ను దలంపఁ డియ్యెడకు - నర్మిలిరాఁడు కపీంద్రుఁ డేమి యీ
మన్ననఁ? యేమిగాఁ దలఁచె ♦ మానసమందు మదించి? తమ్ముఁడా!

ఉ॥ పొందఁ గడింది యైన కపి ♦ భూస్థలి నీ పగిదిన్ సుఖంబుగాఁ
బొందియు గౌరవంబు దల ♦ పోయఁడు శీలము జార్చె ధర్మమున్
డెందమునన్ గణింపఁడు ప ♦ టిష్ఠతఁ జేసిన మేలు నెంచ కి
ట్లొందిన నొందుఁగాక కని ♦ యున్ మన విక్రమ మింత యెంచఁడో?. ౪౨౪

ఉ॥ రాజ్యసుఖంబులన్ మరఁగి ♦ రాఁడు కృతఘ్నుఁడు సౌహృదంబున
ప్రాజ్యముగాఁ దలంచె జన ♦ పాళికి ధర్మము సత్య మెల్లెడన్
భాజ్యముగాఁగనుండ నది ♦ పాసిన పాపిని ధాత్రిఁ గూల్చుటల్
వ్యాజ్యముగాదు వానిహృద ♦ యస్థిర నిశ్చయముఁ గ్రహింపుమా. ౪౨౫

శా॥ ఉగ్రక్రూరుల సంహరించి ధర ధ ♦ ర్మోద్ధారణం జల్పఁ బ్ర
త్యగ్రస్ఫీత నిశాత సాయక నికా ♦ యం బుండె; దుర్వారుఁడై
వ్యగ్రుండై మనచెంతనే కలఁడు వ్రే ♦ తాధీశ్వరుం డింకనో
సుగ్రీవా! మిముచుపుశ్ క్తి కలదం ♦ చుం బల్కుమా ధీరతన్. ౪౨౬

తే॥ వినముఁబోలు క్రూరులఁ జంప ♦ వొసఁగుగాదు, పుట్టుక వచ్చిపుడుకలఁ♦బోవుననుట
యైమలో లేని దేఁబది ♦ యందురాద, యనఁగ నున్న సుగ్రీవున ♦ కానఁ బలుకు ౪౨౭

శా॥ మీ కిష్కింధయు మీప్రజా సుఖములున్ ♦ మీపాలనా పద్ధతుల్
మీ కల్యాణులు మీరు బంధుప్రులతో♦ మేలొందఁగా నెంచుచో
నే కైలాటము లేక రండు కృత మూ ♦ హింపుండు రారేని నా
యీ కోదండ నిముక్త ఘోర శర.న ♦ హ్నిధ్మంబులై చావుఁడీ. ౪౨౮

మ॥ మనకంటెఁ బలవంతులైన విభులఁ ♦ మాటాడుగాఁ గాంచ నె
న్నిన ముల్లోకములఁ బలాఢ్యు లెచటఁ ♦ నీకన్న లేరన్న వ
క్కణయున్ వారికి నాటునట్లు దెలుపం ♦ గాఁ గోరెదన్ వైళమే
చని యాపీరుల యూహ మెట్టిదియొ లె ♦ స్సంగాంచి చర్చింపుమా. ౪౨౯

చ॥ మఱియొకమాట తోట్రపాలి - మన్ననసీతులు సెప్పి యవ్విధుల్
తెఱఁగిని గూర్పకున్న వడిఁ ♦ బ్రైకొన్నఁ జూడకు వారి భావముల్

నెఱవుగ నాకుఁ దెల్పుమని ♦ నీరజనేత్రుఁడు కీర్తిభూషణుం
డు ఱవుగ నాడి తమ్ముని న ♦ మున్నత పద్ధతి వీడుకొల్పఁగన్. ౪౯౦

ఉ॥ బొదలఁబూని యన్నసలు ♦ కాదట మ్రొక్కి యతండు వేదనా
సాదిత వేగుఁడై తన వి ♦ శాల భుజంబున విల్లు నఱ్ఱయ
శ్రీద నిషంగముం జెలఁగఁ ♦ జిత్తమునం దన యన్న పాదముల్
మోదిల నుంచి తాఁ బయన ♦ ముం బొనరించె మహోగ్ర శీఘ్రుఁడై

శా॥ రామాజ్ఞంగొని లక్ష్మణుండు సుకుమా ♦ రశ్రేష్ఠుఁడేయయ్యు దు
ర్ధీమ ప్రోత్థిత వేగుఁడై మనుపు సు ♦ గ్రీవుండు కొంపోవు సీ
మామార్గంబును వీడి యెట్టయెదురౌ - ప్రాఁకుల్ ధరిత్రీధర
స్తోమంబుల్ పొడిగాఁగ ద్రొక్కి నొక క్రొం ♦ దోవన్ విసృష్టించుచున్.

తే॥ అంత్రిఘట్టనచే మేరు ♦ వంత లోఁతు, పర్వతంబులు భూమియుఁ ♦బల్లు వడియె
నిలను భరియించు దర్వీక ♦ రేంద్రుఁ డపుడు, కన్నులకుఁ బరీక్షింపంగఁ ♦గానఁబడఁగ.

తే॥ అమితవిక్రముఁడగువాలి ♦ యనుజుఁగూర్చి, యురుగు మనుకులతిలకుని ♦ యనుఁగుఁ
వేగ మరయ నొప్పెను సాల♦భేదసంబు, సేయఁబోయిన శ్రీరామ♦సాయకమన [దమ్ము

మ॥ ఒకదిజ్నాగము శౌబకమ్మ్ చనఁగా ♦ నూర్పుచ్చుటం గాంచి వే
ఱొక దిజ్నాగము తోడినే నరయ వే ♦ గోద్యుక్తమై యేగు తో
పికతో లక్ష్మణుఁ డేగుచుండెఁ గృతమ్ ♦ వే జార్చు సుగ్రీవు చి
ట్టకమ్ రామునిమ్రోఁది భక్తియును నె ♦ ట్టం దన్ను బిట్టార్పఁగన్. ౪౩౪

తే॥ పూర్వగిరినుండి పశ్చిమ ♦ భూధ్రమునకుఁ, బరము నాజ్ఞచే జను భాను♦భంగి నార్యు
నాజ్ఞ సౌమిత్రి ఋశ్యమూ ♦ కాద్రి నుండి, కేశవరుఁ డుండు కిష్కింధ ♦ గిరికి నేగె

తే॥ రామునుండివెల్వడు బాణ♦రాజ మనఁగ, వడిగఋశ్యమూకమునుండి ♦ ప్లవగ గిరికి
నేగులక్ష్మణుఁడొప్పె మృ♦గేంద్ర మొండు ,కొండ కొండకు లంఘించు ♦ కొమరు దోప

తే॥ ఇట్లు కోపంబుతో వచ్చు ♦నినకులేశుఁ,గాంచి ప్లవగులు కాలుని♦గన్న పగిది
గడగడ వడంకి యంగదుఁ♦గాంచి రాము, తమ్ముఁ డరుదెంచె నుగ్ర ♦ విధాననమును

ఉ॥ పౌరుషవంతుఁడైన రఘు ♦ వర్యుని తమ్ముని రాకకుం గతం
బారయ డాసి డాయక ము ♦ ఖ్యాబ్జ విలక్షణ మూహసేసి ప్రా
గ్భార లఘుప్రకారుఁడయి ♦ పాతి పితృవ్య గృహంబు చొచ్చి యం
దార వినూత్న భోగముల ♦ నందు కపీశ్వరుఁ గాంచె గ్రక్కునన్. ౪౩౯

మ॥ నల నిర్మాణ వినూత్న భాస్వదురు ర ♦ త్నస్ఫీత విద్యు త్ప్రభా
స్ఫలన భ్రాంత సురాక్షితారమగు నా ♦ సౌధాగ్ర భాగంబునన్

గలిత ప్రస్తరమందు తొయ్యలులు థా ♦ కాచంద్రబింబాననల్
లలిఁ బాదంబుల నొత్త నిద్రగొను హే♦ లాలోల సోన్మత్తునిన్. 1180

కా॥ సుజ్ఞానాఢ్యులు రామలక్ష్మణులు సం ♦ శుద్ధాత్మ లీయంగఁ దా
నాజ్ఞాచక్రముతోడ నాసవము నిం ♦ పారంగ సేవించుటన్
బ్రాజ్ఞత్వంబు దొఱంగువాని విలస ♦ ద్ధన్య ప్రభారాశి స
ర్వజ్ఞ గ్రామము మేరు భూధర గుహన్ ♦ బన్నుండె నా నొప్పుచున్. 1181

మ॥ లలితామోదక పాటలీ వకుళ క ♦ ల్హారాబ్జ సంఘంబులన్
విలసచ్చందన చర్చలన్ గచభరా ♦ విర్భూత గంధంబులన్
లలనాచ్ఛాంగ విశేష వాసనలఁదా ♦ లఁకించి యామోదియై
నలువొందం దిరుగాడు గంధవహు నా ♦ నందించు నిద్రాలసున్. 1182

మ॥ మధురాలాపలు విభ్రమాధరలు భా ♦ మారత్నముల్ సేయు న
మ్మధురాలాపములన్ ఫలోష్ఠ సుధలన్ ♦ మందస్మిత జ్యోత్స్నలన్
మధువుం ద్రావి వికారచేష్టలను కా ♦ మంబున్ మదంబున్ మనో
మథనంబున్ గురునిద్ర విస్మృతి యన - న్మాంద్యంబు గొన్నాతనిన్. 1183

ఉ॥ కుండల హార సన్ముకుట ♦ కూట మరీచులు తెల్లమేనిపై
నిండుటచే దినేశ్వర వి ♦ నిర్మల దీధితి పుంజముల్ మహో
ద్దండతఁ బర్వ రాజిలు ను ♦ దార మహీధర చక్రవర్తి నా
నుండెడువాని నిద్రగొని ♦ యుండెడు వానిఁ బ్లవంగ వల్లభున్. 1184

తే॥ కాంచి తారాసుతుఁడు సమీపించి కేలు, దోయి శిరమునఁ గీలించి♦ తొడరి మేలు
కొలుప యోచించి హితవాక్య♦ములు శ్రవములఁ, బడఁగ గంభీరరవమునఁ- బలికె నిట్లు

మ॥ ఉరుకోపంబు మొగంబునం దెలియ న- త్యుగ్రాకుఁడై లక్ష్మణుం
డరుదెంచెఁ రభసాతిరేకమున బ్ర - హ్మండంబె యూటాడఁగాఁ
జరుపంబద్దగది యేదిఁ? నీదగు నభీ - ష్టంబిద్ధ తెల్లంబుగా
నరయం గోరుచునున్నవారు కపు ల - త్యంతంబు విభ్రాంతులై 1185

మ॥ కటి లేకొప్పెడు రాజ్యసంపద బలా - త్కారంబుగా లోఁపఁగాఁ
గొఱలేకుండ సురానవంబులు మతిం - గుంచింపఁగా దేహముల్
మఱచెఁ మాటయు స్నేహముల్ మఱచె నే - మంబొప్పఁ దారాసుతుం
డుతిదిం దెల్పిన వాక్యముల్ వినఁగలే - కుండెఁ గపీంద్రుం డట్లు. 1186

మ॥ కలభంబుల్ హరిపోతముం జెనయు నా ♦ కప్పామి పెం బ్రాయముండు గా
గల కార్యంబిట నెంత మొత్తి యుడిసం ♦ గాదంచుఁ దత్త్వజ్ఞుఁడుం

లలితాచ్ఛ ప్రతిభాధ్యుఁడుం గపికులా ♦ లంకాకుఁడౌ మారుతిం
గలియంగా నగునంచుఁ బ్రమ్మజిలె వే ♦ గన్పూర్తి శోభిల్లఁగన్. ౫౪౮

ఆ॥ హనుమతోడఁ గలిసి ♦ యతనిఁబోలిన కపి, వరులఁ గలిసి మరలి ♦ బయలుదేఱి
తల్లి తార యున్న ♦ తత భర్మగేహంబు, చొచ్చె నామెవలనఁ ♦ బొప్పుగాంచి. ౫౪౯

తే॥ చేరి జరిగిన వృత్తాంత ♦ మారఁ దెలిపి, భావి కర్తవ్య మేమని ♦ ప్రశ్న సేయఁ
జెడుగుసేసి తప్పికొనఁగఁ ♦ గడఁగినారు,తప్పి ప్రతుకుట గలదె కృ♦తఘ్నులకును. ౫౫౦

ఉ॥ సేనలఁ గూర్చుకొంచుఁ దను ♦ చేరఁగ రండని మీకు జానకీ
జాని వచించు నాగడువు ♦ జార్చిన నాయువు జాఱు నంచు ము
న్నే నయమారఁ బల్పితి బ ♦ యిం దగినట్లులె విస్మరించుచుఁ
గాని పథంబుఁ ద్రొక్కితిరి ♦ కాఁగల దేమిఁకఁ గీడు తక్కఁగన్. ౫౫౧

ఉ॥ వాలి కడింది యాయువు న ♦ వారణరీతి జముండు కైకొనఁ
గోల నొకండు తాఁబఱపి ♦ కోరిన రాజ్య విభూతి నిచ్చు నా
భీలగుణుండు రాఘవుఁ డు ♦ పేక్ష యొనర్పఁగఁ దగ్గవాఁడఁకే!
మేలును విస్మరించుటలు ♦ మీకె తగుం బలు మాట లేటికిఁ? ౫౫౨

చ॥ తన సహధర్మచారిణి ను ♦ దారుఁడు రాముఁడు పాసి కానలఁ
ఘనతర చింతఁగుంది తన ♦ కాయముపై విసుగొందుచుండ మీ
రనువుగ భార్యలం గలిసి ♦ యాదట వోవని భోగసంపదల్
గొని పరిమత్తతఁ వికృత ♦ ఘూర్ణ మనస్కుల రీతి రీమనఁ. ౫౫౩

ఉ॥ తప్పితి రాడి మిక్కిలి కృ ♦ తఘ్నులరై తిరి పాప పుంజముల్
గుప్పునఁ జుట్టి బుద్ధులును ♦ కూడని త్రోవలఁ బట్టుఁ జేయఁగా
నిప్పు డొకండు గల్గునె? మ ♦ హీంద్రులతో ననిసేయ నెంచుచోఁ
దప్పక చచ్చువారలని ♦ తార కటూక్తుల మందలింపఁగన్. ౫౫౪

ఉ॥ కోతులు పాఱి గుంపుగొని ♦ కోట కవాటము మూసి ప్రస్తర
వ్రాతము వృక్షజాలముఁ గ ♦ వాట బలంబుగఁ బేర్చి మించి తా
నీతలి కేగుదెంచిన న ♦ హింపక మర్దనసేయ వృక్ష సం
జాతము గుండ్లు గుట్టలు న ♦ సంబునఁ దాలిచి పొంచి నిల్వఁగన్. ౫౫౫

ఉ॥ వానరు లా కవాటమును ♦ బంధనసేయుటగాంచి లక్ష్మణుం
డీనియతుల్ స్వరక్షణ వ ♦ హించుటకా? యని కోప సంచల
న్మానసుఁడై యలంతిగను ♦ న్వ్ యలక్ష్యము చేసి లక్ష్మీకిం

ఉ॥ అంతటఁ గోట వాకిలియు ♦ నానికఁ బేర్చిన శూలు ఉప్పలుల్
సంతనయైన గోడలును ♦ చయ్యన గూలెఁ బ్లవంగరాజి దా
వంతపడంగ లక్ష్మణుని ♦ పావన పాదము సోకి ఘోర దు
ర్దాంత పురాఘ పుంజములు ♦ తాటి సమూలము గూలుకై వడిన్. ౪౫౭

చ॥ బలమగు కోట వాకిలియుఁ ♦ బ్రాసర కుడ్యము లయ్యలంగముల్
సులభముగా రుటంబు చెడి ♦ క్షోభముఁ గూర్చుచు దిక్కు-దిక్కులన్
మలయఁగఁ గాంచి వానర స ♦ మాజము భీతిని తల్లడిల్లుచున్
దొలఁగి చనెన్ సరాలు మని ♦ దూరముగాఁ దమ జీవరక్షకై. ౪౫౮

చ॥ మెఱుపును మబ్బు లేక తల ♦ మీఱిన ప్రాభవినోలె లక్ష్మణ
స్ఫురదురు పాదతాడనము ♦ సోక నలంగిన కోటగోడ లా
త్తోరవుగఁ గూలఁ గ్రిందఁగల ♦ యోధుల ఱొమ్ములు మస్తకంబులున్
బరిపరియై యడంగఁ గని ♦ పాటిరి తక్కినవారు భీతులై. ౪౫౯

చ॥ తెలుపఁ గడింది యైన పెను ♦ దెప్పరమందిన వానరావళుల్
కలఁగి కకావికం బఱచి ♦ కాతియఁ గేకలువెట్టఁ బట్టముల్
జెలువుగ మందరాచలము ♦ చిల్కిన యత్తఱి నార్భటించుచున్
జలచరరాశితోఁ గలఁగు ♦ సాగరముంబలె బిట్టు ఘూర్ణిలెన్. ౪౬౦

ఉ॥ ఊగతివానరుల్ కలఁగి ♦ యిచ్చ తెఱుంగునఁ బాఱి తత్పురిన్
నీఁగి సమీప పర్వత వ ♦ నీ కుహరాంతర భూములన్ వడిన్
డాఁగఁబురంబు దట్టముగ ♦ డంబుగఁ బంబిన భంబు బృందముల్
నీఁగు నభంబు నా సాగను ♦ నీఁగి బిసోరన నుండె నత్తఱిన్. ౪౬౧

ఉ॥ అంతట రాము నానతియె ♦ యాకృతి గొన్న విధాన నూర్మిళా
కాంతుఁడు రాజవీథిని ది ♦ గాలునఁ జొచ్చుట చూచి తారతో
మంతన మాడుచున్న కపి ♦ మంత్రులదే యదె వచ్చె వచ్చె వీ
థ్యంతరముం భజించె నిఁక ♦ నయ్యెడి దేమని కేక వెట్టఁగన్. ౪౬౨

ఉ॥ అయ్యెడ నంజనీతనయుఁ ♦ డంగద మాతను గాంచి తల్లి! యీ
యయ్య మనంబు నూనమున ♦ కన్నను కోమలమూనఁ గాన వెన్
దియ్యక నీవ యేగి యరు ♦ దెంచెడు వాకిట నడ్డగింపుమా
యియ్యెడ చేయఁదగ్గ పని ♦ యివ్వలికిం గనఁ దెచ్చి చూడఁడుగా. ౪౬౩

చ॥ అనవుడుఁ దార యిట్లనును ♦ నంతటి భీతి యదేల? యేనె యీ
తనిఁ గని మాటలాడి వెడి ♦ దంబగు కోప మడంగఁ జేసెదన్

జనుఁడన వారు దవ్వులకు ♦ జఱ్ఱున నేగిరి పుష్పవేణులో
వనితలు చుట్టిరా నరిగె ♦ వారక తార యుదార ధీరతన్. ౪౬౪

చ॥ మదగజ సన్నిభుండయిన ♦ మాన్యుఁడు లక్ష్మణుఁడంతఁ గీశ రా
ట్పదవిని చొచ్చి యంతిపురి ♦ బంగరు వాకిలిఁ జేరఁ బోవ మ
ట్పదముల లాగు నై జమగు ♦ బంధుర వాసన గల్గుపెన్నెఱుల్
పొదలు వరాంగనా మణి ప్ర ♦ ఫుల్ల జలేజ దళాక్షి తారయున్. ౪౬౫

ఉ॥ కాంచిన వారి దిట్టముగఁ ♦ గట్టఁగఁ జాలిన దేహకాంతియుం
బ్రాంచిత చంద్రికా నిభ ద ♦ రస్మితమున్ మఱి కల్లు లేడనం
గాంచిన కొను లేఁగొమరు ♦ గన్న చనుల్ గరువంపు నెన్నడల్
మించిన కన్యకల్ బలసి ♦ మేవడి రాఁ జనె వాలి దారయున్. ౪౬౬

సీ॥ మేఁదాల్చిన మేటి ♦ మిసిమిపాఁ తెఱఁ నగల్, విల్లు నమ్ముల వలె ♦ వెలుఁగుచుండ
కాలి యాఁదియలును ♦ కొను మేఖలలును, జేజే నినాదముల్ ♦ సేయుచుండ
పలుపలు తెఱఁగుల ♦ వంగిన ముంగురు, లరిది నొక్కొ బుల ♦ ట్లుండగింప
గజ్జెల రవములు ♦ ఘన భేరి ప్రోతగఁ, బిఱుఁదులు మెఱవడి ♦ యరదములుగ

తే॥ బాములువిండ్లుగఁగన్నుల ♦ మ్ములుగనమరి, యావతంబనుసైన్యమ ♦ య్యనఘునలమఁ,
గినుక వదలి మోమును వంచు ♦ కొనుఁ నొకాక, వారిఁ దేటిమూడఁగనర ♦ వాయిగొనియె.

చ॥ మొగమును వాంచి కార్ముకము ♦ భూస్థలి నూని సుమిత్రసూతి యా
తగవున నత్తగార్ల పెను ♦ దండున నిల్చిన క్రొత్త యల్లుఁడ
పగిదిని కొంకునొంది నిలు ♦ వం బరిశుద్ధ మయాత్మ తార కో
డిగములు లేని సిగ్గును గ ♦ డించుచు లక్ష్మణుఁ గాంచి యిట్లనున్. ౪౬౮

ఉ॥ వీరకుమార! నిష్ఠమెయి ♦ వేయి సమల్ తప మాచరించినన్
మీరలు మమ్ముబోఁటి గృహ ♦ మేధుల యిండ్లకు వత్తురేమి? మీ
శ్రీరమణీయ పాద సర ♦ సీరుహముల్ వహియించి మాగృహం
బారఁ బవిత్రమయ్యెఁ బురు ♦ షార్థము లెల్ల లభించె మాకిటన్. ౪౬౯

ఉ॥ నీమహితోగ్రమూర్తి గని ♦ నిల్వక కోతులు భీతిచేత ది
క్కొమొగమయ్యె నీకడక ♦ కారణ మారయలేము తెల్పవే
రామపదాంబుజంబు లను ♦ రక్తి సతంబు భజించు నీవ యా
స్వామిని యొంటిమై విడిచి ♦ వచ్చితివేల? కుమారసత్తమా! ౪౭౦

శా॥ సంగీతంబునకంటె నింపయిన వా ♦ చాస్పర్శిచేఁ దార స
ర్వాంగీణ ప్రశ్నమంబు గూర్చు పగిదిన్ ♦ వాచింప సౌమిత్రి సా

రంగాంకుండు దినంబునన్ వికలుఁడై ♦ రాణిన్ వెలుంగారు తా
రంగాంచంగ వెనన్ సుమిత్ర మదికిన్ ♦ రా నొందెఁ బెందుఃఖమున్. ౪౭౧

ఉ॥ మంగళసూత్రమూడ్చి కుసు ♦ మంబులఁ దాల్పక రత్నభూషిత
స్వాంగము వెల్తినొందఁ గల ♦ పంబు లలందుట మాని యున్న తా
రాంగన వాలకంబు గని ♦ య త్తతిఁ దల్లుల యిట్టి దుస్థితుల్
చంగునఁ జిత్తముం దగుల ♦ జాలిని కన్నుల నించె నశ్రువుల్. ౪౭౨

చ॥ ఇటువలెఁ దల్లు లిద్దఱును ♦ హీనదశన్ భజియించియుండు ర
క్కట! యని జాలిఁదూలి కలఁ ♦ కం గొని యేమియుఁ దోఁచకుండి నం
కటపడి ప్రశ్నసేయ నోడి ♦ కంబున నుత్తర మీయకుంట యొ
క్కటఁ దగుధర్మ సంగతము ♦ గాదని తారను గాంచి యిట్లనున్. ౪౭౩

చ॥ రవిజుఁడు మన్ను తాను దన ♦ రాణువతో ధరణీతనూజ నీ
భువి సకలంబు రోసి సతి ♦ పోబడి తెల్వెద నంచుఁ జెప్పి తా
నవలను రాని కారణము ♦ నారసి రమ్మని పంపు జానకీ
ధవుని యనుజ్ఞ వచ్చితిని ♦ దాని నిజస్థితి దెల్పుమా యనన్. ౪౭౪

తార లక్ష్మణుని సమాధానపఱచుట.

ఉ॥ పిన్నలు తప్పొనర్చు తఱిఁ ♦ బెద్దలు సైరణ సేయుటొప్పు మీ
కన్నను మిన్న లేరు కని ♦ కావ? దినేంద్రసుతుండు దూతలం
బన్నుగ వేఱువేఱుగను ♦ పంపె భువింగల యెల్ల సేనలన్
గ్రగ్గునఁ దేర వారలకుఁ ♦ గాచెను గాక కడంక మానెనే? ౪౭౫

ఉ॥ కోతుల గుంపుఁ దెచ్చుటకుఁ ♦ గోట్లకొలందిగ దూతలేగి రా
దూతలు రాఁగలట్టి తటి ♦ దూరములేదు భవత్పదాంబుజ
ధ్యాతలఁ గాచు కార్యమునఁ ♦ దల్లిని బోలిన మీరు పూర్ణ వి
ఖ్యాత యశుల్ సహింపఁదగు ♦ నట్లు సహించుటె గొప్ప ధర్మమా. ౪౭౬

ఉ॥ తప్పులు సేయకుండు నెడ ♦ దండన కర్హులు గల్ల రీభువిన్
దప్పులు లేనివారి యెదఁ ♦ దన్నుటకంటెను తప్పుసైఁచుటల్
గొప్ప యటండ్రు మిత్రులకుఁ ♦ గోరినవెల్ల నొసంగి వానిచేఁ
దప్పొక యించుకైనఁ దమ ♦ తప్పెగదా యని సైఁపఁగాఁదగున్. ౪౭౭

ఉ॥ నత్యమనస్కులై యరిని - చంపి సుఖాస్పదమైన రాజ్యమున్
నిత్యముగా నొసంగితిరి - నీరజనేత్రకు మీరుపోరుచోఁ
బ్రత్యయమొప్ప మీకుసయి - ప్రాణము లీయరయోని యట్టి సా
గత్యము నేతిబీఱియగుఁ - గాక నిజంబగు సౌహృదంబొకో? ౪౭౮

ఉ॥ ఇమ్మగుమేలు మీవలన - నిచ్చ గడించినవాఁడె ఱమ్మల
ట్యమ్మొన్నరించునేని యథ - మాధముఁడై చెడు నంతెకాక లో
కమ్మున నెద్దడిం గుడిచి - కష్టము లొంది పరమ్ముసందు ని
త్యమ్మగు సౌఖ్యసంపదలఁ ♦ దన్నికొనుం దనకాలఁ దానుగన్. ౫౭౯

ఉ॥ మేటి కవీంద్రుఁ గూల్చినది ♦ మీశర మొక్కఁడె కాదె? నేఁడు దై
త్యాటవులం దహింపఁగ న ♦ హాయుఁడొకం డదియేల మీకు? మీ
బోటిని దాఁచియున్న నెల ♦ వుం దెలుపంగలరే యవశ్య మీ
పాటియొనర్ప నర్హులుభ ♦ వత్పరిచారకు లివ్వనాటకుల్. ౫౮౦

మ॥ అని యింద్రాత్మజుదార తార యను వా ♦ క్యక్రోణి నాలించుచో
ననుకంపామతి లక్ష్మణుం డపుడు వ్రీ ♦ డాయత్తచిత్తుండుగాఁ
గసలుఁ మానెనకాఁ దలంచి ప్రతిభా ♦ గణ్యుండు సామీరి క్ర
న్నన నేతెంచి సుమిత్రసూతి పద కం ♦ జాతంబులఁ బ్రాలఁగన్ ౫౮౩

ఉ॥ కోపముగల్గినం గృపను ♦ గూర్చెడు లక్ష్మణుఁ డాఁజనేయు నం
తాపముగాంచి యూఱడిలి ♦ తత్త్వగుణాంచిత నీవు సైతమున్
బ్రాపు నొనంగు మమ్ము మఱి ♦ వందగునే? యన వాక్యకోవిదుం
డౌ పవనాత్మజుండు విను ♦ మా యని తెల్పఁదొడంగె నివ్విధిన్. ౫౮౭

ఉ॥ ఓపినపెద్దలఁ జనకు ♦ నొజ్జను తల్లిని స్త్రీల గోవు ఁ
బాపలఁ జంపువారి ఘన ♦ పాపచయంబును పాచితంబుచేఁ
బాపఁగవచ్చుఁ గాని యొక ♦ పట్టున మేలును స్మరించు నా
పాపుల పాపముల్ తొలఁగఁ ♦ బాచిత మొండు ధరిత్రిఁ గల్గునే? ౫౯౩

ఉ॥ మీకుఁ బ్లవంగరాజునకు ♦ మేలగు మైత్రి సతంబుగాఁగ నే
నేకవ నాఁడు కూరిచితి ♦ నిప్పుడు సైన్యము శీర్ణమైనచో
నేకడఁ దప్పి యేఁగఁగల ♦ మేనును వానరనాథుఁ డంతియే
కాక భవత్సహాయత్వమునఁ♦గల్మష మందుట కాదె మా మతుల్? ౫౯౮

మ॥ తొలి జన్మంబున సీభవంబునను సం ♦ తోషంబునం జేయు ప్రా
జ్ఞులసేవల్ వ్రత దాన ధర్మములు సం ♦ శోభిల్ల మీరూపమై
చెలఁగెం గాకని నమ్మియుండుఁ ద్రిజగ ♦ త్సేవ్యుల్ కృపంజూడుఁడీ
తలి దండించిన బిడ్డ తల్లి పద ప ♦ ద్మంబుల్ వడిం జుట్టదే? ౬౦౫

మ॥ కపిరాజేంద్రుఁడు మిమ్ముఁగూర్చి మఱువం ♦ గాలేమ జంఘాలుఁడై
గపి సంఘంబులఁ దేరఁగాఁ బనిచి రా ♦ కం జూచుచున్నాఁడు త్ర

తక్కపులేతేరఁగఁ దామసంబు గలిగెం ♦ గాకన్యము ల్లల్లునే?
కపియైనం దగవుం ద్యజింప నరకా ♦ క్రాంతుండు గాకుండునే? ౪౮౬

చ॥ తనకడ మేలువొందని యు ♦ దారుఁడు మేల్గొనరింప వానికై
తన కొదవంగనొతఱిని ♦ తప్పక యాతని శత్రువర్గముఁ
జెనసి యెదిర్చి గెల్చుటయొ ♦ చేడ్పడి కయ్యమునందు చచ్చుటో
తన గడియింపఁగాఁ దగిన ♦ ధర్మము వేఱొకచేత యుక్తమే? ౪౮౭

ఉ॥ నీవిఁక నిందు నిల్చుటయు ♦ నీతిపథంబును గాదు శత్రులో
త్రోవ యెటింగిరేని మన ♦ తోయము ద్రెంపఁగఁ బూనకుండురే?
నీన యనుగ్రహించిన వ ♦ నేచర రాజ్యరమఁ సహోదరుఁ
లోవరి కేగుదెంచి యవ ♦ లోక మొనర్తువు గాక రమ్మనఁ. ౪౮౮

చ॥ హనుమని మాటలఁ ద్రినిన ♦ యూర్యుఁడు కోపము వీడి రాముచేఁ
దనియ లభించు భోగములఁ ♦ దత్పరతఁ భజియించి మత్తుఁడై
మనమున మిత్రకార్యమును ♦ మానిన యాతఁడు కాఁడు కావునఁ
వనచరరాజు చూడఁదగు ♦ వాఁడని చింతనసేసి యిట్లనుఁ. ౪౮౯

క॥ పలుకంగలదే? పవనజ!, పలుకఁగ నగునేమి? యన్న ♦ పరితాపంబుఁ
దిలకింపఁ గలిగెనేనియు, శిలయైనం గరఁగుఁ గడుపు ♦ చెఱువగుఁగాదే? ౪౯౦

శా॥ క్రూరాత్ముండు ధరాత్మజం జెఱగొనం ♦ గోపంబు మానాగ్నియుఁ
శ్రీరాముఁ దహియించుటల్ గనిన నా ♦ చిత్తంబు సోద్రేకమై
ఘోర క్రూరతఁ గొంది కొంది సఱుకం ♦ గోరుం జఘన్యావలిఁ
గ్రూరత్వంబు నపాఖ్యయుం దలఁపఁజూ! కోపాతిరేకంబునన్

శా॥ నాకోపంబును నేనె యూర్చుకొని ప్రా ♦ ణంబుల్ బిగంబట్టి నీ
తాకాంతున్ దగ నూఱడించుటకె నీ ♦ తంబయ్యె నాకాలమా
మాకోపంబు లడంగకున్న జగముల్ ♦ మాఁడున్ సురల్ చత్తు రం
తేకాకుండఁగ ధర్మమాఱు;విధిచె ♦ య్యిం దాఁట శక్యంబొకో? ౪౯౨

ఉ॥ పోలఁగ నిన్ను చూచి రఘు ♦ ముఖ్యుఁడు దెప్పరమందువేళ నీ
మూలముగా శుభంబులను ♦ పొందఁగఁజేయుఁ యంచుఁ గీశభూ
పాలుని నన్నుఁ బోలె నొని ♦ ప్రాతిని చూచుచు నిన్ని నాళ్లు ప్రా
ణాలను నిల్పెఁగాక తన ♦ నాతిని రోయఁగలేఁడె యమ్మిలన్?

శా॥ ఆకాశంబననేల? భూ జలధి శై ♦ లాంతర్గుహాసీమలన్
లోకాలోకములం దజాండమున నా ♦ లోకించి భూపుత్రి వ్యా

దైవికల్యంబు దొలంచి తెచ్చుటకు భా ♦ స్వద్వంశ్యకోదండమే
వీఁకఁబాలఁజేయైన మీపలుకు ని ♦ ర్వీర్యంబు గానొప్పనే? ౪౯౪

శా॥ ఈపాలారుపు కాలయాపనమెకా - దెన్నంగ నైశ్వర్యాలికిం
బ్రాపుం గూర్చితి రాదితేయుల హిత - మ్మిందూల్చి పారాశరి
వ్యాపారంబులఁ గూల్చి పాపముల నో - ప్పంగూర్చి లో నెన్నఁడుం
గోపంబూనని రామచంద్రు మదికిం - గ్రోధంబు గల్గింతురే? ౪౯౫

మ॥ అని సౌమిత్రి వచింప వాయుసుతుఁడా - ర్యా! మించు కార్యమ్ములన్
మనమందుంపకుమయ్య మేము చలుపన్ - మైకొన్న కార్యంబు వీ
డినచోఁ బ్రాణమె వీడువార మిది పా - టింపంగ ధర్మంబె యొ
మ్మిన సాత్యంబగు భానునూనుఁ గన ర - మ్మా! ప్రేమ నై వాఱఁగన్ ౪౯౬

ఉ॥ నావుడు లక్ష్మణుం డనిల ♦ నందనుఁ గాంచి వచించు మారుతీ!
నీవనినట్లె పూర్వమును ♦ నెక్కొనఁజేసితి మా ప్రయత్నముల్
దావకబోధనం బెపుడుఁ ♦ దప్పము పోదము కీశరాజ్యమో
భావము గాంతమంచు ♦ వడిఁ బావని వెంబడి నేగె లోనికిన్. ౪౯౭

సీ॥ శరములవంటి వీ ♦ క్షణములు చెంగలు, వలవంటి సారైన ♦ వదనములును
వింటికోపులఁబోలి ♦ వెలుగొందు బొమలు మ, యూరంబువంటి యొ ♦ య్యారములును
అంచకై వడి మంద ♦ యానంబు ముత్తియ, ములవంటి యొప్పైన ♦ పలు వరుసయుఁ
గోమల భుజములు ♦ కోయిల కంఠముల్, బంగరు గిండ్లనఁ ♦ బరఁగు చనులు

తే॥ చంచలా లత యనఁదగు ♦ సన్న కౌను, లలరు సంపెగవంటి నా ♦ సలును కారు
మొగులు నాఁదగు కచభార ♦ ములును వెలయు, చెలులతోఁదార శుద్ధాంత ♦ సీమకరిగె.

ఉ॥ అత్తతి వాలిసూనుఁడు న ♦ యంబున మంత్రులతోడ వచ్చి యా
నత్తము పాదపద్మములఁ ♦ జాఁగిలి మ్రొక్కఁగ లక్ష్మణుండు వీ
రోత్తమ! నీవు మున్నరిగి ♦ యోజను దెల్పుము యన్న నాతఁడున్
జిత్తము భాగ్యమంచు వడిఁ ♦ జేరఁగఁ బోయెను పిన్నతండిరిన్. ౪౯౯

ఉ॥ అంగదుఁ డేగి యంతిపురి ♦ నర్కజు పాదముఁ బొత్తి నిద్దుర
ద్రొంగలపాలుసేసి వడి ♦ దోర్బల యుక్తుఁడు లక్ష్మణుండు లో
నంగద ముమ్మరింపఁ జల ♦ మంబుధికంటెను దొడ్డగాఁగ నీ
ముంగలి వాకిటన్నిలిచె ♦ మ్రొక్కెద వైశమ లేచి రమ్మనన్ ౫౦౦

ఉ॥ మత్తునఁ దెప్పిఱిల్లని సు ♦ మాళము నొందిన భానుజుండు పై
మత్తసుకాళినీమణుల ♦ భ్రాంతముగా నొనరించు కీలల

జిత్తముదేఱి రాఘవుల ♦ నేగి దలంపమ యట్టులుండ రే
కెత్తిన కింక-తోడ నతఁ ♦ డేమి కతంబున వచ్చెఁ దెల్పుమా. ౬౦౧

చ॥ అనవుడు నంగదుం డనుజ ♦ యమ్మున నిట్లనుఁ దొల్లి బ్రాహ్మచే
సిన గడువుం గతించె రఘు ♦ శ్రేఖరు నన్నిధి కేగలేదు మే
లును తలఁపంగలేదు సుఖ ♦ లోలత సత్యము నెంచలేదు ల
క్ష్మణునకుఁ గిన్క-పుట్టె హను ♦ మంతుని సాంత్వము ప్రోచె నెల్లరన్. ౬౦౨

తే॥ లక్ష్మణుఁడు వచ్చు వేగఁబ ♦ లంబు గాంచి, కోట వాకిలి బిగియించి ♦ కోతిమూక
ఱాలు అప్పలు పేర్చికఁ ♦ రములఁ బూని, నిలిచి యతని కోపాగ్నిని ♦ నిగుడఁజేయ. ౬౦౩

తే॥ వారిచేఁ బట్టలఁ గని యల్లి ♦ పాదమునఁ గ, వాటమొందన్న నదియును ♦ ప్రహరితోడఁ
జేర్చు ఱాలుఅప్పలతోడఁ ♦ బిండిపిండి, యగుచుఁగూలి చెదరిపోయెఁ నన్ని దెసల ౬౦౪

తే॥ దానిఁ గాంచిన వానర ♦ సేనలగతి, యేమియయ్యో నెచ్చటికేగి ♦ యిటుమొకొనియెఁ
దెలుపనేటికిమాతల్లి ♦ తెలిసి చెలుల, తోడ సామిత్రి వచ్చెడుఁ ♦ త్రోవ నిలిచె. ౬౦౫

ఉ॥ దారికి నడ్డమైన వని ♦ తాఁజనతా పరివీక్ష సేయఁగా
నేరక లోనఁద్రోచికొని ♦ నెట్టు చిరాకున మానమూనఁగాఁ
దార మృదూక్తి మావలనఁ ♦ దప్పెది వర్తిలెఁరామువీడి యీ
తీరున రాఁగతంబు గల ♦ దే యన నాతఁడు విన్నె సర్వముఁ ౬౦౬

ఉ॥ వచ్చినకార్యముం దెలుప ♦ వారక తారయు సూర్యసూతి తా
నిచ్చట నూరకుండఁడు మ ♦ హింగల వానరసేనఁ దేరఁగా
నచ్చుగ దూతలఁ దెసల ♦ కంపెను వారల రాకవేచినాఁ
డొచ్చెము లేదటంచుఁ దన ♦ యోపిన యంతకు మాన్చెఁ గోపముఁ ౬౦౭

చ॥ తగ విని సూర్యనూనుఁ డను♦ దాశరథుల్ కనుఁగానిరీని యీ
జగముల నేరెదుర్కొనఁగఁ ♦ జాలినవారలుఁలక్ష్మణుండు కో
పగతిని తీవ్ర వేగమున ♦ వచ్చుచునుండఁగ నాకుఁదెల్పకీ
పగిది యొనర్చుటేలఁయన ♦ వాలితనూజుఁడు తండ్రి కిట్లనుఁ ౬౦౮

ఉ॥ ఆతఁడు వచ్చుతీరరసి ♦ యప్పుడె తెల్పితిఁగాని నీవు నీ
చేతములోన లేవు మఱి ♦ చేసెడి దేమని వాయుసూతియే
యీతఱిఁ ద్రోన దెల్పునని ♦ యేగితి నిప్పుడు మీరు లక్ష్మణుఁ
బ్రాతిగఁ జూడనేగుటయె ♦ భావ్యము చెచ్చెర లెండు నావుడుఁ. ౬౦౯

సుగ్రీవుఁడు సురాపానమును దూషించుట

ఉ॥ శ్రీవరుతోడ బాధమగు ♦ చెల్మి వహించు కపీంద్రుఁ డిట్లనుఁ
బావనమూర్తిచే మహిత ♦ భాగ్యము నావలెఁ బొందరెవ్వరుఁ

నావలనన్ నవంతల న ♦ ణంచుకొనం దలపోయుచో సురం
ద్రావి నమస్తముల్ మఱచి ♦ తప్పితి నాతనిఁజూడ సిగ్గుగున్. ౬౧౦

ఉ॥ కల్లును త్రావు కైపొకఁడు ♦ గాక మఱొక్కటిలేదు; దీనిచే
దల్లిఁ గళత్రముం దెలియ ♦ తద్ జ్ఞతయే నశియించు నన్నచోఁ
గొల్లగఁ గోటిధర్మములు ♦ గూరిన నేమగు? మాయ పైకొనన్
దల్లడమంది దానిపయిఁ ♦ దార్చితి హాలను వెట్టిపోలికన్

శా॥ మాయాబద్ధులుగాక కర్మముల న ♦ మ్మార్జించు నిష్ణాత్ములే
మాయందాఁటి విముక్తి నొందుదురు; పై ♦ మల్లాడు కీటంబులం
బాయంద్రోచి సురక్ష భజించు జనముల్ ♦ జ్వాలాకరాళాగ్నిలో
నేయిం బోయుచు నార్పఁగాఁ గడఁగు చి ♦ న్నెం బొల్చువారే చుమీ?

మ॥ తను దాఁ గాంచిన జన్మదుఃఖములు ని ♦ ర్ధామంబులై తూలెడిన్
దను దాఁ గానక రోగదుఃఖముల న ♦ ద్యంబైన దేహంబు నీ
మనుజుం డొందెడు నొందియొందు పిదపన్ ♦ మైరేయ పానంబుచే
జనుఁ డంధుండయి నూతి గోఁబడెడిఁ ద ♦ త్సాంగత్యముల్ కూడునే? ౬౧౩

సీ॥ శరణాగతార్తిర ♦ క్షణధురీణులు తత్త్వ, నిష్ణాతు లింద్రియ ♦ నిగ్రహులును
సుఖదుఃఖసమచిత్త ♦ శుద్ధిగలారు గా, కొరులను వంచించి ♦ సురను ద్రావి
మత్తునఁ బడరాని ♦ మల్లాటపడి దూఱు, గనువార లొంచున ♦ ద్దతియుఁగలదె?
వంచన చౌర్య మ ♦ బద్ధోక్తి యున్మాద, మజ్ఞాన మవలేప ♦ మవినయంబు

తే॥ ప్రాక్తనాన్వయాచారగ ♦ ర్వ్ణము శరణు, చొచ్చువారిఁ జేసిడుట ♦ చుట్టిచెఱచు;
వినము త్రాగువారిని చంపి ♦ నిడుచుఁగాని, కల్లువలె నవ్వలను నర ♦ కంబునీదు. ౬౧౪

ఉ॥ మిత్రమహోపకారము న ♦ మిత్రులుకూర్చు మహోపకారముల్
నేత్రముతోడఁ జూచినది ♦ నేర్చిన విద్యయు వృద్ధవాక్యముల్
బాత్రతనిచ్చుమార్గమును ♦ బన్నము వచ్చువిధంబు చక్క నీ
మాత్రమెఱింగెనేని జన ♦ మాన్యత నొందుట యబ్బురంబొకో? ౬౧౫

మ॥ మదిరాపాయికిఁ గీడువచ్చునని న ♦ మ్మంబల్కు సద్వాక్య మ
య్యది నాచే ననుభుక్తమయ్యె నిక వా ♦ డాడక ఫలంబుండునే?
తుదకీయాపద మారుతాత్మజునిచేఁ ♦ ద్రోవంబడం దప్పి యీ
బ్రతుకుం గంటిని గాక లక్ష్మణునికో ♦ ప జ్వాలలన్ మాఁడనే? ౬౧౬

మ॥ సుర సేవింపఁగఁ గల్గు దోషములు నన్ ♦ స్రుక్కించె నిక్కంబుగా
సుర చేఁదాఁకు టటుండఁ జింతనమె లే ♦ చ్చుర బ్రాణగొడ్డంబిఁకన్

సురఁజిత్తంబున నెంతునేనియు ♦ రఘు త్రోణీశు పాదాబ్జముల్
తోఁఁగం ద్రోచి నలంచుఁగాక పయి నెం ♦ చుంగాని చందంబునన్. ౬౧౭

వ॥ అని సుగ్రీవుఁడు తెల్విడెచ్చుకొని తా ♦ నత్యంత మోదంబుతో
నినవంశీయుని స్వాగతంబుకయి యా ♦ యిత్తంబుచేయించుచున్
దనయా! మున్నుగ నేగుమంచుఁ బొలుపొం ♦ దం బంపి చుట్టాలతో
వనితాజాతముతోడ వచ్చి భవన ♦ ద్వారంబున న్నిల్వఁగన్. ౬౧౮

సీ॥ అయ్యెడ శ్రీచంద ♦ నాగురు మృగనాభి, కాదులు వికచ ల ♦ తాంతదామ
ములును మంగళకుంభ ♦ములును దీపశ్రేణు,లును ముత్తె ముల సరు ♦లును ధ్వజములు
పీలికుచ్చులు శంఖ ♦ భేరీరవంబులు, వీథులయండెల్ల ♦ వెలసినిండె
శుద్ధ స్ఫటిక శిలా ♦ సుందర కుడ్య భా, గములను నవరత్న ♦ ఖచితములగు

తే॥ స్తంభములయందు లక్ష్మణ ♦స్వామి ప్రతిఫ, లింపఁజూచువారలకు భా ♦వింప శత స
హస్ర కార్ముక ధరులట ♦కలవి మీఁతఁ, వచ్చి రను సందియము దోఁప ♦ బ్రజ్వలించె.

ఉ॥ వాలిసుతుండు రాఁ గనిన ♦ పాగ్గివపుత్రుఁడు వానరేంద్రుఁ డెం
దేలలి నున్నవాఁడనిన ♦ నిద్ధపరాక్రమ! తొల్లి బాముణ
జాలఁగఁ బున్నెముల్ సలుపు ♦ సారి భవచ్ఛుభదాగమంబుకై
పోలఁగ వేచుచున్ మొగిలు ♦ ముద్దిడు నా మొగసాల నుండెనో. ౬౨౦

ఉ॥ మేలి కడానిసామ్మ్రలను ♦ మించుగఁ దాల్చి రహించు వాసర
స్త్రీలు కలాపముల్ విరులు ♦ తీరుగఁ జల్లుచు వెల్లచాపురాల్
లీలగ వై వఁగా నిధుని ♦ లీల వెలింగెడి యెల్లినిడఁ గీ
శాలి భజింప భానుసుతుఁ ♦ డాదలు లక్ష్మణుఁ గాంచె నప్రతిఁ. ౬౨౧

సీ॥ బింబాధరలు రఘు ♦ వీరుని సేవింప, నర్ఘ్యాదులను గొని ♦ యరుగుదేర
భేరీ పటహా ఘుల్ల ♦ రీ రానకములు మేఘ, నిస్వనంబులలీల ♦ నెరవుకొనఁగ
సంగీతవాద్యముల్ ♦ సకలదిక్కు-లనిండ, వేలుపుల్గని చాల ♦ విభ్రమిం ప
యూవతంబు నడుమ ♦ నలరారు కపిరాజు, రిక్క-లలోఁ జంద్రు ♦ రీతి వెలుఁగు

తే॥ శ్రీయుతుఁడు సుందరుండు సు ♦గ్రీవుఁ డుదిత, భానుఁ గని రాజిల్లుచు ♦ భక్తి వినయ
సంభ్రమంబులు మునుకొని ♦ సందడింప, నియతి రామావరజుని స ♦న్నిధిని నిలిచె

ఉ॥ వానరనాయకుం డెదుట ♦ వై భవ లీలల నట్లు గన్పడ
మానితమూర్తి లక్ష్మణుఁడు ♦ మానసమం చుదయించు కోపముల్
మానుగ ధర్మసూక్ష్మమును ♦ మన్ననసేయు మహాత్ముఁడౌటఁ దా
మానిచె నుత్తరక్షణమె; ♦ మాన్యుల కిట్టి నిమేషమేకదా? ౬౨౩

క॥ ఇరువురు తమ భుజముల నొ, క్కొరు నొక్కరు కౌఁగిలించి ♦ కొని గాటముగాఁ
దరుణులు కపులును తమతో, నరుదేరఁగ బసిఁడిమేడ ♦ కరిగిరి బ్రీతిన్. ౬౨౪

చ॥ ప్లవగకులాధిపుం డచట ♦ వైచిన సింగపు గద్దెఁ జూపి మా
నవవర! కూరుచుండు మన ♦ నవ్వుచు నాతఁడు నాదువేల్పు రా
ఘవుఁడు వనంబునందు కడు ♦ కర్కశ భూమి వసించుచుండ నే
పవిదిఁ బసిండి గద్దెపయి ♦ భాసిలువాఁడను నీవ తెల్పుమా! ౬౨౫

ఉ॥ కైకవరంబునన్ మణివి ♦ కాసి కిరీటము వీడి కానలన్
నాకనుదోయి మాఁడఁగ దృ ♦ ణప్రసరంబగు సెజ్జ రాఘవుం
డాకరణిన్ దపింప నక ♦ టా! విరులల్కిన పైఁడి గద్దెపై
నేకరణిన్ వసింతు నది ♦ యించుక నీ వామదికిన్ సుహృత్తమా! ౬౨౬

తే॥ అనుచు సౌమిత్రి వచియింప♦నర్కసుతుఁడు,కనుల జలజలమనియశ్రు♦ కణములురల
నేమియును పల్కలేఁడయ్యె ♦ రామవిభుని,తమ్ముఁడును కదలక యల్లి ♦ ధరణినిలిచె. ౬౨౭

తే॥ బాలురును వృద్ధులును స్త్రీలు ♦ బొవురుమని, కొంద ఱేడ్చిరి కొందఱు ♦ కుందినారు
కొందఱేమియుఁ బలుకక ♦ క్రుంగిలోన, నొగిలి సోలి మహార్షుల ♦ పగిదినుండ్రి. ౬౨౮

ఉ॥ అంతట వానరేంద్రుఁడు మ ♦ హాత్ముని లక్ష్మణుఁగాంచి తండ్రి! యీ
చింత నడంచి స్నానవిధి ♦ చేసి రసోచిత మైన యోరె మి
క్కింత భుజింప మేము కృత ♦ కృత్యుల మౌదుము మా గృహంబు సీ
మాంత పవిత్రతం జెనయు ♦ నన్న నరేంద్రుని తమ్ముఁ డిట్లనున్. ౬౨౯

ఉ॥ నిందయు దుఃఖముల్ గడుపు ♦ నిండుగ నుండఁ గృశించి జీవముల్
కందఁగనున్న మాకు నెది ♦ గారము నింపును గూర్చు? నాకటన్
గుందినయేని దుఃఖములు ♦ గూరినవేళ సుధారసంబయే
నొందఁగ నింపితంబగునె? ♦ యోచన సేయుము వానరేశ్వరా! ౬౩౦

ఉ॥ తామరసాయతాక్షు సహ ♦ ధర్మిణి యెచ్చటనుండెఁ జూపినన్
బ్రౌమిన యారటంబనెడి ♦ పావకు నాటపి మమ్ము స్వర్నదిన్
బ్రేమను ముంచినాఁడవును ♦ వీడక దుగ్ధపయోధిఁ బుట్టు దే
వామృత మిచ్చినాఁడవును ♦ ప్రాణము లిచ్చిన వాఁడవుం జుమీ! ౬౩౧

ఉ॥ ఆకులు దుంపలున్ ఫలము ♦ లాయస మెక్కి మిగుల్చువానినే
కైకొనువాఁడ వేఱొకటి ♦ గ్రాహ్యముకా దటుమీఱి కోరుచో
శ్రీకరమూర్తి కర్పణము ♦ సేయమి శ్వాసము ముట్టు నెంగిలే
నాకగు నిశ్చయంబుగను ♦ నమ్ముము ముట్టను వానరేశ్వరా! ౬౩౨

చ॥ మఱియొకమాట యేను జ్ఞ ♦ మాత్రములోఁ జని కాయలాకులఁ
ద్వరపడి తెచ్చి యిచ్చిన భ ♦ వత్సహృదుండు భుజించుఁ గావునఁ
నెఱవడి నేఁగఁగావలయు ♦ నీకును నిల్పుట పాడిగాదు నె
య్యరి గొదఁదీర్ప నీకును న ♦ మర్షమె కాదొకొ? వానరేశ్వరా! ౬౩౩

చ॥ అన విని భానుసూతి జన ♦ కాత్మజనాథుఁ దలంచి లక్ష్మణుం
గని మనువంశవర్ధనుఁడు ♦ కష్టము లొందఁగ నంతసంబుతో
మనుట యనం బ్లవంగులకు ♦ మాత్రమె చెల్లునెయంచు నిశ్వసిం
చెను వడిలేచె భోగములఁ ♦ జీదఱి నొందెను రాల్చె నశ్రువుల్. ౬౩౪

తే॥ అలఁతనొందిన మదితోడ నర్క–సుతుఁడు, నీరజాతునికడకుఁ బో ♦ నిశ్చయించి
నిత్యసుఖములెల్లఁ బరిత్యజించి, నెనరు వహియించి మఱి యాంజ♦నేయుఁగాంచి.

తే॥ నిఖిల శాస్త్రార్థ కోవిద! నీవు దూత, లేగుదెంచెడు నందాఁక ♦ నిఁదెయుండి
రాఘవులఁ గూర్చుకొని రమ్ము ♦ రాముకడకు, ననుచు లక్ష్మణుతోఁ బడి ♦ నరుగుదేరె

ఉ॥ నిండుమనంబుతోఁ నట వ ♦ నేచరనాథుఁడు నిష్క–లంకు కై
దండ ఘటించి యంగదుఁడు ♦ దాపునరాఁ దనమూఁక ముంచు చ
న్చుండఁగఁ గామినీజనుల ♦ యుల్లములెల్లను వెంబడింపఁ గో
దండము కేలఁదాల్చిన యు ♦ దారుని సన్నిధిఁ జేరఁగాఁ జనెఁ. ౬౩౮

ఉ॥ తొమ్మిదివేలకోట్ల కపి ♦ తోయము వెన్క–యు ముందు క్రేవ లం
దమ్మగఁ జుట్టిరా హితులు ♦ దగ్గఱి బంధులు డాసిరాఁగ ర
త్నమ్ముల సొమ్ము లెండలను ♦ తప్పగు వెన్నెలలఁ దటిత్తులఁ
జిమ్ముచునుండ భానుఁజుడు ♦ చేరఁగఁబోవుచునుండె రాఘవున్. ౬౩౯

ఆ॥ ధ్వజము లతిశయించె ♦ వాద్యధ్వనులు చెల, రేఁగె జిందములును ♦ క్రమ్మెఁ నగల
జిగులు మెఱుఁగు గముల ♦ పగిదిని నెగడారె, ధూళి యెగసి మిన్న ♦ తొడరికప్పె.

తే॥ బంగరునువెండిముత్తెముల్ ♦ స్ఫటికములును, మణులువలువలుకూర్చియ♦మర్పఁబడిన
పల్లకులు దట్టమై కాన ♦ వచ్చె వెల్ల, గొడుగులు మనోహరంబుగఁ ♦ గూడివచ్చె.

తే॥ లక్ష్మణుని మృదుపదము లి ♦ లాతలమున, నానుచుండుటచే నర్క– ♦ సూనుఁడంద
మైన వీరఘంటలుక్రమ్మఁగ ♦ నతనివెంట, భూరథమున శిబిక వెంటఁ ♦ బోవుచుండె.

ఉ॥ వీరగుణోత్తరుండు గణ ♦ భీకరుఁ డార్యుఁడు లక్ష్మణుండు పం
కేరుహమిత్ర సూనుఁడును ♦ క్రేవల వచ్చెడు మూఁక వెన్కకుం
దూఱఁగ రామదర్శన కు ♦ తూహల మయ్యది ముందువోవఁగా
శ్రీరఘువీరసింహుఁడు వ ♦ సించు గిరీంద్రముఁ జేరఁ దెమ్మెడఁ. ౬౪౩

ఉ॥ అందఱుచేతఁ గోరఁబడు ♦ నట్టి మహోత్కట భోగభాగ్య రా
జ్యేందిర మీఁది భ్రాంతిఁ ద్యజి ♦ యించి రమేశు పదద్వయంబు ని
ష్పంద మనంబుతోఁ గొలువ ♦ వచ్చిన భక్తుఁడు భానుసూతి ము
న్నొందఁ భజింపవచ్చు సన ♦ యుఁ భరతుం దలపించె నత్తఱిఁ. ౬౪౩

ఉ॥ ఎప్పుడుఁ దోడునీడవలె ♦ నిమ్ముగనుండెడు లక్ష్మణుండు త
న్నప్పుడు పాసిపోవ మిల ♦ యాంతమునఁ భువనంబు లాఱఁగాఁ
దప్పక యొంటినిల్చు పర ♦ తత్త్వముకైవడి నున్న రాఘవుఁ
జప్పునఁ గాంచి నేలఁబడి ♦ సాఁగిలి మ్రొక్కెను భక్తిపెంపునఁ. ౬౪౪

శా॥ సుగ్రీవుండు నమస్కరింపఁ గని ర ♦ క్షోవైరి ప్రేమంబుచే
వ్యగ్రుండై యురమందు లక్ష్మయును నొ ♦ వ్వఁ దీర్చు బాహార్గళిఁ
బ్రగ్రీవంబున కర్యమాత్మజుని శీ ♦ ర్షంబొన గాఢానురా
గగ్రైవేయకమో యనంగ నలమెఁ ♦ గారుణ్య భావంబునఁ ౬౪౫

శా॥ కూర్చుండఁ జెలవిచ్చి ప్రేమమునఁ గా ♦ కుత్థ్సుండు బ్రహ్మండమం
దర్చామూపుఁడు కాంచి నీప్రభుత నాం ♦ పారంగ నిర్విఘ్నమై
వేర్చుంగాదె? జనంబులెల్లరును ని ♦ ర్భీతిఁ సుఖంబుండిరే?
చర్చింపఁ జలదంబుఁబోలెఁ గపిరా ♦ జ్యం బెల్ల రక్షించెదే? ౬౪౬

మ॥ అని సంప్రశ్నము సేయు రాముననుఁ గీ ♦ శాధ్యక్షుఁ డోదేవ! నీ
యనుకంపార్ద్ర కటాక్ష దృష్టిగల మా ♦ కబ్బంబె సౌఖ్యాలికిఁ?
ఘన శ్రీమిశ్ర చయంబు లెన్నియయినఁ ♦ గంజాప్తు సాన్నిధ్యమం
దున నిల్వంగలవే? భవాబ్ధి తరణ ♦ ద్రోణీ! దయాంభోనిధీ! ౬౪౭

తే॥ నీయకారణ నత్కృపా ♦ నియత సంప, దంధతను మీఁతితిని భవ ♦ దాజ్ఞ నేను
నై జమైన కాపేయంబు ♦ నఁ మహాత్మ!, బుద్ధివచ్చె మన్నింపవే ♦ పూతచరిత!౬౪౮

మ॥ కకుబంతంబుల దాఁక నీజగములఁ ♦ గాలించి యెందున్న జా
నకి నేపారఁగఁ దెచ్చియిచ్చు బలన ♦ న్నాహంబు నేఁ గల్గియుఁ
వికలాత్మన్ మఱి నీవు దుఃఖపడఁగా ♦ విస్తార భోగమ్ములం
దకటా! మున్నుఁడనై పరాకునను కా ♦ లాతీతముం జేసితిఁ. ౬౪౯

తే॥ నా స్వభావంబు నానీతి ♦ నాతలంపు, లిట్టివయ్యె సిగ్గయ్యెడి ♦ నెదుటనిలువ
నింక ననుఁ గూర్చి పలుమాట ♦ లేల రామ, భద్ర! రణవీర! విలసత్కృ ♦పా నముద్ర!

మ॥ కమలావల్లభుఁడు రాఘవుండనుఁ బ్లవం ♦ గ గ్రామణీ! వర్షా
ళము వేచన్నను వత్సలత్వమున నా ♦ లాపించు నీవాక్యముల్

ప్రమదారత్నము రోయుకార్యమును సం ♦ భావించుటంజేసి య
ల్పములై తోఁపవు న్యూనతంబెలుప నే ♦ లా ప్రేమ నిండారఁగన్. ౬౫౧

ఉ॥ భరతుం బోలిన భక్తియుక్తుఁడవు త్ర ♦ వ్వంబోకు మీ చన్నయ
న్నెరసుల్ మూఁడవకన్ను డాఁచిన మృడా ♦ నీభర్త సర్వజ్ఞుఁడ
ప్పరమోదారుఁడు మారుతాత్మజుఁడు నీ ♦ పజ్జం బ్రకాశింపఁ డ
చ్చెరువయ్యెం గతమేమి యున్నఁ బ్లవగ ♦ శ్రేష్ఠుండు తా నిట్లనున్. ౬౫౨

ఉ॥ దూతలు కోఁతి మూఁకలను ♦ తోడ్కొని రాఁజనియున్నవారు వా
రీతటిదాఁక రారు గడు ♦ వింకను జేపటిదాఁక నుండె ని
ర్ణీతిని వచ్చిచేరిన వ ♦ నేచరవర్గముఁ దోడితే మరు
త్సూతిని నిల్పివచ్చితిని ♦ తోఁడరవచ్చును నేఁటిరేపటన్. ౬౫౩

తే॥ వెంటవచ్చెను తొమ్మిది♦వేల కోట్లు, రావలయు సైన్యములును ని ♦ ర్ణయము చెడక
రాఁగలవు రేపెవచ్చు త ♦ ర్వాత మిగత, కార్యమును నిశ్చేయింత మ♦క్కఁ జగనుడు.

చ॥ తలఁచినకార్యముఁ బలయు ♦ తంబుగఁ జక్కఁ యొనర్చు టన్నచోఁ
జులుకన గాక దొడ్డగునె ♦ సూర్యకుమారక నీకు? శ్లాఘ్యమీ
యలఘు వినీత భావమది ♦ యందఱు కబ్బునె? నేఁడుపోయి రే
పెలమిని రమ్మటంచు సెల ♦ విచ్చి ప్రియంబునఁబంపె భానుజుఁ. ౬౫౪

ఉ॥ వాలితనూజుఁ గాంచిప్రియ ♦ వాక్యములాడి కుమార నేఁడు నీ
ప్రోలికి నేగి తండిరికిఁ ♦ బూర్తిగఁ దోడ్పడుమంచుఁ బంపి శ్రీ
లోలుఁడు తమ్ముతోడఁ దన ♦ లోపలి జానకి తోడఁ దన్నిశా
కాలము ద్రోచివైచెఁ గడఁ ♦ కఁ; భువి నిల్చినఁ గాల మాఁగునే? ౬౫౫

ఉ॥ రాతిరి కీర్తికాముఁడగు ♦ రాముఁడు తమ్మునిగాంచి నాయనా!
కోఁతులఁజేని నెట్లుగనుఁ ♦ గొంటివి! తత్త్వలి నేమికూరే? నా
కాతతరీతిఁ దెల్పుమన ♦ నాతఁడు దెల్పుచునుండె నన్నయ్
ప్రీతిని విన్పునుండెఁ జనె ♦ రేయియుఁ బ్రొద్దును వచ్చెఁ గ్రమ్మఱన్. ౬౫౬

౯ కపిసేనా సందర్శన పటలము. (౪౦)

ఉ॥ సూర్యుఁడు పూర్వదిక్తటిని ♦ శోభిలు మున్నుగ లేచి సూర్యవం
శార్యుఁడు నిత్యకృత్యముల ♦ నాదరమొప్పఁగఁ దీర్చె; ధాత్రి యీ
ధుర్యత నోర్వదఁ దిగులు ♦ దోఁపఁగ వానరసేన నై జమా
చర్యలు సేయుచుఁ జనక ♦ జాపతిఁ జేరఁగవచ్చె నత్తఱిన్. ౬౫౭

తే॥ శతసహస్ర నాగబలులు ♦ సైన్యపతులు, వేవురొగి వెంటరాఁబది ♦ వేలకోట్లు
చిందము బోలుం నచ్చంపు ♦ చండమొప్పు, సేనతో శతబలి వచ్చి ♦ చేరెనటకు.

తే॥ మధువు నెక్కువ గ్రోలియు ♦ మత్తుగొనక, మేరువును గూడఁ బెకలింప ♦మీఱుమేటి
శిఖరులు వానరులు పది ♦ లక్షకోట్లు, వెంబడింప సుషేణుండు ♦ వేగవచ్చె. ౬౬౦

తే॥ సరసవాక్య రుమాదేవి ♦ జనకుఁడైన, తారుఁడు పయోధి క్షణములో♦దమ్మునేయఁ
జాలు నలువది యెనిమిది ♦ వేలకోట్లు, కపిచయంబుతో రవిసూతి ♦ కడకువచ్చె. ౬౬౧

తే॥ దివిని భువిని శాశ్వతకీ ర్తి ♦ నివ్వడఁజేయు, హనుమతండ్రి కేసరియను ♦ నగచరుండు
కోఁతు లేఁబది లక్షల ♦ కోట్లు గొలువ, వెలసి దినరాజసూనుని ♦ గొలువవచ్చె. ౬౬౨

తే॥ అలుక గొలుప భాస్కరునేని ♦ నలఁచి వైచు, క్రోధమునవసుంధరనేని♦గ్రొచ్చిత్రోచు
కొండమ్రుచ్చులు నలువేల ♦ కోట్లు బలయ, నక్షయబలుండు వచ్చె గ♦వాక్షుఁడటకు

ఉ॥ ఆది వరాహమూ ర్తి బల ♦ మందిన వారలు రోమరాజి శై
లాదులఁగట్టి యాడ్వఁగల ♦ యట్టి యెలుంగులు రెండువేల కో
ట్లాదటఁ గొల్వ వాసర వ ♦ రాధిపుఁ జేరఁగ వచ్చె జాంబవ
త్సోదరుఁ డాజిభీకరుఁడు ♦ ధూమ్రుఁడు మిక్కిలి కౌతుకంబునన్. ౬౬౩

తే॥ పిడుగు హాలాహలముఁ బోలు♦భీకరుండు,పనసుఁడనువాఁడునడగొండ♦యనఁగవచ్చె
వినుత బలయుతుల్ పండ్రెండు♦వేలకోట్లు, కేశవరు లోలిఁ గొల్వసు♦గ్రీవుకడకు. ౬౬౪

తే॥ అగ్నికొడుకు నీలుండను ♦ నగచరుండు, కంధి కంధర నన్నిభ ♦ కంఠ రవుఁడు
యమసమానుఁ లేఁబదికోట్ల ♦ యగచరాలిఁ, దోడుకొనివచ్చె రవిసుతు♦తోయమలర

తే॥ గురుభుజుండు విశాల వ ♦ క్షుండునైన, దధిముఖుఁడు స్థిరకార్యు లు ♦ దగ్రమూర్తు
లుగ్రులైన ముప్పదికోట్ల ♦ యువక వనచ, రావళులతోడ వచ్చి సు ♦ గ్రీవుఁ గలిసె.

తే॥ తాము వసియింప వేఱొక ♦ ధాత్రియున్నఁ, జాలదననొప్పు ముప్పది ♦ వేలకోట్లు
సింహభీకరులగు కపి ♦ సేనతోడ, వచ్చి దిగిమెను విఖ్యాత♦ బలుఁడు గజుఁడు. ౬౬౫

తే॥ అంబుధి తరంగములఁబోలె ♦ నంటియంటి, వచ్చు, వేయు నేఁబదికోట్ల♦భల్లుకేంద్ర
వితతితో బ్రహ్మపుత్త్రుఁడు ♦ వీరవృద్ధు, జాంబవంతుఁ డేతెంచె ను ♦ త్సాహమడర.

తే॥ అజుని యాజ్ఞచే దనుజుల ♦ యాయువడఁప, వచ్చెననఁ బదిలక్షల♦పంక్తులిరువ
దైన సేనలతో సాటి♦లేని కడిమి, నొప్పు దుర్ముఖ ప్లవఁగ వ♦ర్యుండువచ్చె

తే॥ అశ్వినీదేవతల యంశ ♦ మందు పుట్టు, విక్రమోన్నతుల్ మైందుండు♦ద్వివిదుఁడనెడి
ప్లవగు లొక లక్ష కోటి బ♦లంబు తోడ,ధూళి మిన్ను గప్పఁగ వచ్చి♦దూఁకినారు

తే॥ మల్లయుద్ధకోవిదుఁడు స♦న్మహితగుణుఁడు,విజయశీలి కోటికిఁ గోటి♦వెలయుదళము
వెంటరా గోముఖుండను ♦వీరవరుఁడు, భుజయుగము పొంగ రవిపుత్త్రి ♦ పొంతఁ జేరె

తే॥ గాలియన గాలిపట మనఁ♦గ్రాలి యలల,తోడి కడలినా♦నుప్పొంగి ♦తోమ్మిదియగు
కోట్ల రాణువతో వచ్చెఁ♦గుముదుఁ డటకు, విజయమే రూపమందిన♦ విధముఁదోఁప

తే॥ ప్రళయకాలమందేని న ♦ శ్వరములేని, ప్రోడ పద్మముఖుం డేడు ♦ నేడువేల
కోట్లసంఖ్య యొప్పారెడు ♦ కోతిమూక, తోడవచ్చె భూతలమెల్ల ♦ ధూళిగ్రమ్మ.

తే॥ విలయమున జగములు చెడ ♦ పీఁకచెడని, కులమహీధ్రములన లావు ♦ కొమరువెరవు
గలుగు తొంబదికోట్ల సం - ఖ్యకుమతించు, దళముతో ఋషభుఁడు రవి♦తనయుఁజేరె

తే॥ కడలికంటె విస్తరమైన ♦ కట్టికోతి, మూఁకలను లెక్క-కందని ♦ మొత్తములను
పిలిచికొని దీర్ఘుపాదుండు ♦ వినత శరభు, లొక్క-రొక్క-రుగా వచ్చి ♦ రుల్లసిల్లి. ౬౭౬

తే॥ రవికిఁగూడ భీతిల్లని ♦ పవనసుతుఁడు, డెసలుచిన్నవియన నొప్పి ♦ ముసుకు కవిసి
యున్న యెదె దువేల కో♦ట్లొలయు బలము, లొప్ప నడతెంచె ధాత్రియు♦నొడ్డగిలఁగ.

తే॥ వేలుపులకును లెక్కిఁప ♦ వీలుకామి, యముఁడు కాంచి దిగ్భ్రమమొంద♦నరిదియైన
లక్షకోట్ల యన్నికగల ♦ పక్షిబలము, లొలయ విశ్వకర్మసుతుఁడు ♦ నలుఁడు వచ్చె

తే॥ రాము నమ్మలపొదలోని ♦ ప్రదర సంఖ్య, తోడఁ బోల్పంగఁదగినది♦ తొడరి తెచ్చు
శంఖ కుంభుల విస్తార ♦ సైన్యచయము, లోకులకు లెక్క-వెట్టంగ ♦ లోనుగాదు

సీ॥ ఇట్లుకూడిన వాన ♦ రేశ్వరసైన్యంబు, మునుఁగొంగ జాలదు ♦ వనధిజలము
త్రొక్కిస దిక్కు-మే ♦ రువును ధరాస్థలి, యొడ్డగెడవుగాఁగ ♦ నోరగిల్లుఁ
జరియింపఁ దొడఁగిన ♦ జగమందు నువ్వగింజ,నిడుటకేని యెడమ్ము ♦ నెనయకుండుఁ
గినిసిన రవియును ♦ కీలియుఁ గాలి బొ, గ్గగుదురు భుజియింప ♦ నండచయము

తే॥ పిడికెఁడేసియేనియు నాఁటి ♦ యిడఁగరాదు, వెరసి లెక్కింప డెబ్బది ♦ వేల బ్రహ్మ
లంగవించియు వ్యర్థప్ర ♦ యత్నమగును, కెరలిచూచి చిచ్చుఅకంటి ♦ గెలువఁజాలు.

తే॥ విఱువఁదలఁచిన మేరువు ♦ విఱువఁగలదు, పొడువఁదలచిన మింటిని♦పొడువఁగలదు
పట్టఁదలఁచిన యమునైన ♦ బట్టఁగలదు, త్రోవఁదలఁచిన జలధులఁ ♦ ద్రోవఁగలదు.

తే॥ కడలదాఁటి యవ్వల దూకఁ ♦ గడఁగువారు, విభునిపనికిఁ ప్రాణములేని♦విడుచువార
లఱువదేడుకోటుల పది కాధిపతులు, గొప్పసేనతో సుగ్రీవుఁ ♦ గూడినారు. ౬౭౯

తే॥ వనధికంటె విస్తృతిని మిం ♦ చిన దళమ్ము,లెలమి నలమఁగ దళపతు♦లెల్లనచ్చి
సప్తహరిదశ్వ సుతపాద ♦ జలజములకు, సరగ నెఱఁగి క్రొవ్విరులను ♦ చల్లినారు.

తే॥ ఇట్లు వచ్చిసేనలు నిండ ♦ సినసుతుఁడు, దాశరథికడ కరుదెంచి ♦ త్వరితగతిని
అఘవిదార! తలంచుచు ♦ న్నంతలోన, దడము లేతెంచెఁ జిత్తగిం ♦ పుఁడి యటన్న.

ఉ ॥మోహనమూర్తి కాంచి పరి ♦ మోద భరంబున మోమెలర్ప వై
దేహిని యప్పుడే కనిన - తీరున సంగద వీడి సైన్య సం
దోహముసెల్లఁ గాంచెడు కు ♦ తూహలమంది నగేంద్ర శీర్ష మా
రోహణసేసె; భానుజుఁడు ♦ కోతులమూకను చేరి యవ్వలన్. ౬౮౪

తే॥ పదియునై దుయోజనముల ♦ పరపుగలిగి, యిచటినుండి దక్షిణమున♦ కేగుఁడనుచు
నాజ్ఞయిడి సైన్యములకుఁ సై♦న్యాధిపతులఁ,బిలుచుకొని వచ్చె శ్రీరామ♦విభునికడకు

తే॥ వచ్చి సేనలఁ జూపుచుఁ ♦ భార్థివేంద్రు, కడన యుండఁ బాలకడలి ♦ కడలతోడఁ
దెరలి ప్రవహించుచందానఁ దివిరి సేన, బహుళ కోలాహలంబుతో ♦ బయలువెడలె.

ఆ॥ అష్టదిశలు భూమి ♦ యనిమిషలోకంబు, వనధిచయము మఱుఁగు ♦ పడఁగ సైన్య
ఘట్టనలను దుమ్ము ♦కడురేఁగ బ్రహ్మాండ,ఘటమునెలసె మట్టి♦కడవయనఁగ. ౬౨౮

చ॥ మొనలకు గొప్ప వారినిధిఁ ♦ బోల్తమ యన్న సముద్ర విస్తృతిం
గనిన జనంబులుం గలరు ♦ గావునఁ బోలిక కేదియుండు? నా
యినకులు లట్టులే దినము ♦ లిర్వది చూచియుఁ జక్రమధ్యమున్
గనరనఁ బూర్తిగాఁ దెలియఁ ♦ గాంచుసమర్థులు గల్గనేర్తురే?

చ॥ జయమునఁ బ్రౌఢియంబునఁబ్ర ♦ శస్తబలంబున సాటిలేని శ్రీ
దయితుఁడు కన్నులఁ మదిని ♦ తర్కవిధంబున నింగితజ్ఞతఁ
బయిపయిఁ గాంచి కాంచి మఱి ♦ పట్టుగ నూహమొనర్చి సైన్యసం
చయములఁ గూర్చిప్రేమ నను ♦ జన్మనిగాంచి వచించె నివ్విధిఁ. ౬౨౯

మ॥ మనబుద్ధింగొని చూచినారము చమూ ♦ మధ్యంబు నీకై వడిం
జన సంపూర్తిగఁ గాంచు నోపికయు నెం ♦ చఁ లేద యంభోనిధిఁ
గనినట్లందురెకాని యెవ్వరు తదా ♦ కారంబు పూర్ణంబుగా
గనినారో యని సంశయంబు గలుగుఁ ♦ గాకుత్థ్స చూడామణీ! ౬౩౦

మ॥ ప్రమితిఁ సర్వజగన్నియామకుని న ♦ ర్వవ్యాప్త దేహంబుఁ, బం
చ మహాభూతములఁ దిశాంతముల, సూ ♦ క్ష్మజ్ఞానముఁ బల్కులఁ,
భ్రమలంగొల్పు మతప్రవక్తల యభి ♦ ప్రాయంబులఁ, గీశసై
న్యములఁ, సాంతముగాఁ గనుంగొనిన పు ♦ ణ్యాత్ములఁ కనఁ వత్తురే?

తే॥ ఈసైన్యంబుల నిందయుండి రహిమై ♦ నీఁదింప యత్నించుచో
గాసింబొందుట కాలముం జనుటయుం ♦ గాకొండు గానేర్చునే?
చూ సుగ్రీవునితోడఁ గ్రచ్చఱఁగఁ గా ♦ ర్యాలోచనల్ చేసి నీ
తా సౌగంధికగంధి నారసెడు చేఁ ♦ ♦ తల్ చూడ మేలౌఁగదా! ౬౩౩

చ॥ అన విని లక్ష్మణుండను మ ♦ హాశయ యీకసినేన యెందు నే
ఘనమగు కార్యమైన ఋణ ♦ కాలములో నవలీల నేర్పుమై
నొనరుపఁజాలు; జానకి న ♦ యోనిజ రోయుట దొడ్డకార్యమే?
పనిగొని ధర్మమే గెలిచెఁ ♦ బాపములెల్ల నశించె రాఘవా! ౬౩౪

చ॥ నలినభవుండు గొప్పజత ♦ నఁబునఁ జేసిన సృష్టియందు జీ
వుల గములన్నియుఁ జలధి ♦ భూధర సన్నిభమై చెలంగు నీ
బలిముఖ సైన్యసంతతులఁ ♦ బట్టుగ లెక్కిడఁ బూని యుంచు నా
సలుగలు గాఁగఁ దోఁచె ముని ♦ సన్నుత నిర్మల సద్గుణాకరా! ౬౯౪

శా॥ ఆలస్యం బిఁకనేల మైథిలిని యో ♦ గ్యప్రౌఢి రోయంగఁ గీ
శాలిఁ దిక్కతి కంపుఁ తగిన కా ♦ ర్యంబంచు వాక్రువ్వఁగా
శ్రీలక్ష్మీ హృదయేశుఁ డాప్తవరు సు ♦ గ్రీవుం బ్రబోధించుచుఁ
గాలాతీతములేని పద్ధతిని ప ♦ ల్కించూనె మోదాత్ముఁడై. ౬౯౬

౧౦ అన్వేషణ ప్రేషణ పటలము. (౭౪)

మ॥ జనతా నై జ మహాభిమానము మన ♦ స్తాపంబు నన్యోన్య భ
ర్జన విద్వేషము లేమిలేక విపులో ♦ త్సాహంబుతో నొప్పు నీ
మస సైన్యంబుల లెక్కఁ బెట్టఁ దలఁపఁ ♦ మానం బొకండున్నె ధా
త్రిని? మోదంబునఁ దెల్పుమా యనుడు సు♦గ్రీవ ప్రభుం డిట్లనున్. ౬౯౭

సీ॥ ఎనిమి దక్షౌహిణు ♦ లేకంబు నాఁబడు, నెనిమి దేకములైన ♦ నేకకోటి
కోటు లాకెన్మిది ♦ గూడి శంఖంబగు, నవి యెనిమిది కుము ♦ దాఖ్య నొప్పుఁ
గుముదంబు లెనిమిది ♦ యమరఁ బద్మంబగుఁ, బద్మంబు లెనిమిది ♦ పరఁగు నాడి
నాడు లెన్మిది చేరి ♦ నఁ సముద్రంబగు, సంద్రంబు లెనిమిదై ♦ చనును వెల్వ

తే॥ అట్టి * వెల్వలు డెబ్బది ♦ యమరు సేన, యిందు సేనాను లఱువది ♦ యేసుకోట్లు
వీరలకు నెల్ల మొనగాఁడు ♦ క్రూర కాలు, నై న నలఁపఁజాలిన నీలుఁ ♦ డనెడివాఁడు.

తే॥ అనిన రవిసుతుఁ బ్రేమమైఁ ♦ గని నృపాలుఁ, డింక వ్యర్థ ప్రసంగంబు ♦ లేల మనకు
సక్రమముగాఁగఁ గర్తవ్య ♦ సరణి చూడ, నగుఁగదా యన్న సుగ్రీవుఁ♦ డనుమఁగాంచి

క॥ జనకునివలె జవము బలం, బును గలిగిన సీవు కార్య ♦ మున మునుకొనకీ
యనువున నితరుల బలమును, గను వేడుక నుంట తగునె ♦ కరువలిపట్టీ! ౭౦౦

ఆ॥ ఈవ బయలుదేఱి ♦ యిలయెల్ల గాలించి, భోగ భూమి వెదకి ♦ భోగిలోక
మరసి తరణి కులజు ♦ తరుణి యునికిఁ గాంచి, తెలివితోడ బలముఁ దెలుపఁ దగవె?

చ॥ దనుజుని పట్టనం బిటకు ♦ దక్షిణ దిక్కున నుండుఁ గావునఁ
ఘన జవ మొప్పఁగా నరిగి ♦ కర్బురవర్యుల గెల్చి శ్రేయముఁ
జనక కుమారికిఁ ధరణి ♦ జాపతికిఁ మఱి మాకుఁ గూర్చి కీ
ర్తిని వహియింపఁగాఁ దగిన ♦ తేఁకువ నీక యెనంగు మారుతీ! ౭౦౨

---

* 36891771392౦౦ ఒక వెల్లువ; 256842 39౨744000 డెబ్బది వెల్లువలసంఖ్య.

అ॥ వాలిసుతుఁడు జాంబ ♦ వంతుఁడు తక్కిన, బలము రెండు వెల్లు ♦ వలును మీకుఁ
దోడుగాఁగ వచ్చుఁ ♦ దోయజాక్షిని రోసి, త్వరగ రండు క్షేమ ♦ వార్త తోడ.

తే॥ వరుణ దిశకు ఋషభుఁ డేగి ♦ యరయువాఁడు, వినతుఁ డింద్రుని దిక్కున ♦ వెదకువాఁడు
ధనదు డైన శతబలి రోయ ♦ మొనయువాఁడు, రెండు రెండేసి వెల్వల ♦ దండుతోడ.

తే॥ శ్రమమునకు నోర్చి పలు ప్రదేశములఁ బొంచి, రాముదేవి నన్వేషించి ♦ రావలయును
గడువు నెల గల్గు నంతలోఁ ♦ గడఁకతోడ, వచ్చి తెలుపుఁడు మీర ల ♦ వ్వార్తలెల్ల.

తే॥ * దక్షిణంబున కేగ య ♦ త్నంబునేయు, వారిఁగని వెండి మీరలు ♦ భవ్యమైన
విష్ణు విశ్వరూపంబున ♦ వెలయుచున్న, వింజమును దొల్త గాంచుఁడీ ♦ వేడ్క తోడ

తే॥ వింధ్యగిరియందు దేవిని ♦ వెదకిచూచి, యవల వేల్పు డిగ్గియ యన ♦ నలరి షట్ప
దముల ఝంకృతిచే శ్రవ ♦ ణముల కింపు, గూర్చు నర్మదఁ జేరుఁడు ♦ కూర్మిమీరు.

తే॥ అమరకాంతలు డోలిక ♦ లందు తూఁగి, సేయు గానామృతము గ్రోలి ♦ చేష్ట లుడిగి
యలరి తూలి నిద్రించెడి ♦ యశునపక్షి, కూటముల కిరవగు హేమ ♦ కూటము గని.

తే॥ అచటఁ గలుగు పూఁబొదరిండ్ల ♦ నరసి కడచి, యుత్తర పినాకినీ నది ♦ ను త్తరించి
సుందరంబులై యలరారు ♦ చోటులెల్ల, నెమకి యవ్వలఁ జనుఁడు ని ♦ ర్ణిద్రులగుచు.

తే॥ తావి యగురు వృక్షములు చం ♦ దన వనంబు, లేపు మీఁతి భాసిలు విద ♦ ర్భాపురంబు
నరసి నానా పురంబుల ♦ నధిగమించి, దండకాటవిఁ జేరుఁడు ♦ త్వరితగతిని. ౭౧౦

తే॥ పిదపఁ గమలాకరములచే ♦ వృక్ష సాంద్ర, మగు తలంబులచే రమ్య ♦ మై యగ స్త్య
మౌని వసియించు పుణ్యాశ్రే ♦ మంబు గనుఁడు, పావనస్థలుల్ దర్శింపఁ ♦ బోప మీఁగు

తే॥ ప్రసవజాల సంభృతమైన ♦ వన ముదారు, సంపదంబోలె స్థిర వికా ♦ సంబు నొందుఁ
బూవుఁబోండ్ల తీయని మోవిఁ ♦ బోలు ఫలము, లెల్ల ఋతువులలో ఫలి ♦ యించుచుండ

తే॥ అచటివారలు కనుతెప్ప ♦ లార్పకుండ్రు, గాఢనిద్ర సేయరు మోద ♦ కర సుఖంబు
లచట సుస్థిరమై యుండు ♦ నర్కుఁడేని, చోరఁగలేఁడు తగ్గనివగు ♦ ఋురములుండు.

తే॥ దాని దాఁట నిశాకరు ♦ దాఁకి యెరయు, నదియు భానుండు విశ్రాంతి ♦ ననుభవించు
పట్టునాఁ దోఁచునదియు నౌ ♦ పాండుశైల, మొండు కస్పట్టు నచటికిఁ ♦ బొండుమీరు.

సీ॥ సతతంబు జీవన ♦ సందాత్రియై ప్రవ, హించుచుండుటచే ర ♦ హించునదియుఁ
గనక రేణువుల ము ♦ క్తాఫలంబుల రత్న, సంచయముల దొర ♦ లించుకొనుచు
గొల్లల కవ్వముల్ ♦ కొల్లలాడుచు ఘన, ద్రుమ నికరంబులఁ ♦ ద్రోచికొనుచు
జీవజాలముల నీ ♦ డ్చికొనుచు మునిఁగిన, వారి పాపము నోట ♦ వై చికొనుచు

---

* ఇట నుండి గల పద్యములలోని వింధ్య నర్మద దండకా అగస్త్యాశ్రమము గోదావరి యనునవి కిష్కింధకు త్తరమునను౦డునని. వింధ్యమును మధ్యప్రదేశము గా యూ హించుకొని నాలుగుదిక్కులకు కపులను పంపెనని వ్యాఖ్యకారులు వ్రాసియున్నారు. అట్లు చూచినను తక్కినవిషయము స్థలక్రమ విరుద్ధ ములై యున్నవి.

తే॥ వచ్చు పావన నది యొండు♦వఱలుచుండు, ధర్మమార్గంబుకరణి నౌ ♦ దార్యమట్లు
పరఁగు గోదావరిం దాఁట♦శరవణాఖ్య,నమరు నదియుండు షణ్ముఖుఁ♦డందు నిలుచు

సీ॥ అవలఁ బోవ భి ♦ ల్లాంగనల్ మంచెల, పై నుండి పఱుపులఁ ♦ బొఱిఁదోల
సుడియంగ నొడిసెల ♦ సూర్యకాంతంబులఁ, జుట్టి వైవఁగ నెండ ♦ కుట్టికాచు
కొల్తిచేల్లల కొండ ♦ కోనలఁ గాంతురు, కడచి చనఁగఁ జంద్ర ♦ కాంతగిరియుఁ
గనవచ్చు నదియును ♦ కడచనఁ బెక్కు–వి, శాల ప్రదేశముల్ ♦ సారుమీఱు

తే॥ నవల నాదిశేషుండు ఖ ♦ గాధిపతికి, నలికి డాఁగిన కొంకణ ♦ మను విలాతిఁ
బొందవచ్చు నవ్వలను కు ♦ ళిందపురము, చేరఁగలరు మీరలు దాని♦మీఁది చనుఁడు.

సీ॥ హరుఁడు ఘనుండని ♦ హరియె ఘనుండని, వాదించు మూఢులు ♦ పడయలేని
నద్దతి కై వడిఁ ♦ జనరానిదియు సుర, నది పరిసరమునఁ ♦ బొదలునదియు
నభ్రంకషంబయి ♦ శుభ్రాంశుఁ డుగ్రాంశు, డను దీపకళికలఁ ♦ దనరు నదియుఁ
బ్రణతుల కభిమతా ♦ ర్థము లొసంగునదియు, నగు నరుంధతి గిరి ♦ మొగిని గనుఁడు

తే॥ కాంచిమొక్కఁడుదానిని♦గాంచి నదులు,గిరులు కొన్ని దాటిన ఖగ♦వరుఁడు సుధను
సర్పముల కిచ్చి తల్లిదా ♦ స్యంబు దీర్చు, తలము మరకతగిరి దానిఁ♦గలయఁగనుఁడు

సీ॥ ఉత్తర భాషయా ♦ నురు సంస్కృతమునకు, దక్షిణ భాషయా ♦ ద్రావిడమున
కెల్లగాఁ గలదియు ♦ నెల్ల వేదాంతముల్, వివరించు తత్త్వంబు ♦ వెలయునదియు
మేటి ధర్మములకు ♦ మేరయా నదియు న, సామాన్యమగుట య ♦ శశ్వీర
మట్లు ప్రకాశించు ♦ నది మహర్షులకు మ, హా త్త్వములకు స్థాన ♦ మైన నగము

తే॥ వేంకటాచల మనుపేర♦వెలయుచుండు, దొందములఁ ద్రోచి సమ సుఖ♦దుఃఖులై న
తత్త్వవేత్తలు జ్ఞానాగ్ని - దగ్ధకర్మ, లైన తపసు లా శైలంబు - నందుగలరు. 2౧౧

సీ॥ సర్వపాపఘ్నములు ♦ స్నాన తీర్థంబులు, మూని ప్రశాంతాశ్ర - మ స్థలములు
రత్న పుంజములతో - రాజిల్లు చఱియలు, వేల్పుబోటుల గాన ♦ విధము వినుచు
సారంగ హోతముల్ - శార్దూల శాబముల్, ద్వేషంబు మాని ని - ద్రించు చోట్లు
కాంచువారలకు నాఁ♦కలియుఁ గన్పింపదు, విసుగు పుట్టదు మోద ♦ మెసఁగుచుండు

తే॥ గిరిని దర్శింపఁ గల్మష ♦ గిరు లడంగు, డాసినఁ ముక్తి తప్పక ♦ డక్కు–చుంట
మనకుఁ గార్యభంగంబగుఁ♦గనుక నచట, దూరముననుండి ప్రణుతించి♦తొలఁగుఁడీయు

సీ॥ విమల ప్రభావ ని ♦ వేశ మయ్యది గాన, రావణుం డచటికి ♦ రాముదేవిఁ
గొనిపోవఁ డవలికిఁ ♦ జని తొండమండల, మునఁగాంచి విఖ్యాతి ♦ నెనసి స్వచ్ఛ
శీతలవారిచేఁ ♦ జెన్నారి సజ్జన, చిత్తంబువోలె ను ♦ దాత్త మగుచుఁ
బ్రవహించు కావేరి ♦ వఱలు చోళుల దేశ, మును దాఁటి యవ్వల ♦ ఘనుల వసతు

తే॥ లగు ప్రదేశబులం గాంచుఁ ♦ డలఁత లేక, యలసు లెన్నండు సఫలత ♦ నందలేరు
కడచి ద్రవిడభాషను పేరు ♦ గాంచినట్టి, పాండ్యదేశంబునకుఁ బొండు ♦ ప్లవగులార!

మ॥ మలయాద్రిం గల యాయగస్త్యమునిని ♦ ర్మాణించు భాషాస్ఫుర
త్కలనా ద్రావిడ సంఘముం గనినఁ ద ♦ ద్భాషా సుధా మాధురీ
కల నాదం బది క్రమ్మఁజేల్లుటకు నాఁ ♦ కం గూర్చుం గాఁబట్టి మీ
రల శైలంబున కర్థి మ్రొక్కి చనుఁడీ ♦ యంభోనిధిం దాఁటఁగన్. ౭౨౧

సీ॥ దారిలోఁ బ్రకృతి సౌం ♦ దర్య పూర్ణంబగు, దరులతో విలసిల్లు ♦ తామ్రపర్ణి
ద్విరద పోతంబులు ♦ విచ్చలవిడిఁ జరి, యించు సానువుల మ ♦ హేంద్రనగము
కలవు వానిని గాంచి ♦ కడచి యవ్వలఁ జూచి, నెలలోన మరలి రా ♦ వలయు ననుచు
సుగ్రీవుఁ డాజ్ఞ యి ♦ చ్చుట గాంచి రాఘవ, ప్రవరుండు కపివీరుఁ ♦ బవనసూను

తే॥ నక్షయ కటాక్ష వీక్షణ ♦ మాస్పి యరసి, యతనిచేఁ గార్యసిద్ధి యా ♦ నని గ్రహించి
యేకతమునకుఁగొనిపోయి ♦ యెలమితోడఁ, గొన్ని యంగమచ్చముల వా ♦ క్రువ్వఁదొడఁగె

సీతా సౌందర్య వర్ణనము.

శా॥ శ్రీరాంభోనిధిఁ బుట్టు విద్రుమ లతా ♦ చ్ఛేదంబులం దెచ్చి సాం
పార్ద్ర లత్తుక పూసి చంద్ర దళకం ♦ బాపైనఁ బొందింప నే
తీరౌ నవ్విధిఁ గాలి వ్రేళ్లి మరు ధా ♦ త్రీపుత్రికిం గావునన్
నీరేజాతములు సాటిగావు వినుమా ♦ నిక్కంబుగా మారుతీ! ౭౨౩

మ॥ మొఱుఁగుంబోఁడుల నింపు సొంపెనఁగు న ♦ మ్మ్రాఁగాళ్లకున్ సత్కవుల్
తెఱఁగొప్పం గమఠంబులన్ సదృశరీ ♦ తిం బోల్చి వర్ణింత్రు చ
క్కెరకంబున్ మధురంబులౌ పలుకులం ♦ గీలించు చంద్రాస్య కా
యుఱవౌ సామ్యము దెల్పు టజ్ఞత యగున్ ♦ న్యూనోపమం బాటచేన్.

మ॥ విలిఖింపంగ నశక్యమై తనరు పూ ♦ విల్కాని చేయమ్ము లీ
లల నొప్పారెడి సీత జంఘలకుఁ బో ♦ లం జూచి విద్వాంసు లా
కలనం దెల్పెడి శాలిగర్భము నిమం ♦ గంబున్ మహాగ్రాహమున్
దెలుపం గల్గెడు మోదమేది? త్రిజగ ♦ ద్విఖ్యాత వీరోత్తమా! ౭౨౫

తే॥ కలికి సొబగు నీరోమోరు ♦ వులకుఁగవులు, సహజముగఁ దెల్పు కదళికా ♦ స్తంభములను
తొలుతనె జయించె నన వేఱు ♦ తొడరి తెలుప, నుపమ లేదయ్యె జగమున ♦ నూహసేయ

తే॥ కంచుకము దాల్చు చక్రవా ♦ కముల సొరు, పసిఁడిగిండ్ల మెఱుంగును. పరఁగఁగల్గు
కుచభరంబున నసియాడి ♦ కునియు కొను, కలదు లేదను తత్త్వంబు ♦ కరణి నొప్పు.

ఉ॥ సౌభవజాలమున్ జగతి ♦ సాదనచేసి గడించి బ్రహ్మయున్
నిష్ఠను మెచ్చులాడులను ♦ నేర్పున సృష్టి యొనర్చుచుండె బిం

బోష్మి తను ప్రకాశమున ♦ నొప్పుగఁ గానఁగరాదు కాను నే
సుష్మగ నంటియే కలుగు ♦ చొప్పు గ్రహింతు నిజంబు పావనీ! ౭౨

మ॥ వటపత్త్రంబును వెండిపల్లియరమ్ము ♦ వర్ణాటుఁ డంకించి వ్రా
యుటకుం గూర్చు పటంబు సద్దము కవి ♦ ప్రోక్తంబులై యుండు ని
చ్చొట నవ్వానిని పోల్చి పల్క నుపమా ♦ స్తోత్రంబులౌ మైథిలీ
పటు భవ్యోదర పద్ధతిం గనినచోఁ ♦ బ్రజ్ఞాధనీ! పావనీ! ౭౩

శా॥ నంద్యావర్తపు మధ్యరంధ్ర మది గాం ♦ చక్ సారుగా నుండినన్
నింద్యంబౌ నుపమానమూ గుణవతీ ♦ నిమ్ను స్ఫుర న్నాభికిన్
సంద్యోతంబగు ద్యో నదీ విమల వా ♦ స్సంఘాత జావర్త మా
నంద్య ప్రక్రియఁ గాంచినాఁడ నది యె ♦ న్నక్ వచ్చుఁ దత్సామ్యముక్.

తే॥ తరుణి నూఁగారు నాప్రాణధార యనియె, తలఁపు మది కౌనులతయెగు-దలకుఁబాఁకి
యలమ నొఱగనీకుంచు మా♦తాకుఁబోలు, ననుచుఁ దెలుపంగఁదగునాశు♦గాత్మజాత!

చ॥ దళముల రాపిడిం దనువు ♦ దద్దురు·వోవున యన్న శంకతో
జలజము నుండి వెల్వడిన ♦ సాగరకన్యకకున్ వళిత్రయం
బిలఁ గల ముద్దరాంద్ర ససి ♦ నింపును సొంపు హరించు కీర్తిక్
సులలిత రీతి వ్రాయు జయ ♦ సూచక రేఖలో నాఁగఁ బొల్చెడిక్. ౭౩-౩

చ॥ కనకపుగిండ్లు పోల్పడవు ♦ కందుకముల్ సరిరావు చక్రవా
కిని జత పొందియుండదు చి ♦ గిర్చిన పూవుల కుచ్చు లారహిం
గాన వెడనీరు కాయలును ♦ కూడవు పో చదరంగకాయలుం
బోనరవు కల్కిచన్నులకుఁ ♦ బోలిక కన్పడదయ్యె నింతకున్. ౭౩

ఉ॥ లేదెదు రిట్టిదండములు ♦ లేమ భుజంబుల సాటి యెంచి నే
నావిలచి త్తతక్ గనుల ♦ నశ్రులు రాల్చుచు నుండుఁ గాని యీ
దేవి భుజంబు సాటియగు ♦ తీరు గనుంగొన నేరనై తి వా
పోవక యుక్కు గుండియను ♦ పొందినఁ గాదె వచింప నిమ్మగున్. ౭౪

తే॥ అతివ ముంజేతికిని సామ్య ♦ మరయ లేదు, దిరిసెనయును కాఠిన్యమై ♦ పరఁగు మకర
వీణియయు సరికాదుకఁ♦బృథివియందు, సౌష్ఠవము మించి యొకఁడున్నె ♦సౌష్ఠవంబు

తే॥ ఎట్టికంకేలి చివుళ్ళుల ♦ నెన్న నేల?, కల్ప కిసలయములు నవ్య-కమలజములు
నందెలు ధ్వనింప సందమా ♦ నడుగు జతకె, సాటిరావనఁ గేలకుఁ ♦ జాటఁదగునె?,

చ॥ చిలుకల ముక్కులున్ జెలువ ♦ సీత నఖద్యుతిఁ బోలలేవ యం
చిలీకులవేణు లాలిగొన ♦ నమ్మళువై రము నూని కిన్కమైఁ

జిలుకలు నేటికిఁ విడక - స్త్రీల ముఖంబులె యంచు దొండలం
దొలుచుచుఁ దృప్తినొందుననఁ - దూలోని సామ్యమికెందు దెత్తునో? 232

చ॥ కర చరణంబులం దనియఁ - గాంచెడుచో మదిఁ దట్టుచుండుఁ డా
మరసము లట్టులే చెలువ - మంగళ కంఠము గాంచువేళ నె
చ్చెరముగఁ బోక వృక్షమును - శంఖము జ్ఞప్తికి వచ్చుచుండు నా
సరసిజనేత్ర యందమును - సాటి గనుంగొని నిశ్చయింపుమా. 233

తే॥ వెలఁది నోటికిఁ బగడంబు - బింబ ఫలము, నెట్టగలువ బూరుగుపువ్వు - నిఁద్రగోప
మును పలాశసుమంబుఁ డెల్లనివెయగుట,నుపమకాలేవు తననోరె-యుపమయగును

తే॥ ఎట్టి యమృత మెట్టని తేనె-యిలను లేవు,తలఁచు మాత్రాన నవ్వి మో-దంబు నిడవు
తెలువ యధరంబునకు సాటి - ధరణి లేద, యేది చెప్పిన గౌరవ-హీనమ చుమి. 235

ఉ॥ జానకి దంతపాళికిని - జాజులు ముత్తెసరుల్ స్ఫుటంబులై
జానగు నెమ్మి యీఁకల పి - సాళి బుడంబులు సాటి యన్నచోఁ
దేనియతోడ వారిధి మ - థించి గ్రహించిన వెన్నతోడ నా
మానిని వాక్యజాలము స - మానము చేసి వచించుటెయగున్. 236

ఉ॥ ఊనరవెల్లియ దిలసు - మోన్నతియ మఱి నీరు గుబ్బియ
నాసికతో సమాన మన - నాఁకొమగా జిగి లేదు వానికిఁ
వాసవు చిత్రకారుఁడును - వ్రాయఁగలేఁడటు గాన జానకీ
నాసను గాంచియే ననపు - నోరు నెఱుంగ నగున మరుత్సుతా! 237

ఉ॥ వంగిన వంగ చిక్కుఁడును - వ్రాలను శ్రీయును ముంతమామిడిఁ
బొంగుచుఁ జాటి బాలకులు - పోలికగాఁ గొనువారు పండితో
త్తుంగులు పల్క వెల్లులని - త్రోవఁగవచ్చును కుండలంబులే
యంగన వీనులై జనన - మందెఁ బురాత్త తపః ఫలంబుచే. 238

ఉ॥ శ్రీపతివోలె నల్లనయి - క్షీరపయోనిధిఁ బోలెఁ దెల్లనై
దోపగు వాలు వాఁడిమి జ - యించిన కన్నుల మేల్గభీరమ
దేపకుఁ దేప గాఁగ వెయి - తేపలు చూచినఁ దృప్తి లేదు నీ
చోపమమా సముద్రమితి - యూహకు నందదు పోల్చి తెల్పఁగన్. 239

ఉ॥ సామ్య మొకింత యుండినను - చాటి వచింపఁగవచ్చు సాధ్యమై
రమ్యములైన పోలిక - ర్థాణ రహింపదు పూర్వటమ్ములన్
గామ్యముగా రహిందొడుగు - కామిని చాపము రెండుకొమ్ములన్
నమ్య గుదార్థతం గొనవు - జానకి బొమ్మల పోల్కిఁ దెల్పఁగన్. 240

చ॥ చెలువము గల్గు తామరల - సిగ్గిలఁజేయు పదంబులొప్పు నా
చెలువ లలాట లావణిక - సీమ ద్వితీయవిధుండు కాంచి సి
గ్గిలి నెఱ పున్నమందునను - గీడ్పడి యెల్లదినంబు లెచ్చు త
గ్గులు గొనఁడేని వానినొక - కోపునఁ బోల్పఁగవచ్చు మారుతీ! ౭౭౬

ఉ॥ వారక కానఁజేరు పిద - ప్ప వనజాక్షికి దువ్వి వేరలం
కారము సేయుచుండు చెలి - కత్తెలు లేరుగదా? యటుండ నా
వారిజనేత్ర నైజమగు - వక్రత నొందిన ముంగురుల్ మనో
హారిత నొప్పు; నీలమణి - యందము నొల్లవు సాటిగాఁ గొనఁ. ౭౭౭

ఆ॥ వానముబ్బుచిగురు - వంగిన విండ్లు ము, నై న వస్తువుల ని - శాధిపతిని.
గూర్చి బ్రహ్మచేసెఁ - గొమ్మ నెమోమ్ము నీ, వచటఁ గాంచు నప్పు - డరయఁగలవు

ఉ॥ సన్నని వస్తుజాలమును - సాంద్రముగా నొనరించినట్లు మ
బ్బు న్నెఱిఁగట్టి తావియును - బొందఁగ ధూపము వెట్టి క్రమ్మఱఁ
జెన్నుగఁ గప్పునీట జిగి - చేసి రుటంబుగ మోపు గట్టి సం
పన్నత త్రవేల వైచిన క్ర - మంబున నొప్పుఁ గురుల్ వెలందికిఁ. ౭౭౮

చ॥ కమలము ముండ్లు గల్గినది - కంజవిరోధికి మచ్చయుండు నీ
క్రమమునఁ జూడఁ జూడఁగ జ - గమ్మున మేలగు వస్తుకోటి యం
కము నొకటేని పొందినవి - కాని విదేహతనూజ యెట్టి లో
పము వహియింపకుండునది - పావని! కాంచియె నిశ్చయింపుమా. ౭౮౦

ఉ॥ అద్రిజలోనుగాఁ గలుగు ♦ నంగన జాతికి నుండఁదగ్గ సా
ముద్రిక లక్షణంబు లవి ♦ పూర్తిగ లక్ష్మికి నుండఁబోవు త
ద్భద్ర గుణంబులెల్లఁ బరి ♦ పక్వ దశన్ గడియించి చెండె నా
భద్ర గజేంద్రయాన నవి ♦ పావని! నీకట నానవాళ్లగున్. ౭౮౧

ఉ॥ పిల్లనగ్రోవి కోకిలము ♦ వీణియ కీరము గోరువంక నా
నెల్లెడఁ గ్రమవాక్కులకు ♦ నేర్పడఁ బోలిక గూర్చు వస్తువుల్
కొల్లగఁజేసి యానలువ ♦ కోమలి వాక్కులఁ గూర్చెఁ; బోలికన్
జెల్లరె! యింతదాక మఱి♦చేయఁడు చేయునొ యేమొ మీఁదటన్? ౭౮౨

మ॥ పరఁగన్ జానకి క్రమవాక్కులకు నౌ ♦ పథ్యంబు లార్జించుచో
దొరకుం దేనియ పాలు మున్నగునవా ♦ త్రోవన్ విచారింప దే
వరలాహారము గల్గుఁగాని యవి జి ♦ హ్వాందృష్టి గావించు నా
హరువౌ వాక్కులఁబోలె నించునొకో సరస్వాంగీ సాహిత్యముల్. ౭౮౩

సీ॥ సారసాకరముల ♦ నంచరించుటయండె, యులవాటుపడిన రా ♦ యంచగములు
నారైన లేజవ్వ ♦ నంబున విలసిల్లి, వనములఁ దిరుగు హం ♦ సినిచయమ్ము
తీరైన నడకలఁ ♦ దీరినవని సీత, నెమ్మి నడకఁ బోల్వ ♦ సమ్మతింప
ధారావిశుద్ధిచే, ♦ సారుగాఁ జదువంగ, విన నింపుగూర్చు క ♦ విత్వమల్లు

తే॥ పండితవరేణ్యులు రచించు♦పద్యగతులఁ,బోలియొయ్యారమును సొంపు♦పొంపుగలిగి
యుల్లసిల్లును జానకీ ♦ యువతి నడలు, పగమ పావన చారిత్ర! ♦ పవనపుత్త్రి! ౭౫౮

సీ॥ మావి చిగుళ్లు ని ♦ మ్మళముగ నెల్లప్పు, డొక్కఁ బే తీరున ♦ నుండలేవు
బంగారు వెతఁజెంది ♦ వన్నియ చెడిపోవు, రత్న కాంతులు మగ్గి ♦ రాపునొందు
సాదామినియు విని ♦ శ్చలత నుండఁగ జంకి, మొగుళుల డాఁగురు ♦ మూఁతలాడు
వనజముల్ వెనుకంజ ♦ వె చినీటను డాఁగు, సీత మైచాయకు ♦ స్థిరముగాఁగ

తే॥ నొక్కఁ బేనియు నుపమాన♦మొ త్తిపలుకఁ, దగినయదిలేదు తెలుపంగఁ♦దలఁపుగొన్నఁ
దన శరీర వర్ణమె చుమీ ♦తనకు సాటి, యనఁగవచ్చు జగద్ధ్యేయ!యాంజనేయ!౭౫౯

ఫా॥ ఈ లోకంబున జానకిం దొరయు స్త్రీ ♦ లే లేరు లేరంచు నీ
వాలోచించి దృఢాత్మకుండవయి స ♦ మ్యగ్రీతి సన్వేషణా
లోలత్వంబున నేగి ధాత్రిసుత నా ♦ లోకించి యా చాయగా
నీలో సమ్మిక దోఁచుచోఁ గదిసి మ ♦ న్నింపంగ మాటాడుమీ. ౭౫౬

చ॥ జనకుని యాగముం గనెడి ♦ చక్కటిఁ గౌశికతోడ వచ్చు నాఁ
డనువుగ మేడమీఁద నడ ♦ యాడుచు నుండిన యామెఁ గాంచి నే
మనమున నారటంపడితి ♦ మానిని మిన్నయు నన్నుఁగాంచి కం
తుని పరి కోర్వలేక నిసి ♦ దూపిలు చుండెను దానిఁ దెల్పుమా. ౭౫౭

మ॥ భవకోదండ విఖండన క్రియను ని ♦ ర్వర్తించు టాలించి యా
నవ కందర్పుఁడె యానొ కాఁడొ యనుమా ♦ నంబయ్యెఁ గాకున్న నూఁ
కువ జీవంబుల వీడనుంటి ననినా ♦ కుంశెల్వేఁ ♦ దర్వాతఁ దేఁ
కువ నీవార్తను నమ్మకంబొదవ వా ♦ క్రువ్వందగుఁ మారుతీ! ౭౫౮

మ॥ ఘన మత్త ద్విప కుంభయుగ్మము క్రియఁ ♦ గర్వంబుతోఁ నొప్పు స్వ
స్తన దుర్గంబుల మోవలేక యసనై ♦ జవ్వాడు మధ్యంబుతో
జనకాస్థానముఁ జేరవచ్చు తరుణిఁ ♦ సౌదామినీ వల్లిఁ
గను విన్నాణము గూడ నాయమకు వే ♦ డ్కఁ దెల్పుమా మారుతీ! ౭౫౯

ఉ॥ కానకు నేగుదెంచు తఱిఁ ♦ గాంతయు వెల్వడ నింతదాఁక న
న్మానముతోడ నాకుఁ బరి ♦ ణామ సుఖంబులఁ గూర్చుచుంటి వీ

పై నధికార్తి గూర్పఁ జల ♦ పట్టితివా? యన నాభుజంబుల్
మానుగఁ గూర్చుకొంచు వ్యన ♦ నమ్మును పూనుట జ్ఞప్తిసేయుమా. 28

ఉ॥ రాజ్యరమం ద్యజించుచు న ♦ రణ్యము చేరఁగనున్న నాథ! నీ
ప్రాజ్య సుఖంబు లన్నిటికి ♦ భంగము నేఁ గలిగింతునేమొ? నఁ
ద్యాజ్యమునేయ సర్వము ను ♦ ఖాస్పదమై చనునేమొ? యంచు సా
యుజ్యముకై తలంకి నెగు ♦ లొందిన చందము దెల్పు మారుతీ! 27

చ॥ పురమును వీడి కాననకుఁ ♦ బోయెడివేళ సుధాంశు మండఁగాం
బార సెడు కోట వాకిలికి ♦ నొప్పుగ వచ్చెడు మున్నె పాదముల్
విరసిరవోవ నిల్చి 'యట ♦ వీస్థలి యెంతగ దవ్వో' యన్న భూ
వర తనుజాతకిద్ది విసు ♦ వాసము పుట్టఁగఁ బల్కు మారుతీ! 28

మ॥ అని యీరీతిగ నానవాళ్లు గల వా ♦ క్యంబుల్ నిరూపించి పా
వనికిఁ ముద్రిక నిచ్చి కార్య మెదియుం ♦ బ్రతూహము ల్లేక గ్ర
మ్మఱ గావించి ప్రమోదదాయివయి ర ♦ మ్మా యంచుఁ బల్కఁ మరు
త్తనయుం డాదట మ్రొక్కి రామ కరుణా ♦ దరోద్ధతిఁ వెల్వడెఁ. 23

మ॥ పర దేహ ద్రీతి వాహినీ హాలమునఁ ♦ భంగించి భాస్వద్యశ
స్కర సస్యంబులఁ బంటవెట్టుటకు ను ♦ త్సాహంబుతో నంగదా
ద్యరి దుర్వారులు కోశరాష్ట్రపరుని స ♦ ప్తాశ్వాస్వయూథ్యాభిషే
కరులఁ వీడ్కొని మ్రొక్కి వెల్వడిరి వ్య ♦ గ్రగ్రూఢ్యర్తిఁ గుప్పించుచున్.

౧౧ బిలనిర్గమన పటలము (౭౪)

తే॥ తరణిసుతుని యాదేశ మూఁ దలను దాల్చి, యంగదాదులు వెడలు నఁసంతరంబు
తక్కు దిశలకు విసతాది ♦ తరుచరులును, పరవ నుత్సాహగరిమతోఁ ♦ బయనమైరి.

తే॥ తక్కుదిశల కేగినవారిఁ ♦ దడవనేల?, పట్టుదలతోడ దక్షిణా ♦ పథముఁ జేరు
నంగదాదులు చనిచని ♦ యవనిజాత, వెదకు తమితోడఁ జేరిరి ♦ వింధ్యగిరిని. 24

ఉ॥ * చెందిరవన్నెతో మణుల ♦ చెన్నగు కాంతులతోడ సాంద్రమై
నందియ వన్నియం బిలుకు ♦ చక్కని యంబరమట్లు వెల్గుచుఁ
జందురు నిర్ఝరంబులను ♦ సర్పచయంబులఁ బొందియుంటచే
నిందు ధరాగ్రచూడమను ♦ నేడ్తెఱ నొప్పిన వింధ్యఁ జేరుచున్. 25

చ॥ గిరి కుహరంబులుఁ మణి వి ♦ కీర్ణ విభాసిత సానుదేశముల్
గురు శిఖరంబులుఁ వెదకెఁ ♦ గోతుల మూఁకలు ఫెక్కు నాళ్ల కీ

* పూర్వపటలములోని స్థలవిరుద్ధవర్ణనములే యిటనుండి కలవు.

నరయఁగరాని యా కుధర ♦ మంతయు నొక్క– దినంబులోననే
పరవుచు నెందు చూచినను ♦ వానర సేనయె తోఁచునట్లుగాన్. ౭౬౮

చ॥ పుడమికిఁ జేలయా నుదధి ♦ పొంకము నొందిన కీశరాజి యా
పుడమికుమారి మించులను ♦ భూషలఁ దాల్చిన కారుమబ్బు నా
నడరు కురుల్ ప్రకాశిలు వ ♦ రాంగిని రాముని రాణి రోయుచున్
విడువక వేసటం గొనక ♦ వింధ్య గిరీంద్రముఁ జుట్టి రత్తఱిన్. ౭౬౯

ఉ॥ కొందలు వ్యోమమండెగసి ♦ కొందలు డిగ్గుచుఁ గొంద తెక్కు–చున్
గొందలు కుంజముల్ గుహలు ♦ కొందలు శుద్ధ జలాశయంబులన్
గొందలు నిర్ఝరీ దరులఁ ♦ గోరిక రోసిరి చూడకుండు తా
వందునఁ గల్గునేని యది ♦ యంబుజ సంభవు సృష్టి కానిదే. ౭౭౦

చ॥ పృథివికి మేల్మిఁగూర్చి ఫల ♦ విస్తృతిచేఁ బొగడొందు దక్షిణా
పథమున మెథిలిన్ వెదకు ♦ వానర వీరులు, కారు మబ్బులున్
బ్రథితెముగా లులాయములు ♦ భాసిల గుర్తెఱుఁగంగరాని య
ద్వీధమున నొప్పు నర్మదను ♦ వేగమ డాసిరి ప్రీత చిత్తులై. ౭౭౧

కం॥ అంచలు క్రీడించెడి ప, ట్టంచితముగ దేవకాంత ♦ లాడెడు చోట్లన్
గాంచిరి మధువానిన యళి, సంచయములు రొదలు సేయు ♦ సముచిత తలముల్.

సీ॥ ధరణిజాన్వేషణ ♦ తత్పరులగు కపుల్, నల్ల సైకతమును ♦ నొరు కురులు
నీలాలకములను ♦ రోలంబ సంతతుల్, ముసరిన ముఖ తామ ♦ రసచయములఁ
దరఁగలు త్రోవఁగా ♦ దరుల సరులుగాఁగఁ, గొదరు ముత్తెములను ♦ రదనములను
హంసయూనంబుల ♦ హరిణ నేత్రంబులఁ, గనిన వారలె కాని ♦ కలికిమిన్న

తే॥ గాత్రమును పూర్ణముగ నెందుఁ గానరైరి, తనిలి మదకరులును కరే ♦ ణువులు గలిసి
మదము తోడఁ గ్రీడించు నర్మదను దాఁటి, యవలికిం బోయి రెల్లెడ ♦ నరయు నాన.

ఉ॥ రత్న మయూఖరాజి జిగి ♦ రాజిలు శృంగములందు పుట్టుచున్
బ్రత్న పథంబులన్ వఱులు ♦ పావనులంబలె బొంకు నిర్ఝరుల్
నూత్న రుచుల్ తొలంకు సుమ ♦ నో వర ఖేటము హేమకూటముల్
యత్నముతోడఁ గీశులు ధ ♦ రాత్మజ రోయఁగఁ జేరి రాదటన్. ౭౭౪

తే॥ పరిసరంబుల యందున్న ♦ తరులు గిరులు, తెక్కు– వస్తు జాలంబులు ♦ తమ నిసర్గ
వర్ణముల వీడి వా ♦ పగిది వెలుఁగు, చుండుఁ గాన స్వర్ణంబుతోఁ ♦ నొప్పుమీఱు

తే॥ అచట ఫసియించు స్యమంతపఙ్క్తి ♦ నిచయములకు, నందుగల హేమరజము పై ♦ నంటికొనఁగ
మేఘవలదలి వస్తువుల్ ♦ మెఱయు లీలఁ, గాంచనమయంబులై ప్రభా ♦ కరములయ్యె.

కం॥ బంగారు రేణువులతో, రంగారు జలంబు పద్మ ♦ రాగ మణులతో
డం గూడి పాఱ నగ్నిఁ గ, రంగిన బంగరువువోలె ♦ రాజిలు గిరియున్ 222

తే॥ క్రమ విద్యాధరాంగనా ♦ గానరవము, నిర్జరీ నటచ్చరణ స♦ న్నిధతరవము
ఘీంకృతులు గర్జనములు ప్ర ♦ కీర్ణమగుచు, హేమకూటంబు గౌరవ ♦ హృద్యమయ్యె

తే॥ దనుజు వాసస్థలం బిందు ♦ తనరు ననుచు, ధరజ గర్భుడనంచు మో ♦ దమున నుబ్బి
కొంద రాడిరి నెగసిరి ♦ కొంద ఱసుర పైని కోపానఁ గనులెఱ్ఱ ♦ పఱచినారు. 22౯

తే॥ ఈమహీధరమున గోల ♦ నేణనేత్రఁ, దెలియఁగలము రాముని చింత ♦ దీర్పగలము
పొదఁ డనుచు నుల్ల ముప్పొంగ ♦ వెదకఁగోరి, గిరివరం బధిరోహించి♦కేశవరులు.23౦

తే॥ జరగు చుండఁగఁ గనికరి ♦ శరభ సింహ, భల్ల శార్దూల నికరముల్ ♦భయము సెంది
పొదలఁ దూఱుచు నుండఁగఁ ♦ బూర్వబోడి, వెదకి కానఁగ నేరక ♦ విసువు పుట్ట.

ఉ॥ అంబర చుంబితం బయిన ♦ యగ్గిరి యంతట రోసి క్రూర స
త్త్వంబుల కాకరంబయిన ♦ పర్వత మియ్యది దైత్యనాథు వా
సం బిట లేదటంచుఁ గపి ♦ సత్తము లయ్యెడనుండి క్రిందికిం
బంబిన చండ వేగమున ♦ వచ్చిరి క్రమ్మఱి దేవిఁగానఁగన్. 23౭

తే॥ అంత నంగదాదులు సైన్య ♦సంతతిఁగని, మీరు పడమటి తీరంపు ♦ మేదినీ ధ
రముల వెనకి మహేంద్ర పర్వతమునందు, మమ్ము గలిసి కొనుం డని ♦ నెమ్మి నంపి.

ఉ॥ పావని జాంబవంతుఁడును ♦ వాలిసుత ప్రభృతుల్ జిగీషువుల్
ధీవరు లొక్కఁ జూచుఁ దొలి ♦ దిక్కుఁగఁ బాయ వహించి పోవుచున్
ద్రోవను వారి శూన్యమయి ♦ దు స్తరమై హరిదశ్వుఁడేనియుం
బోవఁగ జంకు కొంకు నొను ♦ పోట యెడారిని గాంచి రొక్కఁడక 23౮

చ॥ మృగములు లేవు పక్షులును ♦ వృక్ష లతాదులు లేవు రాలు నీ
ఱుగఁ బయికేగుచుండు న ట ♦ రోసిన వెల్పలినుండి వచ్చునే
తెగ యగు వస్తువైనఁ బడి ♦ త్రెల్లి పదంపడి బూది యౌచు నా
శుగమునఁ జేరి పైకెగయు ♦ సూక్ష్మ రజంబగు; వేఱు లేదటన్ 23౯

చ॥ తెలియక యేగినట్టి కపి ♦ ధీరుల యింద్రియ రాజి బెగ్గిలన్
దెలివియు నామమాత్ర మగు ♦ దేరఁగ గాత్రము లుక్కి దూపిలన్
బొలుపఱి తప్తకుంభమున ♦ బ్రుంగి తపించెడు పాపులంబలెన్
వెలవెల పోయి తాపమున ♦ వెక్కసపాటు వహించి రయ్యెడన్. 2౧౯

ఉ॥ నాల్కలు వెళ్ళఁబెట్టి చర ♦ ణంబులు బొబ్బలు వోవ శ్రుక్కుచున్
బల్కఁగ లేక కాలిడఁగ ♦ బాధల నొందుచుఁ దూలి సోలుచున్

నిల్కడ దప్పి బాణలిని ♦ నివ్వరి వేలల మాడ్కి మాఁడుచుఁ
బెల్కుటి జీవితాశలను ♦ వీడిరి తప్పెడు త్రోవ లేమిచేఁ. ౭౮౭

ఉ॥ ఆశ్రయమంద నీడ యిను ♦ మంతయు లే దనువుల్ తొఱంగుటే
ప్రశ్రయమందఁగాఁ దగిన ♦ పద్ధతి యంచుఁ దపించి తీపిచే
నేశ్రమ మందియైన వెలి ♦ కేగఁ దలంచి కడంక నేయఁగా
నాశ్రమరీతిఁ గన్పడె గు ♦ హాముఖ మొక్కటి యంత వారికిఁ. ౭౮౮

చ॥ ఎడరునఁ గల్గు నీయెడరు ♦ నేక్రియ దాఁటఁగ జాలు వారమో
పుడమికుమారి నేపగిదిఁ ♦ బోయి కనుంగొను వారమో కటా
యెడవు నెఱెట్టులో కడచి ♦ యేగి గుహా ముఖమందు వొచ్చినఁ
బడలిక వోవు భూసుతను ♦ బాలిశుఁ డచ్చట దాఁచెనేమొకో? ౭౮౯

చ॥ అని పలువంతలం బడుచు ♦ నా కపిముఖ్యులు తమ్ము భాస్కరుం
డనువుగఁ బట్టి దప్పికయు ♦ నాఁకలి దీఱఁగ ఫ్రిందగు నన్న భీ
తిని గొని సేమమందు పగి ♦ దిం గని చీఁకటి గుంపు లిచ్చటఁ
దనుకఁగ డాఁగె నన్న క్రియఁ ♦ దారు గుహాంగని చొచ్చి రత్తఱిఁ. ౭౯౦

ఉ॥ పోయిరి కొంతదవ్వు మఱి ♦ పోవఁగలే కడుఁగైనఁ బెట్టఁగాఁ
బోయిన మార్గముఁ మఱియుఁ ♦ బోవఁగ మార్గము తోఁపలేదు వ్రే
గై యిరవొంది వేరి విల ♦ యంబు గడింపని చిమ్మచీఁకటిఁ
దాయను నొంది యొండొరుల ♦ దాయఁగఁ జూడఁగలేక యూర్చుచుఁ.

శా॥ కర్తవ్యంబును విస్మరించి తత దిఁ ♦ గ్రాఁపొంతాతుమ్మలై భీతిమై
నార్తత్రాణపరాయణాత్మక! జగ ♦ త్ప్రాణప్రియా! కావవే
మూర్ఛంబై తగు కాళరాత్రి పగిదిఁ ♦ మ్రొగ్గించి బాధించు నీ
యార్తిఁ మాస్పఁగ నీవ దిక్కని కపుల్ ♦ ప్రార్థింపఁగా నాతఁడున్. ౭౯౧

శా॥ మీకుఁ జీవము లిచ్చెదఁ దిటవుమై ♦ మీరెల్లరుం గూడి నా
తోఁకం గట్టిగఁ బట్టికొంచు వెనుకఁ ♦ దోయంబుగా రండు శో
కాకంపంబులు మానుఁడం చతఁడు హ ♦ స్తాంభోజముల్ చాఁచి ఘో
రాకారాంధక మార్గముం దడవె నం ♦ ప్రార్థించి సీతాపతిఁ. ౭౯౩

తే॥ అనుగ సుతుండు దొడ్డ దే ♦ హంబుతోడ, మెఱుపుఁబోలిన పోగుల ♦ మిసిమి తనకుఁ
ద్రోవఁ జూపుచుఁ జీఁకటిఁ♦దొలఁగఁజేయ, వేగ నడచెను ప్లవగులు ♦ వెంబడింప ౭౯౪

కపులు స్వయంప్రభ మేడను కాంచుట.

చ॥ కపులు చిలంబులో నడచి ♦ కాంతి జగత్త్రయి కిచ్చుచుండు నా
తపనుఁడె నిల్చి పాలన వి ♦ ధమ్ము నొనర్చు పురంబొ? స్వర్గముం

ద్రపగొను చందమొంది జిగి ♦ రాజిలు లచ్చి మొగంబొ? నా నసం
తపనము గూర్చు పట్టణము ♦ దాపునఁ గాంచిరి మోదితాత్ములై. ౭౯

ఉ॥ కల్ప కుజంబులం జెనయు ♦ కాంచన వృక్షములుఁ మనోహరా
నల్ప జలాశయంబులు మ ♦ హా రజత స్ఫుట గోపురంబులుఁ
వేల్పులు విస్మయంబుగొను ♦ వేశ్మములుఁ దనరారఁ గ్రవ్య భు
క్శిల్పి మయుండు స్వేచ్ఛగొని ♦ చేసిన యప్పుర మెన్న శక్యమే? ౭౬

తే॥ ఇంద్రు నమరావతియు దానిఁ♦కీడు గాదు, సూర్య చంద్రుల కాంతులుఁ♦చొరకయున్న
సౌధ శిఖర ఖచిత మణి ♦ జాలకాంతి, చీఁకటులఁ దోలుచుండు ని ♦ శ్శేషముగను.

చ॥ తగ భువి సంస్తుతించు బహు ♦ దాన నిహార్తల భూమి భర్తలం
బొగడిన సత్క-వీంద్రుల న ♦ మున్నత గేహములందు పచ్చపొ
న్నగలును కీలు మంచములు ♦ నాణెపు వస్త్రములుఁ సుగంధముల్
జిగిబిగి నుండు పోల్కి- విల ♦ సిల్లెను తత్పుర వైభవ క్రియల్. ౭౭

చ॥ పనగొన గల్లుగల్లను ర ♦ వంబుల నించెడు గజ్జె లందియల్
మిసిమిగలట్టి పాదముల ♦ మించి చరించు వరాంగనామణుల్
రసికత గల్లు పూరుషులు ♦ రాజిలకుండుటచేత నప్పురం
బసువులు లేక ముద్దయిన ♦ హాటకపు త్రిక్ష నాఁగ భాసిలెఁ. ౭౮

చ॥ అమృతముకంటె నింపయిన ♦ యన్నము ద్రావిడ భాషఁబోలు రు
చ్యములగు తేనెలుఁ సురయు ♦ స్వాదుషడంబులు తాని నించుచుఁ
దుమదుమ లాడు జిహ్వలకుఁ ♦ ద్రుప్పును డుల్చు విధాన నొప్పుచుఁ
శ్రమగొని వచ్చు వారలకు ♦ స్వాగత నిచ్చుచు నుండె నయ్యెడఁ. ౮౦

మ॥ హనుమ జ్జాంబవ దంగదాదులు ముదా ♦ యత్తాత్ములై యీపురిఁ
మన శత్రుండగు రావణాసురుని న ♦ ద్మగుండఁగా నోపు సీ
తను కాంచంగలమంచుఁ గౌతుకముతోఁ ♦ దద్ద్వార సీమఁ సుఖం
బునఁ బొత్తెంచిరి వీథులం దిరిగి రా ♦ మోదంబు క్రుంగంబడఁ. ౮౧

తే॥ నరులు సురలును లేరు దా♦నవులు లేరు, ప్రాణులును లేవు రూప చి♦త్రములు లేవు
మఱియు యథార్థ్య వస్తువు ♦ లెఱుఁగు లేదు,వట్టిపురమునఁ దిరుగాడె ♦ వానరాలి.

సీ॥ నడబావు లుండెను ♦ నలినాకరములుండెఁ, దావులు వెదజల్లు ♦ తావు లుండె
నుత్పలాక్షుల మంజు ♦ లోక్తులఁ దెలిపెడి, శుక పిక శారికా ♦ నికరముండెఁ
గలహంసలుండెఁ ద ♦ త్క-లిత సుఖంబుల, ననుభవింపంగఁ దొ ♦ య్యలులు లేరు
వానరు లాపుర ♦ వైఖరి యంతయు, నరసి మాయాదృశ్య-మనుచుఁ దలఁచి

ఆ॥ భోగి భూమి యనుచు ♦ బుద్ధి నూహించుచు, నగును కాదటంచు ♦ నరగలి గొని
తుదకు నిద్ది శుద్ధ ♦ పదము స్వర్గంబని, నిశ్చయించి మఱియు ♦ నిలక లేక ౮౦౩

సీ॥ స్వర్గలోకమె యైనఁ ♦ జూప్ర గలుగలేదు, జన్నముల్ సద్విధి ♦ జరుపలేదు
రణరంగమున సన్మ ♦ రణమొందఁగాలేదు, జరిగిన విషయముల్ ♦ మఱువలేదు
నందేహమును నిమి ♦ షత్వంబు నున్నది, స్వేదంబు నున్నది ♦ చిత్రమయ్యె
ననిఁ జచ్చు వడఁగ ♦ ముహూర్త్యఁ డిట్లను రాము, దేవిఁ దెచ్చిన దొంగ ♦ పావి కపటి

తే॥ మనలఁ దగిలింప నుంచిన ♦ మాయ గుహఁ దెమ్ము, గాక వేఱేది? మన పాప ♦ కర్మ వశతఁ
జిక్కితిమి తప్పికొని పోవ్ము ♦ చెన్ను లేదు, చావు దప్ప దనుచు నోరు ♦ చప్పరించె. ౮౦౪

సీ॥ పావని యది విని ♦ భల్లుకేంద్రుని గని, మరలి వెల్వడుట దు ♦ స్తరముగాఁగఁ
దోఁచిన నగర పు ♦ త్త్రిలఁబోలె ధాత్రిని, త్రవ్వి బిలముచేసి ♦ తలఁగి పోద
మటు గాదయేని యీ ♦ పటుమాయ లొనరించు, దనుజుల వ్రమందించి ♦ తలఁగి పోద
మంతరిక్షంబున ♦ నన నదిమేలని, యంగదాదులు పొంగి ♦ యంగవింపఁ

తే॥ బట్టణంబు లోపలి యెల్ల ♦ భాగములును, వనచరులు పరీక్షించుచుఁ ♦ జనుచునుండ
వినత తపమె స్త్రీరూపంబు ♦ నొనియెననఁగ, నొప్పుజటిలస్వయంప్రభ ♦ నొకటఁగనిరి.

సీ॥ తరుణి వల్కలములఁ ♦ దాల్చి చక్రంబుల, పగిది బంగరు గిండ్లు ♦ భాతి నమరు
పాలిండ్లపైఁ బెట ♦ వన్నె తొఱఁగి ధూళి, పటలి గప్పఁగ నొప్పు ♦ వాసియుండ
రక్తాంచలంబులై ♦ రాజిల్లు నేత్ర దృ, ష్టులు నాసికాగ్రంబుఁ ♦ జూచుచుండఁ
బద్మాసనంబున ♦ భాసిల్లి శ్వాసంబు, నణఁచి మధ్యం బెగ ♦ యంగ నిలిపి

తే॥ కేలుదమ్ములఁ దొడలపైఁ ♦ గీలుకొలిపి, శత్రు షట్కంబుఁ గూల్చియ ♦ ఋములగెల్చి
సాంద్ర దీర్ఘ కోమల శిరో ♦ జములు జడలు, కట్టి వ్రేల నిశ్చల రీతిఁ ♦ గ్రాలుచుండె. ౮౦౬

మ॥ కపు లామెం గని భక్తి భావన నమ ♦ స్కారంబు గావించి మేల్
తపముం బూనిన యీమెయే నిజము సీ ♦ తాదేవి యంచుబ్బి మో
ద పరీతాత్మకులై సమీరసుతు చెం ♦ తన్నిల్చి వీక్షించి యీ
యపయే జానకి యీనొకో తెలుపవే ♦ యన్నంత నాతం డనున్. ౮౦౭

ఉ॥ జానకి యంగ చిహ్నముల ♦ జానుగ రాముఁడు తెల్పె వాన నొం
డేనియు నీమెయందు రహి ♦ యింపవు పెక్కు లిఁకేల? యెమ్మెలం
బూనుచు దండ ముత్తెములు ♦ పోహణ చేసిన దండతో సమం
బేని విదేహరాట్సుతకు ♦ నీయమ సాటి యనంగఁ బోల్పడున్. ౮౦౮

చ॥ అని వచియించుచుండఁగ నవ్వ ♦ యంప్రభ యోగ సమాధినుండి మే
ల్కని యెదురం గలట్టి కపి ♦ కాంతులఁ గినుక వహించి చూచి కాం

చన మయ పట్టనంబునకుఁ ♦ జక్కఁగ వచ్చిన మీర లెవ్వరే
ప్పనికయి యిందు వచ్చితిరి ♦ పల్కుఁడి యన్న వచించి రివ్విధిఁ. ౮౦౯

ఉ॥ రావణుఁడక్ దురాత్మకుఁడు ♦ రామునతిఁ హరియించె మాయచే
దేవిని రోయఁబంపె జగ ♦ తీధవు డాతని దూత లేము ధ
ర్మావన దక్షు నాజ్ఞగొని ♦ యద్రులు కానలు పట్టనంబులుఁ
భూ వివరంబులు న్నెమకఁ ♦ బోయెడు వారము సత్తపస్వినీ! ౮౧౦

తే॥ అనుడు నామెయు లేచిప్రి♦యంబుమీఱఁ,గాంచి మీరాకశుభమగుఁ♦గాక యనుచుఁ
గనులనుండి ముదశ్రువుల్ ♦గాఱుచుండ, నొక్క యుత్కంఠ జనియింప♦నుత్సహించి

క॥ పలుకుఁడి రాఘవుఁ డెచ్చటఁ, గలఁడని ప్రశ్నించునంత ♦ గాడుపుకొడుకా
జలజాక్షికి రాముని కథ, దెలిపె సమస్తంబు మిగులఁ ♦ దేటపడంగన్. ౮౧౭

తే॥ విని స్వయంప్రభ నాతప ♦ మినకులేశు, చరిత వినుటచే ఫలియించె ♦ శాప మీఁగె
ననుచు స్నాన పానముల మృ♦ష్టాన్నములను,తనియ నిడె మృదునాక్కు♦ల,వనచరులకు.

తే॥ అంత మారుతి యామెకు ♦ నర్థిమొక్కి, నీదు పేరేది? యీ పురి ♦ నేత యెవఁడు?
తపము సేయఁ గారణమేమి? తల్లి! తెలుపు, మనుడు నయ్యమ యిట్లను♦ హనుమఁగాంచి

ఉ॥ ఏణ ముఖుండు దొడ్డ దను ♦ జేంద్రుల శిల్పి మయుండు గేహ ని
ర్మాణ విశారదుండు జల ♦ మారుత భోజనుఁడై తపించి సం
త్రాణ పరాయణుం డయిన ♦ బ్రహ్మ వరంబున నీ పురంబు గీ
ర్వాణులు మెచ్చఁగాఁ గొని ప్ర ♦ వాసము మాని వసించె నియ్యెడన్. ౮౧౩

ఉ॥ దానవుఁ డంత హేమ యను ♦ దాని సురాంగనఁ బొందఁ గోరి నే
దానికిఁ ప్రాణమిత్ర నగు ♦ దానను కావున నన్ను మిక్కిలిన్
దీనత వేఁడ నాయమను ♦ దేవజగంబుననుండి తెచ్చి యీ
మానిత కందరాన గుణ ♦ మానితుఁ జేర్చితిఁబేర్మిఁ గూర్చితిన్. ౮౧౪

ఉ॥ కూరిచినంత హేమఁ గవ ♦ గూడి సురారుల శిల్పి ప్రేమ చై
వాఱు జలాశయంబులను ♦ పర్వత కందర సీమలన్ మనో
హారి హిరణ్మయంబులగు ♦ హార్మ్య తలంబులఁ జూలకాల మి
చ్చారతిఁ దేలుచుండఁ జెలి ♦ సంగడి పాయక యింద నిల్చితిన్. ౮౧౭

చ॥ నిలిచిన యంత దేవగణ ♦ నేత యొకానొకనాఁడు నాదు నె
చ్చెలి వసియించు చోటెఱిఁగి ♦ చింగఱుతో నరుదెంచి యంతటన్
బలియుని దైత్యకారువును ♦ వజ్రముతోఁ దెగటార్చి హేమపైఁ
దలకొని నీవొనర్చినది ♦ తప్పని కోపము చేసె మారుతీ! ౮౧౮

ఉ॥ కోపముచేసి హేమఁగని ♦ కూడని యీపని యెట్లు కూరెనో
దాఁపక తెల్పుమన్నఁ గను ♦ దమ్ముల సంజ్ఞను విద్రుమోష్ఠి నన్
జూపుచు దీనిచే నయిన ♦ చొప్పని చెప్పిన నన్ను గాంచి యా
గోపతి యింద యొంటిమెయి ♦ గొందలమందఁగఁ జేసె నాసతిన్. ౮౧౯

ఉ॥ ఆనతిసేయ నాతని ప ♦ దాంబుజ యుగ్మము మీఁద వ్రాలి నా
పై ననుకంప యుంచి చెపు ♦ బంధ విముక్తి యనుగ్రహింపవే
నా నతఁ డక్కసున్ విడిచి ♦ నాతిరో! రాముని యాజ్ఞ వానరుల్
జానకి రోయు రాఁ దొడరు ♦ సద్గతియంచు వచించె నాయనా! ౮౨౦

చ॥ ఇచట భుజింపఁగా ఫలము ♦ లిచ్చ కొలందిని గల్గుఁ బూయఁగాఁ
బ్రచుర పరీమళంబులగు ♦ బంధుర గంధ కలాప మబ్బుఁ బు
ష్పచయము భూషణంబులును ♦ వన్నియ వల్వ లవెన్నియున్న రో
యుచు భవ దాగమంబు పొలు♦పొందఁగఁ గోరి తపించుచుండితిన్. ౮౨౧

చ॥ అధిక విశాలమైనది గు ♦ హాంతర మంబర వీథి కేగుటే
విధమెఱు యెఱుంగలేను దయ ♦ వేఁడెద మీర లనుగ్రహించినన్
బథము లభించు నేఁ డనఁబ్ర ♦ భంజన సూనుఁడు లేమఁ గాంచి నే
బ్రథిత హితంబు చేసెద న ♦ పార గుణాలయ! చూచుచుండుమా! ౮౨౨

చ॥ అనవుడు నంధతామసము ♦ నందు మునింగి మనుంగ నున్న మ
మ్మనువున నీబిలంబున ద ♦ యామతిఁ గాచితి వట్ల యిప్పుడున్
వనితను మమ్ముఁ గావ నొక ♦ పద్ధతి చూడుమ యంచు వానరుల్
పనివడి వేఁడ మారుతి య ♦ పార కృపారసమూర్తి యంతటన్. ౮౨౩

చ॥ భయపడనేల యంచు మృగ ♦ వల్లభుఁబోలెఁ బరాక్రమించి య
మ్మయ ఘనమండలంబు నడు ♦ మాసము బెట్టనియంగ వర్ధిల్
మయిమయి కందరంబు పయి ♦ మాడుగు ఫట్టని ప్రేలి ది క్తటుల్
పయికొని నిండ గ్రావముల ♦ బ్రద్దలు వోయెను జివ్వు జివ్వునన్. ౮౨౪

చ॥ వడిగొనఁ జూచు కేలు నిజ ♦ వక్త్ర గుహా నిశితోగ్ర దంష్ట్రిలన్
వడువునఁ గ్రాలఁ బైకి వెలు ♦ వడ్డ మరుత్సుతుఁ డప్పు డొప్పె ము
ష్కుడమి సముద్ధరించు తఱిఁ ♦ బూర్వించిన మూది వరాహమూర్తి కై
వడిఁ గనుఁగొన్న చిత్తములు ♦ భ్రాంతియు నభము నీచ్చ యొందఁగన్.

మ॥ అరవిందాసనసృష్టియం దమరు ర ♦ వ్యాది గ్రహాధిష్ఠిత
స్ఫుర దాకాశ శిరోగ్రముం బొడిచి నం ♦ శోభిల్లు సామాన్య, యు

ర్వర పాదత్రయి వేఁడి యంత జగదా ♦ క్రాంతంబుగాఁ బెంచు శ్రీ
హరి పాదాంబుజముం బలెఁ వెలిఁగె న ♦ త్యాశ్చర్య సంధాయియై.

తే॥ ఇట్లు బిలము భంజించి పై ♦ కెగసి దానిఁ, బడమటి సముద్రమునఁ బాఱ♦వై చిప్రళయ
జలద నినదంబు పగిది గ♦ర్జనము చేసె, నమర నిచయంబు భయ విస్మ♦యంబు లొంద

చ॥ బిల నగరంబు పశ్చిమ కృ - పీటనిధిం బడి యుండు నేటికిఁ
బిలమను పేరి దీవియయి; వేడ్క స్వయంప్రభ కేశవర్యులుఁ
బిలమునసుండి భూస్థలికి - వెల్వడఁ గల్గిరి; హేమ యున్న వే
ల్పుల నగరంబు చేరఁ దల - పోసి వరాంగన కాంచి మారుతిఁ. ౫౨౮

తే॥ గురు గుణంబులఁ బెక్కు భం♦గులను మధుర, వాక్కుల నుతించి మేరుసా♦వర్ణపు త్రి
యగు స్వయంప్రభ మేలు మీ♦కగుతమనుచుఁ, బలికి దేవలోకమునకుఁ♦బయనమయ్యె

తే॥ వీరులగు కపుల్ హనుమంతు♦వివిధగతులఁ, బొగడుచుం బాదచారులై ♦పోయిపోయి
యమల జలపూర్ణమైన ప ♦ ద్మాకరంబు, నరసి చేరంగ భానుఁ డ ♦ స్తాద్రిఁ జేరె. ౫౩౦

౧౨ మార్గాన్వేషణ పటలము. (౫౫)

తే॥ చేరి వానర పుంగవుల్ ♦ చేర లొడిసి, జలములం ద్రావి తటములఁ ♦ గలుగు తేన
పండ్లు మెసవి విశ్రాంతి కై ♦ పండి నిదుర, నేయు నచటికి వచ్చె డై ♦ తేయుఁ డొకఁడు.

తే॥ పాడవునం బర్వతంబు రూ ♦ పునఁ బయోధి, హింసలను సమవర్తియు ♦ నీడుకారు
క్రౌర్యములకుఁ గాణాచి రా ♦ క్షసుఁడు చండ, కోపుఁడై కాలకూటంబు ♦ కోపుగలిగి

తే॥ వారివాహములను వాని ♦ బాహుయుగ్మ, మొరయుకతమునజాఱుతుం ♦ పురులుమేన
ధారగాఁ గాఱు నుదక పా ♦ తంబుతోడఁ, జెలఁగు నడగొండయన వచ్చెఁ♦బొలసుదిండి

ఆ॥ వేల్పులకును మొదటి ♦ వేల్పులకును గెల్వ, రానివాఁడు దురభి ♦ మాని యెదురు
వారు లేమి మత్త ♦ వారణ లీలను, తిరుగుచుండు వాఁడు♦ దిమ్మరీఁడు. ౫౩౫

తే॥ పుష్క్ర ల సుతుండు ధూమ్రుండు ♦ పూర్ణ గర్వి, ధర్మచింతనపరులు ప ♦ థశ్రమంబు
వలన నిద్రించు వారలౌ ♦ వానరాలిఁ, గాంచి విధివశమున వారి♦కడకు వచ్చె. ౫౩౫

తే॥ ఈ తటాకంబు నాదని ♦ యెఱిఁగియుండి, వచ్చి నిర్భీతి నిట్లున్న ♦ వారలెవరు?
చావఁదలఁచిరేయని యుగ్ర♦చంచలుఁడయి, గాఢముష్టినంగదుని వ♦క్షంబుఁబొడిచె.

తే॥ అంగదుఁడు నిద్రమేల్క్ర♦ని♦ యసురఁగాంచి, పం క్తిముఖుఁడని శంకించి♦పట్టి యీడ్చి
మూఁకు దెబ్బ యొకండీయ ♦ మడిసె వాఁడు, విలవిలం దన్నికొని నాల్క♦నెడలఁ బెట్టి

తే॥ వజ్రహతిఁ గూలు పెనుగొండ ♦ పగిది నసుర, చావుకేకతో మేదిని ♦ నంచలింపఁ
బడఁగ నిద్రలో నుండిన ♦ ప్లవగులెల్ల, లేచి పొలసుదిండి శివంబుఁ♦జూచినార్థు. ౫౩౭

క॥ మారుతి తారాసుతుఁ గని, యీరక్కసుఁ డెవ్వఁ డిచటి ♦ కేలా వచ్చెన్
భోరం గారణ మేమన, నారఁగ నేనెఱుఁగ ననుచు ♦ నంగదుఁ డనియెన్. ౮౩౯

చ॥ అది విని జాంబవంతుఁడు మ ♦ హాబల నందనుఁ గాంచి యిట్లనున్
మదయుతుఁడైన వీఁడు బలు ♦ మానిసిదిండి దురాత్ముఁ డీ జలా
స్పదమునఁ గాచియుండి యిట ♦ వచ్చిన ప్రాణులఁబట్టి మ్రింగుచున్
గొద వదలించుకోఁ దొడఁగు ♦ క్రూరుఁడు ధూమ్రుఁడు నాఁగ నందఱున్.

చ॥ ఇతనిని పోలు రక్కసు లి ♦ కెందఱు గల్గుదురో? దురాత్మకుల్
మతకరులౌట నేమఱిన ♦ మాఁడ్తురు మేల్కనియుంట భావ్యమా
వితమని ముచ్చటాడుచును ♦ వేడుక నుండఁగఁ దొల్లెనం ద్విషాం
పతి యుదయించె రాఘవుని ♦ పత్నిని రోయఁగఁ బోయి రాకపుల్. ౮౪౦

ఉ॥ ఉన్నత సైకతస్థల ప ♦ యోధరముల్ వికచాంబుజాస్యముల్
తిన్ననియుత్పలాక్షములు ♦ తేటగు మూఁకిక దంతపాళి యూ
పెన్నది కుంటఁ బెన్ననది ♦ బిత్తరి నాఁ గనుపట్ట రాము నా
పెన్నది తీరమందు కపి ♦ వీరులు రోయుచుఁ జేరి రిమ్ముగన్. ౮౪౧

ఉ॥ రేవులలో మయూరములు ♦ రెచ్చి నటించుచునుండు చోటులన్
దీవులలోఁ బరీమళము ♦ తేనెయుఁ జిందు వనంబులుండు నా
ఁవులలో వినిర్మల త ♦ టాకములన్ స్ఫటికస్థలంబులన్
దేవులలో వినూత్నమణి ♦ దీపిక రోసిరి వానరోత్తముల్. ౮౪౩

చ॥ లలిత సమీర పోతకము ♦ లం జనియింపఁగఁ జేయు నంచ డో
లలఁ బొలుపారు నిర్మల జ ♦ లంబుల మజ్జన మాచరింపఁగాఁ
దొలఁగని జన్మ దుఃఖములఁ ♦ దోర్చి సుఖంబులఁ గూర్చు నెన్నఁ
బ్బలిముఖు లొయ్యనం గడచి ♦ వచ్చిరి దక్షిణ తీర భూమికిన్. ౮౪౪

ఆ॥ నదులు గిరులు ఝరులు♦పొదలును దరులును,దెరువులును మఱువులు ♦ నరసికడచి
ముగితి కేగునట్టి ♦ పురుషులకరణి ద, ♦ శార్ణ దేశమునకు ♦ జరిగినారు. ౮౪౫

తే॥ చంపక ద్రుమములచేఁ బ్ర ♦ శస్తి గాంచి, వివిధ ఫలవృక్షములచేత ♦ వినుతిగన్న
యా దశార్ణ దేశంబెల్ల ♦ నరసి శుక్రుఁ, డుదితుఁడైన విదర్భకుఁ ♦ గదలినారు౮౪౬

తే॥ పల్లెపల్లె యూరూరును ♦ ప్లవగవరులు, వఱుమున జన్నిదంబులు ♦ వఱలుచుండ
నేల దర్భలఁ గొని ముని ♦ వాలకమ్ము, లూని వెడకిరి రాఘవ ♦ ధ్యానమొప్ప. ౮౪౭

తే॥ శాలి పండు విదర్భ దే ♦ శమును దాటి, యాత్మరూప జిజ్ఞాసా మ ♦ హాత్ములైన
తపసి వరులు మిక్కిలి యున్న ♦ దండకాఖ్య, వనమునం బ్రవేశించెను♦ వనచరాలి.౮౪౮

తే॥ బయలి యింద్రియ జ్ఞానంబు ♦ పరవుచున్న, నంతరింద్రియ శక్తుల ♦ నణఁచుకొన్న
ఋషులు గల దండకాటవి - యెల్ల వెదకి, ముండకాటవి చేరి - ముదిత వెదక. ౪౯౯

ఉ॥ అందలి సారసాకరము - లందమరాంగన లెల్ల నిత్యముఁ
జందన లేపముల్ తొలఁగ - స్నానముచేయుటచే జలంబులుఁ
గందము నొంద మీలు తపు - కంపును వీడుటఁబట్టి పఱులుఁ
జెందవు వానిఁ గైకొని భు - జించెడు కోరిక మానసంబులఁ. ౫౦౦

చ॥ హితముగఁ గోడెకాండ్రురకు - నింపును గూర్చఁగ నెంచి కిన్నరీ
వితతులు వీణమీటుచును - వేడుకఁబాడ వియోగినీ సతుల్
పతులఁ దలంచి కుంది మది - వాడఁగ నశ్రులు రాల్పఁ దజ్జలం
బతితరమై మతంగజము - లాడు మడుంగులు గల్గు తావులుఁ. ౫౦౧

చ॥ కలువలఁబోలు మోములు పి - కంబుల గేరు మనోజ్ఞ కంఠముల్
చిలుక వజీరు తూపులనఁ - జెల్లిన చూపులు మారు చాపముఁ
గెలిచిన భ్రూలతల్ మధుర - గీతములుం గల సుందరాంగనల్
చెలువుగఁ బోక భ్రమాఁకులకుఁ - జేర్చిన డోలల నూఁగు తావులుఁ. ౫౦౨

తే॥ అరసి *పంచ సంస్కరణా ర్హ-మైన దీర్ఘ, కుంతలంబు లొప్పారు కా - కుత్థ్సు దేవిఁ
గనఁగలేక యమ్ముండక - వనము గడచి, పాండుగిరికి వేగమ చేరెఁ - బ్లవగచయము.

తే॥ అల త్రివిక్రమపాదాబ్జ ♦ మందునుండి, గంగ యందేదుముకుచున్న ♦ కరణిఁ దోఁప
వెలయు నగ్గిరిగగనచుం ♦ బిత మహోన్న, తంపు శిఖరంబుఁ జేరెను♦తరుచరాళి. ౫౦౪

తే॥ చంద్రచంద్రికలను గేలి సలుపునట్టి, ప్రబల కాంతులతో నొప్పు ♦ పాండుశిఖరి
పంక్తికంపుని త్రోక్కిన ♦ పరమశివుని, పర్వతముఁ బోలెఁ దెల్లనై ♦ పరిఢవిల్లె. ౫౦౫

తే॥ అమృతవాణి సరోజాక్షి♦యనఘు దేవి, నెచ్చ టెచటఁ జూడఁగ నంశ♦యించువారొ
యచ్చటచ్చట గాలించి♦యరసి కానఁ, జాల కగ్గిరీంద్రము వీడి♦చనిరి కపులు. ౫౦౬

తే॥ భువనకంటకుఁడైన దా ♦ నవవిభుండు, జానకిం గొనిపోవుచో ♦ జాఱిపడిన
పుష్పహారమో యనఁ దొప్పి♦పొలుపు మీఱు, గౌతమీనదిఁ గీశులు♦కాంచినారు. ౫౦౭

చ॥ పొలుపగు వీచికాచయము - ముత్తెమువంటి విశుద్ధ నీరముం
గలిగిన గౌతమీనది ర - కంబుగ జన్నపుసాల దున్ను నాఁ
గలి మొనఁ జిక్కి-వెల్వడిన - కన్యను రక్క-సిమ్రుచ్చిలింపఁగా
నలఁగిన భూమిదేవి నయ - నాశ్రుల ధారయొ నాఁగ రాజిలెఁ. ౫౦౮

---

* కొండెవేయుట, చొక్కాము పెట్టుట, కీలుగంటు వేయుట, కొప్పువెట్టుట, వ్రేలుజడ అనునవి స్త్రీశోషంచ సంస్కరణములు.

ఉ॥ కాంచన రత్న జాలములు - కన్నులు పండువుగాఁగ వీచికా
సంచయ మూడ్చితేరఁ బెలు - చక్ గమకంబుల వచ్చు గౌతమిక్
గొంచక చూడనొప్పె ధరఁ - గొల్చెడు చారమొ గృధ్రరాజు రా
త్రించర రాజుతోఁ బెనఁగి - త్రెంచిన మూక్తికహారమో యనక్. ౮౫౯

శా॥ న్యాయాన్యాయవిచక్షణుల్ ప్లవగు లా ♦ నందించి గోదావరీ
తోయంబుల్ దగఁ ద్రావి తత్పరిసరో ♦ త్తుంగ ప్రదేశంబులక్
దోయం బొప్పఁగ జానకిక్ వెదకి యెం ♦ దుంగానఁగాలేక మా
ర్గాయాసంబును లేక స్వర్ణనది డా ♦ యంబోయి రుగ్ర త్వరక్. ౮౬౦

చ॥ పనుపును నల్పు వన్నెగల ♦ బంభరముల్ బకముల్ మరాళముల్
నసి నడయాడు క్షేత్రములు ♦ చల్లని తావులు నీటిపట్టులుక్
వినవిన నేగి చూచి మఱి ♦ వేడ్కఁ దరించుచు నారికేల వృ
క్ష నమితి నిండు ధాత్రి తిల ♦ కంబు కుళిందము దాఁటి యంతటక్. ౮౬౧

ఉ॥ కొంకణదేశముక్ గడచి ♦ కోరికఁ బల్మిమవార్ధి చేరువక్
వంకలు డొంకలుక్ వెదకి ♦ వారక యంబరమంటి యేగి యే
ణాంకుని త్రోవ నడ్డు శిఖ ♦ రాగ్రము లొప్పఁగ దేవపూజ్యమై
క్రుంకుడుగట్టు నాఁ జను న ♦ రుంధతి శైలము జేరి రవ్వలక్. ౮౬౨

ఉ॥ అచ్చటఁ గాంచి యందమున ♦ కందము గూర్చెడు నీత లేమికిక్
నొచ్చి తరించి భిల్ల తరు ♦ ణుల్ తమ తేనియ నిచ్చి గొల్లతల్
తెచ్చిన చల్ల మార్చికొను ♦ తేటగు పచ్చల కొండ సానువుల్
చొచ్చి ధరాత్మజక్ వెదకి ♦ చూచిరి మళ్లిరి వేంకటాద్రికిక్. ౮౬౩

శా॥ జ్ఞానుల్ మానులు బోసవాలులు మరు ♦ న్నారీమణుల్ సాధు ల
జ్ఞానుల్ పావులు సర్వమానవులు త ♦ చ్చైశ్చలేశు నారాయణుక్
జ్ఞానాతీతుని గొల్చువారు విలస ♦ చ్చారిత్రులై వేడ్క న
జ్ఞానం బూడ్చెడు పుణ్యతీర్థములలో ♦ స్నానంబు గావించుచుక్. ౮౬౪

శా॥ కామాదుల్ తెగఁగోసి యింద్రియకృతుల్ ♦ ఖండించి నిందాస్తుతుల్
సామాన్యంబుగఁ జేసి కాంతల కటా ♦ క్షప్రక్రియల్ రోసి యు
ద్దామంబైన తపంబుసేసి మునినం ♦ తానంబు గోవింద రా
ణ్ణామధ్యాన పరాయణుల్ సతత మా ♦ నందించు నాకొండపై. ౮౬౫

శా॥ కేల్ల లీల సుదర్శనాదికముల్ ♦ గీలించి భక్తాలిక
నీలాంభోద శరీరుఁడై వెలయు త ♦ న్ని శ్యాంఘ్రి కంజాతముల్

పోలం దాల్చిన యగ్గిరిం గల మృగం ♦ బుల్ చెందు మోఁకుంబనఁ
శ్రీలక్ష్మీశు పదంబు చేరు టరుదే ♦ సేవించు పుణ్యాత్మకుల్? ౮౬౬

ఉ॥ ఆగిరిరాజముం దటిసి ♦ యంగదముఖ్యులు చుట్టి వచ్చుచుఁ
యోగసమాధినుండి విని ♦ యోజిత మాధవ పాదచిత్తులై
ప్రాగఘభారముల్ తొఱఁగఁ ♦ భావనులైన తపోధనాఢ్యులఁ
బాగుగఁ గాంచి తచ్చరణ ♦ వారిజముల్ తలసోఁక మ్రొక్కుచున్. ౮౬౭

తే॥ కుటిల కుంతల యైన కా ♦ కుత్తున్న దేని, నెందుఁ గనక ద్రావిడమున ♦ కెల్లయైన
వేంకటాద్రి వదలి విప్ర ♦ వేషములను, వెలలినారలు తొండ మం ♦ డలము చేర.

తే॥ దేశమంతయు నటవీ ప్ర ♦ దేశమగుట, వ్రేల యిండ్లు ముంగిటఁ బంట♦చేలు పొనఁగు
నీర పూర్ణ తటాక కే ♦ దార వనము, లచ్చటచ్చట మిక్కిలి ♦యలరుచుండు ౮౬౯

మ॥ పొలముల్ దున్నెడి కర్షకుల్ వృషములఁ ♦ బోఁ గోలతోఁ గొట్టఁగాఁ
గలఁగం బాఱిన హంసముల్ పనస వృ ♦ క్షంబుల్ తెగంబండి భే
దిలి యందుండి స్రవించు ద్రవ్యములు ప్రో ♦ దింగూర్వఁ బెంపారు పై
రుల దొమ్మాడుగఁ ద్రొక్కుచుండు నవి యూ ♦ రూథంబుగా నచ్చటఁ.

తే॥ తరుణుల విశాల సుషిమ నే♦త్రములఁ బోలు,నుత్పలములటగోభిల్లు♦చుండుఁ;జెలుల
యూరువులవంటి కదళీ త ♦ రూత్కరముల, నిద్ర సేయును పరభృత♦నీడజములు.

ఉ॥ వీథుల మ్రోఁగుచుండు బహు ♦ విశ్రుత వాద్య విరావ మేదురో
ద్బోధము నిత్యముఁ నినుటఁ ♦ దోయద గర్జనమంచుఁ గేకులు
త్సేధము నొంద వంచలును ♦ ధింధిమి నాదము విన్నఁ బాఱువ్రు
బాధ భ్రమంబు గల్గునొకొ ♦ వాడుక యూనెడఁ బ్రాణికోటికిఁ? ౮౭౨

శా॥ శృంగారించిన తేరులం జెనయు తేఁ ♦ జెల్లందు పూఁబాళలఁ
రంగారంగని గండు చేఁపలు బక ♦ వ్రాతంబుగా నెంచి భీ
తిం గాంచుం దొవ మొగ్గలం గని మహా ♦ ర్భిఁ భేక సంఘాతముల్
మ్రింగఁ వచ్చిన జెట్టిపోతులని ని ♦ శ్చేదించుఁ బెల్లార్చుచుఁ. ౮౭౩

క॥ పీతలను పట్టుకొను కడ, జాతి చెలులు ముత్తెముల ప ♦ నం గని బక నం
జాతాండములని పగులఁగ, వైతురు తాఁబేటి చిప్ప ♦ పై నజ్ఞతచే. ౮౭౪

క॥ లేత వయసు గల కోతుల, చేతులఁ గల పనస తొనలఁ ♦జిట్టీఁగలు పై ఁ
దోతెంచి మసరుఁ బుమ్మ, వ్రాతమునకు మసరు బంభ ♦ రవ్రజముక్రియఁ. ౮౭౫

చ॥ ధనికులతో గృహస్థులగు ♦ ద్రావిడపండితపాళితోడ ని
ర్ధనులకుఁ గామితార్థముల ♦ దండిగ నిచ్చు వదాన్యరాజితోఁ

గొనకొని దుష్టనిగ్రహము ♦ గోరిక సేయు నృపాలితోడ డీ
కొని పులుమేయఁగాఁ దొడఁగెఁ ♦ గోరిన దిచ్చెడి యూపు వెల్లనై. ౮౭౬

ఉ॥ మించిన వైభవంబు లుప ♦ మింపఁగరాని విలాతి యుండు పం
కేరుహవాసినిఁ వెదకి ♦ కీశులు దాఁటి గమించి గొప్ప కా
వేరి పరంగు చోళ పృథి ♦ వీస్థలిఁజొచ్చి వనంబు లొత్తుగాఁ
బైరులు గల్గి తూఱి నెడ ♦ పాఱుని భూములఁ జేరి గడ్డుగన్. ౮౭౭

ఉ॥ వంకర టింకరై పెరిఁగి ♦ వ్రాలిన వ్రూఁకులనుండి రాలు తే
డొంకలు కాళ్లకుం దగుల ♦ డొందము తల్లడమంద డుల్లుచున్
వంకలు పాఱు తేనియల ♦ పల్లములంబడి లేచి తుడ్చు కొం
చంకిలి సంకటం పడుచు ♦ నాఁగక యేఁగిరి యూఁకి జోకచేఁ. ౮౭౮

మ॥ శ్రుతిగూర్ప్ బోసరించు నాదుక్రియ హై ♦ చ్ఛందగ్గుగా వ్రాఁగ ని
ర్మితతతుల్ నించిన గానుఁగుల్ విడుచు నిం ♦ చుఁబాలు నిండారి నం
గతమై యుండఁగఁ గాంచి యూపెనములం ♦ గాంక్షించి యుల్లంకు ల
ద్భుతరీతిం జొరఁబాఱి చేఁపలట నెం ♦ దుఁ లేమి వే క్రమ్మఱున్. ౮౭౯

చ॥ వికసిత పుష్ప గుచ్ఛములఁ ♦ బెల్లుగ వ్రాలిన షట్పదాళిచేఁ
బ్రకటిత గాన మాధురి వి ♦ రాజిలు తోఁటలయందు తేనియల్
చిక్కిచిక్కి కాఱి వెల్లువయి ♦ శీఘ్రగతిం జనుచుండఁ గీశ శా
బకములు గాంచి యేఁ బ్రయను ♦ భ్రాంతి డిగంబడకుండు శాఖలన్ ౮౮౦

ఉ॥ కేతకి పూల దుమ్మచటి ♦ కేళివనంబులఁ బండి వ్రేలు నా
చూత ఫలంబులం దవుల ♦ జొప్పడుఁ బూవుల తావి పండ్లకున్
రీతిగఁ గేదరంబులను ♦ రేగటి పంకములందు కల్వ పూ
లాతతమూటఁ బంకిలము ♦ నందలి వ్రీహులుఁ బొందు గందమున్. ౮౮౧

ఉ॥ స్రుక్కక వానరుల్ వెదకి ♦ చోళులదేశము దేవిఁ గాసమిన్
మిక్కిలి కుంది ధర్మపథి ♦ మేటి గృహస్థులు కల్లు చేరలో
దక్కకచూచి యింపయిన ♦ ద్రావిడభాషకుఁ డొంకి యంచుఁ బే
రెక్కిన పాండ్యదేశమున ♦ కేగిరి వేగ దిటంపుఁ బూన్కిమై ౮౮౨

చ॥ సకలజగంబులన్ విమల ♦ నన్నుతిగాంచిన గద్య పద్య నా
టకముల ఖ్యాతి నొందు ద్రవి ♦ డ ప్రకటామృతమున్ జనాలి కి
చ్చకముగ నిచ్చి గౌరవ వి ♦ శాలత నొందిన పాండ్య దేశమున్
లుకలుకలాడు నవ్వి బుధ ♦ లోకము హోలు జనంగఁ జెల్లునే? ౮౮౩

మ॥ ఋజు మార్గ ప్రవణుల్ కవీంద్రులు మహో ♦ త్కృష్ట ప్రభా పుణ్య పాం
డ్యజగంబందు మెలంకువం దిరిగి సీ ♦ తాస్వేషణ స్ఫూర్తిచే
భుజముల్ పాదములుల్ జలించుచును నో ♦ ప్పులొప్పంద నిర్విణ్ణులై
నిజ జీవంబులు వీడువారివలె గ్లా ♦ నిం బొంది రప్పట్టునన్. ౨౨౪

ఉ॥ దక్షిణ వార్ధితోయ కణ ♦ తర్పిత శీతల వాత పోతముల్
శిక్షణమొందినట్టి వహిం ♦ జెంది నతంబును వీచుచుండు పాం
డ్య క్షితి దాటి శీఘ్రులు క ♦ డంకను చేరి మహేంద్రశైలమున్
లక్షణ లక్షితాంగి మహి ♦ భామణి రోసిరి యెల్లచోటులన్. ౨౨౫

౧౩ సంపాతి పటలము. (౬౬)

ఉ॥ కాంచిరి వానరుల్ కడంక ♦ గర్జన సేయుచు నింగిదాంక ని
క్కించిన దీర్ఘ వీచులను ♦ కేలను చాంచి కురంగనేత్ర పూ
తాంచితగాత్ర జానకి ధ ♦ రాత్మజ యున్నది లంకయందు వీ
క్షించగ రండు రండనుచుం ♦ జీరెడి కైనడి నొప్పు నంబుధిన్. ౨౨౬

తే॥ కలిసికొనం బల్కి పంపిన ♦ కపిచయంబు, లన్ని దెసలను వెదకుచు ♦ నవనిజాతం
గాంచనేరక వచ్చి యా ♦ గ్రావమందు, కడకు సంగదాదులతోడం ♦ గలిసికొనియె.

తే॥ కలిసికొని యందఱుంగూడి ♦ కమలనేత్రం, గటిలకుంతల నెందుం గ ♦ న్గొనంగలేమిం
గర్జమియ్యది యని మదిం ♦ గాంచలేమి, దూషటిల్లుచు నాల్కలు ♦ తొట్రుపడంగ.

తే॥ ఱేడొసంగిన గడువు మీ ♦ టినది కాని, కార్యమో వట్టిదయ్యె రా ♦ ఘవుండు విన్న
నసువులను వీడు; మనచేత ♦ నగునదేది?, చెడితి మెల్లవిధంబులం ♦ జిట్టచివర. ౨౨౯

తే॥ పొనంగ నిండె తపింతమా? వినముమ్రింగి, చత్తమా? యేదియుచితంబు?చావెమేలు;
పోయి చచ్చుటకంకె నీ ♦ భూధరమున, నిలుగుటెయుఱవని వారు ♦ తలంచుచుండ.

తే॥ అపుడు యువక పంచాస్యమా ♦ నంగదుండు, గిరులు వరుసలై యమరిన♦కరణినున్న
వనచరులంగని తనకుం దోఁ ♦ చిన విధంబు, నిట్లు వాక్రుచ్చెం జింతాకు♦ లేకుణుఁడయి

మ॥ దివియుం భూమియు నెల్లెడం వెదకి నీ ♦ దేవిం గమిం గ్రుంచి వా
చవు లూరంగ వచింతుమ య్యవనిజా ♦ సందేశము న్నీకు రా
ఘవ! యంచుం గడు జాణలంబలె నన ♦ ర్హు ప్రజ్ఞలం బల్కి యా
పవిదిం జేయఁగలేక మాటపడఁగం ♦ బాలైతి మిప్పట్టునన్.

ఉ॥ చేసెద మన్న కార్యమును ♦ చేసి ముగింపము మేరమీఱు ము
న్నే సతి గానరాదనుచు ♦ నేగి వచింపము పూనియే నసం

తానుతఁ గానవచ్చు ననుఁ ♦ ధైర్యము లేదు మరించుఁబో యిఁకఁ
మౌనముఁలేనిత్రోవ యగుఁ ♦ బోవుట సిగ్గిలు నన్న యుక్తమే? ౮౯౩

మ॥ గడువ్రుక్ మీఱుఁగఁ గార్యముక్ సమకుఱుం ♦ గైకోక కిష్కింధ కూ
ఱడగా నేగినఁ దండ్రికోపపడు శ్రీ ♦ రాముండు చింతాంబుధిం
బడు నాఘోరము గాంచఁజాల నగుటఁ ♦ బ్రాణంబులఁ వీడెదఁ
గడు ధర్మజ్ఞులు మీరు నిశ్చయముతోఁ ♦ గర్తవ్యముం దెల్పుఁడీ. ౮౯౪

చ॥ అన విని జాంబవంతుఁ డిటు ♦ లాడుఁ బ్రభుండవు నీవు సన్న త్రో
వన చనువార మీవు కడ ♦ వం గని యిచ్చట నేడ్చుచుందుమే?
మనమున దార్ఢ్యమూని యను ♦ మానము మాని వినాశవార్త నీ
జనకునకుఁ వచింపఁ జనఁ ♦ జాలుదుమే? పలుమాట లేటికిఁ? ౮౯౫

తే॥ వినుత విక్రమ! యువరాజ! వెనుక కేగి, తెలుపఁగా నేమిగలదు చిం ♦ తింపు మయ్య
యేము చావంగఁ దగుఁ గాని ♦ యింగితజ్ఞ!, నీవు చావంగఁ దగవు మ♦న్నింపఁదగుదు

చ॥ అదివిని జాంబవంతుని త ♦ దన్యులఁ గాంచి వచించు నిట్టు లం
గదుఁడు మహాత్ములార! దరి ♦ గానక మీరు విపన్మహాంబుధిఁ
బ్రిదిలి మునుంగఁజుండ నొక ♦ వీరునికై వడి నేను మాత్రమే
మదిమది నేగినఁ జనము ♦ మన్ననసేయునె? యద్ది యుక్తమే? ౮౯౬

తే॥ పెద్ద లేమందురో యను ♦ భీతిలేక, వెంట వచ్చిన మిత్రులు ♦ మంటఁ గలియ
వీఁడు చావక యిటు వచ్చి ♦ నాఁడొ! యనెడి, లోకనిందకై యరిగెద ♦నాకమునకు

సీ॥ మనమిందఱుము నిందు ♦ మరణింతుమేని నా, తలిదండ్రు లెఱిఁగినఁ ♦ బూలియువారు
అడవిని రాఘవుఁ ♦ డతని తమ్ముండు త్రై, య్యుదురు తద్వార్త య♦యోధ్యఁ బ్రాఁక
భరతాదులును తమ ♦ ప్రాణముల్ విడుతురు, వారి తల్లులు వెండి ♦ పౌరవరులు
చచ్చెదురా రిది ♦ సత్యంబు సత్యంబు, చెడితిఁ జెడితిఁ జెడఁ ♦ బొడమినాఁడ

ఆ॥ పుట్టి నిల్లు తాను ♦ మెట్టిన యిల్లును, వెలుఁగఁ జేసినట్టి ♦ విమల చరిత
లోకమాత సీత ♦ కాకుత్థ్సు కులపతి, కానరాకయున్న ♦ కారణమున. ౮౯౯

తే॥ అంగదుం డోర్వలే కిట్టు ♦ లాడునంత, నిప్పు కమపుసఁ బుట్టిన ♦ చొప్పుగాఁగ
నెల్ల వారల యుల్ల ముల్ ♦ తల్లడిల్లె, ఋక్షనాథుఁ డంగదుఁ గని ♦ యిట్టులనియె

ఉ॥ ఏవగ నెంచిచూడ మఱి ♦ యీవును నీజనకుండు రాజు సు
గ్రీవుఁడు దక్కఁ గీశకుల ♦ కీర్తిని నిల్పెడు వాఁడు లేఁడటుల్
గావున నీవు నీలుగుట ♦ గాఁదగదంచు వచించినాఁడ నా
శ్రీవరు చావుఁ గూర్చి యిటఁ ♦ జింతన సేయుటయేని యుక్తమే? ౯౦౧

ఉ॥ ప్రాణముతోడఁ బోవఁదగు ♦ వాఁడవు నీవొకరుండవే చుమీ
యేణవిలోచనఁ వెదకి ♦ యేడ్తెఱ వానరవర్యులెల్ల ని
స్త్రాణ భజించి క్రమ్మఱితిలఁ ♦ జాలక చచ్చిర యంచు నాజగ
త్త్రాణునకుం గపీంద్రునకు ♦ రాణ వచింపుము మాకు మాఱుగఁ. ౯౦౨

చ॥ అపవుడు నాంజనేయుఁడను ♦ నర్యమ శీఘ్రగులార! లోకమం
దున నొక భాగమేని వగ ♦ తోఁ బరికింపఁగ లేదు రాముదే
విని; మఱియింతలో గమన ♦ వేగము మాలినవారిమాడ్కి, శ్ర
ద్ధను విడువారి పోల్కి ని ♦ తాకును వేసట నొందఁ జెల్లునే? ౯౦౩

శా॥ పాతాళంబున నూర్ధ్వలోకములలో ♦ స్వర్ణాద్రిపైఁ బద్మనం
జాతాండ వ్రజమందు నిబ్బరపు దీ ♦ ఱుంబూని వీక్షించుచుఁ
సీతాదేవిని కాంతుమేని మఱి యీ ♦ క్షేపింతురే? తప్పుగాఁ
జేతఁబందు దలంతురే? యెఱుఁగరుఁ ♦ శ్రీరామ సౌమిత్రులున్. ౯౦౪

ఉ॥ కావున జానకిఁ వెదకు ♦ కర్జమె న్యాయము లోకమెల్లెడఁ
దీవరమంది రోయుదము ♦ తేఁకువ నంతటఁ గానమేని యీ
గీవరుఁడౌ జటాయువు గ ♦ తించిన దారిని పోద మిప్పుడీ
త్రోవఁ జరింతుమేని యప ♦ దూఱు గడింతుము మూర్ఖ పద్ధతిఁ. ౯౦౫

ఉ॥ సీతుల నిట్లు మారుత గ ♦ ణించి వచింపఁగ గృధ్రరాజు సం
పాతి, యనుంగుఁదమ్ముఁడు న ♦ పార కృపాళుఁడు నిత్య విక్రమో
పేతుఁడు నీతిమంతుఁడు ని ♦ వేకి జటాయువుచావు వింటచేఁ
జేతము తల్లడిల్ల నడిఁ ♦ జేరెఁ గపీశ్వరు లున్న చోటికిఁ. ౯౦౬

సీ॥ ఆయతకీర్తి జ ♦ టాయు వెటులఁ గూలె, ననిఁ కొట్లుకొను గుండె ♦ యెనరువాఁడు
గడగడ వడఁకు మే ♦ న్గలవాఁడు పవి భిన్న, పటుమూర్తి లంబు ♦ పగిదివాఁడు
తమ్ముని చంపిన ♦ తత బలుఁ డెనఁడని, కన్నుల బాష్పముల్ ♦ గార్చువాఁడు
భూమిపై గర్జించు ♦ భూరి మేఘమునూడ్కి, వేదనచేఁ బల ♦ వించువాఁడు

తే॥ గుల్మతరు లతాదులు మిట్ట♦గుట్టలెల్ల, నను లగునట్లు త్రొక్కుచు♦జరగువాఁడు
వాయుదేవుండు బలముతో ♦ వైన దొరలు, వెండికొండ విధంబున ♦ వెలయువాఁడు

తే॥ వచ్చి చేరఁగ బ్లవగులు ♦ భయమునొంది, పరుగులిడిరి కకావికఁ ♦ బవననూనుఁ
డుగ్రుఁడై నిల్చి పక్షీ రూ♦పొంది వచ్చు, మాయలాఁడవు నిలుమని♦మాఱుకొనియె.

ఉ॥ మార్కొని నిష్కలంకుఁడును ♦ మాన్యుఁడు దుఃఖితుఁ డార్తి దమ్మునే
పేర్కొనువాఁడు కన్నులను ♦ వృష్టిగ నశ్రులు రాల్చునాతఁడే

కోర్కియు లేనివాఁడగుటఁ ♦ గొంచక యింగితవేది త త్త్వమ
త్యర్కుఁడు వాయుసూతి ముఖ ♦ మందలి చిన్నె లెఱింగె బాగుగన్. ౯౦౯

తే॥ ఎఱఁగి యాతఁడు డాయంగ ♦ నెదుర నిలిచి, వాయి తెఱవక మున్నె నం♦పాతి నాయ
నుంగుఁదమ్ము జటాయువు♦నొంచి కూల్చు,శూరుఁ డెవఁడనియడిగె సా♦మోరిఁగాంచి

తే॥ అంత మారుతి నీదు వృ ♦ త్తాంత మిపుడు, నిజము దాఁపక తెల్పుదే-నియును పిదప
జరిగిన యుదంతమెల్ల ని - శ్చయముగాఁగఁ, దెలుపఁగలనన నంపాతి - పలికె నిట్లు

అ॥ నాకు మెనుకఁ బుట్టి - నాకన్న ముందుగా, మరణమొంది యశము - ధరణి నిలుపు
నాజటాయువునకు - నన్ను భ్రాతృ వి, రహితవృ త్తి నిట్లు - బ్రదికినాఁడ. ౯౧౨

తే॥ అనిన నంపాతి పల్కుల - నాలకించి, యడలి యో పక్షిరాజ! ద - శాస్యతోడ
నాల మొనరించి యతని చం - ద్రాయుధమునఁ, గాలగతి నొందెనని పలెఁ - గాలిపట్టి

తే॥ విన్న నంపాతి వ్రజ ని - ర్భిన్న కుధర, భాతి భువిఁబడి వేఁడి ని - శ్వాసములను
వదలి ప్రాణముల్ త త్తఱ-పాటు సెంద, హనుమ పల్కు లాల్గు పల్కి - యడలిబడలె

మ॥ అనుఁగా! భానుఁడు కాల్పఁ బక్షములు పా - డై పోవ నిచ్ఛానువృ
త్తినిఁ కెందుం జనలేక దుర్భర మహా - ర్తిం బొంది చాకుండఁగా
నినుఁచే సుంతయు నొవ్వి చెందవును నీ - వేముందుగాఁ బోవ్రు కెం
దనువో ధర్మము? చిత్రమయ్యె నిది మా - యాలోకమంచెంచెదన్. ౯౧౫

మ॥ సరసీజాసనుఁ డల్లయుండ భువియున్ - స్వర్గంబు నిల్పొందఁగా
వర ధర్మంబును నిల్చియుండ దివిఁ గ - ల్పంబట్టులే యుండ నం
బర వాయు జ్వలనాంబు మేదినులు స - ర్వంబల్లె యుండంగ సో
దర! నీవొక్కఁడ వెట్లు కూలితివో? చి - త్రంబయ్యె నాకియ్యెడన్. ౯౧౬

ఉ॥ రంభ కనూరుచేఁ జూడమి - చాగము మీఱఁగ నిన్ని నాళ్లు నం
రంభముతోఁ జరించితిమి - క్రందగు లోకములెల్ల వెండిఁ బ్రా
రంభము దోఁచె నిర్వురకుఁ ♦ బ్రాయిడియైన విధేయ మిప్పుడా
రంభయె తల్లిప్రేమగొని ♦ రమ్మన నేగితె నన్ను వీడుచున్. ౯౧౭

ఉ॥ వీరవరాగ్రణీ! గరుడ ♦ వేగ! దశాస్యుఁడు మూఁడులోకముల్
వారక గెల్చుఁగా కడలి ♦ పాఱక నిల్చెనె? నిల్చి ధీరుఁడై
పోరెనె? పోరుఁగాక! పొరి ♦ పుచ్చఁగఁ జాలెనె? చిత్రమయ్యె నా
గారిని పాము మార్కొని జ ♦ యంబు గడించెను ధాత్రి నేటికిన్. ౯౧౮

తే॥ అనుచు సంపాతి పలవించి ♦ యవశుఁడై నఁ, దలరి మారుతి సమయోచి ♦ తంబులైన
పలుకులాడి యోదార్వ నా♦పక్షినిభుఁడు,మరల నిట్లనియె మరుత్కు♦మారుఁగాంచి.

ఆ॥ క్రౌర్యశీలి బహుళ ♦ కపటి దశాస్యుతోఁ, బోరఁగా జటాయు ♦ వునకు నేమి
హేతు వొనరెఁ దెల్ప ♦ వే మహాత్మక! యన, వాయుపుత్రుఁ డిట్లు పలుకఁదొడఁగె.

శా॥ మారామప్రభు ధర్మపత్ని మిథిలా ♦ క్ష్మానాథు సత్పుత్రి సీ
తా రామామణి దుష్టరక్షకుఁడు ♦ త్యస్వామి కావించు మా
యారంభంబునఁ జిక్కి నాథు నెడఁబా ♦ యం గల్గె నవ్వేళ లం
కారాజన్యుఁడు ముచ్చిలించికొని యే ♦ గంబూనె భూమీసుతన్. ౯౨౧

శా॥ ధర్మాత్ముండగు నీదు తమ్ముఁడట దై ♦ త్య క్రౌర్యముం గాంచి దు
ష్కర్మ న్నీతులఁ దేర్పఁ జూచి యెటులుం ♦ గాకున్కిఁ గోపంబునన్
మర్మం బంట నఖాలి దూఁటి దనుజున్ ♦ మారొక్కించు ధాత్రీసుతా
నిర్ముక్తిం దలపోసి నంగరము వూ ♦ నెం బల్మి లంకేశుతోన్. ౯౨౨

ఉత్సాహ॥ వూని వాని యరదముఁ బూడి ♦ పొడిగఁ జేసి చేతులున్
మేను వాడిగోళ్లఁ జీల్చి ♦ మిగిలి దిటవు గ్రుంచఁగా
దానవుండు శంభుఁ డీయఁ ♦ దాల్చిన కరవాలుచే
నూని నీదు తమ్ము నుసుఱు ♦ లూడ్చి పోయె నావుడున్. ౯౨౩

ఉ॥ తమ్ముని చావుకై మిగులఁ ♦ దాపము నొందితిఁగాని రామ కా
ర్యమ్మున నశ్వరంబయిన ♦ ప్రాణములం ద్యజియించి నిత్యమో
క్షమ్ము గడించె నంచు మది ♦ సంతసమందెద నట్టిజన్మమే
యిమ్ముగ సార్థకం బయిన ♦ దెన్న మహీస్థలి భక్తసత్తమా! ౯౨౪

ఉ॥ రామునిదేవిఁ గావ సమ ♦ రం బొనరించి రణంబునంద యూ
స్వామినికై ప్రియంబుమెయిఁ ♦ ప్రాణము లర్పణ చేసినట్టి గా
రా మనుజుండు నిక్కము స్థి ♦ రంబగు నిర్మల కీర్తి దేహుఁడై
భూమిని గల్గువాఁ డనఁగఁ ♦ బోలు మఱొక్కటి చెప్ప నొప్పునే? ౯౨౫

ఉ॥ శ్రీరఘువీరు నెయ్య మొన ♦ రించిన తమ్ముఁడు రామసేవకై
జాఱిచి జీవముల్ విమల ♦ శాశ్వతకీర్తి గడించె దానిచేఁ
గూరిన నష్టమేది? మఱి ♦ కోరికఁ బొందఁగదగ్గ యర్థముల్
గౌరవ మున్నె? సంతసము ♦ గాంచఁగ నింతకు మించి కల్గునే? ౯౨౬

చ॥ అని వినుతించి నిర్మల జ ♦ లాశయ మందున మజ్జనాదికం
బొనరిచి వెండివచ్చి ప్లవ ♦ గోత్తములార! వడిన్ ధరాత్మజా
తను వెదకంగ వచ్చితిరి ♦ తమ్ముని వార్తను దెల్పి నన్నుపా
వనునిగఁ జేసినార లొక ♦ వంతను గూర్చిన వారె మీరలున్? ౯౨౭

చ॥ మృదు మధురోక్తుల న్నిజము ♦ మేకొని పల్కెడు వీరులార! యొ
ప్పిదముగ నేకకంఠులయి ♦ ప్రేమను తారక మంత్ర రాజముఁ
బదరక యుచ్చరింపుఁ డటు ♦ పావన నామము విన్న నాకు మే
లాదవును రాము సత్కరుణ ♦ నొప్పును కాలిన పక్షి యుగ్మముఁ. ౯౨౮

మ॥ అని సంపాతి రహించి వేఁడుకొనఁ బ్ర ♦ త్యక్షంబుగాఁ జూచు వే
డ్కను శ్రీరాముని దివ్యనామము తదే ♦ కస్వాంతులై భక్తిభా
వనతోఁ గీశులు పాడుచుండఁగనె త ♦ ల్పక్షంబు లందంబుగా
దనరెఁ విస్మయమంది రెల్లరును త ♦ ద్గాస ప్రభావంబుకై. ౯౨౯

చ॥ సురుచిర దేహకాంతి గల ♦ సూనృత భాషుఁడు గృధ్రరాజు, శ్రీ
వరుని కృపా కటాక్షము న ♦ పారముగాఁ గొని తెక్కలొప్పఁ దీ
వరమగు వహ్నిఁ ప్రక్కుకర ♦ వాల మొఱంగొనుపోల్కిఁ బక్షకాం
తర గత దీర్ఘ దేహుఁడయి ♦ తద్ద వెలింగెఁ బ్లవంగు లుబ్బఁగఁ ౯౩౦

ఉ॥ తెక్కలులేని యండజము ♦ రెక్కలు గొన్నవిధంబు గాంచఁగా
నక్కజమంది సందియము ♦ నంది భయంబును బొంది రాఘవుఁ
నిక్కపు భక్తిచేఁ గొలువ ♦ నేర్చిన వారికిఁ గల్గు లాభముఁ
జక్కని కన్నులారఁగని ♦ సల్పిరి పాడుచు మోద నృత్యముఁ. ౯౩౧

కం॥ శ్రీరామ నామ మహిమము, నారూఢిగఁ దెలిపినట్టి ♦ యండజ రాజుఁ
గౌతవమున మ్రొక్కి యతని, చారిత్రము దెలుప వేఁడ ♦ సంతుష్టుఁడై ౯౩౨

కం॥ పలుకు నిటు మిత్రులారా!, యిలఁ జీకటిగొంగ రథము ♦ నేడ్తొఱ నడపం
గల యరుణుని సుతులము గ్ర, ద్దల కులమున కేలికలము ♦ తరుణ వయసునఁ. ౯౩౩

కం॥ సురపురిని చూచు వేడుక, నిరుపురమును నెగసి యెగసి - యేగుచునుండఁ
ఖరకరుని చేరువకుఁ జను, తరుణంబున నతఁడు కాంచి - తద్దయుఁ గినిసెఁ ౯౩౪

శా॥ నాకన్నం గడు నూర్ధ్వమం దరుగుటఁ - నాతమ్ముఁడల్లాడి యన్నా! కాపాడుమ యన్న నేను తనక - స్నం బైకి వే పోయి యా
కాకం దాఁకఁగనీక కాచితిని తె - క్క-ల్విప్పి, నామేనికిఁ
సోకెఁ వేడిమి తెక్కలుం గమరెనీ - క్షోణీస్థలిం గూలితిఁ. ౯౩౫

మ॥ పుడమిం గూలిన నన్నుగాంచి రవియుం - బూర్ణానుకంపామతిన్
బెడఁబాయంగల రాముధర్మ్మనతి న - న్వేషింపఁగా వానరుల్
కడఁకఁ వచ్చుచు నిన్నుగాంచి యెలమిం - గాకుత్థ్స సంకీర్తనల్
నోడువఁ తెక్కలు వచ్చుఁగాకని వివ - నోక్ష్మంబు వాక్రువ్వఁగఁ. ౯౩౬

శా॥ నా పక్షంబులు భస్మమౌ కతన నం ♦ తాపించి నిట్టూర్పుతో
నీ పృథ్వీధరమందు గూలి మరణం ♦ బే మేలుగా నెంచుచో
శాపానుగ్రహశక్తుఁ డార్తజన ర ♦ క్షన్ లోక సారంగుఁ డా
నాపూనిక్-న్ వదలించి యూఱడిల వి ♦ న్నాణంబుగాఁ బల్కుమున్. ౯౩౭

చ॥ చదువని మూఢులంబలెనె ♦ స్వాంతమునందున నుత్సహించి స్వ:
పదమున కేగనెంచి యిటు ♦ భంగము నొందుట నీదు తప్పకా
కిది మఱియొక్క-టే? యినకు ♦ లేశుని దూతలు వచ్చునంతకుం
బదరక యుండు మాత్మవధ ♦ పాతక హేతువు శీలధర్మమే? ౯౩౮

ఉ॥ గర్వ మడెట్టివారికిని ♦ కాని గుణంబది కల్గియేచుమీ
సర్వముఁగోలుపోయితివి ♦ సత్యము వానరరాజి పూన్కి- మై
నుర్వర కన్యకై ప్రభు ని ♦ యుక్తిని వచ్చును మేలుగల్గు నీ
కోర్వని యిట్టితీరు తగు ♦ నో? యని యమ్మని మందలింపఁగన్. ౯౩౯

చ॥ తుదకిటు జీవముల్ నిలిపి ♦ దుఃఖము లోర్చుచునుంటి నామహా
పదగని దిక్కు-దోఁపక య ♦ పార మనోవ్యథ నొందు తమ్ముఁ డ
య్యదనున నాయనుజ్ఞ విన ♦ యంబున మీఱఁగలేక గృధ్రరా
ట్పదమును పొందె మాచరిత ♦ పావనులార! గ్రహించినారలే? ౯౪౦

ఉ॥ మీరలు వచ్చినారలును ♦ మేలిమి యొక్క-లు వచ్చె నాకు మీ
చేరహి నొందితిం బుడమి ♦ శ్రీరఘురాముని సేవసేత మీ
కారయ నెట్లు ధర్మమగు ♦ నట్లులె నాకును ధర్మమాట నే
నారసినంతవట్లు సెలి ♦ యం డెలుపంగలవాఁడ నమ్మఁడీ. ౯౪౧

ఉ॥ దేవిని దొంగిలించికొని ♦ దిట్టరి నీచుఁడు పాపి క్రూరుఁడీ
త్రోవనె యేగఁ గాంచితిని ♦ దుష్టుఁడు లంకను చేరినాఁడు తాఁ
గావలినుంచినాఁడు జన ♦ కప్రభు నందిని యందయున్న దీ
రే వగనై న నబ్ధిఁ దరి ♦ యింపుఁడు కాంచుఁడు రామగేహినిన్ ౯౪౨

చ॥ ఏగుట కెట్లు శక్యమగు - నిచ్చటి కున్నది నూఱు యోజనాల్
సాగరవేష్టితం బయిన - లంక యముండును చూడ్కి- నిల్పఁగా
నీగును బెగ్గడిల్లి దను - జేంద్రుని కోప దవాగ్ని పావకు-
జాఁగఱలాడఁజేయు ననఁ - జాలుదురే యెవరేని చేరఁగ-? ౯౪౩

చ॥ నలువయు శంకరుండును చ - నంగ నశక్య మనంగనేల? క
ర్వలియును కాలుఁడున్ జొరఁగ - రాదు చరాచరకోటి లోపలి-

వెలుపలనున్న వెన్నుఁడు ప్ర - వేశ మొనర్పఁగలేఁడు మీఁదలీ
పొలుపు నెఱింగి పెల్లు దల - పోసి చనుండు మెలంకువం దగన్. ౯౪౮

ఉ॥ ఇందఱుఁ జేరి పోదమని - యెంచుట గూడని కార్యమూను మీ
యందు సమర్థుఁడై మెలపు - నందిన యొక్కరుఁ డేగి డాఁగి యం
దందు చరించి రాముసతి - నారసి తెల్పుఁడు తన్ని దేశ మ
ట్లొందిక గానిచో మరలి - యోపికఁ దెల్పుఁడు నా వచస్సులన్. ౯౪౯

మ॥ పరిపాలించెడు వారు లేమిని ప్రభు - భ్రంశంబుచేఁ బాడి పీ
నరవోవం జెడు గృధ్ర సంఘములు ర - క్తాన్నార్థి కేఁ బోవుచే
యురవౌ మీఁదలు రెంట నొక్కటి తగన్ - యోచించి చేయుండు సు
స్థిరకీర్తిన్ వహియింపుఁ డంచుఁ జనియెన్ - దీవించి సంపాతి తాన్. ౯౫౦

౧౪. మహేంద్ర శైల పటలము (౨౯)

ఉ॥ తప్పులు పల్కనే యతఁడు ♦ తద్జ్ఞుఁడు గ్రద్దలజోడు తెల్పు నా
చొప్పునఁ బోవ జానకిని ♦ చూడఁగవచ్చును రెంట నొక్కటిన్
దప్పక చేయఁగా వలయు ♦ దాఁటుటయా జలరాశి? రాముతో
నిప్పని దెల్పుటా? యుచిత ♦ మెయ్యది యోర్వఁడ సిశ్చయింపుఁడీ. ౯౫౨

మ॥ త్రిజగన్మోహనుఁడైన రాఘవుని సు ♦ గ్రీవున్ వెసంజేరి భూ
మిజ వృత్తాంత మెఱింగినంత తెలుపన్ ♦ మేలొందుఁ గర్తవ్య మ
క్కజమౌ శేవఁ బయోధి దాఁటి యచటన్ ♦ హస్మత్పుత్రి నీక్షించి నీ
రజ పత్త్రేక్షణ తెల్పు వాక్యముల నా ♦ రం దెల్పు టుత్కృష్టమా. ౯౫౪

సీ॥ గడువు కడవఁజావఁ ♦ గడఁగినారము సిగ్గు, చెడఁ గ్రమ్మఱిల సాహ ♦ సించి నార
మివి రెండు తోలఁగు వ♦డువు విన్నవారము, సంపాతివలన ని♦శ్శంకముగను
కడలిని దాఁటి లం♦కకునేగి జానకిఁ, బొడగాంచి రాఁగల ♦ పుణ్యఁ డెవఁడు?
మా ప్రాణ మాన సం♦రక్షణ భారంబు, నతనిపై నుంచితి ♦ మనిరి కొంద.
తే॥ అ సమశూరులు నీలాదు ♦ లంబురాశి, దాఁటు శ క్తి లేదనిరి ♦ సంద్రంబు దాఁటఁ
గలను వెదకుదు మరలి రాఁ♦గలనొ లేనొ?, యనుచు శంకింతు ననియెఁ దా♦రాత్మజుండు

చ॥ నలువ కుమారుఁ డిట్టులను - నాయనలార! త్రివిక్రముండు భూ
స్థలి నొక కాలితోఁ గొలువఁ - దక్కొనుచో జయభేరి వ్రేసి ది
క్కులను ప్రదక్షిణించు తఱిఁ - గ్రుచ్చుకొనెం గనకాద్రి కొమ్మ నా
బలము చెడెన్ బదం బిలుకు - పట్టును నొచ్చుచునుండు నిప్పుడున్ ౯౫౦

ఉ॥ కావున నబ్ధి జంగఁగొని - కావలికోటను దాఁటి లంకలో
జీవను చొచ్చి రాక్షసులు - చేడ్పడు చేతలు చేసి జానకీ

దేవిని గాంచి వచ్చుట కు - దీర్ణ బలంబు జవంబు లేదు నే
నేనిధిఁ బోవనేర్తు నని - యిమ్ముగ నంగదుఁ గాంచి యిట్లనున్.

ఉ॥ రాజవు నీవు కానఁ జన - రాదిఁక నెవ్వరి వేఁడువారమీ
యోజఁ దలంచుచుండుటయు - నొప్పదు తొల్ల దినేశనూతికిన్
రాజిత కీర్తిశాలి యగు - రాముని చెల్మి ఘటించి యున్న యు
త్తేజిత మూర్తి యుండఁ దెక - తేరకుఁ జింత వహింపనేటికిన్?

ఉ॥ నెయ్యము గూర్చినాఁడు రఘు - నేత్ర పదంబులఁ గొల్చినాఁడు తాఁ
దియ్యము మీఱు నంగరముఁ - దెచ్చినవాఁడు యశంబు గూర్చు వాఁ
డెయ్యెడనేని పెచ్చరిక - నే డ్తెఱఁ గార్య మెనర్చువాఁడు జో
డియ్యల లేనివాఁడు కలఁ - డియ్యెడ మారుతి చింతయేటికిన్?

సీ॥ పవననందన! నీవు- పరమేష్ఠిపొందని, చిర జీవితమ్మును - చెందియుంటి
సకల శాస్త్రంబులు - శ్రద్ధమీఱ బఠియించి, యంచితార్థమ్ము గ్ర - హించియుంటి
వివరింప వలసిన - విషయమ్ము లనువొందఁ, దెలుపు నక్షత్వానఁ - దేటియుంటి
కర్తవ్యములఁ బూర్తి - గావించు సుస్థిర, సంకల్పుఁ డంచుఁ బ్ర - శస్తిగంటి

తే॥ జనుఁడు శంకించునంతటి - శక్తిగంటి, బుద్ధి నపర విధాత యఁ - బోలుపుగంటి
రణమునందు రుద్రుఁడె యను - గణుతిగంటి, మేమెఱుంగమె నిన్ను న.మీరతనయ!

చ॥ అనిలమునందుగాని మఱి - యంబుపులందునఁగాని యుగ్రమా
నలమునందుగాని మృతి - సందవు దివ్యశరాళు లేవియున్
జెనకి వధింపఁజాలవు వి - శిష్ట గుణుండవు నీకు నీవ కా
కెన మఱి లేరు దాఁట రహి - యించిన నండము దాఁటఁజాలెదున్.

చ॥ సులువుగ నుంచి చెడ్డలను - శోధన చేసి వచింపనేర్తు వి
య్యాల నసహాయ శూరుఁడవు - నే డ్తెఱ శత్రుల గెల్వనేర్తు వ
గ్గలికను లంక కేగి ఘటి - క్రమ్మఱనేర్తు పురంబునందు దో
ర్బలము నశింపకుండెడు స్వ - భావము గల్గినవాఁడ వయ్యరే!.

ఉ॥ మేరువ్రకంటె దొడ్డదగు - మేను ధరింతువు కార్య మేర్పడ
వారిధరంబునుండి పడు - వర్షకణంబులలోనఁ బిన్న యా
కారపు నూని తూఁటువు - గ్రక్కున లీలగ నెత్తనేర్తు నీ
ధారణి నర్యముం గడిసి - తాఁకఁగ నోపుదు చిన్ని చేతులన్.

మ॥ మఱియుం బెక్కు వరంబులందియును సం - భావింతు శీలంబ యే
డ్తెఱ బాగోగు లెఱింగి యేర్పఱుతు పృ - థ్వీపాల ధర్మంబులన్

వేఁటపలనున్న వెన్నుఁడు ప్ర - వేశ మొనర్పఁగలేఁడు మీఁదలీ
పాలుపు నెఱింగి పెల్లు దల - పోసి చనుండు మెలంకువం దగన్. ౯౮౮

ఉ॥ ఇందఱుఁ జేరి పోదమని - యెంచుట గూడని కార్యమీను మీ
యందు సమర్థుఁడై మెలపు - నందిన యొక్కరుఁ డేగి డాఁగి యం
దందు చరించి రాముసతి - నారసి తెల్పుఁడు తన్ని దేశ మ
ట్లొందిక గానిచో మరలి - యోపికఁ దెల్పుఁడు నా వచస్సులన్. ౯౮౫

మ॥ పరిపాలించెడు వారు లేమిని ప్రభు - భ్రంశంబుచేఁ బాడి వీ
నరవోవం జెడు గృధ్ర సంఘములు ర - క్తాన్నార్థి కేఁ బోవుచే
యురవౌ మీఁదలు రెంట నొక్కటి తగన్ - యోచించి చేయుండు సు
స్థిరకీర్తి వహియింపుఁ డంచుఁ జనియెన్ - దీవించి సంపాతి తాన్. ౯౮౬

౧౪. మహేంద్ర శైల పటలము (౨౯)

ఉ॥ తప్పులు పల్కనే యతఁడు ♦ తద్జ్ఞుఁడు గ్రద్దలఱేఁడు తెల్పు నా
చొప్పునఁ బోవ జానకిని ♦ చూడఁగవచ్చును రెంట నొక్కటిన్
దప్పక చేయఁగా వలయు ♦ దాఁటుటయా జలరాశి? రాముతో
నిప్పని దెల్పుటా? యుచిత ♦ మెయ్యది యోర్వఁడ సిశ్చయింపుఁడీ. ౯౮౭

మ॥ త్రిజగన్మోహనుఁడైన రాఘవుని సు ♦ గ్రీవున్ వెసంజేరి భూ
మిజ వృత్తాంత మెఱింగినంత తెలుపన్ ♦ మేలొందుఁ గర్తవ్య మ
క్కజమా శేవఁ బయోధి దాఁటి యచటన్ ♦ హ్రస్వపుత్రి నీక్షించి నీ
రజ పత్రేక్షణ తెల్పు వాక్యముల నా ♦ రం దెల్పు టుత్కృష్టమా. ౯౮౮

సీ॥ గడువు కడవఁజూవఁ ♦ గడఁగినారము సిగ్గు, చెడఁ గ్రమ్మఱిల సాహ ♦ సించి నార
మివి రెండు తోలఁగు వఁడువు విన్నవారము, సంపాతివలన ని♦శ్శంకముగను
కడలిని దాఁటి లం♦కకునేగి జానకిఁ, బొడగాంచి రాఁగల ♦ పుణ్యఁ డెవఁడు?
మా ప్రాణ మాన సం♦రక్షణ భారంబు, నతనిపై నుంచితి ♦ మనిరి కొంద.
తే॥ ఆ సమశూరులు నీలాదు ♦ లంబురాశి, దాఁటు శ క్తి లేదనిరి ♦ సంద్రంబు దాఁటఁ
గలను వెదకుదు మరలి రాఁ♦గలనొ లేనొ?, యనుచు శంకింతు ననియెఁ దా♦రాత్మజుండు

చ॥ నలువ కుమారుఁ డిట్టులను - నాయనలార! త్రివిక్రముండు భూ
స్థలి నొక కాలితోఁ గొలువఁ - దక్కొనుచో జయభేరి వ్రేసి ది
క్కులను ప్రదక్షిణించు తఱిఁ - గ్రుచ్చుకొనెం గనకాద్రి కొమ్మ నా
బలము చెడెన్ బదం బిలుకు - పట్టును నొచ్చుచునుండు నిప్పుడున్ ౯౯౦

ఉ॥ కావున నబ్ధి జంగఁగొని - కావలికోటను దాఁటి లంకలో
జీవను చొచ్చి రాక్షసులు - చేష్టడు చేతలు చేసి జానకీ

దేవిని గాంచి వచ్చుట కు - దీర్ణ బలంబు జవంబు లేదు నే
నేవిధిఁ బోవనేర్తు నని - యిమ్ముగ నంగదుఁ గాంచి యిట్లనున్. ౯౫౧

ఉ॥ రాజవు నీవు కానఁ జన - రాదిఁక నెవ్వరి వేఁడువారమీ
యోజఁ దలంచుచుండుటయు - నొప్పదు తొల్ల దినేశనూతికిన్
రాజిత కీర్తిశాలి యగు - రాముని చెల్మి ఘటించి యున్న యు
త్తేజిత మూర్తి యుండఁ దెక - తేరకుఁ జింత వహింపనేటికిన్? ౯౫౨

ఉ॥ నెయ్యము గూర్చినాఁడు రఘు - నేతృ పదంబులఁ గొల్చినాఁడు తాఁ
దియ్యము మీఱు నుంగరము - దెచ్చినవాఁడు యశంబు గూర్చు వాఁ
డెయ్యెడనేని హెచ్చరిక - నే డ్తెఱఁ గార్య మెనర్చువాఁడు జో
డియ్యల లేనివాఁడు కలఁ - డియ్యెడ మారుతి చింతయేటికిన్? ౯౫౩

సీ॥ పవననందన! నీవు- పరమేష్ఠిపొందని, చిర జీవితమ్మును - చెందియుంటి
సకల శాస్త్రంబులు - శ్రద్ధమీఱ బఠియించి, యంచితార్థమ్ము గ్ర - హించియుంటి
వివరింప వలసిన - విషయమ్ము లనువొందఁ, దెలుపు వక్తృత్వానఁ - దేటియుంటి
కర్తవ్యములఁ బూర్తి - గావించు సుస్థిర, సంకల్పుఁ డంచుఁ బ్ర - శస్తిగంటి

తే॥ జనుఁడు శంకించునంతటి - శక్తిగంటి, బుద్ధి నపర విధాత యన్ - పొలుపుగంటి
రణమునందు రుద్రుఁడె యను - గణుతిగంటి, మేమెఱుంగమె నిన్ను స.మీరతనయ!

చ॥ అనిలమునందుగాని మఱి - యంబువులందునఁగాని యుగ్రమౌ
సనలమునందుగాని మృతి - సందవు దివ్యశరాళు లేవియున్
జెనకి వధింపఁజాలవు వి - శిష్ట గుణుండవు నీకు నీవ కా
కెన మఱి లేరు దాఁట రహి - యించిన నండము దాఁటఁజాలెదున్. ౯౫౫

చ॥ సులువుగ మంచి చెడ్డలను - శోధన చేసి వచింపనేర్తు వి
య్యెల నసహాయ శూరుఁడవు - నే డ్తెఱ శత్రుల గెల్వనేర్తు వ
గ్గలికను లంక కేగి మఱి - క్రమ్మఱనేర్తు పురంబునందు దో
ర్బలము నశింపకుండెడు న్వ - భావము గల్గినవాఁడ వయ్యరే!. ౯౫౬

ఉ॥ మేరువ్రకంటె దొడ్డదగు - మేను ధరింతువు కార్య మేర్పడన్
వారిధరంబునుండి పడు - వర్షకణంబులలోనఁ బిన్న యా
కారము నూని తూఱుదువు - గ్రక్కున లీలగ నెత్తనేర్తు నీ
ధారణి నర్యముం గదిసి - తాఁకఁగ నోపుదు చిన్ని చేతులన్. ౯౫౭

మ॥ మఱియుం బెక్కు వరంబులందియును సం - భావింతు శీలంబ యే
డ్తెఱ భాగ్యంబు లెఱింగి యేర్పఱుతు పృ - థ్వీపాల ధర్మంబులన్

హరిచే నేర్చి దినేంద్రవంశజునిచే . సవ్వాలిఁ జంపింపవే
పురుహూతాశని బాల్య రోమమొకఁడే . బోఁగొట్ట మున్నొప్పెనే? ౯౫౮

మ॥ రణరంగమ్మునఁ దాఁకునేనియు జగ - ద్రావ్రాతమ్ము లొక్కుమ్మడిఁ
దృణకల్పమ్ముగఁ జూచువాఁడ వొరు లూ - హింపంగరానట్టి భీ
షణ నిస్తుల్య బలుండ వర్కుని రథ - స్ఫారోగ్ర వేగంబుతోఁ
గణఁకం బోవుచు నేర్చినాఁడవుకదా - గాంక్షించి సద్విద్యలన్ ౯౫౯

ఉ॥ నీతిపథంబునన్ దిటగ - నిల్చినవాఁడవు సత్యశీలివిన్
నాతిసుఖంబు చిత్తమున - నాటని ధీర జితేంద్రియుండవున్
ఖ్యాతిగ వేదముల్ చదివి - యందలి మర్మ మెఱిఁగినాఁడవున్
ధాతవు కాఁగలాఁడవని - ధారణిఁ బేరు వహించినాఁడవున్. ౯౬౦

శా॥ సీతాన్వేషణ కేవ యర్హుఁడని రా ♦ జీవాక్ష సుగ్రీవులే
ప్రీతిం బ్రేరణసేయ మేలనుచు నూ - రీకారముం దెల్పుటల్
చేతంబందున నుంచినాఁడ నది నీ - చేఁ దీరు నిక్కంబు నీ
చేతల్ ధాత్రిని సుస్థిరంబు లయి భా - సిల్లున్ మరు న్నందనా! ౯౬౧

ఉ॥ కాలముకానిచో నణఁగి ♦ కాలము పుచ్చుఁగ నేర్తువయ్యా! పే
రాలము కూరెనేని కడు - నాగ్రహ మందిన సింగముంబలెన్
వాలుదు వెల్ల కార్యములఁ - బట్టి సమగ్రముగా నొనర్తు వి
ఘ్నాలి నెదిర్చి త్రోచుచు మ - హా ఫలసిద్ధిని గాంచు టబ్రమే? ౯౬౨

మ॥ అమరేంద్రాదులకైన నాదరణమై - యాదర్శమై యొప్పు శీ
లముచే సుక్షమచేతఁ గామిత నిధుల్ - సాధించు ధీశక్తిచే
విమలాత్మీయక! నీకుఁ గానిపనులీ - పృథ్వీస్థలిం గల్గునే?
యమరం దెల్పఁగఁదగ్గ దొండుగలదే - యర్థంబు? వాతాత్మజా! ౯౬౩

శా॥ నీవే వారిధి దాఁటి మైథిలిని స - స్నేహం బరీక్షించి దే
వీ వృత్తాంతము దెల్పఁగాఁగల మహా - వీరుండవై యుంటి మా
జీవంబుల్ భవదీయ హస్తగతమై - చెల్వారు మాకింక నే
త్రోవం జూపెదొ యంచు విశ్వసృజు పు - త్త్రుం డర్థి వాక్రువ్వఁగన్. ౯౬౪

తే॥ అవనత ముఖాబ్జమం దొక్క-యంబుజంబు, మొలచుపోలికనవ్వి కే-ల్మొగిచిహనుమ
వానరావలి యుల్లముల్ - పల్లవింప, దెలిపె నీరీతిఁ దనమది - తేటపడఁగ. ౯౬౫

మ॥ త్రుటిలో సప్త సముద్రముల్ కడచి యు - ద్యోగించి లోకంబులన్
జటుల స్ఫీతినడంచి గెల్చు చతురుల్ . చర్చింప మీరిట్లు వి

పుట్టు భావంబుగా నాజ్ఞ యిచ్చుటలు మ - త్పూర్వార్జితంబైన య
ప్పుట్టు భాగ్యంబుగ బెంచెదన్ దృఢముతిన్ - భావింప నల్పజ్ఞుడన్. ౯౬౬

శా॥ లంకాపట్టణ మడ్డుతోఁ బెటికి లే - లందెత్తునా? దైత్యుల్
బింకంబుల్ చెడఁగూల్చి రాఘవుని దే - విం దెత్తునా? వాలుతో
లంకాధీశుని గట్టి యీడ్చికొని పో - లవత్తునా? యేది మీ
పాఁకంబైన మనోరథంబు వడిఁబె - ల్పుం డిప్డె కావించెదన్. ౯౬౭

శా॥ వెన్నుం డేపున నొక్క పాదమునఁ బృ - థ్విం గొల్చు చందంబునన్
గ్రన్నం గొల్చెద నీసముద్రమును ర - ఘుశ్రేణికిం దోడుగా
నెన్నన్ వేల్పులు వచ్చినన్నలఁచి మీ - యిష్టంబు గావింతు ని
ష్ణిన్నత్వంబున నుండుఁడీ నమద సం - శ్లిష్టాత్ములై వానరుల్! ౯౬౮

శా॥ భూభాగంబును ముంచఁగాఁ దొడరి యం - భోధుల్ విజృంభించినన్
భూభాగంబె పటాలునం బగిలి పై - వ్యోమంబుతోఁ గూడినన్
శ్రీ భూనాయకు నాజ్ఞ పఱిమలుగాఁ - జెన్నార సేవాబల
శ్రీ భాసిల్ల దరింతుఁ దార్క్ష్యనిక్రియన్ - గ్రీడావిధిన్ వారిధిన్. ౯౬౯

మ॥ త్వరగా నుత్తరు విండు క్రమ్మతిలు నం - దాకన్ సుఖంబుండుఁడీ
ధరణీపుత్రికఁ గాంచి వచ్చెదను వ్య - ర్థప్రక్రియన్ రానటం
చుటిదిన్ మారుతి యొక్కఁ డిచ్చిఖర ము - ద్యోగంబునన్ లేచి వా
నరు లాశీస్సులు సేయ వేల్పులు ప్రసూ - న వ్రాతముల్ నల్లఁగన్. ౯౭౦

మ॥ జలధిం దాఁటఁ గుతూహలుం డయిన యా - సామీరి దైవాఱి స్వ
స్థులమున్ గొల్వఁగ నెత్తినట్టి హరి పా - దంబట్లు తద్దాత్రముల్
గలయం బెంచెను శ్రీపదుండను సమా - ఖ్యా సూచి సార్థంబుగా
నల శ్రీపాదమె సాటియా ననుచు బ్ర - హ్మాదుల్ ప్రశంసింపఁగన్

మ॥ రణ తేజోధిక విక్రమంబు దిశలం ♦ బ్రాబల్లుచున్న ట్లవా
రణ తేజోధిక విక్రమంబు దిశల్ ♦ రాజిల్ల నాకాశ చా
రణ తేజోధికుఁ డస్తమించు మునుపే ♦ రక్షోగణాధీశ రా
వణ తేజోధిక పట్టణంబు వడిఁ బో ♦ వంగ సముద్యుక్తుఁడై. ౯౭౨

శా॥ పంచాస్యంబు లనేకపంబులును కం ♦ పం బొందఁ బంచాస్యు నం
శాంచత్పుణ్యుని భారమోర్వక గిరీం ♦ ద్రాగ్రంబు క్రుంగార ని
ష్కుంచద్వాలము మేనఁ జుట్టికొని య ♦ చ్చో నాది కూర్మంబుపై
సంచై నిల్చిన మందరంబుకరణిన్ ♦ సామీరి విభ్రాజిలెన్. ౯23

శా॥ శంపా యుక్త పయోదముల్ చరణ శిం ♦ జా నాదముల్ సేయ వ
ర్ణింపన్ లేక నిలింపు లాతనువు ని ♦ ర్ణిద్రాత్ములై కాంచ గో
శంపుం గంబము క్రింది ఱాయి యన శై ♦ లం బొప్పఁగా నందుపై
జాంపేయాద్రి విధమ్మున న్నిలిచె నా ♦ సామీరి గంభీరుఁడై. ౯24

కిష్కింధా కాండము సంపూర్ణము.

శ్రీ రామచంద్రార్పణమస్తు.

శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాల, చిత్తూరు. 14-7-50. కా. 1000.